ఓఁ

వేదతత్త్వ ప్రకాశము

శ్రీ మహర్షి స్వామి దయానందసరస్వతీకృతమగు

ఋగ్వేదాది భాష్యభూమిక

(తెలుగు అనువాద సహితము)



అనువాదకర్త:
పండిత శ్రీ గోపదేవ్.

ప్రచురణము:
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
1967

Date... 9-1-96

Q11:8
35 K67

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE,
Acc. No 13644
Date...
TIRUPATI.



(క్రీ. శ. 1824 — 1883)

శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య మహర్షి

శ్రీమద్దయానందసరస్వతీ స్వామివారు.



పండిత శ్రీ గోపదేవ్

జననము :	క్రీస్తుశకము ౧౯౦౦ ప్రాంతము.
తల్లిదండ్రులు :	శ్రీ అంబమాంబా రామయార్యులు.
స్థానము :	కూచిపూడి, తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా.
విద్యాభ్యాసము :	కాశ్యాది విద్యాపీఠములు, సంస్కృతాంధ్ర హిందీసాహిత్యములు.
అభిమానవిషయములు :	షడ్దర్శనములు, నైష్ఠికబ్రహ్మచర్యము, యోగమార్గ ప్రావీణ్యము.
వృత్తి :	వైదిక ధర్మవ్యాపకత.
రచనలు : ముద్రితములు :	న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ దర్శనములు, ఆస్తికవాదము, అర్థధర్మ మీమాంస, శ్రీమద్భగవద్గీత, ఈశ, కేన, కఠ, ముండకోపనిషత్తులు, ఋగ్వేదాది భాష్యభూమిక.
అముద్రితములు :	వేదాంతదర్శనము, ఏసుక్రీస్తురహస్య జీవనవృత్తము.

*

విషయ విభాగము

		పేజీలు
1. గ్రంథకర్తయొక్క ప్రార్థన	...	1
2. ఈశ్వరప్రార్థనా విషయము	...	5
3. వేదోత్పత్తి విషయము	...	11
4. వేదనిత్యత్వవిచార విషయము	...	41
5. వేదవిషయ విచారము	....	63
6. వేదసంజ్ఞా విచారము	...	126
7. బ్రహ్మవిద్యా విషయము	...	141
8. వేదోక్తధర్మ విషయము	...	147
9. సృష్టివిద్యా విషయము	...	180
10. పృథివ్యాది లోకభ్రమణ విషయము	...	213
11. ఆకర్షణానుకర్షణ విషయము	...	218
12. ప్రకాశ్యప్రకాశక విషయము	...	224
13. గణితవిద్యా విషయము	...	228
14. ఈశ్వరస్తుతి ప్రార్థనాది విషయము	...	233
15. ఉపాసనా విషయము	...	243
16. ముక్తి విషయము	...	289
17. నౌవిమానాది విద్యా విషయము	...	303
18. తార విద్యా మూల విషయము	...	320
19. వైద్యకశాస్త్ర మూలోద్దేశము	...	322
20. పునర్జన్మ విషయము	...	324
21. వివాహ విషయము	...	335
22. నియోగ విషయము	...	338
23. రాజప్రజాధర్మ విషయము	...	346
24. వర్ణాశ్రమ విషయము	...	371

		పేజీలు
25. గృహాశ్రమ విషయము	...	383
26. వానప్రస్థ విషయము	...	387
27. సన్యాస విషయము	...	389
28. పంచమహాయజ్ఞ విషయము	...	394
29. బలివైశ్వదేవ విధి	...	417
30. అతిథి యజ్ఞము	...	432
31. గ్రంథప్రామాణ్యాప్రామాణ్య విషయము	...	434
32. అధికారానధికార విషయము	...	485
33. పఠనపాఠన విషయము	...	490
34. భాష్యకరణ శంకాసమాధానాది విషయము	...	499
35. ప్రతిజ్ఞా విషయము	...	521
36. ప్రశ్నోత్తర విషయము	...	526
37. నిరుక్తమున వైదిక శబ్దముల విషయము	...	538
38. స్వరవ్యవస్థా విషయము	...	540
39. వైదికలౌకిక శబ్దసామాన్య విశేషనియమములు వ్యాకరణ విషయము	...	542
40. అలంకారభేదములు	...	563
41. గ్రంథసంకేతములు	...	567

అనువాదకుని వాక్యములు

—***—

శ్రీమద్దయానంద మహర్షి క్రీస్తుశకము పందొమ్మిదవ శతాబ్దమున (1824–1883) భారతదేశమునం దవతరించిన యుగప్రవర్తకులలో శ్రేష్ఠతముడు. ఇతడు వేదమతవాది. తనకు సమకాలికుడైన జర్మన్ తత్త్వవేత్త కారల్ మార్క్సు వలె నితడు కేవల జడతత్త్వ (ప్రకృతి) వాది కాడు. తనకు కొన్ని శతాబ్దములకు పూర్వుడైన భారతీయ తత్త్వవేత్త శ్రీ శంకరస్వాములవలె కేవల చేతన (బ్రహ్మ) తత్త్వవాదియునుగాడు. వేదములందు నిత్యసత్యములుగా సిద్ధాంతము చేయబడిన 'జీవేశ్వర ప్రకృతులు' అను మూడు మూల తత్త్వముల నిత డంగీకరించి యున్నాడు.

శ్రీదయానంద మహర్షి-గుజరాత్ (సౌరాష్ట్ర) ప్రాంతమున సామవేదీయ-ఔదీచ్య బ్రాహ్మణవంశమునకు సంబంధించిన యొక సంపన్న గృహమున జన్మించి, అఖండ బ్రహ్మచర్యమును యావజ్జీవము పరిపాలించిన మహనీయుడు. ఆదిత్య బ్రహ్మచారి. యోగనిష్ఠా గరిష్ఠుడు. సమాహిత చిత్తుడై సత్యము నన్వేషించిన వాడు. భారతభాగ్యవిధాత. విశ్వమానవాభ్యుదయాకాంక్షి. వేదమతోద్ధారకుడు. లోకకల్యాణకరములైన వైదికసిద్ధాంతములు సార్వజనీనములు, సార్వభౌమికములు, నిత్యసత్యములు నని ప్రపంచ విజ్ఞులకు ప్రబోధించిన ప్రజ్ఞాశాలి. వేదమత ప్రచార ప్రబోధముల మూలమున ప్రపంచమానవాళికి పరమ శ్రేయస్సును జేకూర్చ కంకణబద్ధుడై యందులకు ప్రాణములను ధారవోసిన ధర్మవీరధురీణుడు. ప్రాచీన మహర్షుల దృష్టికోణముతో వేదసిద్ధాంతముల నవగతముచేసికొని, వానిని పండితలోకమున కందజేయ నుద్దేశించి వేదములకు భాష్యముప్రాసిన మహామేధావి.

వేదములకు భాష్యముప్రాయబూనిన మహర్షి ముందుగా 'ఋగ్వేదాది భాష్యభూమిక' అను నామముతో నీ గ్రంథము రచించియున్నాడు. ఇయ్యది సంస్కృతముతోబాటు, ఆర్యభాష (హిందీ) కూడ చేర్చి పండిత పామరులకు దెలియునట్లు మహర్షిచే రచియింపబడినది. ఆర్య (హిందీ) భాషలో సత్యార్థ ప్రకా

శము, సంస్కారవిధి మున్నగు గ్రంథములు మహర్షి రచనలు పెక్కుకలవు. కాని, వేద విషయ విజ్ఞానము నెఱుగుటకు ఈ 'ఋగ్వేదాది భాష్యభూమిక' మిక్కిలిగా దోడ్పడగలదు.

వేదములు భారతదేశమున చరిత్రకందని కాలమునుండియు ప్రచారములో నుండెను. పూర్వకాలమున భారతీయులు వేదపఠన మొనర్చి, యందలి సిద్ధాంత ములను సత్యములుగా గ్రహించి, వాని కనుగుణముగా తమ జీవిత విధానములను. దీర్చి దిద్దుకొని సర్వసుఖసంపదలతో జీవించి యుండుట పాఠకులకు దెలియని విష యముకాదు. కాని, కాలచక్రము భ్రమించిన కొలది భారతీయులు వేదమార్గము నదలి యన్యమార్గముల నవలంబించి, స్వరాజ్య స్వారాజ్యములను గోల్పోయి దుఃఖముల పాలగుటయు చదువరులెరుగనివార్తకాదు. వేదాధ్యయనము భారత మున సన్నగిల్లెను. వేదమునందలి సత్యములు పండితులకుగూడ నందకపోవుటచే నామనికులు వేదములనే విస్మరించిరి. మధ్యకాలికులైన మహీధర ఉవ్వటాదులు వ్రాసిన వేదభాష్యములను జదివి పాశ్చాత్యవిద్వాంసులు పెక్కురు వేదములలో మానపులు నేర్చుకొనదగిన విషయములు లేవనుటయే కాక, అవి యజ్ఞుల గీత ములుగా నెంచినవారుకలరు.

శ్రీశంకర రామానుజాద్యాచార్యులు వేదములు కేవలము కర్మకాండము నకు సంబంధించినవిగా నెంచి, ఉపనిషత్తుల నాధారముగా తీసికొని తమ తమ సంప్రదాయములను నెలకొల్పియున్నారు.

ఇట్టి స్థితిలో పందొమ్మిదవ శతాబ్దమున మహర్షి దయానందస్వామి వేదములకు భాష్యము వ్రాయబూని యీ భూమికా గ్రంథమును రచియించి వేదములందు ప్రతిపాదిత సత్యములను లోకమునకు వెల్లడించిరి. ప్రాచ్య పాశ్చాత్య దేశీయ విద్వాంసులకు వేదగత సత్యములను దెలుపుట కీ గ్రంథమెంతగనో తోడ్పడినది. వేదసిద్ధాంతములను విశ్వమున వ్యాపింపజేయ నుద్దేశముతో దయానంద మహర్షి క్రీ. శ. 1875 న నీదేశమునందు "ఆర్యసమాజ" మనునొక సంఘమును గూడ స్థాపించియున్నారు. అది దేశ విదేశములలో వేదసిద్ధాంతములను ప్రచారమొనర్చు చున్నది. అదియే దానికి ముఖ్యోద్దేశము.

బ్రహ్మాది జైమిని పర్యంతముగల మహర్షుల దృష్టి కోణముతో వేద విషయముల నెఱుగుట కీ భాష్యభూమిక తెలుగుపాఠకులకు మిక్కిలి యుపయో

గించునని యెంచి నేనీ గ్రంథము ననువదించితిని. అనువాదము పూర్తిచేసిన తదు పరి రెండు సంవత్సరముల కాలము నాదగ్గర పాండులిపి యట్లే పడియుండెను. ముద్రణకు తగిన సాధన సామగ్రి లభింపదయ్యె.

ఆర్ష విద్యాలంకారులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఆంధ్రలోకమునకు సుపరి చితులు. మాకు ఆప్తులు. వారు శ్రీ తిరుమల దేవస్థానపు కమిటీకి అధ్యక్షులుగా నున్న సమయమున నాచే ననువదింపబడిన యీ గ్రంథరాజము జూచుట సంభ వించెను. ఈ గ్రంథ ప్రథమసంస్కరణము శ్రీ వేంకటేశ్వరస్వామివారికి కానుకగా నిమ్మని యడిగి తీసికొని తా మీ గ్రంథమును శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానపు ముద్రణాలయమున ముద్రింప సకల సదుపాయములజేసిరి. వారికి ఆర్ష విజ్ఞానము నందుగల యనురాగమే వారి యీ ప్రయత్నమునకు ముఖ్యకారణము. వారికి సదా నేను కృతజ్ఞుడను.

ఈ పుస్తకమును నేను హైదరాబాద్ నందుండి యనువదించితిని. ఆ సమ యమున మామిత్రుడు శ్రీ పండిత మదనమోహన విద్యాసాగర్ (వేదాలంకార్) గారు నాకెంతయు తోడ్పడినారు. వారు పాంచాలప్రాంత జన్ములు. కాంగడీ గురుకుల స్నాతకులు. గురుకులమున విద్యా వ్రతమును పూర్తిచేసి, క్రీ. శ. 1986 నుండి ఆంధ్రప్రాంతమున వేదమతమును ప్రచార మొనర్చు నిమిత్తము సార్వదేశిక ఆర్యప్రతినిధి సభ (ఢిల్లీ) అధికారులచే ప్రచారకులుగా నియుక్తులై నేటివరకు నిట ప్రచారము చేయుచున్నారు. ఈ మధ్య కతిపయవత్సరములు ఆఫ్రికా మున్నగు విదేశములందును ధర్మ ప్రచారము చేసియున్నారు. వారు ఈ భాష్యభూమికను అనువదించుటకు నన్ను ప్రేరేపించుటయేకాక మహర్షి భావములను గుర్తించుటలో నాయా తావులందు నాకు మిక్కిలి సహాకృతి నొనర్చియున్నారు. వారి సహాకారము నెన్నడు మరువను.

పుస్తక ముద్రణమునకు ప్రస్తుతము ఆంధ్రప్రదేశపు దేవాదాయశాఖామాత్యు లుగా నధికారము నిర్వహించుచున్న బహుభాషా కోవిదులై న శ్రీ పి. వి. నరసింహా రావుగారు శ్రద్ధవహించిరి. మంత్రిగారుచేసిన సహాయము నెన్నడును మరువజాలము.

ఈ భాష్యభూమికను ఇంతకుపూర్వ మిరువది యేండ్లనాడు అనంతపురజిల్లా వాస్తవ్యులు, శ్రీమద్దయానందభక్తులు, ఆర్యసామాజికులు నయిన స్వర్గీయ శ్రీ నారాయణభట్టుగారు తెలుగున ననువదించి ప్రచురించియున్నారు. కాని ప్రస్తుత మాగ్రంథము పాఠకుల కందుబాటులో నున్నట్లు లేదు. అందువలన నేను నా నేర్చిన కొలది యీ గ్రంథమును అనువదింపవలసి వచ్చినది.

సామాన్యముగా గ్రంథమున నుండు మొదటి మాటలలో రచయితలు-పుస్తకాంతర్గత విషయములు పాఠకులకు సంక్షేపముగా దెలియునట్లు వ్రాయుచుందురు. కాని నేను నా యీ ప్రథమవాక్యములందట్టి పనికి బూనుకొనినైతి. కారణమేమన పలువురు పాఠకులు పుస్తకమున నున్న మొదటిమాటలు చదివి పుస్తకమంతయు చదివినట్లెంచుచుందురు. ఆ భూమికాపండితులు పుస్తకము సంపూర్ణముగా జదువరు. కావున నట్టి యవకాశము నేనిందు కల్పింపనైతి. మఱియును ఈ గ్రంథము స్వయముగా భూమికయే. వేదప్రతిపాద్య విషయములను సంక్షేపముగా దెలుపుటకే మహర్షి దీనిని వ్రాసి ఋగ్వేదాది భాష్యభూమిక యని పేరిడియున్నారు. కాబట్టి భూమికకు భూమిక యేమి వ్రాయగలను? తెలుగు పాఠకులు గ్రంథమునంతయు నామూలాగ్రము చదివి యందలి వైశిష్ట్యమును గ్రహింపప్రార్థించెద. నేను ఆంధ్రభాషారచయితనుగా నెన్నికగన్న వాడను కాను. కావున భాషలో దోషములుండవచ్చును. ముఖ్యముగా అనువాదములో విషయదోషములు వాటిల్లియున్న పక్షమున వానిని దెలియబఱచిన ద్వితీయ సంస్కరణమున సవరించుకొందును. ఈ పుస్తకమున గొన్ని యెడల సంస్కృతమున నుల్లేఖింపని విషయములు తెలుగు అనువాదమున గోచరింప వచ్చును. ఆవిషయములు కాని, భావములు కాని నావికావు. అవియును మహర్షికి చెందినవే. ఆ విషయములు వారు హిందీపాఠమున నిర్దేశించియున్నారు. వానిని కూడ నేను తెలుగున ననువదించియున్నాడను. గ్రంథము బృహద్రూపమును ధరింపకుండుటకై హిందీమూలమును నిందుఱూపనైతిని. పాఠకులు దీనిని గుర్తింప ప్రార్థించుచున్నాను.

పరాభవ విజయదశమి,
అక్టోబరు 1966

బుధజనవిధేయుడు,
గోపదేవ్.

ప రి చ య ము

భగవంతుడు సర్వజ్ఞుడు; సర్వశ క్తి సంపన్నుడు; సర్వవ్యాపకుడు; సత్య స్వరూపుడు. పరమాత్మ యెట్లు సర్వజ్ఞుడో-అట్లే, ఆ పరమాత్మనుండి ఆవిష్కృత మైన వేద విజ్ఞానమును సర్వజ్ఞము; నిత్యసత్యము. అది అపౌరుషేయము. సర్వ లోకములకును సమాదరణీయము.

భరతఖండమున వెలసిన మహర్షులు తమ తపశ్శక్తివలన, అట్టి వేద సమామ్నాయమును అక్షరరూపముగా నాకర్ణించి, ఋగ్యజుస్సామాథర్వణము లుగా విలసిల్లిన ఆచతుర్వేదములను-'శ్రుతులు' అని వ్యవహరించిరి. శ్రవణ గోచరములైన ఆ వేదములవలన సచ్చిదానంద స్వరూపానుభవమునుపొంది, ధన్య తగాంచిరి. మంత్రద్రష్టలైన ఆ మహర్షులు-ఆ వేదసుధారసమును వాగ్రూపమున భద్రపఱచి, శిష్యపరంపరాగత మొనర్చి సనాతన ధర్మసంపదను సంవర్ధించి, సంతుష్టి నందిరి. అదియునుగాక ఆశ్రుతులలోని విజ్ఞానమును స్మృతులలో-పురాణేతిహాసా దులలో ప్రసరింపజేసి, సర్వప్రజానీకమునకును ఆ విజ్ఞానము నందించిరి. కాని, శ్రుతి స్మృతులకు వైరుధ్య మేర్పడినపుడు శ్రుతియే పరమ ప్రమాణము; స్వతఃప్రమాణము. అట్టితరి స్మృతి నిరాకరణీయము.

సనాతన ధర్మప్రతిపాదకమైన వేదవాఙ్మయమునకు భిన్నదృక్పథము లతో వ్యాఖ్యానములనేకములు కాలక్రమమున వెలువడసాగెను. తత్ఫలితముగ వేదముల నిజస్వరూపము మఱుగునబడుట తటస్థించెను. తత్కారణమున, వివిధ వ్యాఖ్యలను సమన్వయించి, వేదముల నిజస్వరూపమును లోకమునకు దర్శింప జేయుట చాల యవసరమయ్యెను. ఈ యవసరమును గుర్తించిన శ్రీదయానంద సరస్వతి 19-వ శతాబ్దమున, శ్రీ విరజానందశిష్యరత్నమై, వేదముల నధ్యయన మొనరించి, వానిలోగల గాఢగూఢములైన యంశములను బాగుగా నవగత మొనరించుకొని, ఆయా రహస్యములను సమరసముగ వ్యాఖ్యారూపమున లోక మున ప్రకటింపసెంచెను.

అపౌరుషేయములైన వేదములకు భాష్యములు వ్రాయ సాహసించిన శ్రీదయానంద సరస్వతి సామాన్యుడుకాడు; సర్వసమర్థుడు. విజ్ఞానవేత్తగా-విశాలహృదయుడుగా-యోగనిష్ఠాగరిష్ఠుడుగా-ఆజన్మ బ్రహ్మచర్య వ్రతపాల కుడుగా-త్యాగమూర్తిగా ప్రఖ్యాతి నార్జించిన మహనీయుడు.

ఒకవంక స్వార్జితమైన విజ్ఞాన సంపదను, మఱియొకవంక యాస్కుని నిరుక్తమును దివ్యచక్షువులుగా ధరించి, తన నిశిత పరిశీలనా పరిశోధనముల సత్ప్రయత్నముతో వేదముల నిజస్వరూపమును సుస్పష్టముగ జూపెట్టెను. మంత్రములు, సంహితలు మాత్రమే వేదములు అని సప్రమాణముగా నిరూపించెను. అనంతరము చతుర్వేదములకును భాష్యముల ప్రణయ సంకల్పించి, ప్రారంభమున వానికి 'భూమిక' నొకదానిని రూపొందించెను. అటుపిమ్మట, యజుర్వేదమునకు సమగ్రముగ భాష్యమును వ్రాసి, దశమండల విలసితమైన ఋగ్వేదమునందలి యేడు మండలములకు మాత్రము భాష్యమును రచించి, అకస్మాత్తుగ పరమపదించెను. ఇది మన దురదృష్టము.

ఆర్యసమాజ స్థాపకుడైన శ్రీదయానందుని తత్త్వ మహత్త్వ మంతటను పరివ్యాప్తమయ్యెను. ఆయన యభీష్టాంద్రికలు దశ దిశల వ్యాపించెను. ఆమహర్షిచే రచింపబడిన 'సత్యార్థప్రకాశిక' ఆర్యమతమునకు ప్రమాణగ్రంథముగ పరిగణింపబడెను. ఇట్టి ఆర్యసమాజ గ్రంథముల నాంధ్రలోకమున కందించుట కెందఱో ప్రయత్నముగావించిరి. ఇట్టివారిలో శ్రీ గోపదేవశాస్త్రిగారు-అగ్రగణ్యులు.

శ్రీగోపదేవశాస్త్రిగారు బహుభాషావేత్తలు. పండిత ప్రకాండులు. దయానంద హృదయమును బాగుగా దర్శించిన ప్రాజ్ఞులు. షడ్దర్శనములను ఆంధ్రవాణిలో రాణింపజేసిన ప్రతిభావంతులు. నైష్ఠిక బ్రహ్మచర్యము నవలంబించి, అచంచలమైన దీక్షతో వైదిక ధర్మవ్యాప్తికై నిరంతరము పరిశ్రమించుచున్న పరమయోగులు. ఇట్టి విశిష్టగుణగణ సమున్నేతులైన శ్రీగోపదేవశాస్త్రిగారు-శ్రీదయానందసరస్వతిచే, సంస్కృత భాషలో రచింపబడిన ఈ ఋగ్వేదాది భాష్యభూమికను మృదుమధురమైన శైలిలో హృదయంగమముగా నాంధ్రీకరించుట-ఆంధ్రుల యదృష్ట విశేషము. ఈయుద్గ్రంథమును అత్యంత శ్రద్ధాసక్తులతో-సర్వాంగసుందరముగా ప్రకాశింపజేసిన తిరుమల తిరుపతి దేవస్థానములవారు-మిక్కిలి ప్రశంసా పాత్రులు.

ఈ సద్గ్రంథము ముద్రణమగు సందర్భమున దొరలిన అక్షరస్ఖాలిత్యములను తొలగించి, సకాలమున ముద్రణ కందించి, నిష్కామసేవగావించిన శ్రీవేంకటేశ్వర ప్రాచ్యకళాశాలాధ్యక్షులగు శ్రీమాన్ 'శిరోమణి' సుదర్శనాచార్యులుగారు-ఎంతయు అభినందనీయులు.

గ్రంథ ముద్రణ కార్యక్రమములో తమ విధులను సక్రమముగ నిర్వర్తించి, త్వరితగతిని గ్రంథ ముద్రణమును పూర్తిగావించిన ముద్రణాలయ కార్యనిర్వాహకులు ప్రశంసార్హులు.

శ్రీ దయానంద దివ్యసందేశములను శ్రీ గోపదేవశాస్త్రిగారు ఆంధ్రులకు సమగ్రముగా నందింతురుగావుత!

ఇట్టి సదవకాశమును శ్రీ గోపదేవశాస్త్రిగారికి భగవానుడు ప్రసాదించుగావుత!!

తిరుమల తిరుపతి దేవస్థానముల వారిట్టి యుత్తమ గ్రంథములను విశేషముగ భారతీయభాషలలో వెలువరించుచు, వైదికమత విస్తృతికి దోహద మొసంగుదురు గావుత!!!

1—8—1967
గుంటూరు 2

'ఆర్ష విద్యాలంకార'
శ్రీ కల్లూరి చంద్రమౌళి.

శుభం భూయాత్

ఓఁమ్.

అథ ఋగ్వేదాది భాష్యభూమికా

—****—

" ఓఁమ్ సహ నావవతు సహ నౌ భునక్తు
సహ వీర్యం కరవావహై, తేజస్వి నా
వధీతమస్తు, మా విద్విషావహై "

ఓఁమ్ శాంతిః శాంతిః శాంతిః.

తైత్తిరీయ ఆరణ్యకే, నవమప్రపాఠకే ప్రథమానువాకే.

తెలుగు: (సహ నావవతు) ఓ సర్వశక్తిమంతుడవగు ఈశ్వర! నీకృపవలనను, రక్షణ వలనను, సహాయమువలనను మేము పరస్పరము ఒకరినొకరము రక్షించు కొందుముగాక! (సహ నౌ భునక్తు) మేమెల్లరము నీ యనుగ్రహమువలన పరమప్రీతితో కలసి, అన్నింటికంటెను నుత్తమమగు నైశ్వర్యమును-చక్రవర్తి రాజ్యాది సామగ్రితో నానందమును - ఎల్లపుడు ననుభవింతుముగాక! (సహ వీర్యం కరవావహై) ఓ కృపానిధీ! నీసహాయమువలన మేమెల్లరము పరస్పరము కలసి యొకరు ఇంకొకరి సామర్థ్యమును పురుషార్థము ద్వారా ఎల్లపుడు పెంపొందించుకొందుముగాక! (తేజస్వి నౌ అధీతమస్తు) ఓ ప్రకాశమయ! సర్వవిద్యల నొసంగు పరమేశ్వర! నీ సామర్థ్యమువలననే మేము చదివినదియు, మాచే చదివింపబడినదియు సమస్త ప్రపంచము నందును ప్రకాశించు గాక! మా సమస్త విద్యయు సదా వృద్ధి నొందును గాక! (మా విద్విషావహై) ఓప్రీత్యుత్పాదక! మేము పరస్పరము ద్వేషింపక, యెల్లరము నొకరి కొకరము మిత్రులమైవర్తించునట్లు నీవు దయజూడుము. '(ఓం శాంతిః, శాంతిః శాంతిః) ఓ భగవంతుడ! నీ కృపవలన మా తాపత్రయము.' (౧. ఆధ్యాత్మికము - జ్వరము మున్నగు రోగములవలన శరీరమునందు గలుగు తాపము. ౨. ఆధిభౌతికము - ఇతర ప్రాణులవలనగలుగు తాపము. ౩. ఆధిదైవికము - మనస్సు యొక్కయు, ఇంద్రియముల యొక్కయు వికారమువలనను, అశుద్ధివలనను, చాంచల్యమువలనను, గలుగు తాపము.) శాంతించుగాక! ఈ మువ్విధములయిన దుఃఖములను శాంతింప జేయుము - నివారింపుము. అందువలన సుఖపూర్వకముగ వేదభాష్యమును యథావిధిగ రచియించి మానవుల కెల్లరకు నుపకారము చేయుదుము. మేము కోరునదిదియే. మాకెల్లపుడు సహాయమొనర్చుము.

సంస్కృతం : "బ్రహ్మానంత మనాది విశ్వకృదజం సత్యం పరం శాశ్వతం
విద్యా యస్య సనాతనీ నిగమధృద్వైధర్మ్య విధ్వంసినీ.
వేదాఖ్యా విమలా హితా హి జగతే నృభ్యః సుభాగ్యప్రదా
తన్నత్వా నిగమార్థభాష్యమతినా భాష్యం తు తన్తన్యతే." (౧)

తె॥ బ్రహ్మస్వరూపుడై, అనంతము మున్నగు విశేషణములతో నెవడు యుక్తుడో, యెవని వేదవిద్య సనాతనమో యట్టి పరమేశ్వరునకు నత్యంత ప్రేమభక్తితో నమస్కరించి యీ వేదభాష్యము నారంభించుచున్నాను.

సం॥ "కాలరామాబ్ధి చంద్రేఽబ్దే భాద్రమాసే సితేదలే
ప్రతిపద్యాదిత్యవారే భాష్యారంభః కృతో మయా." (౨)

తె॥ విక్రమసంవత్ ౧౯౩౩ భాద్రపద శుద్ధపాడ్యమి ఆదివారమున నేనీ వేద భాష్యము నారంభించితిని.

సం॥ "దయానందో ఆనందో విలసతి పరః స్వాత్మవిదితః,
సరస్వత్యస్యాగ్రే నివసతి హితా హీశశరణా
ఇయం ఖ్యాతిర్యస్య ప్రతతసుగుణా వేదమననా
స్త్యనేనేదం భాష్యం రచితమితి బోద్ధవ్య మనఘాః." (౩)

తె॥ దయానంద సరస్వతి యను నామముగల వ్యక్తి యీ వేదభాష్యమును రచియించినాడని సజనుల కెల్లరకు విదితమగుగాక !

సం॥ "మనుష్యేభ్యో హితాయైవ సత్యార్థం సత్యమానతః
ఈశ్వరానుగ్రహేణేదం వేదభాష్యం విధీయతే." (౪)

తె॥ ఈశ్వరుని కృపాసహాయమువలన సర్వమానవుల హితముకొఱకే వేదభాష్య మొనర్చుచున్నాడ.

సం॥ "సంస్కృత ప్రాకృతాభ్యాం యద్భాషాభ్యా మన్వితం శుభమ్
మంత్రార్థవర్ణనం చాత్ర క్రియతే కామధుఙ్మయా." (౫)

తె॥ సంస్కృతము, ప్రాకృతము(హిందీ) అను రెండు భాషలలో నీ వేదభాష్యము రచియింపబడుచున్నది. వేదమంత్రార్థము కూడ.

సం॥ "ఆర్యాణాం మున్యృషీణాం యా వ్యాఖ్యారీతిః సనాతనీ
తాం సమాశ్రిత్య మంత్రార్థా విధాస్యంతే తు నాన్యథా." (౬)

తె॥ ఈ వేదభాష్యమునం దప్రమాణముగ నొకింతయు గ్రాహ్యముకాదు. బ్రహ్మా మొదలు వ్యాసమహర్షి వరకు గల ఋషులయు, మునులయు రీతి ననుసరించియే యీ వేదభాష్యము రచింపబడును.

సం॥ "యేనాధునికభాష్యైర్యే టీకాభిర్ వేదదూషకాః
దోషాః సర్వే వినశ్యేయు రన్యథార్థవివర్ణనాః." (౭)

తె॥ ఇంతకుపూర్వము వ్రాయబడిన వేదభాష్యములవలనను, టీకల వలనను వేదములపై నే మిథ్యాదోషారోపణములు భ్రమచే చేయబడినవో, అవి యన్నియు నీ వేదభాష్యమూలమున నివృత్తములగును.

సం॥ "సత్యార్థశ్చ ప్రకాశ్యేత వేదానాం యః సనాతనః
ఈశ్వరస్య సహాయేన ప్రయత్నోఽయం సుసిద్ధ్యతామ్." (౮)

తె॥ మరియు నీ భాష్యమువలన వేదముల సత్యార్థము ప్రపంచమున ప్రసిద్ధమగు గాక! వేదముల సనాతనార్థము నెల్లరు నున్నదున్న ట్లెరుగుటకు నే నీయత్న మొనర్చు చున్నాను. కావున పరమేశ్వరుని సహాయమున నీకార్యము బాగుగ సిద్ధించునుగాక! సర్వశక్తిమంతుడగు పరమేశ్వరుని నే ప్రార్థించున దిదియే.

సం॥ "విశ్వాని దేవ సవితర్ దురితాని పరాసువ
యద్ భద్రం తన్న ఆసువ."

౧.

యజుర్వేదే. అధ్యాయే ౩౦. మంత్రః ౩.

హే సచ్చిదానందానన్త స్వరూప! హే పరమ కారుణిక! హే అనన్తవిద్య! హే విద్యా విజ్ఞానప్రద! (దేవ) హే సూర్యాది సర్వజగద్విద్యా ప్రకాశక! హే సర్వానందప్రద! (సవితః) హే సకల జగదుత్పాదక! (నః) అస్మాకమ్, (విశ్వాని) సర్వాణి (దురితాని) దుఃఖాని, సర్వాన్ దుష్టగుణాంశ్చ (పరాసువ) దూరేగమయ, (యద్ భద్రం) యత్కల్యాణం, సర్వదుఃఖరహితం, సత్య విద్యాప్రాప్త్యాఽభ్యుదయ నిశ్శ్రేయస సుఖకరం భద్రమస్తి, (తత్నః) అస్మభ్యం, (ఆసువ) సమన్తాదుత్పాదయ. కృపయా ప్రాపయ. అస్మిన్ వేద భాష్యకరణానుష్ఠానే యే దుష్టా విఘ్నాః, తాన్ప్రాప్తేః పూర్వమేవ పరాసువ-దూరంగమయ. యచ్చ శరీరబుద్ధి సహాయ కౌశల సత్యవిద్యాప్రకాశాదిభద్ర మస్తి, తత్ స్వకృపాకటాక్షేణ హే పరబ్రహ్మన్! నోఽస్మభ్యం ప్రాపయ. భవత్ కృపాకటాక్ష సుసహాయప్రాప్త్యా సత్యవిద్యోజ్జ్వలం ప్రత్యక్షాది ప్రమాణ సిద్ధం భవద్రచితానాం వేదానాం యథార్థం భాష్యం వయం విదధీమహి. తదిదం సర్వమనుష్యోపకారాయ భవత్కృపయా భవేత్. అస్మిన్ వేదభాష్యే సర్వేషాం మనుష్యాణాం పరమ శ్రద్ధయాఽత్యన్తా ప్రీతిర్యథాస్యాత్, తథైవ భవతా కార్యమిత్యోమ్.

తె॥ ఓ సత్యస్వరూప! ఓ విజ్ఞానమయ! ఓ సదానందస్వరూప! ఓ అనంత సామర్థ్యయుక్త! ఓ పరమకృపాలు! ఓ అనంతవిద్యామయ! ఓ విద్యా విజ్ఞానప్రద! (దేవ) ఓ పరమేశ్వర! నీవు సూర్యాది సర్వజగత్తును, విద్యను ప్రకాశింపజేయువాడవు. సర్వానంద ప్రదుడవు. (సవితః!) ఓ సర్వజగదుత్పాదక! సర్వశక్తిమంతుడ! నీవు సకల జగత్తు నుత్పన్నము చేయువాడవు. (నః) మా, (విశ్వాని) సమస్త (దురితాని) దుఃఖములను, దుష్ట గుణము లను (పరాసువ) దూరమొనర్పుము - మా నుండి వానిని, వాని నుండి మమ్ములను దూరముగ నుంచుము. (యత్ భద్రం) ఏది సర్వదుఃఖ రహితమగు శుభమో, యేది సర్వసుఖయుక్తమో దానిని మాకెల్లపుడు ప్రాపింపజేయుము. (సుఖము ద్వివిధము. ఒకటి: సత్యవిద్యాప్రాప్తి వలన గలుగు నభ్యుదయము - చక్రవర్తి రాజ్యము, ఇష్ట మిత్రులు, ధనము, పుత్రులు, స్త్రీశరీరాదులవలన ప్రాప్తించు సత్యంతోత్తమ సుఖము. రెండు: నిఃశ్రేయస సుఖము - మోక్షము. ఈ ద్వివిధ సుఖమే భద్రమన బడును.) (తత్ నః ఆసువ) ఉపర్యుక్త భద్రనామక సుఖమును నీవు మాకన్ని విధముల కలిగింపుము. నీ కృపాసహాయమున విఘ్నములన్నియు మానుండి దూరమగుగాక! ఈ వేదభాష్య రచనానుష్ఠానము సుఖముగ పూర్ణమగు గాక! ఈ యనుష్ఠానమున మాశరీరమునం దారోగ్యము, బుద్ధి, చతురత వర్థిల్లునుగాక! సజ్జనుల సహాయము, సత్యవిద్యా ప్రకాశము పెంపొందును గాక! ఈ భద్రస్వరూప సుఖమును నీవు నీ సామర్థ్యము వలన మా కొసంగుము. నీ కృపాబలముతో నీచే రచియింపబడిన సత్య విద్యాయుక్త వేదములకు సత్యార్థయుక్త భాష్యమును సుఖముగ రచియింతుము. కావున నీ వేదభాష్యము నీ కృపవలన సంపూర్ణమయి, సర్వమానవుల కనిశ ముపకార మొనర్చుగాక! అంతర్యామివగు నీ ప్రేరణవలన మనుజుల కెల్లరకు నీవేదభాష్యమునందు శ్రద్ధాసమన్వితమగు నుత్సాహముదయించు గాక! అందువలన వేదభాష్యమునొనర్చు మా ప్రయత్నము యథావిధిగ సిద్ధించునుగాక! ఇట్లే నీవు మాపైనను, సమస్త జగత్తుమీదను కృపాదృష్టి నుంచుము. అందువలన నీ గొప్ప సత్యకార్యమును మేము సులభముగ జేయగలము.

అధీశ్వర ప్రార్థనా విషయుఃశ్వర

సం॥ "యో భూతం చ భవ్యం చ సర్వం యశ్చాధితిష్ఠతి
స్వర్యస్య చ కేవలం తస్మై జ్యేష్ఠాయ బ్రహ్మణే నమః." ౧
అథర్వవేద సంహితాయాం, కాండే ౧౦. ప్రపాఠకే ౨౩ అనువాకే ౪. సూక్తే ౮. మంత్రః ౧.

(యో భూతం చ) యో భూతభవిష్యద్వర్తమానాన్ కాలాన్ (సర్వం యశ్చ అధితిష్ఠతి) సర్వం జగచ్చాధితిష్ఠతి, సర్వాధిష్ఠాతా సన్ కాలాదూర్ధ్వం విరాజమానోఽస్తి. (స్వః యస్యచ కేవలం) యస్యచ కేవలం నిర్వికారం స్వఃసుఖస్వరూపమస్తి, యస్మిన్ దుఃఖం లేశమాత్రమపి నాస్తి, యచ్ ఆనందఘనం బ్రహ్మాస్తి (తస్మై....నమః) తస్మై జ్యేష్ఠాయ సర్వోత్కృష్టాయ బ్రహ్మణే మహతేఽత్యంతం నమోస్తు. ౧.

తె॥ (యోభూతం) ఏ పరమేశ్వరుడు భూత భవిష్యద్వర్తమాన కాలముల నతిక్రమించి విరాజిల్లుచున్నాడో, ఆ మూడు కాలములందును జరుగు వ్యవహారముల నన్నింటిని సరిగా నెరుగునో, (సర్వం యశ్చ అధితిష్ఠతి) ఎవడు సమస్త జగత్తును తన విజ్ఞానముచే నెరుంగునో, పుట్టించి, పోషించి, లయమొనర్చునో, మరియు విశ్వమునందలి పదార్థముల కధిష్ఠాతస్వామియో (స్వః యస్యచ కేవలమ్) కేవలసుఖమే యెవనికి స్వరూపమో, ఎవడు మోక్షమును, వ్యావహారిక సుఖమును నిచ్చువాడో, యెవనికి లేశమాత్ర మైనను దుఃఖము కలుగదో, ఎవడానందఘనుడో (తస్మై....నమః) అందరి కంటె పెద్దయు సర్వసామర్థ్యయుక్తుడు నగు నాపరమాత్మ కత్యంత ప్రేమతో నమస్కారము. (భూతము - గతకాలము, భవిష్యత్తు - రానున్న కాలము, వర్తమానము - జరుగుచున్న కాలము. మంత్రమునందలి యనేక చకారములు వర్తమానకాల సూచకములు.)

సం॥ "యస్యభూమిః ప్రమాఽన్తరిక్షముతోదరమ్
దివం యశ్చక్రే మూర్ధానం, తస్మై జ్యేష్ఠాయ బ్రహ్మణే నమః." ౨
అథ. ౧౦. కా. ౨౩. ప్ర.అ. ౭ సూ. ౩౨.

(యస్య భూమిః ప్రమా) యస్య భూమిః ప్రమా యథార్థజ్ఞానసాధనం పాదావాస్తి. (అంతరిక్ష...) అంతరిక్షం యస్యోదరతుల్యమస్తి. యశ్చ సర్వ

స్మాదూర్ధ్వం సూర్యరశ్మి ప్రకాశమయ మాకాశం దివం మూర్ధా౬నం శిరో వచ్ఛక్రే కృతవానస్తి, తస్మై...

తె॥ (యస్య భూమిః ప్రమా.) ఏపరమేశ్వరుని యునికిని, జ్ఞానమును దెలుపుటకు భూమ్యాది పదార్థములు యథార్థ జ్ఞానసాధనములో, ఎవడు సృష్టిలో భూమిని పాదస్థానమున నుండునదిగ రచించెనో, (అంతరిక్షముత ఉదరమ్) భూమికి సూర్యాది గోళములకు మధ్యనుండు నాకాశము నెవడు ఉదరస్థాన మున నిర్మించెనో, (దివం యః చక్రే మూర్ధా౬నం) ఎవడు ప్రకాశమాన పదార్థములను సృష్టిలో నన్నింటికిపైన మస్తకస్థానమున నుంచెనో - ఎవడు భూమి మొదలు సూర్యాది లోకములవరకు గల సమస్త జగత్తును నిర్మించి దానియందు వ్యాపకుడై, జగత్తుయొక్క సర్వావయవములందు పూర్ణుడై యన్నిటిని ధరించుచున్నాడో - (తస్మై జ్యేష్ఠాయ బ్రహ్మణే నమః) యీ పరబ్రహ్మకు నమస్కారము.

సం॥ - "యస్య సూర్యశ్చక్షు శ్చంద్రమాశ్చ పునర్ణవః
అగ్నిం యశ్చక్ర ఆస్యం తస్మై జ్యేష్ఠాయ బ్రహ్మణే నమః." ౩
అథ - కాం. ౧౦. ప్ర - ౨౩. అను. ౪. సూ. ౭. మం. ౩౩.

(యస్యసూ...) యస్య సూర్యః చంద్రమాశ్చ పునః పునః సర్గాదౌ నవీనే చక్షుషీ ఇవ భవతః. యో అగ్ని మాస్యం ముఖవచ్చక్రే కృతవానస్తి, తస్మై...

తె॥ (యస్య సూర్యః చక్షుః, చంద్రమాః చ.) ఎవనికి సూర్య చంద్రులు నేత్ర స్థానములై యున్నవో, ఎవడు ప్రతికల్పాదియందును సూర్యచంద్రాది పదార్థములను మాటిమాటికి క్రొత్తవిగ రచియించునో, (యః అగ్నిం ఆస్యం చక్రే) ఎవడు ముఖస్థానముగా నగ్నిని రచియించెనో, (తస్మై....నమః) ఆ పరబ్రహ్మకే నా నమోవాకములు.

సం॥ "యస్య వాతః ప్రాణాపావౌ చక్షురంగిరసోఽభవన్
దిశో యశ్చక్రే ప్రజ్ఞానీస్తస్మై జ్యేష్ఠాయ బ్రహ్మణే నమః." ౪
అథర్వకాండ ౧౦. ప్ర - ౨౩. అను. ౪. సూ. ౭. మం. ౩౪.

(యస్యవాతః....) వాతః సమష్టిర్ వాయుర్ యస్య ప్రాణాపానా వివాస్తి, అంగిరసః....) 'అంగిరా అంగారా అంకనా అంచనా ఇతి నిరుక్తే' ౩.౧౭. ప్రకాశకాః కిరణాః చక్షుషీ ఇవ భవతః, యో దిశః ప్రజ్ఞానీః ప్రజ్ఞాపనీర్ వ్యవహారసాధికాః చక్రే, తస్మై హ్యనంతవిద్యాయ బ్రహ్మణే మహతే సతతం నమోఽస్తు.

తె॥ (యస్యవాతః ప్రాణాపానౌ) ఎవడు బ్రహ్మాండగత వాయువును ప్రాణాపానములవలె నొనర్చెనో, (చక్షుః అంగిరసః అభవన్) ప్రకాశము నిచ్చు కిరణముల నెవడు నేత్రములవలె జేసెనో - కిరణప్రకాశము చేసే చూపుకు (రంగు) గ్రహింపబడును. (నిగుక్తమున 'అంగిర' శబ్దమునకు 'అంగారా' శబ్దముతో సైనజూపిన యర్థము వ్రాయబడినది.) (యః దిశఃప్రజ్ఞానీః చక్రే) ఎవడు దశదిశలను సర్వవ్యవహారములను సిద్ధము సేయు వానిగ జేసెనో, అనంతవిద్యాయుక్తుడును, సర్వమానవులకు నిష్టదేవుడును నగు నా పర బ్రహ్మకు మా నమస్కారములు.

సం॥ "య ఆత్మదా బలదా యస్య విశ్వ ఉపాసతే ప్రశిషం యస్యదేవాః,
యస్య చ్ఛాయామృతం యస్యమృత్యుః కస్మై దేవాయ హవిషా విధేమ."

యజు. అ. ౩౨.

(యః ఆత్మదాః....) య ఆత్మదా విద్యా విజ్ఞానప్రదః, (బలదాః) యః శరీరేంద్రియ ప్రాణాత్మ మనసాం పుష్ట్యుత్సాహ పరాక్రమ దృఢత్వప్రదః, (యస్య....) యం విశ్వేదేవాః సర్వే విద్వాంస ఉపాసతే. యస్యానుశాసనంచ మన్యంతే. (యస్యచ్ఛాయా ...) యస్యాశ్రయ ఏవ మోక్షోఽస్తి. యస్య అచ్ఛాయా అకృపాఽనాశ్రయో మృత్యుః జన్మమరణకారకోఽస్తి. (కస్మై.) [తస్మై కస్మై ప్రజాపతయే 'ప్రజాపతిర్ వైకః' తస్మై హవిషా విధేమేతి. శతపథ బ్రాహ్మణే. కాండే ౭. అ. ౩.] సుఖస్వరూపాయ బ్రహ్మణే దేవాయ ప్రేమ భక్తి రూపేణ హవిషా వయం విధేమ. సతతం తస్యైవోపాసనం కుర్వీమహి.

తె॥ (య ఆత్మదాః....) ఏ జగదీశ్వరుడు దయతో తన యాత్మ విజ్ఞానమును గలిగించునో, ఎవడు సర్వవిద్యలయు, సత్యసుఖములయు ప్రాప్తిని కలిగించునో, (బలదాః) ఎవడు శరీరమునకు, ఇంద్రియములకు, మనః ప్రాణాదులకును పుష్టి, ఉత్సాహము, పరాక్రమము, దృఢత్వము నిచ్చునో, (యస్య విశ్వే ఉపాసతే) విద్వాంసులెల్లరు నెవని నుపాసించుచు వచ్చిరో, (యస్య ప్రశిషం దేవాః) యెవని యనుశాసనము - వేదోక్త శిక్షణమును శిష్టులెల్లరు నతి గౌరవముతో స్వీకరింతురో, (యస్యచ్ఛాయా అమృతం) ఎవని నాశ్రయించుట మోక్షసుఖమునకు కారణమో (యస్య మృత్యుః) ఎవని యకృపయే జన్మ మరణరూప దుఃఖముల నొసంగునో - ఈశ్వరుని, అతని యుపదేశములగు సత్యవిద్యలను, సత్యధర్మములను, సత్యమోక్షమును

నంగీకరింపక, వేదమునకు విరోధులై తన యిచ్ఛవచ్చినట్లు దుష్టములగు కోరికలతో దుష్కర్మలందు వర్తించు వారిపై నీశ్వరునకు కృప గలుగదు. అదియే యకృప. అది దుఃఖములకు కారణమగును. అతని యాజ్ఞాపాల నమే సర్వసుఖముఁకు మూలమగును. (కస్మై దేవాయ హవిషా విధేమ.) సుఖస్వరూపుడును, సర్వప్రజాపతియునగు నా పరమేశ్వరుని ప్రాప్తికొఱకు సత్యప్రేమ - భక్తి - రూప సామగ్రితో మనము నిత్యము భజింతుముగాక! అందువలన మనకెట్టి దుఃఖము నెన్నడు గలుగకుండుగాక! (శతపథ బ్రాహ్మణమున 'కః' శబ్దమునకు 'ప్రజాపతి' యని యర్థము వ్రాయబడినది.)

సం॥ "ద్యౌఃశాంతి రంతరిక్షగ్ం శాంతిః పృథివీ శాంతి
రాపః శాంతి రోషధయః శాంతిర్, వనస్పతయః
శాంతిర్ విశ్వేదేవాః శాంతిర్ బ్రహ్మశాంతిః
సర్వగ్ం శాంతిః శాంతిరేవ శాంతిః సా మా శాంతిరేధి."

ఓ. యజు. అ. ౩౬. మం. ౧౭.

(ద్యౌఃశాంతిః ...) హే సర్వశక్తిమన్ పరమేశ్వర! త్వద్ భక్త్యా త్వత్ కృపయా చ ద్యౌః, అంతరిక్షం, పృథివీ,జలమ్, ఓషధయః, వనస్పతయః, విశ్వేదేవాః, సర్వేవిద్వాంసో, బ్రహ్మవేదః, సర్వం జగచ్చాస్మదర్థం శాంతం నిరుపద్రవం సుఖకారకం సర్వదాఽస్తు. అనుకూలం భవతు నః. యేన వయం వేదభాష్యం సుఖేన విదధీమహి. హే భగవన్! ఏతయా సర్వశాన్త్యా విద్యాబుద్ధి విజ్ఞానారోగ్య సర్వోత్తమ సహాయైర్ భవాన్ మా వర్ధయతు తథా సర్వం జగచ్చ.

తె॥ (ద్యౌఃశాంతిః...) ఓ సర్వశక్తిమంతుడవగు భగవంతుడ! నీయందు మాకు గల భక్తిచేతను, నీకృపచేతను (ద్యౌః) సూర్యాదిలోకముల ప్రకాశము, విజ్ఞానము నెల్లప్పుడు, మాకు సుఖదాయకములగుగాక! అట్లే పృథివి, ఆకాశము, జలము, ఓషధులు, వనస్పతులు - వటవృక్షాదులు - ప్రపంచమున గల విద్వాంసులెల్లరు, బ్రహ్మము - వేదము అను నీ పదార్థములు, మరియు వీనికంటె నితరమగు జగత్తు అన్నియు మాకు సర్వకాలములందును సుఖము నొడగూర్చుగాక! సర్వపదార్థములు సర్వదినములందును మాకనుకూల ములగుగాక! అందువలన మే మీ వేదభాష్యరూప కార్యమును సుఖముగ నెరవేర్చగలుగుదుము గాక! ఓ భగవంతుడ! ఇట్టి సర్వశాంతి వలన మాకు కృపతో విద్య, బుద్ధి, విజ్ఞానము, ఆరోగ్యము సర్వోత్తమ సహాయము నొసంగుము. ఉత్తమగుణములను, సుఖమును నొసంగి మమ్ములను, సర్వ జగత్తును వృద్ధినొందింపుము.

సం॥ "యతో యతః సమీహసే తతో నో అభయం కురు
శన్నః కురు ప్రజాభ్యోఽభయం నః పశుభ్యః." ౪

యజు. అ. ౩౬. మం. ౨౨.

(యతో యతః....) హే పరమేశ్వర! యతో యతో దేశాత్ త్వం సమీహసే, జగద్రచనపాలనార్థం చేష్టాం కరోషి, తతస్తతో దేశా న్నోఽస్మా నభయం కురు; యతః సర్వథా సర్వేభ్యో దేశేభ్యో భయరహితా భవత్కృపయా వయం భవేమ. (శన్నః కురు....) తథా తత్రస్థాభ్యః ప్రజాభ్యః పశుభ్యశ్చ నోఽస్మా నభయంకురు. ఏవం సర్వేభ్యో దేశేభ్యస్తత్రస్థాభ్యః ప్రజాభ్యః పశుభ్యశ్చ నోఽస్మాన్ శం కురు. ధర్మార్థకామమోక్షాదిసుఖయుక్తాన్ స్వానుగ్రహేణ సద్యః సంపాదయ.

తె॥ (యతో యతః) ఓ పరమేశ్వర! నీ వే యే దేశమున జగత్తును రచియించు చున్నావో, పాలించుచున్నావో, యా యా దేశమునుండి మమ్ములను భయ రహితుల నొనర్పుము - ఏదేశమునుండియు మా కించుకంతయు భయ మొదవకుండుగాక! (శం నః కురు...) అట్లే యన్ని దేశములందుగల నీ ప్రజలనుండియు, పశువుల నుండియు మమ్ము భయరహితులం జేయుము. మా వలన వానికిని సుఖము కలుగుగాక! భయము కలుగరాదు; నీ ప్రజల లోని మనుజులవలనను, పశువులవలనను మాకు శుభము కలుగునట్లు జేయుము. ధర్మార్థ కామ మోక్ష రూప పురుషార్థములు నీ యనుగ్రహ మున మాకు శీఘ్రముగ ప్రా ప్తించుగాక! అందువలన మానవజన్మమునకు ఫలములగు ధర్మాదులు సుఖముగ సిద్ధించునుగాక!

సం॥ "యస్మిన్ ఋచః సామ యజూగ్ంషి, యస్మిన్
ప్రతిష్ఠితా రథనాభావివారాः, యస్మింశ్చిత్తగ్ం
సర్వమోతం ప్రజానాం తన్మే మనः శివసంకల్పమస్తు." ౯

యజు. అ. ౩౪. మం. ౬.

(యస్మిన్ ఋచః....) హే భగవన్! కృపానిధే! యస్మిన్ మనసి ఋచः సామాని యజూంషి చ ప్రతిష్ఠితాని భవన్తి, యస్మిన్ యథార్థమోక్షవిద్యా చ ప్రతిష్ఠితా భవతి, (యస్మిన్ చిత్తం....) యస్మింశ్చ ప్రజానాం చిత్తం స్మర ణాత్మకం సర్వమోతమస్తి. సూత్రే మణిగణవత్ ప్రోతమస్తి. కస్యాంక ఇవ రథనాభౌ అరా ఇవ; తన్మే మమ మనో భవత్కృపయా శివసంకల్పం కల్యాణప్రియం సత్యార్థ ప్రకాశం చాస్తు; యేన వేదానాం సత్యార్థः ప్రకాశ్యేత.

హే సర్వవిద్యామయ! సర్వార్థవిత్! మదుపరి కృపాం విధేహి; యథా నిర్విఘ్నేన వేదార్థభాష్యం సత్యార్థం పూర్ణం వయం కుర్వీమహి. భవద్యశో వేదానాం సత్యార్థం విస్తారయేమహి; యం దృష్ట్వా వయం సర్వే సర్వోత్కృష్టగుణా భవేమ. ఈదృశీం కరుణా మస్మాక ముపరి కరోతు భవాన్. ఏతదర్థం ప్రార్థ్యతే. అనయా ప్రార్థనయాఽస్మాన్ శీఘ్రమేవానుగృహ్ణాతు. యత ఇదం సర్వోపకారకం కృత్యం సిద్ధం భవేత్."

తె॥ (యస్మిన్నృచః) ఓ భగవంతుడ! కృపానిధీ! (ఋచః) ఋగ్వేదము, (సామ) సామవేదము, (యజూంషి) యజుర్వేదము, ఈమూడింటికి నంత ర్భూతమగుటచే నథర్వవేదము - అను నీ వేదము లన్నియు దేనియందు స్థిరములగునో, మరియు దేనియందు మోక్షవిద్య - బ్రహ్మవిద్య సత్యాసత్య ప్రకాశము నేర్పడునో, (యస్మిన్ చిత్తం...) దేనియందు సర్వప్రజల చిత్తము స్మరించువృత్తితోనుండునో, ఇవి యన్నియు మాలయందలి మణులు సూత్రమున గ్రుచ్చబడినట్లు, రథచక్రపుటడ్డలో నాకులిమిడి యున్నట్లు ఇమిడియుండునో. అట్టి నా మనస్సు నీకృపవలన శుద్ధమగు గాక! అట్లే కల్యాణము - మోక్షమును, సత్యధర్మమును ననుష్ఠించుట కును, అసత్యమును పరిత్యజించుటకును ననువగు సంకల్పముతో గూడినదగు గాక! ఆ మనస్సువలన మాకు నీచే నిర్మితములైన వేదముల సత్యార్థము సరిగా ప్రకాశించుగాక! మేము విఘ్నముల నుండి యెల్లప్పుడు వేరుగనుండు నట్లు నీవు మాపై కృప నుంచుము. సత్యార్థ సహితముగ నీ వేదభాష్య మును సంపూర్ణమొనర్చి, భవన్నిర్మితములైన వేదముల సత్యార్థమును విస్తరింపజేయుటయనెడి కీర్తిని జగమున నెల్లప్పటికి వృద్ధినొనరింతుముగాక! ఈ భాష్యమును జూచి, వేదానుసారముగ సత్యానుష్ఠాన మొనర్చి మే మెల్లరము నెల్లప్పుడు శ్రేష్ఠగుణయుక్తుల మగుదుముగాక! ఇందులకే మా ప్రార్థనయు, మేము నిన్నెల్లపుడు ప్రేమతో ప్రార్థించుచున్నాము. నీవు శీఘ్రముగ కృపతో నాలకింపుము. అందువలన నెల్లరకు నుపకార మొనర్చు నీ వేదభాష్యానుష్ఠానము బాగుగ సిద్ధించును గాక:

ఇతీశ్వర ప్రార్థనా విషయః = ఇట్లు ఈశ్వర ప్రార్థనా విషయము

సమాప్తము.

అథ వేదోత్పత్తి విషయః

—※※※—

సం॥ "తస్మాద్ యజ్ఞాత్ సర్వహుత ఋచఃసామాని జజ్ఞిరే
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాద్ యజుస్తస్మాదజాయత." ౧
యజు. అ. ౩౧. మం. ౭.

(తస్మాద్ ....) తస్మాద్యజ్ఞాత్ సచ్చిదానందాదిలక్షణాత్ పూర్ణాత్ పురుషాత్ సర్వహుతాత్ సర్వపూజ్యాత్ సర్వోపాస్యాత్ సర్వశక్తిమతః పరబ్రహ్మణః (ఋచః) ఋగ్వేదః, (యజుః) యజుర్వేదః, (సామాని) సామవేదః, (ఛందాంసి) అథర్వవేదశ్చ, (జజ్ఞిరే) చత్వారో వేదాస్తేనైవ ప్రకాశితా ఇతి వేద్యమ్. సర్వహుత ఇతి వేదానామపి విశేషణం భవితుమర్హతి; వేదాః సర్వహుతః. యతః సర్వమనుష్యైర్ హోతుమాదాతుం గ్రహీతుం యోగ్యాః సన్త్యతః. 'జజ్ఞిరే, అజాయత' ఇతి క్రియాద్వయం వేదానామనేక విద్యావత్వద్యోతనార్థమ్. తథా, 'తస్మా' దితి పదద్వయం ఈశ్వరాదేవ వేదా జాతా ఇత్యవధారణార్థమ్. వేదానాం గాయత్ర్యాది ఛందోఽన్వితత్వాత్, పున శ్ఛందాంసీతి పదం చతుర్థస్యాథర్వవేదస్య ఉత్పత్తిం జ్ఞాపయతీత్యవధేయమ్.

'యజ్ఞోవై విష్ణుః.' శత. కాం. ౧. అ. ౧. బ్రా. ౩. కం. ౧౩.

"ఇదం విష్ణుర్ విచక్రమే త్రేధా నిదధేపదమ్" యజుః అ. ౫. మం. ౧౫.
ఇతి సర్వజగత్కర్తృత్వం విష్ణో పరమేశ్వర ఏవ
ఘటతే నాన్యత్ర. వేవేష్టి వ్యాప్నోతి చరాచరం
జగత్ స విష్ణుః పరమేశ్వరః.

తె॥ పరమేశ్వరునకు నమస్కరించి, యతనిని బ్రార్థించి, తదుపరి వేదోత్పత్తి విషయము - వేదము నెవరుత్పన్న మొనర్చిరి ? బ్రాయబడుచున్నది.

(తస్మాత్ యజ్ఞాత్ సర్వహుతః) సత్ - ఎవనికెన్నడు నాశములేదో, చిత్ - ఎవడు సదాజ్ఞానస్వరూపుడో, అజ్ఞాన మావంతయు నెవని కెన్నడును గలుగదో, ఆనంద - ఎవడు సదాసుఖస్వరూపుడో, ఎవనికి దుఃఖలేశ మెన్నడును గలుగదో - అట్టి సచ్చిదానందరూపలక్షణములతో గూడి, సర్వత్ర పరిపూర్ణుడై యుండుటచే పురుషుడును, సర్వమానవులచే నుపా

సింపంబడ యోగ్యుడగు నిష్టదేవుడగుటచే సర్వహుతుడును, సర్వసామర్థ్య యుక్తుడును నగు నా పరబ్రహ్మము నుండి, (ఋచః) ఋగ్వేదము, (సామాని) సామవేదము, (జజ్ఞిరే) పుట్టెను. (తస్మాత్) ఆ పరమేశ్వరు నుండి (ఛందాంసి) అథర్వవేదము, (జజ్ఞిరే) పుట్టెను. (తస్మాత్) అతని నుండి, (యజుః) యజుర్వేదము. (అజాయత) జన్మించెను.

మంత్రమునందు పఠింపబడిన 'సర్వహుతః' పదము వేదములకును విశేషణము కాగలదు. 'హు' ధాతువు - క్రియ, ఆదానము = గ్రహించుట యను నర్థమునందును ప్రయుక్తమగును. అందువలన వేదములు సర్వ హుతములు - సర్వమానవులచే గ్రహింపబడ యోగ్యములగుచున్నవి. కావున మానవులెల్లరు వేదములను గ్రహింపవలెననియు వేదోక్తరీతిని నడువవలయుననియు బోధపడుచున్నది.

'జజ్ఞిరే, అజాయత' అను నేకార్థక క్రియలను రెండింటిని ప్రయోగించుటవలన వేదము లనేకవిద్యాయుక్తములని యెరుగవలెను. అట్లే 'తస్మాత్' అను పదమును రెండుమారులు ప్రయోగించుటవలన 'వేదము లీశ్వరునుండియే యుత్పన్నములై నవి కాని, మనుష్యులవలనగాదు' అని నిశ్చయముగా నెరుగవలెను. వేదమంత్రములు అన్ని యు గాయత్రిమున్నగు ఛందస్సులతో గూడియే యున్నవి. అయినను 'ఛందాంసి' అను పదము ప్రత్యేకముగ మంత్రమున ప్రయోగింపబడినందున నది నాలుగవదియైన అథర్వవేదోత్పత్తిని దెలుపును.

యజ్ఞ శబ్దమున కర్థము విష్ణువు. అనియు, సర్వవ్యాపకుడగు పరమేశ్వ రుడే విష్ణుశబ్ద వాచ్యుడనియు శతపథాది బ్రాహ్మణములపలనను, వేద మంత్రములవలనను దెలియుచున్నది. ఇందులకు కారణము - సర్వజగత్తు నుత్పన్నము సేయు సామర్థ్యము పరమేశ్వరునందే యున్నది. ఇతరులలో లేదు.

సం॥ "యస్మా దృచో అపాతక్షన్ యజుర్యస్మాదపాకషన్
సామాని యస్యలోమా న్యథర్వాంగిరసో ముఖమ్
స్కంభం తం బ్రూహి కతమః స్విదేవ సః."

అథ. కాం. ౧౦. ప్రపా. ౨౩. అను ४. సూ. ౭. మం. ౨౦.

(యస్మాదృచో.) యస్మాత్ సర్వశక్తిమతః ఋచః ఋగ్వేదాః (అపాతక్షన్) అపాతక్షత్ ఉత్పన్నోఽస్తి. యస్మాత్ పరబ్రహ్మణః (యజుః) యజుర్వేదాః

అపాకషన్ ప్రాదుర్భూతోఽస్తి. తథైవ యస్మాత్ (సామాని) సామవేదః (ఆంగిరసః) అథర్వవేదశ్చోత్పన్నోస్తః. ఏవమేవ యస్యేశ్వరస్య ఆంగిరసః-అథర్వవేదో ముఖం ముఖవత్ ముఖ్యోఽస్తి, సామాని లోమానీవ సంతి, యజుర్ యస్య హృదయం, ఋచః ప్రాణశ్చేతి రూపకాలంకారః. యస్మాత్ చత్వారో వేదా ఉత్పన్నాః స కతమఃస్విద్దేవోఽస్తి తం త్వం బ్రూహీతి ప్రశ్నః ; ఆస్యోత్తరమ్ (స్కంభం తం) తం స్కంభం సర్వజగద్ధారకం పరమేశ్వరం త్వం జానీహీతి. తస్మాత్ స్కంభాత్ సర్వాధారాత్ పరమేశ్వరాత్ పృథక్ కశ్చిదన్యో దేవో వేదకర్తా నైవాస్తీతి మంతవ్యమ్.

"ఏవం వా అరేఽస్య మహతో భూతస్య నిఃశ్వసిత
మేత దృగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వాంగిరసః"

శత. కాం. 14. అ. 4. బ్రా. 4. క. 10

అస్యాయ మభిప్రాయః. యాజ్ఞవల్క్యోఽభివదతి—హే మైత్రేయి: మహత ఆకాశాదపి బృహతః పరమేశ్వరాన్నైవ సకాశాద్ ఋగ్వేదాది వేదచతుష్టయం (నిఃశ్వసితం) నిఃశ్వాసవత్ సహజతయా నిఃసృతమస్తీతి వేద్యమ్. యథా శరీరా చ్ఛ్వాసో నిఃసృత్య పునస్తదేవ ప్రవిశతి, తథైవేశ్వరాద్ వేదానాం ప్రాదుర్భావ తిరోభావౌ భవత ఇతి నిశ్చయః."

తెఱ (యస్మాదృచో అపాతక్షన్) సర్వశక్తిమంతుడగు పరమేశ్వరుని నుండి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, (ఆంగిరసః) అథర్వవేదము అను నాలుగు వేదములు జనించినవి. 'అథర్వవేదము ఈశ్వరుని ముఖతుల్యము; సామవేదము లోమసమానము; యజుర్వేదము హృదయము వంటిది; ఋగ్వేదము ప్రాణము' అని పరమేశ్వరుడీ మంత్రమున వేదముల యుత్పత్తిని రూపకాలంకారముతో దెలిపి యున్నాడు. (బ్రూహి కతమఃస్విదేవ సః) నాలుగు వేదములు నే దేవుని నుండి యుత్పన్నములైనవో యతనిని దెలుపుము. (స్కంభం తం) పరమేశ్వరుడు సర్వజగద్ధారకుడు. అతని నామము స్కంభుడు. అతడే వేదకర్తయని యెరుగుము. మానవుల కుపాసింప దగిన యిష్టదేవు డతడుతప్ప మరియొకడు లేడనియు నెరుగుము. వేదకర్తయు, సర్వశక్తి మంతుడునగు పరమేశ్వరుని విడిచి అన్యునుపాసించు నభాగ్యుడెవడుండును!

(ఏవం వా అరేఽస్య) మహావిద్వాంసుడైన యాజ్ఞవల్క్యమహర్షి తనకు పత్నియు, విదుషియునగు మైత్రేయి కిట్లుపదేశించుచున్నాడు—"ఓ

మైత్రేయీ! సర్వవ్యాపకుడగు పరమేశ్వరుడు ఆకాశాదులకంటె గొప్ప వాడు. అతని నుండియే ఋగ్యజుఃసామాథర్వములను నాలుగు వేదములు నుత్పన్నములైనవి. మనుష్యశరీరమునుండి శ్వాసబయటికి వచ్చి మరల శరీరమున ప్రవేశించునట్లు, సర్గారంభమున నీశ్వరుడు వేదముల నుత్పన్న మొనర్చి ప్రపంచమున ప్రకటించును. ప్రళయకాలమున ప్రపంచమున వేదము లుండవు. కాని, పరమేశ్వరుని జ్ఞానమునందు బీజమున నంకుర ముండునట్లు వేదము లెల్లపుడు నుండును. ప్రథమమున బీజమునందంకుర ముండును. ఆయంకురమే తదుపరి వృక్షరూపమై మరల బీజమున నంకుర రూపమున నుండును. అట్లే వేదములు నీశ్వరుని జ్ఞానమున నెల్లపుడు నుండును. అవి నశింపవు. అవి యీశ్వరుని విద్య కావున నవి నిత్యములు.

సం॥ పూర్వపక్షః: అత్రకేచి దాహుః – నిరవయవాత్ పరమేశ్వరా చ్ఛబ్దమయో వేదః కథ ముత్పద్యేతేతి?

ఉత్తరపక్షః: అత్రబ్రూమః. న సర్వశక్తిమతీశ్వరే శంకేయ ముప పద్యతే. కుతః? ముఖప్రాణాది సాధన మంతరాపి తస్యకార్యం కర్తుం సామర్థ్యస్య సదైవ విద్యమానత్వాత్. అన్యచ్చ, యథా మనసి విచారణా వసరే ప్రశ్నోత్తరాది శబ్దోచ్చారణం భవతి తథేశ్వరేఽపి మన్యతామ్. యోఽస్తి ఖలు సర్వశక్తిమాన్, స నైవ కస్యాపి సహాయం కార్యం కర్తుం గృహ్ణాతి. యథాఽస్మదాదీనాం సహాయేన వినా కార్యం కర్తుం సామర్థ్యం నాస్తి, నచైవ మీశ్వరే. యదా నిరవయవే నేశ్వరేణ సకలం జగద్రచితం, తదా వేదరచనే కా శంకా అస్తి? కుతః? వేదస్య సూక్ష్మరచనవజ్జగత్యపి మహదాశ్చర్య భూతం రచన మీశ్వరేణ కృతమస్యతః.

తె॥ పూ. ప: ఈ విషయమున ననేకులిట్లు ప్రశ్నింతురు—'ఈశ్వరుడు నిరాకారుడు. అతని నుండి శబ్దరూపమగు వేదము లెట్లుత్పన్నములు కాగలవు'?

ఉ. ప: పరమేశ్వరుడు సర్వశక్తిమంతుడు. అతని విషయమున నిట్లు శంకించుట బొత్తిగా పనికిరాదు. ముఖప్రాణాది సాధనములు లేకయే పరమేశ్వరునిలో ముఖప్రాణాది సాధనముల మూలమున నగు కార్యము లొనర్చుటకు ననంత సామర్థ్యము కలదు. ఈశ్వరుడు తన సామర్థ్యము తోనే ముఖప్రాణాద్యవయవములు లేకయే ముఖప్రాణాది కార్యముల

శాగుగ నిర్వర్తింప గలడని భావము. ఈదోషము జీవులలో గలుగ గలదు. జీవులు ముఖాదులు లేకున్న ముఖాదికార్యములను జేయజాలరు. వారల్ప సామర్థ్యము కలవారు. ఇందులకొక దృష్టాంతమునుగలదు. మనస్సునందు ముఖాద్యవయవములు లేవు. అయినను దానియందు ప్రశ్నోత్తరాది శబ్దోచ్చారణరూపమగు మానసవ్యాపారము జరుగును. అట్లే పరమేశ్వరుని యందును జరుగునని తెలియనగును. సంపూర్ణ సామర్థ్యము గల వాడేకార్యము నొనర్చుటకును నెవనిసహాయమున పేక్షింపడు. తన సామర్థ్యము చేతనే సర్వకార్యములను నిర్వర్తింపగలడు. మన మితరుల సహాయము లేక కార్యముల నొనర్పజాలము. ఈశ్వరు డట్టివాడు కాడు. ప్రళయమున జగత్తులేకుండెను. సృష్టిసమయమున నిరాకారుడగు నీశ్వరుడు సాకార సంపూర్ణ జగత్తును నిర్మింపగలిగినపుడు వేదములను రచించుటలో నాటంక మేమి? జగమున నేత్రాది పదార్థముల నత్యంత విస్మయ జనకముగ నీశ్వరుడు నిర్మించియున్నాడు. అట్లే వేదమునందును నత్యంత సూక్ష్మ విద్యలను రచించియున్నాడు. నిరాకారేశ్వరుడు వేదములగూడ నిట్లు రచియింప జాలడా?

సం॥ పూ. ప: నను: జగద్రచనే తు ఖల్వీశ్వర మంతరేణ న కస్యాఽపి సామర్థ్య మస్తి. వేదరచనే త్వన్యస్యాన్యగ్రంథరచనవత్ స్యాదితి.

ఉ. ప: అత్రోచ్యతే. ఈశ్వరేణ రచితస్య వేదస్యాధ్యయనానంతరమేవ గ్రంథరచనే కస్యాఽపి సామర్థ్యం స్యా న్నచాన్యథా. నైవ కశ్చిదపి పఠన శ్రవణమంతరా విద్వాన్ భవతి. యథేదానీం కించిదపి శాస్త్రం పఠిత్వోపదేశం శ్రుత్వా వ్యవహారంచ దృష్ట్వైవ మనుష్యాణాం జ్ఞానం భవతి. తద్యథా— కస్యచి త్సంతాన మేకాంతే రక్షయిత్వా అన్నపానాదికం యుక్త్యా దద్యాత్; తేన సహ భాషణాది వ్యవహారం లేశమాత్రమపి న కుర్యా ద్యావత్తస్య మరణం నస్యాత్. యథా తస్య కించిదపి యథార్థం జ్ఞానం నభవతి, యథా చ మహారణ్యస్థానాం మనుష్యాణా ముపదేశమంతరా పశువత్ ప్రవృత్తిర్ భవతి; తథైవాదిసృష్టి మారభ్యాద్యపర్యంతం వేదోపదేశమంతరా సర్వ మనుష్యాణాం ప్రవృత్తిర్ భవేత్. పునర్గ్రంథరచనస్య తు కా కథా?

తె॥ పూ. ప: ఈశ్వరునకు దక్క యే జీవునకును జగత్తును రచించు శక్తిలేదు. కాని, మనుష్యులకు వ్యాకరణాది శాస్త్రములను రచించు సామర్థ్య

మున్నది. కావున వేదరచన నొనర్చుసామర్థ్యము జీవుల కుండవచ్చును గదా ?

ఉ ప: లేదు. ప్రథమమున నీశ్వరుడు వేదములను రచియించెను. వానిని జదివిన తరువాతనే గ్రంథమును రచించు సామర్థ్యము మనుజు లకు గలుగును. లేకున్న గలుగజాలదు. వేదములను జదువక, వినక యే మనుజుడును విద్వాంసుడు కాజాలడు. ఇప్పుడును కొండొక శాస్త్రమును జదివి, వేరొకని యుపదేశమును విని, మానవుల పరస్పర వ్యవహారమును జూచినపుడే మానవులకు జ్ఞానము కలుగుచున్నది. లేకున్న కలుగదు. కొండొక బాలుని జన్మించినప్పటి నుండియు నేకాంతమున నుంచి, అతని కన్నజలములను యుక్తితో నొసంగుము. అతనితో భాషణాది వ్యవహార ములను లేశమాత్రమైనను జేయకుము. మరణ పర్యంతమట్లే యతనిని బెంచిన నతని కొకింతయు యథార్థజ్ఞానము కలుగదు. అట్లే ఘోరారణ్య ములలో నుండు మానవుల ప్రవృత్తియు వన్యపశువులంబోలి యుండుట జూడనగును. సర్గారంభమున నీశ్వరుడు వేదము నుపదేశింపకున్న నేటి వరకును మానవుల ప్రవృత్తియట్లే యుండెడిది. ఇక గ్రంథరచనా సామర్థ్య మును గూర్చి యేమనగలము? కావున వేదము లీశ్వరరచితములని యంగీక రించుటయే మేలు. లేకున్న లేదు.

సం॥ పూ. ప: మైవం వాచ్యమ్, ఈశ్వరేణ మనుష్యేభ్యః స్వాభావికం జ్ఞానం దత్తం; తచ్చ సర్వగ్రంథేభ్య ఉత్కృష్టమస్తి. నైవ తేన వినా వేదానాం శబ్దార్థసంబంధానామపి జ్ఞానం భవితు మర్హతి. తదున్నత్యా గ్రంథరచన మపి కరిష్యంత్యేవ. పునః కిమర్థం మన్యతే వేదోత్పాదన మీశ్వరేణ కృతమితి ?

ఉ. ప: ఏవంప్రాప్తే వదామహే. నైవ పూర్వోక్తాయాశిక్షితాయైకాంతే రక్షితాయ బాలకాయ, మహారణ్యస్థేభ్యో మనుష్యేభ్య శ్చేశ్వరేణ స్వాభావికం జ్ఞానం దత్తం కిమ్? కథం నాస్మదాదయోఽన్యేభ్యః శిక్షాగ్రహణ మంత రేణ, వేదాధ్యయనేన చ వినా పండితా భవన్తి? తస్మాత్ కిమాగతమ్? న శిక్షయా వినాఽధ్యయనేన చ స్వాభావికజ్ఞానమాత్రేణ కస్యాపి నిర్వాహో భవితు మర్హతి. యథాఽస్మదాదిభి రన్యేషాం విదుషాం, విద్వత్ కృతా నాం గ్రంథానాంచ సకాశా దనేక విధం జ్ఞానం గృహీత్వైవ గ్రంథాంతరం రచ్యతే, తథేశ్వరజ్ఞానస్య సర్వేషాం మనుష్యాణా మపేక్షాఽవశ్యం భవతి. కించ, న సృష్టే రారంభసమయే పఠన పాఠనక్రమో గ్రంథశ్చ కశ్చిదప్యాసీత్.

తదానీ మీశ్వరోపదేశ మంతరా న చ కస్యాపి విద్యాసంభవో బభూవ. పునః కథం కశ్చిజ్జనో గ్రంథం రచయేత్? మనుష్యాణాం నైమిత్తికజ్ఞానే స్వాతంత్ర్యాభావాత్. స్వాభావికజ్ఞానమాత్రేణైవ విద్యాప్రాప్త్యనుపపత్తేశ్చ.

యచ్చోక్తం స్వకీయం జ్ఞాన ముత్కృష్ట మిత్యాది, తదప్యసమంజసమ్. తస్య సాధనకోటౌ ప్రవిష్టత్వాత్, చక్షుర్వత్. యథా చక్షుర్ మనఃసాహిత్యేన వినా హ్యకించిత్కరమస్తి, తథాఽన్యేషాం విదుషా మీశ్వరజ్ఞానస్య చ సాహిత్యేన వినా స్వాభావికజ్ఞాన మప్యకించిత్కరమేవ భవతీతి.

తె॥. పూ. ప: ఈశ్వరుడు మానవులకు స్వాభావిక జ్ఞానము నొసంగియున్నాడు. ఆ జ్ఞానము గ్రంథముల కన్నింటికంటె నుత్తమము. అదిలేకున్న వేదముల లోని శబ్దార్థములు, వానిసంబంధములకు సంబంధించిన జ్ఞానమెన్నడును గలుగ జాలదు. ఆ జ్ఞానము క్రమముగా వృద్ధినొందినపుడు మానవులు గ్రంథములను రచియింతురు. అట్టియెడ వేదములు భగవంతుని నుండి యుత్పన్నములైనవని యంగీకరింపనేల?

ఉ. ప: ఇంతకు పూర్వము, ఏకాంతమున బెంచిన బాలకుని, వనవాసులను దృష్టాంతముగ నిచ్చియుంటిమి. వారికి భగవంతుడు స్వాభావిక జ్ఞానము నీయలేదా? వారు తమ స్వాభావిక జ్ఞానముతో విద్వాంసులేలకారు? దీనింబట్టి, ఈశ్వరోపదేశమైన వేదములేకున్న నే మనుజునకును యథార్థజ్ఞానము కలుగజాలదని నిశ్చితమగుచున్నది. ప్రస్తుత కాలమున మనము కూడ వేదములను జదువకున్నను, విద్వాంసుల నుండి శిక్షణను బొందకున్నను, విద్వద్రచితములయిన గ్రంథములను పఠింపకున్నను పండితులము కాజాలము. అట్లే సృష్ట్యాదియందు పరమాత్ముడు వేదముల నుపదేశింపకున్న పక్షమున నేటివరకును మానవునకు ధర్మాది విషయముల యథార్థజ్ఞానము కలిగియుండదు. దీనింబట్టి తెలిసిన దేమి? విద్వాంసుల శిక్షణ కానీ, వేదముల పఠనము కానీ లేక, కేవల స్వాభావిక జ్ఞానముతో మానవ వ్యవహారము నిర్వహింపబడదు. అన్య విద్వాంసుల నుండి మనము వేదాది శాస్త్రముల ఘూలమున నానావిధ విజ్ఞానములను గ్రహించి, అనంతరమున గ్రంథములను రచియింతుము. అట్లే యీశ్వర జ్ఞానాపేక్షయు నెల్లమానవుల కవశ్యమగుచున్నది. సృష్టి కారంభకాలమున పఠనపాఠన వ్యవస్థయేమియు లేకుండెను. విద్యా సంబంధించిన గ్రంథమేదియు లేదు. కావున నపుడు పరమేశ్వరుడు

వేదముల నుపదేశింపకున్న లోకమున విద్యయే యుండదు. అట్టియెడ మానవుడు గ్రంథమునెట్లు రచియింపగలడు? మానవజ్ఞానము నైమిత్తికము. కావున నందు మానవులకు స్వాతంత్ర్యముండనేరదు. స్వాభావిక జ్ఞానము తోనే యేరికిని విద్యాప్రాప్తి కలుగదు. కావుననే యీశ్వరుడు సర్వ మానవుల హితార్థము వేదముల నుత్పన్నము చేసియున్నాడు. మరియు స్వాభావిక జ్ఞానము వేదాది సర్వజ్ఞానములకంటె నుత్తమ మనుటయు సరికాదు. అది యింకను సాధ్యమే. అది యన్నింటికంటె నుత్తమమని సాధింపవలసి యున్నదని భావము. మనస్సంయోగములేక నేత్రమేమియు జూడనేరదు. ఆత్మసంయోగములేని మనస్సుకూడనేమియు జేయజాలదు. అట్లే స్వాభావిక జ్ఞానముకూడ, వేదము, విద్వాంసుల శిక్షణ గ్రహింప సాధనము మాత్రమగును. అయ్యది పశుసమాన వ్యవహారమునకును సాధన మగును. కాని, అది స్వయముగ ధర్మార్థ కామమోక్ష విద్యకు సాధన మెన్నడును గాజాలదు. మనస్సంయోగములేని చక్షువు రూపమును గ్రహించుననుట యెట్లు అసాధ్యవిషయమో, అట్లే స్వాభావిక జ్ఞానము వేదోపదేశము లేక గ్రంథరచనము చేయగలదనుటయు అసాధ్య విషయము.

సం॥ పూ. ప: వేదోత్పాదన ఈశ్వరస్య కిం ప్రయోజనమస్తీత్యత్ర వక్తవ్యమ్.

ఉ. ప: ఉచ్యతే. వేదానా మనుత్పాదనేఽపి తస్య కిం ప్రయోజన మస్తీతి?

పూ. ప: అస్మోత్తరం తు వయం న జానీమః.

ఉ. ప: సత్యమేవైతత్. తావ ద్వేదోత్పాదనే యదస్తి ప్రయోజనం తచ్ఛ్రుణుత. ఈశ్వరేఽనంతా విద్యా అస్తి వా నవా?

పూ. ప: అస్తి,

ఉ. ప: సాకిమర్థాఽస్తి?

పూ. ప: స్వార్థా.

ఉ. ప: ఈశ్వరః పరోపకారం న కరోతి కిమ్?

పూ. ప: కరోతి. తేన కిమ్?

ఉ. ప: తేనేదమస్తి. విద్యా స్వార్థా పరార్థా చ భవతి. తస్యా స్తద్విష యత్వాత్. యద్యస్మదర్థ మీశ్వరో విద్యోపదేశం న కుర్యాత్, తదాఽన్యేతర షాం సా నిష్ఫలా స్యాత్. తస్మాద్ ఈశ్వరేణ స్వవిద్యాభూతవేదస్యోపదేశేన

సప్రయోజనతా సంపాదితా. పరమకారుణికో హి పరమేశ్వరోఽస్తి పితృవత్. యథా పితా స్వసంతతిం ప్రతి సదైవ కరుణాం దధాతి, తథేశ్వరోఽపి పరమ కృపయా సర్వమనుష్యార్థం వేదోపదేశ ముపచక్రే. అన్యథా అంధపరంపరయా మనుష్యాణాం ధర్మార్థకామమోక్షసిద్ధ్యా వినా పరమానంద ఏవ నస్యాత్. యథా కృపాయమాణో నేశ్వరేణ ప్రజాసుఖార్థం కందమూలఫల తృణాదికం రచితం, స కథం న సర్వసుఖప్రకాశికాం సర్వవిద్యామయీం వేదవిద్యా ముపదిశేత్? కించ, బ్రహ్మాండ స్థోత్కృష్ట సర్వపదార్థప్రాప్త్యా యావత్ సుఖం భవతి, న తావద్విద్యాప్రాప్త సుఖస్య సహస్రతమే నాంశేనాపి తుల్యం భవతి; అతో వేదోపదేశ ఈశ్వరేణ కృత ఏవాస్తీతి నిశ్చయః.

ప్ర॥ వేదముల నుత్పన్న మొనర్చుటలో నీశ్వరునకుగల ప్రయోజనమేమి?

ఉ. ప: వేదముల నుత్పన్నము సేయకుండుటలో ప్రయోజనమేమి? యని ప్రశ్నించిన, దానికి సమాధానము జెప్పజాలనందువేని యది నిజమే. వేదమీశ్వరుని నిత్యవిద్య. దానికుత్పత్త్యనుత్పత్తులులేవు. కాని, జీవులమగు మనకొఱకు నీశ్వరుడు వేదములను బ్రకటించియున్నాడు. అది మనపై నతనికిగల పరమ కృప. ఇక వేదోత్పత్తి ప్రయోజనము వినుడు. ఈశ్వరుని యందనంత విద్య యున్నదా? లేదా? ఉన్నదందురేని, యతని విద్యకు బ్రయోజనమేమి?

పూ. ప: ఈశ్వరుని విద్య యతనికి పదార్థముల నెరుంగుటకు, వానిని రచించుటకు నుపయోగించును. అదియే దాని ప్రయోజనము.

ఉ. ప: అటులయిన నీశ్వరుడు పరోపకార మొనర్చునా? లేదా?

పూ. ప; ఈశ్వరుడు పరోపకారియే. దానివలన నీకేమి సిద్ధించును?

ఉ. ప: విద్య స్వార్థము కొఱకును పరార్థము కొఱకును నుపయోగించును. అయ్యదియే దాని గుణము. దానివలన స్వార్థపరార్థములు రెండును సిద్ధించును. పరమేశ్వరుడు కావున తన వేదవిద్యను జీవులమగు మన కుపదేశింపని పక్షమున విద్యవలన పరోపకారము జేయవలయుననెడి ప్రయోజనము సిద్ధింపదు చరితార్థముకా దు. అందువలననే పరమేశ్వరుడు తన వేదవిద్యను మనకుపదేశించి, దానిని సఫలముచేసియున్నాడు. పర మేశ్వరుడు మనకు తల్లిదండ్రులవంటి వాడు. మనమందరము నతని ప్రజా సంతానము. అతడు తన ప్రజపై నిత్యము కృపాదృష్టినుంచును. తల్లి

దండ్రులు తమ సంతానముపై నెల్లప్పుడు కరుణగలిగి యుందురు. సంతానము సుఖపడు నట్లెల్లవిధముల యత్నింతురు. అట్లే యీశ్వరుడును మనుష్యాది సర్వప్రాణుల మీదను కృపాదృష్టి నెల్లపుడు గలిగియుండును. కావుననే మానవులమగు మనకు వేదముల నుపదేశించియున్నాడు. అట్లు చేయకున్న నెవరికిని ధర్మార్థకామమోక్షములు సరిగ సిద్ధించెడివికావు; పరమానందము కూడ నెవనికిని లభించియుండెడిదికాదు. పరమకృపాలువగు పరమేశ్వరుడు జీవులను సుఖంపజేయుటకు, కందమూల ఫలాదులను, ఇతర సూక్ష్మస్థూల పదార్థములను జగమున రచించినట్లు సమస్త సత్యవిద్యలతో గూడిన వేదోపదేశమును మాత్రము జీవుల సుఖార్థమేలచేయడు? బ్రహ్మాండమునగల యుత్తమ పదార్థప్రాప్తివలన గలుగు సుఖము ఉత్తమ విద్యాప్రాప్తిచే గలుగు సుఖములో సహస్రాంశముతోనైనను బోలదు. అట్టి సరోత్తమ విద్యాబోధక వేదమును పరమేశ్వరుడేల యుపదేశింపడు? కావున వేదములీశ్వర నిర్మితములే యని నిశ్చిత సిద్ధాంతము.

సం॥ పూ. ప: ఈశ్వరేణ లేఖనీమసీపాత్రాదిసాధనాని వేదపుస్తకలేఖనాయ కుతో లబ్ధాని?

ఉ. ప: అత్రోచ్యతే. అహ హహ: మహతీయం శంకా భవతా కృతా. వినా హస్త పాదాద్యవయవైః కాష్ఠలోష్టాది సామగ్రీసాధనైశ్చ యథేశ్వరేణ జగద్రచితం, తథా వేదా అపి రచితాః. సర్వశక్తిమతీశ్వరే వేదవచనం ప్రత్యేవం మాశంకి. కింతు పుస్తకస్థా వేదా తేనాదౌ నోత్పాదితాః.

పూ. ప: కింతర్హి?

ఉ. ప: జ్ఞానమధ్యే ప్రేరితాః.

పూ. ప: కేషామ్?

ఉ. ప: అగ్నివాయ్వాదిత్యాంగిరసామ్.

పూ. ప: తే తు జ్ఞానరహితా జడాః సన్తి.

ఉ. ప: నైవం వాచ్యం; సృష్ట్యాదౌ మనుష్య దేహధారిణస్తే హ్యాసన్, కుతః (ఇతి చేత్?) జడే జ్ఞానకార్యాసంభవాత్. యత్రార్థాసంభవోఽస్తి తత్ర లక్షణాభవతి. తద్యథా - కశ్చిదాప్తః కంచిత్ ప్రతి వదతి 'మంచాఃక్రోశంతి' ఇతి. అత్ర మంచస్థా మనుష్యాఃక్రోశన్తీతి విజ్ఞాయతే. తథైవాత్రాపి విజ్ఞాయతామ్. విద్యాప్రకాశసంభవో మనుష్యేష్వేవ భవితుమర్హతీతి. అత్ర ప్రమాణమ్.

"తేభ్య స్తప్తేభ్యస్త్రయో వేదా అజాయన్త.
అగ్నేర్ ఋగ్వేదో, వాయోర్ యజుర్వేదః, సూర్యాత్ సామవేదః"

శత. కాం. ౧౧ అం. ౫ బ్రా. ౮ కం. ౩.

ఏషాం జ్ఞానమధ్యే ప్రేరయిత్వా తద్ద్వారా వేదాః ప్రకాశితాః.

పూ. ప: సత్యమేవమేతత్. పరమేశ్వరేణ తేభ్యో జ్ఞానం దత్తం, జ్ఞానేన తైర్ వేదానాం రచనం కృతమితి విజ్ఞాయతే.

ఉ. ప: మైవం విజ్ఞాయి. జ్ఞానం కింప్రకారకం దత్తమ్?

పూ. ప: వేదప్రకారకమ్.

ఉ. ప: తదీశ్వరస్య వా తేషామ్?

పూ. ప: ఈశ్వరస్యైవ.

ఉ. ప: పున స్తేనైవ ప్రణీతా వేదా ఆహోస్విత్తైశ్చ?

పూ. ప: యస్యజ్ఞానం తేనైవ ప్రణీతాః.

ఉ. ప: పునః కిమర్థా శంకా కృతా? తైరేవ రచితేతి?

పూ. ప: నిశ్చయ కరణార్థా.

తె॥ పూ. ప: వేదమును ప్రాయుటకు నీశ్వరుడు కలము, సిరాబుడ్డి మున్నగు సాధనము లెటనుండి తీసికొనెను? సర్గారంభమున కాగితములు మున్నగు పదార్థములు లేవుకదా?

ఉ. ప: వహ్వా! నీకు గొప్ప శంకయేకలిగినది. నీ బుద్ధి నేమని కొనియాడుదును? హస్తపాదాద్యవయవములు లేక, కాష్ఠలోహాది సాధన సామగ్రియు లేక యీశ్వరుడీ జగము నెట్లు రచియించెనో చెప్పుము? అట్లే సాధనములు లేకయే వేదములను రచియించినాడు. అతడు సర్వశక్తి మంతుడు. కావున నిట్లుశంకించుట నీకు తగదు. కాని; వా స్తవమున సృష్ట్యాది యందీశ్వరుడు పుస్తకములుగ ప్రాసి వేదములను ప్రకటింపలేదు. మరి యెట్లుచేసెనందువేని, జ్ఞానమునందు ప్రకాశింపజేసెను. ఎవరిజ్ఞానమున నందువేని అగ్ని, వాయువు, ఆదిత్యుడు, అంగిరసుడు ననువారి జ్ఞానమున. అగ్ని వాయ్వాదులు జడములందువేని, యట్లుకాదు. వారు సృష్టికారంభ మున మానవదేహధారులై యుండిరి. అదియెట్లన: జడములలో జ్ఞానకార్య మసంభవము.

పదములకు శక్యార్థము సంభవము కానియెడల లక్షణార్థము గ్రహింప బడును. ఆప్తుడైన విద్వాంసుడు 'మంచెలు కేకలు పెట్టుచున్నవి' అనిన మంచెలు కేకలు వేయుట సంభవముకాదు కావున 'మంచెలపైనున్న మనుష్యులు కేకలు వేయుచున్నారు.' అని యీ వాక్యమునకు లక్షణార్థము చెప్పబడును. అట్లే అగ్ని మొదలగు జడపదార్థములందు జ్ఞాన ప్రకాశ మసంభవము కావున లక్షణావృత్తితో అగ్ని వాయ్వాది పదములు పురుష బోధకములని యెరుంగవలెను. ఈవిషయమున శతపథబ్రాహ్మణ ప్రమాణమును జూడుడు. ("తేభ్య స్తప్తేభ్యః ...) తపస్వులయిన జ్ఞానులందు వేదములు ప్రకాశితములయ్యెను అగ్నియందు ఋగ్వేదము; వాయువు నందు యజుర్వేదము; సూర్యునియందు సామవేదము. (అంగిరసునందు అథర్వవేదము.) వీరి నలుగురి జ్ఞానమున ముందువేదములను ప్రకటించి వారి నుండి బ్రహ్మాదులకు (మహర్షులకు) అందజేసెను.

పూ. ప: సత్యమే. ఈశ్వరుడు వారికి జ్ఞానము గలిగించియుండును. ఆ జ్ఞానముతో వారు వేదములను రచించియుందురు.

ఉ. ప: ఇట్లనుట నీకు తగదు. ఈశ్వరుడు వారికి జ్ఞానము నెట్లొసంగెనో నీ వెరుగుదువు గదా!

పూ. ప: వారికి వేదరూప జ్ఞానము నొసంగెను.

ఉ. ప: ఆ జ్ఞాన మీశ్వరునిదా? లేక వారిదా?

పూ. ప: ఆ జ్ఞాన మీశ్వరునిదే.

ఉ. ప: అయిన వేదమీశ్వర నిర్మితమా? లేక అగ్న్యాది ప్రణీతమా?

పూ. ప: జ్ఞానమెవనిదో యతడే వేదములను రచించెను.

ఉ. ప: మరి అగ్న్యాదులు వేదరచయితలని యేల శంకించితివి?

పూ. ప: నిశ్చయార్థము.

సం॥ పూ. ప: ఈశ్వరో న్యాయకర్తాస్తి వా పక్షపాతీ?

ఉ. ప: న్యాయకారీ.

పూ. ప: తర్హి చతుర్ణామేవ హృదయేషు వేదాः ప్రకాశితాः కుతో న సర్వేషా మితి?

ఉ. ప: అత్రాహ. అత ఈశ్వరే పక్షపాతస్య లేశోఽపి నై వా గచ్ఛతి, కిం త్వనేన తస్య న్యాయకారిణః పరమాత్మనఃసమ్యఙ్ న్యాయః ప్రకాశితో భవతి.

పూ. ప: కుతః?

ఉ. ప: న్యాయేత్యన్యైవ నామాస్తి యో యాదృశం కర్మ కుర్యాత్తస్మై తాదృశమేవ ఫలం దద్యాత్. అత్రైవం వేదితవ్యమ్. తేషామేవ పూర్వ పుణ్యమాసీత్ యతః ఋషేతేషాం హృదయే వేదానాం ప్రకాశః కర్తుం యోగ్యోఽస్తి.

పూ. ప: కించ తే తు సృష్టేః ప్రాగుత్పన్నాస్తేషాం పూర్వపుణ్యం కుత ఆగతమ్?

ఉ. ప: అత్ర బ్రూమః. సర్వే జీవాః స్వరూపతోఽనాదయః, తేషాం కర్మాణి, సర్వం కార్యం జగచ్చ ప్రవాహేణైవానాదీని సంతీతి. ఏతేషా మనాదిత్వస్య ప్రమాణపూర్వకం ప్రతిపాదనమగ్రే కరిష్యతే.

తె॥ పూ, ప: ఈశ్వరుడు న్యాయకారియా? లేక పక్షపాతియా?

ఉ. ప: న్యాయకారి,

పూ, ప: ఈశ్వరుడు న్యాయకారియగు నెడల నెల్లరి హృదయము లందును వేదముల నెందుకు ప్రకటింపడయ్యె? నలువురి హృదయములందే ప్రకాశింపజేసినందున పక్షపాతి యగును.

ఉ. ప. ఇందువలన నీశ్వరునందు పక్షపాతము కొంచెమైన నున్నదనుట సరికాదు. పైపెచ్చు యతనియందు గల న్యాయమే వెల్లడి యగు చున్నది. అది యెట్లందురేని, న్యాయమన నేమి? ఎవరెట్టి కర్మచేసిన వారికట్టి ఫలము నిచ్చుటయే కదా! దీనింబట్టి, యే నలువురి హృదయ మున వేదములు ప్రకాశింపజేయబడినవో వారందులకు తగిన పుణ్యము పూర్వ మొనరించిన వారని తెలియనగును.

పూ. ప: ఆ నలువురును సృష్టి కారంభమున నుత్పన్నులై యున్నారు కదా? వారికి పూర్వపుణ్య మెటనుండి వచ్చినది?

ఉ. ప: జీవులు, (కారణ జగత్తు), స్వరూపముతో ననాదులు—ఆది లేనివి, కర్మములు, సర్వకార్యజగత్తు, ఈ రెండును ప్రవాహముతో ననాదులు. ఈ విషయము ప్రమాణపూర్వకముగ ముందు వ్రాయుదుము.

సం॥ పూ. ప: కిం గాయత్ర్యాదిచ్ఛందోరచనమపీశ్వరేణైవ కృతమ్?

ఉ. ప: ఇయం కుతః శంకాఽభూత్? కిమీశ్వరస్య గాయత్ర్యాది చ్ఛందోరచన జ్ఞానం నాస్తి?

పూ. ప: అస్త్యేవ; తస్య సర్వవిద్యావత్వాత్.

ఉ. ప: అతో నిర్మూలా సా శంకాస్తి.

పూ. ప: చతుర్ముఖేన బ్రహ్మణా వేదా నిరమాయిషతేత్యైతిహ్యమ్.

ఉ, ప: మైవం వాచ్యమ్. ఐతిహ్యస్య శబ్దప్రమాణాంతర్భావాత్.

"ఆప్తోపదేశః శబ్దః." న్యా. శా. అ. ౧, ఆ. ౧, సూ. ౭.

"శబ్ద ఐతిహ్యమిత్యాది చ." న్యా శా. అ. ౨, ఆ. ౨, సూ. ౨

"అన్యోపరి." న్యా. శా. అ. ౧, ఆ. ౧, సూ. ౭,

ఇతి గోతమాచార్యేణోక్తత్వాత్.

"ఆప్తః ఖలు సాక్షాత్కృతధర్మా; యథా దృష్టస్యార్థస్య చిఖ్యాపయి షయా ప్రయుక్త ఉపదేష్టా; సాక్షాత్కరణమర్థస్యాప్తిస్తయా ప్రవర్తత ఇత్యాప్తః. ఇతి న్యాయభాష్యే వాత్స్యాయనోక్తేః."

అతః సత్యన్యైవైతిహ్యత్వేన గ్రహణం నానృతస్య. యత్ సత్యప్రమాణ మాప్తోపదిష్టమైతిహ్యం తద్ గ్రాహ్యం నాతో విపరీతమితి; అనృతస్య ప్రమత్తగీతత్వాత్. ఏవమేవ వ్యాసే నర్షిభిశ్చ వేదా రచితా ఇత్యాద్యపి మిథ్యైవాస్తీతి మన్యతామ్. నవీనపురాణగ్రంథానాం తంత్రగ్రంథానాం చ వైయర్థ్యాపత్తేశ్చేతి.

తె॥ ప్రశ్నము; గాయత్రి మున్నగు ఛందస్సులనుగూడ నీశ్వరుడే రచియించెనా?

ఉత్తరము: నీకీశంక యేల కలిగినది? ఛందోరచనజ్ఞాన మీశ్వరునకు లేదా?

ప్ర: ఈశ్వరుడు సమస్తవిద్యాయుక్తు డగుటవలన నతని కన్నియు దెలియును.

ఉ: బాగు. కాపున నీశంక నిరర్థకమే కదా!

ప్ర: చతుర్ముఖ బ్రహ్మ వేదములను రచించినాడని యితిహాసమున జదువుచున్నా మే?

ఉ: అట్లనకు. ఇతిహాసము శబ్దప్రమాణమునందే లెక్కింపబడినది.

(ఆప్తోపదేశః శబ్దః....) 'సత్యవాదులగు విద్వాంసులు జేసిన యుపదేశ రూపశబ్దములే శబ్దప్రమాణము.' అని న్యాయదర్శనమున గోతమాచార్యుడు వ్రాసియున్నాడు.

(శబ్ద ఐతిహ్యామ్) అను నీసూత్రమున గోతముడు ఇతిహాసమును శబ్ద ప్రమాణమున లెక్కించియున్నాడు.

(ఆప్తోపదేశః శబ్దః) అను సూత్రమునకు భాష్యము వ్రాయుచు వాత్స్యాయన ముని ఆప్తలక్షణము నిట్లు వర్ణించియున్నాడు:— 'సర్వ పదార్థవిద్యలను సాక్షాత్తుగ నెరిగినవాడును, కపటాది దోషరహితుడును, ధర్మాత్ముడును, ఎల్లప్పుడు సత్యము జెప్పుచు, సత్యము నంగీకరించుచు, సత్యము నాచరించువాడును, పూర్ణవిద్యవలన దా నెరిగిన విషయమును మానవులకు సుఖము గలుగు నిమిత్తము కృపాదృష్టితో నుపదేశించు వాడును నగు మానవుడు ఆప్తుడనబడును.' అని 'పృథివి మొదలు పరమేశ్వరపర్యంతము గల పదార్థముల నున్నవి యున్నట్లు స్వయముగ ప్రత్యక్ష మొనర్చుకొని, తదనుసారము వర్ణించుటకు 'ఆప్తి' యని పేరు. 'ఆప్తి'తో కూడినవాడు ఆప్తుడు.'

అట్టి యాప్తుని యుపదేశమే ప్రమాణమగును. ఇతరుల వాక్యములు ప్రమాణములు కావు. సత్యవృత్తాంతమే యితిహాసమగును; కాని, అనృతవృత్తము కాదు. సత్యప్రమాణముతోగూడిన యితిహాసమే సర్వ మానవులకు గ్రహణయోగ్యము. అందుకు విపరీతేతిహాసమును గ్రహించుట యెవరికిని దగదు. ప్రమాదయుక్త పురుషుని మిథ్యాకథనము ఇతిహాసముగ గ్రహింపబడదు. ఇట్లే వ్యాసమహర్షి నాలుగు వేదసంహితలను రచించినాడనియు, లేక వానిని సంగ్రహము చేసినాడనియు చెప్పు ఇతిహాసములన్నియు నసత్యములని నెరుగవలెను. ఇటీవల రచియింపబడిన బ్రహ్మవైవర్తాది పురాణములు, బ్రహ్మయామలాది తంత్రగ్రంథములు, వానియందు వ్రాయబడిన యితిహాసములు ప్రమాణములుగ గ్రహింపరాదు. వానియందు అసంభవములు, అప్రమాణములు నగు కపోల కల్పితములయిన మిథ్యేతిహాసము లెన్నో వ్రాసియున్నారు. సత్యగ్రంథములైన శతపథబ్రాహ్మణము మున్నగు గ్రంథములలోని యితిహాసముల నెన్నడును విడువరాదు.

సం॥ ప్ర: యో మంత్రసూక్తానామృషిర్లిఖితస్తే నైవ తద్రచితమితి కుతో న స్యాత్?

ఉ: మైవం వాదీః. బ్రహ్మాదిభిరపి వేదానామధ్యయనశ్రవణయోః కృతత్వాత్.

"యో వై బ్రహ్మాణం విదధాతి పూర్వం
యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై?

శ్వే. ఉప. అ. ౬, శ్లో. ౧౮.

ఇతి శ్వేతాశ్వతరోపనిషదాది వచనస్య విద్యమానత్వాత్; ఏవం యదర్షీణాముత్పత్తిరపి నాసీత్తదా బ్రహ్మాదీనాం సమీపే వేదానాం వర్తమానత్వాత్. తద్యథా—

"అగ్నివాయురవిభ్యస్తు త్రయం బ్రహ్మ సనాతనమ్
దుదోహ యజ్ఞసిద్ధ్యర్థం ఋగ్యజుఃసామలక్షణమ్."

మను. అ. ౧-౨౩.

"అధ్యాపయామాస పితౄన్ శిశురంగిరసః కవిః."

మను. అ. ౩, శ్లో. ౧౩౦.

ఇతి మనుసాక్ష్యత్వాత్. అగ్న్యాదీనాం సకాశాద్ బ్రహ్మాపి వేదానామధ్యయనం చక్రే. అన్యేషాం వ్యాసాదీనాం తు కా కథా?

తె॥ ప్ర: సూక్తములు, మంత్రములు, నే ఋషులపేర లిఖింపబడుచున్నవో వారే వేదములను రచించినారని యేల యంగీకరింపరాదు?

ఉ: అట్లనరాదు. కారణమేమన: బ్రహ్మాది మహర్షులుకూడ వేదములను జదివినారు. శ్వేతాశ్వరాది - ఉపనిషత్తులలో నిట్లున్నది.

(యో వై బ్రహ్మాణం..) బ్రహ్మను సృష్టించినవాడు బ్రహ్మాదుల సృష్టికి ముందే అగ్ని మున్నగువారికి వేదముల నుపదేశించి వారి మూలమున బ్రహ్మాదులకును నుపదేశించెను. ఆ పరమేశ్వరుని శరణు బొందుదుము.' దీనింబట్టి బ్రహ్మాది మహర్షులుకూడ వేదములను జదివిరని తెలియుచున్నది. మరీచ్యాది ఋషులు, వ్యాసాది మునులు జన్మింపక ముందే బ్రహ్మాదులకు వేదనులు తెలియును. ఇందులకు మనువు శ్లోకములే ప్రమాణములు.

(అగ్నివాయు ...) 'పూర్వము చెప్పబడిన అగ్ని, వాయువు, సూర్యుడు, అంగిరసుడు ననువారినుండి బ్రహ్మాదులు వేదములను పఠించిరి.'
మ. అ. ౧-౩౩.

(అధ్యాపయామాస ...) 'అంగిరసముని పుత్రుడు విద్వాంసుడై, తన పినతండ్రి మున్నగు పెద్దవారికికూడ వేదములను బోధించెను.'

బ్రహ్మయే వేదములను ఇతరులనుండి జదివియున్నా డనిన నిక వ్యాసాది మహర్షుల విషయమున నేమనవలెను?

సం॥ ప్ర: కథం వేదः శ్రుతిశ్చేతి ద్వే నామ్నీ బుక్‌సంహితాదీనాం జాతే?

ఉ: అర్థవశాత్. (విద) జ్ఞానే, (విద) సత్తాయాం, (విద్ల్) లాభే, (విద) విచారణే, ఏతేభ్యో 'హల' శ్చేతి సూత్రేణ 'కరణాధికరణకారకయోः 'ఘఞ్' ప్రత్యయే కృతే వేదశబ్దः సాధ్యతే. తథా (శ్రు) శ్రవణే, ఇత్య స్మాద్ధాతోः కరణకారకే 'క్తిన్' ప్రత్యయే కృతే శ్రుతిశబ్దో వ్యుత్పాద్యతే, విదంతి జానన్తి, విద్యన్తే భవన్తి, విందంతి, విందంతే లభంతే, విందతే విచారయన్తి సర్వే మనుష్యాः సర్వాः సత్యవిద్యాः, యైర్‌యేషు వా, తథా విద్వాంసశ్చ భవన్తి, తే వేదాः. తథా ఆదిసృష్టిమారభ్యాద్యపర్యంతం బ్రహ్మా దిభిः సర్వాः సత్యవిద్యాः శ్రూయన్తేఽనయా సా శ్రుతిः. న కస్యచిద్దేహ ధారిణः సకాశాత్ కదాచిత్ కోఽపి వేదానాం రచనం దృష్టవాన్.

ప్ర: కుతः?

ఉ: నిరవయవేశ్వరాత్తేషాం ప్రాదుర్భావాత్. అగ్నివాయ్వాదిత్యాంగి రసస్తు నిమిత్తభూతా వేదప్రకాశార్థమీశ్వరేణ కృతా ఇతి విజ్ఞేయమ్. తేషాం జ్ఞానేన వేదానామనుత్పత్తేः. వేదేషు శబ్దార్థసంబంధాः పరమేశ్వరాదేవ ప్రాదుర్భూతాः. తస్య పూర్ణవిద్యావత్వాత్.

ప్ర: అతः కిం సిద్ధమ్?

ఉ: అగ్నివాయురవ్యఙ్గిరో మనుష్యదేహధారిజీవద్వారేణ పరమేశ్వరేణ శ్రుతి, ర్వేదः ప్రకాశీకృత ఇతి బోధ్యమ్.

తె॥ ప్ర: ఋగ్వేదాది సంహితులకు వేదము, శ్రుతి యని రెండుపేరు లేల కలిగినవి?

ఉ: అర్థభేదము వలన నీ రెండు నామము లేర్పడినవి. సంస్కృత మున నొక 'విద' ధాతువునకు జ్ఞానమర్థము. రెండవ 'విద్' ధాతువు నకు , సత్తా' ఉనికి యర్థము. మూడవ 'విద్ల' కు లాభము, నాలుగవ 'విద' కు విచారణ – ఆలోచన, అని యర్థము. ఈ నాలుగు ధాతువుల (క్రియల) కు తరువాత 'హలశ్చ' అను పాణినీయ సూత్రము ననుసరించి కరణము, అధికరణము (తృతీయా-సప్తమి) అను కారకములందు 'ఘఞ్' అను ప్రత్యయము చేర్చినందున వేదశబ్దము సిద్ధించును. అట్లే 'శ్రు' ధాతువు శ్రవణార్థకము, దానికి కరణార్థమున 'క్తిన్' ప్రత్యయము చేర్చిన శ్రుతిశబ్దము సిద్ధించును. వేనిలో, వేనిని జదువుటవలన యథార్థ విద్యల విజ్ఞానము కలుగునో యవి వేదములనబడును. వేనిని వేనియందు జదువుటవలన విద్వాంసు లగుదురో యవి వేదములు. వేని ద్వారమున, వేనియందు సర్వసుఖములు లభించునో యవి వేదములు. వేనియందు, వేనిద్వారమున మానవులు సత్యాసత్యముల సరిగా విచారింప గలుగుదురో యవి వేదములు. ఈ యర్థములందు సంహితలకు వేదనామము కలిగిన దని భావము. అట్లే సృష్ట్యారంభమునుండి నేటివరకు, బ్రహ్మమొదలు మనవరకు నెల్లరు సంహితల ద్వారమున సత్యవిద్యలను వినుచు వచ్చినందున వేదములకు – సంహితలకు – శ్రుతి యని నామ మేర్పడినది. ఎవడును నే దేహధారినుండియు వేదము లుత్పన్నములగుచుండగ – రచియింపబడు చుండగ జూడలేదు.

ప్ర: ఎందువలన?

ఉ: నిరవయవేశ్వరునివలన వేదములు ప్రాదుర్భవించినవి. వాని నెల్లరు నేటివరకు వినుచు, వినిపించుచునే వచ్చిరి. కొండొకడు వాద్య ములను వాయించి శబ్దము నావిర్భవింపజేయునట్లు, కొయ్యబొమ్మలలో క్రియను గలిగించునట్లు వేదముల నావిర్భవింపజేయుట కీశ్వరుడు – అగ్ని, వాయువు, ఆదిత్యుడు, అంగిరసుడు ననువారిని – మానవులను – నిమిత్త మాత్రులను జేసియున్నాడు. అగ్ని మున్నగువారి జ్ఞానముతో వేదము లుద్భవింపలేదు. వేదములందలి శబ్దములు, అర్థములు, వానికిగల సంబంధములు అన్నియు పూర్ణవిద్వాంసుడగుటచే నీశ్వరునినుండియే ప్రకటితములైనవి.

ప్ర: ఇందువలన నేమి సిద్ధించినది?

ఉ: పరమేశ్వరుడు మానవదేహధారులయిన అగ్ని, వాయువు, ఆదిత్యుడు, అంగిరసుడు వీరు జీవుల ద్వారమున వేదములను ప్రకాశింపజేసెనని సిద్ధమైనది.

సం॥ ప్ర: వేదానాముత్పత్తౌ కియన్తి వర్షాణి వ్యతీతాని?

ఉ: అత్రోచ్యతే — ఏకో వృందః, షణ్ణవతిః కోటయః, అష్టాలక్షిణి, ద్విపంచాశత్ సహస్రాణి, నవశతాని, షట్‌సప్తతిశ్చైతావంతి (౧౯౬౦-౮౫-౩౯౬) వర్షాణి వ్యతీతాని, సప్తసప్తతితమోఽయం సంవత్సరో వర్తత ఇతి వేదితవ్యమ్. ఏతావత్యేవ వర్షాణి వర్తమానకల్పస్యాప్యేవేతి.

ప్ర: కథం విజ్ఞాయతే హ్యేతావత్యేవ వర్షాణి వ్యతీతానీతి?

ఉ: అత్రాహ: అస్యాం వర్తమానాయాం సృష్టౌ, వైవస్వతస్య సప్తమస్యాస్య మన్వంతరస్యేదానీం వర్తమానత్వాత్, అస్మాత్ పూర్వం షణ్ణాం మన్వంతరాణాం వ్యతీతత్వాచ్చేతి. తద్యథా: స్వాయంభవః, స్వారోచిషః, ఔత్తమిః, తామసో, రైవతః, చాక్షుషో, వైవస్వతశ్చేతి, సప్తైతేమనవః, తథా సావర్ణ్యాదయ ఆగామినః సప్తచైతే మిళిత్వా (౧౪) చతుర్దశైవ భవన్తి. తత్రైకసప్తతి శ్చతుర్యుగాని హ్యేకైకస్య మనోః పరిమాణం భవతి. తే చైకస్మిన్ బ్రాహ్మదినే (౧౪) చతుర్దశ భుక్తభోగా భవంతి. ఏకసహస్రం (౧౦౦౦) చాతుర్యుగాని బ్రాహ్మదినస్య పరిమాణం భవతి. బ్రాహ్మరాత్ర్యి అపి తావదేవ పరిమాణం విజ్ఞేయమ్, సృష్టేర్వర్తమానస్య దినసంజ్ఞాఽస్తి. ప్రలయస్య చ రాత్రి సంజ్ఞేతి. అస్మిన్ బ్రహ్మదినే షట్‌మనవస్తు వ్యతీతాః, సప్తమస్య వైవస్వతస్య వర్తమానస్య మనోరష్టావింశతి తమోఽయం కలిర్ వర్తతే. తత్రాస్య వర్తమానస్య కలియుగస్యైతావంతి (౪౩౨) చత్వారి సహస్రాణి నవశతాని షట్‌సప్తతిశ్చ వర్షాణి తు గతాని; సప్తసప్తతితమోఽయం సంవత్సరో వర్తతే. యమార్యా విక్రమస్యైకోనవింశతిశతం త్రయస్త్రింశత్తమోత్తరం (౧౯౩౩) సంవత్సరం వదన్తి. అత్ర విషయే ప్రమాణాని:

"బ్రాహ్మస్య తు క్షపాహస్య యత్ప్రమాణం సమాసతః
ఏకైకస్యో యుగానాం తు, క్రమశస్తన్నిబోధత." ఁ. మ. ౧-౭౨.

"చత్వార్యాహుః సహస్రాణి, వర్షాణాం తు కృతం యుగం
తస్య తావచ్ఛతీ సంధ్యా, సంధ్యాంశశ్చ తథా విధః." ఁ. మ. ౧-౭౯.

"ఇతరేషు ససంధ్యేషు ససంధ్యాంశేషు చ త్రిషు
ఏకాపాయేన వర్తంతే సహస్రాణి శతాని చ." ౩. మ. ౧-౭౦.

"యదేతత్ పరిసంఖ్యాతమాదావేవ చతుర్యుగమ్
ఏతద్ద్వాదశసాహస్రం దేవానాం యుగముచ్యతే." ౪. మ. ౧-౭౧.

"దైవికానాం యుగానాం తు సహస్రం పరిసంఖ్యయా
బ్రాహ్మమేక మహర్జ్ఞేయం తావతీ రాత్రిరేవ చ." ౫. మ. ౧-౭౨.

"తద్వైయుగసహస్రాంతం, బ్రాహ్మం పుణ్య మహర్విదుః
రాత్రిం చ తావతీమేవ, తేఽహోరాత్ర విదో జనాః." ౬. మ. ౧-౭౩.

"యత్ ప్రాగ్ద్వాదశసాహస్రముదితం దైవికం యుగం
తదేకసప్తతి గుణం మన్వంతరమిహోచ్యతే." ౭. మ. ౧-౭౯.

"మన్వంతరాణ్యసంఖ్యాని సృష్టిః సంహార ఏవ చ
క్రీడన్నివైతత్ కురుతే పరమేష్ఠీ పునః పునః." ౮ మ. ౧-౮౦.

కాలస్య పరిమాణార్థం బ్రాహ్మేహోరాత్రాదయః సుగమబోధార్థాః సంజ్ఞాః క్రియన్తే. యతః సహజతయా, జగదుత్పత్తిప్రలయయోర్వర్షాణాం వేదోత్పత్తేశ్చ పరిగణనం భవేత్. మన్వంతరపర్యావృత్తౌ సృష్టేర్నైమిత్తిక గుణానామపి పర్యావర్తనం కించిత్ కించిత్ భవత్యతో మన్వంతరసంజ్ఞా క్రియతే.

అత్రైవం సంఖ్యాతవ్యమ్:—

"ఏకం దశ శతం చైవ సహస్ర మయుతం తథా
లక్షం చ నియుతం చైవ కోటిరర్బుదమేవ చ, ౧

"వ్యంచః ఖర్వో నిఖర్వశ్చ శంఖః పద్మం చ సాగరః
అంత్యం మధ్యం పరార్ద్ధం చ దశవృద్ధ్యా యథాక్రమమ్, ౨

ఇతి సూర్యసిద్ధాంతాదిషు సంఖ్యాయతే. అనయా రీత్యా వర్షాదిగణనా కార్యేతి.

"సహస్రస్య ప్రమాసి సహస్రస్య ప్రతిమాసి," యజు. అ. ౧౫-౬౫
"సర్వం వై సహస్రం సర్వస్య దాతాసి."

శతపథ: కాం ౬, అ. ౫, బ్రా. ౨, కం. ౧౭.

సర్వస్య (సహస్రస్య) జగతః సర్వమ్ (సహస్రమ్) ఇతి నామాస్తి. కాలస్య చానేన సహస్రమహాయుగసంఖ్యయా పరిమితస్య దినస్య నక్తస్య చ బ్రహ్మాండస్య ప్రమాపరిమాణస్య కర్తా పరమేశ్వరోఽస్తి. మంత్రస్యాస్య సామాన్యార్థే వర్తమానత్వాత్ సర్వమభివదతీతి. ఏవమేవాగ్రేఽపి యోజనీయమ్.

జ్యోతిశ్శాస్త్రే ప్రతిదినచర్యాఽభిహితార్యైః. క్షణమారభ్యకల్పకల్పాంతస్య గణితవిద్యయా స్పష్టం పరిగణనం కృతమ్. అద్యపర్యంతమపి క్రియతే, ప్రతిదినముచ్చార్యతే. జ్ఞాయతే చాతః కారణాదియం వ్యవస్థైవ సర్వైర్మనుష్యైః స్వీకర్తుం యోగ్యాఽస్తి నాన్యేతి నిశ్చయః. కుతో హి, ఆర్యైర్నిత్యం, ఓం తత్సత్ శ్రీబ్రహ్మణో ద్వితీయ ప్రహరార్ధే వైవస్వతే మన్వన్తరేఽష్టావింశతితమే కలియుగే కలి ప్రథమచరణేఽముక సంవత్సరాయనర్తు మాసపక్షదిననక్షత్రలగ్నముహూర్తే అత్రేదం కృతం క్రియతే చ" ఇత్యాబాలవృద్ధైః ప్రత్యహం విదితత్వాత్, ఇతిహాసస్యాస్య సర్వత్రార్యావర్తదేశే వర్తమానత్వాత్ సర్వత్రైకరసత్వాత్ అశక్యేయం వ్యవస్థా కేనాపి విచాలయితుమితి విజ్ఞాయతామ్, అన్యద్యుగ వ్యాఖ్యానమగ్రే కరిష్యతే. తత్ర ద్రష్టవ్యమ్.

తె॥ ప్ర: వేదము లుత్పన్నములై యెన్ని వత్సరములు గతించినవి?

ఉ: ఒక వృందము, తొంబదియారుకోట్ల, యెనిమిదిలక్షల, యేబది రెండువేల, తొమ్మిదివందల, డెబ్బదియారు (౧౯౫౮౮౫౨౭౯౭౬) సంవత్సరము లయినవి — వేదములు, జగత్తును ఉత్పన్నములై. ఇప్పుడు డెబ్బది యేడవ సంవత్సరము గడచుచున్నది.

ప్ర: ఇన్ని యేండ్లే జగదుత్పత్తికిని, వేదోత్పత్తికిని తదుపరి గడచినవని యెట్లు నిశ్చయము చేయనగును?

ఉ: ఇప్పటి సృష్టిలో నేడవ (౭) వైవస్వతమన్వంతరము నడచుచున్నది. ఇంతకు పూర్వ మారు (౬) మన్వంతరములు గడచినవి. ఆ యార్వురు మనువుల పేర్లివి:- ౧. స్వాయంభువుడు, ౨. స్వారోచిషుడు, ౩. ఔత్తమి, ౪. తామసుడు, ౫. రైవతుడు, ౬. చాక్షుషుడు. ఇప్పుడేడవ వైవస్వత మన్వంతరము నడచుచున్నది. దీనికి తరువాత సావర్ణి మున్నగు నామములు గల యేడు మన్వంతరములు రానున్నవి. ఇట్లు (౧౪) పదు

నాలుగు మన్వంతరములు. ౭౧ చతుర్యుగము లొక మన్వంతరమగును. ఇట్టి ౧౪ మన్వంతరములు (సృష్టిలో) ఒక బ్రహ్మాదినమున భోగింపబడును. ఇంతే సమయము బ్రహ్మరాత్రి (ప్రళయము) కి నగును. ఆగణనప్రకార మీ దిగువ జూడుడు.

సత్య(కృత)యుగము	౧౭,౨౮౦౦౦	సంవత్సరములు.
త్రేతాయుగము	౧౨,౯౬౦౦౦	,,
ద్వాపరయుగము	౮,౬౪౦౦౦	,,
కలియుగము	౪౩,౨౦౦౦	,,

ఋణము, నిమేషము మొదలు — సంవత్సర పర్యంతము గల సమయమున కంతటికి నార్యులు నామముల నేర్పరచియున్నారు. ఉపర్యుక్తచతుర్యుగముల సమయము కలిసి (౪౩౨౦౦౦) నలుబదిమూడు లక్షల యిరువది వేల వత్సరము లగుచున్నది. ఈ కాలము చతుర్యుగమనబడును. ఇట్టి డెబ్బదియొక్క (౭౧) చతుర్యుగములు (౩౦,౬౭,౨౦,౦౦౦ సం.) ఒక మన్వంతరమగును. ఇట్టి మన్వంతరము లారు (౬) (౧,౮౪,౦౩,౨౦,౦౦౦ సం.) ప్రస్తుత బ్రహ్మాదినమున — సృష్టియందు — గడచిపోయినవి. ఏడవమన్వంతరకాలము గడుచుచున్నది, ఇందులో నిది ఇరువది యెనిమిదవ (౨౮) చతుర్యుగము. ఈ చతుర్యుగమునను కృతయుగము (౧౭,౨౮౦౦౦ సం.), త్రేతాయుగము (౧౨,౯౬౦౦౦ సం.), ద్వాపరయుగము (౮,౬౪౦౦౦ సం.) గడచిపోయినవి. ఇక, ప్రస్తుత కలియుగమున ౪౯౭౬ వత్సరములు గతించినవి; ౪,౩౭,౦౨౪ సంవత్సరములు అనుభవింపవలసియున్నది. ఇట్లు నేటివరకు నీ వైవస్వత మన్వంతరమున (౧౭౦౫౩౯౭౬ సం.) పండ్రెండు కోట్ల ఐదు లక్షల ముప్పదిరెండువేల తొమ్మిదివందల డెబ్బదియారు వర్షములు భుక్తము లయినవి. ఇంకను (౧౯౫౧౯౭౦౨౪ సం) పదునెనిమిది కోట్ల, ముప్పదియొక్కలక్షల, యెనుబదియేడువేల, యిరువదినాలుగు వర్షములు భోగింపవలసియున్నవి. వీనిలో నిప్పుడు డెబ్బదియేడవ (౭౭) సంవత్సరము జరుగుచున్నది. దీనిని ఆర్యులు విక్రమ (సంవత్) శకము ౧౯౩౩ అని లెక్కించుచున్నారు. పైన వర్ణించిన చతుర్యుగము లొక్కవేయి కలిసి యొక బ్రహ్మాదిన మగును. అదియే సృష్టికాలము. కావున సంపూర్ణసృష్టిసమయము (౪౩౨౦౦౦ × ౧౦౦౦ = ౪,౩౨,౦౦౦౦౦౦.) నాలుగు అర్బుదముల, ముప్పదిరెండుకోట్ల సంవత్సరము లగుచున్నది. ఇట్లే వేయి

చతుర్యుగముల కాలము బ్రహ్మరాత్రి — ప్రళయకాల మగును. ఈశ్వరుడు సృష్టిని రచియించి వేయి చతుర్యుగముల కాలము గడుచువరకు నీ సృష్టిని రక్షించుచుండును. ఈ కాలమునకే బ్రహ్మదినమని పేరు. తదుపరి వేయి వర్షముల సమయ మీ ప్రపంచమును లయముచేసి — నశింపజేసి — కారణరూపమున నుంచును. ఆ కాలమునకు బ్రహ్మరాత్రి యని పేరు. సృష్టికాలము — దినము, ప్రళయకాలము — రాత్రి యని భావము. కావున వర్తమానసృష్టిలో (బ్రహ్మదినము) వేదములు, జగత్తు, నేర్పడియిప్పటికి (౧౯౬౦౫౩౯౬ సం.) ఒక్క వృందము, తొంబదియారుకోట్ల, యెనిమిది లక్షల, యేబదిరెండువేల, తొమ్మిది వందల డెబ్బదియారు వత్సరములు గతించినవి. ఇక (౨౩౩౩౨౨౦౪ సం.) రెండు వృందముల. ముప్పది మూడు కోట్ల, ముప్పదిరెండు లక్షల, యిరువదియేడు వేల, యిరువది రాలుగు వర్షములు గడువవలసియున్నవి.

[ఇంతవరకు సృష్టిలో గతించిన సంవత్సరముల (౧౯౬౦౫౩౯౬) సంఖ్యలో నారు మన్వంతరముల యేడు సంధికాలములకు సంబంధించిన (౧౨౯౬౦౦) సంవత్సరములు కలుపుకొని లెక్కించుకొనవలెను. ఇక్లే గడువవలసియున్న కాలము (౨౩౩౩౨౨౦౪) సంవత్సరములలోగూడ నేడు మన్వంతరములలోని యెనిమిది సంధికాలములకు సంబంధించిన (౧౩౮౪౦౦) సంవత్సరములు కలిపి లెక్కింపవలెను. మూలగ్రంథమున నీ సంవత్సరములు కలిపినట్లు కనిపింపదు. అట్లు కలుపకున్న సంపూర్ణ సృష్టిసమయమున కగు (౪౩౨౦౦౦౦౦౦) సంవత్సరములు పూర్తి కానేరవు.]

వీనిలో నిపు డంతిమమగు నిరువది నాల్గవ సంవత్సరము భోగింపబడుచున్నది. ముందు రానున్న భోగ్యవర్షములలో నొక్కొక్క సంవత్సరము తగ్గించుచు, గతించిన వత్సరములలో నొక్కొక్క యేడు పెంచుచు లెక్కించుకొనవలెను. పరమేశ్వరుడు సృష్టికాలమునకు బ్రహ్మదినమనియు, ప్రళయకాలమునకు బ్రహ్మరాత్రి యనియు నామముల నేర్పరచెను. ఇందులకు మనువు శ్లోకములు సాక్ష్యములు. వాని యర్థము లీ క్రింద జూడుడు.

మనుస్మృతి శ్లోకార్థములు:—

"బ్రహ్మదినము, బ్రహ్మరాత్రి, ప్రతియుగముయొక్కయు పరిమాణమును క్రమముగ వినుము."

"(ఈ శ్లోకములందు దేవవత్సరములు లెక్కింపబడినవి. ౩౬౦ మానవ వత్సరములు ఒక దేవ వర్షము.) ఇట్టి నాలుగువేల దేవ వర్షములు ఒక్క సత్యయుగ మగును. ఆ యుగసంధ్య (యుగపూర్వకాలము) నాలుగు వందల వర్షములు. సంధ్యాంశము (యుగపరకాలము) నాలుగువందల యేండ్లు. ఇట్లు మొత్తము (౪౦౦ + ౪౦౦౦ + ౪౦౦ = ౪౮౦౦) సంధ్య, సంధ్యాంశములతో కలిసి సత్యయుగము నాలుగువేల యొనిమిది వందల దేవ వర్షముల పరిమాణము గలదగుచున్నది. మానవ సంవత్సరములు ౪౮౦౦ × ౩౬౦ = ౧౭౨౮౦౦౦౦." ఇది కృతయుగ పరిమాణము. ౨

"ఇతర (త్రేతా, ద్వాపర, కలి) యుగముల వర్ష సంఖ్యలు, సత్య యుగము యొక్కయు, సంధ్య యొక్కయు, సంధ్యాంశము యొక్కయు వర్ష సంఖ్యనుండి యొక్క టొక్కటిగా తగ్గించి నిర్ణయింపనగును.

	సం.	సం.అం.
త్రేతాయుగము	(౩౦౦౦ + ౩౦౦ + ౩౦౦) × ౩౬౦ =	౧౨౯౬౦౦౦
ద్వాపరయుగము	(౨౦౦౦ + ౨౦౦ + ౨౦౦) × ౩౬౦ =	౮౬౪౦౦౦
కలియుగము	(౧౦౦౦ + ౧౦౦ + ౧౦౦) × ౩౬౦ =	౪౩౨౦౦౦

ఇట్లీ నాలుగు యుగముల కాలపరిమాణము దేవమానమున ౧౨౦౦ సంవ త్సరములగును. మానుష వర్షములు ౧౨౦౦౦ × ౩౬౦ = ౪౩౨౦౦౦౦ నలువదిమూడు లక్షల యిరువదివేలగును." ౩

"ఈ ౧౨౦౦౦ దేవవర్షముల పరిమాణముగల చతుర్యుగముల సమయమే యొక దేవయుగ మనబడును." ౪

"ఇట్టి వేయి (౧౦౦౦) దేవయుగము లొక బ్రహ్మాదినము (సృష్టి), అంతటి పరిమాణముగల సమయమే బ్రహ్మరాత్రియు (ప్రళయము) నగును.

౧౨౦౦౦ × ౧౦౦౦ = ౧౨౦౦౦౦౦౦ దేవ వర్షములు

౧౨౦౦౦౦౦౦ × ౩౬౦ = ౪౩౨౦౦౦౦౦౦౦ మానవ వర్షములు

సృష్టిసమయ మెంతో ప్రళయసమయము కూడ నంతయే."

"అట్టి దేవయుగము లొక వేయి గడచిన నది పుణ్యమైన బ్రహ్మాదిన మనియు, అంతే సమయము బ్రహ్మరాత్రి యనియు నహోరాత్రవిదులు చెప్పుదురు." ౬

"పూర్వము చెప్పబడిన చతుర్యుగములు (౧౨౦౦౦ దేవ వర్షములు) ఒక దేవయుగ మగును. అట్టి దేవయుగములు (౭౧) కెబ్బదియొక్కటి కలిసి యొక మన్వంతరకాల మనబడును." ౭

"మన్వంతరము లసంఖ్యేయములు. సృష్టి ప్రళయములు నసంఖ్యేయములే. ప్రజాపతి, సృష్టి ప్రళయముల క్రీడవలె (అనాయాసముగ) నొనర్చును." ౮

సృష్ట్యుత్పత్తి స్థితి లయములు, వేదోత్పత్తి సమయమును మానవులు లెక్కించుటకు వీలుగ బ్రహ్మాదినము, బ్రహ్మరాత్రి మున్నగు నామములు నిశ్చయింపబడినవి. మన్వంతరము మారినపుడు సృష్టినై మిత్తిక గుణములలోను కొంత మార్పు వచ్చును. అందువలననే మన్వంతర మనుపేరు పెట్టబడినది. వర్తమానసృష్టికి కల్పమనియు, ప్రళయమునకు వికల్పమనియు పేరులు. ఈ వర్షముల సంఖ్య నీ క్రిందజూపిన విధమున లెక్కింపవలెను.

"ఏకము	౧
దశకము	౧౦
శతము	౧౦౦
సహస్రము	౧౦౦౦
దశసహస్రము	౧౦౦౦౦
లక్ష	౧౦౦౦౦౦
నియుతము	౧౦౦౦౦౦౦
కోటి	౧౦౦౦౦౦౦౦
అర్బుదము	౧౦౦౦౦౦౦౦౦ " ౯
"వృందము	౧౦౦౦౦౦౦౦౦౦
ఖర్వము	౧౦౦౦౦౦౦౦౦౦౦
నిఖర్వము	౧౦౦౦౦౦౦౦౦౦౦౦
శంఖము	౧౦౦౦౦౦౦౦౦౦౦౦౦
పద్మము	౧౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦
సాగరము	౧౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦
అంత్యము	౧౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦
మధ్యము	౧౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦
పరార్ధ్యము	౧౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦౦

పదిరెట్లు పెంచుచు నీ గణితముతోనే సూర్యసిద్ధాంతాది జ్యోతిషగ్రంథములలో లెక్కలు వేయబడినవి."

("సహస్రస్య ....") అను నీ యజుర్వేదవాక్యమునుబట్టి ప్రపంచమునకు సహస్రమని నామము. పూర్వము వర్ణించిన బ్రహ్మాదినమునకు, రాత్రికిని సహస్రమనియే పేరు. ఈ మంత్రమున కర్థము సామాన్యము:— "ఓ పరమేశ్వర! యీ సహస్ర చతుర్యుగముల దినరాత్రుల (ప్రమాణము)ను నిర్మించువాడవు నీవే!"

శతపథబ్రాహ్మణమునందును నీ సంపూర్ణజగత్తునకు 'సహస్ర' మని నామము గలదు. సంపూర్ణజగత్తునకు ధాతవు నీవే.

జ్యోతిషశాస్త్రమున సంవత్సరముల సంఖ్యను సరిగా నార్యులు లెక్కించినారు. సృష్ట్యుత్పత్తి జరిగినప్పటినుండి నేటివరకు దినములను లెక్కించుచు, ఋణము మొదలు కల్పాంతము వరకు గణితవిద్యను ప్రసిద్ధమొనర్చుచు వచ్చిరి—పరంపరగా వినుచు వినిపించుచు, వ్రాయుచు వ్రాయించుచు, చదువుచు చదివించుచు వచ్చితిమని భావము. సృష్టియొక్కయు, వేదములయొక్కయు నుత్పత్తికాల వత్సరముల సంఖ్యా వ్యవస్థ పైన జూపినదే సరియని యెల్లరు నంగీకరించుట యుక్తము.

ఆర్యులు నిత్యము 'ఓమ్, తత్, సత్' అను పరమేశ్వరుని నామములను ముందుగా నుచ్చరించి కార్యముల నాచరించుచు, పరమేశ్వరునకు నెల్లపుడు ధన్యవాదముల నొనర్చుచు వచ్చుచున్నారు. నేటివరకును మనము, పరమేశ్వరుని సృష్టియు నానందముతో నున్నాము. పూర్వము నిగూపించిన బ్రహ్మదినమున రెండవజామున మధ్యాహ్న సమీపమున జేరుకొనుచున్నట్లు 'బహీఖాతా' (లెక్కల చిట్టా) లో వలె నిత్యము, వ్రాయుచు వ్రాయించుచు, చదువుచు చదివించుచు వచ్చుచున్నాము, దానింబట్టి వైవస్వత మన్వంతరమున నెన్ని వర్షములు గడచినదియు ఇంకను నెన్ని వర్షములు భోగింపవలసియున్నదియు తెలియనగును. ("బ్రహ్మణో ద్వితీయ... ") ఇప్పుడు వైవస్వత మన్వంతరము నడుచుచున్నది. అందులో నీ కలియుగము (౪౮) ఇరువది యెనిమిదవది. ఈ యుగమునను ప్రథమ చరణమే గడచుచున్నది. అట్లే వర్షము, అయనము, ఋతువు, మాసము, పక్షము, దినము, నక్షత్రము, లగ్నము, నిమేషము మొదలగువానితో

గూడిన యీ సమయమునందు మే మీ పనులు చేసితిమి; ఇవి చెయ నున్నాము; అని కార్య్యారంభమున సంకల్పించుచున్నాము. ఉదా హరణమునకు :--- మే మీ వేదభాష్యభూమికలో విక్రమశకము ౧౯౩౩ సంవత్సరమున ఫాల్గుణమాస, శుక్లపక్ష, షష్ఠీ శనివారము దినమున చతుర్థ ప్రహరము (నాల్గవజాము) న నీ విషయమును వ్రాసితిమి. ఇట్లే యన్ని కార్య్యములు నార్య్యులు బాలకులు మొదలు వృద్ధుల వరకు నెల్లరు చేయుచు, నెరుగుచు వచ్చిరి. బహిఖాతాలో ప్రతిదినము తిథులు వ్రాసినట్లు సంకల్ప మున మాసములు, సంవత్సరములు పెంచుచు, తగ్గించుచు వచ్చుచున్నారు. ఆర్య్యావర్త్తమున నేటివరకు నీ యితిహాస మొకేవిధముగ వర్త్తించుచున్నది. సర్వగ్రంథములందును నీ విషయ మొకేవిధముగ వ్రాయబడియుండుట జూడనగును. విరోధ మొక్కటెడను గనిపింపదు. కాపున దీనిని కాదన నెవరికిని సామర్థ్యము లేదు.

సృష్టి యుత్పన్నమైననాటినుండి సరిగా తిథి వారములు వ్రాయుచుం డని పక్షమున ఆర్య్యులకును సరిగా నీలెక్క లెరుగుట కఠినమయ్యెడిది. ఇక నితరులసంగతి నేమనగలము! దీనింబట్టి సృష్టి ప్రారంభమునుండి నేటి వరకు ఆర్య్యులలోనే గొప్ప గొప్ప విద్వాంసులు, సభ్యులు ప్రసిద్ధులై యున్నారనియు సిద్ధమగుచున్నది. శైనులు, మహమ్మదీయులు మున్నగువా రీ దేశపు టితిహాసము (చరిత్ర) ను, విద్యాపుస్తకములను నశింపజేయ మొదలిడినపుడు ఆర్య్యులు సృష్టియొక్క గణితమునకు సంబం ధించిన యితిహాసమును కంఠస్థము చేసికొనిరి. జ్యోతిషశాస్త్రమున మిగిలియున్న పుస్తకముల మూలమున వార్షిక పంచాంగములను నిర్మించు చున్నారు. వానిలోను క్రమముగా తిథులు వ్రాయుచువచ్చుచున్నారు దీని నెవరును కాదనజాలరు, పూర్వాపరకాలముల ప్రమాణమెల్లరకు దెలియుటకును, సృష్టియొక్క యుత్పత్తి ప్రళయములు, వేదోత్పత్తి మున్నగు విషయముల కాలపరిమితి దెలియుటకును నీ యైతిహాసికదృష్టాంత మిట వ్రాయబడినది. దీనివలన వేదోత్పత్తికాలమును గుర్తించుటలో భ్రమకలుగదు. ఇది మిక్కిలి యుత్తమ కార్య్యము, దీని నెల్లరును బాగుగ నెరుగవలెను. ఈ గణితశాస్త్రమును నుత్తమ వ్యవహారమును లోకులు ధనసంపాదన కొఱకు చెడగొట్టియున్నారు. ఇయ్యది దుఃఖ కరము. కాని, ధనలోభముతోనైనను (నీ గణితసంబంధమైన) పుస్తక వ్యవహారమును రక్షించుచు నష్టము కాకుండునట్లుచేయుట హర్షింపదగిన

విషయమే. నాలుగు యుగములలోగల భేదము, వానివర్ష సంఖ్యలోగల హెచ్చుతగ్గులు వాని వివరణము ముందు ప్రాయుదుము – అక్కడ చదువుదురు గాక! ఇట వానికి ప్రస క్తిలేనందున ప్రాయమైతిమి.

ఈ ప్రకరణముసందే పూర్వ ముల్లేఖించిన మనుస్మృతిశ్లోకములమూల మున దేవవర్ష ములను లెక్కించి క్రమముగ నాలుగు వృందముల ముప్పది రెండు కోట్ల (౩౨౦౦౦౦౦౦) మానవ వర్ష ములు సంపూర్ణ సృష్టికాలమని స్పష్టపరుపబడినది.

వై దికసిద్ధాంతానుసారము సృష్టికిగల యాయు వింతయే. (శ్రీ) దయా నందస్వామివారును నీ సిద్ధాంతమునే యీ ప్రకరణమున నీ క్రింది వచన ములతో పోషించియున్నారు. "ఏకసహస్రం (౧౦౦౦) చతుర్యుగాని బ్రహ్మాదినస్య పరిమాణం భవతి." 'సృష్టికి ఆయువు ఒక్కవేయి చతుర్యుగ ములు' (౪౩౨౦౦౦ × ౧౦౦౦ =౪౩౨౦౦౦౦౦౦). కాని, పై పంక్తులలో జూపినట్లు ఈ సృష్టిలో గతించిన వర్ష ములు గడువనున్న వర్ష ములు కలిపి చూచిన (గత వ. ౧౯౬౦౫౩౯౬౬ + ౩౩౩౩౨౭౦౭౪, రానున్న వ. ౪౭౯౪౦౫౦౦౦) సూత్రమే యగుచున్నవి. (౨౫౯౨౦౦౦౦) రెండుకోట్ల, యేబదితొమ్మిది లక్షల, యిరువదివేల వత్సరములకాలము సృష్టిసమయము నకు తగ్గుచున్నది. కావున విక్రమసంవత్ ౧౯౩౩ వరకు నిర్దేశించిన గత కాలపు వత్సరముల సంఖ్యయు, రానున్నకాలపు వర్ష ముల సంఖ్యయు సరికాదని తెలియుచున్నది. ఈ విషయమును ఇంతకుపూర్వమే సూచించి యున్నాము. ఈ ప్రకరణమున సృష్టియుత్పన్నమై వి.శ. ౧౯౩౩ వరకు (౧౯౦౫౩౯౬౬)ఒక్క వృందము, తొంబదియారు కోట్ల, యెనిమిది లక్షల, యేబదిరెండు వేల, తొమ్మిదివందల డెబ్బదియారు సంవత్సరము లయినట్లు నిర్దేశింప బడినది. కాని, దయానందమహర్షిచే ప్రాయబడిన యితర గ్రంథముల మొదటి పేజీలమీదనే, ఒక వృందము తొంబదియేడుకోట్ల, యిరువదితొమ్మిదిలక్షల నలుబదియెనిమిది వేల తొమ్మిదివందల డెబ్బదియారు (౧౯౭౨౯౪౯౭౬) వర్ష ములు సృష్టికాలమని లిఖింపబడియుండుట జూచు చున్నాము. దీనింబట్టియు నీ పుస్తకమున జూపిన సంఖ్య సరికాదని తెలియుచున్నది. జ్యోతిషశాస్త్రపు సూర్యసిద్ధాంతనామక గ్రంథా ధారమున నీ గణితముచేయబడినది. ఆ గ్రంథమును బాగుగ చూచినపుడు పైన జూపిన అంకెలలో భేదము గలుగుటకు కారణము బోధపడును.

సం॥ "యుగానాం సప్తతిః సైకా మన్వంతరమిహోచ్యతే
కృతాబ్దసంఖ్యయాఽస్యాంతే సంధిః ప్రోక్తో జలప్లవః"

మా. పి. అ. ం. శ్లో. ంద.

తె॥ "డెబ్బదియొక్క చతుర్యుగము లొక మన్వంతరము మన్వంతరమున కంతమున సత్యయుగ సంఖ్యకు సమానసంఖ్య (ంఽ౩౨ం౦) గల వర్షముల కాలము ఒక సంధికాలముండును. ఆ సంధిలో జలప్లవము (వరద) కలుగును."

సం॥ "ససంధయస్తే మనవః కల్పే జ్ఞేయా శ్చతుర్దశ
కృతప్రమాణః కల్పాదౌ సంధిః పంచదశ స్మృతః"

మా. పి. అ. ం. శ్లో. ంద.

తె॥ 'ఇట్టి ంద సంధులతోకూడిన ంద మన్వంతరము లొక కల్పము (సృష్టి) లో నగును.'

పైన జూపిన సృష్టి సంవత్సరములలో ంద మన్వంతరముల కాలము లెక్కింపబడినది కాని, యే కారణముననో యీ మన్వంతరముల మధ్యలో నేర్పడు ంద సంధికాలముల సంవత్సరములు లెక్కించినట్లు కనిపింపదు. ప్రస్తుత కల్పము (సృష్టి) లో ఆరు మన్వంతరములు గడచిపోయినవి. ఏడవ మన్వంతరమున నిరువదియేడు చతుర్యుగములు గడచినవి. ఇప్పుడు ఇరువది యెనిమిదవ చతుర్యుగము గడచుచున్నది. అందునను కృత, త్రేత, ద్వాపరయుగములు గతించినవి. కలియుగమున ప్రథమపాద ములో (౧౯౭౬) నాలుగువేల తొమ్మిదివందల డెబ్బదియారు సంవత్సర ములు సమాప్తమైనవి. కావున,

౬ మన్వంతరములు	ంగ౪ం౩౨ం౦ం౦
౭ సంధికాలములు	ం౨ం౯౬౦ం౦
౭ వ. వై. మ. ౨౭ చ. యు.	ంం౬౬౪౦ం౦ం
౨౯ చ. యుగములలో గత సం.	౩౯౬౨౯౭౬
సృష్టికాలము నేటివరకు	ంగ౭౨౯౪౯౯౭౬

విక్రమ సంవత్ ంగ౩౩ నాటికి వేదముల యుత్పత్తి జరిగి ఒక వృందము తొంబదియేడు కోట్లు, యిరువది తొమ్మిది లక్షల, నలుబది యెనిమిదివేల

తొమ్మిది వందల డెబ్బది నూరు వర్షములు గతించినవి. ఇదియే సృష్టి యేర్పడిన కాలముకూడ. ఇందు ప్రమాణము:—

సం॥ "కల్పాదస్మాచ్చ మనవః షడ్వ్యతీతాః ససంధయః
వైవస్వతస్య చ మనోః యుగానాం త్రిఘనోఽగతః."

సూ. సి. అ. ౧, శ్లో. ౩౨

"ఏతావతా కథనేనైవ, అధ్యాపకైర్విలసన - మోక్షమూలరాద్యభిధైర్ యూరో పాఖ్యఖండస్థైః 'మనుష్యరచితో వేదోఽస్తి ఋతిర్నాస్తీ' తి యదుక్తం, యచోక్తం చతుర్వింశతి, రేకోనత్రింశత్, త్రింశ, దేకత్రిం శచ్ఛతాని వర్షాణి వేదోత్పత్తౌ వ్యతీతానీతి తత్సర్వం భ్రమమూలమస్తీతి వేద్యమ్. తథైవ ప్రాకృతభాషయా వ్యాఖ్యానకారిభిరప్యేవముక్తం తదపి భ్రాంతమేవాస్తీతి చ."

ఇతి వేదోత్పత్తి విచారః.

తె॥ ప్రొఫెసర్ విల్సన్, ప్రొఫెసర్ మాక్స్‌ముల్లర్ మున్నగు ఐరోపాఖండపు మహాశయులు 'వేదములు మనుష్య రచితములనియు, అవి ఋతులు కావనియు' చెప్పినది సరికాదు. ఇంకను వారిలో కొందఱు వేదముల కాలము ౨౪౦౦ సం. లో ౨౯౦౦ సం. లో, ౩౦౦౦ సం. లో, ౩౧౦౦ సం. లోయై యుండునని చెప్పియున్నారు. అదియును భ్రమమూలకము — అసత్యమని యెరుగవలెను. వారికి ఆర్యులమగు మన దినచర్యకానీ, మనము నిత్యము సృష్టికి నారంభమునుండియు చెప్పుకొనుచు వచ్చు సంకల్పమును గూర్చికానీ యేమియు తెలియదు. దానినిగూర్చి వారెన్నడు నాలో చించియు నుండరు. అందువలననే వారి కీ విషయమున నిట్టి భ్రమలు కలిగి యుండును. కాబట్టి వేదములు పరమేశ్వరుని వలన నుత్పన్నము లైనవనియు, యవి యుత్పన్నములై పైన నిరూపించినట్లు ౧౯౭౯౫౪౯౪౬ సంవత్సరములు (వి. శ. ౧౯౩౭ నాటికి) గతించినవనియు, అంతే కాలము సృష్టి యుత్పత్తికి తదుపరి గతించినవనియు నెరుగవలెను. ఇంతే కాక దేశభాషలలో వేదవిషయమున జేసిన విరుద్ధవ్యాఖ్యానము లన్నియు మిథ్యాభాషిత (అబద్ధ)ములనియు గుర్తింపవలెను. మరియు నింతకు పూర్వము వర్ణించినట్లు వేయి చతుర్యుగములు గతింపనంతవరకు ఈశ్వర ప్రదత్తములైన వేదములు, ఈ జగత్తు, ప్రాణిజగత్తు పరమేశ్వరుని దయవలన నెల్లపుడు నుండుననియు తెలిసికొనవలెను.

వేదోత్పత్తి విషయము సమాప్తము.

అథ వేదానాం నిత్యత్వవిచారః

సం॥ ఈశ్వరస్య సకాశాద్వేదానాముత్పత్తౌ సత్యాం స్వతో నిత్యత్వమేవ భవతి; తస్య సర్వసామర్థ్యస్య నిత్యత్వాత్.

తె॥ వేదము లీశ్వరీయములు — ఈశ్వరోత్పన్నములు. ఈశ్వరుని సర్వసామర్థ్యములు — శక్తులు — నిత్యము లగుటంబట్టి వేదములుకూడ స్వతః నిత్యములే యగును.

సం॥ పూ: అత్ర కేచిదాహుః. న వేదానాం శబ్దమయత్వా న్నిత్యత్వం సంభవతి. శబ్దోఽనిత్యః కార్యత్వాత్, ఘటవత్: యథా ఘటః కృతోఽస్తి, తథా శబ్దోఽపి; తస్మాచ్ఛబ్దానిత్యత్వే వేదానా మప్యనిత్యత్వం స్వీకార్యమ్.

ఉ: మైవం మన్యతామ్. శబ్దో ద్వివిధః, నిత్యకార్యభేదాత్. యే పరమాత్మ జ్ఞానస్థాః శబ్దార్థసంబంధాః సన్తి, తే నిత్యా భవితు మర్హంతి; యే ఽస్మదాదీనాం వర్తన్తే, తే తు కార్యాశ్చ. కుతః? యస్య జ్ఞానక్రియే నిత్యే స్వభావసిద్ధే అనాదీస్తః, తస్య సర్వం సామర్థ్యమపి నిత్యమేవ భవితు మర్హతి. తద్విద్యామయత్వాద్ వేదానా మనిత్యత్వం నైవ ఘటతే.

తె॥ పూ: ఈ విషయమున కొందరిట్లు శంకింతురు. వేదములందు ఛందస్సు, పదములు, వాక్యములు, వాని కలయికలు నున్నందున వేదములు శబ్దమయములు. కావున నవి నిత్యములు కానేరవు. ఘటము (కుండ) చేయుట వలన నేర్పడుచున్నది. అట్లే వేదములను గూడ శబ్దములతో నెవరో రచియించియున్నారు. అవి రచియించుటకు పూర్వ ముండియుండవు. ప్రళయమున నవి నశియించును. ఇట్లు ఉత్పత్తి వినాశములు గలవి కార్యములనబడును. శబ్దము లుత్పత్తి వినాశములు గలవి యగుటచే కార్యములు. అందువలన నవి యనిత్యములు. కావున శబ్దమయములగు వేదములును ననిత్యములే యగును. ఇందులకు ఘటము ఉదాహరణము.

ఉ. ప: అట్లు శంకింపజనదు కారణమేమన:

నిత్యములు, కార్యములు నని, శబ్దములు ద్వివిధములు. పరమేశ్వరుని జ్ఞానమునందలి శబ్దములు, అర్థములు, సంబంధములు నిత్యములు. మన (మానవ) కల్పన వలన నుత్పన్నములగునవి కార్యములగును. ఎవని జ్ఞానము – క్రియ, నిత్యములో – స్వభావసిద్ధములో – అనాదులో, అతని సమస్త సామర్థ్యములు నిత్యములే యగును. వేదములు పరమేశ్వరుని విద్యారూప సామర్థ్యములే యగుటవలన నిత్యములే యగును. ఈశ్వరుని విద్య అనిత్య మెన్నడును కానేరదు.

సం॥ పూ: కించ భోః! సర్వస్యాస్య జగతో విభాగం ప్రాప్తస్య కారణరూపస్థితౌ సర్వస్థూలకార్యాభావే పఠనపాఠనపుస్తకానా మభావాత్ కథం వేదానాం నిత్యత్వం స్వీక్రియతే?

ఉ: అత్రోచ్యతే. ఇదం తు పుస్తకపత్రమసీపదార్థాదిషు ఘటతే. తథా ఒస్మత్‌క్రియాపక్షే చ. నేతరస్మిన్, అతః కారణాత్, ఈశ్వరవిద్యామయత్వేన వేదానాం నిత్యత్వం వయం మన్యామహే. కించ న పఠనపాఠన పుస్తకానిత్యత్వే వేదానామనిత్యత్వం జాయతే. తేషామీశ్వరజ్ఞానేన సహ సదైవ విద్యమానత్వాత్. యథా అస్మిన్ కల్పే వేదేషు శబ్దాక్షరార్థ సంబంధాః సంతి, తథైవ పూర్వమాసన్, అగ్రే భవిష్యంతి చ.

పూ: కుతః?

ఉ: ఈశ్వరవిద్యాయా నిత్యత్వా దవ్యభిచారిత్వాచ్చ. అత ఏవేదముక్తమ్ ఋగ్వేదే.

"సూర్యాచంద్రమసౌ ధాతా యథా పూర్వమకల్పయత్" ఇతి.

(ఋ. ౧౦ - ౧౯౦ - ౩,)

అస్యాయమర్థః – సూర్యచంద్రగహణముపలక్షణార్థం, యథా పూర్వకల్పే సూర్యచంద్రాదిరచనం తస్య జ్ఞానమధ్యే హ్యాసీత్, తథైవ తేనాస్మిన్ కల్పేపి రచనం కృతమస్తీతి విజ్ఞాయతే.

పూ: కుతః?

ఉ: ఈశ్వరజ్ఞానస్య వృద్ధిక్షయవిపర్యయాభావాత్. ఏవం వేదేష్వపి స్వీకార్యమ్: వేదానాం తేనైవ స్వవిద్యాతః సృష్టత్వాత్.

తె॥ పూ: ఈ జగత్తంతయు విభక్తమై కారణరూపమున (ప్రళయమున) నున్నపుడు కార్యరూపమున స్థూలముగ నున్న పదార్థములన్నియు నశించును. అప్పుడు వేదములు నశించును. కావున, వేదములు నిత్యము లెట్లగును?

ఉ: ఈస్థితి పుస్తకములకు, సిరాకు, కాగితములకు, అక్షరముల నిర్మాణమునకు గలుగును; అట్లే మనముచేయు క్రియకును వర్తించును. వేదముల కీస్థితి కలుగదు. వేదము పరమేశ్వరుని జ్ఞానమునందుండు శబ్దార్థ సంబంధరూపము గదా! వేదము పుస్తకము కాదు. కాగితములు, సిరాబుడ్డి అంతకంటెను కాదు. కాగితములమీద సిరాతో వ్రాయుట యనునది మానవక్రియ అందువలన నా క్రియ యనిత్యము. వేద మీశ్వరుని జ్ఞానమున నెల్లపుడు నుండును—కావున నది నిత్యమే యగును. అందువలన పఠనపాఠనములు, పుస్తకములు ననిత్యము లయినంతమాత్ర మున వేదము లనిత్యములు కావు; అవి పరమేశ్వరుని జ్ఞానమున బీజమున నంకుర ముండున ట్లెల్లపుడు నుండును. సృష్టికి నారంభమున వేదము లీశ్వరునివలన ప్రసిద్ధము లగును. ప్రళయమున జగత్తుండదు కావున నవి యప్రసిద్ధము లగును. కావున వేదములు స్వరూపతః నిత్యములే యగును. ఈ కల్పమున (సృష్టియందు) శబ్దములు, అక్షరములు, అర్థములు, సంబంధములు వేదమున నుండునట్లే పూర్వకల్పమునందును నుండెను—రానున్న కల్పమునందును నుండును.

కారణమేమందురేని, ఈశ్వరుని విద్యాదులు నిత్యములు, ఏకరసములై యుండును. వానియొక్క యక్షరములకు కూడ విపరీతభావము కలు గదు. అందువలననే ఋగ్వేదమున నిట్లు వర్ణింపబడినది. "సూర్యాచంద్ర మసౌ....) సూర్యచంద్రగ్రహణ మిట ఉపలక్షణము మాత్రమే. పూర్వ కల్పమున నీశ్వరుని జ్ఞానమునందు సూర్యచంద్రుల నిర్మాణమెట్లుండెనో, యీ కల్పమునందును నట్లే యున్నది. పూర్వకల్పమున సూర్యచంద్రులను రచించినట్లు ఈ కల్పమునను పరమేశ్వరుడు రచించినాడని భావము."

ఋగ్వేదాది నాలుగు వేదసంహితలందు నిప్పు డెట్టి శబ్దార్థ సంబంధ ములు, అక్షరములు నే క్రమమున నున్నవో, అట్లే యెల్ల కల్పములందు నుండును. కారణమేమన: ఈశ్వరుని జ్ఞానము నిత్యము—దానికి వృద్ధి

ఱయము లుండవు. వైపరీత్యము గలుగదు. కావున వేదముల స్వరూపము నిత్యమనియే యంగీకరింపవలెను.

సం॥ ఉ: అత్ర వేదానాం నిత్యత్వే వ్యాకరణశాస్త్రాదీనాం సాఫల్యార్థం ప్రమాణాని లిఖ్యంతే,

తత్రాహ మహాభాష్యకారః పతంజలిమునిః—

"నిత్యాः శబ్దా నిత్యేషు శబ్దేషు కూటస్థైరవిచాలిభిర్వర్ణైర్భవితవ్య మనపాయోపజనవికారిభి" రితి. ఇదం వచనం ప్రథమాహ్నికమారభ్యబహుషు స్థలేషు వ్యాకరణమహాభాష్యేఽస్తి.

తథా—"శ్రోత్రోపలబ్ధిర్బుద్ధినిర్గ్రాహ్యः ప్రయోగేణాభిజ్వలిత ఆకాశదేశः—శబ్దः." ఇదమ్ "'అ ఇ ఉణ్' సూత్రభాష్యే చోక్తమితి." అస్యాయమర్థः—వైదికా లౌకికాశ్చ సర్వే శబ్దా నిత్యాः సంతి.

పూ: కుతः ?

ఉ: శబ్దానాం మధ్యే కూటస్థా వినాశరహితా అచలా అనపాయా అనుపజనా అవికారిణో వర్ణాः సన్త్యతः. అపాయో—లోపः, నివృత్తిः—అగ్రహణమ్, ఉపజనः—ఆగమः, వికారः—ఆదేశः. ఏతే న విద్యంతే యేషు శబ్దేషు; తస్మాన్నిత్యాः శబ్దాः.

తె॥ వేదములు నిత్యము అను విషయమున సాత్యము కొఱకు వ్యాకరణశాస్త్ర ప్రమాణముల నిచ్చుచున్నాము. వ్యాకరణశాస్త్రము సంస్కృతమునకు నితరభాషలకును చెందిన శబ్దవిద్యకు మూల (ముఖ్య) ప్రమాణము. భగవత్పాణిని, పతంజలి మును లా శాస్త్రమును రచించిరి. వారి మతమున,—'శబ్దములన్నియు నిత్యములు. ఈ శబ్దములలోని అక్షరాద్యవయవము లన్నియును కూటస్థములు—వినాశరహితములు. అవి పూర్వాపరములలో చలింపవు. వాని కభావము కాని, వినాశము కాని కలుగదు. కావున వైదికశబ్దములు, వేదములనుండి లోకవ్యవహారమునందు వాడబడు లౌకికశబ్దములు నన్నియును—నిత్యములే. కారణమేమన:

ఆ శబ్దములలోని వర్ణములు -- అక్షరము లన్నియు నాశములేనివి, అచలములు, వానిలో వికారముకాని, లోపముకాని, ఆగమముకాని యేదియును గలుగదు. అందువలన శబ్దములు నిత్యములే.

సం॥ పూ: నను గణపాఠాష్టాధ్యాయీమహాభాష్యేష్వపాయాదయో విధీయంతే. పునరేతత్ కథం సంగచ్ఛతే?

ఉ: ఇత్యేవం ప్రాప్తే బ్రూతే మహాభాష్యకారః-

"సర్వే సర్వపదాదేశా దాక్షీపుత్రస్య పాణినేః
ఏకదేశవికారే హి నిత్యత్వం నోపపద్యతే."

'దాధాఘ్వదాప్' ఇత్యస్య సూత్రస్యోపరి మహాభాష్య వచనమ్. అస్యాయమర్థః. సర్వే సంఘాతాః సర్వేషాం పదానాం స్థాన ఆదేశా భవంతి. అర్థ చ్ఛబ్దసంఘాతాంతరాణాం స్థానేష్వన్యే శబ్దసంఘాతాః ప్రయుజ్యంతే. తద్యథా-"వేదపార+గమ్+డ+సు-భూ-శప్+తిప్, ఇత్యేతస్య వాక్యసముదాయస్య స్థానే, "వేదపారగోఽభవత్" ఇతీదం సముదాయాంతరం ప్రయుజ్యతే. అస్మిన్ ప్రయుక్తసముదాయే "గమ్-డ-సు-శప్-తిప్" ఇత్యేతేషాం "అమ్, ఎ, ఉ, చ్, ఏ, ఇ, ఏ" ఇత్యేతే అపయంతీతి కేషాంచిద్ బుద్ధిర్భవతి, సా భ్రమమూలైవాస్తి.

పూ: కుతః?

ఉ: శబ్దానామేకదేశవికారే చేత్యుపలక్షణాత్. నైవ శబ్దస్యైకదేశాపాయే ఏకదేశోపజనే ఏకదేశవికారిణి సతి, దాక్షీపుత్రస్య పాణినే రాచార్యస్య మతే శబ్దానాం నిత్యత్వముపపన్నం భవత్యతః. తథైవ అడాగమో, 'భూ' ఇత్యస్య స్థానే 'భో' ఇతి వికారే చైవం సంగతిః కార్యేతి.

(శ్రోత్రోపలబ్ధిరితి.) శ్రోత్రేంద్రియేణ జ్ఞానం యస్య, బుద్ధ్యా నితరాం గ్రహీతుం యోగ్య ఉచ్చారణేనాభిప్రకాశితో యో, యస్యాకాశో దేశోఽధికరణం వర్తతే-స శబ్దో భవతీతి బోధ్యమ్. అనేన శబ్దలక్షణేనాపి శబ్దో నిత్య ఏవాస్తీ త్యవగమ్యతే.

పూ: కథమ్?

ఉ: ఉచ్చారణశ్రవణాదిప్రయత్నక్రియాయాఃక్షణప్రధ్వంసిత్వాత్. 'ఏకైక వర్ణవర్తినీ వాక్' ఇతి మహాభాష్యప్రామాణ్యాత్. ప్రతివర్ణంవాక్క్రియా పరిణమతే, అత స్తస్యా ఏ వానిత్యత్వం గమ్యతే, న చ శబ్దస్యేతి."

తె॥ పూ: గణపాఠము, అష్టాధ్యాయి, మహాభాష్యము నను గ్రంథములలో అక్షరములలోపము, ఆగమము, వికారము మున్నగునవి కలుగునట్లు వర్ణింపబడియున్నది. కావున శబ్దములు నిత్యము లెట్లగును?

ఉ: ఈ ప్రశ్నకు సమాధానము మహాభాష్యకర్త పతంజలిముని యిట్లు నుడివియున్నాడు—'శబ్దసముదాయస్థానమున మరియొక శబ్దసముదాయము ప్రయోగింపబడును. ఉదా: 'వేదపార + గమ్ + ఢ + సు + భూ + శప్ + తిప్' అను నీ పదసముదాయ (వాక్య) స్థానమున, 'వేదపారగోఽభవత్' అను నీ శబ్దసముదాయాంతరము ప్రయోగింపబడును. ఈ విషయమున కొందరు 'అమ్, డ్ + ఉ, శ్ + ప్, ఇ, ప్,' అను నక్షరములు నివృత్తములగును – లోపించును అందురు. అది భ్రమ మాత్రమే కాని, సరికాదు. కారణమేమన—

శబ్దసముదాయస్థానమున మరియొక శబ్దసముదాయమే ప్రయోగింపబడును. అట్లుకాక శబ్దావయవములైన అక్షరములలో వికారము నంగీకరించిన పక్షమున 'శబ్దములు నిత్యములు' అను దార్ఢ్యపుత్రుడైన పాణిని ముని సిద్ధాంతము స్థిరము కానేరదు. ఇక్కడ 'అట్' ఆగమము, 'భూ' స్థానమున 'భో' ప్రయోగస్థలములందును సంగతి నెంచవలెను—శబ్దముల యేక దేశము (అవయవము) వికృతము కాదనియు, ఒక శబ్దస్థానమున మరియొక శబ్దము ప్రయోగింపబడుననియు నెంచవలెనని భావము.

(శ్రోత్రోపలబ్ధిరితి....) శ్రోత్రేంద్రియము (చెవి)చే గ్రహింపబడునవియు, బుద్ధిచే తెలియబడునవియు, వాగింద్రియముచే నుచ్చరింపబడి ప్రకాశింపజేయబడునవియు, ఆకాశమున నుండునవియు—శబ్దము లనబడును. ఈ లక్షణములనుబట్టియు శబ్దము నిత్యమనియే తెలియుచున్నది.

ప్ర: అది యెట్లు?

ఉ: ఉచ్చారణ ప్రయత్నాదులు మన మొనర్చు క్రియలు. ఆ క్రియలు క్షణికములు – అవి నశించును. కావున నవి అనిత్యములే. కాని, శబ్దము మాత్ర మనిత్యము కాదు. మన మొనర్చు వాగింద్రియ క్రియా శబ్దము సందలి ప్రతివర్ణమును వేరగును; కాని, శబ్దము మాత్ర మేక రసమై అఖండముగానే యుండును.

సం॥ నను చ భోः శబ్దోఽప్యుపరతాగతో భవతి? ఉచ్చారిత ఉపాగచ్ఛతి, అనుచ్చారితోఽనాగతో భవతి, వాక్క్రియావత్. పునస్తస్య నిత్యత్వం కథం భవేత్?

ఉ: అత్రోచ్యతే. నాకాశవత్ పూర్వస్థితస్య శబ్దస్య సాధనాభావా దభివ్యక్తిర్భవతి. కింతు, తస్య ప్రాణవాక్‌క్రియాఽభివ్యక్తిశ్చ, తద్యథా, 'గౌ' రిత్యత్ర యావద్ వాగ్గకారేఽస్తి, నతావ దౌకారే, యావ దౌకారే: న తావద్ విసర్జనీయే. ఏవం వాక్‌క్రియోచ్చారణస్యాపాయోపజనౌ భవతః, న చ శబ్ద స్యాఖండైకరసస్య; తస్య సర్వత్రోపలబ్ధత్వాత్. యత్ర ఖలు వాయు వాక్‌క్రియే న భవతః, తత్రోచ్చారణశ్రవణేఽపి న భవతః. అతః శబ్ద స్త్వాకాశవదేవ సదా నిత్యోఽస్తీత్యాదివ్యాకరణమతేన సర్వేషాం శబ్దానాం నిత్యత్వమస్తి. కిముత వైదికానామితి.

తె॥ శబ్దముకూడ నుచ్చారణమునకు తదుపరి నశించును – పూర్వము వినబడదు. కావున ఉచ్చారణక్రియవలె శబ్దముకూడ ననిత్యము కావచ్చును. శబ్దము నిత్యమని యెట్లంగీకరింపనగును?

ఉ: శబ్దము లాకాశమువలె నంతట నేకరసములై నిండియుండును. ఉచ్చారణక్రియ జరుగనంతవరకు శబ్దములు ప్రసిద్ధములు కాక వినబడవు. ప్రాణము, వాక్కు నను వానిక్రియలచే నుచ్చారణ చేయబడినపుడే శబ్ద ములు ప్రసిద్ధము లగును—వినబడును, "గౌఃʼʼ అను శబ్దము నుచ్చ రించినపుడు ఉచ్చారణక్రియ 'గకారము'న నున్నంతవరకు 'ఔకా రము'న నుండదు. 'ఔ'కారమున నున్నపుడు గకారవిసర్జనీయము లలో నుండదు. ఇట్లే వాక్క్రియకును ఉత్పత్తివినాశము లుండును; కాని, అఖండైకరసములగు శబ్దములకు మాత్రము వినాశోత్పత్తు లుండవు. ఆకాశమున శబ్దవ్యాప్తి యగుచున్నందున శబ్దము లాకాశమున నొకే విధమున నఖండముగ నంతట నిండియుండును. ప్రాణ, వాక్-ఇంద్రియ క్రియలు జరుగనంతవరకు వాని యుచ్చారణ–శ్రవణములు కలుగవు. కావున శబ్దము లాకాశమువలె నిత్యములే యని సిద్ధమగుచున్నది. వ్యాకరణశాస్త్ర సిద్ధాంతము ననుసరించి శబ్దములన్నియు నిత్యములై నపుడు, వేదశబ్దములనుగూర్చి యిక చెప్పవలసిన దేముండును? వైదిక శబ్దములు సర్వవిధముల నిత్యములే యని భావము.

సం॥ ఏవం జైమినిమునినాఽపి శబ్దస్య నిత్యత్వం ప్రతిపాదితమ్–"నిత్యస్తు స్యాద్దర్శనస్య పరార్థత్వాత్"

పూ మీమాంసా ౧-౧-౧౮.

అస్యాయమర్థః—'తు' శబ్దే నానిత్యశంకా నివార్యతే. వినాశరహితత్వా చ్ఛబ్దో నిత్యోఽస్తి. కస్మాత్? దర్శనస్య పరార్థత్వాత్. దర్శనస్య ఉచ్చారణస్య పరస్యార్థస్య జ్ఞాపనార్థత్వాత్, శబ్దస్యానిత్యత్వం నైవ భవతి. అన్యథా అయం గోశబ్దార్థోఽస్తీత్యభిజ్ఞా, అనిత్యేన శబ్దేన భవితు మయోగ్యా ఽస్తి. నిత్యత్వే సతి జ్ఞాప్యజ్ఞాపకయో ర్విద్యమానత్వాత్ సర్వమేతత్సంగతం స్యాత్. అనేకైరేకమేవ గోశబ్దం యుగప దనేకేషు స్థలేష్వనేక ఉచ్చారకా ఉపలభంతే. పునఃపునస్తమేవ చేతి. ఏవం జైమినినా శబ్దనిత్యత్వే అనేకే హేతవః ప్రదర్శితాః.

జై॥ ఇట్లే జైమినిమునికూడ శబ్దనిత్యత్వము నంగీకరించియున్నారు:—

(నిత్యస్తు ...) సూత్రమునందలి 'తు' శబ్దము శబ్దమునగల యనిత్యత్వ శంకను నిరాకరించుచున్నది. శబ్దములు నిత్యములే. వానికి నాశము లేదు. అర్థజ్ఞానముకొఱకే శబ్ద ముచ్చరింపబడుచున్నది. కావున శబ్ద మనిత్యము కానేరదు. ఏ శబ్దము నుచ్చరింతుమో దాని ప్రత్యభిజ్ఞ యే కలుగును. శ్రవణేంద్రియము (చెవి) ద్వారా నా శబ్దమే జ్ఞానమున స్థిరమగును. మరల నా శబ్దమువలననే యర్థప్రతీతి కలుగును. శబ్దమనిత్య మగునెడల నర్థజ్ఞానము (నెవరు కలిగింతురు) నేది కలిగించును? ఆ శబ్దమే లేదుకదా? అర్థజ్ఞానమును గలిగించున దేది? అనేక ప్రదేశములలో నొకే ఋణమున ననేక పురుషులు గో శబ్దము నుచ్చరింతురు అట్లే యాశబ్దమే మాటి మాటికి నుచ్చరింపబడును. ఈ కారణమువలనను శబ్దము నిత్యమే యగును. శబ్ద మనిత్యమగునెడల నీ వ్యవస్థ యెన్నడును సిద్ధింపనేరదు. జైమినిముని యిట్లనేక హేతువులతో పూర్వమీమాంసాశాస్త్రమున శబ్దము నిత్యమని నిరూపించియున్నారు.

సం॥ అన్యచ్చ వైశేషికసూత్రకారః కణాదమునిరవ్యత్రాహ—
"తద్వచనా దామ్నాయస్య ప్రామాణ్యమ్."
వై. ద. ౧-౧-౩.

అస్యాయమర్థః:—తద్వచనా త్తయోర్ధర్మేశ్వరయోర్వచనాత్, ధర్మస్యైవ కర్తవ్యతయా ప్రతిపాదనా దీశ్వరేణైవోక్తత్వాచ్చ ఆమ్నాయస్య—వేదచతుష్ట యస్య ప్రామాణ్యం సర్వైర్నిత్యత్వేన స్వీకార్యమ్.

తె॥ ఇట్లే వై శేషికదర్శనకర్త కణాదమునియు చెప్పియున్నాడు. (తద్వచ నాత్ ..) వేదము లీశ్వరోక్తములు — వీనియందు సత్యవిద్య, పక్షపాత రహితధర్మము ప్రతిపాదింపబడియున్నవి. అందువలన నాలుగు వేదములు నిత్యములే. ఇట్లే యెల్లరు నంగీకరించుట యుక్తము. ఈశ్వరుడు నిత్యుడు — కావున నతని విద్యయు నిత్యమే.

సం॥ తథా స్వకీయన్యాయశాస్త్రే గోతమమునిరప్యాహ —

"మంత్రాయుర్వేదప్రామాణ్యవచ్చ తత్ప్రామాణ్యమాప్తప్రామాణ్యాత్."

న్యా. ౨-౧-౬౮.

అస్యాయమర్థః :—తేషాం వేదానాం నిత్యానాం ఈశ్వరోక్తానాం ప్రామాణ్యం సర్వైః స్వీకార్యమ్.

పూ: కుతః ?

ఉ: ఆప్తప్రామాణ్యాత్ — ధర్మాత్మభిః కపటఛలాదిదోషరహితైర్దయాయుక్తైః సత్యోపదేష్టృభిర్విద్యాపారగైర్మహాయోగిభిః సర్వైర్బ్రహ్మాదిభిరాప్తైర్వేదానాం ప్రామాణ్యం స్వీకృతమతః.

పూ: కింవత్ ?

ఉ: మంత్రాయుర్వేదప్రామాణ్యవత్ — యథా సత్యపదార్థవిద్యాప్రకాశకానాం మంత్రాణాం విచారాణాం సత్యత్వేన ప్రామాణ్యం భవతి, యథా చాయుర్వేదోక్తస్యైకదేశోక్తౌషధేనానేన రోగనివృత్యా తద్భిన్నస్యాపి భాగస్య తాదృశస్య ప్రామాణ్యం భవతి, తథా వేదోక్తార్థస్యైకదేశప్రత్యక్షేణేతరస్య అదృష్టార్థవిషయస్య వేదభాగస్యాఽపి ప్రామాణ్యమంగీకార్యమ్.

ఏతత్ సూత్రస్యోపరి భాష్యకారేణ వాత్స్యాయనమునినాఽప్యేవం ప్రతిపాదితమ్ —

"ద్రష్టృప్రవక్తృసామాన్యాచ్చానుమానమ్. య ఏవాప్తా వేదార్థానాం ద్రష్టారః ప్రవక్తారశ్చ త ఏవాయుర్వేదప్రభృతీనామిత్యాయుర్వేదప్రామాణ్యవద్ వేదప్రామాణ్యమనుమాతవ్యమితి. నిత్యత్వాద్ వేదవాక్యానాం ప్రమాణత్వే తత్ప్రామాణ్యమాప్తప్రామాణ్యాదిత్యుక్తమ్ *"

* ఉపలభ్యమానేషు వాత్స్యాయన భాష్యేషు "ఇత్యుక్తమ్" స్థానే "ఇత్యయుక్తమ్" ఇతి పాఠో వర్తతే.

అస్యాయమభిప్రాయః—యథా ఆప్తోపదేశస్య శబ్దస్య ప్రామాణ్యం భవతి తథా సర్వథా ఆప్తేనేశ్వరేణోక్తానాం వేదానాం సర్వైరాప్తైః ప్రామాణ్యేనాంగీకృతత్వాద్ వేదాః ప్రమాణమితి బోధ్యమ్. అత ఈశ్వరవిద్యామయత్వాద్ వేదానాం నిత్యత్వమేవోపపన్నం భవతీతి దిక్.

తె॥ న్యాయశాస్త్రమున గోతమమునిగూడ శబ్దము నిత్యమని చెప్పియున్నాడు.

(మంత్రాయుర్ ....) ఈశ్వరోక్తములయిన నిత్యవేదముల ప్రామాణ్యము నెల్లరు నంగీకరింపదగినది.

పూ: ఎందువలన?

ఉ: సృష్టికి నారంభమునుండి నేటివరకును ఆప్తులైన బ్రహ్మాదిమహర్షులెల్లరు వేదములను నిత్యములనియు, ప్రామాణికములనియు నంగీకరించుచువచ్చిరి. ధర్మాత్ములు. కపటచలాదిదోషరహితులు, సర్వవిద్యాయుక్తులు, మహాయోగులు, సర్వమానవుల సుఖమునపేక్షించి సత్యమునుపదేశించువారు, లేశమాత్రమైనను పక్షపాతము కానీ, మిథ్యాచారము కానీ లేని వారును ఆప్తులనబడుదురు. వారు ప్రామాణికులు. అట్టివారే వేదములను నిత్యగుణయుక్తములుగా ప్రమాణీకరించియున్నారు.

పూ: వేనివలె వేదములు ప్రమాణములు? ఇందులకు దృష్టాంతమేమి?

ఉ: సత్యార్థమును, సత్యవిద్యను ప్రకట మొనర్చు మంత్రములు, వైద్యకశాస్త్రము నిందులకు దృష్టాంతములు. సత్యపదార్థములను దెలుపు మంత్రము (ఆలోచన) లవలె, ఆయుర్వేదమున నొక భాగమగు నౌషధముల వలె వేదములు ప్రమాణములు. ఔషధము పథ్యపూర్వకముగ సేవించినందున రోగనివృత్తి కలుగును, సుఖము లభించును ఆయుర్వేదమున నొక భాగమగు నౌషధ విషయము సత్యమైనందున మిగిలిన భాగములుకూడ సత్యములైన ప్రమాణములుగ నంగీకరింతుము. అట్లే వేదప్రామాణ్యమును నెల్లరు స్వీకరింపవలెను. వేదములలో నొక భాగమునందు చెప్పబడిన విషయము సత్యమని తెలిసినపుడు మిగిలిన వేదభాగములు — అర్థములు ప్రత్యక్షములు కానివి కూడ — ప్రమాణములనియే యంగీకరింపదగును. ఆప్తపురుషుల యుపదేశము మిథ్య యెన్నడును కాదు.

(మంత్రాయుర్ ....) ఈ సూత్రమునకు వ్రాసిన వ్యాఖ్యానమునందు భాష్యకారుడు వాత్స్యాయణుడు, వేదములు ప్రామాణికము లనియు, నిత్యము లనియు స్పష్టముగ నిట్లు ప్రతిపాదించి యున్నాడు:— 'ఆప్తులు వేదార్థములను స్వయముగ జూచి యితరులకు జూపువారును—తెలుపువారు నైయున్నారు. మంత్రార్థద్రష్టలు, వక్తలునైన వారే ఆయుర్వేదాది శాస్త్రకర్తలునైయున్నారు. ఆయుర్వేదమున వారు చెప్పినదెట్లు సత్యమో, అట్లే వేదములు ప్రామాణికములు, నిత్యములు నను వారి వ్యవహారముకూడ సత్యమనియే యంగీకరింపనగును. ఆప్తోపదేశములు ప్రమాణములైనట్లు, ఆప్తులకాప్తుడు, నెల్లరకు పరమ గురువు నగు పరమేశ్వరునిచే నుపదిష్టములయిన వేదములు నిత్యము లనుటయు ప్రమాణముగ నంగీకరింపవలెను.

KALYANASWAMY CENTRAL LIBRARY TIRUPATI 1361

సం॥ అత్ర విషయే యోగశాస్త్రే పతంజలిమునిరప్యాహ—
"స ఏష పూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్."
పా. యోగ. సూ. 26.

యః పూర్వేషాం సృష్ట్యాదావుత్పన్నానామగ్నివాయ్వాదిత్యాంగిరఃప్రభృతీనాం ప్రాచీనానాం, అస్మదాదీనామిదానింతనానాం, అగ్రేభవిష్యతాం చ సర్వేషా మేవ ఈశ్వర ఏవ గురురస్తి. 'గృణాతి—వేదద్వారోపదిశతి సత్యానర్థాన్' స గురుః. స చ సర్వదా నిత్యోఽస్తి. తత్ర కాలగతేరప్రచారత్వాత్. న స ఈశ్వరో హ్యవిద్యాదిక్లేశైః పాపకర్మభిస్తద్వాసనయా చ కదాచిద్యుక్తో భవతి. యస్మిన్ నిరతిశయం నిత్యం స్వాభావికం జ్ఞానమస్తి. తదుక్తత్వాద్ వేదానామపి సత్యార్థవత్వ—నిత్యత్వే వేద్యే ఇతి.

తె॥ యోగదర్శనకర్త పతంజలిమునియు వేదములు నిత్యములనియే యంగీకరించియున్నాడు.

(స ఏష ....) ప్రాచీనులయిన అగ్ని, వాయువు, ఆదిత్యుడు, అంగిరసుడు మరియు బ్రహ్మాది మహర్షులు సృష్టి—ప్రారంభమున జన్మించినవారు. వారికి, వారి తరువాత మనవరకుగల విద్వాంసులకు, ముందు రానున్న వారికి నెల్లరకును పరమేశ్వరుడు గురువు. వేదము మూలమున సత్యార్థముల నుపదేశించుటవలన పరమేశ్వరునకు 'గురు' వను నామము కలిగినది. అతడు నిత్యుడు. అతనియందు ఋణాదికాలగతి వ్యవహార ముండదు.

అవిద్యాదిక్లేశములకు, పాపకర్మములకు, వానివలన గలుగు వాసనాజనిత భోగములకును నతడు దూరముగ నుండును — అవి యతని నంటవు. ఆ ప్రభువునందు అనంతవిజ్ఞాన మేకరసమై యెల్లప్పుడు నుండును. అట్టి పరమేశ్వరునిచే రచియింపబడిన వేదములందు సకార్యార్థబోధకత, నిత్యత్వము నిశ్చితముగ నుండునని యెల్లరు నెరుంగవలెను

సం॥ ఏవమేవ స్వకీయసాంఖ్యశాస్త్రే ప్రథమాధ్యాయే కపిలాచార్యోఽప్యత్రాహ — "నిజశక్త్యభివ్యక్తేః స్వతః ప్రామాణ్యమ్."

సూ. ౩—౫౧.

అస్యాయమర్థః — వేదానాం నిజశక్త్యభివ్యక్తేః, పురుషసహచారిప్రధాన సామర్థ్యాత్, ప్రకటత్వాత్ స్వతః ప్రామాణ్యనిత్యత్వే స్వీకార్యే ఇతి.

తె॥ ఇట్లే సాంఖ్యశాస్త్రమున కపిలాచార్యుడు కూడ చెప్పుచున్నాడు.

(నిజ...) పురుషునితో—పరమేశ్వరునితో నుండునట్టి ముఖ్యసామర్థ్యము వలననే వేదములు ప్రకటములై నవి. ఆ సామర్థ్యమునకు జ్ఞానశక్తి యని కానీ, విద్యాశక్తియనికానీ నామ మంకితము చేయవచ్చును. కావున వేదముల నిత్యత్వము, స్వతఃప్రామాణ్యము రెండును నెల్లరిచే నంగీకరింప బడవలసినవే.

సం॥ అస్మిన్ విషయే స్వకీయ వేదాంతశాస్త్రే కృష్ణద్వైపాయనో వ్యాసమునిరప్యాహ.

"శాస్త్రయోనిత్వాత్"

వే. సూ. ౧. ౧. ౩.

అస్యాయమర్థః — ఋగ్వేదాదేః శాస్త్రస్య — అనేక విద్యాస్థానోపబృంహితస్య, ప్రదీపవత్ సర్వార్థావద్యోతినః, సర్వజ్ఞకల్పస్య — యోనిః — కారణం బ్రహ్మ. నహీదృశస్య శాస్త్రస్య ఋగ్వేదాది లక్షణస్య సర్వజ్ఞగుణాన్వితస్య సర్వజ్ఞాదన్యతః సంభవోఽస్తి. యద్యద్విస్తరార్థం శాస్త్రం యస్తాత్ పురుష విశేషాత్ సంభవతి; యథా వ్యాకరణాది పాణిన్యాదేర్జ్ఞేయైక దేశార్థమపి స తతోప్యధికతరవిజ్ఞాన ఇతి సిద్ధం లోకే కిమువక్తవ్యమితి.

ఇదం వచనం శంకరాచార్యేణాస్య సూత్రస్యోపరి స్వకీయవ్యాఖ్యానే గదితమ్.

పూ : అతః కిమాగతమ్ ?

ఉ : సర్వజ్ఞస్యేశ్వరస్య శాస్త్రమపి నిత్యం సర్వార్థ జ్ఞానయుక్తం చ భవితు మర్హతి. అన్యచ్చ తస్మిన్నేవాధ్యాయే—

" అతఏవచ నిత్యత్వమ్ " వే. సూ. ౧. ౩. ౨౯.

అస్యాయమర్థః-అత ఈశ్వరోక్తత్వాన్నిత్యధర్మకత్వాద్ వేదానాం స్వతః ప్రామాణ్యం, సర్వవిద్యావత్వం, సర్వేషు కాలేష్వవ్యభిచారిత్వాన్నిత్య — త్వం చ సర్వైర్ మనుష్యైర్ మంతవ్యమితిసిద్ధమ్.

న వేదస్య పామాణ్యసిద్ధ్యర్థమన్యత్ ప్రమాణం స్వీక్రియతే: కింత్వేతత్ సాక్షివద్ విజ్ఞేయమ్, వేదానాం స్వతః ప్రమాణత్వాత్ సూర్యవత్. యథా సూర్యః స్వప్రకాశఃసన్ సంసారస్థాన్ మహతోల్పాంశ్చ పర్వతాదీన్ త్రసరేణ్వంతాన్ పదార్థాన్ ప్రకాశయతి, తథా వేదోఒపి స్వయం స్వప్రకాశ: సన్ సర్వా విద్యాః ప్రకాశయతీత్యవధేయమ్.

తె॥ ఇట్లే వేదాంతశాస్త్రమున వేదములు నిత్యములను విషయమును వ్యాసు లిట్లు నిరూపించిరి — " శాస్త్రయోనిత్వాత్ " అని.

(శాస్త్రయోనిత్వాత్)అను సూత్రమును వివరించుచు శంకరాచార్యులు కూడ వేదములు నిత్యములని యంగీకరించి యిట్లు వ్యాఖ్యానముప్రాసిరి.

'ఋగ్వేదాది నాలుగు వేదములు ననేక విద్యాయుక్తములు — ప్రదీ పమువలె సత్యములగు నర్థముల నన్నింటిని ప్రకాశింప జేయును. ఆ వేద ములకు కర్త-సర్వజ్ఞత్వాదిగుణములతోకూడిన పరబ్రహ్మము. సర్వజ్ఞమగు బ్రహ్మకంటె నితరుడగు జీవుడెవడును సర్వజ్ఞగుణయుక్తములగు నీ వేద ములను రచించినాడనుట సంభవముకాదు. పాణిని ప్రభృతిమునులు వ్యాకరణాది శాస్త్రములను రచియించిరి. వానియందు విద్వైకదేశము— విద్యలో నొక్కొక్క యంశము మాత్రము ప్రకటముచేసియున్నారు. వా రా శాస్త్రములనుకూడ వేదముల నాశ్రయించియే వ్రాయగలిగిరి. సర్వవిద్యాయుక్తములగు వేదములను పరమేశ్వరుడుదక్క యితరుడెవ్వ డును రచియింపజాలడు. పరమేశ్వరునికంటె భిన్నుడింకొకడు సర్వవిద్యా పూర్ణుడులేడు. మరియు పరమేశ్వరరచితములైన వేదములను జదువుట వలనను, విచారణచేయుటవలనను పరమేశ్వరుని యనుగ్రహము వలనను మానవులకు యథాయోగ్యముగ విద్యలు తెలియును. మరియొక తీరున

ప్ర: దీనియభిప్రాయమేమి? దీనివలన సిద్ధించినదేమి?

ఉ: వేదములు నిత్యములని ఆర్యులెల్లరును సాక్ష్యములిచ్చిరి. ఈశ్వరుడు నిత్యుడు, సర్వజ్ఞుడు. అతనిచే నిర్మితములయిన వేదములును నిత్యములు, సార్వార్థములను దెలుపయోగ్యములు. అవి యితర నిర్మితములెన్నడు కాజాలవని (పై లేఖవలన) సిద్ధమయినది.

(అతఏవనిత్యత్వమ్) ఈ సూత్రమునందును వేదములు నిత్యములనియు, స్వతఃప్రమాణములనియు, సర్వసత్యవిద్యాయుక్తములనియు వర్ణింప ఒడినది. సజ్జనులెల్లరు నిది యంగీకరించుట యుక్తము. వేదములు ఈశ్వరోక్తములు, నిత్యధర్మయుక్తములగుటవలన స్వతఃప్రమాణములు. అవియెల్లపుడు నీశ్వరుని జ్ఞానమునందుండును కావున నిత్యములు. వేదముల ప్రామాణ్యమును నిరూపించుట కన్యప్రమాణమవశ్యముకాదు. వేదముల ప్రామాణికతను, నిత్యత్వమును నిరూపించుటలో నితరశాస్త్రములు సాక్ష్యమును మాత్రమియ్యగలవు. వేదములు నిత్యములనుటలో స్వయముగ వేదములే ప్రమాణములు. సూర్యుడు ప్రకాశించు చున్నాడనుటకు సూర్యుడే ప్రమాణము. ఇతరముకాదు, సూర్యుడు ప్రకాశస్వరూపుడై పర్వతము మొదలు త్రసరేణుపర్యంతములగు పదార్థములనన్నింటిని ప్రకాశింపజేయును. అట్లే వేదములు స్వయంప్రకాశములై సర్వ సత్య విద్యలను ప్రకాశింపజేయును.

సం॥ అతఏవ స్వయమీశ్వరః స్వప్రకాశితస్య వేదస్య స్వస్యచ సిద్ధికరం ప్రమాణమాహ:—

"స పర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణ మస్నావిరగ్ం శుద్ధ మపాపవిద్ధమ్. కవిర్ మనీషీ పరిభూ: స్వయంభూర్ యాథాతథ్యతోఽర్థాన్ వ్యదధా చ్ఛాశ్వతీభ్యః సమాభ్యః"

య. అ. ౪౦ మం. ౮

అస్యాయమభిప్రాయః— యః పూర్వోక్తః సర్వవ్యాపకత్వాది విశేషణయుక్త ఈశ్వరోఽస్తి, (స పర్యగాత్) పరితః సర్వతోఽగాత్ గతవాన్ ప్రాప్తవానస్తి; నైవైకః పరమాణురపి తద్వ్యాప్త్యా వినాఽస్తి. (శుక్రం) తద్ బ్రహ్మ సర్వజగత్కర్తృ వీర్యవదనంతబలవదస్తి; (అకాయం) తత్ స్థూలసూక్ష్మకారణ శరీరత్రయ సంబంధరహితమ్ (అవ్రణం) నైవైతస్మిం శ్ఛిద్రం కర్తుం పరమాణురపి శక్నోతి; అతఏవ ఛేదరహితత్వాదక్షతం.

(అస్నావిరం) తన్నాడీసంబంధరహితత్వాత్ బంధనావరణవిముక్తం (శుద్ధం) తదవిద్యాదిదోషేభ్యః సర్వదా పృథగ్ వర్తమానం, (అపాపవిద్ధం) నైవతత్ పాపయుక్తం పాపకారి చ కదాచిత్ భవతి. (కవిః) సర్వజ్ఞః (మనీషీ) యః సర్వేషాం మనసా మీషీ సాక్షీ జ్ఞాతాఽస్తి (పరిభూః) సర్వేషాముపరి విరాజమానః, (స్వయంభూః) యో నిమిత్తోపాదానసాధారణకారణత్రయ రహితః; సఏవ సర్వేషాం పితా; న హ్యస్య కశ్చిత్ జనకః; స్వసామర్థ్యేన సహైవ సదావర్తమానోఽస్తి, (శాశ్వతీభ్యః) యఏవంభూతః సచ్చిదానంద స్వరూపః పరమాత్మా, సః సర్గాదౌ స్వకీయాభ్యః శాశ్వతీభ్యో నిరంతరాభ్యః (సమాభ్యః) ప్రజాభ్యో (యథాతథ్యతో) యథార్థస్వరూపేణ వేదోపదేశేన, (అర్థాన్వ్యదధాత్) విదధత్తవాన్; అర్థాద్, యదాయదా సృష్టిం కరోతి, తదాతదా ప్రజాభ్యో హితాయాదిసృష్టౌ సర్వవిద్యానమన్వితం వేదశాస్త్రం సఏవ భగవా నుపదిశతి. అతఏవ నైవవేదానా మనిత్యత్వం కేనాపి మంతవ్యమ్: తస్య విద్యాయాః సర్వదైకరసవర్తమానత్వాత్.

తె॥ ఋక్లే, పరమేశ్వరుడు, తన్ను గూర్చియు, తనచే ప్రకాశింపజేయబడిన వేద ముల నిత్యత్వమును గూర్చియు, వాని స్వతఃప్రామాణ్యమును గూర్చియు నుపదేశించెను. ఆవిధము నీక్రింద వ్రాయుచున్నాము :—

(సపర్యగాత్) ఈమంత్రము పరమేశ్వరునిగూర్చియు, నతనిచే నిర్మిత ములయిన వేదములను గూర్చియు జ్ఞానము కలిగించును.

మంత్రార్థము : (సపర్యగాత్) ఈశ్వరుడు సర్వవ్యాపకుడు మున్నగు విశేషణములతోకూడినవాడు. అతడు సమస్తజగత్తునందు వ్యాపించి పరి పూర్ణుడై యున్నాడు. ఒక్కపరమాణువుగూడ పరమేశ్వరుని నుండి వేరుగ నుండదు. ఆబ్రహ్మము (శుక్రం) సర్వజగత్తును రచించునదై యున్నది. అనంత విద్యాదిబలయుక్తమునై యున్నది. (అకాయం) అది స్థూల సూక్ష్మ కారణ శరీర రహితము. శరీరసంయోగము పరమేశ్వరునకెన్నడు నుండదు. అతడెన్నడు జన్మింపడు. (అవ్రణం) అతడు భేదరహితుడగుటచే నతతుడు. పరమాణువుకూడ నతనిలో ఛిద్రము కలిగింపజాలదు, (అస్నా విరం) అతడు నాడులచే బంధింపబడడు. శరీరముననుండు వాయువు, రక్తము నాడులచే బంధింపబడునట్లు పరమేశ్వరుడు నాడులచే బంధింప బడడు. (శుద్ధం) అవిద్య, అజ్ఞానము మున్నగు క్లేశరూప సర్వదోషములకు నతడు దూరుడు. (అపాపవిద్ధం) ఈశ్వరుడు పాపయుక్తుడుకాడు. పాప

ములనెన్నడు జేయగు. అతడు స్వభావతః ధర్మాత్ముడు, ధర్మస్వరూపుడు. (కవిః) అతడు సర్వము నెరుగును. (మనీషీ) అతడు సర్వాంతర్యామి, భూత భవిష్యద్ వర్తమానకాలిక వ్యవహారముల నన్నింటిని సరిగా తెలిసికొనును. (పరిభూః) అతడన్నింటికి పైన విరాజిల్లు చున్నాడు. (స్వయంభూః) అతడెన్నడు పుట్టడు. అతనికి కారణము లేదు. అతడే యన్నింటికి కారణము, అనాది; అనంతుడు. కావుననతడే యందరికి తల్లి; తండ్రియును. తనసత్యసామర్థ్యముతోడనే యెల్లపుడు వర్తిల్లును. ఇట్టి లక్షణములతో గూడి యీ పరమేశ్వరుడు సచ్చిదానంద స్వరూపుడై యున్నాడు. (శాశ్వతీభ్యః) అతడు సృష్ట్యారంభమున స్వసామర్థ్యమున నెల్లపుడునుండు తన ప్రజకు సుఖప్రాప్తికొఱకు (అర్థాన్ వ్యదధాత్) సత్యములగు నర్థములను నుపదేశించెను. ఇట్లే పరమేశ్వరుడు ప్రతి సృష్టి యందును నారంభమున ప్రజలహితము నుద్దేశించి సర్వవిద్యాయుక్తములగు వేదముల నుపదేశించును. ప్రతి ప్రళయమునందును వేదములు పరమేశ్వరుని జ్ఞానమున నిలిచి యుండును. అందువలన నవి నిత్యములనియే యంగీకరింప వలెను. పరమేశ్వరుని విద్యయెల్లపుడు నేకరసమైయుండును.

సం॥ యథా శాస్త్రప్రమాణేన వేదా నిత్యాः సన్తీతి నిశ్చయోఽస్తి, తథా యుక్త్యాఽపి తద్యథా:—"నాసత ఆత్మలాభో, న సత ఆత్మహానమ్. యోఽస్తి స భవిష్యతి" ఇతిన్యాయేన వేదానాం నిత్యత్వం స్వీకార్యమ్.

పూ: కుతः ?

ఉ: యస్య మూలం నాస్తి; నైవ తస్య శాఖాదయः సంభవితు మర్హన్తి; వంధ్యాపుత్ర వివాహ దర్శనవత్. పుత్రో భవేచ్చేత్తదా వంధ్యాత్వం న సిద్ధ్యేత్; సనాస్తిచేత్ పునస్తస్య వివాహదర్శనే కథం భవతः ? ఏవమే వాత్రాపి విచారణీయమ్. యదీశ్వరే విద్యాఽనంతా న భవేత్ కథముపదిశేత్ ? స నోపదిశేచ్చే న్నైవ కస్యాపి మనుష్యస్య విద్యాసంబంధో దర్శనం చ స్యాతామ్ ? నిర్మూలస్య ప్రరోహాభావాత్, నహ్యస్మిన్ జగతి నిర్మూల ముత్పన్నం కించిద్ దృశ్యతే.

యస్య సర్వేషాం మనుష్యాణాం సాక్షి దనుభవోఽస్తి, సోఽత్ర ప్రకాశ్యతే—యస్య ప్రత్యక్షోఽనుభవస్తస్యైవ సంస్కారः యస్య సంస్కారస్తస్యైవ స్మరణం జ్ఞానం; తేనైవ ప్రవృత్తి నివృత్తీ భవతో నాన్యథేతి.

తద్యథా—యేన సంస్కృతభాషా పఠ్యతే, తస్య అస్యా ఏవ సంస్కారో భవతి; నాన్యస్యాః. యేన దేశభాషాఽధీయతే, తస్య, తస్యా ఏవ సంస్కారో భవతి, నాతోఽన్యథా. ఏవం సృష్ట్యాదా వీశ్వరోపదేశ—అధ్యాపనాభ్యాం వినా నైవ కస్యాఽపి విద్యాయా అనుభవః స్యాత్. పునః కథం సంస్కారః? తేన వినా కుతఃస్మరణమ్? న చ స్మరణేన వినా విద్యాయా లేశోఽపి కస్యచిద్ భవతు మర్హతి.

తె॥ శాస్త్రప్రమాణములవలన వేదముల నిత్యత్వము నిరూపింపబడినచ్చో, యుక్తుల తోను వేదనిత్యత్వము సిద్ధమగును. అది యెట్లన:—

అసత్తు నుండి సత్తేర్పడుట — అభావమునుండి భావముకలుగుట — యెన్నడును జరుగదు. అచ్చో, సత్తు-అసత్తు, భావము-అభావమును కాదు. సత్యమువలననే ముందు ప్రవృత్తికలుగును. వస్తువుకానిదానినుండి మరి యొక వస్తు వే విధముగను కలుగజాలదు. ఈ న్యాయము ననుసరించియు వేదములు నిత్యము లనియే యంగీకరింపవలెను.

పూ: ఎందువలన?

ఉ: మూలము—మొదలు లేనిదానికి కొమ్మలు, ఆకులు, పూవులు, ఫలములు, మున్నగునవి యెటనుండి కలుగును? కలుగనేరవు. ఎవడేని తాను వంధ్యాపుత్రుని వివాహముజూచి నాడనిన యతనిమాట యసంభవ మగును. పుత్రుడుగల స్త్రీ వంధ్య యెట్లగును? పుత్రుడే లేనపు డతనికి వివాహ మెట్లగును? ఆ వివాహము నింకొక డెట్లుచూచును? కావున నీశ్వరునియం దనంతవిద్య యుండబట్టియే, మానవుల కతడా విద్య నుపదేశించియున్నాడు. లేకున్న నతడెట్లుపదేశించును? జగమునెట్లు రచియింపగలడు? ఈశ్వరుడు తన విద్యను మానవుల కుపదేశింపకున్న, ఏ మానవునకును విద్య—యథార్థజ్ఞానము ఎన్నడును కలిగెడిదికాదు. మూలములేని వస్తువేర్పడుటకానీ, వృద్ధినొందుటకానీ జగమున నసంభవము. కావున, పరమేశ్వరుని మూలరూప వేదవిద్య—మానవులలో వృత్తి రూపమున వృద్ధినొందినట్లు గుర్తింపవలెను.

మరియు నింకొక యుక్తియు నిందు గలదు. సర్వమానవులకు నే పదార్థానుభవము—సాక్షాత్ ప్రత్యక్ష జ్ఞానము కలుగునో, అద్దాని దృష్టాం తమునే యిట ప్రదర్శించుచున్నాము:— చూడుడు: ఏ వస్తుజాతము

సాక్షాత్తుగ గలుగునో యా వస్తువిషయక సంస్కారము (మనస్సున) నేర్పడును. సంస్కారము వలన స్మరణ మేర్పడును. జ్ఞానమువలనను, స్మరణమువలనను ఇష్టమగు వస్తుసంపాదనకు ప్రవృత్తియు, అనిష్టవస్తువు నుండి నివృత్తియు గలుగును. లేకున్న గలుగదు. సంస్కృతభాష జదువు వాని మనస్సున నా భాషకుసంబంధించిన సంస్కారము గలుగును. ఇతర భాషకుచెందిన సంస్కార మేర్పడదు. ఇట్లే యీశ్వరుడు వేదోపదేశము జేయకున్న మనుజుని మనస్సునందు విద్యానుభవము కలుగదు. అనుభవము కలుగకున్న సంస్కారముగలుగదు. విద్యాసంస్కారములు లేనపుడు దాని స్మరణమును గలుగదు.

ఈ యుక్తివలన, ఈశ్వరుని యుపదేశమువలన వేదములను విని వానిం జదివి, విచారించుటవలననే మానవులకు విద్యాసంబంధమగు ననుభవము, తజ్జన్య సంస్కారము గలుగుచు వచ్చుచున్నవని తెలియు చున్నది.

సం॥ పూ: కించ భోః మనుష్యాణాం స్వాభావికీ యా ప్రవృత్తిర్ భవతి, తత్ర సుఖదుఃఖానుభవశ్చ, తయా ఉత్తరోత్తరకాలే క్రమానుక్రమాద్ విద్యాపృద్ధిర్ భవిష్యత్యేవ. పునః కిమర్థ మీశ్వరాద్ వేదోత్పత్తేః స్వీకార ఇతి?

ఉ: ఏవం ప్రాప్తే బ్రూమః—ఏతద్ వేదోత్పత్తి ప్రకరణే పరిహృతమ్, తత్రైషనిర్ణయః-యథా నేదానీ మస్మేభ్యః పరనేన వినా కశ్చిదపి విద్వాన్ భవతి, తస్య జ్ఞానోన్నతిశ్చ; తథా నైవేశ్వరోపదేశాగమనేన వినా కస్యాపి విద్యా జ్ఞానోన్నతిర్ భవేత్, అశిక్షితబాలకవనస్థవత్. యథోపదేశమంతరా న బాలకానాం వనస్థానాంచ విద్యామనుష్యభాషావిజ్ఞానే అపి భవతః; పున ర్విద్యోత్పత్తేస్తు కా కథా? తస్మా దీశ్వరా దేవ యా వేద్యవిద్యాఽఽగతా, సా నిత్యైవాఽస్తి, తస్య సత్యగుణవత్వాత్.

యన్నిత్యం వస్తు వర్తతే, తస్య నామగుణకర్మాణ్యపి నిత్యాని భవన్తి; తదాధారస్య నిత్యత్వాత్. నైవాధిష్ఠానమంతరా నామగుణ కర్మాదయో గుణాః స్థితిం లభన్తే, తేషాం పరాశ్రితత్వాత్. యన్నిత్యంనాస్తి, న తన్నైతాన్యపి నిత్యాని భవంతి. నిత్యం చ, ఉత్పత్తి వినాశాభ్యా మితరద్ భవితు మర్హతి. ఉత్పత్తిర్ హి పృథగ్భూతానాం ద్రవ్యాణాం యా సంయోగవిశేషాద్ భవతి; తేషా ముత్పన్నానాం కార్యద్రవ్యాణాం సతి వియోగే వినాశశ్చ, సంఘాతాభావాత్. అదర్శనం చ వినాశః. ఈశ్వరస్య

ఏకరసత్వా న్నైవ తస్య సంయోగవియోగాభ్యాం సంస్పర్శోఽపి భవతి. అత్ర కణాదమునికృతం సూత్రం ప్రమాణమస్తి—

"స దకారణవన్నిత్యమ్" వై. ది. ళ. ళ. ౧.

అస్యాయ మర్థః:—యత్ కార్యం కారణాదుత్పద్య విద్యమానం భవతి, తదనిత్య ముచ్యతే; తస్య ప్రాగుత్పత్తే రభావాత్. యత్తు కస్యాపి కార్యం నైవ భవతి, కింతు సదైవ కారణరూపమేవ తిష్ఠతి, తన్నిత్యం కథ్యతే.

యచ్చ్యత్ సంయోగజన్యం, తత్తత్ కర్మపేక్షం భవతి; కర్తాఽపి సంయోగజన్యశ్చేత్తర్హి తస్యాప్యన్యోఽన్యః కర్తాఽస్తీత్యాగచ్ఛేత్. ఏవం పునఃపునఃప్రసంగా దనవస్థాపత్తిః. యచ్చ సంయోగేన ప్రాదుర్భూతం; నైవ తస్య ప్రకృతిపరమాణ్వాదీనాం సంయోగకరణే సామర్థ్యం భవితు మర్హతి, తస్మాత్తేషాం సూక్ష్మత్వాత్. యద్ యస్మాత్ సూక్ష్మం. తత్ తస్యాత్మ భవతి, స్థూలే సూక్ష్మస్య ప్రవేశార్హత్వాత్; అయోఽగ్నివత్. యథా సూక్ష్మత్వా దగ్నిః, కఠినం స్థూల మయఃప్రవిశ్య తస్యావయవానాం పృథగ్భావం కరోతి; తథా జలమపి పృథివ్యాః సూక్ష్మత్వాత్ తత్కణాన్ ప్రవిశ్య సంయుక్త మేకం పిండంకరోతి, చినత్తిచ. తథా పరమేశ్వరః సంయోగవియోగాభ్యాం పృథగ్భూతో విభురస్తి, అతో నియమేన రచనం వినాశం చ కర్తుమర్హతి, నచాన్యథా. యథా సంయోగవియోగాంతర్గతత్వా న్నాస్మదాదీనాం ప్రకృతి పరమాణ్వాదీనాం సంయోగవియోగకరణే సామర్థ్యమస్తి, తథేశ్వరేఽపి భవేత్.

అన్యచ్చ; యతః సంయోగవియోగారంభో భవతి, స తస్మాత్ పృథగ్భూతోఽస్తి, తస్య సంయోగవియోగారబ్ధ*స్యాదికారణత్వాత్. 'ఆదికారణస్యాభావా త్సంయోగవియోగారంభస్యానుత్పత్తేశ్చ.

ఏవంభూతస్య పదానిర్వికారస్వరూప స్యాజ స్యానాదేర్ నిత్యస్య సత్య సామర్థ్య స్యేశ్వరస్య సకాశాద్ వేదానాం ప్రాదుర్భావాత్, తస్య జ్ఞానే సదైవ వర్తమానత్వాత్ సత్యార్థవత్వం నిత్యత్వం చైతేషామస్తీతి సిద్ధమ్—

ఇతి వేదానాం నిత్యత్వవిచారః.

తె॥ భూ: మనుష్యులలో స్వాభావికమగు ప్రవృత్తియున్నది. దానితో చేష్టాదులు గలుగును. అందువలన సుఖదుఃఖానుభవము కలుగును. దాని

* "ఆరభ్యస్య" "ప్తాసే "ఆరంభస్య" ఇతి పాఠ: అధికోపయుక్తః.

వలన క్రమముగ వారిలో విద్యావృద్ధి తప్పక యేర్పడును. అప్పుడు మానవులు వేదములను రచియింతురు. కావున వేదముల నీశ్వరుడు రచించిన ట్లేల యంగీకరింపవలెను ?

ఉ: దీనికి సమాధానము వేదోత్పత్తి ప్రకరణమున నింతకు ముందే చెప్పబడినది. "ప్రస్తుతకాలమున నితరవిద్వాంసులనుండి విద్య నేర్చుకొనక యెవరును విద్వాంసులగుటలేదు. జ్ఞానము వృద్ధినొందదు. ఇయ్యది చూచుచున్నాము. ఇట్లే సృష్టి కారంభమున నీశ్వరుడు వేదముల నుపదేశింపకున్నపక్షమున నెవరును విద్యావంతులు కాక యుండెడివారు. ఎవరికిని జ్ఞానముకూడ వృద్ధి నొందెడిదికాదు" అని యట చెప్పబడినది. ఇందులకు నశిక్షిత బాలకులను, వనముననుండెడి వ్యక్తులను దృష్టాంతముగ నుల్లేఖించి యున్నాము. దీనివలన పరమేశ్వరుని యుపదేశమువలన వేదవిద్య మానవులలో వ్యాపించి, వారిలో విద్యాజ్ఞానములు వృద్ధినొందుట సులభమైన దని తెలియవలెను. పరమేశ్వరుని గుణములన్నియు సత్యములే. కావున నతని విద్యయగు వేదముకూడ సత్యము-నిత్యమే-యగును. నిత్యపదార్థము యొక్క గుణ కర్మములు, నామధేయమును నిత్యములే యగును. ఆధారము నిత్యమగుటయే యిందులకు కారణము. ఆధారములేక గుణకర్మములు, నామములస్థిరములుకావు. అవి యెల్లపుడును ద్రవ్యము నాశ్రయించి యుండునవి. అనిత్యవస్తువుల నామగుణకర్మము లనిత్యములే యగును.

ఉత్పత్తి వినాశములు లేనిది నిత్యమగును. వేరువేరుగనుండు ననేక ద్రవ్యముల సంయోగ విశేషమున నేర్పడుట యుత్పత్తి యనబడును. సంయుక్త ద్రవ్యముల వియోగము—కారణరూపమున పరమసూక్ష్ములై పరమాణు రూపావస్థ—వినాశమనబడును. సంయోగముచే నేర్పడి స్థూలములైన ద్రవ్యములు చక్షురాదీంద్రియములచే దెలియబడును. ఆ స్థూలద్రవ్యములలోని సంయోగము నశించి పరమాణువులు వేరువేరుగనైనపుడు సూక్ష్ముములగుటవలన నాద్రవ్యము లింద్రియగోచరములు కావు. ఈస్థితియే నాశమనబడును. అదర్శనమే—ఇంద్రియములచే దెలియబడకుండుటయే నాశము. సంయోగముచే నేర్పడి, వియోగముచే నశించునదియే కార్యము—అనిత్యము అనబడును. సంయోగ వియోగములకు వేరుగ నుండుదాని కుత్పత్తి వినాశము లెన్నడు నుండవు. ఈశ్వరునియందు సంయోగ వియోగములుండవు. అతడెల్లపుడు నశుండుడు, నేకరసుడైయుండును. కావున నతడు నిత్యుడు. ఇందులకు కణాదసూత్రము ప్రమాణము.

(స దకారణవ న్నిత్యమ్) కారణములవలన నుత్పన్న మైయుండు కార్యము అనిత్యము. అది యుత్పత్తికి పూర్వ మారూపమున నుండదు. మట్టితో ఘటమేర్పడి, నాశమునొందును—కారణమగు మట్టి రూపమును బొందును. ఇట్లే పరమేశ్వరుని సామర్థ్యముమూలమున తనకారణమైన ప్రకృతినుండి జగత్తేర్పడి—ఉత్పన్నమై — స్థూలరూపమునుబొంది — నొంత కాలముండును. మరల ప్రళయమున తన స్థూలరూపమును విడిచి సూక్ష్మ కారణ రూపమున (నెల్లపుడు) నుండును. ఎల్లప్పుడు నుండునదియు, కారణరహితమును, సదాకారణరూపమున నుండునదియు నగు వస్తువు నిత్యమనబడును. (ఈశ్వరుడట్టివాడే).

సంయోగముచే నేర్పడు వస్తువు కర్త నవశ్య మపేక్షించును. కర్మ కర్త నపేక్షించును. అట్లే నియమము నియంతను, కార్యము కారణమును నెల్లప్పుడపేక్షించును. ఎవడేని కర్తనుగూడ మరియొకడు చేసియుండ వచ్చుననిన నతని నిట్లు ప్రశ్నింపవలెను. 'ఆకర్త నెవడు చేసెను?' అతని నింకొకడు చేసెనని చెప్పిన 'మరల నాకర్తనుచేసినవాడెవడు?' అని ప్రశ్నింప నగును. అందువలన నీ ప్రశ్నలు మర్యాద—హద్దు—వ్యవస్థ లేనివై యనవస్థాదోషయుక్తములగును. (కావున మూలకారణమగు కర్తకు కర్త యుండడు.) సంయోగముచే నేర్పడు వస్తువు ప్రకృతి, లేక, పరమాణువులు మున్నగు సూక్ష్మవస్తువులను సంయుక్తము చేయుటకు సమర్థము కాదు. సంయోగజన్యవస్తువుకంటె పరమాణ్వాదులు సూక్ష్ములు. స్థూలవస్తువు సూక్ష్మవస్తువులను సంయుక్తము చేయజాలదని భావము. సూక్ష్మవస్తువు స్థూలవస్తువునకు ఆత్మయగును-సూక్ష్ముము స్థూలమున వ్యాప్తమైయుండును. లోహపిండము (ఇనపగుండు) న నగ్నిప్రవేశించి దాని సర్వావయవము లందును వ్యాప్తమగును. జలము పృథివియందుజేరి దాని కణములను సంయుక్తమొనర్చి దానిని ముద్దగా జేయును. అట్లే సూక్ష్మవస్తువు స్థూల వస్తువున జేరి దానిని ఛేదింపనుగలదు. అట్లే పరమేశ్వరుడు సర్వసంయోగ ములకు, వియోగములకు వేరై యన్నిటియందు వ్యాపకుడై యున్నాడు. అతడు ప్రకృతికంటె — పరమాణువులకంటె — నత్యంత సూక్ష్ముడై యున్నాడు. అతడొకచేతనపదార్థము. అందువలన నతడు పరమాణువు లను సంయుక్తముచేసి జగత్తుగ నిర్మించుచున్నాడు. ఈశ్వరుడు పరమా ణ్వాది పదార్థములకంటె స్థూలుడగు నెడల వానిని గహించుటకును.

కార్యరూపమున రచించుటకును నశక్తుడయ్యెడివాడు. స్థూలపదార్థములు సూక్ష్మపదార్థములను నియమింప సమర్థములుకావు. దేనివలన సంయోగ వియోగము లారంభించునో యది వానికంటె వేరుగనుండును. అది సంయోగ వియోగముల కాదికారణము. అట్లే యాదికారణము లేక, సంయోగ వియోగములుకూడ నసంభవములగును. కావున, సదా నిర్వికార స్వరూపుడు, అజుడు, అనాది, నిత్యుడు, సత్యసామర్థ్యయుక్తుడు, అనంత విద్యావంతుడునగు నీశ్వరునుండి వేదములు ప్రకటమగుటవలనను, అతని జ్ఞానమున వేదము లెల్లపుడు నుండుటవలనను నవి సకార్యార్థయుక్తములనియు, నిత్యములనియు నెల్లర నంగీకరింపవలెను. ఇట్లు వేదములు నిత్యములని సంక్షేపముగ నిట నాలోచింప బడినది.

వేదనిత్యత్వ విచారణ సమాప్తము.

అథ వేదవిషయవిచారః.

—*****—

సం॥ అత్ర చత్వారో వేదవిషయాః సన్తి. విజ్ఞానకర్మోపాసనాజ్ఞానకాండ భేదాత్.

(౧) తత్రాదిమో విజ్ఞానవిషయో హి సర్వేభ్యో ముఖ్యోఽస్తి, తస్యపర మేశ్వరాదారభ్య తృణపర్యంతపదార్థేషు సాక్షాద్ బోధాన్వయత్వాత్. తత్రాపి ఈశ్వరానుభవో ముఖ్యోఽస్తి.

పూ: కుతః!

ఉ: అత్రైవ సర్వేషాం వేదానాం తాత్పర్యమస్తి, ఈశ్వరస్య ఖలు సర్వేభ్యః పదార్థేభ్యః ప్రధనత్వాత్. అత్రప్రమాణాని:—

"సర్వే వేదా యత్పదమామనన్తి, తపాంసి సర్వాణి చ యద్ వదంతి. యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరన్తి, తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమి-త్యేతత్."

కఠ. వ ౨. మం. ౧౫.

"తస్యవాచకః ప్రణవః"

యోగ. సూ. అ ౧. పా. ౧. సూ. ౨౭.

"ఓఒమ్ ఖం బ్రహ్మ."

యజు. అ ౪౦ మం. ౧౭.

"ఓమితిబ్రహ్మ" తైత్తిరీయారణ్యకే

ప్ర ౭ అను. ౮.

"తత్రాపరా ఋగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వవేదః, శిక్ష కల్పో వ్యాకరణం నిరుక్తం ఛందో జ్యోతిషమితి. అథ పరా యయా తదక్షర మధిగమ్యతే."

ముం. ౧. ఖం. ౧ మం. ౬.

ఏషా మర్థః:—(సర్వేవేదాః) యత్ పరమం పదం మోక్షాఖ్యం పరబ్రహ్మప్రాప్తి లక్షణం సర్వానందమయం సర్వదుఃఖేతర దస్తి, తదేవోంకారవాచ్యమస్తి. (తస్య) తస్యేశ్వరస్య ప్రణవ ఓంకారో వాచకోఽస్తి, వాచ్యశ్చేశ్వరః. (ఓమ్) ఓమితి పరమేశ్వరస్య నామాఽస్తి.

తదేవ పరంబ్రహ్మ సర్వేవేదా ఆమనంతి, ఆ సమంతాదభ్యస్యంతి, ముఖ్యతయా ప్రతిపాదయంతి, (తపాంసి) సత్యధర్మానుష్ఠానాని తపాం స్యపి తదభ్యాసపరాణ్యేవ సంతి. (యదిచ్ఛంతో) బ్రహ్మచర్యగ్రహణ ముపలక్షణార్థం. బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థ సంన్యాసాశ్రమాచరణాని సర్వాణి తదేవామనన్తి. బ్రహ్మప్రాప్త్యభ్యాస పరాణి సన్తి. యద్ బ్రహ్మే

చ్ఛంతో విద్వాంస స్తస్మిన్నధ్యాసమానా వదం త్యుపదిశంతిచ. హే నచికేతః! అహం యమో, యదీదృశం పదమస్తి, తదేతత్తేతుభ్యం, సంగ్రహేణ సంక్షేపేణ బ్రవీమి.

(తత్రాపరా....) వేదేషు ద్వేవిద్యే వర్తేతే అపరా పరాచేతి. తత్ర యయా పృథివీ మారభ్య ప్రకృతి పర్యంతానాం పదార్థానాం జ్ఞానేన యథావ దుపకారగ్రహణం క్రియతే, సా–అపరేత్యుచ్యతే. యయా చాదృశ్యాదివిశేషణ యుక్తం సర్వశక్తిమద్బ్రహ్మ విజ్ఞాయతే, సా–పరా. అర్థా దపరాయాః సకాశాత్ అత్యుత్కృష్టాఽస్తీతి వేద్యమ్.

తెలు॥ వేదముల నిత్యత్వమునుగూర్చి వివరించిన తదుపరి, వేదములందు చెప్పబడిన విషయములను, వాని భేదములను గూర్చి యీ ప్రకరణమున విచారింపబడును. వేదములం దనేకవిషయములున్నవి కాని ముఖ్యముగా వానిని నాల్గువిధములుగ విభజింపవచ్చును. ౧. విజ్ఞానము ౨. కర్మము ౩. ఉపాసన ౪. జ్ఞానము. ఈవిభాగములను కాండలనియు వ్యవహరింతురు. ౧. విజ్ఞానకాండ:-కర్మోపాసనా జ్ఞానములను మూడింటిని సరిగా నుపయోగించుకొనుటయు, పరమేశ్వరుడు మొదలు తృణపర్యంతముగల పదార్థములను బాగుగ తెలిసికొని, వానివలన తగిన లాభమును బొందుటయు విజ్ఞానమనబడును.

(౧) పరమేశ్వరుని సరిగా నెరిగి యతని యాజ్ఞలను చక్కగ పాలించుచుండవలెను. (౨) ఈశ్వరునిచే రచియింపబడిన పదార్థములను, వాని గుణ స్వభావములను బాగుగ విచారించి, వానిచే నగు కార్యములను సిద్ధము చేసికొనవలెను. ఈశ్వరు డే పదార్థముల నేప్రయోజనసిద్ధికై నిర్మించెనో, వానినందుల కుపయోగించుకొనవలెనని భావము. పై రెండు విషయములందును ఈశ్వరప్రతిపాదనము ముఖ్యము.

ప్రశ్న: కారణమేమి?

ఉ: వేదముల ముఖ్యతాత్పర్యము ఈశ్వర ప్రతిపాదనమే యైయున్నది. ఈ విషయమున నీ క్రింది ప్రమాణములను జూడుడు. (సర్వేవేదాః) ఏది పరమ పదమో, దేనిని మోక్షమందురో, దేనియందు పరబ్రహ్మను బొంది యెల్లపుడు సుఖముగ నుందురో, సర్వానందయుక్తుడు. సర్వదుఃఖ రహితుడు నగు నే పరమేశ్వరుని నామము 'ఓమ్' అనబడునో, అతనిని

బోధించుటయే వేదములకు ముఖ్య తాత్పర్యము. ఇందుల కీ యోగ సూత్రము ప్రమాణము (తస్య) పరమేశ్వరుని నామము 'ఓఒమ్' ప్రణవము (ఓమ్) పరమేశ్వరుని వాచకము. అతడు వాచ్యుడు. (ఓఒమ్ ఖం) ఆకాశ మువలె వ్యాపకుడగుటవలన 'ఓఒమ్', 'ఖమ్' అనునవి పరమేశ్వర నామ ములని యజుర్వేదము. ఇచ్లే తైత్తిరీయారణ్యకమునందును 'ఓమ్' పరమేశ్వ రుని నామమని చెప్పబడినది. కఠోపనిషత్తు ననుసరించి చూచినను, వేదము లన్నియు నాబ్రహ్మప్రాప్తి నొనరించుటకే ప్రవృత్తములైనవని తెలియు చున్నది. జగద్వర్ణనాదులన్నియు నాపరమేశ్వరునే ప్రకటించును. తపస్సు లనబడు సత్యధర్మానుష్ఠానములుకూడ పరమేశ్వరుని ప్రాప్తికే యగును. బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్యాసము నను నాలు గాశ్రమములలో నొనరించు సత్యాచరణరూపకర్మములుకూడ నీశ్వరుని ప్రాప్తికొఱకే చేయబడును. విద్వాంసులెల్లరు బ్రహ్మప్రాప్తి కై యత్నింతురు. బ్రహ్మమునుగూర్చి యితరులకు నుపదేశింతురు. ఓ నచికేత! తప్పక పొందదగు బ్రహ్మమును గూర్చియే నీకు నేను సంక్షేపముగ జెప్పు దును' అని యముడు నచికేతునితో ననెను.

(త్రాపరా ....) వేదములందు పరా, అపరా యని పేర్లుగల రెండు విద్య లున్నవి. తృణము మొదలు ప్రకృతి పర్యంతము గల పదార్థముల గుణదోషముల నెరిగి, వానితో సిద్ధమగు కార్యములను నిర్వహించుటను నేర్పునది — అపరవిద్య యనబడును. సర్వశక్తిమంతుడగు పరమేశ్వరుని యథార్థజ్ఞానము గలిగించునది — పరవిద్యయనబడును. ఇయ్యది యపర విద్యకంటె మిక్కిలి యుత్తమము. అపరవిద్యవలన నేర్పడు నుత్తమ ఫలమే పరావిద్య యగును.

సం॥ "యత్తదదృశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణమచక్షుఃశ్రోత్రం, తదపాణి పాదం నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః." ముం. ౧, ఖం, ౧, మం. ౬.

తె॥ ముండకోపనిషత్తునందు నిట్లున్నది.

'జ్ఞానేంద్రియముల కా బ్రహ్మమందదు. ఎవరికి నది చిక్కువడదు. దానికి గోత్రము లేదు; బ్రాహ్మణత్వాది వర్ణము లేదు; చక్షుఃశ్రోత్రాది ఇంద్రియములు దానికి లేవు; దానికి హస్తపాదములు లేవు; అది

నిత్యము, వ్యాపకము; అది సర్వాంతర్యామి; సూక్ష్మము; నాశము లేనిది; దోషము లేనిది. సంపూర్ణజగత్తునకు కారణమగు నా బ్రహ్మమును ధ్యానము ద్వారా సాక్షాత్కారము చేసికొనువారు—దృఢవ్రతులగుదురు.

సం॥ అన్యచ్చ :—

"తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః
దివీవ చక్షురాతతమ్," ఋగ్. ౧, ౨౨-౨౦, ౨౦.

అస్యాయమర్థః — తత్ (విష్ణోః) వ్యాపకస్య పరమేశ్వరస్య (పరమం) ప్రకృష్టానంద స్వరూపం (పదం) పదనీయం-సర్వోత్తమోపాయైర్మనుష్యైః ప్రాపణీయం మోక్షాఖ్యమస్తి. తత్ (సూరయః) విద్వాంసః సదా సర్వేషు కాలేషు పశ్యంతి. కీదృశం తద్ (ఆతతమ్) ఆ సమంతాత్ తతమ్—విస్తృతమ్. యద్దేశకాలవస్తుపరిచ్ఛేదరహితమస్తి, అతః సర్వైః సర్వత్ర తదుపలభ్యతే. తస్య బ్రహ్మస్వరూపస్య విభుత్వాత్. కస్యాం కిమివ? (దివీవ చక్షురాతతమ్) దివి మార్తండప్రకాశే నేత్రదృష్టేర్వ్యాప్తిర్యథా భవతి, తథైవ తత్పదం బ్రహ్మాపి వర్తతే. మోక్షస్య చ సర్వస్మాదధికోత్కృష్టత్వాత్ తదేవ ద్రష్టుం ప్రాప్తుమిచ్ఛంతి. అతో వేదా విశేషేణ తస్యైవ ప్రతిపాదనం కుర్వంతి.

ఏతద్విషయకం వేదాంతసూత్రం వ్యాఖ్యోప్యాహ :—

"తత్తు సమన్వయాత్." వేదాం. ౧-౧-౪.

అస్యాయమర్థః— తదేవ బ్రహ్మ సర్వత్ర వేదవాక్యేషు సమన్వితం ప్రతిపాదితమస్తి; క్వచిత్ సాక్షాత్, క్వచిత్ పరంపరయా చ. అతః పరమోఽర్థో వేదానాం బ్రహ్మైవాస్తి.

తథా యజుర్వేదేప్రమాణమ్—

"యస్మాన్నజాతః పరో అన్యో అస్తి. య ఆవివేశభువనాని విశ్వా. ప్రజాపతిః ప్రజయా సంరరాణ స్త్రీణి జ్యోతీంషి స చ తే స షోడశీ."

అ. ౮—౩౬.

ఏతస్యార్థః— (యస్మాత్) నైవ పరబ్రహ్మణః సకాశాత్, (పరః) ఉత్తమః పదార్థః, (జాతః) ప్రాదుర్భూతః—ప్రకటః. (అన్యః) భిన్నః కశ్చిదప్యస్తి. (ప్రజాపతిః) ప్రజాపతిరితి బ్రహ్మణో నామాస్తి. ప్రజా

పాలకత్వాత్. (య ఆవివేశ భువనాని) యః పరమేశ్వరః. (విశ్వా) విశ్వాని సర్వాణి. (భువనాని) సర్వలోకాన్, వ్యాప్తవానస్తి. (సంరరాణః) సర్వప్రాణిభ్యోఽత్యంతం సుఖం దత్తవాన్ సన్. (త్రీణి జ్యోతీంషి) త్రీణి అగ్నిసూర్యవిద్యుదాఖ్యాని సర్వజగత్ప్రకాశకాని. (ప్రజయా) జ్యోతిషోఽన్యయా సృష్ట్యా సహ తాని; (సచతే) సమవేతాని కరోతి, కృతవానస్తి. (సః) అతః స పరమేశ్వరః. (షోడశీ) యేన షోడశ కలా జగతి రచితాస్తా విద్యంతే, యస్మిన్ యస్య వా తస్మాత్ స షోడశీ త్యుచ్యతే, అతోఽయమేవ పరమోఽర్థో వేదితవ్యః.

''ఓమిత్యేతదక్షరమిదం సర్వం తస్యోపవ్యాఖ్యానమ్.'' మాండూ. ౧.

ఇదం మాండూక్యోపనిషద్వచనమస్తి. అస్యాయమర్థః— ఓమిత్యేతద్ యస్య నామాస్తి, తదక్షరమ్. యన్నక్షీయతే, కదాచిద్ యచ్చరాచరం జగదభూత్ భవ్యాభ్యేతి, తద్ బ్రహ్మైవాస్తీతి విజ్ఞేయమ్. అన్యైవ సర్వైర్ వేదాదిభిః శాస్త్రైశ్చ సకలేన జగతా వోపగతం వ్యాఖ్యానం ముఖ్యతయా క్రియతే, అతోఽయం ప్రధానవిషయోఽస్తీత్యవధార్యమ్.

కించ ప్రధానస్యాగ్రేఽప్రధానస్య గ్రహణం భవితుమర్హతి. 'ప్రధానాప్రధానయోః ప్రధానే కార్యసంప్రత్యయః' ఇతి వ్యాకరణమహాభాష్యవచన ప్రామాణ్యాత్. ఏవమేవ సర్వేషాం వేదానాం ఈశ్వరే ముఖ్యేఽర్థే ముఖ్య తాత్పర్యమస్తి. తత్ప్రాప్తిప్రయోజనా ఏవ సర్వ ఉపదేశాః సంతి. అత స్తదుపదేశపురఃసరేణైవ త్రయాణాం కర్మోపాసనాజ్ఞానకాండానాం పారమార్థికవ్యావహారికఫలసిద్ధయే యథాయోగ్యోపకారాయ చానుష్ఠానం సర్వైర్మనుష్యైర్యథావత్ కర్తవ్యమితి.

తె॥ మరియు నీ విషయమున ఋగ్వేదప్రమాణము—(విష్ణుః...) వ్యాపకుడైన పరమేశ్వరుని, (పరమం) అత్యంతోత్తమము, నానందస్వరూపమును, (పదం) పొందదగినదియు నగు మోక్షమును, (సూరయః) విద్వాంసులు, (సదా పశ్యంతి) సర్వకాలములందును చూతురు, ఈశ్వరుడన్నింటను వ్యాపించియున్నాడు. అతనిలో దేశకాలవస్తుభేదము 'ఒకచో నున్నాడు-ఇంకొకయెడ లేడు. ఒక కాలమున నున్నాడు—ఇంకొక కాలమున లేడు. ఒక వస్తువునం దున్నాడు, మరియొక వస్తువునందు లేడు' అను భేదము) లేదు. కావున నతడెల్ల స్థలముల నెల్లరికి ప్రాప్తుడై (పదవాచ్యుడై)

యున్నాడు. అందులకు దృష్టాంతము (దివీవ చక్షురాతతమ్) సూర్య కాంతి యావరణములేని యాకాశమునందు వ్యాప్తమైయుండును, ఆ కాంతియందు నేత్రదృష్టి వ్యాప్తమగును. అట్లే బ్రహ్మపదముకూడ స్వయంప్రకాశమై సర్వత్ర వ్యాప్తమై యున్నది. దానికి మించిన యుత్తమపదప్రాప్తి యింకొకటిలేదు. కావుననే నాలుగు వేదములు నా పదమును ప్రాప్తింపజేయుటకే విశేషముగ ప్రతిపాదించుచున్నవి.

ఈ విషయమున వ్యాసరచిత వేదాంతశాస్త్రప్రమాణము (తత్తుసమన్వ యాత్) వేదవాక్యములం దన్నింటియందును విశేషించి బ్రహ్మప్రతిపాద నమే యున్నది. కొన్ని యెడల సాక్షాత్తుగను (direct), మరికొన్ని తావులలో పరంపరగాను, బ్రహ్మమే వర్ణింపబడినది. కావున పరబ్రహ్మ పరమేశ్వరుడే వేదములకు ముఖ్యవిషయము.

ఇందులకు (యస్మాన్న జాతః....) అను యజుర్వేదమంత్రము కూడ ప్రమాణమగుచున్నది.

(యస్మాన్న జాతః) ఆ పరబ్రహ్మముకంటె, (అన్యః) ఇంకొకడు, (పరః) ఉత్తముడు, (జాతః నాస్తి) ప్రకటమైనవాడు లేడు, (యః ఆవివేశ భువనాని విశ్వా) అతడు సర్వలోకములందును వ్యాప్తుడై ప్రవిష్టుడై యున్నాడు, (ప్రజాపతిః) అతడే జగత్పాలకుడు, అధ్యక్షుడును, (సంవరాణః) సర్వప్రాణులకు సుఖము నిచ్చువాడు అతడు, (త్రీణి జ్యోతీంషి) అగ్ని, సూర్యుడు, విద్యుత్తు నను మూడు జ్యోతిస్సులు, (ప్రజయా) మిగిలిన జగద్వస్తువులతోబాటు, (సచతే) సృష్టించి జగత్తున చేర్చి యున్నాడు. (సః షోడశీ) కావున నతనికి షోడశి యని పేరు,

౧. ఈక్షణము = యథార్థవిచారణ.

౨. ప్రాణము = విశ్వమును ధరించునది.

౩. శ్రద్ధా = సత్యమున విశ్వాసము,

౪. ఆకాశము.

౫. వాయువు.

౬. ఇంద్రియములు.

౭. మనస్సు – జ్ఞానము.

౮. అన్నము.

౯. వీర్యము-బలము-పరాక్రమము.

౧౦. తపస్సు - ధర్మానుష్ఠానము - సత్యాచరణము.

౧౧. అగ్ని.
౧౨. జలము.
౧౩. పృథివి.
౧౪. మంత్రము - వేదవిద్య.
౧౫. కర్మములు - సర్వచేష్టలు,
౧౬. నామములు - దృశ్యాదృశ్య వస్తువుల సంజ్ఞలు.

పదునారు (షోడశి) కళ లివియే. ఇవి యన్నియు సీశ్వరునందే యుండును. అందువలన నీతడు 'షోడశి' అనబడును. ప్రశ్నోపనిషత్తు నందు నారవ ప్రశ్నలో నీ పదునారు కళలు ప్రతిపాదింపబడియున్నవి* అందువలన వేదములకు ముఖ్యవిషయము పరమేశ్వరుడే. అతడుకాక మిగిలిన జగత్తంతయు వేదములకు గౌణవిషయము - అప్రధానవిషయము. మాండూక్యోపనిషత్తునందును ('ఓమిత్యేదక్షర...') 'ఓమ్' పదవాచ్యుడు అక్షరుడు-నాశములేనివాడు, అతడు చరాచర జగత్తునందంతట వ్యాపించి యున్నాడు. అతడే బ్రహ్మ' అని వర్ణింపబడినది.

వేదాది సత్యశాస్త్రముల కిదియే ముఖ్యవిషయము. 'ప్రధానా ప్రధానములలో ప్రధానమునే గ్రహింపవలెను' అని వ్యాకరణమహాభాష్య సిద్ధాంతము. కావున వేదముల ముఖ్యతాత్పర్యము—పరమేశ్వరుని ప్రతి పాదించి, యతనిప్రాప్తి గలిగించుటయే అని నిశ్చితము. ఆ పరమేశ్వరుని యుపదేశరూపము లగు వేదములందు బోధింపబడిన, జ్ఞాన కర్మోపాసన లను మూడు కాండల యనుష్ఠానమువలన నిహపరలోక వ్యవహార ఫలసిద్ధి కలుగుననియు, పరులకుపకార మొనర్చుటకు పురుషార్థ మొనర్పవలెననియు, మనుష్యదేహధారణ జేసినందుల కిదియే ఫలమనియు నెరుగనగును.

సం॥ ౨, తత్ర ద్వితీయో విషయః కర్మకాండాఖ్యః. స సర్వః క్రియామయో ఽస్తి. నైతేన వినా విద్యాభ్యాసజ్ఞానే అపి పూర్ణే భవతః.

పూ: కుతః?

* "స ఈక్షాం చక్రే కస్మిన్న్వహ ముత్క్రాంత ఉత్క్రాంతో భవిష్యామి. కస్మిన్ వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామితి." ప్ర ఉ. ౬ — ౩.

"స ప్రాణమసృజత్ ప్రాణాచ్ఛ్రద్ధాం ఖం వాయుర్
జ్యోతిరాపః పృథివీంద్రియం మనః,
అన్నమన్నాత్ వీర్యం తపో మంత్రాః కర్మలోకా
లోకేషు చ నామ చ" ప్ర. ఉ. ౬ - ౪.

(పదునారు కళలను దెలుపు నీ మంత్రములు ప్రశ్నోపనిషత్తునుండి యుల్లేఖింపబడినవి.)

ఉ: బాహ్యమానసవ్యవహారయోర్బాహ్యాభ్యంతరే యుక్తత్వాత్. స చానేకవిధోఽస్తి.

(౧) ఏకః పరమపురుషార్థసిధ్యర్థోఽర్థాద్ య ఈశ్వరస్తుతిప్రార్థనోపాసనాఽఽజ్ఞాపాలనధర్మానుష్ఠానజ్ఞానేన మోక్షమేవ సాధయితుం ప్రవర్తతే.

(౨) అపరో లోకవ్యవహారసిద్ధయే యో ధర్మేణార్థకామౌ నిర్వర్తయితుం సంయోజ్యతే.

(౧) స యదా పరమేశ్వరస్య ప్రాప్తిమేవ ఫలముద్దిశ్య క్రియతే, తదాఽయం శ్రేష్ఠఫలాపన్నో నిష్కామసంజ్ఞాం లభతే; అస్య ఖల్వనంతసుఖేన యోగాత్.

(౨) యదా చార్థకామఫలసిద్ధ్యవసానో లౌకికసుఖాయ యోజ్యతే, తదా సోఽపరః – సకామ ఏవ భవతి. అస్య జన్మమరణఫలభోగేన యుక్తత్వాత్. స చాగ్నిహోత్రమారభ్యాశ్వమేధపర్యంతేషు యజ్ఞేషు సుగంధిమిష్టపుష్టరోగనాశకగుణైర్యుక్తస్య సమ్యక్సంస్కారేణ శోధితస్య ద్రవ్యస్య వాయువృష్టిజలశుద్ధికరణార్థమగ్నౌ హోమః క్రియతే. స తద్వారా సర్వజగత్సుఖకార్యేవ భవతి. యం చ భోజనాచ్ఛాదనయానకలాకౌశలయంత్రసామాజికనియమప్రయోజనసిద్ధ్యర్థం విధత్తే, సోఽధికతయా స్వసుఖాయైవ భవతి.

౨. కర్మకాండ

తె॥ వేదప్రతిపాద్యవిషయములలో రెండవది కర్మకాండ. ఇందు క్రియలు ప్రధానముగ నుండును క్రియ నొనరింపక జ్ఞానము, విద్యాభ్యాసము రెండును సిద్ధింపవు.

ప్రూ: కారణ మేమి?

ఉ: బాహ్యవ్యవహారములకు, మానసవ్యవహారములకు బాహ్యాభ్యంతరములతో సంబంధముండును. అది యనేకవిధములైనను ముఖ్యముగ రెండు విధములు.

(౧) ఒకటి పరమార్థమార్గము. దీనివలన పరమార్థము సంపాదింపనగును. ఇందు పరమేశ్వరుని (స్తుతి) – అతని సర్వశక్తిమత్వాదిగుణములను గీర్తించుట, ఉపదేశించుట, శ్రవణము చేయుట, (ప్రార్థన) –

ఈశ్వరుని సహాయము నర్థించుట, (ఉపాసన) – ఈశ్వరుని స్వరూపము నెరింగి యందు మగ్నమగుట, (ఉపాసన వేదములందు, పాతంజల యోగ శాస్త్రమునందు చెప్పి నరీతిని జేయవలెను.) (ఆజ్ఞాపాలన) సత్యభాషణా గుణైన యీశ్వరోపదిష్టములగు నాజ్ఞలను పాలించుట, (ధర్మానుష్ఠాన-జ్ఞాన) ధర్మస్వరూపము నెరింగి, న్యాయాచరణమొనర్చుట మున్నగునవి యున్నవి. పక్షపాతమును విడిచి యన్ని విధముల సత్యమును గ్రహించి, యసత్యమును త్యజించుటయే న్యాయాచరణ మనబడును. పైన వర్ణింపబడిన విషయములన్నియు పరమార్థమార్గమునకు చెందియున్నవి. కర్మ కాండలో నిదియే ప్రధానభాగము. మనుజుడు దీనిమూలమున మోక్ష ప్రాప్తికి ప్రవృత్తుడగును.

(౨) రెండవమార్గము లోకవ్యవహారసిద్ధి కుపయోగించును. దాని వలన ధర్మయుక్తములగు నర్థకామములను సాధించుట కనుపగు సాధన ములు లభించును. (౧) మోక్షము – పరమేశ్వరప్రాప్తికొఱకు ధర్మ యుక్తములగు సర్వకార్యములను భాగుగ నిర్వర్తించుచెడల నది నిష్కామ మార్గ మనబడును. ఇందు సాంసారికభోగముల నమభవింపవలె ననెడి కోరికలుండవు. దీనిఫలము శ్రేష్ఠమనబడును. అది యక్షయసుఖగుప ఫలము. (౨) సాంసారిక సుఖముల ననుభవింపవలెనను కోరికతో ధర్మ యుక్తకర్మము లాచరించుమార్గము–సకామమార్గ మనబడును. ఇందు వలన గలుగు ఫలము నశ్వరమగును. కర్మములనాచరించి, వానివలన గలుగు ఫలములను నింద్రియముల మూలమున ననుభవించుచు మనుష్యుడు జన్మమరణములనుండి విడివడజాలడు. అగ్నిహోత్రము మొదలు–అశ్వమేధమువరకు గల కర్మములలో నాలుగు విధములయిన ద్రవ్యములతో హోమ మొనర్పవలెను.

(౧) సుగంధయుక్తములయిన వస్తువులు – కస్తూరి, కుంకుమపువ్వు మొదలగునవి.

(౨) తియ్యని వస్తుపులు – బెల్లము, తేనె మున్నగునవి.

(౩) పుష్టిని గలిగించు వస్తువులు – నేయి, పాలు మున్నగునవి.

(౪) రోగనాశకములు – సోమలతాది ఓషధులు.

ఈ నలువిధములయిన వస్తువులను సంపాదించి, వానిలో దోషములు లేకుండజూచి, వానిని తగిన పరిమాణములలో కలిపి యగ్నిలో యుక్తి పూర్వకముగ హోమ మొనర్పవలయును. అందువలన వాయువు, వర్ష జలము శుద్ధము లగును. కాగా ఎల్లరికి సుఖము కలుగును. భోజనాచ్ఛాదనములు, విమానాది వాహనములు, కలాకుశలత, యంత్రములు, వీని ప్రాప్తికొఱకు, సామాజిక నియమపాలనకొఱకుజేయు కర్మముల వలన కర్తకే యధికాంశమున సుఖము కలుగును.

సం॥ అత్ర పూర్వమీమాంసాయాః ప్రమాణమ్.

"ద్రవ్యసంస్కారకర్మసు పరార్థత్వా త్ఫలశ్రుతి రర్థవాదః స్యాత్"

అ. ४, పా. ३, సూ. ౧.

"ద్రవ్యాణాం తు క్రియార్థానాం సంస్కారః క్రతుధర్మః స్యాత్"

అ. ४, పా. ३. సూ. ౮.

అనయోరర్థః— ద్రవ్యం, సంస్కారః, కర్మచై తత్త్రయం యజ్ఞకర్తృ కర్తవ్యమ్. ద్రవ్యాణి పూర్వోక్తాని చతుఃసంఖ్యాకాని సుగంధాదిగుణ యుక్తాన్యేవ గృహీత్వా తేషాం పరస్పరముత్తమోత్తమగుణసంపాదనార్థం సంస్కారః కర్తవ్యః. యథా సూపాదీనాం సంస్కారార్థం సుగంధయుక్తం ఘృతం చమసే సంస్థాప్య అగ్నౌ ప్రతప్య సధూమే జాతే సతి తం సూప పాత్రే ప్రవేశ్య తన్ముఖం బద్ధ్వా ప్రచాలయేచ్చ, తదా యః పూర్వం ధూమ వద్ బాష్ప ఉత్థితః, స సర్వ్వః సుగంధో హి జలం భూత్వా ప్రవిష్టః సన్ సర్వం సూపం సుగంధమేవ కరోతి; తేన పుష్టిరుచికరశ్చ భవతి. తథైవ యజ్ఞాద్ యో బాష్పో జాయతే. స వాయుం వృష్టిజలం చ నిర్దోషం కృత్వా సర్వజగతే సుఖాయైవ భవతి. అతశ్చోక్తం—

"యజ్ఞోఽపి తస్యై జనతాయై కల్పతే, యత్రైవం విద్వాన్ హోతా భవతి.

ఐ. బ్రా. మం. ౧, అ. ౨.

జనానాం సమూహో జనతా. తత్సుఖాయైవ యజ్ఞో భవతి. యస్మిన్ యజ్ఞేఽమునా ప్రకారేణ విద్వాన్ సంస్కృతద్రవ్యాణామగ్నౌ హోమం కరోతి.

పూ: కుతః?

ఉ: తస్య పరార్థత్వాత్. యజ్ఞః పరోపకారాయైవ భవతి. అత ఏవ ఫలస్య శ్రుతిః శ్రవణమర్థవాదోఽనర్థవారణాయ భవతి. తథైవ హోమ క్రియార్థానాం ద్రవ్యాణాం పురుషాణాం చ యః సంస్కారో భవతి, స ఏవ క్రతుధర్మో బోధ్యః. ఏవం క్రతునా యజ్ఞేన ధర్మో జాయతే, నాన్యథేతి.

తె॥ ఈ విషయమున పూర్వమీమాంస - ధర్మశాస్త్ర - మిట్లు చెప్పుచున్నది —

(ద్రవ్య) ద్రవ్యము, సంస్కారము, ఉపయోగము నను నీ మూడును యజ్ఞకర్త కవశ్యకరణీయములు. పూర్వము చెప్పబడిన సుగంధాది యుక్తములగు చతుర్విధ ద్రవ్యముల బాగుగ సంస్కరించి, అగ్నిలో హోమము చేయుటవలన జగత్తున కత్యంత ముపకారము జరుగును. గరిశెలో నేయివేసి, యందు సుగంధద్రవ్యము లను - జీలకర్ర, మెంతులు మున్నగునవి వేసి, వానిని బాగుగ నగ్నిపై తప్తమొనర్చి, పప్పులోను, కూరలలోను తిరుగబోత పెట్టినపుడు, పప్పు, కూరలు సుగంధితము లగును. నేతి యణువులు, సుగంధపదార్థములలోని యంశము లా పప్పు మున్నగు పదార్థములలో గలిసి, వానిని రుచికరములుగను, పుష్టి కారకములుగను, సుగంధయుక్తములుగను జేయును. అట్లే యజ్ఞము వలనగూడ హోమముచేయబడు ద్రవ్యములు వాయువునందుజేరి వాయు వును, వర్ష పుజలమున్ను నిర్దోషములుగ జేయును. సుగంధితములుగ నొనర్చును. జగత్తునకంతటికిని సుఖము నొడగూర్చును.

ఇందుల కైతరేయబ్రాహ్మణము ప్రమాణము.

(యజ్ఞోపి ...) జనత - మానవ సముదాయమునకు సుఖము కలిగించు నిమిత్తము యజ్ఞము జరుగును. సంస్కరింపబడిన ద్రవ్యములను నగ్ని యందు హోమమొనర్చు విద్వాంసుడైన మానవుడు స్వయముగ నానం దించును.

పూ: ఎందువలన?

ఉ: యజ్ఞము పరోపకారము కొరకే చేయబడును. మానవుడు జగత్తున కెంతగా నుపకారము చేయునో, వాని కంతగా నీశ్వరుని వ్యవస్థ వలన సుఖము ప్రాప్తించును. కావున యజ్ఞమునందలి ఫలశ్రవణమర్థవాద మగును. ఇట్లు యజ్ఞమును స్తుతించుటవలన మనుష్యుడు దానిని జేయ బూనుకొనును. యజ్ఞ మనర్థదోషములను వారించి, జగదానందమును వృద్ధినొందించును.

(ద్రవ్యాణాం తు....) హోమద్రవ్యములను బాగుగ సంస్కరింపవలెను—శుద్ధిచేయవలెను. హోమముచేయదలచు వ్యక్తి హోమవిద్యను బాగుగ నేర్వవలెను. ఇట్టి యజ్ఞములను చేయుటవలన నెల్లరకు నుత్తమఫలము లభించును. యజ్ఞకర్తకు మిక్కిలిగ లాభముచేకూరును.

సం॥ అత్ర ప్రమాణమ్:—"అగ్నేర్వై ధూమో జాయతే, ధూమాదభ్రమ్, అభ్రాత్ వృష్టిః, అగ్నేర్ వా ఏతా జాయంతే, తస్మాదాహ తపోజా ఇతి."

శ. కాం. ౫, అ. ౩

అస్యాభిప్రాయః— అగ్నేః సకాశాద్ ధూమబాష్పౌ జాయేతే; యదా ఒయమగ్నిర్వృష్ట్యౌషధి వనస్పతి జలాదిపదార్థాన్ ప్రవిశ్య, తాన్ సంహతాన్ విభిద్య, తేభ్యోరసం చ పృథక్ కరోతి; పున స్తే లఘుత్వమాపన్నా వాయ్వాధారేణోపర్యాకాశం గచ్ఛంతి. తత్ర యావాన్ జలరసాంశః, తావతో బాష్ప సంజ్ఞాఒస్తి. యశ్చ నిఃస్నేహో భాగః, స పృథివ్యంశోఒస్తి. అత ఏవోభయభాగయుక్తో ధూమ ఇత్యుపచర్యతే. పునర్ధూమగమనానంతర మాకాశే జలసంచయో భవతి. తస్మాదభ్రం—ఘనా జాయంతే. తేభ్యో వాయుదలేభ్యో వృష్టిర్ జాయతే. అతోఒగ్నేరేవైతా యవాదయ ఓషధయో జాయంతే. తాభ్యోఒన్నమ్, అన్నాద్ వీర్యం, వీర్యా చ్ఛరీరాణి భవన్తీతి.

తె॥ ఈ విషయమున శతపథబ్రాహ్మణ ప్రమాణము —

(అగ్నే ....) అగ్నియందు ప్రవేల్చబడు హోమద్రవ్యములనుండి ధూమము, బాష్పము నుత్పన్నము లగును. అగ్ని — వృక్షములు, ఓషధులు, వనస్పతులు, జలము మున్నగు పదార్థములందు ప్రవేశించి, వానిని వేరుజేసి, వానియందలి రసమును వానినుండి వేరుచేయును. అదియే దాని స్వభావము. ఆ రస మేకమై వాయువు ద్వారమున నాకాశమున జేరును. అందలి జలాంశము 'బాష్ప' మనబడును. శుష్కాంశము పార్థివము. ఈ రెండింటిమేళనమే ధూమము. ఈ పరమాణువులు వాయ్వాధారమున ఆకాశమునం దొండొంటితో గలిసి మేఘము లగును. వానివలన వృష్టి యేర్పడును. కావున నగ్నివలన యవాద్యోషధులు, వానివలన నన్నము, దానివలన వీర్యము - ధాతువు, అద్దానినుండి శరీరము, తన్మూలమున కర్మములు నేర్పడుచున్నవి.

సం॥ అత్ర విషయే తైత్తిరీయోపనిషద్వ్యుత్క్రమ్ —

'తస్మాద్ వా ఏతస్మా దాత్మన ఆకాశః సంభూతః, ఆకాశాద్ వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ, పృథివ్యా ఓషధయః, ఓషధిభ్యో ఒన్నమ్, అన్నాద్ రేతః, రేతసః పురుషః, స వా ఏష పురుషో ఒన్నరసమయః.' ఆ. వ. వ్ర. ఆ.

స తపోఒతప్యత్, తప స్తప్త్వా అన్నం బ్రహ్మేతి వ్యజానాత్. అన్నాద్ధ్యేవ ఖల్వీమాని భూతాని జాయంతే, అన్నేన జాతాని జీవంతి, అన్నం ప్రయన్త్యభిసంవిశంతి. (ఇతి భృగువల్ల్యాం ద్వితీయేఒనువాకే.)

అన్నం బ్రహ్మేత్యుచ్యతే జీవనస్య బృహద్ధేతుత్వాత్. శుద్ధాన్నజల వాయ్వాదిద్వారైవ ప్రాణినాం సుఖం భవతి. నాతోఒన్యథేతి.

తె॥ తైత్తిరీయోపనిషత్ ప్రమాణము:—

(తసాద్ వా...) పరమాత్ముని యనంతసామర్థ్యము వలన నాకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి—మున్నగు తత్వము లేర్పడినవి ఆ భూమియం దోషధులు, పైరులు, వానినుండి అన్నము — ధాన్యాదులు — వానివలన వీర్యము - ధాతువు — దానినుండి శరీరమును గలిగినది. కావున నీ పురుషు డన్నరసమయుడనిపించుకొనుచున్నాడు. పూర్వోక్త క్రమము ననుసరించి శరీరాదుల యుత్పత్తి, స్థితి, లయములు వానియందే జరుగుచుండును.

ఈ యుపనిషత్తులోనే ముందింకను నిట్లు చెప్పబడినది. (స తపోఒతప్యత్ ....) భృగువు బ్రహ్మనెరుగుటకు తపస్సు జేసెను. చేసి, అన్నమే-బ్రహ్మమని యెంచెను. అన్నమువలననే సర్వప్రాణుల శరీరము లేర్పడుచున్నవి. అన్నముతోనే యవి జీవించుచున్నవి. అట్లే మృత్యుసమయమున ప్రాణుల శరీరములు పృథివ్యాదులందు లీనమగును.

కావున నెల్లజీవుల జీవనమునకు ముఖ్యసాధనమగుటవలన అన్నమే బ్రహ్మమందురు. హోమమువలన వాయువు, జలము, ఓషధులు శుద్ధములగును. అందువలన సర్వజగత్తునకు సుఖమొదవును, వాయ్వాదుల యశుద్ధివలన దుఃఖము కలుగును. కావున వాయ్వాదుల శుద్ధి యవశ్యము సేయవలెను.

సం॥ తత్ర ద్వివిధః ప్రయత్నోఽస్తి, ఈశ్వరకృతో, జీవకృతశ్చ. ఈశ్వరేణ ఖలు అగ్నిమయః సూర్యో నిర్మితః, సుగంధపుష్పాదిశ్చ. స నిరంతరం సర్వస్మా జ్జగతో రసా నాకర్షతి. తస్య, సుగంధదుర్గంధాణుసంయోగిత్వేన తజ్జల వాయూ అపి ఇష్టానిష్టగుణయోగా న్మధ్యమగుణౌ భవతః, తయోః సుగంధ దుర్గంధ మిశ్రితత్వాత్. తజ్జలవృష్టా వోష ధ్యన్నరేతఃశరీరాణ్యపి మధ్య మాన్యేవ భవంతి. తన్మధ్యమత్వాద్ బలబుద్ధివీర్యపరాక్రమధైర్యశౌర్యా దయోఽపి గుణా మధ్యమా ఏవ జాయంతే.

పూ: కుతః?

ఉ: యస్య యాదృశం కారణమస్తి తస్య తాదృశమేవ కార్యం భవతీతి దర్శనాత్. అయం ఖల్వీశ్వరసృష్టేర్దోషో నాస్తి.

పూ: కుతః?

ఉ: దుర్గంధాదివికారస్య మనుష్యసృష్ట్యంతర్భావాత్. యతో దుర్గంధాది వికారస్యోత్పత్తిర్మనుష్యాదిభ్య ఏవ భవతి. తస్మాదస్య నివారణమపి మనుష్యైరేవ కరణీయమితి.

తె॥ రెండు విధములగు ప్రయత్నములవలన నవి సిద్ధించుచున్నవి. ఒక ప్రయత్న మీశ్వరకృతము. రెండవది జీవకృతము. ఈశ్వరకృత ప్రయత్నము వలన అగ్నిరూప సూర్యుడు, సుగంధయుక్త పుష్పాదులు జనించినవి. సూర్యుడు-నిరంతరము జగమునందలి సర్వరసములను పూర్వము చెప్పినట్లు పైకి నాకర్షించును. పుష్పాదులందలి సుగంధము కూడ దుర్గంధమును నివారించుచుండును, కాని, లోకమున పరమాణువులు సుగంధదుర్గంధ యుక్తము లగుటవలన జలవాయువులు మధ్యమ (సుగంధదుర్గంధమిశ్రిత) గుణములు గలవి యగును. అట్టి వర్షపు జలమువలన నేర్పడు నోషధులు, అన్నము, వీర్యము, శరీరాదులు మధ్యమగుణములు గలవియే యగును. వాని సంబంధము వలన బుద్ధి, బలము, పరాక్రమము, ధైర్యశౌర్యాది గుణములు నన్నియు మధ్యమములే యగును. కారణమేమన:—కారణ మునుబట్టియే కార్య మేర్పడును. దుర్గంధమువలన వాయువు, వాన నీరు దోషయుక్తములగుట నెల్ల యెడల గననగును. ఈదోషము ఈశ్వర సృష్టిదికాదు. కారణమేమి? యందుచేని, మనుష్యులవలననే దుర్గంధాది వికారము లేర్పడును. అందువలన నీ దోషమును మనుష్యులే నివారించుకొనవలసియున్నది.

సం॥ యథేశ్వరేణాజ్ఞా దత్తా "సత్యభాషణమేవ కర్తవ్యం, నానృత" మితి; య స్తా ముల్లంఘ్యుత్పథం ప్రవర్తతే, స పాపీయాన్ భూత్వా, క్లేశం చేశ్వరవ్యవస్థయా ప్రాప్నోతి. తథా "యజ్ఞః కర్తవ్య" ఇతీయమ ప్యాజ్ఞా తేనైవ దత్తాస్తి: తామపి య ఉల్లంఘయతి, సోఽపి పాపీయాన్ సన్ క్లేశవాంశ్చ భవతి.

పూ: కుతః?

ఉ: సర్వోపకారాకరణాత్. యత్ర ఖలు యావాన్ మనుష్యాదిప్రాణి సముదాయో భవతి, తత్ర తావానేవ దుర్గంధసముదాయో జాయతే. న చైవాయమీశ్వరసృష్టినిమిత్తో భవితు మర్హతి.

పూ; కుతః?

ఉ: తస్య మనుష్యాదిప్రాణిసముదాయనిమిత్తోత్పన్నత్వాత్. యత్తు ఖలు మనుష్యాః స్వసుఖార్థం హస్త్యాదిప్రాణినామేకత్ర బాహుల్యం కుర్వన్తి, అత స్తజ్జన్యోఽప్యధికో దుర్గంధో మనుష్యసుఖేచ్ఛానిమిత్త ఏవ జాయతే. ఏవం వాయువృష్టిజలదూషకః సర్వో దుర్గంధో మనుష్యనిమిత్త దేవోత్ప ద్యతే; అత స్తస్య నివారణమపి మనుష్యా ఏవ కర్తుమర్హంతి. తేషాం మధ్యా న్మనుష్యా ఏవోపకారానుపకారౌ వేదితుమర్హాః సంతి. మననం విచారః, తద్యోగాదేవ మనుష్యత్వం జాయతే. పరమేశ్వరేణ హి సర్వదేహధారి ప్రాణినాం మధ్యే, మనస్వినో విజ్ఞానం కర్తుం యోగ్యా మనుష్యా ఏవ సృష్టాః, తద్దేహేషు పరమాణుసంయోగవిశేషేణ విజ్ఞానభవనానుకూలానా మవయవానా ముత్పాదితత్వాత్. అత స్త ఏవ ధర్మాధర్మయోర్జ్ఞాన మనుష్ఠానాననుష్ఠానే చ కర్తుమర్హంతి న చాన్యే. అస్మాత్ కారణాత్ సర్వోపకారాయ సర్వైర్ మనుష్యై ర్యజ్ఞః కర్తవ్య ఏవ.

తె॥ ఈశ్వరుడు (వేదము మూలమున) సత్యభాషణాది ధర్మముల నాచరించుట కును, మిథ్యాభాషణాద్యధర్మవ్యవహారములను జేయకుండుటకును నాదే శించియున్నాడు. అందులకు విపరీతముగ నడుచువాడు మిక్కిలి పాపి యగును. ఈశ్వరుని న్యాయవ్యవస్థవలన నతనికి క్లేశము గలుగును. మరియు నీశ్వరుడు యజ్ఞము చేయుటకును మానవుల నాజ్ఞాపించి యున్నాడు. అది చేయనివాడును పాపియై దుఃఖముల ననుభవించును. కారణ మేమన:—ఎల్లరకు నుపకారముజేయు యజ్ఞకర్మము నొనర్పనం దున మానవులు దోషులగుదురు. మనుష్యాది ప్రాణి సముదాయ

మెక్కడ నెంత యెక్కువ యగునో, అక్కడ నంతగా దుర్గంధము కూడ నెక్కు డగును. ఇయ్యది యీశ్వరసృష్టివలన గలిగిన దోషము కాదు. ఇందులకు హేతు వేమన:

దుర్గంధాదిదోషములు మనుష్యాది ప్రాణుల నిమిత్తముననే కలుగును. మానవులు తమ సుఖమును గోరి హస్తి, అశ్వము మున్నగు ప్రాణివర్గము నొకచో జేర్తురు. కావున నా పశువులవలన నధికముగ నేర్పడు దుర్గంధము మానవులు తమ సుఖముకోరి తెచ్చుకొనినదే. ఇట్లు వాయువును, వృష్టిజలమును దూషితముజేయు దుర్గంధము మానవ నిమిత్తముగ నేర్పడినది; కావున దానిని వారించుటకు తగిన యత్నమును వారే చేయవలసి యుందురు. జగమున నున్న దేహధారిప్రాణులలో మనుష్యు డుత్తముడు; ఆతడే యుపకారానుపకారముల నెరుగగలడు. 'మనన' మన నాలోచనము. మననము చేయగలవాడు కావుననే, 'మనుష్యు' డని పిలువబడుచున్నాడు. ఈశ్వరుడు పరమాణ్వాదుల సంయోగవిశేషములతో విజ్ఞానోత్పత్తి కనుకూలముగ మానవదేహము నిర్మించియున్నాడు. అందువలననే మానవుడు తన జ్ఞానమును పెంచుకొనగల్గుచున్నాడు. కావుననే యతడు ధర్మము ననుష్ఠించుటకును. అధర్మమును చేయకుండుటకును యోగ్యుడగుచున్నాడు. ఇతరప్రాణు లట్లు కాదు. కావున నితరప్రాణుల కుపకారము చేయుటకు యజ్ఞము చేయవలసినవాడు మానవుడే.

సం॥ పూ: కించ భోః! కస్తూర్యాదీనాం సురభియుక్తానాం ద్రవ్యాణా మగ్నౌ ప్రక్షేపణేన వినాశాత్, కథముపకారాయ యజ్ఞో భవితుమర్హతీతి. కిం త్వీదృశైరుత్తమైః పదార్థైర్మనుష్యాదిభ్యో భోజనాదిదానేనోపకారే కృతే, హోమాదప్యుత్తమం ఫలం జాయతే. పునః కిమర్థం యజ్ఞకరణమితి?

ఉ: అత్రోచ్యతే, నాత్యంతో వినాశః కస్యాపి సంభవతి. వినాశో హి యద్దృశ్యం భూత్వా పునర్ న దృశ్యేతేతి విజ్ఞాయతే. పరంతు దర్శనం త్వయా కతివిధం స్వీక్రియతే?

పూ: అష్టవిధం చేతి.

ఉ: కించ తత్?

పూ: అత్రాహుర్గోతమాచార్యా న్యాయశాస్త్రే—

"ఇంద్రియార్థసన్నికర్షోత్పన్నం జ్ఞాన మవ్యపదేశ్య మవ్యభిచారి వ్యవసాయాత్మకం ప్రత్యక్షమ్." ౧. న్యాయ. అ. ౧. ఆ. ౧. సూ. ౪.

"అథ తత్పూర్వకం త్రివిధ మనుమానం పూర్వవ చ్ఛేషవత్ సామాన్యతో దృష్టం చ." ౨. ౨. న్యా. ౧-౧-౫.

"ప్రసిద్ధసాధర్మ్యత్ సాధ్యసాధనమ్ముపమానమ్." ౩. న్యా. ౧-౧-౬.

"ఆప్తోపదేశః శబ్దః." ౪. న్యా. ౧-౧-౭.

ప్రత్యక్షానుమానోపమానశబ్దైతిహ్యార్థాపత్తిసంభవాభావసాధనభేదాత్ అష్టధా ప్రమాణం మయా మన్యతే ఇతి.

(౧) తత్ర, యదింద్రియార్థసంబంధాత్ సత్యమవ్యభిచారి జ్ఞానముత్పద్యతే, తత్ ప్రత్యక్షమ్; సన్నికర్షే దర్శనాత్ 'మనుష్యోఽయం నాన్యః' ఇత్యుదాహరణమ్.

(౨) యత్ర లింగజ్ఞానేన లింగినో జ్ఞానం జాయతే, తదనుమానమ్. పుత్రం దృష్ట్వా 'ఆసీదస్య పితే' త్యాద్యుదాహరణమ్.

(౩) ఉపమానం సాదృశ్యజ్ఞానమ్. 'యథా దేవదత్తోఽస్తి, తథైవ యజ్ఞదత్తోఽస్య' స్తీతి సాధర్మ్యాదుపదిశతీత్యాద్యుదాహరణమ్.

(౪) శబ్దయతే—ప్రత్యాయ్యతే దృష్టోఽదృష్టశ్చార్థో యేన స శబ్దః. 'జ్ఞానేన మోక్షో భవ' తీత్యాద్యుదాహరణమ్.

తె॥ పూ: సుగంధయుక్తములై, అతిమూల్యములై యుండు కస్తూరిమున్నగు వస్తువు లితరవస్తువులలో గలిపి వాని నగ్నియందు హోమముచేసిన నవి నశించును. కావున యజ్ఞమువలన నెట్టి యుపకారమును గలుగదు. అంత కంటె నా కస్తూరి ఘృతము మొదలగు మేలైన వస్తువులను మనుష్యుల భోజనమునం కుపయోగించిన మిక్కిలి యుపకారము జరుగును. కావున యజ్ఞ మేల చేయవలెను?

ఉ: పదార్థమేదియు బొత్తిగా నశింపదు. కేవలము వియోగము కలుగును. స్థూలములై యింద్రియములచే తెలియబడి మరల నవి యింద్రియములకు తెలియనంతగా సూక్ష్ములగుటయే వినాశమనబడును. బాగు; అది యటుంచి యొక సంగతి చెప్పుము. నీవు దర్శనము (జ్ఞానము) నెన్నివిధములుగ నంగీకరించుచున్నావు?

పూ॰ ఎనిమిది విధములుగ.

ఉ॰ ఆ విధము లెయ్యవి?

పూ: ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, ఐతిహ్యము, అర్థాపత్తి, సంభవము, అభావము. ఇట్లైనిమిది విధములైన దర్శనము-జ్ఞానము - నంగీకరింతుము.

గోతమాచార్యులు తన న్యాయశాస్త్రమున నిట్లు వివరించియున్నారు.
(౧) (ఇంద్రియార్థ...) చక్షురాదీంద్రియములకు రూపాదివిషయములతో సంబంధము గల్గుటవలన నేర్పడు సత్యజ్ఞానము ప్రత్యక్షము.

ఉదా: కొండొకవస్తువును దూరమునుండి చూచినపుడు 'అది మనుష్యుడా? లేక మరి యేమైన నగునా' అని సందేహము కలుగును; కాని, సమీపమునుండి చూచినపు డా సంశయము పోయి 'ఇతడు మనుష్యుడే' అని నిశ్చిత సత్యజ్ఞానము కలుగును.

(౨) (అద తత్పూ ...) కొండొకవస్తువునకు చెందిన లక్షణమును జూచినపుడు యథార్థముగ నావస్తువే తెలియబడినచో నది యనుమాన మందురు. ఇయ్యది మువ్విధముల నుండును. పూర్వవత్తు, శేషవత్తు, సామాన్యతో దృష్టము అని.

ఉదా : కొండొకని పుత్రునిజూచినపు 'డతనికి తల్లిదండ్రులున్నారు' అని జ్ఞానము కలుగును. ఇట్లే మిగిలినవి యూహింపనగును.

(౩) (ప్రసిద్ధ ..) ఒక వస్తువునందలి సామాన్య - తుల్య - ధర్మమునుజూచి తన్మూలమున నట్టి ధర్మముగల మరియొక వస్తువును దెలిసికొనుట యుపమాన మనబడును.

ఉదా: 'దేవదత్తుడున్న ట్లే యజ్ఞదత్తుడుండును' అని యొకడు మరి యొకనికి చెప్పెనని యెంచుడు; అది వినిన వ్యక్తి దేవదత్తునిలో గల గుణమువంటి గుణము యజ్ఞదత్తునిలోజూచి, అతడే యజ్ఞదత్తుడని గుర్తించును — ఇది యుపమానము.

(౪) (ఆప్తోప) ప్రత్యక్షాప్రత్యక్షవస్తువుల నిశ్చయజ్ఞానము గలిగించునది శబ్దప్రమాణము.

ఉదా: 'జ్ఞానము వలన మోక్షము కలుగును' అను నిట్టి నూహ్యోప దేశములు శబ్దప్రమాణమునకు ఉదాహరణములు.

సం॥ "న చతుష్ట్వ మైతిహ్యార్థాపత్తిసంభవాభావప్రామాణ్యాత్."

న్యాయ. అ. ౨, ఆ. ౨, సూ. ౯.

"శబ్ద ఐతిహ్యానర్థాంతరభావాత్ అనుమానేఽర్థాపత్తి సంభవాభావానర్థాంతరభావాచ్చ ప్రతిషేధః." ఓ. న్యా. ౨-౨-౨.

న చతుష్ట్వమితి సూత్రద్వయస్య సంక్షిప్తోఽర్థః క్రియతే —

(౫) (ఐతిహ్యం) శబ్దోపగతమాప్తోపదిష్టం గ్రాహ్యమ్. 'దేవాసురాః సంయత్తా ఆస' న్నిత్యాది.

(౬) (అర్థాపత్తిః) అర్థాదాపద్యతే సాఽర్థాపత్తిః. కేనచిదుక్తం, సత్సు ఘనేషు వృష్టిర్ భవతీతి. కిమత్ర ప్రసజ్యతే? అసత్సు ఘనేషు న భవతి. ఇత్యాద్యుదాహరణమ్.

(౭) (సంభవః) సంభవతి యేన యస్మిన్ వా స సంభవః. ఉదా:— కేనచిదుక్తం మాతాపితృభ్యాం సంతానం జాయతే; సంభవోఽస్తీతివాచ్యమ్. పరంతు కశ్చిద్ బ్రూయాత్ – కుంభకర్ణస్య క్రోశచతుచతుష్టయపర్యంతం శ్మశ్రుణిః కేశా ఊర్ధ్వం స్థితా ఆసన్. షోడశక్రోశమూర్ధ్వం నాసికా చ; అసంభవత్వాన్మిథ్యైవాస్తీతి విజ్ఞాయతే ఇత్యాది

(౮) (అభావః) కోఽపి బ్రూయాద్ ఘటమానయేతి, స తత్ర ఘట మపశ్యన్ 'అత్ర ఘటో నాస్తి' ఇత్యభావలక్షణేన యత్ర ఘటో వర్తమాన స్తస్మా దానీయతే.

ఇతి ప్రత్యక్షాదీనాం సంక్షేపతోఽర్థః. ఏవమష్టవిధం దర్శనమర్థాత్ జ్ఞానం మయా మన్యతే.

తె॥ ప్రత్యక్షాదులయిన యెనిమిదివిధములైన ప్రమాణములను సూచించు వై రెండు సూత్రముల యర్థముకూడ నిట సంక్షేపముగ వ్రాయుచున్నాము.

(౫) (ఐతిహ్యమ్) సత్యవాదులగు విద్వాంసులు వ్రాసినట్టియు, చెప్పినట్టియు ఉపదేశములు ఇతిహాసమనబడును. ఇది యైదవప్రమాణము.

ఉదా: 'దేవాసురులు యుద్ధముజేయ తత్పరులై రి.' వృత్తములు దెలుపు నిట్టి వాక్యములు, ఐతరేయము, శతపథబ్రాహ్మణము మున్నగు సత్యగ్రంథములలోని యితిహాసమే గ్రాహ్యము. ఇతరమును గ్రహింప రాదు.

(౬) (అర్థాపత్తిః) ఒక డొకమాట చెప్పినప్పుడు ఆ మాటవలన మరి యొక విషయమనాయాసముగ దెలియబడిన దది యర్థాపత్తి యనబడును.

ఉదా: 'మేఘములున్న వాన వచ్చును' అని యెవడేని పలికిన, 'మేఘములు లేక వాన యెన్నడు రాదు' అని తెలియును. ఇట్టి ప్రమాణమువలన గలుగు జ్ఞానము అర్థాపత్తి యనబడును.

(౭) (సంభవః) 'మాతాపితలవలన సంతానము కలుగును' అని యొక డనిన, మరియొక డదివిని 'నీవు చెప్పినది సంభవమే – కావచ్చును' అని యంగీకరించును. కాని యెవడేని, 'రావణుని తమ్ముడైన కుంభకర్ణుని మీసములు ఆకాశమున నాలుగు క్రోసుల పర్యంతము నిక్కబొడుచుకొని యుండుననియు, అతని ముక్కు పదునారు క్రోసుల పొడవు గలదనియు జెప్పిన నతనిమాట యసత్యమని యెంచబడును. అతనిమాట సంభవ మెన్నడును కాదు.

(౮) (అభావః) ఒకడు మరియొకనితో 'ఘటమును దెమ్ము' అనిన, అతడక్కడ ఘటము లేకుండుటం జూచి యది యున్న స్థలమునుండి తెచ్చును.

ఈ యెనిమిది విధములగు ప్రమాణములను నే నంగీకరింతును.

సం॥ ఉ: సత్యమేవమేతత్. నైవమంగీకారేణ వినా సమగ్రో వ్యవహారపరమార్థో కస్యాపి సిద్ధ్యేత్తామ్. యథా కశ్చిదేకం మృత్పిండం విశేషత శ్చూర్ణీకృత్య వేగయుక్తే వాయౌ బాహువేగేనాకాశం ప్రతి క్షిపేత్, తస్య నాశో భవతీత్యుపచర్యతే. చక్షుషా దర్శనాభావాత్. (ణశ్) అదర్శనే, అస్మాద్ ఘఞ్ ప్రత్యయే కృతే 'నాశ' ఇతి శబ్దః సిద్ధ్యతి. అతో నాశో బాహ్యేంద్రియాదర్శనమేవ భవితుమర్హతి. కించ యదా పరమాణవః పృథక్ పృథక్ భవంతి, తదా తే చక్షుషా నైవ దృశ్యంతే; తేషామతీంద్రియత్వాత్. యదా చైతే మిలిత్వా స్థూలభావమాపద్యంతే, తదైవ తద్ద్రవ్యం దృష్టిపథ మా

గచ్ఛతి; స్థూలవైయింద్రియకత్వాత్. యద్ద్రవ్యం విభక్తం విభక్తమంతే విభాగానర్హం భవతి, తస్య పరమాణుసంజ్ఞా చేతి వ్యవహారః: తే హి విభక్తా అతీంద్రియాఃసంత ఆకాశే వర్తంత ఏవ.

తె॥ అవును ఇది సత్యమే. ప్రమాణముల నంగీకరింపనిచో సంపూర్ణలోకవ్యవహారము, పరమార్థము రెండును సిద్ధింపవు. అదర్శనము నాశమనబడును. ఒక మట్టిగడ్డను పిండియగునట్లు మర్దించి యా మట్టియొక్క కణములను వేగముగ పీచు వాయువునందు వెదజల్లిన నవికనబడకుండబోవును. మట్టిగడ్డ యప్పు డదర్శనమగును. అప్పుడు గడ్డ నశించినది యని చెప్పదుగు. 'ణశ్ అదర్శనే' అను ధాతువునకు ఘఞ్ ప్రత్యయము జేర్చిన నాశ శబ్ద మేర్పడును. కావున 'నాశ' శబ్దము బాహ్యేంద్రియములకు గనబడ కుండుట యను నర్థమున వాడుదుము. వస్తువునందు కలిసియున్న పర మాణువులు దేనికది వేరైనపు డవి కనబడవు; ఇంద్రియగోచరములు — ఇంద్రియములకు విషయములు; ఇంద్రియములచే గ్రహింపదగినవి కావు. అతీంద్రియములనియు వానిని జెప్పుదురు. ఆ పరమాణువు లొండొం టితో కలిసి స్థూలభావమును బొందినపు డవి ద్రవ్యములుగ కనిపించును. స్థూలపదార్థములే యింద్రియములకు విషయములగును. ఒక వస్తువును ముక్కలు ముక్కలుగ జేయుచుబోయిన చివరకు ముక్కలుచేయలేని స్థితి కా వస్తువు వచ్చును. చివరకు మిగులు నా భాగమే 'పరమాణువు' అనబడును. ఈ పరమాణువులు వేరువేరుగ నున్నంతవరకు నింద్రియ ములచే గ్రహింపబడవు. కాని, అవి యాకాశమున నుండును.

సం॥ తథైవాగ్నౌ యద్ద్రవ్యం ప్రక్షిప్యతే తద్విభాగం ప్రాప్య దేశాంతరే వర్తత ఏవ. న హి తస్యాభావః కదాచిత్ భవతి. ఏవం యద్దుర్గంధాదిదోష నివారకం సుగంధాదిద్రవ్యమస్తి, తదగ్నౌ హుతం సద్ వాయోర్వృష్టిజలస్య చ శుద్ధికరం భవతి. తస్మిన్ నిర్దోషే సతి సృష్టయే మహాన్ హ్యుపకారో భవతి, సుఖం చ; అతః కారణాద్ యజ్ఞః కర్తవ్య ఏవేతి.

పూ: కించ భోః! వాయువృష్టిజలశుద్ధికరణమేవ యజ్ఞస్య ప్రయోజన మస్తి చేత్, తర్హి గృహాణాం మధ్యే సుగంధద్రవ్యరక్షణే నైవ తత్ సేత్స్యతి. పునః కిమర్థమేతావా నాడంబరః?

ఉ: నైవం శక్యమ్. నైవ తేనాశుద్ధో వాయుః సూక్ష్మో భూత్వా ఆకాశం గచ్ఛతి. తస్య పృథక్త్వ-లఘుత్వాభావాత్. తత్ర తస్య స్థితౌ సత్యాం నైవ బాహ్యో వాయు రాగంతుం శక్నోత్యవకాశాభావాత్.. తత్ర పునః సుగంధ దుర్గంధయుక్తస్య వాయోర్వర్తమానత్వా దారోగ్యాదికం ఫలమపి భవితు మశక్యమేవాస్తి.

తె॥ అగ్నిలో సుగంధాదులతో గూడిన వస్తువు లగ్నిలో వేయబడును. అంతట నా వస్తువునందలి యణువులన్నియు వేరై యాకాశమున నుండును. ఏ వస్తువుకూడ దాని యస్తిత్వమును బోగొట్టుకొనదు. అందువలన నాకాశమున వ్యాపించిన వస్తువు దుర్గంధాదిదోషముల నవశ్యము నివారించును. ఇట్లు వాయువు, వృష్టిజలము శుద్ధమగుటవలన జగత్తునకెంతో యుపకారము గలుగును. సుఖము లభించును, ఈ కారణమున యజ్ఞము చేయవలసినదే యగుచున్నది.

పూ: యజ్ఞమువలన వాయువు, వృష్టిజలము శుద్ధమగుటయే ప్రయోజనమగునెడల, దీనికింత యాడంబరమేల? గృహములలో నత్తరు, పుష్పములు మొదలగు సుగంధద్రవ్యముంచిన చాలును గదా?

ఉ: యజ్ఞమువలన లభించు ఫలము అన్యప్రకారములచే లభింపదు. అత్తరు, పుష్పము మున్నగు పదార్థములనుండి వెలువడు సుగంధాదులు దుర్గంధమిళితవాయువునజేరి యగ్నిలో యుండును; కాని, వాయువునుండి దుర్గంధమును వేరుచేసి, దానిని బయటికి పంపజాలవు. ఇంటియందలి వాయువును పైకిబోవునట్లుచేసి వెలుపలివాయువును శుద్ధమైన దాని నింటిలోనికి వచ్చునట్లు జేయజాలవు. అగ్నిహోత్రమువలన నింటియందలి వాయువు వేడికి తేలికయై బయటికి పోవును, వాయుకణములను విచ్ఛిన్న మొనర్చి యందలిదోషములను వేరుచేయగల శక్తి హోమమునందు గలదు. కాని యత్తరులోనట్టి గుణములేదు. కావున నింటిలో నారోగ్యము కలుగజాలదు.

సం॥ యదా తు ఖలు తస్మిన్ గృహేఽగ్నిమధ్యే సుగంధ్యాదిద్రవ్యస్య హోమః క్రియతే, తదాఽగ్నినా పూర్వో వాయుర్భేదం ప్రాప్య లఘుత్వమాపన్న ఉపర్యాకాశం గచ్ఛతి. తస్మిన్ గతే సతి తత్రావకాశత్వా చ్ఛుద్ధోర్ధ్వదిగ్భ్యః శుద్ధో వాయు రాద్రవతి. తేన గృహాకాశస్య పూర్ణత్వాత్ ఆరోగ్యాదికం ఫలమపి జాయతే.

తె॥ ఇంటిలో నగ్నియందు సుగంధితవస్తువులను హోమ మొనర్చినపు డింటి యందలి వాయువును తేలిక యగునట్లుచేసి యా యగ్ని బయటికి పంపును. అందువలన నింటియం దా వాయుస్థానము కాళీయగును. దానిని పూరించుటకు వెలుపలి శుద్ధవాయు వట జేరును. ఈ ఫలమగ్నిహో త్రాదియజ్ఞములవలననే కలుగును కాని, అన్యవిధముల కలుగదు. హోమద్రవ్యపు కణములతో గూడిన వాయువు దుర్గంధయుక్త వాయువును బయటికి వెడలనంపుటయేకాక, యటచేరిన వాయువును శుద్ధముచేయును; రోగనాశకమై ప్రాణులకు సుఖము నిచ్చునది యగును.

సం॥ యో హోమేన సుగంధయుక్తద్రవ్యపరమాణుయుక్త ఉపరిగతో వాయుర్ భవతి, స వృష్టిజలం శుద్ధం కృత్వా వృష్ట్యాధిక్యమపి కరోతి. తద్ద్వారా ఓషధ్యాదీనాం శుద్ధేరుత్తరోత్తరం జగతి మహత్సుఖం వర్ధత ఇతి నిశ్చీయతే. ఏతత్ ఖల్వగ్నిసంయోగరహితసుగంధేన వాయునా భవితుమశక్యమస్తి. తస్మాద్ హోమకరణ ముత్తమమేవ భవతీతి నిశ్చేతవ్యమ్.

తె॥ సుగంధ్యాదిద్రవ్యపరమాణువులతోగూడిన హోమకరణమున వాయు వాకాశమున బైకిజేరి, వృష్టిజలమును శుద్ధముజేయును. దానివలన నెక్కు డుగ వర్షించుటయు సంభవించును, శుద్ధజలవాయువుల మూలమున అన్నాద్యోషధులు శుద్ధములగును. ప్రతిదినమొనర్చు యజ్ఞాదులవలన వాయువునందు సుగంధాదిగుణము ఎధికమై జగమున సుఖవృద్ధి కలుగును. ఇట్టిఫల మితర విధముల గలుగదు.

సం॥ అన్యచ్చ దూరస్థలే కేనచిత్ పురుషేణాగ్నౌ సుగంధద్రవ్యస్య హోమః క్రియతే; తద్యుక్తో వాయుర్ దూరస్థస్య మనుష్యస్య ఘ్రాణేంద్రియేణ సంయుక్తో భవతి. సోఽత్ర సుగంధో వాయురస్తీతి జానాత్యేవ. అనేన విజ్ఞాయతే—వాయునా సహ సుగంధం దుర్గంధంచ ద్రవ్యం గచ్ఛతీతి. తద్యదా స దూరం గచ్ఛతి, తదా తస్య ఘ్రాణేంద్రియసంయోగో న భవతి, పునర్ బాలబుద్ధీనాం భ్రమో భవతి—న సుగంధో నాస్తీతి. పరంతు తస్య హూతస్య పృథగ్ భూతస్య వాయుస్థస్య సుగంధయుక్తస్య ద్రవ్యస్య దేశాంతరే వర్తమానత్వాత్ తైర్న విజ్ఞాయతే. అన్యదపి ఖలు హోమకరణస్య బహువిధ ముత్తమం ఫలమస్తి; తద్ విచారేణ బుధైర్విజ్ఞేయమితి.

తె॥ స్థలాంతరమున నొకడు సుగంధిత వస్తువులను నగ్నిలో హోమముచేసి నపుడు, హోమస్థలమునకు దూరమున నున్న పురుషు డా సుగంధయుక్త వాయువు నాఘ్రాణించును. దీనినిబట్టి హోమద్రవ్య మగ్నిలోబడి తన యస్తిత్వమున గోలుపోలేదని తెలియుచున్నది. ఒకప్పుడధికదూరమున నున్న వ్యక్తి, యా సుగంధమును గ్రహింపజాలకపోవచ్చును. అందువలన నతనికి భ్రమ కలుగును. అతడు ద్రవ్యము నశించినదనవచ్చును. వాస్తవ మున నా సుగంధవస్తువు ఆకాశమున వాయువులో చేరియున్నదనియే బుద్ధిమంతులు గ్రహింపవలసియుందురు. ఇట్లే హోమమువలన గలుగు ప్రయోజనము లింకను నెన్ని యో యున్నవి. అవి యాలోచించి తెలిసి కొనుట బుద్ధిమంతుల పని.

సం॥ పూ: యది హోమకరణన్యైతత్ ఫలమస్తి తద్ధోమకరణమాత్రేణైవ సిద్ధ్యతి; పునస్తత్ర వేదమంత్రాణాం పాఠః కిమర్థః క్రియతే?

ఉ: అత్ర బ్రూమః – ఏతస్యాన్యదేవ ఫలమస్తి.

పూ: కిమ్?

ఉ: యథా హస్తేన హోమః, నేత్రేణ దర్శనం, త్వచా స్పర్శనం చ క్రియతే; తథా వేదమంత్రా అపి వాచా పఠ్యంతే. తత్ పాఠేనేశ్వరస్తుతి ప్రార్థనోపాసనాః క్రియంతే. హోమేన కిం ఫలం భవతీత్యస్య జ్ఞానం, తత్పాఠానువృత్యా వేదమంత్రాణాం రక్షణమ్, ఈశ్వరస్యాస్తిత్వసిద్ధిశ్చ. అన్యచ్చ సర్వకర్మాదావీశ్వరస్య ప్రార్థనా కార్యేత్యుపదేశః. యజ్ఞే తు వేద మంత్రోచ్చారణాత్ సర్వత్రైవ తత్ప్రార్థనా భవతీతి వేదితవ్యమ్.

తె॥ పూ: హోమముచేయుటవలననే ఫలము కలుగుగాక! హోమముచేయు నపుడు మంత్రములు జదువుటేల?

ఉ: మంత్రపఠనమునకు ప్రయోజనము వేరుగానే కలదు.

పూ అది యేమి?

ఉ: హోమ మొనర్చువేళ కంటితోజూతురు, త్వక్కుతో స్పృశింతురు, చేతులతో చేయుదురు. అట్లే వాక్కుతో మంత్రములను జదువుదురు. అందువలన నీశ్వరస్తుతి ప్రార్థనోపాసనలు జరుగును. హోమము వలన గలుగు ఫలముకూడ స్మరింపబడును. అనేకపర్యాయములు పఠించుట

వలన మంత్రములు కంఠస్థములగును. తన్మూలమున వేదములు రక్షింపబడును. ఇంతేకాక యీశ్వరుడు గలడని తెలియును. కావున జనులు నాస్తికులుకారు. మఱియు, కార్యములన్నియు నీశ్వరుని ప్రార్థనతోనే ప్రారంభింపబడవలయును. వేదమంత్రముల నుచ్చరించుటచే యజ్ఞమునం దీశ్వరుని ప్రార్థనమంతట జరుగును. కావున యజ్ఞాద్యుత్తమ కర్మములన్నియు వేదమంత్రముల పూర్వకముగ చేయవలెను — అని యుపదేశము సిద్ధించును. ప్రారంభింపవలసిన ప్రయోజనము గూడ సిద్ధించును.

సం॥ పూ: కశ్చిదత్రాహ — వేదమంత్రోచ్చారణం విహాయాన్యస్య కస్యచిత్ పాఠస్తత్ర క్రియేత, తదా కిం దూషణమస్తీతి.

ఉ: అత్రోచ్యతే. నాన్యస్య పాఠే కృతే సత్యేతత్ప్రయోజనం సిద్ధ్యతి.

పూ: కుతః?

ఉ: ఈశ్వరోక్తాభావాన్నిరతిశయసత్యవిరహాచ్చ. యద్యద్ధి తత్ర క్వచిత్ సత్యం ప్రసిద్ధమస్తి, తత్తత్ సర్వం వేదాదేవ ప్రసృతమితి విజ్ఞేయమ్. యద్యత్ ఖల్వనృతం తత్తదనీశ్వరోక్తం, వేదాద్ బహిరితి చ.
అత్రార్థే మనురాహ —

"త్వమేకో హ్యస్య సర్వస్య విధానస్య స్వయంభువః
అచింత్యస్యా ప్రమేయస్య కార్యతత్త్వార్థవిత్ ప్రభోః" ౧.
మ. ౧, ౩.

"చాతుర్వర్ణ్యం త్రయో లోకాః చత్వారశ్చాశ్రమాః పృథక్
భూతం భవ్యం భవిష్యచ్చ సర్వం వేదాత్ ప్రసిద్ధ్యతి." ౨.
మ. ౧౨-౯-౭.

"బిభర్తి సర్వభూతాని వేదశాస్త్రం సనాతనమ్
తస్మాదేతత్పరం మన్యే యజ్జంతోరస్య సాధనమ్." ౩.
మ. ౧౨. ౯౯.

తె॥ పూ: యజ్ఞమున వేదమంత్రములకు బదు లింకేమైన పఠించిన గలుగు దోష మేమి?

ఉ: ఇతరమును జదివిన పై ప్రయోజనము సిద్ధింపదు.

పూ: ఎందువలన?

ఉ: ఈశ్వరవాణిచే సిద్ధించు సత్యప్రయోజన మన్యవచనము వలన నెన్నడు సిద్ధింపదు. ఈశ్వరవచనము సర్వవిధముల భ్రాంతిలేక సత్యమై నట్లు ఇతరులవచన మెన్నడును కాదు. వేదోపదిష్టమార్గమున తన్ను దా పవిత్రమొనర్చుకొని, ఆప్తపురుషుల గ్రంథముల బోధనలవలనను, శిక్షణ వలనను వేదములను సరిగా తెలిసికొని చెప్పు పురుషుని వాక్యములు కూడ సత్యము లగును. కేవలము తన బుద్ధికి తోచినది చెప్పువాని వచనములు సరికావు. దీనింబట్టి, యెందెందు సత్యము చూడనగునో, వినగునో, అది వేదములవలననే ప్రచురితమైనట్లు తెలియనగుచున్నది. మిథ్యా ప్రచారము వేదమువలన కాక, జీవులమూలమున జరిగినదనియు సిద్ధమగు చున్నది. ఈశ్వరీయగ్రంథమువలన సిద్ధించు సత్యప్రయోజన మన్యము వలన కాజాలదు. ఇందులకు మను ప్రమాణము —

(౧) (త్వమేకో....) 'వేదములు స్వయంభువులు — సనాతనములు. వానిలో నసత్యమొకింతయు లేదు. సమస్త సత్యవిద్యలు నందు విధింపబడి యున్నవి. వానియర్థములను కేవలము నీ వెరుగుదువు' అని ఋషులు మనువుతో ననిరి.

(౨) (చాతుర్వర్ణ్యం....) నాలుగు వర్ణములు, నాలు గాశ్రమములు, భూతము, భవిష్యత్తు, వర్తమానము మున్నగువానికి చెందిన విద్యలన్నియు వేదములవలననే ప్రసిద్ధములయినవి.

(౩) (బిభర్తి....) సనాతన వేదశాస్త్రములు సర్వవిద్యలను నొసంగి ప్రాణుల నన్నింటివి ధరించుచున్నవి. సుఖముల నన్నింటిని చేకూర్చును. కావుననే మనము వాని నుత్తమములని యెంచుచున్నాము, సర్వజీవుల సకలసుఖములకు సాధనములగుటచే నట్లు వాని నంగీకరించుటయు మనకు తగియే యున్నది.

సం॥ పూ: కిం యజ్ఞానుష్ఠానార్థం భూమిం ఖనిత్వా, వేదిః, ప్రణీతాదీని పాత్రాణి. కుశతృణం, యజ్ఞశాలా, ఋత్విజశ్చైతత్సర్వం కరణీయమస్తి?

ఉ: అత్ర బ్రూమః. యద్యదావశ్యకం యుక్తిసిద్ధం, తత్తత్కర్తవ్యం, నేతరత్. తద్యథా — భూమిం ఖనిత్వా, వేదీ రచనీయా; తస్యాం హోమే కృతే, అగ్నేస్తీవ్రత్వాద్ధుతం ద్రవ్యం సద్యో విభేదం ప్రాప్యాకాశం గచ్ఛతి. తథా వేదిదృష్టాంతేన త్రికోణ చతుష్కోణగోలశ్యేనాద్యాకారవత్కరణాద్

రేఖాగణితమపి సాధ్యతే. తత్ర చ ఇష్టకానాం పరిగణితత్వా దనయా గణిత-విద్యాఽపి గృహ్యతే. ఏవమేవోత్తరేఽపి పదార్థాః సప్రయోజనాః సంత్యేవ. పరం త్వేవం ప్రణీతాయాం రక్షితాయాం పుణ్యం స్యాత్; ఏవం పాపమితి యదుచ్యతే, తత్ర పాపనిమిత్తాభావాత్ సా కల్పనా మిథ్యైవాఽస్తి. కిం తు ఖలు యజ్ఞసిద్ధ్యర్థం యద్యదావశ్యకం యుక్తిసిద్ధ మస్తి, తత్తదేవ గ్రాహ్యమ్.

పూ: కుతః?

ఉ: హైర్వినా తదసిద్ధేః.

తె॥ పూ: యజ్ఞమొనర్చుటకు భూమిని స్రవ్వి వేది రచింపవలెనా? ఇష్టే ప్రణీత, ప్రోక్షణి, చమసము (గరిటె) మున్నగు పాత్రస్థాపన మవసరమా? ధర్భలు సంపాదింపవలసినదేనా? యజ్ఞశాల నిర్మింపక తప్పదా? ఋత్విజుల వరణ మవసరమా?

ఉ: ఇందు యుక్తిసిద్ధము లన్నియు జేయవలసినవే. ఇతరములు చేయకున్నను దోషములేదు. యజ్ఞవేదిక సిద్ధము చేయవలసినదే. అందు హోమము చేయుటవలన, అగ్ని వెంటనే తీవ్రతను వహించి దానిలో స్రవ్వబడిన హోమద్రవ్యములు శీఘ్రముగ విభక్తములై పరమాణువుల రూపమున వాయువుతోను, అగ్నితోను నాకాశమున వ్యాపించును. హోమద్రవ్య మగ్నిలో వేయునపుడటునిటు వ్యర్థముగ బోకుండుటకు కూడ వేదిక యుపయోగించును. వేదిక త్రికోణములు గలదిగను, చతుష్కోణములు గలదిగను, గుండ్రముగను, డేగయొక్క ఆకారముతోడను నిర్మించుటంబట్టి రేఖాగణితము కూడ తెలయనగును. త్రిభుజాదిరేఖల బోధయు గలుగును. వేదిక పరిమాణము—లోతు, పొడవు, వెడల్పులు మున్నగు వానినిబట్టి యేయే పరిమాణము—కొలతలుగల యిటికలు ఎన్ని కావలసియుండునో తెలిసికొనవలసియుండును. అందువలన గణితవిద్యయు దెలియనగును. వెండి, బంగారము, తామ్రము మున్నగు ధాతువులతో పాత్రలు రచించుటకు కారణము వానిలో నుంచిన ఘృతాదిపదార్థములు చెడక స్థిరముగా నుండును. దర్భలు-యజ్ఞశాలను మార్జనచేయుటకును, చీమలు మున్నగు క్రిములు అగ్నికుండమునజేరి మరణింపకుండునట్లు చేయుటకును వేదికకు నలువైపుల నుంచబడును. యజ్ఞశాల నిర్మించుటవలన నెక్కుడు గాలి తగలకుండును. పశువులు, పక్షులు యజ్ఞకుండమును చెడగొట్ట కుండుటయు జరుగును. ఋత్విజులులేక యజ్ఞ మెట్లు జరుగును? అందు

వలన నీ యజ్ఞవిధానము లన్నియు జరుగవలసినవే. ఇంతేకాక హోమ ద్రవ్యములను చక్కగా సంస్కరించి-శుద్ధముచేసియుంచుకొనవలెను. ఇక 'పాత్రల నిట్లుంచిన పుణ్యము, అట్లుంచిన పాపము కలుగును' అని చెప్పుటలో సత్యము లేదు. ఎట్లుంచిన కార్యము సులభమగునో యట్లుంచు కొనవచ్చును.

పూ: కారణమేమి?

ఉ: ఆవశ్యకము లగు వస్తువులు లేకున్న యజ్ఞము జరుగజాలదు. కావున యుక్తసిద్ధములన్నియు నుండవలసినదే.

సం॥ పూ: యజ్ఞే దేవతాశబ్దేన కిం గృహ్యతే?

ఉ: యాశ్చ వేదోక్తాః, అత్ర ప్రమాణాని:—

"అగ్నిర్దేవతా, వాతో దేవతా, సూర్యో దేవతా, చంద్రమా దేవతా, వసవో దేవతా, రుద్రా దేవతా, ఆదిత్యా దేవతా, మరుతో దేవతా, విశ్వే దేవా దేవతా, బృహస్పతిర్ దేవతా, ఇంద్రో దేవతా, వరుణో దేవతా."

యజు. అ. ౧౪, మం. ౨౦.

అత్ర కర్మకాండే దేవతాశబ్దేన వేదమంత్రాణాం గ్రహణమ్. గాయత్ర్యాదీని ఛందాంసి హ్యగ్న్యాదిదేవతాభ్యన్యేవ గృహ్యన్తే, తేషాం కర్మ కాండాది విధేర్ద్యోతకత్వాత్. యస్మిన్ మంత్రే చాగ్నిశబ్దార్థప్రతిపాదనం వర్తతే, స ఏవ మంత్రోఽగ్నిదేవతో గృహ్యతే. ఏవమేవ వాతః, సూర్యః, చంద్రమాః, వసవో, రుద్రా, ఆదిత్యా, మరుతో, విశ్వే దేవా, బృహస్పతిః, ఇంద్రో, వరుణశ్చేత్యేతచ్ఛబ్దయుక్తా మంత్రా దేవతాశబ్దేన గృహ్యంతే. తేషామపి తత్తదర్థస్య ద్యోతకత్వాత్ పరమాప్తేశ్వరేణ కృతసంకేతత్వాచ్చ.

తె॥ పూ: యజ్ఞమున దేవతాశబ్దమున కర్థమేమి?

ఉ: వేదమున జెప్పబడినవియే దేవతాపదమున కర్థములు. యజుర్వేద మంత్ర మిందులకు ప్రమాణము:

(అగ్నిర్ దేవతా....) అగ్ని, వాయువు, సూర్యుడు, చంద్రుడు, వసువులు — ప్రసిద్ధములగు నెనిమిది వసువులు లేక యుత్తమ విద్వాంసులు, రుద్రులు — ప్రాణాదులయిన ఏకాదశరుద్రులు — లేక మధ్యమశ్రేణికి చెందిన విద్వాంసులు, ఆదిత్యులు — ద్వాదశమాసములు లేక యుత్తమ విద్వాంసులు, మరుత్తు — మననము నొనర్చు విద్వాంసుడగు ఋత్విక్కు, విశ్వే

దేవులు – సద్గుణములు గల సర్వమానవులు, దివ్యపదార్థములు, బృహస్పతి – పెద్దవచనమునకుగాని, బ్రహ్మాండమునకుగాని రక్షకుడు – పరమేశ్వరుడు, ఇంద్రుడు – విద్యుత్తు, లేక ఉత్తమ ధనము. పరుణుడు – జలము, లేక, శ్రేష్ఠగుణయుక్తపదార్థము. ఇవియన్నియు, ఇంకను దివ్యగుణములు గల సకల పదార్థములు దేవతలనబడును.

కర్మకాండ – యజ్ఞ విషయమున – ముఖ్యముగా దేవతాశబ్దముచే వేద మంత్రము గ్రహింపబడును. గాయత్రి మున్నగు ఛందస్సులు అగ్నిప్రభృతి దేవతానామములచే గ్రహింపబడును. ఈ వేదమంత్రములవలననే కర్మకాండకు చెందిన విధులన్నియు తెలియనగును. అగ్నిశబ్దార్థ మే మంత్రమున ప్రతిపాదింపబడునో – తెలుపబడునో – ఆ మంత్ర మగ్ని దేవతగలదిగ చెప్పబడును. వేదమంత్రములు అగ్ని వాయ్వాది శబ్దార్థములను ప్రకటించును. 'ఈ మంత్రముల వలన నీ యర్థమే ప్రకాశము కావలెను' అను నీశ్వరసంకేతమును గలదు. తత్పులితముగ నే యే మంత్రములలో నగ్న్యాది శబ్దములున్నవో, ఆ మంత్రములు, ఆయా శబ్దముల యర్థములు, అగ్ని మున్నగు దేవతానామముచే గ్రహింపబడును.

సం॥ అత్రాహ యాస్కాచార్యో నిరుక్తే:—

"కర్మసంపత్తిర్మంత్రో వేదే." ని. అ. ౧–౫౦–౨.

"అథాతో దైవతమ్. తద్ యాని నామాని ప్రాధాన్యస్తుతీనాం దేవతానాం తద్దైవత మిత్యాచక్షతే. నైషా దేవతోపపరీక్షా — యత్కామా ఋషిర్యస్యాం దేవతాయా మార్థపత్యమిచ్ఛన్ స్తుతిం ప్రయుంక్తే, తద్దైవతః స మంత్రో భవతి. తా స్త్రివిధా ఋచః — పరోక్షకృతాః, ప్రత్యక్షకృతాః, ఆధ్యాత్మికృతాశ్చ." ని. అ. ౭–౫౦–౧.

అస్యార్థః— (కర్మసం....) కర్మణా మగ్నిహోత్రాద్యశ్వమేధాంతానాం శిల్పసాధనానాం చ సంపత్తిః – సంపన్నతా సంయోగో భవతి, యేన స మంత్రో వేదే దేవతాశబ్దేన గృహ్యతే; తథా చ కర్మణాం సంపత్తిర్మోక్షో భవతి. యేన పరమేశ్వరప్రాప్తిశ్చ. సోపి మంత్రో మంత్రార్థశ్చాంగీకార్యః.

పూ: అథేత్యనంతరం దైవతం కిమ్?

ఉ: ఉచ్యతే-యత్ప్రాధాన్యేన స్తుతిర్యాసాం దేవతానాం క్రియతే, తద్దైవత మితి విజ్ఞాయతే, యాని నామాని మంత్రోక్తాని, యేషామర్థానాం మంత్రేషు విద్యన్తే, తాని సర్వాణి దేవతాలింగాని భవంతి.

తద్ యథా:—

"అగ్నిం దూతం పురో దధే హవ్యవాహ ముపబ్రువే, దేవాఁ ఆ. ఆ సాదయాదిహ." ౧. య. ౨౨-౧౬.

అత్రాగ్నిశబ్దో లింగమస్తి.

పూ: అతః కిం విజ్ఞేయమ్?

ఉ: యత్ర యత్ర దేవతోచ్యతే, తత్ర తత్ర తల్లింగో మంత్రో గ్రాహ్య ఇతి. యస్య ద్రవస్య నామ్నాన్వితం యచ్ఛందోఽస్తి, తదేవ దైవతమితి బోధ్యమ్, సా ఏషా దేవతోపపరీక్షా అతీతా, ఆగామినీ చాస్తి.

అత్రోచ్యతే:-ఋషిరీశ్వరః సర్వదృక్, యత్కామో యం కామయమానః ఇమమర్థ ముపదేశేయమితి, స యత్కామః యస్యాం దేవతాయా మార్థపత్యమ్-అర్థస్య స్వామిత్వ ముపదేష్టు మిచ్ఛన్ సన్ స్తుతిం ప్రయుంక్తే, తదర్థ గుణకీర్తనం ప్రయుక్తవానస్తి, స ఏవ మంత్ర స్తద్దైవతో భవతి కించ యదేవ అర్థప్రతీతికరణం దైవతం ప్రకాశ్యం యేన భవతి, స మంత్రో దేవతాశబ్ద వాచ్యోఽస్తీతి విజ్ఞాయతే. దేవతాభిధా ఋచః, యాభిర్విద్వాంసః సర్వాః సత్యవిద్యాః స్తువంతి, ప్రకాశయంతి; ఋచస్తుతావితి ధాత్వర్థయోగాత్.

తాః శ్రుతయస్త్రివిధా స్త్రిప్రకారకాః సంతి—౧. పరోక్షకృతాః, ౨. ప్రత్యక్షకృతాః, ౩. ఆధ్యాత్మిక్యశ్చేతి. యాసాం దేవతానామృచాం పరోక్షకృతోఽర్థోఽస్తి, తాః పరోక్షకృతాః; యాసాం ప్రత్యక్షమర్థో దృశ్యతే, తాః ప్రత్యక్ష కృతా ఋచో దేవతాః; ఆధ్యాత్మిక్యశ్చ-ఆధ్యాత్మం జీవాత్మానం, తదంతర్యామిణం పరమేశ్వరం చ ప్రతిపాదితుమర్హా యా ఋచో మంత్రాః, తా ఆధ్యాత్మిక్యశ్చేతి. ఏతా ఏవ కర్మకాండే దేవతాశబ్దార్హాః సంతీతి విజ్ఞేయమ్.

౩॥ దేవతాశబ్దముచే వేదమంత్రములు గ్రహింపబడుననుటకు యాస్కముని ప్రమాణము:—

(కర్మసం...) వేదమంత్రముల వలన నగ్ని హోత్రము మొదలు అశ్వమేధ పర్యంతము గల యజ్ఞములు, శిల్పవిద్య, వానిసాధనములు ప్రాప్తించును. కావున వేదమంత్రములు దేవతానామము గలవగుచున్నవి. లేక, ఏ వేద మంత్రములవలన కర్మ సంపత్తి - మోక్షలాభము, పరమేశ్వరప్రాప్తియు గలుగునో, ఆ వేదమంత్రములకు, మంత్రార్థములకు దేవత యని నామము.

ప్రా: దైవతమని దేనినందురు?

ఉ: (అథాతో....) వేనిగుణములు వర్ణింపబడునో వానిని దైవత మందురు. మంత్రములలో నేయే యర్థముల కేయే సంజ్ఞలు మంత్రోక్త ములున్నవో, అవి యన్నియు దేవతాలింగములగును. ఉదా:—"అగ్నిం దూతం—" 'ఓ మానవులార! ఎవడు (ఇహ) ఈ ప్రపంచమున, (దేవాన్) దివ్యభోగములను, (ఆసాదయాత్) ప్రాప్తింపజేయునట్టియు, (హవ్య వాహం) భోజనముచేయ నర్హమగు పదార్థములను ప్రాప్తింపజేయు నట్టియు, (దూతమ్) దూతవలె కార్యము సిద్ధింపజేయునట్టియు, (అగ్నిమ్) అగ్నిని, (పురః) ముందు, (దధే) ఉంచునో, అతడు మిమ్ముల నుద్దేశించి, (ఉపబ్రువే) ఉపదేశించును. 'మీరును ఇట్లే చేయుడు' అని.

ఈ యజుర్వేదమంత్రమున 'అగ్ని' శబ్దము దేవతకు చివ్నాము.

ప్రా. ప: దీనింబట్టి తెలిసిన దేమి?

ఉ. ప: దీనింబట్టి యీ మంత్రమే యగ్ని దేవత యని తెలియబడినది. ఇట్లే యే యే మంత్రములలో ద్రవ్యనామ మంకితమైయుండునో, ఆ మంత్రములే దేవతలని యెంచవలెను. ఇట్లే యంతట నెరుగవలెను. కారణమేమన; ఈశ్వరు డేయే పదార్థముల నేయే నామములతో వేద ములం దుపదేశించియున్నాడో, ఆయా పదార్థములు, వానిని ప్రకటించు మంత్రములు, రెండును దేవతాశబ్దముచే జెప్పబడును. మరియు నాయా నామములు గల మంత్రములవలననే యా యర్థములను దెలిసికొనవలెను. ఆ మంత్రములు — ఋక్కులు దేవతలనబడును. వాని మూలముననే విద్వాంసులు సర్వవిద్యలను స్తుతియింతురు, ప్రకటింతురు. స్తుత్యర్థము గల 'ఋచ్' ధాతువుతో ఋక్కుశబ్ద మేర్పడును.

ఆ మంత్రములు మువ్విధములు—౧. పరోక్షములు, ౨. ప్రత్యక్షములు-ప్రసిద్ధార్థకములు, ౩. ఆధ్యాత్మికములు-జీవుడు, పరమేశ్వరుడు, అర్థముల కార్యకారణభావములునను విషయములను ప్రతిపాదించునవి. దీనింబట్టి భూతభవిష్యద్వర్తమాన కాలములందు నుండు పదార్థములను గూర్చియు, విద్యలను గూర్చియు తెలుపునవి మంత్రములే యని బోధపడుచున్నది. కావుననే మంత్రములకు దేవత యని నామము. కర్మకాండమున దేవతా శబ్దమునకు గల యర్థము లివియే యని యెరుంగవలెను.

సం॥ తద్యే అనాదిష్టదేవతామంత్రాస్తేషు దేవతోపపరీక్షా – యద్దైవతః స యజ్ఞో వా యజ్ఞాంగం వా తద్దేవతా భవంతి, అథాన్యత్రయజ్ఞాత్ ప్రాజాపత్యా ఇతి యాజ్ఞికా నారాశంసా ఇతి నైరుక్తాః. అపి వా సా కామదేవతా స్యాత్, ప్రాయోదేవతా వాఽస్తి హ్యాచారో బహులం లోకే-దేవదేవత్య మతిథిదేవత్యం పితృదేవత్యం, యాజ్ఞదైవతో మంత్ర ఇతి. ని. అ. ౭, ఖం. ౪.

(తద్యేఽనాది....) తత్ – తస్మాద్, యే ఖల్వనాదిష్టదేవతా మంత్రాః, అర్థాన్నవిశేషతో దేవతాదర్శనం నామార్థో వా యేషు దృశ్యతే, తేషు దేవతోపపరీక్షా కాఽస్తీత్యత్రోచ్యతే—

"యత్ర విశేషో న దృశ్యతే తత్రైవం యజ్ఞో దేవతా, యజ్ఞాంగం వేత్యేతద్దేవతాఖ్యమితి విజ్ఞాయతే. యే ఖలు యజ్ఞా దన్యత్ర ప్రయుజ్యంతే, తే వై ప్రాజాపత్యాః పరమేశ్వరదేవతాకా మంత్రా భవంతి" ఇత్యేవం యాజ్ఞికా మన్యంతే. అత్రైవం వికల్పోఽస్తి, నారాశంసా మనుష్యవిషయా ఇతి నైరుక్తా బ్రువంతి. తథా యా కామనా సా కామదేవతా భవతీతి సకామా లౌకికా జనా జానంతి. ఏవం దేవతావికల్పస్య ప్రాయేణ లోకే బహుల మాచారోఽస్తి. క్వచిద్ దేవదేవత్యం కర్మ, మాతృదేవత్యం, విద్వద్దేవత్యం, అతిథి దేవత్యం, పితృదేవత్యం చైతేపి పూజ్యాః-సత్కర్తవ్యాః సంతి. అతస్తేషా ముపకారకర్తృత్వమాత్రమేవ దేవతాత్వమస్తీతి విజ్ఞాయతే. మంత్రాస్తు ఖలు యజ్ఞసిద్ధయే ముఖ్యహేతుత్వా ద్యజ్ఞదైవత ఏవ సంతీతి నిశ్చీయతే.

తె॥ (తద్యే....) యాస్కముని యిట్లనుచున్నాడు: ఏ మంత్రములలో దేవతా రూపమున కొండొక విశేషార్థముయొక్క నామము ప్రసిద్ధముగా కని పింపదో, అట యజ్ఞాదులనే దేవతగా నెంచవలెను. 'అగ్నిమీడే' అను మంత్రభాష్యమునందు ముప్పిధములైన యజ్ఞములు ప్రాయబడినవి. ౧. అగ్నిహోత్రము మొదలు అశ్వమేధపర్యంతము గల యజ్ఞములు. ౨. ప్రకృతి మొదలు స్థూలపృథివి వరకు గల జగద్రచనా రూపము, శిల్ప విద్యయును, ౩. సత్సంగాదుల వలన కలుగు విజ్ఞానము, యోగమును. ఇవియే యా మంత్రముల దేవతలుకూడ నని యెరుంగనగును. లేక, 'వేనివలన నీ యజ్ఞము సిద్ధించునో యట్టి యజ్ఞాంగములు కూడ నా మంత్రములకు దేవతలగును. వానికంటె భిన్నములైన మంత్రములకు ప్రజాపతి - పరమేశ్వరుడు దేవతయగును' అని యాజ్ఞికులందురు. నిరుక్తకారుల మతమున మనుష్యార్థపతిపాదకములగు మంత్రములకు దేవత

మనుష్యుడే యనబడుచున్నాడు. ఆ మంత్రములలో మానవేచ్ఛ, కామన ప్రార్థన కనిపించుచున్నది కావున, వానికి కామనయే దేవతయని సకాము లైన లౌకికజను లనుచున్నారు. ఇందు మతభేదము మిక్కిలిగానున్నది. ఒకయెడ పూర్వోక్తదేవతలు చెప్పబడుదురు. ఇంకొకయెడ యజ్ఞాది కర్మలు, మరియొకచో మాత, వేరొకచోట పిత, యిక్లే విద్వాంసుడు, అతిథి, ఆచార్యుడు దేవతలుగా చెప్పబడుచున్నారు. వీరెల్లరు పూజ్యులు. ఉపకారము చేయుదురు కావున దేవతలనబడుదురు. కాని, యజ్ఞమున మంత్రములు, పరమేశ్వరుడే దేవతలని ముఖ్యముగ నెంచబడుదురు. యజ్ఞము సిద్ధించుటకు మంత్రములు, పరమేశ్వరుడు ముఖ్యము.

సం॥ అత్ర పరిగణనమ్ :— గాయత్ర్యాదిచ్ఛందోఽ న్వితామంత్రాః, ఈశ్వరాజ్ఞా, యజ్ఞాః, యజ్ఞాంగం, ప్రజాపతిః, పరమేశ్వరః, నరాః, కామః, విద్వాన్, అతిథిః, మాతా, పితా, ఆచార్యశ్చేతి కర్మకాండాదీన్ ప్రత్యేతా దేవతాః సంతి. పరంతు మంత్రేశ్వరాదేవ యాజ్ఞదేవతే భవత ఇతి నిశ్చయః.

తె॥ దేవతల పరిగణనము :—గాయత్రి మున్నగు ఛందస్సులతో గూడిన మంత్ర ములు, వానియందు గల యీశ్వరాజ్ఞ, యజ్ఞములు, వాని యంగ ములు — సాధనములు, ప్రజాపతియైన పరమేశ్వరుడు, మనుష్యులు, కామము, విద్వాంసుడు, అతిథి, తల్లి, తండ్రి — మాతాపితలు, ఆచా ర్యుడు వీరు దివ్యగుణములు గలిగియుండుటచే దేవతలనబడుదురు. కాని యజ్ఞమునందు ముఖ్యముగ వేదమంత్రములు, ఈశ్వరుడే దేవతలుగా గ్రహింపబడుదురు.

సం॥ అన్యచ్చ—"దేవో దానాద్ వా, దీపనాద్ వా, ద్యోతనాద్ వా, ద్యుస్థానో భవతీతి వా."

ని. ౭ - ౧౫.

"మంత్రా మననాత్, ఛందాంసి ఛాదనాత్."

ని. ౭ - ౧౨.

అస్యార్థః :—(దేవో దానాత్) యత్ స్వస్వత్వనివృత్తిపూర్వకం పర స్వత్వోత్పాదనం తద్దానం భవతి. (దీపనాత్) దీపనం ప్రకాశనమ్. (ద్యోతనాత్) ద్యోతన ముపదేశాదికం చ. అత్ర దానశబ్దేన ఈశ్వరో, విద్వాంసో, మనుష్యాశ్చ దేవసంజ్ఞాః సంతి. దీపనాత్ సూర్యాదయో, ద్యోత నాత్ మాతృపిత్రాచార్యాతిథయశ్చ. (ద్యుస్థానో) తథా ద్యౌః, కిరణా ఆదిత్య రశ్మయః, ప్రాణ సూర్యాదయో వా స్థానం స్థిత్యర్థం యస్య స ద్యుస్థానః. ప్రకాశకానామపి ప్రకాశకత్వాత్ పరమేశ్వర ఏవాత్ర దేవోఽస్తీతి విజ్ఞేయమ్. అత్ర ప్రమాణమ్ :—

"న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం నేమా విద్యుతో భాంతి కుతోఽయమగ్నిః, తమేవ భాంత మనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి" ఇతి. కఠవల్లీ. ౨, మం. ౧౫,

తత్ర నైవ పరమేశ్వరే సూర్యాదయో భాంతి, ప్రకాశం కుర్వంతి. కింతు, తమేవ భాంతం ప్రకాశయంత మను-పశ్చాత్ తే హి ప్రకాశయంతి. నైవ ఖల్వేతేషు కశ్చిత్ స్వాతంత్ర్యేణ ప్రకాశోఽస్తీతి. అతో ముఖ్యో దేవ ఏకః పరమేశ్వర ఏవోపాస్యోఽస్తీతి మన్యధ్వమ్.

తె॥ (దేవో దానాత్) కొండొక పదార్థము నిమ్నలిఖితార్థములలో 'దేవుడు' అనబడునని యాస్కముని వ్రాయుచున్నాడు నిరుక్తమున.

౧. దానము:—తన వస్తువు నితరుల కిచ్చుట. వస్తువుపై తన స్వామిత్వము వదులుకొని యితరులకు దానిపై స్వామిత్వము గలిగించుట. ప్రాణులకు జగత్తులోని పదార్థములన్నియు నిచ్చినవాడు కావున పరమేశ్వరుడు ముఖ్యదాత - అతడే దేవుడు. విద్వాంసులు కూడ విద్యాదుల నితరులకు నిత్తురు. కావున, వారుకూడ దేవపదవాచ్యులే - దేవులే. ౨. దీపనము:—ప్రకాశింపజేయుట, మూర్తిమంతములగు పదార్థములను ప్రకాశింపజేయుటవలన సూర్యాదిలోకములు కూడ దేవులనబడును. ౩. ద్యోతనము:—సత్యము నుపదేశించుట. మాతాపితలు, ఆచార్యుడు, అతిథి వీరు పాలించుటవలనను, విద్యల నొసంగుటచేతను, సత్యము నుపదేశించుటచేతను దేవులనబడుదురు. ౪. ద్యుస్థానము:— కిరణములు, ప్రాణములు. సూర్యాదులు స్థానము గాగల ప్రకాశక పదార్థములు దేవులనబడును. ఇక్కడకూడ వాస్తవమున సూర్యాదిలోకములకు గూడ ప్రకాశము నొసంగు పరమేశ్వరుడే సర్వమానవులకు నుపాసింపదగిన దేవుడు – ఇష్టదేవుడు. అన్యుడెవడు లేడు. ఇందులకు కఠోపనిషత్తు ప్రమాణము:—

(న తత్ర...) సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, విద్యుత్తు, అగ్ని, యివియన్నియు పరమేశ్వరునికి కాంతి నొసంగజాలవు. వీనికి పరమేశ్వరుని వలననే ప్రకాశము లభించును. పరమేశ్వరుని ప్రకాశమువలననే సూర్యాదిలోకములు ప్రకాశించుచున్నవి. కావున నీశ్వరుడు తక్కు యితరపదార్థమేదియు స్వయంప్రకాశము కలది కాదని తెలిసికొనవలెను. పరమేశ్వరుడే ముఖ్యదేవుడు. అతనినే యుపాసింపవలెను,

(మంత్రా....) నిరుక్తమున మంత్రశబ్దనిర్వచనము — వేనిమూలమున నెల్లసత్యవిద్యలు మననము — విచారణ — చేయబడునో నవి మంత్రములు. మంత్రములవలన విద్యలు తెలియబడునని భావము. ఛాదనము - పాపము, దుఃఖము మున్నగువానినుండి రక్షింపబడుటకు ఆత్మకు మంత్రము లాచ్ఛాదనము లగును కావున ఛందస్సులనబడును. 'ఛద్' ధాతువునకు 'అసున్' ప్రత్యయము చేర్చుటచే 'ఛందస్' శబ్దము సిద్ధించును. మంత్ర ప్రసంగమువలన గాయత్రి మున్నగు రచనలుకూడ ఛందస్సు లనబడును.

సం॥ "నైనద్దేవా ఆప్నువన్ పూర్వమర్షత్." యజు. ४०-४,

అత్ర దేవశబ్దేన మనఃషష్ఠాని శ్రోత్రాదీ నీంద్రియాణి గృహ్యంతే, తేషాం శబ్దస్పర్శరూపరసగంధానాం సత్యాసత్యయోశ్చార్థానాం ద్యోతకత్వాత్ తాన్యపి దేవాః. యో దేవః సా దేవతా 'దేవాత్త' లిత్యనేన సూత్రేణ స్వార్థే తత్ విధానాత్. స్తుతిర్హి గుణదోషకీర్తనం భవతి. యస్య పదార్థస్య మధ్యే యాదృశా గుణా వా దోషాః సంతి, తాదృశానామేవోపదేశః స్తుతిర్ విజ్ఞాయతే. తద్యథా :—అయ మసిః ప్రహృతః సన్నపి తీవ ఛేదనం కరోతి, తీక్ష్ణధారః స్వచ్ఛో ధనుర్వన్న మ్యమానోఒపి న త్రుట్యతీత్యాదిగుణకథనమ్, అతో విపరీతోఒసిర్నైవ తత్ కర్తుం సమర్థో భవతీత్యనేన స్తుతిర్ విజ్ఞేయా.

తె॥ (నైనద్దేవా....) 'ఆ సర్వవ్యాపకుడగు పరమేశ్వరుని దేవతలు - ఇంద్రియములు పొందజాలవు' అని యజుర్వేదము.

ఇట దేవపద మింద్రియవాచకము. శ్రోత్రము (చెవి), త్వక్కు, నేత్రములు, జిహ్వా, నాసిక, మనస్సు నను నీ యా రింద్రియములు దేవత లనబడినవి. శబ్దము, స్పర్శ, రూపము, రసము, గంధము, సత్యాసత్యపదార్థములు నివి యన్నియు వీనిచే ప్రకాశితములగును - తెలుపబడును. దేవుడే దేవత. దేవశబ్దమునకు స్వార్థమున 'తల్' ప్రత్యయము చేర్చిన దేవత యగును. పరమేశ్వరుని మూలమననే గుణము లే పదార్థమున నుంచబడినవో, వాని నట్లే వర్ణించుట, ప్రాయుట, వినిపించుట, తెలియజేయుటయు స్తుతి యనబడును. అట్లే మానవసృష్టియందలి గుణదోషముల నున్నవాని నున్నట్లు చెప్పుట, ప్రాయుటయు స్తుతియే. ఇట్టి స్తుతి యొనర్చుటచేతనే యవి ఇంద్రియములు - దేవతలనబడినవి. గుణములు దేవత్వమునకు హేతువు - దోషములు కావు. ఇంద్రియము లెవరికి నిష్ట

దేవుడు కాజాలవు. స్తుతికి ఉదాహరణము: 'ఈ ఖడ్గము ఖండించుటలో చాల మంచిది, నిర్మలమైనది, దీని ధార - వాయి - మిక్కిలి పదునైనది, ఎంతగా వంచినను ధనుస్సువలె విరుగదు.' ఇది ఖడ్గస్తుతి.

సం॥ తద్వ దన్యత్రాపి విజ్ఞేయమ్. పరం త్వయం నియమః కర్మకాండం ప్రత్యస్తి; ఉపాసనాజ్ఞానకాండయోః కర్మకాండస్య నిష్కామభాగేఽపి పరమేశ్వర ఏవేష్టదేవోఽస్తి.

పూ: కస్మాత్?

ఉ: తత్ర తస్యైవ ప్రాప్తిః ప్రార్థ్యతే. యశ్చ తస్య సకామో భాగోఽస్తి, తత్రేష్టవిషయభోగప్రాప్తయే పరమేశ్వరః ప్రార్థ్యతే. అతఃకారణాద్ భేదో భవతి. పరంతు నైవేశ్వరార్థత్యాగః క్వాపి భవతీతి వేదాభిప్రాయోఽస్తి.

తె॥ ఇట్లే యన్యస్థలములందును దేవశబ్దవ్యవహారము నెరుగవలెను. కాని, పరమేశ్వరు డేయే నామముతో నేయే పదార్థముల గుణములను మంత్రములలో కీర్తించియున్నాడో, ఆ వస్తువులే దేవతలనబడును. ఆ మంత్రములు కూడ నా దేవతల పేరులతోనే వ్యవహరింపబడును. ఈ యర్థములలో దేవతాశబ్దము వ్యవహరింపవలయునను నియమము కర్మకాండముననే యున్నది. అందరికి నంతట యిష్టదేవుడు పరమేశ్వరుడే. ఉపాసనాజ్ఞానకాండలు, కర్మకాండలో నిష్కామభాగము, వీనియందు పరమేశ్వరుడే యిష్టదేవుడు. అతనిప్రాప్తికొఱకే స్తుతిప్రార్థనోపాసనాదులు చేయుట యుక్తము.

పూ: ఎందువలన?

ఉ: ఆ తావులందు పరమేశ్వరుని ప్రార్థనయే చేయబడును. భేదము మాత్ర మింతియే. కర్మకాండలో నిష్కామభాగమున తిన్నగా పరమాత్మ ప్రాప్తికే ప్రార్థన జరుగును; సకామభాగమున మాత్రము అభీష్టవిషయ భోగము లభింపవలయుననుచు పరమాత్ముని ప్రార్థింతురు. అట్లు పరమేశ్వరు డన్నియెడల గ్రహింపబడును. అతనిని త్యజించు తావులేదు. వేదముల యభిప్రాయ మిదియే. అతడే యెల్లరుకు నుపాస్యదేవుడు

సం॥ అత్ర ప్రమాణమ్:— "మహాభాగ్యా ద్దేవతాయా ఏత ఆత్మా బహుధా స్తూయతే. ఏకస్యాత్మనోఽన్యే దేవాః ప్రత్యంగాని భవంతి. కర్మజన్మాన, ఆత్మజన్మాన, ఆత్మైవైషాం రథో భవత్యాత్మాఽశ్వా[1]. అత్మాయుధ మాత్మేషవ ఆత్మా సర్వం దేవస్య దేవస్య." ని. అ. ౭-౩౦-౪.

(మహాభాగ్యా....) సర్వాసాం వ్యవహారోపయోగిదేవతానాం మధ్య ఆత్మన ఏవ ముఖ్యం దేవతాత్వమస్తి.

పూ: కుతః?

ఉ: ఆత్మనో మహాభాగ్యాదర్థాత్ సర్వశక్తిమత్వాదివిశేషగుణవత్త్వాత్. న తస్యాగ్రేఽన్యస్య కస్యాపి దేవతాత్వం గణ్యం భవితుమర్హతి.

పూ: కుతః?

ఉ: సర్వేషు వేదేష్వేక స్యాద్వితీయ స్యాసహాయస్య సర్వత్ర వ్యాప్త స్యాత్మన ఏవ బహుధా బహుప్రకారైరుపాసనా విహితాఽస్తి. అస్మాదన్యే యే దేవా ఉక్తా, వక్ష్యంతే చ తే సర్వ ఏకస్యాత్మనః పరమేశ్వరస్య ప్రత్యంగాన్వేవ భవంతి — 'అంగమంగం ప్రత్యంచతీతి' నిరుక్త్యా తస్యైవ సామర్థ్యస్యైకైకస్మిన్ దేశే ప్రకాశితాః సంతి. తేచ (కర్మజ) యతః కర్మణా జాయంతే తస్మాత్ కర్మజన్మానో, యత ఆత్మన ఈశ్వరస్య సామర్థ్యజ్ఞాతాస్తస్మాదాత్మజన్మానశ్చ సంతి. అతైతేషాం దేవానా మాత్మా పరమేశ్వర ఏవ రథో రమణాధికరణమ్. న ఎవాశ్వో గమనహేతుః. న ఆయుధం విజయావహ మిషవో బాణా దుఃఖనాశకాః న ఏవాస్తి. తథా చాత్తైవ దేవస్య సర్వస్వమస్తి. అర్థాత్ సర్వేషాం దేవానాం న ఏవోత్పాదకో ధాతాఽధిష్ఠాతా మంగలకారీ వర్తతే. నాతః పరం కించిదుత్తమం వస్తు విద్యత ఇతి బోధ్యమ్.

తె॥ ఇందు నిరుక్తప్రమాణము:—

(మహాభాగ్యాద్...) పరమేశ్వరుని నొక్కనినే యుపాసింపవలెను. వ్యవహారములం దుపయోగపడు దేవతల నుపాసింపరాదు.

పూ: ఎందువలన?

ఉ: కారణమేమన: సర్వశక్తిమత్త్వాదిగుణము లా ప్రభువునందే కలవు. ఇతరదేవతలం దా గుణములు లేవు. కావున, వాని నుపాసింపరాదు,

1. అశ్వ ఇతి నిరుక్తే పాఠః.

పూ: ఎందువలన?

ఉ: సర్వవేదములందును, నద్వితీయుడు - పరసహాయ మొకింతయు నంగీకరింపనివాడు—సర్వవ్యాపకుడునగు నా పరమేశ్వరుని యుపాసనయే యనేకవిధముల వర్ణింపబడినది. ఇతరదేవతలన్నియు నా పరమేశ్వరునికే ప్రత్యంగములు – పరమేశ్వరుని సామర్థ్యాంశములచే ప్రకాశితములగునవి. వానికి స్వయంప్రకాశము లేదు. పరమేశ్వరునివలననే వానికి ప్రకాశము లభించును. ఈ యితరదేవతలన్నియు కొండొక ప్రయోజనసిద్ధికొఱకు నిర్మింపబడినవి. వ్యర్థములు కావు. వీనివలన నేదో యొక కార్యము నిర్వహింపనగును. కావుననే యివి కర్మజన్మ లనబడినవి. ఈశ్వర సామర్థ్యమువలన జనించుటచే నవి 'ఆత్మజన్మ' లగును. పరమేశ్వరుడు వీనికి రథము – రమింప, విహరింప వీలగు స్థానము. వీనికి 'అశ్వము' గమనమునకు హేతువు పరమేశ్వరుడే. ఈ దేవతలకు 'ఆయుధము' విజయము చేకూర్చువాడును పరమేశ్వరుడే. 'ఇషవః' దుఃఖమును నశింపజేయుబాణములును పరమేశ్వరుడే. అట్లే పరమేశ్వరుడే సర్వ దేవతలకు సర్వస్వమునై యున్నాడు – అతడే దేవతల నుత్పన్నముచేసి, ధరించి, రక్షించుచున్నాడు. అతనికంటె నుత్కృష్టపదార్థము – గొప్ప వస్తువు – ఇంకొకటి లేదు.

సం॥ అత్రాన్యదపిప్రమాణమ్.

౧. "యే త్రింశతి త్రయస్పరో దేవాసో బర్హిరాసదన్.
విదన్నహ ద్వితాసనన్." ఋ. అ. ౬, అ. ౨-౮౩, మం. ౧.

౨. "త్రయస్త్రిగ్ంశత్తాస్తువత భూతాన్యశామ్యన్.
ప్రజాపతిః పరమేష్ఠ్యధిపతి రాసీత్." యజు. ౧౪–౩౧.

౩. "యస్య త్రయస్త్రింశద్ దేవా నిధిం రక్షంతి సర్వదా.
నిధిం తమద్య కో వేద యం దేవా అభిరక్షథ."

అథర్వకాం. ౧౦, ప్రపా. ౨౩, అను. ౪. మం, ౨౩.

౪. "యస్య త్రయస్త్రింశద్దేవా అంగే గాత్రా విభేజిరే.
తాన్ వై త్రయ స్త్రింశద్దేవానేకే బ్రహ్మవిదో విదుః."

అథర్వ. కాం. ౧౦-౨౭,౪-౨ ౫.

"స హోవాచ మహిమాన ఏవైషామేతే త్రయస్త్రిగ్ంశ త్త్వేవ దేవా ఇతి. కతమే తే త్రయస్త్రిగ్ంశదితి; అష్టౌ వసవః. ఏకాదశరుద్రాః. ద్వాదశాదిత్యా స్త ఏకత్రింశదింద్రశ్చైవ ప్రజాపతిశ్చ త్రయస్త్రిగ్ంశా" వితి.

శత. కాం. ౧౪. ఆ. ౬, బ్రా. ౨, కం. ౩.

"కతమే వసవ ఇతి? అగ్నిశ్చ పృథివీ చ వాయుశ్చాంతరిక్షం చాదిత్యశ్చ ద్యౌశ్చ, చంద్రమాశ్చ, నక్షత్రాణి చైతే వసవః. ఏతేషు హీదగ్ం సర్వం వసు హితమేతే హీదగ్ం సర్వం వాసయంతే తద్యదిదగ్ం వాసయంతే తస్మాద్ వసవ ఇతి" శత. ౧౪-౬, ౭-౪.

"కతమే రుద్రా ఇతి? దశేమే పురుషే ప్రాణా, ఆత్మైకాదశస్తే యదా స్మాన్ మర్త్యా చ్ఛరీరా ద్ుత్క్రామం త్యథ రోదయంతి తద్యద్ రోదయంతి తస్మాద్ రుద్రా ఇతి." శత. ౧౪-౬, ౭-౫.

"కతమ ఆదిత్యా ఇతి? ద్వాదశ మాసాః సంవత్సరస్యైత ఆదిత్యాః. ఏతే హీదగ్ం సర్వమాదదానా యంతి; తద్యదిదగ్ం సర్వమాదదానా యంతి తస్మాదాదిత్యా ఇతి." శత. ౧౪-౬, ౬-౬.

"కతమ ఇంద్రః? కతమః ప్రజాపతిః? స్తనయిత్నురేవేంద్రో, యజ్ఞః ప్రజాపతిరితి. కతమః స్తనయిత్నురితి? అశనిరితి. కతమో యజ్ఞ ఇతి? పశవ ఇతి." శత. ౧౪-౬, ౭-౭.

"కతమే తే త్రయో దేవా ఇతి? ఇమ ఏవ త్రయో లోకాః, ఏషు హీమే సర్వే దేవా ఇతి. కతమౌ ద్వౌ దేవా పితి? అన్నం చైవ ప్రాణశ్చేతి. కతమోఽధ్యర్ధ ఇతి? యోఽయం పవత ఇతి." శత. ౧౪-౬, ౭-౮,

"తదాహుః. యదయమేక ఏవ పవతేఽథ కథమధ్యర్ధ ఇతి? యదస్మి న్నిదగ్ం సర్వమధ్యార్ధ్నోత్యే త్తేనాధ్యర్ధ ఇతి. కతమ ఏకో దేవ ఇతి? స బ్రహ్మత్యదిత్యాచక్షతే." శత. ౧౪-౬, ౭-౯.

అథైషామర్థః:—వేదమంత్రాణా మేవార్థో బ్రాహ్మణగ్రంథేషు ప్రకాశిత ఇతి ద్రష్టవ్యమ్.

శాకల్యం ప్రతి యాజ్ఞవల్క్యోక్తిః—త్రయస్త్రింశదేవ దేవాః సంతి. అష్టౌ వసవః, ఏకాదశ రుద్రాః. ద్వాదశాదిత్యాః, ఇంద్రః, ప్రజాపతిశ్చేతి.

తత్ర (వసవః) అగ్నిః, పృథివీ, వాయుః, అంతరిక్షమ్. ఆదిత్యః, ద్యౌః, చంద్రమాః, నక్షత్రాణి చ. ఏతేషామష్టానాం వసుసంజ్ఞాకృతాఽస్తి. ఆదిత్యః సూర్యలోక స్తస్య ప్రకాశోఽస్తి. ద్యౌః సూర్యసన్నిధౌ, పృథివ్యా దిషు వా. అగ్నిలోకోఽస్త్యగ్నిర్వేవ.

పూ: కుత ఏతే వసవ ఇతి?

ఉ: యద్యస్మా దేతే ష్వష్టస్వే వేదం సర్వం సంపూర్ణం వస్తు వస్తుజాతం హితం ధృతమస్తి. కించ సర్వేషాం వాసాధికరణానీమ ఏవ లోకాః సంతి. హి యతశ్చేదం వాసయంతే సర్వస్యాస్య జగతో వాసహేతవ స్తస్మాత్ కారణా దగ్న్యాదయో వసుసంజ్ఞకాః సంతీతి, బోద్ధవ్యమ్.

(ఏకాదశరుద్రాః) యే పురుషేఽస్మిన్ దేహే ప్రాణాః, అపానః, వ్యానః, సమానః, ఉదానః, నాగః, కూర్మః, కృకలః, దేవదత్తః, ధనంజయశ్చ – ఇమే దశప్రాణాః, ఏకాదశ ఆత్మా, సర్వే మిలిత్వైకాదశరుద్రా భవంతి.

పూ: కుత ఏతే రుద్రాః?

ఉ: ఇత్యత్రాహ – యదా యస్మిన్ కాలేఽస్మాన్ మరణధర్మకా చ్ఛరీరాత్ ఉత్క్రమంతో నిఃసరంతః సంతోఽథేత్యనంతరం మృతకసంబంధినో జనాంస్తే రోదయంతి, యతో జనా రుదంతి, తస్మాత్ కారణాదేతే రుద్రాః సంతీతి విజ్ఞేయమ్.

(ద్వాదశాదిత్యాః) చైత్రాద్యాః ఫాల్గునాంతా ద్వాదశమాసా ఆదిత్యా విజ్ఞేయాః.

పూ: కుతః?

ఉ: హి యత ఏతే సర్వం జగ దాదదానా అర్థా దాసమంతాద్ గృహ్ణంతః ప్రతిక్షణ మున్నస్య వస్తున ఆయుషః ప్రలయం నికట మానయంతో యంతి గచ్ఛంతి. చక్రవద్ భ్రమణే నోత్తరోత్తరం జాతస్య వస్తునోఽవయవ శిథిలతాం పరిణామేన ప్రాపయంతి. తస్మాత్ కారణా న్నాసానామాదిత్యసంజ్ఞా కృతాఽస్తి.

ఇంద్రః పరమైశ్వర్యయోగాత్ స్తనయిత్ను రశనిర్విద్యుదితి. ప్రజాపతిర్యజ్ఞః పశవ ఇతి. ప్రజాయాః పాలనహేతుత్వాత్ పశూనాం యజ్ఞస్య చ ప్రజాపతిరితి గౌణికీ సంజ్ఞా కృతాఽస్తి.

ఏతే సర్వే మిలిత్వా త్రయస్త్రింశద్దేవా భవంతి. 'దేవోదానా' దిత్యాది నిరుక్త్యా హ్యేతేషు వ్యావహారికమేవ దేవత్వం యోజనీయమ్. త్రయో లోకాస్త్రయో దేవాః.

పూ: కేతే?

ఉ: ఇత్యత్రాహ నిరుక్తకారః—'ధామాని త్రయాణి భవంతి. స్థానాని, నామాని, జన్మానీతి.' ని. ౯. ౨౯.

"త్రయో లోకా ఏత ఏవ—వా గేవాయం లోకో మనోఽంతరిక్షలోకః, ప్రాణోఽసౌ లోకః." శత. ౧౪–౪. ౩–౧౧.

ఏతేపి త్రయో దేవా జ్ఞాతవ్యాః. ద్వౌ దేవా వన్నం ప్రాణశ్చేతి. అధ్యర్ధో బ్రహ్మందిష్ఠః సూత్రాత్మాఖ్యః సర్వజగతో వృద్ధికరత్వాద్ వాయుర్ దేవః.

పూ: కిమేతే సర్వ ఏవోపాస్యాః సంతి?

ఉ: ఇత్యత్రాహ. నైవ; కింతు (స బ్రహ్మా) యత్ సర్వజగత్కర్తృ సర్వశక్తిమత్ సర్వశ్రేష్ఠం సర్వోపాస్యం సర్వాధారం సర్వవ్యాపకం సర్వ కారణ మనాదిసచ్చిదానందస్వరూప మజం, న్యాయకారీత్యాదివిశేషణయుక్తం బ్రహ్మాస్తి, స ఏవైకో దేవ శ్చతుస్త్రింశో వేదోక్తసిద్ధాంతప్రకాశితః పర మేశ్వరో దేవః సర్వమనుష్యైరుపాస్యోఽస్తీతి మన్యధ్వమ్. యే వేదోక్త మార్గపరాయణా ఆర్యాః తే సర్వదైతస్యోపాసనం చక్రుః. కుర్వంతి, కరిష్యంతి చ. అస్మాద్ భిన్నస్యేష్టకరణేనోపాసనేన చానార్యత్వమేవ మనుష్యేషు సిధ్యతీతి నిశ్చయః. అత్ర ప్రమాణమ్:—"ఆత్మేత్యేవోపాసీత," శత. ౧౪–౪. ౩–౧౮.

"స యోఽన్య మాత్మనః ప్రియం బ్రువాణం బ్రూయాత్ ప్రియగ్ం రోత్స్యతీతీశ్వరో హ తథైవ స్యాదాత్మానమేవ ప్రియముపాసీత, స య ఆత్మానమేవ ప్రియ ముపాస్తే, న హాస్యప్రియం ప్రమాయుక్తం భవతి." శ. ౧౪–౪, ౩–౧౮.

"యోఽన్యాం దేవతా ముపాస్తే, న స వేద. యథా పశురేవగ్ం స దేవానామ్." శత. ౧౪–౪, ౩–౨౨.

అనేనా ర్థేతిహా సేన విజ్ఞాయతే— న పరమేశ్వరం విహాయాన్యస్యోపాసకా ఆర్యా హ్యాసన్నితి.

తె॥ దేవతావిషయకములగు నన్యప్రమాణములు:

ఋగ్వేదమున (యే త్రింశత్...) ముప్పదిమూడు దేవతలు నా యంతఃకరణమున నుండి పరమాత్మ నెరుగు గాక! కర్మదేవతలు, జ్ఞాన దేవతలు నను రెండువిధములగు దేవతలును దుర్వ్యసనములను తమచెంతకు రానీయకుండు గాక!

యజుర్వేదమునను (త్రయ స్త్రింశత్) నా ముప్పదిమూడు దేవతల వర్ణన గలదు. కాని యుపాస్యదేవుడు మాత్రము ప్రజాపతి - పరమేశ్వరు డొక్కడే. అతని నుపాసించుటవలననే ఔతికములగు నుపద్రవము లన్నియు శాంతించును.

'ఏ పరమేశ్వరుని కోశమును ప్రాపంచికములయిన ముప్పదిమూడు దేవతలు - దివ్యపదార్థములు - రక్షించుచున్నవో, ఆ కోశమును నేడెరుగు వా రెవరు?' అని యథర్వవేదమున గలదు. మరియు నందే, 'ఆ పరమేశ్వరునందుండు నే ముప్పదిమూడు దేవతలు తమ్ము దాము వేరు వేరుగ విభక్తములుగ జేసికొనినవో, ఆ దివ్యపదార్థములను (దేవతలను) బ్రహ్మజ్ఞానులలో కొందరే యెరుగుదురు' అనియు నున్నది.

బ్రాహ్మణగ్రంథములు వేదమంత్రముల వ్యాఖ్యానములు. అందు శతపథ బ్రాహ్మణమున నిట్లున్నది. (స హోవాచ....)

యాజ్ఞవల్క్యుడు శాకల్యునితో ననుచున్నాడు:—వ్యావహారిక దేవతలు ముప్పదిమూడు (౩౩) గలవు. ఎనిమిది (౮) వసువులు, పదునొకండు (౧౧) రుద్రులు, పదిరెండు (౧౨) ఆదిత్యులు, ఇంద్రుడు (౧), ప్రజాపతి (౧),

(8) ఎనిమిది వసువులు:— అగ్ని, పృథివి - భూమి, వాయువు, అంతరిక్షము, ఆదిత్యుడు, ద్యౌః (దివము), చంద్రుడు, నక్షత్రములు.

ఆదిత్యు డన సూర్యలోకము. దాని ప్రకాశము ద్యులోకము (ద్యౌః) అందురు. అది సూర్యునకు సమీపమునను, పృథివ్యాదిలోకములందును నుండును. అగ్నిలోక మగ్ని యే యగును.

ప్ర: వీనిని వసువులని యేల చెప్పుదురు?

ఉ: పదార్థములన్నియు వీనియందే వసించును. ఈ లోకములే యన్నిటికి నివాసస్థానములు — కావున వసువు లనబడును.

(౧౧) ఏకాదశరుద్రులు:—శరీరమున గల పది ప్రాణములు — ప్రాణము, అపానము, వ్యానము, సమానము, ఉదానము, నాగము, కూర్మము, కృకలము, దేవదత్తము, ధనంజయము—అనునవి పదియు, పదునొకండవది జీవాత్మ కలిసి ఏకాదశరుద్రులనబడును

ప్ర; వీనిని రుద్రులందు లేల?

ఉ: ఇవి యన్నియు శరీరమునుండి వెడలిపోయినపుడు మృత్యువు సంభవించును. మరణించిన వ్యక్తికి సంబంధించిన వారపుడు రోదనము సేయుదురు. ఇట్టివి బంధువుల రోదనమునకు హేతువులై రుద్రులనబడును.

(౧౨) ఆదిత్యులు:— చైత్రము మొదలు ఫాల్గునము వరకు గల పండ్రెండు మాసములు ఆదిత్యులనబడును. కారణమేమన:— అన్నింటి ఆయువును గ్రహించుచు మాసములు గతించును — కావున నాదిత్యులన బడును.

(౧) విద్యుత్తు ఇంద్రుడనబడును. అది యుత్తమమగు ఐశ్వర్య విద్యకు ముఖ్యహేతువు.

ప్రజాపతి యన యజ్ఞము. ఇయ్యది వాయువును, వృష్టిజలమును శుద్ధముచేసి ప్రజలను పాలించును. పశువులుకూడ యజ్ఞనామముచే జెప్పబడును. వానివలనను ప్రజలకు జీవనమేర్పడును.

ఇట్లీ ముప్పదిమూడును తమ తమ దివ్యగుణములు కారణములుగ దేవతలనబడును. పూర్వము చెప్పిన దేవశబ్దనిర్వచనమునుబట్టి యీ దేవత లన్నియు వ్యావహారికములు.

మూడు లోకములు కూడ మూడు దేవతలనబడును. అవి యెయ్యవి యన:—౧. స్థానము, ౨. నామము, ౩. జన్మము—అని నిరుక్తకారుని సమాధానము.

౧. వాక్కు పృథివీలోకమనియు, ౨. మనస్సు అంతరిక్షమనియు. ౩. ప్రాణము ద్యులోకమనియు శతపథము చెప్పుచున్నది.

౧. అన్నము, ౨. ప్రాణము, ౩. అధ్వర్ఘ్నము. ఈ మూడును దేవత లనియు నందే యున్నది. ఇందు అధ్వర్ఘ్నమువలన నెల్లరి ధారణ, వృద్ధియు గలుగును. సమస్తజగమున వ్యాపించి సూత్రాత్మగా నుండు వాయువే అధ్వర్ఘ్ను దేవత యనబడును.

ప్ర: ఈ దేవతలన్నియు మానవు లుపాసింపదగినవియేనా?

ఉ: పైన వర్ణింపబడిన దేవతలలో నొక్కటియు మానవు డుపాసింపదగినదిలేదు. కాని, లోకవ్యవహారములు సిద్ధించుట కివి యుపయుక్తములగును. మనుష్యులెల్లరు నుపాసింపదగినది యొక్క పరబ్రహ్మము – పరమేశ్వరుడు మాత్రమే. ఇందులకు ప్రమాణము:—

('స బ్రహ్మేత్యదిత్యా చక్షతే' శత...) సర్వజగత్కర్త, సర్వశక్తిమంతుడు, ఎల్లరకు నిష్టుడు, ఎల్లరిచే నుపాసింపదగినవాడు, సర్వధారణకర్త, సర్వవ్యాపకుడు, సర్వకారణుడు ఆద్యంతములు లేనివాడు, సచ్చిదానందస్వరూపుడు, అజన్ముడు, న్యాయకర్త-మున్నగు విశేషణములతో వేదాదిశాస్త్రములందు వర్ణింపబడిన పరమేశ్వరుడే ముప్పదిన్నాల్గవ దేవత. అతడే యెల్లరికి నిష్టదేవుడు. అతనికంటె భిన్నవ్యక్తినిగానీ, భిన్నపదార్థమునుగానీ యిష్టదేవుడుగా నంగీకరించు వాడనార్యుడు – అనాడి – యనదగును.

శతపథబ్రాహ్మణ మార్యుల యితిహాసమును దెలుపును. అందిట్లున్నది. (ఆత్మేత్యేవ..) ఎల్లరకు నాత్మ యగు పరమేశ్వరు నెల్లమానవులు నుపాసింపవలెను.

(స యో ...) ఎవడేని 'పరమేశ్వరుని విడిచి యన్యు నీశ్వరుడని యెంచి వానియందు భక్తియుంచవలె' నని చెప్పిన నతనితో 'నీ వెల్లప్పుడు దుఃఖములతో నేడ్చుచుందువు. ఈశ్వరు నుపాసించువాడే యానందమున నుండును' అని యనవలెను.

(యోఽన్యా...) పరమేశ్వరునికంటె భిన్నమగు పదార్థము నీశ్వరబుద్ధితో నుపాసించువాడేమియు నెరుగడు, కావున నతడు విద్వాంసుల మధ్య పశువు - గార్దభముతో సమానుడుగా నుండును.

ఈ ప్రమాణములం బట్టి యార్యులెల్లపుడు నొక్క యీశ్వరునే యుపాసించుచువచ్చిరని తెలియుచున్నది.

సం॥ అతః ఫలితార్థోఽయం జాతః—దేవశబ్దే 'దివు' ధాతోర్యే దశార్థా స్తే సంగతా భవంతీతి. తద్యథా:—౧. క్రీడా, ౨. విజిగీషా, ౩. వ్యవహారః, ౪. ద్యుతిః, ౫. స్తుతిః, ౬. మోదః, ౭. మదః, ౮. స్వప్నః, ౯. కాంతిః, ౧౦. గతిశ్చేతి. ఏషాముభయత్ర సమానార్థత్వాత్; పరం త్వన్యాః సర్వా దేవతాః, పరమేశ్వరప్రకాశ్యాః సంతి. స చ స్వయంప్రకాశోఽస్తి. తత్ర—క్రీడనం క్రీడా; దుష్టాన్ విజేతుమిచ్ఛా విజిగీషా; వ్యవహ్రియంతే యస్మిన్ వ్యవహరణం వ్యవహారః; స్వప్నో నిద్రా; మదో గ్లేపనం దీనతా. ఏతే ముఖ్యతయా లౌకికవ్యవహారవృత్తయో భవంతి. తత్సిద్ధిహేతవో ఽగ్న్యాదయో దేవతాః సంతి. అత్రాపి నైవ సర్వథా పరమేశ్వరస్య త్యాగో భవతి. తస్య సర్వత్రాఽనుషంగితయా సర్వోత్పాదకాధారకత్వాత్. తథా:— ద్యుతిర్ద్యోతనం, ప్రకాశనమ్, స్తుతిర్గుణేషు గుణకథనమ్, స్థాపనం చ. మోదో హర్షః, ప్రసన్నతా కాంతిః, శోభా గతిర్జ్ఞానం, గమనం, ప్రాప్తిశ్చేతి. ఏతే పరమేశ్వరే ముఖ్యవృత్త్యా యథావత్ సంగచ్ఛంతే. అతోఽన్యత్ర తత్సత్తయా గౌణ్యా వృత్త్యా వర్తంతే. ఏవం గౌణముఖ్యాఖ్యం హేతుభ్యా ముభయత్ర దేవతాత్వం సమ్యక్ ప్రతీయతే.

తె॥ 'దివు' ధాతువునకు గల పది యర్థములు వ్యవహారమునందును, పరమార్థమునందును సరిగా వర్తించును. వేదములం దీ రెండు విధములగు నర్థములు బాగుగ వివరింపబడినవి. వానిలో నొకింత భేదమున్నది. పూర్వము వర్ణింపబడిన వస్వాదిదేవతలు పరమేశ్వరుని ప్రకాశముచే ప్రకాశింపజేయబడుచున్నారు. పరమేశ్వరుడు—దేవుడు—మాత్రము తన ప్రకాశముతోనే యెల్లపుడు ప్రకాశితుడగును. కావున నతడొక్కడే యెల్లరకు పూజ్యుడు. 'దివు' ధాతువునకు గల పది యర్థములు:— ౧. క్రీడా—ఆట. ౨. శత్రువుల జయించు కోరిక - విజిగీష, ౩. వ్యవహారము, అది రెండు విధములు—బాహ్యము, ఆభ్యంతరము. ౪. నిద్ర, ౫. మదము. ఈ యైదర్థములు ముఖ్యముగా వ్యవహారమునందే వర్తించును. అగ్నిమున్నగు పదార్థములు లోకవ్యవహారసిద్ధికి హేతువులు. కాని, పరమాత్మ-దేవున కీ యర్థములతో నేమియు సంబంధముండదని యెంచరాదు. అగ్న్యాది దేవతలన్నియు పరమేశ్వరుని వ్యాపకతవలనను, అతనిచే రచియింపబడుటవలనను దివ్య గుణములు కలవియైనవి ౧. ద్యుతి = ప్రకాశించుట, ౨. స్తుతి = గుణములను కీర్తించుట, ౩. మోదము = ప్రసన్నత, ౪. కాంతి = శోభ, ౫. గతి = జ్ఞానము, గమనము, ప్రాప్తి. ఈ యైదర్థములు, పరమేశ్వరునియందు

ముఖ్యముగా వర్తించును. పరమేశ్వరుని కంటె భిన్నములగు పదార్థములలో గౌణముగ - అప్రధానముగ వర్తించును. వానిలోనుండు గుణములనుబట్టి వానిదేవత్వము నిర్ణయింపబడును, పరమేశ్వరునందు సర్వశక్తిమత్త్వాదిసర్వగుణములు ననంతములై యున్నవి. కావున నతడే పూజ్యదేవుడు. కావున గౌణముఖ్యభేదముతో వ్యవహారము, పరమార్థము ననురెండు స్థలములందును దేవతాపదము వ్యవహరింపబడును.

సం॥ పూ: అత్ర కేచిదాహుః, వేదేషు జడచేతనయోః పూజాభిధానాత్ వేదాః సంశయాస్పదం ప్రాప్తాః సంతీతి గమ్యతే.

ఉ: అత్రోచ్యతే. మైవం భ్రమితవ్యమ్; ఈశ్వరేణ సర్వేషు పదార్థేషు స్వాతంత్ర్యస్య రక్షితత్వాత్. యథా చక్షుషి రూపగ్రహణశక్తిస్తేన రక్షితా అస్తి. అతశ్చక్షుష్మాన్ పశ్యతి, నైవాంధశ్చేతి వ్యవహారోఽస్తి.

అత్ర కశ్చిద్ బ్రూయాత్–నేత్రేణ సూర్యాదిభిశ్చ వినాఈశ్వరో రూపం కథం న దర్శయతీతి? యథా తస్య వ్యర్థేయం శంకాస్తి; తథా పూజనం-పూజా-సత్కారః, ప్రియాచరణమనుకూలాచరణం చేత్యాదయః పర్యాయా భవంతి; ఇయం పూజా చక్షుషోఽపి సర్వైర్జనైః క్రియతే, ఏవమగ్న్యాదిషు యావదర్థద్యోతకత్వం విద్యాక్రియోపయోగిత్వం చాస్తి, తావద్దేవతాత్వమప్యస్తు. నాత్ర కాచిత్ క్షతిరస్తి.

పూ: కుతః?

ఉ: వేదేషు యత్ర యత్రోపాసనావిధీయతే, తత్ర తత్ర దేవతాత్వేనేశ్వరస్యైవ గ్రహణాత్.

తె॥ పూ: వేదములందు జడములను. చేతనములను రెండింటిని పూజింపవలెనని యున్నందున వేదము లొక్క యీశ్వరునే యుపాసింప నుపదేశించినట్లేల యెంచవలెను? అని కొంద రాక్షేపింతురు.

ఉ: ఇట్లు భ్రమపడవద్దు. ఈశ్వరుడు సర్వపదార్థములందును స్వతంత్ర గుణముల నుంచియున్నాడు. చూచుటకు వలయు సామర్థ్యమును నేత్రమునందుంచినాడు. అందువలన దానితో వస్తువు కనిపించును, నేత్రముతో చూచుట లోకవ్యవహారము. 'సూర్యుడు, నేత్రములు లేకున్నను వస్తువులు కనబడునట్లు ఈశ్వరు డేల చేయలేదు' అని యెవడేని

ప్రశ్నించిన, నతని ప్రశ్న మర్థములేనిదగును, అట్లే పూజా విషయమునను నెరుంగవలెను. ఇతరులను సత్కరించుట, ప్రియము నొనర్చుట - ఇతరుల కనుకూలముగ వర్తించుట - పూజ యనబడును. అనుకూలాచరణ మనెడి పూజ నేత్రమునకుగూడ చేయనగును. అట్లుచేయుట మనుష్యుల కెల్లరకు నుచితము కూడ. (నేత్రమున కనుకూలాచరణమన దానితో సరిగ వ్యవహరించుట, చూచుటకు దానిని చక్కగా నుపయోగించుట యని భావము). ఇట్లే అగ్ని, జలము మున్నగు పదార్థముల మూలమున వస్తువుల ప్రకాశింపజేయవచ్చును; దివ్యములగు గుణక్రియలను సిద్ధపరుచు కొనవచ్చును, మరియు నితరోపకారములను బొందవచ్చును. వస్తువులను ప్రకాశింపజేసి, ఇతర క్రియానిర్వహణలో నుపయుక్తములై యగ్ని మున్నగు వస్తువులు దేవతలనబడినందున గలుగు హాని యేమి యున్నది? కాని, వేదములలో నెట నుపాసనము విధింపబడియున్నదో యట్టియెడ నద్వితీయుడగు నా పరమేశ్వరుడే గ్రహింపదగినవాడు.

సం॥ **తత్రాపి మతద్వయం విగ్రహవ దవిగ్రహవద్ దేవతాభేదాత్. తచ్ఛ్రేయం పూర్వం ప్రతిపాదితమ్** – అన్యచ్చ; "**మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ, అతిథిదేవో భవ.**" తై. ప్ర. ౩, అను. ౧౦.

"**త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మావదిష్యామి.**" తై: ఉ. ప్ర. ౭–౧.

ఇతి సర్వమనుష్యోపాస్యాః పంచ దేవతా నైత్తిరీయోపనిషద్యుక్తాః. యథాత్ర మాతాపితరా వాచార్యో ఽతిథిశ్చేతి సశరీరా దేవతాః సన్తి. ఏవం సర్వథా నిఃశరీరం బ్రహ్మాఽస్తి.

తె॥ ఈ దేవతలు ద్వివిధములుగ నున్నవి. ౧. మూర్తిమంతములు, ౨. అమూర్తిమంతములు. మాత, పిత, ఆచార్యుడు, అతిథి యను నీ నలు వురు మూర్తిమంతములగు దేవతలు. ఐదవదియగు పరబ్రహ్మ మను దేవత, ఎన్నడును మూర్తిమంతము కాదు, బ్రహ్మమున కేవిధమగు మూర్తియు నుండదు. ఈ యైదుదేవతల పూజలోగల యీ భేదమును గుర్తింపవలెను. తైత్తిరీయోపనిషత్తునం దీ యైదుదేవతలు వర్ణింపబడి యున్నవి.

సం॥ తత్రైవ పూర్వోక్తాసు దేవతాసు అగ్నిపృథివ్యాదిత్యచంద్రమానక్షత్రాణి చేతి పంచ వసవో విగ్రహవత్యః సంతి. ఏవ మేకాదశ రుద్రాః, ద్వాదశాదిత్యాః, మనః షష్ఠాని జ్ఞానేంద్రియాణి, వాయు రంతరిక్షం ద్యౌర్మంత్రాశ్చేతి శరీర రహితాః. తథా స్తనయిత్ను విధియజ్ఞౌ చ సశరీరాశరీరే దేవతేస్త ఇతి. ఏవం సశరీరనిఃశరీరభేదేన దేవతాద్వయం భవతి. తత్రైతాసాం వ్యవహారోపయోగిత్వమాత్రమేవ దేవతాత్వం గృహ్యతే. ఇత్థమేవ మాతృపిత్రాచార్యాతిథీనాం వ్యవహారోపయోగిత్వం పరమార్థప్రకాశకత్వం చైతావన్మాత్రం చ. పరమేశ్వరస్తు ఖల్వితోపయోగిత్వే నైవోపాస్యోఽస్తి. నాతో వేదేషు హ్యపరా కాచిద్దేవతా పూజ్యోపాస్యత్వేన విహితాఽస్తీతి నిశ్చీయతామ్.

తె॥ ఇట్లే పూర్వము వర్ణింపబడిన ఎనిమిది వసువులందు అగ్ని, పృథివి, ఆదిత్యుడు, చంద్రుడు, నక్షత్రములు నను నీ దేవతలు మూర్తిమంతములు. ఏకాదశరుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, మనస్సు నైదింద్రియములు, అంతరిక్షము, వాయువు, ద్యులోకము, మంత్రములు నను నివి యన్నియు మూర్తిమంతములుకాని దేవతలు. అట్లే విద్యుత్తు, విధియజ్ఞము నను నివి మూర్తిమంతములు; అమూర్తిమంతములును. ఇట్లు సాకారనిరాకార భేదముతో దేవతలలో రెండు విధములైన వ్యవస్థ యున్నట్లు గుర్తింపవలెను పృథివ్యాదులందు వ్యవహారోపయోగిత్వ మను దేవత్వ మున్నది. తల్లి, తండ్రి, ఆచార్యుడు, అతిథి వీరియందు వ్యవహారోపయోగిత్వము, పరమార్థప్రకాశకత్వము నను దేవత్వమున్నది. అట్లే మనస్సు, ఇంద్రియములు నను వీని యుపయోగము వ్యవహారమునందును, పరమార్థమునందును గలదు, కాని, మానవుల కెల్లరకు నుపాసింపదగిన వాడు పరమేశ్వరు డొక్కడే. అతడు తక్క, మరి యే దేవతయు వేద ములందు ఉపాస్యుడని కానీ, పూజ్యుడని కానీ చెప్పబడలేదు.

సం॥ పూ: అత ఇదానీంతనాః కేచిదార్యాః, యూరోపఖండవాసినశ్చ భౌతికదేవతానామేవ పూజనం వేదేష్వస్తీత్యూచుర్వదంతి చ,

ఉ: త దలీకతరమస్తి.

పూ: తథా యూరోపఖండవాసినో బహవ ఏవం వదంతి:— పురా హ్యార్యా భౌతికదేవతానాం పూజకా ఆసన్. పునస్తాః సంపూజ్య సంపూజ్య చ బహుకాలాంతరే పరమాత్మానం పూజ్యం విదురితి.

ఉ: తప్పుకాదు. తేషాం సృష్ట్యారంభమారభ్యానేకైరింద్రవరుణాగ్న్యాదిభిర్నామభిర్వేదోక్తరీత్యేశ్వరస్యైవోపాసనానుష్ఠానాచారాగమాత్.

తె॥ పూ: వేదములలో సృష్ట్యాది భూతములపూజ వర్ణింపబడినదని యెందరో నేటి యార్యసిద్ధాంసులు, ఐరోపాదేశవాసులైన యింగ్లీషు మున్నగు భాషలను మాట్లాడువారును చెప్పుదురు.

ఉ: వారు చెప్పునది యసత్యము.

పూ: వారింకను నిట్లందురు. 'ఆర్యులు మొదట అగ్న్యాది భూతములనే పూజించెడివారు - బహుకాలము తరువాత వారు పరమేశ్వరుని పూజించుట తెలిసికొనిరి' అని.

ఉ: ఇదియు నిజము కాదు. ఆర్యులు సృష్ట్యారంభమునుండి నేటి వరకు నింద్రుడు, వరుణుడు, అగ్ని మున్నగు నామములతో వేదోక్త ప్రమాణముల మూలమునసే యీశ్వరునే యుపాసించుచువచ్చిరి. ఇందుల కనేక ప్రమాణములున్నవి. వానిలో కొన్నింటి నిట నుదాహరించుచున్నాము.

సం॥ అత్ర ప్రమాణాని:—

(అగ్నిమీ....) అస్య మంత్రస్య వ్యాఖ్యానే హి 'ఇంద్రం మిత్రం' (ఋఙ్మంత్రోఽయమ్) అస్యోపరి ('ఇమమేవాగ్నిం మహాంతమాత్మానమేక మాత్మానం బహుధా మేధావినో వదంతి. ఇంద్రం మిత్రం వరుణమగ్నిం దివ్యం చ గరుత్మంతమ్.' నిరు. ౭-౧౮.) నిరుక్తం చ లిఖితం తత్ర ద్రష్టవ్యమ్. తథా 'తదేవాగ్నిస్తదాదిత్య.' ౩౨-౧. ఇతి యజుర్మంత్రశ్చ.

"తమీశానం జగత స్తస్థుషస్పతిం ధియం జిన్వమవసే హూమహే వయమ్
పూషా నో యథా వేదసామసద్ వృధే రక్షితా పాయు రదబ్ధ స్వస్తయే." ౧.

ఋ. అ. ౧-౬. ౧౪-౩.

"హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్య జాతః పతి రేక ఆసీత్. స
దాధార పృథివీం ద్యా ముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ." ౨.

ఋ. ౮—౭. ౩—౧.

ఇత్యాదయో మంత్రా నవ ఏతద్విషయాః సంతి.

"ప్రతద్వోచేదమృతం ను విద్వాన్ గంధర్వో ధామ విభృతం గుహా సత్.
త్రీణి పదాని నిహితా గుహాస్య యస్తాని వేద స పితుః పితా సత్." ౩.

యజు. ౩–౨–౯.

"స నో బంధుర్జనితా స విధాతా ధామాని వేద భువనాని విశ్వా,
యత్ర దేవా అమృతమానశానా స్తృతీయే ధామ న్నధ్యైరయంత."

యజు. ౩౨–౧౦

"పరీత్య భూతాని పరీత్యలోకాన్ పరీత్య సర్వాః ప్రదిశో దిశశ్చ, ఉప
స్థాయ ప్రథమజామృతస్యాత్మనాత్మాన మభిసంవివేశ." ౪.

యజు. ౩౨–౧౧.

"వేదాహమేతం పురుషం మహాంత మాదిత్యవర్ణం తమసః పరస్తాత్.
తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి. నాన్యః పంథా విద్యతేఽయనాయ." ౬.

యజు. ౩౧–౧౮

"తదేజతి తన్నైజతి తద్దూరే తద్వంతికే. తదంతరస్య సర్వస్య, తదు
సర్వస్యాస్య బాహ్యతః." ౭.

యజు. ౪౦–౫.

"స పర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణమిత్యాది చ." యజు. ౪౦–౮.

"య ఇమా విశ్వా భువనాని జుహ్వదృషిర్హోతా న్యసీదత్ పితా నః;
స ఆశిషా ద్రవిణ మిచ్ఛమానః, ప్రథమచ్ఛదవరాఁ ఆవివేశ." ౮.

యజు, ౧౭–౧౭,

"కింస్వి దాసీ దధిష్ఠానమారంభణం కతమత్స్విత్ కథాసీత్,
యతో భూమిం జనయన్ విశ్వకర్మా విద్యా మౌర్ణోన్మహినా విశ్వచక్షాః." ౯.

యజు ౧౭–౧౮.

"విశ్వతశ్చక్షు రుతవిశ్వతో ముఖో విశ్వతో బాహు రుత విశ్వతస్పాత్,
సంబాహుభ్యాం ధమతి సంపత త్రైర్ద్యావాభూమీ జనయన్ దేవ ఏకః." ౧౦.

యజు. ౧౭–౧౯.

ఇత్యాదయో మంత్రా యజుషి బహవః సంతి.

తథా – సామవేదస్యోత్తరార్చికే త్రికమ్. ౧౧

"అభిత్వా శూర నోనుమోఽదుగ్ధా ఇవ ధేనవః,
ఈశాన మస్య జగతః స్వర్‌దృశ మీశాన మింద్ర తస్థుషః." ౧౧.
సామ. ప్ర. ౧. అ. ౧, ఖం. ౪, మం. ౧.

"న త్వావాఁ అన్యో దివ్యో న పార్థివో న జాతో న జనిష్యతే.
అశ్వాయంతో మఘవన్నింద్ర వాజినో గవ్యంత స్త్వా హవామహే." ౧౨.
ఇత్యాదయశ్చ. సామ. ౧-౧, ౪-౨.

"నాసదాసీ న్నో సదాసీత్తదానీం నాసీద్రజో నో వ్యోమా పరో యత్,
కిమా వరీవః కుహకస్య శర్మన్నంభః కిమాసీద్ గహనం గభీరమ్." ౧౩.
ఋ. ౮—౭, ౧౭—౧.

"ఇయం విసృష్టిర్ యత ఆబభూవ యది వా దధే, యది వా న,
యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్ త్సో అంగ వేద యది వా న వేద." ౧౪.
ఋ. ౮—౭, ౧౭—౭.

ఇత్యంతాః సప్తమంత్రా ఋగ్వేదే.

"యత్ పరమ మవమం యచ్చ మధ్యమం ప్రజాపతిః స సృజే విశ్వరూపమ్.
కియతా స్కంభః ప్రవివేశ తత్ర యన్న ప్రావిశత్ కియత్తద్ బభూవ." ౧౫.
ఆథ. ౧౩—౪—౮.

"యస్మిన్ భూమి రంతరిక్షం ద్యౌర్ యస్మి న్నధ్యాసితా. యత్రాగ్ని శ్చంద్ర మాః సూర్యో వాత స్తిష్ఠంత్యర్పితాః. స్కంభం తం బ్రూహి కతమః స్వి దేవ సః." ౧౬.
ఆథ. ౧౦—౪—౧౭.

ఇత్యాదయోఽథర్వవేదేఽపి బహవో మంత్రాః సన్తి. ఏతేషాం మంత్రాణాం మధ్యాత్ కేషాం చిదర్థః పూర్వం ప్రకాశితః; కేషాం చిదగ్రే విధాస్యతే; అత్రాప్రసంగా న్నోచ్యతే.

"అణోరణీయాన్ మహతో మహీయా నాత్మాస్య జంతోర్నిహితో గుహాయామ్.
తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుః ప్రసాదా న్మహిమాన మాత్మనః" ౧.
కఠ. ౨-౨౦.

"అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్య మగంధవచ్చయత్,
అనాద్యనంతం మహతః పరం ధ్రువం నిచాయ్య తం మృత్యుముఖాత్ ప్రముచ్యతే. ౩.
కఠ. ౩—౧౫.

"య దేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ.
మృత్యోఃస మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి." ౩. కఠ. ౪-౧౦.

"ఏకో వశీ సర్వభూతాంతరాత్మా ఏకం రూపం బహుధా యః కరోతి,
తమాత్మస్థం యేఽను పశ్యంతి ధీరా స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్." ౪.
కఠ. ౫-౧౨.

"నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్,
తమాత్మస్థం యేఽను పశ్యంతి ధీరా స్తేషాం శాంతిః శాశ్వతీనేత రేషామ్." ౫.
కఠ. ౫-౧౩. ఇతి కఠవల్ల్యుపనిషది.

"దివ్యో హ్యమూ ర్తః పురుషః స బాహ్యాభ్యంతరో హ్యజః.
అప్రాణో హ్యమనాఃశుభ్రోఽక్షరాత్పరతః పరః." ౬. ముండ. ౨-౧-౨.

"యః సర్వజ్ఞః సర్వవి ద్యస్యైష మహిమా భువి.
దివ్యే బ్రహ్మపురే హ్యేష వ్యోమ్న్యాత్మా ప్రతిష్ఠితః." ౭.
ముండ. ౨-౨-౭. ఇతి ముండకోపనిషది.

"నాంతఃప్రజ్ఞం న బహిఃప్రజ్ఞం నోభయతఃప్రజ్ఞం న ప్రజ్ఞానఘనం న ప్రజ్ఞం, నా ప్రజ్ఞం. అదృష్ట మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య మేకాత్మ్యప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివ మద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః. ౮.
(మాండూ. ౮.)—ఇతి మాండూక్యోపనిషది.

"సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ యో వేద నిహితం గుహాయామ్.
పరమే వ్యోమన్ సోఽశ్నుతే సర్వాన్ కామాన్ బ్రహ్మణా[1]సహ విపశ్చితేతి."
తైత్తి. బ్ర. వ. ౩-౧౦. ఇతి తైత్తిరీయోపనిషది.

"యోవై భూమా తత్సుఖం నాల్పే సుఖమస్తి భూమైవ సుఖమ్.
భూమాత్వేవ విజిజ్ఞాసితవ్యః."
ఛాం. ౭-౨౩-౧.

"యత్ర నాన్యత్ పశ్యతి నాన్య చ్ఛృణోతి నాన్యద్ విజానాతి స భూమా. అత్ర యత్రాన్యత్ పశ్య త్యన్యచ్ఛృణోతి తదల్పమ్. యో వై భూమా తదమృతం, యదల్పం తన్మర్త్యం స భగవః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి స్వే మహిమ్ని."
ఛాందో. ౭-౨౪-౧. ఇతి ఛాందోగ్యోపనిషది.

1. సహబ్రహ్మణే – త్యుపలభ్యమానోపనిషది పాఠః.

వేదోత్తేశానాదివిశేషణప్రతిపాదితః, 'అణోరణీయా'నిత్యాద్యుపనిషదుక్త విశేషణప్రతిపాదితశ్చ యః పరమేశ్వరోఽస్తి, స ఏవాస్మాకం సృష్టి మారభ్యాద్యపర్యంతం యథావద్ విదిత్వోపాసితోఽస్తీతి మన్యధ్వమ్. ఏవం పరబ్రహ్మవిషయప్రకాశకేషు ప్రమాణేషు సత్సు, భట్టమోక్షమూలరై రుక్తమ్– "ఆర్యాణాం పూర్వమీశ్వరజ్ఞానం నాసీత్; పునఃక్రమా జ్ఞాత" మితి; న తచ్ఛిష్టగ్రహణార్హమస్తీతి విజానీమః."

తె॥ వేదాది సత్యశాస్త్రములందు ఏకేశ్వరపూజావిషయక ప్రమాణము లెన్నో యున్నవి. ఉపరిలిఖితమంత్రములలో కొన్నింటి యర్థము పూర్వము వ్రాయబడినది. మిగిలినవాని యర్థము ముందు వ్రాయబడును. అందువలన వాని యర్థ మిట వ్రాయలేదు. వేదములందలి 'ఈశానుడు' మున్నగు విశేషణములతోను, ఉపనిషత్తులలోని 'అణువుకంటె నణువు' మున్నగు విశేషణములతోను, ఏ యీశ్వరుడు ప్రతిపాదింపబడెనో యాతనినే ఆర్యులు సృష్ట్యారంభమునుండి నేటివఱకు నుపాసించుచున్నారు. ప్రాచీనార్యులు పలుదేవతలను, (అగ్ని మున్నగు) భూతములను పూజించెడి వారని కొందరు ఆర్యులు, ఐరోపాఖండమున నుండెడి 'మోక్ష ముల్లర్' మున్నగు విద్వాంసులు చెప్పుదురు. కాని, వారి కథనము వ్యర్థమైనదియే. సత్యముకాదు. వేదములందును, వాని ప్రాచీన వ్యాఖ్యానము (బ్రాహ్మణము) లందును అగ్ని మున్నగు నామములతో పరమేశ్వరునే యుపాసనకు గ్రహించినట్లు గలదు. ఆర్యులు పరమేశ్వరునే యుపాసించుచుండిరి. ఈ విషయమున సంశయము తగదు.

సం॥ కించ—'హిరణ్యగర్భఃసమవర్తతాగ్రే భూతస్య జాతఃపతి....' ఏతన్మంత్రవ్యాఖ్యానావసరే 'అయం మంత్రోఽర్వాచీనోఽస్తి ఛందసః, ఇతి శారమణ్యదేశోత్పన్నైర్భట్టమోక్షమూలరైః స్వకీయసంస్కృతసాహిత్యాఖ్యే గ్రంథ ఏతద్విషయే యదుక్తం, తన్న సంగచ్ఛతే. యచ్చ వేదానాం ద్వౌ భాగౌ వేకశ్ఛందో, ద్వితీయో మంత్రశ్చ. తత్ర యత్ సామాన్యార్థాభిధానం పరబుద్ధిప్రేరణాజన్యం స్వకల్పనయా రచనాభావం, యథా హ్యజ్ఞానినో ముఖాదకస్మా న్నిస్సరే దీదృశం యద్వచనం తచ్ఛంద ఇతి విజ్ఞేయమ్. తస్యోత్పత్తి సమయే ఏకత్రింశచ్ఛతాని వర్షాణ్యధికాధికాని వ్యతీతాని. తతైకోనత్రింశచ్ఛతాని వర్షాణి మంత్రోత్పత్తౌ చేత్యనుమానం తేషామస్తి. తత్ర తైరుక్తాని ప్రమాణాని– "అగ్నిఃపూర్వేభిర్ఋషిభి రీడ్యో నూతనైరుత" ఇత్యాదీని జ్ఞాతవ్యాని; తదిదమప్యన్యథాఽస్తి.

పూ: కుతః?

ఉ: హిరణ్యగర్భశబ్దస్యార్థజ్ఞానాభావాత్. అత్ర ప్రమాణాని:—
"జ్యోతిర్ వై హిరణ్యం జ్యోతిరేషోఽమృతగ్ం హిరణ్యమ్." శత. కాం. ౬, అ. ౦.

"కేశీ కేశా రశ్మయస్తైస్తద్వాన్ భవతి. కాశనాద్ వా ప్రకాశనాద్ వా కేశీదం జ్యోతిరుచ్యతే." నిరుక్త. ౧౨-౭౫

"యశో వై హిరణ్యమ్." ఐత. పం, ౭, అ. ౩.

"జ్యోతిరేవాయం పురుష ఇత్యాత్మజ్యోతిః." శత. ౧౪-౭.

"జ్యోతిరింద్రాగ్నీ." శత. కాం. ౧౦, అ. ౪.

ఏషామర్థః—జ్యోతిర్విజ్ఞానం గర్భః స్వరూపం యస్య స హిరణ్యగర్భః. ఏవం చ జ్యోతిర్హిరణ్యం ప్రకాశో, జ్యోతిరమృతం మోక్షో, జ్యోతిరాదిత్యాదయః కేశాః ప్రకాశకా లోకాశ్చ, యశః సత్కీర్తిర్ధన్యవాదశ్చ, జ్యోతిరాత్మా జీవశ్చ, జ్యోతిరింద్రః సూర్యోఽగ్నిశ్చైతత్ సర్వం హిరణ్యాఖ్యం గర్భే సామర్థ్యే 'యస్య స హిరణ్యగర్భః—పరమేశ్వరః. అతో హిరణ్యగర్భశబ్దప్రయోగాద్ వేదానా ముత్తమత్వం సనాతనత్వం తు నిశ్చీయతే; న నవీనత్వం చ. అస్మాత్ కారణాత్ యత్తైరుక్తం "హిరణ్యగర్భశబ్దప్రయోగాన్మంత్రభాగస్య నవీనత్వం తు ద్యోతితం భవతి; కిం త్వస్య ప్రాచీనత్వే కిమపి ప్రమాణం నోపలభామహే" ఇతి; తద్ భ్రమమూలమేవ విజ్ఞేయమ్. యచ్చోక్తం మంత్రభాగనవీనత్వే 'అగ్నిః పూర్వేభి' రిత్యాది కారణం, తదపి తాదృశమేవ.

పూ: కుతః?

ఉ: ఈశ్వరస్య త్రికాలదర్శిత్వాత్. ఈశ్వరో హి త్రీన్ కాలాన్ జానాతి. భూతభవిష్యద్వర్తమానకాలస్థైర్ మంత్రద్రష్టృభిర్మనుష్యైర్ మంత్రైః ప్రాప్తై స్తర్కా ర్షభి రహమే వేదో బభూవ, భవామి, భవిష్యామి చేతి విదిత్వా ఇదముక్తమిత్యదోషః. అన్యచ్చ—యే వేదాది శాస్త్రాణ్యధీత్య విద్వాంసో భూత్వాఽధ్యాపయంతి, తే ప్రాచీనాః. యే చాధీయతే తే వీననాః. తైర్ ఋషిభి రగ్నిః పరమేశ్వర ఏ వేదోఽస్తుతశ్చ.

తె॥ ఈ విషయమును గురించియే డా. మోక్ష మూలర్ మహోదయుడు, తనచే వ్రాయబడిన 'సంస్కృత–సాహిత్య' నామకగ్రంథమునం దిట్లు వ్రాసియున్నాడు:—"ఆర్యులకు క్రమముగా చాల కాలమునకు తదుపరి యీశ్వరుని జ్ఞానము కలిగినది. వేదములు ప్రాచీనము లనుటకు తగిన ప్రమాణ మొక్కటియును లేదు. పై పెచ్చు, అవి నవీనము లనుటకు బహు ప్రమాణములు లభించుచున్నవి" అని వ్రాసి, ఛందోభాగమునకంటె మంత్రభాగము రెండు వందల వత్సరములు వెనుక రచింపబడినదనియు, అందులకు హిరణ్యగర్భశబ్దము ప్రమాణమనియు వ్రాసియున్నాడు. మరియు నతడిట్లు నుడివియున్నాడు. "వేదమున రెండుభాగములున్నవి. ఒకటి ఛందస్సు; రెండవది మంత్రము. అందు ఛందోభాగము సామాన్యార్థముతో కూడియున్నది. ఇతరుని బుద్ధిప్రేరణవలన ప్రకాశితమైనట్లు కనిపించుచున్నది. అది కర్తృబుద్ధిప్రేరణతో నుత్పన్నము కాజాలదు. అందలి ఉక్తి-కథనప్రకారము - అజ్ఞానిముఖమునుండి యకస్మాత్తుగ వెలువడిన వచనములవలె నున్నది. అది యుత్పన్నమై యెక్కువలో యెక్కువ (౩౧౦౦) ముప్పదియొక్కవందల సంవత్సరములు గడచియుండును. మంత్రభాగ ముత్పన్నమై (౯౯౦౦) యిరువది తొమ్మిదివందల యేండ్లు గతించియుండును." ఈ విషయమును రుజువుచేయుటకు 'అగ్నిః పూర్వేభిః' అను మంత్రమును ప్రమాణముగ నిచ్చియున్నాడు. కాని, యిదియంతయు సరికాదు,

పూ; ఎందువలన?

ఉ: వారికి (హిరణ్య గర్భః), (అగ్నిః పూర్వేభిః) అను రెండు మంత్రముల యర్థము సరిగా తెలియదు. హిరణ్యగర్భశబ్దము వారికి నవీనముగా కనబడినట్లున్నది. వారు హిరణ్యమును బంగారముగా నెంచి, అదియు మానవసృష్టి యేర్పడిన తదుపరి మానవులలో నాగరికత బాగుగా కలిగి, రాజ ప్రజా సంబంధము లేర్పడిన బహుకాలమునకు భూమినుండి త్రవ్వి తీయబడినదని భావించియున్నారు. కాని యిది యంతయు వారి భ్రమ. శతపథబ్రాహ్మణాదుల ప్రమాణములనుబట్టి హిరణ్యశబ్దమున కీ క్రింది యర్థము లున్నట్లు తెలియనగును.

౧. హిరణ్యం = జ్యోతిః – విజ్ఞానము. అది స్వరూపముగ గలవాడు = హిరణ్యగర్భుడు.

౨. హిరణ్యం = జ్యోతిః — అమృతము — మోక్షము. అది సామర్థ్యమున గలవాడు హిరణ్యగర్భుడు. (శతపథము)

౩. హిరణ్యమ్ జ్యోతిః = ప్రకాశస్వరూప సూర్యాదిలోకములు. గర్భమునందు గలవాడు = హిరణ్యగర్భుడు. (నిరుక్తము)

౪. హిరణ్యం = యశస్సు, అది యెవని స్వరూపముగ నుండునో వాడు హిరణ్యగర్భుడు. (ఐతరేయము)

౫. హిరణ్యం = జ్యోతిః — జీవాత్మ, గర్భమునందు సామర్థ్యమున కలవాడు హిరణ్యగర్భుడు. (శతపథము)

౬. హిరణ్యం = జ్యోతిః, ఇంద్రుడు, సూర్యుడు, అగ్ని ఇవి యన్ని యు నెవని సామర్థ్యమున నుండునో యతడు హిరణ్యగర్భుడు. (శతపథము)

ఈ యర్థములన్ని యు పరమేశ్వరునకు తక్క యితరులకు వర్తింపవు. కావున హిరణ్యగర్భుడు పరమేశ్వరుడగును; కాని, బంగారము కాదు. హిరణ్యగర్భపదప్రయోగమునుబట్టి వేదములు సనాతనములనియు, నుత్తమములు ననియు బోధపడును: కాని యాధునికములని తెలియుట కవకాశము లేదు, కావున, మోక్షమూలర్ మహాశయుడు నుడివినది, సత్యము కాదు. ఇక్లే (అగ్నిః పూర్వేభిః....) అను మంత్రమును కూడ వేదములు నవినము లనుటకు ప్రమాణముగా నిచ్చియున్నాడు. అదియు భ్రమమూలక మే.

కారణ మేమందుగేని, ఋషి శబ్దమునకు మనుష్యుడు, మంత్రము, ప్రాణము, తర్కము నని యర్థములున్నవి.

"ఈ త్రికాలములందుండు ఋషుల (మంత్రముల) ద్వారమున నా స్తుతి చేయబడినది, చేయబడుచున్నది, చేయబడగలదు- అని యీశ్వరుడు చెప్పుచున్నాడు, అతడు త్రికాల దర్శి" అని మంత్రార్థమగును. మరియు నీ మంత్రమున, 'వేదములను జదివి పూర్వము విద్వాంసు లయినవారును, ఇప్పుడు జదువువారును, ఇకముందు భవిష్యత్తున జదువువారును నెల్లరు- ప్రాచీనార్వాచీన ఋషులు (మనుష్యులు) నా స్తుతి జేయుదురు గాక!' అని త్రికాలదర్శియైన యీశ్వరుడు - వేదకర్త భూతభవిష్యద్వర్తమాన వ్యవహారములను బాగుగ నెరిగి చెప్పియున్నాడు. కావున దీనింబట్టియు వేదముల సనాతనత్వము, ఉత్తమతయును సిద్ధమగునే కాని, నవీనత్వము సిద్ధింపదు. అందువలన మోక్షమూలరుని కథనము సరికాదు.

సం॥ అత్ర నిరుక్తేఽపి ప్రమాణమ్—

తత్ ప్రకృతీతరద్వర్తనసామాన్యా దిత్యం మంత్రార్థచింతాభ్యూహో ఽభ్యూధోఽపి శ్రుతితోఽపి తర్కతో, న తు పృథక్త్వేన మంత్రా నిర్వక్తవ్యాః, ప్రకరణశ ఏవతు నిర్వక్తవ్యాః, న హ్యేషు ప్రత్యక్షమస్త్యనృషే రతపసో వా. "పారోవర్యావిత్సు తు భవి వేదితృషు భూయోవిద్యః ప్రకర్షో భవతీ" త్యుక్తం. పురస్తాన్మనుష్యా వా ఋషిషూత్తర్కిమత్సు దేవా నబ్రువన్ కో న ఋషిర్భవిష్యతీతి? తేభ్య ఏతం తర్కమృషిం ప్రాయచ్ఛన్ మంత్రార్థచింతాఽభ్యూహ మభ్యూధమ్. తస్మాద్ యదేవ కించానుచానో ఽభ్యూహత్యార్షం తద్ భవతి." ని. ౧౩-౧౭.

అస్యార్థః—(తత్ ప్రకృతీ....) తస్య మంత్రసమూహస్య పదశబ్దాక్షర సముదాయానామితరత్ పరస్పరం విశేష్యవిశేషణతయా సామాన్యవృత్తౌ వర్తమానానాం మంత్రాణా మర్థజ్ఞానచింతా భవతి. కోఽయం ఖల్వస్య మంత్రస్యార్థో భవిష్యతీత్యభ్యూహో బుద్ధా వాభిముఖ్యేనోహో విశేషజ్ఞానార్థ స్తర్కో మనుష్యేణ కర్తవ్యః. నైతే శ్రుతితః శ్రవణమాత్రేణైవ తర్కమంత్రేణ చ పృథక్ పృథక్ మంత్రార్థా నిర్వక్తవ్యాః. కింతు, ప్రకరణాను కూలతయా పూర్వాపరసంబంధేనైవ నితరాం వక్తవ్యాః. కించ నైతేషు మంత్రేష్వనృషే రతపసోఽబుద్ధాంతఃకరణ స్యావిదుషః ప్రత్యక్షం జ్ఞానం భవతి. న యావద్వా పారోవర్యవిత్సు కృతప్రత్యక్షమంత్రార్థేషు మనుష్యేషు భూయోవిద్యో బహువిద్యాన్వితః ప్రకర్షోఽత్యుత్తమో విద్వాన్ భవతి. న తావ దభ్యూధః సుతర్కేణ వేదార్థమపి వక్తుమర్హతీత్యుక్తం సిద్ధమస్తి.

అత్రేతిహాసమాహ—పురస్తాత్ కదాచిన్మనుష్యా ఋషిషు మంత్రార్థద్రష్టృ షూత్తర్కిమత్సు తేషు సత్సు దేవాన్ విదుషోఽబ్రువ న్నపృచ్ఛన్, కోఽ స్మాకమధ్యే ఋషిర్భవిష్యతీతి. తేభ్యః సత్యాసత్యవిజ్ఞానేన వేదార్థబోధార్థం చైనం తర్కమృషిం తే ప్రాయచ్ఛన్. దత్తవంతోఽయ మేవ యుష్మాను ఋషిర్భవిష్యతీత్యుత్తర ముక్తవంతః.

పూ: కథం భూతం తం తర్కమ్?

ఉ: మంత్రార్థచింతాభ్యూహ మభ్యూధమ్. మంత్రార్థవిజ్ఞానకారకమ్.

పూ: అతః కిం బుద్ధమ్?

ఉ: యః కశ్చిదనూచానో, విద్యాపారగః, పురుషోఽభ్యూహతి, వేదార్థ మభ్యూహతే, ప్రకాశయతే, తదే వార్ష మృషిప్రోక్తం వేదవ్యాఖ్యానం భవతీతి మంతవ్యమ్. కించ యదల్పవిద్యేనాల్పబుద్ధినా పక్షపాతినా మనుష్యేణ చాభ్యూహ్యతే, తదనార్ష మనృతం భవతి. నైతత్ కేనాప్యాదర్తవ్యమ్ ఇతి.

పూ: కుతః?

ఉ: తస్యానర్థయుక్తత్వాత్. తదాదరేణ మనుష్యాణా మప్యనర్థాపత్తే శ్చేతి.

అతః పూర్వేభిః ప్రోక్తనైః ప్రథమోత్పన్నైర్ఋగ్వేదస్థర్కైర్ఋషిభిస్తథా నూతనైర్వర్తమానస్థై శ్చోతాపి భవిష్యద్భిశ్చ త్రికాలస్థై రగ్నిః పరమేశ్వర ఏవేడ్యోఽస్తి. నైవాస్మాద్ భిన్నః కశ్చిత్ పదార్థః కస్యాపి మనుష్య స్యేడ్యః. స్తోతవ్యః, ఉపాస్యోఽస్తీతి నిశ్చయః. ఏవ 'మగ్నిః పూర్వే భిర్ఋషిభి రీడ్యో నూతనైరుత' త్యస్య మంత్రస్యార్థసంగతేః, నైవ వేదేషు అర్వాచీనాభ్యః కశ్చిద్దోషో భవితుమర్హతీతి.

తె॥ వేదమునకు విరుద్ధముకాని తర్కముకూడ నొక ఋషియే. ఆ తర్కము మూలమున వేదార్థమెట్లు చేయవలెనో యాస్కముని చెప్పుచున్నాడు:

(తత్ ప్రకృతీత...) మంత్రములం దెల్లయెడల సామాన్యముగ పద ములు. శబ్దములు, అక్షరసముదాయము పరస్పరము విశేష్యవిశేషణ భావమును గల్గియున్నవి. కావున మంత్రార్థముల నెరుగవలెనను కోరిక గలుగును. అట్టియెడ మంత్రార్థముల విశేషజ్ఞానముకొఱకు, 'ఈ మంత్రమున కర్థ మేమగును?' అను నిట్టి యూహాపోహాలు ప్రతి మానవున కును కలుగవలెను. కేవలశ్రవణమువలనగానీ, శుష్కతర్కమువలనగానీ మంత్రములను వాని ప్రకరణమునుండి వేరుచేసి వానికర్థము చెప్పజాలము. ఆ మంత్రములకున్న పూర్వాపరసంబంధముల నెరిగి ప్రకరణానుకూలముగ నర్థము చెప్పవలెను. ఋషులుకానివారు, తపస్వులుకానివారు - అంతః కరణము శుద్ధముకాని యవిద్వాంసులు మంత్రార్థములను ప్రత్యక్షము చేసికొనజాలరు. వేదార్థముల నెరిగిన మనుష్యులలోగూడ నధికవిద్వాంసు డైనవాడే ప్రశస్యుడగును. అతడే వేదమునకు విరుద్ధముకాని సుతర్క ముతో మంత్రమున కుపయుక్తమగు నర్థము చెప్పగలడు. ఈ విషయ మును స్పష్టము చేయుటకే యాస్కముని యొక గాథను కల్పించి

యున్నాడు:—పూర్వకాలమున నొకప్పుడు మంత్రార్థద్రష్టలు మహర్షులు గతించిపోగా, మానవులు విద్వాంసుల చెంతజేరి 'మాలో నిపుడు మంత్రార్థ ద్రష్ట - ఋషి యెవరు?' అని ప్రశ్నించిరి. అంతట నా విద్వాంసులు సత్యాసత్యజ్ఞానము ద్వారమున వేదార్థము సెరుంగుటకు 'తర్క' మనెడి ఋషిని మానవులకు నొసంగి 'ఈ తర్కమే మీలో ఋషి కా గలడు' అని నుడివిరి.

పూ: ఆ తర్క మెట్టిది?

ఉ: దానిమూలమున మంత్రార్థము తెలియగలదు.

పూ: ఇందువలన సిద్ధించిన దేమి?

ఉ: దీనివలన పూర్ణవిద్వాంసుడైన పురుషు డెవడేని వేదార్థమును జెప్పిన, అది ఋషిప్రోక్తమగు నర్థముగా భావించవలెనని సిద్ధించుచున్నది. ఇంతేకాక, అల్పబుద్ధిగలవాడు చెప్పిన మంత్రార్థము ఆర్షము కాదని యెంచి దాని నాదరింపరాదనియు తెలియును.

పూ: ఎందువలన?

ఉ: అల్పబుద్ధిచెప్పు మంత్రార్థ మనర్థయుక్తమై యుండును. దాని నాదరించు మానవులకును ననర్థము వాటిల్లును.

అందువలన (పూర్వేభిః, నూతనైరుత) భూతభవిష్యద్వర్తమానకాల ములం దుత్పన్నులగు 'తర్కరూప' ఋషులచే నా యగ్ని-ప్రకాశస్వరూపు డగు పరమేశ్వరుడే — స్తుతింపబడ నర్హుడై యున్నాడు. ఇతరపదార్థ మేదియు మానవులచే స్తుతియింపబడనర్హము కాదు అని తెలియనగును. కావున, (అగ్నిః పూర్వేభిర్ ఋషిభి రీడ్యో నూతనైరుత....) అను మంత్ర మున కిట్లు అర్థము చెప్పుకొనిన, వేదములు నవీనములని చెప్పుట కవకాశము చిక్కదు. అవి సనాతనములనియే సిద్ధమగును.

సం॥ అన్యచ్చ:—"ప్రాణా వా ఋషయో దైవ్యాసః." ఐ. వం. ౨, అ. ౪.

పూర్వేభిః పూర్వకాలావస్థాస్థైః కారణస్థైః ప్రాజ్ఞైః కార్యద్రవ్యస్థైర్ నూతనైశ్చర్షిభిః సహైవ సమాధియోగేన సర్వైర్విద్వద్భిః అగ్నిః పరమేశ్వర ఏవేద్యోఽస్తి. అనేన శ్రేయో భవతీతి మంతవ్యమ్.

తె॥ మరియు నైతరేయమున ప్రాణములే ఋషులని చెప్పబడినది. జగత్తున నుపాదానకారణమగు ప్రకృతిలోనుండు ప్రాణములు ప్రాచీన ఋషులు, ప్రకృతినుండి యేర్పడిన కార్యములగు మహత్తత్త్వాహంకారాదులలో నుండు ప్రాణములు నూతన ఋషులు నని చెప్పుదురు. కావున విద్వాంసు లెల్లరు నా ప్రాణములను ఋషులతో యోగాభ్యాసము నొనర్చి యగ్ని నామక పరమేశ్వరుని స్తుతి ప్రార్థనోపాసనాదులు సేయదగుదురు. దీనిం బట్టి మోక్షమూలర్ ప్రభృతులగు పాశ్చాత్యవిద్వాంసులు (అగ్నిఃపూర్వే) అను మంత్రమునకు జేసిన యర్థము తప్పుడర్థమని సులభముగా దెలిసికొన నగును.

సం॥ యచ్ఛ్లోక్తం – ఛందో మంత్రయోర్భేదోఽస్తీతి, తదప్యసంగతమ్.

పూ: కుతః?

ఉ: ఛందోవేదనిగమమంత్రశ్రుతీనాం పర్యాయవాచకత్వాత్. తత్ర ఛందఃఅనేకార్థవాచకమస్తి — వైదికానాం గాయత్ర్యాదివృత్తానాం, లౌకికానామార్యాదీనాం చ వాచకమ్. క్వచిత్ స్వాతంత్ర్యేణాపి. అత్రాహుర్యాస్కాచార్యాః –

"మంత్రా మననాత్, ఛందాంసి చ్ఛాదనాత్, స్తోమాస్తవనాత్. యజుర్యజతేః, సామసంమిత మృచా." ని. అ. ౭-౧౨.

అవిద్యాదిదుఃఖానాం నివారణాత్ సుఖైశ్ఛాదనాత్ ఛందో వేదఃతథా "ఛందేరాదేశ్ఛఃఇత్యాదికం సూత్రమ్. 'చది–ఆహ్లాదనే దీప్తౌ' చేత్యస్మాద్ధాతో రసున్ ప్రత్యయే పరే చకారస్య చ్ఛకారాదేశే చ కృతే, 'ఛందస్' ఇతి శబ్దో భవతి; వేదాధ్యయనేన సర్వవిద్యాప్రాప్తేర్మనుష్యఃఆహ్లాదీ భవతి సర్వార్థజ్ఞాతా చ: అతశ్ఛందో వేదః.

"ఛందాంసి వై దేవా వయోనాధాశ్ఛందోభిర్హీదగ్ం సర్వం వయునం నద్ధమ్," "ఏతా వై దేవతాశ్ఛందాగ్ంసి. శత. ౮–౨–౩

అస్యాయమభిప్రాయః–'మత్రి–గుప్తపరిభాషణే' అస్మాద్ధాతోశ్చేతి సూత్రేణ ఘఞ్ప్రత్యయే కృతే, మంత్రశబ్దస్య సిద్ధిర్జాయతే. గుప్తానాం పదార్థానాం భాషణం యస్మిన్ వర్తతే స మంత్రో వేదః. తదవయవానామనేకార్థానామపి మంత్రసంజ్ఞా భవతి, తేషాం తదర్థవత్వాత్. తథా మనజ్ఞానే,

అస్మాద్ధాతోః, "సర్వధాతుభ్యః ష్ట్రన్" ఇత్యుణాదికసూత్రేణ 'ష్ట్రన్' ప్రత్యయే కృతే మంత్రశబ్దో వ్యుత్పద్యతే. మన్యంతే జ్ఞాయంతే, సర్వైర్ మనుష్యైః, సత్యాః పదార్థా యేన, యస్మిన్ వా, స మంత్రో—వేదః. తదవ యవాః 'అగ్నిమీడే పురోహిత' మిత్యాదయో మంత్రా గృహ్యంతే.

యాని గాయత్ర్యాది ఛందాంసి, తదన్వితా మంత్రాః, సర్వార్థద్యోతకత్వా ద్దేవతాశబ్దేన గృహ్యన్తే, అతశ్చ ఛందాంస్యేవ దేవాః వయోనాధాః సర్వ క్రియా విద్యానిబంధనా సైశ్ఛందోభిరేవ వేదైర్వేదమంత్రైశ్చేదం సర్వం విశ్వం వయునం కర్మాది చ ఈశ్వరేణ నద్ధం బద్ధం కృతమితి విజ్ఞేయమ్. యేన ఛందసా ఛందోభిర్వా సర్వా విద్యాః సంవృతా ఆవృతాః సమ్యక్ స్వీకృతా భవంతి. తస్మాచ్ఛందాంసి వేదా మననాన్మంత్రాశ్చేతి పర్యాయౌ,

ఏవం 'శ్రుతిస్తు వేదో విజ్ఞేయ' ఇతి మనుస్మృతౌ, "ఇత్యపి నిగమో భవతీతి' నిరుక్తే, శ్రుతిర్ వేదో మంత్రశ్చ, నిగమో వేదో మంత్రశ్చేతి పర్యాయౌ స్తః, శ్రూయంతే వా సకలా విద్యా యయా, సా శ్రుతిర్ వేదో, మంత్రాశ్చ శ్రుతయః, తథా నిగచ్ఛంతి నితరాం జానంతి ప్రాప్నువంతి వా సర్వా విద్యా యస్మిన్, స నిగమో వేదః మంత్రశ్చేతి.

తె॥ ఛందస్సులు వేరు; మంత్రములు వేరు నని మోక్షమూలర్ చెప్పినదియు సరికాదు.

ప్ర: ఎందువలన?

ఉ: ఛందస్సు, నిగమము, వేదము, మంత్రము, శ్రుతి యను నివి యన్నియు పర్యాయపదములే. 'ఛందస్సు' పదమున కనేకార్థములు నున్నవి. వైదికములయిన 'గాయత్రి' మున్నగు వృత్తములకును, లౌకికములయిన 'ఆర్యా' మున్నగు వృత్తములకును ఛందస్సులని పేరు గలదు. ఒక్కొక్కయెడ 'ఛందస్' పదము, స్వాతంత్ర్యమును కూడ తెలుపును.

"మననము వలన మంత్రములు, ఆచ్ఛాదనము వలన ఛందస్సులు ననబడు చున్న" వని యాస్కముని మంత్రఛందశ్శబ్దములు నిర్వచించియున్నాడు.

అవిద్యాది దుఃఖములను నివారించి, సుఖములతో నాచ్ఛాదించుట - కప్పుట వలన వేదములు ఛందస్సులనబడును. ఆహ్లోదనము, దీప్తి యను రెండర్థములు గల 'చది' ధాతువునకు పరమున 'అసున్' ప్రత్యయము చేర్చి, 'చ' కారస్థానమున 'ఛ' కారము ఆదేశించినందున 'ఛందస్' శబ్దము సిద్ధించును. వేదాధ్యయనము వలన మానవుడెల్ల విద్యలునేర్చి యాహ్లాదము – ప్రసన్నతను బొందును, ఆనందించును. సర్వార్థముల నెరుగజాలును. కావున ఛందస్సన వేదమని యర్థము. గుప్తపరిభాషణ మర్థముగాగల 'మత్రి' ధాతువునకు పరమున, 'హలశ్చ' అను పాణినీయ సూత్రము ననుసరించి 'ఘఞ్' ప్రత్యయము చేర్చిన 'మంత్ర' శబ్ద మేర్పడును. కావున గూఢపదార్థముల జ్ఞానము దేనివలన గలుగునో యట్టి వేదము మంత్ర మనబడును. వేదావయవములగు, 'అగ్నిమీడే' మున్నగు మంత్రముల కిదియే యర్థము. ఇట్లే, జ్ఞానార్థకమగు 'మన' ధాతువునకు పరమున 'సర్వధాతుభ్యఃష్ట్రన్' అను ఉణాది సూత్రము ననుసరించి 'ష్ట్రన్' ప్రత్యయము జేర్చినను 'మంత్ర' శబ్దము సిద్ధమగును. దేనివలన, లేక దేనియందు మనుష్యులు సత్యపదార్థముల నెరుగుదురో యా వేదము నకు 'మంత్ర. మని నామము.

శతపథమునందు 'గాయత్ర్యాది ఛందస్సులు, ఆ ఛందస్సులతో గూడిన మంత్రములు 'దేవత' లనబడును. అవి సర్వార్థములను ప్రకాశింప జేయును' అని చెప్పబడినది.

ఈ ఛందస్సులే దేవతలు. ఛందోరూపములగు వేదములు, వేద మంత్రములు ననువానితో పరమేశ్వరుడు సంపూర్ణవిశ్వమును, కర్మము లను బంధించియుంచును. ఈ ఛందోరూపవేదములు, వేదమంత్రములును సర్వసత్యవిద్యలతో పరిపూర్ణములయియున్నవి.

మనుస్మృతి 'శ్రుతి' శబ్దము వేదవాచక మనుచున్నది. నిరుక్త మా వేదమునకే 'నిగమము' వాచకమనుచున్నది. వేదములను విని, చదివి, యభ్యసించుట వలన మానవులు సర్వవిద్యల నెరుగజాలుదురు. అందు వలన నవి శ్రుతులనబడును. వేదములందు సర్వవిద్యల యథార్థజ్ఞానము కలుగును కావున నవి నిగమము లనబడును. కావున ఛందస్సు, మంత్రము, శ్రుతి, నిగమము ననునాలుగు పదముల యర్థ మొక్కటియే యని యెరుంగవలెను. అన్నియు వేదవాచకములే.

సం॥ తథా వ్యాకరణేఽపి—

"మంత్రే ఘసహ్వరణశవృదహాద్ వృచ్ కృగమిజనిభ్యోలుఙ్." ౧.
అష్టాధ్యాయ్యామ్, పాణి. ౩-౪-౭౫.

"ఛందసి లుఙ్ లఙ్ లిటఃః" ౨. పా. ౩-౪-౬.

"వా ఘపూర్వస్య నిగమే." ౩. పా. ౬-౪-౫.

అత్రాపి ఛందో—మంత్ర—నిగమాఃః పర్యాయవాచినఃః సంతి. ఏవం ఛంద ఆదీనాం పర్యాయసిద్ధేర్యో భేదం బ్రూతే, తద్వచన మప్రమాణమేవాస్తీతి విజ్ఞాయతే.

తె॥ వ్యాకరణశాస్త్రగ్రంథ మయిన అష్టాధ్యాయిలో వర్ణింపబడిన పై సూత్ర ములనుబట్టియు చందస్సు, మంత్రము, నిగమము నను నీ మూడు పద ములు వేదవాచకము లనియే స్పష్టమగుచున్నది. కావున ఛందో మంత్రములలో పరస్పర భేదమును జెప్పువారి వచనములు ప్రమాణములు కావు.

వేదవిషయవిచారము సమాప్తము.

వేదసంజ్ఞావిచారః

—※※※※—

సం॥ పూ: అథ కోఽయం వేదో నామ?

ఉ: మంత్రధాగ సంహితేత్యాహ.

పూ: కించ, "మంత్రబ్రాహ్మణయోర్ వేదనామధేయమి"తి కాత్యాయనోక్తేర్ బ్రాహ్మణభాగస్యాపి వేదసంజ్ఞా కుతో న స్వీక్రియత ఇతి?

ఉ: మైవం వాచ్యమ్. న బ్రాహ్మణానాం వేదసంజ్ఞా భవితు మర్హతి.

పూ కుతః?

ఉ: పురాణేతిహాససంజ్ఞకత్వాద్ వేదవ్యాఖ్యానాద్ ఋషిభిరుక్తత్వా దనీశ్వరోక్తత్వాత్. కాత్యాయనభిన్నైర్ ఋషిభిర్ వేదసంజ్ఞాయా మస్వీకృతత్వా న్మనుష్యబుద్ధిరహితత్వాచ్చేతి. యథా బ్రాహ్మణ గ్రంథేషు మనుష్యాణాం నామలేఖపూర్వకా లౌకికా ఇతిహాసాః సంతి న చైవం మంత్రభాగే.

తె॥ పూ: వేదమని వేనికి నామము?

ఉ: మంత్ర సంహితలకు.

పూ: మంత్రబ్రాహ్మణ గ్రంథములకు వేద మను నామ మున్నట్లు కాత్యాయనుడు చెప్పగా మీరు దాని నేల యంగీకరింపరు?

ఉ: బ్రాహ్మణ గ్రంథములు వేదములు కావు. కారణ మేమన: వానికి ఇతిహాసములు, పురాణములు, కల్పములు, గాథలు, నారాశంసములు నని పేర్లు గలవు. అవి వేదములకు వ్యాఖ్యానములు. ఋషులచే వ్రాయబడినవి. ఈశ్వరోక్తములు కావు. కాత్యాయనుడు తక్కు యితర ఋషులెవ్వరును, వానిని వేదములని యంగీకరింపరు. మానవ బుద్ధిరచితములు. ఈ కారణములవలన బ్రాహ్మణ గ్రంథములకు వేద నామము లేదు. మంత్ర సంహితలు ఈశ్వరరచితములు; సర్వవిద్యలకు మూలములు. బ్రాహ్మణ గ్రంథములలో నున్నట్లు మానవనామపూర్వక ములగు లౌకిక – ఇతిహాసములు వేదములందు లేవు. కావున మంత్ర భాగములే వేదములు.

సం॥ పూ: కించ భోః?

"త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషమ్,
యద్దేవేషు త్ర్యాయుషం తన్నోఽస్తు త్ర్యాయుషమ్." ౧

యజు. ౩-౬౨.

ఇత్యాదీని వచనాని ఋషీణాం నామాంకితాని యజుర్వేదాదిష్వపి దృశ్యంతే. అనేనేతిహాసాదివిషయే మంత్రబ్రాహ్మణయోస్తుల్యతా దృశ్యతే, పునర్ బ్రాహ్మణానామపి వేదసంజ్ఞా కుతో న మన్యతే.

ఉ: మైవం భ్రమి. నైవాత్ర జమదగ్నికశ్యపౌ దేహధారిణౌ మనుష్యస్య నామ్నీ స్తః. అత్ర ప్రమాణమ్—

"చక్షుర్ వై జమదగ్నిర్ ఋషిర్ యచ్చేనేన జగత్
పశ్యత్యథో మనుతే తస్మాచ్చక్షుర్ జమదగ్నిర్ ఋషిః."

శత. ౮-౧.

"కశ్యపో వై కూర్మః, ప్రాణో వై కూర్మః." శత. ౭-౫.

అనేన ప్రాణస్య కూర్మః కశ్యపశ్చ సంజ్ఞాస్తి. శరీరస్య నాభౌ తస్య కూర్మాకారావస్థితేః. అనేన మంత్రేణేశ్వర ఏవ ప్రార్థ్యతే. తద్యథా —

హే జగదీశ్వర! భవత్ కృపయా నోఽస్మాకం జమదగ్నిసంజ్ఞకస్య చక్షుషః, కశ్యపాఖ్యస్య ప్రాణస్య చ త్ర్యాయుషం త్రిగుణ మర్థాత్ త్రీణి శతాని వర్షాణి యావత్తావ దాయురస్తు. చక్షురిత్యుపలక్షణ మింద్రియాణాం ప్రాణో మన ఆదీనాం చ, (యద్దేవేషు త్ర్యాయుషమ్) అత్ర ప్రమాణమ్—

"విద్వాగ్ంసో హి దేవాః." శత. ౩-౭.

అనేన విదుషాం దేవసంజ్ఞాస్తి.

దేవేషు విద్వత్సు యద్ విద్యాప్రభావయుక్తం త్రిగుణమాయుర్ భవతి (తన్నోఽస్తు త్ర్యాయుషమ్) తత్నోఽస్మాకం సమనస్కానాం నోఽస్మాకం పూర్వోక్తం సుఖయుక్తం త్రిగుణమాయురస్తు భవేత్. యేన ముఖ్యతయా వయం తావదాయుర్ భుంజీమహి. అనేనాన్యదప్యుపదిశ్యతే — బ్రహ్మచర్యాదిసునియమైర్ మనుష్యైర్ యేతత్ త్రిగుణమాయుః కర్తుం శక్యమస్తీతి గమ్యతే.

అతోఽర్థాభిధాయకైర్ జమదగ్న్యాదిభిః శతైరర్థమాత్రం వేదేషు ప్రకాశ్యతే. అతో నాత్ర మంత్రభాగే హీతిహాసలేశోఽప్యస్తీత్యవగంతవ్యమ్. అతో యచ్చ సాయణాచార్యాదిభిర్ వేదప్రకాశాదిషు యత్ర కుత్రేతిహాస వర్ణనం కృతం తద్భ్రమ మూలమస్తీతి మంతవ్యమ్.

శం॥ పూ: ఐతరేయాదిబ్రాహ్మణ గ్రంథములలో యాజ్ఞవల్క్యుడు, మైత్రేయి, జనకుడు మున్నగువారి యితివృత్తములు వ్రాయబడియున్నట్లు (తార్క్ష్య యుషం....) అను నిట్టి వేదమంత్రములలో గూడ కళ్యపుడు మున్నగు మహర్షుల నామము లంకితములై యున్నందున నితిహాస విషయమున మంత్రబ్రాహ్మణములు రెండును సమానములే యగుచున్నవి. కావున బ్రాహ్మణము లేల వేదములు కావు?

ఉ: ఇట్లు భ్రమపడరాదు. జమదగ్ని, కళ్యపుడు మున్నగు మంత్రస్థ పదములు దేహధారులైన మనుజుల నామములుకావు. ఇందులకు శత పథ బ్రాహ్మణమే ప్రమాణము.

"చక్షువు పేరు జమదగ్ని. దీనితో జూడనగును తెలియనగును: ఇక్కడ్లే 'ప్రాణము కళ్యపుడు, కూర్మము ననబడును. ప్రాణము కూర్మము వంటి యాకృతి కలిగి నాభియందుండును.' (శతపథము.)

కావున నిట ప్రాణపదముచే నంతఃకరణము, చక్షువుచే నింద్రియములు గ్రహింపదగును. ప్రాణులు వీని సహాయముననే బాహ్యాంతరములలో జూచును.

(తార్క్ష్యయుషం) ఈ మంత్రమున నీశ్వరుని ప్రార్థన చేయబడినది. 'ఓ జగదీశ్వర! నీ యనుగ్రహమున మా కళ్యపనామక ప్రాణము మున్నగు నంతఃకరణములు, జమదగ్ని నామక నేత్రాది సర్వేంద్రియములు మూడు వందల (౩౦౦) సంవత్సరములవరకు జీవించియుండునుగాక! (యజుర్వేదము)

శతపథమున దేవశబ్దము విద్వద్వాచకమని చెప్పబడినది. కావున 'విద్వాంసులు విద్యాప్రభావము వలన మూడువందల సంవత్సరముల కాలము జీవించునట్లు ఇంద్రియములతోను, మనస్సుతోను మేమును త్రిగుణ మగు నాయువును సుఖముగ ననుభవింతుము గాక! అక్కడ్లే (తార్క్ష్యయుషం) ఇట్టి మంత్రోక్తార్థములను బట్టి, మానవుడు బ్రహ్మచర్యాదినియమములను

పాలించి త్రిగుణము, చతుర్గుణము గు నాయుష్ పొందుచుండవచ్చునని తెలియుచున్నది. నాల్గువందల (౪౦౦) యేండ్లు మనుష్యుడు నియమము లను పాలించి బ్రతుకగచ్చునని యభిప్రాయము.

వేదములందు సత్యములగు సర్థములను తెలుపు జమదగ్న్యాది పదములు మూలమున సత్యవిద్యలు ప్రకటితము లగును; కాని, లౌకికవ్యవహారములగు నితిహాసములు తెలుపబడవు. సాయణుడు మున్నగు నాచార్యులు వేదములకు వ్రాసిన వ్యాఖ్యానములందు వర్ణింపబడిన యితిహాసములు కల్పితము లని ఉపర్యుక్తలేఖనుబట్టి తెలియనగును.

పూ॥ తథా బ్రాహ్మణగ్రంథానామేవ పురాణేతిహాసాది నామాస్తిః న బ్రహ్మవై వర్త శ్రీమద్ భాగవతాదీనాం చేతి నిశ్చీయతే.

పూ: కించ భోః బ్రహ్మయజ్ఞవిధానే యత్ర క్వచిద్ బ్రాహ్మణసూత్ర గ్రంథేషు 'యద్ బ్రాహ్మణానీతిహాసాన్ పురాణాని కల్పాన్ గాథా నారాశంసీ'రిత్యాదీని వచనాని చ్యుత్యంతే. ఏషాం మూల మథర్వవేదేవ్యస్తి.

'స బృహతీం దిశమనువ్యచలత్, తమితిహాసశ్చ పురాణం చ గాథాశ్చ నారాశంసీశ్చానువ్యచలన్. ఇతిహాసస్య చ వై సపురాణస్య చ గాథానాం చ నారాశంసీనాం చ ప్రియం ధామ భవతి య ఏవం వేద.' ౧

అథర్వ. కాం. ౧౫, ప్ర. ౩, అ. ౧, మం. ౪.

అతో బ్రాహ్మణగ్రంథేభ్యో భిన్నా భాగవతాదయో గ్రంథా ఇతిహాసాది సంజ్ఞాయా కుతో న గృహ్యంతే?

ఉ: మైవం వాచి-ఏతైః ప్రమాణైర్ బ్రాహ్మణగ్రంథానామేవ గ్రహణం జాయతే. న శ్రీమద్ భాగవతాదీనామితి.

పూ: కుతః?

ఉ: బ్రాహ్మణగ్రంథే ష్వితిహాసానా మంతర్భావాత్.

"తత్ర దేవాసురాః సంయత్తా ఆస" న్నిత్యాదయ ఇతిహాసా గ్రాహ్యాః.

"సదేవ సోమ్యేదమగ్ర ఆసీ దేకమే వాద్వితీయమ్."

ఛాందోగ్య. ప్ర. పా. ౬.

"ఆత్మా వా ఇదమేకమేవాగ్ర ఆసీ న్నాన్యత్ కించన మిషత్."

ఇత్యైతరేయారణ్యకోప. అ. ౧, ఖం. ౧.

"ఆపో హ వా ఇదమగ్రే సలిలమే వాస." శత. ౧౧-౧.

'ఇదం వా అగ్రే నైవ కించిదాసీత్.'

ఇత్యాదీని జగతః పూర్వావస్థాకథన పూర్వకాణి వచనాని బ్రాహ్మణాంత ర్గతాన్యేవ పురాణాని గ్రాహ్యాణి.

కల్పా మంత్రార్థసామర్థ్యప్రకాశకాః. తద్యథా—

"ఇషే త్వోర్జే త్వేతి వృష్ట్యై తదాహ. యదా హేషే త్వేత్యూర్జే త్వేతి యో వృష్టా దూర్గ్రసో జాయతే తస్మై తదాహ. సవితా వై దేవానాం ప్రసవితా సవితృప్రసూతాః." శత. ౧-౬.

ఇత్యాదయో గ్రాహ్యాః:—

గాథాః — యథా —

శతపథబ్రాహ్మణే యాజ్ఞవల్క్యజనక సంవాదో, గార్గీ మైత్రేయ్యాదీనాం పరస్పరం ప్రశ్నోత్తరకథనయుక్తాః సంతీతి.

నారాశంస్యశ్చ—అత్రాహుర్ యాస్కాచార్యాః—

"నారాశంసో యజ్ఞ ఇతి కథక్యః; నరా అస్మిన్ ఆసీనాః శంసం త్యగ్నిరితి శాకపూణిర్ నరైః ప్రశస్యో భవతి." ని. అ. ౮, ఖం. ౬.

నృణాం యత్ర ప్రశంసా, నృభిర్ యత్ర ప్రశస్యతే, తా బ్రాహ్మణనిరుక్తా ద్యంతర్గతాః కథా నారాశంస్యో గ్రాహ్యాః, నాతోఽన్యా ఇతి.

కించ తేషు తేషు వచనే ష్వపీదమేవ విజ్ఞాయతే, యత్ యస్మాద్ బ్రాహ్మణానీతి సంజ్ఞి పద మితిహాసాది స్తేషాం సంజ్ఞేతి. తద్యథా— బ్రాహ్మణాన్యేవేతిహాసాన్ జానీయాత్, పురాణాని కల్పాన్, గాథా నారాశంసీశ్చేతి.

తెఁ॥ ఈ కారణమువలన బ్రాహ్మణగ్రంథములకే ఇతిహాసాది నామము లని యెరుగవలెను. శ్రీమద్ భాగవతాదులకు కాదు.

పూ: బ్రహ్మయజ్ఞమును విధించు స్థలములలో బ్రాహ్మణ సూత్రగ్రంథ ములలో బ్రాహ్మణము, ఇతిహాసము, పురాణము, కల్పము, గాథ, నారాశంసము మున్నగు పదములు గననగును. వానికి మూలము అథర్వ

వేదము నందలి "స బృహతీం దిశమనువ్యచలత్" అను నిట్టి మంత్రములలో లభించుచున్నది. ఆ మంత్రములలో బ్రాహ్మణాది శబ్దములు సయోగింపబడియున్నవి. కాబట్టి పురాణాది శబ్దములచే బ్రాహ్మణాది గ్రంథములకంటె భిన్నములయిన బ్రహ్మ వైవర్త భాగవత మహాభారతాది గ్రంథము లేల గ్రహింపరాదు?

ఉ: ఈ ప్రమాణముల వలన బ్రాహ్మణాదులే గ్రహింపనగును. భాగవతాదులు కావు.

పూ: ఎందువలన?

ఉ: బ్రాహ్మణ గ్రంథములలో నితిహాసాదుల కంతర్భావమగును. భాగవతాది గ్రంథములు చెప్పు మతముల – అభిప్రాయములలో పరస్పర విరోధము లున్నవి. ఎన్ని యో యసంభవము లగు కథలు వానిలో కల్పితములు వ్రాసియున్నారు. కావున, వానిని ఇతిహాసములనియు, పురాణములనియు నెంచుట యెవరికిని తగదు.

శతపథాది బ్రాహ్మణ గ్రంథములందు 'దేవాసురాః సంయత్తా ఆసన్' 'విద్వాంసులు, మూర్ఖులు పరస్పరము యుద్ధము జేయ సన్నద్ధులై రి' అను నిట్టి వాక్యములు ఇతిహాసమనబడును.

(సదేవ..., ఆత్మా వా ఇదం .. , ఆపో హవా ...., ఇదం వా. ....) మున్నగు ఛాందోగ్య, బృహదారణ్యక, శతపథాది గ్రంథ వాక్యములందు జగదుత్పత్తి మున్నగు విషయములు వర్ణింపబడియున్నవి. అట్టి బ్రాహ్మణ భాగములు పురాణము లనబడును.

(ఇషేత్వోర్జేత్వేతి....) ఇట్టి వేదమంత్రార్థములను దెలుపు భాగములలో పదార్థసామర్థ్యము చెప్పబడుట వలన నవి కల్పము లనబడును.

ఇట్లే శతపథ బ్రాహ్మణమున, జనకుడు, యాజ్ఞవల్క్యుడు, గార్గి, మైత్రేయి మున్నగువారి కథలు చెప్పు భాగములు గాథ లనబడును.

'నారాశంసి' శబ్దమునకు 'యజ్ఞము' అర్థమని యాజ్ఞవల్క్య డంగీకరించినట్లు నిరుక్తమున నున్నది. యజ్ఞమున నుపస్థితులయిన నరులు – మనుష్యులు, స్తుతి (శంసి) పాతము చేయుదురు. కావున 'నారాశంసి' యన యజ్ఞమని యతని అభిప్రాయము. కాని, శాకపూర్ణి ఆచార్యుడు

నారాశంసి యన అగ్ని యని చెప్పుచున్నాడు. యజ్ఞాగ్ని మనుజులచే ప్రశంసింపబడును కావున, అగ్నియే నారాశంసి యని యతని మతము. ధర్మము ఈశ్వరుడు మున్నగు పదార్థవిద్యలును, మనుష్యులును నెందు ప్రశంసింపబడుదురో యవి నారాశంసు లని యభిప్రాయము.

(బ్రాహ్మణా నీతిహాసాన్...) ఈ వాక్యమునందు బ్రాహ్మణ పదము సంజ్ఞి - సంజ్ఞ గలది. ఇతిహాసము సంజ్ఞ. బ్రాహ్మణ గ్రంథములకు ఇతిహాసములు, పురాణములు, గాథలు, నారాశంసములు నని నామము లని భావము. కావున, బ్రాహ్మణములలోను, నిరుక్తాది గ్రంథములందును నేయే కథ లెచ్చెట్లు ప్రాయబడినవో, వానినే యితిహాసపదముచే గ్రహింప వలెను. ఇతరముల గ్రహింపరాదు.

పం॥ అన్యదప్యత్ర ప్రమాణమస్తి. న్యాయదర్శనభాష్యే– సూ: "వాక్యవిభాగస్య చార్థగ్రహణాత్." న్యా. ౨–౧–౬౧.

ఆస్యోపరి వాత్స్యాయన భాష్యమ్:—

'ప్రమాణం శబ్దో యథా లోకే; విభాగశ్చ బ్రాహ్మణవాక్యానాం త్రివిధః.'

అయమభిప్రాయః:—బ్రాహ్మణగ్రంథశబ్దా లౌకికా ఏవ, న వైదికా ఇతి. తేషాం త్రివిధో విభాగో లక్ష్యతే.

సూ:–'విధ్యర్థవాదానువాదవచనవినియోగాత్.' ౨. న్యా. ౨, ౧–౬–౨.

అస్యోపరి వాత్స్యాయనభాష్యమ్–త్రిథా ఖలు బ్రాహ్మణవాక్యాని వినియుక్తాని. విధి వచనాని, అర్థవాదవచనాని అనువాదవచనానీతి.

తత్ర సూ:–"విధిర్ విధాయకః." న్యా. ౨–౧–౬౩.

వా. భా:– యద్ వాక్యం విధాయకం చోదకం స విధిః. విధిస్తు నియోగోఽనుజ్ఞా వా. యథా 'అగ్నిం జుహుయాత్ స్వర్గకామః' ఇత్యాది బ్రాహ్మణవాక్యానా మితి శేషః.

సూత్రమ్:–"స్తుతి ర్నిందా పరకృతిః పురాకల్ప ఇత్యర్థవాదః." ౪ న్యా. ౨–౧–౬౪.

వా. భా:—విధేః ఫలవాదలక్షణా యా ప్రశంసా–సా స్తుతిః. సంప్రత్యర్థం స్తూయమానం శ్రద్దధీతేతి ప్రవర్తికా చ, ఫలశ్రవణాత్ ప్రవర్తతే. 'సర్వజితా వై దేవాః సర్వమజయన్ సర్వస్యాప్త్యై సర్వస్యజిత్యై సర్వమేవైతేనాప్నోతి, సర్వం జయతీత్యేవమాది.

అనిష్టఫలవాచీ నింద, విధ్యర్థం 'నింద్యం న సమాచరేత్' ఇతి. "న వా ఏవ ప్రథమో యజ్ఞో యజ్ఞానాం యజ్ఞోత్తిష్ఠోమో య ఎతేనానిష్ట్వా-ఒన్యేన యజతే గర్తే పతత్యయ మేతద్వీర్యతే వా ఇత్యేవమాది."

అస్యుర్వ్యాకర్తుర్వ్యాహతస్య విధేర్ వాచః పరిస్ఖలితః. "హుత్వా వపామేవాగ్రేఒభిఘారయంతి. అథ పృషదాజ్యం. తదుహ చరకాధ్వర్యవః పృషదాజ్యమేవాగ్రేఒభిఘారయంతి. అగ్నేః ప్రాణాః పృషదాజ్యం స్తోమమిత్యేవ విదధుః." ఇత్యేవమాది.

"ఐతిహ్యమాచరితో విధిః పురాకల్పః" ఇతి. "తస్మాద్ వా ఏతేన బ్రాహ్మణా హవిః పవమానం సాపస్తోమ మన్వాహార్ యోనేర్ యజ్ఞం ప్రతనవామహే." ఇత్యేవమాది.

పూ: కథం పురాకృతి పురాకల్పో ఆర్థవాదా ఇతి? స్తుతినిందావాక్యే నాభిసంబంధాద్, విధ్యాశ్రయస్య కస్యచిదర్థస్య ద్యోతనా దర్థవాద ఇతి,

సూ:—"విధివిహితస్యానువచన మనువాదః." ౫. న్యా. ౨-౧-౬౫.

వా. భా:—విధ్యనువచనం చానువాదో, విహితానువచనం చ. పూర్వః శబ్దానువాదః, అపరోఒర్థానువాదః.

సూ:—"న చతుష్ట్వ మైతిహ్యార్థాపత్తిసంభవాభావ ప్రామాణ్యాత్." ౬. న్యా. అ. ౨—ఆ-౧.

వా. భా:—న చత్వార్యేవ ప్రమాణాని; కిం తర్హి, ఐతిహ్యమ్, అర్థాపత్తిః, సంభవః, అభావ ఇత్యేతాన్యపి ప్రమాణాని. "ఇతి హోచురి" త్య నిర్దిష్ట ప్రవక్తృకం ప్రవాదపారంపర్య మైతిహ్యమ్.

అనేన ప్రమాణేన పీతిహాసాదినామభిర్ బ్రాహ్మణాన్యేవ గృహ్యంతే. నాన్యదితి.

తె॥ బ్రాహ్మణగ్రంథముల కితిహాస మను నామమున్న దనుటకు న్యాయదర్శనము కూడ ప్రమాణము.

"లోకమున మువ్విధములగు వచనము లున్నట్లు బ్రాహ్మణ గ్రంథము లందును గలవు. బ్రాహ్మణ గ్రంథములలోని శబ్దములు లౌకికములే కాని, వైదికములు కావు.

౧. ఆ ముప్పిదములగు వాక్యములలో నొక రకమునకు విధి వాక్యములని పేరు. లోకమునందు "సుఖము కొఱకు దేవదత్తుడు గ్రామమునకు వెళ్లవలెను' అనునది విధి వాక్యము. అట్లే బ్రాహ్మణమున, (అగ్నిహోత్రం జుహుయాత్) 'స్వర్గమును కాంక్షించువాడు సుఖము కొఱకు అగ్నిహోత్ర మాచరింపవలెను.' అను నీ వాక్యము విధి వాక్యముగ నెంచబడును.

౨. రెండవది అర్థవాదము. అది నాలుగు విధములుగ నుండును. 1. స్తుతి, 2 నింద, ౩. పరకృతి, 4. పురాకల్పము.

1. స్తుతి:—ఫలమును జెప్పి పదార్థముల గుణములను వర్ణించుట. అందువలన మానవులకు నుత్తమకర్మముల నొనర్చుట యందును, మంచి గుణములను గ్రహించుటలోను శ్రద్ధకలుగును.

2. నింద:—చెడు ఫలములను వర్ణించి చెడు కర్మములను జేయుటలో గల దోషముల నెన్నుటవలన వానిని చేయకుందురు.

౩. పరకృతి:—ఇతరుడు చేసిన పనిని చెప్పుట. కొండొక చోరుడు చెడుపని చేసినందున నతనికి దండన లభించినది. ఒక సాధువు మంచి పని చేసినందున నతనికి ప్రతిష్ఠ కలిగినది.

4. పురాకల్పము:—పూర్వము జరిగిన వృత్తము. జనకుని సభలో యాజ్ఞవల్క్యుడు, గార్గి, శాకల్యుడు మున్నగువారు చేరి పరస్పర ప్రశ్నోత్తర రూపమున సంవాదమొనర్చిరి. ఇట్టి యితిహాసములు పురాకల్ప మనబడును.

పూ: పరకృతిని, పురాకల్పమును అర్థవాదమని యేల చెప్పుదురు?

ఉ: వీనిలోగూడ స్తుతి, నిందలకు సంబంధించిన వాక్యము లుండును. కొండొక మంచి విషయమున ప్రవృత్తి నొనర్చుటకు విధాన ముండును.

౪, బ్రాహ్మణ వాక్యములందలి మూడవ విధము — అనువాదము:— పూర్వము విధించినదానిని స్మరించుటయు, మరల చెప్పుటయు అనువాదమనబడును. ఈ యనువాదము రెండు రకములు. ఒకటి శబ్దమునకు సంబంధించినది — రెండవది అర్థమునకు సంబంధించినది. 'అతడు విద్య నేర్వవలెను' ఇది శబ్దానువాదము. ఇందు విధి వాక్యములోని శబ్దములే

మరల చెప్పబడెను. 'విద్య నేర్చినందున జ్ఞానము కలుగును' దీని స్థా నువాద మందును. ఇందు శబ్దములు మరి చెప్పిన వాక్యములోని యర్థము మరి కొన్ని శబ్దములతో చెప్పబడినది.

ఒక విషయమును ప్రతిజ్ఞ చేసి, అది నిరూపించుటకు - హేతువు, ఉదా హరణము, ఉపనయము, నిగమనము చెప్పి వివరింపవలసినపుడు కూడ అను వాదము చేయనగును. ప్రతిజ్ఞ :—'పరమేశ్వరుడు—నిత్యుడు.' హేతువు — 'వినాశరహితుడగుటవలన.' ఉదాహరణము :— 'ఆకాశము వలె.' ఉపనయము :— ఎట్లు ఆకాశము నిత్యత్వధర్మమును సాధించు వినాశ రహితత్వ మనెడి ధర్మముతో కూడి యున్నదో యట్లే పరమేశ్వరుడు కూడ. పై నాలిగింటిని (ప్రతిజ్ఞా హేతూదాహరణోపనయములు) క్రమ ముగానుచ్చరించి, పిమ్మట (సాధ్యాధికరణము) నందు వానిని బాగుగ సమ న్వయపఱచి చెప్పుట నిగమన మనబడును. 'అందువలన పరమేశ్వరుడు కూడ వినాశ రహితుడై నందున-ఆకాశము వలె నిత్యుడు.' ఇదియే నిగమనము. ఈ ప్రయోగమునం దేయే శబ్దములు, అర్థములు రెండవపర్యాయ ముచ్చ రింపబడినవో, ఆలోచింపబడినవో వానిని అనువాద మందురు. ఇయ్యది బ్రాహ్మణ గ్రంథములలో బాగుగ వ్రాయబడినది. అందువలనను బ్రాహ్మణ గ్రంథములు ఇతిహాసాది నామములతో చెప్పబడునని గ్రహింపనగును. వీనిలో ఇతిహాసము, పురాణము, కల్పము, గాథ, నారాశంసము ననునీ యైదు విధములగు కథలన్నియు సరిగా వ్రాసియున్నవి. భాగవతా దులలో నబద్ధపు కథలు మిక్కిలిగ నున్నవి. సత్యకథలు లేవు. కావున వాని నితిహాసము లనరాదు. వాత్స్యాయనముని, ఇతిహాసమున కిట్లు లక్షణము కూడ చెప్పియున్నాడు :—

'ఏ విషయములు పరంపరగా వినుచున్నామో, వేనిని చెప్పిన వ్యక్తులు 'ఫలానా' అని నిశ్చితముగ జెప్పజాలమో. కాని, యేవి సత్యములో యవియే యితిహాస మనబడును.

అందువలననే యితిహాసము శబ్దప్రమాణాంతర్గత మౌచున్నది. శబ్ద ప్రమాణము, ఇతిహాసము రెండును సత్యములే. కావున భాగవతాది గ్రంథములలో నట్టి సత్యము లేనందున నవి యితిహాసములు కావు.

సం॥ అన్యచ్చ - బ్రాహ్మణాని తు వేదవ్యాఖ్యానాన్యేవ సంతి. నైవ వేదాఖ్యానీతి.
పూ: కుతః?

ఉ: 'ఇషేత్వోర్జేత్వేతి.' శత. ౧-౬. ఇత్యాదీని మంత్రప్రతీకాని కృత్వా. బ్రాహ్మణేషు వేదానాం వ్యాఖ్యానకరణాత్.

తె॥ బ్రాహ్మణ గ్రంథములు వేదవ్యాఖ్యానములే కాని వేద (నామక) ములు కావు. కారణ మేమన: (ఇషేత్వోర్జేత్వేతి) 'ఇషే త్వా' 'ఊర్జే త్వా' అని వేదమంత్రములలోని పదములు గ్రహించి వానికి వ్యాఖ్యానము చేసి యున్నందున నవి వ్యాఖ్యాన గ్రంథములే యగును: మూల వేదములు కావు. మంత్రభాగమున నెక్కడను బ్రాహ్మణ గ్రంథవాక్యములలోని పదములు ప్రతీకగా గ్రహించి, వాని కర్థము చెప్పుట జూడ నేరము. దీనింబట్టి ఈశ్వరోక్తములు — మంత్రభాగములే యనియు — అవియె సంహితలు, వేదములు ననబడుననియు స్పష్టమగుచున్నది. బ్రాహ్మణములు వేదములు కావు.

సం॥ అన్యచ్చ మహాభాష్యేఽపి—

'కేషాం శబ్దానామ్' లౌకికానాం వైదికానాం చ; తత్ర లౌకికాస్తావత్-గౌ రశ్వః పురుషో హస్తీ శకునిర్ మృగో బ్రాహ్మణ ఇతి. వైదికాః ఖల్వపి:— 'శన్నో దేవీ రభిష్టయే', 'ఇషేత్వోర్జేత్వా', 'అగ్నిమీడే పురోహితమ్'. 'అగ్న ఆయాహి వీతయే' ఇతి.

యది బ్రాహ్మణగ్రంథానామపి వేదసంజ్ఞా అభీష్టాఽభూత్, తర్హి తేషాము దాహరణమగాత్. అత ఏవ మహాభాష్యకారేణ మంత్రభాగస్యైవ వేద సంజ్ఞాంమత్వా. ప్రథమమంత్రప్రతీకాని వైదికేషు శబ్దేషూదాహృతాని. కింతు, గౌరశ్వ ఇత్యాదీని లౌకికోదాహరణాని దత్తాని తాని బ్రాహ్మణాది గ్రంథేష్వేవ ఘటంతే.

పూ: కుతః?

ఉ: తేష్వీదృశ శబ్దపాఠవ్యవహారదర్శనాత్.

(౧) 'ద్వితీయా బ్రాహ్మణే.' అ. ౨-౩-౬౦,

(౨) 'చతుర్థ్యర్థే బహులం ఛందసి.' అ. ౨-౩౬౨,

(౩) 'పురాణప్రోక్తేషు బ్రాహ్మణ కల్పేషు.' అ. ౪-౩-౧౦౫

ఇత్యష్టాధ్యాయ్యాం సూత్రాణి.

అత్రాపి పాణిన్యాచార్యైర్ వేదబ్రాహ్మణయోర్ (నామ) భేదేనైవ ప్రతిపాదితమ్. తద్యథా:—

పురాణైః ప్రాచీనైర్ బ్రహ్మర్షిభిః ప్రోక్తా బ్రాహ్మణకల్పగ్రంథా వేదవ్యాఖ్యానాః సంతి. అత ఏవైతేషాం పురాణేతిహాససంజ్ఞా కృతాఽస్తి. యద్యత్ర ఛందో బ్రాహ్మణయోర్ వేదసంజ్ఞాఽభీష్టా భవేత్తర్హి 'చతుర్థ్యర్థే బహులం ఛందసీ'తి ఛందోగ్రహణం వ్యర్థం స్యాత్.

పూ: కుతః?

ఉ: 'ద్వితీయా బ్రాహ్మణే' ఇతి బ్రాహ్మణశబ్దస్య ప్రకృతత్వాత్, అతో విజ్ఞాయతే— న బ్రాహ్మణగ్రంథానాం వేదసంజ్ఞాఽస్తీతి.

పూ: అతః కిం సిద్ధమ్?

ఉ: బ్రహ్మేతి బ్రాహ్మణానాం నామాస్తి. అత్ర ప్రమాణమ్. 'బ్రహ్మ వై బ్రాహ్మణః, క్షత్రం రాజన్యః.' శత. ౧-౩-౧.

"సమానార్థ వేతౌ వృషశబ్దో వృషన్ శబ్దశ్చ,
బ్రహ్మన్ శబ్దో బ్రాహ్మణశబ్దశ్చ" ఇతి వ్యాకరణమహాభాష్యే.
అ. ౩. పా. ౧. ఆ. ౧.

"చతుర్వేదవిద్భిర్ బ్రహ్మభిర్ బ్రాహ్మణైర్ మహర్షిభిః
ప్రోక్తాని యాని వేదవ్యాఖ్యానాని తాని బ్రాహ్మణాని."

అన్యచ్చ:— కాత్యాయనేనాపి బ్రహ్మణా వేదేన సహచారిత్వాత్ సహచారోపాధిం మత్వా బ్రాహ్మణానాం వేదసంజ్ఞా సంమతేతి విజ్ఞాయతే. ఏవమపి న సమ్యగస్తి.

పూ: కుతః?

ఉ: ఏవం తేనానుక్తత్వాదతోఽనైర్ ఋషిభిః అగృహీతత్వాత్. అనేనాపి న బ్రాహ్మణానాం వేదసంజ్ఞా భవితు మర్హతీతి. ఇత్యాది బహుభిః ప్రమాణైర్ మంత్రాణామేవ వేదసంజ్ఞా, న బ్రాహ్మణగ్రంథానామితి సిద్ధమ్.

తె॥ వ్యాకరణ మహాభాష్యప్రమాణమును బట్టియు బ్రాహ్మణములు వేదములు కావని తెలియుచున్నది. మహాభాష్యమునందు లోకవేదములకు సంబంధించిన భిన్న భిన్న ఉదాహరణములు చూపబడినవి. 'గౌరశ్వః' అను పదములు లౌకికములనియు, 'శన్నో దేవీ రభిష్టయ' అను మంత్రములు వైదికములనియు నం దుదాహరింపబడినవి. వైదికశబ్దముల కుదాహరణములుగా నిచ్చిన వాక్యములలో బ్రాహ్మణగ్రంథపు వాక్య మొక్కటియు లేదు. 'గౌః అశ్వః' అను లౌకిక పదముల కిచ్చిన యుదాహరణములే బ్రాహ్మణ గ్రంథములకును నీయబడినవి. కారణ మేమన? వానిలో నట్లే యున్నది. అందువలన బ్రాహ్మణములకు వేదనామము లేదు.

'ఛందస్సు', 'బ్రాహ్మణము' నను వానికి రెంటికి వేదసంజ్ఞ యిష్టమగు పక్షమున, పాణినిమునిచే రచియింపబడిన 'చతుర్థ్యర్థే బహులం ఛందసి' అను సూత్రమునందు 'ఛందసి' అను పదము చేర్పనక్కరలేదు. కారణ మడుగుదురేని, వినుడు – ఆ సూత్రమునకు పూర్వపు సూత్రమునందు 'ద్వితీయా బ్రాహ్మణే' అని బ్రాహ్మణ శబ్దమున్నది. ఆ శబ్దము 'చతుర్థ్యర్థే బహులమ్' అను సూత్రమునం దనువర్తించును. 'ఛందసి' అను పదము బ్రాహ్మణ పదమునకు పర్యాయము కాబట్టి, మరల 'ఛందసి' అని సూత్రమున చేర్పవలసిన పని యేమున్నది? చేర్పబడినది కావున బ్రాహ్మణము, ఛందస్సు, నను రెండుపదములు పర్యాయములు కావని స్పష్టమగుచున్నది. కావున బ్రాహ్మణములు – వేదములు, ఛందస్సులు కావని సిద్ధమగుచున్నది.

'పురాణప్రోక్తేషు' అను నిట్టి పాణినిముని ప్రయోగముల ననుసరించి పురాణ – ప్రాచీన బ్రహ్మాది ఋషులచే చెప్పబడిన (ప్రోక్తములు) బ్రాహ్మణ కల్పాది గ్రంథములు వేదవ్యాఖ్యానములనియే తెలియుచున్నది. కావున నీ బ్రాహ్మణ గ్రంథములకే పురాణములు, ఇతిహాసములు—అను నామము వర్తించును.

పూ: దీనివలన నేమి సిద్ధించును?

ఉ: బ్రహ్మ యని బ్రాహ్మణునకు నామము. కావున బ్రహ్మాది వేద విదులయిన మహర్షులచే వ్రాయబడిన నై తరేయ శతపథాది బ్రాహ్మణములు వేదవ్యాఖ్యానములని దీనివలన సిద్ధమగుచున్నది.

శతపథమున 'బ్రహ్మ' శబ్దమునకు బ్రాహ్మణుడనియు, 'ఋక్' శబ్దమునకు రాజన్యుడనియు వ్రాయబడినది. ఇట్లే వ్యాకరణ మహాభాష్యమునందును 'వృషన్, వృష' శబ్దములు: బ్రహ్మ, బ్రాహ్మణ శబ్దములు సమానార్థకములనియు వ్రాయబడియున్నది.

సహచారోపాధిలక్షణ ననుసరించి-వేదములకు బ్రాహ్మణములు సహచరితములై నందున కాత్యాయనుడు మంత్రబ్రాహ్మణములు రెండును వేదములే యని చెప్పినాడనుటయు తగదు. (సహచారోపాధిలక్షణకు ఉదాహరణము:—ఒకడు మరియొకనితో 'ఆ దండమునకు భోజనము పెట్టుము' అనిన, అది వినిన వ్యక్తి దండము - కఱ్ఱ - భోజనము చేయలేదు; కావున దండము పట్టుకొనిన వ్యక్తికి భోజనము పెట్టుము' అని చెప్పినట్లు గ్రహించియట్లు చేయును.) బ్రాహ్మణములు వేదసంజ్ఞ కలవిగా జెప్పుట కీ 'లక్షణ' యుపయోగింపదని యభిప్రాయము.

పూ: ఎందువలన?

ఉ: సహచారోపాధిలక్షణతో బ్రాహ్మణములకు వేదసంజ్ఞ కలిగినదని కాత్యాయనుడు కూడ చెప్పలేదు. ఇతర ఋషులలో నొక్కరు కూడ బ్రాహ్మణములకు వేదనామమున్నట్లు చెప్పియుండను లేదు. కాబట్టి బ్రాహ్మణములు వేదములు కావు. ఇట్లనేక ప్రమాణములఁ మూలమున మంత్రభాగములే వేదములనియు, బ్రాహ్మణములు వేదములు కావనియు నిశ్చితమగుచున్నది.

సం॥ పూ: కించ భోః! బ్రాహ్మణగ్రంథానామపి వేదవత్ప్రామాణ్యం కర్తవ్యమ్. ఆహోస్విన్నేతి?

ఉ: అత్ర బ్రూమః. నైతేషాం వేదవత్ ప్రామాణ్యం కర్తుం యోగ్యమస్తి.

పూ: కుతః?

ఉ: ఈశ్వరోక్తాభావాత్, తదనుకూలతయైవ ప్రమాణార్హత్వాచ్చేతి. పరంతు, సంతి తాని పరతః ప్రమాణయోగ్యాన్యేవేతి

ఇతి వేదసంజ్ఞావిచారః

తె॥ ప్ర: వేదములవలె బ్రాహ్మణములు కూడ తుల్యప్రమాణములేనా?

ఉ: బ్రాహ్మణములు వేదములకు తుల్యప్రమాణములు కావు. కారణమేమి? అన; అవి ఈశ్వరోక్తములు కావు. కావున వేదానుకూలముగ నున్నంతవరకు నవి ప్రమాణములగును. కాని, అవి స్వతఃప్రమాణములు కావు. పరతఃప్రమాణములని యెంచవలెను, బ్రాహ్మణములు వేదమునకు విరుద్ధముగా జెప్పు తావున, వేదములే ప్రమాణముఁగును. బ్రాహ్మణములు కావు.

వేదసంజ్ఞావిచారము సమాప్తము.

అథ బ్రహ్మవిద్యా విషయః

—****—

సం॥ పూ: వేదేషు సర్వా విద్యాః సన్త్యాహోస్విన్నేతి?

ఉ: అత్రోచ్యతే—సర్వాః సన్తి మూలోద్దేశతః. తత్రాదిమా బ్రహ్మ విద్యా సంక్షేపతః ప్రకాశ్యతే—

"తమీశానం జగతస్తస్థుషస్పతిం ధియం జిన్వమవసే హూమహే వయం. పూషానో యథా వేదసామస వృధే రక్షితా పాయు రదబ్ధః స్వస్తయే." ౧

ఋ. ౧. ౬—౧౩-౪.

"తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః.

దివీవ చక్షు రాతతమ్." ౨ ఋ. ౧. ౨౨-౨౦.

అనయోరర్థః:—(తమీశానమ్) ఈష్టేఽసావీశానః. సర్వజగత్కర్తా, (జగతస్తస్థుషస్పతిమ్) జగతో జంగమస్య, తస్థుషః స్థావరస్య చ పతిః స్వామీ, (ధియం జిన్వమ్) యో బుద్ధే స్తృప్తికర్తా, (అవసే హూమహే వయం) తమవసే రక్షణాయ, వయం హూమహే—ఆహ్వయామః, (పూషా) సృష్టికర్తా, (నః) స ఏవాఽస్మాకం పుష్టికారకోఽస్తి, (యథా వేదసామసద్ వృధే) సో పరమేశ్వరః యథా యేన ప్రకారేణ వేదసాం విద్యా సువర్ణాదీనాం ధనానాం వృధే వర్ధనాయ భవానస్తి, తథైవ కృపయా, (రక్షితాఽసత్) రక్షకోఽస్తు, (ఏవం పాయు రదబ్ధః స్వస్తయే) అస్మాకం రక్షణే స్వస్తయే సర్వసుఖాయ, (అదబ్ధః) అనలసః సన్ పాలనకర్తా సదైవాస్తు.

(తద్విష్ణోరితి) మంత్రస్యార్థో వేదవిషయప్రకరణే విజ్ఞానకాండే గదితః, తత్రద్రష్టవ్యః.

తె॥ పూ: వేదములందు సర్వవిద్యలు నున్నవా లేవా?

ఉ: మూలరూపమున నన్నియు నున్నవి. ప్రపంచమున గల సత్య విద్యలన్నియు వేదములనుండియే వెలువడినవి. వానిలో మొదట బ్రహ్మ విద్యను గూర్చి సంక్షేపముగ నిట వ్రాయుచున్నాము.

"తమీశాన మంత్రార్థము:— (తమీశానం) సర్వజగత్కర్త యై, (జగతః తస్థుషః పతిం) చరాచరాత్మక జగత్తును పాలించు, (ధియం జిష్వమ్) మానవబుద్ధి నానందముచే నింపువాడును గాను నా పరమేశ్వరుని, (అవసే హూమహే) రక్షణకొఱకు మన మాహ్వానించుచున్నాము, ప్రార్థించు చున్నాము. (పూషా నః) అతడు మన పోషణకర్త, (యథా వేదసామసద్ వృధే) ఓ పరమేశ్వర! నీవు కృపతో మా సర్వవిద్యలను, సువర్ణాదిధనము లను నెట్లు వర్ధిల్లజేయుదువో యట్లే, (రక్షితా) ఎల్లరకు రక్షకుడవు గమ్ము, (పాయు రదబ్ధః స్వస్తయే) నీవెట్లు మమ్ములను రక్షించుచున్నావో, అట్లే యనఁగుడవై సర్వసుఖములను ప్రసాదింపుము.

(తద్విష్ణోః) అను నీ మంత్రమున కర్థము వేదవిషయప్రకరణమున బాగుగ వివరింపబడినది. అక్కడ జూడవచ్చును.

సం॥ "పరీత్య భూతాని, పరీత్య లోకాన్, పరీత్య సర్వాః, ప్రదిశో దిశశ్చ. ఉపస్థాయ ప్రథమజామృతస్యాత్మనాత్మన మభిసంవివేశ." ౩.

యజు. ౩౨-౧౧.

(పరీత్య) యః పరమేశ్వరో, భూతాన్యాకాశాదీని పరీత్య సర్వతోఽభి వ్యాప్య. సూర్యాదీన్ లోకాన్ పరీత్య, పూర్వాది దిశః పరీత్య, ఆగ్నేయాది ప్రదిశశ్చ పరీత్య, పరితః సర్వతః, ఇత్వా ప్రాప్య, విదిత్వా చ, (ఉప స్థాయ) యః స్వసామర్థస్యాప్యాత్మాస్తి. యశ్చ ప్రథమాని సూక్ష్మభూతాని జనయతి, తం పరమానందస్వరూపం మోక్షాఖ్యం పరమేశ్వరం, యో జీవః, ఆత్మనా స్వసామర్థ్యేనాంతఃకరణేనోపస్థాయ తమేవోపగతో భూత్వా, విదిత్వా, చాభిసంవిశేశ—ఆభిముఖ్యేన సమ్యక్ ప్రాప్య, స ఏవ మోక్షాఖ్యం సుఖమనుభవతీతి.

తె॥ (పరీత్య...) ఆకాశాది పంచభూతములందును, సూర్యాదిలోకములలోను, పూర్వాది దిక్కులందును, ఆగ్నేయాది దిక్కోణములందును పరమేశ్వరుడు నిరంతరము వ్యాపించియున్నాడు. ప్రత్యణువు నతనితో నిండియున్నది. అతడు సర్వము నెరుగును. (బుతస్య....) ఎవడు తన సామర్థ్యమునకు దానే యాత్మయో, (ప్రథమజాం) ఎవడు కల్పారంభమున సృష్టి నొనరించునో, ఆ ఆనందస్వరూపుడగు పరమేశ్వరుని తన మనస్సు-సామర్థ్యముతో సరిగా నెరుగు జీవుడే యతనిని బొందును. (అభిసంవివేశ) ఎల్లపుడు మోక్ష సుఖము ననుభవించును.

సం॥ "మహద్యక్షం భువనస్య మధ్యే తపసి క్రాంతం సలిలస్య పృష్ఠే.
తస్మిఞ్ఛ్రయంతే య ఉ కే చ దేవా వృక్షస్య స్కంధః పరిత ఇవ శాఖాః." ౪.

అథర్వ. ౧౦, ౭౭–౪–౩౪.

(మహద్యక్షం....) యన్మహత్ సర్వేభ్యో మహత్తరం యక్షం సర్వ మనుష్యైః పూజ్యం, (భువనస్య) సర్వసంసారస్య. (మధ్యే) పరిపూర్ణం, (తపసి క్రాంతం) విజ్ఞానే వృద్ధం. (సలిలస్య) అంతరిక్షస్య కారణరూపేణ కార్యస్య ప్రలయానంతరం. (పృష్ఠే) పశ్చాత్ స్థితమస్తి. తదేవ బ్రహ్మ విజ్ఞేయమ్. (తస్మిన్ శ్రయ) తస్మిన్ బ్రహ్మణి, యే కే చాపి దేవా త్రయ స్త్రింశద్ వస్వాదయః, తే సర్వే తదాధారేణైవ తిష్ఠంతి. కస్య కా ఇవ, (వృక్షస్య స్కంధః) వృక్షస్య స్కంధే పరితః సర్వతో లగ్నాః శాఖా ఇవ.

తె॥ (మహద్యక్షం) బ్రహ్మము అన్నింటికంటెను పెద్దది. అది మానవుల కందరికి పూజ్యము. (భువనస్య...) లోకముల కన్నింటికి మధ్యనుండి యుపాసింపదగియున్నది. (తపసి క్రాంతం) విజ్ఞానాది గుణములలో నన్నింటికంటె పెద్దది. (సలిలస్య పృష్ఠే) అంతరిక్ష - ఆకాశమునకుగూడ నాధారమై, అందే వ్యాపకమై, తరువాత జగత్తు ప్రళయమైన తదుపరి కూడ నిత్యమై, నిర్వికారమై యుండును. (తస్మిన్ శ్రయంతే....) అతని యాశ్రయముననే పూర్వము చెప్పబడిన వస్వాది ముప్పదిమూడు దేవతలు నున్నవి. (వృక్షస్య స్కంధః పరితః శాఖాః) మొదట భూమినుండి యంకుర ముద్భవించి, అదియే స్థూలమై స్కంధ మనబడి, క్రమముగ శాఖల కాధారమగును. ఇట్లే సమస్త బ్రహ్మాండమున కాధారము పర మేశ్వరుడగును.

సం॥ "న ద్వితీయో న తృతీయ శ్చతుర్థో నాప్యుచ్యతే." ౫
"న పంచమో, న షష్ఠః సప్తమో నాప్యుచ్యతే." ౬
"నాష్టమో, న నవమో దశమో నాప్యుచ్యతే." ౭
"తదిదం నిగతం సహః న ఏష ఏక ఏకవృ దేక ఏవ." ౮
"సర్వే అస్మిన్ దేవా ఏకవృతో భవంతి," ౯

అథర్వ. ౧౩–౪–౧౬. ౧౭, ౧౮, ౨౦, ౨౧

(ద్వితీయ....) ఏతై ర్మంత్రైరిదం విజ్ఞాయతే–"పరమేశ్వర ఏక ఏవా స్తీతి. నైవాతో భిన్నః కశ్చిదపి ద్వితీయః తృతీయః చతుర్థః," ౫

"పంచమః, షష్ఠః, సప్తమః." ౬

"అష్టమో నవమో దశమశ్చేశ్వరో విద్యతే." ౭

యతో నవభిర్ నకారైర్ ద్విత్వసంఖ్యా మారభ్య శూన్య పర్యంతే నైక మీశ్వరం విధాయ అస్మాద్భిన్నేశ్వరభావస్యాతిశయతయా నిషేధో వేదేషు కృతోఽస్తి; అతో ద్వితీయస్యోపాసన మత్యంతం నిషిధ్యతే. సర్వాంత ర్యామితయా ప్రాప్తః సన్ జడం చేతనం చ ద్వివిధం సర్వం జగత్ న ఏవ ఒశ్యతి, నాస్య కశ్చిద్ ద్రిష్టాస్తి. న చాయం కస్యాపి దృశ్యో భవితు మర్హతి.

యేనేదం జగద్వ్యాప్తం, తమేవం పరమేశ్వరమిదం సకలం జగదపి (నిగతం) నిశ్చితం ప్రాప్తమస్తి, వ్యాపకాద్ వ్యాప్యస్య సంయోగసంబంధ త్వాత్. (సహాః) యతః సర్వం సహతే, తస్మాత్ స ఏవైక ఇష సహోఽస్తి. స ఖల్వేక ఏవ వర్తతే. న కశ్చిద్ ద్వితీయ స్తదధిక స్తత్తుల్యో వాఽస్తి. ఏకశబ్దస్య త్రిర్ గ్రహణాత్ అతః సజాతీయ-విజాతీయ-స్వగతభేదరాహిత్య మీశ్వరే వర్తత ఏవ, ద్వితీయేశ్వర స్యాత్యంతనిషేధాత్.

పూ: కస్మాత్?

ఉ: ఏక వృదేక ఏవేత్యుక్తత్వాత్. స ఏష ఏక ఏకవృత్. ఏకేన చేతనమాత్రేణ వస్తునైవ వర్తతే. పునరేక ఏవాసహాయః సన్, య ఇదం సకలం జగద్ రచయిత్వా ధారయతీత్యాదివిశేషణయుక్తోఽస్తి. తస్య సర్వ శక్తిమత్వాత్. ౮

అస్మిన్ సర్వశక్తిమతి పరమాత్మని, సర్వే దేవా పూర్వోక్తా వస్వాదయ ఏకవృత ఏకాధికరణా ఏవ భవంతి, అర్థాత్ ప్రళయానంతరమపి తత్ సామర్థ్యం ప్రాప్యైకకారణవృత్తయో భవంతి. ౯

ఏవం విధా శ్చాన్యేఽపి బ్రహ్మవిద్యాప్రతిపాదకాః "న పర్యగా చ్ఛుక్ర మకాయ" మిత్యాదయో మంత్రా వేదేషు బహవః సంతి. గ్రంథాధిక్య భియా నాత్ర లిఖ్యంతే. కింతు యత్ర యత్ర వేదేషు తే మంత్రాః సంతి, తత్తద్ భాష్యకరణావసరే తత్ర తత్రార్థ మనుహరిష్యామ ఇతి.

ఇతి బ్రహ్మవిద్యా విషయవిచారః

తె॥ (న ద్వితీయో న....) ఈ మంత్రము లన్నింటి మూలమున, 'పరమేశ్వరు డొక్కడే. అతనికి భిన్నముగ రెండవవాడు, మూడవవాడు, నాల్గవవాడు నవదగు పరమేశ్వరు డెవడును లేడు' అని నిశ్చితమగుచున్నది. ౩

(న పంచమో న...) ఐదవవాడుగానీ, ఆరవవాడు గానీ, ఏడవవాడు కానీ ఈశ్వరు డనబడువాడు లేడు. ౬

(నాష్టమో న...) ఎనిమిదవ, తొమ్మిదవ, పదవవాడు ఈశ్వరుడన దగినవా డింకొకడు లేడు. ౯

"ఈ మంత్రములలో, రెండుమొదలు పదివరకు గల సంఖ్యను లెక్కించి, ఒక్కనికిమించి మరియొక యీశ్వరుడు లేడని నిషేధింపబడినది, సర్వ సంఖ్యలకు మూలము-ఒకటి (౧)యను సంఖ్యయే యని దీని యభిప్రాయము. ఆ యొకటితోనే రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది (౧, ౨, ౩, ౪, ౫, ౬, ౭, ౮, ౯) సంఖ్య లేర్పడుచున్నవి, ఒకటికి తరువాత సున్న పెట్టిన (౧౦) పది యగును. ఈ సంఖ్యలతో నీశ్వరు డొక్కడే యనియు, వేదములం దింకొక యీశ్వరుడు వర్ణింపబడ లేదనియు నిర్ణయింపబడినది. భగవంతుని యేకత్వమునందును భేదము లేదు. అతడు శూన్యుడును కాడు. అందువలన నతనిని విడిచి యన్యు నుపాసింపరాదనియు నిషేధింపబడినది. అతడు సచ్చిదానందాది లక్షణ యుక్తుడు; ఏకరసుడు. అతడే యెల్లపుడు సమస్తజగత్తునందును పరి పూర్ణుడై యున్నాడు. జడ—చేతనాత్మకమగు నీ జగత్తు నీక్షించును. అతనిని జూచు ద్రష్టలేడు. అతడు స్వయముగ నెవరికిని దృశ్యుడును గాడు. ౯

సంపూర్ణవిశ్వమునందు వ్యాపకుడై యున్న పరమేశ్వరున కీ జగత్తం తయు (నిగతం) నిశ్చితము ప్రాప్తమై యున్నది. వ్యాపకముతో వ్యాప్య మునకు సంయోగసంబంధ ముండును. (సహాः) పరమేశ్వరుడు సర్వము సహించును. కావున నతడు 'సహుడు' అనబడును. అత డొక్కడే. అతనికి తుల్యుడుకానీ, అతనికంటె నధికుడుకానీ మరియొకడు లేడు. ఈ మంత్రమున 'ఏకः = ఒక్కడు.' ఒక్కడు అను పదము మూడు పర్యాయములు ప్రయోగింపబడినది. కావున పరమేశ్వరు డొక్కడే యని తెలియుచున్నది. 1. అతనిలో సజాతీయభేదము లేదు. అతని

వంటి పదార్థ మింకొకటి లేదు. 2. అతనిలో విజాతీయభేదమును లేదు. అతనికంటె నెక్కుడు సామర్థ్యము గల పరమేశ్వరుడుకానీ, అతనికంటె తక్కువ సామర్థ్యముగల పరమేశ్వరుడుకానీ లేడు. 3. అతనిలో స్వగత భేదముకూడ లేదు. అతనిని ఖండించి విభజించుటకు వీలులేదు - అతడేక రసుడు.

ప్ర: ఎందువలన?

ఉ: మంత్రమున 'ఏకవృ దేక ఏవ' అని యున్నది. అది యొక చేతనము మాత్రమే. ఆ పరమేశ్వరుడు పృథివ్యాది సమస్త లోకములను సృష్టించి, తన సామర్థ్యముతో ధరించియున్నాడు. అతడు తన సృష్టి రచనాదికార్యమున నితర సహాయ మపేక్షింపడు. అతడు సర్వశక్తి మంతుడు.

(సర్వే అస్మిన్) ఆ పరమాత్ముని సామర్థ్యమునందే వస్వాది సర్వదేవతలు — పృథివ్యాది సర్వలోకములు — నిలిచియున్నవి. ప్రళయమునందును నతని సామర్థ్యమునందే సూక్ష్మరూపమున నుండును.

ఇట్టి మంత్రములు వేదములందు పెక్కు కలవు. ఇక్కడ వానినన్నింటిని వ్రాయనవసరములేదు. భాష్యమున నాయా స్థలములందు వాని కర్థములు వ్రాయబడును, ఇక్కడ వ్రాసిన గ్రంథము విస్తారమగును.

బ్రహ్మవిద్యావిషయ విచారము సమాప్తము.

అథ వేదోక్త ధర్మ విషయః

(సంక్షేపతః ప్రకాశ్యతే)

—****—

సం॥ "సం గచ్ఛధ్వం సం వదధ్వం సం వో మనాంసి జానతామ్,
దేవా భాగం యథా పూర్వే సంజానానా ఉపాసతే." ౧

(ఋ. అ. ౮. ౮-౪౯-౩.)

(సం గచ్ఛధ్వం) ఈశ్వరోఽభివదతి-"హే మనుష్యాః! మయోక్తం న్యాయ్యం పక్షపాతరహితం సత్యలక్షణోజ్జ్వలం ధర్మం యూయం సం గచ్ఛధ్వం—సమ్యక్ ప్రాప్నుత-అర్థాత్ తత్ ప్రాప్త్యర్థం సర్వం విరోధం విహాయ పరస్పరం సంగతా భవత. యేన యుష్మాకముత్తమం సుఖం సర్వదా వర్ధేత. సర్వచుఃఖనాశశ్చ భవేత్. (సంవదధ్వం) సంగతా భూత్వా పరస్పరం జల్పవితండాదివిరుద్ధవాదం విహాయ సంప్రీత్యా ప్రశ్నోత్తర విధానేన సంవాదం కురుత. యతో యుష్మాసు సమ్యక్ సత్యవిద్యా ద్యుత్తమగుణాః సదా వర్ధేరన్. (సం వో మనాంసి జానతామ్) యూయం జానంతో విజ్ఞానవంతో భవత. జానతాం వో యుష్మాకం మనాంసి యథా జ్ఞానవంతి భవేయు స్తథా సమ్యక్ పురుషార్థం కురుత. అర్థాత్ యేన యుష్మన్మనాంసి సదానందియుక్తాని స్యు స్తథా ప్రయతధ్వమ్. యుష్మాభి ర్ధర్మ ఏవ నేవనీయో నాధర్మశ్చేత్యత్ర దృష్టాన్త ఉచ్యతే. (దేవా భాగం యథా) యథా పూర్వే సంజానానా యే సమ్యగ్ జ్ఞానవంతో దేవా విద్వాంసః ఆప్తాః పక్షపాతరహితం ఈశ్వరధర్మోపదేశప్రియా శ్చాసన్, యుష్మత్ పూర్వం విద్యామధీత్య వర్తంతే, కిం వా యే మృతాస్తే యథా భాగం భజనీయం సర్వశక్తిమదాదిలక్షణ మీశ్వరం మదుక్తం ధర్మం చోపాసతే; తథైవ యుష్మాభిరపి స ఏవ ధర్మ ఉపాసనీయో, యతో వేదప్రతిపాద్యో ధర్మో నిఃశంకతయా విదితశ్చ భవేత్." ౧

తె॥ వేదోక్తపద్ధతిలో ధర్మలక్షణములు వర్ణింతుము.

(సం గచ్ఛధ్వం) పరమేశ్వరుడు మానవుల నుద్దేశించి యీ మంత్రమున ధర్మము నుపదేశించుచున్నాడు-"ఓ మానవులారా! పక్షపాతరహితమును, న్యాయసత్యాచరణములతో గూడినదియు నగు ధర్మమునే గ్రహింపుడు.

దానికి విపరీతముగ నెన్నడు నడువకుడు. దానిని పొందుటకే విరోధము విడిచి పరస్పరసాంగత్యము జేయుడు. అందువలన మీకెల్లపుడు నుత్తమ సుఖము వర్ధిల్లును; దుఃఖము కలుగదు. (సం వదధ్వమ్) జల్పము, వితండ, మున్నగు విరుద్ధవాదములను వదలి పారస్పరిక ప్రేమతో చదివి, చదివించి ప్రశ్నోత్తరపూర్వక సంవాద మొనర్పుడు. అందువలన మీలో సత్యవిద్యాది—ఉత్తమ గుణములు పెంపగును. (సం వో మనాంసి జాన తామ్) మీరు మీ యదార్థజ్ఞానమును నిత్యము పెంచుకొనుడు. మీ మన స్సందువలన ప్రకాశయుక్తమగును. ఇట్లే యెల్లపుడు పురుషార్థ మొనర్పుడు. జ్ఞానులయిన నిత్యానందమున నుండగలరు. మీరు ధర్మమునే సేవింపుడు. అధర్మమును కాదు. ఇందులకు దృష్టాంతము — (దేవా భాగం...) పక్షపాతరహితులు, సమ్యగ్ జ్ఞానయుక్తులు ధర్మాత్ములు నగు విద్వాంసులు-ఈశ్వరప్రియులు, ధర్మోపదేశప్రియులు నైనట్లు మీరు కూడ నా ధర్మము నుపాసింపదగుదురు. అందువలన వేదప్రతిపాద్య ధర్మము మీకు నిఃసందిగ్ధముగ దెలియును — మీకు పూర్వులు — గతించిన వారుకానీ, జీవించియున్న వారుకానీ విద్యాను జదివి, భజనీయుడును, సర్వశక్తిమత్వాది లక్షణయుక్తుడు నగు నీశ్వరు నెట్లు సేవించిరో, నాచే నుపదిష్టధర్మము నెట్లాచరించిరో, అట్లే మీరు నాచరింపుడని భావము, ధర్మజ్ఞానము మువ్విధముల కలుగును. ౧. ధర్మాత్ములైన విద్వాంసుల శిక్షణవలనను, ౨. ఆత్మశుద్ధివలనను, సత్యము నెరుంగు కోరికవలనను, ౩. పరమేశ్వర ప్రసాదితమగు వేదవిద్య నభ్యసించుటవలనను మానవులు సత్యాసత్యములను యథార్థముగ నెరుగగల్గుదురు.

సం॥ "సమానో మంత్రః, సమితిః సమానీ, సమానం మనః సహచిత్తమేషామ్, సమానం మంత్ర, మభిమంత్రయే వః సమానేన వో హవిషా జుహోమి." ౨

ఋ. ౮, ౮-౪౯-౩

(సమానో మంతః) హే మానవాః! వో యుష్మాకం మంత్రోఽర్థాత్మా మీశ్వరమారభ్య పృథివీ పర్యంతానాం గుప్తప్రసిద్ధసామర్థ్యగుణానాం పదార్థానాం భాషణ ముపదేశనం జ్ఞానం వా భవతి యస్మిన్ యేన వా, స మంత్రో విచారో భవితు మర్హతి. తద్యథా—రాజ్ఞో మంత్రీ సత్యాసత్యవివేకకర్తేత్యర్థః, సోఽపి సత్యజ్ఞానఫలః సర్వోపకారకః, సమాన స్తుల్యోఽర్థాద్ విరోధరహిత ఏవ భవతు. యదా బహుభిర్ మనుష్యైర్ మిలిత్వా సందిగ్ధపదార్థానాం

విచారఃకర్తవ్యో భవేత, తదా ప్రథమతఃపృథక్ పృథగస్మి సభాసదాం మతాని భవేయుఃతత్రాపి సర్వేభ్యఃసారం గృహీత్వా యద్యత్ సర్వమనుష్యహిత కారకం సద్గుణలక్షణాన్వితం మతం స్యాత్, తత్తత్సర్వం జ్ఞాత్వైకత్ర కృత్వా నిత్యం సమాచరత. యతఃప్రతిదినం సర్వేషాం మనుష్యాణా ముత్తరో త్తర ముత్తమం సుఖం వర్ధేత. తథా (సమితిఃసమానీ) సమితిఃసామా జిక నియమవ్యవస్థా, అర్థా ద్యా న్యాయప్రచారాఢ్యా సర్వమనుష్యాణాం మాన్య జ్ఞానప్రదా, బ్రహ్మచర్యవిద్యాభ్యాసశుభగుణసాధికా, శిష్టసభయా రాజ్య ప్రబంధా ద్యాహ్లాదితా, పరమార్థవ్యవహారశోధికా, బుద్ధిశరీరబలారోగ్యవర్ధనీ శుభమర్యాదాపి సమానీ సర్వమనుష్యస్వతంత్రదానసుఖవర్ధనాయైకరనైవ కార్యేతి. (సమానం మనఃసహ) మనఃసంకల్పవికల్పాత్మకం, సంకల్పోఽభి లాషేచ్ఛేత్యాది. వికల్పోఽప్రీతిర్ద్వేష ఇత్యాది. శుభగుణాన్ ప్రతిసంకల్పఃఅశుభగుణాన్ ప్రతి వికల్పశ్చ రక్షణీయఃఏతద్ధర్మకం యుష్మాకం మనఃసమాన మన్యోన్య మవిరుద్ధస్వభావమేవాస్తు. యచ్చిత్తం పూర్వప రానుభూతం స్మరణాత్మకం ధర్మేశ్వరచింతనం, తదపి సమానమర్థాత్ సర్వ ప్రాణినాం దుఃఖనాశాయ సుఖవర్ధనాయ చ స్వాత్మవత్ సమ్యక్ పురుషార్థే నైవ కార్యమ్. (సహ) యుష్మాభిఃపరస్పరస్య సుఖోపకారాయైవ సర్వం సామర్థ్యం యోజనీయమ్. (ఏషాం) యే హ్యేషాం సర్వజీవానాం సంగే స్వాత్మవద్వర్తంతే, తాదృశానాంపరోపకారిణాంపరమసుఖదాతృణా ముపరి అహం కృపాలుర్ భూత్వా. (అభిమంత్రయే వఃసహ) యుష్మాన్ పూర్వ పరోక్తం ధర్మమాజ్ఞాపయామి — ఇత్థమేవ సర్వైఃకర్తవ్యమితి. యేన యుష్మాకం మధ్యే నైవ కదాచిద్ సత్యనాశోఽసత్యవృద్ధిశ్చ భవేత్. (సమానేన వోవహవిర్దానం గ్రహణం చ, తదపి సత్యేన ధర్మేణ యుక్త మేవ కార్యమ్. తేన సమానేనైవ హవిషా వో యుష్మాన్ జుహోమి. సత్యధర్మేణ సహైవాహం సదా నియోజయామి. అతో మదుక్త ఏవ ధర్మో మంతవ్యో, నాన్య ఇతి.

తె॥ (సమానో మంత్రఃసహ) ఈశ్వరుడు మొదలు భూమివరకు గల పదార్థములలో గుప్తములు, ప్రసిద్ధములు నగు సామర్థ్యము, గుణములు దేనిమూలమున దెలియబడునో, లేక దేనియం దుపదేశింపబడునో యది మంత్రము — విచా రము — అనబడును. సత్యాసత్యములను వేరుచేసి తెలుపగలవాడు కావు ననే రాజమంత్రియు మంత్రి యనిపించుకొనును. ఓ మానవులార! సత్యా

సత్యములకు సంబంధించిన మీ విచారణ (మంత్రము) జ్ఞానము, ఫలము సత్యములగు గాక! అయ్యది సర్వోపకారకమై, సమానమై, విరోధ రహితమై యుండుగాక! మీరెల్లరు కలిసి యాలోచింపుడు. ఆలోచనలు చేయునపుడు ఎల్లరి మాటలువిని, వానిసారమును గ్రహించి, అందలి ధర్మయుక్తములు, సర్వహిత కారకములు నగు వానిని వేరు చేయుడు. అట్లు చేసి, వానినే ప్రచారము చేయుడు—అట్లే యాచరింపుడు. అందు వలన నెల్లరిసుఖములు క్రమముగా వర్ధిల్లును. (సమితిః సమానీ) మీ సామాజిక నియమవ్యవస్థ సమానమై యుండనగును. సమాజములోని మానవులెల్లరు సమానముగ గౌరవమును బొందవలెను. ఎల్లరకు జ్ఞానము విద్యాభ్యాసము లభించునట్లు ఏర్పాట్లు చేయనగును, బ్రహ్మచర్యా ద్యాశ్రమవ్యవస్థ చెడకుండునట్లు జూడవలెను. శుభకర్మములు జరుగుటకు దగిన యేర్పాట్లుండవలెను, రాజ్యవ్యవస్థయు నుత్తమ మానవులసభ మూలమున జరుగునట్లు చూడవలెను. అందువలన బుద్ధి, శరీరము, బలము, పరాక్రమము మున్నగు గుణములు వర్ధిల్లును. పరమార్థము, వ్యవహారము శుద్ధములై యుండు నుత్తమ మర్యాదయు నెల్లరికి నొకటిగ నుండవలెను. అందువలన మీ శ్రేష్ఠకార్యములన్నియు సఫలములగును. (సమానం మనః సహచిత్తం) మీ సంకల్పవికల్పాత్మకమగు మనస్సులలో కూడ విరోధముండరాదు.

శుభగుణములను బొందవలెనను కోరిక—సంకల్ప మనబడును. దుష్ట గుణములను ద్యజింపవలెనను గోరిక-వికల్పము. మీ చిత్తముకూడ నొకటిగ నుండవలెను. ఎల్ల యర్థములను స్మరించునట్టిదియు, పూర్వపరకర్మములను సరిగా విచారించునదియు, ధర్మమును, ఈశ్వరుని గూర్చి యాలోచించు నదియు చిత్తమనబడును. సర్వప్రాణుల దుఃఖముల నశింపజేయుటకును, సుఖమును జేకూర్చుటకును మీ చిత్తము సమానముగ పురుషార్థమొనర్చునదిగ నుండవలెను. (సహ) మీరు పరస్పరము నొకరి సుఖముకొఱ కింకొకరు పాటుపడవలెను. పరోపకారము చేయ నుద్యుక్తులై యుండవలెను. (ఏషాం) ఇట్లు పరులకెల్లరకు నుపకారము చేయుచు సుఖము నొడగూర్చువారిపై నే నెల్లప్పుడు కృపగలిగియుందును. (సమానం మంత్రమభివర్ణయే వః) నాయీ యాజ్ఞ కనుకూలముగ నడుచు కొనువారి నాశీర్వదింతును; ఆజ్ఞాపింతును. అందువలన వారి సత్యధర్మము వర్ధిల్లును-అసత్యము నశించును.

(సమానేన వో హవిషా జుహోమి) ఓ మానవులారా! మీరొక వస్తువును మరియొకని కిచ్చునపుడును మరియొకనినుండి మీరు గ్రహించునపుడును నది ధర్మయుక్తముగ నుండునట్లు జూడుడు. అందులకు విరుద్ధముగ నెన్నడు వ్యవహరింపకుడు. సత్యముతో మిమ్ములను, మీతో సత్యమును జోడింతునని మీరు నిశ్చయముగ నెరుగుడు. కావున మీరు మానవులు దీనినే ధర్మమని యెరింగి యెల్లపుడు నాచరింపుడు. ఇందుకు భిన్నమైనది యధర్మమనియు నెరుగుడు.

సం॥ "సమానీ వ ఆకూతిః సమానా హృదయాని వః,
సమానమస్తు వో మనో యథా వః సుసహాసతి."

ఋ. ౮, ౮–౪౯–౪.

అస్యాయమభిప్రాయః :—హే మానవాః! వో యుష్మాకం యత్ సర్వసామర్థ్యమస్తి, తద్ధర్మసంబంధే పరస్పర మవిరుద్ధం కృత్వా సర్వైః సుఖం సదా సంవర్ధనీయమస్తి. (సమానీవ) ఆకూతి రధ్యవసాయ ఉత్సాహః ఆప్తరీతిర్ వా, సాపి వో యుష్మాకం పరస్పరోపకారకరణేన సర్వేషాం జనానాం సుఖాయైవ భవతు. యథా మదుపదిష్టస్యాస్య ధర్మస్య విలోపో న స్యా త్తథైవ కార్యమ్. (సమానా హృదయాని వః) వో యుష్మాకం హృదయాని-అర్థాన్మానసాని ప్రేమప్రచురాణి కర్మాణి నిర్వైరాయ సమానాని అవిరుద్ధాన్యేవ సంతు, (సమానమస్తు వో మనః)

అత్ర ప్రమాణమ్ :—

"కామః సంకల్పో విచికిత్సా శ్రద్ధాఽశ్రద్ధా
ధృతి రధృతిర్ హ్రీర్ ధీర్ భీరిత్యేతత్సర్వం
మన ఏవ తస్మాదపి పృష్ఠత ఉపస్పృష్టో మనసా విజానాతి."

శత. ౧౪–౪.

మనసా వివిచ్య పునరనుష్ఠాతవ్యమ్.

(౧) శుభగుణానా మిచ్ఛా-కామః. (౨) తత్ ప్రాప్త్యనుష్ఠానేచ్ఛా-సంకల్పః. (౩) పూర్వం సంశయం కృత్వా, పునర్నిశ్చయకరణేచ్ఛా సంశయో-విచికిత్సా. (౪) ఈశ్వరసత్యధర్మాదిగుణానా ముపర్యత్యంతం విశ్వాసః-శ్రద్ధా. (౫) అనీశ్వరవాద-అధర్మాద్యుపరి సర్వథా హ్యనిశ్చయః-అశ్రద్ధా. (౬) సుఖదుఃఖప్రాప్త్యాపి ఈశ్వర ధర్మాద్యుపరి సదైవ నిశ్చయ

రక్షణం-ధృతిః. (౭) అశుభగుణానా మాచరణం నై వ కార్యమిత్యధైర్యం-అధృతిః. (౮) సత్యధర్మానాచరణేఽసత్యాచరణే మనసః సంకోచో ఘృణా-హ్రీః. (౯) శుభగుణాన్ శీఘ్రం ధారయేదితి ధారణాపతీవృత్తిః-ధీః. (౧౦) అసత్యాచరణాదీశ్వరాజ్ఞాభంగాత్ పాపాచరణా దీశ్వరో నః సర్వత్ర పశ్యతీత్యాది వృత్తిర్-భీః.

ఏతద్ధర్మకం మనో వో యుష్మాకం సమానం తుల్యమస్తు. (యథా వ సుసహాసతి) హే మనుష్యాః! వో యుష్మాకం యథా పరస్పరం సుసహాయేన స్వసతి సమ్యక్ సుఖోన్నతిః స్యాత్తథా సర్వైః ప్రయత్నో విధేయః. సర్వాన్ సుఖినో దృష్ట్వా చిత్తఆహ్లాదః కార్యః. నైవ కంచిదపి దుఃఖితం దృష్ట్వా సుఖం కేనాపి కర్తవ్యమ్. కింతు, యథా సర్వే స్వతంత్రాః సుఖినః స్యుః, తథైవ సర్వైః కార్యమితి.

తె॥ (సమానీవ ఆకూతిః) (ఈశ్వరు డీ మంత్రమున మానవుల నుద్దేశించి యుప దేశించుచున్నాడు.) ఓ మానవులార! మీ సామర్థ్యము నంతటిని ధర్మ ముతో జోడించి సర్వసుఖముల నెల్లపుడు పెంపు జేసికొనుడు. నిశ్చయము, ఉత్సాహము, ధర్మాత్ముల యాచరణము 'ఆకూతి' యనబడును, అట్టి మీ యాకూతి 'మానవులార!' పరస్పరోపకారము కొఅకును, సర్వ జీవుల సుఖము కొఅకును నగు గాక! అందువలన నా యుపదిష్టధర్మము త్యజింపబడకుండును. అట్లు సతతము ప్రయత్నించుచుందురేని, (సమానా హృదయాని వః) మీ హృదయములు – మానసిక వ్యవహారములన్ని యు నెల్లపుడు విరోధములేనివై ప్రేమసహితములై యుండును. (సమాన మస్తు వో మనః) ఈ మంత్రమున మనఃశబ్ద మనేకపర్యాయములు గ్రహింప బడుటవలన మనశ్శబ్దమున కనేకార్థము లున్నవని తెలిసికొనవలెను. ఇందులకు శతపథము ప్రమాణము. (కామః సంకల్పో....) ప్రథమమున చక్కగ నాలోచించియే యెల్ల ఉత్తమ వ్యవహారము లాచరింపవలెను.

౧. కామః:–శుభగుణేచ్ఛ – మంచిగుణములను గోరుట.

౨. సంకల్పః:–సుఖము, విద్య మున్నగు శుభగుణములను బొందు టకు ప్రయత్నపూర్వకముగ పురుషార్థ మొనర్చుటకై కోరుట సంకల్ప మగును.

౩ విచికిత్సా:—చేయదలచిన పనిలో ముందు శంకించి సరియైన నిశ్చయముకొఱకు జేయు కోరిక విచికిత్స యనబడును.

౪. శ్రద్ధా:—ఈశ్వరునియందు సత్యధర్మము మున్నగు శుభగుణముల యందును నిశ్చయపూర్వక విశ్వాసమును స్థిరముగ నుంచుట—శ్రద్ధ.

౫. అశ్రద్ధా:—అవిద్య, కుతర్కము, దుష్కర్మాచరణము, ఈశ్వరు నంగీకరింపకుండుట, అన్యాయాది దుర్గుణములనుండి దూరముగ నుండుట—అశ్రద్ధ యగును.

౬. ధృతిః:—సుఖదుఃఖములు, హానిలాభములు, కలిగినపుడుకూడ నీశ్వరునిపై, ధర్మముపై నిశ్చయము కలిగియుండి ధైర్యమును విడువ కుండుట.

౭. అధృతిః:—చెడు కర్మలలో దృఢత లేకుండుట.

౮. హ్రీః:—అసత్యాచరణము జేయుటలోను, సత్యాచరణములను జేయకుండుటలోను సిగ్గు పడుట.

౯. ధీః:—శ్రేష్ఠగుణములను శీఘ్రముగ ధారణచేయు వృత్తి.

౧౦. భీః:—ఈశ్వరాజ్ఞ-సత్యము నాచరించుట, ధర్మము నాచరించుట, వీనికి విరుద్ధములైన పాపాచరణమున కెల్లపుడు భయపడుట - ఈశ్వరుడు మన కర్మమునలన్నింటిని జూచును—అని యెంచి యతనికి భయపడుట - పాపముచేసిన ఈశ్వరుడు తనపై నప్రసన్నుడగునని యెంచుట - మున్నగు గుణములు భీః = భయము అనబడును.

ఇట్టి మీ మనస్సు సమానముగ నుండునుగాక! ఎల్లరకు సుఖము నొడ గూర్చుగాక! (యథా వః సుసహాసతి) ఓ మానవులార! పూర్వోక్త ధర్మాచరణమువలన మీకు ఉత్తమ సుఖప్రాప్తి గలుగును. పరస్పరము శ్రేష్ఠసహాయము జేసికొనుచు సుఖములను బెంచుకొనుడు. ఇతరుల దుఃఖమునుజూచి మనస్సున సుఖ పడకుడు, ఎల్లరు సుఖులై యుండునట్లు జూచి మీరును సుఖపడుడు. అందరు స్వాధీనులై సుఖముగ నుండునట్లు సతతము యత్నింపుడు.

సం॥ "దృష్ట్వా రూపే వ్యాకరోత్ సత్యాఽనృతే ప్రజాపతిః,
అశ్రద్ధా మనృతేఽదధా చ్ఛ్రద్ధాగ్ం సత్యే ప్రజాపతిః." ౪

యజు. ౧౯-౭౭.

అస్యాయమర్థః—(దృష్ట్వా) ప్రజాపతిః పరమేశ్వరో ధర్మ ముపదిశతి. సర్వైర్మనుష్యైః సర్వథా సర్వదా సత్య ఏవ సమ్యక్ శ్రద్ధా రక్షణీయా, అసత్యే చాశ్రద్ధా ఇతి. (ప్రజాపతిః) పరమేశ్వరః, (సత్యానృతే) ధర్మాధర్మౌ (రూపే) ప్రసిద్ధాప్రసిద్ధలక్షణౌ దృష్ట్వా (వ్యాకరోత్) సర్వజ్ఞయా స్వయా విద్యయా విభక్తౌ కృతవానస్తి. కథమిత్యత్రాహ, (అశ్రద్ధాం) సర్వేషాం మనుష్యాణాం మనసేఽసత్యేఽధర్మేఽన్యాయేఽశ్రద్ధా మదధాత్. అర్థాత్ అధర్మేఽశ్రద్ధాం కర్తు మాజ్ఞాపయతి. తథైవ వేదశాస్త్రప్రతిపాదితే, సత్యే, ప్రత్యక్షాదిభిః ప్రమాణైః పరీక్షితే, పక్షపాతరహితే, న్యాయ్యే ధర్మే ప్రజాపతిః సర్వజ్ఞ ఈశ్వరః శ్రద్ధాం చాదధాత్. ఏవం సర్వైర్ మనుష్యైః పరమప్రయత్నేన స్వకీయం చిత్తం ధర్మే ప్రవృత్త మధర్మా న్నివృత్తం చ సదైవ కార్యమితి." ౪

తె॥ (దృష్ట్వా) సర్వజగత్తునకు స్వామియగు పరమేశ్వరుడు మానవుల నుద్దేశించి, 'మీరు సర్వవిధముల, సర్వకాలములందును సత్యమునందే ప్రీతి కలిగియుండుడు; అసత్యమునం దెన్నడు ప్రీతినుంచకుడు' అని యుపదేశించుచున్నాడు.

(ప్రజాపతిః) పరమేశ్వరుడు, (సత్యానృతే) ప్రకటములు, గుప్తములు నగు లక్షణములు గల ధర్మాధర్మములను, (దృష్ట్వా వ్యాకరోత్) తన సర్వజ్ఞత్వరూపమగు విద్యతో నెరింగి వేరుచేసెను. ఎట్లన :— (అశ్రద్ధాం) మానవులార! అధర్మమున న్యాయమును జేయుటలో శ్రద్ధను జూపకుడు. అశ్రద్ధను జూపుడు (శ్రద్ధాం) వేదశాస్త్రవిహితమై, ప్రత్యక్షాది ప్రమాణములచే బరీక్షింపబడి, పక్షపాతరహితమైన న్యాయధర్మము నాచరించుటలో నెల్లపుడు ప్రీతినుంచుడు. పరమేశ్వరుని ఆజ్ఞలను పాలించుటలో నెల్లపుడు ఆత్మమనఃప్రాణముల నుపయోగించి పురుషార్థ మొనర్చుడు. ఎల్లవేళల సత్యధర్మమునందే ప్రవృత్తులై యుండుడు. ౪

ఋం॥ "దృతే దృగ్ంహ మా మిత్రస్య మా చక్షుషా సర్వాణి భూతాని సమీక్షం తామ్. మిత్రస్యాహం చక్షుషా సర్వాణి భూతాని సమీక్షే. మిత్రస్య చక్షుషా సమీక్షామహే." ౫

యజు. ౩౬ - ౧౮.

(దృశే దృగ్ంహ....) అస్యాయమభిప్రాయః— సర్వే మనుష్యాః సర్వథా సర్వదా సర్వైః సహ సౌహార్దేనైవ వర్తేరన్నితి. సర్వైః ఈశ్వరోక్తోఽయం ధర్మః స్వీకార్యః, ఈశ్వరః ప్రార్థనీయశ్చ. యతో ధర్మనిష్ఠా స్యాత్. తద్యథా:— (దృశే:) హే సర్వదుఃఖవినాశకేశ్వర: మదుపరి కృపాం విధేహి. యతోఽహం సత్యధర్మం యథావద్ విజానీయామ్; పక్షపాత రహితస్య సుహృదశ్చక్షుషా ప్రేమభావేన సర్వాణి భూతాని, (మా) మాం సదా సమీక్షంతామ్-అర్థాన్మమ మిత్రాణి భవంతు. ఇతీచ్ఛావిశిష్టం మాం, సదా (దృగ్ంహ) దృంహ సత్యసుఖైః శుభగుణైశ్చ సహ సదా వర్ధయ. (మిత్రస్యాహం) ఏవమహమపి మిత్రస్య చక్షుషా స్వాత్మవత్ ప్రేమబుద్ధ్యా (సర్వాణి భూతాని సమీక్షే) సమ్యక్ పశ్యామి. (మిత్రస్య చ) ఇత్థమేవ మిత్రస్య చక్షుషా నిర్వైరా భూత్వా, వయమన్యోన్యం సమీక్షామహే: సుఖ సంపాదనార్థం సదా వర్తమహే. ఇతీశ్వరోపదిష్టో ధర్మో హి సర్వైర్ మనుష్యైర్ ఏక ఏవ మంతవ్యః.

తె॥ మనుష్యులు పరస్పరప్రేమతో నెల్లపుడు వర్తింపవలెనని యీ మంత్రాభిప్రాయము. వేదములం దీశ్వరునిచే విధింపబడిన ధర్మములనే మానవు లాచరింపదగుదురు. మానవులకు ధర్మమున ప్రవృత్తి కలుగుటకు వేదోక్త రీతితోనే పరమేశ్వరు నుపాసింపదగును. ఎట్లన: (దృశే) ఓ దుఃఖనాశక! పరమేశ్వర! మేము పరస్పరము వైరభావమును విడిచి ప్రేమించునట్లు అనుగ్రహింపుము. (మిత్రస్య మా) సర్వప్రాణులు నన్ను తమ మిత్రునిగ భావించి బంధువువలె నాతో వర్తించుదురుగాక: ఇట్టి కోరికతో నుండు మమ్ములను (దృంహ) సత్యసుఖముతోను, శుభగుణములతోను వర్ధిల్ల జేయుము. (మిత్రస్యాహం) ఇట్లే నేను కూడ మనుష్యాది సర్వప్రాణులను నాకు మిత్రములుగ నెంచి, హాని లాభములలోను, సుఖ దుఃఖములలోను, వానిని నాతో సమానముగ నెంచెదను గాక: (మిత్రస్య చ) మే మెల్ల రము పరస్పరము కలిసి మిత్రభావముతో నుందుము గాక! సత్యధర్మము నాచరించి సత్యసుఖములను నిత్యము బొందుదుము గాక: ఇట్లీశ్వరునిచే బోధింపబడిన ధర్మమే, మానవుల కెల్లరకు స్వీకరింపబడ తగియున్నది.

సం॥ "అగ్నే వ్రతపతే వ్రతం చరిష్యామి తచ్ఛకేయమ్
తన్మే రాధ్యతామ్, ఇదమహమనృతా త్సత్యముపైమి."

(అగ్నే....) అస్యాభిప్రాయః—సర్వైర్ మనుష్యైర్ ఈశ్వరస్య సహాయేచ్ఛా సదా కార్యేతి. నైవ తస్య సహాయేన వినా సత్యధర్మజ్ఞానం తస్యానుష్ఠానపూర్తిశ్చ భవతః. హే అగ్నే వ్రతపతే! సత్యపతే, (వ్రతం) సత్యధర్మం చరిష్యామ్యనుష్ఠాస్యామి. అత్ర ప్రమాణమ్:—

"సత్యమేవ దేవా అనృతం మనుష్యాః
ఏతద్ధ వై దేవా వ్రతం చరిష్యంతి, యత్ సత్యమ్." శ. కాం. ౧-౧.

సత్యాచరణాద్దేవాః, అసత్యాచరణాన్మనుష్యాశ్చ భవంతి. అతః సత్యాచరణమేవ ధర్మమాహురితి.

(తచ్ఛకేయమ్) యథా తత్సత్యాచరణం ధర్మం కర్తుమహం శకేయం సమర్థో భవేయమ్. (తన్మే రాధ్యతామ్) తత్సత్యధర్మానుష్ఠానం మే మమ భవతా రాధ్యతామ్—కృపయా సమ్యక్ సిద్ధం క్రియతామ్. 'కించ తద్ వ్రతమ్? ఇత్యత్రాహ. (ఇదమహ మనృతాత్ సత్యమున్మైమి) యత్ సత్యధర్మన్యైవాచరణమ్, అనృతా దసత్యాచరణాద్ ధర్మాత్ పృథగ్ భూతం, తదేవోపైమీతి. అన్యైవ ధర్మస్యానుష్ఠాన మీశ్వరప్రార్థనయా స్వపురుషార్థేన చ కర్తవ్యమ్. నాఽపురుషార్థినం మనుష్య మీశ్వరోఽనుగృహ్ణాతి. యథా చక్షుష్మంతం దర్శయతి, నాన్యం చ. ఏవమేవ ధర్మం కర్తు మిచ్ఛంతం పురుషార్థకారిణ మీశ్వరానుగ్రహాభిలాషిణం ప్రత్యేవ ఈశ్వరః కృపాలుర్ భవతి, నాన్యం ప్రతి చేతి. కుతః? జీవే తత్సిద్ధిం కర్తుం సాధనానా మీశ్వరేణ పూర్వమేవ రక్షితత్వాత్. తదుపయోగాకరణాచ్చ. యేన పదార్థేన యావానుపకారోగ్రహీతుం శక్యః; తావాన్స్వైనైవ గ్రహీతవ్యః; తదుపరి ఈశ్వరానుగ్రహేచ్ఛా కార్యేతి.

తె॥ మంత్రాభిప్రాయము:—(అగ్నే వ్రత...) మనుష్యు లీశ్వరుని సహాయము నపేక్షింపవలెను. అతని సహాయములేక ధర్మము పూర్ణముగ తెలియదు. దాని యనుష్ఠానమును పూర్తికాదు. కావున ఓ సత్యపతీ! పరమేశ్వర! (వ్రతం) నేను సత్యధర్మము ననుష్ఠింపదలచితిని, నీ కృపవలననే యది సిద్ధించును,

సత్యాచరణరూపవ్రతము నాచరించువారు దేవతలనియు, అసత్యాచరణము నొనర్చువారు మనుష్యులనియు శతపథమున (సత్యమేవ....) వర్ణింపబడినది.

కావున నేనును సత్యవ్రతము నాచరింపదలచుచున్నాను. (తచ్ఛకేయమ్) సత్యధర్మానుష్ఠానమును పూర్ణ మొనర్చుశక్తి నొసంగి యను గ్రహింపుము. (తన్మే రాధ్యతాం) ఆ యనుష్ఠానమును సిద్ధింపజేయువాడవు నీవే. కావున దయతో సత్యధర్మానుష్ఠానమును సిద్ధింపజేయుము. ఆ వ్రత మేమన:— (ఇదమహ మనృతాత్ సత్యముపైమి) అసత్యకార్యములనుండి విడివడి యెల్లపుడు సత్యము నాచరించుటలో దృఢముగా నుందును. ఈశ్వరుడు మనుష్యునిలో నెట్టి సామర్థ్యము నుంచెనో, అట్టి పురుషార్థమును ధర్మానుష్ఠాన మొనర్చుటలో పరమేశ్వర ప్రార్థనాపూర్వకముగ జూపవలెను. పురుషార్థ మొనర్చి యనంతరము పరమేశ్వరుని సహాయ మపేక్షింపవలెను. మనుష్యుడు తన పురుషార్థముతో సత్యాచరణ మొనర్చుటకే యీశ్వరు డతనిలో సామర్థ్యము నుంచియున్నాడు. పురుషార్థ మొనర్పని వాని నీశ్వరుడు కరుణింపడు. కన్నులున్న వానికే వస్తువులను జూపగలము కాని, అంధునకు జూపలేము. అట్లే సత్యభావముతో పురుషార్థ మొనర్చి ధర్మము నాచరించువానినే, ఈశ్వరుడు కృపతో జూచును; కాని యితరులను జూడడు. కారణమేమన: ఈశ్వరుడు మానవునకు ధర్మానుష్ఠాన మొనర్చుటకును, బుద్ధిని పెంచుకొనుటకును దగిన సాధనముల నిచ్చియున్నాడు. జీవు డా సాధనముల నుపయోగించి ప్రయత్నించినపుడే పరమేశ్వరుడు తన సర్వసామర్థ్యముతో నతని ననుగ్రహించును. జీవులు కర్మనొనర్చుటలో స్వాధీనులు, ఫలము ననుభవించుటలో పరాధీనులునై యున్నారు,

సం॥ "వ్రతేన దీక్షి మాప్నోతి దీక్షయాప్నోతి దక్షిణామ్
దక్షిణా శ్రద్ధా మాప్నోతి శ్రద్ధయా సత్యమాప్యతే."

య. అ. ౧౯—౩౦

అస్యాభిప్రాయః—(వ్రతేన) యదా మనుష్యో ధర్మం జిజ్ఞాసతే, సత్యం చికీర్షతి, తదైవ సత్యం విజానాతి. తత్రైవ మనుష్యైః శ్రద్ధేయమ్, నా సత్యే చేతి. యో మనుష్యః సత్యం వ్రతమాచరతి. తదా, దీక్షాముత్తమాధికారం ప్రాప్నోతి. (దీక్షయాప్నోతి ద....) యదా దీక్షితః సన్నుత్తమగుణైరుత్తమాధికారీ భవతి. తదా సర్వతః సత్కృతః ఫలవాన్ భవతి. సాఽస్య దక్షిణా భవతి, తాం దీక్షయా శుభగుణాచరణైర్వాప్నోతి. (దక్షిణా శ్ర...) సా దక్షిణా యదా బ్రహ్మచర్యాది సత్యవ్రతైః సత్కారాఢ్యా, స్వస్యాన్యేషాం చ భవతి, తదాచరణే శ్రద్ధాం దృఢం విశ్వాసముత్పాదయతి.

పూ: కుతః?

ఉ: సత్యాచరణమేవ సత్కారకారకమస్త్యతః. (శ్రద్ధయా) యదా ఉత్తరోత్తరం శ్రద్ధా వర్ద్ధేత, తదా తయా శ్రద్ధయా మనుష్యైః పరమేశ్వరో మోక్షధర్మాదికం చాప్యతే ప్రాప్యతే నాన్యథేతి.

పూ: అతః కిమాగతమ్?

ఉ: సత్యప్రాప్త్యర్థం సర్వదా శ్రద్ధోత్సాహాదిపురుషార్థో వర్ధయితవ్యః. ౭

తె॥ పై మంత్రాభిప్రాయము:— 'మనుజుడు ధర్మము నెరుగ గోరినపుడు, సత్యము నాచరింపదలచినపుడే యీ సత్యము నత డెరుగును. సత్యము నందే శ్రద్ధ యుంచవలెను కాని, అసత్యమునందు కాదు.' (ప్రతేన) మనుజుడు దృఢతతో సత్యము నాచరించినపుడే దీక్ష-ఉత్తమాధికారమును బొందును. (దీక్షయాప్నోతి) దీక్షితుడై యుత్తమగుణములతో నుత్తమాధికారియైనపు డతని నెల్లరు సత్కరింతురు, ఆ సత్కారమే యతనికి దక్షిణ యగును. దర్శాది శుభగుణములతో మనుజు డా దక్షిణను బొందును – లేకున్న నతని కది లభింపదు. (దక్షిణా శ్రద్ధా మాప్నోతి) బ్రహ్మచర్యాది సత్యవ్రతములమూలమున తనకును, నితరులకును సత్కారము లభించినపుడే దానియందు విశ్వాసము గలుగును.

అది యెట్లన?: సత్యధర్మాచరణమువలననే మనుజులకు సత్కారము లభించును. (శ్రద్ధయా) సత్యధర్మాచరణమున శ్రద్ధ – విశ్వాస మెక్కు వై నకొలది మనుష్యుడు పరమేశ్వరుని, మోక్షధర్మాదులను బొంది, పర మార్థసుఖమును బొందును. అధర్మాచరణమున నట్లు బొందజాలడు.

దీనివలన సిద్ధించిన దేమి? అన; సత్యప్రాప్తికొఱకు నిత్యము శ్రద్ధ, ఉత్సాహము, పురుషార్థము నను వానిని మనుజులు పెంపొందించుకొన వలెను. నాడే సత్యధర్మము లభింపగలదు.

సం॥ "శ్రమేణ తపసా సృష్టా బ్రహ్మణా విత్త ఋతే శ్రితా." ౮

అథర్వ. ౧౯-౫-౧.

(అయమ్) అభిప్రాయః:-(శ్రమేణ....) శ్రమేణేత్యాది మంత్రేషు ధర్మస్య లక్షణాని ప్రకాశ్యంత ఇతి. శ్రమః ప్రయత్నః. పురుషార్థ ఉద్యమ ఇత్యాది. తపో ధర్మానుష్ఠానమ్. తేన శ్రమేణైవ తపసా చ సహ ఈశ్వరేణ సర్వే

మనుష్యాః సృష్టా రచితాః. అతః (బ్రహ్మణా) వేదేన పరమేశ్వరజ్ఞానేన చ యుక్తాః సంతో జ్ఞానినః స్యుః. (ఋతే శ్రితా) ఋతే బ్రహ్మణి పురుషార్థే చాశ్రితాః, ఋతం సేవమానాశ్చ సదైవ భవంతు.

తె॥ 'శ్రమేణ' మున్నగు మంత్రములలో ధర్మలక్షణములు చెప్పబడినవి. కావున నీ మంత్రములవలన నియ్యది సిద్ధించును. (శ్రమేణ) పరమప్రయత్నముతోను, (తపసా) ధర్మాచరణముతోను మానవులను పరమేశ్వరుడు సృష్టించియున్నాడు. కావున (బ్రహ్మణా) వేదవిద్యతోను, పరమేశ్వరుని జ్ఞానముతోను గూడి మానవులు తమ జ్ఞానమును పెంచుకొనవలెను. (ఋతే శ్రితా) బ్రహ్మము, పురుషార్థము, సత్యవిద్య, ధర్మాచరణమునను నిట్టి శుభగుణములను మానవులెల్లరు సేవింపవలెను.

సం॥ "సత్యేనావృతా శ్రియా ప్రావృతా యశసా పరివృతాః." ౯

అథర్వ. ౧౨—౫—౨.

(సత్యేనావృతా) వేదశాస్త్రేణ ప్రత్యక్షాదిభిః ప్రమాణైశ్చ పరీక్షితేన అవ్యభిచారిణా సత్యేనావృతా యుక్తాః సర్వే మనుష్యాః సంతు. (శ్రియా ప్రా....) శ్రియా శుభగుణాచరణోజ్జ్వలయా చక్రవర్తి రాజ్యసేవమానయా ప్రకృష్టయా లక్ష్మ్యేవావృతా యుక్తాః, పరమప్రయత్నేన భవంతు. (యశసా) ఉత్కృష్ట గుణగ్రహణం—సత్యాచరణం యశస్తేన పరితః సర్వతో వృతా యుక్తాః సంతః, ప్రకాశయితారశ్చ స్యుః. ౯

తె॥ (సత్యేనావృతాః) మనుష్యులెల్లరు వేదశాస్త్రముల మూలమునను, ప్రత్యక్షాది ప్రమాణములవలనను సత్యమును బరీక్షించి సత్యాచరణయుక్తులు కావలెను. (శ్రియా ప్రావృతాః) మానవులార! మీరు శుభగుణములతో బ్రకాశితులయి, చక్రవర్తి రాజ్యాదైశ్వర్యమును బొంది, శ్రేష్ఠమగు లక్ష్మితోగూడి, కాంతితో శోభిల్లుడు. (యశసా పరివృతాః) ఉత్తమ గుణములను గ్రహించి, సత్యాచరణముతోను, కీర్తితోను గూడియుండుట మానవుల కెల్లరకు దగును.

సం॥ "స్వధయా పరిహితా, శ్రద్ధయా పర్యూఢా,
దీక్షయా గుప్తా, యజ్ఞే ప్రతిష్ఠితా లోకో నిధనమ్." ౧౦

అథర్వ. ౧౨—౫—౩.

(స్వధయా పరి...) పరితః సర్వతః స్వకీయపదార్థశుభగుణధారణే నైవ సంతుష్య సర్వే మనుష్యాః సర్వేభ్యో హితకారిణ: స్యుః. (శ్రద్ధయా...) సత్యమేవ విశ్వాసమూలమస్తి నా సదితి. తయా సత్యోపరి దృఢవిశ్వాస రూపయా శ్రద్ధయా, పరితః సర్వత ఊడాః ప్రాప్తవంతః సంతు. (దీక్షయా గుప్తాః) సద్భిరాప్తైర్విద్వద్భిః కృతసత్యోపదేశయా దీక్షయా గుప్తా రక్షితాః సర్వమనుష్యాణాం చ రక్షితారశ్చ స్యుః. (యజ్ఞే ప్రతిష్ఠితాః) 'యజ్ఞో వై విష్ణుః,) వ్యాపకే పరమేశ్వరే సర్వోపకారకేఽశ్వమేధాదౌ శిల్పవిద్యా క్రియా కుశలత్వే చ ప్రతిష్ఠితాః ప్రాప్తప్రతిష్ఠాశ్చ భవంతు. (లోకో నిధనమ్) అయం లోకః సర్వేషాం మనుష్యాణామ్ నిధనం—యావన్ మృత్యుర్ న భవేత్, తావత్ సర్వోపకారకం సత్కర్మానుష్ఠానం కర్తుం యోగ్యమస్తీతి సర్వైర్ మంతవ్యమ్—ఇతి ఈశ్వరోపదేశః. ౧౦

తె॥ (స్వధయా పరిహితా) మనుజులెల్లవిధముల తమ పదార్థములతోను, శుభ గుణములతోను గూడినవారై సంతుష్టులగుచు నెల్లరకు హిత మొనర్ప దగును. ఇట్టి యమృతరూపవ్యవహారము నెన్నడు విడువరాదు, (శ్రద్ధయా పర్యూఢాః) సత్యవ్యవహారముపై నెల్లరకు గాఢవిశ్వాస ముండవలెను. సత్యమే విశ్వాసమునకు మూలము; సత్యాచరణమే యా విశ్వాసమునకు ఫలము; స్వరూపమును; అసత్య మెన్నడును గాదు. (దీక్షయా గుప్తాః) విద్వాంసుల సత్యశిక్షణవలన రక్షణ బొందవలెను. మనుష్యాదిప్రాణులను రక్షించుటకు బరమపురుషార్థ మొనర్పవలెను. (యజ్ఞే ప్రతిష్ఠితాః) యజ్ఞము—1. సర్వమునందు వ్యాపకుడగు పరమేశ్వరుడు, 2. సమస్త ప్రపంచమున కుపకార మొనర్చు అశ్వమేధాది యజ్ఞములు, 3. శిల్ప విద్యాదులలో కుశలత సంపాదించుట — ఈ మువ్విధములగు యజ్ఞము లందును మనుష్యులెల్లరు సరియైన ప్రవృత్తిగలవారై ప్రతిష్ఠను బొందుడు. (లోకో నిధనమ్) 'జీవించినంతకాలము సర్వోపకారకములగు సత్య కర్మ ములను సాధించుటకు పురుషార్థ మొనరింపుడు — ఇం దలసత కూడదు.' అను నీ యీశ్వరోపదేశము మానవులెల్లరు పాటింపదగును.

సం॥ "ఓజశ్చ తేజశ్చ సహశ్చ బలం చ వాక్ చేంద్రియం చ శ్రీశ్చ ధర్మశ్చ." ౧౧

అథర్వ. ౧౯-౫-౬.

అన్యచ్చ—(ఓజశ్చ) న్యాయపాలనాన్వితః పరాక్రమః, (తేజశ్చ) ప్రగల్భతా, ధృష్టతా, నిర్భయతా, నిర్దీనతా, సత్యే వ్యవహారే కర్తవ్యా. (సహశ్చ) సుఖదుఃఖహానిలాభాది క్లేశప్రదవర్తమానప్రాప్తావపి హర్షశోకాకరణం, తన్నివారణార్థం పరమప్రయత్నానుష్ఠానం చ సహనం సర్వైః సదా కర్తవ్యమ్, (బలం చ) బ్రహ్మచర్యాది సునియమాచరణేన శరీరబుద్ధ్యాదిరోగనిరాకరణం దృఢాంగతా-నిశ్చలబుద్ధిత్వసంపాదనం భీషణాదికర్మయుక్తం బలం చ కార్యమితి. (వాక్ చ) విద్యాశిక్షా సత్యమధురభాషణాది శుభగుణయుక్తా వాణీ కార్యేతి, (ఇంద్రియం చ) మన ఆదీని వాగ్భిన్నాని షడ్ జ్ఞానేంద్రియాణి, 'వాక్' చేతి కర్మేంద్రియాణా ముపలక్షణేన కర్మేంద్రియాణి చ, సత్యధర్మాచరణయుక్తాని పాపాద్ వ్యతిరిక్తాని చ సదైవ రక్షణీయాని, (శ్రీశ్చ) సమ్రాడ్ రాజ్యశ్రీః పరమపురుషార్థేన కార్యేతి. (ధర్మశ్చ) అయమేవ వేదోక్తో న్యాయ్యః పక్షపాతరహితః సత్యాచరణయుక్తః సర్వోపకారకశ్చ ధర్మః, సదైవ సర్వైః సేవనీయః. అన్యైవేయం పూర్వాపరా సర్వా వ్యాఖ్యా అస్తీతి బోధ్యమ్. ౧౧

తె॥ (ఓజః చ) ధర్మపాలనయుక్తపరాక్రమము. (తేజః చ) ప్రగల్భత—సత్యవ్యవహారమున భయపడనివాడై దీనతను దరిజేరనీయకుండుట, (సహః చ) సుఖదుఃఖములు, హానిలాభములు మున్నగునవి యొదవినపుడు హర్ష శోకములను విడిచి సత్యధర్మమున దృఢముగా నుండుట, దుఃఖములను నివారించుటయు, సహించుటయును. (బలం చ) బ్రహ్మచర్యాది సునియమముల మూలమున నాధివ్యాధులను దూరమొనర్చి, తన యంగములను దృఢముగా నుంచుట; బుద్ధిని స్థిరముగ నుంచుట; గొప్పకార్యములను సాధించుటకు వలయు శక్తియుక్తబలమును సంపాదించుట. (వాక్ చ) తన వాణిని సత్యవిద్యాశిక్షణతో గూడినదిగను, సత్యము, మధురము, కోమలము, ప్రియభాషణము మున్నగు శుభగుణములతో గూడినదిగను జేయుట. (ఇంద్రియం చ) మనస్సును, పంచజ్ఞానేంద్రియములను, పంచ కర్మేంద్రియములను పాపకర్మములనుండి తొలగించి యెల్లపుడు సత్యపురుషార్థములందు వర్తిల్లునట్లు జేయుట. (శ్రీః చ) చక్రవర్తి రాజ్యమునకు వలయు సామగ్రిని చేకూర్చుట. (ధర్మః చ) వేదోక్తము, న్యాయయుక్తమునై, పక్షపాతములేని సత్యమును సతత మాచరించుచు నసత్యమును ద్యజించుట. ఎల్లరకు నుపకారమొనర్చునై, ఇహపరజన్మములం

దానందము ఫలము గాగలది ధర్మమగును; దీనికి విపరీతమైనది యధర్మమగును. (సంగచ్ఛధ్వం) అను మంత్రము మొదలు (యతోఽభ్యుదయ) అను సూత్రమువరకు నెన్ని ధర్మలక్షణములు చెప్పబడినవో యీ ధర్మ లక్షణములకు చెందినదిగా నీవ్యాఖ్యానము గ్రహింపనగును. ఇట్టి లక్షణ ములనే మానవులెల్లరు గ్రహింపవలెను. ౧౧

సం॥ "బ్రహ్మ చ క్షత్రం చ రాష్ట్రం చ విశశ్చ త్విషిశ్చ
యశశ్చ వర్చశ్చ ద్రవిణం చ." ౧౨ అథర్వ. ౧౯-౫-౮.

ఇత్యాద్యనేకమంత్రప్రమాణైర్ ధర్మోపదేశో వేదేష్వీశ్వరేణైవ సర్వ మనుష్యార్థ ముపదిష్టోఽస్తి. (బ్రహ్మ చ) బ్రాహ్మణోపలక్షణం సర్వో త్తమ విద్యాగుణకర్మవత్వం, సద్గుణప్రచారకరణత్వం చ బ్రాహ్మణలక్షణం; తచ్చ సదైవ వర్ధయితవ్యమ్. (క్షత్రం చ) క్షత్రియోపలక్షణం, విద్యా చాతుర్య, శౌర్య, ధైర్య వీరపురుషాన్వితం చ సదైవోన్నేయమ్; (రాష్ట్రం చ) సత్పురుషసభయా సునియమైః సర్వసుభాధ్యం శుభగుణాన్వితం చ రాజ్యం సదైవ కార్యమ్. (విశశ్చ) వైశ్యాదిప్రజానాం వ్యాపారాదికారిణాం భూగోలే హ్యావ్యాహతగతిసంపాదనేన వ్యాపారాద్ ధనవృద్ధ్యర్థం సంరక్షణం చ కార్యమ్, (త్విషిశ్చ) దీప్తిః శుభగుణానాం ప్రకాశః, సత్యగుణకామనా చ, శుద్ధా ప్రచారణీయేతి. (యశశ్చ) ధర్మాన్వితాఽనుత్తమా కీర్తిః సంస్థాప నీయా, (వర్చశ్చ) సద్విద్యాప్రచారం సమ్యగధ్యయనాధ్యాపనప్రబంధం కర్మ సదా కార్యమ్; (ద్రవిణం చ) అప్రాప్తస్య సదర్థస్య న్యాయేన ప్రాప్తిశ్చ కార్యా, ప్రాప్తస్య సంరక్షణం, రక్షితస్య వృద్ధిః, వృద్ధస్య సత్కర్మసు వ్యయశ్చ యోజనీయః. ఏతచ్చతుర్విధపురుషార్థేన ధనధాన్యోన్నతిసుఖే సదైవ కార్యే. ౧౨

తె॥ బ్రహ్మ చ' మున్నగు మంత్రప్రమాణముల మూలమున వేదములం దీశ్వ రుడే మానవుల కెల్లరకు ధర్మము నుపదేశించియున్నాడు. (బ్రహ్మ చ) ఉత్తమవిద్యను సంపాదించి, శ్రేష్ఠకర్మముల నాచరించువారికే బ్రాహ్మణ వర్ణాధికార మియ్యవలెను. వారిచే విద్యాప్రచారము చేయింపవలెను. వారును స్వయముగ విద్యాప్రచారమున తత్పరులై యుండవలెను. (క్షత్రం చ) కార్యములలో చతురత, వీరత, శూరత, ధీరత గలవారై వీరపురుషులతో యుక్తమగు సేన గలిగియుండి, దుష్టులను దండించుచు,

శిష్టులను పాలించుచుండువారికి క్షత్రియ వర్ణాధికారము సొసంగవలెను. (రాష్ట్రం చ) శ్రేష్ఠపురుషులసభచే నిర్ణయింపబడిన మంచి నియమములతో రాజ్యమును సర్వసుఖములతో గూడినదిగ జేయవలెను. ఉత్తమగుణ సహితుడై సర్వకార్యముల నెల్లపుడు నిర్వర్తించుచుండవలెను. (విశశ్చ) వైశ్యాది వర్ణములవారు వ్యాపారాది వ్యవహారముల కొఱకు భూగోళ మున సర్వదేశవిదేశములకు వెళ్లుటకు, వచ్చుటకు తగిన వ్యవస్థలు చేయ వలెను. వారిని బాగుగ రక్షింపవలెను. అందువలన ప్రపంచమున ధనాదులవృద్ధి కలుగును, (త్విషిశ్చ) మానవులలో నెల్లరిలోను నెల్లప్పుడు సత్యగుణములనే ప్రకాశింప జేయవలెను. (యశశ్చ) ఉత్తమకార్యము లొనర్చి భూమండలమున శ్రేష్ఠకీర్తిని పెంపొందించుట యుచితము. (వర్చః చ) సత్యవిద్యలను ప్రచారమొనర్చుటకు వలయు పాఠశాలలను నిర్మించి, అందు బాలబాలికలను బాగుగ జదివింప దగు ప్రచారమెల్లపుడు వృద్ధిజేయవలెను. (ద్రవిణం చ) అప్రాప్తపదార్థములను న్యాయపూర్వక ముగ పొందగోరవలెను. లభించిన పదార్థములను జక్కగ రక్షింపవలెను. రక్షిత పదార్థములను వృద్ధిజేయవలెను. పెంపుచేసిన ధనాదులను ధర్మ ప్రచారాది కార్యములందు వ్యయింపవలెను. ఇట్టి చతుర్విధ పురుషార్థ ములతో ధనధాన్యాదులను వృద్ధిజేసి, సుఖము నెల్లప్పుడు నధికము సేయ వలెను. (౧౭)

సం॥ "ఆయుశ్చ రూపం చ, నామ చ కీర్తిశ్చ ప్రాణశ్చాపానశ్చ చక్షుశ్చ శ్రోత్రం చ." ౧౪ అథర్వ. ౧౯-౪-౯.

(ఆయుశ్చ) వీర్యాది రక్షణేన భోజనాచ్ఛాదనాది సునియమేన బ్రహ్మ చర్యసునేవనేన ఆయుర్ బలం చ కార్యమ్, (రూపం చ) నిరంతరవిషయా నేవ నేన సదైవ సౌందర్యాదిగుణయుక్తం స్వరూపం రక్షణీయమ్, (నామ చ) సత్కర్మానుష్ఠానేన నామప్రసిద్ధిః కార్యా. యతోఽన్యస్యాపి సత్కర్మను ఉత్సాహవృద్ధిః స్యాత్. (కీర్తిశ్చ) సద్గుణగ్రహణార్థ మీశ్వరగుణానా ముప దేశార్థం కీర్తనం, స్వసత్కీర్తిమత్వం చ సదైవ కార్యమ్; (ప్రాణశ్చాపా నశ్చ) ప్రాణాయామరీత్యా ప్రాణాపానయోః శుద్ధిబలే కార్యే. శరీరాద్ బాహ్యదేశం యో వాయుర్ గచ్ఛతి, స ప్రాణః; బాహ్యదేశా చ్ఛరీరం ప్రవిశతి స వాయు రపానః. శుద్ధదేశనివాసాది నైనయోః ప్రచ్ఛర్దనవిధార

ణాభ్యాం బుద్ధిశరీరబలం చ సంపాదనీయమ్. (చక్షుశ్చ శ్రోత్రం చ) చాక్షుషం ప్రత్యక్షం, శ్రౌత్రం శబ్దజన్యంచ, అనుమానాదీన్యపి ప్రమాణాని యథావద్ వేదితవ్యాని, తైః సత్యం విజ్ఞానం చ సర్వథా కార్యమ్." ౧౩

తె॥ (ఆయుశ్చ) వీర్యాది ధాతువులను శుద్ధముగా నుంచుకొని, వానిని రక్షించుట, యుక్తిపూర్వకముగ భోజనాచ్ఛాదనాదుల నొనర్చుట, బ్రహ్మచర్యమును బాగుగ పాలించుట మున్నగు మంచి నియమములతో నెల్లపుడు నాయువును పెంచుకొనవలెను. (రూపం చ) విషయముల నధికముగ సేవింపక, శుద్ధవస్త్రాదులను ధరించుచు శరీరస్వరూపమును కాపాడుకొనవలెను. (నామ చ) ఉత్తమ కర్మముల నొనర్చి, కీర్తి గడింపవలెను. అందువలన నితరులకు గూడ శ్రేష్ఠకార్యముల నొనర్చుటలో నుత్సాహము కలుగును. (కీర్తిశ్చ) శ్రేష్ఠగుణములను గ్రహించునిమిత్తము పరమేశ్వర గుణశ్రవణము చేయవలెను. వాని నితరులకు నుపదేశింపవలెను. అందువలన యశస్సు పెంపగును. (ప్రాణశ్చాపానశ్చ) శరీరమునుండి వెలుపలకు బోవు వాయువు ప్రాణ మనబడును. వెలుపలనుండి శరీరమునందు ప్రవేశించు వాయువు అపాన మనబడును. యోగాభ్యాసము శుద్ధప్రదేశ నివాసమునం దొనర్పవలెను. శ్వాసకోశములనుండి బలపూర్వకముగ వాయువు బయటికి నిశ్వసించి (నాసికాపుటముల ద్వారమున వెడల గ్రక్కి) కొంచెము తడవు వెలుపలి వాయువును శ్వాసకోశములందు నింపక, వానిని శూన్యము (కాళీ)గ నుంచుటవలన శారీరికరోగములు పోయి, బుద్ధి వర్ధిల్లును. అట్లు నిత్యము సేయుము. (చక్షుశ్చ శ్రోత్రం చ) ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము, ఐతిహ్యము, అర్థాపత్తి, సంభవము, అభావము నను ఎనిమిది ప్రమాణముల జ్ఞానము మూలమున సత్యమును నిత్యము పరిశోధించి గ్రహించుచుండ దగును.

సం॥ "పయశ్చ రసశ్చాన్నం చాన్నాద్యం చ ఋతం చ
సత్యం చేష్టం చ పూర్తం చ ప్రజా చ పశవశ్చ." ౧౪

అథర్వ. ౧౨-౪-౧౦.

(పయశ్చ రసశ్చ) పయో జలాదికం, రసో దుగ్ధఘృతాదిశ్చ; ఏతౌ వైద్యకరీత్యా సమ్యక్ శోధయిత్వా భోక్తవ్యౌ. (అన్నం చాన్నాద్యం చ) అన్నమ్ ఓదనాదిక మన్నాద్యం భోక్తు మర్హం శుద్ధం సంస్కృత మన్నం సంపా

ద్వైవ భోక్తవ్యమ్. (ఋతం చ సత్యం చ) ఋతం బ్రహ్మ సర్వదైవోపాసనీయం, సత్యం ప్రత్యక్షాదిభిః ప్రమాణైః పరీక్షితం యాదృశం స్వాత్మన్యస్తి, తాదృశం సదా సత్యమేవ వక్తవ్యం మన్తవ్యం చ. (ఇష్టం చ పూర్తం చ) ఇష్టం బ్రహ్మోపాసనం సర్వోపకారకం యజ్ఞానుష్ఠానం చ, పూర్తం తు యత్ పూర్త్యర్థం మనసా వాచా కర్మణా సమ్యక్ పురుషార్థేనైవ సర్వవస్తుసంభారైశ్చోభయానుష్ఠానపూర్తిః కార్యేతి. (ప్రజా చ పశవశ్చ) ప్రజా సంతానాదికా. రాజ్యం చ సుశిక్షి విద్యా సుఖాన్వితా, హస్త్యశ్వాదయః పశవశ్చ సమ్యక్ శిక్షాన్వితాః కార్యాః. బహుభిశ్చకారైరన్యేపి శుభగుణా అత్ర గ్రాహ్యాః.

తె॥ (పయశ్చ రసశ్చ) జలాదులు, క్షీరము, చక్కెర, ఓషధులు, ఘృతము మున్నగునవి వైద్యకశాస్త్రమున జెప్పినట్లు శుద్ధిచేసి భుజింపవలెను. (అన్నం చాన్నాద్యం చ) బియ్యము మున్నగు భోజ్యవస్తువులను వైద్యకశాస్త్రమునందు జూపినట్లు శుద్ధమొనర్చి భుజింపవలెను. (ఋతం చ సత్యం చ) ఋతం=బ్రహ్మమునే యుపాసింపవలెను. ప్రత్యక్షాది ప్రమాణముల మూలమున హృదయమున నెట్టి జ్ఞానము కలుగునో యట్లే భాషింపవలెను – సత్యము నంగీకరింపవలెను. (ఇష్టం చ పూర్తం చ) ఇష్టం=బ్రహ్మము, దానినే యుపాసింపవలెను. పూర్వనిర్దిష్టయజ్ఞము సమస్త ప్రపంచమునకు నుపకార మొనర్చుచు నదియు నిష్టమనబడును. (పూర్తం చ) అయిష్టసిద్ధి నొనర్చుటకు క్రికరణములతో వలయు నుత్తమపదార్థములను సంపాదించి, పూర్ణానుష్ఠాన మొనర్పవలెను. (ప్రజా చ పశవశ్చ) మనుష్యు లెల్లరు తమ సంతానమునకు, రాజ్యమునకును నుత్తమ శిక్షణ నొసంగవలెను. ఏనుగులు, గుఱ్ఱములు మున్నగు పశువులకును శిక్షణ నొసంగవలెను. మంత్రమున ననేక 'చ' కారములను గ్రహించుట వలన నితర శుభగుణములను కూడ గ్రహింపవలెనని తెలియుచున్నది. వైమంత్రములవలన నితర ప్రయోజనములుకూడ ననేకములు సిద్ధించుననియు నూహింపవలెను.

సం॥ అత్ర ధర్మవిషయే తైత్తిరీయశాఖాయా అన్యదపి ప్రమాణమ్—

"ఋతం చ స్వాధ్యాయప్రవచనే చ, సత్యం చ స్వాధ్యాయ ప్రవచనే చ, తపశ్చ స్వా...., దమశ్చ స్వా...., శమశ్చ స్వా...., అగ్నయశ్చ స్వా...., అగ్నిహోత్రం చ స్వా...., అతిథయశ్చ స్వా...., మానుషం చ స్వా.. .,

ప్రజా చ స్వా.. , ప్రజనశ్చ స్వా... , ప్రజాతిశ్చ స్వా..., సత్యమితి సత్య వచా రాథీతరః. తప ఇతి తపో నిత్యః పౌరుశిష్టిః. స్వాధ్యాయ ప్రవచన ఏవేతి నాకో మౌద్గల్యః. తద్ధి తపః తద్ధి తపః" ౧.

తైత్తిరీయారణ్యకే ప్ర. పా. ౭, అను. ౯.

వేద మనూచ్యాచార్యోఽంతేవాసిన మనుశాస్తి, సత్యం వద. ధర్మం చర. స్వాధ్యాయా న్మాప్రమదః, ఆచార్యాయ ప్రియం ధనమాహృత్య ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః, సత్యా న్నప్రమదితవ్యమ్, ధర్మా న్నప్ర...., కుశలాన్న ప్రమ..., భూత్యై నప్ర... , స్వాధ్యాయప్రవచనాభ్యాం నప్ర..., దేవపితృకార్యాభ్యాం నప్ర...., మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్య దేవో భవ, అతిథిదేవో భవ. యా న్యనవద్యాని కర్మాణి తాని సేవిత వ్యాని, నో ఇతరాణి. యాన్యస్మాకగ్ం సుచరితాని, తాని త్వయోపాస్యాని, నో ఇతరాణి.

ఏకే చాస్మచ్ఛ్రేయాగ్ంసో బ్రాహ్మణాః, తేషాం త్వయాఽఽసనేన ప్రశ్వ సితవ్యమ్. శ్రద్ధయా దేయమ్. అశ్రద్ధయా దేయమ్. శ్రియా దేయమ్ హ్రియా దేయమ్. భియా దేయమ్. సంవిదా దేయమ్. అథ యది తే కర్మవిచికిత్సా వా వృత్తవిచికిత్సా వా స్యాత్, యే తత్ర బ్రాహ్మణాః సమ్మర్శినః, యుక్తా అయుక్తాః, అలూక్షా ధర్మకామాః స్యుః, యథా తే తత్ర వర్తేరన్, తథా తత్ర వర్తేథాః. అథాభ్యాఖ్యాతేషు యే తత్ర బ్రాహ్మణాః సమ్మర్శినః, యుక్తా అయుక్తాః, అలూక్షా ధర్మకామాః స్యుః, యథా తే తేషు వర్తేరన్, తథా తేషు వర్తేథాః, ఏష ఆదేశః. ఏష ఉపదేశః. ఏషా వేదో పనిషత్. ఏతదనుశాసనమ్. ఏవముపాసితవ్యమ్. ఏవ ముచైత దుపాస్యమ్" ౨

తై. ఆ. ౭–౧౧.

ఏషా మభిప్రాయః :—

సర్వైర్ మనుష్యైరేతాని వక్ష్యమాణాని ధర్మలక్షణాని సదైవ సేవ్యానీతి. (ఋతం చ) యథార్థస్వరూపం జ్ఞానం వా, (సత్యం చ) సత్యస్యాచరణం చ, (తపశ్చ) జ్ఞానధర్మయోర్ ఋతాది ధర్మలక్షణానాం యథావదనుష్ఠానమ్. (దమశ్చ) అధర్మాచరణా దింద్రియాణి సర్వథా నివర్త్య, తేషాం సత్యధర్మా చరణే సదైవ ప్రవృత్తిః కార్యా. (శమశ్చ) నైవ మనసాపి కదాచి దధర్మాచరణేచ్ఛా కార్యేతి. (అగ్నయశ్చ) వేదాదిశాస్త్రేభ్యోఽగ్న్యాది

పదార్థేభ్యశ్చ పారమార్థిక వ్యావహారిక విద్యోపకారకరణమ్. (అగ్నిహోత్రం చ) నిత్యహోమమారభ్యాశ్వమేధపర్యంతేన యజ్ఞేన వాయువృష్టిజలశుద్ధిద్వారా సర్వప్రాణినాం సుఖసంపాదనం కార్యమ్. (అతిథయశ్చ) పూర్ణవిద్యావతాం ధర్మాత్మనాం సంగసేవాభ్యాం సత్యశోధనం భిన్నసంశయత్వం చ కార్యమ్. (మానుషం) మనుష్యసంబంధి రాజ్యవిత్తాది విత్తం సమ్యక్ సిద్ధం కర్తవ్యమ్. (ప్రజా చ) ధర్మేణైవ ప్రజా ముత్పాద్య, సా సదైవ సత్యధర్మవిద్యా సుశిక్షయాఽన్వితా కార్యా. (ప్రజనశ్చ) వీర్యవృద్ధిః పుత్రేష్టిరీత్యా, ఋతుదానం చ కర్తవ్యమ్. (ప్రజాతిశ్చ) గర్భరక్షా జన్మ సమయే సంరక్షణం సంతాన శరీరబుద్ధి వర్ధనం చ కర్తవ్యమ్.

(సత్యమితి) మనుష్యః సదైవ సత్యవక్తైవ భవేదితి రాథీతరాచార్యస్య మతమస్తి. (తప ఇతి) యద్ధ తాది నేవనేనైవ సత్యవిద్యాధర్మానుష్ఠాన మస్తి, తన్నిత్యమేవ కర్తవ్యమితి పౌరుశిష్టే రాచార్యస్య మతమస్తి. పరం తు నాకో మౌద్గల్యస్యేదం మతమస్తి-"స్వాధ్యాయో వేదవిద్యాధ్యయనం, ప్రవచనం తదధ్యాపనం చేత్యుభయం సర్వేభ్యః శ్రేష్ఠతమం కర్మాస్తి. ఇదమేవ మనుష్యేషు పరమం తపోఽస్తి నాతః పరముత్తమం ధర్మలక్షణం కించిద్విద్యత" ఇతి. ౧

(వేదమనూచ్య) ఆచార్యః శిష్యాయ వేదానధ్యాప్య ధర్మముపదిశతి:— "హే శిష్య! త్వయా సదైవ సత్యమేవ వక్తవ్యమ్. సత్యభాషణాదిలక్షణో ధర్మశ్చ నేవనీయః. శాస్త్రాధ్యయనాధ్యాపనే కదాపి నైవ త్యాజ్యే. ఆచార్యసేవా, ప్రజోత్పత్తిశ్చ సత్యధర్మకుశలతైశ్వర్య సంవర్ధనసేవనే సదైవ కర్తవ్యే. దేవా విద్వాంసః, పితరో జ్ఞానినశ్చ, తేభ్యో జ్ఞానగ్రహణం. తేషాం సేవనం చైతత్సర్వం సంప్రీత్యా కర్తవ్యమ్. నైతత్ కదాఽపి ప్రమాదాత్త్యాజ్య" మితి.

వక్ష్యమాణరీత్యా మాత్రాదయ ఉపదిశేయుః—భోః పుత్రాః! యాన్యుత్తమాని కర్మాణి వయం కుర్మః, తాన్యేవ యుష్మాభిరాచరితవ్యాని, యాని తు పాపాత్మకాని కానిచి దస్మాభిః క్రియంతే, తాని కదాపి నైవాచరణీయాని.

యేఽస్మాకం మధ్యే విద్వాంసో బ్రహ్మవిదః స్యుః, తత్సంగస్తదుక్త విశ్వాసశ్చ సదైవ కర్తవ్యో నేతరేషామ్. మనుష్యైర్ విద్యాది పదార్థదానం ప్రీత్యాఽప్రీత్యా, శియా, లజ్జయా, భయేన, ప్రతిజ్ఞయా చ, సదైవ కర్తవ్యమ్. అర్థాత్ ప్రతిగ్రహాదాన మతీవ శ్రేయస్కరమితి. భోః శిష్యాః తవ కస్మింశ్చిత్ కర్మణ్యాచరణే చ సంశయో భవేత్, తదా బ్రహ్మవిదాం పక్షపాతరహితా

నాం యోగినా మధర్మాత్ పృథగ్భూతానాం విద్యాదిగుణైః స్నిగ్ధానాం ధర్మ కామానాం విదుషాం సకాశా దుత్తరం గ్రాహ్యమ్. తేషామేవాచరణం చ; యాదృశేన మార్గేణ తే విచరేయుః, తేనైవమార్గేణ త్వయాపి గంతవ్యమ్. అయమేవ యుష్మాకం హృదయ ఆదేశ ఉపదేశో హి స్థాప్యతే. ఇయమేవ వేదానా ముపనిషదస్తి. ఈదృశమేవానుశాసనం సర్వైర్ మనుష్యైః కర్తవ్యమ్. ఈదృగాచరణపురఃసరమేవ పరమశ్రద్ధయా సచ్చిదానందాది లక్షణం బ్రహ్మోపాస్యం, నాన్యథేతి. ౨.

తె॥ తై త్తిరీయశాఖలో గూడ ధర్మవిషయ మిట్లు చెప్పబడినది:

(ఋతం చ....) మానవులు తమ జ్ఞానమును విద్యను బెంచుచు పర మేశ్వరునే యుపాసించుట తగును. దానితోబాటు వేదశాస్త్రములను జదువుచు, జదివించుచు నుండవలెను

(సత్యం చ) ప్రత్యక్షాది ప్రమాణముల ద్వారమున విషయములను జక్కగ బరీక్షించి నీవు తెలిసికొనినట్లు ఇతరులకు జెప్పుము. దానినే యంగీకరించుము. దానితోబాటు చదువుటయు జదివించుటయు నెన్నడు మానకుము. (తపశ్చ....) విద్యలను గ్రహించుటకు బ్రహ్మచర్యాశ్రమమును బూర్ణముగ పాలించి ధర్మనిరతుడవు కమ్ము. (దమశ్చ....) నేత్రా దీంద్రియముల నధర్మమునుండి, ఆలస్యమునుండియు తప్పించి యెల్లపుడు ధర్మమున నుంచుము. (శమశ్చ....) నీ యాత్మను, మనస్సును నెల్ల ప్పుడు ధర్మమును సేవించుటలో స్థిరముగ నుంచుము. (అగ్నయశ్చ....) వేదములు, అగ్ని మున్నగు పదార్థములు ననువానిమూలమున ధర్మార్థ కామమోక్షముల సాధింపుము. అల్లే నానావిధములగు శిల్పవిద్యల నభివృద్ధి నొందించుము.

(అగ్నిహోత్రం చ....) అగ్నిహోత్రము మూలమున వాయువును, వృష్టిజలమును శుద్ధ మొనర్చి, లోకమునకు మేలుజేయుము. అశ్వమేధా ద్యుత్తమ యజ్ఞముల ద్వారమున సృష్టికంతటికి నుపకార మొనర్పుము, (అతిథయశ్చ) జగత్తునకంతటికి నుపకృతి యొనర్చుటకు సత్యమును జెప్పుచు, సత్యమే యాచరించుచు పూర్ణ విద్వాంసులై యెల్లరకు సుఖము నాకాంక్షించు సత్పురుషులను సేవించి, సత్యమును శోధన మొనర్చి, సంశయములను బోగొట్టుకొని కర్తవ్యకర్మములను నిరంతరము చేయు

చుండుము. (మానుషం చ...) మానవ మర్యాదలకు, రాజ్య ప్రజా వ్యవస్థలకు భంగము కలుగని విధమున ధనాదులను సంపాదించి వృద్ధి నొన ర్పుము. వానిని రక్షించి సత్కార్యములందు వినియోగింపుము, తన్మూల మున 'ధర్మార్థ కామమోక్షము' లను చతుర్విధ పురుషార్థములను సాధించి జన్మము తరింపజేయుము. (ప్రజా చ....) స్వసంతానమును దగినట్లు పాలింపుము. వారికి మంచి విద్యాబుద్ధులను నేర్పి విద్వాంసుల నొనర్చి యెల్లపుడు వారు ధర్మాత్ములు, పురుషార్థపరులు నగునట్లు జూడుము.

(ప్రజనశ్చ....) సంతానము నుత్పన్న ము జేయుట కనువగు వ్యవహారము పుత్రేష్టి. అందు శ్రేష్ఠభోజన మెల్లపుడు చేయుచుండుము. ఔషధ ములను సేవింపుము. గర్భమును చక్కగా రక్షింపుము.

(ప్రజాతిశ్చ...) బాలబాలికలను, జన్మసమయమునను, తరువాతను బాగుగ కాపాడి, వారిశరీరమును, బుద్ధిని పెంపుచేయుము.

(సత్యమితి) 'మనుష్యుడు సత్యము నెల్లపుడు చెప్పవలెను' అని రాథీ తరాచార్యుని మతము, (తపఇతి) 'పూర్వోక్త ఋతాదులను సేవించుచు, సత్యవిద్యాభ్యాసమును, సత్యధర్మానుష్ఠానము నెల్లపుడు జేయవలెను' అని పౌరుశిష్టి ఆచార్యుని మతము. కాని, 'స్వాధ్యాయము - వేదాధ్యయ నము - అధ్యాపనము నను నీ రెండు కర్మములే మిక్కిలి శ్రేష్ఠములు. ఇదియే మనుజులు చేయు పరమ తపస్సు — ఇంతకుమించిన ధర్మలక్షణ మొండును లేదు' అని మౌద్గల్యుని మతము. ఋతము మొదలు ప్రజాతి వరకు జెప్పబడిన పంద్రెండు ధర్మలక్షణములతోబాటు స్వాధ్యాయ ప్రవచన ములు — వేదము చదువుట — చదివించుటయును జోడింపబడినవి. దీనిం బట్టి మనుష్యులు సత్యవిద్యలను జదువుటవలనను, జదివించుటవలనను పూర్వ వర్ణితధర్మలక్షణములను సాధింపగలరు. లేకున్న ధర్మానుష్ఠానము పూర్తి కాదు అని మౌద్గల్యుని యభిప్రాయము, సర్వగుణములలోను విద్యయే యుత్తమ గుణము. కావున స్వాధ్యాయప్రవచనముల నెన్నడు విడువ రాదు. ఇతర ధర్మానుష్ఠాన సమయమునందును, స్వాధ్యాయ ప్రవచన ములను జరుపుచునే యుండవలెను. దానివలన నెల్లరు నెల్లప్పుడు సుఖమును బొందుదురు.

(వేదమనూచ్య...) ఆచార్యుడు – విద్యార్థిశిక్షణల నొసంగువాడు, తన పుత్రులకు, శిష్యులకును విద్యాధ్యయనము చేయించు సమయమున, అధ్యయనము పూర్తికానంతవరకు నిట్లుపదేశింపవలెను:–'ఓ పుత్రులార! మీరు సత్యమునే చెప్పుడు. సత్యభాషణాదులు లక్షణములు గాగల ధర్మముల నాచరించి, పరమేశ్వరుని భక్తితో సేవింపుడు. ఇం దాలస్య ప్రమాదముల నొనర్పకుడు. ఆచార్యున కనేకములగు నుత్తమ పదార్థ ముల నొసంగి ప్రసన్నుని జేయుడు. యువావస్థ వచ్చిన తరువాతనే వివాహమాడి సంతానవంతు లగుదురు గాక! సత్యధర్మమును విడువకుడు. చతురతతో నుత్తమైశ్వర్యమును సంపాదించి, పెంపుజేయుడు: అధ్య యనాధ్యాపనములలో ఆలస్యప్రమాదములను జేయకుడు.

(దేవపితృ....) విద్వాంసులయు, జ్ఞానులయు సాంగత్యము, సేవ చేసి, విద్యలను గ్రహించుటలో నాలస్య ప్రమాదము లొనర్పరాదు. తల్లి, తండ్రి, ఆచార్యుడు – విద్యాదాత, అతిథి – సత్యోపదేష్ట యగు విద్వాం సుడు – వీరిని సేవించుటలో నలసత జూపకుడు. సత్యభాషణాది శుభ గుణములను, కర్మములను నెల్లపుడు సేవింపుడు. మిథ్యాభాషణా ద్యశుభగుణముల గ్రహింపకుడు. 'శిష్యులార! మా సుచరితముల – సత్కార్య ములను మాత్రము గ్రహింపుడు; కాని దుష్కార్యముల ననుకరింపకుడు. మాలో విద్వాంసులు, బ్రహ్మజ్ఞులు, ధర్మాత్ములు నైనవారినిజేరి, వారి మాటలను విశ్వసింపుడు. వారికి ప్రీతితోగానీ, అప్రీతితోగానీ, శ్రీతో గానీ, లజ్జతోకానీ, భయముతోగానీ, ప్రతిజ్ఞతోగానీ యెల్లపుడు దాన మొనర్పుడు. విద్యాదానము నిరంతరము చేయుచుండుడు – గ్రహిం చుటకంటె దాన మొనర్చుట శ్రేష్ఠము. మీకేదేని విషయమువందు సంశ యము కలిగినపు డావిషయమును గూర్చి పూర్ణవిద్వాంసులు, పక్షపాత రహితులు, ధర్మాత్ములు నగువారి నాలోచించి వారు చెప్పినట్లుచేయుడు. సంశయమును బోగొట్టుకొనుడు. వారాయా ధర్మకార్యములం దెట్లు నడుచుకొనిరో యట్లే మీరును వర్తింపుడు. ఇదియే ఆదేశము. అవిద్యను దొలగించిదాని స్థానమున విద్యను, అధర్మమును దొలగించిదాని స్థానమున ధర్మమును స్థాపింపుడు. ఇదియే శిక్షణ, ఉపదేశము ననబడును. ఇట్లే శుభ లక్షణములను గ్రహించి యెల్లపుడు పరమేశ్వరుని నుపాసింపుడు.

సం॥ "ఋతం తపః, సత్యం తపః, శ్రుతం తపః,
శాంతం తపో దమస్తపః, శమస్తపో,
దానం తపో, యజ్ఞస్తపో భూర్భువః
సువర్ బ్రహ్మై తదుపా స్వైతత్తపః." ౩

తై. ఆ. ౧౦-౮.

ఇదానీం తపసో లక్షణముచ్యతే—

(ఋతం....) యత్తత్త్వం బ్రహ్మణ ఏవోపాసనం, యథార్థజ్ఞానం చ, (సత్యం) సత్యకథనం, సత్యమాచరణం చ, (శ్రుతం) సర్వవిద్యాశ్రవణం శ్రావణం చ, (శాంతం) అధర్మాత్ పృథక్కృత్య మనసో ధర్మే సంస్థాపనం మనఃశాంతిః. (దమస్తపః) ఇంద్రియాణాం ధర్మ ఏవ ప్రవర్తనం, అధర్మా న్నివర్తనం చ. (శమస్తపః) మనసోఽపి నిగ్రహ శ్చ-అధర్మాద్ధర్మే ప్రవర్తనం చ, (దానం తపః) తథా సత్యవిద్యాదిదానం సదా కర్తవ్యమ్. (యజ్ఞస్తపః, పూర్వోక్తం యజ్ఞానుష్ఠానం చైతత్సర్వం తపశ్శబ్దేన గృహ్యతే నాన్యదితి. అన్యచ్చ—(భూర్ భువః) హే మనుష్యాః సర్వలోకవ్యాపకం యద్ బ్రహ్మాస్తి, తదేవ త్వముపాస్వ; ఇదమేవ తపో మన్యధ్వం, నాతో విపరీతమితి. ౩

తై॥ తపోలక్షణము—

(ఋతం తపః) తపస్సు ఋతము—యథార్థతత్వము నంగీకరించుట తపస్సనబడును. (సత్య) సత్యమును జెప్పుటయు, నాచరించుటయు తపస్సగును. (శ్రుత) సర్వవిద్యలను గూర్చి వినుటయు, వినిపించుటయు తపస్సగును. (శాంత) ఉత్తమ కర్మముల నాచరించుట; సుస్వభావము గలిగియుండుట; ఇంద్రియములను ధర్మమునందు ప్రవర్తింపజేయుట, అధర్మమున వర్తింపజేయకుండుట, సత్యవిద్యాదుల నితరుల కొసంగుట, పూర్వోక్తమగు యజ్ఞము ననుష్ఠించుట, యివి యన్నియు తపస్సనబడును. (భూర్...) ఓ మానవ! త్రిభువనములందును వ్యాపకుడై యుండు పరమేశ్వరుని నుపాసింపుము. అదియే తపస్సని యెంచుము. దీనికి విపరీతము తపస్సు కాదు.

సం॥ "సత్యం పరం పరగ్ం సత్యగ్ం సత్యేన న సువర్గాల్లోకా చ్ఛ్యవంతే కదాచన. సత్యగ్ం హి సత్యం, తస్మాత్ సత్యే రమంతే. తప ఇతి తపో నానశనాత్ పరం, యద్ధి పరం తపస్తద్దుర్ధర్షం, తద్దురాధర్షం; తస్మా త్తపసి రమన్తే. దమ ఇతి నియతం బ్రహ్మచారిణ స్తస్మా ద్ధమే రమన్తే. శమ ఇత్యరణ్యే మునయ స్తస్తా చ్ఛమే రమన్తే. దానమితి సర్వాణి భూతాని ప్రశగ్ంసంతి; దానాన్నాతి దుష్కరం తస్తా ద్దానే రమన్తే. ధర్మ ఇతి ధర్మేణ సర్వమిదం పరిగృహీతం, ధర్మా న్నాతిదుశ్చరం తస్తా ద్ధర్మే రమన్తే. ప్రజన ఇతి భూయాగ్ంస స్తస్తాద్ భూయిష్ఠాః ప్రజాయంతే. తస్మాద్ భూయిష్ఠాః ప్రజననే రమన్తే. అగ్నయ ఇత్యాహ. తస్మాదగ్నయ ఆధాతవ్యాః. అగ్నిహోత్రమిత్యాహ, తస్మా ధ్గగ్నిహోత్రే రమన్తే. యజ్ఞ ఇతి యజ్ఞేన హి దేవా దివంగతా స్తస్మాద్యజ్ఞే రమన్తే. మానసమితి విద్వాగ్ంస, స్తస్తాద్ విద్వాగ్ంస ఏవ మాననే రమన్తే. న్యాస ఇతి బ్రహ్మ, బ్రహ్మా హి పరః, పరో హి బ్రహ్మా, తాని వా ఏతాన్య వరాణి తపాగ్ంసి, న్యాస ఏవాత్యరేచయత్ య ఏవం వేదేత్యుపనిషత్. ౪

తై. ఆ ౧౦-౬౩.

"ప్రాజాపత్యో హారుణిః సుపర్ణేయః ప్రజాపతిం పితర ముపససార. కిం భగవంతః పరమం వదంతీతి. తస్మై ప్రోవాచ. సత్యేన వాయు రావాతి. సత్యేనాదిత్యో రోచతే దివి. సత్యం వాచః ప్రతిష్ఠా. సత్యే సర్వం ప్రతిష్ఠితం తస్మాత్ సత్యం పరమం వదంతి. తపసా దేవా దేవతా మగ్ర ఆయన్, తప సర్షయః సువ రన్వవిందన్, తపసా సపత్నాన్ ప్రణుదా మారాతీ, స్తపసి సర్వం ప్రతిష్ఠితం, తస్మాత్తపః పరమంవదన్తి. దమేన దాంతాః కిల్బిష మవధూన్వంతి, దమేన బ్రహ్మచారిణః సువ రగచ్ఛన్, దమో భూతానాం దురాధర్షం, దమే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్దమంపరమంవదన్తి. ప. శమేన శాంతాః శివమాచరంతి, శమేన నాకం మునయోఽన్వవిందఞ్ఛమో భూతా నాం దురాధర్షం, శమే సర్వం ప్రతిష్ఠితం, తస్మాచ్ఛమం ప...; దానం యజ్ఞానాం వరూథం, దక్షిణా, లోకే దాతారగ్ం సర్వభూతాన్యుపజీవంతి, దానేనారాతీ రపానుదంత, దానేన ద్విషంతో మిత్రా భవంతి, దానే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్దానం ప...., ధర్మో విశ్వస్య జగతః ప్రతిష్ఠా, లోకే ధర్మిష్ఠం ప్రజా ఉపసర్వంతి; ధర్మేణ పాప మపనుదంతి, ధర్మే సర్వం ప్రతిష్ఠితం, తస్మాద్ధర్మం ప...., ప్రజననం వై ప్రతిష్ఠా, లోకే సాధు ప్రజాయా స్తంతం తన్వానః పిత్యాణా మనృణో భవతి; తదేవ తస్య అనృణం; తస్మాత్ప్రజననం ప.....

అగ్నయో వై త్రయీ విద్యా దేవయానః పంథా, గార్హపత్యం ఋక్, పృథివీ రథంతర, మన్వాహార్యపచనో యజు రంతరిక్షం వామదేవ్య మాహవనీయః సామ సువర్గో లోకో బృహత్, తస్మాదగ్నీన్ ప....; అగ్నిహోత్రగ్ం సాయం ప్రాతర్ గృహాణాం నిష్కృతిః, స్విష్టం, సుహూతం, యజ్ఞక్రతూనాం ప్రాపణగ్ం సువర్గస్య లోకస్య జ్యోతి స్తస్మాదగ్నిహోత్రం ప....; యజ్ఞ ఇతి యజ్ఞేన హి దేవా దివంగతాః, యజ్ఞేనాసురా నపానుదంత, యజ్ఞేన ద్విషంతో మిత్రా భవంతి, యజ్ఞే సర్వం ప్రతిష్ఠితం, తస్మాద్ యజ్ఞం ప....; మానసం వై ప్రాజాపత్యం పవిత్రం, మానసేన మనసా సాధు పశ్యతి మానసా ఋషయః, ప్రజా అసృజన్త; మానసే సర్వం ప్రతిష్ఠితం, తస్తా న్మానసం పరమం వదంతి." ౫ తైత్తి. ఆ ౧౦—౬౩.

అయ మభిప్రాయః—

(సత్యం ప...) సత్యభాషణాత్ సత్యాచరణాచ్చ పరం ధర్మలక్షణం కించి న్నాస్త్యేవ.

పూ: కుతః?

ఉ: సత్యేనైవ నిత్యం మోక్షసుఖం సంసారసుఖం చ ప్రాప్య పున స్తస్తా నైవ కదాపి చ్యుతిర్భవతి. సత్పురుషాణామపి సత్యాచరణమేవ లక్షణ మస్తి. తస్మాత్ కారణాత్ సర్వైర్ మనుష్యైః సత్యే ఖలు రమణీయ మితి. తపస్తు ఋతాది ధర్మలక్షణానుష్ఠానమేవ గ్రాహ్యమ్. ఏవం సమ్యగ్ బ్రహ్మచర్యనేవనేన విద్యాగ్రహణం బ్రహ్మ ఇత్యుచ్యతే. ఏవమేవ దానాది ష్వర్థగతిః కార్యా. విదుషో లక్షణం మానసవ్యాపారః. ఏవమేవ సత్యేన బ్రహ్మణా వాయు రాగచ్ఛతి. సత్యేనాదిత్యః ప్రకాశితో భవతి. సత్యేనైవ మనుష్యాణాం ప్రతిష్ఠా జాయతే, నాన్యథేతి. మానసాః ఋషయః ప్రాణా విజ్ఞానాదయశ్చేతి.

తె॥ (సత్యం పరం) సత్యభాషణము, సత్యాచరణముకంటె నుత్తమలక్షణము ధర్మమున కొండులేదు

పూ: కారణమేమి?

ఉ: సత్యమువలననే మనుజుల వ్యవహారము నిర్వర్తింపబడును; ఉత్తమ ముక్తి-సుఖము లభించును. దానివలన నా యుత్తమ సుఖమునుండి విడివడి దుఃఖము ననుభవింపరు. సత్పురుషులలో గల సత్పురుషత్వము కూడ సత్యమే. కావున నెల్లరు సత్యమునందే రమింపవలెను.

(తప ఇతి) అన్యాయముతో నన్యుని పదార్థమును గ్రహింపకుండుట తపస్సనబడును. ఋత సత్యాదులు కూడ తపస్సులక్షణములని పూర్వము చెప్పబడినది. తపస్సు మిక్కిలి ఉత్తమము. ఆచరణలో కఠినమైనను బుద్ధిమంతులకు దాని నాచరించుట సుగమమే యగును. కావున తపస్సు నందే నిత్యము నిశ్చితముగా నుండుటయే మంచిది.

(దమ ఇతి) ఇంద్రియములను వశపరుచుకొని, సదా విద్యాభ్యాసము, ధర్మాచరణము నొనర్చుట 'దమ' మనబడును. మానవు లిందు నిత్యము వర్తింపవలెను.

(శమ ఇతి) క్రోధాది దోషముల నంతఃకరణమునుండి తొలగించి, మునివృత్తితో నెల్లరు నేకాంతవాసము చేయవలెను. (దానమితి) దానము నెల్లరు స్తుతిచేయుదురు. దానముకంటె మించిన కఠినకర్మ మింకొకటిలేదు. దానివలన శత్రువులు కూడ మిత్రులగుదురు. కావున నెల్లరు దానము సేయు స్వభావము సంపాదించుకొనవలెను. (ధర్మ ఇతి) ధర్మమునకు లక్షణ మింతకుపూర్వమే వ్రాసియుంటిమి. ఇకముందుచెప్పు లక్షణములు నీ ధర్మమునకు చెందినవే. న్యాయము—పక్షపాతము విడిచి సత్యాచరణ మొనర్చుట, అసత్యమును ద్యజించుట—ధర్మమనబడును. అట్టి ధర్మము వలననే యీ ప్రపంచము నడుచుచున్నది. ఈ ధర్మమన్నింటికంటెను కఠినము, నుత్తమమునై యున్నది. (ప్రజన ఇతి) ప్రజనమువలన మనుష్యుల వృద్ధికలుగును. దీనిలో మనుజులు రమింతురు. కావున జన్మము ప్రజనము. (అగ్న్యయ ఇతి) వేదములు, అగ్ని మున్నగు పదార్థములు. వీనివలన సర్వశిల్పవిద్యలు సిద్ధముచేసికొనవలయును. (అగ్నిహోత్రం చ) అగ్నిహోత్రము మొద లశ్వమేధము వరకు గల హోమాదుల నొనర్చి సర్వజగత్తున కుపకార మొనర్చుటకు యత్నింపవలెను. ఈ యజ్ఞవిద్య వలననే విద్వాంసులు సుఖించిరి.

(మానసమితి) ఆలోచించువారు విద్వాంసు లగుదురు. విద్వాంసు లందువలననే ఆలోచన—విచారణలో నెల్లప్పుడు రమింతురు. మనస్సు నకు విజ్ఞానాది గుణములతో సంబంధ మున్నది. ఆ విజ్ఞానాది గుణముల నిమిత్తమే యీశ్వరుడు సృష్టినిజేయును. జీవుడును ప్రపంచములో వ్యవహారోపయోగి పదార్థములను కొన్నింటిని నిర్మించును. కావున మనస్సును బలపరుచుటయు, దానిని శుద్ధమొనర్చుటయు నుత్తమధర్మ మగును.

(న్యాసఖతి) బ్రహ్మ - నాలుగు వేదముల నెరింగి, సాంసారికవ్యవహార ములను విడిచి, సన్యాసియై - మానవుల కెల్లరకు సత్యధర్మము, సత్య విద్య, వీని మూలమున లాభము చేకూర్చుచుండవలెను. విద్వాంసులై న వారు ధర్మలక్షణ మెరిగి యిదియు జేయవలయును. ఆ

(సత్యేన వా) సత్యముత్తమము. అది బ్రహ్మము. దానివలన నెల్ల లోకములకు ప్రకాశము, వాయ్వాది పదార్థముల రక్షణమును లభించును. సత్యమువలన నెల్లవ్యవహారములు నడుచుచున్నవి. పరబ్రహ్మమును బొంది, యుత్తమసుఖము కూడ బొందగలుగుదుము. సత్పురుషులలో గల సత్ పురుషత్వము సత్యాచరణమే.

(తపసా దేవా) పూర్వోక్త తపస్సువలననే విద్వాంసులు దేవదేవుడగు పరమేశ్వరుని బొందుదురు. కామక్రోధాది శత్రువులను జయింతురు. పాపములను విడిచి, ధర్మమున స్థిరులగుదురు. కావున తపస్సు శ్రేష్ఠము,

(దమేన....) దమమువలన మానవుడు పాపములను వదలి, బ్రహ్మ చర్యాశ్రమమును నిర్వహించి విద్యనభ్యసించును. కావున దమముకూడ ధర్మమునకొక యుత్తమలక్షణము.

(శమేన....) శమముగల మనుష్యులు శుభము నాచరింతురు. కావున శమముకూడ ధర్మలక్షణములలో నొకటి.

(దానేన....) దానమువలననే యజ్ఞము సంపన్నమగును. దాతల నాశ్రయించి ప్రాణుల జీవనము నడుచును. దానమువలన శత్రువులను జయించి మిత్రులుగా జేసికొందురు. కావున నిదియు ధర్మలక్షణమే యగును.

(ధర్మో వి....) సర్వజగత్తుకు ప్రతిష్ఠ ధర్మమే. ధర్మాత్ముని లోకులు విశ్వసింతురు. ధర్మమువలననే మానవులు పాపములు విడుతురు. ఉత్తమ కార్యములన్నియు ధర్మమనియే యెంచబడును. కావున నన్నింటికంటె ధర్మ ముత్తమ మని యెంచవలెను.

(ప్రజననం....) ప్రజననము వలన మానవులసంఖ్య పెరుగును. పరం పరను నిలిపి జ్ఞానులనేవ జేయుటవలన ఋణము తీరును. కావున ప్రజన నముకూడ ధర్మలక్షణమే. మనుష్యులు పుట్టకున్న ధర్మాచరణమెనర్చు వారెవరు? కావునను ధర్మము ప్రధానముగ నెరుగవలెను.

(అగ్న యో వై ....) సాంగోపాంగ వేదములను జదువుము. విద్వాంసుల జ్ఞానమార్గమును బొంది, పృథివి, ఆకాశము, స్వర్గము నను ముల్లోకములకు సంబంధించిన విద్యలను నేర్వనగును. కావున అగ్నులు - వేదములు శ్రేష్ఠము లందురు.

(అగ్నిహోత్రం...) అగ్నిహోత్రము మూలమున సాయం ప్రాతఃకాలములలో వాయువును, వృష్టిజలమును దుర్గంధమునుండి విడిపించి వేరుచేసి, సుగంధితములుగ నొనర్చుటవలన నెల్లరకు సుఖ - స్వర్గప్రాప్తి కలుగును. కావున నగ్నిహోత్రము కూడ ధర్మలక్షణమే.

(యజ్ఞ ఇతి) యజ్ఞ విద్యవలననే విద్వాంసులు స్వర్గము - సుఖమును బొందుదురు. శత్రువులను జయించి తమకు మిత్రములుగ జేసికొందురు. కావున యజ్ఞముకూడ ధర్మమునకు లక్షణమే.

(మానసం వై ....) మనస్సు శుద్ధమగుటవలననే విద్వాంసులు ప్రజాపతి-పరమేశ్వరుని నెరింగి నిత్యసుఖమును బొందుదురు. పవిత్రమగు మనస్సు వలననే సత్యజ్ఞానము గలుగును. ఆ మనస్సున విజ్ఞానాదులగు నే (ఋషి) గుణములున్నవో వానిమూలమున నీశ్వరుడు, జీవులును తమ తమ ప్రజలనుత్పన్నము చేయుదురు. మానసఋషి - జ్ఞానము - ప్రాణము మున్నగు వానిమూలమున ప్రజ - సంతానము కలుగును. కావున మనస్సును పవిత్రము; విద్యాయుక్తము జేయుటయు ధర్మమే యగును; ధర్మ సాధనమే యగును: మనస్సు పవిత్రమగుటవలననే ధర్మకార్యము లన్నియు సిద్ధించును. ఇవి యన్నియు ధర్మలక్షణములే. ధర్మమునకు గల లక్షణములలో కొన్ని పూర్వము చెప్పబడినవి. ఇంకను కొన్ని ముందు చెప్పబడును.

సం॥ "సత్యేన లభ్య స్తపసా హ్యేష ఆత్మా, సమ్యగ్ జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యమ్, అంతఃశరీరే జ్యోతిర్మయో హి శుభ్రో యం పశ్యంతి యతయః క్షీణదోషాః." ౧

ముం. ఉ. ౩-౧-౫.

"సత్యమేవ జయతే నానృతం. సత్యేన పంథా వితతో దేవయానః, యేనాక్రమన్త్యృషయో హ్యాప్తకామా యత్ర తత్ సత్యస్య పరమం నిధానమ్," ౨

ముం. ౩-౧-౬.

అనయోరర్థః—(సత్యేన లభ్యః) సత్యధర్మాచరణేనైవ ఆత్మా పరమేశ్వరో లభ్యో నాన్యథేత్యయం మంత్రః సుగమార్థః.

(సత్యమేవ) సత్యమాచరితమేవ జయతే; తేనైవ మనుష్యః సదా విజయం ప్రాప్నోతి; అనృతే నాధర్మాచరణేన పరాజయం చ. తథా సత్య ధర్మేణైవ దేవయానో—విదుషాం యః సదానందప్రదో మోక్షమార్గోఽస్తి, సోఽపి సత్యేనైవ విస్తృతః ప్రకాశితో భవతి. యేన చ సత్యధర్మానుష్ఠాన ప్రకాశితేన మార్గేణ ఆప్తకామా ఋషయ స్తత్రాక్రమంతి గచ్ఛంతి, యత్ర సత్యస్య ధర్మస్య పరమం నిధాన మధికరణం బ్రహ్మ వర్తతే, తత్ ప్రాప్య నిత్యానందమోక్షప్రాప్తా భవంతి. నాన్యథేతి. అత ఏవ సత్యధర్మానుష్ఠానం, అధర్మత్యాగశ్చ సర్వైః కర్తవ్య ఇతి.

తె॥ (సత్యేన లభ్యః) సత్యాచరణమనెడి ధర్మానుష్ఠానము, యథార్థజ్ఞానము, బ్రహ్మచర్యము మున్నగు శుభగుణములవలన నెల్లరకు నాత్మయగు పర మేశ్వరుడు తెలియబడును. దోషరహితులు—ధర్మాత్ములు, జ్ఞానులు నైన సంన్యాసులు జూచు—సాక్షాత్కారము జేసికొను పరమేశ్వరుడు శుద్ధుడు; ప్రకాశస్వరూపుడు; ఎల్లరి యాత్మలకు నాత్మ. అతని యాజ్ఞలనే యెల్లరు పరిపాలింపవలెను.

(సత్యమేవ....) సత్యము నాచరించువాడే యెల్లపుడు విజయమును, సుఖమును బొందును. మిథ్యాచారి—అసత్యకర్మముల నాచరించువాడు, సతతము పరాజయమును, దుఃఖమును బొందును. విద్వాంసుల కానందము నొసంగు మోక్షమార్గము కూడ సత్యాచరణమువలననే ప్రకటమగును. ఆ మార్గమునసే నడిచి యాప్తకాములైన ఋషులు, ధర్మాత్ములైన విద్వాంసులు సత్యసుఖము ననుభవింతురు. నిత్యము ప్రకాశించు బ్రహ్మమునొక్క సత్యస్వరూపమగు సుఖమునుకూడ సత్యాచరణమువలననే వారు పొందుదురు. అసత్యమువలన నెన్నడును బొందజాలరు. కావున నెల్లరు సత్యధర్మము నాచరించి యసత్యమును త్యజియింపవలెను.

సం॥ అన్యచ్చ, "చోదనాలక్షణోఽర్థో ధర్మః." ౧ పూ. మీ ౧-౧-౨
"యతోఽభ్యుదయ నిఃశ్రేయస సిద్ధిః స ధర్మః." ౨
వై. ద. ౧-౧-౨.

అనయోరర్థః—(చోదనా) వేదద్వారా యా సత్యధర్మాచరణస్య ప్రేరణాఽస్తి, తయైవ సత్యధర్మో లక్ష్యతే. యోఽనర్థా దధర్మాచరణాద్ బహిరస్తి, అతో ధర్మాఖ్యం లబ్ధ్వాఽర్థో భవతి. యస్యేశ్వరేణ నిషేధః క్రియతే, సోఽనర్థరూపత్వా దధర్మోఽయమితి జ్ఞాత్వా సర్వై ర్మనుష్యై స్త్యాజ్య ం

(యతోఽభ్యుద) యస్యాచరణా దభ్యుదయః – సాంసారిక మిష్టసుఖం సమ్యక్ ప్రాప్తంభవతి, యేన చ నిఃశ్రేయసం–పారమార్థికం మోక్షసుఖంచ, స ఏవ ధర్మోవిజ్ఞేయః; అతో విపరీతో హ్యధర్మశ్చ. ఇదమపి వేదానా మేవ వ్యాఖ్యానమస్తి.

ఇత్యనేకమంత్రప్రమాణ సాక్ష్యాది ధర్మోపదేశో వేదేష్వీశ్వరేణ సర్వ మనుష్యార్థ ముపదిష్టోఽస్తి. ఏక ఏవాయం సర్వేషాం ధర్మోఽస్తి. నైవ చాస్మాద్ ద్వితీయోఽస్తీతి వేదితవ్యమ్.

ఇతివేదోక్త ధర్మవిషయః సంక్షేపతః సమాప్తః

తె॥ రెండుసూత్రములకు నర్థము:—

(చోదనా) వేదములం దీశ్వరుడు మానవుల కేదిచేయుట కాజ్ఞాపించి యున్నాడో, ప్రేరణచేసియున్నాడో యదియే ధర్మము; పది చేయరాని దని నిషేధించియున్నాడో యది యధర్మము. కాని, యాధర్మము అర్థ యుక్తము-అధర్మాచరణ మనెడి యనర్థములేనిదిగ నుండును. ఈశ్వరుడు చేనిని నిషేధించియున్నాడో యది యనర్థరూప మగుటచే నధర్మమన బడును. ఇట్లు తెలిసికొని మానవులెల్లరు నధర్మమును విడిచి, ధర్మము నాచరింపవలెను.

(యతోఽభ్యు) చేని నాచరించుటవలన లోకమునం దుత్తమసుఖము, నిఃశ్రేయసము-మోక్ష సుఖము, లభించునో, యదియే ధర్మము. ఇది యును వేదవ్యాఖ్యానమే.

ఇట్టి యనేక వేదమంత్ర ప్రమాణములను, ఋషులయు, మునులయు సాక్ష్యములను జూచినపుడు, 'ఈశ్వరుడు మనుష్యులకు హితమొనర్చుటకై వేదములందు ధర్మము నుపదేశించి' నట్లు తెలియుచున్నది. కావున మానవులెల్లరు నీధర్మమునే యాచరింపవలెను. దీనింబట్టి మానవులకెల్ల రకు ధర్మమొక్కటియే యనియు, దీనికి భిన్నమైనది మరియొండు లేదనియు విదితమగుచున్నది. దీనికి భిన్నముగా నెంచువాడు మిథ్యా వాదియు, నజ్ఞానియు నగుచున్నాడు. ఇట్లే యధర్మమునుగూర్చియు నెరుగనగును.

వేదోక్త ధర్మవిషయము సంక్షేపముగ తెలుపబడినది.

అథ సృష్టివిద్యావిషయః

(సంక్షేపతః)

—※※※※—

సం॥ "నాసదాసీ న్నో సదా సీత్తదానీం నాసీద్రజో నో వ్యోమాఽపరో యత్,
కిమావరీవః కుహకస్య శర్మ న్నంభః కిమాసీద్గహనం గభీరమ్." ౧

"న మృత్యు రాసీదమృతం నతర్హి న రాత్ర్యా అహ్న ఆసీత్ ప్రకేతః,
ఆనీదవాతం స్వధయా తదేకం తస్మాద్ధాన్య న్నపరః కించనాస." ౨

"తమ ఆసీత్తమసా గూఢమగ్రేఽ ప్రకేతం సలిలం సర్వమా ఇదమ్.
తుచ్ఛ్యేనాభ్వపిహితం యదాసీ త్తపస స్తన్మహినా జాయతైకమ్" ౩

"కామ స్తదగ్రే సమవర్తతాధి మనసోరేతః ప్రథమం యదాసీత్.
సతో బంధు మసతి నిరవిందన్ హృది ప్రతీష్యా కవయో మనీషా." ౪

"తిరశ్చీనో వితతో రశ్మిరేషా మధఃస్వి దాసీ3దుపరి స్విదాసీ3త్.
రేతోధా ఆసన్ మహిమాన ఆసన్త్స్వధా అవస్తాత్, ప్రయతిః పరస్తాత్." ౫

"కో అద్ధా వేద క ఇహ ప్రవోచత్ కుత ఆజాతా కుత ఇయం విసృష్టిః
అర్వాగ్దేవా అస్య విసర్జనే నాథా కో వేద యత ఆబభూవ." ౬

"ఇయం విసృష్టిర్యత ఆబభూవ యది వా దధే యది వా న,
యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్త్సోఅఙ్గ వేద యది వా న వేద." ౭

ఋగ్ అ ఽ అ ౭ వ ౧౭ మం. ౧ ౨ ౩ ౪ ౫ ౬ ౭

ఏతేషా మభిప్రాయార్థః —

యదిదం సకలం జగద్ దృశ్యతే, తత్పరమేశ్వరేణైవ సమ్యగ్ రచ యిత్వా, సంరక్ష్య, ప్రలయావసరే వియోజ్య చ వినాశ్యతే. పునఃపున రేవ మేవ సదా క్రియత ఇతి.

(నాసదాసీత్) యదా కార్యం జగన్నోత్పన్న మాసీత్తదాఽసత్ సృష్టేః ప్రాక్ శూన్యమాకాశ మపి నాసీత్.

హూ! కుతః ?

ఉ: తద్వ్యవహారస్య వర్తమానాభావాత్ (నో సదాసీత్తదానీం) తస్మిన్ కాలే సత్–ప్రకృత్యాత్మక మవ్యక్తం సత్‌సంజ్ఞకం యజ్జగత్‌కారణం, తదపి నో ఆసీత్–నావర్తత. [తద్వ్యవహారస్య వర్తమానాభావాత్. అజాతపుత్రే దేవదత్తేపితృత్వ వ్యవహారాభావాత్. పితా నాస్తీతివ్యవహారవత్. తత్వాంత రాభావే తత్వాంతరోపాదానత్వరూప ప్రకృతిత్వ వ్యవహారాభావాత్, సత్యపి స్వరూపతో జగత్‌కారణే 'ప్రకృత్యాత్మక మవ్యక్తన్నాసీత్']

సంపాదక లేఖనమ్.

(నాసీద్ర.) పరమాణవోఽపి నాసన్ తద్వ్యవహారస్య వర్తమానాభావాత్, పరమాణువ్యవహారస్య అణువ్యవహారసాపేక్షత్వాత్. అణోశ్చేదానీ మనుత్పన్నత్వాత్, తచ్ఛష్ఠితమభాగరూప పరమాణు వ్యవహారానవకాశాత్. 'పరమాణువ్యవహారో నాసీత్' ఇత్యభిప్రాయేణ "పరమాణవోఽపి నాసన్ని త్యుక్తిర్ నాసంగతా 'అణోఃషష్ఠితమో భాగఃపరమాణురి' త్యత్ర సత్యార్థ ప్రకాశాష్టమసముల్లాసే శ్రీదయానందస్వామినఃసృష్ట్యుత్పత్తి ప్రక్రియా సందర్భోఽయ్యను సంధేయః. తథైవాత్రాస్తి ప్రసిద్ధోఽయ్యుక్తిః.

"జాలాంతరగతే భానౌ సూక్ష్మం యద్దృశ్యతే రజః
తస్య షష్ఠితమో భాగఃపరమాణుఃస ఉచ్యతే" (పంపాదకః)

(నోవ్యోమాపరో•యత్) వ్యోమాకాశమపరం యస్మిన్ విరాడాఖ్యే, సోఽపి నో ఆసీత్. కింతు పరబ్రహ్మణఃసామర్థ్యాఖ్య మతీవ సూక్ష్మం సర్వ స్యాస్య పరమకారణసంజ్ఞకమేవ తదానీం సమవర్తత. (కి మావరీవఃయత్) ప్రాతఃకుహకస్య వర్షాకాలే ధూమాకారేణ వృష్టం కంచిజ్జలం వర్తమానం భవతి. యథా నైతజ్జలేన పృథివ్యావరణం భవతి, నదీప్రవాహా దికం చ చలతి. అతఏవోక్తం తజ్జలం గహనం గభీరం కింభవతి? నేత్యా హ. కింత్వావరీవఃఆవరకమాచ్ఛాదకం భవతినైవ కదాచిత్; తస్యాతీవాల్ప త్వాత్. తథైవ సర్వం జగత్ తత్సామర్థ్యా దుత్పద్యాస్తి. తచ్ఛర్మణి శుద్ధే బ్రహ్మణి కిం గహనం గభీర మధికం భవతి? నేత్యాహ. అతస్తద్ బ్రహ్మణఃకదాచిన్నైవావరకం భవతి.

పూ: కుతఃఽ

ఉ: "జగతఃకించిన్మాత్రత్వాద్ బ్రహ్మణోఽనంతత్వాచ్చ."

న మృత్యురాసీదిత్యాదికం సర్వం సుగమార్థమ్; ఏషామర్థం భాష్యే వక్ష్యామి.

(ఇయం విసృష్టిః) యతః పరమేశ్వరా దియం ప్రత్యక్షా విసృష్టి ర్వివిధా సృష్టి రాబభూవోత్పన్నాఒఒసీదస్తి. తాం స ఏవ దధే ధారయతి రచయతి, యది వా వినాశయతి, యది వా న రచయతి. యోఒస్య సర్వస్యాధ్యక్షః స్వామీ. (పరమే వ్యోమన్) తస్మిన్ పరమాకాశాత్మని పరమే ప్రకృష్టే, పరమే వ్యోమవద్ వ్యాపకే పరమేశ్వర ఏ వేదానీమపి సర్వా సృష్టిర్ వర్తతే. ప్రలయావసరే సర్వస్యాదికారణే పరబ్రహ్మసామర్థ్యే ప్రలీనా చ భవతి. (సోఒధ్యక్షః) స సర్వాధ్యక్షః పరమేశ్వరోఒస్తి. (అఙ్గవేద) హే అఙ్గ! మిత్ర! జీవ! తం యో వేద, స విద్వాన్ పరమానందమాప్నోతి. యది తం సర్వేషాం మనుష్యాణాం పరమిష్టం సచ్చిదానందాదిలక్షణం నిత్యం కశ్చినైవ వేద. వా నిశ్చయార్థే, స పరమం సుఖమపి నాప్నోతి. ౭

తెఱ పరమేశ్వరుడే యీ సంపూర్ణ విశ్వమును సృష్టించును; రక్షించును; ప్రళయ కాలమున నాశ మొనర్చును. ఈ సృష్టి స్థితిలయ చక్రము ఎల్లపుడు నడుచుచునే యుండును.

(నా సదాసీత్) ఈ కార్యసృష్టి యేర్పడుటకు ముందు సర్వశక్తిమంతుడగు పరమేశ్వరుడు, జీవాత్మలు, జగత్కారణము — జగత్తును నిర్మించుటకు వలయు సామగ్రియు నుండెను. అప్పుడు (అసత్) శూన్యము—ఆకాశము — కంటికి కనబడనిది కూడ లేకుండెను.

పూ: ఎందువలన?

ఉ: ఆ సమయమున దాని వ్యవహారమే లేకుండెను. (నో సదాసీత్త దానీమ్) ఆ సమయమున, (సత్) సత్వగుణము, రజోగుణము, తమోగుణము నను పేరుగల ప్రకృతికి సంబంధించిన వ్యవహారము కూడ లేదు [జగత్తున కుపాదాన కారణము 'ప్రకృతి' యనబడును. ప్రకృతి యున్నదను వ్యవహారము కార్యజగత్తేర్పడినపుడే యుండును. దేనినుండి 'మరియొక తత్వ ముత్పన్నమగునో యది ప్రకృతి' యని దార్శనికులు వ్యవహరింతురు. పుత్రుడు కలుగనంతవరకు తండ్రి తండ్రి యని వ్యవహరింప బడడు. పుత్రుడు కలిగిన తదుపరి తండ్రి పిత యని పిలువబడును. ఇట్లే యెటనైన ప్రకృతి యుత్పన్నమైనదను ప్రయోగము లభించిన 'నట కార్యోత్పత్తికి తరువాతనే 'ప్రకృతి' శబ్దప్రయోగము చేయబడినట్లు తెలియనగును' (అని మూలగ్రంథ సంపాదకుడు.)]

(నాసీద్రజః) ఆ సమయమున పరమాణువుల వ్యవహారమును లేదు. [పరమాణుపద వ్యవహార మణువ్యవహారమునకు తరువాతనే యేర్పడును. (౬౦) అరువది పరమాణువులు కలిసి యొక 'అణు' వగును. అణు వేర్పడకముందు దాని యరువదియవాంశమగు పరమాణు వ్యవహార మెట నుండగలదు? ౬౦ పరమాణువు లొక యణువగునని సత్యర్థప్రకాశపు రెనిమిదవ సముల్లాసమున దయానందస్వాములు వ్రాసియుండిరి. కావున 'పరమాణవోఽపి నాసన్' అను వాక్యమునకు పై అనువాదము చేయ బడినది. అణువులలో నరువదియవ భాగము పరమాణువు. దీనిని దెలుపు ప్రసిద్ధశ్లోక మొకటి ఉన్నది.

"జాలాంతరగతే భానౌ సూక్ష్మం యద్దృశ్యతే రజః
తస్య షష్ఠితమో భాగః పరమాణుః స ఉచ్యతే."

"కిటికీనుండి లోపల ప్రవేశించు సూర్యకాంతిలో గనబడు నలకలలో నరువదియవ యంశము పరమాణువని చెప్పబడును." మూ. గ్రం. సం.] అశ్లే (నోవ్యో) విరాట్టు — సమస్త స్థూలజగత్తుకు నివాసస్థానము - ఆధారము కూడ నప్పుడు లేదు.

[ఇట విరాట్టు పదమునకు సర్వశరీరములకు చెందిన సమష్టిదేహమని యర్థము గ్రహింపవలెను. ఇదియే సంపూర్ణసృష్టికి నాధారము. సర్వ బ్రహ్మాండము దీనికి శరీరమని భావము. సూర్యచంద్రులు నేత్రములు, వాయువు ప్రాణము, భూమి పాదములు. విరాట్ పదమునకు దయానంద స్వామి 'తతో విరా డజాయత' అను మంత్రవ్యాఖ్యానమున నీ యర్థమే వివరించిరి — అని సంపాదకీయము.]

ఆ సమయమున స్థూలజగత్తునకు సూక్ష్మోపాదాన కారణము — పరమేశ్వరుని సామర్థ్యములేక సంపత్తి — పరమేశ్వరునకంటె భిన్నముగ నింకొకటి యుండెను.

[సృష్టి యేర్పడుటకు పూర్వము జగత్తునకు ఉపాదాన కారణమును ప్రకృతియని కానీ, పరమాణువులని కానీ వ్యవహరింప ననువుగానిచో, ఏనామము వ్యవహరింపదగియుండెనను ప్రశ్న యుదయించును. దానికి సమాధానముగ మహర్షి దయానందులు 'బ్రహ్మసామర్థ్య' మని చెప్ప వచ్చునని యీ మంత్రవ్యాఖ్యానమున సూచించియున్నారు. సంస్కృత

సాహిత్యమున రాజసేనను 'రాజబల' మని వ్యవహరింతురు. సేన రాజుకంటె భిన్నమైనను రాజబలమను పేరుతో వ్యవహరింతురు. దానితోనే రాజు విజయమును సంపాదించును. అట్లే స్థూలజగత్తునకు, సృష్టికి, ఉపాదాన కారణమగు ప్రకృతి పరమేశ్వరునకంటె భిన్న మే. అయినను, నది పరమే శ్వరుని సామర్థ్యము – సంపత్తి అనదగును. దానినుండియే యీ కార్య జగత్తును పరమేశ్వరుడు సృష్టించును. కావున సృష్టికి పూర్వము – ప్రళయ కాలమున పరమేశ్వరుడు కాక ప్రకృతి - అతని సామర్థ్యము, ఒకటి పరమే శ్వరునకు భిన్నముగా నున్నదను వ్యాఖ్యానము సముచితమే.' మూ.) గ్రం. సం.)]

(కిమావరీ:) ఈవర్తమాన జగత్తుకూడ ననంతము, శుద్ధమునగు బ్రహ్మ మును గప్పజాలదు. అంతకంటె నధికముగానీ, అగాధముకానీ కాజాలదు- మంచు నీరు భూమిని కప్పిపుచ్చ జాలనట్లు, నదిలో ప్రవాహమును గల్పింప జాలనట్లు ఈప్రపంచము కూడ పరమేశ్వరునికంటె నధికమై యతని కావ రణము గలిగింప జాలదని తెలియుచున్నది.

ప్రశ్న: ఎందువలన?

ఉ: పరమేశ్వరుడు అనంతుడు. అతనిచే నిర్మింపబడిన యీ జగత్తు నతనితో బోల్చిన నత్యల్పమగును.

(న మృత్యు...) జగత్తు లేనపుడు మృత్యువును లేకుండెను. జగత్తు సంయోగముచే నేర్పడియున్నపుడు శరీరాదుల వియోగమేర్పడు నవ కాశముండును. ఈ వియోగమునకే మృత్యువని పేరు. కావున స్థూల జగత్తేర్పడుటకు ముందు మృత్యువునకు స్థానమెక్కడినుండి వచ్చును? మృత్యువు లేనపు డమరత్వము కూడ నుండదు. (రాత్ర్యా అహ్నా:) రాత్రింబవళ్లను విభాగమునకు సంబంధించిన (ప్రకేత) జ్ఞానముకూడ లేదు. అపుడు ఒక యాత్మతత్వము (స్వధయా) తనశక్తితో - స్వధా = మూల కారణముతో ప్రాణవాయువులేని చేతనము మాత్రముండెను. దానికి భిన్నముగ కొండొక శ్రేష్ఠవస్తువులేదని నిశ్చయముగ నెరుగుము.

(తమ ఆసీదితి) ఈ జగత్తంతయు సృష్టికిపూర్వమున నంధకారముతో నావృతమై, రాత్రిరూపమున నెరుగుట కనర్హమైయుండెను. ఈ జగ త్తంతయు నాకాశరూపమున నుండెను. పరమేశ్వరునం దేకదేశమున

తుచ్ఛమై - అల్పమై, ఆచ్ఛాదితమై యుండెను. తదుపరి పరమేశ్వరుడు తన సామర్థ్యముచే కారణరూపమున నున్న జగత్తును - ప్రకృతిని - కార్య రూపమున - స్థూలజగద్రూపమున నొనర్చెను.

(కామస్తదగ్రే) ఈప్రథమ సమయమున మనఃశక్తి యొకటి యుండెను. దానిలో సంకల్ప ముదయించెను. దానితో సమస్తజగత్తు నేర్పడెను. సత్, అసత్ - చేతనము, జడము, ఆత్మ, అనాత్మ అను వీనిలో పరస్పర బంధుత్వము - సంబంధము కలదని జ్ఞానులు తెలిసికొనిరి. జ్ఞానులు దూర దృష్టితోను, సూక్ష్మబుద్ధితోను తమ హృదయములందే యాథార్థ్యము నెరుగుదురు. కావునసే చేతనమగు నాత్మ సంకల్పము జడమగు మనస్సుతో గలిసి కార్య మొనర్పగలదు. ౪

(తిరశ్చీనో) పరమాత్మ, జీవాత్మ, జగత్తునకు మూలకారణమగు ప్రకృతి-అను నీ మూడింటి తేజఃకిరణ మొకటి యన్ని వైపుల వ్యాపించెను అయ్యది పైన, క్రింద, నాలుగువైపుల నాశ్చర్యకారకమయ్యెను. బల మును ధరించి, పోషించు జీవులనేకులు గలరు. ఆత్మలో మొదటినుండియు నిజధారణశక్తియు, సంతమువరకు నడుచు ప్రయత్నమును నున్నవి. ౫

(కో అద్ధా...) మనుష్యులకు జగత్తును రచించుటకు వలయు ప్రక్రియ సాక్షాత్తుగ తెలియదు. సృష్ట్యుత్పత్తివిషయమున ప్రత్యక్షజ్ఞానము కలు గుట యసంభవము. సూర్యచంద్రాది కాంతిమంతములగు పదార్థము లేర్పడుటకు పూర్వమే సృష్టిప్రారంభమై యుండెను. అది యెప్పుడు ప్రారంభమైనదో, యెక్కడినుండి ప్రారంభమైనదో మనుష్యు డెవ డెరుగ గలడు?

(ఇయం విసృష్టిః) ఈ నానావిధములగు జగత్తును రచియించిన పర మేశ్వరుడే దీనిని ధరించును; నాశనముజేయును, అతడే దీనికి స్వామి. మిత్రములార! పరమేశ్వరుని బుద్ధితో తెలిసికొనినవారే యతనిని బొందు దురు. ఎరుగనివాడు దుఃఖమున బడియుండును. పరమేశ్వరు డాకాశము వలె వ్యాపకుడు. అతనియందే సమస్తజగత్తు నివసించుచున్నది. ప్రళ యమునను కారణరూపమున నీశ్వరుని సామర్థ్యమునందే యుండును. మరల నతనిచ్ఛలననే యత్పన్నమగును.

సం॥ "హిరణ్యగర్భః సమవర్తాగ్రే భూతస్య జాతః పతిరేక ఆసీత్,
స దాధార పృథివీం ద్యా ముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ." ౯
ఋ, అ, ౮, ౭–౩–౧.

(హిరణ్యగర్భః) అగ్రే సృష్టేః ప్రాక్, హిరణ్యగర్భః పరమేశ్వరో జాతస్యోత్పన్నస్య జగత ఏకోఽద్వితీయః పతిరేవ సమవర్తత. స పృథివీ మారభ్య ద్యుపర్యంతం సకలం జగద్రచయిత్వా (దాధార) ధారితవానస్తి. తస్మై సుఖస్వరూపాయ దేవాయ హవిషా వయం విధేమేతి. ౯

తె॥ (హిరణ్య ...) పరమేశ్వరు డొక్కడే సృష్టికిపూర్వ ముండెను. అత డీసమస్తజగమునకుస్వామి. అతడే భూమిమొదలు సూర్యునివరకుగల సర్వ జగత్తును రచియించి ధరించుచున్నాడు. కావున నా సుఖస్వరూపుడగు దేవునే మనమెల్లరము నుపాసింపవలెను. ఇతరు నుపాసింపరాదు.

సం॥ "సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్,
స భూమిగ్ం సర్వతః స్పృత్వాఽత్యతిష్ఠ ద్దశాంగులమ్." ౯
యజు. ౩౧, ౧.

(సహస్రశీర్షా....) అత్ర మంత్రే పురుష ఇతి పదం విశేష్యమస్తి. సహస్రశీర్షేత్యాదీని విశేషణాని చ. అత్ర పురుషశబ్దార్థే ప్రమాణాని—
'పురుషం పురిశయ ఇత్యాచక్షీరన్." ని. ౧–౧౧.

(పురి)పురి నంసారే శేతే సర్వమభివ్యాప్య వర్తతే, స పురుషః పరమేశ్వరః.

పురుషః పురిసాదః, పురిశయః, పూరయతేర్ వా. పూరయ త్యంతరి త్యంతర పురుష మభిప్రేత్య-"యస్మాత్ పరం చాపరమస్తి కించిద్, యస్తా న్నాణీయో న జ్యాయోఽస్తి కించిత్, వృక్ష ఇవస్తబ్ధో దివి తిష్ఠ త్యేక స్తేనేదం పూర్ణం పురుషేణ సర్వం" ఇత్యపి నిగమో భవతి. ని, అ. 2. ఖం. 3.

(పురుష.) పురి సర్మస్మిన్ సంసారేఽ భివ్యాప్య సీదతి వర్తత ఇతి. (పూరయతేర్ వా) యః స్వయం పరమేశ్వర ఇదం సర్వం జగత్ స్వరూపేణ పూరయతి వ్యాప్నోతి తస్మాత్ స పురుషః. (అంతరితి) యో జీవస్యాప్యంతర్ మధ్యేఽభివ్యాప్య పూరయతి తిష్ఠతి స పురుషః. త మంతర పురుష మంత ర్యామినం పరమేశ్వర మభిప్రేత్యేయమ్ ఋక్ ప్రవృత్తాస్తి. (యస్తాత్పరం) యస్మాత్ పూర్ణాత్ పరమేశ్వరాత్ పురుషాఖ్యాత్ పరం ప్రకృష్ట ముత్తమం

కించిదపి వస్తు నాస్త్యేవ; తథా యస్మా దణీయః సూక్ష్మం, జ్యాయః స్థూలం మహద్వా, కించిదపి ద్రవ్యం నభూతం; నభవతి; నైవచ భవిష్య తీత్యవ ధేయమ్. యః స్తబ్ధో నిష్కంపః సర్వస్యాస్థిరతాం కుర్వన్‌సన్ స్థిరోఽస్తి, క ఇవ: (వృక్షఇవ) యథావృక్షః శాఖాపత్రపుష్పఫలాదికం ధారయన్ తిష్ఠతి, తథైవ పృథివీసూర్యాదికం సర్వం జగద్ ధారయన్, పరమేశ్వరోఽ ఖిల్వాప్య స్థితోఽస్తీతి. యశ్చైకోఽద్వితీయోఽస్తి నాస్య కశ్చిత్ సజాతీయో విజాతీయో వా ద్వితీయ ఈశ్వరోఽస్తీతి. తేన పురుషేణ పురుషేణ పరమా త్మనా యత ఇదం సర్వం జగత్ పూర్ణం కృతమస్తి, తస్మాత్ పురుషః పరమేశ్వర ఏవోచ్యతే. ఇత్యయం మంత్రో నిగమో నిగమనం పరం ప్రమాణం భవతీతి వేదితవ్యమ్,

"సర్వం వై సహస్రగ్ం సర్వస్య దాతాఽసీత్యాది." శత. ౭. ౫.

(సర్వం) సర్వమిదం జగత్ సహస్రనామక మస్తీతి విజ్ఞేయమ్.

(సహస్రశీ) సహస్రాణ్యసంఖ్యాతా న్యస్మదాదీనాం శిరాంసి యస్మిన్ పూర్ణే పురుషే పరమాత్మని, న సహస్రశీర్షా పురుషః (సహస్రాక్షః స.) అస్మదాదీనాం యస్మిన్ సహస్రాణ్యక్షీణ్యస్మిన్, ఏవమేవ సహస్రాణ్యసంఖ్యాతాః పాదాశ్చ వర్తంతే, స సహస్రాక్షః సహస్రపాచ్చ (సభూమిం సర్వతఃస్పృత్వా) స పురుషః పరమేశ్వరః సర్వతః సర్వేభ్యో బాహ్యాంతర్దేశేభ్యో (భూమిరితి) భూతానా ముపలక్షణం, భూమి మారభ్య ప్రకృతిపర్యంతం సర్వం జగత్ స్పృత్వాఽఖిల్వాప్య వర్తతే (అత్య) దశాంగుల మితి బ్రహ్మాండ హృదయయో రుపలక్షణమ్. అంగుల మిత్యవయవోపలక్షణేన మితస్య జగతోఽత్ర గ్రహణం భవతి. పంచస్థూల భూతాని, పంచసూక్ష్మాణి చైత దుభయం మిలిత్వా, దశావయవాఖ్యం సకలం జగదస్తి. అన్యచ్చ - పంచప్రాణాః, సేంద్రియం చతుష్టయ మంతఃకరణం, దశమో జీవశ్చ, ఏవమే వాన్యదపి. జీవశ్చ హృదయం దశాంగులపరిమితం చ తృతీయం గృహ్యతే. ఏతత్ త్రయం స్పృత్వా వ్యాప్యాత్యతిష్ఠత్. ఏతస్మాత్ త్రయాద్ బహిరపి వ్యాప్తః సన్నవస్థితః, అర్థాత్ బహిరంతశ్చ పూర్ణో భూత్వా పరమేశ్వరోఽ వతిష్ఠత ఇతి వేద్యమ్.

తె॥ (సహస్రశీ) ఈమంత్రమున 'పురుష' శబ్దము విశేష్యము. ఇతర 'సహస్రశీర్షా' మున్నగు పదములన్నియు దానికి విశేషణములు. నిరుక్త మున జెప్పిన వ్యుత్పత్తిననుసరించి యీసమస్త జగత్తున పూర్ణుడై

యుండువాడు పురుషుడనబడును. తన వ్యాపకత్వముతో జగత్తును నింపు వాడు పూజించువాడు పురుషుడని భావము. పురమునకు బ్రహ్మాండమని కాని, శరీరమనికాని యర్థము. వానియందు సర్వత్ర వ్యాప్తుడై జీవులలోను వ్యాపకుడై యుండువాడు పురుషుడు అంతర్యామి యనబడును. ఈ యంతర్యామి యనునర్థమును నిరూపించుటకు యాస్కముని యుల్లేఖించిన ప్రమాణములకర్థ మీ క్రింది పంక్తులలో జదువుడు.

(యస్మాత్ పరం) పూర్ణుడగు నా పరమేశ్వరునికంటె నుత్కృష్టుడు-గొప్పవాడు-కానీ, పూర్వుడు కానీ మరియొకడులేడు. (నాపరమస్తి) అతనికి సమానమైన వస్తువుకానీ. యుత్తమమగు వస్తువుకానీ, యతనికి తరువాత మిగిలియుండు వస్తువుకానీ యింకొకటిలేదు. అతనికంటె సూక్ష్మమగు వస్తువుకానీ, గొప్పవస్తువుకానీలేదు, ఉండబోదు; ఉండి యుండదు. ఆ పరమేశ్వరుడను పదార్థము స్థిరమైనది. వృక్షము, పత్ర పుష్ప ఫలములను, కొమ్మలను ధరించి స్థిరముగా నుండునట్లు, పరమేశ్వ రుడు పృథివ్యాది సూర్యపర్యంత సమస్త బ్రహ్మాండమును ధరించి యందు వ్యాపకుడై, స్థిరుడై యున్నాడు. అతడద్వితీయుడు అతనికి సజాతీ యుడు కానీ, విజాతీయుడు కానీ యీశ్వరుడింకొకడులేడు. అతడీ సంపూర్ణ జగత్తునందు పూర్ణుడై వ్యాప్తుడై యున్నాడు; కావున పురు షుడనబడును. పురుష శబ్దార్థమునకు నిరుక్తాది ప్రమాణములు సంస్కృ తమున వ్రాయబడినవి. అందు జూడనగును, శతపథమున సంపూర్ణ జగత్తునకు, అసంఖ్యతకు నామము 'సహస్ర' మని చెప్పబడినది.

(సహస్రశీ) ఎవనిలో సంపూర్ణ విశ్వమునందలి ప్రాణుల యసంఖ్య శిరస్సులు, నేత్రములు, పాదములు నున్నవో యతడు—ఆపరమేశ్వరుడు సహస్రశీర్షుడు, సహస్రాక్షుడు, సహస్రపాదుడు ననబడును. అతడనం తుడు. ఆకాశమున సర్వపదార్థములు నుండును, కాని, యాకాశము వాని నంటకయుండును-దేనిచేతను నది బంధింపబడదు. అట్లే పరమేశ్వ రునియందు నుండును. కాని, యతడు దేనికిని బద్ధుడుకాడని యెరుగ నగును.

(సభూమిగ్ం సర్వతః స్పృత్వా) ఆ పురుషుడు సమస్త జగత్తునంతటను స్పృశించుచు పూర్ణుడై పృథివ్యాది సర్వలోకములను ధరించుచున్నాడు.

(అత్యతిష్ఠత్) దశాంగులపదము బ్రహ్మాండమునకును, హృదయమునకును వాచకము — నామము. అంగులపద మవయవ (అంగ) బోధకము. కావున నీపదముచే నిట స్థిమితప్రపంచము గ్రహింపనగును. పంచస్థూల భూతములు, పంచసూక్ష్మభూతములు కలిసి పది - దశ - జగత్తున కవయవములు. పంచప్రాణములు, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము, జీవుడు నను నిపదియు నవయవములుగ గ్రహింపనగును. శరీరమున హృదయముకూడ దశాంగుళ పరిమాణము గలదిగ నెంచబడును. ఇట్లు దశాంగుళపదముచే జగత్తు, ప్రాణాదులు, హృదయము నను మూడును గ్రహింపవచ్చును. పరమేశ్వరు డీ మూడింటియందును పూర్ణుడై యున్నాడు. కావున పురుషు డనబడును. దశాంగుల పదవాచ్యములయిన జగదాదుల నుల్లంఘించి - యతిక్రమించి యస్థిరుడైయున్నాడు; కావున నతడే యీ జగత్తును రచించువాడునై యున్నాడు.

సం॥ "పురుష ఏవేదగ్ం సర్వం యద్భూతం యచ్చ భావ్యం
ఉతామృతత్వస్యేశానో యదన్నేనాతిరోహతి." ౧౦

యజు. ౩౧ - ౨.

(పురుషఏవేదం) ఏతద్విశేషణయుక్తః పురుషః పరమేశ్వరః (యద్భూతం) యజ్జగదుత్పన్నమభూత్, యద్భావ్య ముత్పత్స్యమానం. 'చ' కారాద్ వర్తమానంచ, తత్త్రికాలస్థం సర్వం విశ్వం, పురుషఏవ కృతవానస్తి; నాన్యః నైవాతో హి పరః కశ్చిజ్జగద్రచయితాఽస్తీతి నిశ్చేతవ్యమ్. ఉతాపి సఏవేశాన ఈషణశీలః, సర్వేస్యేశ్వరోఽమృతత్వస్య మోక్షభావస్య స్వామీ దాతాస్తి. నైవైతద్దానే కస్యాప్యన్యస్య సామర్థ్యమస్తీతి. పురుషో యద్ యస్మాదన్నేన పృథివ్యాదినా జగతా సహాతిరోహతి వ్యతిరిక్తఃసన్ జన్మాదిరహితోఽస్తి. తస్మాత్ స్వయమజఃసన్ సర్వంజనయతి. స్వసామర్థ్యాదికారణాత్ కార్యం జగదుత్పాదయతి. నాన్యాదికారణం కించిదస్తి. కించ సర్వస్యాదినిమిత్తకారణం పురుషఏవాస్తీతి వేద్యమ్. ౧౦

తె॥ (పురుషఏవేదం) పూర్వమంత్రమున వర్ణింపబడిన పురుషుడే-పరమేశ్వరుడే పూర్వముత్పన్నమైనట్టియు, ఇప్పుడుత్పన్నమగుచున్నట్టియు, నికముందు త్పన్నము కానున్నట్టియు జగత్తును రచించువాడై యున్నాడు. అతడు తక్క మరియొకడెవడును నీజగత్తును రచియించువాడులేదు. అతడు

(ఈశానః) సర్వశక్తిమంతుడు. (అమృతత్వస్య) మోక్షమునొసంగువాడును నతడే. (అన్నేన) అతడీ జగత్తుతోపాటు వ్యాపకుడై యుండుటయేకాక, జగత్తునకు వేరుగ దీనిని మించియు నున్నాడు. అతనికి జన్మాదులులేవు. అతడే తన యాదినిమిత్తభూత సామర్థ్యమునుండి సమస్తజగత్తునుత్పన్నము చేయును. స్వయముగనెన్నడు జన్మింపడు. అతని కాదికారణమొండును లేదు. అతడే సమస్తసృష్టికి నాదికారణము. ౧౦

సం॥ "ఏతావానస్య మహిమాఽతో జ్యాయాంశ్చ పూరుషః
పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యా మృతందివి." ౧౧
యజు. ౩౧-౩

(ఏతావాన్) అస్య పురుషస్య భూత భవిష్యద్ వర్తమానస్థో యావాన్ సంసారోఽస్తి, తావాన్ మహిమా వేదితవ్యః.

పూ॥ ఏతావానస్య మహిమాస్తి చేత్తర్హితస్య మహిమ్నః పరిచ్ఛేది ఇయత్తా జాతేతి గమ్యతే?

ఉ॥ అత్రబ్రూతే. (అతోజ్యాయాంశ్చపురుషః నైతావన్మాత్ర ఏవ మహిమేతి. కింతర్హి! అతోఽప్యధికతమో మహిమానంతస్తస్యాస్తీతి గమ్యతే. ఆత్రహ. (పాదోఽస్య) అస్యానంత సామర్థ్యస్యేశ్వరస్య (విశ్వా) విశ్వాని ప్రకృత్యాది పృథివీపర్యంతాని సర్వాణి భూతాన్యేకః పాదోఽస్తి. ఏకస్మిన్ దేశాంశే సర్వం విశ్వం వర్తతే. (త్రిపాదస్యా) అస్య దివి ద్యోతనాత్మకే స్వస్వరూపేఽమృతం మోక్షసుఖమస్తి, తథాఽస్య దివి ద్యోతకే సంసారే త్రిపా జ్జగ దస్తి, ప్రకాశ్యమానం జగ దేకగుణమస్తి, ప్రకాశకంచ తస్మా త్త్రిగుణమితి, స్వయంచ మోక్షస్వరూపః సర్వాధిష్ఠాతా సర్వోపాస్యః సర్వా నందః సర్వప్రకాశకోఽస్తి. ౧౧

తె॥ (ఏతానానస్య) భూతభవిష్యద్వర్తమానకాలములందెల్లప్పుడు నుండు నీ ప్రపంచమంతయు నాపరమేశ్వరుని మహిమయే.

పూ: 'పరమేశ్వరుని మహిమ ప్రపంచమంత' యని నుడివిన దానికి కొలత యేర్పడుచున్నది. అందువలన దానికంతము అవధి యున్నదన వచ్చునా?

ఉ: (అతో జ్యాయాంశ్చ పూరుషః) ఆ పరమేశ్వరుని మహిమ కంతము లేదు. (పాదోఽస్య విశ్వా భూతాని) ఈప్రకటమగు విశ్వమంతయు నా పరమేశ్వరుని యందెక్కడనో యొక యంశమునమాత్రమే యున్నది. (త్రిపాదస్యామృతం దివి.) ఈజగత్తును ప్రకాశింపజేయు పరమేశ్వరుడు జగతునకంటె మూడింతలగును. ప్రకాశ్యమాన జగతొక యంశమెన ప్రకాశకజగత్తు – పరమేశ్వరుడు – మూడంశములెక్కువ. ద్యోత నాత్మకినగు పరమేశ్వరుని స్వరూపమునందే మోక్షసుఖమున్నది. పరమేశ్వరుడు స్వయం మోక్షస్వరూపుడు. సర్వమునకు నత డధిష్ఠాత. ఎల్లరకు నుపాస్యుడు నానందప్రదుడునై యున్నాడు. ౧౧.

స॥ "త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః పాదోఽస్యేహాభవత్పునః
తతో విష్వఙ్వ్యక్రామత్ సాశనానశనే అభి." ౧౨

యజు. అ. ౩౧. మం. ४.

(త్రిపాద్) అయం పురుషః పరమేశ్వరః పూర్వోక్తస్య త్రిపాదోపలక్షితస్య సకాశా దూర్ధ్వ ముపరిభాగేఽర్థాత్ పృథగ్ భూతోఽస్త్యేవ్యేత్యర్థః. ఏకపాదోపలక్షితం యత్ పూర్వోక్తం జగదస్తి. తస్మాదపీహాస్మిన్ సంసారే స పురుషః పృథగభవత్-వ్యతిరిక్త ఏవాస్తి. స చ త్రిపాత్, సంసార ఏక్పాచ్చ మిలిత్వా సర్వ శ్చతుష్పాద్ భవతి. అయం సర్వః సంసార ఇహాస్మిన్ పరమాత్మన్యేవ వర్తతే. పునర్ లయసమయే తత్సామర్థ్యకారణే ప్రలీనశ్చ భవతి. తత్రాపి స పురుషో ఽవిద్యాంధకారాజ్ఞాన జన్మ మరణ జ్వరాది దుఃఖా దూర్ధ్వః పరః (ఉదైత్) ఉదితః ప్రకాశితో వర్తతే. (తతోవి) తతస్తత్సామర్థాత్ సర్వమిదం విశ్వముత్పద్యతే. కించతత్? (సాశనానశనే.) యదేక మశనేన భోజనకరణేన సహ వర్తమానం జంగమం జీవ – చేతనాది సహితం జగత్; ద్వితీయ మనశన మవిద్యమాన మజ్ఞానం భోజనం యస్మిం తత్ పృథివ్యాదికంచ యజ్జడం – జీవసంబంధ రహితం జగద్ వర్తతే, తదుభయం తస్మాత్ పురుషస్య సామర్థ్య కారణాదేవ జాయతే. యతః స పురుష ఏతద్ ద్వివిధం జగద్ వివిధతయా సుష్ఠురీత్యా సర్వాత్మతయాఽంచతి, తస్మాత్ సర్వం ద్విధం జగదుత్పాద్య (అభివ్యక్రామత్) సర్వతో వ్యాప్తవానస్తి. ౧౨.

తె॥ (త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః) పురుషుడు – పరమేశ్వరుడు – ప్రకాశకుడు నగు నా త్రిపాదుడు, జగత్తునకు పైన వేరుగనుండియు జగత్తునందు వ్యాపకుడై యున్నాడు. అతడు ప్రకాశస్వరూపుడు, సర్వవ్యాపకుడు,

అన్నింటికంటెను భిన్నుడు. ఒకపాదమని వర్ణింపబడిన నీ జగత్తునకును నతడు భిన్నుడే. (పాదోఽస్యేహాభవత్పునః) పరమేశ్వరుని బట్టిచూచిన నీ జగత్తంతయు నతనిలో నొకపాద మనదగియున్నది. ఈ స్థూల జగత్తునకు జన్మము, వినాశము నెల్లప్పుడు జరుగుచుండును. పురుషునకు జన్మవినాశాది ధర్మము లుండవు. అతడు సదా ప్రకాశమానుడై యున్నాడు. (తతో విష్వఙ్ వ్యక్రామత్) ఈ నానావిధములగు జగత్తంతయు నా పరమేశ్వరుని సామర్థ్యమునుండియే యుత్పన్నమయినది. (సాశనానశనే) ఈ జగత్తు ద్వివిధము. ఒకటి – చేతనాత్మకము; భోజనాదులకొఱకు దీని చెప్టించును. జీవసంయుక్తమై యుండును. రెండు – అనశనము – జడము. భోజనాదుల కది చేష్టింపదు. స్వయమది భోజన మగుట కేర్పడినది, దానిలో జ్ఞానమే యుండదు. స్వయముగ చేష్టల నొనర్పజాలదు. ఇట్లు ద్వివిధములగు నీ జగత్తంతయు నా పురుషుని సామర్థ్యమునుండియే యుత్పన్నమగును, ఆ పురుషుడు దీనిని నిర్మించును. అతడే విశ్వమునందంతటను వ్యాపకుడై దీనిని ధరించి చూచుచున్నాడు, అతడే యీ సమస్తజగత్తు నన్నివిధముల నాకర్షించుచున్నాడు. ౧౨

సం॥ "తతో విరాడజాయత విరాజో అధిపూరుషః
స జాతో అత్యరిచ్యత పశ్చాద్ భూమి మథో పురః." ౧౩

యజు. అ. ౩౧, మం. ౫.

(తతో విరాడజాయత) తతస్తస్మాద్ బ్రహ్మాండశరీరః సూర్యచంద్ర నేత్రో, వాయుప్రాణః, పృథివీపాదః – ఇత్యాద్యలంకారలక్షణలక్షితో హి సర్వశరీరాణాం సమష్టిదేహో వివిధైః పదార్థైరాజమానః సన్, విరాట్ అజాయతోత్పన్నోఽస్తి. (విరాజో అధిపూరుషః) తస్మాద్ విరాజోఽధి ఉపరి పశ్చాత్ బ్రహ్మాండత్వావయవైః పురుషః సర్వప్రాణినాం జీవాధికరణో దేహః, పృథక్ అజాయతోత్పన్నోఽభూత్. (సజాతో అ....) సదేహో బ్రహ్మాండావయవైరేవ వర్ధతే. నష్టః సంస్తస్మిన్నేవ ప్రలీయత ఇతి. పరమేశ్వరస్తు సర్వేభ్యో భూతేభ్యోఽత్యరిచ్యతాతిరిక్తః పృథగ్ భూతోఽస్తి. (పశ్చాద్ భూమి మథో పురః) పురః పూర్వం భూమి ముత్పాద్య ధారితవాం స్తతః పురుషస్య సామర్థ్యాత్ స జీవోఽపి దేహం ధారితవానస్తి. స చ పురుషః పరమాత్మా తతస్తస్మాజ్జీవా దప్యత్యరిచ్యత పృథగ్ భూతోఽస్తి. ౧౩

తె॥ (తతో విరా డజాయత) ఆ పురుషునినుండి విరాట్టు జన్మించెను. సంపూర్ణ బ్రహ్మాండ మీ విరాట్టునకు శరీరము, సూర్యచంద్రులు నేత్రములు, వాయువు ప్రాణము, భూమి పాదములు, సమస్తప్రాణుల శరీరముల కా విరాట్టు సమష్టిదేహ మనవచ్చును. వివిధములగు పదార్థములవలన నది ప్రకాశించుచున్నది కావున విరాట్టనబడును. (విరాజోఽధిపూరుషః) ఆ విరాట్టు – సమష్టిదేహమునకు తదుపరి బ్రహ్మాండమున కవయవము లనదగిన పృథివ్యాదిభూతములవలన ప్రాణుల శరీరములు వేరువేరుగ నుత్పన్నము లయ్యెను. (సజాతో అ....) ఆ ప్రాణుల శరీరములు పృథివ్యాదుల కవయవము లనదగిన యోషధులవలన వృద్ధి నొందును. కొంతకాల ముండి, మరల నాశము నొంది, యా శరీరములు తమకు సమష్టిదేహమయిన పృథివ్యాదులలో లీనమగును. కాని, పరమేశ్వరుడు మాత్ర మీ ప్రపంచరూప దేహమునకు భిన్నముగనే యుండును – అది యతనిని లిప్తుని జేయదు. (పశ్చాద్ భూమి మథో పురః) ప్రథమమున పరమేశ్వరుడు భూమి నుత్పన్నముచేసి దానిని ధరించెను. అనంతరము పరమాత్ముని సామర్థ్యమువలననే జీవాత్మయు దేహధారి యయ్యెను. పరమేశ్వరు డా జీవునికంటెను భిన్నుడై వేరుగనే యుండును. ౧౪

సం॥ "తస్మాద్ యజ్ఞాత్ సర్వహుతః సంభృతం పృషదాజ్యమ్,
పశూంస్తాంశ్చక్రే వాయవ్యా నారణ్యా గ్రామ్యాశ్చ యే." ౧౪

యజు. ౩౧ – ౮.

(తస్మాద్ యజ్ఞాత్) అస్యార్థో వేదోత్పత్తిప్రకరణే కథ్చిదుక్తః. తస్మాత్ పరమేశ్వరాత్ (సంభృతం పృషదాజ్యమ్) పృషనేచనే ధాతుః, పర్షంతి సించంతి ఋన్నివృత్యాదికారక మన్నాదివస్తు యస్మిం స్తత్ పృషత్. ఆజ్యం-ఘృతం, మధు, దుగ్ధాదికం చ. పృషదితి భక్ష్యోపలక్షణమ్. ఆజ్యమితి వ్యంజనోపలక్షణమ్. యావద్ వస్తు జగతి వర్తతే తావత్ సర్వం పురుషాత్ పరమేశ్వరసామర్థ్యాదేవ జాతమితి బోధ్యమ్. తత్ సర్వ మీశ్వరేణ, స్వల్పం స్వల్పం జీవైశ్చ సమ్యగ్ ధారితమస్తి. అతః సర్వై రనన్యచిత్తే నాయం పరమేశ్వర ఏవోపాస్యో నాన్యశ్చేతి. (పశూన్ తాన్ చక్రే) య ఆరణ్యా వనష్ఠాః పశవో, యే చ గ్రామ్యా గ్రామస్థా స్తాన్ సర్వాన్ స ఏవ చక్రే, కృతవానస్తి. స చ పరమేశ్వరో వాయవ్యాన్ వాయుసహచరితాన్ పక్షిణ శ్చక్రే. చకారా దన్యాన్ సూక్ష్మదేహధారిణః కీటపతంగాదీనపి కృతవానస్తి. ౧౪

తె॥ (తస్మాద్ యజ్ఞాత్) ఈ మంత్రమున కర్థము వేదోత్పత్తి ప్రకరణమున నొక కొంత వ్రాయబడినది. పూర్వోక్త పురుషునివలననే (సంభృతం పృషదాజ్యం) సర్వవిధములగు భోజనపదార్థములు, అన్నవస్త్రములు, జలము, ఘృతము, మధువు, దుగ్ధము మున్నగు వస్తువులు మానవులకు లభించినవి. అతని సామర్థ్యమువలననే లోకమున నీ వస్తువు లేర్పడు చున్నవి. అతనివలననే ప్రాణులకు జీవనము లభించుచున్నది, కావున నెల్లరు నతనినే యుపాసింపవలెను, ఇతరుల నుపాసింప జనదు. (పశూన్ తాన్ చక్రే) గ్రామ్యములు, వన్యములు నగు జంతువుల నన్నింటిని పర మేశ్వరుడే యుత్పన్నము చేసియున్నాడు. ఇల్లే పశువులు, సూక్ష్మ ములగు క్రిములు కీటకములు నన్నియు నతని మూలముననే జనించినవి. సర్వజీవుల దేహముల నతడే నిర్మించెను. ౧౪

సం॥ "తస్మాద్ యజ్ఞాత్ సర్వహుత ఋచః సామాని జజ్ఞిరే,
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాద్ యజుస్తస్మా దజాయత." ౧౫

యజు. ౩౧–౭.

అస్యార్థ ఉక్తో వేదోత్పత్తి ప్రకరణే. ౧౫

తె॥ ఈ మంత్రార్థము వేదోత్పత్తి ప్రకరణమున జూడవచ్చును.

సం॥ "తస్మా దశ్వా అజాయంత. యేకే చోభయాదతః
గావోహ జజ్ఞిరే తస్మా త్తస్మాజ్జాతా అజావయః." ౧౬

యజు. ౩౧ - ౮.

(తస్మాదశ్వా) తస్మాత్ పరమేశ్వరసామర్థ్యా దే వాశ్వా స్తురంగా అజా యన్త. గ్రామ్యారణ్యపశూనాం మధ్యేఽశ్వాదీనామంతర్భావా దేషాముత్తమ గుణవత్త్వప్రకాశనార్థ మయమారంభః. (యేకే చోభయాదతః) ఉభ యతోదంతా యేషాం త ఉభయాదతో, యేకే చోభయాదత ఉష్ట్రీ గర్ద భాదయస్తేఽప్యజాయంత. (గావో హ జ) తథా తస్మాత్ పురుషసామర్థ్యాదేవ గావో ధేనవః కిరణాశ్చేంద్రియాణి చ జజ్ఞిరే జాతాని. (తస్మాజ్జాతా అ ...) ఏవమేవ చాజా శ్చాగా అవయశ్చ జాతా ఉత్పన్నా ఇతి విజ్ఞేయమ్.౧౬

తె॥ (తస్మాదశ్వా.) ఆ పురుషుని సామర్థ్యము వలననే అశ్వములు – గుఱ్ఱ ములు – విద్యుత్తు మున్నగు పదార్థములుత్పన్నము లయ్యెను. (యేకే చోభయాదతః) నోటిలో పై భాగమునను క్రింది భాగమునను దంతములు

గల జంతువులు 'ఉభయాదతః' అనబడును. అట్టి యెుంఁెలు, గాడిదెలు మున్నగు పశువులు నతని వలననే జనించినవి. (గావోహా) అతని వలననే, గోవులు, పృథివి, కిరణములు, ఇంద్రియములు నుత్పన్నములయ్యెను. (తస్మా జ్ఞాతా అజా.) ఇఁెల్లే యతని వలన గొఱ్ఱెలు, మేకలు గూడజనించెను. గ్రామములలోనుండు జంతువులు, అరణ్యములలోనుండు జంతువులు పుట్టినవి యని పూర్వమంత్రమున వర్ణింపబడినది. అశ్వాది పశువులుకూడ వానిలో చేరినవే యైనను మరల నీ మంత్రమున నశ్వాదులు గ్రహింపబడినందున నవి పశువులలో శ్రేష్ఠములని తెలియనగును. ౧౬

సం॥ "తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ పురుషం జాత మగ్రతః
తేన దేవా అయజంత సాధ్యా ఋషయశ్చ యే." ౧౭

యజు. -౫. ౩౧. ౯.

(తం యజ్ఞం.) యమగ్రతో జాతం ప్రాదుర్భూతం జగత్కర్తారం, పురుషం పూర్ణం, యజ్ఞం సర్వపూజ్యం, పరమేశ్వరం, బర్హిషి హృదయాంత రిక్షే ప్రౌక్షన్ ప్రకృష్టతయా యస్మై వాభిషేకం కృతవంతః, కుర్వంతి, కరిష్యంతి చేత్యుపదిశ్యత ఈశ్వరేణ, (తేనదేవా) తేన పరమేశ్వరేణ పురుషేణ వేదద్వారోపదిష్టా స్తే సర్వేదేవా విద్వాంసః, సాధ్యా జ్ఞానిన ఋషయో మంత్రద్రష్టారశ్చ యేచాన్యే మనుష్యా స్తం పరమేశ్వర మయజన్త-అపూజయంత. అనేన కింసిద్ధం? సర్వేమనుష్యాః పరమేశ్వరస్య స్తుతిప్రార్థనోపాసనా పురఃసరమేవ సర్వకర్మానుష్ఠానం కుర్యు రిత్యర్థః" ౧౭

తె॥ (తం యజ్ఞం.) అందరికంటె ప్రథముడును, సర్వజగత్కర్తయు, సమస్త జగత్తునందు పరిపూర్ణుడై యుండువాడును, పూజ్యుడునగు పరమేశ్వరుని ఏమనుజుడు హృదయాకాశమున ప్రేమ, భక్తి, సత్యాచరణము మున్నగు వానితో బాగుగ బూజించునో, అతడే యుత్తమ పురుషుడు-మనుజుడు. ఇది యీశ్వరుడెల్లరకు నొసంగిన యుపదేశము. (తేన దేవా అయజంత.) వేదోక్తములగు పరమేశ్వరుని యుపదేశముల వలననే విద్వాంసులు, జ్ఞానులు, వేదమంత్రార్థముల నెరుంగు ఋషులు, నితర మనుష్యులును పరమేశ్వరుని సత్కార పూర్వకముగ నెల్ల యుత్తమ కార్యముల నొనర్చు వారై సుఖులగుదురు. శ్రేష్ఠ కార్యముల నొనర్చుటకుముందే పరమేశ్వరుని ప్రార్థన, స్మరణోపాసనాదుల నొనర్పవలెను. దుష్టకార్యముల నెవరును జేయరాదు.

సం॥ "యత్పురుషం వ్యదధుఃకతిధా వ్యకల్పయన్
ముఖం కి మస్యాసీత్ కింబాహూ కిమూరూ పాదా ఉచ్యేతే" ౧౮
యజు. ౩౧. ౧౦.

(యత్పురుషం వ్య.) యద్యస్తాదేతం పూర్వోక్తలక్షణం పురుషం పరమేశ్వరం, కతిధా-కియత్ ప్రకారైః (వ్యకల్పయన్) తస్య సామర్థ్యగుణ కల్పనం కుర్వంతీత్యర్థః (వ్యదధుః) తంసర్వశక్తిమంత మీశ్వరం వివిధ నామర్థ్య కథనే నాదధుః; అర్థాత్ అనేకవిధం తస్యవ్యాఖ్యానం కృతవంతః, కుర్వంతి కరిష్యంతి చ. (ముఖంకిమ్) అస్య పురుషస్య ముఖం ముఖ్యగుణేభ్యః కిముత్పన్నమాసీత్? (కింబాహూ) బలవీర్యాదిగుణేభ్యః కిముత్పన్నమాసీత్? (కిమూరూ) వ్యాపారాది మధ్యమైర్గుణైః కిముత్పన్నమాసీత్? (పాదా ఉచ్యేతే) పాదా అర్థా న్మూర్ఖత్వాది నీచగుణైః కిముత్పన్నం వర్తతే? ౧౮

తె॥ (యత్పురుషం) సర్వశక్తిమంతుడగు నీశ్వరుడు పురుషుడనబడును. (కతిధా వ్యకల్పయన్) అతని సామర్థ్యము ననేక విధముల ప్రతిపాదింతురు. అతనిలో చిత్ర విచిత్రమును, నానావిధములుగలదియునగు సామర్థ్యము కలదు. అనేకవిధకల్పనలతో దానిని వర్ణింతురు; వర్ణింపగలరు; వర్ణించియుండిరి. (ముఖం కిమస్యాసీత్) ఈ పురుషుని ముఖమునుండి-ముఖ్యగుణములనుండి, యీ ప్రపంచమున నేమి యుత్పన్నమైనది? (కింబాహూ) బలము, వీర్యము, శూరత, యుద్ధాదివిద్యాగుణముల వలన నీప్రపంచమున నేపదార్థముత్పన్నమయ్యెను? (కిమూరూ) వ్యాపారాది మధ్యమ గుణములవలన దేనియుత్పత్తిజరిగినది (పాదాఉచ్యేతే) మూర్ఖత్వాది నీచగుణములవలన నేమి జనించినది? ౧౮

సం॥ అన్యోత్తరమాహ:—

"బ్రాహ్మణోఽస్య ముఖ మాసీద్ బాహూరాజన్యఃకృతః
ఉరూతదస్యయద్వైశ్యఃపద్భ్యాంశూద్రో అజాయత." ౧౯
యజు. అ. ౩౧, మం. ౧౦.

(బ్రాహ్మణోఽ స్య) అస్యపురుషస్య-ముఖం యే విద్యాదయోగుణాఃసత్యభాషణోపదేశాదీని కర్మాణి చ సంతి, తేభ్యో బ్రాహ్మణ ఆసీ దుత్పన్నో భవతీతి. (బాహూరాజన్యఃకృతః) బలవీర్యాది లక్షణాన్వితో రాజన్యఃక్షత్రియస్తేన కృత ఆజ్ఞప్త ఆసీ దుత్పన్నోభవతి. ('ఆసీదాస్తే' ఇతిహాస్త

లిఖిత భూమికాయాం ద.) (ఉరుతదస్య) కృషివ్యాపారాదయో గుణా మధ్య మా స్తేభ్యో వైశ్యో వణిగ్జనోఽస్య పురుషస్యోపదేశా దుత్పన్నో భవతీతి వేద్యమ్. (పద్భ్యాం శూద్రో) పద్భ్యాం పాదేంద్రియం నీచత్వం, అర్థా జ్ఞడబుద్ధిత్వాది గుణేభ్యః శూద్రః సేవాగుణ విశిష్టః పరాధీనతయా ప్రవర్త మానోఽజాయత జాయత ఇతివేద్యమ్. ౧౯

"అస్మోపరి ప్రమాణాని వర్ణాశ్రమప్రకరణే వక్ష్యంతే 'ఛందసి లుజ్ లజ్ లిటః' అష్టాధ్యాయీ, ౩, ౪, ౬. ఇతి సూత్రేణ సామాన్యకాలే త్రయో లకారా విధీయంతె.

తె॥ పూర్వమంత్రమున వర్ణింపబడిన నాలుగు ప్రశ్నలకు నీ మంత్రమున నీ క్రింది సమాధానములు చెప్పబడినవి.

(బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్) పరమేశ్వరుని యాజ్ఞానుసారము విద్యా ద్యుత్తమగుణములవలనను. సత్యభాషణము, సత్యోపదేశము మున్నగు నుత్తమ కర్మములవలనను బ్రాహ్మణవర్ణ ముత్పన్నమయ్యెను. ఇట్టి ముఖ్యగుణములు, కర్మములు గలిగియుండుటవలన బ్రాహ్మణ వర్ణస్థుడు మనుష్యులలో నుత్తముడగును. (బాహూ రాజన్యః కృతః) ఈశ్వరుడు బలపరాక్రమములు మున్నగు గుణములతో యుక్తమగు క్షత్రియవర్ణము నుత్పన్నము చేసెను. (ఊరూ తదస్య యద్ వైశ్యః) పరమపురుషుని యుపదేశము ననుసరించి. కృషి, వ్యాపారము, సర్వదేశభాషలు నేర్చుట, పశుపాలనము మున్నగు మధ్యమ గుణములతో వైశ్యవర్ణము సిద్ధించెను, (పద్భ్యాగ్ం శూద్రో....) పాదములు శరీరమున క్రింది యవయవములు. అట్లే మూర్ఖత్వాది నీచగుణములవలన శూద్రవర్ణ మేర్పడెను. ౧౯

ఈ విషయమునకు చెందిన ప్రమాణములు వర్ణాశ్రమప్రకరణ వ్యాఖ్యలో ముందు వ్రాయుదుము. ("ఛందసి లుజ్ లజ్ లిటః" అష్టా. ౩-౪-౬.) ఈ సూత్రము ననుసరించి వేదమునందు సామాన్యకాలమును దెలుపుటకు లుజ్, లజ్. లిట్, లకారములు మూడును ప్రయోగింపబడును.

సం॥ "చంద్రమా మనసో జాత శ్చక్షోః సూర్యో అజాయత,
శ్రోత్రాద్ వాయుశ్చ ప్రాణశ్చ ముఖాదగ్ని రజాయత." ౨౦

యజు, ౩౧ – ౧౨.

(చంద్రమా మనసో...) తస్యాస్య పురుషస్య మనసో ఘననశీలాత్ సామర్థ్యా చ్చంద్రమా జాత ఉత్పన్నోఽస్తి. తథా చక్షోర్ జ్యోతిర్మయాత్ సూర్యో అజాయత ఉత్పన్నోస్తి. (శ్రోత్రాద్వా....) శ్రోత్రాకాశమయా దాకాశో నభ ఉత్పన్నమస్తి. వాయుమయాద్ వాయురుత్పన్నోఽస్తి, ప్రాణశ్చ, సర్వేంద్రియాణి చోత్పన్నాని సంతి. ముఖా న్ముఖ్యజ్యోతి ర్మయా దగ్ని రజాయతోత్పన్నోఽస్తి. ౨౦

తె॥ (చంద్రమా) ఆ పురుషుని మననము – జ్ఞానస్వరూపసామర్థ్యము వలన చంద్రుడును, తేజస్స్వరూపమువలన సూర్యుడును నుత్పన్నమయ్యెను. (శ్రోత్రా ద్వాయుశ్చ) ఆవకాశరూప సామర్థ్యము వలన నాకాశమును, వాయురూప సామర్థ్యము వలన వాయువును నుద్భవించెను. అట్లే సర్వేం ద్రియములును తమ తమ కారణములనుండి యుద్భవించినవి. ముఖీయు, ముఖ్యమగు జ్యోతిస్సురూప సామర్థ్యము వలన నగ్ని జనించినది. ౨౦

సం॥ "నాభ్యా ఆసీదంతరిక్షగ్ం శీర్ష్ణో ద్యౌ: సమవర్తత,
పద్భ్యాం భూమిర్ దిశ: శ్రోత్రా త్తథా లోకాఁ అకల్పయన్." ౨౧
యజు. ౩౧ – ౧౩.

(నాభ్యా) అస్య పురుషస్య నాభ్యా అవకాశమయాత్ సామర్థ్యా దంతరిక్ష ముత్పన్నమాసీత్. ఏవం శీర్ష్ణ: శిరోవ దుత్తమసామర్థ్యాత్ ప్రకాశ మయాత్, (ద్యౌ:) సూర్యాదిలోక: ప్రకాశాత్మక: సమవర్తత, సమ్య గుత్పన్న: సన్ వర్తతే. (పద్భ్యాం భూమి:) పృథివీకారణమయాత్ సామర్థ్యాత్ పరమేశ్వరేణ, భూమిర్ ధరణీ రుత్పాదితాఽస్తి, జలం చ. (దిశ: శ్రోత్రాత్) శబ్దాకాశకారణమయాత్ తేన దిశ ఉత్పాదితా: సంతి. (తథా లోకాఁ అకల్పయత్) తథా తేనైవ ప్రకారేణ, సర్వలోకకారణమయాత్ సామర్థ్యా దన్యాన్ సర్వాన్ లోకాం స్తత్రస్థాన్ స్థావరజంగమాన్ పదార్థాన్ అకల్పయత్ పరమేశ్వర ఉత్పాదితవా నస్తి. ౨౧

తె॥ (నాభ్యా ఆసీత్) ఆ పురుషుని యత్యంత సూక్ష్మమగు నవకాశరూప సామర్థ్యము వలన అంతరిక్షము – భూమికి సూర్యాదిలోకములకు మధ్య నున్న కాళీచోటు – నియత మొనర్పబడినది. (శీర్ష్ణోర్ ద్యౌ:) అతని సర్వోత్తమ సామర్థ్యమువలన సర్వలోకములను బ్రకాశింపజేయు సూర్యాది లోకములు జనించెను. (పద్భ్యాం భూమి:) పార్థివ పరమాణుకారణ

రూపసామర్థ్యము వ∘న పరమేశ్వరుడు భూమిని జనింపజేసెను అట్లే జలమునుకూడ దాని కారణమునుండి యుత్పన్న మొనర్చెను. (దిశః శ్రోత్రాత్) అతడు శ్రోత్రరూప – శబ్దాకాశకారణరూపసామర్థ్యమువలన దిక్కులను గలిగించెను. (తథా లోకాఁ అకల్పయత్) అట్లే కారణ రూప సామర్థ్యమువలన పరమేశ్వరుడు సర్వలోకములను, వానిలోని పదార్థములను సృజియించెను.* ౨౧

సం॥ "యత్ పురుషేణ హవిషా దేవా యజ్ఞ మతన్వత,
వసంతోఽ స్యాసీదాజ్యం గ్రీష్మ ఇధ్మః శరద్ధవిః" ౨౨

యజు. ౩౧. ౧౪.

(యత్ పురుషేణ) దేవా విద్వాంసః పూర్వోక్తేన పురుషేణ హవిషా గృహీతేన దత్తేన చాగ్నిహోత్రాద్యశ్వమేధాంతం శిల్పవిద్యామయం చ యద్ యజ్ఞం ప్రకాశిత మతన్వత-విస్తృతం కృతవంతః, కుర్వంతి కరిష్యంతి చ. ఇదానీం జగదుత్పత్తౌ కాల స్యావయవాఖ్యా సామగ్ర్యుచ్యతే-(వసంతో) అస్య యజ్ఞస్య పురుషా దుత్పన్నస్య వా బ్రహ్మాండమయస్య వసంతః, ఆజ్యం ఘృత వదస్తి. (గ్రీష్మ ఇధ్మః) గ్రీష్మర్తుః. ఇధ్మ ఇంధ నాన్యగ్నిర్ వాఽస్తి-(శరద్ధవిః) శరదృతుః పురోడాశాదివద్ధవిర్ హవనీయ మస్తి. ౨౨

తె॥ (యత్ పురుషేణ) దేవా విద్వాంసులనుకూడ వారి వారి కర్మములననుసరించి పరమేశ్వరుడు సృష్టించియున్నాడు. వారు నీశ్వర దత్త పదార్థములను గ్రహించి, పూర్వోక్తములగు నగ్నిహోత్రాది అశ్వమేధ పర్యంతములగు యజ్ఞములను శిల్పవిద్యామయ యజ్ఞమును విస్తార పూర్వకముగ ననుష్ఠించుచున్నారు. అనుష్ఠింపగలరు. ఇక జగదుత్పత్తిలో నవయవ రూపమగు కాలమనెడి సామగ్రిని వర్ణించుచున్నాడు. (వసంతో) ఈ

---

* [౨౦ - ౨౧ సంఖ్యగల మంత్రములకు దయానందమహర్షి వ్రాసిన యర్థములను జదివినపుడు, 'వాస్తవమున పరమేశ్వరుని సామర్థ్య మేకరస' మని బోధపడును. కాని, భిన్న భిన్న పదార్థముల నుత్పన్నము చేసినందున నాయా పదార్థముల యుత్పత్తి కనుకూలముగ సామర్థ్యమునందును వైపాధిక భేదము కల్పింపబడినది. ఇట్లే యుత్పన్నములగు పదార్థముల సమవాయి – ఉపాదాన – కారణములతో వరమాత్ముని సామర్థ్యమున కభేదము కూడ నారోపమాత్రమే రాజు తన సేన విషయములో 'ఇది నా బలము' అనును. వాస్తవమున సేన రాజుబలముకంటె భిన్నమే. వంస్కృతసాహిత్యమున సేన, బల మనబడుట కిదియే కారణము. ఈ దృష్టితోనే మహర్షి పలు తావులలో ప్రతిపదార్థమునకు మూల కారణమును, సమస్తజగత్తునకు మూలకారణమైన ప్రకృతిని 'సామర్థ్య' శబ్దముతో వ్యవహరించి యున్నాడు- ప్రకృతి పరమాత్ముని సామర్థ్యము. దీనినుండియే ప్రపంచమును రచించును.]

మూ. గ్రం. సం.

పూర్వోక్త యజ్ఞమునందు కానీ, లేక పరమేశ్వరునిచే రచియింపబడిన బ్రహ్మాండరూపమగు యజ్ఞము నందుకాని, వసంతర్తువు—చైత్ర వైశాఖములు-ఘృతమునకు సమానములు (గ్రీష్మ ఇధ్మః) గ్రీష్మర్తువు—జ్యేష్ఠాషాఢములు-ఇంధనములు. శ్రావణ భాద్ర పదములు వర్షర్తువు, ఆశ్వీజ కార్తీకములుశరదృతువు, మార్గశిర పుష్యమాసములు హేమంతము, మాఘఫాల్గునములుశిశిరఋతువు. ఇవియన్నియు నీ యజ్ఞమున హవిస్సులు. ఇట రూపకాలంకారముతో బ్రహ్మాండమును వర్ణించినట్లెంచవలెను.

సం॥ "సప్తాస్యాసన్ పరిధయ స్త్రిః సప్త సమిధః కృతాః,
దేవా యద్ యజ్ఞం తన్వానా అబధ్నన్ పురుషం పశుమ్."

ఋ. ౨౩, యజు. ౩౦. ౧౫.

(సప్తాస్యా.) అస్య బ్రహ్మాండస్య సప్త పరిధయః సంతి. పరిధిర్ హి గోల స్యోపరిభాగస్య యావతా సూత్రేణ పరివేష్టనం భవతి, స పరిధిర్ జ్ఞేయః. అస్య బ్రహ్మాండస్య బ్రహ్మాండాంతర్గత లోకానాం వా సప్త సప్త పరిధయో భవంతి. సముద్ర ఏకః, తదుపరి త్రసరేణుసహితో వాయుర్ ద్వితీయః, మేఘ మండలం తత్రస్థో వాయుస్తృతీయః, వృష్టిజలం చతుర్థః, తదుపరి వాయుః పంచమః, అత్యంతసూక్ష్మో ధనంజయషష్ఠః, సూత్రాత్మా సర్వత్రవ్యాప్తః సప్తమశ్చ. ఏవమేకైకస్యోపరి సప్త సప్తావరణాని స్థితాని సంతి. తస్మా త్తే పరిధయో విజ్ఞేయాః (త్రిఃసప్తసమిధః కృతాః) ఏకవింశతిః పదార్థాః సామగ్ర్యస్య చాస్తి. ప్రకృతిర్, మహత్, బుద్ధ్యాద్యంతఃకరణం, జీవశ్చైకైకా సామగ్రీ పరమసూక్ష్మత్వాత్. దశేంద్రియాణి—శ్రోత్రం, త్వక్, చక్షుః, జిహ్వా, నాసికా, వాక్, పాదౌ, హస్తౌ, పాయుః, ఉపస్థం చేతి. శబ్దస్పర్శరూపరసగంధాః, పంచతన్మాత్రాః, పృథివ్యాపస్తేజోవాయురాకాశమితి పంచభూతాని చ మిలిత్వా దశ భవంతి. ఏవం, సర్వా మిలిత్వైక వింశతిర్ భవంతి-అస్య బ్రహ్మాండరచనస్య సమిధః కారణాని విజ్ఞేయాని—ఏతేషా మవయవరూపాణి తు తత్త్వాని బహూని సంతీతి బోధ్యమ్. (దేవా య) తదిదం యేన పురుషేణ రచితం తం యజ్ఞపురుషం పశుం సర్వద్రష్టారం సర్వైః పూజనీయం దేవా విద్వాంసః (అబధ్నన్) ధ్యానేన బధ్నంతి; తం విహా యేశ్వరత్వేన కస్యాపి ధ్యానం నైవ బధ్నంతి నైవ కుర్వంతీత్యర్థః. ౨౩

తె॥ (సప్తాస్యా...) పరమేశ్వరు డొక్కొక్క లోకమున కన్నివైపుల - చుట్టు - నేడేడు పరిధులు నిర్మించియున్నాడు. గుండ్రని వస్తువును దారముతో చుట్టుకొలత చేసినపుడు వచ్చుకొలతకు పరిధి యందురు. బ్రహ్మాండమున గల లోకముల కన్నింటికి చుట్టు నేడేడు పరిధుల నీశ్వరు డేర్పరచి యున్నాడు. ౧. మొదటిది సముద్రము, ౨. రెండవది త్రసరేణువులు, ౩. మూడవది మేఘమండల వాయువు, ౪. నాల్గవది వృష్టిజలము, ౫. ఐదవది వృష్టి జలమునకు పైనుండు వాయువిశేషము. ౬. ఆరవది యత్యంత సూక్ష్మ వాయువు - ధనంజయ వాయువు, ౭. ఏడవది సూత్రాత్మ వాయువు. ఇది ధనంజయ వాయువుకంటెను సూక్ష్మము. ఈ యేడును పరిధులనబడును.

(త్రిః సప్తసమిధః) ఈ బ్రహ్మాండపు సామగ్రి యిరువది యొక్క విధములుగ నుండును:—

౧-వది ప్రకృతి, బుద్ధి, జీవులు; ఈ మూడును కలిసియుండును. ఇవి సూక్ష్మములు. ౨-వది శ్రోత్రము. ౩-వది త్వక్కు. ౪-వది నేత్రము. ౫-వది జిహ్వా. ౬-వది నాసిక - ముక్కు. ౭-వది వాక్కు. ౮-వది పాదములు. ౯-వది హస్తములు, ౧౦-యవది గుదము. ౧౧-వది ఉపస్థము, ౧౨-వది శబ్దము. ౧౩-వది స్పర్శ. ౧౪-వది రూపము—రంగు. ౧౫-వది రసము—రుచి. ౧౬-వది గంధము, ౧౭-వది పృథివి—భూమి. ౧౮-వది జలము. ౧౯-వది అగ్ని. ౨౦-వది వాయువు. ౨౧-వది ఆకాశము. ఈ యిరువదియొక్క పదార్థములు సమిధలు. (దేవా యద్) విద్వాంసులు సర్వజగద్రచయితయు, సర్వజగద్ ద్రష్టయు, పూజ్యుడు నగు పరమేశ్వరునిగూర్చియే విందురు. అతని యుపదేశముల మూలమున నతని గుణకర్మములను కీర్తింతురు, ప్రకటింతురు; ధ్యానింతురు. అతనిని దక్క యితరుని నీశ్వరుడని యెవడును నంగీకరింపడు. అతని ధ్యానమునందే తమ యాత్మలను దృఢముగా నిలుపుటవలననే—బంధించుటవలననే కల్యాణము—శుభము కలుగునని యెరుగుచున్నారు. ౨౩

సం॥ "యజ్ఞేన యజ్ఞ మయజన్త దేవా స్తాని ధర్మాణి ప్రథమా న్యాసన్,
తే హ నాకం మహిమా నః సచన్త యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః."౬౪
యజు. ౩౧—౧౬.

(యజ్ఞేన యజ్ఞం) యే విద్వాంసో యజ్ఞం యజనీయం పూజనీయం పరమేశ్వరం, యజ్ఞేన, తత్ స్తుతిప్రార్థనోపాసనరీత్యా పూజనేన, తమే వాయజన్త; యజంతే; యక్ష్యంతి చ. తాన్యేవ ధర్మాణి ప్రథమాని సర్వ కర్మభ్య ఆదౌ సర్వైర్ మనుష్యైః కర్తవ్యాన్యాసన్. న చ తైః పూర్వం కృతైర్ వినా కేనాపి కించిత్ కర్మ కర్తవ్యమితి. (తే హ నా....) త ఈశ్వ రోపాసకాః, హేతి ప్రసిద్ధం, నాకం సర్వదుఃఖరహితం పరమేశ్వరం, మోక్షం చ, మహిమానః పూజ్యాః సంతః, సచంత సమవేతా భవంతి. కీదృశం తత్? (యత్ర పూర్వే సాధ్యాః) సాధ్యాః సాధనవంతః, కృతసాధనాశ్చ. దేవా విద్వాంసః, పూర్వే అతీతాః, యత్ర మోక్షాఖ్యే పరమే పదే సుఖినః సంతి. న తస్తాద్ బ్రాహ్మణ శ్శతవర్షసంఖ్యాతాత్ కాలాత్. (పూర్వమ్) కదాచిత్ పున రావర్తన్త ఇతి, కింతు తమేవ సమసేవంత.

అత్రాహు ర్నిరుక్తకారా యాస్కాచార్యాః—

"యజ్ఞేన యజ్ఞ మయజన్త దేవాః, అగ్నినాగ్నిమయజంత దేవాః. 'అగ్నిః పశురాసీత్తమాలభంత తేనాయజంతే' తి చ బ్రాహ్మణమ్. 'తాని ధర్మాణి ప్రథమాన్యాసన్' తేహ నాకం మహిమానః సమసేవంత. యత్ర పూర్వే సాధ్యాః సంతి దేవాః సాధనాః, ద్యుస్థానో దేవగణ ఇతి నైరుక్తాః."

నిరుక్తం ౧౨ – ౪౦.

అగ్నినా జీవేన అన్తఃకరణేన వా అగ్నిం – పరమేశ్వరమయజన్త. అగ్నిః పశురాసీత్తమేవ దేవా ఆలభంత సర్వోపకారక మగ్నిహోత్రాద్యశ్వ మేధాంతం లౌకికాగ్నినాపి యజ్ఞం దేవాః సమసేవంతేతి వా. సాధ్యాః సాధనవంతో, యత్ర పూర్వే పూర్వం భూతా మోక్షాఖ్యానందే పదే సంతి. తమభిప్రే త్యాత ఏవ 'ద్యుస్థానో దేవగణాః' ఇతి నిరుక్తకారా వదంతి. ద్యుస్థానాః ప్రకాశమయాః పరమేశ్వరాః స్థానం స్థిత్యర్థం యస్య సః. యద్వా సూర్యప్రాణస్థానాః విజ్ఞానకిరణా స్తత్రైవ దేవగణో దేవసమూహో వర్తత ఇతి. ౨౪

తె॥ (యజ్ఞేన యజ్ఞం) విద్వాంసులను దేవతలందురు. వారు స్తుతి, ప్రార్థన, ఉపాసన యనెడి రీతితో, పూజనము మూలమున (యజ్ఞం) ఆ పూజ నీయుడగు పరమేశ్వరుని పూజించుచుండురు. పూజింపగలరు. (తాన్యేవ) ఆ ధర్మములే శుభకర్మము లన్నింటికిని ముందు చేయవలెను. స్తుతి ప్రార్థనోపాసనలను ముందొర్వక యెవడును నే శుభకార్యము నొనరింప.

రాదు. (తేహ నాకం) ఈశ్వరు నుపాసించువారు దుఃఖరహితమగు మోక్షమును – సుఖస్వరూపుడగు పరమేశ్వరునిబొందుదురు. అట్టివారు మనుష్యులలోపూజ్యులగుదురు. యోగసాధనములననుష్ఠించువిద్వాంసులు, పరమపురుషార్థముగో నేపదమునుబొంది నిత్యావందమున నుందురో, అది మోక్షమనబడును. మోక్షసుఖానుభవకాలము నూరు బ్రహ్మపర్ష ములు * ముక్తాత్మ లింతకాలము మోక్షసుఖము ననుభవించి, తదుపరి ముక్తినుండి తిరిగివత్తురు.

నిరుక్త రచయిత యగు యాస్కుని అభిప్రాయము:—

యజ్ఞము = అగ్ని, జీవుడు = అంతఃకరణము. విద్వాంసులు, అగ్ని మూలమున గానీ, అంతఃకరణము ద్వారమునగాని, అగ్ని – పరమాత్ముని బూజింతురు. లేక. యెల్లరకు నుపకారమొనర్చు భౌతకాగ్నిమూల మున విద్వాంసులు యజ్ఞమాచరింతురు. పరమేశ్వరుని బూజించియే విద్వాంసులు ముక్తిసుఖమును బడయుదురు. ఈ అభిప్రాయముతోనే దేవతలు 'ద్యుఃస్థాను'లుగ జెప్పబడిరి. ద్యుః = ప్రకాశమయ – జ్ఞాన మయ పరమేశ్వరుడు స్థానముగ గలవారని యభిప్రాయము విజ్ఞానము, కిరణములు నిట దేవతలని చెప్పబడినవి. దేవ – విజ్ఞానమునకు స్థానము (ద్యు) ప్రాణము. దేవ – కిరణములకు స్థానము (ద్యు) సూర్యుడు. ౨౪

సం॥ "అద్భ్యః సంభృతః పృథివ్యై రసాచ్చ విశ్వకర్మణః సమవర్తతాగ్రే,
తస్య త్వష్టా విదధద్ రూపమేతి తన్మర్త్యస్య దేవత్వ మాజానమగ్రే." ౨౫
యజు ౩౧ – ౧౭.

(అద్భ్యః – సంభృతః) తేన పురుషేణ పృథివ్యై పృథివ్యుత్పత్త్యర్థం. అద్భ్యో రసః సంభృతః సంగృహ్య, తేన పృథివీ రచితా, ఏవ మగ్నిరనేన అగ్నేః సకాశా దాప ఉత్పాదితాః. అగ్నిశ్చ వాయోః సకాశాద్, వాయు

* ముక్తిసమయ పరిమాణము నూరు బ్రహ్మవర్షములు – వాని వివరణము:—
౪౩౨౦౦౦౦౦౦ సంవత్సరము లొక బ్రహ్మదినము – సృష్టికాలము – ఇన్ని సంవత్సరములే బ్రహ్మరాత్రి – ప్రళయకాలము. ౪౩౨౦౦౦౦౦౦ = ౮౬౪౦౦౦౦౦౦. ఎనిమిది యరబుల, యిరువది నాలుగుకోట్ల వర్షము లొక బ్రహ్మాహోరాత్రము లగును. ౮౬౪౦౦౦౦౦౦ × ౩౬౦ = ౩౧౧౦౪౦౦౦౦౦౦౦, ముప్పదియొక్క ఖర్వముల, పదియరబుల, నలువదికోట్ల వర్షములు ఒక బ్రహ్మ వర్షము. ౩౧౧౦౪౦౦౦౦౦౦౦ × ౧౦౦ = ౩౧౧౦౪౦౦౦౦౦౦౦౦౦, ముప్పదియొక్క నీలముల, పది ఖర్వముల, నలువది యరబుల వర్షములు ముక్తినుండి మనుభవించుకాలము.

రాకాశా దుత్పాదితః, ఆకాశః ప్రకృతేః, ప్రకృతిః స్వసామర్థ్యాచ్చ. విశ్వం సర్వం కర్మ క్రియమాణ మస్య స విశ్వకర్మా. తస్య పరమేశ్వరస్య సామర్థ్య మధ్యే కారణాఖ్యేఽగ్రే సృష్టేః ప్రాగ్ జగత్ సమవర్తత వర్తమానమాసీత్. తదానీం సర్వమిదం జగత్ కారణభూతమేవ నేదృశమితి. తస్య సామర్థ్య స్యాంశాన్ గృహీత్వా, త్వష్టా రచనకర్తేదం సకలం జగద్ విదధత్. పున శ్చేదం విశ్వం రూపవత్త్వమేతి. తదేవ మర్త్యస్య మరణధర్మకస్య విశ్వస్య మనుష్యస్యాపి చ రూపవత్వం భవతి. (ఆజానమగ్రే) వేదాజ్ఞాపనసమయే పరమాత్మా ఆజ్ఞప్తవాన్—వేదరూపామాజ్ఞాం దత్తవాన్ మనుష్యాయ—ధర్మ యుక్తేనైవ సకామేన కర్మణా కర్మదేవత్వయుక్తం శరీరం ధృత్వా, విష యేంద్రియ సంయోగజన్యమిష్టం సుఖం భవతు. తథా నిష్కామేన విజ్ఞాన పరమం మోక్షాఖ్యం చేతి. ౨౫

తె॥ (అద్భ్యః సంభృతః) భూమి నుత్పన్న మొనర్చుటకు పరమేశ్వరుడు జల సారాంశమును గ్రహించి, భూజల పరమాణువులను గలిపి భూమిని రచి యించెను. ఇట్లే యగ్ని సారాంశము నొకటం జేర్చి, అగ్ని పరమాణు వులతో జల పరమాణువులను జేర్చి జలము నుద్భవింపజేసెను. వాయు సారాంశము నొకట జేర్చి, వాయు పరమాణువులతో నగ్ని పరమాణు వులను జేర్చి అగ్నిని బుట్టించెను. ఆకాశమునకు తదుపరి వాయు పర మాణువుల వలన వాయువును, జగత్తున కాదికారణ (ఉపాదానకారణ) మగు ప్రకృతినుండి యాకాశమును రచియించెను. ఆకాశము సర్వ తత్త్వము లుండుటకు స్థానము. జగత్తునకు మూలకారణమగు ప్రకృతికి 'ప్రకృతి' యను వ్యవహారము కూడ పరమాత్ముని సామర్థ్యము వలననే కలిగినది. అతడే సమస్త ప్రపంచము నుత్పన్నము చేసియున్నాడు. సర్వపదార్థములను - విశ్వమును - రచించినందున పరమేశ్వరునకు విశ్వకర్మ యను నామ మేర్పడినది. జగత్తు పుట్టకముం దది యీశ్వరుని సామ ర్థ్యము (వశము) న కారణరూపమున నుండెను. (తస్య) ఈశ్వరుడు తన సామర్థ్యము (ప్రకృతి) నుండి యీ కార్యజగత్తును రచించినపు డది రూపగుణములు కలదై, స్థూలమై చూడనగును. (తన్మర్త్యస్య దేవత్వం) పరమేశ్వరుడు మానవశరీరాదులను నిర్మించియున్నాడు. కాని, మను ష్యుడు దివ్యకర్మముల నొనర్చి దేవత యనబడును. ఈశ్వరోపాసనవలన విద్య, విజ్ఞానము మున్నగు నత్యుత్తమ గుణములను బొంది, మనుష్యు

లు త్తమ దేవతలనబడుదురు. సకామ కర్మములకంటె నుపాసన, జ్ఞానము, నుత్తమములు. ఉత్తమ సకామ కర్మముల నొనరించు మనుజుడు ప్రపంచ మున నుత్తమ సుఖములను బొందునని యీశ్వరాజ్ఞ. పరమేశ్వరప్రాప్తి రూపమోక్షము నభిలషించి. ఉత్తము నిష్కామ కర్మముల నొనర్చుచు ఉపాసనయందును, జ్ఞానసంపాదనలోను పురుషార్థ మొనర్చు మనుజు డుత్తమ దేవతగా నెంచబడును. 24

సం॥ "వేదాహ మేతం పురుషం మహాంత మాదిత్యవర్ణం తమసః పరస్తాత్,
తమేవ విదిత్వాతి మృత్యు మేతి నాన్యః పంథా విద్యతేఽయనాయ." 25
యజు. 31–18.

పూ: కిం విదిత్వా త్వం జ్ఞానీ భవసీతి పృచ్ఛ్యతే.

ఉ: తదుత్తరమాహ (వేదాహ మేతం) యతః పూర్వోక్తలక్షణవిశిష్టం, సర్వేభ్యో మహాంతం, వృద్ధతమ మాదిత్యవర్ణం, స్వప్రకాశవిజ్ఞానస్వరూపం, తమసోఽజ్ఞానాఽ విద్యాంధకారాత్ పరస్తాత్ పృథగ్ వర్తమాను పరమేశ్వరం పురుషమహం వేద-జానా మ్యతోఽహం జ్ఞాన్యస్మీతి నిశ్చయః. నైవ తమవిదిత్వా కశ్చిజ్జ్ఞానీ భవితుమర్హతీతి. కుతః? (తమేవ విదిత్వా) మనుష్య స్తమేవ పురుషం పరమాత్మానం విదిత్వా, అతిమృత్యుం మృత్యు మతిక్రాంతం మృత్యోః పృథగ్భూతం మోక్షాఖ్యమానంద మేతి ప్రాప్నోతి. నైవాతోఽన్యథేతి. ఏవకారాత్ తమీశ్వరం విహాయ నైవ కస్యచి దన్యస్య లేశమాత్రా ప్యుపాసనా కేనచిత్ కదాచిత్ కార్యేతి గమ్యతే.

పూ: కథమిదం విజ్ఞాయతేఽన్యోపాసనా నైవ కార్యేతి?

ఉ: (నాన్యః పంథా విద్యతేఽయనాయ) ఇతి వచనాత్. అయనాయ వ్యావహారికపారమార్థిక సుఖాయాఽన్యో ద్వితీయః పంథా మార్గో న విద్యతే. కింతు తస్యైవోపాసనమేవ సుఖస్య మార్గః, అతో భిన్నస్యేశ్వరగణనోపాస నాభ్యాం మనుష్యస్య దుఃఖమేవ భవతీతి నిశ్చయః. అతః కారణాత్, "ఏష ఏవ పురుషః సర్వైరుపాసనీయః" ఇతి సిద్ధాంతః. 26

తె॥ పూ: ఏ పదార్థము నెరింగి మనుష్యుడు జ్ఞాని యగును?

ఉ: (వేదాహ ..) పూర్వము వర్ణింపబడిన లక్షణములు గల పరమే శ్వరునే సరిగా నెరిగి మనుష్యుడు జ్ఞాని యగును. లేకున్న కా జాలడు. అందరికంటె పెద్దవాడును, నెల్లరను ప్రకాశింపజేయువాడును, అవిద్యా

జ్ఞానాదిదోషములు లేనివాడును నగు నా పురుషుని నే నిష్టదేవునిగ నెరుగుదును. అతని నెరుగని మనుజు డెవడును సరియైన జ్ఞాని కాజాలడు. కారణమేమన?

(తమేవ విదిత్వా) ఆ పరమేశ్వరు నెరిగి—ప్రాప్తించి జన్మమరణాది క్లేశములకు లొందిన సముద్రమువంటి దుఃఖములనుండి తరించి, పరమానంద స్వరూపమోక్షమును బొందును. మరియొక విధమున మోక్షసుఖము లభింపదు దీనింబట్టి పరమేశ్వరునే యెల్లరు నుపాసింపవలెననియు, నితరుని నుపాసించుట యే మానవునకును దగదనియు సిద్ధించుచున్నది.

ప్రశ్న: ఇతరోపాసన సేయరాదని యెట్లు తెలిసినది?

ఉ: మోక్షము నొసంగువాడు పరమేశ్వరు డొక్కడే. ఇతరుడు కాడు. ఇందులకు ప్రమాణము (నాన్యః పంథా....) వ్యావహారిక, పారమార్థిక సుఖముల నొసంగు మార్గము—పరమేశ్వరుని యుపాసన, అతని జ్ఞానము తక్క మరియొండులేదు. పరమేశ్వరుని యుపాసనా జ్ఞానములే మానవునకు సుఖము నొసంగును. అన్యపదార్థము నీశ్వరుడని యెంచి యుపాసించిన మనుజునకు దుఃఖములే లభించును. కావున నెల్లరు పరమేశ్వరునే యుపాసింపవలెను. ఇతరము నుపాసింపరాదు. ౨౬

సం॥ "ప్రజాపతి శ్చరతి గర్భే అంత రజాయమానో బహుధా విజాయతే,
తస్య యోనిం పరిపశ్యంతి ధీరా స్తస్మిన్ హ తస్థుర్ భువనాని విశ్వా." ౨౭
యజు. ౩౧—౧౯.

(ప్రజాపతిః) స ఏవ ప్రజాపతిః సర్వస్య స్వామీ, జీవస్యాన్యస్య చ జడస్య జగతోఽంతర్గర్భే మధ్యే అంతర్యామిరూపేణాజాయమానోఽనుత్పన్నోఽజః సన్ నిత్యం చరతి. తత్సామర్థ్యాదేవేదం సకలం జగద్ బహుధా బహుప్రకారం విజాయతే విశిష్టతయోత్పద్యతే, (తస్య యోనిం) తస్య పరబ్రహ్మణో యోనిం సత్యధర్మానుష్ఠానం వేదవిజ్ఞానమేవ ప్రాప్తి కారణం ధీరా ధ్యానవంతః (పరిప....) పరితః సర్వతః ప్రేక్షంతే. (తస్మిన్ హ తస్థుర్ భు....) తస్మిన్ భువనాని విశ్వాని సర్వాణి సర్వే లోకా స్తస్థుః-స్థితించక్రిరే. హేతి నిశ్చయార్థే. తస్మిన్నేవ పరమే పురుషే ధీరా జ్ఞానినో మనుష్యా మోక్షానందం ప్రాప్య తస్థుఃస్థిరా భవంతీత్యర్థః, ౨౭

తె॥ (ప్రజాపతిః) అతడే ప్రజాపతి – సర్వజగత్తునకు స్వామి. అతడే యీ జడచేతనములకు లోపల వెలుపలనంతటను వ్యాపించియున్నాడు. అతడు సమస్త ప్రపంచము నుత్పన్న మొనర్చి స్వయ మజన్ముడై యుండును. (తస్య యోనిం) ఆ పరబ్రహ్మప్రాప్తికి కారణమునైన సత్యాచరణమును, సత్యవిద్యను ధ్యానముతో విద్వాంసు లెరింగి పరమేశ్వరుని బొందుదురు. (తస్మిన్ హ తస్థుర్ భు....) అతనిలోనే సర్వలోకములు నున్నవి. ఆ పరమేశ్వరునందే జ్ఞానులు సత్యనిశ్చయముతో మోక్షసుఖమును బొంది, జన్మమరణ రూపము లగు నాగమనగమనము-లనుండి విడివడి ఆనందమగ్నులగుదురు. ౨౬

సం॥ "యో దేవేభ్య ఆతపతి యో దేవానాం పురోహితః
పూర్వో యో దేవేభ్యోజాతో నమో రుచాయ బ్రాహ్మయే." ౨౮

యజు. ౩౧ – ౨౦.

(యో దేవేభ్యః) యః పూర్ణః పురుషో దేవేభ్యో విద్వద్భ్య స్తత్ప్రకాశార్థ మాతపతి – ఆసమంతా త్తదంతఃకరణే ప్రకాశయతి, నాన్యేభ్యశ్చ, యశ్చ దేవానాం విదుషాం పురోహితః సర్వైః సుఖైః సహ మోక్షం విదుషో దధాతి. (పూర్వో యో దేవేభ్యో జాతో) దేవేభ్యో విద్వద్భ్యో యః పూర్వః పూర్వమేవ సనాతనత్వేన వర్తమానః సన్ జాతః ప్రసిద్ధో ఽస్తి. (నమో రుచాయ) తస్మై రుచాయ రుచికరాయ బ్రహ్మణే నమోఽస్తు. యశ్చ దేవేభ్యో విద్వద్భ్యో బ్రహ్మోపదేశం ప్రాప్య బ్రహ్మరుచిర్ బ్రాహ్మిర్ బ్రహ్మణోఽపత్యమివ వర్తమానోఽస్తి, తస్మా అపి బ్రాహ్మయే బ్రహ్మసేవకాయ నమోఽస్తు. ౨౮

తె॥ (యో దేవేభ్యః) ఏ పరమేశ్వరుడు విద్వాంసులకు ప్రకాశస్వరూపుడో – విద్వాంసుల యాత్మలను ప్రకాశముననుంచునో – ఎవడు విద్వాంసులకు పురోహితుడో – మిక్కిలి సుఖముల నిచ్చి పోషించునో, (పూర్వో.... జాతః) ఎవడు సర్వవిద్వాంసులకు నాది విద్వాంసుడో, విద్వాంసుల జ్ఞానమువలననే యెవడు ప్రసిద్ధుడో, విద్వాంసులకే యెవడు ప్రత్యక్ష మగునో (నమో రుచాయ) ఆ యత్యంతము నానందస్వరూపుడై, సత్యమునందు రుచి గలిగించు బ్రహ్మకు మా నమస్కారములు. ఇట్లే విద్వాంసులనుండి వేదవిద్యాదులను బాగుగ జదివి, బ్రహ్మమును పితృతుల్యముగా నెంచి, సత్యభావముతో ప్రేమించి సేవించు విద్వాంసులకును మేము నమస్కరించుచున్నాము. ౨౮

సం॥ "రుచం బ్రాహ్మం జనయంతో దేవా అగ్రే తదబ్రువన్,
యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్తస్య దేవా అసన్ వశే." ౨౯
యజు. ౩౧ – ౨౧

(రుచం బ్రాహ్మం) రుచం ప్రీతికరం బ్రాహ్మం బ్రహ్మణోఽపత్యమివ బ్రహ్మణః సకాశాజ్జాతం జ్ఞానం జనయంత ఉత్పాదయంతో దేవా విద్వాంసః అన్యేషామగ్రే తజ్జ్ఞానం తజ్జ్ఞానసాధనం వాఽబ్రువన్-బ్రువంతూపదిశంతు చ. (యస్త్వైవం) యస్త్వైవ మమునా ప్రకారేణ తద్బ్రహ్మ బ్రాహ్మణో విద్యాత్ (తు) పశ్చాత్తస్యైవ బ్రహ్మవిదో బ్రాహ్మణస్య దేవా ఇంద్రియాణి వశే అసన్ భవంతి నాన్యస్యేతి," ౨౯

తె॥ (రుచం బ్రాహ్మం) బ్రహ్మజ్ఞాన మానందదాయకము. అది మనుజునకు బ్రహ్మమున రుచిని బెంచును. అట్టి బ్రహ్మజ్ఞానమును, దానిసాధన ములను, విద్వాంసు లన్యమానవుల యెదుట నుపదేశించి వారి నానందింప జేయుదురు. (యస్త్వైవం బ్రాహ్మణో) ఏ మనుష్యు డిట్లు బ్రహ్మము నెరుంగునో, యట్టి విద్వాంసునకే మనస్సు మున్నగు నింద్రియము లన్ని యు వశమున నుండును. ఇతరున కుండవు.

సం॥ "శ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యా వహోరాత్రే పార్శ్వే నక్షత్రాణి రూపమశ్వినౌ వ్యాత్తమ్, ఇష్ణన్నిషాణాముం మ ఇషాణ సర్వలోకం మ ఇషాణ," ౩౦
యజు. ౩౧ – ౨౨.

"(శీశ్చ తే) హే పరమేశ్వర! తే తవ (శ్రీః) సర్వా శోభా, (లక్ష్మీః) శుభలక్షణవతీ ధనాదిశ్చ. ద్వే ప్రియే పత్నీవత్ పత్న్యౌ సేవమానే స్తః. తథాఽహోరాత్రే ద్వే, తే తవ (పార్శ్వే) పార్శ్వవత్ స్తః. యే కాలచక్రస్య కారణభూతస్యాపి కక్షివయవవద్ వర్తేతే, సూర్యాచంద్రమసౌ నేత్రే వా, తథైవ నక్షత్రాణి తవైవ సామర్థ్యస్యాదికారణస్యావయవాః సంతి. తత్త్వయి రూపవ దస్తి. అశ్వినౌ ద్యావాపృథివ్యౌ తవైవ, (వ్యాత్తమ్) వికాశితం ముఖమివ వర్తతే. తవైవ యత్ కించిత్ సౌందర్యగుణయుక్తం వస్తు జగతి వర్తతే, తదపి రూపం తవైవ సామర్థ్యా జ్ఞాతమితి జానీమః. హే విరాడధికరణేశ్వర! మే మమాముం పరలోకం మోక్షాఖ్యం పదం కృపాకటాక్షేణ (ఇష్ణన్) ఇచ్ఛన్ సన్ (ఇషాణ) స్వేచ్ఛయా నిష్పాదయ. తథా సర్వ లోకం సర్వలోకరాజ్యం వా, మదర్థం కృపయా త్వమిషాణ-ఇచ్ఛ. స్వారాజ్యం

సిద్ధం కురు. ఏవమేవ సర్వాఃశోభాః, లక్ష్మీశ్చ శుభలక్షణపతీఃసర్వాఃక్రియాఃమే-మదర్థ మిషాణ; హే భగవన్! పురుష! పూర్ణపరమేశ్వర! సర్వశక్తిమన్! కృపయా సర్వాన్ శుభాన్ గుణాన్ మహ్యం దేహి, దుష్టా నశుభ దోషాంశ్చ వినాశయ. సద్యఃస్వానుగ్రహేణ సర్వోత్తమ గుణభాజనం మాం భవాన్ కరోత్వితి.

అత్ర ప్రమాణాని:—"శ్రీర్హి పశవః" శత. ౧—౯.

"శ్రీర్ వై సోమః" శత. ౪—౧.

"శ్రీర్ వై రాష్ట్రం, శ్రీర్ వై రాష్ట్రస్య భారః." శత. ౧౩—౧.

"లక్ష్మీర్ లాభాద్ వా, లక్షణాద్ వా, లప్స్యమానాద్ వా, లాంఛనాద్ వా. లక్షతేర్ వా స్యాత్ ప్రేప్సాకర్మణోః, లక్షతేర్ వా స్యా దల్లాఘా కర్మణః, శిపే ఇత్యుపరిష్టాద్ వ్యాచిఖ్యాస్యామః." నిరు. ౪—౧౦.

అత్ర శ్రీలక్ష్యోః పూర్వోక్తయో రర్థసంగతిరస్తీతి బోధ్యమ్. ౩౦

ఇతి పురుషసూక్తవ్యాఖ్యా సమాప్తా.

తె॥ (శ్రీశ్చతే) ఓ పరమేశ్వర! నీ యనంతశోభారూపమగు శ్రీయును, అనంత శుభలక్షణయుక్తమగు లక్ష్మియును పత్నులవలె నున్నవి. పత్ని పతిని సేవించును. అట్లే నీ సేవ నీకే ప్రాప్తించును. నీవే యీ సమస్త జగత్తునకును శోభను, శుభలక్షణములను ప్రసాదించియున్నావు. లోకమునగల శోభ, సత్యభాషణాది ధర్మలక్షణములవలన లభించులాభము, రెండును నిన్ను సేవించుటకే. జగత్తున గల పదార్థము లన్నియు పరమేశ్వరుని యధీనమునసే యుండును; కావున శోభాదులు, ఇట రూపకాలంకారముతో పత్నులుగా వర్ణింపబడినవని యెంచవలెను. అట్లే రాత్రింబవళ్లు పార్శ్వములు అని చెప్పబడినవి. సూర్యచంద్రులు కూడ పరమేశ్వరునకు నేత్రస్థాను లనబడినవి. నక్షత్రములన్నియు హృదయ స్థానులు. పృథివికి, సూర్యలోకమునకు మధ్యభాగము—అంతరిక్షము తెరిచియుంచిన పరమేశ్వరుని నోటికి సమానము. క్రింద భూలోకము, పైన సూర్యాదులలోకము రెండును రెవదులకు సమానముగ నున్నవి. ఇట్లే యెల్లపదార్థములలో గల సౌందర్యమంతయు పరమేశ్వరుని సామర్థ్యము వలన నేర్పడినదియే.

సమస్తజగత్తున కాధారభూతుడగు నో దేవ! (ఇష్ణన్) నీవు నీదయతో (అముం) పరలోకమును మోక్షసుఖమును మా కొసంగుము. కృపా దృష్టితో నే నీ ప్రపంచమునగల గుణములతో గూడినవాడనై సర్వలోక సుఖముల కధికారినగునట్లు అనుగ్రహింపుము. నా కొఱకు స్వారాజ్య మును సిద్ధింపజేయుము. ఈ జగత్తున నన్ను ఉత్తమ శోభతోను, లక్ష్మి తోను గూడియుండునట్లు జేయుదువు గాక! సర్వశక్తిమంతుడ వగు నో పూర్ణపురుష! నీవు కృపతో నాయందలి దుర్గుణములను దూర మొనర్పుము. సమస్త శుభగుణములను నాయందాధానము చేయుము. మేము ప్రార్థించున దిదియే. దయతో మా యీప్రార్థనను సఫలము జేయుము.

శతపథ బ్రాహ్మణమున శ్రీ శబ్దమునకు పశువు, సోమము, రాష్ట్రము, రాష్ట్రాధారము నను నర్థములు చూడనగును. నిరుక్తమున లక్ష్మీపదమున కీ క్రింది యర్థములు చెప్పబడినవి —

(౧) లక్ష్మివలన. అనేక పదార్థములు లభించును. (౨) పురుషుడు లక్షితుడగును. లక్ష్మిగల మనుష్యు డితరులలో విశిష్టుడుగా జూడబడును. (౩) లక్ష్మి నెల్లరు గోరుదురు. (౪) లగ్యతేర్వా స్యాదాశ్లేషకర్మణః-లక్ష్మి నెల్లరు నాలింగనము చేయగోరుదురు. (౫) అశ్లాఘార్థక 'లజ' ధాతువు తోను లక్ష్మి శబ్దము సిద్ధించును, కావున, పై మంత్రమున 'శ్రీ, లక్ష్మీ' పదములకు జెప్పిన యర్థము సంగతమనియే యెంచవలెను. ౩౦

సం॥ "యత్ పరమ మవమం యచ్చ మధ్యమం ప్రజాపతిః ససృజే విశ్వరూపమ్,
కియత స్కంభః ప్రవివేశ యత్ర యన్నప్రావిశత్ కియత్తద్ బభూవ." ౩౧
అథర్వ. ౧౦, ౪-౭-౮.

(యత్ పరమం) యత్ పరమం సర్వోత్కృష్టం ప్రకృత్యాదికం జగత్, యచ్చ (అవమం) నికృష్టం తృణ మృత్తికా క్షుద్రక్రిమికీటాదికం చాస్తి, (యచ్చ మధ్యమం) యన్మనుష్యదేహాద్యాకాశపర్యంతం మధ్యమం చ, తత్ త్రివిధం సర్వం జగత్ ప్రజాపతిరేవ, (ససృజే) స్వసామర్థ్యరూప కారణా దుత్పాదితవానస్తి, యోఽస్య జగతో వివిధం రూపం సృష్టవానస్తి, (కియత) ఏతస్మిన్నిత్యారభ్య, 'కియద్ బభూ' వేతి పర్యంత సందర్భస్థానే. "సృష్ట్వా త్రివిధే జగతి స్కంభః ప్రజాపతిః పరమేశ్వరః స కియత

సంబంధేన ప్రవివేశ; తత్ర పరమేశ్వరే యత్త్రివిధం జగన్నప్రావిశత్, తత్ కియద్ బభూవేతి" హస్తలిఖితభూమికాయాం పాఠః. ఏతస్మిన్త్రివిధే జగతి స్కంభః ప్రజాపతిః స పరమేశ్వరః కియతా సంబంధేన ప్రవివేశ; న చైతత్ పరమేశ్వరే. (యన్న) యత్ త్రివిధం జగ న్నప్రావిశత్. తత్ కియద్ బభూవ? తదిదం జగత్ పరమేశ్వరాపేక్షయా అల్పమేవాస్తీతి, ౩౧

తె॥ (యత్ పరమ...) ౧. పరమము—సర్వోత్కృష్ట ప్రకృత్యాది జగత్తు; ౨. అవమము—నికృష్టము, తృణము, మట్టి, చిన్న చిన్న క్రిములు కీటకములు మున్నగు జగత్తు; ౩ మధ్యమము—మనుష్యాదుల శరీరములు మొదలు ఆకాశపర్యంతమగు జగత్తు. ఈ ముప్పిధములయిన ఉత్తమ, మధ్యమ, నికృష్ట జగత్తంతయు పరమేశ్వరునిచే రచియింపబడినది. 'జగత్తును సృష్టించి యా త్రివిధమగు జగత్తునందు పరమేశ్వరు డెంతభాగముతో సంబద్ధుడై యున్నాడు? ఆ పరమేశ్వరునం దేభాగమున త్రివిధ జగత్తునకు సంబంధము లేదో యా భాగ మెంత?' (అతడీ విశ్వమున నానా విధములగు రచనల నొనర్చుచున్నాడు. ఆ రచనల నన్నింటిని వాడే యెరుగును. విద్వాంసులును పరమేశ్వరుని రచనలలో కొన్నింటినే యెరుగ గలరు పరమేశ్వరు డన్నింటిని రచించును. కాని, యతడా రచనలలో చిక్కు వడడు.) ఈ సంపూర్ణవిశ్వ మతనికంఱె నెంతో చిన్నది. ౩౧

సం॥ "దేవాः పితరో మనుష్యా గంధర్వాప్సరసశ్చ యే,
ఉచ్ఛిష్టా జజ్ఞిరే సర్వే దివి దేవా దివి శ్రితాः." ౩౨

అథర్వ. ౧౧, ౪–౭–౨౭.

(దేవాः) దేవాः-విద్వాంసః, సూర్యాదయో లోకాశ్చ, పితరో జ్ఞానినः, మనుష్యా మననశీలాः, గంధర్వా గానవిద్యావిదः, సూర్యాదయో వా, అప్సరసः—ఏతేషాంస్త్రియశ్చ, యే చాపి జగతి మనుష్యాదిజాతిగణా వర్తంతే, తే సర్వే, ఉచ్ఛిష్టాత్ సర్వస్తాదూర్ధ్వం శిష్టాత్ పరమేశ్వరాత్ తత్సామర్థ్యాచ్చ జజ్ఞిరే జాతాः సంతి. యే (దివి దేవాः దివి శ్రితాः) దివి దేవాः సూర్యాదయో లోకాः, యే చ దివి శ్రితా శ్చంద్ర పృథివ్యాదయో లోకాస్తేపి సర్వే, తస్మాదేవోత్పన్నా ఇతి." ౩౨

ఇత్యాదయో మంత్రా ఏతద్విషయా వేదేషు బహవः సంతి.

ఇతి సంక్షేపతः సృష్టివిద్యావిషయः సమాప్తः.

తె॥ (దేవాః) విద్వాంసులు, సూర్యాదిలోకములు, (పితరః) యథార్థవిద్యల నెరుగు జ్ఞానులు, (మనుష్యాః) విచారశీలురు, (గంధర్వాః) గానవిద్యా విశారదులు, సూర్యాదిలోకములు, (అప్సరసః) పైన వర్ణింపబడిన వారి స్త్రీలు నెల్లరు నా యీశ్వరుని సామర్థ్యమువలననే జనించిరి. (దివి దేవాః) ప్రకాశించువారు, ప్రకాశస్వరూపము గల సూర్యాదిలోకములు, (దివి శ్రితాః) చంద్రుడు, పృథివి మున్నగు ప్రకాశరహితములగు నాకాశ స్థితలోకములు నన్నియు నతని సామర్థ్యమువలననే జనించినవి.

వేదములందు నిట్టి సృష్టివిద్యావిషయమునకు సంబంధించిన మంత్రములు బహుసంఖ్యలో నున్నవి. గ్రంథవిస్తరభీతితో నిట సృష్టివిషయము సంక్షేప ముగ వ్రాయబడినది.

సృష్టివిద్యావిషయము సమాప్తము.

అథ పృథివ్యాదిలోకభ్రమణ విషయః

—****—

సం॥ అథేదం విచార్యతే పృథివ్యాదయో లోకా భ్రమన్త్యాహోస్విన్నేతి? అత్రోచ్యతే—

వేదాదిశాస్త్రోక్తరీత్యా పృథివ్యాదయో లోకాః సర్వే భ్రమన్త్యేవ, తత్ర పృథివ్యాదిభ్రమణవిషయే ప్రమాణమ్:—

"ఆయం గౌఃపృశ్నిరక్రమీ దసదన్మాతరం పురః, పితరంచ ప్రయన్త్స్వఃl"

యజు. ౩ — ౬.

అస్యాభిప్రాయఃl— "ఆయం గౌఃl" ఇత్యాది మంత్రేషు పృథివ్యాదయో హి సర్వే లోకా భ్రమన్త్యేవేతి విజ్ఞేయమ్, (ఆయం గౌఃl) అయం గౌఃl పృథివీగోలఃl, సూర్యశ్చంద్రోఽన్యో లోకో వా పృశ్నిమంతరిక్షమాక్రమీద్ ఆక్రమణం కుర్వన్ సన్ గచ్ఛతీతి. తథాఽన్యేపి. తత్ర పృథివీ మాతరం సముద్రజల మసదత్ సముద్రజలం ప్రాప్తాసతీ, తథా (స్వఃl) సూర్యం పితర మగ్నిమయం చ. పురఃl పూర్వం పూర్వం ప్రయన్ త్సన్ సూర్యస్య పరితో యాతి, ఏవమేవ సూర్యో వాయుం పితర మాకాశం మాతరం చ. తథా చంద్రోఽగ్నిం పితర మపో మాతరం ప్రతి చేతి యోజనీయమ్,
అత్ర ప్రమాణాని:—

"గౌఃl, గ్మా, జ్మేత్యాద్యేకవింశతిషు పృథివీ నామసు, గౌరితి పఠితం, యాస్కకృతే నిఘంటౌ."

అ. ౧ — ౧.

"తథా చ — స్వఃl. పృశ్నిఃl, నాక ఇతి షట్సు సాధారణనామసు."

నిఘంటు అ. ౧ — ౪.

'పృశ్నిరిత్యంతరిక్షస్య నామోక్తమ్.'

నిరుక్తే ౨-౪-౧౪.

'గౌరితి పృథివ్యా నామధేయం యద్ దూరం గతా భవతి, యచ్చాస్యాం భూతాని గచ్ఛంతి,'

ని. ౨ — ౫.

'గౌరాదిత్యో భవతి, గమయతి రసాన్, గచ్ఛత్యంతరిక్షే. అథ ద్యౌర్యత్ పృథివ్యా అధిదూరం గతా భవతి, యచ్చాస్యాం జ్యోతీంషి గచ్ఛంతి,'

ని. ౨ — ౧౪.

"'సూర్యరశ్మిశ్చంద్రమా గంధర్వ' ఇత్యపి నిగమో భవతి, సోఽపి గౌరుచ్యతే." నిరు. అ. ౨–౬.

'స్వరాదిత్యో భవతి.' నిరు. ౨–౧౪.

'గచ్ఛతి ప్రతిక్షణం భ్రమతి యా సా గౌః పృథివీ. 'అద్భ్యః పృథివీ' తి తై త్తిరీయోపనిషది.' ఆనంద ౧.

యస్మాద్ యజ్ఞాయతే, సోఽర్థస్తస్య మాతా పితృవద్ భవతి. తథా స్వఃశబ్దేనాదిత్యస్య గ్రహణాత్ పితుర్విశేషణత్వా దాదిత్యోఽస్యాః పితృవదితి నిశ్చీయతే. యద్ దూరంగతా, దూరం దూరం సూర్యాద్ గచ్ఛతీతి విజ్ఞేయమ్. ఏవమేవ సర్వే లోకాః స్వస్య స్వస్య కక్షాయాం వాయ్వాత్మనా ఈశ్వరసత్తయా చ ధారితాః సంతో భ్రమంతీతి సిద్ధాంతో బోధ్యః. ౧

౩॥ సృష్టివిద్యావిషయ వర్ణనానంతరము పృథివ్యాదిలోకములు తిరుగుచున్నవా? లేదా? యను విషయమునుగూర్చి యిట వ్రాయబడును.

వేదశాస్త్రముల ప్రమాణముల వలనను, యుక్తి వలనను, భూమి, సూర్యాదిలోకములు తిరుగుచున్నవి యనియే సిద్ధాంతము. ఇందుకు ప్రమాణము:

(అయం గౌః) భూమి, సూర్యుడు, చంద్రుడు మున్నగు లోకములకు 'గౌః' అని నామము. ఇవి యన్నియు నంతరిక్షమున తమ పరిధులలో నెల్లపుడు తిరుగుచుండును. జలము భూమికి మాత వంటిది. జలపరమాణువులతో భూపరమాణువులు సంయుక్తము లగుటవలన భూమి యేర్పడును. అట్లే యీ పృథివి మేఘమండలగత జలగర్భముమధ్యలో నెల్లపుడు నుండును. సూర్యుడు పృథివికి తండ్రివంటివాడు, పృథివి సూర్యునిజుట్టి తిరుగును. ఇట్లే సూర్యునకు తండ్రి వాయువు; తల్లి యాకాశము. చంద్రున కగ్ని తండ్రి; జలము తల్లి. ఇట్లే లోకము లన్నియు వాని వాని కక్షలలో తిరుగుచుండును.

ఈ మంత్రార్థవిషయమున నీ క్రింది ప్రమాణములు గ్రహింపదగినవి:—

'గౌః' పదమున కర్థము పృథివి యని నిరుక్తమున వ్రాయబడినది: నిఘంటువున పృథివీ పర్యాయములలో 'గౌః' అను పదము పఠింపబడినది.

౧. సూర్యునకు దూర దూరమున నిది గతి గలిగియుండును.

౨. దీనిలో ప్రాణులు గతి కలిగియుందురు.

నిరుక్తమున సూర్యుడు కూడ 'గౌః' అని చెప్పబడినాడు, అతడు (౧) రసము నాకర్షించును. (౨) స్వయముగ నంతరిక్షమున చలించు చుండును.

'గౌః' అను పదమునకు ద్యులోకమనియు నిరుక్తమున నున్నది. (౧) ద్యులోకము పృథివికి చాల దూరమున నున్నది. (౨) ఇందు సూర్యాది జ్యోతిర్మయ లోకములు తిరుగుచుండును.

నిరుక్తమున, నాదిత్యునకు 'స్వః' అనియు నామము చూడనగును. (౧) అంధకారమును బూర్ణముగ దూర మొనర్చును. (౨) రసములను బ్రతిగ్రహించుట కాదిత్యుడు దూరము పోయియున్నాడు. (౩) చంద్రుడు, పృథివి మున్నగు లోకములను బ్రకాశింపజేయును. (౪) దీప్తియుక్తమై యున్నది.

'పృశ్ని' అనగా నంతరిక్షమని నిరుక్తము. అందు సూర్యాదిజ్యోతి ర్మయలోకము లున్నవి.

పృథివి జలమునుండి యుత్పన్నమైనట్లు తైత్తిరీయోపనిషత్తునందును వర్ణింపబడినది,

ఇట్లే సూత్రాత్మ యగు వాయువుయొక్క యాధారమునను, ఆకర్షణమువలనను సర్వలోకములు ధరింపబడుచున్నవి—తిరుగాడుచున్నవి. అట్లే పరమేశ్వరుడు దన సామర్థ్యముతో పృథివ్యాది లోకముల ధారణ, భ్రమణ పోషణములను జరుపుచున్నాడు. ౧

సం॥ "**యా గౌర్ వర్తనిం పర్యేతి నిష్కృతం పయో దుహానా వ్రతనీ రవారతః,**
సా ప్రబ్రువాణా వరుణాయ దాశుషే దేవేభ్యో దాశద్ధవిషా వివస్వతే. ౨
ఋ. ర్. ౨-౧౦-౧.

(యా గౌర్ వర్తనిం) యా పూర్వోక్తా గౌర్ వర్తనిం స్వకీయమార్గం, (అవారతః) నిరంతరం భ్రమతీ సతీ పర్యేతి. వివస్వతేఽర్థాత్ సూర్యస్య పరితః సర్వతః స్వస్వమార్గం గచ్ఛతి. (నిష్కృతం) కథం భూతం

మార్గం? తత్తద్గమనార్థ మీశ్వరేణ నిష్పాదితమ్. (పయో దుహానా) అవరతో నిరంతరం పయో దుహానాఽనేకరసఫలాదిభిః ప్రాణినః ప్రపూరయంతీ, తథా (వ్రతనీః) వ్రతం స్వకీయభ్రమణాది సత్యనియమం ప్రాపయంతీ, (సా ప్ర....) దాశుషే దానకర్త్రే, వరుణాయ శ్రేష్ఠకర్మకారిణే దేవేభ్యో విద్వద్భ్యశ్చ, హవిషా హవిర్దానేన సర్వాణి సుఖాని దాశత్ దదాతి. కిం కుర్వతీ? ప్రబ్రువాణా సర్వప్రాణినాం వ్యక్తవాణ్యా హేతుభూతా సతీయం వర్తత ఇతి. ౨

తె॥ (యా గౌర్....) పూర్వమంత్రార్థమున నేయే లోకములు 'గౌరి' నామముతో చెప్పబడినవో యవియన్నియు తమ తమ కక్షులలో తిరుగును. భూమి తన కక్షలో సూర్యుని జుట్టి తిరుగుచున్నది. పరమేశ్వరు డేయే లోకమున కేయే మార్గము తిరుగుటకు నిశ్చయించెనో యాయా మార్గములందు లోకములన్నియు దిరుగుచున్నవి. (పయో దుహానా) ఆ గోవు – పృథివ్యాది లోకములు, నానావిధ ఫలములు, రసములు, పుష్పములు, తృణములు, అన్నము – మున్నగు పదార్థములతో నిరంతరము ప్రాణులను పూర్ణమొనర్చును. అట్లే సర్వలోకములు తమ తమ మార్గములలో నియమబద్ధములై తిరుగుచుండును. (సా ప్రబ్రువాణా) విద్యాద్యుత్తమ గుణముల నిచ్చు పరమేశ్వరు నెరుగుట కీ సంపూర్ణజగత్తొక దృష్టాంత మనదగియున్నది: విద్వాంసుల కీ లోక ముత్తమపదార్థముల మూలమున ననేకవిధములగు సుఖముల నొడగూర్చుచున్నది. పృథివి, సూర్యుడు, చంద్రుడు, వాయువు మున్నగు గోపద వాచ్యలోకములే సర్వప్రాణుల వాణికి నిమిత్తములు.

సం॥ "త్వం సోమ పితృభిః సంవిదానోఽను ద్యావాపృథివీ ఆతతంథ,
తస్మై త ఇంద్రో హవిషా విధేమ వయం స్యామ పతయో రయీణామ్," ౩
ఋ. ౯, ౯౭-౩.

అస్యాభిప్రాయః:—

(త్వం సోమ...) అస్మిన్ మంత్రే చంద్రలోకః పృథివీ మనుభ్రమతీత్యయం విశేషోఽస్తి. అయం సోమశ్చంద్రలోకః, పితృభిః పితృవత్ పాలకైర్ గుణైః సహ సంవిదానః సమ్యగ్ జ్ఞాతః, సన్ భూమి మనుభ్రమతి. కదాచిత్ సూర్యపృథివ్యోర్ మధ్యేపి భ్రమన్ సన్నాగచ్ఛతీత్యర్థః. అస్యార్థం భాష్యకరణసమయే స్పష్టతయా వక్ష్యామి. తథా ద్యావాపృథివీ

ఏజేతే; ఇతి మంత్రవర్ణార్ధాత్, ద్యౌః సూర్యః, పృథివీ చ భ్రమత శ్చలత ఇత్యర్థః, అర్థాత్ స్వస్యాం స్వస్యాం కక్షయాం సర్వే లోకా భ్రమంతీతి సిద్ధమ్, ౩

ఇతి సంక్షేపతః పృథివ్యాదిలోకభ్రమణ విషయః.

తె॥ (త్వం సోమ....) ఈ మంత్రమున సంజ్ఞివలె పోషకగుణములతో గూడిన చంద్రలోకము పృథివిని చుట్టి తిరుగుచున్నట్లు వర్ణింపబడినది. అప్పుడప్పుడీ చంద్రుడు సూర్యునకును భూమికిని మధ్య వచ్చుచుండును. ఈ మంత్రార్థము భాష్యమున వివరముగ వ్రాయుదును. (ద్యావాపృథివీ) ప్రకాశయుక్త సూర్యాదిలోకములు, ప్రకాశరహితము లగు భూమి, చంద్రుడు మున్నగు లోకములు నన్నియు తమ తమ కక్షలలో నెల్లప్పుడు తిరుగుచుండును. కావున లోకములన్నియు భ్రమణ మొనర్చుచుండు ననియే సిద్ధమగుచున్నది.

పృథివ్యాదిలోకభ్రమణ విషయము సమాప్తము.

అథాకర్షణానుకర్షణవిషయః

—****—

సం॥ "యదా తే హర్యతా హరీ వావృధాతే దివే దివే.
ఆదిత్తే విశ్వా భువనాని యేమిరే," ౧

ఋ. ౯, ౧—౬—౩.

(యదా తే....) అస్యాభిప్రాయః :— సూర్యేణ సహ సర్వేషాం లోకానాం ఆకర్షణమస్తి ఈశ్వరేణ సహ సూర్యాదిలోకానాం చేతి, హే ఇంద్రేశ్వర! వా వాయో! సూర్య! యదా యస్మిన్ కాలే తే హరీ ఆకర్షణప్రకాశనహరణశీలౌ బలపరాక్రమగుణా వశ్వౌ కిరణౌ వా, హర్యతా హర్యతౌ, ప్రకాశవంతా వత్యం తం వర్తమానౌ భవతస్తాభ్యామ్. (ఆదిత్) తదనంతరం (దివే దివే) ప్రతి దినం ప్రతిక్షణం చ తే తవ గుణాః ప్రకాశాకర్షణాదయో. (విశ్వా) విశ్వాని సర్వాణి భువనాని సర్వాన్ లోకా నాకర్షణేన యేమిరే నియమేన ధారయంతి. అతః కారణాత్ సర్వే లోకాః స్వాం స్వాం కక్షాం విహాయ, ఇతస్తతో నైవ విచలంతీతి. ౧

తె॥ (యదా తే....) సర్వలోకములతో సూర్యునకును, సూర్యాదిలోకములతో నీశ్వరునకును నాకర్షణ మున్నదని యీ మంత్రాభిప్రాయము. ౧. (యదా తే) ఓ ఇంద్ర! పరమేశ్వర! నీ యనంత బలపరాక్రమాది గుణముల మూలమున బ్రహ్మాండధారణము, (హరణ) ఆకర్షణము, పాలనము (ప్రకాశనము) లు జరుగుచున్నవి. నీ గుణములే సూర్యాదిలోకములను ధరించుచున్నవి. కావున నెల్లలోకములు తమ కక్షలువిడిచి యిటు నటు చలింపజాలవు. ౨. ఇంద్రుడు=వాయువు=సూర్యుడు. సూర్యునిలో నీశ్వరునిచే రచియింపబడిన ఆకర్షణము, బలము, ప్రకాశము మున్నగు గొప్ప గుణములున్నవి. ఆ గుణముల వలన ప్రతిదినము, ప్రతిక్షణము సర్వలోకముల యొక్క ధారణాకర్షణ ప్రకాశాదులు నిర్వర్తింపబడుచున్నవి. అందువలన లోకములన్నియు వానివాని కక్షలలో దిరుగుచు నిటునటు విచలితములు కావు.

సం॥ "యదా తే మారుతీర్ విశ్వస్తుభ్య మింద్ర నియేమిరే,
ఆదిత్తే విశ్వా భువనాని యేమిరే." ౨

ఋ. ౬, ౧—౬—౪.

అస్యాభిప్రాయః—అత్రాపి పూర్వమంత్రవ దాకర్షణవిద్యాఽస్తీతి. (యదా తే...) హే పూర్వోత్తేంద్ర! యదా తే తవ మారుతీర్ — మారుత్యో మరణధర్మాణో మరుత్ ప్రధానా వా విశః ప్రజా స్తుభ్యం యేమిరే తవా కర్షణధారణనియమం ప్రాప్నువంతి; తదైవ సర్వాణి విశ్వాని భువనాని, స్థితిం లభంతే. తథా తవైవ గుణైర్ నియేమిరే ఆకర్షణనియమం ప్రాప్తవంతి సంతి. అత ఏవ సర్వాణి భువనాని యథాకక్షం భ్రమంతి వసంతిచ." ౨

తె॥ అభిప్రాయః— ఈ మంత్రమునందును నాకర్షణవిద్యావిషయ మున్నది. (యదా తే మారుతీః) ఓ పరమేశ్వర! ఉత్పత్తి, స్థితి, లయములు గల నీ ప్రజలో - సృష్టిలో - వాయువు ప్రధానము - ముఖ్యమైనది. అయ్యది నీ యాకర్షణాది నియమముల వలనను, సూర్యలోకాకర్షణము వలనను స్థిరముగా నున్నది నీ గుణము లీ ప్రజను నియమములందుంచుట వలననే లోకములన్నియు వాని వాని కక్షలలో దిరుగుచున్నవి; వాని వాని స్థానములలో నిలిచియున్నవి. ౨

సం॥ "యదా సూర్యమముం దివి శుక్రం జ్యోతి రధారయః,
ఆదిత్తే విశ్వా భువనాని యేమిరే." ౩

ఋ. ౬, ౧—౬. ౫.

అభి:—అత్రాపి పూర్వవదభిప్రాయః (యదా సూర్య....) హే పరమేశ్వరః అముం సూర్యం భవాన్ రచితవానస్తి. యద్దివి ద్యోతనాత్మకే త్వయి శుక్ర మనంతం సామర్థ్యం జ్యోతిః ప్రకాశమయం వర్తతే, తేన త్వం సూర్యాదిలోకా నధారయో ధారితవానస్తి. (ఆదిత్తే) తదనంతరం, (విశ్వా) విశ్వాని సర్వాణి భువనాని, సూర్యాదయో లోకా అపి. (యేమిరే) తదాకర్షణ నియమేనైవ స్థిరాణి భవంతి. అర్థాద్ యథా సూర్యస్యాకర్షణేన పృథివ్యాదిలోకా స్తిష్ఠన్తి, తథా పరమేశ్వరస్యాకర్షణేనైవ సూర్యాదయః సర్వే లోకా నియమేన సహ వర్తన్త ఇతి. ౩

తె॥ అభి:—ఈ మంత్రముకూడ నాకర్షణవిషయకమే. (యదా సూర్యస్య) ఓ పరమేశ్వర! యీ సూర్యాదిలోకములను నీవే రచించితివి. నీ ప్రకాశముచేతనే యివి ప్రకాశితము లగుచున్నవి. నీవు నీ యనంతసామర్థ్యముతో వీనిని ధరించుచున్నావు. అందువలననే సూర్యుడు, పృథివి మున్నగు లోకములు కూడ తమ స్వరూపమును నిలుపుకొనుచున్నవి. ఇతర

సర్వలోకములతో జాటు ఆకర్షణవలననే యీ సూర్యాదిలోకములయు ధారణ జరుగుచున్నది. సూర్యుని యాకర్షణవలన పృథివ్యాదిలోకములు స్థితములై యున్నట్లు పరమేశ్వరుని యాకర్షణవలననే సూర్యాది సర్వ లోకములు నియమబద్ధములై యున్నవి. దీనింబట్టి పరమేశ్వరుడు సర్వ లోకముల నాకర్షించుచున్నాడు; ధరించుచునున్నాడని సిద్ధమగుచున్నది.

సం॥ "వ్యస్తభ్నాద్ రోదసీ మిత్రో అద్భుతోఽన్తర్వావదకృణోజ్జ్యోతిషా తమః,
విచర్మణీవ ధిషణే అవర్తయద్ వైశ్వానరో విశ్వ మధత్త వృష్ణ్యమ్." ౪
ఋ. ౪, ౩-౧౦-౩.

అభి:—(వ్యస్తభ్నాద్ రోదసీ) పరమేశ్వర సూర్యలోకౌ సర్వాం ల్లోకా నాకర్షణప్రకాశాభ్యాం ధారయత ఇతి. హే పరమేశ్వర! తవ సామర్థ్యేనైవ వైశ్వానరః పూర్వోక్తః సూర్యాదిలోకో రోదసీ ద్యావాపృథివ్యౌ భూమి ప్రకాశౌ వ్యస్తభ్నాత్ స్తంభితవానస్తి. అతో భవాన్ మిత్ర ఇవ సర్వేషాం లోకానాం వ్యవస్థాపకోఽస్తి. అద్భుత ఆశ్చర్యస్వరూపః స సవితాది లోకో జ్యోతిషా తమోన్త రకృణోత్తిరోహితం నివారితం తమః కరోతి. వావర్తథైవ ధిషణే ధారణకర్త్ర్యౌ ద్యావాపృథివ్యౌ ధారణాకర్షణేన వ్యవర్తయత్. వివిధత యైతయోర్ వర్తమానం కారయతి. కస్మిన్నివ? చర్మ ణ్యాకర్షితాని లోమానీవ. యథా త్వచి లోమాని స్థితా న్యాకర్షితాని భవంతి, తథైవ సూర్యాదిబలాకర్షణేన సర్వే లోకాః స్థాపితాః సంతీతి విజ్ఞేయమ్. అతః కిమాగతమ్? వృష్ణ్యం వీర్యవద్ విశ్వం సర్వం జగచ్చ సూర్యాదిలోకో ధారయతి, సూర్యాదేర్ ధారణ మీశ్వరః కరోతి." ఇతి ౪

తె॥ అభి:—ఈ మంత్రమునందు నాకర్షణవిషయమే వర్ణింపబడినది. పరమేశ్వరుడు, సూర్యలోకము రెండును నాకర్షణ ప్రకాశముల మూలమున సర్వలోక ములను ధరించుచున్నవి. ఓ పరమేశ్వర! నీ ప్రకాశమువలననే వైశ్వా నర, సూర్యాదిలోకములధారణ ప్రకాశములు గలుగుచున్నవి. కావుననే సూర్యాదిలోకములు కూడ తమ యాకర్షణవలన తమ యొక్కయు, పృథివ్యాదిలోకములయు ధారణ నొనర్చుటలో సమర్థము లగుచున్నవి. కాబట్టి నీవు సర్వలోకములకు పరమ మిత్రుడవు; స్థాపనకర్తవును. నీ సామర్థ్య మత్యంతాశ్చర్యకరము. నీ యద్భుత స్వరూపము కారణముగ సూర్యాదిలోకములు తమ ప్రకాశముతో నంధకారమును దొలగించు చున్నవి. అట్లే ప్రకాశరూపులు, నప్రకాశరూపులు నగు నుభయలోక

సముదాయము ధారణాకర్షణ వ్యవహారమున వర్ణించుచున్నది. అందు వలననే యీ లోకములవలన నానావిధ వ్యవహారములు సిద్ధించుచున్నవి. చర్మమున రోమముల యాకర్షణ యున్నట్లు సూర్యాదిలోకముల యాకర్షణతో బాటు సర్వలోకముల యాకర్షణ జరుగుచున్నది. ఇదియే యాకర్షణరీతి. దీనింబట్టి వీర్యమువలె సూర్యాదిలోకములు సమస్త విశ్వమును ధరించుచున్నవనియు, పరమేశ్వరుడు కూడ నీ సూర్యాదిలోకముల నాకర్షించి ధరించుచున్నాడనియు తెలుచున్నది. ౪

సం॥ "ఆకృష్ణేన రజసా వర్తమానో నివేశయన్నమృతం మర్త్యం చ,
హిరణ్యయేన సవితా రథేన దేవో యాతి భువనాని పశ్యన్." ౫

యజు. ౩౩ – ౪౩.

అభి:–(ఆకృష్ణేన) అత్రా ప్యాకర్షణ విద్యాఽస్తీతి. సవితా పరమాత్మా సూర్యలోకో వా, రజసా సర్వైర్ లోకైః సహాకృష్ణేనాకర్షణగుణేన సహ వర్తమానోఽస్తి. కథం భూతేన గుణేన? హిరణ్యయేన జ్యోతిర్మయేన. పునః కథంభూతేన? రమణానందాది వ్యవహారసాధకజ్ఞానతేజోరూపేణ రథేన. కిం కుర్వన్ సన్? మర్త్యం మనుష్యలోక మమృతం సత్యవిజ్ఞానం కిరణసమూహం వా స్వస్వకక్షాయాం నివేశయన్ వ్యవస్థాపయన్ సన్. తథా చ మర్త్యం పృథివ్యాత్మకం లోకం ప్రత్యమృతం మోక్ష మోషధ్యాత్మకం వృష్ట్యాదికం రసం చ ప్రవేశయన్ సన్ సూర్యో వర్తమానోఽస్తి. సచ సూర్యో దేవో ద్యోతనాత్మకో భువనాని లోకాన్ ధారయతి. తథా పశ్యన్ దర్శయన్ సన్ రూపాదికం విభక్తం యాతి ప్రాపయతీత్యర్థః. అస్తాత్ పూర్వమంత్రాత్ "ద్యుభిరక్తుభి" రితి పదానువర్తనాత్ సూర్యో ద్యుభిః సర్వైర్ దివసై రక్తుభిః సర్వాభీ రాత్రిభి శ్చార్థాత్ సర్వాన్ లోకాన్ ప్రతిక్షణ మాకర్షతీతి గమ్యతే. ఏవం సర్వేషు లోకేష్వాత్మికా స్వా స్వా ప్యాకర్షణశక్తి రన్వేన. తథా అనంతాకర్షణశక్తిస్తు ఖలు పరమేశ్వరేఽస్తీతి మన్తవ్యమ్.

రజో లోకానాం నామాస్తి. అత్రాహుర్ నిరుక్తకారా యాస్కాచార్యాః "లోకా రజాం స్యుచ్యంతే." ని. ౪ – ౧౯.

"రథో రంహతే ర్గతికర్మణః, స్థిరతేర్ వా స్యా ద్విపరీతస్య, రమమాణో ఽస్మిం స్తిష్ఠతీతి వా, రపతేర్ వా, రసతేర్ వా." ని౹. ౯ – ౧౧.

"విశ్వానరస్యాదిత్యస్య" నిరు. ౧౨–౨౧.

అతో రథ శబ్దేన రమణానందకరం జ్ఞానం తేజో గృహ్యతే. ౧౪

ఇత్యాదయో మంత్రా వేదేషు ధారణాకర్షణవిధాయకా బహవః సంతీతి బోధ్యమ్.

ఇతి ఆకర్షణానుకర్షణ విషయః సమాప్తః

తె॥ అభిప్రాయము :—ఈ మంత్రమునందును నాకర్షణను గూర్చియే వర్ణింప బడినది. (ఆకృష్ణేన) సవితా – పరమేశ్వరుడు, సూర్యుడు సర్వలోకములతోబాటు ఆకర్షణ, ధారణగుణములతో గూడియున్నాడు. పరమాత్ముడు, సూర్యుడు నిరువురును (హిరణ్య) జ్యోతిర్మయులు. (రథేన) అశ్లే క్రమముగ వారిరువురు నానందాది వ్యవహారసాధకములగు జ్ఞానము, తేజస్సుతో గూడియున్నారు. పరమేశ్వరుడు మర్త్యుల – మనుష్యుల హృదయములలో నమృతము – సత్యవిజ్ఞానమును ప్రకాశింపజేయును. సూర్యుడును రసాదిపదార్థములను మనుష్యలోకమున ప్రవేశింపజేయును. పరమేశ్వరుడు, సూర్యుడు నిరువురును సర్వలోకములను వాని వాని స్థానములలో నుండునట్లు చేయుచున్నారు. పరమేశ్వరుడు ధర్మాత్ములు. జ్ఞానులు నగు వారికి నమృతరూపమోక్షము నొసంగును. సూర్యలోకము నశ్లే రసయుక్తములగు నోషధులను, వృష్టిజలరూపమగు నమృతమును పృథివికి నొసంగును. పరమేశ్వరుడు సత్యాసత్యముల ప్రకాశమును, సర్వలోక ప్రకాశమును జేసి యెల్లరకు తెలియజేయును. అశ్లే సూర్యలోకముగూడ రూపాదివిభాగజ్ఞానము గలిగించును. ఇట్లిరువురు సర్వలోకధారకు లగుచున్నారు. ఈ మంత్రమున దీనికి పూర్వపు మంత్రమునుండి 'ద్యుభిః అక్తుభిః' అను పదముల నన్వయించిన (ద్యు = దినము, అక్తు = రాత్రి), రేయింబవళ్లు – ఎల్లప్పుడు సర్వలోకములను సూర్యుడాకర్షించుచున్నట్లును,

నా సూర్యాదిలోకములను పరమేశ్వరు డాకర్షించుచున్నట్లును తెలియును. ఇట్లు ఈశ్వర రచనవలననే సర్వలోకములందును నాయా లోకముల యాకర్షణ జరుగుచున్నది. పరమేశ్వరుని యాకర్షణశక్తి మాత్ర మనంతము.

రజస్సున లోకములని యాస్కముని. అతడు రథ శబ్దమున కనేకార్థ ములు చెప్పియున్నాడు. (౧) గమనార్థకమగు 'రంహా' ధాతువుతో రథ శబ్దమేర్పడును. మనిష్యుడు రథ సహాయమున నిటునటు వెళ్ళును. (౨) 'స్థిర' శబ్దమున గల యకరములను విపరీతము చేసిన 'రష్థి', రష్ఠ, రథము అని క్రమముగ నేర్పడుచున్నది. మానవుడు రథముమీద స్థిర ముగా కూర్చుండగలడని భావము. (౩) రస్ + స్థా + డ = రథము. దీనిమీద నానందముగ గూర్చుండనగును. (౪) శబ్దార్థకమగు 'రప' ధాతువు వలనగాని, 'రస' ధాతువు వలనగాని రథశబ్దము సిద్ధించును. నడుచునపుడు ధ్వని యగును కావున రథ మనబడునని భావము.

కావున దేనివలన రమణము — ఆనంధము — ప్రాప్తించునో యది రథ మని చెప్పబడును. ఈ కారణమువలననే రథమున కర్థము ఆనంద దాయక జ్ఞానము, తేజస్సు నని చెప్పబడినది. ఈ విషయమున నిరుక్త ప్రమాణము నీ మంత్రభాష్యమునందే ప్రాసితిమి చూడవచ్చును.

నిరుక్తమున ఆదిత్యుడను నర్థమున 'విశ్వా నర' పదము చూడనగును. విశ్వానర శబ్దమున కీ క్రింది యర్థము లున్నవి.

(౧) విశ్వాన్ నరాన్ నయతి) సూర్యుడు పృథివ్యాది లోకముల నన్నింటిని నాకర్షణము మూలమున దనతో తీసికొనిపోవును. (౨) (విశ్వ ఏనం) మనుష్యులెల్లరు నీ సూర్యుని తేజస్సును పొందుదురు. (౩) (విశ్వాన్ పదార్థాన్ అరః గతః) సర్వపదార్థములందును నితడు ప్రాప్తించి యున్నాడు. లేక సర్వపదార్థముల నితడు వ్యాపించియున్నాడు. సూర్యుడుకూడ లోకముల నాకర్షించి, ధరించునని భావము.

వేదములందు ధారణాకర్షణాదులను దెలుపు మంత్రములు పెక్కు కలవు. ౫

ధారణాకర్షణ విద్యావిషయము సమాప్తము.

అథ ప్రకాశ్యప్రకాశకవిషయః

(సంక్షేపతః)

—****—

సం॥ సూర్యేణ చంద్రాదయః ప్రకాశితా భవంతీత్యత్ర విషయే విచారః :—

"సత్యేనోత్తభితా భూమిః సూర్యేణోత్తభితా ద్యౌః,
ఋతేనాదిత్యా స్తిష్ఠంతి దివి సోమో అధిశ్రితః." ౧

అథర్వ. ౧౪–౧–౧.

"సోమేనాదిత్యా బలినః సోమేన పృథివీ మహీ,
అథో నక్షత్రాణా మేషా ముపస్థే సోమ ఆహితః." ౨

అథర్వ. ౧౪–౧–౨.

"కః స్వి దేకాకీ చరతి క ఉ స్విజ్జాయతే పునః,
కిం స్విద్ధిమస్య భేషజం కిం వా వపనం మహత్." ౩

యజు. ౨౩–౯.

"సూర్య ఏకాకీ చరతి చంద్రమా జాయతే పునః,
అగ్నిర్ హిమస్య భేషజం భూమి రావపనం మహత్." ౪

యజు. ౨౩–౧౦.

ఏషామభిప్రాయః—

(సత్యేనోత్తభితా) అత్ర చంద్రపృథివ్యాదిలోకానాం సూర్యః ప్రకాశకో ఽస్తీతి. ఇయం భూమిః సత్యేన నిత్యస్వరూపేణ, బ్రహ్మణోత్తభితా ఊర్ధ్వ మాకాశమధ్యే ధారితాఽస్తి; వాయునా సూర్యేణ వా. (సూర్యేణ) తథా ద్యౌః సర్వాః సూర్యేణోత్తభితో ధారితః. (ఋతేన) కాలేన సూర్యేణ వాయునా వా ఆదిత్యా ద్వాదశమాసాః, కిరణాప్రసరేణవో బలవంతః సంతో వా తిష్ఠంతి. (దివి సోమోఽధిశ్రితః) ఏవం దివి ద్యోతనాత్మకే సూర్యప్రకాశే సోమశ్చంద్రమా అధిశ్రిత ఆశ్రితః సన్ ప్రకాశితో భవతి, అర్థా చ్చంద్రలోకాదిషు స్వకీయః ప్రకాశో నాస్తి. సర్వే చంద్రాదయో లోకాః సూర్యప్రకాశేనైవ ప్రకాశితా భవంతీతి వేద్యమ్. ౧

(సోమేనాదిత్యా) సోమేన చంద్రలోకేన సహాదిత్యాః కిరణాః సంయుజ్య, తతో నివృత్య చ భూమిం ప్రాప్య బలినో బలం కర్తుం శీలా భవంతి, తేషాం బలప్రాపక శీలత్వాత్. తద్యథా—యావంతో (యావతి) అంతరిక్షదేశే సూర్య ప్రకాశస్యావరణం పృథివీ కరోతి, తావతి దేశేఽధికం శీతలత్వం భవతి. తత్ర సూర్యకిరణపతనాభావా త్తదభావే చోష్ణత్వాభావా త్తే బలకారిణో బలవంతో భవంతి. సోమేన చంద్రమసః ప్రకాశేన సోమాద్యోషధ్యాదినా చ పృథివీ మహీ బలవతీ పుష్టా భవతి. అథో ఇత్యనంతర మేషాం నక్షత్రాణా ముపస్థే సమీపే చంద్రమా ఆహితః స్థాపితః సన్ వర్తత ఇతి విజ్ఞేయమ్. ౨

(కిం స్విద్....) ౧. కోహ్యేకాకీ బ్రహ్మణ్డే చరతి? కోఽత్ర స్వైవ స్వయం ప్రకాశితః సన్ భవతీతి? ౨. కః పునః ప్రకాశితో జాయతే? ౩. హిమస్య శీతస్య భేషజ మౌషధం కిమస్తి? ౪. తథా బీజారోపణార్థం మహత్ క్షేత్రమివ కిమత్ర భవతీతి? ప్రశ్నాశ్చత్వారః. ౩

ఏషాం క్రమేణోత్తరాణి—(సూర్య ఏకాకీ) ౧. అస్మిన్ సంసారే సూర్య ఏకాకీ చరతి, స్వయం ప్రకాశమానః సన్నన్యాన్ సర్వాన్ లోకాన్ ప్రకాశయతి. ౨. తస్యైవ ప్రకాశేన చంద్రమాః పునః ప్రకాశితో జాయతే. న హి చంద్రమసి స్వతఃప్రకాశః కశ్చిదస్తీతి. ౩. అగ్నిర్ హిమస్య శీతస్య భేషజ మౌషధమస్తీతి. ౪. భూమిర్ మహదావపనం బీజారోపణాదే రధికరణం క్షేత్రం చేతి. ౪

వేదేష్వేతద్విషయప్రతిపాదకా ఏవం భూతా మంత్రా బహవః సంతి.

తె॥ లోకములు రెండు విధములు. స్వయంప్రకాశించు లోకము లొక రకము. పరప్రకాశితములగు లోకములు రెండవరకము. వై మంత్ర ములలో నిట్టి లోకముల విషయమే వర్ణింపబడినది.

(సత్యేనోత్తభితా భూమిః) సత్యస్వరూపుడగు పరమేశ్వరుడు తన సామర్థ్యముతో సూర్యాదిలోకములు ధరించియున్నాడు. అతని సామ ర్థ్యము వలననే సత్యము - సూర్యలోకము కూడ నన్యలోకమున నాకాశ మున ధరించి ప్రకాశింపజేయుచున్నది. (ఋతేన) కాలము, సూర్యుడు, వాయువు వీని యాధారమున క్రమముగ పండ్రెండు మాసములు, కిరణ ములు, త్రసరేణువులు స్థితములై యున్నవి. ('అల్లే ఋతము - కాలము, మహి, సూర్యుడు, కిరణములు, వాయువు నన్నియు వాని వానికి

తగినట్లు సూక్ష్మములు, స్థూలములు నగు త్రసరేణ్వాది పదార్థములను ధరించియున్నవి' అను నీ పాఠము హస్తలిఖిత పుస్తకములో నధికముగ నున్నట్లు మూలగ్రంథ సంపాదకుడు.) (దివి సోమో...) ఇచ్చే సూర్యుని ప్రకాశసహాయముతో చంద్రుడు ప్రకాశితుడగుచున్నాడు. చంద్రునివంటి లోకములందు స్వయముగ ప్రకాశించు శక్తి లేదు. చంద్ర, పృథివ్యాదిలోకము లన్నియు సూర్యుని ప్రకాశము వలననే ప్రకాశించు చున్నవి. ఈశ్వరుని ప్రకాశ మెల్ల యెడల నుండును. ౧

(సోమేనాదిత్యా) సూర్యకిరణములు చంద్రలోకమును జేరి యటనుండి ప్రతిఫలితములై భూమిని ప్రాపించి బలము నొసంగును. బలము నొసంగుట వానికి స్వభావము. అవి శీతలములు కూడ. ఆకాశమున నేయే ప్రదేశములలో భూమి సూర్యకిరణముల నడ్డగించునో యా దేశములందు శీత మెక్కుడగును. ఏ ప్రదేశములలో సూర్యకిరణములు వంకరగా ప్రసరించునో యట వేడిమి తక్కువగా నుండును. వేడితగ్గి శీత మెక్కువ యైన తావులలో మూర్తిమంతములగు పదార్థములలోని పరమాణువులు ఘనీభవించును. అందువలన పుష్టి యేర్పడును. సూర్యుని తేజోరూప కిరణములు పదార్థములపై బడినపుడు వానినుండి ఆవిరులు బయలు వెడలును. వానియోగముచే కిరణములు బలపడును. జలమునందు సూర్యుని ప్రతిబింబ మెక్కువగా ప్రకాశించును. చంద్రుని ప్రకాశము వలన సోమలతాద్యోషధులు పుష్టిగలవి యగును. వానివలన పృథివి పుష్టమగును. కావుననే యీశ్వరుడు నక్షత్రలోకములకు సమీపమున చంద్రుని నిలిపినాడు. ౨

(కఃస్వి...) ఈ మంత్రమున నాలుగు ప్రశ్న లున్నవి. ౧. ఈ బ్రహ్మాండమున నెవ డేకాకియై చరించుచున్నాడు? తన ప్రకాశముచే నెవడు ప్రకాశించుచున్నాడు? ౨. ఇతరుని ప్రకాశముచే ప్రకాశించు వా డెవడు? ౩. చలికి ఔషధ మేమి? ౪. బీజములను నాటుటకు పెద్ద క్షేత్రము వంటిది—స్థూలపదార్థముల నుంచుటకు స్థాన మెయ్యది? ౩

పై నాలుగు ప్రశ్నలకు క్రమముగా నీ మంత్రమున సమాధానములు చెప్పబడినవి.

(సూర్య ఏకాకీ) ౧. ఈ బ్రహ్మాండమున సూర్యు డేకాకియై తిరుగు చున్నాడు, అతడు తన యక్షమువైననే చలించును; తాను స్వయం ప్రకాశస్వరూపుడై యెల్లలోకములను ప్రకాశింపజేయువాడై యున్నాడు. ౨. ఆ సూర్యుని ప్రకాశముచేతనే చంద్రుడు ప్రకాశించుచున్నాడు. ౩. చలికి ఔషధ మగ్ని. ౪. పృథివి సాకారవస్తువుల నుంచుటకు స్థానమై యున్నది; విత్తనముల నన్నింటిని నాటుటకు వలసినంత పెద్ద క్షేత్రము.

వేదములం దీ విషయమును ప్రతిపాదించు మంత్రము లెన్నో యున్నవి. వానిలో కొన్నింటి నిట ప్రదర్శించితిమి. వేదభాష్యమున నెల్ల విషయ ములు విస్తారముగ వ్రాయుదుము.

ప్రకాశ్య ప్రకాశక విషయము సమాప్తము.

అథ గణితవిద్యా విషయః

—****—

సం॥ "ఏకా చ మే, త్రిశ్చ మే త్రిశ్చ మే, పంచ చ మే పంచ చ మే, సప్త చ మే సప్త చ మే, నవ చ మే నవ చ మ. ఏకాదశ చ మ ఏకాదశ చ మే, త్రయోదశ చ మే త్రయోదశ చ మే, పంచదశ చ మే పంచదశ చ మే, సప్తదశ చ మే సప్తదశ చ మే, నవదశ చ మే నవదశ చ మ, ఏకవిగ్‌శతిశ్చ మ ఏకవిగ్‌శతిశ్చ మే, త్రయోవిగ్‌శతిశ్చ మే త్రయోవిగ్‌శతిశ్చ మే. పంచవిగ్‌శతిశ్చ మే పంచవిగ్‌శతిశ్చ మే, సప్తవిగ్‌శతిశ్చ మే సప్తవిగ్‌శతిశ్చ మే, నవవిగ్‌శతిశ్చ మే నవవిగ్‌శతిశ్చ మ, ఏక త్రిగ్‌శచ్చ మ ఏక త్రిగ్‌శచ్చ మే, త్రయస్త్రిగ్‌శచ్చ మే యజ్ఞేన కల్పంతామ్." ౧ య. ౧౮—౨౪.

చతస్రశ్చమేఽష్టౌ చ మేఽష్టౌ చ మే, ద్వాదశ చ మే ద్వాదశ చ మే, షోడశ చ మే షోడశ చ మే, విగ్‌శతిశ్చ మే విగ్‌శతిశ్చ మే. చతుర్విగ్‌శతిశ్చ మే చతుర్విగ్‌శతిశ్చ మేఽష్టావిగ్‌శతిశ్చ మేఽష్టావిగ్‌శతిశ్చమే. ద్వాత్రిగ్‌శచ్చ మే ద్వాత్రిగ్‌శచ్చ మే, షట్‌త్రిగ్‌శచ్చ మే షట్‌త్రిగ్‌శచ్చ మే, చత్వారిగ్‌శచ్చ మే చత్వారిగ్‌శచ్చ మే, చతుశ్చత్వారిగ్‌శచ్చ మే చతుశ్చత్వారిగ్‌శచ్చ మేఽష్టా చత్వారిగ్‌శచ్చ మే యజ్ఞేన కల్పంతామ్. ౨ య. ఆ ౧౮—౨౪.

అభిప్రాయః—అనయోర్ మంత్రయోర్ మధ్యే ఖల్వీశ్వరేణాంకబీజరేఖా గణితం ప్రకాశితమితి.

(ఏకా) ఏకార్థస్య యా వాచికా సంఖ్యాస్తి (౧). నైకేన యుక్తా—ద్వౌ భవతః (౨). యత్ర ద్వావేకేన యుక్తౌ సా త్రిత్వవాచికా (౩). ౧

ద్వాభ్యాం ద్వౌ యుక్తౌ చత్వారః (౪); ఏవం తిసృభిస్త్రిత్వసంఖ్యా యుక్తా షట్ (౬). ఏవమేవ "చతస్రశ్చ మే పంచచమే" ఇత్యాదిషు పరస్పరం సంయోగాదిక్రియయా అనేకవిధాంకైర్ గణితవిద్యా సిద్ధ్యతి, అన్యత్ ఖల్వ త్రానేక చకారాణాం పాఠా న్మనుష్యై రనేకవిధా గణితవిద్యాః సంతీతి వేద్యమ్. ౩

నేయం గణితవిద్యా వేదాంగే జ్యోతిషశాస్త్రే ప్రసిద్ధాఽస్త్యతోనాత్ర లిఖ్యతే. పరంత్వీదృశా మంత్రా జ్యోతిషశాస్త్రస్థ గణితవిద్యాయా మూలమితి విజ్ఞాయతే. ఇయమంకసంఖ్యా నిశ్చితేషు సంఖ్యాతపదార్థేషు ప్రవర్తతే.

యే చాజ్ఞాత సంఖ్యాః పదార్థా స్తేషాం విజ్ఞానార్థం బీజగణితం ప్రవర్తతే, తదపి విధానమేకా చేతి. అ-క ఇత్యాది సంకేతైస్తన్మంత్రాదిభ్యో బీజ గణితం నిఃసరతీత్యవధేయమ్.

తె॥ ఈ మంత్రములలో బరమేశ్వరుడు అంకగణితము, బీజగణితము, రేఖా గణితమునకు సంబంధించిన విద్యను ప్రకటించియున్నాడు.

(ఏకా) అందు ప్రథమాంకము ౧. అది రెండుమారులు లెక్కించిన రెంటికి వాచకమగును. ౧+౧=౨. అట్లే ఒకటికి తరువాత నొకటి. ఒకటికి తరువాత రెండు, లేక రెంటికి తరువాత నొకటి, మున్నగు సంఖ్యలు జోడించినపుడును దెలిసికొనవలెను. ఇట్లే ఒకటితో మూడు కలిపిన నాలుగు ౪; మూటితో మూడు కలిపిన ఆరు ౬. మూటిని మూటితో గుణించిన ౩×౩=౯ తొమ్మిది అగును. ౧

ఇట్లే నాలుగుతో నాలుగు, నైదుతో నైదు, ఆరుతో నారు, ఎని మిదితో నెనిమిది మున్నగునవి కలిపినను. లేక గుణించినను కలుగు పరిణామము తెలిసికొననగును. అట్లే యెల్ల మంత్రములఁ యాశయము విస్తరింపఁజేసినచో సంపూర్ణగణితవిద్య తెలియనగును. ఐదు సంఖ్యకు ప్రక్కన నైదు, ఆరుకు ప్రక్కన నారు, ఏడుకు ప్రక్కన నేడు వ్రాసి నందున గలుగు సంఖ్యలు, (౫౫, ౬౬, ౭౭) తెలియనగును. ఇట్లే యీ మంత్రముల యర్థములను యోచించినచో నంకెలతో ననేక విధములగు గణితవిద్య సిద్ధించును. ఈ మంత్రముల యర్థముల మూలమునను, ప్రయోగములవలననను ననేక విధములగు గణితవిద్యలను మనుష్యు లెరుంగ వలెను. ౨

ఇట్టి మంత్రాభిప్రాయముల సహాయముతోనే జ్యోతిషశాస్త్రమునందు గణితవిద్య సిద్ధము చేయబడినది. అంకెల మూలమున నేర్పడు గణిత విద్య నిశ్చితములు, సంఖ్యాతములు నగు పదార్థములలో నుండును.

ఏ పదార్థముల సంఖ్య తెలియదో దానిని తెలిసికొనుటకు నుపయోగించు బీజగణితము కూడ (ఏకా చ మే) అను నీ మంత్రములవలన సిద్ధమగును. $(^{0}+క)$ $(అ - ^{2}క)$ $(^{3}క \div ^{7}అ)$ ఇట్టి సంకేతములవలన నజ్ఞాత వస్తుసంఖ్య తెలియనగును. ఈ బీజగణితము కూడ ఋషులు మునులు వేదమంత్రములనుండియే కనిపెట్టిరి.

సం॥ "^{2}అగ్న ^{3}ఆ ^{1}యాహి ^{3}వీతయే ^{21}గృణా^{2}నో ^{3}హవ్యదా^{1}తయే, ^{2}నిహో^{4}తా ^{1}సత్సి ^{2}బర్హి^{1}షి." ౩

సామ. ఛ. పూ. ౧, ఖ. ౧, మం. ౧.

యత్రైకా క్రియా ద్వ్యర్థకరీ ప్రసిద్ధేతి న్యాయేన స్వరసంకేతాంకైర్ బీజగణితమపి సాధ్యత ఇతి బోధ్యమ్. ౩

తె॥ (^{2}అగ్న ^{3}ఆ ^{1}) ఈ మంత్రమున స్వరమును సూచించు సంకెల మూలమునను బీజగణితము తెలియనగును. ౩

సం॥ ఏవం గణితవిద్యాయా రేఖాగణితం తృతీయో భాగః; సోఽప్యత్రోచ్యతే.

"ఇయం వేదిః పరో అంతః పృథివ్యా అయం యజ్ఞో భువనస్య నాభిః,
అయగ్ంసోమో వృష్ణో అశ్వస్యరేతో బ్రహ్మాయం వాచః పరమం వ్యోమ" ౪

య. ౨౩-౬౨.

"కాసీత్ ప్రమా ప్రతిమా కిం నిదాన మాజ్యం కిమాసీత్ పరిధిః క ఆసీత్,
ఛందః కిమాసీత్ ప్రఉగం కిముక్థం యద్దేవా దేవ మయజంత విశ్వే." ౫

ఋ. ర్ర. ౬—౧౮—౨.

(ఇయం వేదిః) అభిప్రాః—అత్ర మంత్రయో రేఖాగణితం ప్రకాశ్యత ఇతి. ఇయం యా వేది స్త్రికోణా, చతురస్రా, నేనాకారా, వర్తులాకారాదియుక్తా క్రియతే, అస్యా వేదే రాకృత్యా రేఖాగణితోపదేశలక్షణం విజ్ఞాయతే. ఏవం పృథివ్యాః పరోఽంతో యో భాగోఽర్థాత్ సర్వతః సూత్రవేష్టనవదస్తి, స పరిధి రిత్యుచ్యతే. యశ్చాయం యజ్ఞో హి సంగమనీయో రేఖాగణితే మధ్యో వ్యాసార్ధ్యో, మధ్యరేఖాఖ్యశ్చ సోయం భువనస్య భూగోలస్య బ్రహ్మాండస్య వా నాభిరస్తి. (అయగ్ంసో) సోమలోకేష్వేవమేవ పరిధ్యాదియుక్తోఽస్తి. (వృష్ణో అశ్వ) వృష్టికర్తుః సూర్యస్యాగ్నేర్వాయోర్ వా వేగహేతోరపి పరిధ్యాదికం తత్రైవాస్తి. (రేతః) తేషాం వీర్యమోషధిరూపేణ సామర్థ్యార్థం విస్తృతమస్తీతి వేద్యమ్. (బ్రహ్మాయం వా) యద్ బ్రహ్మాస్తి తద్వాణ్యాః. (పరమం వ్యోమ) అర్థాత్ పరిధిరూపేణాంతర్బహిః స్థితమస్తి. ౪

(కాసీత్ ప్రమా) యథార్థజ్ఞానం—**యథార్థజ్ఞానవాన్**. తత్ సాధికా బుద్ధిః కాసీత్? సర్వస్యేతి శేషః, ఏవమ్ (ప్రతిమా) ప్రతిమీయతేఽనయా సా ప్రతిమా, యయా పరిమాణం క్రియతే, సా కాసీత్? ఏవమేవాస్య (నిదానమ్) కారణం కిమస్తి? (ఆజ్యం) జ్ఞాతవ్యం **ఘృతవత్** సారభూతం చాస్మిన్ జగతి కిమాసీత్? సర్వదుఃఖనివారక మానందేన స్నిగ్ధం సారభూతం చ? (పరిధిః క) తథాస్య సర్వస్య విశ్వస్య పృష్ఠావరణమ్. (క ఆసీత్?)గోలస్య పదార్థస్యోపరి సర్వతః సూత్రవేష్టనం కృత్వా యావతీ రేఖా లభ్యతే, స పరిధి రుచ్యతే. (ఛందః) స్వచ్ఛందం స్వతంత్రం వస్తు, (కిమాసీత్?). (ప్రఉగం) గ్రహోక్థం స్తోతవ్యం (కిమాసీత్?) ఇతి ప్రశ్నాః.

ఏషాముత్తరాణి – (యద్దేవా దే...) యత్ యం దేవం పరమేశ్వరం విశ్వే దేవాః సర్వే **విద్వాంసః**, (అయజంత) సమపూజయంత, పూజయంతి. పూజయిష్యంతి చ, స ఏవ సర్వస్య (ప్రమా) **యథార్థతయా** జ్ఞాతాస్తి. (ప్రతిమా) పరిమాణకర్తా. ఏవమేవాగ్రేఽపి పూర్వోక్తోఽర్థో యోజనీయః.

అత్రాపి పరిధిశబ్దేన రేఖాగణితోపదేశలక్షణం విజ్ఞాయతే, సేయం విద్యా జ్యోతిషశాస్త్రే విస్తరశ ఉక్తాఽస్తి. ఏవమేతద్విషయప్రతిపాదకా అపి వేదేషు బహవో మంత్రాః సంతి.

ఇతి సంక్షేపతో గణితవిద్యా విషయః.

తె॥ గణితవిద్యలో మూడవభాగ మగు రేఖాగణితము కూడ నిట్లు వేదము వలన సిద్ధమగును.

(ఇయం వేదిః) అభిప్రాయము—ఈ మంత్రములలో రేఖాగణితము ప్రకటింపబడినది. యజ్ఞవేదికను రచించువిధానమున రేఖాగణితము కూడ నుపదేశింపబడినది.

త్రికోణము, చతుష్కోణము, శ్యేనపక్షి యాకారము, గోళాకారము నను నానావిధాకారములలో వేదిక సిద్ధము చేయబడును. ఈ యాకారములు రేఖాగణితమునకు దృష్టాంతములుగ నార్యులు గ్రహించి యున్నారు. (పరో అన్తః పృ...) పృథివియొక్క చుట్టుకొలత పరిధి

యనబడును. (యజ్ఞో) పైనుండి క్రిందివరకు కలుపు పృథివియొక్క రేఖ వ్యాస మనబడును. ఇదియే సమస్త ప్రపంచమునకు నాభి. (అయగ్ం సామ) చంద్రాదిలోకములు కూడ నిట్లే పరిధి, వ్యాసము కలిగియున్నవి. (వృష్ణీ అశ్వ) వర్షము నొసంగు సూర్యుడు, అగ్ని, వేగమునకు హేతువగు వాయువు మున్నగు వానికి కూడ పరిధి, వ్యాసము నున్నవి. (రేతః) శక్తినుత్పన్నము చేయుటకు సోషధిరూపముననుండు వీని వీర్యము కూడ నెల్లయెడల వ్యాప్తమైయున్నది. (బ్రహ్మాయం వా) బ్రహ్మము (పరమం వ్యోమ) వాణియొక్క పరిధిరూపమున లోపల వెలుపల నంతటను నున్నది. ఇట్లే యీ మంత్రమువలన నాదిమధ్యాంతాదిరేఖలను సైత మెరుంగవలెను. తిర్యగ్ రేఖలు, విషువత్ రేఖలు కూడ నిట్లే తెలియ నగును. ౪

(కాసీత్ ప్ర...) ౧. యథార్థజ్ఞాన మెయ్యది? (ప్రతిమా) ౨. పదార్థ ములను తూచున దేది? (నిదానమ్) ౩. దేనివలన కార్య ముత్పన్న మగునో యా కారణ మెయ్యది? (ఆజ్యం) ౪. జగత్తున దెలియదగు ఘృతముపలె సారభూత వస్తువెయ్యది? లేక సర్వదుఃఖనివారకమగు నానందముతో స్నిగ్ధమైన సారభూత వస్తువెయ్యది? (పరిధి) ౫. పరిధి యని దేనినందురు? (ఛందః) ౬. స్వతంత్ర వస్తు వెయ్యది? (ప్ర ఉ) ౭. ప్రయోగించుటకు యోగ్యము, స్తుతించుటకు యోగ్యము నెయ్యది? ఈ యేడు ప్రశ్నలకును సమాధానము:— (యద్దేవాదేవ) విద్వాంసు లెల్లరు దేనిని పూజించిరో, పూజించుచున్నారో, పూజింతురో యా పర మేశ్వరుడే "ప్రమ" మున్నగు నామములతో జెప్పబడును. (ప్రమా) యథార్థజ్ఞానము గలవాడు. (ప్రతిమా) పరిమాణమును కొలుచువాడు. ఇట్లే ముందు రాబోవు శబ్దముల కర్థము చెప్పుకొనవలెను. ౫

ఈ మంత్రములందును పరమేశ్వరుడు ప్రమ, పరిధి మున్నగు శబ్దము లతో రేఖాగణితమును సిద్ధమొనర్చుట కుపదేశించియున్నాడు. కావున త్రివిధములగు నీ గణితవిద్యను ఆర్యులు వేదములనుండియే కనిపెట్టిరి. ఈ విద్య యార్యావర్తమునుండియే యితర దేశములం దన్నింటిలోను వ్యాపిం చినది. ఈ విద్య జ్యోతిషశాస్త్రమున విపులముగ జూడనగును. ఈ విషయమును బ్రతిపాదించు మంత్రములు వేదములందు వెక్కు కలవు.

సంక్షేపముగ గణితవిద్యా విషయము సమాప్తము.

అథేశ్వరస్తుతిప్రార్థనాయాచనా సమర్పణోపాసనా విద్యావిషయః

—****—

సం॥ స్తుతివిషయస్తు "యో భూతం చే"త్యారభ్యోక్తో వక్ష్యతే చ. అథేదానీం ప్రార్థనావిషయ ఉచ్యతే.

"తేజోసి తేజో మయి ధేహి; వీర్యమసి వీర్యం మయి ధేహి; బలమసి బలం మయి ధేహి; ఓజో సోజో మయి ధేహి; మన్యురసి మన్యుం మయి ధేహి; సహోఽసి సహో మయి ధేహి." ౧

య. ౧౯–౯.

"మయీదమింద్ర ఇంద్రియం దధా త్వస్మాన్ రాయో మఘవానః సచంతామ్,
అస్మాకగ్ం సంత్వాశిషః సత్యా నః సంత్వాశిషః." ౨

య. ౨–౧౦.

"యాం మేధాం దేవగణాః పితరశ్చోపాసతే,
తయా మామద్య మేధయాగ్నే మేధావినం కురు స్వాహా." ౩

య. ౩౨–౧౪.

అభిప్రాయః:—తేజోఽసీత్యాదిమంత్రేషు పరమేశ్వరస్య స్తుతిప్రార్థనాది విషయాః ప్రకాశ్యంత ఇతి బోధ్యమ్.

(తేజోఽసి) హే పరమేశ్వర! త్వం తేజోఽస్యనంతవిద్యాదిగుణైః ప్రకాశమయోఽసి. మయ్యప్యసంఖ్యాతం తేజో విజ్ఞానం ధేహి. (వీర్యమసి) హే పరమేశ్వర! త్వం వీర్య మస్యనంతపరాక్రమవానసి. కృపయా మయ్యపి శరీరబుద్ధిశౌర్యస్ఫూర్త్యాది వీర్యం పరాక్రమం స్థిరం ధారయ. (బలమసి) హే మహాబలేశ్వర! త్వమనంతబలమసి. మయ్యప్యనుగ్రహత ఉత్తమం బలం ధేహి స్థాపయ. (తేజోఽసి) హే పరమేశ్వర; త్వమోజోఽసి. మయ్యోజ్యోజః సత్యం విద్యాబలం ధేహి. (మన్యురసి) హే పరమేశ్వర! త్వం మన్యుర్ దుష్టాన్ ప్రతి క్రోధకృదసి. మయ్యపి స్వసత్తయా దుష్టాన్ ప్రతి మన్యుం ధేహి. (సహోఽసి) సహనశీలేశ్వర! త్వం సహోఽసి, మయ్యపి సుఖదుఃఖయుద్ధాదిసహనం ధేహి. ఏవం కృప యైతదాదికాన్ గుణాన్ మహ్యం దేహీత్యర్థః. ౧

(మయీద మింద్ర:) హే ఇంద్ర: పరమైశ్వర్యవన్: పరమాత్మన్: మయి మదాత్మని శ్రోత్రాదికం మనశ్చ సర్వోత్తమం భవాన్ దధాతు. తథాఽస్మాంశ్చ పోషయతు. అర్థాత్ సర్వోత్తమైః పదార్థైః సహ వర్తమానా నస్మాన్ సదా కృపయా కరోతు పాలయతు చ. (అస్మాన్ రాయో) తథా నోఽస్మభ్యం, మఘం పరమం విజ్ఞానాదిధనం విద్యతే యస్మిన్ స మఘవా, భవాన్ స పరమోత్తమం రాజ్యాదిధన మస్మదర్థం దధాతు. (స చంతాం) సచతాం తత్ర చాస్మాన్ సమవేతాన్ కరోతు. తథా భవంత ఉత్తమేషు గుణేషు సచంతాం సమవేతా భవంత్వితీశ్వరాజ్ఞాఽస్తి. (అస్మాకగ్ంస) తథా హే భగవన్: త్వత్కృపయాఽస్మాకం సర్వా ఆశిష ఇచ్ఛాః సర్వదా సత్యా భవంతు; మా కాశ్చిదస్మాకం చక్రవర్తిరాజ్యాను శాసనాదయ ఆశిష ఇచ్ఛా మోఘా భవేయుః. ౨

(యాం మేధాం) హే అగ్నే పరమేశ్వర: పరమోత్తమయా మేధయా ధారణావత్యా ధియా బుద్ధ్యా సహ (మా) మాం మేధావినం సర్వదా కురు. కా మేధేత్యుచ్యతే (దేవగణాః) విద్వత్సమూహాః పితరో విజ్ఞానినశ్చ యా ముపాసతే (తయా) తయా మేధయా (అద్య) వర్తమానదినే మాం సర్వదా యుక్తం కురు–సంపాదయ. (స్వాహా) అత్ర స్వాహాశబ్దార్థే ప్రమాణం నిరుక్తకారా ఆహుః:—

"స్వాహా కృతయ: స్వాహేత్యేతత్సు ఆహేతి వా, స్వా వాగాహేతి వా, స్వం ప్రాహేతి వా, స్వాహుతం హవిర్ జుహోతీతి వా, తాసామేషా భవతి."

ని. ౮–౨౦.

స్వాహా శబ్దస్యాయమర్థ:—(సు ఆహేతి వా) (సు) సుష్ఠు కోమలం మధురం కల్యాణకరం ప్రియం వచనం సర్వైర్ మనుష్యైః సదా వక్తవ్యమ్. (స్వా వాగాహేతి వా) యా జ్ఞానమధ్యే స్వకీయా వాగ్ వర్తతే సా యదాహ, తదేవ వాగింద్రియేణ సర్వదా వాచ్యమ్. (స్వం ప్రాహేతి వా) స్వం స్వకీయపదార్థం ప్రత్యేవ స్వత్వం వాచ్యం, న పరపదార్థం ప్రతి చేతి. (స్వాహుతం హవిర్ జుహోతీతి వా) సుష్ఠురీత్యా సంస్కృత్య సంస్కృత్య హవిః సదా హోతవ్యమితి స్వాహాశబ్దపర్యాయార్థాః.

తె॥ గణితవిద్యావిషయ మొకింత వివరించి, తదుపరి 'తేజోఽసి' మున్నగు మంత్రముల మూలమున ముఖ్యముగ ప్రార్థన, యాచన, సమర్పణము, ఉపాసనములనుగూర్చి వ్రాయుచున్నాము. 'యో భూతం చ' మున్నగు మంత్రములందు గల యర్థములను వివరించుచు నుపాసననుగూర్చి యింతకు పూర్వమే కొంత వ్రాసియున్నాము. ఇంకను ముందు వ్రాయనున్నాము. ఇట ముందు ప్రార్థనావిషయము వ్రాయుచున్నాము.

(తేజోఽసి) ఓ పరమేశ్వర! నీ వనంతవిద్యాదిగుణములచే ప్రకాశ స్వరూపుడవు; కృపతో నా హృదయమునందు విజ్ఞానరూపప్రకాశమును గలిగింపుము. (వీర్యమసి) ఓ జగదీశ్వర! నీ పరాక్రమమున కంతము లేదు; నా శరీరమునందును, బుద్ధియందును శౌర్యము, స్ఫూర్తి మున్నగు గుణ రూప పరాక్రమము గలుగఁజేయుము. (బలమసి) ఓ యనంతబలయుక్త మహేశ్వర! దయయుంచి నా శరీరమునందును' ఆత్మయందును పూర్ణ బలమును జేకూర్చుము. (ఓజోసి) ఓ సర్వశక్తిమంతుడ! సమస్తసామర్థ్య మునకు నీవు నిలయము. కరుణించి నా యందును నుచితసామర్థ్యమును గలిగించుము – నాకు సత్యవిద్యాబలము నొసంగుము. (మన్యురసి) ఓ దుష్టులపై క్రోధమునుజూపు దేవ! దుష్టకార్యములను, దుష్టులను కోపించు స్వభావమునాకును గలిగించుము. (సహోసి) ఎల్లరను సహించు స్వభావము గల యీశ్వర! నీవు పృథివ్యాదిలోకములను ధరించువాడవు – నాస్తికుల దుష్టవ్యవహారములను గూడ సహింతువు. అట్లే సుఖదుఃఖములు, హాని లాభములు, శీతోష్ణములు, క్షుత్పిపాసలు, యుద్ధము మున్నగు వాని నన్నింటిని సహించువానినిగ నన్ను జేయుము – సర్వశుభగుణములను నా కొసంగి, దుర్గుణముల నన్నింటిని దూరమొనర్చువు గాక! ౧

(మయీదమింద్ర) ఓ యుత్తమైశ్వర్యయుక్త పరమేశ్వర! కరుణించి యుత్తమములగు శ్రోత్రాదీంద్రియములను, శ్రేష్ఠస్వభావయుక్తమగు మనస్సును నాకు ప్రసాదింపుము – ఉత్తమ గుణములను, పదార్థములను మా కెల్లపుడు జేకూర్చుము. (అస్మాన్ రాయో) ఓ పరమైశ్వర్యయుక్త దేవ! ఉత్తమరాజ్యాదిధనము గలవారమగునట్లు మమ్ముల ననుగ్రహిం పుము. (సచంతామ్) మే మెల్లపుడు నుత్తమగుణములను గ్రహించు వారమై, యుత్తమ కర్మముల నొనర్చువారమగు నట్లనుగ్రహింపుము.

(అస్మాకగ్ంస) ఓ పరమేశ్వర! నీ కృపవలన మా కోరిక నెల్లపుడు సత్యము లగుగాక! సత్యకర్మముల నొనర్చుటకే మాకు కోరిక యుద యించును గాక! చక్రవర్తి రాజ్యస్థాపనాది గొప్పకార్యము లొనర్ప గల యోగ్యత మాకు ప్రసాదింపుము. ౩

(యాం మేధాం) ఓ పరమాత్మ! అత్యంతోత్తములగు సత్యవిద్యాది గుణములను ధారణసేయగల బుద్ధిని మాకు దయతో నొసంగుము. విద్వాంసులు, జ్ఞానులు నే మేధాబుద్ధి నుపాసించిరో యా మేధాబుద్ధిని మాకు నొసంగుము. దానితో మేము సదా నిన్ను పాసింతుము.

'స్వాహా' శబ్దము నీ క్రిందజూపిన విధమున నిరుక్తమున యాస్కముని పలువిధముల నిర్వచించియున్నాడు. చూడుడు:—

(సు ఆహేతి వా) మధురము, శుభంకరము నగు ప్రియవచనమునే యెల్లపుడు నెల్లరు పలుకవలెను. (స్వా వాగాహేతి వా) మానవులు తమ జ్ఞానమున నున్నట్లే జిహ్వాతోగూడ చెప్పవలెనని గుర్తింపవలెను. (స్వం ప్రాహేతి వా) ఎల్లరు తమ పదార్థములనే తమవిగా చెప్పవలెను. ఇతరులవి తమవిగా నెప్పరాదు – ధర్మముతో ప్రయత్నించి సంపాదించిన దానితో తృప్తినొందవలెను. (స్వా హుతం వా) సుగంధయుక్తపదార్థ ములమ బాగుగ సంస్కరించి వానితో జగత్తున కుపకరించు హోమ మొనర్పవలెను.

సం॥ "స్థిరా వః సంత్వాయుధా పరాణుదే వీలూ ఉత ప్రతిష్కభే,
యుష్మాక మస్తు తవిషీ పనీయసీ మామర్త్యస్య మాయినః." ౪

ఋ. ౧–౩–౧౭.

అభి:—(స్థిరా వః) ఈశ్వరో జీవస్య ఆశీర్ దదాతీతి విజ్ఞేయమ్. హే మనుష్యాః! వో యుష్మాకం (ఆయుధా) ఆయుధా న్యాగ్నేయాస్త్రాదీని, శతఘ్నీశుణ్డీ ధనుర్బాణాస్యాదీని శస్త్రాణి చ, (స్థిరాః) స్థిరాణి మదను గ్రహేణ సంతు. (పరాణుదే) దుష్టానాం శత్రూణాం పరాజయాయ యుష్మాకం విజయాయ చ సంతు. తథా (వీలూ) అత్యంతదృఢాని ప్రశంసితాని చ, (ఉత) ఏవం శత్రుసేనాయా అపి (ప్రతిష్కభే) ప్రతిస్తంభ నాయ పరాఙ్ముఖతయా పరాజయకరణాయ చ సంతు. తథా (యుష్మాక మస్తు తవిషీ) యుష్మాకం తవిషీ సేనాఽత్యంతప్రశసనీయా బలం చాస్తు,

యేన యుష్మాకం చక్రవర్తి రాజ్యం స్థిరం స్యాద్దుష్టకర్మకారిణాం యుష్మచ్ విరోధినాం శత్రూణాం పరాజయశ్చ సదా భవేత్. (మా మర్త్యస్య మా) పరం త్వము మాశీర్వాదం సత్కర్మానుష్ఠానిభ్యో హి దదామి. కింతు మాయినోఽన్యాయికారిణో మర్త్యస్య మనుష్యస్య చ కదాచిన్ మాస్తు. అర్థాన్నైవ దుష్టకర్మకారిభ్యోఽహమాశీర్వాదం కదాచిద్ దదామీత్యభిప్రాయః. ४

తె॥ (స్థిరా వః) ఈ మంత్రమున నీశ్వరుడు మానవుల నాశీర్వదించుచున్నాడు. "ఓ మానవులార! మీరు నిరంతర ముత్తమబలము కలిగియుండుడు. (ఆయుధాః) మీ యాగ్నేయాద్యస్త్రములు, శతఘ్నులు, భుశుండులు, తుపాకులు, ధనుర్బాణములు మున్నగు శస్త్రములు నన్నియు స్థిరములగు గాక! (పరాణుదే) అల్లే నా కృపవలన మీ యస్త్రశస్త్రము లన్నియు శత్రువులను జయింపదగినవిగ నుండును గాక! (వీరూ) మీ యస్త్రములు దృఢములు, ప్రశంసనీయములు నగుగాక! (ఉత ప్రతిష్కభే) మీ యస్త్ర శస్త్రములు దుష్టశత్రువుల సేనలవేగము నడ్డగింప సమర్థము లగుగాక! (యుష్మాకమస్తు తవిషీ) మీ సేనయు ప్రశంసాపాత్ర మగుగాక! అందు వలన మీ బల మఖండితమై, చక్రవర్తి రాజ్యము స్థిరముగా నుండుగాక! మీ దుష్టశత్రువులు సదా పరాజయమును బొందుదురు గాక! కాని, నాయీ యాశీర్వాదము ధర్మాత్ములు, న్యాయకారులు నగు శ్రేష్ఠమానవులకు మాత్రమే వర్తించును. (మా మర్త్యస్య) మాయావులు, కపటులు, అన్యాయకారులు, దుష్టులు నగు మనుష్యులు సదా పరాజయమునే బొందుదురు. కావున మీ రెల్లపుడు ధార్మికులుగా నుందురు గాక!" ४

సం॥ "ఇషే పిన్వస్వోర్జే పిన్వస్వ, బ్రహ్మణే పిన్వస్వ, క్షత్రాయ పిన్వస్వ, ద్యావా పృథివీభ్యాం పిన్వస్వ, ధర్మాసి సుధర్మా మేన్యస్మే నృమ్ణాని ధారయ, బ్రహ్మ ధారయ, క్షత్రం ధారయ. విశం ధారయ." ౫ యు. ౩౮-౧౪.

(ఇషే పిన్వస్వ) హే భగవన్! ఇషే ఉత్తమేచ్ఛాయై, పరమోత్కృష్టాయాన్నాయ చాస్మాన్ త్వం పిన్వస్వ. స్వతంత్రతయా సదైవ పుష్టిమతః ప్రసన్నాన్ కురు. (ఉర్జే) వేదవిద్యావిజ్ఞానగ్రహణాయ పరమప్రయత్నకారిణో బ్రాహ్మణవర్ణయోగ్యాన్ కృత్వా సదా పిన్వస్వ; దృఢోత్సాహయుక్తా నస్మాన్ కురు. (క్షత్రా) క్షత్రాయ సామ్రాజ్యాయ పిన్వస్వ,

పరమవీర(వ)తః క్షత్రియ స్వభావయుక్తాన్ చక్రవర్తి రాజ్య సహితానస్మాన్ కురు. (ద్యావా పృ....) ఏవం యథా ద్యావాపృథివీభ్యాం సూర్యాగ్ని భూమ్యాదిభ్యః పదార్థేభ్యః, సర్వజగతే ప్రకాశోపకారౌ భవతః, తథైవ కలాకౌశలయానచాలనాదివిద్యాం గృహీత్వా సర్వమనుష్యోపకారం వయం కుర్మః, ఏతదర్థమస్మాన్ పిన్వస్వోత్తమప్రయత్నవతః కురు. (ధర్మాసి) హే సుధర్మ పరమేశ్వర! త్వం ధర్మాసి న్యాయకార్యసి, అస్మానపి న్యాయ ధర్మయుక్తాన్ కురు. (అమేని) హే సర్వహితకారకేశ్వర! యథాత్వ మమేనిర్ నిర్వైరోఽసి, తథాఽస్మానపి సర్వమిత్రాన్ నిర్వైరాన్ కురు. యథా (అస్మే) అస్మదర్థం, (నృమ్ణాని) కృపయా సురాజ్య-సునియమ-సురత్నాదీని ధారయ, ఏవమేవాస్మాకం, (బ్రహ్మ) వేదవిద్యాం బ్రాహ్మణ వర్ణం చ ధారయ, (క్షత్రం) రాజ్యం క్షత్రియవర్ణం చ ధారయ. (విశం) వైశ్యవర్ణం ప్రజాం చ ధారయ. అర్థాత్ సర్వోత్తమాన్ గుణాన్ అస్మ న్నిష్ఠాన్ కుర్వితి ప్రార్థ్యతే. యాచ్యతే చ భవాన్; తస్మాత్ సర్వా మస్మ దిచ్ఛాం సంపూర్ణాం సంపాదయేతి. ౫

తె॥ (ఇషే పిన్వస్వ) హే భగవన్! మాకు శుభకర్మముల నొనర్చుటకే కోరికలు కలుగు గాక! మా శరీరముల నుత్తమ భోజ్యపదార్థముల ద్వారమున పుష్టములగునట్లు చేయుము. (ఊర్జే) నీ దయవలన మే ముత్తమ పరా క్రమయుక్తులమై, దృఢప్రయత్నముల నొనర్చువారలమగున ట్లనుగ్రహిం పుము. (బ్రహ్మణే) సత్యశాస్త్రములను - వేదవిద్యలను చదివి, చదివించి, వానినుండి తగిన యుపకారమును బొందుటకు సామర్థ్యము నొసంగుము. అందువలన మే ముత్తమ విద్యాదిగుణకర్మములు గలవారమై బ్రాహ్మణ వర్ణమునకు యోగ్యుల మగుదుము. (క్షత్రాయ) ఓ పరమేశ్వర! నీ కృపవలన మేము చక్రవర్తి రాజ్యము గలవారమై శూరులము, వీరులము నగుదుము గాక! ఉత్తమసేనగలవార మగుదుము గాక! ఇట్లు క్షత్రియ వర్ణమున కధికారుల మగునట్లు జేయుము. (ద్యావా పృథివీ) భూమి, జలము, అగ్ని, సూర్యుడు, వాయువు మున్నగు పదార్థముల వలన సమస్తజగత్తునకు ప్రకాశము, ఉపకారము గలుగునట్లు కలాకుశలులమై విమానాది యానములను నడుపుటకు మమ్ముల నుత్తమ సుఖయుక్తుల నొనర్పుము. అందువలన మేమును సృష్టిగతప్రాణుల కుపకార మొనర్ప గలము గాక! (ధర్మాసి) ఓ సుధర్మా! న్యాయకారివగు నో ప్రభూ!

మమ్ములను న్యాయయుక్తుల నొనర్పుము. (అమే) ఓ స్వామీ! నీవు నిర్వైరివి. వైరభావము విడిచి యెల్లరతో వర్తించునట్లు మమ్ముల ననుగ్రహింపుము. (అస్మే) ఓ పరమకారుణిక! మాకు (నృమ్ణాని) ఉత్తమ రాజ్యమును, ఉత్తమ ధనమును, శుభగుణములను ప్రసాదింపుము. (బ్రహ్మ) ఓ పరమేశ్వర! మాలో బ్రాహ్మణుల నుత్తమవిద్యాయుక్తుల నొనర్పుము. (క్షత్రమ్) మిక్కిలి చతురులము, శూరవీరులము, క్షత్రియ వర్ణమున కధికారులము నగునట్లు మమ్మనుగ్రహింపుము. (విశమ్) వైశ్యవర్ణమును, మా ప్రజను సదా రక్షింపుము; మేము శుభగుణ యుక్తులమై పురుషార్థపరుల మగునట్లనుగ్రహింపుము. ౫

సం॥ "యజ్జాగ్రతో దూరముదైతి దైవం తదు సుప్తస్య తథైవైతి,
దూరంగమం జ్యోతిషాం జ్యోతిరేకం తన్మే మనః శివసంకల్పమస్తు." ౬
య. అ. ౩౪. ౧.

"వాజశ్చ మే, ప్రసవశ్చ మే. ప్రయతిశ్చ మే, ప్రసితిశ్చ మే, ధీతిశ్చ మే, క్రతుశ్చ మే."

(యజ్జాగ్రతో దూ...) యన్ మనో జాగ్రతో మనుష్యస్య దూరముదైతి, సర్వేషామింద్రియాణా ముపరి వర్తమానత్వా దధిష్ఠాతృత్వేన వ్యాప్నోతి, (దైవమ్) జ్ఞానాదిదివ్యగుణయుక్తం, (తదు) తత్ ఉ, ఇతి వితర్కే, సుప్తస్య పురుషస్య తేనైవ ప్రకారేణ స్వప్నే దివ్యపదార్థద్రష్టృ (ఏతి) ప్రాప్నోతి, ఏవం సుషుప్తౌ చ దివ్యానందయుక్తాం చైతి. తథా (దూరం గమమ్) అర్థాద్దూరగమనశీలమస్తి. (జ్యోతిషాం జ్యోతి) జ్యోతిషా మింద్రియాణాం సూర్యాదీనాం చ జ్యోతిః సర్వపదార్థప్రకాశకం (ఏకం) అసహాయం యన్మనోఽస్తి, హే ఈశ్వర! భవత్ కృపయా, (తన్మే) తత్ మే మమ, మనో మననశీలం సత్. శివసంకల్పం కల్యాణేష్టధర్మ శుభగుణప్రియమస్తు.

ఏవమేవ వాజశ్చమ ఇత్యష్టాదశాధ్యాయస్థైర్ మంత్రైః సర్వస్వసమ ర్పణం పరమేశ్వరాయ కర్తవ్యమితి వేదే విహితమ్. అతః పరమోత్తమ పదార్థం మోక్షమారభ్యన్నపానాదిపర్యంత మీశ్వరాద్ యాచితవ్యమితి సిదమ్.

తె॥ (యజ్జాగ్రతో) హే సర్వవ్యాపక పరమేశ్వర! నా మనస్సు జాగ్రదవస్థలో దూరము వెళ్లుచుండును. సమస్తేంద్రియములకు నది స్వామి. (దైవమ్) జ్ఞానాదిగుణయుక్తము. అది ప్రకాశస్వరూపమై యున్నది, (తదు సు....) అట్లే నిద్రావస్థయందును నది శుద్ధము నానందయుక్తమునై యుండు గాక! (దూరం గమమ్) దూరము వెళ్లుస్వభావము గలది. (జ్యోతిషాం) ఇంద్రియములయు, సూర్యుడు మున్నగు జ్యోతిస్సులయు ప్రకాశమునకు ప్రకాశకము ఒక్కటి. (తన్మే) ఓ పరమేశ్వర! అట్టి నా మనస్సు నీ కృపచేత, (శివసంకల్పమస్తు) శుభ మొనర్చునదియు, శుద్ధ స్వభావయుక్తము నగుగాక! అధర్మకార్యముఁ దెన్నడు ప్రవృత్తము గాకుండు గాక! ౬

ఇట్లే (వాజశ్చ మే) మున్నగు శుక్ల యజుర్వేదపు పదునెనిమిదవ యధ్యాయములోని మంత్రములు సర్వస్వము నీశ్వరునకు సమర్పింపుడని విధించును. అన్నింటికంటె నుత్తమమగు మోక్షసుఖము మొదలు సమస్త పదార్థములకొరకు నీశ్వరునే యాచింపనగును: కాని యన్యుని ప్రార్థింప రాదు.

సం॥ "ఆయుర్ యజ్ఞేన, కల్పతాం ప్రాణో యజ్ఞేన, కల్పతాం చక్షుర్ యజ్ఞేన, కల్పతాగ్ం శ్రోత్రం యజ్ఞేన, కల్పతాం వాగ్ యజ్ఞేన, కల్పతాం మనో యజ్ఞేన, కల్పతా మాత్మా యజ్ఞేన, కల్పతాం బ్రహ్మా యజ్ఞేన, కల్పతాం జ్యోతిర్ యజ్ఞేన, కల్పతాగ్ం స్వర్ యజ్ఞేన, కల్పతాం పృష్ఠం యజ్ఞేన, కల్పతాం యజ్ఞో యజ్ఞేన కల్పతామ్. స్తోమశ్చ, యజుశ్చ ఋక్ చ సామ చ, బృహచ్చ, రథంతరం చ స్వర్ దేవా అగన్ మాఽమృతా అభూమ. ప్రజాపతేఃప్రజా అభూమ. వేట్ స్వాహా."

య. ౧౮–౨౨.

(ఆయుర్ యజ్ఞేన) 'యజ్ఞో వై విష్ణుః.' శత. ౧–౨–౧౩.

వేవేష్టి వ్యాప్నోతి సర్వం జగత్ స విష్ణురీశ్వరః. హే మనుష్యా స్తేన యజ్ఞేనేశ్వరప్రాప్త్యర్థం సర్వం స్వకీయ మాయుః కల్పతామితి. యదస్మ దీయ మాయు రస్తి తదీశ్వరేణ కల్పతాం పరమేశ్వరాయ సమర్పితం భవతు ఏవమేవ (ప్రాణః), (చక్షుః), (వాక్) వాణీ, (మనః) మననం జ్ఞానం, (ఆత్మా) జీవః, (బ్రహ్మా) చతుర్వేదజ్ఞాతా యజ్ఞానుష్ఠానకర్తా, (జ్యోతిః) సూర్యాది

ప్రకాశః, [(ధర్మః) న్యాయః] (స్వః) సుఖం, (పృష్ఠం) భూమ్యాద్యధి కరణం, (యజ్ఞో) అశ్వమేధాదిః, శిల్పక్రియామయో వా, (స్తోమః) స్తుతిసమూహాః. (యజుః) యజుర్వేదాధ్యయనమ్. (ఋక్) ఋగ్వేదా ధ్యయనమ్, (సామ) సామవేదాధ్యయనమ్, చకారా దథర్వవేదాధ్యయనం చ, (బృహచ్చ రథంతరం చ) మహత్ క్రియా సిద్ధిఫలభోగః శిల్పవిద్యా జన్యం పస్తు చాస్మదీయ మేతత్సర్వం పరమేశ్వరాయ సమర్పితమస్తు; యేన వయం కృతజ్ఞాః స్యామ. ఏవం కృతే పరమకారుణికః పరమేశ్వరః సర్వోత్తమం సుఖ మస్మభ్యం దద్యాత్. యేన వయం (స్వర్దేవా) సుఖే ప్రకాశితాః (అమృతా) పరమానందమోక్షం (అగన్మ) సర్వదా ప్రాప్తా భవేమ. తథా (ప్రజాపతేఃు) వయం పరమేశ్వరస్యైవ ప్రజా (అభూమ) అర్థాత్ పరమేశ్వరం విహాయాన్యమనుష్యం రాజానం నైవ కదా చిన్మన్యా మహ ఇతి. ఏవం జాతే (వేట్ స్వాహా) సదా వయం సత్యం వదామో, భవదాజ్ఞాకరణే పరమప్రయత్నత ఉత్సాహవంతోఽభూమ భవేమ, మా కదాచిద్ భవదాజ్ఞావిరోధినో వయ మభూమ; కింతు భవత్సేవాయాం సదైవ పుత్రవద్ వర్తేమహి." ౭

ఇతి ఈశ్వరస్తుతివిషయః.

౭॥ ("యజ్ఞో వై విష్ణుః") విష్ణువునకు యజ్ఞమని నామము. శతపథ బ్రాహ్మణమున నట్లు చెప్పబడినది.

(ఆయుర్ యజ్ఞేన) ఆ యీశ్వరుడు సమస్తజగత్తును వ్యాపకుడై యున్నాడు. అతడే విష్ణువనబడును. అతనికే సమస్తపదార్థములు సమర్పింపవలెను. ఈ మంత్రమున నీ విషయమే వర్ణింపబడినది. మనుష్యు లెల్లరు తమ యాయువునంతటిని నీశ్వరుని సేవించుటకు, నతని యాజ్ఞ లను పాలించుటకు నర్పింపవలెను. (ప్రాణో) ప్రాణమునుకూడ నీశ్వరున కర్పింపవలెను. (చక్షుః) ప్రత్యక్షప్రమాణము, నేత్రము, (శ్రోత్రం) శ్రవణవిద్య, శబ్దప్రమాణాది, (వాక్) వాణి, (మనో) మనస్సు, విజ్ఞా నము, (ఆత్మా) జీవుడు, (బ్రహ్మా) నాలుగు వేదములను జదివి పురు షార్థమును సాధించువాడు, (జ్యోతిః) సూర్యాదుల ప్రకాశము, (స్వః) సుఖము, (పృష్ఠం) ఉత్తమకర్మముల ఫలము, స్థానము, (యజ్ఞో) వేద

విషయ విచారమున వర్ణింపబడిన త్రివిధములగు యజ్ఞములు, (స్తోమశ్చ) స్తుతిసమూహము, (యజుశ్చ) సర్వక్రియలకు సంబంధించిన విద్య, (ఋక్ చ) ఋగ్వేదము – స్తుతిస్తోత్రము, (సామ చ) గానవిద్య, (చ) అథర్వ వేదము, (బృహచ్చ) గొప్ప గొప్ప వస్తువులు, (రథంతరం చ) తన యధీనమున నున్న శిల్పవిద్యాఫలములు నన్నియు పరమేశ్వరున కర్పింప వలెను. వస్తువులన్నియు నీశ్వర నిర్మితములే. ఇట్లు సర్వము పరమేశ్వ రున కర్పించిన మనుజున కాపరమేశ్వరుడు సర్వసుఖములను జేకూర్చును. (స్వర్దేవా) పరమేశ్వరుని కృపవలన పరమప్రకాశరూపవిజ్ఞానమును బొంది ఋద్ధులమై. ప్రపంచమున కీర్తిమంతులమై, మనము పరమానందరూప మోక్షమును, (అగన్మ) ఎల్లప్పుడు బొందుదుము గాక! (ప్రజాపతేః) సర్వజ్ఞుడు, న్యాయకారి, ఎల్లరకు దండ్రియు నగు పరమేశ్వరునే యుపా సింపవలెను; కాని, యే మానవుని గూడ మానవులు తమకు రాజుగా నుపాస్యునిగా నెంచరాదు. పరమేశ్వరుడే యెల్లరకు నుత్తమ సత్య న్యాయము నొనర్చును – ఇతరు లెవ్వరు నట్లు చేయజాలరు. (వేట్ స్వాహా) సర్వజ్ఞుడు, సత్యస్వరూపుడు, సత్యన్యాయకర్తయు నగు పర మేశ్వరుని ప్రజలమై మన మెల్లపుడును సత్యమునే యంగీకరింపవలెను, సత్యమునే చెప్పవలెను. సత్యమే యాచరింపవలెను. పరమేశ్వరుని యాజ్ఞా పాలనమున నెల్లప్పుడు నిరతులము కావలెను. 'ఓ కృపానిధీ! నీ యాజ్ఞ నెన్నడు విరోధింపకుందుము గాక! ఎల్లప్పుడు నీ సేవయందే పుత్రులవలె ప్రేమతో వర్తింతుము గాక!' అని పరమేశ్వరుని మానవులెల్లరు ధ్యాన మొనర్పవలెను. ౭

ఈశ్వరస్తుతి విషయము సమాప్తము.

అథోపాసనావిషయః

(సంక్షేపతః)

—****—

సం॥ "యుంజతే మన ఉత యుంజతే ధియో విప్రా విప్రస్య బృహతో విపశ్చితః,
వి హోత్రా దధే వయునా విదేక ఇన్మహీ దేవస్య సవితుః పరిష్టుతిః." ౧

ఋ. ౪-౨౪-౧; యజు. ౧౧-౪.

(యుంజతే) అస్యాభిప్రాః—అత్ర జీవేన సదా పరమేశ్వరస్యైవోపాసనా కర్తవ్యేతి విధీయతే. (విప్రాః) ఈశ్వరోపాసకా మేధావినః, (హోత్రాః) యోగినో మనుష్యాః (విప్రస్య) సర్వజ్ఞస్య పరమేశ్వరస్య మధ్యే (మనః) (యుంజతే) యుక్తం కుర్వంతి, (ఉత) అపి ధియో బుద్ధి వృత్తీస్తస్యైవ మధ్యే యుంజతే, కథం భూతాః స పరమేశ్వరః? సర్వ మిదం జగత్ యః, (విదధే) విదధే. తథా (వయునాని) సర్వేషాం జీవానాం శుభాశుభాని యాని ప్రజ్ఞానాని ప్రజాశ్చ తాని యో వేద, స వయునా విత్. (ఏకః) స ఏకోఽద్వితీయోఽస్తి. (ఇత్) సర్వత్র వ్యాప్తో జ్ఞాన స్వరూపశ్చ, నాస్మాత్ పర ఉత్తమః కశ్చిత్ పదార్థో వర్తత ఇతి. తస్య (దేవస్య) సర్వజగత్ ప్రకాశకస్య (సవితుః) సర్వజగదుత్పాదకస్యేశ్వరస్య సర్వైర్ మనుష్యైః (పరిష్టుతిః) పరితః సర్వతః స్తుతిః కార్యా, కథం భూతా స్తుతిః (మహీ) మహతీత్యర్థః ఏవం కృతే సతి జీవాః పరమేశ్వర ముపగచ్ఛంతీతి. ౧

తె॥ వేదములందు వర్ణింపబడిన యీశ్వరోపాసన విషయ మిట సంక్షేపముగ గ్రాయబడును.

(యుంజతే మన) జీవునకు నిత్య మీశ్వరోపాసన యొనర్చుట యుచితము. ఉపాసన సమయమున మనస్సు నీశ్వరునందు స్థిరపరుపవలెను. (విప్రాః) ఈశ్వరోపాసకులైన బుద్ధిమంతులు, (హోత్రాః) ఉపాసనా యోగమును గ్రహించువారును, (విప్రస్య) ఎల్లర నెరుగునట్టియు, (బృహతః) నెల్లరికంటె గొప్పవాడును నగు (విపశ్చితః) సర్వవిద్యా యుక్తుడు నగు పరమేశ్వరునియందు (మనః యుంజతే) తమ మనస్సును బాగుగ యుక్తము చేయుదురు. (ఉత ధియః) అట్లే తమ బుద్ధివృత్తు

లను, జ్ఞానమును, (యుంజతే) ఎల్లప్పుడు పరమేశ్వరునియందే స్థిరము నేయుదురు. ఏ పరమేశ్వరు డీ సర్వజగత్తును (విదధే) ధరించియున్నాడో, (వయునావిదేక ఇత్) ఎవడు సర్వజీవుల జ్ఞానములకు, ప్రజకును సాక్షియో. ఆ పరమేశ్వరు డొక్కడే సర్వవ్యాపకుడై యున్నాడు. అతనిని మించిన యుత్తమ పదార్థ మొండును లేదు. (దేవస్య) సర్వజగత్తును ప్రకాశింపజేయువాడును (సవితుః) సర్వము నుత్పన్నము చేయువాడును నగు నా దేవుని (పరిష్టుతిః) సర్వవిధముల స్తుతియింతుము గాక! (మహీ) ఆ స్తుతి యన్నింటికంటెను గొప్పది – పరమేశ్వరుని స్తుతికి సమానమగు స్తుతి మరియొండులేదు. ఇట్లు స్తుతిజేసినందువలననే జీవుడు పరమేశ్వరుని బొందగలడు. ౧

సం॥ "యుంజానః ప్రథమం మనస్తత్వాయ సవితా ధియమ్,
అగ్నేర్ జ్యోతిర్నిచాయ్య పృథివ్యా అధ్యాభరత్." ౨

యజు. ౧౧–౧.

(యుంజానః) యోగం కుర్వాణః సన్ (తత్వాయ) బ్రహ్మాదితత్త్వ జ్ఞానాయ ప్రథమం మనో యుంజానః సన్ యోఽస్తి, తస్య ధియం (సవితా) కృపయా పరమేశ్వరః స్వస్మిన్నుపయుంక్తే, (అగ్నేర్ జ్యోతిః) యతోఽగ్నే రీశ్వరస్య ప్రకాశస్వరూపం (నిచాయ్య) యథావత్ నిశ్చిత్య (అధ్యాభరత్) స యోగీ స్వాత్మని పరమాత్మానం ధారితవాన్ భవేత్. ఇదమేవ పృథివ్యా మధ్యే యోగిన ఉపాసకస్య లక్షణమితి వేదితవ్యమ్. ౨

తె॥ (యుంజానః) యోగి, (తత్వాయ) బ్రహ్మజ్ఞానముకొఱకు, (ప్రథమం మనః) తన మనస్సును మొదట పరమేశ్వరునందు లగ్నమొనర్చునపుడు (సవితా) పరమేశ్వరుడు (ధియం) వానిబుద్ధిని కృపతో తనయందు లగ్నము చేసికొనును. (అగ్నేర్ జ్యోతిః) ఆ యోగి పరమేశ్వరుని ప్రకాశమును, (అధ్యాభరత్) తనలో నిశ్చయముగ ధరించును. (పృథివ్యా) పృథివిలో యోగిలక్షణ మిదియే. ౨

సం॥ "యుక్తేన మనసా వయం దేవస్య సవితుః సవే, స్వర్గ్యాయ శక్త్యా." ౩

యజు. అ. ౧౧, మ. ౨.

సర్వే మనుష్యా ఏవమిచ్ఛేయుః. (స్వర్గ్యాయ) మోక్షసుఖాయ, (శక్త్యా) యోగబలోన్నత్యా, (దేవస్య) స్వప్రకాశస్యానందప్రదస్య, (సవితుః) సర్వాంతర్యామినః, పరమేశ్వరస్య, (సవే) ఆనందైశ్వర్యే, (యుక్తేన మనసా) యోగయుక్తేన శుద్ధాంతఃకరణేన వయం సదోపయుంజీమహీతి. ౩

తె॥ (వయం) మనమెల్లరము, (స్వర్గ్యాయ) మోక్షసుఖముకొఱకు, (శక్త్యా) తన యోగబలోన్నతితో, (దేవస్య) పరమేశ్వరుని సృష్టిలో నుపాసనా యోగ మొనర్చి తన యాత్మశుద్ధి నొనర్చుకొనవలెను. (యుక్తేన మనసా) శుద్ధమనస్సుతో పరమేశ్వర ప్రకాశమనెడి యానందమును బొంద వలెను. మానవులెల్లరు నిట్టి కోరిక గలిగియుండవలెనని మంత్రాభిప్రాయము. ౩

సం॥ "యుక్త్వాయ సవితా, దేవాన్ త్స్వర్యతో ధియా దివం,
బృహజ్జ్యోతిః కరిష్యతః సవితా ప్రసువాతి తాన్." ౪

యజు. ౧౧–౩.

ఏవం యోగాభ్యాసేన, కృతేన, (స్వర్యతః) శుద్ధభావప్రేప్సూ, (దేవాన్) ఉపాసకాన్ యోగినః, (సవితా) అంతర్యామీశ్వరః కృపయా, (యుక్త్వాయ) తదాత్మను ప్రకాశకరణేన సమ్యగ్ యుక్త్వా, (ధియా) స్వకృపాధారవృత్త్యా (బృహజ్జ్యోతిః) అనంతప్రకాశం, (దివం) దివ్యం స్వస్వరూపం, (ప్రసువాతి) ప్రకాశయతి, తథా (కరిష్యతః) సత్యభక్తిం కరిష్యమాణా నుపాసకాన్ యోగినః (సవితా) పరమకారుణికాంతర్యామీశ్వరో మోక్షదానేన సదా ఆనందయతీతి. ౪

తె॥ ఇట్లు యోగాభ్యాస మొనర్చుటవలన, (స్వర్యతః దేవాన్) శుద్ధభావముతో, ప్రేమతో ఉపాసన మొనర్చు యోగులపై (సవితా) అంతర్యామి యగు నీశ్వరుడు కృపతో (యుక్త్వాయ) వారి యాత్మలయందు ప్రకాశము గలుగజేయుట మూలమున యుక్తుడై, (ధియా) తన కృపాబుద్ధితో (దివం బృహజ్జ్యోతిః) తన దివ్యస్వరూపమగు ననంతప్రకాశమును (ప్రసువాతి) ప్రకటమొనర్చును. (కరిష్యతః) అట్లే సత్యమైనప్రేమతో నుపాసకులగు యోగులకు, (సవితా) పరమదయాలువు, నంతర్యామియు నగు నీశ్వరుడు మోక్షము నొసంగి యెల్లప్పుడు నానందముతో నుంచును.

సం॥ "యుజే వాం బ్రహ్మ పూర్వ్యం నమోభిర్ విశ్లోక ఏతు పథ్యేవ సూరేః,
శృణ్వంతు విశ్వే అమృతస్య పుత్రా ఆయే ధామాని దివ్యాని తస్థుః." ౫

యజు. ౧౧–౫.

ఉపాసనాప్రదోపాసనాగ్రహీతారౌ ప్రతి పరమేశ్వరః ప్రతి జానీతే. (బ్రహ్మ పూర్వ్యమ్) యదా తౌ పురాతనం సనాతనం బ్రహ్మ, (నమోభిః) స్థిరేణ ఆత్మనా సత్యభావేన నమస్కారై రుపాసాతే తదా తద్ బ్రహ్మ తాభ్యా

మాశీర్ దదాతి, (శ్లోకః) సత్యకీర్తిః, (వాం) (వి ఏతు) వ్యేతు వ్యాప్నోతు, కస్య కేవ? (సూరేః) పరమవిదుషః, (పథ్యేవ) ధర్మమార్గ ఇవ. (యే) ఏవం య ఉపాసకాః, (అమృతస్య) మోక్షస్వరూపస్య నిత్యస్య పరమేశ్వరస్య, (పుత్రాః) తదాజ్ఞానుష్ఠాతారస్తత్సేవకాః సంతి త ఏవ, (దివ్యాని) ప్రకాశస్వరూపాణి విద్యోపాసనాయుక్తాని కర్మాణి తథా దివ్యాని, (ధామాని) సుఖస్వరూపాణి జన్మాని, సుఖయుక్తాని స్థానాని వా, (ఆ తస్థుః) ఆ సమం తత్ తేషు స్థిరా భవంతి. తే (విశ్వే) సర్వే, (వాం) ఉపాసనోపదేష్టృప దేశ్యౌ ద్వౌ, (శృణ్వంతు) ప్రఖ్యాతౌ జానంతు. ఇత్యనేన ప్రకారేణోపా సనాం కుర్వాణౌ వాం యువాం ద్వౌ ప్రతీశ్వరోఽహం యుజే, కృపయా సమవేతౌ భవామీతి, ౫

తె॥ ఉపాసన నుపదేశించువానిని గూర్చియు, గ్రహించువానిని గూర్చియు పరమేశ్వరుని యుపదేశము, (పూర్వ్యామ్) నీవు, సనాతనబ్రహ్మమును, (నమోభిః) సత్యమగు ప్రేమభావనతో నీ యాత్మను స్థిరమొనర్చుకొని నమస్కారాది రీతులతో నుపాసించినపుడు, నేను నిన్నాశీర్వదింతును. (శ్లోకః) సత్యకీర్తి, (వాం) మిమ్ముల నిరువురను, (ఏతు) పొందునుగాక. (పథ్యేవ సూరేః) విద్వాంసునకు ధర్మమార్గము ప్రాప్తించునట్లు మీకును సత్యమును సేవించుటవలన సత్యకీర్తి లభించును. (యే) ఇట్లే యుపాస కులు, (అమృతస్య) మోక్షరూపుడగు నిత్యపరమేశ్వరునికి, (పుత్రాః) ఆజ్ఞాపాలకులు, సేవకులు నగుదురో, (విశ్వే) ఆ యమృతపుత్రులందరు, (వాం) ఉపాసన నుపదేశించువాడు. ఆ యుపదేశమును గ్రహించువాడు నను నీ యిరువురను, (శృణ్వంతు) ప్రసిద్ధులుగా నెరుగుదురు గాక! ఇట్లుపాసన నొసరించు మీ యిరువురితో, (యుజే) ఈశ్వరుడ నగు నేను యుక్తుడనగుదును. ౫

సం॥ "సీరా యుంజంతి కవయో యుగా వితన్వతే పృథక్,
ధీరా దేవేషు సుమ్నయా." ౬ యజు. ౧౨-౬౭.

(కవయః) విద్వాంసః, క్రాంతదర్శనాః, క్రాంతప్రజ్ఞా వా, (ధీరాః) ధ్యానవంతో యోగినః, (పృథక్) విభాగేన, (సీరాః) యోగాభ్యాసోపాస నార్థం నాడీర్ యుంజంతి. అర్థాత్ తాను పరమాత్మానం జ్ఞాతు మభ్యస్యన్తి. తథా, (యుగా) యుగాని, యోగయుక్తాని కర్మాణి, (వితన్వతే) విస్తార యంతి, య ఏవం కుర్వంతి తే, (దేవేషు) విద్వత్సు యోగిషు, (సుమ్నయా) సుఖేనైవ స్థిత్వా పరమానందం యుంజంతి, ప్రాప్నువంతీత్యర్థః." ౬

తె॥ (కవయః) విద్వాంసులును, యోగులును, (ధీరాః) ధ్యానులు నగువారు (పృథక్ సీరా యుంజంతి) భిన్నభిన్న నాడులను ఉపాసనాయోగము కొఱకు యుక్తము చేయుదురు – పరమాత్మ సాక్షాత్కారముకొఱకు నుపాసనాయోగము నభ్యసింతురు. (యుగా) యోగయుక్తకర్మములను, (వితన్వతే) నిరంతరము విస్తరింపజేయుదురు – యోగాభ్యాసమున తత్పరులగుదురు. (దేవేషు సుమ్నయా) విద్వాంసులలో ప్రశంసితులై పరమానందము ననుభవింతురు. ౬

సం॥ "యునక్త సీరా వి యుగా తనుధ్వం కృతే యోనౌ వపతేహ బీజమ్,
గిరా చ శ్రుష్టిః సభరా అసన్నో నేదీయ ఇత్సృణ్యాః పక్వమేయాత్." ౭
య. ౧౨–౬౮.

హే యోగినో! యూయం యోగాభ్యాసోపాసనేన పరమాత్మయోగేన ఆనందం, (యునక్త) తద్యుక్తా భవత, ఏవం మోక్షసుఖం సదా, (వితనుధ్వం) విస్తారయత. తథా (యుగా) ఉపాసనాయుక్తాని కర్మాణి, (సీరాః) ప్రాణాదిత్యయుక్తా నాడీశ్చ, యునక్తోపాసనా కర్మాణి యోజయత. ఏవం (కృతే యోనౌ) అంతఃకరణే శుద్ధే కృతే పరమానందయోనౌ కారణ ఆత్మని, (వపతేహ బీజమ్) ఉపాసనావిధానేన యోగోపాసనాయా విజ్ఞానాఖ్యం బీజం వపత; తథా, (గిరాచ) వేదవాణ్యా విద్యయా, (యునక్త) యుంక్తయుక్తా భవత, కించ (శ్రుష్టిః) క్షిప్రం శీఘ్రం యోగఫలం, (నో నేదీయః) నోఽస్మాన్నేదీయోతిశయేన నికటం పరమేశ్వరానుగ్రహేణ, (అసత్) అస్తు. కథం భూతం ఫలమ్? (పక్వం) శుద్ధానందసిద్ధం, (ఏయాత్) ఆసమంతా దియాత్ ప్రాప్నుయాత్, (ఇత్ సృణ్యాః) ఉపాసనాయుక్తా స్తా యోగవృత్తయః శృణ్యాః సర్వక్లేశహంత్ర్యః ఏవ భవంతి. ఇదితి నిశ్చయార్థే. పునః కథం భూతాస్తాః? (సభరాః) శాంత్యాదిగుణపుష్టాః, ఏతాభిర్వృత్తిభిః పరమాత్మయోగం వితనుధ్వమ్. ౭

అత్ర ప్రమాణమ్:—"శ్రుష్టీతి క్షిప్రనామసు అష్టీతి." నిఘ. ౬–౧౫.
"ద్విధా సృణీర్ భవతి; భర్తా చ హంతా చ" నిరు. ౧౩–౫.

తె॥ ఓ యుపాసకులార! మీరు యోగాభ్యాసము వలనను, పరమాత్ముని యోగము వలనను నాడులలో ధ్యాన మొనర్చి పరమానందముతో (యునక్త) యుక్తులు గండు. ఇట్లే మోక్షసుఖమును (వితనుధ్వమ్)

విస్తరింపజేయుము. మరియు, (కృతే యోనౌ) అంతఃకరణమును శుద్ధ మొనర్చినమీఁదట పరమానందమునకు కారణభూతమగు తన యాత్మ యందు ఉపాసనావిధానముతో ఉపాసనా యోగసంబంధమగు విజ్ఞానరూప (బీజం) బీజమును (వపత) బాగుగ నాటుము. (గిరా చ) వేదవాణి ద్వారమున, పరమాత్మనియందు, (యునక్త) యుక్తులై యతని స్తుతి ప్రార్థనోపాసనలయందు ప్రవృత్తులు గండు. (శ్రుష్టిః) ఉపాసనా యోగ ఫలము మిక్కిలి శీఘ్రముగ, (నో నేదీయః) మనకత్యంత సమీపమున (అసత్) ఉండును గాక! ఈశ్వరానుగ్రహముచే మనకు నుపాసనా యోగ ఫలము శీఘ్రముగ లభించు గాక! ఆ ఫలము, (పక్వం) పరిపక్వమై, శుద్ధము, పరమము నగు నానందముతో నిండియుండి, మోక్షసుఖమును చేకూర్చును. (ఇత్ సృణ్యాః) ఉపాసనా యోగవృత్తులన్నియు క్లేశములను నాశమొనర్చునవియై, (సభరాః) శాంత్యాది సర్వగుణములతో నిండి యుండును. ఆ యుపాసనా యోగవృత్తులతో పరమాత్మసంబంధమును మీమీ యాత్మలలో ప్రకాశితము చేసికొనుడు, ౭

యాస్క నిరుక్తమున శ్రుష్టి, సృణి, శబ్దములకు నీ క్రింది వ్యుత్పత్త్యర్థము చెప్పబడినది: (శ్రుష్టీతి) శ్రుష్టి=శీఘ్రము. 'అశూఙ్' వ్యాప్తౌ, క్తిన్, జీప్, శు (ఆశు) అష్టి=శ్రుష్టి.

(ద్విషిదాః) సృణి=కొడవలివలె పరమాత్మ క్లేశములను హరించును; ఖండించును.

సం॥ "అష్టావింశాని శివాని శగ్మాని సహ యోగం భజంతు మే, యోగం ప్రపద్యే క్షేమం చ, క్షేమం ప్రపద్యే యోగం చ. నమోఽహోరాత్రాభ్యామస్తు." ౮

అథ. ౧౯, ౧-౮-౩.

హే పరమేశ్వర! భగవన్! (అష్టావింశాని) కృపయాఽష్టావింశాని, (శివాని) కల్యాణాని, కల్యాణకారకాణి సంతు – అర్థాత్ దశేంద్రియాణి, దశప్రాణా, మనోబుద్ధి చిత్తాహంకారవిద్యాస్వభావశరీరబలం చేతి, (శగ్మాని) సుఖకారకాణి భూత్వా, (అహోరాత్రాభ్యాం) దివసే, రాత్రౌ, చోపాసనా వ్యవహారం యోగం (మే) మమ, (భజంతు) సేవంతాం, తథా భవత్ కృపయాఽహం యోగం (ప్రపద్యే) ప్రాప్య, (క్షేమం చ), (ప్రపద్యే) క్షేమం ప్రాప్య, యోగం చ ప్రపద్యే. యతోఽస్మాకం సహాయకారీ భవాన్ భవేత్ ఏతదర్థం సతతం నమోఽస్తు తే. ౮

తె॥ (అష్టావింశాని శివాని) ఓ పరమైశ్వర్యయుక్త మంగలమయ దేవ! నీ కృపవలన నుపాసనా యోగము నాకు లభించును గాక! దానివలన నాకు సుఖము గలుగు గాక! ఇట్లే దశేంద్రియములు, దశప్రాణములు, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము, విద్య, స్వభావము, శరీరము, బలము సను నీ యిరువది యెనిమిదియు సర్వశుభములందును ప్రవృత్తములై నా యుపాసనా యోగమును, (అహోరాత్రాభ్యాం) అహర్నిశలు సేవించును గాక! అట్లే మేమును, నీ కృపవలన, (యోగం) యోగము మూలమున, (క్షేమం) రక్షణను, రక్షణవలన యోగమును బొందగోరుచున్నాము. ఈ కార్యమున మాకు నీవు తోడ్పడుదువు గాక! కావున మేము రాత్రిందివములు నీకు నమస్కరించుచున్నాము.

సం॥ "భూయానరాత్యాः శచ్యాः పతిస్త్వమింద్రా సి
విభూः ప్రభూరితి త్వోపాస్మ హే వయమ్." ఆశ్వ. గృ-౧౩౪-౪.

ఇమే వక్ష్యమాణాశ్చ మంత్రా అథర్వవేదస్య సంతీతి బోధ్యమ్. (పంచదశసంఖ్యకమంత్రావధి.)

(ఇంద్ర) హే ఇంద్ర-పరమేశ్వర! త్వం (శచ్యాः) ప్రజ్ఞాయా వాణ్యాः కర్మణో వా పతిరసి. తథా, (భూయాన్) సర్వశక్తిమత్వాత్ సర్వోత్కృష్టత్వా దతిశయేన బహూరసి, తథా (అరాత్యాः) శత్రుభూతాయా వాణ్యా స్తాదృశస్య కర్మణో వా శత్రుः, అర్థాద్ భూయాన్నివారకోఽసి. (విభూः) వ్యాపకः, (ప్రభూः) సమర్థశ్చాసి, (ఇతి) అనేన ప్రకారేణైవం భూతం (త్వా) త్వాం (వయమ్) సదైవ (ఉపాస్మహే) అర్థాత్తథైవోపాసనం కుర్మహ ఇతి.

అత్ర ప్రమాణమ్:—

"వాచో నామను శచీతి పఠితమ్." వి. ౧-౧౧.

"తథా కర్మణాం నామను శచీతి పఠితమ్." వి. ౨-౧.

"తథా ప్రజ్ఞా నామను శచీతి పఠితమ్." వి.

తె॥ (భూయానరాత్యాः) ఓ జగదీశ్వర! నీవు (శచ్యాः) సర్వప్రజ్ఞకు, వాణికి, కర్మములకు (పతిः) స్వామివి. అట్లే, (భూయాన్) సర్వశక్తిమత్వాది గుణయుక్తుడవు. (అరాత్యాः) నీవు—దుష్టప్రజ్ఞను, మిథ్యావాణిని,

పాపకర్మములను నశింపజేయుటలో నతి సమర్థుడవు. (విభూఃఁ) నీవు వ్యాపకుడవు, (ప్రభూఃఁ) సర్వసామర్థ్య యుక్తుడవు. కావున మేము నిన్ను పాసింతుము. ౯

యాస్కముని నిర్మిత నిరుక్తమున శచీ శబ్దమునకు వాణీ, కర్మము, ప్రజ్ఞ అను మూడర్థములు గలవని చెప్పబడినది.

సం॥ "నమస్తే అస్తు పశ్యత పశ్య మా పశ్యత." ౧౦ అథ, ౧౯-౧౩-౪౮.

ఈశ్వరోఽభివదతి హే మనుష్యాఃఁ! యూయ ముపాసనారీత్యా సదైవ (మా) మాం, (పశ్యత) సమ్యగ్ జ్ఞాత్వా చరత, ఉపాసక ఏవం జానీయాద్, వదేచ్చ—హే పరమేశ్వర! అనంతవిద్యాయుక్త! (నమస్తే అస్తు) తే తుభ్యమస్మాకం సతతం నమోఽస్తు భవతు, ౧౦

తె॥ (నమస్తే అస్తు) పరమేశ్వరుడు మానవుల నుద్దేశించి యీ మంత్రమున నిట్లుపదేశించుచున్నాడు. "ఓ యుపాసకులార! మీరు (మా) నన్ను ప్రేమభావముతో నుపాసనా యోగమువలన నిజాత్మలలో (పశ్యత) నెల్లపుడు చూడుడు. నా యాజ్ఞల నెరుగుడు. వేదవిద్యనభ్యసించి యందు విధించిన విధమున నాచరింపుడు. 'ఓ పరమేశ్వర! నీవు కృపాదృష్టితో (పశ్య మా) మమ్ములను నిరంతరము జూడుము. (నమస్తే అస్తు) మేము నీకెల్లపుడు నమస్కరింతుము' అని యుపాసకులుకూడ ప్రార్థింపవలెను. ౧౦

సం॥ "అన్నాద్యేన యశసా తేజసా బ్రాహ్మణవర్చసేన," ౧౧

(అన్నాద్యేన) కస్మై ప్రయోజనాయ? అన్నాదిరాజ్యైశ్వర్యేణ, (యశసా) సర్వోత్తమ సత్కర్మానుష్ఠానోద్భూత సత్యకీర్త్యా (తేజసా) నిర్దీనతయా ప్రాగల్భ్యేణ చ (బ్రాహ్మణ వర్చసేన) పూర్ణవిద్యయా సహ వర్తమానానస్మాన్ హే పరమేశ్వర! త్వం కృపయా సదైవ (పశ్య) సంప్రేక్షస్వ. ఏతదర్థం వయం త్వాం సర్వదోపాస్మహే. ౧౧

తె॥ ఓ పరమేశ్వర! (అన్నాద్యేన) అన్నాద్యైశ్వర్యముతోను, (యశసా) సర్వోత్తమకీర్తితోను, (తేజసా) తేజస్సుతోను—దీనతతోను, భయరహితతతోను, (బ్రాహ్మణ వర్చసేన) సంపూర్ణవిద్యతోను మమ్ములను యుక్తులం జేసి యనుగ్రహింపుము. ఇందులకే మే మెల్లప్పుడు నిన్ను పాసింతుము. ౧౧

సం॥ "అంభో అమో మహఃఁ సహ ఇతి
త్వోపాస్మహే వయమ్." ౧౨ అథ, ౧౩-౪-౫.

(హే బ్రహ్మన్!) (అంభః) వ్యాపకం, శాంతస్వరూపం. జలవత్ ప్రాణ స్యాపి ప్రాణమ్, 'ఆప్లృధాతో' 'రసున్' ప్రత్యయాంతస్యాయం ప్రయోగః. (అమః) జ్ఞానస్వరూపం. (మహః) పూజ్యం, సర్వేభ్యో మహత్తరం, (సహః) సహనస్వభావం బ్రహ్మ, (త్వా) త్వాం జ్ఞాత్వా (ఇతి) అనేన ప్రకా రేణ (వయం) సతత ముపాస్మహే. ౧౨

తె॥ ఓ భగవన్! (అంభః) నీ వన్నింటను వ్యాపకుడవు, శాంతస్వరూపుడవు, జలమువలె ప్రాణమునకు ప్రాణము. (ఆప్ల) ధాతువునకు 'అసున్' ప్రత్యయము జేర్చిన 'అంభస్' శబ్దము సిద్ధించును. (అమః) నీవు జ్ఞాన స్వరూపుడవు, జ్ఞానము నిచ్చువాడవు. (మహాః) అందరికి బూజ్యుడవు, అందరకంటె గొప్పవాడవు. (సహాః) అందరను సహించువాడవు. (ఇతి త్వా వయం ఉపాస్మహే) అని యిట్లు నిన్నెరింగి యెల్లపుడును మే ముపాసింతుము. ౧౨

సం॥ "అంభో అరుణం రజతం రజః సహ ఇతి త్వోపాస్మహే వయమ్." ౧౩

అథ. ౧౩-౪-౫౧.

(అంభః) ఆదరార్థో ద్విరారంభః, అస్యార్థ ఉక్తః. (అరుణమ్) ప్రకాశ స్వరూపమ్, (రజః) సర్వలోకైశ్వర్యసహితమ్, (రజతమ్) రాగవిషయ మానందస్వరూపం, (సహః) సహనశక్తిప్రదం, (ఇతి త్వోపాస్మహే వయమ్) త్వాం విహాయ నైవ కశ్చిదన్యోఽర్థః కస్యచిదుపాస్యోఽస్తీతి. ౧౩

తె॥ [(అంభః) ఈ పదమునకు పూర్వమంత్రమున నర్థము చెప్పబడినది. గౌర వార్థము రెండవసారి యీ మంత్రమున నీ పదము గ్రహింపబడినది.]

(అరుణమ్) ఓ పరమేశ్వర! నీవు ప్రకాశస్వరూపుడవు. సర్వదుఃఖ ములను నాశ మొనరింతువు. (రజతమ్) ప్రీతికి పరమహేతువగు నానంద స్వరూపుడవు. (రజః) సర్వలోకరూపమగు నైశ్వర్యవంతుడవు. (సహః) సహనశీలుడవు. [ఈ పదముకూడ రెండవసారి ప్రయోగింపబడినది.] (ఇతి ...మహే....) అని మే ముపాసింతుము.

సం॥ "ఉరుః పృథుః సుభూర్భువ ఇతి త్వోపాస్మహే వయమ్." ౧౪

అథ. ౧౩-౪-౫౨.

(ఉరుః) సర్వశక్తిమాన్, (పృథుః) అతీవవిస్తృతో వ్యాపకః, (సుభూర్ భువః) సుష్ఠుతయా, సర్వేషు పదార్థేషు భవతీతి సుభూః, అంతరిక్షవ దవ కాశరూపత్వాద్ భువః, (ఇతి) ఏవం జ్ఞాత్వా (త్వా) త్వాం (ఉపాస్మహే వయమ్.) ౧౪

"బహునామసు ఉరురితి ప్రత్యక్షమస్తి." నిఘం. ౩-౧.

తె॥ ఓ యీశ్వర! (ఉరుః) నీవు సర్వశక్తిమంతుడవు, (పృథుః) ఆద్యంతరహితుడవు, వ్యాపకుడవు, (సుభూః) సర్వపదార్థములందుండువాడవు, (భువః) అవకాశస్వరూపుడవగుటచే నెల్లయు నీయందున్నది. అని యెరింగి నిన్నెల్లపుడు నుపాసింతుము. నిన్నే యాశ్రయించియున్నాము.

యాస్క నిఘంటువునందు 'ఉరు' శబ్దమునకు బహు - అనేకము అని యర్థమున్నది. ౧౪

సం॥ "ప్రథో వరో వ్యచో లోక ఇతి త్వోపాస్మహే వయమ్." ౧౫

అథ. ౧౩-౪-౫౩.

(ప్రథః) సర్వజగత్ ప్రసారకః, (వరః) శ్రేష్ఠః, (వ్యచః) వివిధతయా సర్వం జగజ్జానాతీతి, (లోకః) లోక్యతే సర్వైర్జనైర్ లోకయతి సర్వాన్వా, (ఇతిత్వో....) వయమీదృక్ స్వరూపం సర్వజ్ఞం త్వా ముపాస్మహే."

తె॥ (ప్రథో వరో) ఓ పరమేశ్వర! నీవు సర్వజగత్తును విస్తరింపజేయువాడవు. ఉత్తముడవు. (వ్యచః) సర్వజ్ఞుడవు; ధారణ, పాలన, వినాశము లనెడి మువ్విధక్రియలకు కర్తవు. (లోకః) విద్వాంసులకెల్లరకు తెలిసి కొనదగినవాడవు. ఎల్లరను చూచువాడవు - నెరుగువాడవు నీవే. అన్యు డెవడును కాడు. ఇట్టి సర్వజ్ఞస్వరూపుడవగు నిన్ను మేము సతత ముపాసింతుము. ౧౫

సం॥ "యుంజంతి బ్రధ్నమరుషం చరంతం పరితస్థుషః. రోచంతే రోచనాదివి."౧౬

ఋ. ౧. ౬-౧౧-౧.

(యుంజంతి) యే యోగినో విద్వాంసః, (పరితస్థుషః) పరితః సర్వతః సర్వాన్ జగత్పదార్థాన్ మనుష్యాన్ వా చరంతం జ్ఞాతారం సర్వజ్ఞం, (అరుషం) అహింసకం కరుణామయం, (రుపహింసాయామ్), (బ్రధ్నం) విద్యాయోగాభ్యాసప్రేమభరేణ సర్వానందవర్ధకం మహాంతం పరమేశ్వర మాత్మనా సహ యుంజంతి. (రోచనాః) త ఆనందే ప్రకాశితా రుచిమయా భూత్వా, (దివి) ద్యోతనాత్మకే సర్వప్రకాశకే పరమేశ్వరే (రోచంతే) పరమానందయోగేన ప్రకాశంతే. ఇతి ప్రథమోఽర్థః. ౨. అథ ద్వితీయః,— (పరితస్థుషః) చరంత మరుషమగ్నిమయం బ్రధ్నమాదిత్యం సర్వే లోకాః పదా

ర్థాశ్చ, (యుంజంతి) తదాకర్షణేన యుక్తాః సంతి, ఏతే సర్వే తస్యైవ (దివి) ప్రకాశే, (రోచనాః) రుచికరాః, సంతః, (రోచంతే) ప్రకాశంతే. ఇతి ద్వితీయోఽర్థః. ౩. అథ తృతీయః, — య ఉపాసకాః పరితస్థుషః సర్వాన్ పదార్థాన్ చరంత మరుషం సర్వమర్మస్థం (బ్రధ్నం) సర్వావయవ వృద్ధికరం ప్రాణమాదిత్యం ప్రాణాయామరీత్యా (దివి) ద్యోతనాత్మకే పర మేశ్వరే వర్తమానం (రోచనాః) రుచిమంతః సంతో యుంజంతి యుక్తం కుర్వంతి. అతస్తే తస్మిన్ మోక్షానందే పరమేశ్వరే రోచంతే సదైవ ప్రకాశంతే. ౧౬

అత్ర ప్రమాణాని :—మనుష్యనామసు, 'తస్థుషః' ఇతి పఠితమ్.

నిరు. అ. ౨—౫౦—౩.

'మహత్', 'బ్రధ్న' (ఇతి) మహన్నామసు పఠితమ్.

నిరు. అ. ౩—౫౦—౩.

తథా యుంజంతి బ్రధ్న మరుషం చరంతమితి. అసౌ వా ఆదిత్యో బ్రధ్నోఽరుషోఽముమేవాస్మా ఆదిత్యం యునక్తి స్వర్గస్య లోకస్య సమ్యఞ్యై. శత. కాం. ౧౩, అ. ౨.

"ఆదిత్యో హ వై ప్రాణో రయిరేవ చంద్రమా రయిర్వా ఏతత్ సర్వం యన్ మూర్తం చామూర్తం చ తస్మా న్మూర్తిరేవ రయిః."

ప్రశ్న. ఉ. ప్ర. ౧, మం. ౫.

పరమేశ్వరాత్ మహాన్ కశ్చిదపి పదార్థో నాస్త్యేవాతః ప్రథమేఽర్థే యోజనీయమ్. తథా శతపథప్రమాణం ద్వితీయమర్థం ప్రతి. ఏవమేవ ప్రశ్నోపనిషత్ ప్రమాణం తృతీయమర్థం ప్రతి చ.

క్వచిన్నిఘంటావశ్వస్యాపి బ్రధ్నోరుషో నామ్ని పఠితే. పరం త్వస్మిన్ మంత్రే తద్ ఘటనా నైవ సంభవతి. శతపథాదివ్యాఖ్యానవిరోధాత్, మూలార్థవిరోధా దేకశబ్దేనాప్యనేకార్థగ్రహణాచ్చ.

ఏవం సతి భట్టమోక్షమూలరైర్ ఋగ్వేదస్యేంగలేండభాషయా వ్యాఖ్యానే-యదశ్వస్య పశోరేవ గ్రహణం కృతం తద్ భ్రాంతిమూలమేవాస్తి. సాయణాచార్యేణాస్య మంత్రస్య వ్యాఖ్యాయా మాదిత్యగ్రహణాదేకస్మిన్నంశే తస్య వ్యాఖ్యానం సమ్యక్ కృతమస్తి. పరన్తు న జానే భట్టమోక్షమూలరేణాయ మర్థ ఆకాశాద్ వా పాతాలాద్ వా గృహీతః. అతో విజ్ఞాయతే స్వకల్పనయా లేఖనం కృతమితి జ్ఞాత్వా ప్రమాణార్హం నాస్తీతి.

తె॥ ౧. మొదటి యర్థము—(యుంజంతి) ముక్తికి నుత్తమసాధన ముపాసన. అందువలన విద్వాంసులు, (పరితస్థుషః) సర్వజగత్తునందును, సర్వప్రాణుల హృదయములందును, వ్యాపకుడై యున్న సర్వజ్ఞుడగు నీశ్వరుని నుపాసన వలన తమ యాత్మలతో యుక్తముజేసికొందురు. ఆ యీశ్వరుడు (చరంతం) సర్వజ్ఞుడు, (అరుషం) హింసాదిదోషరహితుడు, కృపాసముద్రుడు, (బ్రధ్నం) విద్యవలనను, యోగాభ్యాసమువలనను జనించు నగాధ ప్రేమతో సర్వానందములను బెంచువాడు, సర్వవిధముల పెద్దవాడు. (రోచనాః) కావున నుపాసకుల యాత్మలు అవిద్యాది సర్వదోషము లనెడి యంధకారమునుండి విడిపడి (దివి) ఆత్మలను ప్రకాశింపజేయు పరమేశ్వరునియందు (రోచంతే) ప్రకాశితములగును.

౨. రెండవ యర్థము:—(పరితస్థుషః) సూర్యలోకము, తన కిరణము లతో మూర్తిమంతములగు సర్వద్రవ్యములను ప్రకాశింపజేయుటలోను, ఆకర్షించుటలోను, (బ్రధ్నం) అన్నింటికంటె పెద్దదియు, (అరుషం) రక్తగుణయుక్తము, అగ్నిమయమునునై యున్నది. సర్వలోకములు దాని యాకర్షణముతో యుక్తములై యున్నవి. (దివి రోచనాః) అట్లే సర్వపదార్థములు నా సూర్యుని ప్రకాశమువలననే ప్రకాశితములగు చున్నవి. విద్వాంసు లాయాదిత్యునే సర్వలోకముల నాకర్షించువాడని యెరుగుదురు.

౩. మూడవ యర్థము:—(యుంజంతి) ఉపాసకులు సర్వావయవవృద్ధికి ముఖ్యహేతువగు ప్రాణమును ప్రాణాయామముతో ప్రీతిపూర్వకముగ పరమేశ్వరునియందు లగ్నము చేయుదురు. అందువలననే వారు మోక్ష మును బొంది సదానందమున నుందురు. ౧౬

మంత్రములోని పదములకు మూడర్థములు చెప్పుటకు దగిన ప్రమాణ ములు:—

యాస్కనిఘంటువున, 'తస్థుషః' శబ్దము మానవార్థమున గ్రహింప బడినది. అట్లే శతపథబ్రాహ్మణమున 'బ్రధ్న, అరుష' శబ్దములు ఆదిత్యుడను నర్థము దెలుపుచున్నవి. ఈ 'బ్రధ్న' శబ్దమున కర్థము యాస్కనిఘంటువున 'మహత్' అని యున్నది. ప్రశ్నోపనిషత్తునందు ఆదిత్యుడు 'ప్రాణ' శబ్దముచే చెప్పబడెను. కావున 'బ్రధ్న, అరుష' శబ్దములచే ప్రాణమును గ్రహింపనగును.

పరమేశ్వరుని మించిన గొప్ప పదార్థ మింకొకటిలేదు. కావున పైన జూపిన యాస్కనిఘంటు ప్రమాణము మంత్రముయొక్క ప్రథమార్థమున నుపయుక్తమగును. శతపథప్రమాణము ద్వితీయార్థమునందును, ప్రశ్నోపనిషత్ ప్రమాణము తృతీయార్థమునందు నుపయుక్తములగునని గ్రహింప వలెను.

యాస్కనిఘంటువునందు 'బభ్రు, అరుష' శబ్దములు 'అశ్వ' నామములందును పఠింపబడినవి. కాని, ఆయర్థ మీ మంత్రమున గ్రహింప దగదు. శతపథాదిగ్రంథవ్యాఖ్యానముల కది విరుద్ధమగును. మూలార్థము సంగతమును కాదు. ఒక శబ్దమున కనేకార్థము లుండవచ్చును. కాని, అర్థములన్నియు నొకే స్థలమున నుపయుక్తములు కావు. కావున భట్టమోక్షమూల్లర్ ఆంగ్లేయభాషలో నీ మంత్రమున కర్థము వ్రాయుచు పై పదమునకు 'అశ్వ' మని వ్రాసియున్నాడు. అది సరి కాదు. సాయణాచార్యు డీ మంత్రవ్యాఖ్యానమునందు ఆదిత్యుని గ్రహించియున్నాడు. ఒక యంశమున నీ వ్యాఖ్య సరియనియే చెప్ప వచ్చును. కాని, భట్టమోక్షమూల రీ యర్థము నెటనుండి గ్రహించెనో తెలియకున్నది. అతని కల్పనామాత్రమనియే చెప్పనగును. కావున ప్రామాణికము కాదు.

సం॥ ఇదానీ ముపాసనా కథం రీత్యా కర్తవ్యేతి లిఖ్యతే.

తత్ర శుద్ధ ఏకాంతేఽభీష్టే దేశే శుద్ధమానసః సమాహితో భూత్వా సర్వాణీంద్రియాణి మనశ్చైకాగ్రీకృత్య, సచ్చిదానందస్వరూప మంతర్యామిణం న్యాయకారిణం పరమాత్మానం సంచింత్య, తత్రాత్మానం నియోజ్య చ, తస్యైవ స్తుతిప్రార్థనానుష్ఠానే సమ్యక్ కృత్వోపాసనయా ఈశ్వరే పునఃపునః స్వాత్మానం సంలగయేత్.

అత్ర పతంజలిమహాముని నా స్వకృతసూత్రేషు వేదవ్యాసకృతభాష్యే చాయ మనుక్రమో యోగశాస్త్రే ప్రదర్శితః. తద్ యథా:—

"యోగశ్చిత్తవృత్తినిరోధః." ౧ యో. ౧—౨.

ఉపాసనాసమయే వ్యవహారసమయే వా, పరమేశ్వరా దతిరిక్తవిషయాత్ అధర్మవ్యవహారాచ్చ మనసో వృత్తిః సదైవ నిరుద్ధా రక్షణీయేతి. ౧

పూ. ఫ: నిరుద్ధా సతీ సా క్వావతిష్ఠతే?

ఉ. ప: ఇత్యత్రోచ్యతే.

"తదా ద్రష్టుః స్వరూపేఽవస్థానమ్." ౩ యో. ౧–౩.

యదా సర్వస్మాద్ వ్యవహారా న్మనోఽపయుధ్యతే, తదా అస్యోపాసకస్య మనో ద్రష్టుః సర్వజ్ఞస్య పరమేశ్వరస్య స్వరూపే స్థితిం లభతే," ౩

పూ. ప: యదా ఉపాసకో యోగీ ఉపాసనాం విహాయ సాంసారికవ్యవహారే ప్రవర్తతే, తదా సాంసారికజనవత్తస్యాపి, ప్రవృత్తిర్ భవత్యాహోస్విద్ విలక్షణా?

ఉ. ప: ఇత్యత్రాహ.

"వృత్తి సారూప్యమితరత్ర." ౩ యో. ౧–౪.

ఇతరత్ర సాంసారికవ్యవహారే ప్రవృత్తేఽప్యుపాసకస్య యోగినః శాంతా ధర్మారూఢా విద్యావిజ్ఞానప్రకాశా సత్యతత్వనిష్ఠా అతీవ తీవ్రా సాధారణ మనుష్య విలక్షణా అపూర్వైవ వృత్తిర్భవతీతి. నైవేదృశీ అనుపాసకానా మయోగినాం కదాచిద్ వృత్తిర్ జాయత ఇతి.

పూ. ప: కతి వృత్తయః సంతి? కథం నిరోద్ధవ్యాః?

ఉ. ప: ఇత్యత్రాహ—

"వృత్తయః పంచతయ్యః క్లిష్టాక్లిష్టాః," ౪ యో. ౧–౫.

"ప్రమాణవిపర్యయ వికల్పనిద్రాస్మృతయః." ౫ యో. ౧–౬.

"తత్ర ప్రత్యక్షానుమానాగమాః ప్రమాణాని." ౬ యో. ౧–౭.

"విపర్యయో మిథ్యాజ్ఞానమతత్ ప్రతిష్ఠమ్." ౭ యో. ౧–౮.

"శబ్దజ్ఞానానుపాతీ వస్తుశూన్యో వికల్పః." ౮ యో. ౧౯.

"అభావప్రత్యయాలంబనా వృత్తిర్ నిద్రా." ౯ యో. ౧–౧౦.

"అనుభూతవిషయా సంప్రమోషః స్మృతిః." ౧౦ యో. ౧–౧౧.

"అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః." ౧౧ యో. ౧–౧౨.

పూ. ప: ఉపాసనాయాః సిద్ధేః సహాయకారి పరమం సాధనం కిమస్తి?

ఉ. ప: ఇత్యత్రోచ్యతే, "ఈశ్వరప్రణిధానాద్వా." ౧౩ యో. ౧–౨౩.

భాష్యమ్:— ప్రణిధానాద్ భక్తివిశేషాదావర్జిత ఈశ్వర స్తమనుగృహ్ణా త్యభిధ్యానమాత్రేణ, తదభిధ్యానాదపి యోగిన ఆసన్నతమః సమాధిలాభః ఫలం చ భవతీతి. ౧౩

తె॥ ఉపాసన చేయవలసిన రీతి యిపుడిట ప్రవాయుచున్నాము. మనుజు లీశ్వరు నుపాసింపఁదలతురేని, తమ కోరిక కనుకూలమగు నేకాంతస్థలమున నాసీనులై మనస్సును శుద్ధ మొనర్చుకొనవలెను; ఆత్మను స్థిరపరుచుకొనవలెను. సర్వేంద్రియములను, మనస్సును సచ్చిదానందాది లక్షణయుక్తుడును, అంతర్యామి – సర్వవ్యాపకుఁడు – న్యాయకారియు నగు పరమేశ్వరుని వంకకు బాగుగ మరల్చి, లెస్సగ చాలోచింపవలెను; పరమేశ్వరునియందు తమ యాత్మలను నియోగింపవలెను. మరియు స్తుతి, ప్రార్థనోపాసనలను బలుమారుచేసి తమ యాత్మల నతనియందు లగ్నము చేయవలెను. పతంజలిమునికృత యోగశాస్త్రము, ఆ శాస్త్రగతసూత్రములకు వేద వ్యాసమునికృత భాష్యప్రమాణముల ననుసరించి, యుపాసించురీతి నిట ప్రవాయుచున్నాము.

(యోగశ్చిత్త....) ఉపాసించు సమయమున పరమేశ్వరునికంటె భిన్న ములగు విషయములనుండియు, వ్యవహారసమయమున అధార్మికములగు సర్వవ్యవహారములనుండియు తన మనోవృత్తి నెల్లప్పుడు నిరోధింపవలెను – అడ్డగింపవలెను. ఇట్లు చేయుటయే యోగము. ఇట్లే పరమేశ్వరు నుండి దూరమగుటయు, నతని యాజ్ఞలకు విరుద్ధముగ చెడుగులందు జిక్కువడుటయు వియోగ మనబడును. ౧

ప్రూ. ప: వెలుపలి వ్యవహారములనుండి వేరుచేసి వృత్తి స్థిర మొనర్చి నపు డది యెక్కడ స్థిరమగును?

ఉ. ప: (తదా ద్రష్టుః...) జలప్రవాహము నొకవైపున దృఢమగు నానకట్టతో నడ్డగించి నపు డది నిమ్నస్థలముంజేరి యట స్థిరమగును. అట్లే మనోవృత్తిని బాహ్యమునుండి యడ్డగించిన నపు డది సర్వజ్ఞుడైన పరమేశ్వరునియందు స్థిరమగును. ౨

ప్రూ. ప: ఉపాసకుడగు యోగి యుపాసనను విడిచి సాంసారిక వ్యవ హారములందు ప్రవృత్తుడైనపు డతని ప్రవృత్తి సాంసారిక పురుషులప్రవృత్తి వలె నుండునా? దానికి విలక్షణమున నుండునా?

ఉ. ప: (వృత్తిసామ్య మితరత్ర) ఉపాసకుడైన యోగి సాంసారిక వ్యవహారములందు ప్రవర్తించినపు డతని వృత్తి హర్షశోకములు లేనిదై యుత్సాహానందములతో గూడియుండును. సాంసారిక మనుజుని వృత్తి

యట్లుగాక హర్ష శోకములతోగూడి దుఃఖసాగరమున ముణకలు వేయు చుండును: ఉపాసము వృత్తి జ్ఞానరూప ప్రకాశమున వర్ధిల్లును. సాంసారికుని వృత్తి సతత మంధకారమున చిక్కువడుచుండును ౩

ప్ర. ప: వృత్తు లెన్ని? వాని నడ్డగించు నెట్లు?

ఉ. ప: (వృత్తయః....) సర్వజీవుల మనస్సులందును నైదువిధములగు వృత్తు లుత్పన్నములగును. అవియును క్లిష్టములు, అక్లిష్టములు నని రెండు విధములు. అక్లిష్టములన క్లేశము - కష్టములతో గూడినవి. అక్లిష్టములు = క్లేశరహితములు — శాంతములు. ఎవని వృత్తులు విషయాసక్తములై పరమేశ్వరోపాసనకు విముఖములో యవి యవిద్యాది క్లేశములతో గూడి యుండును ఉపాసకుని వృత్తులు క్లేశరహితములై శాంతములై యుండును. ౪

పంచవృత్తులు:—౧. ప్రమాణము. ౨. విపర్యయము. ౩. వికల్పము. ౪. నిద్ర. ౫. స్మృతి.

వాని విభాగములు - లక్షణములు—

౧. (తత్ర ప్రత్యక్షం) ప్రత్యక్షాది ప్రమాణవ్యాఖ్యానము వేదవిషయమునకు సంబంధించిన హోమప్రకరణమున నీ గ్రంథమునందే చూడుడు.

౨. (విపర్యయః) రెండవది విపర్యయ వృత్తి. దానివలన మిథ్యాజ్ఞానము కలుగును. ఉన్నది యున్నట్లు తెలిసికొనక విపరీతముగ తెలిసికొనుట. ఒక వస్తువు నింకొకటి యనుకొనుట విపర్యయము. ఉదాహరణమునకు - ముత్యపుచిప్పను వెండిచిప్ప యనుకొనుట విపర్యయము. ౩. (శబ్దజ్ఞానాను....) మూడవది వికల్పవృత్తి. శబ్దమువలన జ్ఞానము కలిగి వస్తువు లేకుండుట వికల్పమనబడును. వివేకము గలవాడుకూడ కొండొక జ్ఞానము వస్తుశూన్యమని యెరిగియు వ్యవహరించుచుండును. 'వేడినీటివలన నాచేయి కాలినది' అను వ్యవహారమెల్లరు చేయుదురు. వాస్తవమున నీరు చేతిని కాల్చదు. నీటియందున్న అగ్ని చేతిని కాల్చును. [ఈ వికల్పవృత్తి ప్రమాణము కాదు. ఈ జ్ఞానమునకు విషయము ఉండదు. నీరు చేతిని కాల్చదు గదా! కాల్చునది యగ్ని. కాని, వ్యవహారమున 'వేడినీరు చేతిని కాల్చును' అను ప్రయోగమున్నది. విపర్యయ వృత్తి — మిథ్యాజ్ఞానము యథార్థజ్ఞానము కలిగిన మీదట

నుండదు. వికల్ప మట్లుకాక యీ వృత్తి యెల్లపుడు నుండును. బుద్ధి మంతుడు కూడ నీరు దహింపజాలదని తెలిసియు 'వేడినీరు కాల్చును' అని వ్యవహరించును. కావున విపర్యయము, వికల్పము రెండును భిన్న వృత్తులని గ్రహింపవలెను.]

(౬) (అభావప్రత్యయా....) నాల్గవది నిద్రావృత్తి. జాగ్రత్, స్వప్న, వృత్తులు లేకుండుటకు కారణమగు నజ్ఞానమున కాశ్రయమిచ్చు వృత్తి నిద్ర యనబడును. ఈ నిద్రయు నొకవిధమగు వృత్తి-జ్ఞాన మగును. అందువలననే నిద్రించి లేచిన మనుజుడు 'నేను సుఖముగ నిద్రించితిని', నేను సుఖముగ నిద్రింప లేదు' అని స్మరించుచున్నాడు. నిద్రావృత్తితో ననుభవింపనినాడు నిద్రనుండి లేచినవానికి స్మృతి కలుగజాలదు. ౯

౫, (అనుభూత...) ఐదవవృత్తి స్మృతి. ఒక వస్తువునో లేక వ్యవహారమునో ప్రత్యక్షముగ జూచినపుడు చిత్తమున దాని సంస్కారమేర్పడును. ఆ సంస్కారమువలననే యీ విషయము నతడు మరువడు. మరువకుండుటకే 'అసంప్రమోషము' అనిపేరు. ఇదియే స్మృతివృత్తి. ౧౦

ఈ యైదు వృత్తులును దుష్టకార్యములనుండియు, ననీశ్వరపదార్థ ధ్యానమునుండియు దొలగించుట కుపాయములు.

(అభ్యాసవైరా....) ఈ యుపాసనా ప్రకరణమున ముందు వ్రాయు నట్లు అభ్యాస మొనర్పవలెను. చెడుకర్మములనుండియు, దోషముల నుండియు వేరుగ నుండవలెను – ఇదియే వైరాగ్యము, ఈ యభ్యాస వైరాగ్యము లనెడి రెండుపాయముల మూలమున పైన వర్ణించిన యైదు వృత్తులను నిరోధించి, వాని నుపాసనా యోగమున వర్తించునట్లు చేయ వలెను. ౧౧

ప్రూ. ప: ఆ యుపాసన సిద్ధించుటకు పరమసాధన మెద్ది?

ఉ. ప: (ఈశ్వరప్రణిధానాద్ వా) ఈశ్వరునియందు విశేషభక్తి కలి గినమీదట నతని కృపవలన మనస్సేకాగ్రమగును. మనుష్యుడు సమాధి యోగము శీఘ్రముగ ప్రాప్తించును. ౧౨

సం॥ అథ ప్రధానపురుషవ్యతిరిక్తః కోఽయమీశ్వరో నామేతి?

"క్లేశకర్మవిపాకాశయైరపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః," ౧౩

యో. పా. ౧–౨౪.

భాష్యమ్;—అవిద్యాదయః క్లేశాః, కుశలాకుశలాని కర్మాణి, తత్ ఫలం విపాకః, తదనుగుణా వాసనా ఆశయాః, తే చ మనసి వర్తమానాః పురుషే వ్యపదిశ్యంతే. స హి తత్ఫలస్య భోక్తేతి. యథా జయః పరాజయో వా యోద్ధృషు వర్తమానః స్వామిని వ్యపదిశ్యతే. యో హ్యనేన భోగేన పరామృష్టః స పురుషవిశేష ఈశ్వరః.

కైవల్యం ప్రాప్తా స్తర్హి సంతి చ బహవః కేవలినః. తే హి త్రీణి బంధనాని ఛిత్వా కైవల్యం ప్రాప్తాః. ఈశ్వరస్య చ తత్సంబంధో నభూతో నభావీ. యథా ముక్తస్య పూర్వా బంధకోటిః ప్రజ్ఞాయతే, నైవ మీశ్వరస్య. యథా వా ప్రకృతిలీనస్యోత్తరా బంధకోటిః సంభావ్యతే, నైవ మీశ్వరస్య. స తు సదైవ ముక్తః సదైవేశ్వర ఇతి.

యోఽసౌ ప్రకృష్టసత్త్వోపాదానా దీశ్వరస్య శాశ్వతిక ఉత్కర్షః స కిం సనిమిత్త ఆహోస్విన్నిర్నిమిత్త ఇతి? తస్య శాస్త్రం నిమిత్తమ్. శాస్త్రం పునః కిం నిమిత్తమ్? ప్రకృష్టసత్వ నిమిత్తమ్. ఏతయోః శాస్త్రోత్కర్షయో రీశ్వరసత్వే వర్తమానయో రనాదిః సంబంధః. ఏతస్మా దేతద్ భవతి సదైవేశ్వరః సదైవ ముక్త ఇతి. తచ్చ తస్య ఐశ్వర్యం నామ్యాతిశయి వినిర్ముక్తం, న తావదైశ్వర్యాంతరేణ తదతిశయ్యతే. యదేవాతిశయి స్యాత్తదేవ తత్ స్యాత్తస్మాద్యత్ర కాష్ఠా ప్రాప్తిరైశ్వర్యస్య స ఈశ్వరః. న చ తత్సమానమైశ్వర్యమస్తి. కస్మాత్? ద్వయోస్తుల్యయోరేకస్మిన్ యుగపత్ కామిదేఽర్థే నవ మిదమస్తు పురాణ మిద మస్త్వితి, ఏకస్య సిద్ధా మితరస్య ప్రాకామ్య విఘాతాదూనత్వం ప్రసక్తమ్. ద్వయోశ్చ తుల్యయోర్ యుగపత్ కామితార్థప్రాప్తిర్ నాస్తి. అర్థస్య విరుద్ధత్వాత్;. తస్మాద్యస్య సామ్యాతిశయ వినిర్ముక్తమైశ్వర్యం స ఈశ్వరః స చ పురుష విశేష ఇతి. ౧౩

కించ:—"తత్ర నిరతిశయం సర్వజ్ఞ బీజమ్." ౧౪

యో. పా. ౧౫-౧.

భా:—యదిద మతీతానాగతప్రత్యుత్పన్నప్రత్యేకసముచ్చయాతీంద్రియ గ్రహణమల్పం బహ్వతి సర్వజ్ఞబీజ మేతద్ వివర్ధమానం యత్ర నిరతిశయం స సర్వజ్ఞః. అస్తి కాష్ఠా ప్రాప్తిః సర్వజ్ఞ బీజస్య, సాతిశయత్వాత్ పరిమాణ వదితి. యత్ర కాష్ఠా ప్రాప్తిర్ జ్ఞానస్య స సర్వజ్ఞః. స చ పురుష విశేష ఇతి. సామాన్యమాత్రోపసంహారే కృతోపక్షయ మనుమానం న విశేషప్రతిపత్తౌ సమర్థమితి తస్య సంజ్ఞాదివిశేషప్రతిపత్తిరాగమతః పర్య

న్వేష్యా. తస్యాత్మానుగ్రహాభావేపి భూతానుగ్రహః ప్రయోజనం. జ్ఞాన భర్మోపదేశేన కల్ప ప్రలయమహాప్రలయేషు సంసారిణః పురుషా నుద్ధ రిష్యామీతి. తథా చోక్తమ్. — "ఆదివిద్వా న్నిర్మాణచిత్తమధిష్ఠాయ కారుణ్యాద్ భగవాన్ పరమర్షి రాసురయే జిజ్ఞాసమానాయ తంత్రం ప్రోవా చేతి." ౧౪

"స ఏష పూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్ " ౧౫

యోగ. ౧–౨౬.

భా:—పూర్వే హి గురవః కాలేనావచ్ఛేద్యంతే. యత్రావచ్ఛేదార్థేన కాలో నోపావర్తతే స ఏష పూర్వేషామపి గురుః. యథాఽస్య సర్గస్యాదౌ ప్రకర్షగత్యా సిద్ధః. తథాతిక్రాంతసర్గాదిష్వపి ప్రత్యేతవ్యః. ౧౫

"తస్య వాచకః ప్రణవః." ౧౬ యో. ౧–౨౭.

భా:—వాచ్య ఈశ్వరః ప్రణవస్య. కిమస్య సంకేతకృతం వాచ్యవాచ కత్వ మథ ప్రదీపప్రకాశవదవస్థితమితి? స్థితోఽస్య వాచ్యస్య వాచకేన సహ సంబంధః. సంకేత స్త్వీశ్వరస్య స్థితమేవార్థమభినయతి. యథావ స్థితః పితాపుత్రయోః సంబంధః సంకేతేనావద్యోత్యతే 'అయమస్య పితా' 'అయమస్య పుత్ర' ఇతి. సర్గాంతరేష్వపి వాచ్యవాచకశక్త్యపేక్ష స్తథైవ సంకేతః క్రియతే. సంప్రతిపత్తి నిత్యతయా నిత్యః శబ్దార్థసంబంధ ఇత్యా గమినః ప్రతిజానతే. ౧౬

విజ్ఞాతవాచ్యవాచకస్య యోగినః—

"తజ్జప స్తదర్థభావనమ్ " ౧౭ యో. ౧–౨౮.

భా:—ప్రణవస్య జపః ప్రణవాభిధేయస్య చేశ్వరస్య భావనా. తదస్య యోగినః ప్రణవం జపతః ప్రణవార్థం చ భావయత శ్చిత్తమేకాగ్రం సంప ద్యతే. తథా చోక్తమ్:— "స్వాధ్యాయాద్ యోగమాసీత, యోగాత్ స్వాధ్యాయ మామనేత్. స్వాధ్యాయయోగసంపత్త్యా పరమాత్మా ప్రకాశతే" ౧౭

తె॥ యోగదర్శన ప్రమాణముతో జీవప్రకృతులకు భిన్నుడైన పరమేశ్వరుని లక్షణము చెప్పబడుచున్నది.

(క్లేశకర్మ...) ఈ ప్రకరణమున నింతకుపూర్వము వర్ణించిన యవిద్యాది క్లేశములతోను, శుభాశుభకర్మములతోను, నట్టి కర్మఫలములతోను, వా ర్మఫలానుకూలములగు వాసనలతోను సెన్నటి సంబంధములేని పురుషవిశేషు డీశ్వరుడనబడును. ఈ క్లేశకర్మాదులలో జీవున కొకవిధ మగు సంబంధముండును. క్లేశకర్మాదులు చిత్తమునం దుండును. కాని, వీనివలన గలుగు ఫలములను జీవుడే యనుభవించును. కావున వీనితో జీవునకే సంబంధమున్నట్లు వ్యవహరింపబడును. లోకమున జయముకానీ, పరాజయముకానీ వాస్తవమున యోధులకు గలుగును. కాని, జయ పరాజయములు రాజునకు జెందినవిగా నెంచబడును, అతడే జయపరా జయ ఫలము ననుభవించును.

ముక్తులును, ప్రకృతిబద్ధులు నగు జీవులతో నాయవస్థం దున్నంత కాలము క్లేశాదులకు సంబంధముండని విషయము వాస్తవమే. కాని, పరమాత్మతో క్లేశాదులకెన్నడు – భూతభవిష్యద్వర్తమానములను, త్రికా లములందును సంబంధ ముండదు. ఇయ్యదియే జీవాత్మలకంటె పరమే శ్వరునియందుగల విశేషము - అతడెల్లపుడు నీశ్వరుడే. ఎల్లప్పుడు ముక్తుడే. అనాదికాలమునుండియు నీశ్వరుని జ్ఞానరూపమగు వేదములు నా పరమే శ్వరు నైశ్వర్యమును వర్ణించుచు వచ్చుచున్నవి. పరమేశ్వరుని ఐశ్వర్య మునకు మించిన యైశ్వర్య మింకొకటి లేదు. అతనికి సమానుడును లేడు. పరమేశ్వరుని ఐశ్వర్యమునకు మించిన యైశ్వర్యవంతు డింకొక డుండునేని యతడే పరమేశ్వరు డగును. కావున నెట నైశ్వర్యమునకు పరాకాష్ఠయో యతడే యీశ్వరుడు. ఈశ్వరుని ఐశ్వర్యమునకు సమాన మగు నైశ్వర్యముగల వా డింకొక డుండు పక్షమున నీశ్వరు లిరువురగు దురు. అట్లు సమానైశ్వర్యములు గల యీశ్వరు లిరువురైనపు డా యిరువురిలో నొకరొక వస్తువీక్షణమునే నశింపవలెనని కోరుననుకొనుడు. ఆప్పుడా యిరువురి కోరికలలో నెవరికోరిక నెరవేరును? ఎవరికోరిక నెరవేరదు. అట్టియెడ నా యిరువురును నీశ్వరులు కాజాలరు. ఇరువురి కోరికలొకే లక్షణమున నెరవేరవీలులేదు. ఆ కోరికలు పరస్పర విరుద్ధ ములు. కావున నెవని యైశ్వర్యమునకు మించిన యైశ్వర్యము కానీ, సమానమగు నైశ్వర్యము కానీ మరియొకటి లేదో యట్టివాడే యీశ్వరు డని యంగీకరింపవలెను. వాడే పురుషవిశేషుడు.

(తత్ర నిరతిశయం సర్వజ్ఞబీజమ్) భూతభవిష్యద్వర్తమానకాలమునకు చెందిన యతీంద్రియపదార్థముల జ్ఞానమే కొంచెమున్నను అది సర్వజ్ఞతకు కారణమన నగును. ఆ సర్వజ్ఞత యెవనియందు పరాకాష్ఠనందుచున్నదో యతడే పరమేశ్వరుడు. మనుష్యున కింద్రియగోచర పదార్థముల జ్ఞాన ముతోపాటు అతీంద్రియ పదార్థముల జ్ఞానముకూడ కలుగుచున్నది. ఈ యతీంద్రియ పదార్థజ్ఞాన మొకనిలో నొకింతయు, నింకొకనిలో నింకొ కింతయు నుండును. మానవులలో నుండు నీ జ్ఞానము సమానము కాదు. ఒకనిలో నెక్కువ, యింకొకనిలో తక్కువ యుండుట లోక విదితము. ఇట్టి జ్ఞానము సాతిశయము — హెచ్చుతగ్గులు కలది యని వ్యవహరింతురు. ఎవనిలోను నీ యతీంద్రియజ్ఞానము పూర్ణతను బొందలేదని భావము; కానీ, యిది యెట పూర్ణత నొందునో యా పదార్థమే పరమేశ్వరుడు. అందువలననే పరమేశ్వరుడు సర్వజ్ఞుడనబడుచున్నాడు. అతనిలో నున్న యతీంద్రియజ్ఞానము నిరతిశయము — పూర్ణము. లోకమున చిన్న, పెద్ద వస్తువు లనేకములున్నవి. వానిలో నుండు పరిమాణము సాతిశయము - హెచ్చుతగ్గులు కలిగియుండును. ఆ పరిమాణము ఆకాశాది విభుపదార్థ ములలో నిరతిశయముగ నుండును — దానికి మించిన పరిమాణ మింకొక యెడ నుండదు — ఉపర్యుక్త వివరణమును బట్టియు, ఉదాహరణములను బట్టియు నిరతిశయసర్వజ్ఞత్వాదిగుణములు గల పదార్థ మొండు కలదనియే యూహింపనగును; కాని, యట్టి పదార్థమునకు పరమేశ్వరుడు, ఈశ్వ రుడు, బ్రహ్మము మున్నగు నామములు వేదాదిశాస్త్రములవలన సిద్ధించు చున్నవి. ఈ ప్రపంచము నుత్పన్న మొనర్చుటలో పరమేశ్వరునకు ప్రయోజనమేమియు లేదు. కల్పమునందు, ప్రళయమునందు, మహా ప్రళయమునందును జ్ఞానము, ధర్మము నుపదేశించి ప్రాణుల నుద్ధరించుటయే యీ సృష్టికి ప్రయోజనము. ఆదివిద్వాంసుడు, పరమదయాళువు నగు పరమేశ్వరుడు జీవులకు వేదశాస్త్రముల నుపదేశించియు నెంతో యను గ్రహించియున్నాడు. ౧౪

(స ఏష పూర్వేషామపి) పూర్వపు గురువుల కాలమును నిర్ణయింప వీలగును. వా రెంతకాలముక్రిందట బుట్టిరో, యెన్ని వర్షములు జీవిం చిరో, యెన్నడు పరమపదము నందిరో తెలియనగును, కాని, పరమే శ్వరుడు కాలమునకు కట్టువడడు. అతడింతకాలమునాటివాడు; ఇంత

కాలమునకు తరువాత నతడుండడు అని నిర్ణయింప నేరికిని తరము కాదు. కావున నతడు పూర్వగురువులకును గురువు; ఆది గురువు. పరమేశ్వరుడీ సృష్టికి పూర్వమున నెట్లుండెనో యట్లే పూర్వపు సృష్టులకును పూర్వమున నున్నాడని యెరుంగవలెను కావున నాది గురువులకును నతడాది గురువు. ౧౫

(తస్యవాచకః ప్రణవః) 'ఓఒమ్' కార మీశ్వరునకు వాచకము—ఈశ్వరుని నిజనామము. దీపమునకు ప్రకాశముతో నిత్యసంబంధముండునట్లు పరమేశ్వరునకు దననామమైన 'ఓమ్'తో నట్లే నిత్యసంబంధమున్నది. సర్గాంతరములలో గూడ నీ నామమే పరమేశ్వరునకుండును. 'ఈ నామమున కిది యర్థము, ఈ యర్థము - వస్తువున కిది నామము' అను సంకేతము పద పదార్థములకు గల సంబంధమును మాత్రమే తెలుపును. పితాపుత్రులకు గల సంబంధము—స్థిరము—నియతము. కాని, 'ఇతడు పిత, ఇతడు పుత్రుడు' అను సంకేతము పితాపుత్రులకున్న సంబంధమును మాత్రమే తెలుపును. మహాప్రలయమున, శబ్దముకూడ తన వాచక శక్తితోబాటు ప్రధానము—మూలప్రకృతియందు లీనమైనను సృష్టిసమయమున మరల తన వాచకశక్తితోబాటు శబ్ద ముదయించును. సంకేతము ద్వారమున దాని యర్థము మాత్రము ప్రకాశితమగును. ఈ దృష్టితోనే సదృశవ్యవహారము నిత్యమగుటవలన శాస్త్రజ్ఞులు విద్వాంసులు శబ్దార్థ సంబంధమును గూడ నిత్యమని యెంచుచున్నారు. ౧౬

(తజ్జపస్తదర్థ...) 'ఓఒమ్' పదము, దాని యర్థము నెరిగిన యోగి, ఓంకారమును జపించుచు—మాటిమాటికి మనస్సున పదమునుచ్చరించుచు, దానికి అర్థము—వాచ్యము నగు పరమేశ్వరుని సతతము చింతన—ధ్యానము చేయవలెను. అందువలన నతని చిత్త మేకాగ్రమగును. 'స్వాధ్యాయానంతరమున యోగ మొనర్పవలెను—యోగానంతరము స్వాధ్యాయము నభ్యసింపవలెను. స్వాధ్యాయ, యోగసిద్ధులవలన పరమేశ్వరుడు సాక్షాత్కరించును' అనియు చెప్పబడినది. ౧౬

సం॥ కించాస్య భవతి?

"తతః ప్రత్యక్ చేతనాధిగమోఽప్యంతరాయాభావశ్చ." ౧౭

భా:—యే తావదంతరాయా వ్యాధిప్రభృతయస్తే తావదీశ్వరప్రణిధానా న్నభవంతి. స్వరూపదర్శనమప్యస్య భవతి. యథేశ్వరః పురుషః శుద్ధః ప్రసన్నః కేవలోఽనుపసర్గః, తథాఽయమపి బుద్ధేః ప్రతిసంవేదీ యః పురుష ఇత్యేవ మధిగచ్ఛతి. ౧౮

అథ కేఽంతరాయా యే చిత్తస్య విక్షేపకాఃఽ కే పునస్తే కియంతో వేతిఽ

వ్యాధి స్త్యాన సంశయ ప్రమాదాలస్యావిరతి భ్రాంతి దర్శనాలబ్ధభూమి కత్వానవస్థితత్వాని చిత్తవిక్షేపాస్తేఽంతరాయాఃఽ ౧౯ యో. ౧–౩౦,

భా:—నవ-అంతరాయా శ్చిత్తస్య విక్షేపాఃఽ సహైతే చిత్తవృత్తిభిర్ భవంతి; ఏతేషా మభావే నభవంతి పూర్వోక్తా శ్చిత్తవృత్తయఃఽ. వ్యాధిర్ ధాతురసకరణవైషమ్యమ్. స్త్యాన మకర్మణ్యతా చిత్తస్య. సంశయ ఉభయ కోటిస్పృక్ విజ్ఞానం – స్యాదిదమేవం నైవ స్యాదితి. ప్రమాదఃఽ సమాధి సాధనానా మభావనమ్. ఆలస్యం కాయస్య చిత్తస్య చ గురుత్వా దప్రవృత్తిఃఽ. అవిరతి శ్చిత్తస్య విషయసంప్రయోగాత్మా గర్ధఃఽ. భ్రాంతిదర్శనం విపర్యయజ్ఞానమ్. అలబ్ధభూమికత్వం సమాధిభూమే రలాభఃఽ. అనవ స్థితత్వం యల్లబ్ధాయాం భూమౌ చిత్తస్యాప్రతిష్ఠా, సమాధిప్రతిలంభే హి సతి తదవస్థితం స్యాదితి. ఏతే చిత్తవిక్షేపా నవ, యోగమలా యోగ ప్రతిపక్షా యోగాంతరాయా ఇత్యభిధీయంతేఽ. ౧౯

"దుఃఖదౌర్మనస్యాంగమేజయత్వ శ్వాసప్రశ్వాసా విక్షేప సహభువఃఽ." ౨౦
యో. ౧–౩౧.

భా:—దుఃఖమాధ్యాత్మికం, ఆధిభౌతికం, ఆధిదైవికం చ. యేనాభి హతాఃఽ ప్రాణిన స్తదుపఘాతాయ ప్రయతంతే తద్దుఃఖమ్. దౌర్మనస్యమ్– ఇచ్ఛాభిఘాతాచ్చేతసఃఽ సంక్షోభఃఽ. యదంగాన్యేజయతి కంపయతి తదంగ మేజయత్వమ్. ప్రాణో యద్ బాహ్యం వాయు మాచామతి స శ్వాసఃఽ. యత్ కౌష్ఠ్యం వాయుం నిస్సారయతి స ప్రశ్వాసఃఽ. (ఏతే) విక్షేప సహ భువఃఽ. విక్షిప్తచిత్తస్యైతే భవంతి; సమాహితచిత్తస్యైతే నభవంతి. ౨౦

అథైతే విక్షేపాఃఽ సమాధిప్రతిపక్ష స్తాభ్యమేవఅభ్యాసవైరాగ్యాభ్యాం నిరో ద్ధవ్యాఃఽ. తత్రాభ్యాసస్య విషయముపసంహర న్నిదమాహ—

"తత్ప్రతిషేధార్థ మేకతత్త్వాభ్యాసఃఽ." ౨౧ యో. ౧–౩౨.

ధా:—విక్షేపప్రతిషేధార్థమేక తత్త్వావలంబనం చిత్తమభ్యసేత్, యస్య తు ప్రత్యర్థనియతం ప్రత్యయమాత్రం క్షణికం చ చిత్తం తస్య సర్వమేవ చిత్తమేకాగ్రం నాస్త్యేవ విక్షిప్తమ్. యది పునరిదం సర్వతః ప్రత్యాహృత్యైకస్మిన్నర్థే సమాధీయతే, తదా భవత్యేకాగ్రమిత్యతో న ప్రత్యర్థ నియతమ్. యోఒపి సదృశప్రత్యయప్రవాహేణ చిత్తమేకాగ్రం మన్యతే, తన్నైకాగ్రతా ప్రవాహచిత్తస్య ధర్మః తదైకం నాస్తి ప్రవాహచిత్తం క్షణి కత్వాత్. అథ ప్రవాహంశానైవ ప్రత్యయస్య ధర్మః స సర్వః సదృశ ప్రత్యయప్రవాహీ వా విసదృశప్రత్యయప్రవాహీ వా:, ప్రత్యర్థనియతత్వా దేకాగ్ర ఏవేతి విక్షిప్తచిత్తానుపపత్తిః, తస్మాదేకమనేకార్థమవస్థితం చిత్త మితి. యది చ చిత్తైనై కేనాన్వితాః స్వభావభిన్నాః ప్రత్యయా జాయేరన్, కథమన్యప్రత్యయదృష్టస్యాన్యః స్మర్తాభవేత్? కథంచిత్ సమాధీయమాన మప్యేతద్ గోమయపాయసీయం న్యాయమాక్షిపతి, కించ, స్వాత్మాను భవాపహ్నవశ్చిత్తస్యాన్యత్వే ప్రాప్నోతి. కథమ్? యదహమద్రాక్షం తత్ స్పృశామి, యచ్చాస్పార్క్షం తత్ పశ్యామీత్యహమితి ప్రత్యయః. (సర్వస్య ప్రత్యయస్య భేదే సతి ప్రత్యయిన్యభేదేనోపస్థితః, ఏకప్రత్యయ విషయోఒయమభేదాత్మా అహమితిప్రత్యయః) కథమత్యంతభిన్నేషు చిత్తేషు వర్తమానః సామాన్యమేకం ప్రత్యయిన మాక్షయేత్? స్వాను భవగ్రాహ్యాశ్చాయ మభేదాత్మాఒహమితిప్రత్యయః. న చ ప్రత్యక్షస్య మాహాత్మ్యం ప్రమాణాంతరేణాభిభూయతే. ప్రమాణాంతరం చ ప్రత్యక్ష బలేనైవ వ్యవహారం లభతే. తస్మాదేకమనేకార్థమవస్థితం చిత్తమ్. ౨౧

తె॥ ఈశ్వరోపాసనకు ఫలము.

(తతః ప్రత్యక్) ఈశ్వరోపాసనవలన నతని యనుగ్రహము ప్రాప్త మగును. అందువలన వ్యాధి మున్నగు విఘ్నములు యోగమున సంభ వింపవు. ఆ విఘ్నములు ముందు వర్ణింపబడును. బుద్ధివృత్తుల ననుసరించి యనుభవించు జీవాత్మునకు నుపాసనవలన శుద్ధమైన, ప్రసన్నమైన, శరీరా దులతో సంబంధములేని వాస్తవికమగు తన స్వరూపము సాక్షాత్కరించును. ఈ నిజస్వరూప దర్శనమే పరమాత్మ దర్శనమునకును హేతు వగును. ౧౮

చిత్తవిక్షేపమునకు కారణములగు విఘ్నముల విశేషత, వాని సంఖ్యయు నిట వర్ణించుచున్నాడు.

(వ్యాధిస్త్యాన ...) యోగి చిత్తమునకు విక్షేపమును గలిగించు విఘ్నములు తొమ్మిది; ఇయ్యవి చిత్తవృత్తులతో గూడియుండును. చిత్తమున విక్షేపము గలిగించు నియ్యవి లేనినాడు చిత్తవృత్తులును నుండవు. ౧. (వ్యాధిః) జ్వరాది రోగములు, ధాతువులు, రసములు, ఇంద్రియములు నను వానిలో వైషమ్యమేర్పడుటచే గలుగును. ౨. (స్త్యానమ్) అకర్మణ్యత) — కార్యమొనర్చు యోగ్యత లేకుండుట. ౩. (సంశయః) ఇట్లు కాగలుగునా? లేదా? అను ద్వివిధత. ౪. (ప్రమాదః) సమాధిసాధనముల ననుష్ఠించుటకు ప్రయత్నముకాని, ఆలోచనకాని చేయకుండుట. ౫. (ఆలస్యం) శరీరాంతఃకరణముల గురుత్వమువలన విశ్రాంతి దీసికొను నిచ్ఛతో పురుషార్థము జేయకుండుట. ౬. (అవిరతిః) చిత్తమున విషయతృష్ణ కలిగియుండుట. ౭. (భ్రాంతిదర్శనం) విపరీత జ్ఞానము — జడమును చేతనమనియు, చేతనమును జడమనియు నెంచుట. ఈశ్వరుడు కానిదాని నీశ్వరుడని భావించి పూజించుట. ౮. (అలబ్ధ భూమికత్వం) సమాధి లభింపకుండుట. ౯. (అనవస్థితత్వం) సమాధి లభించినను చిత్తము స్థిరము కాకుండుట — ధ్యేయప్రాప్తి కాకముందే సమాధిభంగమగుట. కావున సమాధి ప్రాప్తించినను ధ్యేయప్రాప్తికలుగు వరకు నది భంగము కాకుండునట్లు యత్నింపవలెను. ఈ చిత్తవిక్షేపములు యోగమలములనియు, యోగశత్రువులనియు నెంచబడును. ఉపాసనా యోగమునకు విఘ్నములని భావము. ౧౯

(దుఃఖదౌర్మనస్యం) ౧. (దుఃఖం) ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికమునని దుఃఖములు మువ్విధములు. (౧. ఆధ్యాత్మిక దుఃఖములు — రోగాదులవలన శరీరమున గలుగు పీడలు; కామాదుల మూలమున మనస్సున నేర్పడు దుఃఖములు. ౨. ఆధిభౌతికములు:— వ్యాఘ్రాదిప్రాణులవలన నేర్పడు దుఃఖములు. ౩. ఆధిదైవికములు:— అతివృష్టి, అనావృష్టి, భూకంపము మున్నగువానిచే గలుగు దుఃఖములు.) ఈ మువ్విధములగు దుఃఖములచే బీడింపబడువాడు వాని వినాశమునకు యత్నించును. ౨. (దౌర్మనస్యం) కోరిక నెరవేరనపుడు మనస్సులో గలుగు క్షోభ. ౩. (అంగమేజయత్వమ్) శరీరావయవములు కంపించుట. ౪. (శ్వాసః) బాహ్యవాయువును కోరిక లేకున్నను లోపలికి తీసికొను ప్రాణము. ౫. (ప్రశ్వాసః) కోరిక లేకున్నను లోపలివాయువును బయ

టికి పంపుప్రాణము. ఇవియన్నియు విక్షేపములతోబాటు కలుగుచుండును — పూర్వము వ్రాసిన విక్షేపములు కలిగినపు డీయవస్థలేర్పడును. సమాహితచిత్తుడైన పురుషున కీయవస్థలుండవని భావము.

సమాధికి శత్రువులైన యీశత్రువులను అభ్యాసవైరాగ్యముల మూలమున నడ్డగింపవలెను. కావున నభ్యాసమననేమో వర్ణించుచున్నాము. (తత్ ప్రతిషేధార్థమేకతత్త్వాభ్యాసః) ఈ విక్షేపములు కలుగకుండుటకై ఏకతత్వమగు నీశ్వరునియందు చిత్తమును లగ్నమొనర్చుట కభ్యాసము చేయవలెను. ఆ విఘ్నములను నశింపజేయుట కిదియే వజ్రగూపశస్త్రము. కావున మానవులెల్లరు ప్రేమభావముతో బాగుగ పరమేశ్వరునుపాసించుటకు సతతము ప్రయత్నింపవలెను. దానివలన సర్వవిఘ్నములు దూరములగును.

(క) చిత్తము ఋణికమని యెంచువారి పక్షమున నీదోషము జూపనగును. ఈ సిద్ధాంతము నంగీకరింతుమేని సమాధివిక్షిప్తావస్థలలో భేదముండదు. అనేక విషయములనుండి వేరుచేసి చిత్తము నొక విషయమునందు స్థిరపరుచుట యేకాగ్రత యనబడును. కాని, ఋణికచిత్తవాదమున ప్రతివిషయజ్ఞానమున కొక చిత్తము చొప్పున నెన్ని విషయముల జ్ఞానములు కలుగునో యన్ని చిత్తములు వేరువేరుగ నుండును. కావున ప్రతిచిత్తము తన తన విషయమున నేకాగ్రమై యుండును. చిత్తము ఋణికము — ఋణకాలముండునది — కావున నది యన్యవిషయమును గ్రహింపనేరదు — ఏ చిత్తమే విషయమును గ్రహించునో యందది యేకాగ్రమే యగును — కావున వారికి విక్షిప్తావస్థ యనుటయే పొసగదు. వాస్తవమున విక్షిప్తావస్థయే ఋణికచిత్తవాదుల యేకాగ్రత యననగును. అయ్యది యోగుల కభీష్టముకాదు. పైన చెప్పబడిన యేకాగ్రకాలఋణమంగీకరింతుమేని ఋణికచిత్తవాదుల చిత్తము ఋణికము' అను వాదము ఖండితమగును.

పూ. ప: కొంతసమయమువరకు నిరంతరముగనుండు సమానజ్ఞానముల ప్రవాహమే చిత్తైకాగ్రత యని యెంచవచ్చును. ఉదా:—ఒక మనుజుని కాలిలో ముల్లు గ్రుచ్చుకొనినదనుకొనుడు. అతనికి కొంతకాలమువరకు బాధ యెడతెగకుండ కలుగును. ఆ బాధను తెలుపు జ్ఞానమొక్కటికాదు.

నానా జ్ఞానములు – ఒకే విధమగు బాధను దెలుపు జ్ఞానము లనేకములని భావము. ఎంతతడవు బాధ తెలియునో యంతతడవు అనేక చిత్తము లుదయించునని అభిప్రాయము – చిత్తము లనేకములైనను వానిలో సాదృశ్యముండును – సదృశజ్ఞానప్రవాహము నడుచుచున్నదని యర్థము. కావున మేమిట్టియెడ చిత్తైకాగ్రతను దెలుపుట కిది చక్కని దృష్టాంత మని చెప్పదుము. పరమాత్మయందును చిత్తమును లగ్నముచేయుటలో నీయవస్థ తెలియనగును.

ఉ. ప: ఇట నేకాగ్రత దేని ధర్మము? అని మా ప్రశ్న. ఆ యేకాగ్రత, ఏ యేకచిత్తమున సమానజ్ఞానప్రవాహ మేర్పడుచున్నదో దాని ధర్మమా? అట్లంగీకరింతువేని యపుడది మా పక్షమే యగును. నీ పక్షమున నట్టి నిత్యచిత్తము లేదుగదా! చిత్తము క్షణికమై పురుషుణమున నది లేనపుడు అనేక సదృశజ్ఞానములం దెట్లు కలుగును?

పూ. ప: మా సిద్ధాంతముననుసరించి సదృశజ్ఞానప్రవాహము నడుచు సమయమున గల యేకాగ్రత యా ప్రవాహమునవచ్చు ప్రతిజ్ఞానము యొక్కయు ధర్మమగును.

ఉ. ప: ఈ సిద్ధాంతముకూడ సరికాదు. నీపు చెప్పినదంగీకరింతుమేని, ఆ జ్ఞానములు సమానములైనను, లేక సమానములు కాకున్నను రెండవవస్థలందును ప్రతిజ్ఞానము క్షణికము. కావున తన తన విషయమున నియతమగును. భేదమేమియు నుండదు. ఇట్లెల్లపుడు నేకాగ్రతయే సిద్ధించును. విక్షిప్తావస్థ కసలు తావే యుండదు. కావున చిత్త మొక్కటియై యనేక విషయములు గలవని యంగీకరించినపుడే యేకాగ్రత సిద్ధించును. ఒక్క చిత్తము నానా విషయములందు చిక్కుకొనక వానిని విడిచి కొండొక విషయమున స్థిరమై యుండుటయే యేకాగ్రత యగును.

(ఖ) చిత్తము క్షణికమగునెడల పూర్వమెరిగిన వస్తువు మరల స్మరింప నవుకాదు. ఏ వస్తువు నే చిత్త మనుభవించెనో – ఎరిగెనో – యా చిత్త మప్పుడే నశించినది కదా! దానితోబాటు దాని యనుభవముకూడ నశించును. ఇప్పుడా వస్తువును స్మరియించు చిత్తము క్రొత్తది – మరి యొకటి – అది పూర్వచిత్త మనుభవించిన దాని నెట్లు స్మరియింపగలదు? ఒకని యనుభవమును మరియొకడు స్మరియించుట నియమవిరుద్ధమగును – కావున స్మరింపలేడు.

(గ) ఇచ్ఛే యొక చిత్తము ద్వారమున చేసిన కర్మముల ఫలములను మరియొ చిత్తముతో ననుభవించుటయు బొసగదు. చిత్తము ఋణిక మని యంగీకరించినచో కర్మఫలవ్యవస్థయు నేర్పడదు — నశించును. కావున ఋణికచిత్తవాది తన సిద్ధాంతమునే యుక్తితోను బోషించుకొన జాలడు. ఒక పురుషునికి గలుగు జ్ఞానములలో ప్రతిజ్ఞానమునకు వేరు వేరు చిత్తములు లేవనియు, నొకే చిత్తముతో ననేక జ్ఞానములు కలుగు చున్నవనియు చెప్పుటలో ప్రతి పురుషుడు తన యనుభవమును సాక్షిగా చెప్పును; [1] 'దేనిని నేను చూచితినో దానినే నేను స్పృశించుచున్నాను.' 'దేనిని నేను స్పృశించితినో దానినే నేను చూచుచున్నాను.' ఈ భిన్నానుభవములలో 'నేను' అనుదాని కాశ్రయ మొక్కటియే. ఈ యనుభవ మెల్లరకును ప్రత్యక్షమే. ఈ ప్రత్యక్షమునే యితర ప్రమాణముకూడ బోధింప - కాదన - జాలదు. ప్రత్యక్షప్రమాణసహాయము తోనే యితర ప్రమాణములు ప్రమాణములగును. కావున నై వివరణము ననుసరించి, పదార్థము లనేకములైనను చిత్త మొక్కటియే యని యంగీకరింపక తప్పదు. అప్పుడే యేకాగ్రత యననేమో తెలియ వీలగును. ఆ చిత్తమునే పరమాత్మయం దేకాగ్రము చేయవలెను.

సం॥ యస్య (చిత్తస్యావస్థితస్య) ఇదం శాస్త్రేణ పరికర్మ నిర్దిశ్యతే తత్ కథమ్?
"మైత్రీ కరుణా ముదితోపేక్షాణాం సుఖదుఃఖపుణ్యాపుణ్యవిషయాణాం
భావనాతశ్చిత్తప్రసాదనమ్." ౩౩ యో. ౧—౩౩.

భా:—తత్ర సర్వప్రాణిషు సుఖసంభోగాపన్నేషు మైత్రీం భావయేత్. దుఃఖితేషు కరుణాం, పుణ్యాత్మకేషు ముదితాం, అపుణ్యశీలేషూపేక్షామ్. ఏవమస్య భావయతః శుక్లో ధర్మ ఉపజాయతే. తతశ్చ చిత్తం ప్రసీదతి. ప్రసన్నమేకాగ్రం స్థితిపదం లభతే. ౩౩

"ప్రచ్ఛర్దనవిధారణాభ్యాం వా ప్రాణస్య." ౩౪ యో. ౧—౩౪.

భా:—కోష్ఠస్య వాయోర్ నాసికాపుటాభ్యాం ప్రయత్నవిశేషాద్ వమనం ప్రచ్ఛర్దనం, విధారణం ప్రాణాయామః, తాభ్యాం వా మనసః స్థితిం సంపాదయేత్.[1]

ఛర్దనం భక్షితాన్నవమనవత్ ప్రయత్నేన శరీరస్థం ప్రాణం బాహ్యదేశం నిస్సార్య యథాశక్తిబహిరేవ స్తంభనేన చిత్తస్య స్థిరతా సంపాదనీయా. ౩౪

"యోగాంగానుష్ఠానా దశుద్ధిక్షయే జ్ఞానదీప్తి రావివేకఖ్యాతేః." ౨౪

యో. ౨-౨౮.

ఏషాముపాసనాయోగాంగానా మనుష్ఠానాచరణా దశుద్ధిరజ్ఞానం ప్రతి దినం క్షీణం భవతి: జ్ఞానస్య చ వృద్ధిర్ యావన్మోక్షప్రాప్తిర్ భవతి. ౨౪

"యమనియమాసనప్రాణాయామ ప్రత్యాహారధారణాధ్యానసమాధయః-అష్టావంగాని." ౨౯ యో. ౨-౨౯.

"తత్రాహింసాసత్యాస్తేయ బ్రహ్మచర్యాపరిగ్రహా యమాః." ౩౬

యో. ౨-౩౦.

భా: తత్రాహింసా సర్వథా సర్వదా సర్వభూతానా మనభిద్రోహః. ఉత్తరే చ యమనియమా స్తత్సిద్ధిపరతయా తత్ప్రీతిపాదనాయ ప్రతిపాద్యంతే. తదవదాతరూపరణాయైవోపాదీయంతే తథా చోక్తమ్—"స ఖల్వయం బ్రాహ్మణో యథా యథా వ్రతాని బహూని సమాదిత్సతే, తథా తథా ప్రమాద కృతేభ్యో హింసానిదానేభ్యో నివర్తమాన స్తామేవావదాతరూపా మహింసాం కరోతి." సత్యం యథార్థే వాఙ్మనసే. యథాదృష్టం, యథానుమితం, యథా శ్రుతం తథా వాఙ్మనశ్చేతి. పరత్ర స్వబోధసంక్రాంతయే వాగుక్తా సా యది న వంచికా, భ్రాంతా వా ప్రతిపత్తివంధ్యా వా భవేత్. ఇత్యేషా సర్వభూతోపకారార్థం ప్రవృత్తా న భూతోపఘాతాయ. యది చైవ మప్యభిధీయమానా భూతోపఘాతపరైవ స్యాన్న సత్యం భవేత్ పాపమేవ భవేత్. తేన పుణ్యాభాసేన పుణ్యప్రకృతిరూపకేన (పుణ్యప్రతిరూపకేణ) కష్టం తమః ప్రాప్నుయాత్. తస్మాత్ పరీక్ష్య సర్వభూతహితం సత్యం బ్రూయాత్. స్తేయ మశాస్త్రపూర్వకం ద్రవ్యాణాం పరతః స్వీకరణం, తత్ప్రతిషేధః, పునరస్పృహారూపమస్తేయమితి. బ్రహ్మచర్యం గుప్తేంద్రియస్యోపస్థస్య సంయమః. విషయాణామర్జనరక్షణక్షయసంగహింసాదోషదర్శనాదస్వీకరణం అపరిగ్రహః. ఇత్యేతే యమాః. ౩౯

ఏషాం వివరణం ప్రాకృతభాషాయాం వక్ష్యతే.

తె॥ ఇక నసూయాది చిత్తమలములను దూరమొనర్చు నుపాయములు చెప్పు దుము.

(మైత్రి) ఈ ప్రపంచమున సుఖముతో నున్న మనుష్యాది ప్రాణులతో నన్నింటితోను మైత్రి కలిగియుండుట. దుఃఖితులయిన ప్రాణులమీద

కృపాదృష్టినుంచవలెను. పుణ్యాత్ములయెడ ప్రసన్నతయు, పాపులయెడ ఉపేక్షయు గలిగియుండవలెను. ఒకనియెడ ప్రీతికాని, వైరముకాని లేకుండుట యుపేక్ష యనబడును. ఇట్లు మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్షలను గలిగియున్నందున నుపాసకుని యాత్మలో సత్యార్థము ప్రకటితమగును, ఆతని మనస్సు స్థిరపడును,

(ప్రచ్ఛర్దన....) భోజనానంతరమున వాంతియైనట్లు లోపలి వాయువును బలపూర్వకముగ బయటికి నిశ్వాసము ద్వారమున ప్రక్కి - తీసి, యెంత తడవు సుఖముగ దానిని వెలుపలనే యుంచగలుగుదుమో యంత తడవు ఉంచుము. తదుపరి నెమ్మది, నెమ్మదిగ వాయువును లోపలికి తీసికొనుము. అట్లే పలుమారు చేయుటవలన ప్రాణ ముపాసకుని వశమగును. అందువలన మనస్సు, ఆత్మయు స్థిరములగును. ఈ మూడును స్థిరములగు సమయమున నాత్మయందున్న, ఆనందస్వరూపుడు, నంత ర్యామియు నగు పరమేశ్వరుని స్వరూపమున మగ్నుడు కావలెను. మను జుడు జలమున మునిగి తేలునట్లు తన యాత్మను మాటిమాటికి పరమాత్ముని యందు మగ్నము చేయవలెను. ౨౩

(యోగాంగాను..) ముందు ప్రాయబోవు ఉపాసనా యోగమునకు జెందిన యెనిమిదంగముల యనుష్ఠానమువలన నవిద్యాదిక్లేశములు క్షీణించును, జ్ఞానప్రకాశము వర్ధిల్లును, అంతవరకు జీవుడు సరిగ మోక్షము నందజాలడు.

(యమనియమా...) ౧. యమములు, ౨. నియమములు, ౩. ఆసనములు, ౪. ప్రాణాయామము, ౫. ప్రత్యాహారము, ౬. ధారణ, ౭. ధ్యానము, ౮. సమాధి. ఈ యెనిమిదియు నుపాసనా యోగమున కంగములు. ఈ యెనిమిదంగముల సిద్ధాంతరూపఫలమే యోగము. ౨౫

(తత్రాహింసా...) ఈ యెనిమిదింటను మొదటి యంగము యమములు. ఇయ్యవి యైదు.

౧. (అహింసా) సర్వవిధముల, సర్వకాలములందును, సర్వప్రాణుల యెడ వైరభావమును విడిచి ప్రేమతో వర్తించుట. ఈ యహింస మిగిలిన యమనియమములకు మూలము ఈ యహింసను దెలుపుటకే మిగిలినవి చెప్పబడినవి. మిగిలిన సత్యభాషణాది యమనియమములను పాలించుటవలన నహింసాస్వరూపము శుద్ధమగును. ఇదియే శాస్త్ర సిద్ధాంతము.

౨. (సత్యమ్) తనకు తెలిసినదాని నట్లే చెప్పవలెను; చేయవలెను; అంగీకరింపవలెను. అదియే సత్యము. తన మనస్సులో నున్న దానినే యితరులకు తెలియజేయుటయే వాక్కును ప్రయోగించుటకుగల ప్రయోజనము. కావున వాక్కును సార్థకమొనర్చుకొనుటకు మూడు విషయములు ధ్యానమున నుంచుకొనవలెను. క. (సా యది నవంచితా) ఇతరులకు మోసము కలుగకుండునట్లు వాణిని ప్రయోగింపవలెను; 'అశ్వత్థామ చంపబడెను' అను నీ యుధిష్ఠిరుని వాక్యమువలన ద్రోణాచార్యునకు తన పుత్రుడు చచ్చినట్లు జ్ఞానము కలిగినది — మోసము కలిగినది — కావున నియ్యది యసత్యము. ఖ. (న భ్రాంతా) భ్రమతోగూడిన వాక్యము చెప్పరాదు. తాను చెప్పువిషయములో తనకే భ్రమయున్నప్పు డితరుల కా విషయము స్పష్టపరుపజాలడు. కావున భ్రాంతితోగూడిన వాక్యము కూడ నసత్యమే. గ. (న ప్రతిపత్తివంధ్యా) ఇతరులకు తెలియనిభాషలో దన యాలోచనను తెలుపరాదు. అట్టివాక్యము నిష్ప్రయోజనమగును. దానివలన తన జ్ఞాన మితరులకు సంక్రమింపదు. కావున నట్టి వాక్యము కూడ నసత్యమునసే చేరును. సర్వభూతములకు హితమును, నుపకారమును గలిగించునట్లు సత్యమును జెప్పవలెను. ఎల్లరకు నుపకారము గలిగించుటకు బదులు అపకారము గలిగించు సత్యము వైకి పుణ్యముగా కనిపించినను వాస్తవమున నది పాపమగును. దాని ఫలము దుఃఖము. కావున బాగుగ పరీక్షించి సర్వభూతములకు హితము గలిగించు సత్యమును జెప్పవలెను.

౩. (అస్తేయమ్) ఎవని పదార్థమో వాని యాజ్ఞ పొందకయు, శాస్త్రీయ నియమమునకు విరుద్ధముగా నొకని పదార్థము వాంఛించుటయు స్తేయము — దొంగతనమగును. అట్లు కోరకుండుట చౌర్యమును విడుచుట యగును. అస్తేయ మిదియే.

౪. (బ్రహ్మచర్యమ్) విద్యనభ్యసించుటకు బాల్యమునుండియు నెల్ల విధముల జితేంద్రియుడు కావలెను. ఇరువదియైదేండ్లు మొదలు నలువది యెనిమిదేండ్ల ప్రాయమువరకు వివాహము చేసికొనుట; పరస్త్రీని, వేశ్యాదుల త్యజించుట, ఎల్లపుడు ఋతుగామియగుట, విద్యను బాగుగ నభ్యసించి, సతత మితరులకు చెప్పుచుండుట, ఇతరసర్వేంద్రియములను వశపరుచుకొనుచు నుపస్థేంద్రియము నెల్లపుడు సంయమమున నుంచుట బ్రహ్మచర్య మనబడును.

౫. (అపరిగ్రహః) విషయములం దభిమానాదిదోషములు లేకుండుట. విషయముల నుపార్జించుట, వానిని రక్షించుట, వాని వినాశము, వాని యం దాసక్తి, మున్నగువానివలన నితరులకు హింస - బాధ కలుగును. కావున వివిధములగు దోషములు వాటిల్లును. కావున నిట్టి దోషములు కలుగని విధమున నెంతటి పదార్థములతో జీవన నిర్వాహము జరుగునో యంతటితోనే తృప్తి జెందవలెను. ఈ యైదు విధములగు యమముల నాచరించినందున నుపాసనా యోగబీజము నాటబడును. ౨౬

సం॥ తే తు :—

"శౌచ సంతోష తపః స్వాధ్యాయ-ఈశ్వరప్రణిధానాని నియమాః." ౨౭

యో. పా. ౨-౩౨

శౌచం బాహ్యాభ్యంతరం చ; బాహ్యం జలాదినా; ఆభ్యంతరం రాగ ద్వేషాసత్యాదిత్యాగేన చ కార్యమ్. సంతోషో ధర్మానుష్ఠానేన సమ్యక్ ప్రసన్నతా సంపాదనీయా, తపః సదైవ ధర్మానుష్ఠానమేవ కర్తవ్యమ్. స్వాధ్యాయో వేదాది సత్యశాస్త్రాణామధ్యయనాధ్యాపనే, ప్రణవజపో వా. ఈశ్వరప్రణిధానమ్ పరమగురవే పరమేశ్వరాయ సర్వాత్మాదిద్రవ్యసమర్పణ మిత్యుపాసనాయాః పంచ నియమా ద్వితీయమంగమ్.

అథహింసా ధర్మస్య ఫలమ్ :—

"అహింసాప్రతిష్ఠాయాం తత్సన్నిధౌ వైరత్యాగః. ౩౮

యో. పా. ౨-౩౫.

అథ సత్యాచరణస్య ఫలమ్ :—

"సత్యప్రతిష్ఠాయాం క్రియాఫలాశ్రయత్వమ్." ౩౯

యో. పా. ౨-౩౬.

అథ చౌర్యత్యాగఫలమ్ :—

"అస్తేయప్రతిష్ఠాయాం సర్వరత్నోపస్థానమ్" ౪౦

యో. ౨-౩౭.

అథ బ్రహ్మచర్యానుష్ఠానేన యల్లభ్యతే తదుచ్యతే :—

"బ్రహ్మచర్యప్రతిష్ఠాయాం వీర్యలాభః." ౪౧ యో. ౨౩౮.

అథపరిగ్రహఫలముచ్యతే :—

"అపరిగ్రహస్థైర్యే జన్మకథంతా సంబోధః." ౪౨ యో. ౨-౩౯

అథ శౌచానుష్ఠానఫలమ్:—

"శౌచాత్ స్వాంగజుగుప్సాపరై రసంసర్గః." ౩౨ యో. పా. ౨—౪౦.

"(కించ) సత్వశుద్ధిసౌమనస్యైకాగ్ర్యేంద్రియజయాత్మదర్శనయోగ్యత్వాని చ." ౩౪ యో. ౨—౪౧.

"సంతోషా దనుత్తమసుఖలాభః." ౩౫ యో. ౨—౪౨.

"కాయేంద్రియసిద్ధి రశుద్ధిక్షయా త్తపసః." ౩౬ యో. ౨—౪౩.

"స్వాధ్యాయా దిష్టదేవతాసంప్రయోగః." ౩౭ యో. ౨—౪౪.

"సమాధిసిద్ధి రీశ్వరప్రణిధానాత్." ౩౬ యో. ౨—౪౫.

తె॥ (శౌచ సంతోష...) ఉపాసనకు రెండవయంగము నియమములు — అవి యును నైదు, ౧. శౌచము — పవిత్రత. అది రెండు విధములు. ఆభ్యంతరము, బాహ్యము, ధర్మాచరణము, సత్యభాషణము, విద్యాభ్యాసము, సత్సంగము మున్నగు శుభగుణాచరణమువలన నాభ్యంతర శుద్ధి కలుగును. జలాదులవలన గలుగు—శరీరము, స్థానము, మార్గము, వస్త్రములు అన్నపానాదులు మున్నగువాని పవిత్రత బాహ్యపవిత్రత యగును. ౨. సంతోషము — సతతము ధర్మానుష్ఠాన మొనర్చుచు సత్యంత పురుషార్థమొనర్చి ప్రసన్నుడై యుండవలెను, దుఃఖసమయము నను శోకాతురుడు కారాదు. ఆలస్యము సంతోషము కాదు. ౩. తపస్సు — సువర్ణము నగ్నియందు తపింపజేసి నిర్మల మొనర్చునట్లు ధర్మాచరణము, శుభగుణాధానము నసెడి తపస్సుతో నాత్మను, మనస్సును నిర్మలము చేసికొనుట తపస్సనబడును. ౪. స్వాధ్యాయము — మోక్ష విద్యలను విధించు వేదశాస్త్రములను జదువుట, జదివించుటయు, ఓంకార విచారణతో నీశ్వరుని నిశ్చయించుటయు స్వాధ్యాయమనబడును. ౫, ఈశ్వరప్రణిధానము-సర్వసామర్థ్యమును, సర్వగుణములను, ప్రాణములను. ఆత్మను, మనస్సు మున్నగువాని నన్నింటిని ప్రేమభావముతో నీశ్వరున కర్పించుట—ఈయైదు నియమములును నుపాసనకు రెండవయంగము. ౩౭

ఇక యమనియమములను బాగుగ ననుష్ఠించినందున గలుగు ఫలములను జెప్పుచున్నాము.

౧, అహింసా ఫలము:—

(అహింసాప్ర....) అహింసాధర్మమున దృఢమైనస్థితిని సంపాదించిన మనుజుని మనస్సున వైరభావముండదు. అంతేకాక, యతని యెదుటను, యతని సంగతివలనను నితరులుకూడ వైరభావమును విడిచిపెట్టుదురు. ౨౮

౨. సత్యాచరణమునకు ఫలము:—

(సత్యప్ర....) నిశ్చయపూర్వకముగ కేవలసత్యము నంగీకరించుచు, చెప్పుచు, చేయుచునుండు మనుజు డే యోగ్యకార్యమును చేయునో, చేయదలచునో యది తప్పక సఫలమగును. ౨౯

౩. దొంగతనము మానినందువలన గలుగు ఫలము:—

(అస్తేయ....) శుద్ధమైన మనస్సుతో చౌర్యమును విడుచుటకు ప్రతిజ్ఞ జేసి, దానిని పాలించు మనుజునకు నుత్తమోత్తమపదార్థములన్నియు యథాయోగ్యముగ లభించును. ౩౦

౪. బ్రహ్మచర్యానుష్ఠాన ఫలము:—

(బ్రహ్మచర్య...) బాల్యావస్థలో వివాహము చేసికొనక, ఉపస్థేంద్రియమును సంయమములోనుంచి, వేదాది శాస్త్రములను జదువుచు, చదివించుచునుండి, వివాహానంతరమునగూడ స్వస్త్రీయందు ఋతుగామియగుచు, పరస్త్రీ గమనాదులాచరింపక వ్యభిచారమును మనోవాక్కాయములతో వర్జించువానికి శరీరబలము, బుద్ధిబలము వర్ధిల్లును—ఇట్లు బలము పెరిగినందున మనుజు డానందమున నుండును. ౩౧

౫. అపరిగ్రహఫలము:—

(అపరిగ్రహ....) మనుష్యుడు విషయాసక్తినుండియు, శారీరక మమత్వమునుండియు విడివడి జితేంద్రియుడై యుండునప్పుడు తానెవడో, యెటనుండి వచ్చెనో, తనకు చేయవలసినదేమో, ఏమిచేసిన తనకు కల్యాణము చేకూరునో మున్నగు శుభగుణ విచారణ యతని మనస్సున స్థిరమగును. ౩౨

ఈ యైదు యమములకు ఫలములు: ఉపాసకులు వీనిని తప్పక సంపాదింపవలెను. కాని, నియమములు యమములకు సహకారి కారణములు. ఉపాసన కవి రెండవయంగము. వానిని బాలించుటవలన నుపాసకులకు మిక్కిలి సహాయము లభించును. ఆ నియమములకును నీ|కింది ఫలములు తెలియనగును.

౧. శౌచమునకు ఫలము :—

(క) బాహ్యశుచికిఫలము :— (శౌచాత్ స్వాంగ) శౌచమువలన యోగి తన శరీరమును, దాని యవయవములను నన్నింటిని లోపల వెలుపల మలినములుగా జూచును. అందువలన తనకి నితరుల శరీరములు కూడ నిట్లే మలసహితములని బోధపడును. అందువలన నత డితరుల సంగము - సంసర్గము నేవగించుకొనును — సదా వారినుండి దూరముగ నుండును. ౩౩

(ఖ) ఆంతరిక శుచిఫలము :—(కించ....) ఆభ్యంతర శౌచమువలన, ౧. అంతఃకరణశుద్ధి, ౨. మనఃప్రసన్నత, ౩. ఏకాగ్రత, ౪. ఇంద్రియ జయము, ౫. ఆత్మసాక్షాత్కారయోగ్యత అను నివి యన్నియును గలుగును.

౨. సంతోషఫలము :—

(సంతోషాత్) పూర్వము వర్ణించిన సంతోషమువలన నేర్పడు సుఖము సర్వోత్తమమగును. ౩౫

౩. తపస్సునకు ఫలము :—

(కాయేంద్రియ) పూర్వోక్తమగు తపస్సువలన యోగి శరీరము, ఇంద్రియములు నన్నియు నశుద్ధిక్షయమువలన దృఢమునై యెల్లపుడు రోగరహితమునై యుండును. ౩౬

౪. స్వాధ్యాయఫలము :—

(స్వాధ్యాయ....) పూర్వోక్తస్వాధ్యాయమువలన నిష్టదేవత - పరమేశ్వరునితో సంప్రయోగము - సంబంధము స్థాపితమగును. పిదప పరమేశ్వరానుగ్రహసహాయము, ఆత్మశుద్ధి, సత్యాచరణము, పురుషార్థము, ప్రేమ వీని ప్రయోగమువలన జీవుడు శీఘ్రముగ ముక్తిని బొందును. ౩౭

౫. ఈశ్వరప్రణిధానమునకు ఫలము :—

(సమాధిః) ఈశ్వరప్రణిధానమువలన యోగి సులభముగ సమాధిస్థితిని బొందును. ౪౫

భా:— తద్యథా పద్మాసనం. వీరాసనం, భద్రాసనం, స్వస్తికం, దండాసనం, సోపాశ్రయం, పర్యంకం, క్రౌంచనిషదనం, హస్తినిషదనం, ఉష్ట్రనిషదనం, సమసంస్థానం, స్థిరసుఖం, యథాసుఖం చేత్యేవమాదీని. ౩౯.

పద్మాసనాదికమాసనం విదధ్యాత్. యద్వా యాదృశీచ్ఛా తాదృశమాసనం కుర్యాత్" ౩౯.

"తతో ద్వంద్వానభిఘాతః" ४० యో. ౨-४४.

భా:—శీతోష్ణాది ద్వంద్వైరాసన జయాన్నాభిభూయతే. ४०

"తస్మిన్‌సతి శ్వాసప్రశ్వాసయోర్ గతివిచ్ఛేదః ప్రాణాయామః" ४౧ యో. పా. ౨-४౯.

భా:- -సత్యాసనజయే, బాహ్యస్యవాయో రాచమనం శ్వాసః, కౌష్ఠ్యస్య వాయోర్నిస్సారణం ప్రశ్వాసః తయోర్‌గతివిచ్ఛేద ఉభయాభావః ప్రాణాయామః ४౧

ఆసనే సమ్యక్‌సిద్ధేకృతే, బాహ్యాభ్యంతరగమన శీలస్య వాయోర్ యుక్త్యా శనైః శనైరభ్యాసేన జయకరణ మర్థాత్ స్థిరీకృత్య గత్యభావ కరణం ప్రాణాయామః. ४౧

"స తు బాహ్యాభ్యంతరస్తంభవృత్తిర్ దేశకాల సంఖ్యాభిః పరిదృష్టో దీర్ఘసూక్ష్మః ४౨. యో. ౨-५౦.

భా:— యత్ర ప్రశ్వాస పూర్వకో గత్యభావః బాహ్యః, యత్రశ్వాస పూర్వకో గత్యభావః స అభ్యంతరః, తృతీయ స్తంభవృత్తిర్ యత్రోభయాభావః సకృత్ ప్రయత్నాద్ భవతి: యథా తప్తే స్పృష్టముపలే జలం సర్వతః సంకోచమాపద్యతే, తథా ద్వయోర్ యుగపద్ గత్యభావఇతి" ४౨

బాలబుద్ధిభి రంగుల్యంగుష్ఠాభ్యాం నాసికాచ్ఛిద్ర మవరుద్ధ్య యఃప్రాణాయామః క్రియతే, స ఖలుశిశ్నైస్త్యాజ్య ఏవాస్తి. కిం త్వత్ర బాహ్యాభ్యంతరాంగేషు శాంతిశైథిల్యే సంపాద్య సర్వాంగేషు యథావత్ స్థితేషు సత్సు బాహ్యదేశంగతం ప్రాణంతత్రైవ యథాశక్తి సంరుధ్య ప్రథమో బాహ్యాఖ్యః ప్రాణాయామః కర్తవ్యః. తథోహనకైర్ యో బాహ్యాద్దేశా దంతః ప్రవిశతి, తస్యాభ్యంతరఏవ యథాశక్తి నిరోధః క్రియతే, స ఆభ్యంతరో ద్వితీయః నేవనీయః. ఏవం బాహ్యాభ్యంతరాభ్యా మనుష్ఠితాభ్యాం ద్వాభ్యాం కదాచి దుభయోర్ యుగపత్ సంరోధో యః క్రియతే స స్తంభవృత్తి స్తృతీయః ప్రాణాయామోఽభ్యసనీయః. ४౨.

"బాహ్యాభ్యంతర విషయాక్షేపీ చతుర్థః" ౪౩

యో. ౨-౫౧

భా:—దేశకాల సంఖ్యాభిర్ బాహ్యవిషయః పరిదృష్ట ఆక్షిప్తః, తథా ఆభ్యంతర విషయం పరిదృష్ట ఆక్షిప్త ఉభయథా దీర్ఘసూక్ష్మః, తత్పూర్వకో భూమిజయాత్ క్రమేణోభయోర్ గత్యభావ శ్చతుర్థః ప్రాణాయామః : తృతీయస్తు విషయానాలోచితో గత్యభావః సకృదారబ్ధ ఏవ దేశకాల సంఖ్యాభిః పరిదృష్టో దీర్ఘసూక్ష్మః : చ తుర్థస్తు శ్వాస ప్రశ్వాసయోర్ విష యావధారణాత్ క్రమేణ భూమిజయాదుభయాక్షేప పూర్వకో గత్యభావశ్చ తుర్థః ప్రాణాయామ ఇత్యయంవిశేషః ఇతి.

యః ప్రాణాయామ ఉభయాక్షేపీ స చతుర్థో గద్యతే. తద్యథా—యదో దరాద్ బాహ్యం దేశం ప్రతి గంతుం ప్రథమక్షణే ప్రవర్తతే తం సంలక్ష్య పునః బాహ్యదేశం ప్రత్యేవ ప్రాణాః ప్రక్షేప్తవ్యాః, పునశ్చయదా బాహ్యా ద్దేశా దాభ్యంతరం ప్రథమ మాగచ్ఛేత్. తమాభ్యంతర ఏవ పునః పునః యథాశక్తి గృహీత్వా తత్రైవ స్తంభయేత్ సద్వితీయః. ఏవం ద్వయో రేతయోః క్రమేణాభ్యాసేన గత్యభావః క్రియతే స చతుర్థః ప్రాణాయామః. యస్తుఖలు తృతీయోఽస్తి స నైవ బాహ్యాభ్యంత రాభ్యాసస్యాపేక్షిం కరోతి, కింతు యత్ర యత్రదేశే ప్రాణోవర్తతే తత్ర తత్రైవ సకృత్ స్తంభనీయః; యథా కిమప్యద్భుతం దృష్ట్వా మనుష్యశ్చకితో భవతి, తత్రైవ కార్య మిత్యర్థః ౪౩

తె॥ ఉపాసనకు మూడవ యంగ మాసనము (తత్రస్థిర....) దేని మూలమున శరీరము, ఆత్మయు స్థిరములగునో. అట్లే సుఖము విశ్రాంతి లభించునో యది యాసనము.

(క) ఉపాసించు సమయమున దర్భలు, మృగచర్మమును పరుచు కొందురు. అదియు నాసనమన బడును. ఎక్కువసమయము స్థిరముగ, సుఖముగ కూర్చుండుట కనువగు నట్లా యాసన మేర్పరుచుకొనవలెను.

(ఖ) కూర్చుండు స్థితినిగూడ నాసనమందురు. స్థిరముగ నెక్కువ సమయము కూర్చుండువిధమున గూర్చుండవలెను. పద్మాసనము, సిద్ధా సనము నను నామములతో ననేకాసనములుగలవు. ఉపాసనాసమయమున పద్మాసనాది పద్ధతులతో గూర్చుండవలెను. ఇచ్ఛానుకూలమగు నాసన మున గూర్చుండి యుపాసింపనగును. ౪౯

ఆసనఫలము: (తతోద్వంద్వా న–) ఆసనమున దృఢత యేర్పడినచో నుపాసనమున సహాయము లభించును. శీతోష్ణాదుల వలన బా ధ యు గలుగదు. ౪౦

ఉపాసనకు నాల్గవయంగము ప్రాణాయామము, (తస్మిన్ సతి) వెలుపలి నుండి శరీరములోనికి గ్రహింపబడు వాయువు-శ్వాసము శరీరమునుండి బయటికిపోవు వాయువు-ప్రశ్వాసము. ఆసనము సిద్ధించిన మీదట నీ శ్వాస్ప్రశ్వాసముల గమనాగమనములను అభ్యాసము మూలమున నెమ్మది నెమ్మదిగ నడ్డగింపవలెను. చేతిప్రేళ్ళతో నాసికను పట్టుకొన రాదు. కాని జ్ఞాన పూర్వకముగనే శ్వాస ప్రశ్వాసములగతిని నిరోధిం చుట-ప్రాణాయామమనబడును. ౪౧

ఈ ప్రాణాయామము నాలుగువిధములు (సతు బాహ్యా–) ౧. బాహ్యా విషయము, ౨. ఆభ్యంతర విషయము, ౩. స్తంభవృత్తి. ౪౨ ౪. (బాహ్యాభ్యంతర) లోపల వెలుపల వాయువును నిలుపుటవలన గలుగు నది. ౪౩

అంగుష్ఠముతోను నితరాంగుళులతోను నాసికాభిద్రములనుమూసి ప్రాణాయామముచేయు వా రల్పజ్ఞులు. బుద్ధిమంతుడట్లు చేయరాదు. పైనచూపిన నాబుగు ప్రాణాయామము లీక్రిందివిధమున జేయవలెను.

(౧) లోపలినుండి వెలుపలికివచ్చిన వాయువును మరల లోపలికి బోకుండునట్లు వెలుపలనే దాని నిలుపుట మొదటి ప్రాణాయామము.

(౨) వెలుపలి వాయువు లోపలికి తీసికొని దాని నెంతసేపు లోపల నిలుప గలుగుదురో యంత తడవు నిలుపుట రెండవరకపు ప్రాణాయా మము. (౩) మూడవది స్తంభవృత్తి, ప్రాణమును వెలుపలికిగాని వెలు పలి వాయువును లోపలికిగాని పోనీయక యెక్కడివాయువు నక్కడే నిలుపుట. స్తంభవృత్తి ప్రాణాయామ మనబడును. (౪) నాలుగవ రకపు ప్రాణాయామమున, లోపలి వాయువు వెలుపలికి రా యత్నించు నపుడు వెలుపలినుండి యడ్డగించుచు దానిని లోపలనే యుండునట్లు ప్రయత్నింపవలెను. అట్లే వెలుపలివాయువు లోపలికి బోవనున్నప్పుడు దానిని లోపలికి రానీయకుండ లోపలినుండియె యడ్డగించు చుండవలెను. వెలుపలివాయువును వెలుపలికినెట్ట ప్రయత్నింపవలెను.

మూడవరకపు (స్తంభవృత్తి) ప్రాణాయామమునకు నాలుగవ రకపు ప్రాణాయామమునకుగల భేదమేమియన:—

మూడవ ప్రాణాయామము బాహ్యాభ్యంతర ప్రాణాయామాభ్యాసము నపేక్షింపదు. నాల్గవరకపు ప్రాణాయామ మాభ్యంతర బాహ్యావిషయక ప్రాణాయామాభ్యాసము నపేక్షించును. ఇట్లీ నాల్గువిధములైన ప్రాణాయామముల ననుష్ఠించుటవలన చిత్తము నిర్మలమై యుపాసనలో స్థిరత యేర్పడును.

సం॥ "తతఃక్షీయతే ప్రకాశావరణమ్" ౪౪ యో. పా. ౨–౫౨

ఏవం ప్రాణాయామాభ్యాసాద్ యత్ పరమేశ్వరస్యాంతర్యామిణః ప్రకాశ సత్యవివేకస్యావరణాఖ్య మజ్ఞానమస్తి తత్, క్షీయతే-క్షయం ప్రాప్నోతీతి. ౪౪

కించ: "ధారణాసు చ యోగ్యతా మనసః" ౪౫ యో. పా. ౨–౫౩

భా: ప్రాణాయామాభ్యాదేవ "ప్రచ్ఛర్దనవిధారణాభ్యాం వా ప్రాణస్యే" తివచనాత్. ౪౫

ప్రాణాయామానుష్ఠానేనోపాసకానాం మనసో బ్రహ్మధ్యానే సమ్యగ్ యోగ్యతా భవతి ౪౫

అథ కః ప్రత్యాహారః ?

"స్వవిషయాసంప్రయోగే చిత్తస్య స్వరూపానుకార ఇవేంద్రియాణామ్ ప్రత్యాహారః" ౪౬ యో. ౨–౫౪.

యదా చిత్తం జితంభవతి, పరమేశ్వర స్మరణాలంబనాద్ విషయాంతరే నైవగచ్ఛతి, తదేంద్రియాణాం ప్రత్యాహారోఽర్థాన్నిరోధో భవతి. కస్య కేషామివ: యథాచిత్తం పరమేశ్వర స్వరూపస్థం భవతి తథేవేంద్రియాణ్యపి. అర్థాచ్చిత్తే జితే సర్వ మింద్రియాదికం జితం భవతీతి విజ్ఞేయమ్. ౩౬

"తతః పరమా వశ్యతేంద్రియాణామ్" ౪౭ యో. ౨–౫౫.

తత స్తదనంతరం స్వస్వవిషయాసంప్రయోగే అర్థాత్ స్వస్వవిషయా న్నివృత్తేసత్యామింద్రియాణాం పరమా వశ్యతా యథావద్ విజయోజాయతే. స ఉపాసకో యదా యదేశ్వరోపాసనం కర్తుం ప్రవర్తతే, తదా తదైవ చిత్తస్యేంద్రియాణాంచ వశ్యత్వం కర్తుం శక్నోతీతి. ౪౭

"దేశబంధ శ్చిత్తస్య ధారణా" ౪౭ యో. పా. ౩–౧.

భా: నాభిచక్రే, హృదయపుండరీకే, మూర్ధ్ని, జ్యోతిషి, నాసికాగ్రే, జిహ్వాగ్ర ఇత్యేవమాదిషు దేశేషు చిత్తస్య వృత్తిమాత్రేణ బంధఇతి బంధో ధారణా. ౪౩

"తత్ర ప్రత్యయైకతానతా ధ్యానమ్" ౪౬ యో. ౩–౨.

తస్మిన్ దేశే ధ్యేయాలంబనస్య ప్రత్యయస్యైకతానతా సదృశ: ప్రవాహ: ప్రత్యయాంతరేణాపరమృష్టో ధ్యానమ్. ౪౮

"తదేవార్థమాత్ర నిర్భాసం స్వరూపశూన్య మివ సమాధిః" ౪౯
యో. పా. ౩–౩.

ధ్యానసమాధ్యోరయం భేధ:; ధ్యానే మనసోధ్యాతృధ్యానధ్యేయాకారేణ విద్యమానా వృత్తిర్భవతి. సమాధౌ తు పరమేశ్వరస్వరూపే తదానందే చ మగ్నస్య స్వరూపశూన్య ఇవ భవతీతి. ౪౯

"త్రయమేకత్ర సంయమ:" ౫౦ యో. పా. ౩–౪.

భా: తదేతద్ ధారణా ధ్యాన సమాధి త్రయ మేకత్ర సంయమ:. ఏక విషయాణి త్రీణి సాధనాని సంయమ ఇత్యుచ్యతే. తదస్య త్రయస్య తాంత్రికీ పరిభాషా సంయమ ఇతి. ౫౦

సంయమశ్చోపాసనాయా నవమాంగమ్.

తెఱ ప్రాణాయామఫలము :–

ఇట్లు ప్రాణాయామ పూర్వకముగ నుపాసించినందున నాత్మజ్ఞాన మును గప్పియుంచు నజ్ఞానము ప్రతిదినము నశింప నారంభించును. జ్ఞాన ప్రకాశము క్రమముగా వర్ధిల్లును. ౪౪

ఆ యభ్యాసమునకిదియు ఫలమే యగును. (ధారణా—) ప్రాణా యామము, ననుష్ఠించినందున ఉపాసకుల మనస్సునందు బ్రహ్మానుధ్యాన మొనర్పగల శక్తి-యోగ్యత కలుగును. ౪౫

ఉపాసనకు నైదవయంగము ప్రత్యాహారము (స్వవిషయా–) మను ష్యుడు తన మనస్సును జయించినవుడు—పరమేశ్వరుని స్మరణమును విడిచి మనస్సు ఇతర విషయములవంకకు వెళ్ళనపుడు–ఇంద్రియము స్వయముగనే జయింపబడును. మనస్సే యింద్రియములను నడుపునది. అట్టి స్థితి ప్రత్యాహారమనబడును. ౪౬

(తతఃపర...) అప్పుడు మనుజుడు జితేంద్రియుడై తన మనస్సు నెట నిలుపదలచిన నటనిలుపగలడు-ఎటకు బంపదలచిన నటకు పంపగలడు. ఈశ్వరోపాసనయందు ప్రవృత్తుడైనపుడతడు తనచిత్తమును, నింద్రియములను వశమున నుంచుకొనగలుగును. ౪౭

ఉపాసన కారవయంగము ధారణ:—

(దేశబంధః...) పూర్వమువర్ణించిన యోగాంగములై దుసిద్ధించిన మీదట నారవ యంగమగు ధారణ క్రమముగా ప్రాప్తించును. మనస్సును చాంచల్యమునుండి తొలగించి, నాభి, హృదయము, నాసిక, జిహ్వాగ్ర భాగము, మున్నగు స్థలములలో స్థిరమొనర్చి, ఓంకార జపమొనర్చుచు దానియర్థమగు పరమేశ్వరునిగూర్చి యాలోచించుట ధారణ యనబడును. ౪౮

ఉపాసనా యోగమున కేడవయంగము ధ్యానము. (తత్ర ప్రత్యయైక తానతా ధ్యానమ్) ధారణానంతరమున నాప్రదేశమునందే చిత్తమునిలిపిన స్థలమున-నాభిచక్రాదులలో-ధ్యానము చేయవలెను. ఆక్రియింపదగిన యంతర్యామియు, వ్యాపకుడునగు పరమేశ్వరుని ప్రకాశమునందును, ఆనందమునందును నత్యంతాలోచనముతోను, ప్రేమ-భక్తితోను సముద్ర మున నది ప్రవేశించునట్లు ప్రవేశింపవలెను. ఆ సమయమున నీశ్వరుని విడిచి యన్యవస్తువును స్మరింపరాదు. ఆయంతర్యామి స్వరూపమునం దును జ్ఞానమునందును మగ్నుడు కావలయును ఆతని నామమునే ధ్యానింపవలెను. ౪౯

పైన వర్ణించిన యేడంగములకు ఫలము సమాధి ఆ సమాధి యుపాసన కెనిమిదవయంగము. దానివర్ణన:—

(తదేవార్థ...) అగ్నిలో బాగుగ తపింపబడిన లోహ ఖండ మగ్నిరూప మగునట్లు. యోగి-ఉపాసకుడు-పరమేశ్వరుని జ్ఞానమున ప్రకాశమయుడై తనశరీరమునుగూడ మరచిన వానివలెనై తనయాత్మను పరమేశ్వరుని ప్రకాశ స్వరూపమగు నానందముతోను, జ్ఞానముతోను పరిపూర్ణ మొనర్చుకొనుట సమాధియనబడును.

ధ్యానసమాధులలో నొకింత భేదమున్నది. ధ్యానమునందు, ధ్యానము చేయువారు (ధ్యాత) మనస్సు (ధ్యానసాధనము) ధ్యానింపబడు వస్తువు

(ధ్యేయము) నను నీ మూడింటి జ్ఞానము వేరువేరుగ తెలియబడుచుండును. కాని, సమాధియందు కేవలపరమేశ్వరుని యానంద స్వరూపముననో, జ్ఞానమునందో యాత్మ మగ్నమయిపోవును. ధ్యాత, ధ్యానము, ధ్యేయము మూడు నందు వేరు వేరుగ తెలియబడవు. అన్నియు నొక్కటిగా నున్నట్లు బోధపడును. మనుష్యుడు నీటియందు మునిగి కొంతతడవటనుండి పైకివచ్చునట్లు జీవాత్మ పరమేశ్వరునియందు మగ్నమై మరల వేరగును. ౫౦

(త్రయమేకత్ర సంయమః) నాభి మున్నగు ప్రదేశములలో నెందు ధారణచేయబడునో యందే ధ్యానము, సమాధి-ధ్యేయవస్తువగు పరమేశ్వరునందు మగ్నమగుట-సంయమమనబడును. ఒకేసమయమున ధారణ, ధ్యాన సమాధులేకమైనపుడు-ధారణసంయుక్తము ధ్యానము ధ్యానసంయుక్తము సమాధియునైనపుడు నా మూడింటిలో కాలభేద మతిసూక్ష్మముగ నుండును. కాని సమాధి యేర్పడినపుడు ఆనందమధ్యమున నీమూడింటి ఫలమొక్కటియేయగును. ధారణ, ధ్యానము, సమాధి యను నీ మూడింటికి కలిపి శాస్త్రీయపరిభాష—సంయమము.

సం॥ అథోపాసనావిషయే ఉపనిషదాం ప్రమాణాని-

"నావిరతో దుశ్చరితా న్నాశాంతో నాసమాహితః
నాశాంతమానసోవాపి ప్రజ్ఞానే నైన మాప్నుయాత్.

౧-కతో-అ-౧-వ-౨-మం-౨౪.

"తపఃశ్రద్ధే యే హ్యుపవసంత్యరణ్యే శాంతా విద్వాంసో భైక్ష్యచర్యాం చరంతః సూర్యద్వారేణ తే విరజాః ప్రయాంతి యత్రామృతః స పురుషో హ్యవ్యయాత్మా.

౨. ముండ. ౧-౫౨. మం. ౧౧.

"అథ యదిద మస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మిన్నంతరాకాశ స్తస్మిన్ యదంతస్తదన్వేష్టవ్యం తద్వావ విజిజ్ఞాసితవ్యమితి"

౩. ఛందో. ప్ర. వ. ౫౦. ౧. మం. ౧.

"తంచేద్బ్రూయుర్ యదిద మస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మి న్నంతరాకాశః కిం తదత్ర విద్యతే యదన్వేష్టవ్యం యద్వావ విజిజ్ఞాసితవ్యమితి" ౪. ఛాందో. ప్ర. వ. ౫౦. ౧. మం, ౨.

"స బ్రూయా ద్యావాన్‌వా అయమాకాశః తావానేషోఽంతర్ హృదయ ఆకాశః ఉభే అస్మిన్ ద్యావాపృథివీ అంతరేవ సమాహితే. ఉభా వగ్నిశ్చ వాయుశ్చసూర్యా చంద్రమసా వుభౌ విద్యున్నక్షత్రాణి, యచ్చాస్యేహా స్తి యచ్చనా స్తి సర్వం తదస్మిన్ సమాహితమితి" ౩. ఛాందో,

ప్ర. ౭. ఖం. ౧. మం. ౩.

"తంచేద్ బ్రూయు రస్మిం శ్చేదిదం బ్రహ్మపురే సర్వగ్ం సమాహితగ్ం సర్వాణి చ భూతా ని సర్వేచ కామా యదైన జ్జరా వాప్నోతి ప్రధ్వగ్ంసతే వా కిం తతోఽతి శిష్యత ఇతి" ౬ ఛాందో. ప్ర. ౩. ఖం. ౧. మం. ౪.

"స బ్రూయాన్నాస్య జరయైతజ్జీర్యతి, న వధేనాస్య హన్యత ఏతత్ సత్యం బ్రహ్మపుర మస్మిన్ కామాః సమాహితా ఏష ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుర్ విశోకో విజిఘత్సోఽ పిపాసః సత్యకామః సత్యసంకల్పః యథా హ్యేవేహ ప్రజా అన్వావిశంతి యథానుశాసనం యం యమంతమభి, కామాభవంతి యం జనపదం యం క్షేత్రభాగం తం తమేవోపజీవంతి" ౭ ఛాందో.

ప్రవ. ౬. ఖం. ౧. మంత్ర. ౪.

అస్యసర్వస్య భాషాయామభిప్రాయః ప్రకాశయిష్యతే.

తె॥ ఉపాసన విషయమున నుపనిషత్ ప్రమాణములు. ఈ యుపాసనా యోగము దుష్టమానవులకు సిద్ధింపదు, (నావిరతో) మానవుడు దుష్ట కార్యములను విడిచి తనమనస్సును శాంతపరుచుకొన నంతవరకు, ఆత్మను పురుషార్థిగా జేయనంతవరకు, ఆభ్యంతర వ్యవహారములను శుద్ధ మొనర్ప నంతవరకు, నతడెంత చదివినవాడైనను, వినికిడి యెంతగలవాడైనను వానికి బ్రహ్మ-పరమేశ్వర-ప్రాప్తికలుగదు. ౧.

(తపఃశ్రద్ధే) ఎవరు ధర్మాచరణము ద్వారమున పరమేశ్వరుని యాజ్ఞల నత్యంత ప్రేమతో పాలించుచు నరణ్యము-శుద్ధహృదయమనెడి వనమునసో లేక యేకాంత స్థానమునసో స్థిరముగ నివసింతురో వారే పరమేశ్వరుని సమీపమున నివసింతురు. ఎవరు ధర్మము నాచరించుటలోను, నధర్మమును విడుచుటలోను, దృఢముగానుందురో, అట్లే వేదాది సత్యవిద్యలలో విద్వాంసులగుదురో, ఎవరు భిక్షాచరణాది కర్మములనొనర్చి-ప్రాణధారణ కొఅకే యన్నాదులను గ్రహించి - సన్యాసాది ఆశ్రమములందుందురో, అట్టి గుణవంతులు (సూర్యద్వారేణ) ప్రాణముద్వారమున పరమేశ్వరుని

సత్యసామ్రాజ్యమున ప్రవేశింతురు. అట పూర్ణపురుషుడు-అన్నింటిలోనిండి నిబిడీకృతుడై, యన్నింటికంటె సూక్ష్ముడై, యవినాశియైన పరమేశ్వరుడుండును. అట హానిలాభములుండవు. అట్టి పరమేశ్వరునిబొంది సదానందమున నుందురు. ౨.

ఎవరీసర్వసాధనముల మూలమున పరమేశ్వరు నుపాసించి వానిని బొందగోరుదురో వారివిషయముల నెరుగవలెను. (అథయదిదం) కంఠమునకు క్రిందుగా, రెండుస్తనములకు మధ్యలో నుదరమునకుపైన హృదయదేశమున్నది. అదియే బ్రహ్మపురము - పరమేశ్వరుని నగరము. దానికి మధ్యనొక (గర్త) గుంటయున్నది. దానిలో కమలాకారమున నొక వేశ్మ-ఆకాశరూపస్థానము-ఉన్నది. దానిలో సర్వశక్తిమంతుడగు పరమేశ్వరుడు బాహ్యాభ్యంతరముల నేకరసుడై నిండియున్నాడు. ఆయానంద స్వరూపుడగు పరమేశ్వరు డా ప్రకాశిత స్థానమునందే యన్వేషించిన దొరకును. అతడులభించుటకు మరియొక యుత్తమ స్థానముకానీ, మార్గముకానీ లేదు. ౩.

(తంచేద్ బ్రూయుః) ఆ హృదయాకాశమున నున్న దేమిటి? వెదకుటకు? అని యెవడేని ఎప్పుడైన ప్రశ్నించినచో? ౪

ఆ ప్రశ్నమున కిది సమాధానము. (సబ్రూయాద్.) ఈ భౌతికాకాశ మెంతయున్నదో యంతయే యీ హృదయాంతరమునను౦డు నాకాశ నామకాంతర్యామి పరమేశ్వరుడునైయున్నాడు. ఆ యాకాశనామక పరమేశ్వరునందే యగ్ని వాయువులు, సూర్యచంద్రులు, విద్యున్నక్షత్రములు నన్నియు నున్నవి. కనబడు పదార్థములు, కనబడని పదార్థములు నన్నియు నా పరబ్రహ్మమునందే యున్నవి. ౫.

(తంచేద్ బ్రూయుర్) 'ఈ బ్రహ్మపురమున - పరమేశ్వరునందు - సర్వభూతములు, కామనలు నన్నియు నున్నపక్షమున, నీశరీరము వృద్ధావస్థను బొంది పిదప నశించునుగదా! అప్పుడు దానియందు మిగులునదేమి? దేనిని నీవు వెదకమని చెప్పుచున్నావు? అదియెవరేని ప్రశ్నించిన:- ౬.

ఆ ప్రశ్నకు సమాధానమిది. (సబ్రూయాత్) అన్నా! వినుము. ఈ శరీరము ముసలిదైనను, నశించినను, నా పరమేశ్వరునకు వృద్ధాప్యము కానీ, వినాశముకానీ కలుగనేరదు. అతనిపేరే సత్యబ్రహ్మపురము. అతని

యందే సర్వకామములు సమాహితములై యున్నవి. అతడు (అపహత పాప్మా) సర్వపాపరహితుడు; శుద్ధస్వభావుడు. (విజరః) ముసలితనము లేనివాడు. (విమృత్యుః) దుఃఖరహితుడు (విజిఘత్సోఽపిపాసా) తినవలెను, త్రాగవలెను మనుకోరికలులేనివాడు-ఆకలి దప్పులులేనివాడు. (సత్యకామః) అతని కామనలన్నియు సత్యములే. ఈ లోకమున ప్రజలు రాజాజ్ఞ కనుకూలముగ వర్తించి తమ యభీష్టస్థానములను రాజుకృప వలన బొందునట్లు, ఉపాసకులు పూర్వము వర్ణించినట్లుపాసించి తమ యిచ్ఛవచ్చిన కామములను, స్థానములను పరమేశ్వరుని కృపవలన బొందుదురు. ౭.

సం॥ నేయం తస్య పరమేశ్వరస్యోపాసనా ద్వివిధాఽస్తి. ఏకా సగుణా, ద్వితీయా నిర్గుణాఽస్తి. తద్యథా - (సపర్యగాచ్ఛుక్ర-) ఇత్యస్మిన్ మంత్రే శుక్రం, శుద్ధమితి సగుణోపాసనమ్. అకాయ మవ్రణ మస్నావిర మిత్యాది నిర్గుణోపాసనంచ. తథా-

'ఏకోదేవః సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా, సర్వాధ్యక్షః సర్వభూతాధివాసః సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ" ౧

శ్వేతాశ్వర. ౧. ౧౧.

ఏకోదేవ ఇత్యాది సగుణోపాసనమ్. నిర్గుణశ్చేతి వచనాన్నిర్గుణోపాసనమ్, తథా సర్వజ్ఞత్వాదిగుణైః సహవర్తమానః సగుణః, అవిద్యాది క్లేశ పరిమాణ ద్విత్వాదిసంఖ్యా శబ్దస్పర్శ రూపరసగంధాది గుణేభ్యో విర్గతత్వాన్నిర్గుణః, తద్యథా, పరమేశ్వరః సర్వజ్ఞః, సర్వవ్యాపీ, సర్వాధ్యక్షః, సర్వస్వామీ చేత్యాదిగుణైః సహవర్తమానత్వాత్ పరమేశ్వరస్య సగుణోపాసనం విజ్ఞేయమ్; తథా సోఽజోఽర్థాజ్జన్మరహితః; అవ్రణః, ఛేదరహితః నిరాకారః ఆకారరహితః, అకాయః శరీరసంబంధరహితః. తథైవరూపరస గంధస్పర్శ సంఖ్యాపరిమాణాదయో గుణాస్తస్మిన్న సంతీదమేవ తస్య నిర్గుణోపాసనం జ్ఞాతవ్యమ్. అతో దేహధారణేశ్వరః సగుణోభవతి; దేహత్యాగేన నిర్గుణశ్చేతి యా మూఢానాం కల్పనాస్తి, సా వేదాది శాస్త్రప్రమాణ విరుద్ధా, విద్వదనుభవవిరుద్ధా చాస్తి. తస్మాత్ సజ్జనైర్ వ్యర్థేయంరీతిః సదా త్యాజ్యేతి శివమ్.

ఇతి సంక్షేపత ఉపాసనా విషయః

తె॥ ఉపాసన రెండువిధములు. ౧. సగుణోపాసనము- ౨. నిర్గుణోపాసనము. వానిలో (సపర్యగాత్) నీమంత్రార్థము ననుసరించి, శుక్రుడు - జగత్తును రచియింపదగు శక్తిగలవాడు, శుద్ధుడు, కవి, మనీషి, పరిభువు, స్వయంభువు మున్నగు పదములచే వర్ణించుటనుబట్టి పరమేశ్వరుడు వీర్యము, శుద్ధి మున్నగు గుణములు గలవాడగుటవలన సగుణుడనియు, అకాయ, అవ్రణ, అస్నావిరాది పదములచే వర్ణింపబడుటచే కాయసహిత త్వాదిగుణములు లేనందున నిర్గుణుడనియు జెప్పబడుచున్నాడు

అచ్లే (ఏకోదేవః) మున్నగు మంత్రములందు నిర్దేశింపబడిన గుణములతో గూడియుండుటచే పరమేశ్వరుడు సగుణుడనియు, (నిర్గుణశ్చ) నిర్గుణుడుకూడనని వర్ణింపబడుటచే నిర్గుణుడనియు నెంచబడుచున్నాడు. ఈశ్వరుని సర్వజ్ఞత్వము, సర్వశక్తిమత్వము, శుద్ధత, సమానత, న్యాయకారిత, దయాలుత్వము, సర్వవ్యాపకత్వము, సర్వాధారత, మంగలమయత్వము, సర్వము నుత్పన్నముచేయుట - సర్వకర్తృత్వము - సర్వస్వామిత్వము మున్నగు గుణముల నెరుంగుచు నుపాసించుట సగుణోపాసన మనబడును. అచ్లే యాపరమేశ్వరుడెన్నడు జన్మించడు; అతడు నిరాకారుడు-అతడెన్నడు నాకారముగలవాడుకాడు. శరీరధారణజేయడు. వ్రణరహితుడు, శబ్ద, స్పర్శ, రూప, రస గంధాది గుణములు లేనివాడు. ద్వ్యాద్యాదిసంఖ్య లతనిలో వర్తింపవు. పొడవు, వెడల్పు మున్నగుశబ్దములచే జెప్పబడు పరిమాణము లేనివాడు అని స్మరించుట నిర్గుణోపాసన మనబడును. కావున నీశ్వరుడు దేహధారణజేసినపుడు సగుణుడగుననియు, దేహమును త్యజించినపుడు నిర్గుణుడగుననియు, మూర్ఖులు కల్పింతురు. వారి కల్పన వేదశాస్త్రములకు, విద్వాంసుల యనుభవమునకును విరుద్ధము. అందువలన నాకల్పనను సజ్జనులెన్నడు నంగీకరింపరాదు. ఎల్లరు పూర్వోక్త పద్ధతితో పరమేశ్వరు నుపాసింపవలెను.

సంక్షిప్తముగా బ్రహ్మోపాసన నిరూపణము సమాప్తము

అథ ముక్తి విషయః సంక్షేపతః

—****—

ఏవం పరమేశ్వరోపాసనేన అవిద్యాఽధర్మాచరణ నివారణా చ్ఛుద్ధ విజ్ఞాన ధర్మానుష్ఠానోన్నతిభ్యాం జీవో ముక్తిం ప్రాప్నోతీతి.

అథాత్ర యోగశాస్త్రస్య ప్రమాణాని-తద్యథా "అవిద్యాఽస్మితా రాగద్వేషాఽభినివేశాః పంచ క్లేశాః" ౧ యో. పా. ౨. ౩.

"అవిద్యా క్షేత్రముత్తరేషాం ప్రసుప్తతను విచ్ఛిన్నోదారాణామ్" ౨ యో. పా. ౨. ౪.

"అనిత్యాశుచిదుఃఖానాత్మసు నిత్య శుచి సుఖాత్మ ఖ్యాతి రవిద్యా" ౩ యో. ౨. ౫.

"దృగ్దర్శన శక్త్యో రేకాత్మతేవాస్మితా" ౪ యో. ౨. ౬.

"సుఖానుశయో రాగః" ౫ యో. ౨. ౭.

"దుఃఖానుశయోద్వేషః" ౬ యో. ౨. ౮.

"స్వరసవాహీ విదుషోఽపి తథారూఢోఽభినివేశః" ౭ యో. ౨. ౯.

"తదభావాత్సంయోగాభావో హానం తద్దృశేః కైవల్యమ్" ౮ యో. పా. ౨-౨౫.

"తద్వైరాగ్యాదపి దోషబీజక్షయే కైవల్యమ్" ౯ యో. ౩-౫౦.

"సత్వపురుషయోః శుద్ధిసామ్యే కైవల్యమితి" ౧౦ యో. ౩-౫౫.

"తదా వివేకనిమ్నం కైవల్య ప్రాగ్భారం చిత్తమ్" ౧౧ యో. ౪-౨౬.

"పురుషార్థశూన్యానాం గుణానాం ప్రతిప్రసవః కైవల్యం స్వరూపనిష్ఠా వాచితి శక్తిరితి" ౧౨ యో. ౪-౩౪.

తె॥ పరమేశ్వరు నిట్లుపాసించినందువలన అవిద్యాది క్లేశములను అధర్మా చరణాది దుష్టగుణములను నివారించుకొని, శుద్ధవిజ్ఞానము, ధర్మాది శుభగుణముల యాచరణమువలన నాత్మోన్నతి నొనర్చుకొని జీవుడు ముక్తిని బొందును.

ఇక మోక్షవిషయమునకు జెందిన యోగశాస్త్రప్రమాణముల నిట ముందు వ్రాయుచున్నాము.

పూర్వ ముపాసనా ప్రకరణమున వర్ణించిన చిత్తవృత్తుల నైదింటిని విధిపూర్వకముగ నడ్డగించుటవలనను, మోక్షసాధనములందు సతతము ప్రవృత్తుడై యుండుటవలనను నీక్రిందవర్ణించిన క్లేశములైదును నశించును.

ఆ క్లేశము లివి– ౧. అవిద్య; ౨. అస్మిత, ౩. రాగము, ౪. ద్వేషము, ౫. అభినివేశము ౧.

(అవిద్యాక్షేత్ర...) అస్మిత మున్నగు నాలుగువిధములగు క్లేశముల యుత్పత్తిస్థానము– జనని – అవిద్య; అవిద్యలేని స్థానమున నస్మితాదులు జనింపనేరవనిభావము. మణులలోని సూత్రమువలె నవిద్య అస్మితాదులలో నన్నింటను నుండును. ఈ క్లేశములకు నాల్గువిధములైన యవస్థలున్నవి. ౧. ప్రసుప్తావస్థ, ౨. తనుఅవస్థ, ౩. విచ్ఛిన్నావస్థ, ౪. ఉదారావస్థ. ౨.

[౧. ప్రసుప్తావస్థ: చిత్తమున నవిద్యాది క్లేశము లుండును; కాని ఉద్ బోధకములు లేనపు డవి వానికార్యముల నారంభింపవు. కావున నవి సుప్తములు - నిద్రావస్థలో నుండును. ఉదా:- బాలకుని చిత్తమున నవిద్యాదులుండును. కాని, వానిని ప్రబోధించునవి యుండనందున నిద్రావస్థలో నున్నట్లుండును.

౨. తను అవస్థ: క్షీణస్థితి. ప్రతిక్లేశమునకు విరోధిభావన యుత్పన్న మైనపుడు క్లేశము క్షీణించును-తనుస్థితిబొందును. తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము ననుమూడును క్లేశములకు విరోధిభావనలు, వీని యనుష్ఠానమున నస్మితాది క్లేశములు క్షీణించును; లేక, సమ్యక్ జ్ఞానమవిద్యకు, భేదజ్ఞానమస్మితకు, మధ్యస్థత రాగద్వేషములకు, మృత్యువునకు భయపడకుండుట యభినివేశమునకును ప్రతిపక్షములు - విరోధులు. యోగమున నభ్యసించువారి క్లేశములు క్షీణావస్థను బొందును.

౩. ఈ క్లేశములు తనకంటె బలవంతమగు క్లేశముచే నణచబడినపుడు విచ్ఛిన్నావస్థలో నుండును.

ఉదా: రాగ ముద్బుద్ధమైనపుడు ద్వేషము విచ్ఛిన్నమగును. ద్వేషము ప్రబలమయినపుడు రాగము విచ్ఛిన్నమగును. పరస్పరవిరుద్ధములగు రెండు క్లేశము లొకే సమయమున నొకేవ్యక్తియందు తనతనకార్యముల నొనర్ప జాలవు.

౪. క్లేశము లుద్బుద్ధములై కార్యమొనర్చునపుడు ఉదారావస్థలో నున్న క్లెంచవలెను.

ఉదా: క్రోధియైన పురుషుడు క్రోధావేశమునకు లోబడి నపుడు అతని క్రోధము ఉదారావస్థలో నున్న క్లెంచవలెను.]

౧. అవిద్యాలక్షణము:—

(అనిత్యాశుచి...) క. (అనిత్య) కార్య పదార్థములను-ఉత్పన్నము లగు శరీరాది స్థూలపదార్థములను, లోకలోకాంతరములను-నిత్యములని యెంచుటయు, నిత్యములయిన ఈశ్వరుడు, జీవులు, జగత్కారణమగు ప్రకృతి అను నీమూడింటిని ననిత్యములని యెంచుటయు నవిద్యలో మొదటిభాగము. క్రియకు, క్రియావంతమగు వస్తువునకుగల సంబంధము, గుణమునకు గుణికిగల సంబంధము, ధర్మమునకు ధర్మికిగల సంబంధముకూడ నిత్యము-వీని ననిత్యములనుటయు నవిద్యయే.

ఖ: (అశుచి) మలమూత్రాదులతోగూడి, దుర్గంధయుక్తమగు శరీర మును పవిత్రమని యెంచుట, చెరువులు, నదులు, బావులు. కొలనులు మున్నగువానిని తీర్థములు పాపనివారకములు-అనియెంచుట, వానియం దలి జలమును చరణామృతమని త్రాగుటయు, ఏకాదశీ వ్రతము మున్నగు మిథ్యావ్రతముల నాచరించుచు నాకలిదప్పికలతో బాధపడుట, స్పర్శేం ద్రియ భోగముల నెక్కుడుగ ప్రేమించుటమున్నగు నశుద్ధ వస్తువులను శుద్ధములనియెంచుటయు, 'సత్యవిద్య' సత్యభాషణము, ధర్మము, సత్సం గము, పరమేశ్వరోపాసన, జితేంద్రియత, ఎల్లరకు నుపకారముచేయుట, ఎల్లరితో ప్రేమపూర్వక వ్యవహారమొనర్చుట మున్నగు శుద్ధవ్యవహారము లను, పదార్థములను నపవిత్రములని యెంచుటయు నవిద్యకు రెండవ భాగము.

గ: దుఃఖమును సుఖమనుకొనుట: విషయ తృష్ణ, కామము, క్రోధము, లోభము, మోహము, శోకము, ఈర్ష్య, ద్వేషము మున్నగు దుఃఖరూప వ్యవహారములలో సుఖములభించునని యాశపడుటయు. జితేంద్రియత, నిష్కామత, శమము, సంతోషము, వివేకము, ప్రసన్నత, ప్రేమ, మైత్రి, మున్నగు సుఖరూప వ్యవహారములలో దుఃఖముకలుగునని యెంచుటయు నవిద్యలో మూడవభాగము.

ఘ: (అనాత్మను) ఆత్మకానిదాని నాత్మయని యెంచుట - జడమగు శరీరమును చేతన మనుకొనుట-చేతనమును జడమనియెంచుట, అవిద్యలో నాల్గవభాగము;- ఈ యవిద్య ప్రపంచమునందలి యజ్ఞానులగు జీవుల బంధమునకు హేతువై, వారినెల్లపుడు నాడించుచుండును. ఇచ్లే పూర్వము చెప్పబడిన అనిత్యాశుచి దుఃఖానాత్మలను అనిత్యాశుచి దుఃఖానాత్మలని యెంచుటయు, నిత్యశుచి సుఖాత్మలను నిత్యశుచి-సుఖాత్మలుగా నెంచుటయు విద్యయనబడును. విద్యవలన నవిద్యతొలగినపుడు బంధనమునుండి విడివడి జీవుడు ముక్తుడగును. ౩.

౨. అవిద్యాకార్యమైన యస్మితకు లక్షణము:-

(అస్మితా) రెండవక్లేశము అస్మిత. వాస్తవమున జీవుడువేరు. బుద్ధి వేరు. భిన్నములైన జీవబుద్ధుల, నేకమని యెంచుట యస్మితయగును. దీనివలన నభిమానము-అహంకారము-కలుగును. అందువలన వ్యక్తి తన నందరకంటె గొప్పగా నెంచసాగును. సమ్యక్ జ్ఞానమువలన నభిమానము నశించి, అస్మిత దూరమగును. అప్పుడేమంచి గుణములను గ్రహింప రుచి గలుగును. ౪.

౩. రాగ లక్షణము:-

(సుఖానుశయీ రాగః) లోకమున సుఖముల ననుభవించినపుడు వాని వలన గలుగు సంస్కారముల వలన మరల నా సుఖములు స్మరణకువచ్చును. అప్పుడా సుఖములయందును, ఆ సుఖములుకలిగించుసాధనములందును తృష్ణ-ఆశ-లోభము-కలుగును-అదియేరాగము. మనుజుడు సంయోగము వియోగాంతమనియు, వియోగము సంయోగాంతమనియు దెలిసిన నాడు. అట్లేవృద్ధికంతము క్షయమనియు, క్షయమునకంతము వృద్ధి యనియు గుర్తించిననాడును రాగము నివృత్తమగును ౫.

(తదభావాత్...) అవిద్యాది క్లేశములు తొలగి, విద్యాది శుభగుణములు లభించినపుడు జీవుడు, తనకు బుద్ధితోగల సంయోగాది సర్వబంధనముల నుండియు, దుఃఖములనుండియు విడివడి ముక్తినిపొందును ౬.

(తద్వైరాగ్యా...) శోకరహితములగు విశోకాది సిద్ధుల వలనను విరక్తుడై, సర్వక్లేశములకు, దోషములకు మూల-బీజ-మగు నవిద్యను నశింప జేయుటకు దగిన యత్న మొనర్పవలెను. అవిద్యనశింపక మోక్షమెన్నడు లభింపనేరదు.

(సత్వపురుష...) బుద్ధి, పురుషుడు నను నీరెండింటి శుద్ధికలుగక మోక్షము లభింపదు. ౧౦.

బుద్ధియందుగల కర్తృత్వాభిమానము పోయి యది తనకు కారణ మగు ప్రకృతియందు లీనమగుటయే బుద్ధి శుద్ధియనబడును. బుద్ధిద్వార మున తనకు లభించు సుఖదుఃఖముల ననుభవింపకుండుటయే జీవునిశుద్ధి.]

(తరువివేక...) సర్వదోషములనుండివేరై, జ్ఞానమువంక జీవుడు మరలి నపుడు; కైవల్య-మోక్ష-ధర్మమునకు సంబంధించిన సంస్కారములతో నతని చిత్తము పరిపూర్ణమగును. అప్పుడే జీవునకు మోక్షము లభించును. బంధన హేతువులగు కర్మములలో జీవుడు చిక్కియున్నంతవరకు నతనికి ముక్తి లభించుట యసంభవము ౧౧.

కైవల్య-మోక్ష-లక్షణము :—

(పురుషార్థ...) కారణ - ప్రకృతికి - సంబంధించిన సత్వరజస్తమోగుణ ములు, వాని సర్వకార్యములు పురుషార్థ శూన్యములయిననాడు—పురుష నకవి చేకూర్చవలసిన భోగాపవర్గములను చేకూర్చి చరితార్థములయిననాడు- ఆ గుణములు వానికార్యములును, తమకు కారణమగు ప్రకృతి-ప్రధాన ములో లీనములగును. అప్పుడు జీవునియందు విజ్ఞానము, శుద్ధియు నేర్పడి జీవునకు స్వరూప ప్రతిష్ఠకలుగును-జీవుడు తన స్వాభావికశక్తితోను, గుణములతోను యుక్తుడయియుండును. శుద్ధస్వరూపుడగు పరమేశ్వరుని స్వరూపమగు విజ్ఞానము-ప్రకాశము-నిత్యానందమున నుండును. ఆ స్థితినే కైవల్యము-మోక్షము-అందురు. ౧౨.

సం॥ అథ న్యాయశాస్త్ర ప్రమాణాని :—

"దుఃఖ జన్మ ప్రవృత్తి దోష మిథ్యాజ్ఞానానా ముత్తరోత్తరాపాయే తద నంతరాపాయా దపవర్గః" ౧ న్యాద. ౧. ౧. ౨

"బాధనాలక్షణం దుఃఖమితి" ౨ న్యాద. ౧. ౧. ౨౧.

"తదత్యంత విమోక్షోఽపవర్గః" ౩ న్యాద. ౧. ౧. ౨౨.

తె॥ ముక్తివిషయమున గౌతమ నిర్మిత న్యాయదర్శన ప్రమాణములు :—

(దుఃఖజన్మ...) యథార్థజ్ఞానమువలన మిథ్యాజ్ఞానము — అవిద్య — నశించును. అప్పుడు జీవునియందుగల రాగద్వేషములనెడి దోషములు

నష్టమగును. అటుపైన ప్రవృత్తి-అధర్మము, అన్యాయము, విషయాసక్తి మున్నగు పాపములు దూరమగును. ప్రవృత్తి లేనపుడు, దానివలనగలిగెడి జన్మముకూడ దొలగిపోవును. జన్మములేనందున సర్వదుఃఖములు బొత్తిగా లేకుండ పోవును. ఇట్లు దుఃఖాభావముకలిగి జీవుడు పరమానంద ప్రదమగు మోక్షదశలో పరమాత్మతోగూడి యానందమునే యనుభవించును. ఇదియే మోక్షము. ౧.

(బాధనా...) సర్వవిధములగు బాధ - ఇచ్ఛావిఘాతము - పరతంత్రత - దుఃఖమనబడును ౨.

(తదత్యంత...) అట్టిదుఃఖాత్యంతా భావమువలనను, పరమాత్మ సంబంధమువలనను పరమానందము ప్రాప్తించును. ఆ పరమ సుఖప్రాప్తియే మోక్షమనబడును ౩.

సం॥ అథ వేదాంత శాస్త్రస్య ప్రమాణాని:-

"అభావం బాదరి రాహ హ్యేవమ్" ౧ బ్రహ్మసూ. ४. ౩. ౧౦.

"భావంజై మినిర్వికల్పామననాత్" ౨ ४. ४. ౧౧.

"ద్వాదశాహవ దుభయవిధం బాదరాయణోఽతః" ౩ బ్ర. ४. ४. ౧౨.

"యదా పంచావతిష్ఠంతే జ్ఞానాని మనసా సహ బుద్ధిశ్చ న విచేష్టతే. తమాహుః పరమాగతిమ్" ౧ కఠో వల్లీ. ౬. మం. ౧౦.

"తాం యోగమితి మన్యంతే, స్థిరామింద్రియధారణామ్ అప్రమత్త స్తదా భవతి, యోగోహి ప్రభవాప్యయౌ" ౨ కఠ. వ. ౬. ౧౧.

"యదాసర్వేప్రముచ్యంతే కామా యేఽస్య హృదిశ్రితాః, అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే" ౩ కఠ. వ. ౬. ౧౪.

"యదాసర్వే ప్రభిద్యంతే హృదయస్యేహ గ్రంథయః, అథమర్త్యోఽమృతో భవత్యేతావ దనుశాసనమ్" ४ కఠ. వ. ౬. ౧౫.

"దైవేన చక్షుషామనసైతాన్ కామాన్పశ్యన్ రమతే" ౫.

నాందో. ప్రపా. ౭. ఖం. ౧౭. ౫.

"య ఏతే బ్రహ్మలోకే, తం వా ఏతం దేవా ఆత్మానమపాసతే, తస్మాత్తే షాగ్ం సర్వేచలోకా ఆత్తాః సర్వేచకామాః స సర్వాగ్ంశ్చ లోకానాప్నోతి. సర్వాగ్ంశ్చకామాన్, యస్తమాత్మాన మనువిద్య (ఏ) జానాతీతి హ ప్రజాపతిరువాచ, ప్రజాపతిరువాచ" ౬.

ఛాం. ౭. ౧౨. ౬.

"యదంతరాపస్తద్ బ్రహ్మ తదమృతగ్ం స ఆత్మా, ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే. యశోఽహం భవామి, బ్రాహ్మణానాం యశో, రాజ్ఞాం యశోవిశామ్, యశోఽహమను ప్రాపత్సి. సహాహం యశసాంయశః" ఽ

ఛాం. ఽ. ౧౪. ౧.

తె॥ వ్యాసరచిత (బ్రహ్మసూత్రములు) వేదాంతదర్శనము లోను నుపనిషత్తుల లోను వ్రాయబడిన ముక్తి స్వరూప లక్షణములనిట వ్రాయుచున్నాము.

(అభావం...) వ్యాసునితండ్రి బాదరి. అతడాచార్యుడు. ముక్తివిషయమున నతని యభిప్రాయము-'జీవుడు ముక్తదశను బొందినపుడు శుద్ధ మనస్సు (శుద్ధసంకల్పమొనర్చుశక్తి)తో పరమేశ్వరునితోబాటు పరమానందమగు మోక్షముననుండును. ఈ రెండింటికి (జీవాత్మ-శుద్ధసంకల్పశక్తి) భిన్నమైన శరీరముకాని, ఇంద్రియాది ప్రాకృతిక పదార్థములు కాని యట నుండవు. ౧.

(భావంజైమినిః...) ఈ విషయమునందే వ్యాసునకు ముఖ్యశిష్యుడైన జైమిని ముని యభిప్రాయము. 'మోక్షమున శుద్ధమనస్సు (శుద్ధమానసిక శక్తి) ఉండును. అట్లే శుద్ధసంకల్పమయ శరీరము, అట్లే ప్రాణాదులు, ఇంద్రియముల శుద్ధశక్తియు నుండును. కారణమేమన :— ఉపనిషత్తునందు 'స ఏకధాభవతి, ద్విధాభవతి, త్రిధాభవతి' (ఛాం. ఽ. ౨. ౯. ౨.) 'అత డొకటిగాను, రెండుగాను, మూడుగానుఅగును.) అని వికల్పములు-

అనేక భావములను ప్రతిపాదించు వచనము లీవిషయమున ప్రమాణములుగా నున్నవి. ముక్తజీవుడు సంకల్పమాత్రమున నానావిధములగు నప్రాకృతిక ములు, దివ్యములునగు సాంకల్పిక శరీరములను రచించుకొనును. కోరినంత వానినిచెంటనే విడువనుగలడు. అతనికి శుద్ధజ్ఞాన ప్రకాశమటనుండును. ౨

[ఇట దివ్యశరీరమన, వాస్తవమున నటనేదో యొక శరీరముండునని యభిప్రాయముకాదు. "మనవంటి సాధారణ పురుషుల శరీరముకంటె ముక్తపురుషుని శరీరము మిక్కిలి సుందరమై, శోభనాంగములు కలదై, అధికశక్తిమంతమై యుండుననియు దివ్యశరీరమున కభిప్రాయముకాదు. ముక్తావస్థయందు జీవునకు ప్రకృతితో నెట్టిసంబంధమునుండదు. మనస్సు విషయములోను నిల్లేయొంచవలెను. మనస్సుకూడ ప్రాకృతికమే. జీవుడు బంధనావస్థలో నున్నపుడే శక్తులమూలమున మనస్సు, ఇంద్రియములు

మున్నగువాని పలన సాంసారికసుఖముల ననుభవించునో యాశక్తులు ముక్తావస్థయందు జీవుడు స్వస్వరూపమున నున్నపుడు-బాగుగ వికసించును. సంసారావస్థలో జీవునియందీశక్తులున్నను నవి యవిద్యాదులవలన నణగి యుండును. కార్యకరణశక్తి యుడిగియుండును. అందువలన సాంసారిక సుఖముల ననుభవించుటకు జీవునకు ప్రాకృతికములయిన మనస్సు మున్నగు ఇంద్రియము లవసరములగును. ముక్తావస్థయందవిద్యయుండదు. కావున నా స్వాభావిక శక్తులు ప్రకటముగ జీవునకానందము ననుభవింపజేయ సమర్థములగును. అప్పుడు ప్రాకృతికములైన మనస్సు మున్నగుసాధనము లవసరములుకావు. ఈ భావమునే మహర్షి దయానందుడు, సత్యార్థ ప్రకాశమున నవమసముల్లాసమునందు 'కృణ్వన్ ప్రోత్రం భవతి' అను శతపథ బ్రాహ్మణవాక్య ప్రమాణములతో స్పష్టము చేసియున్నాడు. ఈ శుద్ధ శక్తుల సముదాయమేయాముక్త దశలో నాత్మకు శరీరమగును. ఇవియే యింద్రియములు, మనస్సుకూడ. ఇదియే దివ్యశరీరము. దీనితోనే పరమాత్మలో నతడిటునటు చరించును. కావున ముక్తదశలో మనస్సు మున్నగు నామములతో జెప్పబడు శుద్ధశక్తుల భావము, ప్రాకృతికము లయిన మనస్సు మున్నగువాని యభావము రెండును నుండును:— అప్పుడు సద్గుణముల భావము, అసద్ గుణముల యభావము నుండును. ఈ భావాభావముల యునికిని వ్యాసమహర్షి తదుపరి సూత్రమున బ్రకటించి యున్నాడు. దీనిని మహర్షి దయానందుడు నంగీకరించి యున్నాడు.]

(ద్వాదశాహ...)ఈముక్తి విషయమున బాదరాయణుని వ్యాసమహర్షి యభిప్రాయము:- "ముక్తియందు భావము అభావము రెండును నుండును- ప్రాకృతికములగు మనస్సు, ఇంద్రియములు, శరీరము మున్నగు సాధనములు లేనందున నవిద్యాది క్లేశములు, అజ్ఞానము, అశుద్ధి మున్నగు దోషముల యభావమేర్పడును. శుద్ధసామర్థ్యము (శక్తి) తో గూడిన జీవుడు ముక్తి యందుండుటవలన పరమానందము, జ్ఞానము, శుద్ధత మున్నగు సర్వసత్య గుణముల భావముండును. ఇందులకు దృష్టాంతము. వానప్రస్థాశ్రమమున పండ్రెండుదినములు ప్రాజాపత్యవ్రత మొనరింపవలసి యున్నది. అప్పుడు కొలదిగా భుజించుటవలన కొలదిగా నాకలియుండును:— తుత్తు (ఆకలి) నకు కొంత భావము, కొంత యభావమునుండును. ఇట్లే మోక్షమునందును పూర్వముచెప్పినట్లు భావాభావములుండునని యెంచవలెను. ౩

['ద్వాదశాహవత్' అనుసూత్రమున ద్వాదశాహమను సత్రము ఉదాహరణముగ గ్రహింపబడినది. వాని వ్యాఖ్యానము ఋత్తు-ఆకలి-యొక్క-భావాభావములని అజమీర్‌లో అచ్చైన భాష్యభూమికలో నున్నట్లు వ్రాయబడినది. ఇయ్యది పండితుల కాలోచనీయాంశము. పండితమండలిలో నీ ద్వాదశాహ పదము యాగవాచకముగ ప్రసిద్ధమైయున్నది. ద్వాదశాహ యాగమునకు సత్రమనియు, అహీనమనియు రెండు నామములున్నవి. ఇందులకు ప్రమాణవాక్యములున్నవి. ఇట్లే ముక్తావస్థయందును భావాభావములను దెలుపు వాక్యములును గలవు. కావున ముక్తియందు భావాభావములున్నవనుట నిక్కువము. 'ద్వాదశాహ మునకు సత్రమనుటకు కారణము:— 'సత్ర' లక్షణము ననుసరించి (క) ఈ యాగమున యజమానులనేకు లుందురు. (ఖ) 'య ఏవం విద్వాంసః సత్రముపయంతి' అను నీ వాక్యమున ద్వాదశాధికారమున 'ఉపయంతి' శబ్దప్రయోగమున్నది. (గ) అట్లే "సప్తదశావరా శ్చతుర్వింశతిపరమాః సత్రమాసీరన్" ఈ వాక్యమున 'ఆసీరన్' అను పదమున్నది. ఈ మూడును 'సత్ర'మునకు లక్షణములు. ఈ యాగమును 'అహీన' మనియునందురు. ఇందు '(క) యజమానుడు నియతుడగును. (ఖ) 'ద్వాదశాహేన ప్రజాకామం యాజయేత్' ఈ వాక్యమున 'యాజయేత్' అని ప్రేరణ చేయబడినది.]

ఇట్లు వేదాంతశాస్త్రమున ముక్తివిషయము నిరూపింపబడినది. ఇక నుపనిషత్కారుల మతము వ్రాయుచున్నాము.

(యదాపంచావ...) మనస్సుతోఁబాటు జ్ఞానేంద్రియము లైదును పరమేశ్వరునియందు స్థిరములై, యెల్లపుడు నతనియందే రమించునపుడు బుద్ధియంతయునందులకు విరుద్ధముగా ప్రవర్తింపకున్న పరమగతి - మోక్ష మనబడును. ౧.

[ఇది జీవన్ముక్తావస్థ-దీనికి పిమ్మట విదేహముక్తి యనాయాసముగ సిద్ధించును.]

(తాంయోగం...) ఇంద్రియ శుద్ధిని స్థిరతను విద్వాంసులు యోగ మందురు. మనుష్య డుపాసనాయోగమువలన పరమేశ్వరునిఁబొంది, ప్రమాద రహితుడైనపుడు, వాడు మోక్షమునుబొందినట్లెంచవలెను. ఆ యుపాసనాయోగము (ప్రభవః) శుద్ధిని, సత్యగుణములను ప్రకాశింప

జేయునదియు, (అవ్యయః) సమస్తాశుద్ధిని, దోషములను, అసత్యగుణములను నశింప జేయునదియునగును. కావున నుపాసనాయోగమే ముక్తికి సాధనము. ౨.

(యదాసర్వే...) మనుష్యుని హృదయము చెడు కర్మములనుండివేరై శుద్ధమైన నాడతడు మోక్షమునుబొంది బ్రహ్మానంద యుక్తుడగును. ౩.

పూ. ప: ఈ మోక్షపదమేదేని స్థానాంతరమా? లేక బ్రహ్మాకంటె భిన్నమైన పదార్థవిశేషమా? అదియొక స్థానముననుండునా? అంతట నుండునా?

ఉ. ప: అది స్థానాంతరముకాదు. అంతట వ్యాపకముగనుండు బ్రహ్మ పదమే మోక్షపదమనబడును. ముక్తపురుషుడా మోక్షపదమునేపొందును. (యదాసర్వే–) జీవుని యవిద్యాది బంధన గ్రంథులన్నియు విడివడినపు డతనికి ముక్తిలభించును. ఇదియే శాస్త్రశిక్షణ. ౪.

పూ. ప: ముక్తియందు శరీరము, ఇంద్రియాదులు నుండవు కావున జీవాత్మ వ్యవహారమునెట్లొరుగును? ఎట్లు చూడగలుగును?

ఉ. ప: (దైవేన...) ఆ జీవుడు ఇంద్రియాదులకు చెందిన శుద్ధశక్తి, మనస్సుయొక్క శుద్ధశక్తితో ఆనందరూపమగు కార్యము నెరుగగలుగును. భోగించుచు నెల్లపుడు బ్రహ్మమునందు రమించును. ౫.

పూ. ప: ముక్తజీవుడు సృష్టిలోనంతట దిరుగునా? లేక యొకచోట నిలకడగానుండునా!

ఉ. ప: (యపశేబ్రహ్మలోకే...) ముక్తజీవులు పరమేశ్వరుని బొంది సర్వాత్మయగు నతని నుపాసించుచు, నతనియాశ్రయముననే యుందురు. కావున నా జీవులు లోక లోకాంతరములలో నంతట వచ్చుచు బోవుచు నుందురు. ఎక్కడను నా జీవులకాటంకముండదు. వారి కామనలన్నియు పూర్ణములగును; ఏదియు నపూర్ణముకాదు. కావున నేమనుజుడు పూర్వోక్తరీతితో పరమేశ్వరుని సర్వాత్మగా నెరింగి, యుపాసించునో, అతడు తనకామనల నన్నింటిని పూర్ణముగబొందును. ప్రజాపతియగు పరమేశ్వరుడీ విషయమును వేదములందు జీవుల కెల్లరకు జెప్పియున్నాడు.

మోక్షము నెల్లజీవులు కోరవలెనని యభిప్రాయము. (యదంతరా) ఆత్మలకు నంతర్యామియగు వానిని బ్రహ్మమందురు. అతడే యమృతము-మోక్షస్వరూపుడు. అతడన్నింటికి నంతర్యామియే కాని, యతనికి నంతర్యామి యొండునులేదు. అట్టి ప్రజానాథుడగు పరమేశ్వరుని వ్యాప్త రూపమును నేను శరణుజొత్తును. లోకమునగల పూర్ణవిద్వాంసులైన బ్రాహ్మణులలో నేను (యశః) కీర్తిని బొందుదునుగాక! (రాజ్ఞాం) క్షత్రియులయు, (విశాం) వైశ్యులయు, మధ్య నేను యశస్వినగుదును గాక! ఓ పరమేశ్వర! నేను యశస్సులలో యశస్వినిగా నెంచుచున్నాను. నీవును కృపతో నన్ను నీ సమీపమున జేర్చుకొనుము. నేను జన్మబంధన మున బడకుందునుగాక! ౭.

సం॥ "అణుః పంథా వితరః పురాణో మాగ్ం స్పృష్టో విత్తో మయైవ।
తేన ధీరా అపియంతి బ్రహ్మవిద ఉత్క్రమ్య స్వర్గంలోకమితో విముక్తాః"
౧. శ. కాం. ౧౪. ఖ. ౩. ౧౧.

"తస్మిఞ్ఛుక్ల ముత నీలమాహుః పింగలం హరితం లోహితంచ,
ఏషపంథా బ్రహ్మణాహానువిత్త స్తేనైతి బ్రహ్మవిత్తేజసః పుణ్యకృచ్చ." ౮
శ. కా. ౧౪. ఖ. బ్రా. ౩. కండి. ౧౩.

"ప్రాణస్య ప్రాణ ముత చక్షుషశ్చక్షు రుత శ్రోత్రస్య శ్రోత్ర మన్నస్యాన్నం మనసోయే మనోవిదుః. తే నిచిక్యుర్ బ్రహ్మ పురాణ మగ్ర్యం మనసై వాప్తవ్యం నేహనానాస్తి కించన" ౩ శ.కాం. ౧౪. అ. ఖ. బ్రా. ౩. కండి. ౭౧.

"మృత్యోః స మృత్యుమాప్నోతి యఇహ నానేవ పశ్యతి. మనసై వానుద్రష్టవ్య మేతదధ్రువమప్రమేయం"
౪. శ. కాం. ౧౪. అ. ఖ. బ్రా. ౩. కండి. ౭౭.

"విరజః పరఆకాశాత్ అజ ఆత్మా మహాధ్రువః।
తమేవ ధీరో విజ్ఞాయ, ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః" ౫
శ. కాం. ౧౪. అ. ఖ. బ్రా. ౩. కండి. ౭౩.

"సహోవాచ, ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదంతి అస్థూల మనణ్వహ్రస్వ మదీర్ఘమలోహిత మస్నేహ మచ్ఛాయ మతమోఽవాయ్వ నాకాశ మసంగ మస్పర్శ మగంధ మరస మచక్షుష్కమశ్రోత్ర మవా గమ

[ఈ చివరివాక్యమునకు మూల మంత్రభాగమిది "బిందుమాత్రిగామ్"]

నోఽతేజస్క మప్రాణ మసుఖమనామా శోత్ర మజర మమర మభయమమృత మరజోఽశబ్ద మవివృత మసంవృత మపూర్వ మనపర మనంతర మబాహ్యం న తదశ్నోతి కశ్చన న తదశ్నోతికశ్చన" ౯

శత. కాం. ౧౪. అ. ౬ బ్రా. ౩. కండిక. ౩.

ఇతి ముక్తైః ప్రాప్తవ్యస్య మోక్షస్వరూపస్య సచ్చిదానందాదిలక్షణస్య పర బ్రహ్మణః ప్రాప్త్యా జీవః సదా సుఖీ భవతీతి బోధ్యమ్.

తె॥ శతపథ బ్రాహ్మణము ననుసరించి ముక్తిమార్గ స్వరూప వర్ణనము. (అణుఃపంథా...) ముక్తిమార్గ మత్యంత సూక్ష్ముము (వితతః) ఆమార్గమున, సుదృఢమగు నౌకతోసముద్రమును తరించునట్లు సర్వదుఃఖములను సుగమ ముగ చరింపనగును. (పురాణః) ఈ మార్గము ప్రాచీనము. (స్పృష్టః) ఈశ్వరుని కృపచే నాకది లభించినది. ఆ మార్గము మూలము ననే సర్వ దోషములనుండియు, దుఃఖములనుండియు ముక్తులైన (ధీరాః) విచార శీలురు, బ్రహ్మవిదులు, వేదవిదులునైన జీవులు (ఉత్క్రమ్య) సత్యమగు తమ పురుషార్థముతో సర్వదుఃఖముల నుల్లంఘించి, (స్వర్గం లోకం) సుఖ స్వరూపమగు బ్రహ్మలోకము బొందుదురు. ౧

(తస్మిన్ శుక్ర...) ఆమోక్షప్రదమగు బ్రహ్మమునందు, (శుక్ల) శ్వేతము, (నీలము) శుద్ధఘనశ్యామము, (పింగల) పీతశ్వేతము, (హరిత) ఆకుపసుపు (లోహిత) ఎరుపు మున్నగు గుణములుగల లోక లోకాంతరము లిమిడి యున్నవి:- లేక ప్రకాశితములగుచున్నది. ఈ మోక్షమార్గము పరమేశ్వ రుని ప్రేమించువారికే లభించును. ఆమార్గముతోనే బ్రహ్మమునెరుగు వాడు. (తైజసః) శుద్ధస్వరూపుడు, పుణ్యాచరణుడునగు మనుష్యుడు మోక్షసుఖమును బొందును. మరియొకవిధమున బొందడు. ౨

(ప్రాణస్యప్రాణ...) ప్రాణమునకు ప్రాణము, నేత్రమునకు నేత్రము, శ్రోత్రమునకు శ్రోత్రము, అన్నమున కన్నము, మనస్సునకు మనస్సును నగు పరమేశ్వరు నెరుంగు విద్వాంసుడు—పురాతనము, సర్వశ్రేష్ఠము, మనస్సుతో ప్రాపింప యోగ్యమునగు బ్రహ్మమును బొందును. ఇట్లు మోక్షసుఖమునుబొంది యానందమున నుండును. (నేహనానా) ఆమోక్ష ప్రద బ్రహ్మమొక్కటియే. ఆ యద్వైత (ఏక) బ్రహ్మమును బొందుటకే ప్రతివాడును యత్నింపవలెను. ౩

(మృత్యోఃసమృత్యు...) బ్రహ్మము నొక్కటిగా నెంచక, రెండుమూడు పది యిరువది బ్రహ్మములున్నవని, అనేక పదార్థముల కలయికచే బ్రహ్మ మయినదని కాని యెంచువాడు మాటిమాటికి మృత్యువాతంబడును. జన్మ మరణములను బొందును. సచ్చిదానంద స్వరూపము బ్రహ్మమొక్కటియే, అయ్యది వ్యాపకమై యన్నింటియందును స్థిరమైయున్నది. దానిని మనస్సుతోనే యెరుగగలము. ఇతర సాధనములతో నెరుగజాలము. అది యన్నింటికంటె సూక్ష్మము. ౪

(విరజఃపర ఆ...) ఆబ్రహ్మము నిత్యపరహితము; రోగరహితము. ఆకాశముకంటెను బరమసూక్ష్మము. (అజః) జన్మరహితము. (మహోధ్రువ) మిక్కిలి నిశ్చలము. జ్ఞానులైనవా రాబ్రహ్మమునే యెరింగి, తమ బుద్ధి విశాలమొనర్చు కొనవలెను. అప్పుడే వారు బ్రాహ్మణులనబడుదురు. ౫

(సహోవాచ ఏ...) ఁయాజ్ఞవల్క్య డనుచున్నాడు. 'ఓ గార్గి! విద్వాంసులిట్లు చెప్పుచున్నారు. 'ఆ బ్రహ్మము స్థూలముకాదు, సూక్ష్మ ముకాదు. లఘువుకాదు. దానిలో, ఎఱుపు, స్నేహము, ఛాయ, అంధ కారము, నేదియులేదు. అదివాయువుకాదు; ఆకాశముకాదు. దాని యందు, సంగము, శబ్దస్పర్శ గంధరసములు, నేత్రకర్ణ వాఙ్మనస్సులు, తేజస్సు, ప్రాణము, ముఖ్యనామ గోత్రములు, వృద్ధావస్థ, మరణము, భయము, రాగము, సంకోచ వికాసములు, పూర్వాపరములు, బాహ్యా భ్యంతరములు మున్నగు గుణదోషములేమియులేవు. అదిమోక్షస్వరూ పము. సాకారపదార్థము లభించినట్లు అదియెవరికిని లభింపదు. ఎవడును నా బ్రహ్మమును మూర్తద్రవ్యమువలె ప్రాప్తింపడు. అదియన్నింటియందు పరిపూర్ణమైయుండి యన్నింటి నంటకయుండు నద్భుతస్వరూపము కలది, మూర్తద్రవ్యమును చక్షురాదీంద్రియములతో జూడనేరదు. అది బాహ్యేం ద్రియములకు కనిపింపదు. ౬.

మనుజుడిట్లు మోక్షప్రదబ్రహ్మమునుబొంది సుఖించును.

అథవైదిక ప్రామాణ్యమ్ :—

"యే యజ్ఞేన దక్షిణయా సమక్తా ఇంద్రస్య సఖ్య మమృతత్వ మానశ। తేభ్యో భద్రమంగిరసో వో అస్తు. ప్రతిగృభ్ణీత మానవం సుమేధసః" ౧

ఋ. అ. వ. అ. ౩. వ. ౧. మం. ౧.

"సనోబంధుర్ జనితా సవిధాతా ధామానివేద భువనాని విశ్వా।
యత్రదేవా అమృతమానశానాస్తృతీయే ధామన్నధ్యైరయంత" ౩
య. అ. ౩౨. ౧౦.

అవిద్యాస్మితే త్యాదభ్యా ధ్యైరయంతేత్యంతేన మోక్షస్వరూప నిరూపణ మస్తీతి వేదితవ్యమ్. ఏషామర్థః ప్రాకృత భాషాయాం ప్రకాశ్యతే.

ఇతి ముక్తి విషయః సంక్షేపః

తె॥ (యేయజ్ఞేన–) పూర్వోక్తమగు జ్ఞానరూపమగు యజ్ఞము, ఆత్మాది ద్రవ్యములను పరమేశ్వరునకు దక్షిణగా నర్పించుముక్తజీవులు మోక్ష మున ప్రసన్నులుగ నుందురు. (ఇంద్రస్య) పరమేశ్వరుని మైత్రితో మోక్ష భావమును బొందిన వారికే భద్రమనుపేరుగల సర్వసుఖములు నియతము చేయబడినది. (అంగిరసః) వారిప్రాణములు, (సుమేదసః) వారిజ్ఞానమును మిక్కిలిగ బెంచును. అవి మోక్షప్రాప్తమగు మనుష్యుని తమసమీపమున నానందమున నుంచును. ముక్తపురుషులు తమజ్ఞానములో పరస్పర మొకరి నొకరు చూతురు. కలిసికొందురు. ౧.

(సనోబంధుః–) మానవులెల్లరు "నాపరమేశ్వరుడు తమకు బంధువు– దుఃఖములను నాశమొనర్చువాడు, (జనితా) అతడే సర్వసుఖములను, సమస్తజగత్తును నుత్పన్నము చేయువాడు, (విధాతా) పాలించువాడు నై యున్నాడు. అతడే సర్వకామములను బూర్ణ మొవర్చువాడు; సర్వ లోకములను నెరుగువాడు. ఆపరమేశ్వరునందే విద్వాంసులు మోక్షము నుబొంది సదానందమున నుందురు. తృతీయధామము–శుద్ధ సత్వ సహిత మగు సర్వోత్తమ సుఖమునందు సదా సదా స్వచ్ఛందులై రమింతురు." అని యెరుంగవలెను. ౨.

ఇట్లు ముక్తి విషయము సంక్షేపముగ కొంత వర్ణింపబడినది. కొంత ముందుకూడ నక్కడక్కడ వర్ణింతుము. (వేదాహమేతం) అనుమంత్ర మున గూడ కొంతముక్తి విషయము పూర్వము చెప్పబడినది.

సంక్షేపముగ ముక్తి విషయము సమాప్తము.

అథ నౌవిమానాది విద్యావిషయ స్సంక్షేపతః

—****—

సం॥ "తుగ్రోహభుజ్యుమశ్వినోదమేఘే రయిం న కశ్చిన్ మమృవాం అవాహాఃు;
తమూహథుర్ నౌభిరాత్మన్వతీభి రంతరిక్షప్రుద్భిరపోదకాభిఃు"

ఆ.ఆ.వ.మం.౧-ఋు.౧౮౨-౪-౩.

"తిస్రఃు క్షప త్రిరహాతివ్రజద్భిర్ నాసత్యా భుజ్యు మూహథుఃు పతంగైఃు.
సముద్రస్య ధన్వన్నార్ద్రస్య పారే త్రిభీ రథైఃు శతపద్భిఃు షడశ్వైఃు"

౨-ఋు.౧౮౨-౪.

"అనారంభణే తదవీరయేథా మనాస్థానే అగ్రభణే సముద్రే.
యదశ్వినా ఊహథుర్ భుజ్యుమస్తం శతారిత్రాం నావ మాతస్థివాంసమ్"

౩-ఋు.౧౮౨-౫.

ఏషామభిప్రాయఃు :—

తుగ్రో హేత్యాదిషు మంత్రేషు శిల్పవిద్యా విధీయత ఇతి. (తుగ్రోహ) తుజి-హింసా బలాదాననికేతనేషు. అస్మాద్ధాతోఃు కాణాదికే రక్ ప్రత్యయే కృతే 'తుగ్ర' ఇతిపదం జాయతే. యఃకశ్చి ద్ధనాభిలాషీ భవేత్ స (రయిం) ధనం కామయమానో (భుజ్యుం) పాలనభోగమయం ధనాదిపదార్థభోగ మిచ్ఛన్ విజయంచ పదార్థ విద్యయా స్వాభిలాషం ప్రాప్నుయాత్. సచ (అశ్వినా) పృథివీమయైఃు కాష్ఠలోష్టాదిభిఃు పదార్థైర్ నావం రచయిత్వా అగ్ని జలాది ప్రయోగేణ (ఉదమేఘు) సముద్రే గమయే దాగమయేచ్చ. తేన ద్రవ్యాది సిద్ధిం సాధయేత్. ఏవంకుర్వన్ (నకశ్చిద్మమృవాన్) యోగ క్షేమ విరహఃసన్ న మరణం కదాచిత్ ప్రాప్నోతి.

పూ. పఃు కుతఃు?

ఉ. పఃు తస్య కృతపురుషార్థత్వాత్. అతో నావం (అవాహఃు) అర్థాత్ సముద్రే ద్వీపాంతరగమనం ప్రతి నావో వాహనావహనే పరమప్రయత్నేన నిత్యం కుర్యాత్. కౌ సాధయిత్వాఃు (అశ్వినా) ద్యౌరితిద్యోతనాత్మక-అగ్ని ప్రయోగేణ, పృథివ్యా పృథివీమయేనయస్తామ్రరజత ధాతుకాష్ఠాది మయేన చేయం క్రియా సాధనీయా. అశ్వినౌ యువాం తౌ సాధితౌ ద్యౌ నావాదికం యానం (ఊహథుఃు) దేశాంతర గమనం సమ్యక్ సుఖేన ప్రాపయతఃు.

పురుషవ్యత్యయే నాత్ర ప్రథమపురుషస్థానే మధ్యమపురుష ప్రయోగః. కథం భూతైర్ యానైః? (నౌభిః) సముద్రే గమనాగమన హేతు రూపాభిః (ఆత్మన్వతీభిః) స్వయంస్థితాభిః స్వాత్మీయస్థితాభిర్వా, రాజపురుషైర్ వ్యాపారిభిశ్చ మనుష్యైర్ వ్యవహారార్థం సముద్రమార్గేణ తాసాం గమనాగమనే నిత్యం కార్యే—ఇతిశేషః. తథా తాభ్యా ముక్త ప్రయత్నాభ్యాం భూయాం స్యన్యాన్యపి విమానాదీని సాధనీయాని.

ఏవమేవ (అంతరిక్షప్రుద్భిః) అంతరిక్షం ప్రతి గంతృభిర్ విమానాఖ్య యానైః సాధితైః సర్వైర్ మనుష్యైః పరమైశ్వర్యం సమ్యక్ప్రాపణీయమ్. పునః కథం భూతాభిర్ నౌభిః? (అపోదకాభిః) అపగతం దూరీకృతం [ఉదకం] జలలేపోయాసాం తా అపోదకా నావః; అర్ధాత్ సచ్ఛిక్క—నాః తాభిః ఉదరే జలాగమన రహితాభిశ్చ సముద్రేగమనం కుర్యాత్. తథైవ భూయానైర్ భూమౌ, జలయానైర్జలే, అంతరిక్షయానైశ్చాంతరిక్షే, చేతి త్రివిధం యానం రచయిత్వా జలభూమ్యాకాశ గమనం యథావత్ కుర్యాదితి. అత్రప్రమాణమ్:—

"అధతో ద్యుస్థానా దేవతాస్తాసామశ్వినౌ ప్రథమాగామినౌ భవతోఽశ్వినౌ యద్ వ్యశ్నువాతే సర్వం, రసినాన్యో, జ్యోతిషాఽన్యః, అశ్వైరశ్వినా విత్యౌర్ణవాభః తత్కావశ్వినౌ? ద్యావాపృథివ్యావిత్యేకే, అహోరాత్రా విత్యేకే. సూర్యాచంద్రమసావిత్యేకే. నిరు. అ. ౧౨. ఖం. ౧.

"తథాశ్వినౌచాపి భర్తారౌ, జర్భరీ భర్తారావిత్యర్థః, తుర్ ఫరీతు హన్తారౌ; ఉదన్యజేవేత్యుదకజే ఇవ రత్నే సాముద్రే." నిరు. అ. ౧౩.౫౦.౫.

ఏతైః ప్రమాణైరేతత్ సిద్ధ్యతి:— వాయుజలాగ్ని పృథివీ వికార కలా కౌశల సాధనేన త్రివిధం యానం రచనీయమితి. ౧

(తిస్రఃక్షపస్త్రిరహా....) కథంభూతైర్ నావాదిభిః? తిసృభీ రాత్రిభి స్త్రిభిర్ దినైః, (ఆర్ద్రస్య) జవేన పూర్ణస్య సముద్రస్య తథా (ధన్వనః) స్థలస్య అంతరిక్షస్య పారే (అతివ్రజద్భిః) అత్యంతవేగవద్భిః, పునః కథంభూతైః (పతంగైః) ప్రతిపాతం వేగేన గంతృభిః, తథా (త్రిభీరథైః) త్రిభీ రమణీయ సాధనైః, (శతపద్భిః) శతేనా సంఖ్యాతేన వేగేన పద్భ్యాం యథా గచ్ఛేత్తా దృశై రత్యంతవేగవద్భిః, (షడశ్వైః) షడశ్వా ఆశుగమనహేతవో యంత్రాణ్యగ్ని స్థానాని వా యేషుతాని షడశ్వాని, తైఃషడశ్వైర్ యానైస్త్రిషు

మార్గేషు సుఖేనగంతవ్యమితిశేషః. తేషాం యానానాం సిద్ధిః కేన ద్రవ్యేణ భవతీత్యత్రాహ ? (నాసత్యా) పూర్వోక్తాభ్యా మశ్విభ్యామ్. అత ఏవోక్తం 'నాసత్యౌ ద్యావాపృథివ్యౌ'. ['నాసత్యౌ చాశ్వినౌ' ఇతినిరుక్తిః ఒ. ౧౩.] తాని యానాని (ఊహథుః) [పూర్వోక్తౌ ద్యావా పృథివ్యౌ తాని యానా న్యూహ తురిత్యర్థః] ఇత్యత్ర పురుషవ్యత్యయేన ప్రథమస్య స్థానే మధ్యమః, ప్రత్యక్ష విషయవాచకత్వాత్. అత్రప్రమాణమ్:—

"వ్యత్యయో బహులమ్" అష్టా. ౩-౧-౮౫.

అత్రాహ మహాభాష్యకారః:—

"సుప్తిఙపగ్రహలింగనరాణాం కాలహలచ్ స్వరకర్తృ యజ్ఞాఖ్యా.
వ్యత్యయ మిచ్ఛతి శాస్త్రకృదేషాం, సోఽపిచ సిద్ధ్యతి బాహులకేన"
ఇతి మహాభాష్య ప్రామాణ్యాత్.

తావేవ నాసత్యా వశ్వినౌ సమ్యగ్ యానాని వహతః, ఇత్యత్ర సామాన్య కాలే లిఙ్ విధానాత్ ఊహథురిత్యుక్తమ్. తావేవ తేషాం యానానాంముఖ్యే సాధనేస్తః. ఏవం కుర్వంతో భుజ్యుము త్తమ సుఖభోగం ప్రాప్నుయుర్ నాసత్యేతి. ౨.

హేమనుష్యాః: పూర్వోక్తాభ్యాం ప్రయత్నాభ్యాం కృతసిద్ధయానైః, (అనారంభణే) ఆలంబరహితే, (అనాస్థానే) స్థాతుమశక్యే, (అగ్రభణే) హస్తాలంబనావిద్యమానే, (సముద్రే) సముద్రవంత్యాపో యస్మిన్ తస్మిన్ జలేనపూర్ణే, అంతరిక్షేవా, కార్యసిద్ధ్యర్థం యుష్మాభిర్ గంతవ్యమితి, 'అశ్వినా ఊహథుర్భుజ్యు'మితి పూర్వవద్విజ్ఞేయమ్. తద్యానం సమ్యక్ ప్రయుక్తాభ్యాం తాభ్యమశ్విభ్యాం (అస్తం) క్షిప్తం చలితం సమ్యక్ కార్యం సాధయతీతి. కథం భూతాం నావం సముద్రే చాలయేత్ ? శతారిత్రామ్ శతాని అరిత్రాణి లోహమయాని సముద్రస్థలాంతరిక్షమధ్యే స్తంభనార్థాని గాధ గ్రహణార్థాని చభవంతి యస్యాంతాం శతారిత్రామ్. ఏవమేవ శత రిత్రం భూమ్యాకాశ విమానం ప్రతి యోజనీయమ్. తథా తదేతత్ త్రివిధం యానం శతకలం శతబంధనం శతస్తంభనసాధనం చ రచనీయమితి. తద్యానైః కథంభూతం భుజ్యం భోగం ప్రాప్నువంతి ? (తష్టివాంసం) స్థితి మంతమిత్యర్థః. ౩

తె॥ ముక్తివిషయక వర్ణనానంతరమున సముద్రము, భూమి, అంతరిక్షము వీనిలో శీఘ్రగమనమునకు దగిన యానములకు సంబంధించిన విద్యను గూర్చియు, శిల్పవిద్యను గూర్చియు వేదములందు వర్ణించిన విధమును వ్రాయుదుము. పూర్వనిర్దిష్ట వేదమంత్రముల యభిప్రాయము :--

(తుగ్రోహా) తుజిధాతువునకు పరమున ఔణాదిక 'రక్' ప్రత్యయము జేర్చిన 'తుగ్ర' శబ్దము పిద్దించును. ఈ 'తుజి' ధాతువునకు హింస, బలము, గ్రహించుట, స్థానమునని నాలుగర్థములు. కావున నీవైదిక 'తుగ్ర' పదమునకు శత్రువులను హింసించువాడు, విజయుడు, బలశాలి, ధనాది పదార్థములను గ్రహించువాడు, తనయానముల మూలమున సుఖముగ నుత్తమోత్తమ స్థానములకే వాడు స్వామియునని యర్థములు. (రయిం) ఉత్తమవిద్యను, సువర్ణాద్యుత్తమ పదార్థములను కామించు ధనకామి, (భుజ్యుం) పాలనకు, భోగమునకు నుపయోగించు ధనాది పదార్థముల ప్రాప్తిని, భోగమును, విజయేచ్ఛను ముందు వ్రాయబోవు పదార్థ విద్యా పద్ధతుల వలన పూర్ణము చేసికొనవలెను. (అశ్వినా) సువర్ణము, రజతము, రాగి, ఇత్తడి, ఇనుము, కాష్ఠము మున్నగు పదార్థములతో నసేక విధములగు యాంత్రిక రచనలతో గూడిన నౌకలను సిద్ధముచేసికొని, వాని యందు అగ్ని, వాయువు, జలము మున్నగు వాని నుచితరీతి నుపయోగించి, వ్యాపారమునకు దగిన వస్తువులను వానిలో నింపి, వ్యాపారము కొఱకు, (ఉదమేధే) సముద్రము, నదములుమున్నగు వానిలో (అవావహుః) వచ్చుచు పోవుచు నుండునో - ప్రయాణ మొనర్చునో - అతనికి ద్రవ్యాది వస్తువులకు జెందిన వ్యాపారికోన్నతి గలుగును ఇట్లు పురుషార్థ మొనర్చువాడు, (నకళ్చిన్ మమృవాన్) పదార్థములను సంపాదించి, వానిని రక్షించి దుఃఖముతో నెన్నడు మరణింపడు. అత డలసతను వీడి పురుషార్థ పరుడగును. ఆ నౌకాదుల నిర్మాణక్రియ (అశ్వినా) ద్యు, పృథివి-ప్రకాశాత్మకమగు నగ్నిని ప్రయోగించుటవలనను, పార్థివములగు రాగి, వెండి, మున్నగు ధాతువుల మూలమునను, కాష్ఠాదుల వలనను సిద్ధించును-వీని మూలమున యానములందు వేగము జనించునని భావము. వేదోక్తమగు యుక్తితో సిద్ధము సేయబడిన నౌక, విమానము, భూమియందు నడుచు రథము-బండి-పైన జెప్పిన 'అశ్వి' ఆగ్నేయములు, పార్థివములునయిన సాధనముల మూలమున, (ఊహాథుః) దేశ దేశాంతరములలో రాకపోకలు

సుఖముగ జరుగును. ఈ మంత్రమున 'ఊహాతుః' అను నీ ప్రథమ పురుష క్రియను ప్రయోగించుటకు బదులు 'ఊహాథుః' అని మధ్యమ పురుషక్రియ ప్రయోగింపబడినది. ఉక్తపదార్థములతో (నౌభిః) సముద్రమున సుఖముగ రాకపోకల కనువగు నౌకలు మంచివి సిద్ధమగును. (ఆత్మన్వతీభిః) అనౌక లను యజమానులో, లేక నౌకరులో నడుపవీలగును. వ్యాపారులు, రాజ్య కార్యనిర్వాహకులు నీ యానములంచు సముద్రములలో ప్రయాణ మొనర్ప వలెను. (అంతరిక్షప్రద్భిః) విమానశబ్ద వాచ్యములగు యానములలో నాకాశగమనము సిద్ధించును. (అపోదకాభిః) సముద్రనౌకలు జలము నందు తడిసి చివుకకుండునట్లును, శీఘ్రముగ విరుగక, పగులక యుండు నట్లును శుద్ధముగాను, నునుపుగానునుండవలెను. ఇట్లు భూయానములతో భూమిమీదను, ఆకాశ యానములగు విమానములతో నాకాశమునందును, జలయానములతో జలమునందును రాక పోకలు జరుగవలెను. ఆ త్రివిధ ములగు యానములను పూర్వముచెప్పినట్లు నికముందు జెప్పబోవు నట్లును భాగుగ సిద్ధముచేసికొనవలెను. (అశ్వినౌ) అను శబ్దార్థ విషయ నిరుక్తప్రమాణము.

(అథాతోద్యుస్థానాదే.) ద్యుస్థానమునగల దేవతలను వర్ణించు చున్నాము. వానిలో అశ్వి దేవతలు ప్రథమములు వాయువు, అగ్ని యమ నీ రెంటి నామము 'అశ్వి' పదార్థములలో నన్నింటిలో ధనంజయ రూపమున వాయువు, విద్యుద్రూపమున నగ్నియు వ్యాపించియున్నవి. జలము, అగ్నియు 'అశ్వి' యనబడును. అగ్ని జ్యోతితో యుక్తమై, జలము రసయుక్తమై వ్యాప్తమునై యున్నవి. (అశ్వినౌ) జీర్ణవాఙ్ నిరుక్త కారుని మతమున వేగాది గుణములతో గూడియున్నందునను నగ్ని మున్నగునవి 'అశ్వి' యనబడును. విమానాదులను సిద్ధము చేయ గోరువారు వాయుజలాగ్నులతో వానిని సిద్ధముచేయవలెనని ఔర్ణవా భాచార్యుని మతము. ఋషులలో ననేకుల మతము. ౧. (ద్యావాపృథివ్యౌ) అగ్ని లేక సూర్యుడు, పృథివియు అశ్వి యనబడును. అగ్ని తన ప్రకాశముతోను, పృథివి యన్న రసముతోను నన్నింటిలో వ్యాప్తమై యున్నవి. రెండును వేగవంతములుకూడ పృథివికి సంబంధించిన కొయ్య, యినుము మున్నగు వస్తువులతో నిర్మింపబడిన యంత్రములను నడుపుట వలన నానావిధములగు వేగాదిగుణములు వాహనములందును, నితర

కృత్రిమ పదార్థములందును నుత్పన్నము చేయవచ్చును. విద్వాంసులలో ననేకుల యభిప్రాయ మిట్లున్నది-౨ (అహోరాత్రౌ) రాత్రింబవళ్లు 'అశ్వి' యనబడును పగలు తన ప్రకాశముతోను, రాత్రి తన మంచుతోను నన్నింటను వ్యాప్తములై యున్నవి. ఇవి రెండును వేగవంతములుకూడ, వీని వలనను పదార్థములలో సంయోగ వియోగములేర్పడి వేగాదిగుణములకు కారణములగును. అందువలననే శరీరము ఓషధులు మున్నగు వానియందు వృద్ధిక్షయములు కలుగుచున్నవి. ఇట్లే శిల్ప విద్యలలో నిపుణులైన విద్వాంసుల యభిప్రాయములో, ౩ (సూర్యాచంద్రమసౌ) సూర్యచంద్రులు 'అశ్వి' యనబడుచున్నవి. సూర్యుడు తనకాంతితోను, చంద్రుడు తన యాహ్లాద రసముతోను నన్నింటను వ్యాప్తులగుచున్నారు. వారిరువురు వేగములవారుకూడ సూర్య చంద్రుల యాకర్షణాది గుణములవలన విశ్వమునందలి పృథివ్యాది పదార్థములలో సంయోగ వియోగములు, వృద్ధిక్షయములు మున్నగు శ్రేష్ఠ గుణము లుత్పన్నములగుచున్నవి.

(తథాశ్వి...) 'జర్భరీ, తుర్ఫరీతు, అనునివియు 'అశ్వి' యనబడును. (జర్భరీ) విమానాది యానములను ధరించునది. (తుర్ఫరీ) యంత్రము మూలమున విమానములందు గతి కల్పించునది. ఇట్లు వాయువు, అగ్ని, జలము, పృథివి మున్నగు వస్తువులను యుక్తితో వాడుకొనుటవలన విమానాదుల ధారణ పోషణలు జరుగును వానిలో వేగాది గుణము లుత్పన్నములగును. గుఱ్ఱములు, ఎద్దులు కొరడాతో కొట్టిన వేగముగ నడుచునట్లు యంత్రనైపుణ్యము వలన ధారణయు, వాయ్వాదులను యంత్రము మూలమున ప్రేరించుటవలన సర్వవిధములగు శిల్పవిద్యలు సిద్ధించును. (ఉదన్యజే) నిరుక్తమున నీయశ్వి ఉదన్యజమనియు చెప్పబడినది. ఉదన్యజమన సముద్రములోని రత్నము. ఈ యగ్నిమున్నగునవి 'అశ్వి' సముద్రరత్నములు అగ్ని, వాయువు, జలము మున్నగు వానిని సరిగా ప్రయోగించుట వలన సముద్రమున సుఖపూర్వకముగ పయనింపవచ్చునని యభిప్రాయము. పైనజూపిన ప్రమాణములనన్నింటిని బట్టి వాయువు, అగ్ని, జలము, పృథివియను వీనివలన నేర్పడిన సాధనములతో మువ్విధములగు యంత్రములను యానములను జేయవలెనని సిద్ధమగుచున్నది. ౧

(నాసత్యా) ద్యు, పృథివి అనువాని వికారములయిన జలము, అగ్ని, వాయువు మున్నగునవి యన్నియు (భుజ్యుమూహథుః) నుత్తమసుఖాది భోగములను ధరించునవియై యున్నవి. వాని మూలమననే భూయాన

ములు, జలయానములు, అంతరిక్షయానములు నాయాస్థానములందు నిర్మింపబడి సంచరించును. ఈ యానముల ద్వారమునసే (త్రిసప్తపప్త్రిరహా) మూడురాత్రులు పవళ్లు (అర్ధ్యస్య) జలపూర్ణ సముద్రమున, (ధన్వనః) భూమిని, అంతరిక్షమును దాటి (అతివ్రజద్భిః) వేగముగ వెళ్లునగును. ఆయానములు (పతంగైః) తమ ప్రతి గమనమునందును వేగవంతములై యుండును. (త్రిభిరహైః) భూజలాంతరిక్ష యానములరూపమున నెక్కిపోవుటకవి సుందరమైన ముప్పిధములగు సాధనములు (శతపద్భిః) వందలాదికాళ్లుగల వానివలె నవి మిక్కిలివేగముగ నడుచును. (షడశ్వైః) వానిలో తీవ్రగతి గలిగించుటకు నారు యంత్రములుండును. లేక వానిలో నగ్ని మున్నగువాని కారుస్థానము లుండును. ఈ యంత్రమునందును 'ఊహతుః' అను ప్రథమపురుషక్రియకు బదులు 'ఊహథుః' అను మధ్యమ పురుషక్రియ ప్రయోగింపబడినది. కారణమేమన నిది ప్రత్యక్షవిషయము.

వేదమునందిట్లు పురుషవ్యత్యయము జరుగుననుటకు పాణినికృతాష్టాధ్యాయి, పతంజలి మునికృత మహాభాష్యము ప్రమాణములు.

"వ్యత్యయోబహులమ్" అష్టా. ౩-౧-౮౫.

ఈ సూత్రముననుసరించి, విశేషావస్థయందు, శప్, శ్యన్, శ్నున్ మున్నగు వికరణములలో వ్యత్యయము-పారస్పరిక పరివర్తనము జరుగును.

ఉదా : "ఆండా శుష్ణస్య భేదతి" ఋక్-౮-౪౦-౧౧.

అను నీఋక్కునందు, రుధాదిగణమునకు జెందిన 'భిద్' ధాతువు యొక్క భినత్తి రూపము ప్రయోగింప వలసియుండ దానిస్థానమున 'భేదతి' అని 'శప్' వికరణముతోగూడిన రూపము ప్రయోగింపబడినది.

మహాభాష్యకారుని సిద్ధాంతమునుబట్టి పాణినిమని యీ క్రింద జూపిన స్థలములలో విశేషావస్థలలో వ్యత్యయము నంగీకరించును.

(౧) సుప్ వ్యత్యయము—ఉదా : "ధురి దక్షిణాయాః" (ఋక్. ౧. ౧౬౪-౪౮.) ఈ ఋక్కునందు 'దక్షిణాయాం' స్థానమున 'దక్షిణాయాః' అని ప్రయోగింపబడినది.

(౨) తిఙ్ వ్యత్యయము — ఉదా : "చషాలం యే అశ్వయూపాయ తక్షతి" (ఋగ్-౧-౧౬౨-౯.) ఈ ఋక్కునందు 'తక్షంతి' స్థానమున "తక్షతి" అని ప్రయోగింప బడినది.

(౩) ఉపగ్రహము-పరస్మైపదము, ఆత్మనే పదములలో వ్యత్యయము. ఉదా: 'బ్రహ్మచారిణ మిచ్ఛతే' ఈ వాక్యమున ఇచ్ఛతిస్థానమున 'ఇచ్ఛతే' అని ప్రయోగింపబడినది.

(౪) లింగవ్యత్యయము – ఉదా: "మధోస్తృప్తా ఇవాసతే" ఇందు 'మధునః' అని నపుంసకలింగ స్థానమున, 'మధోః' అని పుంలింగ ప్రయోగము చేయబడినది.

(౫) పురుష వ్యత్యయము – ఉదా: అథాస వీత్రైర్ దళభిర్ వియూయాః. ఇక్కడ 'వియూయాత్' అని ప్రథమ పురుషక్రియ ప్రయోగింప వలసినచోట 'వియూయాః' అని మధ్యమపురుష ప్రయోగము చేయబడినది.

(౬) కాలమును దెలుపు ప్రత్యయములో మార్పులు.

ఉదా: 'శ్వోఽగ్నీనాధాస్యమానేన' ఇందు 'లట్' స్థానమున 'లృట్' ప్రయోగింపబడినది.

'శ్వోఽగ్నీనాధాతా' అని యుండవలసినది.

(౭) హల్-వ్యంజనములలో వ్యత్యయము-ఉదా: 'తమసో గాఅదుఙ్ఖత' ఇందులోక వ్యాకరణము ననుసరించి 'అధుఙ్ఖత' అనియుండవలసినది. కాని, 'అదుఙ్ఖత' అని 'ద' కారమ్ చ్లే యుంచబడినది.

(౮) అచ్చులలో వ్యత్యయము – ఉదా: 'మిత్రవయం చసూరయః' ఇక్కడ 'మిత్రావయం' అనియుండవలసినది. 'మిత్రవయం' అనియే యుంచబడినది.

(౯) ఉదాత్తాది స్వరవ్యత్యయము – ఉదా: 'గవామివశ్రియసే' అను నీ వాక్యమున 'తుమ'ర్థమున 'కసేన్' చేర్చిన మీదట 'ఞిత్యాదిర్ నిత్యమ్' (పాణి. ౯-౧-౧౯౭) సూత్రము ననుసరించి ఆద్యుదాత్తము ప్రాప్తింపగా వ్యత్యయమువలన మధ్యోదాత్తమైనది.

(౧౦) కర్త, మున్నగు కారకములలో వ్యత్యయము సంస్కృతమున జూపిన మహాభాష్యకారుని కారిక 'సుప్తిఙ్.....' లో 'కర్త' యన కారకములని యభిప్రాయము – ఇందు కృత్, తద్ధిత ప్రత్యయములలో వ్యత్యయము జరుగును; కావున కృత్తద్ధిత ప్రత్యయ వ్యత్యయమనవలెము.

ఉదా: 'అన్నాదాయ' ఇందు వేదమున 'అణ్' ప్రత్యయస్థానమున 'అచ్' ప్రత్యయము చేయబడినది. ఈ రెండుప్రత్యయములందును రూపము 'అన్నాదాయ' అనియే యేర్పడును. కాని, సంధివిడదీయునపుడు 'అన్న + అద్ + అణ్ =అన్న + ఆద=అన్నాదః' అనియు, అన్న + అద్ + అచ్ =అన్న + అద=అన్నాదః ఇట్లు భేదము కలుగును. కావున 'అణ్' ప్రత్యయము వచ్చినపుడు అన్న + ఆదాయ = అన్నాదాయ యనియు, 'అచ్' వచ్చినపుడు 'అన్న + అదాయ = అన్నాదాయ' యనియు సంధివిభేదము గలుగును.

(౧౧) యఙ్ వ్యత్యయము: పైనజూపిన సంస్కృత కారికలోని 'యఙ్' ఒక ప్రత్యాహారము. యఙ్‌లోని 'య' కారము మొదలు పాణినీయ. ౩-౧-౭౨. సూత్రము వలన జేయబడు 'అఙ్' ప్రత్యయములోని 'ఙ్' చేర్చిన ప్రత్యాహారమగును. అందువలన నీప్రత్యహారములో నీ క్రింది ప్రత్యయములు గ్రహింపబడును. అవి వేదమున విశేషావస్థలలో వ్యత్యయమును బొందును.

(క) యఙ్, (ఖ) ణిచ్, (గ) యక్ కడూయాదిగణము. (ఘ) ఆయఃు, (ఙ) ఈయఙ్ (చ) ణిఙ్, (ఛ) స్య, తాసి, (జ) సిప్, (ఝు) ఆమ్, (ఞ) క్లి, సిచ్, క్స, చఙ్, అఙ్, చిణ్, (ట) యక్ కర్మవాచ్యము, (ఢ) వికరణముళప్, శ్యన్, శ్ను, శ, శ్నమ్, ఉ, శ్నా, ఆశీర్లింగ్ యొక్క 'అఙ్' ఉదా: భేదతి, మరతె, నేషతు మున్నగునవి.

ఆ యశ్వులు నీ సర్వయానములను ధరించును. ఈ సామాన్యకాల ప్రయోగమునందే యిట 'ఊహథుః' అనురూపముతో లిట్ లకారము విధింపబడినది. ఆ యశ్వవే యీ యానముల కన్నింటికి ముఖ్యసాధనములు. ఇట్లీయానములనుపయోగించినపుడే యుత్తమ సుఖము ప్రాప్తించును. లేకున్న లభింపదు. ౨

(అనారంభణే) ఓ మానవులార! పూర్వముచెప్పినట్లు మీరు అనారంభణ ఆలంబన రహితమగు సముద్రమునందు, ఆకాశమునందు. కార్యనిర్వాహకములగు యానములను రచింపుడు. (తదవీరయేశామ్) ఆయానములు పూర్వోక్తములగు 'అశ్వి' తోనే రాకపోకలకు వీలుగ సిద్ధించును. (అనాస్థానే) ఆలంబనములేక దేని యందెవడు నిలువజాలడో, (అగ్రభణే)

దేనియందు చేతితో బట్టుకొనుటకును నాధార మొండును లభింపదో, (సముద్రే) అల్లే పృథివిమీదను జలపూర్ణ సముద్రముమీదను, ఆకాశము నందును మీరు మీ ప్రయత్నముతో సాధించిన యానములతో రాకపోకలు జరుపుడు. (యదశ్వినా ఊహథుర్ భు...) వాయ్వాది 'అశ్వి'తో నిర్మింప బడిన యానము శ్రేష్ఠభోగమును గలుగజేయును. (అస్తం) అశ్వులవలన నడుపబడుయానము భూమి, జలాంతరిక్షములతో నన్ని కార్యములు సిద్ధింపజేయును. (శతారిత్రామ్) నౌకలు మున్నగు యానములలో వందలకొలది 'అరిత్ర' జలములోతును దెలిసికొనుటకు, ఆయానముల నాపుటకు, వాయ్వాదులవలన నేర్పడు విఘ్నములనుండి వానిని రక్షించు టకు నినుపలంగరులు మున్నగునవి యుంచుకొనవలెను. ఇట్టియానముల వలన (తస్థివాంసమ్) స్థిరభోగమును మానవులు పొందుదురు. ౩

సం॥ "యమశ్వినా దదథుః శ్వేతమశ్వమఘాశ్వాయ శశ్వదిత్ స్వస్తి.
తద్వాందాత్రంమహికీర్తేన్యం ఘాత్ర్యాద్వో వాజీ సదమిద్ధవ్యో అర్యః" ౪
ఋ. అష్ట. ౧. అ౯. వ౯. మం౧.

యద్యస్మా దేవంభోగో జాయతే తస్మా దేవం సర్వమనుష్యైర్ ప్రయత్నః కర్తవ్యః.

(యమశ్వినా) యం సమ్యక్ ప్రయుక్తాభ్యా మగ్నిజలాభ్యామశ్విభ్యాం శుక్లవర్ణం బాష్పాఖ్యమశ్వం (అఘాశ్వాయ) శీఘ్రగమనాయ, శిల్పవిద్యా విదోమనుష్యాః ప్రాప్నువంతి తమేవాశ్వం గృహీత్వా పూర్వోక్తాని యానాని సాధయంతి (శశ్వత్) తాని శశ్వన్నిరంతరమేవ (స్వస్తి) సుఖకారకాణి భవంతి. తద్యాన సిద్ధిం, (అశ్వినా) (దదథుః) దత్తాస్తాభ్యామేవాయం గుణో మనుష్యైర్ గ్రాహ్యఇతి. (వామ్) అత్రాపి పురుషవ్యత్యయః, తయోరశ్వి నోర్ మధ్యే యత్ సామర్థ్యం వర్తతే తత్కీదృశం? (దాత్రం) దానయోగ్యం, సుఖకారకత్వాత్ పోషకంచ, (మహి) మహాగుణయుక్తం, (కీర్తేన్యమ్) కీర్తనీయ మత్యంత ప్రశంసనీయమ్. "కృత్యర్థే తవైకేన కేన్యత్వన" (పాణి ౩.౪.౧౪.) ఇతికేన్య ప్రత్యయః. అన్యేభ్య స్తత్ప్రేక్షోపకారకమ్ (ఘాత్) అఘాత్ భవతీతి. అత్ర లడర్థేలుఙ్ విహిత ఇతివేద్యమ్. సచ అగ్న్యాఖ్యో (వాజీ) వేగవాన్, (సైద్వః) యో యానం మార్గే శీఘ్రవేగేన గమయితాఽ సి.

'సైద్వపతంగా వశ్వనామ్ని ఘనిం. ౪-౧-౫౦-౧౪.

(సదమిత్) యః సదంవేగం ఇత్ ఏతి ప్రాప్నోతీ తీదృశోఽశ్వోఽగ్ని రస్తాభిః (హవ్యః) గ్రాహ్యోఽస్తి. (ఆర్యః) తమశ్వమర్యోవైశ్యో వణిగ్ జనోఽవశ్యం గృహ్ణీయాత్. 'ఆర్యః స్వామివైశ్యయోః' పాణి. ౩-౧-౧౦౩. ఇతి పాణిని సూత్రతః, అర్యో వైశ్యస్వామివాచీతి.

తె॥ (యమశ్వినా) అశ్వి, అగ్ని, జలముల సంయోగమువలన (శ్వేతమశ్వం) బాష్పరూపమగు తెల్లని గుఱ్ఱ మత్యంతవేగముగలది యుత్పన్నమగును. దానితో శిల్పులు యానములను (అఘాశ్వాయ) శీఘ్రగమనము కొఱకు వేగయుక్తములం జేయుదురు. ఆ వేగమున కెన్నడు హానిగలుగదు. ఎంత పెంచ దలచిన నంతగ పెరుగును. బాష్పముతోనే పూర్వోక్త యాన ములను సిద్ధము చేయవలెను. (శశ్వదిత్స్వస్తి) ఆయానములందారూఢులై సముద్రమునందును, అంతరిక్షమునందును రాకపోకలు చేయుటవలన సుఖము వర్ధిల్లును. (అశ్వినా దదథుః) వాయువు, అగ్ని, జలము మున్నగు వానిచే నుత్పన్నమగు వేగగుణమును బాగుగనాలోచించి గ్రహింపవలెను. (వామ్) ఈ సామర్థ్యము పూర్వోక్తములగు నశ్వులలోనేయున్నది. (తత్) ఆ సామర్థ్యము, (దాత్రమ్) దానము చేయదగినదియు, సుఖకారకము నగుటచే పోషకము, (మహి) గొప్పగొప్ప శుభగుణములతో యుక్తము. (కీర్తేన్యమ్) మిక్కిలి ప్రశంసనీయము. సర్వమానవులకు సుఖకారకము (భూత్) నై యున్నది. (వాజీ) ఆబాష్పాశ్వము వేగవంతము. (పైద్వః) మార్గమున నదియానమును వేగముగ నడుపును. (సదమిత్) ఇట్లత్యంత వేగయుక్తమగు బాష్పాశ్వము (హవ్యః) ఆదానప్రదానయోగ్యమై యుండును. (అర్యః) వైశ్యుడు, శిల్పవిద్యాస్వామియు దీనిని తప్పక గ్రహింపనగును. ఇట్టి యానములు లేకున్న ద్వీపాంతరములకు రాక పోకలు జరుగజాలవు.

'వార్త్ర' ప్రథమ పురుషస్థానమున మధ్యమపురుష ప్రయోగము. 'కృత్యార్థే తవైకేన కేన్యత్వనః' అను పాణినీయసూత్రము ననుసరించి 'కీర్తేన్యమ్' అను పదమునందు 'కేన్య' ప్రత్యయము చేయబడినది.

'భూత్=అభూత్' ఈలుఙ్ లకార ప్రయోగము 'లట్' లకారార్థమున జేయబడినది.

యాస్కనిఘంటువు ప్రమాణముననుసరించి 'పైద్వః' శబ్దమునకు 'అశ్వము' అర్థము.

సం॥ త్రయః పవయో మధువాహనే రథే సోమస్య వేనామను విశ్వ ఇద్విదుః.
త్రయః స్కంభాసః స్కభితాస అరభే త్రిర్నక్తంయాథ త్రిర్వశ్వినాదివా,
ఋ॥ అష్ట-౧. ౯-౩ వర్గ-౪. మం-౨

(మధువాహనే) మధురగతిమతి రథే (త్రయః పవయః) వజ్రతుల్యాః చక్ర సమూహాః, కలాయంత్రయుక్తా దృఢాః శీఘ్రం గమనార్థం త్రయః కార్యాః. తథైవ శిల్పిభిః, (త్రయఃస్కంభాసః) స్కంభనార్థాః స్తంభాః త్రయః కార్యాః. (స్కభితాసః) కిమర్థాః సర్వకలానాం స్థాపనార్థాః. (విశ్వే) సర్వే శిల్పినో విద్వాంసః (సోమస్య) సోమగుణవిశిష్టస్య సుఖస్య (వేనాం) కమనీయాం కామనాసిద్ధిం (విదుర్) జానంత్యేవ. అర్థాత్ (అశ్వినా) అశ్విభ్యా మేవైతద్ యానమారబ్ధుమిచ్ఛేయుః కుతః? తావేవాశ్వినౌ తద్యానసిద్ధిం (యాథః) ప్రాపయతఇతి. తత్కీదృశ మిత్యత్రాహ. (త్రిర్నక్తంత్రిర్దివా) తిసృభీ రాత్రిభి స్త్రిభిర్ దినైశ్చాతిదూరమపి మార్గం గమయతీతిబోధ్యమ్."

తె॥ (మధువాహనే రథే) మధురగతిగల రథమునందు (త్రయః పవయః) పృథివీ జలాదులపై నడుపబీలగునట్లు మూడుచక్రముల సముదాయము లుండ వలెను. వాని యంగములన్నియు వజ్రతుల్యముగ దృఢముగనుండవలెను. దృఢములగు మరలుకూడ నందుండవలెను. వానివలన రథమునందు శీఘ్ర గమన ముత్పన్నము చేయగలిగియుండవలెను. (త్రయఃస్కంభాసః) ఆరథ మునందు మూడుమూడు స్తంభములుండవలెను. వాని యాధారమున (స్కభితాసః) కలాయంత్రములు స్థాపితములై యుండవలెను. (విశ్వే) శిల్ప విద్వాంసులెల్లరు, (సోమస్యవేనామ్) సుందరము, శాంతమునగు సుఖేచ్ఛా సిద్ధి నెరిగియే యున్నారు. శిల్పులు అగ్ని వాయ్వాదులను ప్రయోగించి యానములను సుఖకారకములుగ జేయ నెరుగుదురని భావము. (అశ్వినా ఆరభే) కావున వారు పూర్వోక్తములగు నశ్వులతోనే యారంభింపగోర వలెను. (యాథః) కారణమేమన, ఆయశ్వులే యాయానమును సిద్ధము చేయును. ఆయానము (త్రిర్నక్తం త్రిర్దివా) మూడు---త్రింబవళ్లు దూరముననుండు ద్వీపద్వీపాంతరములకు యాత్రచేయుచుండును. ౫

సం॥ "త్రిర్నో అశ్వినా యజతా దివేదివే పరిత్రిధాతు పృథివీమశాయతామ్"
తిస్రోనాసత్యా రథ్యా పరావత ఆత్మేవ వాతః స్వసరాణి గచ్ఛతమ్" ౬
ఋ॥ అష్ట-౧. ౪-౩ వ-౪ మం-౧

యత్ పూర్వోక్తం భూమిసముద్రాంతరిక్షేషు గమనార్థం యానముక్తం తత్పునః కీదృశం కర్తవ్య మిత్యత్రాహ (పరిత్రిధాతు) అయస్తామ్రరజతాది ధాతుత్రయేణ రచనీయమ్. ఇదం కీదృగ్వేగం భవతీత్యత్రాహ-(ఆత్మేవ వాతః) ఆగమనాగమనే. యథాత్మామనశ్చ శీఘ్రం గచ్ఛత్యాగచ్ఛతి. తథైవ కలాప్రేరితౌ వాయ్వగ్నీ అశ్వినౌ తద్యానం త్వరితం గమయతః. ఆగమయ తశ్చేతి విజ్ఞేయమితిసంక్షేపతః" ౬

తె॥ (త్రిర్ నోఅశ్వినా...పృథివీమశాయతమ్) భూజలాంతరిక్షములలో మనరాక పోకలు ప్రతి దినము సుఖముగా జరుగునట్లు యానములు నిర్మింపవలెను. (పరిత్రిధాతు) ఇనుము, రాగి, వెండి మున్నగు త్రిధాతువులతో చేయ బడును. (రథ్యాపరావతః) నగరవీథులలోను, గ్రామములందుగల గొందు లలోను సులభముగ రాకపోకలు జరుగును. అట్లే దూరదేశముల కాఁపూనములతో శీఘ్రముగ రాకపోకలును జరుగును. (నాసత్యా) ఇట్లే యెల్లరును విద్యానిమిత్తము, పూర్వము వర్ణింపబడిన 'అశ్వి' సహాయమున కలిన మార్గములందును నానాయానములుగ రాకపోకలు జరుపవలెను.

(ఆత్మేవవాతః) ఆత్మ మనస్సులవలె యానముల మూలమున నెల్ల దేశములకు శీఘ్రముగ రాకపోకలు జరుపవలెను. యంత్రప్రేరితములగు నగ్నిజలాదులు ఆయానములను వేగముగ నడుపును. ౬

సం॥ "అరిత్రం వాం దివస్పృథు తీర్థే సింధూనాం రథః ధియా యుయుజ్ర ఇందవః"
ఋ. అష్ట. ౧౩-౩౪-౩.

తచ్చ కీదృశం యాన మిత్యత్రాహ-(అరిత్రం) స్తంభనార్థసాధనయుక్తం (పృథు) అతివిస్తీర్ణమ్. ఈదృశః స రథః అగ్న్యశ్వయుక్తః (సింధూనాం) మహాసముద్రాణామ్, (తీర్థే) తరణే కర్తవ్యే అలం వేగవాన్ భవతీతి బోధ్యమ్, (ధియా) తత్రత్రివిధే రథే (ఇందవః) జలాని బాష్పవేగార్థం, (యుయుజే) యథావద్ యుక్తాని కార్యాణి, యేనాతీవ శీఘ్రగామీ స రథః స్యాదితి.

'ఇందవః' ఇతి జలనామసు, నిఘంటౌ అధ్యాయే ప్రథమేఖండే ౧౨ పఠితమ్.

'ఉందేరిచ్చాదేః' ఉణాదౌ ప్రథమే పాదే సూత్రమ్. సూ. ౧౨-౭.

తె॥ (అరిత్రం వాం) యానము ఆపుటకనువగు పూర్వోక్తసాధనములతో గూడి నదిగ జేయబడును. (తీర్థేసింధూనాం రథః) ఆరథము పెద్దపెద్ద సముద్రములను దాటుటకును శ్రేష్ఠమగును. (దివస్పృథు) అది యతి నిస్తృతమును ఆకాశమునందు, సముద్రమునందు ప్రయాణముచేయ ననువుగను నుండును. (ధియా యుయుజ్ర ఇందవః) ఆమువ్విధములగు యానములందును. బాష్ప వేగము కొఱ కొక జలాశయమేర్పరచి, అందు జలము నింపియుంచ వలెను. అందువలన నాయాన మతి వేగముగ నడుచునది యగును. 'ఇందు' పదము జలవాచకమని యాస్కనిఘంటువు 'ఉందెరిచ్చాదేః' అను ఉణాది సూత్రముతో 'ఇందు' శబ్దము సిద్ధించును. ఉందీ=క్లేదనే ధాతువు. ౭

సం॥ "వి యే భ్రాజంతే సుమఖాస ఋష్టిభిః ప్రచ్యావయంతో అచ్యుతా చిదోజసా
మనోజువో యన్మరుతో రథేష్వాపృషత్వాతాసః పృషతీ రయుగ్ధ్వమ్"౮
ఋ ఆష్ట-౧. అ-౬. వ-౯. మ-౪.

హే మనుష్యాః! (మనోజువః) మనోవద్గతయో వాయవః, యంత్ర కలాచాలనై స్తేషు రథేషు పూర్వోక్తేషు త్రివిధయానేషు యూయమ్, (అయుగ్ధ్వమ్) తాన్ (వాయూన్) యథావద్ యోజయత. కథంభూతా అగ్నివాయ్వాదయః? (ఆవృషత్వాతాసః) జలసేచనయుక్తాః! యేషాం సంయోగే బాష్పజన్యవేగోత్పత్యా, వేగవంతి తాని యానాని సిద్ధ్యంతీ త్యుపదిశ్యతే. ౮

తె॥ (వియేభ్రాజంతే) ఓమానవులార! (మనోజువః) మనోవేగముగల యానము లను సిద్ధముచేయుడు. (యన్మరుతో రథేషు) ఆ రథములలో వాయ్వగ్ను లను మనోవేగముతో సమానముగ నడుపుడు. (ఆవృషత్వాతాసః) వాని యోగమున జలమునుగూడ నుంచుడు. (పృషతీ రయుధ్వం) బాష్పము తిరుగునట్టి చక్రములు మున్నగు యంత్రసాధనములను వేగవంతములుగ జేయును. కావున ప్రతి యానమునందును నట్టి యేర్పాటు జేయుడు. ఇట్లు యాన నిర్మాణ మొనర్చువారు. (విభ్రాజంతే) వివిధములగు భోగ ములతో ప్రకాశింతురు. (సుమఖాసః) ఇట్టి శిల్పవిద్యారూప శ్రేష్ఠ యజ్ఞ ముల నొనర్చువారు సర్వసుఖయుక్తు లగుదురు. (అచ్యుతాచిదోజసా) ఎన్నడును దుఃఖితులై నశింపరు. ఎల్లపుడు పరాక్రమముతో వృద్ధినొందు దురు. కారణమేమన: వారు కళాకౌశలయుక్తులై వాయ్వగ్ని ప్రభృతి పదార్థములతో నిర్మిత (ఋష్టిభిః) యంత్రములద్వారమున (ప్రాచ్యా)

సూర్య స్థానమునువిడిచి మనోవేగముగల యంత్రయుక్తయానములతో రాకపోకలను నిర్వర్తింతురు. వానివలననే మానవులలో సుఖమువర్ధిల్లును. కావున నుత్తమ యానములను నిర్మింపవలెను.

సం॥ "ఆ నో నావా మతీనాం యాతం పారాయ గంతవే; యుంజాథా మశ్వినా రథమ్.

ఋ. అష్ట-౧. అ-౩. వ-౪౪-౨.

సముద్రే భూమౌ అంతరిక్షే, గమనయోగ్య మార్గస్య (పారాయ) (గంతవే) గంతుం యానాని రచనీయాని. (నావామతీనామ్) యథా సముద్ర గమన వృత్తీనాం మేధావినాం నావా నౌకయా పారంగచ్ఛంతి, తథైవ(నః) అస్మాకమపి నౌ రుత్తమా భవేత్. (ఆయుంజాథామ) యథా మేధావిభి రగ్నిజలే ఆ సమంతాత్ యానేషు యుజ్యేతే తథాఽస్మాభిరపి యోజనీయే భవతః. ఏవం సర్వైర్ మనుష్యైః సముద్రాదీనాం పారావారగమనాయ పూర్వోక్త యానరచనే ప్రయత్నఃకర్తవ్య ఇత్యర్థః.

'మతయః' ఇతి మేధావినామసు నిఘంటౌ తృతీయే అధ్యాయే ౧౫ ఖండే పఠితమ్.

తె॥ (నోనావామతీనామ్) బుద్ధిమంతులచే నిర్మితములైన నౌకలు మున్నగు యానములతో (పారాయగంతవే) సముద్రమునుదాటుట సుగమము; కావున నెల్లరు నా యానములతో దాటునట్లు మా నౌకలుకూడ నుత్తమ ములు, సముద్రమును దాటించుటకు సమర్థములు నగుగాక! (ఆయుం జాథామ.) బుద్ధిమంతులు అగ్ని జల రూపమగు 'అశ్వి'ని యానములందు ప్రయోగించునట్లు మేముకూడ 'అశ్వి' ని ప్రయోగింతుము కాక! ఓ మానవులారా! రండు, పరస్పరముకలిసి సర్వదేశదేశాంతరములలో రాక పోకలు జరుప ననువగు యానములను రచియింతము.

యాస్కనిఘంటువునందు మేధావినామములందు 'మతయః' పదము పఠింపబడినది.

సం॥ "కృష్ణం నియానం హరయః సుపర్ణా అపో వసానా దివముత్పతంతి, తఆవవృత్రన్ త్సదనా-దృతస్యాదిద్ ఘృతేన పృథివీ వ్యుద్యతే" ౧౦

ఋ. ౩-౩-౨౩-౧.

హేమసుష్యాః। (సుపర్ణాః) శోభనపతన శీలాః (హరయః) అగ్న్యాద యోఽశ్వాః, (అపోవసానా) జలపాత్రాచ్ఛాదితా అధస్తా జ్వాలారూపాః కాష్ఠేంధనైః ప్రజ్వాలితాః, కలాకాశలభ్రమణయుక్తాః కృతాశ్చేత్ తదా (కృష్ణం) పృథివీ వికారమయం, (నియానం) నిశ్చితం యానం (దివము-త్పతంతి) ద్యోతనాత్మక మాకాశముత్ పతంతి, ఊర్ధ్వం గమయం-తీత్యర్థః. ౧౦

తె॥ (కృష్ణం) కాష్ఠలోహాది పార్థివ పదార్థములతో నిర్మింపబడి, యాకర్షణ యుక్తమగు, (నియానం) విమానమును, (హరయః) వేగాది గుణయుక్త ములగు (సుపర్ణాః) శాగుగ గమనము చేయింపగల పూర్వోక్తములయిన యగ్ని జలాద్యశ్వములు (అపోవసానాః) జలసేచనయుక్త శాప్పమును బొంది యాంత్రికగతితో (దివముత్పతంతి) ప్రకాశయుక్తమగు నాకాశ మందు వైకెగసిపోవునట్లు చేయును. (త ఆవవృ) అవి చతుర్దిశలనుండి సదనము – జలము – వలన వేగయుక్తములయినపుడు (ఋతస్య) యథార్థ సుఖము నొసంగునవియగును. (పృథివీమృ) జలయంత్రములతో భూమి జలయుక్తము చేయబడినపుడు దానివలన నుత్తమోత్తమ భోగములు ప్రాప్తించును. ౧౦

సం॥ "ద్వాదశ ప్రధయ శ్చక్రమేకంత్రీణి నభ్యాని కఉ తచ్చికేత. తస్మిన్ త్సాకం త్రిశతా నశంకవోఽర్పితాః షష్టిర్ నచలాచలాసః" ౧౧

ఋ. అష్ట-౩. అ-౩. వ-౩౩-౨.

(ద్వాదశప్రధయః) తేషు యానేషు ప్రధయః సర్వకలాయుక్తా నామ రాణాం ధారణార్థా ద్వాదశ కర్తవ్యాః; (చక్రమేకం) తన్మధ్యే సర్వకలా భ్రమణార్థం ఏకం చక్రం రచనీయమ్. (త్రీణి నభ్యాని) మధ్యస్థాని మధ్య వయవధారణార్థాని త్రీణి యంత్రాణి రచనీయాని. తైః (సాకం) త్రీణి శతాని (శంకవోఽర్పితాః) యంత్రకలా రచయిత్వా స్థాపనీయాః, (చలా చలాసః) తాః కలాః చలాః చాలనార్హాః, అచలాః స్థిత్యర్హాః, (షష్టిః) షష్టిసంఖ్యాకాని కలాయంత్రాణి స్థాపనీయాని; తస్మిన్‌యానే ఏతదాది విధానం సర్వంకర్తవ్యమ్. (కఉతచ్చికేత) ఇత్యేతత్ కృత్యం కోవిజానాతిః (న) నహిసర్వే"

ఇత్యాదయ ఏతద్విషయా వేదేషు బహవోమంత్రాః సంతి; అప్రసంగా దత్ర సర్వే నోల్లిఖ్యంతే.

ఇతి నౌవిమానాదివిద్యావిషయః సంక్షేపతః

తె॥ (ద్వాదశప్రధయః) ఆయానములతో సర్వకలాయుక్తములగు నరలు ధరించుటకు పండ్రెండు ప్రధలుండవలెను. (చక్రమేకం) వానిమధ్య సర్వయంత్రములను ద్రిప్పుటకొక చక్రము నిర్మింపవలెను. (త్రీణినభ్యాని) మధ్యలో మధ్యావయవములనుబట్టి యుంచుటకు మూడుయంత్రములు నిర్మింపవలెను (సాకంత్రిశతా) వానితో మూడువందలు (శంకవోఽర్పితాః) యంత్రపుమరలుచేసి కూర్పవలెను. అవి (చలాచలానః) యానమును నడుపుటకు, నాపుటకు వీలుగనుండవలెను. (షష్టిః) అరువది యంత్రపుమరలు (కలాయంత్రములు) కూడ దానియందేర్పరచవలెను. ఆ యంత్రమున నివియన్నియు జేయవలెను. (కఉతచ్చికేత) ఈ కార్యము నంతటిని నెవరెరుగుదురు? (న) అందరు నెరుగరు. ఈవిద్యలో నిపుణులైన వారే యెరుగగలరు. ౧౧

వేదములం దీవిషయమునకు సంబంధించిన మంత్రములెన్నోయున్నవి. ప్రసంగవశమున కొన్నింటి నిట వ్రాసితిమి. అన్నియు వ్రాయలేదు.

నౌవిద్యావిషయము సంక్షేపముగ సమాప్తము.

అథ తారవిద్యామూలం సంక్షేపతః

—****—

సం॥ "యువం పేదవే పురవారమశ్వినా స్పృధాంశ్వేతం తరుతారం దువస్యథః
శర్ధ్యైరభిద్యుం పృతనాసు దుష్టరం చర్కృత్యమింద్రమివ చర్షణీసహమ్" ౧

ఋ. అష్ట-౧. అ-౬. వ-౨౧-౧౦.

అస్యాభిప్రాయః అస్మిన్ మంత్రే తారవిద్యాబీజం ప్రకాశ్యతఇతి. హే మనుష్యాః (అశ్వినా) అశ్వినోర్ గుణయుక్తం (పురువారం) బహుభిర్ విద్వద్భిః స్వీకర్తవ్యమ్. బహూత్తమ గుణయుక్తం (శ్వేతం) అగ్నిగుణ విద్యుస్మయం శుద్ధధాతు నిర్మితమ్. (అభిద్యుం) ప్రాప్తవిద్యుత్ ప్రకాశం. (పృతనాసుదుష్టరం) రాజసేనాకార్యేషు దుస్తరం ప్లవితుమశక్యం (చర్కృత్యం) వారంవారం సర్వక్రియాసు యోజనీయమ్. (తరుతారం) తారాఖ్యం యంత్రం యూయం కురుత. కథంభూతైర్ గుణైర్యుక్తమ్? (శర్ధ్యైః) పునఃపునర్హనన ప్రేరణ గుణైర్యుక్తమ్. కస్మై ప్రయోజనాయ? (పేదవే) పరమోత్తమ వ్యవహార సిద్ధిప్రాపణాయ. పునఃకథం భూతమ్? (స్పృధాం) స్పర్ధమానానాం శత్రూణాం పరాజయాయ స్వకీయానాం వీరాణాం విజయాయచ పరమోత్తమమ్. పునఃకథంభూతమ్? (చర్షణీసహమ్) మనుష్యసేనాయాః కార్యసహనశీలమ్. పునః కథం భూతమ్? (ఇంద్రమివ) సూర్యవత్ దూరస్థమపి వ్యవహార ప్రకాశన సమర్థమ్. (యువం) యువామశ్వినౌ, (దువస్యథః) పురుషవ్యత్యయేన పృథివీవిద్యుద్రూఖ్యా వశ్వినౌ సమ్యక్ సాధయిత్వా తత్తారాఖ్యం యంత్రం నిత్యం సేవధ్వమితిబోధ్యమ్. ౧

ఇతి తారవిద్యామూలం సంక్షేపతః

తె॥ (యువంపేదవే) ఈ మంత్రమున తంత్రీవార్త (కొలిగ్రాం) కు సంబంధించిన విషయము బోధింపబడినది. భూమినుండిపుట్టిన ధాతువులు, కాష్ఠాది యంత్రములు, విద్యుత్తు వీని ప్రయోగములవలన తంత్రీవార్తలకు చెందిన విద్యసిద్ధమగును. ('ద్యావాపృథివ్యావిత్యేకే') నిరుక్త. ౧౨. ౧. అను నిరుక్త ప్రమాణమువలన పార్థివ పదార్థములు, విద్యుత్తు రెండును 'అశ్వి' అనబడును. (పురువారమ్) ఈ తంత్రీవార్తలకు చెందిన విద్వాను పలువురు

విద్వాంసులంగీకరింతురు. ఇందు ఉత్తమ గుణములు నున్నవి. (స్పృధామ్) శత్రువుల పరాజయమునకు, తమవీరుల రక్షణకు నీవిద్య యుద్ధమొనర్చు రాజపురుషుల కత్యంత హితకారియగును. (శ్వేతం) ఆ తంత్రీవార్తలను గ్రహించు యంత్రము అతిశుద్ధమైన ధాతువులతో నిర్మింపబడవలెను. (అభిద్యుమ్) దానిని విద్యుత్తుతో జోడింపవలెను. (పృతనాసు దుష్టరమ్) సర్వ సేనలకు మధ్యదాని ప్రకాశము దుఃసహమగును. దాని నుల్లంఘింప వలనుకాదు. (చర్కృత్యమ్) అది సర్వక్రియలను నడుపుటకు పలుమారు తగియుండును. (శశ్వైర్యుః) నానావిధములగు యంత్రములను నడుపుట వలన నుత్తమ వ్యవహారము లనేకములు సిద్ధించుటకుగాను విద్యుత్తు నుత్పన్నముచేసి దాని నుపయోగింపవలెను. (తరుతారమ్) తంత్రీ యంత్రమును నిర్మించి దానినుపయోగించుకొనవలెను. (వేదవే) పరమోత్తమ వ్యవహారముల సిద్ధికొఱకును, (స్పృధాం) దుష్టశత్రువుల పరాజయముకొఱకు, శ్రేష్ఠపురుషుల విజయముకొఱకును తంత్రీవిద్య సిద్ధపరుచుకొనవలెను. (చర్షణీసహమ్) ఈ తంత్రీయంత్రము యుద్ధాది కార్యములందు సైనికుల కత్యంతముపకారకమగును. (ఇంద్రమివ) సమీపమునను దూరమునను౦డు పదార్థములను సూర్యుడు ప్రకాశింపజేయునట్లు తంత్రీయంత్రముకుండే సమీపమునను దూరమునందును జరుగు వ్యవహారముల ప్రకటింపగలదు. (యువందువస్యథుః) ఈ యంత్రము పూర్వము వర్ణించిన అశ్విగుణముల వలననే సిద్ధించును. ప్రయత్నపూర్వముగ దీనిని కనిపెట్టి యుపయోగించుకొనవలెను. (దువస్యథుః) ఈమంత్రమునందును క్రియాప్రయోగమున ప్రథమపురుష స్థానమున మధ్యమపురుషప్రయోగము చేయబడినది.

తంత్రీవిద్యామూలము సమాప్తము

అథ వైద్యకశాస్త్రమూలోద్దేశః సంక్షేపతః

—****—

సం॥ "సుమిత్రియా న ఆప ఓషధయః సంతు దుర్మిత్రియా స్తస్మైసంతు
యోఽస్మాన్ ద్వేష్టియంచ వయం ద్విష్మః" ౧

యజు. ౮-౬. మం-౩౨.

అస్యాభిప్రాయార్థః : ఇదం వైద్యకశాస్త్రస్యాయుర్వేదస్య మూలమస్తి. హేపరమవైద్యేశ్వరః భవత్ కృపయా (నః) అస్మభ్యం (ఓషధయః) సోమాదయః (సుమిత్రియాః)

అత్ర "ఇయాడియాజీకారాణా ముపసంఖ్యానమ్" ఇతివార్తికేన 'జసః' స్థానే 'డియాచ్' ఇత్యాదేశః. సుమిత్రియాః సుఖప్రదా రోగనాశకాః సంతు. యథావద్ విజ్ఞాతాశ్చ తథైవ (ఆపః) ప్రాణాః సుమిత్రాః సంతు. తథా (యోఽస్మాన్ద్వేష్టి) యోఽధర్మాత్మా కామక్రోధాదిర్వా రోగశ్చ విరోధీ భవతి. (యంచవయం ద్విష్మః) యమధర్మాత్మానం రోగంచ వయంద్విష్మః (తస్మై) దుర్మిత్రియా దుఃఖప్రదా విరోధిన్యః సంతు. అర్థాత్ యే సుపథ్య కారిణస్తేభ్య ఓషధయో మిత్రవద్ దుఃఖనాశికా భవంతి. తథైవ కుపథ్య కారిభ్యో మనుష్యేభ్యశ్చ శత్రువద్ దుఃఖాయ భవంతీతి. ౧

ఏవం వైద్యకశాస్త్రస్య మూలార్థవిధాయకా వేదేషు బహవో మంత్రాః సంతి. ప్రసంగాభావాన్నాత్ర లిఖ్యంతే. యత్ర యత్ర తేమంత్రాః సంతి, తత్ర తత్రైవ తేషామర్థాన్ యథావ దుదాహరిష్యామః

ఇతి వైద్యకవిద్యావిషయః సంక్షేపతః

అభిప్రాయోక్తము: ఈ మంత్రమును ఋగ్వేదమూలము లభించును. పరమవైద్య! ఈశ్వర! నీ కృపనలను, (నః) మాకు (ఓషధయః) సోమాది ఓషధులు (సుమిత్రియాః) సుఖప్రదములు, రోగనాశకములునగుగాక! వానిజ్ఞానము మాకు భాగుగ కలుగుగాక! ఇక్కడ (అస్మాకం) ప్రాణములుకుండ మాకు మిత్రములగుగాక! (యోఽస్మాన్ద్వేష్టి) పాపి, కామక్రోధాది దోషములు, రోగములుమున్నగు మా విరోధులను, (యంచవయంద్విష్మః) మేము ద్వేషించుపాపిని, కామక్రోధాది దోషములను, రోగములను. (తస్మై) అతనికి, ఓషధులు, ప్రాణములు దుఃఖదాయకములు, విరుద్ధములు నగుగాక. ఓషధులు సుపథ్యమొనర్చు వారికి సుఖకరములు, రోగనాశకములునగును; కుపథ్యమొనర్చు వారి కని శత్రువులవలె దుఃఖదాయకము లగునని భావము.

'ఇయాఁడియాఁజీకారాణాంపుపసంఖ్యానమ్' అనువార్తికము ననుసరించి 'సుమిత్రియా' పదమునందు 'జస్' స్థానమున 'డియాబ్' ప్రత్యయము చేయబడినది. వైద్యశాస్త్రమునకు సంబంధించిన మంత్రములనేకములు వేదమునన్నవి. వేదమున నక్కడక్కడ వానివ్యాఖ్యానములు వివరముగ వ్రాయబడును.

వైద్యకవిద్యాపీఠియము సమాప్తము

అథ పునర్జన్మ విషయః సంక్షేపతః

—****—

సం॥ "అసునీతే పునరస్మాసు చక్షుఃపునః ప్రాణమిహ నోధేహి భోగమ్.
జ్యోక్ పశ్యేమ సూర్యముచ్చరంత మనుమతే మృడయా నఃస్వస్తి" ౧
ఋ. అష్ట-౮ అ-౧ వ-౨౩. మం-౧.

"పునర్నో అసుం పృథివీ దదాతు పునర్ద్యౌర్ దేవీ పునరంతరిక్షమ్.
పునర్నః సోమస్తన్వం దదాతు పునః పూషా పథ్యాంయా స్వస్తిః" ౨
ఋ అ. వ-౧ వ-౨౩. మం-౨.

"పునర్మనః పునరాయుర్ మ ఆగన్ పునః ప్రాణః పునరాత్మా మఆగన్
పునశ్చక్షుః పునః శ్రోత్రం మ ఆగన్. వైశ్వానరో అదబ్ధస్తనూపా అగ్నిర్
నఃపాతు దురితాదవద్యాత్" ౩ య. అ. ౪-౧౫.

ఏతేషామభిప్రాయః—ఏతదాది మంత్రేష్వత్ర పూర్వజన్మాని పునర్జన్మాని చ ప్రకాశ్యంతఇతి. (అసునీతే) అసవః ప్రాణాః నీయంతేయేన సోఽసునీతిః, తత్ సంబుద్ధౌ హే అసునీతే ఈశ్వర! మరణానంతరం ద్వితీయ శరీరధారణే వయం సదా సుఖినో భవేమ. (పునరస్మాసు) అర్థాద్ యదావయం పూర్వం శరీరం త్యక్త్వా ద్వితీయ శరీరధారణం కుర్మస్తదా (చక్షుః) చక్షురిత్యుపలక్షణ మింద్రియాణామ్. పునర్జన్మని సర్వాణీంద్రియాణ్యస్మాసు ధేహి. (పునః ప్రాణమి) ప్రాణమితి వాయోరంతఃకరణస్యచోపలక్షణమ్. పునర్ ద్వితీయ జన్మని ప్రాణమంతకరణంచ ధేహి. ఏవం హేభగవన్! పునర్జన్మసు, (నః) అస్మాకం (భోగం) భోగపదార్థాన్ (జ్యోక్) నిరంతర మస్మాసు ధేహి. యతోవయం సర్వేషు జన్మసు (ఉచ్చరంతంసూర్యం) శ్వాసప్రశ్వాసాత్మకం ప్రాణం ప్రకాశమయం సూర్యలోకం చ నిరంతరం పశ్యేమ. (అనుమతే) హే అనుమంతః పరమేశ్వర! (నః) అస్మాన్ సర్వేషుజన్మసు (మృడయ) సుఖయ, భవత్ కృపయా పునర్జన్మసు (స్వస్తి) సుఖమేవ భవేదితి ప్రార్థ్యతే"

(పునర్నో) హే భగవన్! భవదనుగ్రహేణ (నః) అస్మభ్యం (అసుం) ప్రాణమన్నమయం బలంచ (పృథివీ పునర్దదాతు) తథా (పునర్ద్యౌః) పునర్ జన్మని ద్యౌర్ దేవీద్యోతమానా సూర్యజ్యోతి రసుందదాతు (పునరంతరిక్షమ్) తథాంతరిక్షం పునర్ జన్మ న్యసుం జీవనం దదాతు (పునర్నః సోమస్త)

తథా సోమఓషధిసమూహజన్యోరసః పునర్జన్మని తన్వం శరీరం దదాతు. (పునఃపూషా) హే పరమేశ్వరః పుష్టికర్తా భవాన్ (పథ్యాం) పునర్జన్మని ధర్మమార్గందదాతు. తథాసర్వేషు జన్మసు (యా స్వస్తిః) సా భవత్కృపయా నోఽస్మభ్యం సదైవ భవత్వితి ప్రార్థ్యతే భవాన్. ౨

(పునర్మనఃపు) హే జగదీశ్వరః భవదనుగ్రహేణ విద్యాదిశ్రేష్ఠగుణ యుక్తం మనః, ఆయుఃప్రాణశ్చ (మే) మహ్యం మాగన్ పునఃపునర్జన్మసు ప్రాప్నుయాత్. (పునరాత్మా) పునర్జన్మని మదాత్మా విచారః శుద్ధఃసన్ ప్రాప్నుయాత్. (పునశ్చక్షుః) చక్షుః, (శ్రోత్రం) చ మహ్యం ప్రాప్నుయాత్. (వైశ్వానరః) యః సకలస్య జగతో నయనకర్తా (అదబ్ధః) దంభాది దోష రహితః (తనూపాః) శరీరాదిరక్షకః, (అగ్నిః) విజ్ఞానానంద స్వరూపః, పరమేశ్వరః, (పాతు దురి) జన్మజన్మాంతరే దుష్టకర్మభ్యోఽస్మాన్ పృథక్ కృత్య పాతు రక్షతు. యేన వయం నిష్పాపా భూత్వా సర్వేషు జన్మసు సుఖినో భవేమ. ౩

తె॥ పై మంత్రముల యభిప్రాయము:

ఈ మంత్రములలో పూర్వోత్తర జన్మల విషయము వర్ణింపబడినది.

(అసునీతే) ఓ ప్రాణదాయక పరమేశ్వర! మేము మరణించి మరి యొక శరీరమును ధరించినపుడుకూడ మమ్ములను సతతము సుఖముగల వారలనుగ జేయుము. (పునరస్మాసుచక్షుః) పునర్జన్మలో కృపతో మా కుత్తమనేత్రాదీంద్రియముల నొసంగుము. (పునఃప్రాణం) ప్రాణ వాయువు, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము, బలము పరాక్రమము మున్నగు వానితో మా శరీరములు యుక్తములగునట్లు పునర్జన్మయందును ననుగ్రహింపుము. (ఇహానోధేహిభోగం) ఓ జగదీశ్వర! ఈజన్మమునందును పరజన్మమునందును మేముత్తమ భోగములను బొందుదుముగాక! (జ్యోక్ పశ్యేమ సూర్యముచ్చరంతమ్) ఓ భగవంతుడ! నీకృపవలన మేము సూర్య లోకమును, శ్వాసప్రశ్వాసాత్మకమగు ప్రాణమును విజ్ఞానముతోను ప్రేమ తోను నెల్లప్పుడు జూతుముగాక! (అనుమతేమృడయానఃస్వస్తి) ఓ యనుమతీ! ఎల్లరకు మానము నొసంగు దేవ! సర్వజన్మములందును మాకు (మృడయ) సుఖములను జేర్పుము. అందువలన మాకు శుభముచేకూరు గాక! ఇదియే మాప్రార్థన. ౧

(పునర్ నోఅసుంపృథివీదదాతు) ఓ సర్వశక్తిమంతుడ! నీయనుగ్రహము వలన పృథివి మాటిమాటికి మాకు ప్రాణమును, అన్నముపలన నేర్పడు బలమును, ప్రకాశాత్మకమగు నా సూర్యునిజ్యోతిస్సు జీవనమును, అంత రిక్షముకూడ పునర్జన్మమునందు జీవనమును నెల్లప్పుడిచ్చునుగాక! (పునర్ నః సోమస్తన్వం దదాతు) పునర్జన్మలో సోమము—ఓషధీరసము మాకు నుత్తమ శరీరములనొసంగుటకు తోడ్పడునుగాక! (పూషా) పుష్టినొసంగు పరమేశ్వరుడు, పునర్జన్మమున మనకు (పథ్యాం) ధర్మమార్గము ప్రసాదించునుగాక! అట్లే సర్వజన్మములందును మాకు సర్వసుఖములనిచ్చి దుఃఖములను నివారించుటకు యోగ్యమగు స్వస్తి నొసంగుము. ౨

(పునర్మనః పునరాత్మా) ఓ సర్వజ్ఞుడవగు నీశ్వర! మేము జన్మము లెన్ని సారులెత్తినను మాకు శుద్ధమనస్సు, పూర్ణాయుస్సు, ఆరోగ్యము, ప్రాణము, ఆత్మ-శుద్ధమగు నాలోచన, శ్రేష్ఠ నేత్రములు, మంచిచెవులు లభించునుగాక! (వైశ్వానరోఽదబ్ధః) విశ్వమునందంతటవిరాజిల్లువాడును, ఏంభాది దోషరహితుడును, (తమాపః) మా శరీరములను రక్షించువాడును, (అగ్నిః) సచ్చిదానంద స్వరూపుడునగు పరమేశ్వరుడు (నః పాతు దురితాదవద్యాత్) మమ్ములను దుష్కర్మములనుండియు, సర్వదుఃఖములనుండియు జన్మజన్మాంతరములందు వేరుగనుంచి కాపాడునుగాక! అందువలన మేముపాపరహితులమై యెల్ల జన్మములందును సుఖమునుభవించువారమగుదుము. ౩

సం॥ "పునర్ మైత్వింద్రియం పునరాత్మాద్రవిణం బ్రాహ్మణంచ పునరగ్నయో ధిష్ణ్యా యథాస్థామ కల్పంతామిహైవ" ౪

ఆధర్వ. కుం-౭. అను-౬. సూల-౭. మం-౧.

(పునర్మై) హే భగవన్! పునర్జన్మనీంద్రియమర్థాత్ సర్వాణీంద్రియాణ్యాత్మా ప్రాణధారకో బలాఖ్యః (ద్రవిణం) విద్యాది శ్రేష్ఠధనం, (బ్రాహ్మణంచ) బ్రహ్మనిష్ఠాత్వం, (పునరగ్నయః) మనుష్యశరీరం ధారయిత్వా ఆహవనీయాద్యగ్న్యాధానకరణం (మైతు) పునః పునర్జన్మస్వేతాని మా మాప్నువంతు. (ధిష్ణ్యా యథాస్థామ) ఓ జగదీశ్వర! వయం యథా యేన ప్రకారేణ పూర్వేషు జన్మసు ధిష్ణ్యా ధారణవత్యా ధియా సోత్తమ శరీరేంద్రియా ఆస్థామ, తథైవేహ అస్మిన్ సంసారే పునర్జన్మని బుద్ధ్యా సహ స్వస్వకార్యకరణే సమర్థా భవేమ, యేన వయం కేనాపి కారణేన నకదాచిద్ వికలాభవేమ.

తె॥ (పునర్ మైత్వింద్రియమ్) ఓ జగదీశ్వర! నీకృపవలన పునర్జన్మమునందు మనస్సు మున్నగు నేకాదశేంద్రియములు నాకు మరల లభించుగాక! సతతము మనుష్య దేహము ప్రాప్తించునుగాక! అని యభిప్రాయము. (పునరాత్మా) ప్రాణధారణనొనర్చు సామర్థ్యము నాకుప్రాప్తమగునుగాక! అందువలన నీ రెండవ జన్మమునందును నూరుగానీ అంతకంటెనెక్కువ వత్సరములుకానీ శుభాచరణ మొనర్చుచు జీవింపగలుగుదును. (ద్రవిణం) సత్య విద్యాది ప్రశస్థధనముకూడ పునర్జన్మమున ప్రాప్తించునుగాక! (బ్రాహ్మణం) ఎల్లపుడు వేదవ్యాఖ్యాన సహితవిజ్ఞానము, పరమేశ్వరనిష్ఠయు నాకు లభించుగాక! (పునరగ్నయః) అట్లే జగదుపకారార్థ మగ్నిహోత్రాది శుభకర్మముల నాచరింతుముగాక! (ధిష్ణ్యా యథాస్థామ) ఓ జగదీశ్వర! మేము పూర్వజన్మమునవెట్లు శుభగుణములుగల బుద్ధియు, నుత్తమ శరీరేంద్రియాదులుగలవారముగ నుంటిమో యట్లే యీలోక పునర్జన్మమునందును బుద్ధితో మనుష్యదేహమునకు జెందిన కృత్యముల నొనర్చుటలో సమర్థులమగుదుముగాక! ఇవియన్నియు శుద్ధబుద్ధితోబాటు (మైతు) నాకు ప్రాప్తమగుగాక! (ఇహైవ) వానితో మేమీలోకమున మనుష్య జన్మనుపొంది ధర్మార్థ కామమోక్షములను సాధింతుముగాక! ఈసాధన గాక! ఆ భక్తి వలన మాకేజన్మమునందును దుఃఖము కలుగకుండుగాక! ఆ

సం॥ "ఆ యో ధర్మాణి ప్రథమః ససాద తతో వపూంషి కృణుషే పురూణి.
ధాస్యుర్ యోనిం ప్రథమ ఆవివేశో యోవాచ మనుదితాం చికేత" ౪

ఆథర్వ. వౌ-౪. అ-౧. సూ-౧ మం-౩.

(ఆ యో ధ.) యో జీవః (ప్రథమః) పూర్వజన్మని (ధర్మాణి) యాదృశాని ధర్మకార్యాణి (ఆససాద) కృతవానస్తి. స (తతోవపూంషి) తస్మాత్ ధర్మ కరణాత్ బహూన్యుత్తమాని శరీరాణి పునర్జన్మ నికృణుషే ధారయతి. ఏవం యశ్చాధర్మకృత్యాని చకార, స నైవ పునః పునర్మనుష్య శరీరాణి ప్రాప్నోతి. కింతు పశ్వాదీని హి శరీరాణి ధారయిత్వా దుఃఖాని భుఙ్క్తే. ఇదమేవ మంత్రార్థేనేశ్వరో జ్ఞాపయతి. (ధాస్యుర్ యోనిం) ధాస్యతీతి ధాస్యు రర్థాత్ పూర్వజన్మకృత పాపపుణ్యఫల భోగశీలో జీవాత్మా. (ప్రథమః) పూర్వం దేహంత్యక్త్వా వాయుజవౌషధ్యాది పదార్థాన్ (అవివేశ) ప్రవిశ్య. పునఃకృతపాపపుణ్యానుసారిణీం యోని మా వివేశ ప్రవిశతీత్యర్థః. (యోవాచమ) యోజీవోఽనుదితా మీశ్వరోక్తాం వేదవాణీం ఆసమంతాత్ విదిత్వా ధర్మమాచరతి, స పూర్వవద్విద్వచ్ఛరీరం ధృత్వా సుఖమేవభుఙ్క్తే. తద్విపరీతాచరణతః తిర్యగ్ దేహం ధృత్వాదుఃఖభాగీ భవతీతి విజ్ఞేయమ్. ౪

తె॥ (ఆయోధర్మాణి) పూర్వజన్మమున ధర్మాచరణ మొనర్చిన మనుజుడు (తతోవపూంషికృణుతేపురూణి) ధర్మాచరణకు ఫలముగా ననేకోత్తమ శరీరములను ధరించును. అధర్మాచరణుడైన మనుష్యుడు నీచములగు పశ్వాది శరీరములనుబొందును; దుఃఖముననుభవించును. ఈ మంత్రమున నర్ధభాగమునందీవిషయమునే యీశ్వరుడు తెలిపెను. (ధాస్యుర్ యోనిం) పూర్వజన్మమున నొనర్చిన పాపపుణ్యముల ఫలముననుభవించుచు జీవుడు పూర్వశరీరమునువిడిచి, వాయువుతోనుండును. తదుపరిజలము, ఓషధి, ప్రాణము మున్నగువానియందు ప్రవేశించి, వీర్యమునజేరును. తరువాత యోని-గర్భాశయమున స్థిరుడై మరల జన్మించును. (యోవాచ మనుది తాంఆచికేత) వేదమునందీశ్వరుడాజ్ఞాపించినట్లు, ఎవడుసత్యభాషణాదులను సరిగానొనర్చువాడై, ధర్మమునందే (ససాద) దృఢముగానుండునో, అతడు పూర్వమువలెనే మనుష్యయోనియందుత్తమ శరీరమునుధరించి యనేక సుఖములననుభవించును. దానికి విపరీతముగ నధర్మమునాచరించువాడు నీచశరీరముల ననేకములను కీటపతంగాదులకు జెందిన వానిని, పశ్వాది శరీరములనుబొంది యనేక దుఃఖముల ననుభవించును.

సం॥ "ద్వే సృతీ అసృణవం పితృణామహం దేవానా ముత మర్త్యానామ్.
తాభ్యామిదం విశ్వమేజత్ సమేతి, యదంతరా పితరం మాతరంచ" ౬

యజు. ౧౯-౪౭.

(ద్వేసృతీ) అస్మిన్ సంసారే పాపపుణ్యఫలభోగాయ ద్వౌ మార్గౌ స్తః. ఏకః-పితృణాం జ్ఞానినాం దేవానాం పిదుషాంచ. ద్వితీయః (మర్త్యానాం) విద్యా విజ్ఞాన రహితానాం మనుష్యాణామ్. తయోరేకః పితృయానో, ద్వితీయో దేవయానశ్చేతి. యత్రజీవో మాతాపితృభ్యాం దేహం ధృత్వా పాప పుణ్యఫలే సుఖదుఃఖే పునః పునర్ భుజ్తే. అర్ధాత్ పూర్వాపర జన్మానిచ ధారయతి సా పితృయానాఖ్యా సృతిరస్తి. తథా యత్ర మోక్షాఖ్యం ఫలం లబ్ధ్వా జన్మమరణాభ్యాత్ సంసారాద్ విముచ్యతే, సాద్వితీయా సృతిః భవతి. తత్రప్రథమాయాం సృతౌ, పుణ్యసంచయఫలం భుంక్త్వా పునర్జాయతే మ్రియతేచ. ద్వితీయాంచ సృతౌ పునర్నజాయతే నమ్రియతే చేతి. అహ మేవం భూతే ద్వేసృతీ (అశృణవం) శ్రుతవానస్మి. (తాభ్యామిదంవిశ్వం) పూర్వోక్తాభ్యాం ద్వాభ్యాం మార్గాభ్యాం సర్వంజగత్ (ఏజత్సమేతి) కంప మానం గమనాగమనే సమేతిసమ్యక్ ప్రాప్నోతి. (యదంతరా పితరం

మాతరంచ) యదాజీవః పూర్వం శరీరంత్యక్త్వా వాయుజలౌషధ్యాదిషు భ్రమిత్వా పితృశరీరం మాతృశరీరం వా ప్రవిశ్య పునర్జన్మ ప్రాప్నోతి. తదా స సశరీరో జీవో భవతీతి విజ్ఞేయమ్" ౬

తె॥ (ద్వేస్మృతీ) పాపపుణ్య స్థలముల ననుభవించుట కీ ప్రపంచమున రెండుమార్గములున్నవి.

౧. (క) పితృ-జ్ఞానుల మార్గము [నిష్కామబుద్ధితో కేవలము కర్తవ్యమనియెంచి కర్మముల నాచరించు పురుషుల మార్గము.] (ఖ) దేవ-విద్వాంసుల మార్గము [బ్రహ్మజ్ఞులమార్గము.]

౨. (మర్త్యానాం) పైనజెప్పిన రెండురకముల మనుష్యులకంటె భిన్నులై విద్యా విజ్ఞానములులేని మానవుల మార్గము [సకామ కర్మముల నొనర్చు సామాన్యమానవుల మార్గము.] పైరెండు మార్గములలో మొదటిది దేవయానము-రెండవది పితృయానము. మాతాపితలవలన శరీరమునుబొందిమాటిమాటికి పాపపుణ్యఫలములయిన దుఃఖసుఖముల ననుభవించు మార్గము పితృమార్గమనబడును. ఒకదాని తదుపరి మరియొకటిచొప్పున పూర్వాపరజన్మము లనేకములు జీవునకుగలుగును. జన్మమరణరూప సంసారమునుండి విడివడి మోక్షపదమును బొందుమార్గము దేవయానమనబడును. పితృయానమునందు జీవుడు సంచితపుణ్యపాప ఫలముల ననుభవించుచు నిరంతరము జన్మమరణరూప బంధనమున బడియుండును. దేవయానమునందు జీవునకు జన్మమరణరూప నిరంతర బంధనము ఖిడిపోవును. [పరాంతకాల పరిమాణసమయమున నా జీవుడు పరబ్రహ్మమును ననుభవించును.] ఇట్లు రెండువిధములగు మార్గములను నేను (అశ్రౌషమ్) వినియున్నాను. (తాభ్యామిదం విశ్వం) పూర్వోక్తములగు రెండుమార్గములతో నీ సంపూర్ణ విశ్వము (ఏజత్ సమేతి) నియమిత రూపమున చలించుచున్నది. (యదంతరా పితరం మాతరంచ) జీవుడు పూర్వశరీరమునువిడిచి, వాయుజలౌషధ్యాదుల ద్వారమున పితృశరీరమునగానీ మాతృశరీరమునగానీ ప్రవేశించి పునర్జన్మమునుబొందును. అప్పుడు జీవుడు శరీరధారణము సేయుచుని యెరుంగనగును. ౬

సం॥ "మృతశ్చాహం పునర్జాతో జాతశ్చాహం పునర్మృతః
నానాయోని సహస్రాణి ముయోషితాని యానివై." ౧

"ఆహారా వివిధా భుక్తాః పీతా నానావిధాః స్తనాః,
మాతరో వివిధా దృష్టాః పితరః సుహృదస్తథా" ౨

"అవాఙ్ముఖః పీడ్యమానో జంతుశ్చైవ సమన్వితః" ౩

నిరు. ఆ-౧౪. ౪౦-౬.

అత్ర 'మృతశ్చాహం పునర్జాత' ఇత్యాది నిరుక్తకారైరపి పునర్జన్మ ధారణముక్తమితి బోధ్యమ్. ౧-౩-౩.

తె॥ వేదములందు పూర్వాపరజన్మములు జీవులకుగలవని వర్ణించినట్లు నిరుక్త కారుడును పునర్జన్మమును ప్రతిపాదించియున్నాడు. జ్ఞానియైన మనుజుడు (మృతశ్చాహం) 'నేను పలునూరులు జన్మమరణములనుబొంది, నానావిధ ములగు యోనులందు నివసించియుంటిని' అని యెరుగును. ౧

(ఆహారా) ఆ యోనులందు బహువిధములగు నాహారములను భుజించితిని. పలువురుతల్లుల స్తన్యమును త్రాగితిని. తల్లులను, తండ్రులను, సుహృత్తులను, ననేకులను జూచితిని. ౨

(అవాఙ్ముఖః) 'నేను గర్భమున తలక్రిందుగా నుండి నానావిధ బాధలతో గూడిన జన్మల ననేకముల ధరించితిని' కాని, యిప్పుడిక పరమేశ్వరునందు పూర్ణభక్తి గలిగి వానియాజ్ఞలను పాలించినప్పుడే యీ మహోదుఃఖముల నుండి ముక్తుడనగుదును. లేకున్న నీజన్మ-మరణరూప దుఃఖసాగరము నుండి యెన్నడును ముక్తుడగాజాలను. ౩

సం॥ "స్వరసవాహీ విదుషోఽపి తథారూఢోఽభినివేశః" పాతం. పా-౨. సూ-౯.

(స్వరస) యోగశాస్త్రే పతంజలిమహామునినా, తదుపరి భాష్యకర్త్రా వేదవ్యాసేన చ పునర్జన్మసద్భావః ప్రతిపాదితః. యా సర్వేషు ప్రాణిషు జన్మారభ్య మరణత్రాసాఖ్యా ప్రవృత్తిర్ దృశ్యతే, తయా పూర్వాపరజన్మాని భవంతీతి విజ్ఞాయతే.

పూ. ప: కుతః?

ఉ. ప: జాతమాత్రకృమిరపి మరణత్రాస మనుభవతి. తథా విదుషోఽప్యనుభవో భవతీత్యతో జీవేనానేకాని శరీరాణి ధార్యంతే. యది పూర్వ జన్మని మరణానుభవో న భవేచ్చే త్తర్హి తత్సంస్కారోఽపి న స్యాత్; నైవ

పూ. ప: కుతః ?

ఉ. ప: ప్రాణిమాత్రస్య మరణభయదర్శనాత్. పూర్వాపరజన్మాని భవంతీతి వేదితవ్యమ్. ౧

తె॥ ('స్వరస) యోగదర్శనమును రచియించిన పతంజలిమునియు, దానికి భాష్యకర్తయైన వేదవ్యాసుడును పునర్జన్మమున్నదని ప్రతిపాదించిరి. ప్రాణులకన్నింటికి జన్మించినప్పటినుండియు మరణభయముండును. ఆ మరణభీతి జీవునకు పూర్వాపరజన్మములున్నవని సిద్ధముచేయుచున్నది. కారణమేమి? యన:

ఇప్పుడిప్పుడే పుట్టిన కీటకమునకు, బాగుగ జదివిన విద్వాంసునకు నెల్లరకు మరణభయ మెన్నడోకలిగియుండును. ఆ యనుభవమునిప్పుడు స్మరించి ప్రతిప్రాణియు మృత్యువునకు భయపడుట జూచుచున్నాము. కావున జీవుడనేక శరీరములను ధరించు ననకతప్పదు. పూర్వజన్మమున మృత్యుభయము ననుభవింపకున్న చో దానికిసంబంధించిన సంస్కారము ప్రాణియంతఃకరణమున నేర్పడదు. సంస్కారములేనినాడు స్మరణము కలుగదు. అప్పుడుభయము కలుగుటకు వీలేమియునుండదు.

పూ. ప: దీనివలన పూర్వజన్మ మెట్లు సిద్ధించినది ?

ఉ. ప: ప్రతిప్రాణియు మృత్యువునకు భయపడుచున్నది. కావున నట్టి భయము పూర్వజన్మమం దనుభవింపకున్న నిప్పుడుకలుగ వీలులేదు. అందు వలన జీవునకు పూర్వాపరజన్మములున్న వనకతప్పదు. ౧

సం॥ "పునరుత్పత్తిః ప్రేత్యభావః" ౧ న్యాయ. ౧-౧-౧౯.

(పునరు) తథా మహావిదుషా గోతమేనర్షిణా న్యాయదర్శనే, తద్భాష్య కర్త్రా వాత్స్యాయనేనాపి పునర్జన్మభావో మతః. యత్ పూర్వశరీరంత్యక్త్వా పునర్ ద్వితీయ శరీరధారణం భవతి; తత్ ప్రేత్యభావాఖ్యః పదార్థో భవతీతి విజ్ఞేయమ్. ప్రేత్య అర్థాన్మరణం ప్రాప్య, భావోఽర్థాత్ పునర్జన్మ ధృత్వా, జీవో దేహవాన్ భవతీత్యర్థః. ౧

తె॥ (పునరు) ఇట్లే న్యాయదర్శనమునంచును మహావిద్వాంసుడగు గోతమ మహర్షియు, న్యాయసూత్రములకు భాష్యము వ్రాసిన వాత్స్యాయన మునియు, నిరువురును పునర్జన్మము నంగీకరించియున్నారు. పూర్వ

శరీరమును విడిచి మరియొక శరీరమును ధరించుటకే ప్రేత్యభావమని పేరు. 'ప్రేత్య=మృత్యువునుబొంది-చచ్చి, భావః - మరలశరీరమును ధరించుట- జీవుడు శరీరముగలవాడగును. ౧

సం॥ అత్రకేచి దేకజన్మవాదినో వదంతి:

పూ. ప: యది పూర్వజన్మాసీత్తర్హి తత్స్మరణంకుతో నభవతి?

ఉ. ప: ఇత్యత్రబ్రూమః ; భోః ! జ్ఞానక్షేత్రముద్ఘాట్య ద్రష్టవ్యమ్; అస్మిన్ శరీరే జన్మతః పంచవర్షపర్యంతం యద్యత్ సుఖం దుఃఖంచభవతి యచ్చ జాగరి తావస్థాస్థానాం సర్వవ్యవహారాణాం, సుషుప్త్యవస్థాయాంచ, తదనుభూత స్మరణం నభవతి; పూర్వజన్మవృత్త స్మరణస్య తు కాకథా!

పూ. ప: యది పూర్వజన్మకృతయోః పాపపుణ్యయోః సుఖదుఃఖఫలే హీశ్వ రోఽస్మిన్ జన్మని దదాతి; తయోశ్చాస్మాకం సాక్షాత్కారాభావాత్ సోఽన్యాయ కారీ భవతి; నాతోఽస్మాకం శుద్ధిశ్చేతి?

ఉ. ప: అత్రబ్రూమః-ద్వీవిధం జ్ఞానం భవతి; ఏకం ప్రత్యక్షం, ద్వితీయ మానుమానికం చ, యథాకస్యచిద్ వైద్యస్య అవైద్యస్య చ శరీరే. జ్వరావేశో భవేత్తత్రఖలు వైద్యస్తువిద్యయా కార్యకారణ సంగత్యనుమానతో జ్వర నిదానం జానాతి నాపరశ్చ. పరంతు వైద్యకవిద్యారహితస్యాపి జ్వరస్య ప్రత్యక్షత్వాత్ 'కిమపి మయాకుపథ్యం పూర్వం కృతమి' తి జానాతి, వినా కారణేన కార్యం నైవభవతీతి దర్శనాత్. తథైవ న్యాయకారీశ్వరోఽపి వినా పాపపుణ్యాభ్యాం నకస్మైచిత్ సుఖం దుఃఖంచదాతుం శక్నోతి. సంసారే నీచోచ్చ సుఖి దుఃఖి దర్శనాద్ విజ్ఞాయతే పూర్వజన్మకృతే పాపపుణ్యే బభూ వతురితి. అత్రవైకజన్మవాదినామన్యేఽపి ఈదృశాః ప్రశ్నాఃసంతి; తేషాం విచారేణోత్తరాణి దేయాని. కించ న బుద్ధిమతః ప్రత్యక్షిలలేఖనం యోగ్యం భవతి; తేహ్యుద్దేశ్యమాత్రేణాధికం జానంతి. గ్రంథోపి భూయాన్నభవేదితి మత్వా అత్రాధికం నోల్లిఖ్యతే.

పునర్జన్మవిషయః సమాప్తః

తె॥ పకజన్మవాదులిట్లు ప్రశ్నింతురు.

పూ. ప: పూర్వజన్మమున్నదందురేని యీ జన్మమున దానిస్మరణమేల కలుగదు?

ఉ. ప: ఈజన్మమునందే బాల్యావస్థలో నైదేండ్ల ప్రాయమున బొందిన సుఖదుఃఖములనే స్మరియింపజాలము. ఇంతేకాదు; నిత్యము మనుజులు తాము చదివే చదువులలోను, ఇతరవ్యవహారములందును ననేక విషయముల నప్పటికప్పుడే స్మరియింపజాలరు; మరచిపోవుదురు. అట్టియెడ పూర్వ జన్మవార్త లెట్లు గుర్తుండును. జాగ్రదవస్థలో నొనరించిన వ్యవహారములు నిద్రావస్థలో విస్మరింతుము. కావున పూర్వజన్మవృత్త మెట్లు ఈజన్మమున స్మరింపగలము?

పూ. ప: పూర్వజన్మమున జేసిన పాపపుణ్యముల జ్ఞానము మనకిప్పుడుండదు. ఈశ్వరుడా పాపపుణ్యములకు ఫలముగా సుఖదుఃఖములను గలిగించును. అట్టియెడల నీశ్వరుడు న్యాయకారియనుటగాని, జీవులు తమ తప్పులు దిద్దుకొని సంస్కరింపబడుదురనుటగాని యెట్లుచెల్లును?

ఉ. ప: జ్ఞానము రెండువిధముల గలుగును. ఒకటి ప్రత్యక్షము-రెండవది యానుమానికము. ఇద్దరు వ్యక్తులున్నారనుకొనుడు. ఒకడు వైద్యుడు రెండవవాడు వైద్యము తెలియనివాడును. వారిరువురికి జ్వరము వచ్చిన దనుకొనుడు. అప్పుడు వైద్యుడు కార్యకారణజ్ఞానము గలవాడగుటచే జ్వరమువచ్చుటకుగల కారణము ననుమానము-ఊహతో తెలిసికొనును. రెండవవాడట్లు తనజ్వరమునకు నిదానమేమో గుర్తింపజాలడు. జ్వరము మాత్రమిరువురకును ప్రత్యక్షమే. దానికి పూర్వము వారుచేసిన కుపథ్యము వైద్యునకు తెలియును. అవైద్యునకు తెలియదు. కారణములేక కార్యము కలుగదుకావున కుపథ్యమువలన జ్వరమువచ్చినదని యూహించి, వైద్యుడు సరిగా తెలిసికొనగలడు. అవైద్యునకీ విషయము సరిగా తెలియ కున్నను జ్వరమువచ్చుటకేదో కారణమున్నట్లు తెలిసికొనును. ఈశ్వరుడు న్యాయకారి, కావునతడు నిష్కారణముగ నెవనికిని సుఖముకానీ, దుఃఖము కానీ కలిగింపడు. పుణ్యపాపములకు ఫలము-కార్యము-సుఖదుఃఖములని మనకు తెలిసినమీదట, సుఖదుఃఖములు ప్రత్యక్షముగా తెలియుచున్నందున వానికి కారణముల నూహించి-అనుమానించి తెలిసికొనవచ్చును. ఇట్లే

పూర్వజన్మమున జేసిన పాపపుణ్యములు కారణములుగ జీవులకు నుత్తమ మధ్యమాధమ శరీరములు లభించినవని నిశ్చయమగుచున్నది. అందువలన నీశ్వరుడు న్యాయకారియనియు జీవులు తమకుగలుగు సుఖదుఃఖముల మూలమున పూర్వపు కర్మముల నూహించి తెలిసికొని, మానవజన్మమున మ్మిదాము సంస్కరించుకొనగలయవకాశ మున్నదనియు స్పష్టమగుచునే యున్నది. ఇట్లే యేకజన్మవాదులడుగు ప్రశ్నములకు సమాధానము లూహింపనగును. బుద్ధిమంతులకంతయు వ్రాయ నవసరముండదు. కొలదిగ నిర్దేశించినచాలును. మిగిలినది యూహింపగలరు. గ్రంథ విస్తరభీతిచే నిట నీ విషయము నెక్కుడుగ వ్రాయదలపమైతిమి.

పునర్జన్మవిషయము సమాప్తము



అథ వివాహ విషయః సంక్షేపతః

—****—

సం॥ "గృభ్ణామితే సౌభగత్వాయ హస్తం మయా పత్యా జరదష్టిర్ యథాసః
భగోఅర్యమా సవితా పురంధిర్మహ్యం త్వాదుర్గార్హపత్యాయ దేవాః" ౧

ఋ. ౧౦-౩౬-౨.

"ఇహైవ స్తం మా వి యౌష్టం విశ్వమాయుర్ వ్యశ్నుతమ్.
క్రీడంతౌ పుత్రైర్ నప్తృభిర్ మోదమానౌ స్వేగృహే" ౨

ఋ. ౧౦-౩-౨౮-౨.

(అనయోరభిః) అత్ర వివాహవిధానం క్రియతే-ఇతి. హే కుమారి! యువతి! కన్యే! (సౌభగత్వాయ) సంతానోత్పత్త్యాది ప్రయోజన సిద్ధయే, (తే) తవ, (హస్తంగృభ్ణామి) గృహ్ణామి; త్వయా సహాహం వివాహం కరోమి; త్వంచమయాసహ. హే స్త్రీ: (యథా) యేనప్రకారేణ, (మయా పత్యా) 'సహ' (జరదష్టిః అసః) జరావస్థాం ప్రాప్నుయాః. తథైవ త్వయాస్త్రియాసహ జరదష్టిరహంభవేయం. వృద్ధావస్థాం ప్రాప్నుయామ్, ఏవ మావాం సంప్రీత్యా పరస్పరం ధర్మమానందం కుర్యావహి. (భగః) సకలైశ్వర్యసంపన్నః (అర్యమా) న్యాయవ్యవస్థాకర్తా, (సవితా) సర్వజగదుద్భాదకః (పురంధిః) సర్వజగదుద్ధారకః పరమేశ్వరః, (మహ్యంగార్హపత్యాయ) గృహకార్యాయ త్వాం మదర్థం దత్తవాన్. తథా, (దేవాః) అత్రసర్వే విద్వాంసః సాక్షిణః సంతి. యద్యావాం ప్రతిజ్ఞోల్లంఘనం కుర్యావహి, తర్హి పరమేశ్వరదండ్యౌ, విద్వద్దండ్యౌచ భవేవేతి" ౧

వివాహం కృత్వా పరస్పరం స్త్రీపురుషౌ, కీదృశవర్తమానౌ భవేతామేతదర్థమీశ్వర ఆజ్ఞాం దదాతి. (ఇహైవస్తం) హే స్త్రీ పురుషౌ! యువాం ద్వావిహాస్మిల్లోకే గృహాశ్రమే సుఖేనైవ సదా (స్తమ్) నివాసం కుర్యాతమ్ (మావియౌష్టమ్) తథా కదాచిద్ విరోధేన, దేశదేశాంతర గమనేన వా వియుక్తౌ వియోగంప్రాప్తౌ మా భవేతమ్. ఏవం మదాశీర్వాదేన ధర్మం కుర్వాణౌ, సర్వోపకారిణౌ మద్భక్తిమాచరంతౌ, (విశ్వమాయుర్వ్యశ్నుతమ్) వివిధసుఖరూప మాయుః ప్రాప్నుతమ్, పునః (స్వేగృహే) స్వకీయే గృహే పుత్రైర్ నప్తృభిశ్చ సహమోదమానౌ సర్వానందం ప్రాప్నువంతౌ (క్రీడంతౌ) సద్ధర్మక్రియాం కుర్వంతౌ సదైవభవతమ్, ౨

అథ నియోగ విషయః సంక్షేపతః

—****—

సం॥ "కుహాస్విద్దోషా కుహవాస్తోరశ్వినా కుహాభిపిత్వం కరతః కుహోషతుః.
కో వాం శయుత్రా విధవేవ దేవరం మర్యంనయోషా కృణుతే సధస్థ ఆ" ౧

ఋ. అష్ట-౭. అ-౮. వ-౧౭. మం-౨

"ఇయం నారీ పతిలోకం వృణానా నిపద్యత ఉప త్వా మర్త్య ప్రేతమ్.
ధర్మం పురాణ మనుపాలయంతీ తస్యై ప్రజాం ద్రవిణంచేహ ధేహి." ౨

అథర్వ. కాం-౧౮-౩. సూ-౩ మం-౧.

"ఉదీర్ష్వ నార్యభి జీవలోకం గతాసుమేత ముపశేష ఏహి.
హస్తగ్రాభస్య దిధిషోస్తవేదం పత్యుర్జనిత్వ మభిసంబభూథ." ౩

ఋ. మం-౧౦. సూ-౧౭. మం-౭.

ఏషామభిప్రాయః : అత్రవిధవా, విస్త్రీక, నియోగవ్యవస్థా విధీయత ఇతి. (కుహాస్విద్దోషా) హే (అశ్వినౌ) వివాహితౌ స్త్రీ పురుషౌ ! యువాం (కుహ) కస్మిన్స్థానే, (దోషా) రాత్రౌ వసథః. (కుహ అశ్వినావస్తోః) దివసే చ కురుథః (కుహాభి) క్వాభిపిత్వం ప్రాప్తిం (కరతః) కురుతః (కుహోషతుః) క్వ వాసం క్వయువయోర్ నిజవాసస్థానమస్తి (కోవాం శయుత్రా) శయన స్థానం యువయోః క్వాఽస్తి. ఇతి స్త్రీపురుషా ప్రతిప్రశ్నేన ద్విపచనోచ్చా రణేన నైకస్య పురుషస్యైకేవ స్త్రీ కర్తుం యోగ్యాస్తి. తథైకస్యాః స్త్రియా ఏక ఏవ పురుషశ్చ; ద్వయోః పరస్పరం సదైవ ప్రీతిర్భవే న్న కదాచిద్ వియోగ వ్యభిచారౌ భవేతా మితిద్యోత్యతే. (విధవేవదేవరం) కంకేవ యథా దేవరం ద్వితీయవరం నియోగేన ప్రాప్తం విధవా ఇవ. అత్ర ప్రమాణమ్—
"దేవరః కస్మాద్ ద్వితీయోవర ఉచ్యతే" ని. ౩-౧౫.

విధవాయా ద్వితీయపురుషేణ సహ నియోగకరణే ఆజ్ఞాస్తి; తథాపురుషస్య చ విధవయా సహ. విధవా స్త్రీ మృతకస్త్రీకపురుషేణ సహైవ సంతానార్థం నియోగం కుర్యా న్న కుమారేణసహ, తథాకుమారస్య విధవయాసహచ. అర్థాత్ కుమారయోః స్త్రీ పురుషయో రేకవారమేవ వివాహఃస్యాత్. పున రేవం నియోగశ్చ. నైవద్విజేషు ద్వితీయవారం వివాహోవిధీయతే. పునర్వి వాహస్తుశూద్రవర్ణఏవ విధీయతే, తస్య విద్యావ్యవహారరహి తత్వాత్,

తత్పాత్. నియోజితౌ స్త్రీ పుంసౌ కథం పరస్పరం వర్తేతా మిత్యత్రాహ :- (మర్యం నయోషా) యథా వివాహితం మనుష్యం (సధస్థే) సమానస్థానే సంతానార్థం యోషా వివాహితా స్త్రీ (కృణుతే) ఆకృణుతే, తథైవ విధవా విగత స్త్రీకళ్చ సంతానోత్పత్తికరణార్థం పరస్పరం నియోగం కృత్వా వివాహిత స్త్రీ పురుషవద్వర్తేయాతామ్. ౧

(ఇయంనారీ) ఇయం విధవానారీ (ప్రేతం) మృతం పతింవిహాయ (పతిలోకం) పతిసుఖం (పృణానా) స్వీకర్తు మిచ్ఛంతీపతీ (మర్త్య) హే మనుష్య! (త్వా) త్వాముపనిపద్యతే. త్వాం పతింప్రాప్నోతి. తవ సమీపం నియోగవిధానేనాగచ్ఛతి. తాంత్వంగృహాణ; అస్యాం సంతానా న్యుత్పాదయ. కథం భూతా సా! (ధర్మపురాణం) వేదప్రతిపాద్యం సనాతనం ధర్మమనుపాలయంతీ సతీ త్వాం నియోగేన పతింవృణుతే. త్వమపీమాం వృణు. (తస్యై) విధవాయై (ఇహ) అస్మిన్ సమయేలోకే వా (ప్రజాంధేహి) త్వపస్యాం ప్రజోత్పత్తింకురు. (ద్రవిణం) ద్రవ్యం వీర్యం (చ) అస్యాం ధేహి, అరాత్ గర్భాధానంకురు. ౨

(ఉదీర్ష్వనా) హేపిధవే నారి! (ఏతం) (గతాసుం) గతప్రాణం మృతం వివాహితం పతిం త్యక్త్వా (అభిజీవలోకం) జీవంతం దేవరం ద్వితీయవరం పతిం (ఏహి) ప్రాప్నుహి. (ఉపశేషే) తస్యైవోపశేషే సంతానోత్పాద నాయ వర్తస్వ. తత్ సంతానం (హస్తగ్రాభస్య) వివాహే సంగృహీత హస్తస్య పత్యుఃస్యాత్. యది నియుక్తపత్యర్థో నియోగః కృతస్తర్హి (దిధిషోః) తస్యైవసంతానం భవేత్. (తవేదం) ఇదమేవ విధవాయాస్తవ (జనిత్వం) సంతానం భవతి. హే విధవే! విగతవివాహితస్త్రీకస్య పత్యు శ్చైతన్నియోగకరణార్థం త్వం (ఉదీర్ష్వ) వివాహితపతి మరణానంతర మిమం నియోగమిచ్ఛ; తథా (అభిసంబభూథ) సంతానోత్పత్తిం కృత్వా సుఖసంయుక్తా భవ.

తె॥ విధవయు, విధురుడు (చనిపోయిన భార్యగల వాడు) ను పరస్పరము నియోగముతో సంతానము గనవచ్చును. నియోగ విషయమున నిట్టి నియమమును పాలింపవలెను. భార్యచచ్చిన పురుషుడుకానీ భర్తచచ్చిన స్త్రీ కానీ, లేక, భార్యా భర్తలలో నెవరికైన స్థిరమైన వ్యాధియేర్పడినపుడు వ్యాధిలేని పురుషుడుకానీ, స్త్రీ కానీ, లేక, భర్త నపుంసకుడైన భార్య కానీ, భార్య వంధ్య (గొడ్రాలు) యైన భర్తకానీ, యువావస్థలోనుండి,

సంతానము కావలయునని కోరిక గలిగినపుడు స్త్రీ విధురునితోను, పురుషుడు విధవతోను నియోగముచేసి సంతానము బడియవచ్చును. ఈ వ్యవస్థకే నియోగమనిపేరు. ఇందులకు శాస్త్రీయప్రమాణములు.

(యువాం) (కుహాస్విత్) వివాహిత స్త్రీ పురుషులైన మీ రిరువురు (దోషా) రాత్రియందెక్కడ నివసించిరి? (కుహవస్తోరశ్వినా) మీరిరువురు దినమునందెక్కడ నుండిరి? (కుహాభిపిత్వం కరతః) మీరన్నవస్త్ర ధనాదుల నెటనుండి పొందియున్నారు? (కుహోషతుః) మీ నివాసస్థానమెక్కడ? (కోవాం శయు) రాత్రియందు మీరెక్కడ శయనించిరి?

వేదములందు స్త్రీపురుషులకు సంబంధించినయిట్టి ప్రశ్నలున్నందునను, స్త్రీ పురుషుల వివాహమునకు సంబంధించిన మంత్రములలో నేకవచనము స్త్రీ పురుషులకు ప్రయోగింపబడినందునను దంపతులను చెప్పినప్పుడు ద్వివచనముండుటవలనను నొకపురుషు డొకే స్త్రీని వివాహమాడవలెననియు, ఒక స్త్రీ యొకే పురుషుని పరిణయము చేసికొనవలెననియు వేదములంగీకరించుచున్నట్లు నిశ్చితమగుచున్నది. స్త్రీ పురుషులిరువురు వివాహితులై పరస్పరము ప్రేమతో నొకరినొకరు విడువక యుండవలెననియు, వ్యభిచారాదుల నొనరింపరాదనియు స్పష్టమగుచున్నది.

స్త్రీ పురుషులార! (విధవేవదేవరమ్) విధవా స్త్రీ దేవరునివలన సంతానము బడయునట్లు మీరును సంతానమును బడయుడు. విధవకు సంతానము బడయుటకై నియుక్తుడగు పతి దేవరుడనబడును. యాస్కమునిని రుక్తమున నిట్లే దేవరశబ్దమును నిర్వచించెను.

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు [పూర్వోక్తదశయందు] నియోగము మూలమున స్త్రీ పురుషులొక్కరొక్కరు తమకొఱకు సంతానద్వయమును బొందవచ్చునని యేర్పడుచున్నది. విద్యాబుద్ధులు లేనివారగుటచే శూద్రులుమాత్రము పునర్వివాహము చేసికొనవలెను. ద్విజులకు పునర్వివాహము విహితముకాదు. నియోగమే విహితము:- వేదప్రతిపాదితము కుమారీ కుమారులలోగాని, కుమారుడు విధవతోకాని, కుమారి విధురునితోగాని నియోగము జరుపరాదు. మాత, గురుపత్ని, భగిని, కన్య, పుత్రవధువు (కోడలు) మున్నగు సమీప సంబంధముగల వ్యక్తులతో నియోగమెనర్చుట యేవిధముగనుతగదు. ఈ నియోగము శిష్టపురుషుల సమ్మ

తితో నియోగమునకు సిద్ధమైన స్త్రీ పురుషులు ఏకాంతమున ప్రాయశ్చిత్తపూర్వకముగ బరుపవలెను. రెండవగర్భధారణమైన తదనంతరము నియోగ సంబంధము వీడి పోవలెను. ఈ నియమమునుల్లంఘించినవానిని వెంటనే ద్విజకులమునుండి వేరుచేసి శూద్రకులమున జేర్చవలెను.

నియుక్త స్త్రీ పురుషులెట్లు వర్తింపవలయునన్నచో :

(మర్యం నయోషా సిధస్థే) వివాహితస్త్రీ తన వివాహిత పురుషునకు సంతానార్థము తన సమానస్థానమును (కృణుతే) ఇచ్చునట్లు, విధవాస్త్రీ విధురపురుషుడు ఇరువురు సంతానముకొఱకు పరస్పరము నియోగము ద్వారమున వివాహిత స్త్రీ పురుషులులాగే సంతాన ముత్పన్నము చేయవలెను.

(ఇయంనారీ పతిలోకం) విధవయైన స్త్రీ పతివలన సంతానము పొందినా పిమ్మట మరుగోరి, నియోగము చేయబడిచినచో (నీతమ్) పతిమరణించిన తదుపరి మరియొక పతిని బొందవచ్చును. (మర్త్య!) మానవా! (ధర్మం పురాణమనుపాలయంతీ.) సనాతనమగు నియోగధర్మమును రక్షించునట్లు స్త్రీ (త్వా ఉపనిపద్యతే) నిన్ను నియుక్తపతిగా నించి, నియోగార్థము నీ సమీపమునకు వచ్చుచున్నది. నీ వీమెకు సంతానము గల్గునట్లు (తస్యై ప్రజాం ద్రవిణంచేహధేహి) ధర్మపూర్వకముగ వీర్యదానమొనర్పుము. అందువలన నామె సంతానవతియై యానందము ననుభవించును. అట్లే యొక పురుషుడు భార్యచనిపోయిన తదుపరి సంతానమపేక్షించి నియోగమొనర్చి యతనికొఱకై సంతానమును గనుట కంగీకరింపవలెను. వేదము ద్వారమున పరమేశ్వరుడు మానవులకిది ధర్మముగాబోధించి, యాజ్ఞాపించియున్నాడు. ఇట్టి విధులను విడిచి స్త్రీ పురుషులెన్నడును వ్యభిచారదుల నొనరింపరాదు. ధర్మపూర్వకముగ వివాహముచేసికొనియు, విధవావిధురులు నియోగము మూలమునను సంతానముగనవలెను.

(ఉదీర్ష్వ నార్) ఓ స్త్రీ! నీవు నీమృత పతిని విడిచి (అభిజీవలోకం) యీ జీవలోకమునందు, (ఏతముపశేషహి) సంతానము కావలెనని కోరిక యున్న పక్షమున మరియొక పురుషునితో నియోగమొనర్చి సంతానముం బడయుము. సంతానేచ్ఛలేనిపక్షమున బ్రహ్మచర్యవ్రతమునూని కన్యలకు గాని, స్త్రీలకుగాని చదువుచెప్పుచునుండుము. ఇతర సత్కర్మలనాచరిం

పుము. నియోగము ద్వారమున సంతానముం బడయుదువేని యా సంతానము (హస్తగ్రాహ్యస్య) వివాహమున నీచేతిని గ్రహించిన పతిదేయగును. నీతో నియోగముచేసిన పతికొఱకు నీవు సంతానముగందువేని యాసంతానము దిధిషోః నియుక్తపతిదియగును. (తవేదం జనిత్వం) ఓ విధవా! ఇదియే నీ సంతానము. వివాహితస్త్రీ చనిపోయిన పురుషుని కొఱకును (ఉదీర్ష్వ) విధవవైననీవు నియోగము ద్వారమున సంతానముంబడసి యతని కొసంగి సుఖముగనుండుము.

సం॥ "ఇమాం త్వమింద్ర మీఢ్వఃసుపుత్రాం సుభగాం కృణు.
దశాస్యాం పుత్రానాధేహి పతిమేకాదశంకృధి." ౪

ఋ. అష్ట. ౮-౩-౮-౮-౫.

ఇదానీం నియోగస్య సంతానోత్పత్తేశ్చ పరిగణనం క్రియతే. కతివారం నియోగఃకర్తవ్యఃకియంతి సంతానాని చోత్పాద్యానీతిఃతద్యథా:

(ఇమాంత్వమింద్ర) హే ఇంద్ర వివాహితపతేః (మీఢ్వఃహే వీర్యదానకర్తఃత్వమిమాం వివాహితస్త్రియం వీర్యసేకేన గర్భయుక్తాం కురు. తాం (సుపుత్రీం) శ్రేష్ఠపుత్రవతీం (సుభగాం) అనుత్తమ సుఖయుక్తాం (కృణు) కురు; (అస్యాందశ పుత్రాన్ ఆధేహి) అస్యాం వివాహితస్త్రియాం దశపుత్రా నాధేహి ఉత్పాదయ; నాతోఽధికమితి. ఈశ్వరేణ దశసంతానోత్పాదనస్యైవ వాజ్ఞా పురుషాయ దత్తేతి విజ్ఞేయమ్. తథ (పతిమేకాదశంకృధి) హే స్త్రీ! త్వం వివాహిత పతిం గృహీత్వైకాదశ పతిపర్యంతం నియోగం కురు. అర్థాత్ కస్యాంచిదాపత్కాలావస్థాయాం. ప్రాప్తాయా మేకైకస్యాభావే సంతానోత్పత్యర్థం దశమ పురుష పర్యంతం నియోగం కుర్యాత్. తథా పురుషోఽపి వివాహితస్త్రియాం మృతాయాం సత్యాం సంతానాభావే ఏకైకస్యాభావే దశమ్యా విధవయా సహ నియోగం కరోతు; ఇతీచ్ఛానాస్తి చేన్మా కురుతామ్, ౪

తె॥ స్త్రీపురుషులెన్ని మారులు నియోగమును చేయవచ్చును? ఎంత సంతానమును బడయవచ్చును? అను విషయమిట గ్రాయబడుచున్నది.

(ఇమాం) అను నీ మంత్రమున నీశ్వరుడిట్లుపదేశించుచున్నాడు. (ఇంద్ర) ఐశ్వర్య యుక్తుడవగునో వివాహిత పురుష (త్వంఇమాంమీఢ్వ) నీవు నీ వివాహిత స్త్రీయందు వీర్యదానమొనర్చి గర్భవతి నొనర్పుము.

(సుపుత్రాం సుభగాం కృణు) సుపుత్రులుగలదిగ, సౌభాగ్యవతిగ నొనర్పుము. (దశాస్యాంపుత్రానాధేహి) వివాహితస్త్రీయందు పదిపరకు సంతానమును గనుము. అంతకుమించి కనవలదు. (పతిం వికాదశం కృధి) ఓ స్త్రీ ! నీవును నీ వివాహితపతిని కలుపుకొని పదునొకండుగురు పతులు గలదానివికమ్ము. ఒకడు వివాహితపతి యనియు, మిగిలిన పదిమందినియుక్తపతులనియు భావము.

పతిచనిపోయినను, లేక భయంకరమగు రోగగ్రస్తుడై సంతానోత్పాదనకర్ముడు కాకపోయినను, స్త్రీ తనకు సంతానేచ్ఛయున్నపక్షమున విధురుడైన పురుషునితో నియోగమొనర్చి సంతానము గనవచ్చును. అతడొక నియుక్తపతియగును. అతడును చనిపోయినను, లేక రోగగ్రస్తుడైనను నట్టి యాపత్కాలమున మూడవవానితో నియోగముచేసి సంతానము గనవచ్చును. ఇట్లే సంకటకాలమున పదిమందినరకు నియుక్తపతుల సంఖ్య పెరుగవచ్చునని యభిప్రాయము. కాని, ఒకసమయమున ననేకులు నియుక్తపతులుండరాదు. ఇట్లే పురుషుడును వివాహితస్త్రీ చనిపోయిన తదుపరి బ్రహ్మచర్యమును నడుపజాలక సంతానేచ్ఛకలిగినపుడు నియోగము మూలమున మరియొకవిధవతోకలిసి సంతానముంబడయవచ్చును. ఆ విధవా స్త్రీ రుగ్ణయైనను, మరణించినను మరియొక విధవతో సంతానముంగన వచ్చును. ఇట్లు క్రమముగ పదిమంది స్త్రీలతో నియోగ మొనర్పవచ్చును. స్త్రీపురుషులకిట్టి యిచ్ఛగలిగినపుడే నియోగ మాచరణీయము. లేని యెడల నియోగము చేయవలయుననను నియమములేదు. ఆ

సం॥ "సోమః ప్రథమోవివిదే గంధర్వో వివిద ఉత్తరః
తృతీయో అగ్నిష్టే పతిస్తురీయస్తే మనుష్యజాః" ౩

ఋ. అష్ట. ౮-౩-౨౬-౩.

అథోత్తరోత్తరం పతీనాం సంజ్ఞావిధీయతే. (సోమఃప్రథమః) హే స్త్రీ ! యస్త్వాం ప్రథమః (వివిదే) వివాహితః పతిః ప్రాప్నోతి స సౌకుమార్యాదిగుణయుక్తత్వాత్ సోమసంజ్ఞోభవతి. (గంధర్వో వి.....) యస్తు (ఉత్తరః) ద్వితీయో నియుక్తః పతిర్విధవాం త్వాం వివిదే ప్రాప్నోతి స గంధర్వసంజ్ఞాం లభతే.

పూ. ప: కుతః ?

ఉ. ప: తస్య భోగాభిజ్ఞత్వాత్, (తృతీయోఅ....) యేన సహ త్వం తృతీయ వారం నియోగంకరోషి: సోఒగ్ని సంజ్ఞో జాయతే.

పూ. ప: కుతః ?

ఉ. ప: ద్వాభ్యాం పురుషాభ్యాం భుక్తభోగయా త్వయా సహ నియుక్తత్వా దగ్నిదాహవత్తస్య శరీరస్థ ధాతవో దహ్యంత ఇత్యతః (తురీయఃతేమను ష్యజాఃు) హే స్త్రీ! చతుర్థ మారభ్య దశమ పర్యంతాస్తవపతయః సాధారణ బలవీర్యత్వా న్మనుష్యసంజ్ఞా భవంతీతి బోధ్యమ్. తథైవ స్త్రీణామపి సోమ్యా, గంధర్వీ, అగ్నాయీ,మనుష్యజాఃు సంజ్ఞాస్తత్తద్ గుణయుక్తత్వాద్ భవంతీతి" ౫

తె॥ (సోమఃప్రథమోవివిదే) ఓ స్త్రీ! మొదట నిన్ను వివాహమాడుపతి సోము డనబడును. అతడు సుకుమారుడై మృదుత్వాది గుణములు కలవాడై యుండును. (గంధర్వో వివిధఉత్తరఃు) నియోగముకొఅకు లభించు రెండవ పతి గంధర్వుడనబడును. అతడు భోగమున నభిజ్ఞుడై యుండును. (తృతీ యోఅగ్నిష్టేపతిఃు) నియోగముద్వారమున నగు మూడవపతి యగ్నిసంజ్ఞ కలవాడగును. ఇరువురు నియుక్తపతులచే ననుభవింపబడిన స్త్రీవగు నీతో నియోగముచేయు పురుషునిదేహగత ధాతువులు అగ్ని దాహముచేదగ్ధము చేయబడినట్లగును. (తృతీయస్తే మనుష్యజాఃు) నాల్గవవాని మొదలు పదవ పురుషునివరకు సంభవించు నియుక్తపతులును సాధారణ బలవీర్యములు గలవారగుటచే మనుష్యులనబడుదురు. ఈస్త్రీ స్త్రీలుకూడ నాయాగుణము లతో గూడినవారై సోమ్యా, గంధర్వీ, అగ్నాయీ, మనుష్యజాయున్నగు నామములు గలవారగుదురు. ౫

సం॥ "అదేవృఘ్న్యప్రతిఘ్నైహి శివాపశుభ్యఃు సుయమా సువర్చాఃు.
ప్రజావతీ వీరసూర్ దేవృకామా శ్యోనేమ మగ్నిం గార్హపత్యంసపర్య" ఓ

అథర్వ. కాం. ౧౪-౨-౧౭.

(అదేవృఘ్న్యపతిఘ్నీ) హే అదేవృఘ్నీ! దేవరసేవికే! హే అప తిఘ్నీ! వివాహితపతిసేవికే! స్త్రీ! త్వం (శివా) కల్యాణగుణయుక్తా (పశుభ్యఃు సుయమా సువర్చాఃు) గృహకృత్యేషు శోభన నియమయుక్తా గృహసంబంధి పశుభ్యో హితా, శ్రేష్ఠకాంతివిద్యాసహితా, తథా (ప్రజావతీ వీరసూఃు) ప్రజాపాలనతత్పరా, వీరసంతానోత్పాదికా (దేవృకామా) నియో

నేన ద్వితీయ వరస్య కామనావతీ (సోనా) సమ్యక్ సుఖయుక్తా సుఖ కారిణీ సతీ (ఇమమగ్నిం గార్హపత్యం) గృహసంబంధిన మాహవనీయాది మగ్నిం సర్వం గృహసంబంధి వ్యవహారంచ (సపర్య) ప్రీత్యా సమ్యక్ సేవయ. ౬

అత్రస్త్రియాః పురుషస్య చాపత్కాలే నియోగవ్యవస్థా ప్రతిపాదితాస్తీతి వేదితవ్యమ్. ఇతి.

ఇతి నియోగ విషయః సంక్షేపతః

తె॥ (అదేవృఘ్న్యపతిఘ్నీ) ఓ విధవా స్త్రీ, నీవు దేవరునకు, వివాహితపతికి సుఖమునిచ్చుదానవు. వారికప్రియమును నీవుకాని, నీకప్రియమువారు కాని యేవిధముగను చేయకుందురుగాక! (పధిశివా) ఇల్లే శుభకార్య ముల నొనర్చుచు నెల్లపుడు సుఖమును పెంపుచేయుము. (పశుభ్యఃసుయ మా సువర్చాఃసుయ) గృహ పశువులుమున్నగు ప్రాణులను రక్షించుచు, జితేంద్రి యవై, ధర్మయుక్తములగు శ్రేష్ఠ కార్యముల నాచరింపుము. విద్యా రూపమగు నుత్తమతేజస్సును వర్ధిల్లజేయుము. (ప్రజావతీ వీరసూఃసుయ) నీవు మంచి సంతానవంతురాలవగుము. గొప్ప గొప్ప వీరులంగనుము. (దేవృకామా) నీవుదేవరుని కామించుదానవు. నీవు వివాహితపతి మర ణించినపుడుకాని, భయంకర రోగియైనపుడుకాని, లేక నపుంసకుడైన పుడుకాని, రెండవపతితో నియోగమొనర్చి సంతానముగనుము. (సోనేమ మగ్నిం గార్హపత్యంసపర్య) నీయగ్నిహోత్రాది గృహకార్యములను సుఖ కారిణివై యెల్లప్పుడు ప్రేమతో చేయుచుండుము ౬

ఇల్లే విధవావిధురులునగు స్త్రీపురుషులిరువురును నాపత్కాలమున నియోగ ధర్మముననుసరించి సంతానముంగనుడు. ఉత్తమోత్తమ వ్యవహా రములను నెరవేర్చుచుండుడు. భ్రూణహత్యలు, వ్యభిచారము మున్నగు నధర్మము లాచరింపకుడు. వేద విహిత నియోగము ఆచరణీయమే. ఈ వ్యవస్థయే యన్నింటికంటె నుత్తమము.

నియోగవిషయము సమాపము

అథ రాజ ప్రజాధర్మ విషయః సంక్షేపతః

—***—

"త్రీణి రాజానా విదధే పురూణి పరి విశ్వాని భూషథః సదాంసి.
అపశ్యమత్రమనసా జగన్వాన్ వ్రతే గంధర్వాం అపి వాయుకేశాన్" ౧

ఋ. అష్ట-౩. అ-౨. వ-౩-౪. మం-౧,

"క్షత్రస్య యోనిరసి క్షత్రస్య నాభిరసి.
మా త్వా హిగ్ంసీ న్మామా హిగ్ంసీః" ౨ యజు. ౨౦-౧

"యత్ర బ్రహ్మచ క్షత్రంచ సమ్యంచౌ చరతః సహా.
తం లోకంపుణ్యం య (ప్ర) జ్ఞేషం యత్రదేవాః సహాగ్నినా" ౩

యజు. ౨౦-౨౫.

ఏషామభి:- అత్ర మంత్రేషు రాజధర్మో విధీయత ఇతి. యథా. సూర్య చంద్రౌ రాజానౌ సర్వమూర్తద్రవ్యప్రకాశకౌ భవత స్తథా సూర్యచంద్ర గుణశీలౌ ప్రకాశ న్యాయయుక్తౌ వ్యవహారౌ త్రీణి సదాంసి (భూషథః) భూష యతోఽలంకురుతః (విదధే) తాభిః సభాభిరేవయుద్ధే (పురూణి) బహూని విజయాదీని సుఖాని మనుష్యాః ప్రాప్నువంతి. తథా (పరివిశ్వాని) రాజ ధర్మాదియుక్తాభి స్సభాభిర్ విశ్వస్మాని సర్వాణి వస్తూని ప్రాణిజాతాని చ భూషయంతి సుఖయంతి.

ఇదమత్ర బోధ్యమ్-ఏకా రాజార్యసభా; తత్రవిశేషతో రాజకార్యాణ్యేవ భవేయుః. ద్వితీయాఽఽర్యవిద్యాసభా; తత్ర విశేషతో విద్యాప్రచారోన్నతీ ఏవ కార్యే భవతః. తృతీయాఽఽర్యధర్మసభా; తత్ర విశేషతో ధర్మోన్నతి రధర్మహాని శ్చోపదేశేన కర్తవ్యా. పరంత్వేతా స్తిస్ర స్సభాః సామాన్యే కార్యే మిలితైర్వ సర్వానుత్తమాన్ వ్యవహారాన్ ప్రజాసు ప్రచారయేయురితి. యత్రైతాసు సభాసు ధర్మాత్మభిర్ విద్వద్భిః సారాసారవిచారేణ కర్తవ్యా కర్తవ్యస్య ప్రచారో నిరోధశ్చ క్రియతే; తత్రసర్వాః ప్రజాః సదైవ సుఖ యుక్తా భవంతి. యత్రైకో మనుష్యో రాజా భవతి; తత్రపీడితాశ్చేతి నిశ్చయః.

(అపశ్యమత్ర) ఇదమత్రాహమపశ్యమ్. ఈశ్వరోఽభివదతి;- యత్ర సభ యా రాజప్రబంధో భవతి తత్రైవ సర్వాభ్యః ప్రజాభ్యో హితం జాయత ఇతి.

(వ్రతే) యోమనుష్యః సత్యాచరణే (మనసా) విజ్ఞానేన సత్యం న్యాయం (జగన్వాన్) విజ్ఞాతవాన్, స రాజసభా మర్హతి: నేతరశ్చ (గంధర్వాన్) పూర్వోక్తాను సభాను గంధర్వాన్ పృథివీరాజపాలనాది వ్యవహారేషు కుశలాన్ (అపి వాయుకేశాన్) వాయువద్దూతప్రచారేణ విదితసర్వవ్యవహారాన్ సభాసదః కుర్యాత్. కేశాః సూర్యరశ్మయస్తద్వత్ సత్యన్యాయ ప్రకాశకాన్, సర్వహితం చికీర్షూన్ ధర్మాత్మనః సభాసదః, స్థాపయితు మహా మాజ్ఞాప యామి; నేతరాం శ్చేతి—ఈశ్వరోపదేశః సర్వైర్ మంతవ్య ఇతి. ౧

(క్షత్రస్య యోనిరసి) హే పరమేశ్వర: త్వం యథాక్షత్రస్య రాజవ్యవహా రస్య యోనిర్ నిమిత్తమసి, తథా (క్షత్రస్యనాభిరసి) ఏవం రాజధర్మస్య త్వం ప్రబంధకర్తాఽసి. తతైవనోఽస్తానపి కృపయా రాజ్యపాలన నిమిత్తాన్, క్షత్రధర్మప్రబంధకర్తృాంశ్చ కురు. (మా త్వా హిగ్ంసీ న్మామాహాగ్ంసీ:) తథాఽస్మాకం మధ్యాత్ కోఽపి జనస్త్వాం మాహింసీత్; అర్ధాద్భవంతం తిరస్కృత్య నాస్తికో మా భవతు, తథాత్వం మాం మా హింసీ:; అర్ధాన్మమ తిరస్కారం కదాచి న్మాకుర్యాః యతోవయం భవత్సృష్టా రాజ్యాధికారిణ స్సదా భవేమ. ౨

(యత్రబ్రహ్మ చ క్షత్రంచ) యత్రదేశే బ్రహ్మ పరమేశ్వరో, వేదో వా బ్రాహ్మణో బ్రహ్మవిచ్ఛ్రేతత్సర్వం బ్రహ్మ, తథా (క్షత్రం) శౌర్య ధైర్యాది గుణవంతో మనుష్యా శ్చ్రేతౌ ద్వౌ (సమ్యంచౌ) యథావద్ విజ్ఞానయుక్తౌ ఏవిలుద్దౌ (చరతః సహ,) (తంలోకం) తందేశం, (పుణ్యం) పుణ్యయుక్తం (యజ్ఞేషం) యజ్ఞకరణేచ్ఛావిశిష్టం విజానీమః, (యత్రదేవాఃసహాగ్నినా) యస్మిన్దేశే విద్వాంసః పరమేశ్వరేణ అగ్నిహోత్రాది యజ్ఞానుష్ఠానేనవ సహవర్తంతే, తత్రైవ ప్రజాః సుఖిన్యో భవంతీతి విజ్ఞేయమ్. ౩

తె॥ పై మంత్రముల యభిప్రాయము: ఈ మంత్రములలో రాజధర్మము విధిం పబడినది. సూర్యచంద్రులు సర్వమూర్త ద్రవ్యములను ప్రకాశింపజేయు నట్లు, సూర్యచంద్రులవంటి గుణస్వభాములు గలిగినట్టియు ప్రకాశము, న్యాయము గలిగినట్టియు ద్వివిధ వ్యవహారములు— మూడుసభలను (భూషథ:) సుశోభితముచేయును. (విధతే) ఆ సభలతోనే యుద్ధము నందు, (పురూణి) విజయము మున్నగు బహుదుఃఖములను మనుష్యులు బొందుదురు. ఇట్లే వారు (విశ్వాని) రాజధర్మాదులతోగూడిన సభలతో నెల్లయెడల నెల్లపదార్థములనుబొంది, ప్రాణిసమూహమునకు సుఖము

చేకూర్చుదురు. ముప్పిధములగు సభలు:- ౧. రాజార్యసభ. ఇందు విశేషించి రాజకార్యములే జరుగును. ౨. ఆర్యవిద్యాసభ. ఇందుముఖ్యముగ విద్యాప్రచారము, దానియున్నతికి సంబంధించిన కార్యములునుండును. ౩. ఆర్యధర్మసభ ఇందుమిక్కిలిగ నుపదేశము మూలమున ధర్మమున కున్నతి, అధర్మమునకు నాశముకలుగునట్లు వ్యవహరింపబడును. కాని, యీ మూడుసభలును సామాన్య కార్యములలో కలిసియే ప్రజలలో సర్వోత్తమ వ్యవహారములను ప్రచారమొనర్పవలెను.

ఏ దేశమునందలి యీ సభలలో, ధర్మాత్ములైన విద్వాంసులు సారాసారములను విచారించి కర్తవ్య ప్రచారమును, అకర్తవ్య నిరోధమును జేయుదురో; ఆ దేశమునందలి ప్రజలు సతతము సుఖములనుబొందుదురు. ఏ దేశమున నొకవ్యక్తిరాజగునో యట ప్రజలు దుఃఖితులగుదురు. (అపశ్యమత్ర) 'సభలమూలమున రాజ ప్రబంధము జరుగుచోట ప్రజలకు హితము కలుగునని నే నెరుగుదును' అని యీశ్వరోక్తి? (ప్రతే) ఏమానవుడు సత్యాచరణమున (మనసా) విజ్ఞానముతో సత్యన్యాయమును (జగన్వాన్) ఎరిగియున్నాడో యతడే రాజ్యసభకు యోగ్యుడగును. ఇతడుకాడు. (గంధర్వాన్) పూర్వోక్తసభలతో పృథివీరాజపాలనాది వ్యవహారములలో దక్షులును, (అపివాయుకేశాన్) వాయువువలె దూతల మూలమున సర్వ వ్యవహారముల నెరిగినవారును నగు వ్యక్తులను సభాసదులుగ జేయవలెను. సూర్యకిరణములవలె సత్యమును, న్యాయమును ప్రకటించువారిని, నెల్లరికి హితము నపేక్షించు ధర్మాత్ములను సభాసదులుగ జేయవలయును; కాని యితరులను చేయరాదని యీశ్వరాజ్ఞ. దీని నెల్లరు పాలింపవలెను.

(ఋత్రస్యయోనిరసి) రాజ్యప్రదాతవగు నో పరమేశ్వర! రాజ్యసుఖమునకు, రాజవ్యవహారమునకు నీవే పరమకారణము. (ఋత్రస్యనాభిరసి) నీవే రాజధర్మమునకు ప్రబంధకర్తవు; జీవనహేతువు; మమ్ముల నల్లే చేయుము. (మాంత్వాంహింగ్ంసీన్మా మా హింగ్ంసీఃఓ జగదీశ్వర! ప్రజలెల్లరు నిన్ను విడిచి యితరుని తమకు రాజుగా నెన్నడు నంగీకరింపకుందురుగాక! నీవుకూడ మమ్ముల నెన్నడు విడువకుందుగాక! నీవును మేమును పరస్పరానుకూలముగ వర్తింతుముగాక! నీ సృష్టియందు మేము రాజ్యాధికారులమగుదుముగాక!

(యత్ర బ్రహ్మ చ క్షత్రం చ) ఏ దేశమున పరమేశ్వరుని వేదముల నుపదేశించుట నుత్తమ విద్వాంసులగు బ్రాహ్మణులు, తదనుకూలురునగు క్షత్రియులు కలిసి రాజకార్యములను నెరవేర్తురో యా దేశమే ధర్మముతోను, శుభకర్మములతోనుగూడి సుఖమునుబొందును.

(యత్రదేవాః సహాగ్నినా) ఏ దేశమున నీశ్వరాజ్ఞా పాలనము, అగ్నిహోత్రాది సత్క్రియలుచేయు విద్వాంసు లుందురో యా దేశము ఉప ద్రవములులేక యఖండ రాజ్యమును నిత్యము ననుభవించును. ౩

సం॥ 'దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినోర్ బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యామ్. అశ్వినోర్ భైషజ్యేన తేజసే బ్రహ్మవర్చసాయాభిషించామి; ఇంద్రస్యేంద్రియేణ బలాయ శ్రియై యశసేఽభిషించామి' ౪ యజు. ౨౦-౪.

(దేవస్యత్వా సవితుః) హే సభాధ్యక్ష! స్వప్రకాశమానస్య, సర్వస్యజగత ఉత్పాదకస్య, పరమేశ్వరస్య (ప్రసవే) అస్యాం ప్రజాయాం, (అశ్వినోర్ బాహుభ్యాం) సూర్యాచంద్రమసోర్ బాహుభ్యాం బలవీర్యాభ్యాం, (పూష్ణోహస్తాభ్యాం) పుష్టికర్తుః ప్రాణస్య గ్రహణదానాభ్యాం, (అశ్వినోర్ భైషజ్యేన) పృథివ్యంతరిక్షౌషధిసమూహేన సర్వరోగనివారకేణ సహవర్తమానం త్వాం (తేజసే) న్యాయాది సద్గుణ ప్రకాశాయ, (బ్రహ్మవర్చసాయ) పూర్ణవిద్యా ప్రచారాయ, (అభిషించామి) సుగంధజలైర్ మూర్ధని మార్జయామి.

[సరస్వత్యై భైషజ్యేన వీర్యాయాన్నాద్యాయాభిషించామి' ఇతి అధికః పాఠః అస్యభాష్యమ్:- (సరస్వత్యై) సుశిక్షితాయై వాచే (భైషజ్యేన) భిషజా మోషధీనాం భావేన (వీర్యాయ) పరాక్రమాయ (అన్నాద్యాయ) అత్తుం యోగ్యాయాన్నాద్యాయ (అభిషించామి) సర్వథా స్వీకరోమి"]

తథా (ఇంద్రస్యేంద్రియేణ) పరమేశ్వరస్య పరమైశ్వర్యేణ విజ్ఞానేన చ (బలాయ) ఉత్తమ బలార్థం (శ్రియై) చక్రవర్తి రాజ్యలక్ష్మీ ప్రాప్త్యర్థం, (త్వాం) యశసే అతిశ్రేష్ఠకీర్త్యర్థంచ (అభిషించామి) రాజధర్మపాలనార్థం స్థాపయామితి—ఈశ్వరోపదేశః. ౪

తె॥ (దేవస్యత్వాసవితుః) సభాధ్యక్షుడు కాదగినవ్యక్తి నభిషేకించి, యతనితో నిట్లనవలెను. ఓ 'సభాధ్యక్ష! నీవు స్వయం ప్రకాశవంతుడు, సర్వజగత్తు నుత్పన్నముచేయువాడునగు పరమేశ్వరుని, (ప్రసవే) సృష్టిలో ప్రజాపాలన

కొఅకు, (అశ్వినోర్ బాహుభ్యాం) సూర్యచంద్రుల బలవీర్యములతో. (పూష్ణోహస్తాభ్యామ్) పుష్టినిచ్చుప్రాణమును గ్రహించుటకును, దానము చేయుటకును సమర్థములగు హస్తములతో నిన్ను సభార్యుఁనిగ స్వీకరించుచున్నాము. (అశ్వినోర్ భైషజ్యేన)

పరమేశ్వరునిఉక్తి:— పృథివి యందున్నట్టియు, అంతరిక్షమున నున్నట్టియు శుద్ధవాయ్వాద్యోషధులతో రాత్రింబవళ్లు సర్వరోగముల నుండియు నిన్ను ముక్తునిజేసి, (తేజసే) సత్యన్యాయ ప్రకాశార్థము, (బ్రహ్మవర్చసాయ) బ్రహ్మజ్ఞానముకొఅకు విద్యావృద్ధికొఅకు (సరస్వత్యై) బాగుగ శిక్షితమగు వాణికొఅకు (వీర్యాయ) పరాక్రమముకొఅకు, (అన్నాద్యాయ)తినదగిన యన్నాదుల ప్రాప్తికొఅకును (అభిషించామి)అభిషేకము చేయుచున్నాను. మరియు (ఇంద్రస్యేంద్రియేణ) పరమేశ్వరుని పరమైశ్వర్య విజ్ఞానముతోను, ఆజ్ఞా విజ్ఞానముతోను, (బలాయ) ఉత్తమ సేనకొఅకు, (శ్రియై) సర్వోత్తమ లక్ష్మికొఅకు, (యశసే) సర్వోత్తమకీర్తి ప్రాప్తి కొఅకును, నేను(ఈశ్వరుడు) సభను నిర్మించుటకు మిమ్ములనాజ్ఞాపించుచున్నాను. ఈ యాజ్ఞ రాజుయొక్కయు, ప్రజలయొక్కయు వ్యవస్థకు సంబంధించినది. మానవులెల్లరు నీ విషయమును బాగుగ ప్రచారమొనర్పవలెను. ౪

సం॥ "కోఽసి కతమోఽసి కస్మైత్వా కాయ త్వా, సుశ్లోక సుమంగల సత్యరాజన్"
యజు. ౨౦-౪

(కోఽసి) హే పరమాత్మన్! త్వంసుఖస్వరూపోఽసి. భవానస్మానపి సురాజ్యేన సుఖయుక్తాన్ కరోతు (కతమోఽసి) త్వమత్యంతానంద యుక్తోఽసి. అస్మానపి రాజసభాప్రబంధేనత్యంతానందయుక్తాన్ సంపాదయ (కస్మైత్వా) అతో నిత్యసుఖాయ త్వా మాశ్రయామః. తథా (కాయ త్వా) సుఖరూపరాజ్య ప్రదాయ, త్వా ముపాస్మహే. (సుశ్లోక) హే సత్యకీర్తే! (సుమంగల) హే సుష్ఠుమంగలమయ సుమంగలకారక! (సత్యరాజన్) హే సత్యప్రకాశక! సత్యరాజ్యప్రద! ఈశ్వర! అస్మద్రాజసభాయా భవానేవ మహారాజాధిరాజోఽస్తీతి వయం మన్యామహే. ౫

తె॥ ఓ మహారాజేశ్వర! నీవు (కోసి కతమోసి) సుఖస్వరూపుడవు. అత్యంతానంద కారకుడవు. సురాజ్యము ద్వారమున మమ్ములనుగూడ సర్వానంద యుక్తుల నొనర్పుము. (సుశ్లోక!) ఓ సత్యయశస్వీ! సర్వోత్తమకీర్తి

ప్రదాత! (సుమంగల) శోభనమంగలరూప! ఆనందదాతవగు నోజగదీశ్వర! (సత్యరాజన్) సత్యస్వరూప! సత్యప్రకాశక! మాకు రాజువునీవే. సర్వ సుఖముల నొసంగువాడవు నీవే. (కస్మైత్వా కాయత్వా) మిక్కిలి సుఖముకొఱకు, శ్రేష్ఠమగు నానందముకొఱకు, మేము నీశరణు జొచ్చి తిమి. మాకు పూర్ణరాజ్యము, సుఖము నిస్సంశేహముగ గీపలనన్ ఁ ఖింగ గలదు. ౫

సం॥ "శిరోమే శ్రీర్యశో ముఖంత్విషిః కేశాశ్చ శ్మశ్రూణి.
రాజామే ప్రాణోఅమృతగ్ం సమ్రాట్ చక్షుర్ విరాట్ శ్రోత్రమ్" ౬
యజు. ౨౦-౫

సభాధ్యక్ష ఏవమన్యేత (శిరోమేశ్రీః) రాజ్యశ్రీర్ మే మమ శిరోవత్. (యశోముఖం) ఉత్తమకీర్తిర్ ముఖవత్ (త్విషిః కేశాశ్చశ్మశ్రూణి) సత్య న్యాయదీప్తిః మమ కేశశ్మశ్రువత్. (రాజామేప్రాణాః) పరమేశ్వరః శరీరస్థో జీవనహేతుర్ వాయుశ్చ మమ రాజవత్. (అమృతగ్ంసమ్రాట్) మోక్షాఖ్యం సుఖం, బ్రహ్మ, వేదశ్చ సమ్రాట్ చక్రవర్తిరాజవత్. (చక్షుర్ విరాట్ శ్రోత్రమ్) సత్యవిద్యాది గుణానాం వివిధ ప్రకాశకరణం శ్రోత్రం చక్షుర్వత్. ఏవం సభాసదోఽపి మన్యేరన్. ఏతాని సభాధ్యక్షస్య సభాసదాం చాంగాని సంతీతి సర్వే విజానీయుః. ౬

తె॥ సభాధ్యక్షుడు, సభాసదులు, ప్రజలు నీక్రింది నిశ్చయముచేసికొనవలెను. (శిరోమేశ్రీః) రాజ్యలక్ష్మినాకు శిరస్సువంటిది. (యశోముఖం) ఉత్తమకీర్తి ముఖమువంటిది. (త్విషిఃకేశాఃశ్మశ్రూణి) సత్యగుణములయు, న్యాయము యొక్కయు దీప్తినాకు కేశములు, గడ్డము మీసములు నను వీనికి సమానము. (రాజామేప్రాణాః) అల్లే సర్వాధారుడగు నీశ్వరుడు, జీవన హేతువగు శరీరముననుండు వాయువు నాకుప్రాణప్రియుడగు రాజు వంటివి. (చక్షుర్ విరాట్ శ్రోత్రమ్) బహుసత్య విద్యల ప్రకాశముతో గూడిన నా శ్రోత్రమే నాకు కన్ను. ఇవియన్నియు సభాసదులకు, సభాధ్యక్షులకు నంగములని యెల్ల రెరుగవలెను.

సం॥ "బాహూమే బలమింద్రియగ్ం హస్తౌమే కర్మవీర్యమ్.
ఆత్మా క్షత్ర మురో మమ" ౭ య. ౨౦-౭.

(బాహూమేబలం) యదుత్తమం బలం తన్మమ బాహువదస్తి. (ఇంద్రియగ్ంహస్తౌ) శుద్ధం విద్యాయుక్తం మనః శ్రోత్రాదికం చ మమ గ్రహణ సాధనవత్. (కర్మవీర్యం) యదుత్తమపరాక్రమధారణం తన్మమ కర్మవత్. (ఆత్మాక్షత్రమురోమమ) యన్మమ హృదయం తత్ క్షత్రవత్" ౭

తె॥ (బాహూమేబలం) పూర్ణబలము నాకు భుజములు. (ఇంద్రియగ్ం హస్తౌమే) శుద్ధ విద్యతో గూడిన యింద్రియములు, మనస్సు ఇవియన్నియు గ్రహణ సాధనములైన హస్తములవంటివి. (కర్మవీర్యం) ఉత్తమపరాక్రమధారణమే నాకు కర్మము (ఆత్మాక్షత్ర మురో మమ) నా హృదయము, ఆత్మయు క్షత్రములు గాయమునుండి రక్షించునవి. ౭

సం॥ "పృష్టీర్మే రాష్ట్రమందర మగ్ంసౌ గ్రీవాశ్చశ్రోణీ. ఉరూ అరత్నీజానునీ విళోమేఒంగాని సర్వతః". ౭ యజు. ౨౦-౨.

(పృష్టీర్ మే రాష్ట్రమ్) యద్రాష్ట్రం తన్మమ పృష్ఠభాగవత్. (ఉదర మగ్ంసౌ) యౌ నేనాకోశౌ స్తస్తత్కర్మ మమ హస్తమూలోదరవత్. (గ్రీవాశ్చశ్రోణీ) యత్ ప్రజాయాః సుఖేన భూషితపురుషార్థికరణం తత్ కర్మ మమ నితంబాంగవత్. (ఉరూఅరత్నీ) యత్ ప్రజాయా వ్యాపారే గణితవిద్యాయాంచ నిపుణీకరణం తన్మమోర్వరత్న్యంగవదస్తి. (జానునీ విళో మేంగాని సర్వతః) యత్ ప్రజారాజసభయోః సర్వథా మేలరక్షణం తన్మమ కర్మ జానువత్. ఏవం పూర్వోక్తాని సర్వాణి కర్మాణి మమావయవవత్సంతి. యథాస్వాంగేషు ప్రీతిస్తత్పాలనే పురుషస్య శ్రద్ధా భవతి, తథా ప్రజాపాలనే చ స్వకీయా బుద్ధిః సర్వైః కార్యేతి. ౭

తె॥ (పృష్టీర్ మే రాష్ట్రం) ఉత్తమరాజ్యము నాకు వెన్నువంటిది. (ఉదర మగ్ంసౌ) రాజ్యనేన, కోశము జాహుమూలము, ఉదరముల వంటివి. (గ్రీవాశ్చశ్రోణీ) ప్రజలను సుఖయుక్తులను, పురుషార్థపరులనుగజేయుట కంఠము. పిరుదులకు సమానము. (ఊరూఅరత్నీ) ప్రజలను వ్యాపారమునందును, విద్యలలోను నిపుణులంజేయుట అరత్ని (జానుమధ్యమము) ఊరువులకును సమానము. (జానునీ) ప్రజకు, రాజసభతో మైత్రికలిగి యుండునట్లు చేయుట మోకాళ్ళవంటిది. (విళోమేంగాని సర్వతః) ఇట్లు ప్రజాపాలనమున నుత్తమకర్మములనొనర్చు వారందరు నా యంగములకు సమానులు. మనుష్యునకు తనయంగములను కాపాడుటలో ప్రీతియు, శ్రద్ధయునుండునట్లు ప్రజాపాలనమునను ధ్యానముండవలెను. ౮

సం॥ "ప్రతిక్షత్రే ప్రతి తిష్ఠామి రాష్ట్రే ప్రత్యశ్వేషు ప్రతితిష్ఠామి గోషు. ప్రత్యంగేషు ప్రతి తిష్ఠామ్యాత్మన్ ప్రతిప్రాణేషు ప్రతితిష్ఠామి పుష్టే. ప్రతి ద్యావాపృథివ్యోః ప్రతితిష్ఠామి యజ్ఞే" ౯ యజు. ౨౦-౧౦

(ప్రతిక్షత్రే ప్రతితిష్ఠామి రాష్ట్రే) అహం పరమేశ్వరో ధర్మేణ ప్రతీతే క్షత్రే ప్రతిష్ఠితో భవామి. విద్యాధర్మప్రచారితే దేశే చ. (ప్రత్యశ్వేషు) ప్రత్యశ్వం ప్రతిగాంచ తిష్ఠామి. (ప్రత్యంగేషు) సర్వస్య జగతోఽంగమంగం ప్రతి తిష్ఠామి. తథా చాత్మానమాత్మానం ప్రతి తిష్ఠామి. (ప్రతిప్రాణే) ప్రాణం ప్రాణం ప్రత్యేవం పుష్టం పుష్టం పదార్థం ప్రతి తిష్ఠామి (ప్రతిద్యావాపృథివ్యోః) దినదినం ప్రతి పృథివీం పృథివీం ప్రతి చ తిష్ఠామి. (యజ్ఞే) తథా యజ్ఞం యజ్ఞం ప్రతితిష్ఠామ్యహమేవ సర్వత్ర వ్యాపకోఽస్మీతి. మామిష్టదేవం సమాశ్రిత్య యే రాజధర్మమనుసరంతి, తేషాం సదైవ విజయాభ్యుదయౌ భవతః. ఏవం రాజపురుషైశ్చాపి ప్రజాపాలనే సర్వత్ర న్యాయవిజ్ఞాన ప్రకాశో రక్షణీయో యతోఽన్యాయావిద్యావినాశః స్యాదితి. ౯

తె॥ (ప్రతిక్షత్రే ప్రతితిష్ఠామి రాష్ట్రే) ఉత్తమపురుషులచే నేర్పడిన సభతో రాజ్యమును న్యాయపూర్వకముగ పాలించు మానవుల నుద్దేశించి పరమేశ్వరు డనుచున్నాడు. ఓ మానవులార! ధర్మాత్ములై మీరు న్యాయముతో రాజ్యమొనర్పుడు. ధర్మాత్ములయిన పురుషుల క్షాత్రధర్మమునందును, రాజ్యమునందును నేను (ఈశ్వరుడు) ప్రకాశితుడనగుదును; వారు నాకెల్ల పుడు సమీపముననుందురు. (ప్రత్యశ్వేషు ప్రతితిష్ఠామి గోషు) వారిసేన లోని యశ్వములు, గోవులు మున్నగు పశువులలో నేను స్వసత్తాతో ప్రతిష్ఠితుడనగుదును. (ప్రత్యంగేషు ప్రతితిష్ఠామ్యాత్మన్) సమస్త సేనలోను, రాజాంగములందును, వారియాత్మలందును నే నెల్లపుడు ప్రతిష్ఠితుడనై యుందును. (ప్రతిప్రాణేషు ప్రతితిష్ఠామి పుష్టే) వారిప్రాణములందును, పుష్ట పదార్థములందును వ్యాపకుడనైయుందును. (ప్రతిద్యావాపృథివ్యోః ప్రతితిష్ఠామి యజ్ఞే) సూర్యాదులు ప్రకాశించు తావులందును అప్రకాశిత భూములందును, అశ్వమేధాది యజ్ఞములందును, వ్యాపకుడనగుటచే సమస్త జగత్తునందును ప్రతిష్ఠితుడనైయుందును. ఇష్టదేవుడనగు నన్నాశ్రయించి రాజధర్మమును పాలించువారికి సతతవిజయాభ్యుదయములు — శుభము ప్రాప్తించును. రాజపురుషులు నిష్పక్షపాతన్యాయమును, విజ్ఞానమును ప్రకటింప వలెను. అందువలన నన్యాయము, నవిద్యయు నశించును. ౯

సం॥ "త్రాతారమింద్ర మవితారమింద్రగ్ం హవే హవే సుహవగ్ం శూరమింద్రమ్.
హ్వయామి శక్రం పురుహూత మింద్రగ్ం స్వస్తినో మఘవా ధాత్వింద్రః"౧౦
యజు ౨౦-౫౦.

(త్రాతారమింద్రం) యం విశ్వస్య త్రాతారం రక్షకం పరమైశ్వర్యవంతం, (సుహవంశూర మింద్రం) సుహవం శోభనయుద్ధకారిణ మత్యంత శూరం, జగతో రాజాన మనంతబలవంతం, (శక్రం) శక్తిమంతం శక్తిప్రదంచ, (పురుహూతం) బహుభిః శూరైః సుసేవితం, (ఇంద్రం) న్యాయేన రాజ్య పాలకం, (ఇంద్రగ్ం హవేహవే) యుద్ధే యుద్ధే స్వవిజయార్థం ఇంద్రం పరమాత్మానం (హ్వయామి) ఆహ్వయామి ఆశ్రయామి. (స్వస్తినో మఘవా ధాత్వింద్రః) స పరమధనప్రదాతా ఇంద్రః సర్వశక్తిమా నీశ్వరః సర్వేషు రాజకార్యేషు నోఽస్మభ్యం (స్వస్తిధాతు) నిరంతరం విజయసుఖం దధాతు. ౧౦

తె॥ (త్రాతారమింద్ర) సంపూర్ణ విశ్వరక్షకుడు, సర్వశక్తిమంతుడు, (సుహవం శూరమింద్రం) శోభనయుద్ధకర్త, అత్యంతశూరుడు, జగత్తునకురాజు, అనంతబలయుక్తుడు, (శక్రం) శక్తియుక్తుడు, శక్తిప్రదుడు, (పురుహూతం) బహుశూరులచే సుసేవితుడు, (ఇంద్రం) న్యాయముతో రాజ్యమును పాలించువాడునగు, (ఇంద్రం హవే హవే) పరమేశ్వరుని నేను ప్రతియుద్ధమునందును విజయముకొఱకు (హ్వయామి) ఆహ్వానింతును-ఆశ్రయింతును. (స్వస్తిమఘవా ధాత్వింద్రః) పరమైశ్వర్యదాతయు, సర్వశక్తిమంతుడునగు నీశ్వరుడు సర్వరాజ్యకార్యములందును మాకు (స్వస్తిధాతు) నిరంతర విజయసుఖము నిచ్చుగాక! ౧౦

సం॥ "ఇమం దేవా అసపత్నగ్ం సువధ్వం మహతే క్షత్రాయ మహతే జ్యైష్ఠ్యాయ మహతే జానరాజ్యాయేంద్రస్యేంద్రియాయ. ఇమమముష్య పుత్ర మముష్యై పుత్రమన్యై విశఏషవోఽమీ రాజా సోమోఽస్మాకం బ్రాహ్మణానాగ్ం రాజా. ౧౧
యజు. ౯-౪౦.

(దేవాః) హే దేవా విద్వాంసః సభాసదః! (మహతే క్షత్రాయ) అతుల రాజధర్మాయ, (మహతే జ్యైష్ఠ్యాయ) అత్యంత జ్ఞానవృద్ధవ్యవహార స్థాపనాయ (మహతే జానరాజ్యాయ) జనానాం విదుషాం మధ్యే పరమరాజ్యకరణాయ, (ఇంద్రస్యేంద్రియాయ) సూర్యస్య ప్రకాశవన్న్యాయవ్యవహార

ప్రకాశనా యాంధకారవినాశాయ (అన్యేవిశే) వర్తమానాయై ప్రజాయై యథావత్ సుఖప్రదానాయ (ఇమం అసపత్నగ్ం సువధ్వమ్) ఇమం ప్రత్యక్షం శత్రూదభవరహితం నిష్కంటక ముత్తమరాజధర్మం సువధ్వం ఈశిధ్వమైశ్వర్య సహితం కురుత. యూయమప్యేవం జానీత. సోమోఽస్మాకం బ్రాహ్మణానాంరాజా) వేదవిదాం సభాసదాంమధ్యే యో మనుష్యః సోమ్యగుణసంపన్నః సకల విద్యాయుక్తోఽస్తిః స ఏవ సభాధ్యక్షత్వేన స్వీకృతః సన్రాజాస్తు. హే సభాసదః! (ఆమీ) యే ప్రజాస్థా మనుష్యాః సంతి తాన్ ప్రత్యప్యేవమాజ్ఞా శ్రావ్యా. (ఏషవోరాజా) అస్మాకం వో యుష్మాకంచ స సభాసత్. సోయం రాజసభావ్యవహార ఏవ రాజాస్తీతి. ఏతదర్థం వయం (ఇమమముష్య పుత్రమముష్యై పుత్రం) ప్రఖ్యాతనామ్నః పురుషస్య, ప్రఖ్యాతనామ్న్యాః స్త్రియాశ్చ సంతాన మభిషిచ్య ఆధ్యక్షత్వే స్వీకుర్మ ఇతి" ౧౧

తె॥ (ఇమందేవా అసపత్నం) ఈశ్వరుడు మానవుల నెల్లర నుద్దేశించి రాజ్య వ్యవస్థా విషయమున నిట్లు ఆజ్ఞాపించుచున్నాడు. ఓవిద్వాంసులారా! మీ రీరాజధర్మమును సరిగానెరిగి మీ రాజ్యముపై శత్రువులెత్తి రాకుండునట్లు రాజ్యవ్యవస్థ నేర్పరుచుకొనుడు. (మహాతేఽక్రాయ) ఓ శూరులారా! వీరులారా! మీ క్షత్రియ ధర్మముకొఱకును, చక్రవర్తి రాజ్యముకొఱకును, శ్రేష్ఠమగు కీర్తికొఱకును, సర్వోత్తమ రాజ్యప్రబంధముకొఱకును (మహాతే జానరాజ్యాయ) ప్రజలను విద్యాయుక్తులంజేసి రాజ్యవ్యవస్థను నడుపుటకును, (ఇంద్రస్యేంద్రియాయ) సూర్యప్రకాశమునకు సమానముగ నైశ్వర్యము, సత్యము న్యాయముతోగూడిన వ్యవహారమును ప్రకటించుటకును, అన్యాయాంధకారమును దొలగించుటకును, (సువధ్వం) మంచి రాజ్యవ్యవస్థ నేర్పరుచుకొనుడు. అందువలన నెల్లరకు నుత్తమసుఖము వర్ధిల్లును. (సోమోఽస్మాకం) బ్రాహ్మణానాం రాజా) వేదవిదులైన సభాసదులలో సోమ్యగుణ సంపన్నుడై సర్వవిద్యాయుక్తుడైన వానిని సభాధ్యక్షుడుగా మీరెల్లరంగీకరించుడు. అతడేరాజు. ఓ సభాసదులారా! 'ఈ సభాసదుడు మా మీ రాజవ్యవహారములందు రాజుగానుండును' అని ప్రజలకు వినిపింపుడు. కావున మనము (ఇమమముష్య పుత్రమముష్యైపుత్రం) ప్రసిద్ధనామముగల స్త్రీ పురుష సంతానమగు నితనిని రాజ్యమున నభిషిక్తుంజేసిరాజుగ – అధ్యక్షుడుగ – స్వీకరించుచున్నాము. ౧౧

సం॥ "ఇంద్రో జయాతిన పరాజయాతా అధిరాజో రాజసురాజయాతై-
చర్కృత్యఈడ్యో వంద్యోపసద్యో నమస్యోభవేహ" అథ ౬-౧౦-౯౮-౧.

(ఇంద్రోజయాతి) స ఏవేంద్రః పరమేశ్వరః సభాప్రబంధో వా జయాతి విజయోత్కర్షం సదా ప్రాప్నోతు, (న పరాజయాతా) స మా కదాచిత్ పరాజయం ప్రాప్నోతు, (అధిరాజో రాజసు రాజయాతై, స రాజాధిరాజో విశ్వేశ్వరః సర్వేషు చక్రవర్తిరాజసు మాండలికేషువా స్వకీయసత్య ప్రకాశ న్యాయేన సహాస్మాకం మధ్యే సదాప్రసిద్ధ్యతామ్ (చర్కృత్యః) యో జగదీశ్వరః సర్వైర్ మనుష్యైః పునః పునరుపాసనాయోగ్యోఽస్తి. (ఈడ్యః) అస్మాభిః సఏవైకః స్తోతుంయోగ్యః, (వంద్యశ్చ) పూజనీయః, (ఉపసద్యః) సమాశ్రయితుంయోగ్యః (నమస్యః) నమస్కర్తుం యోగ్యోఽస్తి. (భవేహ) హేమహారాజేశ్వరః త్వముత్తమ ప్రకారేణాస్మిన్ రాజ్యే సత్కృతో భవ. భవత్ సత్కారేణ సహవర్తమానా వయమప్యస్మిన్ చక్రవర్తిరాజ్యే సదా సత్కృతా భవేమ. ౧౨

తె॥ (ఇంద్రోజయాతి) ఓ బంధువులార! ఆ పరమాత్ముడు కాని, సభాప్రబంధము కాని యెల్లపుడును విజయముబొందుగాక! (న పరాజయాతా) ఎన్నడును పరాజయము నందకుండుగాక! (అధిరాజాః) ఆ మహారాజాధిరాజగు సర్వేశ్వరుడు, (రాజసురాజయాతై) చక్రవర్తులలోను, మాండలిక రాజులలోను తన సత్య ప్రకాశముతోను, న్యాయముతోను మనలోకూడ నెల్లప్పుడు ప్రసిద్ధుడగుగాక! (చర్కృత్యః) ఆనందస్వరూపుడగు పరమేశ్వరుడు మనుష్యులచే నెల్లప్పుడు నుపాసింప యోగ్యుడైయున్నాడు. (ఈడ్యో వంద్యశ్చ) ఆ పరమేశ్వరుడొక్కడే స్తుతియించుటకును, నమస్కరించుటకును యోగ్యుడు. (ఉపసద్యోనమస్యః) అతడే మనకు శరణ్యుడు; నమస్కరింప యోగ్యుడును. (భవేహ) ఆ జగదీశ్వరుడు మనకు విజయము చేకూర్చువాడు; రక్షకుడు; న్యాయాధీశుడు; రాజు కావున మనమిట్లు ప్రార్థింతుము. ఓ పరమేశ్వర! నీవు కృపతో మాయందరకు రాజువగుము. మాచే సత్కరింప బడుము. మేముకూడ నీ సత్కారముతోబాటు రాజ్యాధికారులమై నీ రాజ్యమును సత్యన్యాయముతో సుశోభితము చేయుచు మేమును సత్కృతుల మగుదుముగాక! ౧౨

సం॥ "త్వమింద్రాదిరాజః శ్రవస్యుస్త్వం భూరభిభూతిర్ జనానామ్
త్వందైవీర్ విశ ఇమా విరాజాయుష్మత్ క్షత్రమజరం తేఅస్తు" ౧౩

(త్వమింద్రాధిరాజఃశ్రవస్యుఃఁ) హే ఇంద్ర పరమేశ్వరః త్వం సర్వస్య జగతోఽధిరాజోఽసి "శ్రవ ఇవాచరతీతి సర్వస్య శ్రోతాచ" స్వకృపయా మామపి తాదృశం కురు (త్వం భూరభి భూతిర్ జనానామ్) హే భగవన్ః త్వం భూఃసదా భవసి. యథా జనానా మభిభూతిరభీష్టస్యైశ్వర్యస్య దాతాసి తథామామప్యనుగ్రహేణ కరోతు. (త్వం దైవీర్ విశ ఇమా విరాజా) హే జగదీశ్వరః యథా త్వం దివ్యగుణసంపన్నా వివిధోత్తమరాజపాలితాఃప్రత్యక్షవిషయాఃప్రజాఃసత్యన్యాయేన పాలయసి తథా మామపికురు. (యుష్మత్ క్షత్రమజరంతేఅస్తు) హే మహారాజాధిరాజేశ్వరః తవ యదిదం సనాతనం రాజధర్మయుక్తం నాశరహితం విశ్వరూపం రాష్ట్రమస్తి తదిదం భవద్దత్తమస్మాక మస్త్వితి యాచితఃసన్నాశీర్ దదాతి; ఇదం మద్రచితం భూగోలాఖ్యం రాష్ట్రం యుష్మదధీనమస్తు. ౧౩

తె॥ (త్వమింద్రాధిరాజఃశ్రవస్యుఃఁ) ఓ పరమేశ్వరా నీవు సమస్త విశ్వమునకధిరాజువు; ఆప్తులవలె సత్యన్యాయము నుపదేశించువాడవు. అట్లే నన్నును జేయుము. (త్వంభూరభిభూతిర్ జనానామ్) ఓ భగవంతుడ! నీవు నిత్యస్వరూపుడవు. సజ్జనులకు రాజైశ్వర్యాదుల నొసంగువాడవు. అట్లే నన్నునుంజేయుము. (త్వందైవీర్ దిశఇమావిరాజా) ఓ జగదీశ! నీవే యీ వివిధప్రజలను సత్యన్యాయముతో పాలింతువు; దివ్యగుణయుక్తులం జేయుదువు. కృపతో నన్నునట్లేజేయుము. (యుష్మత్ క్షత్రమజరంతే అస్తు) ఓ పరమేశ్వర! విశ్వరూపమగు నీరాజ్యమెల్లపుడు తరుణావస్థలో నుండునుగాక! అందువలన నెల్లరకు వివిధ సుఖములు ప్రాప్తించుగాక! ఇట్లు సత్యమగు ప్రేమతోను, పురుషార్థముతోను నీశ్వరుని భజించుచు, అతని యాజ్ఞలను పాలించువారి నీశ్వరుడు 'నాచేరచియింపబడిన యీ భూగోల రాజ్యము మీయధీనమగుగాక!' అని యాశీర్వదించును. ౧౩

సం॥ "స్థిరావఃసంత్వాయుధా పరాణుదే వీలూ ఉత ప్రతిష్కభే
యుష్మాకమస్తు తవిషీ పనీయసీ మా మర్త్యస్య మాయినఃఁ" ౧౪

ఋ. అష్ట. ౧-౩-౧౮-౨.

(స్థిరావఃఁ) అస్యార్థఃప్రార్థనావిషయే ఉక్తఃఁ- ౧౪

తె॥ ఈ మంత్రార్థము ప్రార్థనావిషయమున వ్రాయబడినది. అందు చూడవచ్చును. ౧౪

సం॥ "తం సభా చ సమితిశ్చ సేనాచ" ౧౫ అథ. -౧౫-౩-౯-౩

(తం సభాచ) రాజసభా ప్రజాచ తం పూర్వోక్తం సర్వరాజాధిరాజం పర మేశ్వరం తథా సభాధ్యక్ష మభిషిచ్య రాజానం మన్యేత. (సమితిశ్చ) తమను శ్రిత్యైవ సమితిర్ యుద్ధమాచరణీయమ్ (సేనాచ) తథా వీరపురుషాణాం యా సేనా సాపి పరమేశ్వరం, ససభాధ్యక్షం, సభాం స్వసేనావీం చానుశ్రిత్య యుద్ధం కుర్యాత్. ౧౫

తె॥ (తం సభాచ) ప్రజలు, రాజ సభయు పూర్వము చెప్పబడిన రాజుల కంద రకు రాజగు పరమేశ్వరు నెరింగి· సర్వసభలయందును సభాధ్యక్షున కభి షేక మొనర్పవలెను. (సమితిశ్చ) పరమేశ్వరుని, సర్వోపకారకమగు ధర్మ మును నాశ్రయించి, యుద్ధ మొనర్చుట మనుష్యులకును తగును. (సేనాచ) అట్లే వీరపురుషులచే నేర్పడిన సేనయు, పరమేశ్వరుని సేనా పతి, సభాధ్యక్షునితో గూడిన సభను, నాశ్రయించి ప్రజాపాలనము, యుద్ధము నాలోచించి చేయవలెను. ౧౫

సం॥ "ఇమం వీర మనుహర్షధ్వ ముగ్రమింద్రం సఖాయో అను సంరభధ్వమ్
గ్రామజితం గోజితం వజ్రబాహుం జయంతమజ్మ ప్రమృణంత మోజసా"౧౬
అథర్వ. కాం-౬. అను-౧౦. సూ. ౯-౩౦. మం-౩.

ఈశ్వరః సర్వాన్మనుష్యాన్ ప్రత్యుపదిశతి. (సఖాయః) హే సఖాయః! (ఇమం వీరముగ్ర మింద్రం) శత్రూణాం హంతారం, యుద్ధకుశలం, నిర్భయం, తేజస్వినం ప్రతిరాజపురుషం తథేంద్రం పరమైశ్వర్యవంతం పర మేశ్వరం (అనుహర్షధ్వం) సర్వే యూయ మనుమోదయధ్వమ్ ఏవం కృత్వైవ దుష్టశత్రూణాం పరాజయార్థం (అను సంరభధ్వం) యుద్ధారంభం కురుత. కథం భూతం తమ్ः (గ్రామజితం) యేనపూర్వం శత్రూణాం సమూహా జితాः (గోజితం) యేనేంద్రియాణి పృథివ్యాదికంచ జితం (వజ్ర బాహుం) వజ్రः ప్రాణో బలం బాహుర్యస్య (జయంతం) జయం ప్రాప్నువంతం, (ప్రమృణం వయోజసా) ఓజసా జవేన శత్రూన్ ప్రకృష్టతయా హింసంతం, (అజ్మ) వయం తమాశ్రిత్య సదావిజయం ప్రాప్నుమః. ౧౬

తె॥ ఈశ్వరుడెల్ల మానవులకుపదేశించు చున్నాడు. (సఖాయः) ఓ బంధువులార! (ఇమంవీరం) అనంతబలవంతుడగు పరమేశ్వరు నిష్టదేవునిగానెంచి (అను హర్షధ్వం) శూరులను, వీరులను సదానందమున నుంచుడు. (ఉగ్రమింద్రం)

అత్యంతోగ్రుడగు పరమేశ్వరుని సహాయముతో నైకమత్యము కలవారై (అనుసంరభధ్వం) దుష్టులను యుద్ధమున జయించుటకు నుపాయములను వెదకుడు. (గ్రామజితం) సమస్త భూగోళమును జయించినట్టియు (గోజితం) ఎల్లరి మనస్సులను, ఇంద్రియములను జయించినవాడును, (వజ్రబాహుం) ప్రాణము బాహువులుగాగలవాడును, (జయంతం) సర్వమును జయించువాడునునగు (అజ్మ) వాని నిష్టునిగా నెరింగి, మనమతనిని రాజుగా నంగీకరింపవలెను. (ప్రమృణంతమోజసా) మరియు అనంత పరాక్రమముతో దుష్టులను పరాజితులంజేసి మనకు సుఖమునిచ్చువాని నాశ్రయించి విజయమును బొందవలెను. ౧౬

సం॥ "సభ్య సభాం మే పాహి యేచ సభ్యాః సభాసదః।
త్వయేద్గాః పురుహూత విశ్వమాయుర్ వ్యశ్నవమ్" ౧౭

అథ. కాం. ౧౯. అను ౭. సూ. ౫౫. మం. ౬.

(సభ్య సభాంమేపాహి) హే సభాయాం సాధో పరమేశ్వర! మే మమ సభాం యథావత్ పాలయ. "మ" ఇత్యస్మచ్ఛబ్ద నిర్దేశాత్ సర్వాన్మనుష్యానిదం వాక్యం గృహ్ణాతీతి. (యేచసభ్యాః సభాసదః) యే సభాకర్మసు సాధవశ్చతురాః సభాయాం సీదంతి తేఽస్మాకం పూర్వోక్తాం త్రివిధాంసభాం పాంతుయథావద్ రక్షంతు. (త్వయేద్గాః పురుహూత) హే బహుభిః పూజిత పరమాత్మన్! త్వయాసహ యే సభాధ్యక్షాః సభాసదః, ఇద్గాః ఇతం రాజధర్మజ్ఞానం గచ్ఛంతి, త ఏవసుఖం ప్రాప్నువంతి. (విశ్వమాయుర్ వ్యశ్నవమ్) ఏవం సభాపాలితోఽహం సర్వో జనః శతవార్షికం సుఖయుక్త మాయుః ప్రాప్నుయామ్" ౧౭

తె॥ (సభ్య సభాంమేపాహి) ఓ సభకు యోగ్యుడవగు పరమేశ్వర! నీవు మా రాజసభను రక్షింపుము. (యేచ సభ్యాః సభాసదః) సభాకార్యములలో చతురులగు సభాసదులు నీకృపవలన సభ్యతాయుక్తులై పూర్వము వర్ణింపబడిన త్రివిధములగు సభలను సత్యన్యాయముతో రక్షింతురుగాక! (త్వయేద్గాః పురుహూత) ఎల్లరకు నుపాసింపదగునోదేవ! నీతోబాటు సభాధ్యక్షులు, సభాసదులు రాజధర్మజ్ఞానమునుబొంది, వారు సుఖమును బొందుదురు. (విశ్వమాయుర్ వ్యశ్నవమ్) ఇట్లు సభామూలమున రక్షింపబడిన మేము నీసహాయముతోనే నీ యాజ్ఞలను పాలింతుముగాక! అందువలన నూరు వత్సరముల సంపూర్ణాయువు సుఖముగ ననుభవింతుముగాక! ౧౭

సం॥ "జనిష్టా ఉగ్రః సహసే తురాయేతి సూక్తముగ్రవత్ సహస్వత్తత్ క్షత్రస్య రూపమ్, మన్ద్రో ఓజిష్ఠఇత్యోజ స్వత్తత్క్షత్రస్వరూమ్" ౧

"బృహత్ పృష్టమ్ భవతి, క్షత్రం వై బృహత్ క్షత్రేణైవ తత్క్షత్రం సమర్ధయత్యధో క్షత్రం వై బృహదాత్మా యజమానస్య నిష్క్రైవల్యం తద్ యత్ బృహత్ పృష్ఠం భవతి" ౨

"బ్రహ్మవై రథంతరం క్షత్రం బృహద్ బ్రహ్మణి ఖలువై క్షత్రం ప్రతిష్ఠితం క్షత్రేబ్రహ్మ" ౩

"ఓజోవా ఇంద్రియం వీర్యం పంచదశ, ఓజః క్షత్రం వీర్యం, రాజన్యస్తదేవ మోజసా క్షత్రేణ వీర్యేణ సమర్ధయతి. తద్భారద్వాజం భవతి భారద్వాజం వై బృహత్" ౪ ఐ. వం. ఏ. ఆధ్యా. ౨. ఖం. ౨. ఏ.

ఇయం రాజధర్మవ్యాఖ్యా వేదరీత్యా సంక్షేపేణ లిఖితా. అతోఽగ్ర ఐతరేయ శతపథ బ్రాహ్మణాది గ్రంథరీత్యా సంక్షేపతో లిఖ్యతే. తద్యథా:

(జనిష్టా ఉగ్రః) రాజసభాయాం జనిష్టా అతిశయేన జనా విద్వాంసో ధర్మాత్మానః, శ్రేష్ఠప్రకృతీన్ మనుష్యాన్ ప్రతి, సదా సుఖదా సౌమ్యా భవేయుః. తథా దుష్టాన్ ప్రత్యుగ్రో వ్యవహారో ధార్య ఇతి-కుతః? యద్ రాజకర్మాస్తి తద్ ద్వివిధం భవతి-ఏకం సహస్వద్, ద్వితీయ ముగ్రవత్ అర్థాత్ క్వతిద్దేశకాలవస్త్వనుసారేణ సహనం కర్తవ్యమ్. క్వచిత్తర్విపర్యయే రాజపురుషైర్ దుష్టేషూగ్రో దండో నిపాతనీయశ్చ ఏతత్ క్షత్రస్య ధర్మస్య స్వరూపం భవతి. తథా (మంద్ర ఓజిష్ఠః) ఉత్తమకర్మకారిత్వ ఆనంద కరో, దుష్టేభ్యో దుఃఖప్రదశ్చాత్యుత్తమ వీరపురుష సేనాది పదార్థసామగ్ర్యా సహితో యో రాజధర్మోస్తి సచక్షత్రస్య స్వరూపమస్తి. ౧

(బృహత్పృష్టం) యత్క్షత్రం కర్మతత్ సర్వేభ్యః కృత్యేభ్యో బృహన్ మహదస్తి, తథా పృష్ఠ మర్థాన్నిర్బలానాం రక్షకం సత్ పునరుత్తమ సుఖ కారకం భవతి. ఏతేనోక్తేనచ క్షత్రరాజకర్మణా మనుష్యో రాజకర్మ వర్ధయతి; నాతోఽన్యథా క్షత్రధర్మస్య వృద్ధిర్భవితు మర్హతి. తస్మాత్ క్షత్రం సర్వస్మాత్ కర్మణో బృహద్ యజమానస్య ప్రజాస్థస్య జనస్య రాజపురుషస్య వా ఆత్మా-ఆత్మవదానంద ప్రదంభవతి. తథా సర్వస్య సంసారస్య నిష్క్రైవల్యం నిరంతరం కేవలం సుఖం సంపాదయితుం యతః సమర్థం భవతి. తస్మాత్తత్ క్షత్రకర్మ సర్వేభ్యో మహత్తరం భవతీతి.

(బ్రహ్మవైరథంతరం) బ్రహ్మశబ్దేన సర్వవిద్యాయుక్తో బ్రాహ్మణవర్ణో గృహ్యతే, తస్మిన్ఖలు క్షత్రధర్మః ప్రతిష్ఠితో భవతి; నైవ కదాచిత్ సత్య విద్యయా వినా క్షత్రధర్మస్య వృద్ధిరక్షణే భవతః; తథా (క్షత్రేబ్రహ్మ) రాజన్యే బ్రహ్మ-అర్థాత్ సత్యవిద్యా ప్రతిష్ఠితా భవతి. నైవాస్మాద్ వినా కదాచిద్ విద్యాయా వృద్ధిరక్షణే సంభవతః. తస్తాద్ విద్యారాజవ్యవహారౌ మిలిత్వైవ రాష్ట్రీ సుఖోన్నతిం కర్తుం శక్నుత ఇతి. ౩

(ఓజోవా ఇంద్రియం) రాజపురుషైర్ బలపరాక్రమవంతీంద్రియాణి సదైవ రక్షణీయాని; అర్థాజ్జతేంద్రియతయైవ సదైవవర్తితవ్యమ్. కుతః: 'ఓజ ఏవ క్షత్రం; వీర్యమేవ రాజన్య' ఇత్యుక్తత్వాత్. తత్తస్మాదోజసా క్షత్రేణ వీర్యేణ రాజన్యే నైనం రాజధర్మం మనుష్యః సమర్థయతి. సర్వసుఖై రేధమానం కరోతి. ఇదమేవ భారద్వాజం భరణీయం, బృహ దర్థాన్ మహత్ కర్మాస్తీతి. ౪

తె॥ వేదమునందు జెప్పబడిన విధిననుసరించి రాజధర్మమిట సంక్షేపముగ వ్రాయ బడినది. ఇకముందు ఐతరేయ శతపథ బ్రాహ్మణముల ననుసరించి సంక్షేప ముగ వ్రాయుచున్నాము.

(జనిష్ఠా ఉగ్రః) రాజసభయందు విద్వాంసులు, ధర్మాత్ములునైన పురుషులుండవలెను. వారు శ్రేష్ఠ స్వభావముగల మనుజులకు సుఖము గలిగించువారై యుండవలెను. దుష్టుల విషయములో వారు కఠినచర్యలు తీసికొనవలెను. రాజ కర్మము రెండువిధములుగనుండును. ౧. సహస్వత్తు-దేశకాల వస్తువులననుసరించి, అక్కడక్కడ సహనముచూపుట ౨. ఉగ్ర వత్తు-కొన్ని యెడల సహనమునకు విరుద్ధముగా దుష్టులకు, కఠోరదండన విధించుట. ఇట్లే (మంద్రటజిష్ఠాః) రాజధర్మము మంచిపనులు చేయువారికి నానందప్రదమును, దుష్టులకు దుఃఖప్రదమును కావలెను ఉత్తమ వీరపురు షులు, సేన, మున్నగు పదార్థసహితమై యుండవలెను. ఇదియే క్షత్రధర్మ స్వరూపము. ౧

(బృహత్పృష్ఠం) క్షత్రధర్మము సర్వధర్మములకంటె నుత్తమము. నిర్బలులకది పృష్ఠము - రక్షకము ఉత్తమ సుఖములను మాటిమాటికి కలిగించునదియునగును. ఉపర్యుక్తమగు క్షాత్రరాజధర్మము ద్వారమున మనుష్యుడు రాజకర్మమును వృద్ధిచేయును. అట్లు చేయకున్న క్షాత్ర

ధర్మము వృద్ధినొందదు. కావున క్షత్రధర్మమన్ని కర్మములకంటెగొప్పది. యజమానునకు, ప్రజలలోనుండు ప్రతిమానవునకు, రాజపురుషునకును నిది యాత్మవలె నానంద ప్రదమగును. ఇట్లే యీ క్షాత్రధర్మము సంపూర్ణ ప్రపంచమునకు నిరంతరము కేవలసుఖము నియ్యగలదు; కావున నిది యన్నింటికంటె గొప్పది. ౭

(బ్రహ్మ వైరథంతరం) ఇట 'బ్రహ్మ'శబ్దముచే సంపూర్ణ విద్యాయుక్త బ్రాహ్మణ వర్గము గ్రహింపబడును. దానియందే క్షాత్ర ధర్మము ప్రతిష్ఠితమై యున్నది. సత్యవిద్యలేనినాడు క్షాత్రధర్మము వర్ధిల్లదు; రక్షణయు జరుగనేరదు. ఇట్లే (క్షత్రే బ్రహ్మ) క్షాత్రధర్మమున సత్య విద్య ప్రతిష్ఠితమగును. క్షాత్రధర్మము లేక విద్యావృద్ధికాని, విద్యకు రక్షణ కాని జరుగదు కావున విద్యయు, రాజధర్మము రెండునుకలిసి రాష్ట్రమున సుఖమును పెంప సమర్థములగును. ౮

(ఓజోవాఇంద్రియం) రాజపురుషులు తమ యింద్రియములను సదా బలపరాక్రమ యుక్తములుగా నుంచుకొనవలెను-జితేంద్రియుడవై యుండవలెను. ఓజస్సే క్షత్రము. వీర్యమే రాజన్యము. కావున మనుష్యుడు ఓజస్సు-క్షాత్రముతోను, వీర్యము రాజన్యముతోను రాజధర్మమును పెంపు చేయును. రాజధర్మము సర్వసుఖములతోను వర్ధిల్లజేయును. కావున. నిది భారద్వాజము-భరణీయ ధర్మము, అన్నింటికంటె నుత్తమము ౯

సం॥ "తానహామను రాజ్యాయ సామ్రాజ్యాయ, భౌజ్యాయ స్వారాజ్యాయ, వైరాజ్యాయ పారమేష్ఠ్యాయ రాజ్యాయ మహారాజ్యాయాధిపత్యాయ స్వావశ్యాయ తిష్ఠాయాం రోహామీతి" ౧౦

"నమోబ్రహ్మణే నమోబ్రహ్మణే నమోబ్రహ్మణ ఇతి త్రిష్కృత్వో బ్రహ్మణే నమస్కరోతి. బ్రహ్మణ ఏవ తత్క్షత్రం వశమేతి తద్యత్ర వై బ్రహ్మణః క్షత్రం వశమేతి తద్రాష్ట్రం సమృద్ధం తద్వీర వదాహాస్మిన్ వీరో జాయతే" ౧౧ పంచ-ర-ఆ-౩-కం-౬౬.

(తానహామనురాజ్యాయ) సర్వే మనుష్యా ఏవ మిచ్ఛాం కృత్వా పురుషార్థం కుర్యుః. పరమేశ్వరానుగ్రహేణాహ మనురాజ్యాయ సభాధ్యక్షత్వ ప్రాప్తయే. తథా మాండలికానాం రాజ్ఞా ముపరిరాజసత్తా ప్రాప్తయే (సామ్రాజ్యాయ) సార్వభౌమ రాజ్యకరణాయ (భౌజ్యాయ) ధర్మన్యాయేన రాజ్యపాలనాయ.

ఉత్తమభోగాయ చ (స్వారాజ్యాయ) స్వస్మైరాజ్య ప్రాప్తయే. (వైరాజ్యాయ) వివిధానాం రాజ్ఞాం మధ్యే మహత్త్వేన ప్రకాశాయ (పారమేష్ఠ్యాయ) పరమ రాజ్య స్థితయే, (మాహారాజ్యాయ) మహారాజ్య సుఖభోగాయ. తథా (ఆధిపత్యాయ) అధిపతిత్వకరణాయ, (స్వావశ్యాయ) స్వార్థప్రజావశత్వ కరణాయచ. (అతిష్ఠాయాం) అత్యుత్తమా విద్వాంస స్తిష్ఠంతి యస్యాం సా అతిష్ఠా సభా, తస్యాం సర్వైర్ గుణైః సుఖైశ్చ రోహామి వర్ధమానో భవామీతి. ౫

(నమో బ్రహ్మణే) పరమేశ్వరాయ త్రివారం చతుర్వారం వా నమస్కృత్య రాజకర్మారంభం కుర్యాత్. యత్ ఋతం బ్రహ్మణః పరమేశ్వరస్య వశమేతి. తద్రాష్ట్రం సమృద్ధం సమ్యక్ బుద్ధియుక్తం వీరవద్ భవతి. తస్మిన్నేవ రాష్ట్రే వీరపురుషో జాయతే, నాస్యత్రేత్యాహ పరమేశ్వరః. ౬

తె॥ (తానహమనురాజ్యాయ) మనుష్యులెల్లరు నిట్లుకోరి పురుషార్థ మొనరింప వలెను. పరమేశ్వరుని కృపవలన నేను సభాధ్యక్షుతను బొందుటకును, మాండలికరాజుల మీద రాజసత్తా ప్రాప్తికొఱకును, (సామ్రాజ్యాయ) సార్వభౌమ రాజ్యమొనర్చుటకును. (భౌజ్యాయ) ధర్మన్యాయముతో రాజ్యపాలనకును నుత్తమ భోగము కొఱకును, (స్వారాజ్యాయ) తనకు రాజ్యము ప్రాప్తించుటకును, (వైరాజ్యాయ) నానావిధ రాజులమధ్య మిక్కిలి ప్రసిద్ధి బొందుటకును (పారమేష్ఠ్యాయ) పరమరాజ్యప్రాప్తి కొఱకును, (మహారాజ్యాయ) గొప్పరాజ్యమున సుఖము ననుభవించుట కును, (ఆధిపత్యాయ) ఆధిపత్యము బొందుటకును (స్వావశ్యాయ) ప్రజలను తనవశము చేసికొనుటకును, (అతిష్ఠాయాం) విద్వాంసులతోగూడిన సభలో నేను సర్వగుణములతోను, సుఖములతోను వృద్ధి బొందుదును గాక! ౫

(నమోబ్రహ్మణే) పరమేశ్వరునకు పలుపర్యాయములు నమస్కరించి, రాజకర్మము నారంభింపవలెను. ఎట ఋతధర్మము పరమేశ్వరుని యధీన మున నుండునో యట రాష్ట్రమంతయు సమృద్ధితోను, వీరపురుషులతోను కూడియుండును. ఆ రాష్ట్రమునందే వీరపురుషులుద్భవింతురని పరమేశ్వరోక్తి. ౬

సం॥ "సప్రజాపతికా, అయంవై దేవానామోజిష్ఠో బలిష్ఠః సహిష్ఠః సత్తమః పారయిష్ణతమ ఇమమేవాభిషించా మహ ఇతి తథేతి తద్వై తదింద్రమేవ" ౭

"సమ్రాజం సామ్రాజ్యం భోజం భోజపితరం స్వరాజం స్వారాజ్యం విరాజం వైరాజ్యం రాజానం రాజపితరం పరమేష్ఠినం పారమేష్ఠ్యం క్షత్రమజని క్షత్రియోఽజని విశ్వస్య నూతనస్యాధిపతి రజని విశామత్తాజని పురాం భేత్తాఽజన్యసురాణాం హంతాఽజని బ్రహ్మణోగోప్తాఽజని ధర్మస్యగోప్తాఽజనీతి" ఽ

ఐ-వం-వ-కం-౧౨.

(సప్రజాపతికా) సర్వే సభాసదః ప్రజాస్థమనుష్యాః స్వామినేష్టేన పూజ్యతమేన పరమేశ్వరేణైవ సహవర్తమానా భవేయుః సర్వేమిలిత్వైవం విచారం కుర్యుర్ యతోన కదాచిత్ సుఖహానిపరాజయౌ స్యాతామ్ యో దేవానాం విదుషాం మధ్యే (ఓజిష్ఠః) పరాక్రమవత్తమః. (బలిష్ఠః) సర్వోత్కృష్ట బలసహితః, (సహిష్ఠః) అతిశయేన సహనశీలః, (సత్తమః) సర్వైర్గుణైరత్యంత శ్రేష్ఠః, (పారయిష్ణుతమః) సర్వేభ్యో యుద్ధాది దుఃఖేభ్యోఽతిశయేన సర్వాంస్తారయితృతమో విజయకారకతమోఽస్మాకం మధ్యే శ్రేష్ఠతమోస్తీతి. వయం నిశ్చిత్య తమేవ పురుషమభిషించామ ఇతి—ఇచ్ఛేయుః తథైవ ఖల్వస్త్వితి సర్వేప్రతిజానీయుః ఏవం భూతస్యోత్తమ పురుషస్యాభిషేకకరణం సర్వైశ్వర్య ప్రాపకత్వాదింద్రమిత్యాహుః. ఽ

(సమ్రాజం) ఏవం భూతం సార్వభౌమరాజానం (సామ్రాజ్యం) సార్వభౌమ్యరాజ్యం, (భోజం) ఉత్తమభోగ సాధకం (భోజపితరం) ఉత్తమ భోగానాం రక్షకం, (స్వరాజం) రాజకర్మను ప్రకాశమానం. సద్విద్యాది గుణైస్స్వహృదయే దేదీప్యమానం (స్వారాజ్యం) స్వకీయరాజ్యపాలనం (విరాజం) వివిధానాం రాజ్ఞాం ప్రకాశకం (వైరాజ్యం) వివిధరాజ్య ప్రాప్తికరం (రాజానం) శ్రేష్ఠైశ్వర్యేణ ప్రకాశమానం. (రాజపితరం) రాజ్ఞాం రక్షకం, (పరమేష్ఠినం) పరమోత్కృష్టే రాజ్యే స్థాపయితుం యోగ్యం (పారమేష్ఠ్యం) పరమేష్ఠి నంపాదితం సర్వోత్కృష్టం పురుషం వయమభిషించామహే, ఏవ మభిషిక్తస్య పురుషస్య సుఖయుక్తం క్షత్రమజని. ప్రాదుర్భవతీతి.

అజనీతి "ఛందసిలుఙ్లఙ్లిట" ఇతివర్తమానకాలేలుఙ్ (క్షత్రియోఽజని) తథా క్షత్రియో వీరపురుషః (విశ్వ) సర్వస్య ప్రాణిమాత్రస్యాధిపతిః సభాధ్యక్షః (విశామత్తా) దుష్ట ప్రజానాముత్తా వినాశకః, (పురాంభేత్తా) శత్రునగరాణాం వినాశకః, (అసురాణాంహంతా) దుష్టానాం హంతా హనన కర్తా, (బ్రహ్మణో) వేదస్య రక్షకః, (ధర్మస్యగో.) ధర్మస్య చరక్షకోఽజని ప్రాదుర్భవతీతి. ౮

తె॥ పరాజ్యము పరమేశ్వరాధీనమున నుండుగో, విద్వాంసుల ప్రబంధమున నడచునో యారాజ్యము సర్వసుఖ కారక పదార్థములతోను, వీరపురుషుల తోను నత్యంతము ప్రకాశించును. (సప్రజాపతికా) సర్వసభాసదులు, ప్రజలును స్వామియు, నిష్టుడు, పూజ్యతముడునగు పరమేశ్వరునితో నుండవలెను. పరమేశ్వరుని లక్ష్యమున నుంచుకొనవలెనని భావము. ఎల్లరును కలిసి తమకు చిన్న హానియు, పరాజయము కలుగకుండునట్లు ఆలోచింపవలెను.

ఆ విద్వాంసులు అద్వితీయుడగు పరమేశ్వరునే యుపాసింతురు. ఆ యద్వితీయపరమేశ్వరుడే దేవుడు. విద్వాంసులలో (ఓజిష్ఠః) అనంత విద్యాయుక్తుడనియు, (బలిష్ఠః) నపార బలవంతుడనియు, (సహిష్ఠః) అత్యంత సహన స్వభావము గలవాడనియు (సత్తమః) సర్వోత్తముడనియు, వర్ణింప బడియున్నాడు. అతడే (పారయిష్ణుతమః) యుద్ధాదిదుఃఖముల నుండియు మనలను దాటింపజేసి, జయాది సర్వసుఖములను ప్రసాదించును. అతనినే మనము మనరాజ్యమునందును, సభయందును నభిషేకించి న్యాయకర్తయైన రాజుగ నంగీకరింతుము. అతడే యింద్రుడు-పరమైశ్వర్యయుక్తుడు. ౮

అతడే మనకు సమ్రాట్టు - చక్రవర్తి - రాజు అతడే మనకు చక్రవర్తి రాజ్యము నొసంగువాడు. తండ్రివలె సర్వవిధముల నతడే మనలను పాలించువాడు. (స్వరాజం) రాజకర్మములందు ప్రకాశించువాడును, సద్విద్యాది గుణములచే హృదయమున దీపించువాడును, (స్వారాజ్యం) స్వరాజ్యపాలన మొనర్చువాడును, (విరాజం) వివిధరాజులను ప్రకాశింపజేయువాడును, (వైరాజ్యం) వివిధరాజ్యముల నిచ్చువాడు. అతనినే మనము రాజుగను, రాజులకందరకు తండ్రిగను నంగీకరింతుము. అతడే పరమేష్ఠి. సర్వోత్తమరాజ్యదాతయు (పారమేష్ఠ్యం) పరమేశ్వర నిర్మితశ్రేష్ఠ పురుషుని రాజ్యమున నభిషిక్తుం జేయుదుము. అట్టిపురుషుని క్షాత్రధర్మము సుఖయుక్తమగును. అతని కృపవలననే నేను క్షత్రియుడను రాజ్యమును ప్రసిద్ధమొనర్చితిని. సర్వప్రాణులకు నధిపతినై తిని. అల్లే దుష్టప్రజల సంహారము, దుష్టుల నగరభేదనము, బందిపోటు దొంగల తాడనము, వేద విద్యాపాలనము, ధర్మరక్షణము చేయగలిగితిని. అజని - ప్రాదుర్భూతుడనైతిని. "ఛందసిలుఙ్, లఙ్ లిటః" అనుపాణిని సూత్రము ననుసరించి వర్తమాన కాలమున లుఙ్ లకారము.

సం॥ "స పరమేష్ఠీ ప్రాజాపత్యోఽభవత్" ఐ. ఏం. ద. శ. గ. ఆం, ౩౦.

(స పరమేష్ఠీ ప్రా) స రాజధర్మ్మ: సభాధ్యక్షాదిని మనుష్యై: (ప్రాజాపత్య: ఆర్థాత్ పరమేశ్వర ఇష్ట: కరణీయ: న తద్విన్నోఽర్థ: కేన మనుష్యేణేష్ట: కర్త్తుం యోగ్యోస్త్యతస్సర్వేమనుష్యా: పరమేశ్వర పూజకా భవేయు: ౯

తె॥ (స పరమేష్ఠీ ప్రాజా) సర్వసాధారణ మనుజులు, సభాధ్యక్షాదులును పర మేశ్వరునే తమ కిష్టుడగా నెంచవలెను. అతనినే పూజింపవలెను. ఇదియే రాజధర్మము. ౯

సం॥ "స ఏతేనైంద్రేణ మహాభిషేకేణాభిషిక్త: క్షత్రియ: సర్వాజితీర్ జయతి, సర్వాన్లోకాన్ విందతి, సర్వేషాం రాజ్ఞాం శ్రైష్ఠ్య ప్రతిష్ఠాం పరమతాం గచ్ఛతి, సామ్రాజ్యం భౌజ్యం స్వారాజ్యం వైరాజ్యం పారమేష్ఠ్యం రాజ్యం మాహా రాజ్య మాధిపత్యం జిత్వాఽస్మిన్ లోకే స్వయంభూ: స్వారడమృతోఽ ముష్మిన్‌త్స్వర్గే లోకే సర్వాన్ కామానాప్త్వాఽమృత: సంభవతి; యమేతే నైంద్రేణ మహాభిషేకేణ క్షత్రియం శాపయిత్వాఽభిషించతి. ౧౦

ఐత. ఏం. ఆ. వ. ఴ ౩౦. ౧౯.

యో మనుష్యో రాజ్యం కర్తుమిచ్ఛేత్ స (ఏతేనైంద్రేణ) పూర్వోక్తేన సర్వై శ్వర్య ప్రాప్తినిమిత్తేన (మహాభిషేకేణ) అభిషిక్త: స్వీకృత: (క్షత్రియ:) క్షత్రధర్మవాన్ (సర్వ) సర్వేషు యుద్ధేషు జయతి, సర్వత్ర విజయం తథా సర్వానుత్తమాంల్లోకాంశ్చ విందతి ప్రాప్నోతి; సర్వేషాం రాజ్ఞాం మధ్యే శ్రైష్ఠ్యంసర్వోత్తమత్వం పూర్వోక్తాం ప్రతిష్ఠాం, యా పరేషు శత్రుషు విజ యేన హర్షనిమిత్తా, తథా పరేషాం శత్రూణాం దీనత్వనిమిత్తా, సా పరమతా సభా, తాం వా గచ్ఛతి ప్రాప్నోతి, తయాసభయా పూర్వోక్తం సామ్రాజ్యం భౌజ్యం స్వారాజ్యం వైరాజ్యం పారమేష్ఠ్యం మహారాజ్య మాధిపత్యం రాజ్యం చ జిత్వా అస్మిన్ లోకే చక్రవర్తి సార్వభౌమో మహారాజాధిరాజో భవతి, తథా శరీరం త్యక్త్వాఽస్మిన్‌త్ స్వర్గే సుఖస్వరూపే లోకే పరబ్రహ్మణి స్వయంభూ: స్వాధీనశ్ (స్వరాట్) స్వప్రకాశశ్ (అమృత:) ప్రాప్తమోక్షసుఖ సన్ సర్వాన్ కామా నాప్నోతి, (ఆప్త్వాఽమృత:) పూర్ణకామోఽ జరామర: సంభవతి (యమేతేనైంద్రేణ) ఏతే నోక్తేన సర్వైశ్వర్యేణ (శాపయిత్వా) ప్రతిజ్ఞాం కారయిత్వా, యం సకలగుణోత్కృష్టం క్షత్రియం (మహాభిషే) అభిషించంతి సభాసదశ్-సభాయాం స్వీకుర్వంతి, తస్య రాష్ట్రే కదాచి దనిష్టం న ప్రసజ్యత ఇతి విజ్ఞేయమ్. ౧౦

తె॥ ఇట్టి గుణములతోను, సత్య కర్మములతోను సభిపిక్తుడై యుక్తుడైన క్షత్రియుడు సర్వయుద్ధములందును జయము బొందును. సర్వోత్తమ సుఖములకు, లోకములకు నధికారియై రాజ్యంలో నుత్తమస్థానమును బొందును. అందువలన నిలోకమున చక్రవర్తి రాజ్యమును పాలించి, లక్ష్మి ననుభవించి మరణానంతరమున స్వర్గాట్టు-అమృతుడై పరమేశ్వరునియందు సర్వసుఖముల ననుభవించును. మహాదైశ్వర్యయుక్తమగు సభామేకపు వలన క్షత్రియునకు ప్రతిజ్ఞాపూర్వక రాజ్యాధికారము లభించును-కావున నీదేశమున నిట్టి రాజ్య ప్రబంధము చేయబడునో యా దేశమత్యంత సుఖమును బొందును. ౧౧

సం॥ "క్షత్రం వై స్విష్టకృత్, క్షత్రం వై సామ, సామ్రాజ్యం వై సామ" ౧౧
శ. కాం. ౧౩. అ ౮, బ్ర. ౩. ౨౦౫ ౧౯. ౨౩.

(క్షత్రం వై) క్షత్ర మర్థాద్రాజసభాప్రబంధేన యద్యథావత్ ప్రజాపాలనం క్రియతే తదేవ స్విష్టకృ దర్థా దిష్టసుఖకారి, (క్షత్రంవైసామ) యట్ వై మిష్ట కారిణా మంతకారి తథా సర్వస్యాః ప్రజాయాః సాంత్విప్రయోగ కర్తృచ భవతి. (సామ్రాజ్యం వై) తదేవ శ్రేష్ఠం రాజ్యం వర్ణయంతి. ౧౧

తె॥ (క్షత్రం వై) రాజసభా ప్రబంధమువలన చక్కగా జరుగు ప్రజాపాలనము (స్విష్టకృత్) బాగుగ కోరబడిన సుఖముల నొసంగున దగును. (క్షత్రం వై సామ) దుష్టులను నశింపజేసి, శిష్టులను పాలించు క్షత్రధర్మము సామ్రాజ్య కారి రాజసుఖముల నొసంగునదగును. ౧౧

సం॥ "బ్రహ్మ వై బ్రాహ్మణః క్షత్రగ్ం రాజన్యస్తదస్య బ్రహ్మణా చ క్షత్రేణ చో భయతః శ్రీః పరి గృహీతా భవతి యుద్ధం వై రాజన్యస్య వీర్యమ్" ౧౨
శ, కాం. ౧౩. అ. ౧. బ్ర. ౨. కండి. ౩, ౬.

(బ్రహ్మ వై) బ్రహ్మ - అర్థాద్ వేదం పరమేశ్వరం చ వేత్తి స ఏవ బ్రాహ్మణో భవితు మర్హతి. (క్షత్రం) యో జితేంద్రియో విద్వాన్ శౌర్యాది గుణయుక్తో మహావీరపురుషః క్షత్రధర్మం స్వీకరోతి, స రాజన్యో భవితు మర్హతి. (తదస్య బ్రహ్మణా) తాదృశైర్ బ్రాహ్మణైః రాజన్యైశ్చ సహాస్య రాష్ట్రస్య సకాశా దుభయతః శ్రీః రాజ్యలక్ష్మీః పరితః సర్వతో గృహీతా భవతి; నైవం రాజధర్మానుష్ఠానే నాస్యాః శ్రియః కదాచి ద్ధానాన్యధాన్యత్వే భవతః (యుద్ధం వై) అత్రేదంబోధ్యమ్-యుద్ధకరణమేవ రాజన్యస్య వీర్యం బలం భవతి. నానేన వినా మహాధనసుఖయోః కదాచిత్ ప్రాప్తిర్ భవతి.

కుతః ? సంగ్రామస్యైవ మహాధన సంజ్ఞత్వాత్; **మహాంతి** ధనాని ప్రాప్తాని భవంతి యస్మిన్ స మహాధనః సంగ్రామో, నాస్మాద్వినా కదాచిన్ **మహతీ** ప్రతిష్ఠా మహాధనంచ ప్రాప్నుతః. ౧౨ ని. ఘం. అ. ౨. ఖం. ౧౬.

తె॥ (బ్రహ్మవై) బ్రహ్మ-వేదమును, పరమేశ్వరుని నెరిగినవాడే బ్రాహ్మణుడు కాదగినవాడు (క్షత్రం) జితేంద్రియుడు, పండితుడు, శూరతాది గుణయుక్తుడు, శ్రేష్ఠుడు, వీరపురుషుడుగై క్షత్రధర్మమును స్వీకరించువాడు క్షత్రియుడు కాదగినవాడు. (తదస్య బ్రహ్మణా) ఇట్టి బ్రాహ్మణులతోను క్షత్రియులతోను న్యాయముగ పాలించురాజున కనేకవిధముల లక్ష్మీప్రాప్తించును. అతని ధనకోశమునకు **హాని** యెన్నడును గలుగదు.

(యుద్ధంవై) రాజునకు యుద్ధమే బలము. యుద్ధముచేయుట వలననే యతనికి ధనము; సుఖములభించును. కారణమేమన నిఘంటువునందు సంగ్రామమే **మహాధన** మనబడినది. యుద్ధమువలన నుత్తమ పదార్థము-ధనములు-లభించును. యుద్ధముచేయని రాజునకు ధనము, ప్రతిష్ఠయు నెన్నడు లభింపవు. కావుననే సంగ్రామమే ధనమని నిఘంటువు చెప్పుచున్నది.

సం॥ "రాష్ట్రం వా అశ్వమేధః" శ. కాం. ౧౩-౧ ౬-౩

(రాష్ట్రం వా అశ్వమేధః) రాష్ట్రపాలనమేవ క్షత్రియాణా **మశ్వమేధాఖ్యో** యజ్ఞోభవతి. నాశ్వంహత్వాతదంగానాం **హోమ**కరణంచేతి ౧౩

తె॥ న్యాయముతో రాజ్యపాలనము చేయుటయే క్షత్రియుల కశ్వమేధ యజ్ఞము. గుఱ్ఱమును చంపి దాని యంగములను **హోమ**ముచేయుట యశ్వమేధముకాదు. ౧౩

సం॥ "రాజన్య ఏవశౌర్యం మహిమానం దధాతి తస్మాత్ పురా రాజన్యః శూర ఇషవ్యోఽతివ్యాధీ మహారథో జజ్ఞే" ౧౩ శ. ౧౩ అ. ౨ బ్రా. ౯ కండి ౨.

(రాజన్యఏవ) పురా పూర్వైర్గుణైర్యుక్తో రాజన్యో యదాశౌర్యం మహిమానందధాతి, తదాసార్వభౌమం రాజ్యం కర్తుం సమర్థోభవతి. తస్మాత్ కారణాద్ రాజన్యః శూరో, యుద్ధోత్సుకో, నిర్భయః, (ఇషవ్యః) శస్త్రాస్త్ర ప్రక్షేపణే కుశలః, (అతివ్యాధీ) అత్యంతా వ్యాధాః శత్రూణాం హింసకా యోద్ధారో యస్య. (మహారథః) మహాంతో భూజలాంతరిక్షగమనాయ రథా యస్యేతి. యస్మిన్ రాష్ట్రే ఈదృశోరాజన్యో జజ్ఞే జాతోస్తి నైవకదాచిత్తస్మిన్ భయదుఃఖే సంభవతః. ౧౪

తె॥ (రాజన్యఏవ) శూరతాపకీర్తినార్జించినపుడే రాజు పృథివియం దంతటను రాజ్యము జేయ సమర్థుడగును. కావున నేదేశమునందుయుద్ధము నెక్కుడుగా నభిలషించువాడు, నిర్భయుడు, శస్త్రాస్త్ర సంచాలనమున నిపుణుడు, జల స్థలాంతరిక్షములందు నడువదగిన యానములుగలవాడు నగు రాజు రాజ్యము సేయునో యట భయము కాని, దుఃఖము కాని ప్రజలకు గలుగవు. ౧౪

సం॥ "శ్రీర్వైరాష్ట్రమ్" ౧౫ శ. కా. ౧౩. అ. ౨. బ్రా-౯. కం ౨

(శ్రీర్) యా విద్యాద్యుత్తమగుణరూపా నీతిః సైవరాష్ట్రం భవతి ౧౫

తె॥ (శ్రీర్వై) విద్యాద్యుత్తమగుణరూపనీతియే రాష్ట్రమగును. ౧౫

సం॥ "శ్రీర్వైరాష్ట్రస్య భారః" ౧౬ శ. కా. ౧౩. అ. ౨ బ్రా. ౯. కం ౩.

(శ్రీర్-భారః) సైవ రాజ్యశ్రీ రాష్ట్రస్య సంభారో భవతి. ౧౬

తె॥ ఆ రాజ్యశ్రీయే రాష్ట్ర సంభారము (సామగ్రియును) ౧౬

సం॥ "శ్రీర్ వై రాష్ట్రస్య మధ్యమ్" ౧౭ శ. కాం. ౧౩. ౨. ౩. ౪.

(శ్రీర్ మధ్యమ్) రాష్ట్రస్య మధ్యభాగోఽపి శ్రీరేవాస్తి. ౧౭

తె॥ (శ్రీర్ మధ్యమ్) రాష్ట్రమునకు మధ్యభాగముకూడ శ్రీ యే.

సం॥ "క్షేమో వైరాష్ట్రస్య శీతమ్" ౧౮ శ. కాం. ౧౩. ౨. ౬. ౫.

(క్షేమో-శీతమ్) క్షేమో యద్రక్షణం తదేవ రాష్ట్రస్య శయనవన్నిరుపద్రవం సుఖం భవతి. ౧౮

తె॥ (క్షేమో) రాష్ట్రరక్షణమే దానికి శయనమువలె నిరుపద్రవమగు సుఖము.

సం॥ "విడ్వైగభో రాష్ట్రం పసో రాష్ట్రమేవ విశ్యాహంతి తస్మాద్ రాష్ట్రీ విశం ఘాతుకః" ౧౯ శత. కాం. ౧౩. అ. ౨. బ్రా. ౯. ౬.

(విడ్వైగభో) విడ్యా ప్రజా సా గభాభ్యాఽస్తి (రాష్ట్రంపసో) యద్ రాష్ట్రం తత్ పసాఖ్యం భవతి. తస్మాద్ యద్ రాష్ట్రసంబంధి కర్మ తద్ విశి ప్రజాయామావిశ్య తామాహం త్యాసమంతాత్ కరగ్రహణేన ప్రజాయా ఉత్తమ పదార్థానాం హరణం కరోతి (తస్మాద్ రాష్ట్రీవిశం) యస్మాత్ సభయా వినైకాకీ పురుషోభవతి తత్రప్రజా సదా పీడితా భవతి, తస్మాదేకః పురుషో రాజా నైవ కర్తవ్యో – నైకస్య పురుషస్య రాజధర్మానుష్ఠానే యథావత్ సామర్థ్యం భవతి. తస్మాత్ సభయైవ రాజ్యప్రబంధః కర్తుం శక్యోఽస్తి. ౧౯

తె॥ "బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్" అను నీ మంత్రము వర్ణవిషయమునకు సంబంధించినది. దీనియర్థము సృష్టివిద్యావిషయమునకు చెందిన ప్రకరణ మున వ్రాయబడినది. మంత్రము మంత్రార్థము నటచూడనగును. ఇట వర్ణవిషయక నిరుక్తాది ప్రమాణములు వ్రాయుచున్నాము.

(వర్ణోవృణోతేర్) ఈ నిరుక్త ప్రమాణము ననుసరించి వర్ణమున కర్థము వరణీయము-స్వీకరింపదగినది. తన తన గుణకర్మల ననుసరించి యథా యోగ్యముగ స్వీకరించినను, అధికారిగ చేయబడినను నది వర్ణమగును. ౧

(బ్రహ్మహి బ్రాహ్మణః) వేదముతోను, బ్రహ్మోపాసనతోను యుక్తుడై విద్యాద్యుత్తమగుణములు కలవాడు బ్రాహ్మణుడగును. (క్షత్రగ్ం హీంద్రః) ఇచ్ఛే, క్షత్ర ధర్మము కలవాడై, పరమైశ్వర్యము కలవాడై, శత్రువుల వినాశమునకు యుద్ధమున కుత్సుకుడగువాడును, ప్రజాపాలన తత్పరుడును నగు మనుష్యుడు (రాజన్యః) క్షత్రియుడు కాదగినవాడు. ౨

(మిత్రః) అందరకు సుఖమునిచ్చువాడు. (వరుణః) ఉత్తమ గుణకర్మ ములు గలవాడగుట శ్రేష్ఠుడు, నను నీయిరువురే క్షత్రియుని భుజయుగము నకు సమానులు. ౩

(వా) లేక వీర్యము-పరాక్రమము, బలమునను నీ రెండును క్షత్రియు నకు రెండుబాహువులు. ప్రజలకు జీవన సుఖము నొసంగువాడగు క్షత్రి యునకు వీర్యము పెంపగును. ౪

ఆ క్షత్రియుని (ఇషవః) బాణములు మున్నగు శస్త్రాస్త్రములన్నియు (దిద్యవః) నెల్లపుడు ప్రకాశించు చుండునుగాక ! ౫

[అజమేర్‌లో ముద్రిత పుస్తకమునగల హిందీ భాగమునందలి విషయ మున కనువాదము.]

"ఈ విషయమున నీ క్రిందివిశేషములు విశేషముగ గ్రహింప నగును. ప్రథమమున మానవజాతి యొక్కటిగనే యుండెను. వేదమువలన నట్లే తెలియనగుచున్నది. ఇందులకు ప్రమాణము సృష్టివిషయమున వ్రాయ బడినది. మనుష్యజాతిలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనునవి వర్ణము లనబడును. వేదరీతితో నీ వర్ణములు ఆర్యులు దస్యులు నని రెండు విధములు. (విజానీహ్యార్యాన్ యేచదస్యవః) అను మంత్రమావిషయమున

ప్రమాణము. 'మనుష్యులలో శ్రేష్ఠులార్యులనియు, దుష్ట స్వభావము కల వారు దస్యులనియు తెలిసికొనుడని యీశ్వరోక్తి - మంత్రాభిప్రాయము. అక్లే (ఉతశూద్రే ఉతఆర్యే) అను మంత్రమునుబట్టి ఆర్యులు - బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులని వ్యవహరింప దగుదురు. (అసూర్యానామతే లోకాః) ఈ మంత్రము ననుసరించి మనుజులు దేవాసురులు-విద్వాంసులు, మూర్ఖులునని రెండువిధములుగ వ్యవహరింప దగుదురు. విద్వాంసులకు మూర్ఖులకు మధ్య జరుగు విరోధమే దేవాసురసంగ్రామ మనబడును."

సమీక్ష :— పండిత వర్గము వైన చూపినట్లు వర్ణించిన వర్ణముల విషయము నకు సంబంధించినంతవరకు కొన్నియంశములు మాకు సమ్మతముకాదు. వైన వాసిన వాక్యములనుబట్టి చూచిన బ్రాహ్మణ క్షత్రియ, వైశ్య శూద్రులనబడు వర్ణముల వారిని ఆర్యులు, దస్యులు, అని రెండుగా భాగించి నట్లు కనబడుచున్నది. మరియొక విధముగ నీ విభాగమును ఆర్యులు, శూద్రులు ననియు, దేవాసురులనియుకూడ చెప్పినట్లును కానవచ్చుచున్నది. దాని ఫలితముగా పండితులు శూద్రులు, దస్యులు, అసురులు అను పదములు సమానార్థకములుగ వాడినట్లు తెలియనగుచున్నది. కాని మా తుచ్ఛ సమ్మతిలో మాత్రము వేదమ, మనుస్మృతి మున్నగు ప్రామాణిక గ్రంథము లలో దస్యు శూద్ర శబ్దములు పర్యాయార్థకములుగ వాడినట్లు కనిపింపదు. వైదిక పరిభాషనుబట్టి చూచిన దస్యులనబడువారు దేశమును, ధర్మమును జాతిని అన్నివిధముల నాశము చేయుటకు సిద్ధపడిన వారుగ కనబడు చున్నారు. దస్యులు, దాసులు, అసురులు ఈ మూడు పదములు మాత్రము సమానార్థకములుగ కనిపించు చున్నవి. 'దసు' 'ఉపక్షయే' అను ధాతువు వలన దస్యుపద మేర్పడినది. దస్యుడు సమాజమును నిర్మించుటకు తోడ్పడు వాడుకాదు. వై పెచ్చు సమాజమును నాశముచేయుటకు యత్నించు వాడు. దస్యుడన దొంగ, బంది పోటుదొంగ, లూటీ చేయువాడు, లంపటు డునని యర్థము. వైదిక భాషనుబట్టి చూచినపుడు దస్యువు విషయమున చాల చెడ్డభావము కలుగును. చూడుడు. (౧) వధేర్ష్టి దస్యుం ధనినం ఘనేన (ఋు. ౧-౩౩-౪.) అను నీ మంత్రము ననుసరించి ధనవంతుడగు దస్యుని బందిపోటు దొంగను వజ్రముతో చంపుటకు విధి కనబడుచున్నది. ఇక్లే తరువాత మంత్రమున దస్యుడు - అయజ్వా - యాజ్ఞికుల నీర్ష్యతో చూచువాడనియు, 'అవ్రతీ' సామాజికములు, ధార్మికములు, రాజకీయ

తె॥ (విడ్ వై గభో) ప్రజకు 'గభ' యని నామము (రాష్ట్రంపసో) రాష్ట్రము నకు 'పస' ము అనిపేరు. కావున రాష్ట్రసంబంధి కర్మము పన్ను-శిస్తు-రూపమున ప్రజలనుండి యుత్తమ పదార్థములను గ్రహించును. (తస్మాద్ రాష్ట్రవిశం) ఏ దేశమున సభ కాక, ఒక్కవ్యక్తి రాజ్యముసేయునో యక్కడి ప్రజలు దుఃఖముల పాలగుదురు. కావున నొక్కవ్యక్తిని రాజుగ చేయరాదు. ఒకనియందు రాజధర్మానుష్ఠానమునకు వలయు సామర్థ్యముండదు. అందు వలన రాజ్యవ్యవస్థ యంతయు సభామూలమున చేయపలెను.

సం॥ "విశమేవ రాష్ట్ర్యాయ్యం కరోతి తస్మాద్ రాష్ట్రీ విశమత్తి న పుష్టం పశు మన్యత ఇతి" ౨౦ శత. కాం. ౧౩. అ. ౨. బ్రా. కం. ౮.

(విశమేవ రాష్ట్ర్యాయ) యత్రైకో రాజాఽస్తి, తత్ర రాష్ట్రాయ విశం ప్రజాం ఆద్యాం భక్షణీయాం భోజ్యవ త్తాదితాం కరోతి. యస్మాత్ స్వసుభార్థం ప్రజాయా ఉత్తమాన్ పదార్థాన్ గృహ్ణన్సన్ ప్రజాయై పీడాం దదాతి. తస్తా దేకో రాష్ట్రీ విశమత్తి. (నపుష్టం పశుం) యథా మాంసాహారీ పుష్టం పశుం దృష్ట్వా హంతు మిచ్ఛతి, తథైకోరాజా 'నమత్తుః కశ్చి దధికో భవే' దితీర్ష్యయా నైవ ప్రజాస్థస్య కస్య చిన్మనుష్య స్యోత్కర్షం సహతే. తస్మాత్ సభాప్రబంధయుక్తేన రాజ్యవ్యవహారేణైవ భద్రమ్" ౨౦

ఇత్యేవం రాజధర్మ వ్యవహార ప్రతిపాదకా మంత్రా బహవః సంతీతి.

★

తె॥ (విశమేవ రాష్ట్ర్యాయ) ఏ దేశమున నొక్కవ్యక్తి రాజగునో యత డట ప్రజలకు దుఃఖము లొదవజేయును. అతడు తనసుఖముకొఱకు ప్రజలయుత్తమ పదార్థములను లాగుకొనును. అట్టియెడ నతడు ప్రజలనే భక్షించుచున్నాడన నొప్పును. (నపుష్టం పశుం) మాంసాహారియైన మనుష్యుడు మత్తిల్లిన పుష్ట పశువును చంపి తిన నెంచునట్లు రాజుకూడ తనకంఱె నింకొక డధికుడుగా నుండుట యీర్ష్యతో సహింపనివాడై ప్రజల యున్నతిని సహింపడు. కావున సభనేర్పాటు చేసికొని, తన్మూలమున రాజ్యవ్యవహారములను నడుపుకొనుట బాగగును. ౨౦

ఇట్లు రాజధర్మమును ప్రతిపాదించు మంత్రములు వెక్కుగలవు.
రాజ ప్రజాధర్మ విషయమిట సంక్షేపముగ సమాప్తము.

అథ వర్ణాశ్రమ విషయః సంక్షేపతః

—※※※※—

సం॥ తత్ర వర్ణవిషయో మంత్రో "బ్రాహ్మణోఽస్య ముఖమాసీ" దిత్యుక్త స్తదర్థశ్చ. తస్యాయం శేషః

"వర్ణో వృణోతేః" ౧ ని. అ. ౨. ఖం. ౩.

"బ్రహ్మహి బ్రాహ్మణః, క్షత్రం హీంద్రః క్షత్రగ్ం రాజన్యః" ౨
శ. కాం. ౪. అ. ౧. బ్రా. ౧. కం. ౧౧.

"బాహూవై మిత్రావరుణౌ పురుషో గర్తః" ౩
శ. కాం. ౪. అ. ౪. బ్రా. ౩. కం, ౧౪.

"వీర్యం వా ఏతద్ రాజన్యస్య యద్బాహూ వీర్యం వా ఏత దపాగ్ం రసః" ౪
శ. ౪. ౪. ౩. ౧౭.

"ఇషవో వై దిద్యవః" ౫ శత. ౪. ౪. ౪. ౪. ౨.

"వర్ణో వృణోతే" రితి నిరుక్త ప్రామాణ్యాత్ వరణీయా వరీతు మర్హా ణిచ కర్మణిచ దృష్ట్వా యథాయోగ్యం వ్రియంతే యే తే వర్ణాః" ౬

(బ్రహ్మహి బ్రాహ్మణః) బ్రహ్మణా వేదేన పరమేశ్వరస్యోపాసనేన చ సహవర్తమానో విద్యాద్యుత్తమ గుణయుక్తః పురుషో బ్రాహ్మణోభవితు మర్హతి. తథైవ (క్షత్రగ్ం హీంద్రః) క్షత్రం క్షత్రియకులం యఃపురుష ఇంద్రః పరమైశ్వర్యవాన్ శత్రూణాం క్షయకరణాద్ యుద్ధోత్సుకత్వాచ్చ ప్రజాపాలన తత్పరః (రాజన్యః) క్షత్రియో భవితు మర్హతి. ౨

(మిత్రః) సర్వేభ్యః సుఖదాతా (వరుణః) ఉత్తమగుణ కర్మధారణేన శ్రేష్ఠః; ఇమావేవ క్షత్రియస్య ద్వౌబాహువత్ భవేతామ్. ౩

(వా) అథవా వీర్యం పరాక్రమో బలం వై తదుభయం రాజ్ఞి యస్య బాహూభవతః; అపాం ప్రాణానాం యో రస ఆనంద స్తం ప్రజాభ్యః ప్రయచ్ఛతః క్షత్రియస్య వీర్యం వర్ధతే. ౪

తస్య (ఇషవః) బాణాః "శస్త్రాస్త్రాణాముపలక్షణ మేతత్" (దిద్యవః) ప్రకాశకాః సదా భవేయుః. ౫

తె॥ "బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్" అను నీ మంత్రము వర్ణవిషయమునకు సంబంధించినది. దీనియర్థము సృష్టివిద్యావిషయమునకు చెందిన ప్రకరణ మున ప్రాయబడినది. మంత్రము మంత్రార్థము నటచూడనగును. ఇట వర్ణవిషయక నిరుక్తాది ప్రమాణములు ప్రాయుచున్నాము.

(వర్ణోపృణోతేర్) ఈ నిరుక్త ప్రమాణము ననుసరించి వర్ణమున కర్థము వరణీయము-స్వీకరింపదగినది. తన తన గుణకర్మల ననుసరించి యథా యోగ్యముగ స్వీకరించినను, అధికారిగ చేయబడినను నది వర్ణమగును. ౧

(బ్రహ్మాహి బ్రాహ్మణాః) వేదముతోను, బ్రహ్మోపాసనతోను యుక్తుడై విద్యాద్యుత్తమగుణములు కలవాడు బ్రాహ్మణుడగును. (క్షత్రగ్ం హీంద్రః) ఇట్లే, క్షత్ర ధర్మము కలవాడై, పరమైశ్వర్యము కలవాడై, శత్రువుల వినాశమునకు యుద్ధమున కుత్సుకుడగువాడును, ప్రజాపాలన తత్పరుడును నగు మనుష్యుడు (రాజన్యః) క్షత్రియుడు కాదగినవాడు. ౨

(మిత్రః) అందరకు సుఖమునిచ్చువాడు. (వరుణః) ఉత్తమ గుణకర్మ ములు గలవాడగుట శ్రేష్ఠుడు, నను నీయిరువురే క్షత్రియుని భుజయుగము నకు సమానులు. ౩

(వా) లేక వీర్యము-పరాక్రమము, బలమునను నీ రెండును క్షత్రియు నకు రెండుబాహువులు. ప్రజలకు జీవన సుఖము నొసంగువాడగు క్షత్రి యునకు వీర్యము పెంపగును. ౪

ఆ క్షత్రియుని (ఇషవః) బాణములు మున్నగు శస్త్రాస్త్రములన్నియు (దిద్యవః) నెల్లపుడు ప్రకాశించు చుండునుగాక ! ౫

[అజమేర్‌లో ముద్రిత పుస్తకమునగల హిందీ భాగమునందలి విషయ మున కనువాదము.]

"ఈ విషయమున నీ క్రిందివిశేషములు విశేషముగ గ్రహింప నగును. ప్రథమమున మానవజాతి యొక్కటిగనే యుండెను. వేదమువలన నట్లే తెలియనగుచున్నది. ఇందులకు ప్రమాణము సృష్టివిషయమున ప్రాయ బడినది. మనుష్యజాతిలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనునవి వర్ణము లనబడును. వేదరీతితో నీ వర్ణములు ఆర్యులు దస్యులు నని రెండు విధములు. (విజానీహ్యార్యాన్ యేచదస్యవః) అను మంత్రమావిషయమున

ప్రమాణము. 'మనుష్యులలో శ్రేష్ఠులార్యులనియు, దుష్ట స్వభావము కల వారు దస్యులనియు తెలిసికొనుడని యీశ్వరోక్తి - మంత్రాభిప్రాయము. అట్లే (ఉతశూద్రే ఉతఆర్యే) అను మంత్రమునుబట్టి ఆర్యులు - బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులని వ్యవహరింప దగుదురు. (అసూర్యానామతే లోకాః) ఈ మంత్రము ననుసరించి మనుజులు దేవాసురులు-విద్వాంసులు, మూర్ఖులునని రెండువిధములుగ వ్యవహరింప దగుదురు. విద్వాంసులకు మూర్ఖులకు మధ్య జరుగు విరోధమే దేవాసురసంగ్రామ మనబడును."

సమీక్ష :— పండిత వర్గము వైన చూపినట్లు వర్ణించిన వర్ణముల విషయము నకు సంబంధించినంతవరకు కొన్నియంశములు మాకు సమ్మతముకాదు. వైన వాసిన వాక్యములనుబట్టి చూచిన బ్రాహ్మణ క్షత్రియ, వైశ్య శూద్రులనబడు వర్ణముల వారిని ఆర్యులు, దస్యులు, అని రెండుగా భాగించి నట్లు కనబడుచున్నది. మరియొక విధముగ నీ విభాగమును ఆర్యులు, శూద్రులు ననియు, దేవాసురులనియుకూడ చెప్పినట్లును కానవచ్చుచున్నది. దాని ఫలితముగా పండితులు శూద్రులు, దస్యులు, అసురులు అను పదములు సమానార్థకములుగ వాడినట్లు తెలియనగుచున్నది. కాని మా తుచ్ఛ సమ్మతిలో మాత్రము వేదము, మనుస్మృతి మున్నగు ప్రామాణిక గ్రంథము లలో దస్యు శూద్ర శబ్దములు పర్యాయార్థకములుగ వాడినట్లు కనిపింపదు. వైదిక పరిభాషనుబట్టి చూచిన దస్యులనబడువారు దేశమును, ధర్మమును జాతిని అన్నివిధముల నాశము చేయుటకు సిద్ధపడిన వారుగ కనబడు చున్నారు. దస్యులు, దాసులు, అసురులు ఈ మూడు పదములు మాత్రము సమానార్థకములుగ కనిపించు చున్నవి. 'దసు' 'ఉపక్షయే' అను ధాతువు వలన దస్యుపద మేర్పడినది. దస్యుడు సమాజమును నిర్మించుటకు తోడ్పడు వాడుకాదు. వై పెచ్చు సమాజమును నాశముచేయుటకు యత్నించు వాడు. దస్యుడన దొంగ, బంది పోటుదొంగ, లూటీ చేయువాడు, లంపటు డునని యర్థము. వైదిక భాషనుబట్టి చూచినపుడు దస్యువు విషయమున చాల చెడ్డభావము కలుగును. చూడుడు. (౧) వధేర్ద్రి దస్యుం ధనినం ఘనేన (ఋు. ౧-౩౩-౪.) అను నీ మంత్రము ననుసరించి ధనవంతుడగు దస్యుని బందిపోటు దొంగను వజ్రముతో చంపుటకు విధి కనబడుచున్నది. ఇట్లే తరువాత మంత్రమున దస్యుడు - అయజ్వా - యాజ్ఞికుల నీర్ష్యతో చూచువాడనియు, 'అవ్రతీ' సామాజికములు, ధార్మికములు, రాజకీయ

ములు, ఈశ్వరీయములునగు నియమములను పాటింపని వాడనియు వర్ణింప బడినది. ఇక శూద్రవిషయమున వేదమునందు పలుతావులలో సమ్మ్లేచ్ఛార్థక శబ్దములు ప్రయోగింపబడియుండుట జూడనగును. ఇట్టి ప్రయోగములు ముందుచూపుదుము. (క) "అవాదహో దివ ఆదస్యుమ్" (ఋ. ౧-౩౩-౭.) 'దస్యుని దగ్ధము' చేయుము. (ఖ) "విజానీ హ్యార్యాన్ యేచదస్యవో బర్హిష్మతే రంధయ శాసదవ్రతాన్" (ఋ. ౧-౫౧-౮.) "దస్యుని వశమున నుంచు కొనుడు, నాశము" చేయుడు (గ) "దస్యుం వకురేణాధమంతా (ఋ. ౧-౧౧౭-౨౧.) "దస్యుని అస్త్రశస్త్రములతో వధింపుము" అను నిట్టి మంత్రములలో దస్యుడు వధ్యుడుగా వర్ణింపబడుట చూడనగును. ఇంతేకాక యీ క్రింది మంత్రములలో

(ఘ) "హ్వా దస్యూన్ ప్రార్యం వర్ణమావత్" (ఋ. ౩-౩౪-౯.)

(ఙ) "యథావశం నయతి దాస మార్యః" (ఋ. ౫-౩౪-౬.)

(చ) "విశోఽవతారీర్దాసీః" (ఋ ౬-౨-౫-౨.)

(ఛ) "యోదా సివర్ణ మధరం గుహాకః" (ఋ. ౨-౧౨-౪.)

(౧౦) "అవగిరేర్దాసం శంబం" (ఋ. ౬-౨౬-౫.)

దస్యు-దాస-విషయములో నిచ శబ్దములు ప్రయోగింపబడుట చూడ నగును అంతేకాక వీరిని చంపుటకు, వశములో నుంచుటకు, ఖేదు చేయుటకు, దండించుటకు, దేశమునుండి వెడలగొట్టుటకు విధానములు చూడనగును. వీరు సమాజమునకు విఘాతకులు. ఈ దస్యులే యసురు లనియు చెప్పబడుదురు. (ఋ. ౧-౫౧-౫.) మంత్రమునందు వీరినిగూర్చి (అధిషు-ప్రావఙ్ఙ్యాట్) 'అసురులు ముఖమునందే హవనము చేయుదురు. పరుల కుపకార మొనర్చు యజ్ఞములు చేయక తమపొట్టలుమాత్రము నింపు కొందురు. అని భావము' అని వర్ణింపబడినది. కౌషీతకీబ్రాహ్మణము నందును వీరినిగూర్చి యిట్టి భావమే ప్రకటింప బడినది.

"అసురా వా ఆత్మన్యజుహవుః" అసురులు శరీరమునందే హవనము చేయుచుండిరి. అందువలననేవారు ఓడిపోయిరి, వాజసనేయులు చెప్పిరి. 'దేవాశ్చహవా అసురాశ్చాస్పర్ధన్త. తతోహాసురా అభిమానేన కస్మై చ నజుహవుమ ఇతిస్వేషు ఆస్యేషు జుహ్వాతశ్చరుస్తే పరాబభూవుః ఇతి.' దేవతలు అసురులు పరస్పరము స్పర్ధతో మెలగజొచ్చిరి. అసురులు తామెవరిని

పూజింపము, స్తుతి జేయము, అను నభిమానముతో తమ ముఖములందే హవనము చేయుచు విచరించిరి. కావున వారు పరాజితులయిరి" ఇక్కడ అసురులని చెప్పబడినవారే వేదమున దస్యులనబడిరి. దస్యు అసురపదములు రెండు పర్యాయ పదము. ని నిగూపించుట నాకిట ప్రస్తుతము కాదు. కాని, పై వాక్యములవలన దస్యులు, అసురులు దుష్టులని మాత్రము తెలిసికొన పాఠకుల కవకాశము గలిగించితినని యెంచెద. కాని శూద్రపదమునుగూర్చి పరిశీలించినపుడు వైదిక సాహిత్యమున శూద్రుడొక సత్పురుషుడుగా తెలియ నగును. దస్యునకు శూద్రునకు సామ్య మెక్కడను జూడము.

(౧) "యజుర్వేదమున పదునారవ" (౧౬) యధ్యాయము చదివిన అందు శూద్రునకు 'నమః' నమస్కారము వంటి ఆదరార్థక పద ప్రయోగము చూడనగును.

(౨) యజుర్వేదమున ౩౦ అ. ౫. మంత్రమున (తపసే శూద్రమ్) శూద్రుడు తపస్వి, పరిశ్రమమొనర్చువాడు, సాహసికుడు, అని చెప్పబడినాడు. శూద్రుని విషయమున వేదమెట్టి భావమును వెల్లడించుచున్నదో దీనిం బట్టి తెలిసికొనవచ్చును.

(౩) "రుచంనోధేహి బ్రాహ్మణేషు, రుచం రాజసు నస్కృధి, రుచం విశ్యేషు శూద్రేషు, మయిధేహి రుచారుచమ్" (యజు. ౧౮-౪౮.) ఈ మంత్రమున నన్యవర్ణములవారితోపాటు సమానముగ శూద్రుని కొఱకును ప్రీతి, ప్రకాశము నొసంగుమని ప్రార్థన చేయబడినది.

"యచ్ఛూద్రేయదార్యేయదేనశ్చకృమావయమ్...తస్యావయజనమసి" (య. ౩౦-౧౬.) 'ఓపరమాత్మా! మేము వైశ్యుని విషయముననను, శూద్రుని విషయముననను జేసిన యపరాధమునుకూడ నీవు నష్టముచేయుదువు.' అని యీ మంత్రమున పరమేశ్వరునికి విజ్ఞప్తిచేయబడినది.

(౪) "ప్రియం మాదర్భకృణు బ్రహ్మరాజన్యాభ్యాం శూద్రాయ చార్యాయచ"
అథర్వ. ౧౯-౩౨-౬.

(౬) ప్రియం మాకృణుదేవేషు ప్రియం మాకురురాజసు, ప్రియంసర్వస్య పశ్యత ఉతశూద్ర ఉతార్యే" (అథర్వ. ౧౯-౩౨-౧.) మున్నగు మంత్రములలో నన్యవర్ణములతో సమానముగ శూద్రునకు సమ్మానమియ్యబడినట్లు చూచుచున్నాము. కావున వేదమున దస్యుశూద్రపదములు సమానార్థకము లనుట సంగతముకాదు.

(౭) "యథేమాం వాచం కల్యాణీం" అను మంత్రమున శూద్ర, అరణ పదములు వేరువేరుగ ప్రయోగింపబడుటజూతుము. అరణ శబ్దమున కర్థము దస్యుడు. చోరుడు, బందిపోటుదొంగ. కావున దస్యుశూద్రశబ్దములు సమానార్థకములుకావు. ఇట్లే మనుస్మృతిలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు కాక మిగిలినవారు మ్లేచ్ఛభాష నుపయోగించు వాగు కాన, ఆర్యభాష మాటాడువారుకాని యెల్లరు దస్యులనబడినారు కావున శూద్రులు దస్యులుకారు. వారు పరిశ్రమచేయు తపస్సంపన్ను లనియు, సమాజ ఘటకులనియు స్పష్టమగుచున్నది.

"ఏవమేవ తు శూద్రస్య ప్రభుకర్మ సమాదిశత్ ఏతేషామేవ వర్ణానాం శుశ్రూషా మనసూయయా" మను. ౧-౯.

ఈ మను వచనములను బట్టి శూద్రుడు ఈర్ష్య అభిమానాదులను విడిచి బ్రాహ్మణాదులకు సేవ చేయవలెను అని బోధపడుచున్నది. దస్యునిలో నీగుణమెట నుండినచ్చును? శూద్రుడిట్లు సమాజమున కంగమైయార్యుడని పించు కొనును. 'ఉతశూద్రే ఉతార్యే' (అథ. ౧౯-౬౨-౧.) అను నథర్వ వేదమంత్రమును జదివిన తరువాత శూద్రుడు డార్యుడు కాదనుచెట్లు పొసగును? (సంపాదకీయ టిప్పణి.)

సం॥ **ఆశ్రమా అపి చత్వారః సంతి: బ్రహ్మచర్యగృహస్థ వానప్రస్థ సంన్యాస భేదాత్. బ్రహ్మచర్యేణ సద్విద్యా శిక్షా చ గ్రాహ్యా. గృహాశ్రమే ణోత్తమాచరణానాం శ్రేష్ఠానాం పదార్థానాం చోన్నతిః కార్యా. వానప్రస్థేనైకాంత సేవనం బ్రహ్మోపాసనం విద్యాఫలవిచారణాదిచ కార్యమ్. సంన్యాసేన పర బ్రహ్మ మోక్షపరమానంద ప్రాపణం క్రియతే. సదుపదేశేన సర్వస్తా ఆనంద దానం చేత్యాది చతుర్భి రాశ్రమైర్ ధర్మార్థ కామమోక్షిణామ్ సమ్యక్ సిద్ధిః సంపాదనీయా. ఏతేషాం ముఖ్యతయా బ్రహ్మచర్యేణ సద్విద్యాను శిక్షాదయః శుభ-గుణాః. సమ్యగ్ గ్రాహ్యాః అత్రబ్రహ్మచర్యాశ్రమే ప్రమాణమ్-**

"ఆచార్య ఉపనయమానో బ్రహ్మచారిణం కృణుతే గర్భమంతః, తం రాత్రీస్తిస్ర ఉదరేబిభర్తి తంజాతం ద్రష్టుమభిసంయంతి దేవాః"

అథర్వ. కాం. ౧౧-అను ౩ సూ. ౩. మం ౩.

(ఆచార్యఉప) ఆచార్యో విద్యాధ్యాపకో బ్రహ్మచారిణముపనయమానో విద్యాపఠనార్థముపవీతం దృఢవ్రతముపదిశన్నంతర్గర్భమివ కృణుతే

కరోతి. తం త్రిరో రాత్రీ స్త్రిదినపర్యంత ముదరే బిభర్తి. అర్థాత్ సర్వాం శిక్షాం కరోతి, పతనస్య చ రీతి ముపదిశతి. యదా విద్యాయుక్తో విద్వాన్ జాయతే, తదా తం విద్యాను జాతం ప్రాదుర్భూతం దేవా విద్వాంసో ద్రష్టు మభిసంయంతి; ప్రసన్నతయా తస్యమానం కుర్వంతి. అస్మాకం మధ్యే మహాభాగ్యోదయేన, ఈశ్వరానుగ్రహేణ చ సర్వమనుష్యోపకారార్థం త్వం విద్వాన్ జాత ఇతి ప్రశంసంతి. ౧

తె॥ నాలుగాశ్రమముల వర్ణనము: బ్రహ్మచర్యము, గృహస్థము, వానప్రస్థము, సంన్యాసము.

(౧) బ్రహ్మచర్యము ఇందు మంచి శిక్షణ, సత్యవిద్య మున్నగు గుణములు గ్రహింపవలెను.

(౨) గృహాశ్రమము: ఇందు ఉత్తమగుణముల ప్రచారము, శ్రేష్ఠపదార్థముల యున్నతితో సంతానోత్పత్తి; ఆ సంతానమునకు మంచి శిక్షణ నిచ్చుట మున్న గునవి జరుగును.

(౩) వానప్రస్థము: ఇందు బ్రహ్మవిద్యాదులను సాక్షాత్తుగ సాధించుటకు, ఏకాంతమున నుండి పరమేశ్వరుని ఉపాసించుట జరుగును.

(౪) సంన్యాసము: ఇందు మోక్షసుఖప్రాప్తి, సాంసారిక పురుషుల కుపకారము జేయుటకు సత్యోపదేశము చేయబడును. ధర్మార్థ కామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థములను సాధించుటకు మానవులెల్లరు నీ నాలుగాశ్రమ ధర్మములను నిర్వహింప వలెను. ఇందు మొదటి బ్రహ్మచర్యాశ్రమధర్మము తక్కిన యాశ్రమముల కన్నింటికి మూలము. బ్రహ్మచర్యాశ్రమములను బాగుగ నిర్వహించినచో తక్కిన యాశ్రమములు చక్కగ నిర్వహింపనగును. అది చెడిపోయిన తక్కిన యాశ్రమములును చెడును. బ్రహ్మచర్యాశ్రమమునకు జెందిన ప్రమాణములు వేదమున నెన్నో యున్నవి. వానిలో కొన్నింటి నిట జూపు చున్నాము.

(ఆచార్య ఉ...) మాతా పితల సంబంధముతో మాతృగర్భమునుండి ప్రథమ జన్మము మనుష్యునకు లభించును. రెండవ జన్మము మనుష్యునకు ఆచార్యుడను తండ్రివలనను, విద్యయనెడి తల్లివలనను గలుగును. ఈ రెండవ జన్మము లభింపని మనుష్యునియందు మనుష్యత్వము ప్రాప్తింపదు. మనుష్యుడవళ్యము మనుష్యత్వము సంపాదింప వలెను. విద్వాంసులు పాఠశాలకు

వెళ్లి యాచార్యుని సమీపమున నుందురు. ఉపవీతులగుదురు. దృఢవ్రత మును ధారణ చేయుచు నాచార్యునీ వలన నుపదేశమును బొందుదురు. అప్పటి నుండియు వారు-బాలకులు, బ్రహ్మచారులనియు, బాలికలు బ్రహ్మచారిణులనియు పిలువబడుదురు. బ్రహ్మవేదము, పరమేశ్వరుడు నను నీ రెండింటి యందును వారు తత్పరులై యుందురు. కావున వారి కా నామము సార్థకము. వారి నాచార్యుడు మూడు రాత్రులు తన గర్భమున నుంచుకొనెనో యనునట్లు వర్తించును. ఆ మూడు దినములలోను-గురు కులవాసకాలమున-ఈశ్వరోపాసన, ధర్మము, పరస్పరము విద్యనుచెప్పుట, చదువుట మున్నగు ముఖ్యాతిముఖ్య విషయములు వారికి నేర్పబడును. తదుపరి యాబ్రహ్మచారులను జూచుటకు విద్వాంసులు అధ్యాపకులు వత్తురు. వారిని భాగ్యవశమునను, ఈశ్వరుని కృపవలనను మానవుల కుపకారము చేయు నిమిత్తము మీరు మాలో విద్వాంసులయితిరి' అని ప్రశంసింతురు. ౧

సం॥ "ఇయం సమిత్ పృథివీద్యౌర్ ద్వితీయోతాంతరిక్షం సమిధా పృణాతి.
బ్రహ్మచారీ సమిధా మేఖలయా శ్రమేణ లోకాం స్తపసా పిపర్తి" ౨
అథర్వ. కాం. ౧౧. అను. ౩. సు. ౫-౪.

(ఇయం సమిత్) ఇయం పృథివీ ద్యౌః ప్రకాశోంఽతరిక్షంచ, అనయా సమిధా స బ్రహ్మచారీ పృణాతి; తత్రస్థాన్ సర్వాన్ ప్రాణినో విద్యయా హోమేన చ ప్రసన్నాన్ కరోతి, (సమిధా) అగ్నిహోత్రాదినా. (మేఖలయా) బ్రహ్మచర్య చిహ్నధారణేనచ, (శ్రమేణ) పరిశ్రమేణ (తపసా) ధర్మానుష్ఠానే నాధ్యాపనే నోపదేశేన చ (లోకాన్) సర్వాన్ ప్రాణినః పిపర్తి పుష్టాన్ ప్రసన్నాన్ కరోతి. ౨

తె॥ (ఇయం సమిత్) ఇది పృథివి, ప్రకాశము, అంతరిక్షము. ఈ సమిధతో బ్రహ్మచారి పాలించును. వీనిలోనున్న సర్వప్రాణులను విద్యాహోమముల మూలమున ప్రసన్నులం జేయును. (సమిధా) అగ్నిహోత్రాదులతోను, (మేఖలయా) బ్రహ్మచర్య చిహ్నములను ధరించుటచేతను, (శ్రమేణ) పరిశ్రమతోను (తపసా) ధర్మానుష్ఠానము, చదివించుట, ఉపదేశమునను వానితోను (లోకాన్) సర్వప్రాణులను ప్రసన్నులం జేయును. ౨

సం॥ "పూర్వోజాతో బ్రహ్మణో బ్రహ్మచారీ ఘర్మం వసాన స్తపసోదతిష్ఠత్
తస్మా జ్ఞాతం బ్రాహ్మణం బ్రహ్మజ్యేష్ఠం దేవాశ్చ సర్వే అమృతేన సాకమ్" ౩
అథర్వ. కాం. ౧౧. అను. ౩. సూ. ౫. మం. ౫.

(పూర్వోజాతోబ్రహ్మ) బ్రహ్మణి వేదే చరితుం శీలం యస్య స బ్రహ్మ చారీ, (ఘర్మవసానః) అత్యంతం తప శ్చరన్ బ్రాహ్మణోఽర్థాత్ వేదం పర మేశ్వరంచ విదన్ పూర్వః సర్వేషా మాశ్రమాణా మాదిమః సర్వాశ్రమ భూషకః, (తపసా) ధర్మానుష్ఠానేన (ఉదతిష్ఠత్) ఊర్ధ్వే ఉత్కృష్టబోధే వ్యవహారేచ తిష్ఠతి. తస్మాత్ కారణాత్ (బ్రహ్మజ్యేష్ఠం.) బ్రహ్మైవ పర మేశ్వరో విద్యా వా జ్యేష్ఠా సర్వోత్కృష్టా యస్యతం బ్రహ్మజ్యేష్ఠం. (అమృ తేన) పరమేశ్వరమోక్షబోధేన పరమానందేన (సాకం) సహవర్తమానం (బ్రాహ్మణం) బ్రహ్మవిదం (జాతం) ప్రసిద్ధం (దేవాః) సర్వే విద్వాంసః ప్రశంసంతి. ౩

తె॥ (పూర్వోజాతో బ్రహ్మ) బ్రహ్మ-వేదమున విచరించు స్వభావముగల బ్రహ్మ చారి (ఘర్మవసానః) మిక్కిలిగ తప మొనర్చుచు, బ్రహ్మ-వేదమును, పర మేశ్వరుని నెరుగుచు, (పూర్వః) సర్వాశ్రమములకు నాది భూషణమైన (తపసా) ధర్మానుష్ఠానము వలన (ఉదతిష్ఠత్) ఉత్కృష్టమగు జ్ఞానము నందును, వ్యవహారము నందును నుండును. కావున (బ్రహ్మజ్యేష్ఠం) బ్రహ్మ-వేదమును ఈశ్వరు నన్నింటికంటెను శ్రేష్ఠముగా నెంచుచు (అమృతేన) పర మేశ్వరునితోను, మోక్షానందముతోను నుండువాడునగు (బ్రాహ్మణం) బ్రహ్మజ్ఞానిగ (జాతం) ప్రసిద్ధుడైన వానిని (దేవాః) విద్వాంసు లెల్లరు ప్రశంసింతురు. ౩

సం॥ "బ్రహ్మచార్యేతి సమిధా సమిద్ధః కార్ష్ణం వసానో దీక్షితో దీర్ఘశ్మశ్రుః. స సద్యఏతి పూర్వస్మాదుత్తరం సముద్రం లోకాన్ సంగృభ్య ముహు రాచరిక్రత్" ౪ అథ. ౧౧. ౩. ౫. ౬.

(బ్రహ్మచార్యేతి) స బ్రహ్మచారీ పూర్వోక్తయా (సమిధా) విద్యయా, (సమిద్ధః) ప్రకాశితం (కార్ష్ణం వసానః) మృగ చర్మాదిక మాచ్ఛాదయన్, (దీర్ఘశ్మశ్రుః) దీర్ఘకాలం కేశశ్మశ్రూణి ధారితాని యేన సః (దీక్షితః) ప్రాప్త దీక్షః, (ఏతి) పరమానందం ప్రాప్నోతి. తథా (పూర్వస్మాత్) బ్రహ్మచర్యా నుష్ఠాన భూతాత్ సముద్రాత్ (ఉత్తరం) గృహాశ్రమం సముద్రం (సద్యఏతి) శీఘ్రం ప్రాప్నోతి. ఏవం నివాస యోగ్యాన్ సర్వాన్ (లోకాన్‌సం) సం గృహ్య ముహుర్ వారం వారం (ఆచరిక్రత్) ధర్మోపదేశమేవ కరోతి. ౪

తె॥ (బ్రహ్మచార్యేతి) బ్రహ్మచారి విద్యతో ప్రకాశితుడై (కార్ష్ణంవసానః) మృగచర్మాదులను ధరించి (దీర్ఘశ్మశ్రుః) చాలకాలముగ కేశములను మీస ములను ధరించుచు, దీక్షతో విద్యలను బొందును. అట్లే విద్యలను సంపా దించి బ్రహ్మచార్యాశ్రమ మనెడి పూర్వసముద్రమును దాటి యుత్తర సముద్రరూపమగు గృహాశ్రమమును (సద్యఏతి) శీఘ్రముగ బొందును. తగుగ నివాసయోగ్యములగు సర్వలోకములను సంగ్రహించి విచార పూర్వకముగ మాటిమాటికి తాను ధర్మోపదేశ మొనర్చు చుండును. ౪

సం॥ "బ్రహ్మచారీ జనయన్ బ్రహ్మాపో లోకం ప్రజాపతిం పరమేష్ఠినం విరాజమ్.
గర్భోభూత్వామృతస్య యోనావింద్రో హ భూత్వాఽసురాం స్తతర్హ" ౫
అథర్వ. కాం. ౧౧. అను ౩ మం ౩. మం ౭.

(బ్రహ్మచారీ) స బ్రహ్మచారీ (బ్రహ్మ) వేదవిద్యాం పఠన్ (అపః) ప్రాణాన్, (లోకం) దర్శనం, (పరమేష్ఠినం) ప్రజాపతిం (విరాజం) వివిధ ప్రకాశకం పరమేశ్వరం (జనయన్) ప్రకటయన్. (అమృతస్య) మోక్షస్య (యోనౌ) విద్యాయాం (గర్భోభూత్వా) గర్భవన్నియమేన స్థిత్వా, యథావద్ విద్యాం గృహీత్వా (ఇంద్రోహభూత్వా) పూర్వవత్ ప్రకాశకఃసన్ (అసురాన్) దుష్టకర్మకారిణోమూర్ఖాన్ పాషండినోజనాన్ దైత్యరక్షఃస్వభావాన్ (తతర్హ) తిరస్కరోతి; సర్వాన్ నివారయతీతి. యథేంద్రః సూర్యోఽసురాన్ మేఘాన్ రాత్రించ నివారయతి. తథైవబ్రహ్మచారీ సర్వశుభగుణ ప్రకాశకోఽశుభ గుణనాశక శ్చ భవతీతి. ౫

తె॥ (బ్రహ్మచారీ జనయన్) ఆ బ్రహ్మచారి వేదవిద్యను యథార్థముగ నెరుగును. ప్రాణవిద్యను, లోక విద్యను గ్రహించును. సర్వశ్రేష్ఠుడు, సర్వప్రకాశకుడు ప్రజాపతియునగు పరమేశ్వరు నెరుగుచు, నీ మోక్ష ప్రాపక విద్యలను గర్భమువలె స్థితుడై నియమపూర్వకముగ జదివి, ఇంద్రుని-సూర్యుని-వలె ప్రకాశకుడై, అసురుల-మూర్ఖుల యవిద్యారూపాంధకారమును ఛేదించును. ఇంద్రుడు సూర్యుడు, అసురుల-మేఘములను, రాత్రిని దూర మొనర్చునట్లు, బ్రహ్మచారి శుభగుణములనన్నింటిని ప్రకాశింప జేయువాడై యశుభ గుణములను నశింపజేయును. ౫

సం॥ "బ్రహ్మచర్యేణ తపసా రాజా రాష్ట్రం విరక్షతి
ఆచార్యో బ్రహ్మచర్యేణ బ్రహ్మచారిణ మిచ్ఛతే" ౬
అథర్వ. కాం. ౧౧. అను. ౩-౫-౧౭.

(బ్రహ్మచర్యేణ) తపసా బ్రహ్మచర్యేణ కృతేన రాజా రాష్ట్రం విరక్షతి, విశిష్టతయా ప్రజా రక్షితుం యోగ్యో భవతి. ఆచార్యోఽపి కృతేన బ్రహ్మచర్యేణైవ విద్యాం ప్రాప్య బ్రహ్మచారిణ మిచ్ఛతే-స్వీకుర్యాన్నాన్యథేతి.

అత్రప్రమాణమ్:— "ఆచార్యః కస్మాదాచారం గ్రాహయత్యాచినోతి, అర్థానాచినోతి బుద్ధిమితివా" ని. అ. ౧. ౪౦. ४.

తె॥ (బ్రహ్మచర్యేణ) బ్రహ్మచర్య-తపస్సుతో రాజు రాజ్యమును రక్షించును. బ్రహ్మచర్యమును బాగుగ పాలించిన రాజు ప్రజలను రక్షించుటకు దగిన యోగ్యత గలవాడగునని భావము. ఆచార్యుడును బ్రహ్మచర్యము పాలించియే విద్యనుబొంది విద్యార్థిని స్వీకరింపదగినవాడు. లేకున్న నతడు తగడు. యాస్కునిరుక్తమున నాచార్యుని గూర్చి యిట్లున్నది. 'అత్యాచారమును విడిపించి సత్యాచరణమును, అనర్థములను విడిపించి యర్థములను గ్రహింపజేసి జ్ఞానమును వృద్ధి చేయువాడు ఆచార్యుడనబడును.'

ని. ౧-४.

సం॥ "బ్రహ్మచర్యేణ కన్యా ३ యువానం విందతే పతిమ్.
అనడ్వాన్ బ్రహ్మచర్యేణాశ్వో ఘాసం జిగీషతి" ३

అథర్వ. కాం. ౧౧. ౩-४-౧౮.

(బ్రహ్మచర్యేణ) ఏవమేవ కృతేన బ్రహ్మచర్యేణైవ కన్యా యువతిః సతీ యువానం స్వసదృశం పతిం విందతే, నాన్యథా. నచాతః పూర్వమసదృశం వా. అనడ్వానిత్యుపలక్షణం. వేగవతాం పశూనాం, తే పశవోఽశ్వాశ్చ ఘాసం యథా, తథా, కృతేన బ్రహ్మచర్యేణ స్వవిరోధినః పశూన్ జిగీషంతి యుద్ధేన జేతు మిచ్ఛంతి, అతో మనుష్యై స్త్వవశ్యం బ్రహ్మచర్యం కర్తవ్య మిత్యభిప్రాయః ३

తె॥ (బ్రహ్మచర్యేణ) బ్రహ్మచర్యా శ్రమమునందు కన్య, పూర్ణ విద్య నభ్యసించి, యువావస్థను బొందిన తరువాత పూర్ణ యువకుడైన పతిని బొందవలెను. ఇట్లే పురుషుడును బ్రహ్మచర్యమును బాగుగ పాలించి విద్వాంసుడై, ధర్మాత్ముడును సుశీలుడునైన సుశీలయు, ధర్మాత్మయు, యువతియు నైన స్త్రీని ప్రసన్నతా పూర్వకముగ వివాహమాడి, యువతీ యువకులిరువురు పరస్పరము సుఖదుఃఖములలో సహాయకులగుచు జీవనమును నిర్వహింప దగును. కారణమేమన:- వృషభాదులు పశువులుకూడ యువా

వస్థ బొందువరకు బ్రహ్మచర్యమును పాలించినపుడె బలముగలవి, వేగము గలవియు నగును; తమకు శత్రువులైన జంతువులను జయించి జీవింపగలవు. కావున మనుజులు తప్పక బ్రహ్మచర్యమును చక్కగ కాపాడుకొనవలెను.

సం॥ "బ్రహ్మచర్యేణ తపసా దేవా మృత్యు ముపాఘ్నత.
ఇంద్రోహ బ్రహ్మచర్యేణ దేవేభ్యః స్వరాభరత్" ర

అథర్వ. కాం. ౧౧. ౩. ౫. ౧౯.

(బ్రహ్మ-దేవా) దేవా విద్వాంసో, బ్రహ్మచర్యేణ వేదాధ్యయనేన బ్రహ్మ విజ్ఞానేన తపసా ధర్మానుష్ఠానేనచ, మృత్యుం జన్మ మృత్యుప్రభవ దుఃఖ ముపాఘ్నత, నిత్యం ఘ్నంతి, నాన్యథా బ్రహ్మచర్యేణ సునియమేన (హేతి కిలార్థే) యథా, ఇంద్రః సూర్యో, దేవేభ్య ఇంద్రియేభ్యః స్వః సుఖం ప్రకాశం చాహర ద్ధారి యతి. తథా, వినా బ్రహ్మచర్యేణ కస్యాపిసైవ విద్యా సుఖం చ యథావద్ భవతి. ర

అతో బ్రహ్మచర్యానుష్ఠాన పూర్వకా ఏవ గృహాశ్రమాదయస్త్రయ ఆశ్రమాః సుఖమేధంతే. అన్యథా మూలాభావే కుతః శాఖాః, కింతు మూలే దృఢే శాఖాః పుష్పఫలచ్ఛాయాదయః సిద్ధాః భవన్త్యేవేతి.

తె॥ (బ్రహ్మచర్యేణ దేవాః) బ్రహ్మచర్యము, వేదాధ్యయనము, బ్రహ్మవిజ్ఞానము తపస్సు, ధర్మానుష్ఠానము ననువానితో విద్వాంసులు జన్మ మరణ దుఃఖము లను జయించి మోక్షమును బొందుదురు. ఇంద్రుడు-సూర్యుడు పరమేశ్వ రుని నియమము నందుండి సర్వేంద్రియములకు ప్రకాశమును, సుఖము నిచ్చుచున్నాడు. అ ట్లే బ్రహ్మచర్యమును చక్కగ పాలింపక విద్యాసుఖ మును బొందజాలడు. ఙ

కావున బ్రహ్మచర్యానుష్ఠానము బాగుగ జేయనినాడు తక్కిన గృహ స్థాద్యాశ్రమములు మూడును సుఖము నొసంగజాలవు. మూలమే లేనినాడు శాఖాదు లెటనుండివచ్చును. మూలమున్నపుడు శాఖాదు లభివృద్ధి బొందును.

బ్రహ్మచర్యాశ్రమ విషయము సమాప్తము.

అథ గృహాశ్రమ విషయః సంక్షేపతః

—****—

సం॥ "యద్‌గ్రామే యదరణ్యే యత్ సభాయాం యదింద్రియే
యదేనశ్చకృమా వయమిదం తదవయజామహే స్వాహా" ౧

య. అ ౩-౪౫.

"దేహిమే దదామితే ని మే ధేహి ని తే దధే,
నిహారంచ హరాసి మే నిహారం నిహరామి తే స్వాహా" ౨

యజు. అ. ౩-౫౦.

"గృహా మా బిభీత మా వేపధ్వ మూర్జం బిభ్రత ఏమసి.
ఊర్జం బిభ్రద్వః సుమనాః సుమేధా గృహానైమి మనసా మోదమానః" ౩

యజు. అ. ౩-౪౧.

"యేషామధ్యేతి ప్రవసన్ యేషు సౌమనసో బహుః
గృహానుప హ్వయామహే తే నో జానంతు జానతః" ౪

య. ౩-౪౨.

"ఉపహూతా ఇహగావ ఉపహూతా అజావయః.
అథో అన్నస్య కీలాల ఉపహూతో గృహేషు నః
క్షేమాయ వః శాంత్యై ప్రపద్యే, శివగ్ం శగ్మగ్ం శంయోః శంయోః" ౫

య. అ. ౩. మా. ౫౩.

ఏషామభిప్రాయః :— ఏతేషు గృహాశ్రమ విధానం క్రియత ఇతి. (యద్‌గ్రామే) గృహాశ్రమే వసంతో వయం పుణ్యం విద్యాప్రచారం సంతానోత్పత్తిం అత్యుత్తమ సామాజిక నియమం సర్వోపకారకం, తథైవారణ్యే వాన ప్రస్థాశ్రమే బ్రహ్మవిచారం విద్యాధ్యయనం తపశ్చరణం, సభాసంబంధే యచ్ఛ్రేష్ఠం, ఇంద్రియే మానసవ్యవహారేచ యదుత్తమం కర్మచ కుర్మస్తత్సర్వ మీశ్వర మోక్షప్రాప్త్యర్థమస్తు. యచ్చ భ్రమేణైనః పాపం చకృతం, తత్ సర్వమిదం పాప మవయజామహ ఆశ్రమానుష్ఠానేన నాశయామః" ౧

(దేహిమే) పరమేశ్వర ఆజ్ఞాపయతి. హే జీవ! త్వమేవం వద, మేమహ్యం దేహి. అహమపితే తుభ్యం దదామి. మే మహ్యం మదర్థం త్వముత్తమ స్వభావదాన ముదారతాం సుశీలతాం చ ధేహి ధారయ, తే తుభ్యం త్వదర్థం

అహ॑ప్యేవం చ దధే. తథై॒వ ధర్మ్యవ్యవహారం క్రయదానాదానాఖ్యం చ హరాసి ప్రయచ్ఛ. తథై॒వాహమపి తే తుభ్యం త్వదర్థం నిహరాణి నిత్యం ప్రయచ్ఛామి, దదామి. స్వాహేతి సత్యభాషణం, సత్యమానం, సత్యాచరణం, సత్యవచనశ్రవణం చ సర్వేవయం మిలిత్వా కుర్యామేతి. సత్యేనై॒వ సర్వవ్యవహారం కుర్యుః. ౨

(గృహా) హే గృహాశ్రమ మిచ్ఛంతో మనుష్యాః, స్వయంవరం వివాహం కృత్వా యూయం గృహాణి ప్రాప్నుత. గృహాశ్రమానుష్ఠానే (మాబిభీత) భయం మా ప్రాప్నుత. తథా (మాపేపధ్వం) మా కంపధ్వమ్ (ఊర్జం బిభ్రత ఏమసి) ఊర్జం బలం పరాక్రమం చ బిభ్రతః పదార్థా నేమసి వయం ప్రాప్నుమ-ఇతీచ్ఛత. (ఊర్జం బిభ్రద్వః) వోయుష్మాకం మధ్యేఽహమూర్జం బిభ్రత్సన్ (సుమనాః) శుద్ధమనాః సుమేధోత్తమబుద్ధియుక్తః (మనసా మోద మానః) ప్రాప్తానందః, (గృహానేమి) గృహాణి ప్రాప్నోమి. ౩

(యేషామధ్వేతి) యేషు గృహేషు ప్రవసతో మనుష్యస్య (బహుః) అధికః (సౌమనసః) ఆనందో భవతి. తత్ర ప్రవసన్ యేషాం యాన్ పదార్థాన్ సుఖ కారకాన్ స అధ్వేతి స్మరతి, (గృహానుపహ్వయామహే) వయం గృహేషు వివాహాదిషు సత్కారార్థం తాన్ గృహసంబంధినః సఖిబంధ్వాచార్యాదీ న్మంత్రయామహే (తే నః) వివాహనియమేషు కృతప్రతిజ్ఞా నస్మాన్ (జానతః) ప్రౌఢజ్ఞానాన్ యువావస్థాన్ స్వేచ్ఛయా కృతవివాహాన్ తే (జానంతు) అస్మాకం సాక్షిణః సంత్వితి. ౪

(ఉపహూతా ఇహ) హే పరమేశ్వర! భవత్ కృపయా ఇహాస్మిన్ గృహాశ్రమే (గావః) పశుపృథివీంద్రియవిద్యాప్రకాశాహ్లాదాదయః (ఉపహూతా) అర్థాత్ సమ్యక్ ప్రాప్తా భవంతు. తథా అజావయః (ఉపహూతా) అస్మదనుకూలా భవంతు. (అథోఅన్నస్య) అథోఇతి పూర్వోక్తపదార్థప్రాప్త్యనంతరం, నోఽస్మాకం గృహేష్వన్నస్య భోక్తవ్యపదార్థసమూహస్య కీలాలో విశేషేణోత్తమ రసఉపహూతః సమ్యక్ప్రాప్తో భవతు. (క్షేమాయ వః శాంత్యై) వో యుష్మాన్ అత్రపురుషవ్యత్యయో అస్తి. తాన్ పూర్వోక్తాన్ ప్రత్యక్షాన్ పదార్థాన్ (క్షేమాయ) రక్షణాయ, (శాంత్యై) సుఖాయ ప్రపద్యే ప్రాప్తోఽస్మి. తత్ ప్రాప్త్యా (శివం) నిశ్శ్రేయసం కల్యాణం పారమార్థికం సుఖం (శగ్మం) సాంసారిక మాభ్యుదయికం సుఖం చ ప్రాప్నుయామ్. శంయోః (నిఘం ౪।౧) శమితినిఘంటౌ పదనామాస్తి. పరోపకారాయ గృహాశ్రమే స్థిత్వా పూర్వోక్తస్య ద్వివిధస్య సుఖస్యోన్నతిం కుర్మః.

తె॥ పై మంత్రముల యభిప్రాయము:- ఈమంత్రములందు గృహాశ్రమము విధింప బడినది. (యద్గ్రామే) గృహాశ్రమమున నివసించుచు. మనుష్యులు పుణ్యము, విద్యాప్రచారము, సంతానోత్పత్తి, ఉత్తమములు సంస్కారకములునగు సామాజిక నియమపాలనము చేయుదురు. అట్లే యరణ్యమున నుండి వానప్రస్థాశ్రమమునందు బ్రహ్మవిచారణ, విద్యాధ్యయనము, తపస్సుచేయుదురు. ఇట్లే సభా సంబంధమునను శ్రేష్ఠకర్మములు, ఇంద్రియ వ్యవహారములందును, మనోవ్యవహారములందును నుత్తమ కర్మముల నొనర్తురు. ఇవియన్నియు మోక్షప్రాప్తికగుగాక! మనుష్యులు మగుమనము భ్రమవలన నేదేని పాపము చేయుదుమేని యది యాశ్రమానుష్ఠానముతో నాశము చేయుదును. ౧

పరమేశ్వరుని యుపదేశము: (దేహి మే) సామాజిక నియమముల వ్యవస్థ ననుసరించి నడుచుకొనుటయే గృహస్థుని పరమోన్నతికి కారణమగును. ఎవనినుండియైన నేదేని వస్తువు గ్రహించినను, నెవరికైననేదేని యిచ్చినను నది సత్యవ్యవహారముతో కూడియుండవలెను. (నిమేధేహి, నితేదధే) 'నేను నీకీపనిచేయుదును. నీవునాకు నిట్లు చేయుము' అను నిట్టి వ్యవహారము కూడ సత్యముతో గూడియుండవలెను. (నిహారంచ హరాసి మే ని) నేను నీకీ వస్తువు నిత్తును నీవు నాకిదియిమ్ము—అను నిట్టి వ్యవహారమునగూడ లోటు జరుగరాదు-ఎవనితోను నేవిషయము నందును మిథ్యావ్యవహారము జరుపరాదు-ఇట్లే గృహస్థుల వ్యవహారములు చక్కగ సిద్ధించును. గృహస్థులు బాగుగ నాలోచించి యందరికిని హితమొనర్చు వ్యవహారించిన వారికున్నతి కలుగును. సత్యము చెప్పుట, సత్యమునంగీకరించుట, సత్యము నాచరించుట, సత్యమునే వినుటయు 'స్వాహా' శబ్దమున కర్థము కావున ప్రతి గృహస్థుడును తన వ్యవహారములనన్నింటిని సత్యముగునట్లు యత్నింప వలెను. ౨

(గృహామాబిభీత) గృహస్థాశ్రమమును గోరు మానవులార! మీరు మీ మీ యిచ్ఛల ననుసరించి వివాహములను జేసికొని. (స్వయంవరమాచరించి) గృహస్థాశ్రమమునందు ప్రవేశింపుడు. భయపడకుడు; కంపింపకుడు ఆయాశ్రమమునందుండి బలపరాక్రముల నొసంగు పదార్థములను సంగ్రహింపుడు. నూతనముగ గృహాశ్రమమున ప్రవేశించువ్యక్తి 'నేను పరమేశ్వరుని కృప వలన మీ యందరిమధ్య పరాక్రమము, శుద్ధమనస్సు, ఉత్తమబుద్ధి, ఆనందము బొంది గృహస్థాశ్రమమును నిర్వహింతును' అని గృహస్థులతో నుండువ వలెను. ౩

(యేషామధ్వేతి) ఏ గృహములందుండు మనుజుల కధికానందము గలు గునో యా మనుష్యులు తమ మిత్రులను, బంధువులను, ఆచార్యాదులను స్మరింతురు. మరియు వివాహాది శుభకార్యముల బంధు మిత్రులను సత్కార పూర్వకముగ నాహ్వానించి వారికి తమ కోరిక నిట్లు వెల్లడింతురు-మీరెల్లరు మమ్ములను యువావస్థలో నున్న వారినిగను, వివాహాది నియమములను సరిగా నంగీకరించు వారినిగను, నెరుగుడు - మాకు మీరు సాతులుగ నుండుడు. ౪

(ఉపహూ) ఓ పరమేశ్వర ! నీ కృపవలన గృహాశ్రమముననుండు మాకు పశువులు, భూమి, విద్య, ప్రకాశము, ఆనందము, మేకలు గొఱ్ఱెలు, మున్నగు పదార్థములు భాగుగ లభించుగాక ! మాగృహములలో నుత్తమ ములు, రసవంతములునగు భోజ్య పదార్థము లెల్లపుడు కొరవడకుండుగాక. (వః) (ఈపదము పురుషవ్యత్యయముతో ప్రథమ పురుషార్థము నిచ్చును.) పదార్థములను మేము మా సుఖముకొఅకును, వాని రక్షణార్థమును బొందుదుము గాక ! అందువలన మాకు సాంసారిక సుఖములు, పరమార్థము సిద్ధించునుగాక !

(శంయోః) ఈ పదము నిఘంటువునందు పదనామములలో చేర్చిన బడినది. యాస్కముని దీనికర్థము 'రోగశాంతి' 'భయనివృత్తి' యని నుడివి యున్నాడు. ౫

గృహాశ్రమ విషయ సంక్షేపము.

అథ వానప్రస్థ విషయః సంక్షేపతః

—****—

సం॥ "త్రయో ధర్మస్కంధా యజ్ఞోఽధ్యయనం దానమితి.
ప్రథమస్తప ఏవ, ద్వితీయో బ్రహ్మచార్యాచార్యకులవాసీ,
తృతీయోఽత్యంత మాత్మానమాచార్య కులేఽవ సాదయన్.
సర్వ ఏతే పుణ్యలోకా భవంతి." ౧

ఛాందో. ప్ర ౨. ఖం. ౨౩. ప్రవ. ౧

(త్రయోధర్మ) అత్ర సర్వేష్వాశ్రమేషు ధర్మస్య స్కంధా అవయవాస్త్రయ: సంతి:- అధ్యయనం, యజ్ఞ: క్రియాకాండం, దానంచ; తత్ర ప్రథమే బ్రహ్మచారీ, తప:-సుశిక్షిధర్మానుష్ఠానేనాచార్యకులే వసతి. ద్వితీయో గృహాశ్రమీ, తృతీయోఽత్యంతమాత్మాన మవసాదయన్-హృదయే విచారయన్నేకాంత దేశం ప్రాప్య సత్యాసత్యే నిశ్చినుయాత్; స వానప్రస్థాశ్రమీ. ఏతే సర్వే బ్రహ్మచర్యాదయస్త్రయ ఆశ్రమాః పుణ్యలోకాః సుఖనివాసాః సుఖయుక్తా భవంతి, పుణ్యానుష్ఠానాదేవాశ్రమ సంఖ్యా జాయతే ౧

తె॥ (త్రయోధర్మ) సర్వాశ్రమములందును ధర్మమునకు మూడు స్కంధములు-అవయవములు-గలవని వర్ణింపబడినది. ౧. అధ్యయనము, ౨. యజ్ఞము-క్రియాకాండము, ౩. దానము. బ్రహ్మచర్యకాలమున బ్రహ్మచారి తపస్సు శిక్షణను బొందుచు ధర్మానుష్ఠానము నొనర్చుచు నాచార్యకులమున చేయుచు. నుండును. రెండవ ఆశ్రమమున నతడు గృహస్థుడగును. మూడవదియగు వాన ప్రస్థాశ్రమమున నతడు బాగుగ హృదయమున సత్యాసత్యవస్తువులను గూర్చి యాలోచించుచు నుండును. ఈ మూడాశ్రమములందును సుఖము లభించును. పుణ్యానుష్ఠానభేదమువలన నాశ్రమ సంఖ్య యేర్పడును. ౧

బ్రహ్మచర్యాశ్రమమున విద్యనభ్యసించి, ధర్మమును, ఈశ్వరాది తత్వములను బాగుగ నిశ్చయించి, గృహాశ్రమమునందు వాని ననుష్ఠించి, జ్ఞానమును వృద్ధిచేసికొని, తదుపరి యేకాంతమునజేరి యట సత్యాసత్యవస్తువులను వ్యవహారముతో నిశ్చయించి వానప్రస్థమును పూర్తిజేసి సంన్యాసి కావలెను.

౧. బ్రహ్మచర్యాశ్రమమును సమాప్తముచేసి గృహస్థుడు కావలెను. తదు పరి వానప్రస్థుడు, అటుపై సంన్యాసి కావలెను. ఇదియొక పక్షము. ౨. పూర్ణవైరాగ్యముకలిగినచో గృహస్థాశ్రమమునకు తరువాతనే సంన్యా సమును గ్రహింపనగును. ఇది రెండవ పక్షము. ౩. బ్రహ్మచర్యాశ్రమము నకు తరువాతనే పూర్ణవైరాగ్యము కలిగినచో గృహస్థవాన ప్రస్థములను విడిచి, తిన్నగా సంన్యాసి కావచ్చును. ఇది మూడవపక్షము. ఈ మూడు పక్షములందును గృహస్థ, వానప్రస్థాశ్రమములను విడిచి సంన్యాసమును గ్రహింపవచ్చునని వికల్పము చెప్పబడినది; కాని, బ్రహ్మచర్యమును విడుచుట కంగీకరింపలేదు. కావున బ్రహ్మచర్యమును ప్రతి వ్యక్తియు పాలింపవలెను. బ్రహ్మచర్యాశ్రమ ధర్మపాలనము చేయని పక్షమున నన్యాశ్రమములు సిద్ధింపవు.

వానప్రస్థ విషయ సంక్షేపము

అథ సంన్యాస విషయః సంక్షేపతః

బ్రహ్మచర్యాశ్రమేణ గృహీతవిద్యో ధర్మేశ్వరాది సమ్యఙ్ నిశ్చిత్య, గృహాశ్రమేణ తదనుష్ఠానం తద్విజ్ఞానవృద్ధిం చ కృత్వా, తతో వన మేకాంతం గత్వా, సమ్యక్ సత్యాసత్యవస్తువ్యవహారా న్నిశ్చిత్య, వాన ప్రస్థాశ్రమం సమాప్య సన్న్యాసీ భవేత్. అర్థాత్ బ్రహ్మచర్యాశ్రమం సమాప్య గృహీ భవేత్. గృహీ భూత్వా వనీ భవేత్. వనీభూత్వా ప్రవ్రజే దిత్యేకః పక్షః. ("యదహరేవవిరజేత్ తదహరేవ ప్రవజేత్ వనాద్వాగృహాద్ వా" జాబాల ఉ-౪.) అస్మిన్ పక్షే వానప్రస్థాశ్రమ మకృత్వా గృహాశ్రమానంతరం సన్న్యాసం గృహ్ణీయాదితి ద్వితీయః పక్షః. (బ్రహ్మచర్యాదేవ ప్రవజేత) సమ్యగ్ బ్రహ్మచర్యాశ్రమం కృత్వా గృహస్థ. వానప్రస్థాశ్రమా వకృత్వా సన్న్యాసాశ్రమం గృహ్ణీయాదితి తృతీయః పక్షః. సర్వత్రాన్యాశ్రమవికల్ప ఉక్తః. పరంతు బ్రహ్మచర్యాశ్రమానుష్ఠానం నిత్యమేవ కర్తవ్యమిత్యాయాతి కుతః: బ్రహ్మచర్యాశ్రమేణ వినాఽన్యాశ్రమానుపపత్తేః.

సం॥ "బ్రహ్మ సగ్ంస్థోఽ మృతత్వమేతి" ౧ ఛాం. ప్ర. ౨-౨౩.

"తమేతం వేదానువచనేన వివిదిషంతి. బ్రహ్మచర్యేణ తపసా శ్రద్ధయా యజ్ఞేనాశకేన చైతమేవ విదిత్వా మునిర్ భవత్యేతమేవ ప్రవ్రాజినో లోక మీప్సంతః ప్రవ్రజంతి. ఏతద్ధస్మ వై తత్పూర్వే బ్రాహ్మణాః అనూచానా విద్వాగ్ంసః ప్రజాం న కామయంతే, కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయమాత్మాఽయం లోక ఇతి. తే హస్మ పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి. యా హ్యేవ పుత్రైషణా సా విత్తైషణా, యా విత్తైషణా సా లోకైషణా, ఉభే హ్యేతే ఏషణే ఏవ భవతః" ౨ శత. కాం. ౧౪. అ. ౬. బ్రా. ౨. కం. ౨౨-౨౬.

(బ్రహ్మసగ్ంస్థః) చతుర్థో బ్రహ్మసంస్థః; సంన్యాసీ అమృతత్వం (ఏతి) ప్రాప్నోతి. ౧

(తమేతంవేదా) సర్వ ఆశ్రమిణో, విశేషతః సంన్యాసిన స్తమేతం పర మేశ్వరం సర్వభూతాధిపతిం వేదానువచనేన తదధ్యయనేన తచ్ఛ్రవణేన తదుక్తానుష్ఠానేన చ వేత్తు మిచ్ఛంతి. (బ్రహ్మచర్యేణ) బ్రహ్మచర్యేణ తపసా

ధర్మానుష్ఠానేన, (శ్రద్ధయాఽత్యంత ప్రేమ్ణా, యజ్ఞేన నాశరహితేన విజ్ఞానేన ధర్మ క్రియాకాండేన చైతం పరమేశ్వరం విదిత్వైవ మునిర్భవతి. ప్రవ్రాజినః సంన్యాసిన ఏనం యథోక్తం లోకం ద్రష్టవ్యం పరమేశ్వరమే వేప్సంతః ప్రవ్రజన్తి. సంన్యాసాశ్రమం గృహ్ణంతి. (ఏతద్ బ్రహ్మ) యఏత దిచ్ఛంతః సంతః, పూర్వే అత్యుత్తమా బ్రాహ్మణా బ్రహ్మవిదోఽనూచానా నిశ్శంకాః పూర్ణజ్ఞానినోఽన్యేషాం శంకానివారకాః విద్వాంసః ప్రజాం గృహా శ్రమం న కామయంతే నేచ్ఛంతి. (తేహస్మ) హేతి స్ఫుటే, స్మేతి స్మయే; తే ప్రోత్ ఫుల్లాః ప్రకాశమానా వదంతి-వయం ప్రజయా కింకరిష్యామః కిమపి నేత్యర్థః. యేషాం నోఽస్మాక మయమాత్మా పరమేశ్వరః ప్రాప్యో, లోకో దర్శనీయ శ్చాస్తి. ఏవం తే (పుత్రైషణాయాశ్చ) పుత్రోత్పాదనేచ్ఛాయాః (విత్తైషణా యాశ్చ) జడధన ప్రాప్త్యనుష్ఠానేచ్ఛాయాః (లోకైషణాయాశ్చ) లోకే స్వస్య ప్రతిష్ఠాస్తుతి నిందేచ్ఛాయాశ్చ (వ్యుత్థాయ) విరజ్య (భిక్షాచర్యంచ) సంన్యాసా శ్రమానుష్ఠానం కుర్వంతి. యస్య పుత్రేషణా పుత్రప్రాప్త్యేషణేచ్ఛా భవతి; తస్యావశ్యం విత్తైషణాఽపి భవతి; యస్య విత్తైషణా తస్య నిశ్చయేన లోకైషణా భవతీతి విజ్ఞాయతే. తథా యస్యైకా లోకైషణా భవతి, తస్యోభే పూర్వే పుత్రైషణాలోకైషణే భవతః. యస్యచ పరమేశ్వరమోక్ష ప్రాప్త్యే షణేచ్ఛాస్తి. తస్యైతా స్త్రిస్రో నివర్తంతే. నైవ బ్రహ్మానందవిత్తేన తుల్యం లోకవిత్తం కదాచిత్ భవితు మర్హతి. యస్య పరమేశ్వరే ప్రతిష్ఠాఽస్తి, తస్యాన్యాః సర్వాః ప్రతిష్ఠా నైవ రుచితా భవంతి. సర్వాన్ మనుష్యా ననుగృహ్ణన్ సర్వదా సత్యో పదేశేన సుఖయతి; తస్య కేవలం పరోపకారమాత్రం సత్యప్రవర్తనం ప్రయోజనం భవతీతి. ౨

తె॥ (బ్రహ్మసంస్థః) చతుర్థుడు బ్రహ్మస్థుడైన సంన్యాసి మోక్షమును బొందును.

(తమేతం వేదా) ఆశ్రమవాసులెల్లరు, ముఖ్యముగ సంన్యాసియు - ఎల్లరకు స్వామి యగు పరమేశ్వరుని, వేదాధ్యయనము, శ్రవణము, వేదా జ్ఞాపాలనము నొనర్చుటవలన నెరుగగోరుదురు. (బ్రహ్మచర్యేణ) బ్రహ్మ చర్యము, తపస్సు-ధర్మానుష్ఠానము, శ్రద్ధ-అత్యంతప్రేమ, యజ్ఞము నాశ రహితమగు విజ్ఞానము లేక ధర్మమునకు సంబంధించిన క్రియాకలాపము మూలమున పరమేశ్వరు నెరింగియే ముని యగును. పూర్వము చెప్పినట్లు ద్రష్టవ్యుడగు పరమేశ్వరునే కామించుచు సంన్యాసి సంన్యాసాశ్రమమును గ్రహించును. (ఏతద్ బ్రహ్మ) బ్రహ్మనిచ్ఛయించు నత్యుత్తమ బ్రాహ్మణుఁ

బ్రహ్మవిదుడగు విద్వాంసుడును. నల్లే యితరుల సందేహములను దూర మొనర్చు మనుష్యుడును గృహాశ్రమము నిచ్చగింపరు. (తే హాస్మ) జ్ఞాన ప్రకాశ యుక్తులగువారు తమకు ప్రజ-సంతానముతో నేమియు ప్రయోజనము లేదందురు. వారికి పరమేశ్వరుడే గమ్యుడు. అతడే వారికి తెలియ దగినవాడు. ఇట్లు వారు (పుత్రైషణాయాశ్చ) సంతానము గనుకోరిక నుండియు, (విత్తైషణా యాశ్చ) జడవస్తు రూపమగు ధనమును సంపాదించి, దానిని వినియోగించు కోరికనుండియు, (లోకైషణాయాశ్చ) ప్రపంచమున తమకు యశస్సు కలుగవలయునను కోరికనుండియు (విరజ్య) విరక్తులయి (భిక్షాచర్యం) సంన్యాసమును గ్రహింతురు పుత్రకామన కలవానికి ధన సంపాదన కోరిక తప్పకకలుగును. ధనాకాంక్షకలవానికి యశస్సు కావలె ననుకోరిక తప్పక కలుగును. ఎవనికి ప్రతిష్ఠాకాంక్ష యుండునో, వానికి పుత్రేచ్ఛయు, ధనేచ్ఛయుగల్గును. పరమేశ్వరు నెరింగి, మోక్షమును బొంద వలయునను వానికి పై మూడు కోరికలును నశించును. బ్రహ్మానందరూప ధనమునకు లోకధనము సమానమెన్నడునుగాదు. పరమేశ్వరునియందు ప్రతిష్ఠకలవాని కితర ప్రతిష్ఠలు రుచింపవు. అతనికి పరోపకారము చేయుటయు, సత్యప్రవర్తనము ముఖ్యోద్దేశమగును. ఎ

సం॥ "ప్రాజాపత్యామిష్టిం నిరూప్య తస్యాం సర్వవేదసం హుత్వా
బ్రాహ్మణః ప్రవ్రజేదితి-శతపథే శ్రుత్యక్షరాణి.

"యంయంలోకం మనసా సంవిభాతి విశుద్ధసత్వః
కామయతేయాంశ్చ కామాన్.
తం తం లోకం జాయతే తాంశ్చకామాంస్తస్మాదాత్మజ్ఞం
హ్యర్చయేద్ భూతి కామః" ముండకోప్ష. ౩-౧-౧౦.

(ప్రాజాపత్యా) సచ సంన్యాసీ ప్రాజాపత్యాం పరమేశ్వరదేవతాకా మిష్టిం కృత్వా, హృదయే సర్వమేతన్నిశ్చిత్య, తస్యాం (సర్వవేదసం) శిఖా సూత్రాదికం హుత్వా, మునిర్ మననశీలః సన్, ప్రవ్రజతి సంన్యాసం గృహ్ణాతి.

పరంత్వయం పూర్ణవిద్యావతాం రాగద్వేషరహితానాం సర్వమనుష్యోపకారబుద్ధీనాం సంన్యాసగ్రహణాధికారో భవతి; నాల్ప విద్యానామితి. తేషాం సంన్యాసినాం ప్రాణాపాన హోమో, దోషేభ్య ఇంద్రియాణాం మనసశ్చ సదా నివర్తనం, సత్యధర్మానుష్ఠానం చైవాగ్ని హోత్రమ్. కింతు పూర్వేషాం

త్రయాణా మేవాశ్రమిణా మనుష్ఠాతుం యోగ్యం, యద్బాహ్యా క్రియామయ మస్తి సంన్యాసినాం తన్న. సత్యోపదేశ ఏవ సన్యాసినాం బ్రహ్మయజ్ఞః, దేవయజ్ఞో బ్రహ్మోపాసనం, విజ్ఞానినాం ప్రతిష్ఠాకరణం పితృయజ్ఞః, హ్యజ్ఞేభ్యో జ్ఞానదానం, సర్వేషాం భూతానా ముపర్యన్నగ్రహోఒపీడనం చ భూతయజ్ఞః. సర్వమనుష్యోపకారార్థం భ్రమణ మభిమానశూన్యతా, సత్యో పదేశకరణేన సర్వమనుష్యాణాం సత్కారానుష్ఠానం చాతిథియజ్ఞః. ఏవంలక్షణాః పంచమహాయజ్ఞా విజ్ఞాన ధర్మానుష్ఠానమయా భవంతీతి విజ్ఞేయమ్. పరం త్వేకస్యాద్వితీయస్య సర్వశక్తిమదాది విశేషణయుక్తస్య పరబ్రహ్మణ ఉపా సనా సత్యధర్మానుష్ఠానంచ, సర్వేషామాశ్రమిణా మేకమేవ భవతీత్యయం విశేషః.

(విశుద్ధస) శుద్ధాంతకరణో మనుష్యః యంయం లోకం (మనసా) ధ్యానేన (సంవిభాతి) ఇచ్ఛతి. (కామయతే యాంశ్చ కామాన్) యాంశ్చ మనోరథ నిచ్ఛతి, తంతం లోకం, తాంశ్చకామాన్ (జాయతే) ప్రాప్నోతి. తస్మాత్ కారణాత్ (భూతికామః) ఐశ్వర్యకామో మనుష్యః, (ఆత్మజ్ఞం) ఆత్మానం పరమేశ్వరం జానాతీతి తం సంన్యాసినమేవ సర్వదాఒర్చయేత్ సత్కుర్యాత్. తస్యైవ సంగేన సత్కారేణ చ మనుష్యాణాం సుఖప్రదా లోకాః, కామాశ్చ సిద్ధా భవంతీతి. తద్భిన్నాన్ మిథ్యోపదేశకాన్ స్వార్థసాధనతత్పరాన్ పాషండినః కోఒపి నైవార్చయేత్. కుతః? తేషాం సత్కారస్య నిష్ఫలత్వా ద్దుఃఖ ఫలత్వాచ్చేతి.

తె॥ (ప్రాజాపత్యా) సంన్యాసి, పరమేశ్వరుడే దేవతగా గల యిష్టి (ప్రాజా పత్యేష్టి) ని జేసి, హృదయమున నిదియంతయు నిశ్చయించి, యాయిష్టి యందు, (సర్వవేదసం) శిఖాసూత్రాదికమును హోమ మొనర్చి, మనస్వియై సంన్యాసమును గ్రహింపవలెను. కాని, పూర్ణవిద్వాంసుడు, రాగ ద్వేష రహితుడు, సర్వమానవులకు నుపకారము చేయవలయునను బుద్ధిగలవాడు నగువానికే యీ సంన్యాసము నకధికారము-అల్పవిద్యగలవారి కధికార మిందు లేదు. సంన్యాసులకు ప్రాణమున పానమునందును, అపానమును ప్రాణమునందును హోమము చేయుటయు, ఇంద్రియములను మనస్సును దోష-రాగద్వేషముల నుండి వేరుచేయుటయు, సత్యధర్మము ననుష్ఠించుట యును అగ్నిహోత్రమగును. మొదటిమూడాశ్రమములలోనుండు వా రను ష్ఠించు అగ్నిహోత్రాది కర్మకాండము సంన్యాసి కాచరణీయము కాదు.

సత్యోపదేశమే సంన్యాసులకు బ్రహ్మయజ్ఞము. బ్రహ్మోపాసనము-దేవ యజ్ఞము. విజ్ఞానులకు ప్రతిష్ఠను గలిగించుట పితృయజ్ఞము. అజ్ఞానుఁ కు జ్ఞానమొసంగుట, సర్వప్రాణులకు నుపకారమొనర్చుట, వానిని గరుణించి దుఃఖము కలిగింపకుండుటయు భూతయజ్ఞ మగును. సర్వ మానవులకు నుపకారము సేయు నిమిత్తము భ్రమణము సేయుట, నిరభిమానము, సత్యోపదేశముచేసి మానవులను సత్కరించుటయు అతిథియజ్ఞము. ఇట్టి విజ్ఞానము, ధర్మానుష్ఠానము ననునవియే సంన్యాసులకు పంచమహాయజ్ఞము లని యెరుగవలెను. కాని, అద్వితీయుడు సర్వశక్తిమంతుడు మున్నగు విశేషణయుక్తుడగు పరమేశ్వరు నుపాసించుటయు, సత్యధర్మము ననుష్ఠిం చుటయు, సంన్యాసులకు, నితరాశ్రమవాసులకును సమానము.

(విశుద్ధస) శుద్ధాంతఃకరణముగల మనుష్యు డేయే లోకమును (మనసా) ధ్యానముతో (సంవిభాతి) కోరునో, (కామయతే యాంశ్చ కామాన్) ఏ మనోరథముల నభిలషించునో యా యా లోకములను కామములను (జయతే) పొందును. కావున, (భూతికామః) నైశ్వర్యమును గోరు మను ష్యుడు (ఆత్మజ్ఞం) పరమేశ్వరునెరుగు సంన్యాసినే యెల్లప్పుడు సత్కరింప వలెను. అతని సాంగత్యము, సత్కారము వలననే మనుష్యులకు సుఖప్రదము లగు లోకములు, మనోరథములు సిద్ధించును. మిథ్యోపదేశకులు, స్వార్థ పరులు, పాషండులునగు వారి నెవ్వరు నెన్నడు సత్కరింపరాదు. కారణ మేమనఁ— అట్టివారికి చేసిన సత్కారము నిష్ఫలమగుటయే కాక-మంచి ఫలమునియ్యక పోవుటయే కాక-దుఃఖరూప ఫలము నొసంగును. ౩

సంన్యాస విషయ సంక్షేపము.

అథ పంచమహాయజ్ఞ విషయః సంక్షేపతః

—※※※—

సం॥ "యే పంచమహాయజ్ఞా మనుష్యైర్నిత్యం కర్తవ్యాః సంతి; తేషాం విధానం సంక్షేపతోఽత్ర లిఖ్యతే. తత్ర బ్రహ్మయజ్ఞస్యాయం ప్రకారః—

సాంగానాం వేదాదిశాస్త్రాణాం సమ్యగధ్యయన మధ్యాపనం సంధ్యోపాసనంచ సర్వైః కర్తవ్యమ్. తత్రాధ్యయనాధ్యాపనక్రమో యాదృశః పఠన పాఠనవిషయ ఉక్త స్తాదృశోగ్రాహ్యః. సంధ్యోపాసనవిధిశ్చ పంచమహాయజ్ఞవిధానే యాదృశఉక్తస్తాదృశః కర్తవ్యః. తథాఽగ్నిహోత్రవిధిశ్చ యాదృశస్తత్రోక్త స్తాదృశఏవ కర్తవ్యః. అత్రబ్రహ్మయజ్ఞాగ్నిహోత్ర ప్రమాణం లిఖ్యతే—

"సమిధాగ్నిం దువస్యత ఘృతైర్బోధయతాతిథిమ్,
ఆస్మిన్ హవ్యా జుహోతన" ౧ యా. ౩-౧.

(సమిధాగ్నిం) హేమనుష్యాః వాయ్వోషధి వృష్టిజలశుద్ధ్యా పరోపకారాయ; (ఘృతైః) ఘృతాదిభిశ్శోధితైర్ద్రవ్యైః, సమిధా చాతిథి మగ్నిం యూయం బోధయత, నిత్యం ప్రదీపయత. (అస్మిన్) అగ్నౌ (హవ్యా) హోతుమర్హాణి పుష్టిమధురసుగంధరోగనాశకరైర్ గుణైర్ యుక్తాని సమ్యక్ శోధితాని ద్రవ్యాణి (ఆజుహోతన) ఆసమంతా జ్జుహుత. ఏవ మగ్నిహోత్రం నిత్యం (దువస్యత) పరిచరత. అనేన కర్మణా సర్వోపకారం కురుత. ౧

తె॥ మనుష్యులు నిత్యము చేయవలసిన పంచమహాయజ్ఞముల విధానము నిట సంక్షేపముగ వ్రాయుచున్నాము. వానిలో మొదటిది బ్రహ్మయజ్ఞము. సాంగవేదాది శాస్త్రాధ్యయనాధ్యాపనములు, సంధ్యోపాసనము బ్రహ్మయజ్ఞమనబడును. ప్రతి దినము ప్రాతఃసాయం కాలములందు ఈశ్వరుని స్తుతి ప్రార్థనోపాసనములు చేయవలెను. ఇందలి పఠన పాఠనవ్యవస్థ పూర్వము వర్ణించిన పఠనపాఠన విషయమునందు విస్తారముగ చూడనగును. సంధ్యోపాసనము, అగ్నిహోత్రమునకు సంబంధించిన విధులు పంచమహాయజ్ఞ విధియనెడి పుస్తకమున వానినట్లు చేయుడు. ఇప్పుడిక్కడ బ్రహ్మయజ్ఞమునకు, నగ్నిహోత్రమునకు నెందిన ప్రమాణములు వ్రాయుచున్నాము.

(సమిధాగ్నిం) ఓ మానవులార ! మీరు, వాయువు, ఓషధులు, వృష్టి జలము వీనిని శుద్ధ మొనర్చి యెల్లరకు నుపకార మొనర్చుటకుగాను, శుద్ధమైన నేతితోను, ఆమ్రపలాశాదికాష్ఠములతోను నతిథియగు నగ్నిని నిత్యము ప్రజ్వలింప జేయుడు. ఆ యగ్నియందు హోమము చేయుటకు యోగ్యములు-దుగ్ధము, ఘృతము, మున్నగు పుష్టికారకములు, చక్కెర, బెల్లము, మున్నగు మధురములు, కుంకుమపువ్వు, కస్తూరి మున్నగు సుగంధితములు, సోమలతాది రోగనాశకములునగు పదార్థములను శుద్ధముచేసియుంచి వానితో నిత్యమగ్నిహోత్రముచేసి యెల్లరకు నుపకారముచేయును. ౧

సం॥ "అగ్నిం దూతం పురోదధే హవ్యవాహ ముపబ్రువే దేవా ఆసాదయాదిహ"
య. అ. ౨౨-౧౭.

(అగ్నిం దూతం) అగ్నిహోత్ర కర్తృపేవమిచ్ఛేత్-అదహం వాయౌ మేఘమండలే చ భూతద్రవ్యస్య ప్రాపణార్థ మగ్నిం దూతం భృత్యవత్ (పురోదధే) సమ్ముఖతః స్థాపయే. కథం భూత మగ్నిం? (హవ్యవాహమ్) హవ్యం ద్రవ్యం దేశాంతరం వహతి ప్రాపయతీతిహవ్యవాట్, తం (ఉపబ్రువే) అన్యాన్ జిజ్ఞాసూన్ ప్రత్యుపదిశాని (దేవాన్) సోఽగ్నిరేతదగ్నిహోత్ర కర్మణా దేవాన్ దివ్యగుణాన్ వాయువృష్టిజలశుద్ధిద్వారా ఇహాస్మిన్ సంసార ఆసాదయా దాసమంతాత్ ప్రాపయతి. యద్వా హేపరమేశ్వర! (దూతం) సర్వేభ్యః సత్యోపదేశకం (అగ్నిం) అగ్నిసంజ్ఞకం త్వాం (పురోదధే) ఇష్ట త్వేనోపాస్యం మన్యే. తథా (హవ్యవాహం) గ్రహీతుం యోగ్యం శుభగుణ మయం విజ్ఞానం హవ్యం, తద్వహతి ప్రాపయతీతి తంత్వాం (ఉపబ్రువే) ఉపదిశాని. స భవాన్ కృపయా (ఇహ) అస్మిన్ సంసారే, (దేవాన్) దివ్య గుణాన్ (ఆసాదయాత్) ఆసమంతాత్ ప్రాపయతు.

తె॥ (అగ్నిం దూతమ్) మొదటియర్థము: అగ్నిహోత్రముచేయు మనుజుని కథనము నేను ప్రాణుల కుపకారముజేయు పదార్థములను వాయువు నందును, మేఘమండలమునందును జేర్చుటకు నగ్నిని సేవకునిపలె నెదుట నుంచుకొను చున్నాను. ఆ యగ్ని హవ్యము హోమమొనర్చుటకు దగిన వస్తువులను దేశాంతరమునకు జేర్చును. కావుననే యగ్నికి 'హవ్యవాట్' అని పేరు ఆ యగ్నిహోత్రము నెరుగ గోరువారికి నేనుపదేశించుచున్నాడ. అగ్నిహోత్రకర్మమం దుపయోగింపబడునగ్ని వాయువును, వృష్టిజలమును

శుద్ధమొనర్చి (ఇమం) ఈ లోకమున నంతట, (దేవాన్ ౨) దివ్యగుణములను చేర్చును. రెండవ యర్థము : ప్రాణుల కెల్లరకు సత్యోపదేశకుడవగు నో పర మేశ్వర! అగ్ని నామముతో ప్రసిద్ధుడవగు నిన్ను ఉపాసనకు యోగ్యుడనుగా నెంచుచున్నాను. నిన్నెరుగగోరువారికిగూడ నీవు శుభగుణ యుక్తుడవు, విశేష జ్ఞానదాయకుడవు' నని నిన్ను గూర్చి యుపదేశించునట్లను గ్రహింపుము. నీవును కృపతో నీ లోకమునందు శ్రేష్ఠగుణములను జేర్చుము. ౨

సం॥ "సాయం సాయం గృహపతిర్నో అగ్నిః ప్రాతః ప్రాతః సౌమనస్య దాతా.
వసోర్ వసోర్ వసుదాన ఏధి వయంత్వేంధానా స్తన్వం పుషేమ" ౩
ఆధ. ౧౬-౭-౪౫-౩.

(నః) అస్మాక మయం (అగ్నిః) భౌతికః, పరమేశ్వరశ్చ (గృహపతిః) గృహాత్మ పాలకః, ప్రాతః సాయం పరిచరితః సూపాసితశ్చ (సౌమనస్యదాతా) ఆరోగ్యస్యానందస్యచ దాతాస్తి. తథా (వసోర్వ) ఉత్త మోత్తమ పదార్థస్య చ దాతాస్తి. అత ఏవ పరమేశ్వరః (వసుదానః) ఇతి నామ్నాఖ్యాయతే. హే పరమేశ్వరః ఏవం భూతస్త్వ మస్మాకం రాజ్యాది వ్యవహారే హృదయే చ (ఏధి) ప్రాప్తో భవ తథా భౌతికోఽప్యగ్నిరత్ర గ్రాహ్యః. (వయంత్వే.) హే పరమేశ్వరః ఏవం (త్వా) త్వా మింధానాః ప్రకాశమానా వయం (తన్వం) శరీరం, (పుషేమ) పుష్టం కుర్యామ. తథాగ్నిహోత్రాదికర్మణా భౌతికమగ్ని మింధానాః ప్రదీపయితారః సంతః సర్వే వయం పుష్యామః ౩

తె॥ (సాయం సాయం) (నః అగ్నిః గృహపతిః) ప్రతిదినము ప్రాతః సాయం కాలములందు బాగుగ నుపాసింపబడి గృహమును, గృహపతిని రక్షించు భౌతికాగ్నియు పరమేశ్వరుడును, (సౌమనస్యదాతా) ఆరోగ్యమును, ఆనందమును, ఉత్త మోత్తమ పదార్థములను నిచ్చువారగుదురు. కావునసే పరమేశ్వరుడు (వసుదానః) ఉత్తమ పదార్థములను, ధనమునునిచ్చువాడని ప్రసిద్ధుడై యున్నాడు. ఓ పరమేశ్వర! ఇట్టి నీవు నారాజ్యాది వ్యవహారము లందును, చిత్తమునందును నెల్లపుడు ప్రకటితుడవగుము. ఇట భౌతికాగ్నియు గ్రహింప యోగ్యమగును. (వయంత్వే) ఓ జగదీశ్వర! మేము పూర్వోక్త రీతితో నిన్ను ప్రకాశింపజేయుచు, గౌరవించుచు నీ శరీరముతో (పుషేమ) బలపడుదుముగాక! అట్లే భౌతికాగ్నినికూడ ప్రజ్వలింపజేసి పుష్టిని బొందుదుము. ౩

సం॥ "ప్రాతః ప్రాతర్ గృహపతిర్నో అగ్నిః సాయం సాయం సౌమనస్యదాతా.
వసోర్ వసోర్ వసుదాన ఏధీంధానా స్త్వా శతహిమా ఋధేమ" ౪
అథర్వ. కాం. ౧౬. అను. ౭. సూ. ౫౫. మం. ౪.

(ప్రాతః ప్రాతర్ గృహపతిర్నో) అస్యార్థః పూర్వవద్ విజ్ఞేయః. అత్ర విశేషస్త్వయమ్. ఏవమగ్నిహోత్ర మీశ్వరోపాసనంచ కుర్వంతః సంతః (శతహిమాః) శతం హిమా హేమంతర్తవో గచ్ఛంతియేషు సంవత్సరేషుతే శతహిమా యావత్స్యస్తావత్ (ఋధేమ) వర్ధేమహి. ఏవం కృతేన కర్మణా నోఽస్మాకం కదాచి ద్దానిర్ నభవేది తీచ్ఛామః. ౪

తె॥ ((ప్రాతఃప్రాతః) ఈ మంత్రార్థము పూర్వమంత్రార్థమునకు సమానమే. కాని యిందొకింత విశేషమున్నది. అగ్నిహోత్రము, ఈశ్వరోపాసనము చేయుచు మనము, (శతహిమాః) నూరు హేమంత ఋతువులు గడచి పోవునంత వరకు నూరు సంవత్సరములవరకు ధనాది పదార్థములతో (ఋధేమ) వృద్ధి నొందుదుముగాక! మేమెనర్చు యీ కర్మమువలన మాకు హాని కలుగ కుండుగాక! ఇదియే మా ప్రార్థన. ౪

సం॥ "అగ్నిహోత్ర కరణార్థం తామ్రస్య మృత్తికాయా వైకాం వేదిం సంపాద్య. కాష్ఠస్య రజత సువర్ణయోర్వా చమస మాజ్యస్థాలీం చ సంగృహ్య, తత్ర వేద్యాం పలాశామ్రాది సమిధః సంస్థాప్యాగ్నిం ప్రజ్వాల్య, తత్ర పూర్వోక్త ద్రవస్య ప్రాతఃసాయంకాలయోః ప్రాతరేవవా-ఉక్త మంత్రైః నిత్యం హోమం కుర్యాత్.

తె॥ అగ్నిహోత్ర మెనర్చుటకు రాగితోకాని, మట్టితో కాని అగ్నికుండమును సిద్ధము చేసికొనవలెను. కొయ్య, వెండి, సువర్ణములలో దేనితోనైనను నగ్నిలో ఘృతాది పదార్థములను వేయుటకు దగిన గరిటె మున్నగు పాత్రలను నిర్మించుకొనవలెను. అగ్నిని ప్రజ్వలింప జేయుటకుగాను మామిడి, రాగి, మోదుగ మున్నగు వృక్షముల పుల్లలు-సమిధలు-సంపాదించుకొనవలెను. ఈ పదార్థముల నన్నింటిని సంపాదించుకొని విధిపూర్వకముగ ప్రాతఃసాయంకాలములు రెండువేళలలో కానీ, ప్రాతఃకాలము నందే రెండువేళలకు సంబంధించిన విధి పూర్ణముగ గాని నిత్యము చేయవలెను.

★

అథాగ్ని హోత్రే హోమ కరణ మంత్రాః

—****—

సం॥ "సూర్యో జ్యోతిర్ జ్యోతిః సూర్యః స్వాహా." ౧

"సూర్యోవర్చో జ్యోతిర్ వర్చః స్వాహా." ౨

"జ్యోతిః సూర్యః సూర్యో జ్యోతిః స్వాహా." ౩

"సజూర్ దేవేన సవిత్రా సజూరుషసేంద్రవత్యా
జుషాణః సూర్యోవేతు స్వాహా." ౪

ఇతి ప్రాతఃకాల మంత్రాః:—

"అగ్నిర్ జ్యోతిర్ జ్యోతిరగ్నిః స్వాహా." ౧

"అగ్నిర్వర్చో జ్యోతిర్వర్చః స్వాహా." ౨

"అగ్నిర్ జ్యోతి" రితి మంత్రం మనసోచ్చార్య తృతీయా ఆహుతిర్దేయా ౩

"సజూర్ దేవేన సవిత్రా సజూరాత్రేంద్రవత్యా
జుషాణో అగ్నిర్వేతు స్వాహా." ౪ య. ౩-౯-౧౦.

ఇతి సాయంకాలమంత్రాః:—

(సూర్యో....) యశ్చరాచరాత్మా, జ్యోతిషాం ప్రకాశకానాం జ్యోతిః ప్రకాశకః, సూర్యః సర్వప్రాణః పరమేశ్వరోఽస్తి. తస్మై స్వాహాఽర్ధాత్ తదాజ్ఞా పాలనేన సర్వజగదుపకారాయైకాహుతిం దద్మః." ౧

(సూర్యోవ....) యో వర్చః సర్వవిదాం జోతిషాం జ్ఞానవతాం జీవానాం, వర్యోఽంతర్యామితయా సత్యోపదేష్టా సర్వాత్మా సూర్యః పరమేశ్వరోఽస్తి తస్మై." ౨

(జ్యోతిః సూ....) యః స్వయంప్రకాశః సర్వజగత్ప్రకాశకః సూర్యో జగదీశ్వరోస్తి తస్మై. ౩

(సజూ....) యో దేవేన ద్యోతకేన సవిత్రా సూర్యలోకేన జీవేన చ సహ, తథా (ఇంద్రవత్యా) సూర్య ప్రకాశవత్యోషసా అథవా జీవవత్యా మానస వృత్త్యా (సజూః) సహ వర్తమానః పరమేశ్వరోఽస్తి సః (జుషాణః) సంప్రీత్యా వర్తమానః సన్ (సూర్యః) సర్వాత్మా కృపాకటాక్షేణాస్మాన్ వేతు విద్యాది సద్గుణేషు జాతవిజ్ఞానాన్ కరోతు తస్మై. ౪

"ఇమాశ్చతస్ర ఆహుతీః ప్రాతరగ్నిహోత్రే కుర్వంతి."

అథ సాయంకాలాహుతయః :—

(అగ్నిర్ జ్యోతిః....) యో జ్ఞాన స్వరూపో, జ్యోతిషాం జ్యోతిరగ్నిః పరమేశ్వరోఽస్తి తస్మై. ౧

(అగ్నిర్ వరో....) యః పూర్వోక్తోఽగ్నిః పరమేశ్వరోఽస్తి తస్మై. ౨

అగ్నిర్ జ్యోతిః-ఇత్యనేనైవ తృతీయాహుతిర్దేయా. తదర్థశ్చ పూర్వవత్ ౩

(సజూర్దే) యః పూర్వోక్తేన దేవేన సవిత్రా సహ పరమేశ్వరః సజూరస్తిః యశ్చేంద్రవత్యా వాయుచంద్రవత్యా రాత్ర్యా సహ వర్తతే సోఽగ్నిః (ఋషాణః) సంప్రీతోఽస్మాన్ వేతు నిత్యానంద మోక్షసుఖాయ స్వకృపయా కామయతు, తస్మై జగదీశ్వరాయ స్వాహేతి పూర్వవత్. ౪

ఏతాభిః సాయంకాలేఽగ్నిహోత్రిణో జుహ్వతి. ఏకస్మిన్ కాలే సర్వాభిర్వా.

తె॥ (సూర్యోజ్యో...) చరాచరముల కాత్మయు, ప్రకాశ స్వరూపుడు, సూర్యాది ప్రకాశక లోకములకును ప్రకాశకుడు, నెల్లరకు ప్రాణమునగు పరమేశ్వరుని కొఱకు మేము హోమము చేయుచున్నాము. అతని యాజ్ఞను పాలించుటమూలమున సమస్త జగత్తునకు నుపకారము చేయుట కొక యాహుతి నిచ్చుచున్నాము. ౧

(సూర్యో వరో) సూర్యుడు-పరమేశ్వరుడు మనకన్ని విద్యల నొసంగువాడు; మన ద్వారమున వానిని ప్రచారము చేయించువాడును. అతని యనుగ్రహమున మన మగ్ని హోత్రము చేయుచున్నాము. ౨

(జ్యోతిః సూర్యః) స్వయం ప్రకాశ మానుడు, సర్వజగత్ ప్రకాశకుడు నగు సూర్యుని పరమేశ్వరుని కొఱకు మనము అగ్నిహోత్రము చేయుచున్నాము. ౩

(సజూర్ దేవేన) ప్రకాశకమగు సూర్యలోకముతోను, జీవునితోను, (ఇంద్రవత్యా) సూర్యప్రకాశముగల యుషస్సుతోను, లేక జీవయుక్త మానసవృత్తితోను వర్తించువాడును, (ఋషాణః) ప్రీతితో వర్తించువాడును (సూర్యః) సర్వాత్ముడునగు పరమేశ్వరుడు కృపతో మనలను విద్యాది గుణయుక్తుల నొనర్చుగాక! ఆ ప్రభువు కొఱకే అగ్నిహోత్రము చేయుచున్నాము. ౪

అగ్నిహోత్రులు ప్రాతఃకాలమున నీ నాలుగాహుతులతో హోమము చేయుదురు.

సాయంకాలాహుతులు :-(అగ్నిర్ జ్యో)అగ్ని -ప్రజ్యోతిః స్వరూపుడగు పరమేశ్వరుని యాజ్ఞవలన మేము పరోపకారము నిమిత్తము హోమము చేయుచున్నాము. [పరమేశ్వరునిచే రచియింపబడిన యీ భౌతికాగ్ని, తనలో నాహుతి చేయబడిన ద్రవ్యములను సూక్ష్మరూపమునమార్చి వాయువునందును, వృష్టి జలమునందునుజేర్చి వాయువును, జలమును శుద్ధముచేయును. అందువలన ప్రాణులకు సుఖము, ఆరోగ్యము చేకూర్చును.]

(అగ్నిర్ వర్చో) అగ్ని - పరమేశ్వరుడు, వర్చః = సర్వనిద్యలనొసంగు వాడు. భౌతికాగ్ని ఆరోగ్యమును, బుద్ధని వర్ధిల్ల జేయును. కావున మేము పరమేశ్వరుని హోమముద్వారమున నుపాసింతుము. ౨

మౌనియై - మొదటి మంత్రమునే మనస్సున నుచ్చరించి మూడవ యాహుతినొసంగవలెను. మంత్రార్థము పూర్వము వ్రాసియున్నాము. ౩

(సజూర్ దేవేన) సూర్యాది లోకములందు వ్యాపకుడైయున్న పరమేశ్వరుడు, వాయువు మూలమున రాత్రి కాలమున ప్రపంచమునకు పరమ హితము నొనర్చుచు, కృపతో మమ్ములను నిత్యానందమగు మోక్షము కొఱకు ఉత్సాహయుక్తుల నొనర్చుగాక ! ఆ జగదీశ్వరుని ప్రీత్యర్థము హోమము చేయుచున్నాము. ౪

సం॥ అథోభయోః కాలయో రగ్నిహోత్రే హోమకరణార్థాః సమాన మంత్రాః

"ఓం భూరగ్నయే ప్రాణాయ స్వాహా." ౧

"ఓం భువర్ వాయవేఽపానాయ స్వాహా." ౨

"ఓం స్వరాదిత్యాయ వ్యానాయ స్వాహా." ౩

"ఓం భూర్భువః స్వరగ్నివాయ్వాదిత్యేభ్యః ప్రాణాపానవ్యానేభ్యః స్వాహా." ౪

"ఓం మాపోజ్యోతీరసోఽమృతం బ్రహ్మ భూర్ భువః స్వరోంస్వాహా." ౫

"ఓం సర్వం వై పూర్ణగం స్వాహా." ౬

ఇతి సర్వే మంత్రా నైత్తిరీయోపనిషదాశయే నైకీకృతాః :—

ఏషు మంత్రేషు భూరిత్యాదీని సర్వాణీశ్వరస్య నా మాన్యేవ వేద్యాని. ఏషా మర్థా గాయత్ర్యర్థే ద్రష్టవ్యాః.

(సర్వం వై) హే జగదీశ్వర ! యదిహాస్మాభిః పరోపకారార్థం కర్మ క్రియతే తద్భవత్ కృపయాఽలం భవత్వితి హేతో రేతత్కర్మ తుభ్యం సమర్ప్యతే.

తథైతరేయ బ్రాహ్మణే పంచమపంచికాయా మేకత్రింశత్తమాయాం ఖండికాయాం చ సాయం ప్రాతరగ్నిహోత్రమంత్రా భూర్భువః స్వరోమిత్యాదయో దర్శితాః.

అగ్నయే పరమేశ్వరాయ, జలవాయు శుద్ధికరణాయచ, హోత్రంహవనం, దానంయస్మిన్ కర్మణి క్రియతే తదగ్నిహోత్రమ్. ఈశ్వరాజ్ఞా పాలనార్థంవా. సుగంధి పుష్టిమిష్టబుద్ధి వృద్ధి శౌర్యధైర్యబలరోగనాశకరైర్ గుణైర్ యుక్తానాం ద్రవ్యాణాం హోమకరణేన వాయు వృష్టిజలయోః శుద్ధ్యా పృథివీస్థ పదార్థానాం సర్వేషాం శుద్ధవాయు జలయోగాత్ సర్వేషాం జీవానాం పరమ సుఖం భవత్యేవ-అత స్తత్కర్మక ర్తృణాం జనానాం తదుపకారేణాత్యంతసుఖ మీశ్వరానుగ్రహశ్చ భవత్యేతదాద్యర్థమగ్నిహోత్రకరణమ్.

తె॥ ఇట్లు ఐతరేయ బ్రాహ్మణమున నైదవపంచికలో ముప్పదియొకటవ కండికలో ప్రాతఃసాయంకాలీన "భూర్భువఃస్వర్ఓమ్" మున్నగు హోమ మంత్రములు వర్ణింపబడినవి. పై మంత్రములలోని 'భూఃభువఃస్వః' మున్నగు పదము లీశ్వరునకు నామములని యెరుగునది. గాయత్రి మంత్రార్థమున నివి వివరింప బడినవి (సర్వంవై పూ) ఓజగదీశ్వర ! పరోపకారముకొఱకు మే మొనర్చు నీ యగ్నిహోత్ర కర్మము నీ కృపవలన పూర్ణమగుగాక ! అందులకై యీ కర్మమును నీకు సమర్పించుచున్నాము.

ఇట్లు ప్రాతఃసాయంకాలములందు పై మంత్రములతో సంధ్యోపాసనకు తదుపరి హోమముచేయవలెను. అధికముగా నాహుతుల నీయదలచు వారు గాయత్రీ మంత్రమునకు చివర స్వాహా పదముచేర్చి హోమముచేయ వచ్చును.

అగ్ని-పరమేశ్వరుని కొఅకును, జలవాయు శుద్ధికొఅకును, ఈశ్వరుని యాజ్ఞాపాలనము కొఅకును. హోత్రము-హవనము-దానము ఏకర్మమున జేయబడునో యాకర్మము అగ్ని హోత్ర మనబడును.

కుంకుమ పువ్వు, కస్తూరి మున్నగు సుగంధవస్తువులు, ఘృతము, దుగ్ధము మున్నగు పౌషక పదార్థములు, చక్కెర మున్నగు తీపిగలవస్తువులు, బుద్ధిని బలమును, ధైర్యమును పెంచువస్తువులు, రోగనాశకవస్తువులు హోమము చేయుటవలన-అగ్నియందా హుతిగా వేయుటవలన-వాయువు వృష్టిజలము శుద్ధమగును. అందువలన పార్థివపదార్థములన్నియు నుత్తమములగును. కాగా సర్వజీవులకు పరమసుఖము కల్గును. కావున నగ్నిహోత్రము చేయువారికును పరుల కుపకారము జేసినందున మిక్కిలి సుఖము ప్రాప్తించును ఈశ్వరుడు వారి ననుగ్రహించును. ఉపర్యుక్త లాభములకొఅకగ్నిహోత్రము తప్పక చేయవలెను.

అథ తృతీయః పితృయజ్ఞః

—****—

సం॥ తస్య ద్వౌ భేదౌస్తః; ఏకస్తర్పణాఖ్యో, ద్వితీయః శ్రాద్ధాఖ్యశ్చ-తత్ర యేన కర్మణా విదుషో దేవాన్, ఋషీన్, పితౄంశ్చ తర్పయంతి సుఖయంతి తత్ తర్పణమ్. తథా యత్తేషాం శ్రద్ధయా సేవనం క్రియతే తచ్ఛ్రాద్ధం వేది తవ్యమ్. తత్ర విద్వత్సు విద్యమానేష్వేతత్కర్మ సంఘట్యతే. నైవమ్మృతకేషు. కుతః? తేషాం ప్రాప్త్యభావేన సేవనాశక్యత్వాత్, తదర్థకృత కర్మణః ప్రాప్త్యభావ ఇతి వ్యర్థతాపత్తేశ్చ. తస్మాద్ విద్యమానాభిప్రాయేణైతత్ కర్మోపదిశ్యతే. సేవ్యసేవక సన్నికర్షాత్ సర్వమేతత్ కర్తుం శక్యత ఇతి. తత్ర సత్కర్తవ్యా త్రయః సంతి. దేవాః, ఋషయః పితరశ్చ.

(౧) తత్రదేవేషు ప్రమాణమ్:—

"పునంతు మాదేవజనాః పునంతుమనసాధియః.
పునంతు విశ్వాభూతాని జాతవేదః పునీహిమా" ౧

య. అ. ౧౯. మం. ౫౯.

ద్వయం వా ఇదం న తృతీయమస్తి. సత్యం చైవానృతంచ; సత్యమేవ దేవా అనృతం మనుష్యాః, ఇదమహ మనృతాత్ సత్యముపైమీతి తన్ మనుష్యేభ్యో దేవానుపేతి. సవై సత్యమేవ వదేత్. ఏతద్ధవై దేవా వ్రతం చరంతి యత్ సత్యమ్. తస్మాత్తే యశో, యశోహభవతి యఏవం విద్వాన్ సత్యం వదతి. ౨

శ. ౧-౧-౧-౪-౩.

"విద్వాగ్ంసో హి దేవాః." ౩

శత. ౩-౭-౩-౧౦.

(జాతవేదః) హేపరమేశ్వర! (మా) మాం పునీహ సర్వథా పవిత్రంకురు భవన్నిష్ఠా, భవదాజ్ఞాపాలినో (దేవజనాః) విద్వాంసః, శ్రేష్ఠా జ్ఞానినో, విద్యాదానేన (మా) మాం (పునంతు) పవిత్రం కుర్వంతు. (పునంతుమనసా) భవద్దత్త విజ్ఞానేన భవద్విషయక ధ్యానేన వాఒస్మాకం బుద్ధయః పునంతు పవిత్రా భవంతు. తథా, (పునంతువిశ్వాభూతాని) విశ్వాని సర్వాణి సంసార స్థాని భూతాని భూతాని పునంతు భవత్ కృపయా సుఖానందయుక్తాని పవిత్రాణి భవంతు. ౧

(ద్వయం వా) మనుష్యాణాం ద్వాభ్యాం లక్షణాభ్యాం ద్వే ఏవ సంజ్ఞే భవతః. దేవో మనుష్యశ్చేతి. తత్ర 'సత్యం చైవానృతంచ' కారణేస్తః. (సత్యమేవ) యత్ సత్యవచనం, సత్యమానం, సత్యకర్మతదేవ దేవా ఆశ్రయంతి. తథైవ అనృతవచన మనృతమాన మనృతం కర్మచేతి మనుష్యాశ్చేతి. అత ఏవ యోఽనృతం త్యక్త్వా సత్యముపైతి స దేవః పరిగణ్యతే. యశ్చ సత్యం త్యక్త్వాఽనృతముపైతి స మనుష్యశ్చ. అతః సత్యమేవ సర్వదా వదేన్మనుష్యేత కుర్యాచ్చ. యః సత్యవ్రతో దేవోఽస్తి స ఏవ యశస్వినాం మధ్యే యశస్వీ భవతి; తద్విపరీతో మనుష్యశ్చ. ౨

తస్మాదత్ర విద్వాంస ఏవ దేవాః సంతి. ౩

తె॥ పితృయజ్ఞము:

పితృయజ్ఞమున రెండు భేదములున్నవి.

౧. పితృతర్పణము, ౨. పితృశ్రాద్ధము. విద్వద్రూపులగు దేవతలు, పితరులు, ఋషులు మున్నగువారు సుఖపడునట్లు చేయు కర్మమునకు తర్పణమనిపేరు. వారికి శ్రద్ధతో జేయు సేవ శ్రాద్ధమనబడును. ఈ తర్పణము, శ్రాద్ధము జీవితులై ప్రత్యక్షములగు వ్యక్తులందే ఘటిల్లును; కాని మృతినొందిన వారియెడ నీ కర్మములు ఆచరణీయములు కావు. కారణమేమన: మృతవ్యక్తులు ప్రత్యక్షులుకారు. కావున వారికి సేవ చేయుట సంభవముకాదు. వారికేదేని వస్తు వీయదలచినను చేరనేరదు. అందువలన జీవించియుండువారికి శ్రద్ధాపూర్వకముగ సేవచేసి, వారిని సుఖపెట్టుటయే శ్రాద్ధ తర్పణములని వేదశాస్త్రములందు వర్ణింపబడినది. సేవింపబడువారు, సేవించువారు నిరువురు ప్రత్యక్షమైనపుడే యిట్టి కర్మములు జరుపనగును. తర్పణాదులచే సత్కరింపదగిన వ్యక్తులు మువ్విధములుగా నున్నారు. దేవతలు, ఋషులు, పితరులును.

(౧) దేవతల విషయమున ప్రమాణము.

(పునంతు) ఓజాతవేద! పరమేశ్వర! నీవు నన్ను న్నిరీతులను పవిత్రుం జేయుము. నిన్ను పాసించువారు, నీ యాజ్ఞలను పాలించువారు, విద్వాంసులు జ్ఞానులునగు పురుషులు నన్ను విద్యాదానముతో పవిత్రుం జేయుదురుగాక! నీ వొసంగిన విశేషజ్ఞానముతోను, నీ ధ్యానముతోను మా బుద్ధులు పవిత్రములగుగాక! (పునంతు విశ్వాభూతాని.) ప్రాపంచిక జీవులు, నీ కృపచే పవిత్రులై యానందమున నుందురుగాక!

(ద్వయం వా) మానవులు రెండులక్షణములు కారణములుగ రెండు విధములుగ జెప్పబడుదురు. ౧. దేవతలు. ౨. మనుష్యులు, ఈ భేదమునకు కారణము సత్యము, అసత్యమును. (సత్యమేవ) సత్యము జెప్పుట. సత్యము నంగీకరించుట, సత్యము నాచరించుట దేవతలకు లక్షణము. అనృతము చెప్పుచు, అనృతము నంగీకరించుచు, ననృత మాచరించువారు మనుష్యులు. కావున నసత్యమును విడిచి సత్యమును గ్రహించుటవలన మనుష్యుడు దేవత యనబడును. అందువలన నెల్లరు నసత్యమును విడిచి నత్యమును గ్రహించు టయే యుచితము. బుద్ధిమంతు లందువలననే సత్యమును వ్రతముగా గ్రహించి దేవతలనబడు కీర్తిమంతులలో కీర్తిమంతులగుదురు. ఆనందమున నుందురు. దీనికి విపరీతముగ నసత్యవ్రతులు దుఃఖముల ననుభవించు చుందురు. ౨

కావున సత్యధారణ మొనర్చిన విద్వాంసులే దేవతలనబడుదురు. ౩

సం॥ (౨) అథర్షి ప్రమాణమ్ :—

"తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ పురుషంజాత మగ్రతః.
తేన దేవా అయజంత సాధ్యా ఋషయశ్చయే" ౧ య. ౩౧-౯.

"అథ యదేవానబ్రువీత, తేనర్షిభ్య ఋణం జాయతే
తద్భ్యోభ్య ఏతత్ కరోమ్మృషీణాం నిధిగోప ఇతి హ్యనూచాన మాహుః" ౨
శత. ౧-౭-౨-౩.

"అథార్షేయం ప్రవృణీతే ; ఋషిభ్యశ్చైవైన మేతద్దేవేభ్యశ్చ నివేదయత్య
యం మహావీర్యో యో యజ్ఞం ప్రాపదితి. తస్మాదార్షేయం ప్రవృణీతే" ౩
శత. ౧-౪-౨-౩.

తం యజ్ఞమితి సృష్టివిద్యా విషయే వ్యాఖ్యాతః (అథ యదేవా) అథేత్యనం తరం సర్వవిద్యాం పఠిత్వా యదనువచన మధ్యాపన కర్మానుష్ఠానమస్తి తదృషి కృత్యం విజ్ఞాయతే. తేనాధ్యయనాధ్యాపన కర్మణైవర్షయః సేవనీయా జాయంతే. యత్తేషాం ప్రియమాచరంతి తదేతత్తేభ్యః సేవాకర్తృభ్య ఏవ సుఖకారీ భవతి. యః సర్వవిద్యా విద్భూత్వాఽధ్యాపయతి తమేవా నూచాన మృషి మాహుః. ౨

(అథార్షేయం ప్రవృ) యో మనుష్యః పాఠవంకర్మ ప్రవృణీతే తదార్షే యం కర్మ కథ్యతే. య ఋషిభ్యో దేవేభ్యో విద్యార్థిభ్యశ్చ ప్రియంవస్తు

నివేదయిత్వా నిత్యం విద్యా మధీతే స విద్వాన్ మహాపీర్యో భూత్వా యజ్ఞం విజ్ఞానాఖ్యం (ప్రాపద్) ప్రాప్నోతి. తస్మాదిద మార్షేయం కర్మ సర్వైర్ మనుష్యైః స్వీకార్యమ్. ౩

తె॥ (అ) ఋషి విషయక ప్రమాణము:—

(తం యజ్ఞం) ఈ మంత్ర వ్యాఖ్యానము సృష్టివిద్యా విషయక ప్రకరణ మున ప్రాయబడినది. అటచూచునది.

(అథయదేవా) సర్వ విద్యలను చదువుట, చదివించుటయు ఋషికర్మ మగును. అందువలన మనుజులు ఋషులకు ఋణపడుదురు. ఋషులకు సేవ చేయుటవలన ఋషిఋణము తీరును. పఠన పాఠనమే ఋషుల సేవ యగును. కావున నిత్యము విద్యాదానము చేయుచు, విద్యనుగ్రహించుచు సేవ సేయుచు నుండువాడు సుఖమునుబొంది, యితరులకు సుఖము గలుగ జేయును. (నిధిగోప) ఈ వ్యవహారమే విద్య యనెడి నిధిని-కోశమును రక్షించుట యగును. ౨

(అథార్షేయంప్ర) విద్యలను గ్రహించి, యితరుల కవి గ్రహింపజేయు ఋషులకు దేవతలకు ప్రియములగు పదార్థములనిచ్చి పఠన పాఠనములతో సేవ నొనర్చు విద్వాంసుడు బహుపరాక్రమ యుక్తుడై విశేషజ్ఞానమును బొందును. మనుజుడు చేయు పాఠనకర్మము ఆర్ష మనబడును. ఈ యార్ష కర్మము అధ్యాపనము నెల్లరు స్వీకరింపవలెను. ౩

సం॥ (౩) అథ పితృషు ప్రమాణమ్:—

"ఊర్జం వహంతీ రమృతం ఘృతం పయః కీలాలం పరిస్రుతమ్.
స్వధాస్థ తర్పయత మే పితౄన్" ౧ య. ౩-౩౪.

(ఊర్జం వహంతీ) సర్వేమనుష్యాః సర్వాన్ ప్రత్యేవంజానీయు శ్చాజ్ఞాప యేయుః - (మే పితౄన్) మమపితృ పితామహాదీ నాచార్యాదీంశ్చ సర్వే యూయం తర్పయత, సేవయాప్రసన్నాన్ కురుతేతి తథా (స్వధాస్థ) సత్య విద్యాభక్తి స్వపదార్థ ధారిణో భవత. కేనకేన పదార్థేన తే సేవనీయా స్తానాహ (ఊర్జం) పరాక్రమం ప్రాపికాः సుగంధితాः ప్రియా హృద్యా అపః, (అమృతం) అమృతాత్మక మనేక విధఁరసం, (ఘృతం) ఆజ్యం, (పయః) దుగ్ధం, (కీలాలం) సంస్కారైः సంపాదిత మనేక విధమన్నం, (పరిస్రుతం) మాక్షికం మధుకారుపక్వం ఫలాదికం చ నివేద్య పితౄన్ ప్రసన్నాన్ కుర్యాత్. ౧

తె॥ (ఊర్జం వహంతీ) తండ్రికానీ, యజమానికానీ, తన పుత్ర పౌత్రులను, కళత్రమును, సేవకులు మున్నగువారి నిట్లాజ్ఞాపించునది. (తర్పయతమే) మాన్యులగు పితృపితామహాదులు, మాతృమాతామహ్యాదులు, ఆచార్యులు, ఇతర విద్వాంసులు. వయస్సునందును, జ్ఞానమునందును వృద్ధులైనవారు నెల్లరు మనకు గౌరవింపదగినవారు. మీరు వారికి (ఊర్జం...) పరాక్రమమును గలిగించు సుగంధితము ప్రియకరము, హృదయాకర్షకమునగు నుత్తమజలము (అమృతం) రోగనాశకములగు నమృతాత్మకములగు నానావిధరసములు, (ఘృతం) నేయి, (పయః) పాలు, (కీలాలం) భాగుగ సిద్ధము చేయబడిన యన్నము, (పరిస్రుతం) తేనె, ఉత్తమ ఫలరసములు మున్నగు పదార్థములతో నిత్యము సేవ జేయుడు. వారు ప్రసన్నులై మీకు సదా విద్యలొసంగుదురు. అందువలన మీరును నిత్యము ప్రసన్నముగా నుందురు. (స్వధాస్థ) సత్య విద్యను, భక్తిని, నిజపదార్థములను ధరించువారునై యుందురు. ఇట్లు విన్న వించుడు. ఓ పితరులార! మేమొసంగు నమృతాత్మక పదార్థముల ననుభవించి తృప్తులగుదురుగాక! మీ కనుకూలములగు పదార్థము లెయ్యవియో వానిని చేకూర్చునట్లు మమ్మాజ్ఞాపింపుడు. మనోవాక్కాయములతో మీకు సుఖము నొడగూర్ప సిద్ధముగా నున్నాము. మీకెట్టి దుఃఖము కలుగకుండుగాక! బాల్యమునందును, బ్రహ్మచర్యాశ్రమమునందును మీరు మమ్ములను సుఖపెట్టియున్నారు. అట్లే మేమును మీకు ప్రత్యుపకార మొనర్చి కృతజ్ఞులమై యుండుట మాకు కర్తవ్యము లేకున్న కృతఘ్నతాదోష గ్రస్తులమగుదుము. ౧

సం॥ "ఆయంతు నః పితరః సోమ్యాసోఽగ్నిష్వాత్తాః పథిభిర్ దేవయానైః
అస్మిన్ యజ్ఞే స్వధయా మదంతోఽధి బ్రువంతు తేఽవంత్వస్మాన్." ౨
య. ౧౯-౫౮.

యే (సోమ్యాసః) సోమగుణాః శాంతాః, సోమవల్ల్యాదిరస నిష్పాదనే చతురాః (అగ్నిష్వాత్తాః) అగ్నిః పరమేశ్వరోఽభ్యుదయాయ నుష్ఠుతయాఽఽత్తో గృహీతో యైస్తేఽగ్నిష్వాత్తాః తథా హోమకరణార్థం, శిల్పవిద్యా సిద్ధయే చ ఖాతికోఽగ్నిరాత్తో గృహీతోయైస్తే పితరో విజ్ఞానవంతః పాలకాః సంతి, (అయంతునః) తే అస్మత్ సమీప మాగచ్ఛంతు వయంచ తత్సామీప్యం నిత్యం గచ్ఛేయ (పథిభిర్దేవ) తాన్ విద్వన్ మార్గైర్ దృష్టిపథమాగతాన్ దృష్ట్వాఽభ్యుత్థాయ, హే పితరో భవంత ఆయంత్విత్యుక్త్వా ప్రీత్యాఽఽస

నాదికం నివేద్య నిత్యం సత్కుర్యామ. (అస్మిన్) హే పితరోఽస్మిన్ సత్కారరూపే యజ్ఞే (స్వధయా) అమృతరూపయా సేవయా (మదంతో) హర్షంతోఽస్తాన్ రక్షితారః సంతః సత్యవిద్యా మధిబ్రువంతు ఉపదిశంతు. ౨

తె॥ (ఆయంతునః) పితృశబ్దముచేత సర్వరక్షకులు, శ్రేష్ఠస్వభావులు, జ్ఞానులునగు వ్యక్తులు గ్రహింపబడుదురు. సుశిక్షణము, విద్యయును వీనివలన మనుష్యులకు రక్షణ లభించినట్లు మరి యేరీతివలనను లభింపదు. విద్వాంసులు మనుష్యులకు జ్ఞానచక్షువునిచ్చి, వారి యవిద్యాంధకారమును దొలగించి, రక్షింతురు. కావున వారిని పితరులందరు, అట్టివారిని సత్కరించుట ప్రతి మానవునకు ముఖ్యకర్తవ్యము. కావుననే యీశ్వరు డాజ్ఞాపించుచున్నాడు.

పితరులు-జ్ఞానులు-వచ్చినపుడు వారికెదురేగి భక్తితో 'రండు దయచేసి యీ యాసనముపై కూర్చుండుడు. ఈ జలమును గ్రహించుడు. దయచేసి మీకు భోజ్య పదార్థము లెయ్యవి కావలెనో తెలుపుడు. అని వారిని ప్రార్థనా పూర్వకముగ భక్తితో సత్కరింపవలెను. అటుపై వారి నిట్లు ప్రార్థింపవలెను. 'ఆర్య! ఉపదేశింపదగిన విషయములు మాకు ప్రీతితో దెలుపుడు. మేమును సత్యవిద్యలతోగూడిన వారమై మానవులకెల్లరకు పితరుల మనిపించుకొందుముగాక! ఇంతేకాక నిత్యమును భగవంతునిట్లు ప్రార్థింపవలెను. 'ఓ పరమేశ్వర! నీ యనుగ్రహమువలన (సోమ్యాసః) శాంత శీలురు, నెల్లరకు సుఖమునొడగూర్చువారు, సోమలత మున్నగు నోషధుల రసమును గ్రహించుటలో చతురులగు విద్వాంసులు, (అగ్నిష్వాత్తాః) నిజాభ్యుదయము కొఱకు అగ్నినామక పరమాత్మను, అగ్నిహోత్ర మొనర్చుటకు, శిల్పవిద్యల ప్రయోజనార్థము భౌతికాగ్నిని బాగుగ తెలిసికొని సేవించు జ్ఞానులు, సంఘరక్షకులునగు పితరులు (ఆయంతునః) మాకు లభింతురుగాక! మే మెల్లపుడు వారి సాన్నిధ్యమును సంపాదించుకొందుము గాక! (పథిభిర్ దేవ) విద్వాంసుల మార్గములందు నడుచు నా పితరులు మా గృహముల కరుదెంచుటజూచి, మేము వారి కభ్యుత్థాన మొనర్చి 'ఓ పితృగణములార! రండు. దయచేయుడు' అని వారిని ప్రార్థనా పూర్వకముగ నాసనాదుల నొసంగి సత్కరింతుముగాక!

(అస్మిన్ యజ్ఞే) మా ఱూ సత్కారాత్మక యజ్ఞమునం దాపితరులు విద్వాంసులు (స్వధయా) మాచే నొసంగఒడిన సత్కారముతో (మదంతః) ప్రసన్నులై (అస్మాన్ అవంతు) మమ్ములను రక్షింతురుగాక ! మరియు, (అస్మాన్ అధిబ్రువంతు) మాకు సత్యవిద్యల నుపదేశింతురుగాక !

ఇట్లే విద్యార్థులు సేవకులుకూడ తమ సమీపమున కరుదెంచిన పితరుల సభ్యుత్థానాదులతో సత్కరించి, నమస్కరించి, భక్తితో సేవింపవలెను. అట్లే విద్వాంసులు, జ్ఞానులును సత్యభాషణము, నిర్వైరత, దయ మున్నగు సద్గుణములతోగూడి తోటిమానవులను సన్మార్గముల నడుపవలెను. తామును నడుపవలెను. ఇట్లెల్లరు ఛలము, లోభము మున్నగు దుర్గుణములు వీడి పరుల కుపకారము చేయుటకు సత్యవ్యవహారములను జరుపుచుండవలెను. ౨

సం॥ "అత్ర పితరో మాదయధ్వం యథాభాగ మావృషాయధ్వమ్.
అమీ మదంత పితరో యథాభాగ మా వృషాయిషత" ౩

య. అ. ౨-౩౧.

(అత్రపితరో) హే పితరోఽత్రాస్యాం సభాయాం పాఠశాలాయాంవా అస్మాన్ విద్యావిజ్ఞానదానే నానందయుక్తాన్ కురుత. (యథాభాగం) భజనీయం స్వం స్వం విద్యారూపం భాగం (ఆవృషాయధ్వం) విద్వద్వత్ స్వీకృత్య (అమీ మదంత) అస్మిన్ సత్యోపదేశే విద్యాదాన కర్మణి హర్షేణ సదోత్సాహవంతో భవత. (యథాభాగమా) తథా యథా యోగ్యం సత్కారం ప్రాప్య శ్రేష్ఠాచారేణ ప్రసన్నాః సంతో విచరత. ౩

తే॥ (అత్ర పితరో) ఓ పితరులార ! మీరు మాకు సభయందు కాని, పాఠశాలయందుకాని విద్యా విజ్ఞానముల నొసంగి మమ్ముల నానందితులంజేయుడు, (యథాభాగమా) సేవింపదగు మీ మీ విద్యారూప భాగములను విద్వాంసులవలె స్వీకరించి (అమీమదంత పితరః) మీరిట విద్యాప్రచారమువలన నెల్లర నానందయుక్తులం జేయుడు. (యథా భాగమా) అట్లే మావలన యథాయోగ్య సత్కారములనుబొంది, మీరు ప్రసన్నులై మమ్ముల నానందింపజేయుడు. ౩

సం॥ "నమోవః పితరో రసాయ నమోవః పితరః శోషాయ నమోవః పితరో జీవాయ నమోవః పితరః స్వధాయై. నమోవః పితరో ఘోరాయ నమోవః

పితరో మన్యవే నమోవః పితరః పితరో నమోవో గృహాన్నః పితరో దత్త సతో వః పితరో దేష్మైతద్వః పితరో వాసః. ౪ య. ౨-౩౨.

(నమోవః) హేపితరః! రసాయ సోమలతాది రసవిజ్ఞానానందగ్రహణాయ, (నమోవః పితరః) శోషాయాగ్నివాయు విద్యాప్రాప్తయే, (నమో...జీవా) జీవనార్థం విద్యాజీవికాప్రాప్తయే, (నమో....స్వధా) మోక్షవిద్యా ప్రాప్తయే, (నమోవః) ఆపత్కాలనివారణాయ, (నమో....మన్యవే) దుష్టానాముపరి క్రోధధారణాయ, క్రోధస్యనివారణాయచ, (నమోవః పితరః) సర్వవిద్యా ప్రాప్తయే చ యుష్మభ్యం వారం వారం నమోఽస్తు. (గృహాన్నః) హే పితరో! గృహాన్ గృహసంబంధి వ్యవహారబోధాన్నోఽస్మభ్యం యూయం దత్త. (సతోవః) హేపితరో! యేఽస్మాక మధికారే విద్యమానాః పదార్థాః సంతి, తాన్ వయం వో యుష్మభ్యం (ద్వేష్మః) దద్మో; యతోవయం కదాచిద్ భవద్భ్యో విద్యాం ప్రాప్య క్షీణా న భవేమ. (ఏతద్వః పితరః) హే పితరోఽస్మాభిర్యద్వాసో వస్త్రాదికం వస్తు యుష్మభ్యం దీయతే ఏతద్ యూయం ప్రీత్యా గృహ్ణీత. ౫

తె॥ (నమోవః) ఓ పితరులార! మేము మీకు నమస్కరించుచున్నాము. మీ వలన మాకు విద్యానందము, ఓషధివిద్య, జలవిద్య ప్రాప్తించుగాక! అట్లే (నమోవః) ఓషధులను, జలమును శోషింపజేయునగ్ని వాయువులకు సంబంధించిన విద్యలప్రాప్తికొఱకు మేము మీకు నమస్కరింతుము. (నమో...జీవాయ) పితరులార! మీ సత్యశిక్షణ మూలమున మేము ప్రమాదములకు లోనుగాక జితేంద్రియులమై పూర్ణాయువు ననుభవింతుము గాక! ఇందులకై మేము మీకు నమస్కరించుచున్నాము. (నమో...స్వధాయై) విద్వాంసులార! అమృతరూప మోక్షవిద్యాప్రాప్తికొఱకు మేము మీకు నమస్కరించుచున్నాము. (నమో...ఘోరాయ) పితరులార! ఆపత్కాలమున నిర్వహించుటకుదగిన విద్యలను నేర్చు కోరికతో దుఃఖములను దాటుటకై మేము మీ సేవ జేయుచున్నాము. (నమో...మన్యవే) దుష్టజీవులను, దుష్టకర్మములను ద్వేషింపక, సత్పురుషులను, సత్కర్మములను ద్వేషించుటకు దగిన విద్యను నేర్వ మేము మీకు నమస్కరించు చున్నాము. (నమఃపితరః) గృహాశ్రమాది వ్యవహారములను నిర్వహించుటకు వలయు విద్యలను నేర్చుకొనుటకు మీకు మాటిమాటికి నమస్కరించు చున్నాము. (సతో వః) పితరులార! మీరు సర్వగుణములను, సర్వ సాంసారికసుఖములను నొసంగు

వారు కావున మేము మీకు నుత్తమ పదార్థముల నొసంగుచున్నాము. ప్రేమతో వీనిని గ్రహింపుడు. అట్లే ప్రతిష్ఠ కొఱకు నుత్తమోత్తమ వస్త్రము లను మీ కొసంగుదుము. వానిని ప్రేమతో ధరింపుడు. మీరు ప్రసన్నులై సర్వసుఖార్థము ప్రపంచమున సత్య విద్యలను ప్రచారమొనర్చుడు. ౪

సం॥ "ఆధత్తపితరోగర్భం కుమారం పుష్కరస్రజమ్ యథేహ పురుషోఽసత్" ౫
య. అ. ౨-౩౩.

(ఆధత్తపితరో) హేపితరో యూయం మనుష్యేషు విద్యాగర్భమాధత్త ధారయత. యథా విద్యాదానార్థం (పుష్కరస్రజం) పుష్పమాలాధికారిణం కుమారం బ్రహ్మచారిణం యూయం ధారయత. (యథేహ) యేనప్రకారేణ ఇహాస్మిన్ సంసారే విద్యాసు శిక్షాయుక్తః పురుషోఽసత్స్యాత్. యేన చ మనుష్యా ఉత్తమవిద్యోన్నతిర్ భవేత్తథైవ ప్రయతధ్వమ్. ౫

తె॥ (ఆధత్తపితరో) 'ఓ విద్యా ప్రదులగు పితరులార! విద్యాభ్యాసము కొఱకు పుష్పమాలను ధరించియున్న యీ బ్రహ్మచారిని తల్లిగర్భమును కాపాడు నట్లు రక్షించి యుత్తమవిద్య నొసంగుడు. ఇతడు విద్వాంసుడై శోభాయుక్తుడగు గాక! (యథేహ పురుషోఽసత్) ఈ ప్రపంచమున విద్యాది గుణముల మూలమున నుత్తమకీర్తి, సుఖము మనుజులకు లభించునట్లు ప్రసన్నులయిన మీ రాచరింతురుగాక! అని యిది పితరుల నుద్దేశించిన యీశ్వరాజ్ఞ కావున మానవులెల్లరు సదా యీ యజ్ఞను పాలింపవలెను.

సం॥ "యే సమానాః సమనసో జీవా జీవేషు మామకాః,
తేషాం శ్రీర్ మయికల్పతా మస్మింల్లోకే శతగ్ం సమాః" ౬
య. అ. ౧౯-౪౬.

(యే సమానాః) యే మామకా మదీయా ఆచార్యాదయః (జీవాః) విద్యమాన జీవనాః (సమనసః) ధర్మేశ్వర సర్వమనుష్యహితకరణైకనిష్ఠాః, (సమానాః) ధర్మేశ్వర సత్యవిద్యాది శుభగుణేషు సమానత్వేన వర్తమానాః (జీవేషు) ఉపదేశ్యేషు శిష్యేషు సత్యవిద్యాదానాయ ఛలాదిదోషరాహిత్యేన వర్తమానా విద్వాంసః సంతి (తేషాం) విదుషాం యా శ్రీః సత్యవిద్యాది గుణాఢ్యా శోభాస్తి (అస్మింల్లోకే శతం) సామయికీలక్ష్మీః శతవర్షపర్యంతం (కల్పతాం) స్థిరాభవతు, యతో వయం నిత్యం సుఖినః స్యామ. ౬

తె॥ (యే సమానాః) ఆచార్యులు మున్నగువారు (జీవాః) జీవించుచు, (సమనసః) ధర్మము, ఈశ్వరభక్తి సర్వలోకహితము చేయుట కుద్యుక్తులై యుందురు. (సమానాః) ధర్మము, ఈశ్వరుడు, సత్యవిద్యాది గుణములు ననువాని ప్రచారమున బాగుగ నాలోచించువారు. (జీవేషు) ఉపదేశించుటకు యోగ్యులై, శిష్యులకు సర్వవిద్యల నొసంగుటకు కపటము మున్నగు దోషములులేక ప్రేమించు విద్వాంసుల సత్యవిద్యాది శ్రేష్ఠగుణయుక్తమగు శోభయు, రాజ్యలక్ష్మియు నాకొఱకు (అస్మింల్లోకే శతంసమాః) నీ లోకమున నూరువత్సరముల వరకు స్థిరముగ నుండుగాక. అందువలన మేము నిత్యము సుఖము ననుభవించుచు పురుషార్థపరుల మగుదుముగాక! ౬

సం॥ "ఉదీరతామవర ఉత్పరాస ఉన్మధ్యమాः పితరः సోమ్యాసः.
అసుం య ఈయు రవృకా ఋతజ్ఞా స్తే నోఽవంతు పితరో హవేషు." ౭
యజు. ౧౯-౫౯

(ఉదీరతామవరే) యే పితరోఽవకృష్టగుణాः, (ఉత్పరాసः) ఉత్కృష్ట గుణాः, (ఉన్మధ్యమాः) మధ్యస్థగుణాः, (అవృకాः) అజాతశత్రవः, (ఋతజ్ఞాः) బ్రహ్మవిదో వేదవిదశ్చ, తే జ్ఞానినः పితరో, హవేషు దేయ గ్రాహ్యవ్యవహారేషు, విజ్ఞానదానేన (నోఽవంతు) అస్మాన్ సదా రక్షంతు. తథా. (అసుంయఈయుः) యేఽసుం ప్రాణమీయుः ప్రాప్నుయు రర్థాత్ ద్వాభ్యాం జన్మభ్యాం విద్వాంసో భూత్వా విద్యమాన జీవనాస్యు స్తఏవ సర్వైः సేవనీయాः, నైవ మృతాశ్చేతి. కుతः? తేషాం దేశాంతరప్రాప్త్యా సన్నికర్ష భావాత్తే సేవాగ్రహణేఽ సమర్థాः సేవితుమశక్యాశ్చ. ౭

తె॥ (ఉదీరతామవరే) కనిష్ఠగుణములుగలవారు (ఉత్పరాసः) ఉత్తమగుణములు కలవారు, (ఉన్మధ్యమాः) మధ్యములు, (పితరः సోమ్యాసः) చంద్రునివలె ప్రజలకానందము నొసంగువారు. (అవృకాः) శత్రురహితులై-సర్వ ప్రియులై-పక్షపాతమును విడి సత్యమార్గము ననుసరించువారు, (ఋతజ్ఞాः) బ్రహ్మవిదులు, వేదవిదులు, యథార్థ ధర్మమును సత్యవిద్యను నెరుంగు వారునగు (తే నోఽవంతు పితరో హవేషు) పితరులు, ఇచ్చి పుచ్చుకొనుట కర్హములగు వ్యవహారములలో మాతోనుండి, వారి విద్యలను నూ కొసంగి మమ్ములరక్షింతురుగాక! అట్లే (అసుం య ఈయుः) రెండు జన్మము [శారీరికజన్మ, విద్యాజన్మ]ల మూలమున విద్వాంసులై జీవించియుండు

పితరుల నెల్లరు సేవింపవలెను. మృత పితరులను సేవింపరాదు. కారణ మేమన: మృతులు దేశాంతర లోకాంతరవాసులగుటచే సేవను గ్రహింప జాలరు. వారికి సేవజేయుటకును వీలుండదు. ౭

సం॥ "అంగిరసో నః పితరో నవగ్వా అథర్వాణోభృగవః సోమ్యాసః.
తేషాం వయగ్ం సుమతౌ యజ్ఞియానా మపిభద్రే సౌమనసే స్యామ " ౮
య. ౧౯-౫౦.

(అంగిరసోనః) యేంఒగేఘు రసభూతస్య ప్రాణాఖ్యస్య పరమేశ్వరస్య జ్ఞాతారః, (నవగ్వాః) సర్వాసు విద్యాసూత్తమకర్మసు చ నవీనా గతయో యేషాం తే, (అథర్వాణః) అథర్వవేదవిదో ధనుర్వేద విదశ్చ (భృగవః) పరిపక్వజ్ఞానాః శుద్ధాః, (సోమ్యాసః) శాంతాః సంతి (తేషాం వయగ్ం సుమతౌ) వయం తేషాం యజ్ఞానాం (యజ్ఞియానాం) యజ్ఞాది సత్కర్మసు కుశలానాం. అపీతి నిశ్చయేన సుమతౌ విద్యాది శుభగుణగ్రహణే (భద్రే) కల్యాణకరే వ్యవహారే (సౌమనసే) యత్ర విద్యానందయుక్తం మనో భవతి తస్మిన్, (స్యామ) అర్థాద్ భవతాం సకాశా దుపదేశం గృహీత్వా ధర్మార్థ కామ మోక్షప్రాప్తా భవేమ. ౮

తె॥ (అంగిరసోనః) బ్రహ్మాండమున కంగభూతములగు పృథివ్యాదులకు రసభూత ప్రాణనామక పరమేశ్వరు నెరుగువారును, (నవగ్వాః) నవీన నవీన విద్యలను నుత్తమోత్తమ కర్మములను గ్రహించువారు, గ్రహింప జేయువారును (అథర్వాణః) అథర్వవేదమునందును, ధనుర్వేదమునందును చతురులును, దుష్టులగు శత్రువులను, దోషములను నివారించుటలో బ్రవీణులు, (భృగవః) పరిపక్వజ్ఞానులు, తేజస్వులు, (సోమ్యాసః) పరమేశ్వరుని యుపాసనవలనను, తమ విశేషగుణముల వలనను శాంతస్వరూపులు నగు, (పితరః) పితరులు-విద్వాంసులు గలరో (తేషాం యజ్ఞియానాం) యజ్ఞములుచేసి చేయింపగల వారి (సుమతౌ భద్రే సౌమనసే) కల్యాణకరమగు విద్యచే శుభకరము, భద్రతాయుక్తమునగు మనస్సునందు (వయమపి స్యామ) మేముకూడ స్థిరముగా నుండుముగాక ! వ్యావహారికములు, పారమార్థికమునగు సుఖ ములు పొందుదుముగాక ! ౮

సం॥ "యే సమానాః సమనసః పితరో యమరాజ్యే
తేషాం లోకః స్వధా నమో యజ్ఞేషు దేవేషు కల్పతామ్" ౯
య. అ. ౧౯-౬౪.

(యే సమానాః, సమనసః) అనయోరర్థ ఉక్తః (యే యమరాజ్యే) రాజసభాయాం న్యాయాధీశత్వేనాధి కృతాః (పితరః) విద్వాంసః సంతి, (తేషాం లోకః) యో న్యాయదర్శనం స్వధా అమృతాత్మకో లోకో భవతీతి, (యజ్ఞో) యశ్చ ప్రజాపాలనాఖ్యో రాజధర్మవ్యవహారో దేవేషు విద్వత్సు ప్రసిద్ధోఽస్తి సోఽస్మాకం మధ్యే (కల్పతాం) సమర్థతాం, ప్రసిద్ధో భవతు. యఏవం సత్యన్యాయకారిణాః సంతి; తేభ్యో (నమః) నమోస్తు. అర్థాద్ యే సత్యన్యాయాధీశాస్తే సదైవాస్మాకం మధ్యే తిష్ఠంతు. ౯

తె॥ (యే సమానాః) ఏ విద్వాంసులీ పరమేశ్వరుని రాజ్యమునందు సభాసదులు న్యాయాధీశులై న్యాయమును జెప్పువారును, (సమనసః పితరః) ప్రపంచమునకు హితము చేయుటలో సమానబుద్ధిగలిగినవారును, నగుదురో (తేషాం లోకః స్వధా) (ఎవరిదేశము సత్యన్యాయమునుబొంది సుఖించునదియు నగునో యట్టివారికి (నమ) మేము నమస్కరింతుము వారు పక్షపాతము చేయక సత్యవ్యవస్థలోనుండి తాముదృష్టాంత రూపమున మెలగుచు నితరులను తమ మార్గమున నడిపింతురు. (యజ్ఞోదేవేషు కల్పతామ్) సత్యధర్మయుక్త ప్రజాపాలన రూపమగు నీయశ్వమేధ యజ్ఞము పరమేశ్వరుని కృపవలన విద్వాంసులలో సత్యవ్యవస్థను వృద్ధిచేయుటకు సతతము సమర్థమ్ముగాక ! సత్యన్యాయాధీశులు మాలో నెల్లపుడు నుందురుగాక. ౯

సం॥ "యే నఃపూర్వే పితరః సోమ్యాసోఽ నూహిరే సోమపీథం వసిష్ఠాః.
తేభిర్యమః సగ్ం రరాణో హవీగ్ంష్యుశన్నుశద్భిఃప్రతికామమత్తు"
యు. ౧౬-౫౧.

(యే సోమ్యాసః) సోమవిద్యాసంపాదినః, (వసిష్ఠాః) సర్వవిద్యాద్యుత్తమగుణేష్వతిశయేన రమమాణాః, (సోమపీథం) సోమ విద్యారక్షణం (అనూహిరే) పూర్వం సర్వావిద్యాః పఠిత్వాఽధ్యాప్య తాంస్తా అనుప్రాపయంతి, తే (నఃపూర్వేపితరః) యేఽస్మాకం పూర్వేపితరః సంతి, (తేభిః) తైః (దిశద్భిః) పరమేశ్వరం ధర్మం చ కామయమానైః పితృభిః సహా, సహూగమేనైవ, (సగ్ం రరాణః) సత్యవిద్యాయాః సమ్యగ్ దానకర్తా (యమః) సత్యవిద్యావ్యవస్థాపకః పరమేశ్వరో విదితో భవతి కిం కుర్వన్? (హవీగ్ంషి) విజ్ఞానాదీన్యశన్ సర్వేభ్యో దాతుం కామయన్ సన్. అతః సర్వో జన ఏవమాచరన్ సన్ (ప్రతికామమత్తు) సర్వాన్ కామాన్ ప్రాప్నోతు. ౧౦

తె॥ (యే నః పూర్వే పితరః) ఏమా పూర్వపితరులు-తండ్రి, తాత, ఆచార్యులు మున్నగు శాంతాత్ములు, మరియు, (అనూహిరే సోమ పీథం వసిష్ఠాః) సోమపానము చేయుటకు చేయించుటకును సర్వవిద్యలందును రమించు చుండిరో (తేభి రుశద్భిర్ యమః సంరాణః) ఎవరు పరమేశ్వరుని, ధర్మమును కామించుచుండిరో యట్టి మహాత్ములతో సత్సంగము చేయుటవలన సత్య విద్యలను ప్రసాదించువాడును, యముడు-న్యాయకారియు, నంతర్యామి యునగు పరమేశ్వరుడు నిస్సందేహముగ తెలియబడును. (హవీగ్ంషి) ఆ ప్రభువెల్లరకు విజ్ఞానాది పదార్థముల నిచ్చువాడు. కావున నో మానవులార! ఇట్టి ధర్మాత్ములైన పురుషుల సాంగత్యమువలన మీరుకూడ నా పరమాత్ముని యానందము వలననే యాప్తకాములై తృప్తులగుదురుగాక! ౧౦

సం॥ "బర్హిషదః పితర ఊత్యర్వాగిమా వో హవ్యా చకృమా జుషధ్వమ్.
త ఆగతావసా శంత మేనాథా నః శం యోరరపో దధాత" ౧౧

య. ౧౯-౫౮.

(బర్హిషదః) యే బర్హిషి సరోత్తమే బ్రహ్మణి విద్యాయాం చ నిషణ్ణాస్తే (పితరః) విద్వాంసః, (అవసా శంత మేన) అతిశయేన కల్యాణ రూపేణరక్షణేన సహవర్తమానాః, (ఆగత) అస్మాకం సమీప మాగచ్ఛంతు. ఆగతాన్ తాన్ ప్రత్యేవం వయం బ్రూమహే-హే విద్వాంసః యూయమాగత్య (అర్వాక్) పశ్చాత్ (ఇమా) ఇమాని హవ్యాని గ్రాహ్యదేయాని వస్తూని (జుషధ్వం) సంప్రీత్యా సేవధ్వమ్. హే పితరః! వయం (ఊత్యా) భవద్రక్షణేన వో యుష్మాకం సేవాం (చకృమ) నిత్యం కుర్యామ. (అథానః శం) అథేతి సేవాపాప్తే రనంతరం, యూయం నోఽస్మాకం శంయోర్ విజ్ఞానరూపం సుఖం కింత్వవిద్యారూపం పాపం దూరీకృత్య (అరపః) నిష్పాపతాం దధాత. దధాత; యేన వయమపి నిష్పాపా భవేమేతి. ౧౧

తె॥ (బర్హిషదః పి) సరోత్తమమగు బ్రహ్మమునందును, సత్య విద్యయందును స్థితులగువారు మాకు కల్యాణరూపమగు రక్షణనిచ్చుటకు తత్పరులగుదురు గాక! మేము వారికి సేవజేయువారమగుదుముగాక! వారు మాకు ప్రీతి పూర్వకముగ విద్యలనునేర్పి మమ్ములను ప్రసన్నుల నొనర్తురుగాక. (త ఆగతావసా) ఓ పితరులార! మీరు మా సమీపమునకును. మేము మీ యంతికమునకును వచ్చినప్పుడు (ఇమా హవ్యా) మేమత్తమ పదార్థములతో మిమ్ములను సేవింపవలెనని యభిలషించుచున్నాము. మీరును మా యెసంగు

పదార్థములను ప్రేమతో గ్రహింపుడు, అన్నాది పదార్థముల నర్పించి మీకు సేవ సేయుదుము. మీరును (శాంత...) మాకు శుభము లొడగూర్చు గుణముల నుపదేశింపుడు. (అథానః శంయోః) మాచే సేవను బొందిన పిమ్మట విజ్ఞానరూప సుఖమును మాకొసంగుడు. (అరపః) మేము పాపులము కాకుండునట్టి విషయములను మాకునేర్పుడు ౧౧

సం॥ "ఆహం పితౄన్ త్సువిదత్రాం ౨. అవిత్సి నపాతం చ విక్రమణం చ విష్ణోః
బర్హిషదో యే స్వధయా సుతస్య భజంత పిత్వస్త ఇహాగమిష్ఠాః" ౧౩
య. ౧౯-౫౮.

(ఆహ పితౄన్ సువిదత్రాం) యే బర్హిషదః, స్వధయాఽన్నేన సుతస్య సోమవల్ల్యాదిభ్యో నిష్పాదితస్య రసస్య ప్రాశనం (భజంతే) సేవంతే. (పిత్వః) తత్పానంకృత్వా, (త ఇహాగ) అస్మిన్నస్మత్ సన్నిహితదేశే తే పితరః ఆగచ్ఛంతు. య ఈదృశాః పితరః సంతి, తాన్ విద్యాది శుభగుణానాం దాన కర్తృ నహం (ఆ అవిత్సి) ఆ సమంతాద్ వేద్మి. అత్రాత్మనే పద మిద భావశ్చవ్యత్యయేన. తాన్ విదిత్వా సంగమ్య చ, (విష్ణోః) సర్వత్ర వ్యాపకస్య పరమేశ్వరస్య (విక్రమణం చ) వివిధక్రమేణ జగద్రచనం తథా (న పాదంచ) న విద్యతేపాతో వినాశోయస్య తన్ మోక్షాఖ్యం పదంచవేద్మి; యత్ ప్రాప్య ముక్తానాం సవ్యః పాతో నవిద్యతే. తదేతచ్చ విదుషాం సంగేనైవ ప్రాప్తం భవతి. తస్మాత్ సర్వైర్ విదుషాం సమాగమః సదా కర్తవ్య ఇతి. ౧౩

తె॥ (ఆహం పితౄన్) పితరులు తమ యుత్తమ విద్య, ఉపదేశము మున్నగు వానితో సుఖమునిచ్చు వారని నే నెరుగుదును. (న పాతంచ విక్రమణం చ విష్ణోః) అంతట వ్యాపకుడైన పరమేశ్వరుని సృష్టిరచనను అతని నాశరహిత మోక్షపదమును (ఆ అవిత్సి) సరిగా నెరుగుదును. ముక్తులు దేనినిబొంది తిరిగి త్వరగా వెనుకకు రారో యదియే మోక్షపదము. (బర్హిషదో యే) అన్నమునుండియు, సోమలతాదులనుండియు తీసిన రసమును పానముసేయ పితరులను నే నెరుగుదును. (పిత్వః) ఆరసమును పానముచేసి యెల్లరకు హితమునొనర్చు నాపురుషులు మనకు నెల్లపుడు ప్రాప్తింతురు. గాక వారి వలన మనలో నిత్యము జ్ఞానము వర్ధిల్లుగాక! పితరుల సాంగత్యము వలననే మనకు జ్ఞానము పూర్ణముగ లభింపగలదు. కావున నెల్లరు జ్ఞానుల సాంగత్యము చేయవలెను. ౧౩

సం॥ "ఉపహూతాః పితరః సోమ్యాసో బర్హిష్యేషు నిధిషు ప్రియేషు
త ఆగమంతు త ఇహ శ్రువంత్వధి బ్రువంతు తేఽవంత్వస్మాన్" ౧౩
య. ౧౯-౫-౬.

(సోమ్యాసః) యే ప్రతిష్ఠాస్థాః పితరస్తే (బర్హిష్యేషు) ప్రకృష్టేషు (నిధిషు) ఉత్తమవస్తుస్థాపనార్హేషు (ప్రియేషు) ప్రీత్యుత్పాదకేషు ఆసనేషు (ఉపహూతాః) నిమంత్రితాః సంతః సీదంతు (ఆగమంతు) సత్కారం ప్రాప్యాస్మత్ సమీపం వారం వార మాగచ్ఛంతు (త ఇహ) త ఇహాగత్యాస్మత్ ప్రశ్నాన్ (శ్రువంతు) శృణ్వంతు, శ్రుత్వా తదుత్తరాణి (అధిబ్రువంతు) కథయంతు. ఏవం విద్యాదానేన వ్యవహారోపదేశేన చ (తేఽవంత్వస్మాన్) సదాఽస్మాన్ రక్షంతు. ౧౩

తె॥ (ఉపహూతాః పితరః) ప్రతిష్ఠగల పితరులను మన మాహ్వానింతుము. వారు మన కడకువచ్చి (బర్హిష్యేషు) ఉత్తమ (నిధిషు) వస్తువులుంచుటకు యోగ్యములగు (ప్రియేషు) ప్రీతినుత్పన్నము సేయదగు నాసనములపై గూర్చుండి, వినుటకింపైన బహుమూల్యములగు నుపదేశములు మనకిత్తురు గాక ! (త ఆగమంతు) ఆ పితరులువచ్చినపుడు వారిని 'రండు దయచేసి గూర్చుండుడు, ఈ యుత్తమాసనముల నలంకరింపుడు, అని సమ్మానింప వలెను. (ఇహ శ్రువంతు) ఇట మేమడుగు ప్రశ్నలను వినుడు. (అధిబ్రువంతు) ఆ ప్రశ్నలకు సమాధానము లొసగుడు. (తేఽవంత్వస్మాన్) మమ్ములను రక్షింతురుగాక !

సం॥ "అగ్నిష్వాత్తాః పితర ఏహగచ్ఛత సదః సదః సదత సుప్రణీతయః
అత్తా హవీగ్ంషి ప్రయతాని బర్హిష్యథా రయిగ్ం సర్వవీరం దధాతన" ౧౪
య. ౧౯-౫౯.

(అగ్నిష్వాత్తాః పితర ఏహగచ్ఛత) హే పూర్వోక్తా అగ్నిష్వాత్తాః పితరః అస్మత్ సన్నిధౌ ప్రీత్యా ఆగచ్ఛత ఆగత్య (సుప్రణీతయః) శోభనా ప్రకృష్టా నీతిర్యేషాం తే; ఏవం భూత్వా భవంతః పూజ్యాః సంతః (సదః సదః సదత) ప్రతిగృహం, ప్రతి సభాం చోపదేశార్థం స్థితిం భ్రమణంచ కురుత. (అత్తా హవీగ్ంషి) ప్రయత్నయుక్తాని కర్మాణి దేయయోగ్యాన్యుత్తమాన్నాని వా యూయం స్వీకురుత (బర్హిష్యథా) అథేత్యనంతరం. బర్హిషినదసి కృపేవా స్థిత్వా (రయిగ్ం సర్వవీరం) సర్వైర్వీరైర్ యుక్తం విద్యాధనం యూయం దధాతన. యతోఽస్మాసు బుద్ధి శరీర బలయుక్తా వీరాః స్థిరా భవేయుః, సత్యవిద్యాకోశశ్చ. ౧౪

తె॥ (అగ్నిష్వాత్తాః పితరఏవ) సర్వ విద్యానిపుణులగు నో పితరులార ! మి రుప దేశకులై మాయిండ్లకు సభలకునరచ్చి యుపదేశింపుడు. ఆ పితరులెట్టి వారై యుండవలెను? (సుప్రణీతయః) ఉత్తమ నీతితోను, గుణములతోను గూడినవారై, (బర్హిషి) సభలలోను, గృహములందు సత్యన్యాయ మొనర్చు వారై యుండవలెను. అట్లే (హవిః) వారు దానము చేయుటకును, గ్రహించుటకును యోగ్యమగు విద్యాదిగుణములను దానము చేయు వారును గ్రహించువారునై యుండవలెను. (రయిం సర్వవీరం దధాతన) వీరపురుషయుక్త సేనా ప్రాప్తి గలుగునట్టి యుత్తమ విద్యాది ధనమును గూర్చి యుపదేశించి మమ్ములను బలపరుచువారై యుండవలెను. అట్టి విద్వాంసులనుగూర్చి దేశ దేశములందింటింటికివెళ్ళి యెల్లరకు సత్యవిద్య నుపదేశింపుడు—అని యీశ్వరాదేశమును గలదు. ౧౪

సం॥ "యే అగ్నిష్వాత్తా యే అనగ్నిష్వాత్తా మధ్యేదివఃస్వధయా మాదయంతే. తేభ్యఃస్వరా డసునీతి మేతాం యథావశం తన్వం కల్పయాతి" ౧౫

య. ౧౯-౬౦.

(యే అగ్నిష్వాత్తాః) యే అగ్నివిద్యాయుక్తాః (అనగ్నిష్వాత్తాః) యే వాయుజల భూగర్భాది విద్యానిష్ఠాః, (మధ్యే దివః) ద్యోతనాత్మకస్య పరమేశ్వరస్య సద్విద్యాప్రకాశస్య చ మధ్యే (స్వధయా) అన్నవిద్యయా శరీర బుద్ధిబల ధారణేనచ (మాదయంతే) ఆనందితా భూత్వా, అస్మాన్ సర్వాన్ జనా నానందయంతి, (తేభ్యః) తేభ్యో విద్వద్భ్యో వయం నిత్యం సద్విద్యాం తథా (అసునీతిమేతాం) సత్యన్యాయయుక్తా మేతాం ప్రాణనీతిం చ గృహ్ణీయామ. (యథావశం) తే [విద్వాంసో వయం చ] విద్యావిజ్ఞాన ప్రాప్త్యా సర్వోపకారేషు నియమేషు స్వతంత్రాః, ప్రత్యేకప్రియేషు చ పరతంత్రా భవంతు యతః (స్వరాడ్) స్వయంరాజతే ప్రకాశతే, స్వాన్ రాజయతి ప్రకాశయతివా-స స్వరాట్ పరమేశ్వరః (తన్వం కల్పయాతి) తనుం విద్వచ్ఛరీర మస్మదర్థం కృపయా కల్పయతి, కల్పయతు నిష్పాదయతు. యతోఽస్మాకం మధ్యే బహవో విద్వాంసో భవేయుః ౧౫

తె॥ (యే అగ్నిష్వాత్తా యే అనగ్నిష్వాత్తాః) ఎవరు అగ్నివిద్య నెరుగుదురో యెవరు వాయుజల భూగర్భ శాస్త్రముల యందారితేరిన వారో (మధ్యేదివః స్వధయా మాదయంతే) ఎవరు దివము-విజ్ఞాన రూపుడగు పరమేశ్వరుని యందును, సద్విద్యా ప్రకాశమునందును—అన్నాదివిద్యల వలనను, శారీరక

బౌద్ధిక బలధారణలవలనను స్వయముగా సుఖములను బడయుచు నితరులకును సుఖముఖముల నొడగూర్తురో (తేభ్యః స్వరాడసునీతి మేతాం) అట్టి విద్వాంసులగు పితరుల హితముకొఱకు పరమేశ్వరుడు ప్రాణవిద్యను ప్రకటించును. అందువలన మేము ప్రార్థించుచున్నాము. (యథావశం తన్వం కల్పయాతి) "ఓ పరమేశ్వర! నీవు కృపతో వారి శరీరమును సతతము సుఖముగా నుండునట్లును, రోగగ్రస్తముకాక తేజోవంతమై యుండునటును అనుగ్రహింపుము. వారి మూలమున మాకు జ్ఞానము లభించునట్లును, మేము వారివలన, సత్యము, న్యాయముతోను గూడినవారమై సద్విద్యలను ప్రాణవిద్యను గ్రహించునట్లు కృపతో జూడుము! ౧౫

సం॥ "అగ్నిష్వాత్తా నృతుమతో హవామహే నారాశగ్ంసే సోమపీథం య ఆశుః
తేనో విప్రాసః సుహవా భవంతు వయగ్ం స్యామ పతయో రయీణామ్"

యజు. మం-౬౧.

(అగ్నిష్వాత్తాః) హే మనుష్యాః! యథావయం, ఋతు విద్యావతోఽర్థాద్ యథాసమయ ముద్యోగకారిణోఽగ్నిష్వాత్తాః పితరః సంతి తాన్, (హవామహే) ఆహ్వయామహే, తథైవ యుష్మాభిరపి తత్సేవనాయాహ్వానం నిత్యం కార్యమ్ (సోమపీథం య ఆశుః) యే సోమపాన మశ్నంతి. యేచ, (నారాశగ్ంసే) నరైః ప్రశస్యే – అనుష్ఠాతవ్యే కర్మణి కుశలాః సంతి, (తే నో విప్రాసః) తే విప్రా మేథావినో నోఽస్మాన్ (సుహవా) సుష్ఠుతయా గ్రహీతారో భవంతు. (సోమపీథం) యే సోమవిద్యాదాన గ్రహణాభ్యాం తృప్తాః ఏషాంసంగేన (వయగ్ం....రయీణామ్) సత్యవిద్యా చక్రవర్తి రాజ్య శ్రీణాం పతయః పాలకాః స్వామినో భవేమ. ౧౬

తె॥ (అగ్నిష్వాత్తా నృతుమతో) ఓ మనుష్యులార! మీరు అగ్నివిద్యను, సమయ విద్యను నెరిగిన పితరులను సేవింపుడు. వారినెల్లపుడు నాహ్వానింపుడు. వారి సాంగత్యముచేసి, సేవతో వారిని ప్రసన్నులం జేసి మీ విద్యల నభివృద్ధిజేసి కొనుడు. (నారాశగ్ంసే సోమపీథం య ఆశుః) మానవులు చేయదగు శ్రేష్ఠ కర్మముల నాచరించుటలో చతురులును, సోమలతాదులైన యోషధుల రసమును పానము చేయువారును (తేనోవిప్రాసః సుహవా) నగు విద్వాంసులు మాకు సత్యవిద్యలను ప్రీతితో గ్రహింపజేయుదురుగాక! (వయగ్ం స్యామ పతయో రయీణా) ఆ విద్యలమూలమున మేము చక్రవర్తిరాజ్య లక్ష్మి ప్రభృత్యుత్తమ పదార్థములను బొందుటకును, వానిని రక్షించుకొని యున్నతినందుటకును సమర్థుల మగుదుముగాక! అని ప్రార్థింపుడు.

సం॥ "యే చేహ పితరో యేచ నేహ యాంశ్చవిద్మయాం ఽ. ఉచనప్రవిద్మ
త్వం వేత్థ యతి తే జాత వేదః స్వధాభిర్ యజ్ఞగ్ం సుకృతం జుషస్వ" ౧౭
య. ఆ. ౧౯-౬౭.

(యే చేహ పితరో) యే పితరో విద్వాంస ఇహాస్మత్ సన్నిధౌ వర్తంతే, యేచేహాస్మత్ సమక్షే న సంత్యర్వాద్దేశాంతరే తిష్ఠంతి, (యాంశ్చవిద్మ) యాన్ వయంజానీమః, (యాం ఽ. ఉచన.) దూరదేశస్థిత్యా యాంశ్చవయం నజానీమస్తాన్సర్వాన్ (జాతవేదః) హే పరమేశ్వర! (త్వంవేత్థ) త్వం యథావజ్జానా స్యతో భవాన్ తేషామస్తాకం చ సంగం నిష్పాదయ (స్వధా) యోఽస్మాభిస్సుకృతః సమ్యగనుష్ఠితో యజ్ఞోఽస్తి, త్వం స్వధాభిరన్నాద్యాదిభిః సామగ్రీభిః సంపాదితం యజ్ఞం సదాజుషస్వ. సేవస్వ, యేనాస్తాక మభ్యుదయనిఃశ్రేయసకరం క్రియాకాండం సమ్యక్ సిద్ధ్యేత్. (యతితే) యే యావంతః పరోక్ష విద్యమానా విద్వాంసః సంతి తా నస్మాన్ప్రాపయ. ౧౭

తె॥ (యే చేహ పితరో) ఓ జాతవేద-పరమేశ్వర! యే పితరులు మాకు సమీపమునను, దూరమున నున్నారో, (యాంశ్చవిద్మ) యెవరిని మే మెరుగుదుమో, (యాం ఽ. ఉచనవిద్మ) యెవరిని మే మెరుగమో, (యతితే) ఇట్లు ప్రపంచమునందు ప్రత్యక్షముగ మే మెరిగినవారును, పరోక్షమున నుండుటచే మే మెరుగనివారు నెందరున్నారో, (త్వంవేత్థ) వారినందరను నీ వెరుగుదువు. కృపతో వారిసాంగత్యము మాకు గలుగు నట్లనుగ్రహింపుము. (స్వధాభిర్ యజ్ఞం సుకృతం) అన్నాద్యాది పదార్థములతో వ్యావహారికములు. పరమార్థరూపములునగు మాచే నొనరింపబడిన శ్రేష్ఠయజ్ఞమునను నీవు ధారణాదిశక్తులతో దయతో ననుగ్రహింపుము. అందువలన మేము అభ్యుదయనిఃశ్రేయసములను గలిగించు క్రియాకాండను సిద్ధముచేసికొనగలము. మాకు సర్వసుఖములు లభింపగలవు. ౧౭

సం॥ "ఇదం పితృభ్యో నమో అస్త్వద్య యే పూర్వాసో య ఉ పరాస ఈయుః
యే పార్థివే రజ స్యానిషత్తా యే వా నూనగ్ం సువృజానాసు విక్షు" ౧౮
య. ఆ. ౧౮-౬౮.

(ఇదం పితృభ్యః) యే పితరోఽద్యేదానీ మస్మత్ సమీపే అధ్యయనాద్యాపనే కర్మణి వర్తంతే, (పూర్వాసః) పూర్వమధీత్య విద్వాంసః సంతి, (యే పార్థివే రజసి) యే పృథివీ సంబంధి భూగర్భవిద్యాయాం (ఆనిషత్తాః) ఆస మంతాన్నిషణ్ణాః సంతి. (యే వా నూనగ్ం సు) యేచ సుష్ఠుబలయుక్తాసు

ప్రజాసు సభాధ్యక్షైః సభాసదో భూత్వా న్యాయాధీశత్వాదికర్మణేఽధికృతాః సంతి, తేచాస్మా నీయుః ప్రాప్నుయుః. ఇత్థం భూతేభ్యో పితృభ్యోఽస్మాక మిదం సతతం నమోఽస్తు. ౧౮

తె॥ (ఇదం పితృభ్యోన) మేము పితరులకు నమస్కరించుచున్నాము. (అద్య పూర్వాసో య ఉపరాస ఈయుః) వారు ముందు విద్వాంసులై తదుపరి మాకు విద్యాదానము చేయుదురు. లేక విరక్తులు సన్యాసులునై యంతట దిరుగుచు నుపదేశింతురు. (యే పార్థివే రజస్యానిషత్తాః) వారు భూగర్భాది విద్యలు, సూర్యాదిలోకవిజ్ఞానము గలిగి యుందురు. (యే వా మానగ్ం సు.) మరియు వారు నిశ్చయముగ బలయుక్త ప్రజలకు హితము సేయుట కుద్యుక్తులై యుందురు. ఉత్తమ సేనలయందు వారు చతురులు; కావున వారు న్యాయాధీశాది పదవులలో నధికృతులగుదురు. అట్టి వారి కెల్లరకు మేము నమస్కరింతుము. వారు మా యొన్నత్యమునకు దోడ్పడుదురు గాక! ౧౮

సం॥ "ఉశంతస్త్వా నిధీమహ్యుశంతః సమిధీమహి
ఉశన్నుశత ఆవహ పితౄన్ హవిషే అత్తవే" ౧౯ య. ౧౯-౭౦.

(ఉశంతస్త్వా) హే పరమేశ్వర! వయం త్వాం కామయమానా ఇష్టత్వేన హృదయాకాశే, న్యాయాధీశత్వేన రాష్ట్రే సదా స్థాపయామః (ఉశంతః సమిధీమహి) జగదీశ్వర! త్వాం శృణ్వంతః శ్రావయంతః సమ్యక్ ప్రకాశయేమహి. కస్మైప్రయోజనాయేత్యత్రాహ:-(హవిషే అత్తవే) సద్విద్యాగ్రహణాయ, తేభ్యో ధనాద్యుత్తమపదార్థదానా యానందభోగాయచ (ఉశన్నుశత ఆవహ పితౄన్) సత్యోపదేశవిద్యాం కామయమానాన్ కామయమాన స్సంస్త్వ మస్మా నావహా సమంతాత్ ప్రాపయ. ౧౯

తె॥ (ఉశంతస్త్వా నిధీమహి) ఓ పరమేశ్వర! మేము నిన్ను బొందవలెనను కోరికతో నిన్ను ఇష్టదేవతగా హృదయమునందును, న్యాయాధీశరూపమున రాష్ట్రమునందును స్థాపితము చేయుదుముగాక! (ఉశంతః సమిధీ మహి) నిన్ను గూర్చి వినుచు, వినిపించుచు నెల్లయెడల ప్రకటింతుముగాక! (ఉశన్నుశత పితౄనవహ) ఓ దేవ! మాకు మేలుగలుగుటకై పూర్వోక్త పితరులను లభింపజేయుము. అందువలన (హవిషే అత్తవే) మేము వారికి సేవనొనర్చి విద్యలనుగ్రహించుటకును, వారికి నుత్తమ పదార్థములను సమర్పించుటకును, ఆనందము ననుభవించుటకును స్థిరులమగుదుముగాక! ౧౯

సం॥ "పితృభ్యః స్వధాయిభ్యః స్వధానమః, పితామహేభ్యః స్వధాయిభ్యః
స్వధానమః, ప్రపితామహేభ్యః స్వధాయిభ్యః స్వధానమః, అక్షన్
పితరోఽమీమదంత పితరోఽతీతృపంత పితరః పితరః శుంధధ్వమ్" ౩౦
య. ౧౯-౩౬.

(పితృభ్యః) స్వాం స్వకీయా మమృతాఖ్యాం మోక్షవిద్యాం కర్తుం శీలం యేషాంతేభ్యో వసుసంజ్ఞకేభ్యో విద్యాప్రదాతృభ్యో, జనకేభ్యశ్చ, (స్వధా) అన్నాద్యుత్తమం వస్తు దద్మః. యేచ చతుర్వింశతి వర్షపర్యంతేన బ్రహ్మచర్యేణ విద్యామధీత్యాధ్యాపయంతి తే వసుసంజ్ఞకాః; (పితామహేభ్యః) యే చతుశ్చత్వారింశ ద్వర్షపర్యంతేన బ్రహ్మచర్యేణ విద్యాంపఠిత్వా పాఠయంతి తే పితామహాః, (ప్రపితామహేభ్యః) యేఽష్టాచత్వారింశద్వర్షప్రమితేనబ్రహ్మచర్యేణ విద్యాపారావారం ప్రాప్యాధ్యాపయంతి త ఆదిత్యాఖ్యాః, అర్థాత్ సత్యవిద్యా ద్యోతకాః, (నమః) తేభ్యోఽస్మాకం సతతం నమోఽస్తు (అక్షన్ పితరః) హే పితరో 'భవంతోఽక్షన్న్ త్రైవ భోజనాచ్ఛాదికం కుర్వీరన్' అమీమదంత పితర ఇతి పూర్వం వ్యాఖ్యాతమ్. (అతీ తృపంత పితరః) హే పితరోఽస్మత్ సేవయాఽఽనందితా భూత్వాతృప్తాభవత (పితరః శుంధధ్వమ్) హే పితరో యూయు ముపదేశేనావిద్యాది దోషవినాశా దస్మాన్ శుంధధ్వం పవిత్రాన్ కురుత. ౩౦

తె॥ (పితృభ్యః స్వధా) అమృతనామక మోక్షవిద్య నభ్యసించుటయే స్వభావము గలిగి, యిరువదినాలుగు సంవత్సరముల కాలము విద్యాధ్యయనము చేయుచు నితరులకు విద్యాదానముచేయు వసుసంజ్ఞగల పితరులకు మే మన్నాద్యుత్తమ పదార్థముల నిత్తుము; వారికి నమస్కరింతుము. (పితామహోభ్యః) నలువదినాలుగు వర్షముల వరకు బ్రహ్మచర్యాశ్రమముననుండి, వేదాది విద్యల నభ్యసించి, యెల్లరకు నుపకారము చేయుచు, నమృత రూప జ్ఞానము నొసంగు రుద్రనామక పితరులను సత్కరించి నమస్కరింతుము. (ప్రపితామహేభ్యః) నలువదియెనిమిది వత్సరముల పర్యంతము జితేంద్రియులై యుండి, సంపూర్ణవిద్యల నభ్యసించి, క్రియాత్మక రూపమునను వానిని స్వాధీనము చేసికొని, యెల్లరి సుఖముకొఱకు నెల్లపుడు యత్నించు ఆదిత్య నామక పితరులనుగూడ మేము సత్కరింతుము. ఇందు పితృసంజ్ఞ కలవారు వసువులనబడుదురు. వారు సర్వవిద్యలయందు వాసము చేయుదురు. అట్లే పితామహులకు రుద్రులని నామము. వారు వసువులకంటె రెండింతలు

కాని, నూరింతలుకాని యెక్కుడు విద్యావంతులు, బలశాలురునై యుందురు. అట్లే ప్రపితామహులు ఆదిత్యులనబడుదురు. వారు సమస్త విద్యలలోను, గుణములలోను సూర్యునివలె ప్రకాశింతురు. ఇతరులను ప్రకాశింపజేయుదురు. ఈ ముప్విధములగు పితరులు మనుష్యులలో దుష్టతను అజ్ఞానమునుండనీయరు.

(అహన్ పితరః) ఓ పితరులారా! మీరిటనే ఋజింపుడు; పానముచేయుడు; వస్త్రములను ధరింపుడు. (అమీమదంత పితరః) అట్లే మేమొనర్చుసేవతో ప్రసన్నులగుదురుగాక! (అతీతృపంత పితరః) మా సేవలతో తృప్తిబొంది మమ్ములను ప్రసన్నులం జేయుడు; తృప్తిపరుచుడు. మీకు వలసిన పదార్థములను సేకరించుటలో మేము తప్పుచేసిన మమ్ములను శిక్షింపుడు. (పితరః శుంధధ్వమ్) పితరులారా! ధర్మోపదేశముతోను, సత్యవిద్యలతోను మమ్ములను పవిత్రులంజేయుడు. మేమును మీతోగలిసి మా శుద్ధికొఱకు భక్తితో సనాతనుడగు పరమేశ్వరుని సేవింతుము. ౨౦

సం॥ "పునంతు మా పితరః సోమ్యాసః, పునంతు మా పితామహాః పునంతు ప్రపితామహాః. పవిత్రేణ శతాయుషా. పునంతు మా పితామహాః పునంతు ప్రపితామహాః పవిత్రేణ శతాయుషా, విశ్వమాయుర్ వ్యశ్నవై" ౨౧

య. ౧౯-౫౯.

(పునంతు మా పితరః) భోపితరః!, పితామహాః!, ప్రపితామహాశ్చ!, భవంతో మాం మనఃకర్మవచనద్వారా వారం వారం పునంతు, పవిత్రవ్యవహారకారిణం కుర్వంతు. కేన పునంత్విత్యాహ - (పవిత్రేణ) పవిత్రకర్మానుష్ఠానకరణోపదేశేన, (శతాయుషా) శతవర్షపర్యంత జీవన నిమిత్తేన బ్రహ్మచర్యేణ మాంపునంతు. అగ్రే పునంత్వితిక్రియాత్రయం యోజనీయమ్; యే నాహం (విశ్వమాయుర్ వ్యశ్నవై) సంపూర్ణమాయుః ప్రాప్నుయామ్ ౨౧

అత్ర "పురుషోవాయజ్ఞం" (ప్ర. ౩-౧౬) ఇత్యాకారేణ ఛాందోగ్యోపనిషత్ ప్రమాణేన వసురుద్రాదిత్యసంజ్ఞా విదుషాం వేదితవ్యాః.

తె॥ (పునంతు మా పితరః) శాంతాత్ములు, దయగలవారు నగు పితరులు నాకు విద్యనొసంగి పవిత్రుంజేయుదురుగాక! అందువలన నావ్యవహారము పవిత్రమగుగాక! (పునంతుమాపితామహాః) ఇట్లే పితామహులు, ప్రపితామహులును నాకు ఉత్తమవిద్యలంగఱపి పవిత్రుంజేయుదురుగాక! వారి వలన

శిక్షణను బొంది బ్రహ్మచర్యధారణజేయుటవలన నూరు వర్షముల పర్యంత మానందముతో నేనుజీవింతునుగాక! ఈమంత్రమున (పవిత్రేణశతాయుషా) అను భాగము రెండు పర్యాయములు ప్రయోగించుట ఆదరార్థము ౨౧

'పురుషోవావయజ్ఞః' (ఛాందో. ౩-౧౬) అను ఛాందోగ్యోపనిషద్భాగము వసురుద్రాదిత్య సంజ్ఞలకు ప్రమాణము-అదిచూడదగును.

పితృయజ్ఞవిషయక మంత్రము లిట్టివి యనేకములున్నవి. వాని నిట్లే తెలిసికొనవలెను. ఎటనైనను నమావాస్యయందు పితృయజ్ఞముచేయుడని యన్నచో నిత్యము పితరులను సేవింపజాలనివారు మాసమునకొక దినమున నైనను నమావాస్యకు మాసేష్టి చేయునపుడు వారి నావాహ్వానించి తప్పక సత్కరింపవలెనని యెరుగవలెను.

పితృయజ్ఞ విషయము సమాప్తము.

అథ బలివైశ్వదేవవిధిర్ విధ్యతే

—****—

సం॥ యదన్నం పక్వమక్షీరలవణం భవేత్తేనైవ బలివైశ్వదేవ కర్మ కార్యమ్.

"వైశ్వదేవస్య సిద్ధస్య గృహ్యేఽగ్నౌ విధిపూర్వకమ్
ఆభ్యఃకుర్యాద్దేవతాభ్యో బ్రాహ్మణో హోమమన్వహమ్" ౧

మను. అ. ౩-శ్లో. ౮౪.

అథ బలివైశ్వదేవకర్మణి ప్రమాణమ్:

"అహరహర్బలిమిత్తే హరంతోఽశ్వా యేవతిష్ఠతే ఘాసమగ్నే." ౧

అథ. కాం-౧౯. అను-౭. సూ. ౫౫-౬.

"రాయస్పోషేణ సమిషామదంతో మంతే అగ్నే ప్రతివేశా రిషామ." ౨

అథ, ౧౯-౭-౫౫-౨.

(అగ్నే) హే పరమేశ్వర! (తే) తుభ్యం, త్వదాజ్ఞాపాలనార్థం, (ఇత్) ఏవ, (తిష్ఠతేఽశ్వాయ ఘాసం) యథాఽశ్వస్యాగ్రే పుష్కలాః పదార్థాస్తిష్ఠంత్యేవ తథైవ (ఇవ) (అహరహః) నిత్యం ప్రతి, (బలింహరంతః) భౌతికమగ్నిమతిథీంశ్చ బలిన్ ప్రాపయంతః (సమిషా) సమ్యగిష్యతే యా సాసమిట్, తయాశ్రద్ధయా (రాయస్పోషేణ) చక్రవర్తిరాజ్యలక్ష్మ్యా (మదంతః) హర్షంతో వయం (అగ్నే) హే పరమాత్మన్! (తే) తవ (ప్రతివేశాః) ప్రతికూలా భూత్వా సృష్టిస్థాన్ ప్రాణినః (మా రిషామ) మా పీడయేమ. కింతు భవత్ కృపయా సర్వేజీవా అస్మాకం మిత్రాణి సంతు. సర్వేషాంచ వయం సఖాయః స్మ; ఇతిజ్ఞాత్వా పరస్పరం నిత్యముపకారం కుర్యామ. ౧-౨.

తె॥ ఉప్పుకలియని పక్వమైన యన్నముతో బలివైశ్వదేవ కర్మ మాచరింపవలెను.

'గృహ్యాగ్నియందు విశ్వదేవతల నుద్దేశించి సిద్ధము చేయబడిన యన్నముతో ప్రతి దినము బ్రాహ్మణుడు-ద్విజుడు-దేవతలకొఱకు హోమము చేయవలెను'

(అగ్నే) ఓ పరమేశ్వర! గుఱ్ఱము ముందు ఖాద్యపదార్థములను పుష్కల ముగ నుంచునట్లు నీయాజ్ఞను పాలించుటకుగాను, (అహరహః) ప్రతిదినము భౌతికాగ్నియందు హోమము చేయుచు, (బలిం) భోజనము నతిథుల

కందించుచు మేము వాంఛించిన చక్రవర్తిరాజ్యలక్ష్మి నానందముతో ననుభవింతుము. అగ్నే ఓ పరమాత్మ! (ప్రతివేశాః) నీ యాజ్ఞకు ప్రతికూలముగ వర్తించువారమై నీచే సృష్టింపబడిన ప్రాణులను (మా రిషామ) అన్యాయముగ కష్టపెట్టకుందుముగాక! నీ కృపవలన సర్వప్రాణులు మాకు మిత్రములగుగాక! మేమును వానికి మిత్రములగుదుముగాక! పరస్పరముపకార మొనరించు కొందముగాక! ౧

"పునంతు మా దేవజనాః పునంతు మనసా ధియః
పునంతు విశ్వా భూతాని జాతవేదః పునీహి మా (స్వాహా)" ౩
యజు. ౧౯-౩౯.

(పునంతుమా) అస్యమంత్ర స్యార్థస్తర్పణ విషయ ఉక్తః.

తె॥ ఈ మంత్రార్థము తర్పణవిషయమున పూర్వము వాయబడినది:

"ఓం అగ్నయే స్వాహా" ౧
"ఓం సోమాయ స్వాహా" ౨
"ఓం అగ్నీషోమాభ్యాం స్వాహా" ౩
"ఓం విశ్వేభ్యోదేవేభ్యః స్వాహా" ౪
"ఓం ధన్వంతరయే స్వాహా" ౫
"ఓం కుహ్వై స్వాహా" ౬
"ఓం అనుమత్యై స్వాహా" ౭
"ఓం ప్రజాపతయే స్వాహా" ౮
"ఓం సహ ద్యావాపృథివీభ్యాం స్వాహా" ౯
"ఓం స్విష్టకృతే స్వాహా" ౧౦

(ఓమ్) అగ్న్యర్థ ఉక్తః ౧

(ఓం సో...) సచ్చానందప్రదో యః సర్వజగదుత్పాదక ఈశ్వరః, సోఽత్రగ్రాహ్యః. ౨

(ఓమగ్నీ...) ప్రాణాపానాభ్యామ్. అనయోరర్థో గాయత్రీ మంత్రార్థ ఉక్తః. ౩

(ఓం వి...) విశ్వేదేవా విశ్వప్రకాశకా ఈశ్వరగుణాః సర్వే విద్వాంసో వా. ౪

(ఓం ధ...) సర్వరోగనాశక ఈశ్వరోఽత్ర గృహ్యతే. ౫

(ఓం కు...) దర్శేష్ట్యర్థోఽయ మారంభః, అమావాస్యేష్టి ప్రతిపాదితాయై చితిశక్తయే వా. ౬

(ఓమ...) పౌర్ణమాస్యేష్ట్యర్థోఽయ మారంభః విద్యాపఠనానంతరం మతిర్ మననం జ్ఞానం యస్యా శ్చితిశక్తేః సాఽనుమతిర్ వా తస్యై! ౭

(ఓం ప్ర...) సర్వజగతః స్వామీ రక్షక ఈశ్వరః. ౮

(ఓం సహ...) ఈశ్వరేణ ప్రకృష్టగుణైః సహోత్పాదితాభ్యాం అగ్నిభూమిభ్యాం సర్వోపకారా గ్రాహ్యేః ఏతదర్థోఽయ మారంభః. ౯

(ఓం స్విష్ట...) యః సుష్ఠు శోభన మిష్టం సుఖం కరోతి సచేశ్వరః " ౧౦

ఏతైర్ మంత్రైర్ హోమంకృత్వాఽథ బలిదానంకుర్యాత్.

తె॥ ౧ (ఓ మగ్నయే...) అగ్నిశబ్దమున కర్థము పూర్వము వ్రాయబడినది. [అగ్నిహోత్రప్రకరణమున చూడనగును]

౨ (ఓం సోమ...) సర్వపదార్థములను సృష్టించి, పుష్టిని గలిగించి సుఖము నిచ్చువాడు కావున నీశ్వరుడు సోముడు.

౩ (ఓం అగ్నిషోమ...) ప్రాణులకు జీవనహేతువగు ప్రాణము, దుఃఖనాశకమగు నపానము రెండు నగ్నీషోమములు.

౪ (ఓం విశ్వే...) ప్రపంచమును ప్రకటింపజేయు నీశ్వరగుణములు, విద్వాంసులు విశ్వేదేవులనబడుదురు.

౫ (ఓం ధన్వం...) జన్మమరణాదిరోగనాశకుడగుటచే పరమేశ్వరుడు ధన్వంతరి యనబడును.

౬ (ఓం కుహ్వై) అమావాస్యేష్టి కిదిద్యోతకము-అమావాస్యేష్టి ప్రతిపాదించు నీశ్వర చితిశక్తి 'కుహూ' అనబడును.

౭ (ఓ మనుమత్యై) పౌర్ణమాసేష్టికాని, సర్వశాస్త్ర ప్రతిపాదితమగు నీశ్వరునిచితిశక్తి కాని అనుమతి యనబడును.

౮ (ఓం ప్రజాపతి) సర్వజగత్తునకు స్వామియైన జగదీశ్వరుడు ప్రజాపతి యనబడును.

౯ (ఓం సహద్యావా...) ఈశ్వరునిచే ప్రకృష్టగుణములతో కూటు సృష్టింపబడిన అగ్ని, పృథివి వీనివలన గలుగు నుపకారములన్నియు నిట 'ద్యావాపృథివీ' పదములచే గ్రహింపనగును.

౧౦ (ఓం స్విష్ట...) ఇష్టసుఖములనిచ్చు పరమేశ్వరుడు స్విష్టకృత్పద వాచ్యుడు.

'స్వాహా' శబ్దమున కర్థము పూర్వమే వ్రాయబడినది. ఈ పది మంత్రముల యర్థముల వలన పది ప్రయోజనములను తెలిసికొనవలెను. ఈ మంత్రములతో హోమ మొనర్చి బలిదాన మొనర్పవలెను.

ఇక బలిదానము మంత్రము లివి :

౧ ఓం సానుగాయేంద్రాయ నమః

౨ ఓం సానుగాయ యమాయ నమః

౩ ఓం సానుగాయ వరుణాయ నమః

౪ ఓం సానుగాయ సోమాయ నమః

౫ ఓం మరుద్భ్యో నమః

౬ ఓం అద్భ్యో నమః

౭ ఓం వనస్పతిభ్యో నమః

౮ ఓం శ్రియై నమః

౯ ఓం భద్రకాళ్యై నమః

౧౦ ఓం బ్రహ్మ పతయే నమః

౧౧ ఓం వాస్తుపతయే నమః

౧౨ ఓం విశ్వేభ్యో దేవేభ్యో నమః

౧౩ ఓం దివాచరేభ్యో భూతేభ్యో నమః

౧౪ ఓం నక్తంచారిభ్యో నమః

౧౫ ఓం సర్వాత్మభూతయే నమః

౧౬ ఓం పితృభ్యః స్వధాయిభ్యః స్వధా నమః

ఇతి నిత్య శ్రాద్ధమ్.

(ఓం సాను) 'ణమ ప్రహ్వాత్వే శబ్దే' ఇత్యనేన సత్ క్రియా పురస్సర గుణైః విచారేణ మనుష్యాణాం యథార్థం విజ్ఞానం భవతీతి వేద్యమ్. నిత్యైర్ సహవర్తమానః పరమైశ్వర్యవా నీశ్వరోఽత్రగృహ్యతే. ౧

(ఓం సాను) పక్షపాతరహితో న్యాయకారిత్వాది గుణయుక్తః పరమాత్మాఽత్రవేద్యః. ౨

(ఓం సా.... వరుణ) విద్యాద్యుత్తమ గుణవిశిష్టః సర్వోత్తమః పరమేశ్వరోఽత్ర గ్రహీతవ్యః. ౩

(ఓం సా ...సోమ) అస్యార్థ ఉక్తః. ౪

(ఓం మరుద్భ్యః) య ఈశ్వరాధారేణ సకలం విశ్వం ధారయంతి చేష్టయంతి చ తే మరుతః. ౫

(ఓ మద్భ్యః) అస్యార్థః శన్నో దేవీరిత్యత్రోక్తః. ౬

(ఓం వనస్పతి) వనానాం లోకానాం పతయ ఈశ్వరో (త్పాదితా) వాయు మేఘాదయః పదార్థా అత్ర గ్రాహ్యాః, యద్వాఉత్తమ గుణయోగే నేశ్వరేణోత్పాదితేభ్యో మహావృక్షేభ్య శ్చోపకారగ్రహణం సదాకార్యమితి బోధ్యమ్. ౭

(ఓం శయై) శ్రీయతే సేవ్యతే సర్వైర్ జనైస్సా శ్రీ రీశ్వరః సర్వసుఖ శోభావత్వాత్, యద్వేశ్వరేణోత్పాదితా విశ్వశోభా చ. ౮

(ఓం భద్రకాళ్యై) యా భద్రం కల్యాణం సుఖం కలయతి సా భద్ర కాళీ-ఈశ్వరశక్తిః. ౯

(ఓం బ్రహ్మపతయే) బ్రహ్మణః సర్వశాస్త్ర విద్యాయుక్తస్య వేదస్య బ్రహ్మాండస్య వా పతిరీశ్వరః. ౧౦

(ఓం వాస్తుపతయే) వసంతి సర్వాణి భూతాని యస్మింస్తద్ వాస్త్వా కాశం తత్పతిరీశ్వరః. ౧౧

(ఓం విశ్వే....) అస్యార్థ ఉక్తః. ౧౨

(ఓం దేవాచర....) (ఓం నక్తంచర) ఈశ్వరకృపయైవం భవేన్నః దివసే యాని భూతాని విచరంతి, రాత్రౌచ, తాని విఘ్నం మా కుర్వంతు తైః సహాఽవిరోధోఽస్తు నః; ఏతదర్థోఽయ మారంభః. ౧౩-౧౪

(ఓం సర్వాత్తా....) సర్వేషాం జీవాత్మనాం భూతిర్ భవనం సత్తేశ్వరోఽత్ర గ్రాహ్యః. ౧౫

(ఓం పితృ) అస్యార్థ ఉక్తః పితృదర్పణే. నమ ఇత్యస్య నిరభిమానద్యోతనార్థః పరస్యోత్కృష్టతామాన్యజ్ఞాపనార్థ శ్చారంభః. ౧౬

౧౭ (ఓం సానుగాయేంద్రాయ) ఇట సానుగేంద్ర శబ్దముచే సర్వైశ్వర్యయుక్తుడగు పరమేశ్వరుడు నతని గుణములు గ్రహింపనగును. ౧

(ఓం సా...యమ) సత్యన్యాయ మొనర్చు నీశ్వరుడు, నతని సృష్టిలోని సత్యన్యాయము నొనర్చు సభాసదులు సానుగ-యమ శబ్దముచే గ్రహింపదగుదురు. ౨

(ఓం. సా...వరుణ) విద్యాద్యుత్తమగుణయుక్తుడు. సర్వోత్తముడు నగు పరమాత్మయు నతని భక్తులు నిట్లగ్రాహ్యులు. ౩

(ఓం సా...సోమ) పుణ్యాత్ముల సానందింపజేయు పరమేశ్వరుడు, పుణ్యాత్ములు గ్రహింపదగుదురు. ౪

(ఓం మరుత్) ప్రాణములు, ఇవియున్న జీవనముండును. లేకున్న మరణము కలుగును. మరుత్ పదవాచ్యములగు నీప్రాణములను కాపాడుకొనవలెను. ౫

(ఓ మద్భ్యః) 'శన్నో దేవీ' మంత్రమున నీ 'అప్' శబ్దమున కర్థము వ్రాయబడినది. ౬

(ఓం వనస్పతి...) ఈశ్వరనిర్మితములగు వాయువు, మేఘాదులు, సర్వపాలన హేతువులగు పదార్థములు గ్రహింపనగును. మరియు వేని వలన నధికవర్షములు కురియవో వేనిఫలములవలన జగత్తునకుపకారము గలుగునో యిట్టి వృక్షములను రక్షింపవలెను. ౭

(ఓం శ్రియై) సేవింపదగు పరమేశ్వరుని సేవింపవలెను. రాజ్యశ్రీప్రాప్తి కొఅకు నిత్యము పురుషార్థ మొనర్పవలెను. ౮

(ఓం భద్రకాళ్యై) శుభము నొడగూర్చు పరమేశ్వరుని శక్తి-సామర్థ్యము నెల్లపుడాశ్రయింపవలెను. ౯

(ఓం బ్రహ్మపదయే) వేదమునకు, బ్రహ్మాండమునకు స్వామియగు నీశ్వరుని విద్యకొఅకు ప్రార్థింపవలెను. ౧౦

(ఓం వాస్తు) సర్వభూతముల నివాసస్థానమగు నాకాశమునకు పతి యును, గృహసంబంధి పదార్థముల నుపాసించువాడును నీశ్వరుడే. ౧౧

(ఓం విశ్వే) 'విశ్వేదేవ' పదమునకర్థము పూర్వము వ్రాయబడినది. ౧౨

(ఓం దివాచరేభ్యో-నక్తం చరేభ్యో) రాత్రిందినములలో సంచరించు ప్రాణుల కుపకారము చేయుచు వాని నలన నుపకారము బొంద వలెను. ౧౩-౧౪

(ఓం సర్వాత్మభూతయే) అంతట వ్యాపించియున్న పరమేశ్వరుని యునికి నెప్పుడు ధ్యానమున నుంచుకొనవలెను. ౧౫

(ఓం పితృ...) తల్లి దండ్రులు, ఆచార్యులు, మున్నగువారికి భోజ నాదుల నొసంగి పిదప తాను భుజింపవలెను. ౧౬

అభిమానమును విడిచి యితరులను గౌరవించుట నమఃశబ్దమున కర్థము. ఇట్లు సత్కార పూర్వకముగ నాలోచించుటవలన మానవులకు యథార్థ జ్ఞానము కలుగును.

ఇదియే 'నిత్య శ్రాద్ధము' తదుపరి యారుభాగములుచేసి,

"శునాంచ పతితానాంచ శ్వపచాం పాపరోగిణామ్ మం. ౩-౯౨.
వాయసానాం కృమీణాంచ శనకైర్ నిర్వపేద్ భువి"

"అనేన షడ్భాగాన్ భూమౌ దద్యాత్. ఏవం సర్వప్రాణిభ్యో భాగాన్ విభజ్య దత్వాచ తేషాం ప్రసన్నతాం సంపాదయేత్.

తె॥ కుక్కలకు, పతితులకు, శ్వపచులు-అతి నీచులకు కుష్ఠు మున్నగు భయం కర రోగములు కలవారికి, కాకులు మున్నగు పక్షులకు, చీమలు మున్నగు పురుగులకును వేరువేరుగ నాహారమును పంచియిచ్చి వానికి సుఖమును జేకూర్చవలెను. సర్వప్రాణులకు సుఖము గలిగింప యత్నింపవలెనని భావము.

వేద, మనుస్మృతి మున్నగు గ్రంథప్రమాణములతో బలివైశ్వదేవ విధి వ్రాయబడినది.

బలివైశ్వదేవవిధి సమాప్తము.

★

అతిథి యజ్ఞః

—※※※—

సం॥ అథ పంచమోఽతిథియజ్ఞః ప్రోచ్యతే. యత్రాతిథీనాం సేవనం యథావత్ క్రియతే ఽత్ర సర్వాణి సుఖాని భవంతీతి. అథకే అతిథయః ? యే పూర్ణ విద్యావంతః పరోపకారిణో, జితేంద్రియా, ధార్మికాః, సత్యవాదిన శ్చాది దోషరహితా నిత్యభ్రమణకారిణో మనుష్యా స్తా నతిథయ ఇతి కథయంతి. అత్రానేక ప్రమాణభూతా వైదికమంత్రాః సంతి. పరంత్వత్ర సంక్షేపతో ద్వావేవ లిఖామః.

"తద్యస్యైవం విద్వాన్ వ్రాత్యోఽతిథిర్ గృహా నాగచ్ఛేత్" ౧

అథర్వ. ౧౫-౨-౧౧-౧.

"స్వయమేన మభ్యుదేత్య బ్రూయాత్, వ్రాత్యః క్వావాత్సీర్, వ్రాత్యోదకం, వ్రాత్య తర్పయంతు, వ్రాత్య యథాతే ప్రియం తథాస్తు, వ్రాత్య యథాతే వశస్తథాస్తు, వ్రాత్యయథాతే నికామస్తథాఽస్త్వితి." ౨

అథర్వ. కాం. ౧౫-౨-౧౧-౨.

(తద్య) యః పూర్వోక్త విశేషగుణయుక్తో విద్వాన్ (వ్రాత్యః) ఋహోత్తమ గుణ విశిష్టః, సేవనీయోఽతిథిరర్థాచ్యస్య గమనాగమనయోరనియతా తిథిః, కింతు స్వేచ్ఛయాఽకస్మాదాగచ్ఛేద్ గచ్ఛేచ్చ. ౧

స యదా యదా గృహస్థానాం గృహేషు ప్రాప్నుయాత్ (స్వయమేన మ) తదా గృహస్థోఽత్యంతప్రేమ్ణోత్థాయ నమస్కృత్య చ తం మహోత్తమాసనే నిషాదయేత్. తతోయథాయోగ్యం సేవాంకృత్వా తదనంతరం తం పృచ్ఛేత్- (వ్రాత్య క్వావాత్సీః) హే పురుషోత్తమ ! త్వం కుత్ర నివాసం కృతవాన్ ? (వ్రాత్యోదకం) హే అతిథే ! జలమేతద్ గృహాణ. (వ్రాత్యతర్పయంతు) యథా భవంతః స్వకీయసత్యోపదేశేన అస్మాకం మిత్రాదీం శ్చ తర్పయంతి తథాఽస్మదీయా భవంతం చ. (వ్రాత్యనాస్మాయథా) హే విద్వన్ ! యథా భవతః ప్రసన్నతా స్యాత్తథా వయంకుర్యామ. యద్వస్తు భవత్ప్రియమస్తి తస్యాజ్ఞాంకురు. (వ్రాత్యయథాతే) హేఅతిథే ! భవాన్ యథేచ్ఛతి తథైవ వయం తదనుకూలతయా భవత్ సేవాకరణే నిశ్చినుయామ. (వ్రాత్యయథాతే) యథా భవదిచ్ఛాపూర్తిః స్యాత్తథా సేవాంవయం కుర్యామ. యతో భవాన్ వయం చ పరస్పరం సేవా సత్సంగపూర్వికయా విద్యావృద్ధ్యా సదా సుఖే తిష్ఠేమ.

తె॥ అతిథి యజ్ఞము. ఇది యైదవది. ఇం దతిథులకు తగిన సేవ జేయవలసి యుండును.

అతిథులన నెవరు !

పూర్ణవిద్వాంసులు, పరోపకారులు, జితేంద్రియులు, ధర్మాత్ములు, సత్యవాదులు, కపటరహితులు, నిత్యము దేశమునందెల్ల యెడల దిరుగుచు విద్యాధర్మములను ప్రచారమొనర్చువారు, అవిద్యాధర్మములను దొలగించు వారు అతిథులనబడుదురు.

ఈ విషయమునుబోధించు వేదమంత్రములనేకములు ప్రమాణములుగా నుల్లేఖింపవచ్చును. కాని, సంక్షేపముగ నిట రెండుమంత్రములను మాత్రమే ప్రాయుచున్నాము.

(తద్వ్యైన్యే...) పూర్వోక్తములగు విశేష గుణములు గలిగి (ప్రాత్యః) ఉత్తమ గుణవంతుడు, సేవ నొనర్ప యోగ్యుడగు విద్వాంసు డింటికివచ్చిన నతనికి తగినట్లు సేవ చేయవలెను. రాక పోకలకు నియతతిథి-దినము-సమ యములేని వ్యక్తి అతిథియనబడును. ౧

(స్వయమేనమభ్యేత్య) గృహస్థులువిద్వాంసుడైన యతిథి తమయింటికి వచ్చుటంజూచి, వానికెదురేగి, భక్తితో నమస్కరించి యుత్తమాసనముపై గూర్చుండ జేయవలెను.

తదుపరి యిట్లు ప్రార్థింపవలెను! ఆర్య! మీకు వలయు వస్తువుల నాజ్ఞా పింపుడు? అతడు స్వస్థచిత్తుడైన మీదట (ప్రాత్యక్వావాత్సీః)

అయ్యా! మీరెక్కడ నుంటిరి! (ప్రాత్యోదకం) అతిథీ? ఈ జలమును గ్రహింపుడు. మమ్ములను మీ సత్యోపదేశముతో (తర్పయంతు) తృప్తి పరుచుడు. మేము, మాయిష్ట మిత్రులు ఎల్లరు మిమ్ములను సేవతో తృప్తి నొందింతుము.

(ప్రాత్యయథా) ఓ విద్వాంసుడ! నీకెట్లు ప్రసన్నత కలుగునోయట్లే మేమాచరింతుము. మీకు ప్రియకరవస్తువుల నాజ్ఞాపింపుడు. సమకూర్చెదము. మీకోరిక తీరునట్లు మేము నిన్ను సేవింతుము. మీరు, మేము పరస్పర సాంగత్యమువలన విద్యావృద్ధి నొనర్చుకొని సుఖంతముగాక!

పంచమహాయజ్ఞ విషయము సమాప్తము.

అథ గ్రంథ ప్రామాణ్యాప్రామాణ్య విషయః

—※※※※—

సం॥ సృష్టిమారభ్యాద్యపర్యంతం యేషాం యేషాం స్వతః పరతః ప్రమాణ సిద్ధానాం గ్రంథానాం పక్షపాతరహితై రాగద్వేషశూన్యైః సత్యధర్మ ప్రియా చరణైః సర్వోపకారకై రార్యైర్ విద్వద్భిర్ యథాంగీకారః కృతస్తథాఽత్రోచ్యతే :- య ఈశ్వరోక్తా గ్రంథాస్తే స్వతః ప్రమాణం కర్తుం యోగ్యాః సంతి. యే జీవోక్తాస్తే పరతః ప్రమాణార్హాశ్చ. ఈశ్వరోక్తత్వాచ్చత్వారో వేదాః స్వతః ప్రమాణమ్.

పూ. పః కుతః ?

ఉ. పః తదుక్తౌ భ్రమాదిదోషాభావాత్, తస్య సర్వజ్ఞత్వాత్, సర్వవిద్యావత్వాత్ సర్వశక్తిమత్వాచ్చ. తత్రవేదేషు వేదానామేవ ప్రామాణ్యం స్వీకార్యం సూర్యప్రదీపవత్. యథా సూర్యః ప్రదీపశ్చ స్వప్రకాశేనైవ ప్రకాశితౌ సంతౌ సర్వమూర్తద్రవ్య ప్రకాశకౌ భవతః; తథైవ వేదాః స్వప్రకాశేనైవ ప్రకాశితాః సంతః సర్వా నన్యవిద్యాగ్రంథాన్ ప్రకాశయంతి. యే గ్రంథా వేద విరోధినో వర్తంతే, నైవ తేషాం ప్రామాణ్యం స్వీకర్తుం యోగ్యమస్తి. వేదానాం తు ఖలు అన్యేభ్యో గ్రంథేభ్యో విరోధ దప్రామాణ్యం నభవతి, తేషాం స్వతః ప్రామాణ్యాత్తద్భిన్నానాం గ్రంథానాం వేదాధీనప్రామాణ్యాచ్చ.

యే స్వతః ప్రమాణభూతా మంత్రభాగసంహితాఖ్యా శ్చత్వారో వేదా ఉక్తాస్తద్భిన్నా స్తద్వ్యాఖ్యాన భూతా బ్రాహ్మణగ్రంథా వేదానుకూలతయా ప్రమాణమర్హంతి; తథైవైకాదశశతాని సప్తవింశతిశ్చ వేదశాఖా వేదార్థ వ్యాఖ్యానాన్యపి వేదానుకూలతయైవ ప్రమాణమర్హంతి. ఏవమేవ యాని శిక్షా కల్పోఽథ వ్యాకరణం నిరుక్తం ఛందో జ్యోతిషమితి షడంగాని, తథా ఆయుర్వేదో వైద్యకశాస్త్రమ్, ధనుర్వేదః శస్త్రాస్త్రరాజవిద్యా, గాంధర్వ వేదో గానవిద్యా, అర్థవేదశ్చ శిల్పశాస్త్రమ్, చత్వారఉపవేదా అపి తత్ర చరక సుశ్రుత నిఘంట్వాదయ ఆయుర్వేదే గ్రాహ్యాః. ధనుర్వేదస్య గ్రంథాః ప్రాయేణ లుప్తాః సంతి. పరంతు తస్య సర్వవిద్యాక్రియావయవైః సిద్ధత్వా దిదానీమపి సాధయితుమర్హాస్సన్తి. అంగిరః ప్రభృతిభిర్ నిర్మితా ధనుర్వేద గ్రంథా బహవ ఆసన్నితి. గాంధర్వవేదశ్చ సామగాన విద్యాదిసిద్ధః. అర్థ వేదశ్చ-విశ్వకర్మ త్వష్టదేవజ్ఞ మయకృత శ్చతస్రసంహితాభ్యో గ్రాహ్యః.

తె॥ సృష్టి మొదలు నేటివరకు పక్షపాతము, రాగద్వేషములేనివారును, సత్యధర్మ యుక్తులును, నెల్లరకు ప్రియులునునగు ప్రాచీనార్య విద్వాంసు లే యే గ్రంథములను స్వతః ప్రమాణములనియు, వేనిని పరతః ప్రమాణములని యును నంగీకరించుచు వచ్చిరో, వాని నిట వ్రాయుచున్నాము. స్వతః ప్రమాణములు తమకు తామే ప్రమాణములు, పరతః ప్రమాణములు=వేద ములు, ప్రత్యక్షాది ప్రమాణములు వేని ప్రామాణ్యము నంగీకరించునో యా గ్రంథములు. ఉపర్యుక్త ప్రాచీన విద్వాంసులెల్లరు నీశ్వరోక్తము లయిన నాలుగు మంత్ర సంహితలను స్వతః ప్రమాణములనియు నన్యములు కావ నియు నంగీకరించిరి. వేదములకు భిన్నము లైన గ్రంథములు మానవరచిత ములు వేదానుకూలములయిన ప్రమాణములగును. అందు వలన నవి పరతః ప్రమాణము లనబడును.

కారణమేమన? వేదము లీశ్వర రచితములు ఈశ్వరుడు సర్వజ్ఞుడు; సర్వ విద్యాయుక్తుడు; సర్వశక్తిమంతుడు. కావున నతని వాక్యము భ్రమరహి తమై స్వతఃప్రమాణమన దగియుండును. జీవులచేరచితములై న గ్రంథములు స్వతఃప్రమాణము లనదగవు. వారు సర్వవిద్యాయుక్తులుకానీ, సర్వశక్తి మంతులుగాని కారు. వేదమునందు జెప్పబడిన విషయములలో నెక్కడనై న ప్రమాణమున కవసరము కలిగిన నటసూర్య ప్రదీపములవలె వేదమే ప్రమాణ మగును. సూర్యుడు, దీపము క్రియాగుణములుగల వస్తువులను (మూర్త ద్రవ్యములను) ప్రకాశింపజేయును. అంతే కాక తమ్ము దామే ప్రకాశింప జేసికొనును. సూర్యునికాని, దీపమును కాని చూచుట కింకొక వస్తుసహాయ మవసరముండదు. అట్లే వేదములుకూడ తాము చెప్పు విషయమునకు తాము ప్రమాణములగుటయేకాక యితర గ్రంథముల విషయమును నిరూపించు టకుగూడ వేదములే ప్రమాణముగా గ్రహింపబడునని నిశ్చితమగుచున్నది. కావున వేదవిరుద్ధము లైన గ్రంథములు ప్రమాణములుగ నంగీకరింపదగవని యెరుగగగును. వేదములకు నితర గ్రంథములతో విరోధము గలిగినను వేదములే ప్రమాణములగును. అయ్యవి స్వతఃప్రమాణములు. ఐతరేయ, శతపథ, తాండ్యాది బ్రాహ్మణ గ్రంథములు వేదములకు వ్యాఖ్యానములు. అం దితిహాసాదివిషయములు కూడ వర్ణింపబడినవి. కావున నవియు వేద ముల కనుకూలముగ నున్నంతవరకే ప్రమాణములు-పరతః ప్రమాణములు-అగును. వేదములు మంత్రభాగములు. అవి సంహితలనబడును. అయ్యవి

నాలుగే స్వతఃప్రమాణములు వానికంటె భిన్నములైన శతపథాది బ్రాహ్మణములన్నియు పరతఃప్రమాణములనియే తెలియవలెను. ఇట్లే (౧౧౨౭) పదునొకండు వందల యిరువదియేడు వేదశాఖలుకూడ వేదవ్యాఖ్యానము లగుటవలన పరతఃప్రమాణములే యగును. ఇట్లే ౧ శిక్ష, ౨ కల్పము ౩ వ్యాకరణము, ౪ నిరుక్తము, ౫ చందస్సు, ౬ జ్యోతిషము-అనునారు వేదాంగములు, ౧ ఆయుర్వేదము వైద్యకశాస్త్రము ౨ ధనుర్వేదము-శస్త్రాస్త్ర సంబంధమగు రాజవిద్య, ౩ గాంధర్వవేదము-గానవిద్య, ౪ అర్థవేదము-శిల్పశాస్త్రము అను నాలుగు ఉపవేదములు నన్నియు వేదముల కనుకూలములైనంతవరకే ప్రమాణములు. కావున పరతఃప్రమాణములే కాని స్వతఃప్రమాణములుకావు. చరకము, సుశ్రుతము, ధన్వంతరి కృత నిఘంటువు మున్నగునవి యాయుర్వేదమునందే చేరును. ధనుర్వేదమునకు జెందిన గ్రంథములు దాదాపుగ నన్నియు లుప్తములే యనవచ్చును. ఎవరైనను పురుషార్థమొనర్చి వీనిని సిద్ధము చేయదలచినచో వేదాదివిద్యా గ్రంథముల మూలమున సాక్షాత్కారము చేసికొనవచ్చును. అంగిరసుడు, భరద్వాజుడు మున్నగు ఋషులు వ్రాసినగ్రంథములు పూర్వముననుండెడివి. సామగానము, నారదసంహితమున్నగు గ్రంథములు గాంధర్వవేదమునకు జెందినవియే. అర్థవేదము-శిల్పశాస్త్రము, విశ్వకర్త, త్వష్ట, దేవజ్ఞుడు, మయుడు ననువారు శిల్పవిద్యకు సంబంధించిన సంహితలు రచించియుండిరి.

సం॥ శిక్షా పాణిన్యాదిమునికృతా. కల్పో మానవకల్పసూత్రాదిః. వ్యాకరణమష్టాధ్యాయీ మహాభాష్యధాతుపాఠోణాదిగణ ప్రాతిపదిక గణ పాఠాఖ్యమ్. నిరుక్తం యాస్కమునికృతం నిఘంటునహితం చతుర్థం వేదాంగం మంతవ్యమ్. ఛందఃపింగలాచార్యకృతసూత్రభాష్యమ్. జ్యోతిషం వసిష్ఠాద్యృష్యుక్తం రేఖాబీజగణితమయం చేతి వేదానాం షడంగాని సంతి. తథా షడుపాంగాని-తత్రాద్యం కర్మకాండ విధాయకం, ధర్మధర్మివ్యాఖ్యామయం వ్యాసమున్యాది కృత భాష్యసహితం జైమిని మునికృతసూత్రం పూర్వమీమాంసా శాస్త్రాఖ్యం గ్రాహ్యమ్. ద్వితీయం విశేషతయా ధర్మధర్మి విధాయకం ప్రశస్తపాద కృత భాష్యసహితం కణాదమునికృతం వైశేషికశాస్త్రమ్. తృతీయం పదార్థ విద్యావిధాయకం వాత్స్యాయనభాష్యసహితం గోతమముని కృతం న్యాయ శాస్త్రమ్. చతుర్థం యత్తిభిర్ మీమాంసా వైశేషిక న్యాయశాస్త్రైః సర్వ పదార్థానాం శ్రవణమననేనాను మానికజ్ఞానతయా నిశ్చయో భవతి, తేషాం

సాక్షాజ్ఞానసాధన ముపాసనావిధాయకం వ్యాసమునికృతభాష్యసహితం పతంజలి మునికృతం యోగశాస్త్రమ్. తథాపంచమం తత్వపరిగణన వివేకార్థం భాగురి మునికృతభాష్యసహితం కపిలమునికృతం సాంఖ్యశాస్త్రమ్. షష్ఠంబౌధాయన వృత్త్యాదివ్యాఖ్యానసహితం వ్యాసమునికృతం వేదాంతశాస్త్రమ్. తథైవ ఈశ కేన కఠప్రశ్నముండక మాండూక్యతైత్తిరీయైతరేయ ఛాందోగ్య బృహదార ణ్యకా దశోపనిదశ్చోపాంగానిచ గ్రాహ్యాణి. ఏవం చత్వారో వేదాః సశాఖా వ్యాఖ్యానసహితా శ్చత్వార ఉపవేదాః, షడ్వేదాంగాని, షట్చ వేదోపాంగాని మిలిత్వా షడ్ భవంతి ఏతైరేవ చతుర్దశవిద్యా మనుష్యైర్ గ్రాహ్యా భవంతీతి వేద్యమ్.

తె॥ ౧. పాణిన్యాది మునికృతమగు శిక్ష, ౨. మన్వాదికృత మానవకల్ప సూత్రాది, ఆశ్వలాయనాది కృత శ్రౌత సూత్రాది-కల్పము, ౩. పాణిని మునికృతమగు నష్టాధ్యాయి, ధాతుపాఠము, గణపాఠము, ఉణాదిగణ పాఠము, ప్రాతిపదిక, పతంజలిమునికృతమహాభాష్యమునను వ్యాకరణము. ౪. యాస్కముని కృతనిరుక్తము, నిఘంటువు. ౫. పింగలాచార్యముని కృతమగు సూత్రభాష్య సహితము ఛందస్సు, ౬. జ్యోతిషము వసిష్టాది ఋషికృతము; రేఖా-గణితయుక్తము, బీజగణితయుక్తమగు జ్యోతిషము. ఈ యారును వేదాంగములు. ఇవియు పరతఃప్రమాణములు. ఇక్కల్లే వేదముల కుపాంగము లారుగలవు. షట్ శాస్త్రములనియు వానికి పేరు. ౧. పూర్వ మీమాంస. ఇదిజైమిని కృతము. వ్యాసభాష్య సహితము. ఇందు కర్మ కాండ వివరింపబడినది. ధర్మ, ధర్మిరూపమున నిందు పదార్థములు వివరింప బడినవి. ౨. వైశేషిక శాస్త్రము. ఇది విశేషించి ధర్మము, ధర్మి వీనిని గురించి చెప్పును. ఈ సూత్రగ్రంథము కణాదము నిరచితము. ప్రశస్తపాద భాష్యాది వ్యాఖ్యా సహితము- ౩. గోతమమునికృత న్యాయశాస్త్రము, ఇందు పదార్థవిద్య వివరింపబడినది. ఇది గోతమముని కృత సూత్రములు. వాత్స్యాయనముని కృతభాష్య సమేతము. ౪. పతంజలి ముని కృత యోగశాస్త్రము. వ్యాసముని కృతభాష్యసమేతము. న్యాయ, వైశేషిక, మీ మాంసా శాస్త్రముల శ్రవణమననముల మూలమున పదార్థముల ఆను మానిక జ్ఞానము కలుగును. ఆపదార్థముల సాక్షాత్కారము యోగశాస్త్రా భ్యాసమున గలుగును. ౫. సాంఖ్యశాస్త్రము ఇది కపిలముని కృత సూత్ర గ్రంథము. భాగురిముని కృతభాష్య సమేతము. ఇందు ప్రకృతి మున్నగు

తత్వములు లెక్కింప బడినవి. ప్రకృతిపురుష వివేక మీ గ్రంథపఠనమువలన గల్గును. ౬. వేదాంతశాస్త్రము వ్యాసముని కృతసూత్రములు. బౌధాయన వృత్త్యాది వ్యాఖ్యా సహితము. ఈ యారు శాస్త్రములు వేదములకు ఉపాంగములు. ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరీయ, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్య కోపనిషత్తులు పదియు నుపాంగములుగా నెంచబడును. శాఖలు, శాఖాంతరములు వీనితోగూడిన నాలుగు వేదములు, నాలుగుపవేదములు, ఆరు అంగములు ఉపాంగములు నన్నియు కలిసి చతుర్దశ విద్యలనబడును. వీనిని మనుష్యులు తప్పక చదువవలెను.

సం॥ ఏతాసాం పఠనార్థం ఏదితత్త్వన్ మానస బాహ్యజ్ఞాన క్రియాకాండసాక్షాత్కరణాచ్చ మహా విద్వాన్ భవతీతి నిశ్చేతవ్యమ్. ఏత ఈశ్వరోక్తా వేదాః, తద్వ్యాఖ్యానమయా బ్రాహ్మణాదయో గ్రంథాః- ఆర్షా వేదానుకూలాః సత్య ధర్మ విద్యాయుక్తాః, యుక్తి ప్రమాణసిద్ధా ఏవ మానసీయాః సంతి. వైవైతేభ్యో భిన్నాః, పక్షపాత క్షుద్ర విచార స్వల్పవిద్యాఽధర్మాచరణ ప్రతిపాదనాః అనాప్తోక్తా వేదార్థవిరుద్ధా యుక్తి ప్రమాణవిరహా గ్రంథాః కేనాపి కదాచిదంగీకార్యా ఇతి.

తేచ సంక్షేపతః-పరిగణ్యంతే రుద్రయామలాదయ స్తంత్రగ్రంథాః, బ్రహ్మవైవర్తాదీని పురాణానిచ. ప్రక్షిప్త శ్లోక త్యాగాయా మనుస్మృతేర్ వ్యతిరిక్తాః స్మృతయః. సారస్వత చంద్రికా కౌముద్యాదయో వ్యాకరణాభాస గ్రంథాః. మీ మాంసా శాస్త్రాది విరుద్ధ నిర్ణయ సింధ్వాదయో గ్రంథాః. వైశేషిక న్యాయశాస్త్ర విరుద్ధా స్తర్క- సంగ్రహ మారభ్య జాగదీశ్యంతా న్యాయాభాసా గ్రంథాః. యోగశాస్త్ర విరుద్ధా హర ప్రదీపికాదయో గ్రంథాః సాంఖ్య శాస్త్రవిరుద్ధాః సాంఖ్యతత్వ కౌముద్యాదయః; వేదాంత శాస్త్రవిరుద్ధా వేదాంత సార పంచదశీ యోగ వాసిష్ఠాదయో గ్రంథాః, జ్యోతిషశాస్త్ర విరుద్ధా ముహూర్త చింతామణాదయో ముహూర్త జన్మపత్ర ఫలాదేశ విధాయకా గ్రంథాః. తథైవ శ్రౌత్య సూత్ర విరుద్ధా స్త్రికండికాస్నాన సూత్ర పరిశిష్టాదయో గ్రంథాః.

మార్గశీర్షైకాదశీ కాశీస్థల జల సేవన యాత్రాకరణ దర్శన నామస్మరణస్నాన జడమూర్తిపూజాకరణమాత్రేణ చ ముక్తిభావన పాపనివారణ మాహాత్మ్య విధాయకాః సర్వేగ్రంథాః తథైవ పాఖండి సంప్రదాయి నిర్మితాని సర్వాణి పుస్తకాని చ నాస్తికత్వ విధాయకా గ్రంథాశ్చోపదేశాశ్చ తే సర్వే వేదాది శాస్త్రవిరుద్ధా యుక్తి పరీక్షాహీనాః సంత్యతః శిష్టైరగ్రాహ్యా భవంతి.

తె॥ ఈ పదునాలుగు విద్యలు బాగుగ నేర్చినందున మానసిక జ్ఞానము, బాహ్య జ్ఞానము కలిగి క్రియాకాండము సాక్షాత్కార మగుటచే మనుష్యుడు మహావిద్వాంసుడగును. వైన జూపబడిన గ్రంథములను, స్వతః, పరతః ప్రమాణములుగ నంగీకరించి చదివి, చదివింపవలెను. భిన్నగ్రంథములను జదువరాదు. పతుపాతముగలవారు, తుద్రబుద్ధులు, విద్యలను బాగుగ నేర్వ నివారు, అధర్మాత్ములు, అసత్యవాదులు - వేదార్థములకు విరుద్ధముగా, యుక్తి ప్రమాణశూన్యముగ వ్రాసిన గ్రంథములు స్వీకరింపరాదు. అట్టి నిషిద్ధములైన గ్రంథములలో ముఖ్యములైన వాని నామములిట జూపు చున్నాము. రుద్రయామలాది తంత్రగ్రంథములు. బ్రహ్మవైవర్తము, శ్రీమద్భాగవతము మున్నగు పురాణములు. సూర్యగాథాద్యుప పురాణ ములు మనుస్మృతిలోని ప్రక్షిప్త శ్లోకములు; మనుస్మృతి కాక మిగిలిన స్మృతులు. వ్యాకరణ విరుద్ధములగు సారస్వత చంద్రిక, కౌముది మున్నగు గ్రంథములు. మీ మాంసాశాస్త్రమునకు విరుద్ధములైన నిర్ణయ సింధ్వా దులు, వైశేషిక, న్యాయశాస్త్ర విరుద్ధములైన తర్కసంగ్రహము మొదలు జాగదీశ్యంత న్యాయాభాస పుస్తకములు, యోగశాస్త్రమునకు విరుద్ధము లైన హఠయోగ ప్రదీపికాదులు, సాంఖ్యశాస్త్రమునకు విరుద్ధములైన సాంఖ్య తత్వకౌముద్యాదులు వేదాంతమున, పంచదశి, యోగ వాసిష్ఠా దులు, జ్యోతిఃశాస్త్రమునకు విరుద్ధములగు ముహూర్తచింతామణ్యాదులు, ముహూర్త జన్మపత్ర ఫలాదేశ పుస్తకములు, శ్రౌతసూత్రములకు విరుద్ధ ములగు త్రికండికాస్నాన విధాయకాది సూత్రపుస్తకములు, మార్గశీర్ష ఏకాదశ్యాది వ్రతములు, కాశ్యాది స్థలములు, పుష్కరగంగాది జలములు, యాత్రా మాహాత్మ్యములను దెలుపు పుస్తకములు, దర్శనము, నామస్మర ణము, విగ్రహారాధనలు చేసినందుననే ముక్తికలుగునని చెప్పు పుస్తకములు, ఇచ్ఛే పాపనివారణము, ఈశ్వరావతారము, సందేశమును దెచ్చు దూతలు వీనిని విధించు గ్రంథములు, శైవ, శాక్త, గాణాపత్య, వైష్ణవ సంప్రదాయ కుల గ్రంథములు, నాస్తిక్యమును జెప్పు పుస్తకములు నాస్తికోపదేశములు, ఇవి యన్నియు వేదవిరుద్ధములు. యుక్తిసంగతములుకావు. ప్రమాణ పరీక్షలకు నిలబడని గ్రంథములు. కావున వీనిని పఠింపరాదు.

పూ. ప: తేషు బహ్వనృత భాషణేషు కిం చిత్సత్యమప్య గ్రాహ్యం భవితు మర్హతి విషయుక్తాన్నవత్?

ఉ. ప: యథా పరీక్షకా విషయుక్త మమృతతుల్య మప్యన్నం పరీక్ష్య త్యజంతి తద్వ దప్రామాణా గ్రంథా స్త్యాజ్యాఏవ?

పూ. ప: కుతః?

ఉ. ప: తేషాం ప్రచారేణ వేదానాం సత్యార్థాప్రవృత్తే స్తదప్రవృత్త్యా హ్యసత్యార్థాంధకారాపత్తేః, అవిద్యాంధకారతయా యథార్థజ్ఞానానుత్పత్తేశ్చేతి.

అథ తంత్ర గ్రంథానాం మిథ్యాత్వం ప్రదర్శ్యతే - తత్ర పంచమకార సేవనే నైవ ముక్తిర్ భవతి, నాన్యథేతి. తేషాం మతం యత్రేమే శ్లోకాః సంతి:-

"మద్యం మాసంచ మీనంచ ముద్రా మైథునమేవచ.
ఏతే పంచ మకారాశ్చ మోక్షదా హి యుగేయుగే" ౧ కాలతంత్రే.

"పీత్వా పీత్వా పునఃపీత్వా యావత్ పతతి భూతలే
పునరుత్థాయ వై పీత్వా పునర్ జన్మ న విద్యతే" ౨
మహానిర్వాణతంత్రే.

"ప్రవృత్తే భైరవీచక్రే సర్వే వర్ణా ద్విజాతయః
నివృత్తే భైరవీచక్రే సర్వే వర్ణాఃపృథక్ పృథక్" ౩ కులార్ణవేచ.

"మాతృయోనిం పరిత్యజ్య విహరేత్ సర్వయోనిషు
లింగం యోన్యాంతు సంస్థాప్య జపే న్మంత్ర మతంద్రితః" ౪
జ్ఞానసంకలినీతంత్రే.

"మాతరమపి న త్యజేత్" ఇత్యాద్యనేకవిధ మల్ప బుద్ధ్యధర్మాత్మేయస్తర్మా నార్యాభిహితయుక్తి ప్రమాణ రహితం వేదాదిభ్యోఽత్యంత విరుద్ధ మనార్ష మశ్లీల ముక్తం. తచ్ఛిష్టైర్ న కదాపి గ్రాహ్యమితి. మద్యాది సేవనేన బుద్ధ్యాది భ్రంశా న్ముక్తిస్తు న జాయతే, కింతు నరకప్రాప్తిరేవ భవతీత్యన్యత్ సుగమం ప్రసిద్ధంచ.

ఏవ మేవ బ్రహ్మవైవర్తాదిషు మిథ్యాపురాణ సంజ్ఞాసు, కించ నవీనేషు మిథ్యాభూతా బహ్వ్యః కథా లిఖితా స్తాసాం స్థాలీపులాక న్యాయేన స్వల్పాః ప్రదర్శ్యంతే. తత్రైవమేకా కథా లిఖితా:- ప్రజాపతిర్ బ్రహ్మా చతుర్ముఖో దేహధారీ స్వాం సరస్వతీం దుహితరం మైథునాయ జగ్రాహేతి. సా మిథ్యై వాసి.

పూ. ప: కుతః ?

ఉ. ప: అస్యాః కథాయా అలంకారాభిప్రాయత్వాత్. తద్యథా:

తె॥ పూ. ప: ఈ యసత్య గ్రంథములందుగల సత్యముకూడ విషయుక్తాన్నము వలె అగ్రాహ్యమేనా ?

ఉ. ప: అమృతమువంటి యన్నమునందును విషము కలిసిన నంతయు త్యజింపబడును. అట్లే యీ యసత్య గ్రంథములను త్యజింపవలెను. వాని నుండి సత్యము గ్రహింపదలచినచో సత్యప్రకాశకములగు వేదాది శాస్త్రముల ప్రచారము లోపించును. సత్యగ్రంథముల ప్రచారార్థమై అసత్య గ్రంథములను ద్యజించుటయే యుక్తము. కారణమేమన:- సత్య విద్యా ప్రచారము లేనినాడు. జ్ఞానమెట్లు కలుగును? అదిలేక యున్నతి కలుగదు. అందువలన మనుష్యుడు దుఃఖసాగరమున మునిగి తేలుచుండును.

పూర్వము నిర్దేశించిన యప్రమాణ గ్రంథముల దోషములను సంక్షేప ముగ నిటజూపుదుము. తాంత్రికులు పంచమకార సేవనమున ముక్తి కలుగు నందురు. ఇందుల కుదాహరణముగ తంత్ర గ్రంథములందెట్టి మంత్రములు వ్రాయబడినవో చూడుడు.

(మద్యం మాంసం) మద్యపానము, మత్స్య-మాంసభక్షణము, ఎల్లరు నొకచోచేరి కలిసి భక్ష్యా భక్ష్యముల నారగించుట, ముద్ర, మైథునము, కన్య, తోబుట్టువు. మాత, కోడలు అని విచారింపక యెల్లరితోను వ్యభిచరించుట యను నిట్టి 'పంచ మకారముల' ను సేవించుటవలన ముక్తికలుగును. ౧

కౌలీతంత్రము.

(పీత్వా పీత్వా) కొండొక గృహమున నాలుగుస్థానములందు మద్య ప్రాంతములనుంచి, యొక వైపునుండి ప్రారంభించి, నిలబడియే మద్య పానము చేయుచు నెల్ల తావులలోనున్న మద్యపాత్రలనుండి క్రమముగా నొకదాని తరువాత మరియొక పాత్రనుండి మద్యమును తీసికొని బాగుగ త్రావి మత్తిల్లి పడిపోవువరకు నట్లు చేయవలెను. ఇట్లు మాటిమాటికి త్రావి పడిపోయిన జన్మ మరణ దుఃఖముల నుండి విముక్తి కలుగును. ౨

మహా నిర్మాణ తంత్రము.

(ప్రవృత్తే భైరవీచక్రే) వామ మార్గులు - తాంత్రికులు, అప్పుడప్పుడు నొకచో సమావేశమగుదురు. అట్టివేళ బ్రాహ్మణుడు మొదలు చండాలుర

వరకు స్త్రీ పురుషులెల్లరు జేరుదురు. వారొక స్త్రీని నగ్నగాజేసి యాపె యోనిని బూజింతురు. అప్పుడప్పుడు పురుషుని నగ్నునిజేసి యతని లింగమును బూజించుటయుగలదు. తరువాత మద్యము నొక పాత్రలోనింపి యా స్త్రీ పురుషులకు ద్రావింతురు. ఆ పాత్రతోనే మిగిలినవారును ద్రావి, మాంసాదులను బాగుగ సేవింతురు. మత్తిల్లువరకు నట్లే చేయుదురు. తదుపరి యొక స్త్రీతో నొక పురుషుడు కానీ, యనేకులు కాని మైథునము చేయుదురు. ఇట్లు కాలముగడపి చివరకు వెళ్లునప్పుడు ఎవరి వర్ణము వారిదేననిచెప్పి వేరగుదురు. ఆ రంగమున నున్నంతవరకు నెల్లవర్ణముల వారు బ్రాహ్మణులేయట" ౩ (పులార్ణవ తంత్రము.)

(మాతృయోనింపరిత్యజ్య) తల్లిని విడిచి యెల్ల స్త్రీలతోను వ్యభిచరింప వచ్చును. లింగమును యోనియందుంచి మంత్రమును జపింపవలెను. ఇందు దోషములేదు. ౪ (జ్ఞాన సంకలనీ తంత్రము.)

కొందఱు 'తల్లినికూడ పదలకూడదు' అని యెంచువారును గలరు. తంత్ర గ్రంథములలో నిట్టి యనర్థము లెన్నియో వ్రాయబడియున్నవి. వేదాది సత్యశాస్త్రములకు యుక్తి ప్రమాణములకు విరుద్ధములు కావున సత్పురుషులు వీనిని గ్రహింపరాదు. మద్యాదులను సేవించిన ముక్తిగల్గు ననుట వెఱ్ఱి. దానివలన బుద్ధినశించును. దుఃఖరూప నరకము వాటిల్లును.

ఇట్లే బ్రహ్మవైవర్తాది పురాణములు, శ్రీమద్ భాగవతాది గ్రంథములు వ్యాసునిపేరుతో సాంప్రదాయకులు రచియించిరి. అవి పురాణములు కావు. వానిని నవీనములనుటయే యుచితము. వాని మిథ్యాత్వమును నిరూపించుట కిట కొన్నికథలు సంక్షేపముగ వ్రాయుచున్నాము.

భాగవతమున నొక కథ యిట్లున్నది-'చతుర్ముఖుడైన దేవాధారియగు బ్రహ్మ తన కన్యయగు సరస్వతిని మైథునార్థము పట్టుకొనెను' ఈకథ యసత్యము. కారణమేమన: ఈకథ-యాలంకారికము. అందువలన నభిప్రాయము తెలిసికొనజాలక యిట్లు వ్రాసిరి.

సం॥ "ప్రజాపతిర్ వై స్వాం దుహితర మభ్యధ్యాయద్దివ మిత్యన్య ఆహురుషస మిత్యన్యే. తామృశ్యోభూత్వా రోహితం భూతామభ్యైత్ తస్య యద్రేతసః ప్రథమ ముదధీప్యత తదసా వాదిత్యోభవత్" ఐ. పం. ౩-కండి. ౩౩-౩౪.

"ప్రజాపతిర్ వై సుపర్ణో గరుత్మా నేష సవితా" శత. కాం. ౧౦-౨౪.
"తత్ర పితా దుహితుర్ గర్భం దధాతి పర్జన్యః పృథివ్యాః"
నిరు. అ-౪. ఖం-౨౧.

"ద్యౌర్మే పితా జనితా నాభిరత్రబంధుర్ మే మాతా పృథివీ మహీయమ్.
ఉత్తానయోశ్చమ్వోర్యోని రంతరత్రా పితాదుహితుర్ గర్భ మాధాత్" ౧
ఋ. మం-౧. సూ-౧౬౪. మం-౩౩.

"శాసద్వహ్ని దుహితుర్నప్త్యంగా ద్విద్వాం ఋతస్య దీధితిం సపర్యన్.
పితా యత్ర దుహితుః సేకమృంజన్సం శగ్మ్యేన మనసా దధన్వే" ౨
ఋ. మం. ౩. సూ. ౩౧. మం. ౧.

సవితాసూర్యః సూర్యలోకః ప్రజాపతిసంజ్ఞకోఽస్తి, తస్యదుహితాకన్యావద్ ద్యౌరుషాచాస్తి, యస్మాద్ యదుత్పద్యతే తత్తస్యాపత్యవత్, స తస్య పితృవదితి రూపకాలంకారోక్తిః. స చపితా తాం రోహితాం కించిద్రక్త-గుణ ప్రాప్తాం స్వాందుహితరం కిరణైర్ ఋష్యవచ్ఛీఘ్రమధ్యధ్యాయత్ ప్రాపోన్నేతి. ఏవం ప్రాప్తః ప్రకాశాఖ్యం మాదిత్యం పుత్రమజీజన దుత్పాదయతి. అస్య పుత్రస్య మాతృవదుషా పితృవత్ సూర్యశ్చ.

పూ. పః కుతః ?

ఉ. పః తస్యాముషసి దుహితరి కిరణరూపేణ వీర్యేణ సూర్యాద్దివసస్య పుత్రస్యోత్పన్నత్వాత్. యస్మిన్ భూప్రదేశే ప్రాతః పంచఘటికాయాం రాత్రౌ స్థితాయాం కించిత్ సూర్యప్రకాశేన రక్తతా భవతి తస్యోషా ఇతిసంజ్ఞా. తయోః పితాదుహిత్రోః సమాగమా దుత్కటదీప్తిః ప్రకాశాఖ్య ఆదిత్య పుత్రో జాతః. యథా మాతాపితృభ్యాం సంతానోత్పత్తిర్ భవతి, తథైవాత్రాపి బోధ్యమ్.

పూ. పః కుతః ?

ఉ. పః పర్జన్యాదద్భ్యః పృథివ్యా ఉత్పత్తేః. అతః పృథివీ తస్య దుహితృవదస్తి. స పర్జన్యో వృష్టిద్వారా తస్యాం వీర్యవజ్జలప్రక్షేపణేన గర్భం దధాతి. తస్మాద్ గర్భా దోషధ్యాదయోఽపత్యాని జాయంతే. అయమపి రూపకాలంకారః.

అత్రవేద ప్రమాణమ్. (ద్యౌర్మేపితా) ప్రకాశో మమపితా, పాలయితాస్తి (జనితా) సర్వవ్యవహారాణా ముత్పాదకః. అత్రద్వయోః సంబంధ

త్వాత్. తత్రేయం పృథివీ మాతా మానకర్త్రీ. ద్యుయోశ్చమోశ్చ పర్జన్య పృథివ్యోః సేనావదుత్తానయో రూర్ధ్వం తానయో రుత్తాన స్థితయో రలంకారః. అత్ర పితా పర్జన్యో దుహితుః పృథివ్యా, గర్భం జలసమూహ మాధాత్. ఆ సమంతాద్ ధారయతీతి రూపకాలంకారో మంతవ్యః. ౧

(శాసద్వహ్నా) అయమపి మంత్రోఽన్యేవాలంకారస్య విధాయకోస్తి. వహ్నా శబ్దేన సూర్యో, దుహితాఽస్య పూర్వోక్తైవ. స పితా, స్వస్యా ఉషసో దుహితుః, నేకం కిరణాఖ్యవీర్యస్థాపనేన గర్భాధానం కృత్వా దివసపుత్ర మజనయదితి. ౨

అస్యాం పరమోత్తమాయాం రూపకాలంకార విధాయిన్యాం నిరుక్తబ్రాహ్మణేషు వ్యాఖ్యాతాయాం కథాయాం సత్యమపి బ్రహ్మవైవర్తాదిషు భ్రాంత్యా యాః కథా అన్యథా నిరూపితా స్తా నైవ కదాచిత్ కేనాపి సత్యా మంతవ్యా ఇతి.

తె॥ (ప్రజాపతిర్వై స్వాందుహితర మభ్యధ్యాయత్) ఈ బ్రాహ్మణవాక్యము నందు ప్రజాపతి పదము నకర్థము సూర్యుడు. అతనికి ప్రకాశము, ఉషయు రెండును కన్యల వంటివి. ఏది దేనివలన గలుగునో యది దానికి సంతాన మనదగును. ఐదు ఘడియల రాత్రి యున్నదనగా సూర్యోదయానికి ముందు పూర్వదిశయందు రక్తిమ-ఎరుపురంగు-కనిపించును. అది ఉషయనబడును. సూర్యకిరణములచే నుత్పన్నమగును కావున నది సూర్యునకు పుట్టిన కన్యగా వ్యవహరింప బడును. సూర్యకిరణములలో నే కిరణము మొదట నా యుషఃకన్యకు సమ్ముఖమున బడునో యదియే వీర్యస్థాపనగా నెంచబడును. సూర్యకిరణ. ఉషస్సంయోగమువలన నేర్పడు సంతానమే దినము. రూపకాలంకారమున కిదియొక దృష్టాంతము.

శతపథ బ్రాహ్మణమున సూర్యునకు 'ప్రజాపతి' 'సవితా' యని రెండు నామములు చెప్పబడినవి.

ఇచ్లే నిరుక్తమునందును రూపకాలంకారముతో నొక కథ నిర్దేశింప బడినది. అందు పర్జన్యుడు-మేఘము తండ్రిగాను, పృథివి పుత్రిక-కన్యగాను వర్ణించుట చూడనగును.

అందులకు కారణమేమియన! పృథివి జలమునుండి యుత్పన్నమగును. కావున జలరూపమగు మేఘునకు పృథివి పుత్రికయైనది. మేఘము వర్షించినపుడు జలము భూమియందు పడును. ఇదియే మేఘుడు (తండ్రి) భూమి

(కన్య) యందు వీర్యాధానము చేసినట్లు వర్ణింపబడినది. వర్షమునకు తదు పరి భూమియందు ఓషధు లుత్పన్నములగును. ఈ ఓషధులే మేఘునకు భూపుత్రికయందు కలిగిన పుత్రులు. ఈ కథకు మూలమయిన ఋగ్వేద మంత్రమిది.

(ద్యౌర్ మేపితా) ద్యౌ:-సూర్యప్రకాశము. ఈ మంత్రమునందు సూర్య ప్రకాశము తండ్రిగాను, భూమి తల్లిగాను, ఓషధ్యాదులు సంతానముగాను రూపింప బడినవి. సూర్యుడు సర్వసుఖములకు కారణమగుటచే నతడు తండ్రికి సమానుడు. (మేమాతా పృథివీ) భూమి విశాలమైనది. మాన్యతకు హేతువు. కావున తల్లివంటిది. (ఉత్తానయోః) పైన సూర్యుడు క్రింద భూమి, ఇవిరెండును, క్రిందనొక వస్త్రమును బరిచి దానిపై సంతానమును పరుండబెట్టి పైన నొకవస్త్రముతో చాందినీ కట్టినట్లూహింపదగినవిగా కన బడును. లేక యీ పృథివీమేఘములు ఒక సేనకు మరియొకసేన యెదు రెదురుగా నిలబడియున్నట్లు నూహింపవచ్చును. ఇట్లే మేఘమునకు భూమి కినిగల సంబంధమును జెప్పవచ్చును. ఇందు యోనిస్థానమున భూమిని, గర్భస్థాపనచేయువాడు మేఘుడనియు జెప్పనగును. భూమియనెడి యోని యందు మేఘుడు జలరూప వీర్యమును స్థాపించును. భూమి యాజలమును గర్భమున ధరించి ఓషధులనెడి పుత్రులను - సంతానమును - గనును. వానిమూలమున జగత్పాలన జరుగును. ౧

(శాసద్వహ్ని) ఈ మంత్రముకూడ రూప కాలంకారమునే దెలుపును. ఇందలి వహ్ని శబ్దము సూర్యబోధకము ఆ సూర్యునికిదుహిత-కన్య పూర్వం చెప్పిన ఉషస్సే. ఆ యుషస్సు జన్మకు కారణమైన సూర్యుడు (పిత) తన కన్యయనదగు నుషస్సునందు కిరణరూప వీర్యమును స్థాపించుటయే గర్భా దానము. అందువలన 'దివసము' అనెడి పుత్రుడు జన్మించునని యభి ప్రాయము. ౨

ఇట్లు రూపకాలంకారముతో వేదమునందును బ్రాహ్మణ నిరుక్తాది గ్రంథములందును ప్రాకృతిక విషయములు వర్ణింపబడినవి. ఈ విషయమును సరిగా తెలిసికొనక బ్రహ్మవైవర్త, శ్రీమద్ భాగవతాది గ్రంథములలో విపరీతార్థములు కలుగునట్లు వికటముగా కథలు వ్రాయబడినవి. కావున విద్వాంసులీ కథలనువిశ్వసింపక సత్యవిషయముల నెరింగి వానిని ప్రచారము చేయవలెను.

సం॥ తథాచ కశ్చిద్దేహధారీంద్రో దేవరాజ ఆసీత్. స గోతమస్త్రియాం జారకర్మ కృతవాన్. తస్మై గోతమేన శాపోదత్త స్త్వం సహస్రభగో భవేతి. తస్యై అహల్యాయై శాపో దత్తస్త్వం పాషాణశిలా భవేతి. తస్యా రామపాద రజఃస్పర్శేన శాపస్య మోక్షణం జాతమితి. తత్రేదృశ్యో మిథ్యైవ కథాః సంతి.

కుతః? అసామఞ్జస్యలంకారార్థత్వాత్. తద్యథా.

"ఇంద్రాగచ్ఛేతి. గౌరావస్కంది న్నహల్యాయై జారేతి. తద్యన్యేవాస్య చరణాని తైరే వైన మేతత్ ప్రముమోదయిషతి" శత. ౩-౩-౪-౧౬.

"రేతః సోమః" శత. ౩-౩-౩-౧.

"రాత్రి రాదిత్యస్యాదిత్యోదయేఽంతర్ధీయతే" నిరు. అ-౧౨. ఖం-౧౧.

"సూర్యరశ్మిశ్చంద్రమా గంధర్వ ఇత్యపి నిగమో భవతి. సోఽపి గౌరుచ్యతే" నిరు. అ-౨. ఖం-౬.

"జార ఆధః జార ఇవ భగమ్. ఆదిత్యోఽత్ర జార ఉచ్యతే, రాత్రేర్ జరయితా" నిరు. ౩-౧౬.

"ఏష ఏవేంద్రో య ఏష తపతి" శత. ౧-౬-౪-౧౮

ఇంద్రః సూర్యో య ఏష తపతి; భూమిస్థాన్ పదార్థాంశ్చ ప్రకాశయతి. అస్యేంద్రేతి నామ పరమైశ్వర్య ప్రాప్తేర్ హేతుత్వాత్. స అహల్యాయా జారోఽస్తి. సా సోమస్య స్త్రీ, తస్య గోతమ ఇతి నామ. గచ్ఛతీతి గౌరతి శయేన గౌరితి గోతమశ్చంద్రః, తయోః స్త్రీ పురుషవత్ సంబంధోఽస్తి. రాత్రి రహల్యా. కస్మాత్? అహర్దినం లీయతేఽస్యాం తస్మాద్ రాత్రి రహల్యోచ్యతే. స చంద్రమాః సర్వాణి భూతాని ప్రమోదయతి. స్వస్త్రియా అహల్యయా సుఖయతి. అత్ర స సూర్య ఇంద్రో, రాత్రే రహల్యాయా గోతమస్య చంద్రస్య స్త్రియా జార ఉచ్యతే. కుతః? అయం రాత్రేర్ జరయితా. 'జ్యాష్' వయోహానావితి. ధాత్వర్థోఽభి ప్రేతోఽస్తి. రాత్రే రాయుషో వినాశక ఇంద్రః సూర్య ఏవేతి మంతవ్యమ్.

ఏవం సద్విద్యోపదేశార్థాలంకారాయాం భూషణ రూపాయాం సచ్ఛాస్త్రేషు ప్రణీతాయాం కథాయాం సత్యాం, యా నవీనగ్రంథేషు పూర్వోక్తా మిథ్యా కథా లిఖితాఽస్తి, సా కేనచిత్ కదాపినైవ మంతవ్యా, హ్యేతాదృశ్యోఽన్యాశ్చాపి.

తె॥ ఇంద్రాహల్యల కథ: మూఢులీకథ ననేక విధముల వికృతమొనర్చి వ్రాసి యున్నారు

ఇంద్రుడొక దేవాధారి దేవత. అతడు దేవలోకమున దేవతలకు రాజు అతడు గోతమ మహర్షి భార్య యహల్యతో జారకర్మము నాచరించును. గోతముడది చూచి, 'ఇంద్ర' నీవు వేయి భగములు-యోనులు గలవాడ వగుము. అని యింద్రుని, 'నీవు శిలారూప వగుము' అని యహల్యను శపించెను. అప్పుడాయిరువురును గోతముని శాప మోక్షణార్థమై ప్రార్థింపగా నతడు, 'నీ వేయి భగముల స్థానమున వేయి కన్నులగును' అని యింద్రుని. 'రామచంద్రుని పాదరజ స్పర్శవలన మరల నీవు నీ స్వరూపమును బొందుదువు' అని యహల్యను ననుగ్రహించెను. తదుపరి రామచంద్రుని పాదరజః స్పర్శవలన నహల్య స్వస్వరూపమును బొందినదనియు పుస్తకములందు వ్రాయబడినది. ఇట్టి వికృత కథలు సత్యగ్రంథములందులేవు. వాస్తవమున నీకథయు రూపకాలంకారమే.

(ఇంద్రాగచ్ఛేతి) సూర్యుడు ఇంద్రుడనియు, రాత్రి యహల్యయనియు చంద్రుడు గోతముడనియు, నీ స్థలమున తెలిసికొనవలెను. రాత్రి చంద్రుడు స్త్రీ పురుష రూపమున - పత్నీ పతుల - రూపమున అలంకారికముగ వర్ణింప బడినవి. చంద్రుడు తన స్త్రీ యగు రాత్రివలన నెల్లరకు నానందము గలిగించును. ఆ రాత్రి రూపస్త్రీకి జారుడు ఆదిత్యుడు-సూర్యుడు సూర్యుడుదయించగానే రాత్రి యంతర్ధాన మగును. సూర్యుడు రాత్రి యందుగల రూపమును శృంగారమును తెడగొట్టువాడు-అనిభావము. ఇట చంద్రుని పురుషునితోను, రాత్రిని స్త్రీతోను బోల్చి రూపకాలంకారముతో స్త్రీ పురుషులవలె వర్ణింపబడినది. స్త్రీ పురుషులుకలిసి యుండునట్లు రాత్రి, చంద్రులు కలిసియుండుట ప్రాకృతికము. చంద్రుడిట గోతముడనబడుటకు కారణము. చంద్రుడు వేగముగ నడుచును. గోతముడు-వేగముగ నడుచువాడు (అహస్సు) దినము (లీయతే) లీనమగును రాత్రి యందు కావున అహల్య-రాత్రియనబడును. రాత్రి రాగానే దినము దానిలో లీనమగును-నశించును. అని భావము. సూర్యుడుదయింపగానే రాత్రినశించును-సూర్యుడిట ఇంద్రుడుగా వర్ణింపబడినాడు. సూర్యుడు రాత్రికి జారుడు-ఆయువును నశింపజేయువాడు.

'జృమ్భ్' ధాతువునకు ఆయునాశనము - వయోహాని-యనియర్థము. దానితో జారుడను పదమేర్పడుచున్నది. సూర్యోదయము కాగానే రాత్రి తొలగిపోవును. కావున సూర్యుడు రాత్రిజారుడని - అహల్యా జారుడని యాలంకారికముగ చెప్పబడినట్లు తెలిసికొనవలెను. ఇట్టి యుత్తమ రూపకాలంకారముతో జెప్పబడిన ప్రాకృతిక విషయముల నర్థము చేసికొనలేని యల్పబుద్ధులు విషయమును వికృతకథగా వర్ణించియున్నారు. కావున విద్వాంసులు పురాణములని చెప్పబడు గ్రంథములందలి యీ కథలనెన్నడు సత్యములని విశ్వసింపరాదు.

సం॥ ఏవ మేవేంద్రః కశ్చిద్దేహధారీ దేవరాజ ఆసీత్తస్య త్వష్టురపత్యేన వృత్రాసురేణేంద్రో నిగలితోఽతో దేవానాం మహద్ భయమభూత్, తే విష్ణుం శరణం గతాః. విష్ణు రుపాయం వర్ణితవాన్ 'మయా ప్రవిష్టేన సముద్రఫేనేనాయం హతో భవిష్యతీతి' ఈ దృశ్యః ప్రమత్తగీతవత్ ప్రలపితాః కథాః పురాణభాషాదిషు నవీనేషు గ్రంథేషు మిథ్యైవ సంతీతి భద్రైర్ విద్వద్భిర్ మంతవ్యమ్. కుతః ? ఏతాసా మవ్యలంకారవత్వాత్-తద్యథా.

"ఇంద్రస్య ను వీర్యాణి ప్రవోచంయాని చకార ప్రథమాని వజ్రీ-
అహన్నహి మన్వపస్తతర్ద ప్ర వక్షణా అభినత్ పర్వతానామ్" ౧

ఋ. ౧-౩౨-౧.

ఇంద్రస్య సూర్యస్య పరమేశ్వరస్య వా తాని వీర్యాణి-పరాక్రమా నహం ప్రవోచం కథయామి; యాని ప్రథమాని పూర్వం, (ను) ఇతి వితర్కే, వజ్రీ చకార (వజ్రీ) వజ్రః ప్రకాశకః ప్రాణో వాఽస్యాస్తీతి.

"వీర్యం వై వజ్రః" శత. కా. ౭-౫-౪.

స అహిం మేఘ మహన్ హతవాన్. తంహత్వా పృథివ్యామను పశ్చా దప స్తతర్ద-విస్తారితవాన్, తాభిరద్భిః ప్రవక్షణా నదీస్తతర్ద-జల ప్రవాహేణ హింసితవాన్. తటాదీనాం చ భేదం కారిత వానస్తి. కీదృశ్య స్తా నద్యః ? పర్వతానాం మేఘానాం సకాశా దుత్పద్యమానాః యజ్జల మంతరిక్షే ద్ధింసిత్వా నిపాత్యతే తద్ వృత్రస్య శరీరమేవ విజ్ఞేయమ్.

తె॥ ఇంద్ర వృత్రాసురులకథ - పౌరాణికులు దీనిని గూడ వికృతము చేసియున్నారు. ఈకథను జదివినవారి కిదియుక్తి ప్రమాణములకు విరుద్ధముగా దోచును. కథా స్వరూపమిది. "త్వష్టృకుమారుడు వృత్రుడను" వాడు

దేవరాజగు నింద్రుని ద్రిమింగివేసినాడు. అప్పుడు దేవతలు భయపడి విష్ణువు కడకేగిరి. విష్ణు వావృత్రుని చంపునుపాయము చెప్పెను 'నేను సముద్రపు నురుగులో చేరుదును. మీ రా నురుగునెత్తి వృత్రాసురుని. గొట్టుడు. అతడు మరణించును' అని ఇది పురాణకథ. పిచ్చివారు కల్పించినట్లు లేదా? ఇయ్యది సత్యముకాదు. బుద్ధిమంతులు దీనిని విశ్వసింపరాదు. కారణమేమన వాస్తవమున నిదియు నాలంకారిక వర్ణనమే. సత్యగ్రంథములలో నీకథకు సంబంధించిన విషయమెట్లున్నదో చూడుడు.

(ఇంద్రస్యను వీర్యాణి) ఈ మంత్రమునగల యింద్రపదము సూర్యుని దెలుపును. ఆ సూర్యుని పరాక్రమములను మనము చెప్పుదుము. సూర్యుడు తేజోవంతుడు. అతడు తన కిరణములతో వృత్రుని - మేఘుని కొట్టును. అప్పు డా మేఘుడు చచ్చి భూమిపై బడును. తన జలరూపమగు శరీరము భూమిలో వ్యాపింపజేయును. అందువలన పెద్ద పెద్ద నదు లాజలముతో నిండి క్రమముగా మరల సముద్రమున జేరును. ఆ నదులెట్టి వా యన? పర్వతము-మేఘముల వలన నేర్పడి జలమును ప్రవహింపజేయునవై యుండును. ఇంద్రుడు సూర్యుడు-మేఘరూప వృత్రునిచంపి యాకాశమునుండి భూమి మీద పడవేసినపుడతడు వృత్రుడు-భూమిమీద శయనించును. ౧

సం॥ "అహన్నహిం పర్వతే శిశ్రియాణం త్వష్టాస్మై వజ్రం స్వర్యం తతక్ష.
వాశ్రా ఇవ ధేనవః స్యందమానా అజ్జః సముద్ర మవజగ్ముర్ఆపః" ౨
ఋ. ౧-౩౨-౨.

అగ్రే మంత్రాణాం సంక్షేపతోఽర్థో లిఖ్యతే.

(త్వష్టా) సూర్యః (అహన్నహిం) తం మేఘ మహన్హతవాన్. కథం హతవానిత్యత్రాహ - అస్మై అహయే వృత్రాసురాయ మేఘాయ, (పర్వతే శిశ్రియాణమ్) మేఘే శ్రితమ్. (స్వర్యమ్) ప్రకాశమయమ్ (వజ్రం) స్వకిరణ జన్యం విద్యుత్. వజ్రం ప్రక్షిపతి. యేన వృత్రాసురం మేఘం (తతక్ష) కణీకృత్య భూమౌ పాతయతి, పునర్ భూమౌ గతమపిజలం కణీకృత్యాకాశం గమయతి పాతయతి తా ఆపః సముద్రం (అవజగ్ముః) గచ్ఛంతి. కథం భూతా ఆపః (అజ్జః) వ్యక్తాః (స్యందమానాః) చలంత్యః. కాఇవ: వాశ్రాః వత్సమిచ్ఛవో గావ ఇవ. ఆప ఏవ వృత్రాసురస్య శరీరమ్. యదిదం వృత్ర-శరీరాఖ్య జలస్య భూమౌ నిపాతనం తదిదం, సూర్యస్య స్తోతుమర్హం కర్మాస్తి.

తె॥ ఇకముందు మంత్రములకర్థము సంక్షేపముగ వ్రాయబడును.

(అహన్నహిం) ఆమేఘమే ఆకాశమునుండి క్రిందపడి మరల మేఘ మండలము నావ్రియించును. దానిని సూర్యుడు మరల తన కిరణములచే హాననము చేయును–కొట్టును. ఒకడొక కొయ్య ముక్కను చిన్న చిన్న తునకలు చేయునట్లు సూర్యుడు మేఘమును చిన్న చిన్న బిందువులుగా నూర్చి భూమిమీద పడునట్లు చేయును. వర్షింపజేయును. మేఘమున కా శరీర రూపమగు జలము క్రమముగా నొకచో జేరి నదుల రూపము ధరించి సముద్రమున జేరును. గోవులు పరువెత్తిపోయి తమ దూడలను చేరునట్లు నదులు సముద్రమున జేరును.

సం॥ "అహన్ వృత్రం వృత్రతరం వ్యంస మింద్రో వజ్రేణ మహతా వధేన.
స్కంధాంసీవ కులిశేనా వివృక్ణాహిః శయత ఉప పృథివ్యాః ౩
ఋ. ౧-౩౨-౫.

"అపాదహస్తో అపృతన్యదింద్ర మాస్య వజ్రమధి సానౌ జఘాన–
వృష్ణోవధ్రిః ప్రతిమానం బుభూషన్ పురుత్రా వృత్రో అశయద్ వ్యస్తః" ౪
ఋ. ౧-౩౨-౨.

"అహిరితి మేఘనామసు పఠితమ్" నిఘం. ౧-౧౦.

"ఇంద్రశత్రు రింద్రోఽస్య శమయితా వా శాతయితా వా తస్మాదింద్రశత్రుః"
నిరు. ౨-౧౬.

"తత్ కో వృత్రో? మేఘఇతి నైరుక్తా స్త్వాష్ట్రోఽసుర ఇత్యైతి హాసికాః.
వృత్రం జఘ్నివా నపవవార తద్వృత్రో, వృణోతేర్ వా, వర్తతేర్ వా.
వర్ధతేర్వా.

"యదవృణోత్తద్ వృత్రస్య వృత్రత్వ" మితి విజ్ఞాయతే. నిరు. ౨-౧౬.

(ఇంద్రః) సూర్యః, (వజ్రేణ) విద్యుత్ కిరణాఖ్యేన (మహతా వ) తీక్ష్ణ రేణ, (వృత్రమ్) మేఘం, (వృత్రతరమ్) అత్యంతబలవంతమ్, (వ్యంసమ్) ఛిన్నస్కంధం, ఛేదిత ఘనజలం యథాస్యాత్తథా (అహన్) హతవాన్, స (అహిః) మేఘః (కులిశేన) వజ్రేణ (వివృక్ణా) ఛిన్నాని స్కంధాంసీవ (పృథివ్యా ఉపపృక్) యథా కస్యచి న్మనుష్యాదే రసినాఛిన్నం సదంగం పృథివ్యాం పతతి; తథైవ స మేఘోపి (అశయత);

"ఛందసి లుఙ్ లఙ్లిటః" (పాణి. ౩-౩-౬.)

ఇతి సామాన్యకాలే లఙ్. ౩

పృథివ్యాంశయాన ఇవేంద్రేణ సూర్యేణాపాదహస్తో వ్యస్తో భిన్నాఙ్గకృతో వృత్రో మేఘో భూమావశయత్ శయనం కరోతీతి.

నిఘంటౌ, అ. ౧. ఖం. ౧౦. వృత్ర ఇతి మేఘస్యనామ. ౪

"ఇంద్రః శత్రుర్యస్య స ఇంద్రశత్రు రింద్రోఽస్య నివారకః-
త్వష్టా సూర్యస్తస్యాపత్యమసురో మేఘః"

కుతః? సూర్యకిరణ ద్వారైవ రస జల సముదాయభేదేన యత్ కణీ భూతం జల ముపరిగచ్ఛతి, తత్ పునర్మిలిత్వా మేఘరూపం భవతి. తస్యై వాసుర ఇతి సంజ్ఞాత్వాత్. పునశ్చ తం సూర్యోహత్వా భూమౌ నిపాతయతి. స చ భూమిం ప్రవిశతి. నదీర్ గచ్ఛతి. తద్ద్వారా సముద్ర మయనం కృత్వా తిష్ఠతి; పునశ్చోపరి గచ్ఛతి. తం వృత్ర మింద్రః సూర్యో జఘ్నివా నపవ వార నివారితవాన్. వృత్రార్థో వృణోతేః స్వీకరణీయః. మేఘస్య యద్ వృత్రత్వ మావరకత్వం తర్వర్తమానత్వాద్ వర్ధమానత్వాచ్చ సిద్ధమితి విజ్ఞేయమ్.

తె॥ కొండొకడు కొండొక మనుజుని శరీరమును శస్త్రాస్త్రములతో జీల్చిచెండాడి క్రిందపడవేయునట్లు సూర్యుడు తన తీక్ష్ణకిరణములతో గర్జించు మేఘములను ఛిన్నాభిన్నముచేసి భూమిపై పడునట్లు చేయును. అప్పుడా వృత్రుడు-మేఘము కాళ్లు చేతులు మున్నగు నవయవములు ఖండింపబడినట్లు శవము వలె భూమిమీద పడును. ౩-౪.

'అశయత' 'అశయత్' అను నీ స్థలములందు 'ఛందసి లుఙ్లఙ్ లిటః' (పాణి-౩-౩-౬) అను వ్యాకరణ సూత్రము ననుసరించి సామాన్య కాల మున 'లఙ్' లకారము ప్రయోగింపబడినది.

నిఘంటువునందు మేఘమునకు అహి, వృత్రుడు అని నామములున్నట్లు చూడనగును. (ఇంద్రశత్రు) ఇంద్రుడు శత్రువుకాగలవాడు. ఇంద్రుడు సూర్యుడు వృత్రుని ఛేదించువాడు. మేఘములను ఛిన్నాభిన్నముచేసి తొలగించువాడు సూర్యుడనిభావము. సూర్యునకు 'త్వష్ట' యనిపేరు. అతని సంతానము అసురుడు మేఘము. కారణమేమనఁ- సూర్యకిరణముల ద్వార

మున జలము కణములుగా - ఆవిరిగా మారి పైకెగసి యట నేకమై మేఘముగనగును. మరల సూర్యుడే తన కిరణములతో నా మేఘమును ఛిన్నాభిన్నముచేసి నీటి బిందువులుగా మార్చి భూమిపైవర్షించునట్లు చేయును. ఆ జలము నదులలో జేరును. వాని మూలమున తనకాశ్రయమగు సముద్రమునందేరి జలము మరల సూర్యకిరణములచే ఆవిరిమై పైకెగసి మేఘమండలమున జేరును. సూర్యుడు మరల నా మేఘమును ఛిన్నాభిన్నము చేసి వర్షింపచేయును. ఇట్లు నిరంతరము నింద్రవృత్ర యుద్ధము జరుగుచునే యుండును. నిరుక్తమున మేఘము వృత్ర శబ్దముచే చెప్పబడినది. వృత్రము-ఆవరకము-సూర్యుని కావరణము కల్పించునదియని యర్థము. 'వృఞ్' ఆచ్ఛాదనే అను ధాతువుచే వృత్ర శబ్ద మేర్పడును. ఇందు 'క్త్ర' ప్రత్యయము (ఉణా. ౪-౧౬౪) చేర్చబడును. 'వృతు' వర్తమానే. అను ధాతువునకు (రక్) ప్రత్యయము చేర్చిన వృత్ర పదమేర్పడును. ఇట్లే, 'వృధు' వృద్ధౌ, అను ధాతువునకు 'రక్' ప్రత్యయము (ఉ. ౨-౧౩.) చేర్చినను 'వృత్ర' పదము సిద్ధించును. మేఘము నాలుగునూసములుండును గావున వృత్ర పదము మేఘవాచక మగుచున్నది. అట్లే వృద్ధి పొందునది కావున మేఘమునకు వృత్ర మనిపేరు. ఈ యర్థములను దెలుపుటకే నిరుక్త రచయిత యాస్కముని శతపథ బ్రాహ్మణమునుండి (యదవృణోత్) అను నిట్టి వాక్యముల నుట్టంకించి యున్నాడు.

సం॥ "అతిష్ఠంతీనా మనివేశనానాం కాష్ఠానాం మధ్యే నిహితం శరీరమ్.
వృత్రస్య నిణ్యం విచరం త్యాపో దీర్ఘం తమ ఆశయ దింద్రశత్రుః" ౫
ఋ. ౧-౩౨-౧౦.

"నాసైభ్య విద్యున్న తన్యతుః, సిషేధ న యాం మిహమాకిరద్ ద్రాదునిం చ,
ఇంద్రశ్చ యద్యుయుధాతే అహిశ్చోతా పరీభ్యో మఘవా విజిగ్యే" ౬
ఋ. ౧-౩౨-౧౩.

ఇత్యాదయ ఏత ద్విషయా వేదేషు బహవో మంత్రాః సంతి. వృత్రోహవా ఇదగ్ం సర్వం వృత్వా శిశ్యే. యదిద మంతరేణ ద్యావాపృథివీ. స యది దగ్ం సర్వం వృత్వా శిశ్యే. తస్మాద్ వృత్రో నామ" శత. ౧-౧-౩-౪.

తమింద్రో జఘాన, సహతః పూతిః సర్వత ఏవాఽపోభిప్రసుస్రావ. సర్వత ఏవ హ్యయగ్ం సముద్ర స్తస్మాదు హైకా ఆపో బీభత్సాంచక్రిరే. తా ఉపర్యు పర్యతి పుప్లువిరే. అత ఇమేదర్భా స్తాహైతా అనాపూయితా ఆపో స్తి వాఽ

ఇతరాను సగ్ంసృష్టమివ, యదేనావృత్రః పూతి రభిప్రాస్రవత్తదేవాసా మేతాభ్యాం పవిత్రాభ్యామపహంత్యథ మేధ్యాభిరే వాద్భిః ప్రోక్షతి, తస్మాద్వా ఏతాభ్య ముత్పునాతి, శత. కాం. ౧-౧-౩-౫.

"తిస్ర ఏవ దేవతా ఇతినై రుక్తాః. అగ్నిః పృథివీస్థానో,
వాయుర్వేంద్రో వాంతరిక్షస్థానః, సూర్యో ద్యుస్థాన ఇతి"
నిరు. అ. ౭-౫౦-౫.

(అతిష్ఠంతీనామ్) వృత్రస్య శరీరమాపో దీర్ఘంతమ శ్చరంతి.
అత ఏవేంద్ర శత్రుర్ వృత్రోమేఘో భూమావశయత్ ఆసమాన్తాచ్ఛేతే" ౫

(నాస్తైవిద్యుత్) వృత్రేణ మాయారూప ప్రయుక్తా విద్యుత్తన్యతుశ్చాస్తై సూర్యా యేంద్రాయ నసి షేధ-నిషేద్ధుం నశక్నోతి. అహిర్ మేఘః, ఇంద్రః సూర్యశ్చ ద్వౌ పరస్పరం యుయుధాతే. యదా వృత్రో వర్ధతే తదా సూర్య ప్రకాశం నివారయతి. యదా సూర్యస్య తాపరూపసేనా వర్ధతే తదావృత్రం మేఘం నివారయతి. పరంతు మఘవా ఇంద్రః సూర్యస్తం వృత్రం మేఘం విజిగ్యే జితవాన్ భవతి. అంతతోఒన్యైవ విజయో భవతి నమేఘస్యేతి. ఒ

('వృత్రోహవాఇతి') స వృత్ర ఇదం సర్వం విశ్వం వృత్వాఒఒవృత్య శిష్యే శయనం కరోతి తస్మాద్ వృత్రో నామ.

తం వృత్రం మేఘ మింద్రః సూర్యో జఘాన హతవాన్. స హతః సన్ పృథివీం ప్రాప్య సర్వతః కాశతృణాదిభిః సంయుక్తః పూతిర్ దుర్గంధో భవతి. స పురాకాశస్థో భూత్వా సర్వతోఒపోఒ భిసుస్రావ, తాసాం వర్షణం కరోతి. అయంహతో వృత్రః సముద్రం ప్రాప్య తత్రాపి భయంకరో భవతి. అత ఏవ తత్రస్థా ఆపో భయప్రదా భవంతి. ఇత్థం పునః పున స్తాస్తా నదీః సముద్రపృథివీ గతా ఆపః సూర్యద్వారేణోపర్యుపర్యంతరిక్షం పుప్లువిరే గచ్ఛంతి, తతోఒభివర్షంతి చ. తాభ్య ఏవేమే దర్భాద్యోషధిసమూహా జాయంతే.

యౌ వాయ్వింద్రౌ సూర్యపవనా వంతరిక్షస్థానౌ, సూర్యశ్చస్థానే, అర్థాత్ ప్రకాశస్థః. ఏవం సత్యశాస్త్రేషు పరమోత్తమాయా మలంకార యుక్తాయాం కథాయాం సత్యాం, బ్రహ్మవైవర్తాది నవీన గ్రంథేషు పురాణాభానే ష్వేతా అన్యథా కథా ఉక్తాస్తాః శిష్టైః కదాచిన్నైవాంగీకర్తవ్యాఇతి.

తె॥ ఈవిషయమునకు సంబంధించిన యిట్టి వేదమంత్రములు వేదమున నెక్కు-
గలవు.

(అతిష్ఠంతీనామ్) వృత్రుని ఈ జలరూప శరీరము నల్లని మేఘపటలములుగా చరించును. ఆ వృత్రుని-మేఘమును, సూర్యుడు ఛిన్న భిన్నము చేసి నపుడు భూమిని జేరి యీ మేఘము చెరువులయు, నదులయు రూపమున నుండి సముద్రమును జేరును. ఇదియే వృత్రుడు భూమిపై శయనించుట. ౪

(నాస్మై) ఆ వృత్రుడు తన విద్యుత్తుతోకాని, ఉరుములతోగాని ఇంద్రుని జయింపజాలడు. ఇట్లు సూర్యమేఘముల సంఘర్షణమే ఇంద్ర వృత్రా సురులు యుద్ధము చేయుచున్నట్లాలంకారికముగ వేదములందు వర్ణింపబడి యున్నది. మేఘము లెక్కువైనపుడు సూర్యుని ప్రకాశ మావృతమగును. సూర్యుని తేజస్సు-తాప మెక్కువైనపుడు మేఘమును వృత్రుని-దొలగిం చును. కాని యీ యుద్ధమునందు చివరకు ఇంద్రునకే సూర్యునకే-విజ యము లభించును. ౬

(వృత్రోహావా) "వృత్రుడు-మేఘము-వృద్ధినిబొంది పృథివ్యాకాశము లందు వ్యాపించును. కావునసే మేఘమునకు వృత్రుడనిపేరు" అని శత పథబ్రాహ్మణమున నున్నది.

సూర్యుడు (ఇంద్రుడు) ఆవృత్రుని-మేఘమును హననముజేసి భూమిపై బడవేయును, ఆ మేఘము వర్ష రూపమున అశుద్ధమగు భూమిపైబడి, కుళ్లి పోయిన ఆకులతోను మలమూత్రములతోను కలిసి దుర్గంధయుక్తమై నదుల రూపమున సముద్రముంజేరును. అట నాజలము చూచుటకెంతో భయం కరముగ కనిపించును. ఇట్లు నీరు మేఘరూపమును ధరించి పలుసూరు వర్షించుచుండును. (ఉపర్యుపర్యంత) జలమంతటను బాష్పరూపమున పై కెగిరి యాకాశమున జేరును. అక్కడనేకమై మరల వర్షించును. ఆ వర్ష జలము భూమిపై బడినపుడే యనేకములగు ఓషధులు భూమియందుద్భవిం చును. మేఘమే వృత్రుడని పిలువబడును.

వాయువు సూర్యుడు-నింద్రుడనబడును. వాయు వంతరిక్షమునను, సూర్యుడు ప్రకాశస్థానమున నుండును. ఆకాశమున నింద్రవృత్రుల యుద్ధ మిట్లు జరుగుచుండును. ఈ యుద్ధమున చివరకు నింద్రునకే-సూర్యునకే విజయము చేకూరును. మేఘుడు-వృత్రాసురుడోడిపోవును. సత్య

శాస్త్రములందు ఆలంకారికముగ వర్ణింపబడిన యీ ఘట్టములను సరిగా గ్రహింపక యల్పబుద్ధులు బ్రహ్మవైవర్తభాగవతాది గ్రంథములందు మిథ్యా కథలను కల్పించి వ్రాసియున్నారు. బుద్ధిమంతులు వీని నంగీకరింపరాదు.

సం॥ ఏవమేవ నపీనేషు గ్రంథేషూక్తా అనేకవిధా దేవాసురసంగ్రామకథా అన్యథైవసంతి. తా అపి బుద్ధిమద్భిర్ మనుష్యైరితరైశ్చ నైవమంతవ్యాః. కుతః? తాసామప్యలంకార యోగాత్; తద్యథా:-

"దేవాసురాఃసంయత్తా ఆసన్" ౧ శత. ౧౩-౩-౪-౧.

"అసురానభిభవేమ దేవాః. అసురా అసురతా స్థానేష్వస్తాః స్థానేభ్య ఇతివా. అపివాఅసురితిప్రాణనామాఅస్తః శరీరేభవతి. తేన తద్వంతః. సోర్ దేవా నసృజత తత్సురాణాం సురత్వమ్. అసో రసురానసృజత తదసురాణా మసురత్వమితి విజ్ఞాయతే" నిరు. ౩-౩.

"దేవానా మసురత్వమేకత్వం ప్రజ్ఞావత్వం వాజ్ఞానవత్వం వాపి వాసురితి ప్రజ్ఞానామాస్యత్యనర్థాన స్తాశ్చాస్యామర్థా అసురత్వమాదిలుప్తమ్." నిరు. అ. ౧౦-౩౩.

సోర్ వఇ్ భ్రామ్యంశ్చార ప్రజాకామఃస ఆత్మన్యేవ ప్రజాతి మధత్త, స ఆస్యేనైవ దేవానసృజత, తేదేవా దివ మభిపద్యాసృజ్యంత, తద్దేవానాం దేవత్వం. యద్దివమభిపద్యాసృజ్యంత, తస్మైససృజానాయ దివేవాస, తద్వేవ దేవానాం దేవత్వం యదస్మై నసృజానాయ దివేవాస.

అథ యోయ మవాఙ్ ప్రాణఃతే నాసురా నసృజత, ఇమామేవ పృథివీ మభి సంపద్యా సృజ్యంత, తస్మై నసృజానాయ తమ ఇవాస. సోఽవేత్. పాప్మానంవా అసృక్షి, యస్మైమే నసృజానాయ తమ ఇవాభూదితి. తాంస్తత ఏవ పాప్మనా విధ్యత్తే, తత ఏవ పరాభవం, స్తస్మాదాహుర్ నైతదస్తి యద్దైవాసురం, యదిదమన్వాఖ్యానే త్వదుద్యత ఇతిహాసేత్వత్, తతోహ్యేవతాన్ ప్రజాపతిః పాప్మనా విధ్యత్తే, తతఏవ పరాభవన్నితి. తస్మా దేతదృషిణాభ్యనూక్తమ్. నత్వంయుయుత్సే కతమచ్చనాహర్నతేఽమిత్రోమఘవన్ కశ్చనాస్తి. మాయేత్వా తే యాని యుద్ధాన్యాహుర్ నాద్యశత్రుం ననుపురా యుయుత్సఇతి. సయదస్మైదేవాన్స్న సృజానాయ దివేవాస తదహర కురుతాథయదస్మా అసురాన్స్నసృజానాయ తమ ఇవాస తాగ్ం రాత్రిమకురుత తే అహోరాత్రే. సఐక్షత ప్రజాపతిః" శత.

౧౧-౧౬. కం. ౬-౮-౯-౧౦-౧౧-౧౨.

"దేవాశ్చ వా అసురాశ్చ. ఉభయే ప్రాజాపత్యాః ప్రజాపతేః పితుర్దాయ ముపేయుః. శత. ౧-౭-౨-౨౨.

"ద్వయా హ ప్రాజాపత్యాః దేవాశ్చాసురాశ్చ, తతః కానీయసా ఏవ దేవా జ్యాయసా అసురాః. యదేవేద మప్రతిరూపం వదతి. స ఏవ స పాప్మా. శత. ౧౪-౪-౧-౧-౩.

"ఊర్గితి దేవా మాయేత్యసురాః." శత. ౧౦-౪-౨-౨-౦.

"ప్రాణా దేవాః" శత. ౬-౩-౧-౧౪.

"ప్రాణోవా అసుస్తస్యైషామాయా" శత. ౬-౬-౨-౬.

(దేవాసురాః) దేవా అసురాశ్చ సంయత్తా సజ్ఞా యుద్ధం కర్తుం తత్పరా ఆసన్ భవంతీతి శేషః. కేతే దేవా ఇత్యత్రోచ్యతే.

"విద్వాగ్ం సో హి దేవాః" శ. కాం. ౩-౭-౩-౧౦.

హీతి నిశ్చయేన విద్వాంసో దేవా స్తద్విపరీతా అవిద్వాంసోఽసురాః యే దేవాస్తే విద్యావత్త్వాత్ ప్రకాశవంతో భవంతి. యే హ్యవిద్వాంస స్తే ఖల్వ విద్యావత్త్వాత్ జ్ఞానరహితాంధకారిణో భవంతి. ఏషా ముభయేషాం పరస్పరం యుద్ధమివ వర్తతేఽయమేవ దేవాసుర సంగ్రామః.

ద్వయం వాయిదం న తృతీయమస్తి. సత్యం చైవా నృతంచ సత్యమేవ దేవా అనృతమనుష్యాః ఇద మహమనృతాత్సత్య ముపైమీతి తన్మ ష్యేభ్యో దేవానుపైతి. స వై సత్యమేవ వదేత్-ఏతద్ధ వై దేవా వ్రతం చరంతి. యత్ సత్యం, తస్మాత్తే యశో, యశోహ భవతి. య ఏవం విద్వాం స్సత్యం వదతి, మనో హ వై దేవా మనుష్యస్య. శత. కాం. ౧-౧-౧. కం. ౪-౩-౩.

యే సత్యవాదినః సత్యమానినః సత్యకారిణశ్చతే దేవాః. యేచానృత వాదినోఽ నృతకారిణోఽనృతమానినశ్చతే మనుష్యా అసురాఏవ. తయో రపి పరస్పరం విరోధో యుద్ధమివ భవత్యేవ. మనుష్యస్య యన్మనస్త ద్దేవాః, ప్రాణా అసురా ఏ తయోరపి విరోధో భవతి. మనసా విజ్ఞానబలేన ప్రాణానాం నిగ్రహో భవతి; ప్రాణబలేన మనసశ్చేతి. యుద్ధమివ ప్రవర్తతే. ప్రకాశాఖ్యాత్సోర్దేవాన్మనుః షష్ఠానింద్రియాణీశ్వరోఽ సృజత. అతస్తే ప్రకాశకారకాః. అసో రంధకారాఖ్యాత్ పృథివ్యాదేరసురాన్ పంచకర్మేంద్రి యాణి ప్రాణాంశ్చాసృజత ఏతయోరపి ప్రకాశ ప్రకాశ సాధకతమత్వా సురోధేన సంగ్రామవదనయోర్ వర్తమానమస్తీతి విజ్ఞేయమ్.

(సోఽర్చఞ్ఛ్రామ్యంశ్చార.) ప్రజాకామః పరమేశ్వర ఆస్యే నాగ్నిపర మాణుమయాత్ కారణాత్, సూర్యాదీన్ ప్రకాశవతో లోకాన్ ముఖ్యగుణ కర్మభ్యో యా నసృజత, తే దేవా ద్యోతమానా దివం ప్రకాశం పరమేశ్వర ప్రేరిత మభిపద్య, ప్రకాశాదివ్యవహారా నసృజ్యన్త. తదేవ దేవానాం దేవత్వం యత్తే దివి ప్రకాశే రమంతే.

అథేత్యనంతర మర్వాచీనోయోఽయం ప్రాణో వాయుః పృథివ్యాది లోకశ్చేశ్వరేణ సృష్ట స్తేనై వాసురాన్ ప్రకాశరహితా నసృజత సృష్టవా నస్తి. తే పృథివీ మభిషద్యౌషధ్యాదీన్ పదార్థా నసృజ్యంత, తే సర్వే సకార్యాః ప్రకాశరహితా స్తయో స్తమఃప్రకాశవతో రన్యోన్యం విరోధో యుద్ధమివ ప్రవర్తతే. తస్మా దిద మపి దైవాసురం యుద్ధమితి విజ్ఞేయమ్. తథైవ పుణ్యాత్మా మనుష్యో దేవోఽస్తి. పాపాత్మా హ్యసురశ్చ. ఏతయోరపి పరస్పరం విరుద్ధస్వభావా ద్యుద్ధమివ ప్రతిదినం భవతి. తస్తాదేషోఽపి దేవా సురసంగ్రామోఽస్తీతి విజ్ఞేయమ్. ఏవమేవ దినం దేవః, రాత్రిరసురః; ఏత యోరపి పరస్పరం యుద్ధమివ ప్రవర్తతే.

త ఇమే ఉభయే పూర్వోక్తాః ప్రజాపతేః పరమేశ్వరస్య పుత్రా ఇవ వర్తంతే, అత ఏవ తే పరమేశ్వరస్య పదార్థా నుపేతాః సంతి.

తేషాం మధ్యేఽసురాః ప్రాణాదయో జ్యేష్ఠాః సంతి. వాయోః పూర్వో త్పన్నత్వాత్ ప్రాణానాం తన్మయత్వాచ్చ. తథైవ జన్మతో మనుష్యాః సర్వేఽ విద్వాంసో భవంతి; పునర్విద్వాంసశ్చ. తథైవ వాయోః సకాశా దగ్నే రుత్పత్తిః ప్రకృతేరింద్రియాణాం చ తస్మా దసురా జ్యేష్ఠా దేవాశ్చ కనిష్ఠాః ఏకత్ర దేవాః సూర్యాదయో జ్యేష్ఠా పృథివ్యాదయోఽ సురాః కనిష్ఠాశ్చ. తే సర్వే ప్రజాపతేః సకాశా దుత్పన్నత్వా త్తస్యాపత్యానీవ సంతీతి విజ్ఞేయమ్. ఏషామపి పరస్పరం యుద్ధమివ ప్రవర్తత ఇతి జ్ఞాతవ్యమ్.

యే ప్రాణపోషకాః స్వార్థసాధనతత్పరా మాయావినః కపటినో మనుష్యా స్తే హ్యసురాః. యేచ పరోపకారకాః పరదుఃఖభంజనా నిష్కపటినో ధార్మికా మనుష్యాస్తే దేవాశ్చ విజ్ఞేయాః. ఏతయోరపి పరస్పరం విరోధాత్ సంగ్రామ ఇవ భవతి.

ఇత్యాది ప్రకారకం దైవాసురం యుద్ధమితి బోధ్యమ్. ఏవం పరమో త్త మాయాం విద్యావిజ్ఞాపనార్థాయాం రూపకాలంకారేణాన్వితాయాం సత్యశాస్త్రే

ఘాక్తాయాం కథాయాం సత్యాం, వ్యర్థపురాణ సంజ్ఞకేషు నవీనేషు తంత్రాదిషు గ్రంథేషుచ యా మిథ్యైవ కథా వర్ణితాః సంతి, విద్వద్భిర్ నైవైతాః కథాః కదాచిదపి సత్యా మంతవ్యా ఇతి.

తె॥ నాలుగవది దేవాసుర సంగ్రామ కథ. ఇదియును ప్రమాదమునకు గురి యైన వారివలన చెడగొట్టబడినది. దీనినిగూడ నెవ్వరు నంగీకరింపరాదు. కారణము? ఈ కథయును రూపకాలంకారమునకు చెందినదియే.

కథ: 'దైత్యులసేన యొకటియుండెను. వారికి పురోహితుడు శుక్రాచార్యులు. వారు దక్షిణదేశమున నుండెడివారు. రెండవది దేవసేన దానికి రాజు ఇంద్రుడు. సేనాపతి అగ్ని. పురోహితులు బృహస్పతి. ఆ దేవతలకు విజయము జేకూర్చుట కార్యావర్తపు రాజులుకూడ వెళ్లుచుండెడివారు. అసురులు తపమొనర్చి బ్రహ్మ విష్ణు మహేశ్వరాదులవలన వరములను బొందెడివారు. వారిని జంపుటకై విష్ణు వవతారములనెత్తి పృథివీభారమును దొలగించెడివాడు' "ఇవియన్నియు పురాణములలోని గప్పాలు-కల్పితగాథలు. వీనిని వ్యర్థములనియెంచి. యీ క్రింద వ్రాయు సత్యశాస్త్రములలోని కథనెల్లరు స్వీకరింపవలెను.

(దేవాసురాః) దేవతలు నసురులు సుసజ్జితులై యెల్లపుడు యుద్ధమొనర్ప సిద్ధముగా నుందురు. పూర్వము వ్రాసిన యింద్ర వృత్రాసురుల కథయు దేవాసుర సంగ్రామ మనియే యెంచనగును. సూర్యకిరణములకు దేవతలనిపేరు. మేఘము లసురులు. వానిమధ్య జరుగు యుద్ధము వ్రాసియే యున్నాము. నిఘంటువు మున్నగు సత్యశాస్త్రములందు సూర్యుడు దేవతయనియు, మేఘము అసురుడనియు వర్ణింపబడియున్నది. దేవాసుర సంగ్రామమన నేమో యెల్లరకు దెలుపుటయే యీ వాక్యముల ముఖ్యాభిప్రాయము.

నిరుక్తము బ్రాహ్మణగ్రంథములు మున్నగు వాని ప్రమాణములనుబట్టి, విద్వాంసులు, సత్యవాదులు - సత్యము నంగీకరించువారు, సత్యకర్మల నాచరించువారు దేవతలనబడు దురు. అవిద్వాంసులు, అనృతవాదులు, అసత్యాచారపరులు, అసత్యమునంగీకరించువారు అసురులగుదురు. ఇట్టి దేవాసురులలో గలుగువిరోధము యుద్ధమునకు సమానమగును. ఇట్లే మనుష్యుల మనస్సు, జ్ఞానేంద్రియములు దేవతలనబడును. వానిలో మనస్సు

రాజు, ఇంద్రియములు సేన. ప్రాణముల కసురులని పేరు. వానిలో ప్రాణము రాజు. అపానాదులు సేన. ఈ యింద్రియప్రాణాది రూప దేవాసురులలోను విరోధరూప యుద్ధము జరుగుచుండును. మనో విజ్ఞానమెక్కువైన ప్రాణము నిగ్రహింపబడును. ప్రాణవిజ్ఞాన మెక్కువైనపుడు మనస్సు నిగ్రహింప బడును.

(సోర్దే) (సోర్చ) సు=ప్రకాశరూప పరమాణువులు వానివలన మనస్సు పంచేంద్రియములు, వాని పరస్పర సంయోగము, సూర్యుడు మున్నగు వానిని పరమేశ్వరుడు రచించును. మరియు (అసో) అంధకార రూప పరమాణువుల వలన పంచ కర్మేంద్రియములు, దశ ప్రాణములు, భూమి మున్నగు వానిని పరమేశ్వరుడు రచించును. అవి ప్రకాశరహితము లగుట వలన నసురు లనబడును. ప్రకాశాంధకారములు పరస్పర విరుద్ధము లగుటవలన వీనియందును సంగ్రామము జరుగుచున్నదని యెంచబడును. పుణ్యాత్ములు దేవతలు; పాపాత్ములసురులు ననబడుదురు. వారియందును పారస్పరిక విరోధమనెడి సంగ్రామము జరుగుచునే యుండును. దినము దేవత; రాత్రి అసురుడు. అట్లే శుక్లపక్షము దేవత; కృష్ణపక్షముఅసురుడు. ఉత్తరాయణము దేవత, దక్షిణాయనము అసురుడు. ఈయన్నిటియందును పరస్పర విరోధమనెడి యుద్ధమెల్లపుడు జరుగుచున్న ట్లేయుండును. ఇట్లే యితర స్థలములందును పరస్పర విరుద్ధ పదార్థములుగల తావున రూపకాలంకారముతో దేవాసుర సంగ్రామము నూహింప వచ్చును.

దేవాసురు లెల్లరు నీశ్వరుని పుత్రులకు సమానముగ జెప్పబడును. ప్రపంచ పదార్థములన్నియు వీరియధికారమునసే యుండును. ఇం దసురులని వర్ణింపబడిన ప్రాణాదులు జ్యేష్ఠులు. అవి ముందుత్పన్నమైనవి. అట్లే బాల్యమున మనుష్యులెల్లరు నవిద్వాంసులుగనే యుందురు. సూర్యుడు, జ్ఞానేంద్రియములు, విద్వాంసులు తదుపరి ప్రకాశితులగుదురు. కావున కనిష్ఠులనబడుదురు.

మనుష్యులలో స్వార్థపరులు, తమ ప్రాణములనే పోషించుకొనువారు, కపటులు, మున్నగు దుష్టులు అసురులనబడుదురు. పరోపకారులు, పరుల దుఃఖములను దొలగించువారు, ధర్మాత్ములు నగువారు దేవతలనబడుదురు. ఇట్టి దేవాసురులందును గలుగు పరస్పర విరోధములు దేవాసుర

సంగ్రామమన బడును. ఇట్టి సత్యవిద్యను ప్రకటించు కథను ప్రీతిపూర్వక ముగ గ్రహించి ప్రచార మొనర్పవలెను. అసత్యకథలను మనోవాక్కాయ ములతో త్యజించుట యెల్లరకు నుచితము.

సం॥ ఏవ మేవ కశ్యప గయాది తీర్థ కథా అపి, బ్రహ్మ వైవర్తాదిషు గ్రంథాదిషు వేదాదిసత్యశాస్త్రేభ్యో విరుద్ధా ఉక్తాః సంతి. తద్యథా-"మరీచి పుత్రః కశ్యప ఋషిరాసీత్. తస్మైత్రయోదశ కన్యా దక్ష ప్రజాపతినా వివాహ విధానేన దత్తాః. తత్సంగమే దితేర్ దైత్యాః, అదితే రాదిత్యాః, దనోర్ దానవాః, ఏవ మేవ కద్ర్యాః సర్పాః, వినతాయాః పక్షిణః. తథాఽన్యాసాం సకాశాద్ వానరర్క్ష వృక్ష ఘూసాదయ ఉత్పన్నాః" ఇత్యాద్యా అంధకారమయ్యః ప్రమాణయుక్తి విద్యావిరుద్ధా అసంభవగ్రస్తాః కథా ఉక్తా స్తా అపి మిథ్యా ఏవ సంతీతి విజ్ఞేయమ్. తద్యథా –

స యత్ కూర్మోనామ ప్రజాపతిః ప్రజా అసృజత. యదసృజతాకరోత్; తద్యదకరోత్తస్మాత్ కూర్మః. కశ్యపో వై కూర్మ స్తస్మా దాహుః సర్వాః ప్రజాః కాశ్యప్యఇతి. శత. కాం. ౭-౪-౧-౪.

(సయత్కూర్మః) పరమేశ్వరేణేదం సకలంజగత్ క్రియతే; తస్మాత్తస్య 'కూర్మ' ఇతి సంజ్ఞా. "కశ్యపో వై కూర్మః" ఇత్యనేన పరమేశ్వరస్యైవ కశ్యప ఇతి నామాస్తి. తేనైవేమాః సర్వాః ప్రజా ఉత్పాదితాస్తస్మాత్సర్వా ఇమాః ప్రజాః కాశ్యప్య ఇత్యుచ్యంతే. కశ్యపః కస్మాత్? పశ్యకోభవతీతి-నిరుక్త్యా. పశ్యతీతి పశ్యః, సర్వజ్ఞతయా సకలం జగద్ విజానాతి స పశ్యః; పశ్య ఏవ నిర్ భ్రమతయా అతిసూక్ష్మమపివస్తు యథార్థం జానాత్యేవాతః పశ్యకఇతి. ఆద్యంతాక్షరవిపర్యయా ద్ధింసేః సింహః, కృతేస్తర్కు-రిత్యాదివత్ కశ్యప ఇతి "హయరట్" ఇత్యేతస్యోపరి మహాభాష్య ప్రమాణేన పదం సిధ్యతి. అతః సుష్ఠు విజ్ఞాయతే-కాశ్యప్యః ప్రజాఇతి.

తె॥ ఐదవది కశ్యపకథ. పుష్కరతీర్థాదుల కథలును బ్రహ్మవైవర్తాదిపుస్తకము లందు వికటముగ వ్రాసియున్నారు. చూడుడు.

కశ్యప ఋషి మరీచి పుత్రుడు. అతనికి దక్ష ప్రజాపతి తన పదుముగ్గురు కన్యలనిచ్చి వివాహమొనర్చెను. కశ్యపుడు వారియందు ప్రపంచ ప్రాణుల నుత్పన్న మొనర్చెను. దితి వలన దైత్యులు, అదితి వలన నాదిత్యులు, దనువు వలన దానవులు, కద్రువువలన సర్పములు, వినతవలన పక్షులు, ఇక్లే యితర

భార్యలవలన వానరులు, భల్లూకములు, వృక్షములు నుత్పన్న మొనర్చి యున్నాడు. ఇట్లే చంద్రునకును నిరువదియేడ్గురు కన్యల నొసంగెను. ఇట్టి కథ లనేకములు, యుక్తి ప్రమాణములకు విరుద్ధములై నవి వ్రాయబడి యున్నవి. వాని నంగీకరింపరాదు. ఈ కశ్యపకథ సత్యగ్రంథము లందెట్లు న్నదో చూడుడు.

(సయత్ కూర్మో) ప్రజ నుత్పన్న మొనర్చుటచే ప్రజాపతియగు పరమేశ్వరు నకు కూర్మమని పేరు. అతడు తన జ్ఞానముతో నిఖిలజగత్తును నిర్ భ్రాంత ముగ నెరుగును-బాగుగ జూచువాడగుట నతనికి కశ్యపుడనియు నామము. (కశ్యపః) 'కశ్యప' అను పదము 'పశ్యక' శబ్దమునందలి మొదటి యక్షర మును చివరకు, చివరియక్షరమును మొదటికి మార్చినందు వలన నేర్పడును. కావున పశ్యకుడు - కశ్యపుడు - అగును. చూచువాడని యర్థము. ఇట్లే 'హింసి' 'సింహ' మగును. 'కృతి' 'తర్కు' అగును. 'వాయవరట్' అను ప్రాణిని సూత్రమునకు వ్రాసిన పతంజలిముని భాష్య ప్రమాణమునను సరించి 'పశ్యక' శబ్దము 'కశ్యప' మగును. ఇట్టి యుత్తమ కథావిషయము లను బాగుగ గ్రహించి వానిని, బ్రకటముచేసి మిథ్యా కథల ప్రచారమును దూర మొనర్చుటవలన నెల్లరకు శుభము కలుగును.

సం॥ ప్రాణోవై బలం తత్ప్రాణే ప్రతిష్ఠితం, తస్మాదాహుర్ బలగ్ం సత్యాదో జీయః, ఇత్యేవమ్వైషా గాయత్ర్యధ్యాత్మం ప్రతిష్ఠితా. సాహైషా గయాం స్తత్రే ప్రాణావై గయా స్తత్ప్రాణాం స్తత్రే. తద్యద్ గయాం స్తత్రే. తస్తాద్ గాయత్రీ నామ. శత. కాం-౧౪. అ-౮. బ్రా-౩. కం-౬-౭.

"గయఇతీత్యపత్యనామసు పఠితమ్" నిఘం. అ-౨. ఖం-౩.

తీర్థమేవ ప్రాయణీయోఽతిరాత్ర స్తీర్థేన హి ప్రస్నాంతి, తీర్థమేవోదయ నీయోఽతి రాత్ర స్తీర్థేన హ్యుత్స్నాంతి. శత. కాం. ౧౩-౩-౧-౧-౪.

"అహింసన్ సర్వభూతాన్యన్యత్ర తీర్థేభ్య" ఇతి ఛాందోగ్యోపనిషది ప్ర-౮. ఖం-౧౪.

"సమానతీర్థే వాసీ" ఇత్యష్టాధ్యాయ్యామ్ ౪-౪-౧౦౭.

సతీర్థ్యో బ్రహ్మచారీత్యుదాహరణమ్. త్రయఃస్నాతకా భవన్తి. విద్యా-స్నాతకో, వ్రతస్నాతకో విద్యావ్రతస్నాతకశ్చేతి. యో విద్యాం సమాప్య, వ్రతమసమాప్య సమావర్తతే, స వ్రతస్నాతక ఇత్యాది పారస్కర గృహ్య సూత్రే.

నమస్తీర్థ్యాయచ, యే తీర్థాని ప్రచరన్తి సృకాహస్తా నిషంగిణః. ఇతి శుక్లయజుర్వేదసంహితాయాం అ-౧౬. మం. ౪౨-౬౧.

ఏవమేవ గయాయాం శ్రాద్ధం కర్తవ్యమిత్యత్రోచ్యతే. తద్యథా: ప్రాణ ఏవబలమితి విజ్ఞాయతే, బలమోజీయః. తత్రైవ సత్యం ప్రాణేఽధ్యాత్మం ప్రతిష్ఠితం, తత్ర చ పరమేశ్వరః ప్రతిష్ఠిత స్తద్వాచకత్వాత్. గాయత్ర్యపిబ్రహ్మ విద్యాయా మధ్యాత్మం ప్రతిష్ఠితా, తాం గాయత్రీం గయా మాహ. ప్రాణా నాం గ యేతిసంజ్ఞా, "ప్రాణావైగయా" ఇత్యుక్తత్వాత్. తత్రగయాయాం శ్రాద్ధం కర్తవ్యమ్. అర్థాత్ గయాఖ్యేషు ప్రాణేషు శ్రద్ధయా సమాధి విధానేన పరమేశ్వర ప్రాప్తా వత్యంతశ్రద్ధిధానా జీవా అనుతిష్ఠేయు" రిత్యేకం గయా శ్రాద్ధ విధానమ్. 'గయాన్ ప్రాణాన్ త్రాయతే సా గాయత్రీ' ఇత్యభిధీయతే.

ఏవమేవ గృహస్యాపత్యస్య ప్రజాయాశ్చగయేతి నామాస్తి. అత్రాపి సర్వైర్ మనుష్యైః శ్రద్ధాతవ్యమ్. గృహకృత్యేషు శ్రద్ధాఽవశ్యం విధేయా. మాతుః పితురాచార్యస్యాతిథేశ్చాన్యేషాం మాన్యానాం చ శ్రద్ధయా సేవా కరణం గయాశ్రాద్ధమిత్యుచ్యతే. తత్రైవ స్వస్యాపత్యేషు ప్రజాయాం చో త్తమ శిక్షాకరణే హ్యుపకారే చ శ్రద్ధాఽవశ్యం సర్వైః కార్యేతి. అత్ర శ్రద్ధాకరణేన విద్యాప్రాప్త్యా మోక్షాఖ్యం విష్ణుపదం లభ్యత ఇతి నిశ్చీయతే.

అత్రైవ భ్రాంత్యా విష్ణుగయేతి చ పదద్వయయో రర్థ విజ్ఞానాభావా న్మగధ దేశైకదేశే పాషాణస్యోపరి శిల్పిద్వారా మనుష్యపాదచిహ్నం కారయిత్వా తస్యైవ కైశ్చిత్ స్వార్థసాధన తత్పరై రుదరంభరైర్విష్ణు పదమితి నామ రక్షితమ్. తస్య స్థలస్య గయేతిచ, తద్ వ్యర్థమేవకుతః? విష్ణుపదంమోక్షస్య నామాస్తి. ప్రాణగృహప్రజానాం చ అతోఽత్రేయం తేషాం భ్రాంతిర్ జాతేతి బోధ్యమ్. అత్రప్రమాణమ్.

"ఇదం విష్ణుర్ విచక్రమే త్రేధా నిదధే పదమ్.
సమూఢమస్య పాగ్ంసురే స్వాహా" ౧ యజు. ౫-౧౫.

యదిదం కించ తద్విక్రమతే విష్ణుస్త్రిధా నిదత్తే పదమ్. త్రేధా భావాయ పృథివ్యా మంతరిక్షే దివీతి శాకపూణిః, సమారోహణే విష్ణుపదే గయశిరసీ త్యౌర్ణవాభః సమూఢమస్య పాంసురే ప్యాయనేఽంతరిక్షే పదం నదృశ్యతేఽపి వోపమార్థేస్యాత్ సమూఢమస్య పాంసుల ఇవ పదం నదృశ్యతఇతి. పాంసవః పాదైః సూయంతఇతివా, పన్నాః శేరత ఇతివాపంసనీయా భవంతీతివా.

నిరు. అ-౧౨. ఖం-౧౯.

అస్యార్థం యథావ దవిదిత్వా భ్రమేణేయం కథా ప్రచారితా. తద్యథా- విష్ణుర్ వ్యాపకః పరమేశ్వరః సర్వజగత్కర్తా తస్య పూషేతినామ. అత్రాహ నిరుక్తకారః.

పూషేత్యథ యద్విషితో భవతి తద్విష్ణుర్ భవతి. విష్ణుర్ విశతేర్వా వ్యశ్నోతేర్వా. తస్యైషాభవతి- 'ఇదం విష్ణురిత్యృక్.'

నిరు. అ-౧౨. ఖం-౧౮-౧౯.

వేవేష్టి విశితః ప్రవిష్టోఽస్తి, చరాచరం జగత్ వ్యశ్నుతే వ్యాప్నోతి వా స విష్ణుర్ నిరాకారత్వాత్ సర్వగత ఈశ్వరోఽస్తి. ఏతదర్థవాచికేయమృక్.

ఇదం సకలం జగత్ త్రేధా త్రిప్రకారకం విచక్రమే విక్రాంతవాన్. క్రము పాదవిక్షేపే. పాదైః ప్రకృతి పరమాణ్వాదిభిః స్వసామర్థ్యాంశైర్ జగదిదం పదం ప్రాప్తవ్యం సర్వం వస్తుజాతం త్రిషు స్థానేషు (నిధత్తే) నిదధే స్థాపితవాన్. అర్థాత్ యావద్ గురుత్వాదియుక్తం ప్రకాశరహితం తత్సర్వం జగత్ పృథివ్యామ్. యల్లఘుత్వాదియుక్తం వాయుపరమాణ్వాదికం తత్సర్వమంతరిక్షే. యత్ ప్రకాశమయం సూర్యజ్ఞానేంద్రియ జీవాదికం చ తత్సర్వం దివి ద్యోతనాత్మకే ప్రకాశమయేఽగ్నౌవేతి విజ్ఞేయమ్. ఏవం త్రివిధం జగత్ ఈశ్వరేణ రచితమ్. ఏషాం మధ్యే యత్సమూఢం మోహేన సహవర్తమానం జ్ఞానవర్జితం జడం, తత్ పాంసురేఽంతరిక్షే పరమాణుమయం రచితవాన్. సర్వే లోకా అంతరిక్షస్థాః సంతీతి బోధ్యమ్. తదిదమస్య పరమేశ్వరస్య ధన్యవాదార్హం స్తోతవ్యం కర్మాస్తీతి బోధ్యమ్.

అయమేవార్థః (యదిదంకించ) ఇత్యనేన యాస్కాచార్యేణ వర్ణితః. యదిదం కించిజ్జగద్ వర్తతే, తత్సర్వం విష్ణుర్ వ్యాపక ఈశ్వరో విక్రమతే రచితవాన్. (త్రిధా నిధత్తేపదం) త్రేధాభావాయ, త్రిప్రకారకస్య జగతో భవనాయ; తదుక్తం పూర్వమేవ. తస్మిన్ (విష్ణుపదే) మోక్షాఖ్యే (సమారోహణే) సమారోఢు మర్హే (గయశిరసీతి) ప్రాణానాం ప్రజానాంచ యదుత్తమాంగం ప్రకృత్యాత్మకం శిరో యథా భవతి, తథైవేశ్వరస్యాపి సామర్థ్యం గయశిరః ప్రజా ప్రాణయోరుపరిభాగే వర్తతే. యదీశ్వరస్యానంతం సామర్థ్యం వర్తతే, తస్మిన్ గయశిరసి విష్ణుపదే హీశ్వర సామర్థ్యేఽస్తీతి.

కుతః? వ్యాప్యస్య సర్వస్య జగతో వ్యాపకే పరమేశ్వరే వర్తమానత్వాత్. పాంసురే ప్యాయనేఽంతరిక్షే పదం పదనీయం పరమాణ్వాఖ్యం యజ్జగత్

తచ్చక్షుషా నదృశ్యతే. యేచ పాంసవః పరమాణుసంఘాతాః పార్థైస్తద్ధర్మైర్వ్యాప్తైః సూయంత ఉత్పద్యంతే, అత ఏవ ముత్పన్నాః సర్వే పదార్థాః దృశ్యా భూత్వేశ్వరే శేరత ఇతి విజ్ఞాయతే.

ఇమమర్థ మవిజ్ఞాయ మిథ్యాకథావ్యవహారః పండితాభాసైః ప్రచారిత ఇతి బోద్ధవ్యమ్.

తథైవ వేదాద్యుక్తరీత్యాఽఽర్యైశ్చానుష్ఠితాని తీర్థాన్యన్యాన్యేవ సంతి. యాని సర్వదుఃఖేభ్యః పృథక్ కృత్వా జీవేభ్యః సర్వసుఖాని ప్రాపయంతి, తాని తీర్థాని మతాని. యాని చ భ్రాంతైః రచితపుస్తకేషు జలస్థలమయాని తీర్థ సంజ్ఞాన్యుక్తాని, తాని వేదార్థవిద్భిర్నేతాని నైవ సంతీతి మంతవ్యమ్. తద్యథా:

తీర్థమేవ (ప్రాయణీయో) యత్ప్రాయణీయయజ్ఞస్యాంగ మతిరాత్రాఖ్యం వ్రతం సమాప్య స్నానం క్రియతే తదేవ తీర్థమితి వేద్యమ్. యేన తీర్థేన మనుష్యాః ప్రస్నాయ శుద్ధా భవన్తి. తథైవ యదుదయనీయాఖ్యం యజ్ఞ సంబంధి సర్వోపకారకం కర్మ సమాప్య స్నాంతి, తదేవ దుఃఖసముద్రా త్తారకత్వాత్ తీర్థమితి మంతవ్యమ్.

ఏవమేవ (అహింసన్) మనుష్యః సర్వాణి భూతాన్యహింసన్, సర్వైర్ భూతైర్ వైర మకుర్వాణః సన్ వర్తేత. పరంతు తీర్థేభ్యో వేదాది సత్య శాస్త్రవిహితేభ్యోఽన్యత్రాహింసా ధర్మో మంతవ్యః. తద్యథా-యత్ర యత్ర అపరాధినా ముపరి హింసనం విహితం, తత్తు కర్తవ్యమేవ. యే పాఖండినో వేదసత్యధర్మానుష్ఠానశత్రవ శ్చోరాదయశ్చ, తేతు యథాపరాధం హింసనీయా ఏవ. అత్ర వేదాది సత్యశాస్త్రాణాం తీర్థసంజ్ఞాఽస్తి. తేషామధ్యయనాధ్యాపనేన, తదుక్త ధర్మకర్మానుష్ఠానేన చ దుఃఖ సముద్రా త్తరంత్యేవ. తేషు సమ్యక్ స్నాత్వా మనుష్యాః శుద్ధా భవంత్యతః.

తథైవ సమానతీర్థే వాసీత్యనేన సమానో ద్వయోర్ విద్యార్థినో రేక ఆచార్యః, సమాన మేకశాస్త్రాధ్యయనంచ; అత్రాచార్య శాస్త్రయో స్తీర్థసంజ్ఞాఽస్తి. మాతాపిత్రతిథీనాం సమ్యక్ సేవనేన సుశిక్షయా విద్యాప్రాప్త్యా దుఃఖసముద్రా న్మనుష్యాస్తరంత్యేవ; అతస్తాని తీర్థాని దుఃఖాత్తారకత్వాదేవ మంతవ్యాని. ఏతేష్వపిస్నాత్వా మనుష్యేషు శుద్ధిః సంపాదనీయేతి.

(త్రయఃస్నా) త్రయ ఏవ తీర్థేషు కృతస్నానాఃశుద్ధా భవంతి. తద్యథా: యఃసునియమేన పూర్ణం విద్యాం పఠతి, సబ్రహ్మచర్యాశ్రమ మసమాప్యాపి విద్యాతీర్థే స్నాతి, సశుద్ధోభవతి. యస్తు ఖలు ద్వితీయఃయత్ పూర్వోక్తం బ్రహ్మచర్యం సునియమాచరణేన సమాప్య, విద్యామసమాప్య సమావర్తతే, సవ్రతస్నాతకో భవతి. యశ్చ సునియమేన బ్రహ్మచర్యా శ్రమం సమాప్య వేదశాస్త్రాది విద్యాంచ సమాప్య సమావర్తతే, సోఽప్యస్మి న్నుత్తమతీర్థే సమ్యక్ స్నాత్వా యథావచ్ఛుద్ధాత్మా, శుద్ధాంతఃకరణఃసత్యధర్మాచారీ, పరమవిద్వాన్ సర్వోపకారకో భవతీతి విజ్ఞాతవ్యమ్.

(నమస్తీర్థ్యాయచ) తేషు ప్రాణవేద విజ్ఞాన తీర్థేషు పూర్వోక్తేషు భవఃసఃతీర్థ్యఃతస్మై తీర్థ్యాయ పరమేశ్వరాయ నమోఽస్తు. యే విద్వాంసస్తీర్థాని వేదాధ్యయన సత్యభాషణాదీని పూర్వోక్తాని ప్రచరంతి వ్యవహరంతి, యేచ పూర్వోక్త బ్రహ్మచర్య సేవినో రుద్రా మహాబలాఃసకాహస్తాఃవిద్యా విజ్ఞానే హస్తా యేషాంతే, నిషంగిణఃనిషంగఃసంశయచ్ఛేదక ఉపదేశాఖ్యఃఖడ్గో యేషాంతే సత్యోపదేష్టారఃతం త్వౌపనిషదం పురుషంపృచ్ఛామీతి బ్రాహ్మణవాక్యాత్ ఉపనిషత్సు భవం ప్రతిపాద్యం విజ్ఞాప నీయం పరమేశ్వర మాహుఃఅత ఏవోక్తస్తీర్థ్య ఇతి. సర్వేషాం తారకాణాం తీర్థ నామకత్వాత్ పరమతీర్థాఖ్యో, ధర్మాత్మనాం స్వభక్తానాం సద్య స్తారకత్వాత్ పరమేశ్వర ఏవాస్తి. ఏతేనైతాని తీర్థాని వ్యాఖ్యాతాని.

పూ. పఃయైస్తరంతి నరా స్తాని జలస్థలాదీని తీర్థాని కుతో నభవంతి?

ఉ. పఃఅత్రోచ్యతే. నైవజలంస్థలంచ తారకం కదాచిద్ భవితు మర్హతి, తత్రసామర్థ్యాభావాత్, కరణ కారక వ్యుత్పత్త్యభావాచ్చ. జలస్థలాదీని నౌకా దిభిర్ యానైఃపద్భ్యాం, బాహుభ్యాం చ జనాస్తరంతి. తానిచ కర్మకారకాన్వితాని భవంతి; కరణకారకాన్వితానితు నౌకాదీని. యది పద్భ్యాం గమనం బాహుబలం నకుర్యా న్నచ నౌకాదిషు తిష్ఠేత్, తర్హ్యా వశ్యం తత్ర మనుష్యో మజ్జే న్మహద్దుఃఖం చ ప్రాప్నుయాత్. తస్మాద్ వేదానుయాయినా మార్యాణాంమతే కాశీప్రయాగ పుష్కరగంగా యమునాదినదీనాం సాగరాణాం చనైవ తీర్థ సంజ్ఞా సిద్ధ్యతి. కింతు, వేదవిజ్ఞాన రహితైర్ ఉదరంభరైఃసంప్రదాయస్థైర్ జీవికాధీనైర్ వేదమార్గవిరోధిభి ర్వల్పజ్ఞైర్ జీవికార్థం స్వకీయ రచితగ్రంథేషు తీర్థసంజ్ఞయా ప్రసిద్ధీకృతాని సంతీతి.

పూ. ప: నను, "ఇమం మే గంగే యమునే సరస్వతీ" తి గంగాది నదీ నాం వేదేషు ప్రతిపాదనం కృతమస్తి; త్వయా కథం న మన్యతే?

ఉ. ప: అత్రోచ్యతే. మన్యతే తు మయా తాసాం నదీ సంజ్ఞేతి; తా గంగా దయో నద్యః సంతి. తాభ్యో యథాయోగ్యం జలశుద్ధ్యాదిగుణైర్ యావా నుపకారో భవతి, తావత్తాసాం మాన్యం కరోమి, నచ పాపనాశకత్వం దుఃఖ త్తారకత్వంచ.

కుతః? జలస్థలాదీనాం తత్ సామర్థ్యాభావాత్. ఇదం సామర్థ్యంతు పూర్వోక్తేష్వేవ తీర్థేషు గమ్యతే నాన్యత్రేతి. అన్యచ్చ - ఇడా పింగలా సుషుమ్నా కూర్మనాడ్యాదీనాం గంగాది సంజ్ఞాఽస్తీతి. తాసాం యోగ సమాధౌ పరమేశ్వరస్య గ్రహణాత్. తస్య ధ్యానం దుఃఖనాశకం ముక్తిప్రదంచ భవ త్యేవ. తాసా మిడాదీనాం ధారణాసిద్ధ్యర్థం చిత్తస్య స్థిరీకరణార్థం స్వీకరణ మస్తీతి తత్రగ్రహణాత్. ఏ తన్మంత్ర ప్రకరణే పరమేశ్వరస్యానువర్తనాత్. ఏవమేవ, (సితాసితేయత్ర సంగథే తత్రాప్లుతాసో దివ ముత్పతంతి) ఏతేన పరిశిష్టవచనేన కేచిద్ గంగా యమునయోర్ గ్రహణం కుర్వంతి. 'సంగథే' ఇతి పదేన గంగాయమునయోః సంయోగస్య ప్రయాగతీర్థమితి సంజ్ఞాం కుర్వంతి. తన్న సంగచ్ఛతే.

పూ. ప: కుతః?

ఉ. ప: నైవ తత్రాప్లుత్య స్నానం కృత్వా దివం ద్యోతనాత్మకం పర మేశ్వరం సూర్యలోకం వోత్పతంతి గచ్ఛంతి, కింతు పునః స్వకీయం గృహ మాగచ్ఛంత్యతః. అత్రాపి సితశబ్దేనేడాయాః, అసితశబ్దేన పింగలాయాశ్చ గ్రహణమ్. యత్రతుశ్వేతయోర్ నాడ్యోః సుషుమ్నాయాం సమాగమో మేల నం భవతి, తత్ర కృతస్నానాః పరమయోగినో, దివం పరమేశ్వరం ప్రకాశ మయం మోక్షాఖ్యం సత్యవిజ్ఞానం చో త్పతంతి-సమ్యగ్గచ్ఛంతి ప్రాప్నువంతి. అతోఽనయోరేవాత్ర గ్రహణం, నచ తయోః. అత్రప్రమాణమ్.

"సితాసితే; సితమితి వర్ణనామ, తత్ప్రతిషేధోఽసితమ్"

ని. అ-౯. ఖం-౩౬.

సితం శుక్లవర్ణ మసితం తస్య నిషేధః. తయోః ప్రకాశాంధకారయోః సూర్యాది పృథివ్యాది పదార్థయోర్ యత్రేశ్వర సామర్థ్యే సమాగమోఽస్తి తత్రకృతస్నానా స్తద్విజ్ఞానవంతో దివం పూర్వోక్తం గచ్ఛంత్యేవ.

తె॥ ఈ యారవకథ గయాతీర్థమునకు చెందినది. మగథ ప్రాంతమున ప్రవహించు ఫల్గునదీ తీరమునగల యొక రాతిమీద మనుష్యుని పదచిహ్నా మొకటి నిర్మించి దానికి విష్ణుపాదమని పేరుపెట్టి, యెవరో కొందఱు 'ఆ స్థలమున శ్రాద్ధము పెట్టిన వారి పితరులు ముక్తిబొందుదు' రని ప్రసిద్ధిజేసిరి. మూర్ఖు లైన శ్రీమంతులిట్టి మాటలు విశ్వసించి యక్కడికివెళ్ళి, యక్కడనున్న వారి చేతులలోజిక్కి డబ్బు వ్యర్థముగా వ్యయించి, తిరిగి వచ్చు చుందురు. ఇట్లు పరుల ధనమును హరించి పొట్టనింపుకొనువారి లీలలన్నియు నసత్య ములనుట నిశ్చితము. సత్యశాస్త్రములందుగల యథార్థము తెలిసినపుడిది ప్రకటమగును.

(ప్రాణోవై బలం) గయ యను పేరుగల ప్రాణాదులందు మిక్కిలి శ్రద్ధతో పరమేశ్వరు నుపాసించు వారికి ముక్తి కలుగును. ప్రాణమునందు బలము, సత్యము ప్రతిష్ఠితములై యున్నవి. పరమేశ్వరుడు ప్రాణముల కును ప్రాణము. అతనిని ప్రతిపాదించునది-తెలుపునది-గాయత్రీమంత్రము. దానికే 'గయ' యని పేరు. గాయత్రీ మంత్రార్థము నెరింగి శ్రద్ధతో పరమేశ్వరుని భజించుటవలన సర్వదుఃఖములనుండి విడివడి మనుజుడు ముక్తుడగును. 'గయ' ప్రాణమునకు పేరు. ప్రాణాయామ రీతితో నా ప్రాణమును (గయను) నిరోధించి పరమేశ్వరునందుగల భక్తి ప్రభావ ముతో పితరులు-జ్ఞానులు-ముక్తులగుదురు. దుఃఖములనుండి విడివడుదురు. పరమేశ్వరుడు ప్రాణములను రక్షించువాడు. కావున నీశ్వరుని నామము 'గాయత్రీ' ఆ గాయత్రీనామము 'గయ' గృహము, సంతానము, ప్రజ యను నీమూటికిని నామము. 'గయా' గయ యని నిఘంటువున జూడ నగును. వీనియందు మనుజులు శ్రద్ధ వహింపవలెను. ఇల్లే, మాత, పిత, ఆచార్యుడు, అతిథి యనువారిసేవ, సర్వోపకారము, ఉన్నతికారకములగు పనులలోజూపు శ్రద్ధ యంతయు గయాశ్రాద్ధమనబడును. స్వ సంతానము నకు మంచిశిక్షణ నొసంగుట. వారి సత్యంత ప్రీతితో బోషించుటయు గయాశ్రాద్ధమగును. ధర్మముతో ప్రజను పాలించుట, సుఖమును వృద్ధి చేయుట, విద్యాప్రచారము, శ్రేష్ఠపురుషులను రక్షించుట, దుష్టులను దండించుట, సత్యోన్నతి, మున్నగు ధర్మకార్యముల నాచరించుట ఇవి యన్నియు కలిసి కానీ. యొక్కటొక్కటి కాని గయాశ్రాద్ధమనబడును.

ఇట్టి యుత్తమ కథను విడిచి. విద్యాహీనులైనవారు అసత్యములగు కథలనల్లినారు. వాని నెన్నడు నమ్మరాదు. గాతిమీద మనుజునిపాదము నొకదాని జెక్కి - నిర్మించి, యది విష్ణుపదమని చెప్పుట బూటకము. కారణమేమన:

పరమేశ్వరుడు జగదుత్పాదకుడు; అతడు వ్యాపకుడగుటచే 'విష్ణు' వనబడును. మోక్షమునకు 'విష్ణుపదమ'ని పేరు. నిరుక్త కారుడేమను చున్నాడో చూడుడు.

(వ్యశ్నోత్యర్థ) 'విష్ల' ధాతువున కర్థము వ్యాపకము. చరాచరమగు జగత్తు నందంతటను ప్రవేశించి, జగత్తును తనలో నుంచుకొనువాడు విష్ణు వనబడును. అతడు నిరాకారుడు.

(క్రముపాదవిక్షేపే) ఈ 'క్రము' ధాతు వితర వస్తువులను పాదము క్రింద నణచియుంచుటనుకానీ, స్థాపించుటనుకాని తెలుపును. కావున భగ వంతుడు-విష్ణువు-తనపాదము-ప్రకృతి పరమాణ్వాది సామర్థ్యాంశములతో సమస్త జగత్తును మూడు స్థానములందు స్థాపించి ధరించియున్నాడు. ప్రకాశములేని భారముతోగూడిన పదార్థములను భూమియందును. వాయువు, పరమాణువులు మున్నగు సూక్ష్మపదార్థముల నంతరిక్షము నందును, ప్రకాశమానములగు సూర్యుడు, జ్ఞానేంద్రియములు, జీవులు మున్నగు పదార్థములను ద్యులోకమున-ప్రకాశమున-గానీ, అగ్నియందు కానీ యిట్లు మువ్విధముల జగత్తును పరమేశ్వరుడు రచించియున్నాడు. ఈ మూడింటి యందును జ్ఞానరహితమగు జడ ప్రపంచము అంతరిక్షమున నున్నది. ఇట్టియద్భుత పదార్థములను రచియించి, ధరించియుండుట పరమేశ్వరునకే చెల్లును.

(యదిదం కించ) ఈ విష్ణుపదమునుగూర్చి యాస్కమునియు నిట్లు వర్ణించియున్నాడు. సర్వవ్యాపకుడగు పరమేశ్వరుడీ జగత్తును రచియించి (త్రిధా) యిందు మువ్విధములైన రచనను గనబరచియున్నాడు. మోక్ష పదమును బొందుటకు సమారోహణమనిపేరు. ఆ విష్ణుపదము-మోక్షము గయ శిరస్సు-ప్రాణమునకు, ప్రజకు పరమున (పైభాగము) నున్నది. మనుష్యులు ప్రాణములందు స్థిరులై దానిని బొందుదురు-ప్రాణము కంటె ప్రియుడగు పరమేశ్వరుని బొందుదురు-మరియొక మార్గములేదు.

కారణమేమన: వ్యాపకుడగు పరమేశ్వరుడు వ్యాప్యమైన జగత్తు నందంతటను నున్నాడు. పరమేశ్వరుడు ప్రాణములకు ప్రాణము-జీవుల యందును వ్యాప్తుడై యున్నాడు కావున నతనికి జీవులుకాని, జీవుల కతడుకాని దూరముకాజాలరు. జగత్తున కతి సూక్ష్మభాగము చతువునకు గోచరముకాదు. పరమాణువులు సంయుక్తములై స్థూలపదార్థముగ నేర్పడినపు డది యింద్రియ గోచరమగును. ఇట్టి సూక్ష్మస్థూల జగత్తెవనిలో నుండునో, ఎవడీజగత్తు నందంతట పూర్ణుడై యున్నాడో యట్టి పరమేశ్వరుడే విష్ణుపదమనబడును.

ఇట్టి యథార్థమును గ్రహింపక యవిద్వాంసులు రాతిమీద మనుష్యుని పదచిహ్నము నొక దానిని చెక్కి, దానికి విష్ణుపదమని పేరు పెట్టినారు. కావున నిదియంతయు నసత్యము-మిథ్య.

అట్లే తీర్థశబ్దార్థమును సైతము చెడగొట్టి యజ్ఞానులు, స్వార్థపరులు లోకుల సొత్తును హరించి స్వప్రయోజనమును నెరవేర్చుటకు మిథ్యాచారములను సంఘమున ప్రవేశపెట్టి యున్నారు అదియును తగదు.

జీవులు దుఃఖసముద్రమును తరించి సుఖమును బొందుటకు దోడ్పడు నది తీర్థమనబడును. అట్టి తీర్థములు వేదాది సత్యశాస్త్రములందు ప్రతిపాదింపబడియున్నవి. ఆర్యులు వానినే యనుష్ఠానమునందుంచిరి. వాస్తవమున జీవులను దుఃఖములనుండి విడిపించి, వారికి సుఖము లొడగూర్చగల సాధనములే తీర్థము లనబడును. వేదోక్త తీర్థము లియ్యవియే.

(తీర్థమేవప్రాయ) అగ్నిహోత్రము మొదలు అశ్వమేథమువరకుగల యనేకవిధయజ్ఞములలో నొకయజ్ఞమును నిర్వర్తించి తదుపరి చేయు స్నానము తీర్థమనబడునని శతపథ బ్రాహ్మణమున వ్రాయబడినది.

ఆ యజ్ఞకర్మ నొనరించినందున వాయువు, వృష్టిజలము పవిత్రములై మానవులకు, ప్రాణులకు సుఖములు లభించును. ఆ కర్మల నొనరించు వారికిని సుఖము శుద్ధియు లభించును.

(అహింసన్) మనుజులు తమ వైరభావమును మనస్సునుండి తొలగించి యెల్లరకు సుఖమును చేకూర్చ ప్రవర్తింపవలెను. సాంసారిక వ్యవహార నిర్వహణమున దుఃఖము కలుగకుండునట్లు ప్రవర్తింపవలెను. ఇదియే తీర్థము-దీనిని సేవింపవలయునని ఛాందోగ్యమున (౮-౧౫-౧) వ్రాయ

బడినది. (అన్యత్ర తీర్థేభ్యః) కాని, వేదాది శాస్త్రములందు నిషేధింప బడిన కర్మముల నొనర్చువారు దండనకు పాత్రులుకాక తప్పదు. అప రాధులు, పాషండులు, వేదశాస్త్రములందు జెప్పబడిన ధర్మముల నను ష్ఠింపక యందులకు విరుద్ధముగ స్వ సుఖమునకు పరులను బీడించువారెల్ల ప్పుడు దండనకు పాత్రులగుదురు. కావున వేదాది సత్యశాస్త్రములు తీర్థములనబడును. వానిని చదువుటవలనను, జదివించుట వలనను మను ష్యులు వానియందు జెప్పబడిన ధర్మమార్గములందు నడుచుకొని, దుఃఖ సాగరమును తరించి సుఖములు బడయుదురు.

(సమానతీర్థే) ఈ పాణిని సూత్రార్థమునుబట్టి చూచిన వేదాది సత్య శాస్త్రములను జదివింపజేయు నాచార్యుడు, వేదాది సత్యశాస్త్రములు, తల్లి, తండ్రి, అతిథి యనువారికి తీర్థనామమున్నట్లు తెలియుచున్నది. వారిని సేవించినందున జీవుడు శుద్ధుడై దుఃఖములనుండి తరించును-కావున వీరు తీర్థములగుట సత్యము.

(త్రయః స్నాతకాః) పారస్కరగృహ్య సూత్రమున నిట్లున్నది. 'ఈ తీర్థములందు స్నానము చేయదగిన పురుషులు మువ్వురు!

౧. ఉత్తమనియమములతో వేదాదివిద్యలను నేర్చి బ్రహ్మచర్యమును పూర్తిచేయకయే విద్యాధ్యాసము పూర్తిచేసి, జ్ఞానరూప తీర్థమున స్నాన మాచరించి శుద్ధుడై నవాడు-మొదటివాడు.

౨. ఇరువది యైదేండ్లుకాని, ౩౦,౩౬,౪౪,౪౮. సంవత్సరములు కానీ నియమ పూర్వకముగ బ్రహ్మచర్యమును పాలించి, విద్యను పూర్తి చేయకయే వివాహమాడు వ్రతస్నాతకుడు బ్రహ్మచర్య తీర్థమున స్నానముచేసి శుద్ధుడగును - ఇతడు రెండవవాడు.

౩. నియమపూర్వకముగ బ్రహ్మచర్యమును, వేదాది సత్యశాస్త్రాధ్యయన మును పూర్తిచేసి సమావర్తనమొనర్చువాడు ముడవవాడు. ఇతడుత్తమ తీర్థమున స్నానమాచరించిన వాడగును. ఇతని దేహము, అంతఃకరణము పవిత్రములగును. శ్రేష్ఠమగువిద్య, బలము పొంది పరోపకారము చేయును.

(సమస్తీర్థ్యాయ) శుక్ల యజుర్వేదమున నిట్లు చెప్పబడినది. 'ప్రాణము, వేదము, విజ్ఞానము నను తీర్థముల ద్వారమున ప్రాప్తించు పరమేశ్వరుడును

తీర్థమనబడును. అట్టి తీర్థమునకు నమస్కారము.' వేదములు సభ్యసించి పరుఁ కథ్యాసము చేయించుచు, సత్యకథనమునెడి తీర్థమునుఁ ప్రచార మొనర్చుచు, నలువదినాలుగు సంవత్సరముల పర్యంతము బ్రహ్మచర్యమును బాగుగ పాలించువారు మిక్కిలి బలవంతులై రుద్రులనబడుదురు. (స్నకా హస్తాఃస్నకా - విజ్ఞానమనెడి హస్తము, నిషంగ - సంశయమును ఛేదించు ఉపదేశమనెడి ఖడ్గముగల సత్యోపదేశకుడును రుద్రుడనబడును. అట్లే యుప నిషత్తులందు వర్ణింపబడినట్టియు, ఉపదేశింప దగినట్టియు పరమేశ్వరుడు పరమతీర్థమనబడును. అతని యనుగ్రహము, అతని సాక్షాత్కారమువలననే జీవుడు సమస్త దుఃఖములనుండి తరించును. ఇట్లు సత్యశాస్త్రములందు తీర్థములు వ్యాఖ్యానింపబడినవి.

పూ. ప: జల స్థల విశేషములు తీర్థములుకావా?

ఉ. ప: కావు. వానిలో తరింపజేయు సామర్థ్యములేదు. తీర్థశబ్దము కరణకారక యుక్తము గ్రహింపబడును. దేనిచేత తరింతుమో యది తీర్థ మగును. జలముకానీ, స్థానవిశేషముకానీ యధిక రణమో, లేక కర్మకార కమో యగును. జలమునందు నావతోను, స్థలమునందు పాదములు మున్నగు వానితోను తరింతుము. కావున జలముకాని, స్థలముకాని తరింప జేయవు. జలమునందు దిగి హస్తపాదములనో, నౌకాదులనో యుపయోగింపకున్న నందు మునిగిపోదురేకాని, యెవరును తరింపరు. నీరు ముంచు నదియే కాని, తరింపజేయదు. దీనిం బట్టి కాశీ ప్రయాగాదులుకానీ, గంగా యమునాది నదులుకానీ, సముద్రముకాని తీర్థము లనబడవు. సత్యశాస్త్ర ములందు వర్ణింపబడినవే తీర్థములగును; కాని, ఇతర జల స్థల విశేషము లెన్నడు తీర్థములుకావు.

పూ. ప: (ఇమం మే గంగే యమునే) అను నీ మంత్రము గంగా యమునా నదులను తీర్థములని విధించుచుండ మీరేల యంగీకరింపరు?

ఉ. ప: గంగా యమునలు నదులని యంగీకరింతుము. వాని జలమున నుండు గుణములనుగూడ మే మంగీకరింతుము. కాని, యానదులకు గాని, జలములకుగానీ జీవులను పాపములనుండి విడిపించుటకును, దుఃఖములనుండి తరింపజేయుటకును సామర్థ్యముండదు. అట్టి సామర్థ్యము పూర్వోక్త తీర్థములకే కలదు. ఈ మంత్రమునందలి గంగా యమునాది పదములు

ఇడ, పింగల, సుషుమ్న యను నదులకు పేరులు. వానియందు యోగాభ్యాసము ద్వారమున యోగులు పరమేశ్వరు నుపాసించి దుఃఖములనుండి తరింతురు. నాడుల మూలమునసే యుపాసనధారణ చేయబడును. కావున నీ మంత్రమునం దానాడులు లెక్కింప బడినవి. ఆ నామములచే నాడులు గ్రహింపవలెను. కాని, గంగా యమునా నదులుకావు. ప్రకరణమునుబట్టి యీ మంత్రమునందు పరమేశ్వరు డనువర్తించును. (సితాసితే) అను నీ పరిశిష్ట వచనమువలన కొందఱు గంగాయమునలు నదులుగా గ్రహింతురు. 'సంగధే' అను పదమునకు గంగా యమునల సంగమ స్థానము ప్రయాగ తీర్థమనియు జెప్పుదురు. కాని యది సరికాదు. కారణమేమన:- ఆసంగమ స్థానమున స్నానమొనర్చి ప్రకాశ స్వరూపుడగు పరమేశ్వరుని గాని, సూర్య లోకమును గాని పొందరు. పై పెచ్చు తిరిగి తమ తమ యిండ్లకే పోదురు. కావున సిత శబ్దముచే 'ఇడా' నాడియు, అసిత శబ్దముచే 'పింగళా' నాడియు గ్రహింపనగును. ఈ రెండునాడులు కలియు స్థానమున(సుషుమ్న) నాడియుండును. ఈ నాడియందు యోగి యోగాభ్యాసముతో స్నాన మాడి శుద్ధుడగును. శుద్ధస్వరూపుడగు పరమేశ్వరునిబొంది సదానందు డగును. ఈ విషయమున నిరుక్తము ప్రమాణము.

సితాసిత శబ్దములు శుక్ల కృష్ణవర్ణ వాచకములు. ప్రకాశముగల సూర్యాది పదార్థములు, ప్రకాశరహితములయిన పృథివ్యాది పదార్థములు నీశ్వరుని సామర్థ్యమున నెట కలియునో యట స్నానమొనరించి ఆ పదార్థముల విజ్ఞానము బాగుగ సంపాదించి జనులు పరమేశ్వరుని బొందుదురు. మంత్రార్థముల నిట్లు బాగుగ గ్రహింపక మిథ్యార్థములను కల్పించి జల స్థలాదులను తీర్థములని వర్ణించినారు.

సం॥ తథైవ యత్తంత్ర పురాణాది గ్రంథేషు మూర్తి పూజా నామస్మరణాది విధానం కృతమస్తి, తదపి మిథ్యైవాస్తీతి వేద్యమ్.

కుతః ? వేదాదిషు సత్యేషు గ్రంథేషు తస్య విధానాభావాత్. తత్రతు ప్రత్యుత నిషేధో వరీవర్తతే. తద్యథా.

"నతస్య ప్రతిమా అస్తి యస్యనామ మహద్యశః. హిరణ్యగర్భ ఇత్యేష మామాహిగ్ంసీదిత్యేషా యస్మాన్నజాత ఇత్యేషః. ౧

యజు. ౩౨-౩.

యస్య పూర్ణస్య పురుషస్యాజస్య నిరాకారస్య పరమేశ్వర్యస్య, (మహాద్యశః) యస్యాజ్ఞాపాలనాఖ్యం మహాకీర్తికరం ధర్మ్యం సత్యభాషణాదికర్తుమర్హం కర్మాచరణం నామస్మరణమస్తి - (హిరణ్యగర్భః) యో హిరణ్యానాం సూర్యాదీనాం తేజస్వినాం గర్భ ఉత్పత్తిస్థానమ్. యస్య సర్వైర్ మనుష్యైర్ మామా హింగ్‌సీదిత్యేషా ప్రార్థనా కార్యా. (యస్మాన్న) యో యతః కారణాన్నైవైషః కస్య చిత్ సకాశాత్ కదాచిదుత్పన్నో, నైవకదాచిచ్ఛరీర ధారణం కరోతి నైవ తస్య ప్రతిమా, అర్థాత్ ప్రతినిధిః, ప్రతికృతిః. ప్రతిమానం, తోలనసాధనం, పరిమాణం, మూర్త్యాదికల్పనం కించి దవ్యస్తి; పరమేశ్వరస్యానుపమేయత్వాద మూర్తత్వా దపరిమేయత్వా న్నిరాకారత్వాత్ సర్వత్రాభివ్యాప్తత్వాచ్చ ఇత్యనేన ప్రమాణేన మూర్తిపూజన నిషేధః.

తె॥ తంత్రగ్రంథములు, పురాణములు ననెడి పేరుతో గ్రంథములు క్రొత్తవి యెన్ని యో కల్పింపబడినవి. వానియందు విగ్రహారాధన, నానా విధములగువారు, కృష్ణాది నామముల స్మరణము, కాష్ఠాది నిర్మిత మాలలను ధరించుట, ఫాలభాగమునను, ఇతరాంగముల మీదను తిలకములను దిద్దుట మున్నగునవి మోక్షసాధనములుగ విధింపబడినవి. ఇవియన్ని యు నసత్యము లనియే యెంచవలెను.

కారణమేమన వేదాది సత్యశాస్త్రములందివి యెక్కడను పేరునకైనను గనిపింపవు. ఇట్టి వాని నిషేధమే చూడనగును. ఉదాహరణము:

(నతస్య) పూర్ణుడు-ఏ కొరంతయులేనివాడు - (అజు) జన్మరహితుడు, (నిరాకార) ఏ విధమైన యాకారము-మూర్తి-లేనివాడే పరమేశ్వరుడు. (మహాద్యశః) అతని యాజ్ఞను పాలించుటయు, నుత్తమకీర్తికి హేతువులైన సత్యభాషణాది కర్మముల నొనరించుటయును నామస్మరణ మనబడును. (హిరణ్యగర్భ) తేజోవంతములగు సూర్యాదిలోకములు గర్భమునందు కలవాడు-వానియుత్పత్తికి కారణము. అతని నిట్లు ప్రార్థింపవలెను. ఓ పరమేశ్వర! (మా మా హింగ్‌సీః) మమ్ములను సర్వవిధముల రక్షింపుము. ఈనిరాకారుడు సర్వవ్యాపకుడు నగు పరమేశ్వరునేల యుపాసింప వలెను? అని యెవరేని ప్రశ్నించిన సమాధానమిది.

(యస్మాన్న) పరమేశ్వరుడు మాతాపితరుల వలన జన్మించినవాడు కాడు. అతని కుత్ప త్తి - జన్ముములేదు. సూరం మెనుడు జనించినవాడు కాడు

ముందును జన్మింపడు. అతడెన్నడును శరీరమును ధరించి, బాల్య, యౌవన జరాద్యవస్థలకు లోనుగాడు. (నతస్య) ఆ పరమేశ్వరునకు ప్రతిమ-కొలత సాధనము కాని ప్రతిబింబముకాని సదృశ చిత్రముకాని యుండదు. అతడు మూర్తి రహితుడు. అనంతుడు. హద్దులులేనివాడు. అన్నింటను వ్యాపకుడు. కావున పరమేశ్వరుని నిరాకారుడనియే యుపాసింపవలెను. శరీరధారుడని యుపాసించిన దోషమేమి యని యెవరేని ప్రశ్నించిన సమాధానమిట్లు చెప్పవలెను. పరమేశ్వరుడు జన్మించి శరీరధారియగునెడల నతడు వృద్ధుడై యొకనాడు చనిపోవును. అప్పుడెవరి నుపాసింతురు? కావున వేదమున మూర్తిపూజ నిషిద్ధము.

సం॥ "స పర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణ మస్నావిరగ్ం శుద్ధ మపాపవిద్ధమ్.
కవిర్ మనీషీ పరిభూః స్వయంభూర్ యాథాతథ్యతోఽర్థాన్
వ్యదధా చ్ఛాశ్వతీభ్యః సమాభ్యః" 3 యజు. ౪౦-౮.

యః కవిః సర్వజ్ఞః, మనీషీ సర్వసాక్షీ, పరిభూః సర్వోపరి విరాజమానః, స్వయంభూ రనాదిస్వరూపః పరమేశ్వరః, శాశ్వతీభ్యో నిత్యాభ్యః సమాభ్యః ప్రజాభ్యో, వేదద్వారాఽంతర్యామితయాచ యాథాతథ్యతోఽర్థాన్ వ్యదధాత్ విహితవానస్తి. స పర్యగాత్ సర్వవ్యాపకోఽస్తి. యత్ (శుక్రమ్) వీర్యవత్తమమ్, (అకాయమ్) మూర్తి జన్మధారణరహితమ్, (అవ్రణమ్) ఛేద భేద రహితమ్, (అస్నావిరమ్) నాడీ బంధనాది విరహమ్, (శుద్ధమ్) నిర్దోషమ్, (అపాపవిద్ధమ్) పాపాత్పృథగ్భూతం, యదీదృశలక్షణం బ్రహ్మ సర్వైరుపాసనీయ మితి మన్యధ్వమ్.

ఇత్యనేనాపి శరీరజన్మమరణరహిత ఈశ్వరః ప్రతిపాద్యతే. తస్మాదయం నైవకేనాపి మూర్తిపూజనే యోజయితుం శక్యఇతి.

తె॥ (స పర్యగాత్) ఆపరమేశ్వరుడు, (కవిః) సమస్తము నెరుగువాడు (మనీషీ) ఎల్లరి మనస్సులకు సాక్షి, (పరిభూః) సర్వోపరి విరాజిల్లువాడు. (స్వయం భూః) అనాదిస్వరూపుడు. అనాదిస్వరూపులగు తన ప్రజలయిన జీవులకు అంతర్యామి రూపమున వేదము మూలమున సర్వవ్యవహారముల జ్ఞానము నుపదేశించుచు నంతట వ్యాపకుడై యున్నాడు. (శుక్రమ్) మిక్కిలి పరాక్రమవంతుడు-వీర్యవంతుడు. (అకాయమ్) సర్వవిధ శరీరరహితుడు మూర్తులు లేనివాడు. (అవ్రణం) గాయములు, రోగములు లేనివాడు.

(అస్నావిరం) నాడ్యాది బంధనములు లేనివాడు. (శుద్ధం) సర్వదోషరహితుడు. (అపాపవిద్ధం) పాపము లంటనివాడు. కావున నతడే యెల్లరకు నుపాస్యుడని యెరుగునది.

ఈ మంత్రమునందును పరమేశ్వరుడు శరీరధారణ చేయడనియు, నతని కాకారములుండవనియు వర్ణింపబడుటచే పరమేశ్వరునకు మూర్తులను పాషాణాదులతో గల్పించి, వానికి పూజలనొనర్చి, పరమేశ్వరుని పూజించితి మనుట యుక్తి ప్రమాణములకు మిక్కిలి విరుద్ధము.

సం॥ పూ. పః వేదేషు ప్రతిమా శబ్దోఽస్తి, నవా ?

ఉ. సః అస్తి.

పూ. పః పునః కిమర్థో నిషేధః ?

ఉ. పః నైవ ప్రతిమార్థేన మూర్తయో గృహ్యంతే. కింతర్హి పరిమాణార్థా గృహ్యంతే. అత్రప్రమాణాని.

"సంవత్సరస్య ప్రతిమాం యాం త్వా రాత్ర్యుపాస్మహే.
సా న ఆయుష్మతీం ప్రజాం రాయస్పోషేణ సంసృజ" ౩

అథ. ౩-౧౦ ౧౦-౩.

"ముహూర్తానాం ప్రతిమా తా దశ చ సహస్రాణ్యష్టౌ చ
శతాని భవంత్యేతావంతో హి సంవత్సరస్య ముహూర్తాః"

శత. కాం. ౧౦-౪-౩-౨౦.

"యద్ వాచాఽనభ్యుదితం యేన వాగభ్యుద్యతే తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే" ౧ సామవేదీయ తలవకారోపనిషది. ఖం. ౧. మ. ౪. ఇత్యాది మంత్రపంచకం మూర్త్యాది నిషేధక మితిబోధ్యమ్.

విద్వాంసః సంవత్సరస్య యాం ప్రతిమాం పరిమాణ ముపాసతే, వయ మపి త్వాం తామేవోపాస్మహే. అర్థా ద్యాః సంవత్సరస్య త్రీణి శతాని షష్టిశ్చ రాత్రయో భవంతి, యత ఏతాభిరేవ సంవత్సరః పరిమీయతే, తస్మా దేతాసాం ప్రతిమా సంజ్ఞేతి. యథా నేయం రాత్రిర్ నోఽస్తాకం రాయస్పోషేణ ధనపుష్టిభ్యా మాయుష్మతీం ప్రజాం సంసృజ, సమ్యక్ సృజేత్. తథైవ సర్వైర్ మన్మష్యై రనుష్ఠేయమితి.

(ముహూర్తా) తథా యే సంవత్సరస్య దశసహస్రాణ్యష్టౌ శతాని ఘటికా వ్యయాత్మకా ముహూర్తాః సంతి తేఽపి ప్రతిమాశబ్దార్థా విజ్ఞేయాః.

(యద్వాచా) యదసంస్కృతవాణ్యా అవిషయం యేన వాణీ విహితాఽస్తి (తదేవ) తద్ బ్రహ్మ, హే మనుష్యాః త్వం విద్ధి. యత్ ఇదం ప్రత్యక్షం జగదస్తి, నైవైతద్ బ్రహ్మాస్తి. కింతు, విద్వాంసో, యన్నిరాకారం, సర్వవ్యాపకమజం, నిర్వికారాదియుక్తం, సచ్చిదానందాది లక్షణం బ్రహ్మోపాసతే, త్వయాపి తదేవోపాసనీయం, నేతరదితి.

పూ. పః కించిద్భోః. మనుస్మృతౌ, 'ప్రతిమానాం చ భేదకః' 'దైవతాన్యభిగచ్ఛేత్తు' 'దేవతాఽభ్యర్చనం చైవ, 'దేవతానాంచ కుత్సనమ్' 'దేవతాయతనానిచ' 'దేవతానాం ఛాయోల్లంఘనానిషేధః' 'ప్రదక్షిణాని కుర్వీత' 'దేవబ్రాహ్మణసన్నిధౌ' 'దేవతాగార భేదకాన్, ఉక్తానాం వచనానామేషాం కా గతిరితి?

ఉ. పః అత్ర ప్రతిమాశబ్దేన రక్తికా మాషనేట కాదీని తోలస సాధనాని గృహ్యంతే. తద్యథా.

"తులామానం ప్రతీమానం సర్వం చ స్యాత్సులక్షితమ్."

మను. అ. ౮-౪౦౩.

ఇత్యనయా మనూక్తరీత్యైవ ప్రతిమా ప్రతీమానశబ్దయో రేకార్థత్వాత్తోలన సాధనాని గృహ్యంత ఇతి బోధ్యమ్. అత ఏవ ప్రతిమానా మధికన్యూనకారిణే దండో దేయ ఇత్యుక్తః.

విద్వాంసో దేవాస్తే యత్రాధీయతేఽధ్యాపయంతి నివసంతిచ తాని స్థానాని దైవతానీత్యుచ్యంతే. దేవా ఏవదేవతాస్తేషా మిమాని స్థానాని దైవతాని దేవతాయతనానిచ సంతీతి బోధ్యమ్. విదుషామేవాభ్యర్థనం సత్కరణం కర్తవ్యమితి. నైవైతేషాంకేనచిదపి నిందా, ఛాయోల్లంఘనం, స్థానవినాశశ్చ కర్తవ్యః. కింతు సర్వైరేతేషాం సామీప్యాగమనం, న్యాయప్రాపణం, దక్షిణపార్శ్వే స్థితిశ్చ కార్యేతి. ఏవమేవ యత్రయత్రాన్యత్రాపి ప్రతిమా దేవ దేవతాయనాది శబ్దాః సంతి, తత్ర తత్రైవమర్థా విజ్ఞేయాః. గ్రంథ భూయస్త్వభియా నాత్ర తే లేఖితుం శక్యా ఇతి. ఏతావతైవ మూర్తిపూజన కంఠీ తిలక ధారణాదినిషేధా బోధ్యాః.

తె॥ ప్ర. ప: వేదమున ప్రతిమా శబ్దమున్నదా !

ఉ. ప: ఉన్నది.

పూ. ప: అటులయిన మూర్తి పూజనేల నిషేధించుచున్నారు ?

ఉ. ప: ప్రతిమా శబ్దమున కట మూర్తియని యర్థముకాదు. పరిమాణార్థమున నది ప్రయోగింప బడినది. ఇందులకు ప్రమాణము.

(సంవత్సరస్యప్రతిమా) విద్వాంసులు సంవత్సరమునకుగల పరిమాణమును తెలుపు మున్నగు కాలవిభాగము నొనర్చు నేరాత్రి నుపాసింతురో, మేము ఆరాత్రినే యుపాసింతుము. ఒక సంవత్సరమునకు (౩౬౦) మూడువందల యరువది రాత్రులు. ఈ రాత్రులతోనే సంపత్సర మేర్పడును. కావున నది సంవత్సరపు కొలతను తెలుపును; రాత్రికి ప్రతిమయని సంజ్ఞ. (సానఆయు) ఈ రాత్రులలో పరమాత్ముని కృపవలన సత్కర్మల ననుష్ఠించుచు మనము ధనముతోను. పుష్టితోనుగూడి, ఆయుష్మంతమగు సంతానము బడయుదుము గాక ! ఈ మంత్రము యొక్క భావార్థముకొంత శతపథ బ్రాహ్మణమునను గలదు.

(ముహూర్తానాం) ఒక సంవత్సరమునకు ౧౦౮౦ ముహూర్తములు. ఇవియు ప్రతిమాశబ్దముచే చెప్పబడినవి. ముహూర్తము రెండుఘడియల కాలము.

(యద్వాచా) అవిద్యాయుక్త వాణికి విషయము కానిదియు, నేది, సమస్త వాణుల నెరుగునో, యదియే బ్రహ్మమని, ఓ మానవులార ! మీ రెరుగుడు. మూర్తి మంతమగు నీజగత్తు పరమేశ్వరుడుకాదు. ఇయ్యది పరమేశ్వరునిచే రచియింపబడినది. నిరాకారుడు, వ్యాపకుడు, సర్వ పదార్థములను నియమించువాడు, సచ్చిదానందాది లక్షణయుక్తుడునగు పరమేశ్వరునే మీ రుపాసింపుడు. ఇది యుపనిషత్కర్తలగు ఋషుల వచనము. (ఈ యుపనిషత్తునందిచ్చే ఎనిమిదింకను నాలుగు మంత్రములున్నవి. ఇవి యన్నియు మూర్తి పూజను నిషేధించుచున్నవి. తెలిసికొనుడు.)

పూ. ప: 'ప్రతిమను భగ్నముచేసినవానిని రాజు దండింపవలెను' 'దేవతలను సమీపించుడు' 'వారిని పూజింపుడు' 'వారిచ్ఛాయలను లంఘింపకుడు' 'వారికి ప్రదక్షిణము చేయుడు' అనునిట్టి వాక్యములు మనుస్మృతిలో జూడబడుచున్నది. వీనింబట్టి మూర్తి పూజసిద్ధమగుచున్నది కదా? మీరేల

ఉ. ప: మీరేల భ్రమపడుచున్నారు. కొంచెము కన్నులు తెరిచి చూచిన సత్యము మీకు తెలియును. ప్రతిమయన రాతి విగ్రహముకాదు. అట్లు గ్రహించుట యజ్ఞానము. మనుస్మృతిలోని యీ ప్రతిమా శబ్దమున కర్థము రత్తి, ఛటాకు మున్నగు తూనికరాళ్లు.

(తులామానం) తులా=తరాజు, మానం=తూనికరాళ్లు. ప్రతిమానము= ప్రతిమ-తూనికరాయి. ఈ తూనికరాళ్ళను రాజ్యాధికారు లప్పుడప్పుడు పరీక్షించుచుండవలెను. వ్యాపారు లారాళ్లలో మోచ్చు తగ్గులేవియైన చేసిన వారిని శిక్షింపవలెను.

(దేవతాభ్యర్చనం) అనునిట్టి వాక్యములనుగూడ నిట్లు తెలిసికొనవలెను. శతపథ బ్రాహ్మణమున విద్వాంసులు పరన పాఠనములు చేయుదురో, నివసింతురో యాస్థానము 'దైవతము' లనబడును. కావున నిట్టి స్థానము లకువెళ్లి యట విద్వాంసులకు సత్కారముచేయుట యుచితమే.

(దేవతానాంచ కుత్సనం) విద్వాంసులను నిందింపరాదు అవమానింప రాదు. (ఛాయోల్లంఘనం) ఆ విద్వాంసుల స్థానములను చెడగొట్టరాదు. ఆస్థానములలో నెట్టియుపద్రవము కలుగనీయరాదు. (దైవతాన్యభిగచ్ఛేత్తు) ఆ విద్వాంసులుండు స్థానములకు వెళ్లి సద్విషయములను నేర్వవలెను. (ప్రదక్షిణ) విద్వాంసుల చెంతకు వెళ్ళినపుడు వారికి కుడివైపునగూర్చుండి యుపదేశములను వినవలెను. అందువలన వారికి గౌరవమిచ్చినట్లగును. ఈ విధముగనే యితర స్థానములందును శబ్దములను గ్రహింప యత్నింప వలెను. మనుస్మృతిలోని యీ వాక్యములనుబట్టి మూర్తిపూజ సిద్ధమగు ననుట భ్రమయే కాని, మరేమియుకాదు. ఈ స్థలమున నెక్కువగా ప్రమాణ ములను వివరించుట పుస్తకమును పెంచుటయగును. సత్యశాస్త్రములందు చెప్పబడిన దానికి విరుద్ధముగా తిలకములు దిద్దుట రుద్రాక్షాదిమాల ధారణము చేయుట మంచిదికాదని తెలిసి వానిని వ్యజింపవలెను.

సం॥ ఏవమేవ సూర్యాది గ్రహపీడాశాంతయే బాలబుద్ధిభిః 'ఆకృష్ణేనరజసా' ఇత్యాది మంత్రా గృహ్యంతే. అయ మేషాం భ్రమ ఏవాస్తీతి.

కుతః: తత్రతేషా మర్థానా మగ్రహణాత్. తద్యథా-తత్రాకృష్ణేన రజసేతి మంత్రస్యార్థ ఆకర్షణాసుకర్షణ ప్రకరణే ఉక్తః ఇమందేవా అసపత్న మిత్యస్య రాజధర్మవిషయే చేతి.

"అగ్నిర్ మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా అయమ్.
అపాగ్ం రేలూగ్ంసి జిన్వతి" ౩ యజు. ౩-౧౨.

(అయమగ్నిః) పరమేశ్వరో భౌతికోవా (దివః) ప్రకాశవల్లోకస్య (పృథివ్యాః) ప్రకాశ రహితస్యచ, (పతిః) పాలయితాఽస్తి. (మూర్ధా) సర్వోపరి విరాజమానః, (కకుత్) తథా కకుభాం దిశాఽచ మధ్యే వ్యాపకతయా సర్వపదార్థానాం పాలయితాఽస్తి 'వ్యత్యయో బహులం' మితిసూత్రేణ భకారస్థానే తకారః (అపాగ్ంరేతాగ్ంసి) అయమేవ జగదీశ్వరో భౌతికశ్చాపాం ప్రాణానాం జలానాంచ రేతాంసి వీర్యాణి (జిన్వతి) పుష్ణాతి. ఏవం చాగ్నిర్ విద్యుద్రూపేణ సూర్యరూపేణచ పూర్వోక్తస్య రక్షకః పుష్టికర్తా చాస్తి. ౩

తె॥ ఇళ్లే యల్పబుద్ధిగల మనుష్యులు 'ఆకృష్ణేన రజసా' అను నిట్టి మంత్రములతో సూర్యాదిగ్రహములవలన గలుగు పీడలను శాంతింపజేయ యత్నింతురు. ఇది కేవల భ్రమ. మంత్రార్థముతో వారొనర్చు క్రియకు సంబంధమొకింతయులేదు. కారణమేమియన? ఈ మంత్రములలో గ్రహపీడను నివారించుట కనువగు నర్థమేలేదు. ఈ మంత్రార్థము ఆకార్షణానుకర్షణ ప్రకరణమున వ్రాయబడినది. అళ్లే (ఇమందేవా) అను మంత్రార్థము కూడ నీవిషయమునకు సంబంధించినదికాదు 'రాజధర్మ' ప్రకరణమున నీ మంత్రార్థము చూడనగును. ౧-౨.

(అగ్నిః) పరమేశ్వరుడు, భౌతికాగ్ని (దివః) ప్రకాశవంతములు, (పృథివ్యాః) ప్రకాశరహితములు నగు లోకములను పాలించును. (మూర్ధా) అతఁడు సర్వోపరి విరాజమానుడు (కకుత్పతిః) వ్యాపకుడగుటచే పరమేశ్వరుడు దిశలలోగల సర్వపదార్థములకురాజు. 'వ్యత్యయో బహులమ్' అను వ్యాకరణ సూత్రము ననుసరించి 'కకుభ్' అను శబ్దమునగల 'భ్' కారమునకు 'త్' కారము వచ్చినది. (అపాగ్ం రేలూగ్ంసి జిన్వతి) ఆ జగదీశ్వరుడే ప్రాణములయు, జలములయొక్కయు వీర్యమును పుష్టము చేయును. ఇళ్లే భౌతికాగ్నియు విద్యుద్రూపమునను, సూర్యునిరూపమునను పూర్వోక్త పదార్థములను పుష్ట మొనర్చును. ౩

౫॥ "ఉద్బుధ్యస్వాగ్నే ప్రతిజాగృహి త్వమిష్టాపూర్తే సగ్ం సృజేథామయంచ.
అస్మిన్ త్సధస్థే అధ్యుత్తరస్మిన్ విశ్వేదేవా యజమానశ్చ సీదత." ౪

(ఉద్బుధ్యస్వాగ్నే) హే అగ్నే! పరమేశ్వరఅస్మాకం హృదయే త్వముద్బుధ్యస్వ ప్రకాశితో భవ. (ప్రతిజాగృహి) అవిద్యాంధకారనిద్రాత స్సర్వాన్ జీవాన్ పృథక్‌కృత్య విద్యాప్రకాశే జాగృతాన్ కురు. (త్వమిష్టాపూర్తే) హే భగవన్! అయంజీవో మనుష్యదేహధారీ ధర్మార్థ కామమోక్ష సామగ్ర్యాఃపూర్తిం సృజేత్ సముత్పాదయేత్, త్వమన్యేష్టం సుఖం సృజేః. ఏవం పరస్పరం ద్వయోః సహాయపురుషార్థాధ్యా మిష్టాపూర్తే సంసృష్టే భవేతామ్. (అస్మిన్ సధస్థే) అస్మిన్‌లోకే శరీరేచ, (అధ్యుత్తరస్మిన్) పరలోకే ద్వితీయే జన్మనిచ, (విశ్వేదేవా యజమానశ్చ సీదత) సర్వేవిద్వాంసో, యజమానో విద్వత్సేవాకర్తాచ, కృపయా సదా సీదంతు. వర్తంతామ్. యతోఒస్మాకం మధ్యే సద్రైప సర్వా విద్యాః ప్రకాశితా భవేయురితి. 'వ్యత్యయోబహులం' మిత్యనేన సూత్రేణ పురుషవ్యత్యయః.

తె॥ (ఉద్బుధ్యస్వాగ్నే) ఓ పరమేశ్వర! మా హృదయమున ప్రకాశింపుము. (ప్రతిజాగృహి) అవిద్యాంధకారమనెడి నిద్రనుండి లేపిలగించి జీవులమగు మమ్ములను విద్యయనెడి ప్రకాశముతో ప్రకాశింపజేయుము. (త్వమిష్టాపూర్తే) ఓ దేవ! మనుష్యదేహధారియగు నీ జీవుడు ధర్మార్థకామ మోక్షములనెడి సామగ్రిని పూర్తిజేయగలుగునట్లు నీవిష్టసిద్ధినొనరింపుము. (అస్మిన్ సధస్థే) ఈ లోకమున నీశరీరమునందును, (అధ్యుత్తరస్మిన్) పరలోకమున మరియొక జన్మమునందును (విశ్వేదేవా యజమానశ్చ సీదత) నీ కృపవలన విద్వాంసులెల్లరు యజమానులు - విద్యోపదేశమును గ్రహించువారు, సేవజేయువారు సుఖముగానుందురుగాక! వారివలన మేమును విద్యాయుక్తులమగుదుముగాక! (వ్యత్యయో బహులమ్) అను సూత్రము ననుసరించి 'సంసృజేథామ్' 'సీదత' అను నీక్రియలు ప్రథమ పురుషస్థానమున మధ్యమ పురుష ప్రయోగము చేయబడినది. ౪

సం॥ "బృహస్పతే అతి యదర్యో అర్హాద్ ద్యుమద్విభాతి క్రతుమజ్జనేషు.
యద్దీదయచ్ఛవస ఋతప్రజాత తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్" ౫

యజు. అ. ౨౬. మం. ౩.

(బృహస్పతే) హే బృహతాం వేదానాం పతే పాలక! (ఋతప్రజాత) వేదవిద్యా ప్రతిపాదిత జగదీశ్వర! త్వం (జనేషు) యజ్ఞకారకేషు విద్వత్సు లోకలోకాంతరేషు వా, (క్రతుమత్) భూయాంసః క్రతవో భవంతి. యస్మింస్తత్ (ద్యుమత్) సత్యవ్యవహారప్రకాశో విద్యతే యస్మింస్తత్, (దీదయచ్ఛవసః)

దానయోగ్యం, శవసోబలస్య ప్రాపకం, (యదర్యోఅర్హాత్) యేన విద్యాది ధనేన యుక్తఃసన్ (అర్యఃస్వామీ రాజా, వణిగ్జనోవా ధార్మికేషు జనేషు (విభాతి) ప్రకాశతే, (చిత్రం) యద్ధన మద్భుతం, (అస్మాసు ద్రవిణం ధేహి) తదస్మదధీనం ద్రవిణం ధనం కృపయా ధేహీత్యనేన మంత్రేణేశ్వరఃప్రార్థ్యతే.

తె॥ (బృహస్పతే) ఓ వేదవిద్యాపాలక! (ఋతప్రజాత) వేదమువలన ప్రసిద్ధుడ వగు నో జగదీశ్వర! (తదస్మాసు చిత్రం ద్రవిణం ధేహి) సత్యవిద్య యనెడి బహువిధములగు నద్భుతధనమును మాయందు దయతోనుంచుము. ఆ ధన మెట్టిదియన (జనేషు) విద్వాంసులందును, లోకలోకాంతరములందును (క్రతుమత్) అనేకయజ్ఞముల నొనర్ప సాధనమైయుండవలెను. (ద్యుమత్) సత్యవ్యవహార ప్రకాశకము, (యదర్యో) రాజు, వ్యాపారి, ధార్మికజనులు నైనవారిలో (విభాతి) ప్రకాశించునదియునైయుండవలెను. ఇట్టి సంపూర్ణ విద్యాయుక్తధనము మాలో నెల్లపుడు నుండునట్లనుగ్రహింపుము. అని యీ మంత్రముతో ప్రార్థన చేయబడును. ౫

సం॥ "అన్నాత్ పరిస్రుతో రసం బ్రహ్మణా వ్యపిబత్ క్షత్రం పయఃసోమం ప్రజాపతిః. ఋతేన సత్యమింద్రియం విపానగ్ం శుక్రమంధసః. ఇంద్రస్యేంద్రియ మిదం పయోఽమృతంమధు" ౬ యజు. ౧౯-౭౫.

(క్షత్రం) యత్ర యద్ రాజకర్మ, క్షత్రియోవా, (బ్రహ్మణా) వేదవిద్భిశ్చ సహ, (పయఃసోమం) అమృతాత్మకం, (సోమం) సోమాద్యోషధి సంపాదితం (రసం) బుద్ధ్యానంద శౌర్య ధైర్య బలపరాక్రమాది సద్గుణప్రదం (వ్యపిబత్) పానంకరోతి, తత్ర స సభాధ్యక్షో రాజన్యఃసన్ (ఋతేన) యథార్థవేదవిజ్ఞానేన (సత్యం) ధర్మం రాజవ్యవహారంచ, (ఇంద్రియం) శుద్ధవిద్యాయుక్తం శాంతం మనఃసన్ (విపానం) వివిధ రాజధర్మ రక్షణం (శుక్రం) ఆశుసుఖకరం, (అంధసఃసన్) శుద్ధాన్నస్యేచ్ఛాహేతుం, (పయఃసన్) సర్వపదార్థ సారవిజ్ఞానయుక్తం (అమృతం) మోక్షసాధకం, (మధు) మధురం సత్యశీలస్వభావయుక్తం, (ఇంద్రస్య) పరమైశ్వర్యయుక్తస్య సర్వవ్యాపకాంతర్యామిన ఈశ్వరస్య కృపయా, (ఇంద్రియం) విజ్ఞానయుక్తం ఋషిఃప్రాప్య (ఇదం) సర్వం వ్యవహారిక పార మార్థికం సుఖం ప్రాప్నోతి. (ప్రజాపతిఃసన్) పరమేశ్వర ఏవ మాజ్ఞాపయతి-యఃక్షత్రియఃప్రజాపాలనాధికృతో భవేత్ సఏవం ప్రజాపాలనం కుర్యాత్. (అన్నాత్ పరిస్రుతఃసన్) సచామృతాత్మకో రసోఽన్నాద్ భోజ్యాత్ పదార్థాత్ పరితఃసర్వతఃస్రుతశ్చ్యుతో యుక్తోవా కార్యఃసన్. యథా ప్రజాయామత్యంతం సుఖం సిద్ధ్యేత్తథైవ క్షత్రియేణ కర్తవ్యమ్. ౬

తె॥ (ఋతం) రాజకర్మముకాని, ఋతియుడు కాని (బ్రహ్మణా) వేదవిదులయిన వారితో కలిసి రాజ్యపాలనముసేయవలెను. (పయః) అమృతరూపమగు (సోమం) సోమలతాద్యోషధుల (రసం) సారభూతము, బుద్ధి, ఆనందము, శూరత, ధైర్యము, బలము, పరాక్రమము మున్నగు గుణములను నొసంగు రసమును (వ్యపిబత్) రాజపురుషులు, జనులు వైద్యకరీతితో గ్రహించుదురు. ఆ సభాసదులు, ప్రజాజనులు, (బుతేన) వేద విద్యను బాగుగనెరిగి, (సత్యం) ధర్మమును, రాజవ్యవహారమును (ఇంద్రియం) శుద్ధ విద్యాయుక్త శాంత స్వరూపమగు మనస్సును (విపానం) ప్రజారక్షణమును (శుక్రం) శీఘ్రముగ సుఖము నొసంగు (అంధసః) శుద్ధాన్నేచ్ఛతో యుక్తము (పయః) సర్వ పదార్థసారమును, విజ్ఞానసహితమును (అమృతం) మోక్షజ్ఞానసాధనమును, (మధు) మధురవాణి, శీలము మున్నగు గుణములు (ఇంద్రస్య) పరమైశ్వర్య యుక్తుడగు నీశ్వరుని కృపవలన, (ఇదమింద్రియం) విజ్ఞానయుక్తమగు మనస్సునుబొంది వ్యావహారికమును, పారమార్థికమునునగు సుఖమును బొందును. (ప్రజాపతిః) కావున పరమేశ్వరుడు రాజపురుషులను, ప్రజలను నాజ్ఞాపించుచున్నాడు. మీరు పూర్వోక్తములగు విద్యావిజ్ఞానములను బొంది ధర్మముతో ప్రజలను పాలింపుడు. మరియు (అన్నాత్ పరిస్రుతః) అమృతరూపరసమును భోజ్యపదార్థములందు కలిపి సేవింపుడు. మీకు పూర్ణ సుఖము లభింపగలదు.' ౬

సం॥ "శన్నో దేవీరభీష్టయ ఆపోభవంతు పీతయే శంయోర భిస్రవంతు నః" ౭

యజు. ౩౬-౧౨.

(ఆప్లవ్యాప్తౌ) ఆస్కాద్ధాతో రప్ఛబ్దః సిద్ధ్యతి. స నియత స్త్రీలింగో బహు వచనాంతశ్చ. దివుక్రీడాద్యర్థః (దేవీం) దేవ్యఆపః, సర్వప్రకాశకః సర్వా నందప్రదః, సర్వవ్యాపక ఈశ్వరః, (అభీష్టయే) ఇష్టానందప్రాప్తయే (పీతయే) పూర్ణానందభోగేన తృప్తయే, (నః) అస్మభ్యం, (శం) కల్యాణ కారికా భవంతు. స ఈశ్వరో నః కల్యాణం భావయతు ప్రయచ్ఛతు. తా ఆపోదేవ్యః, స ఈశ్వరో నోఽస్మాక ముపరి (శంయోః) సర్వతః సుఖస్య వృష్టింకరోతు. అత్రప్రమాణమ్.

"యత్రలోకాంశ్చ, కోశాంశ్చాపో బ్రహ్మజనా విదుః.
అసచ్చ యత్ర సచ్చాంతః స్కంభంతంబ్రూహి కతమఃస్వి దేవ సః"

అథర్వ. ౧౦-౪-౬-౧౦.

ఆనేన వేదమంత్ర ప్రమాణేన అప్ ఛబ్దేన పరమాత్మనో గ్రహణం క్రియతే. తద్యథా :- (ఆపోబ్రహ్మజనా విదుః) విద్వాంస ఆపో బ్రహ్మణో నామాస్తీతి జానంతి. (యత్రలోకాంశ్చ కోశాంశ్చ) యస్మిన్ పరమేశ్వరే సర్వాన్ భూగోలాన్నిధీంశ్చ, (అసచ్చయత్రసచ్చ) యస్మిం శ్చానిత్యం కార్యం, జగదేతస్య కారణంచ స్థితం జానంతి, (స్కంభం తంబ్రూహి కతమః స్విదేవసః) స జగద్ధాతా సర్వేషాం పదార్థానాం మధ్యే కతమోఒస్తి. విద్వంస్త్వంబ్రూహీతి పృచ్ఛ్యతే. (అంతః) స జగదీశ్వరః. సర్వేషాం జీవాది పదార్థానా మాభ్యం తరేఒంతర్యామి రూపేణా వస్థితోఒస్తీతి భవంతో జానంతు. ౩

తె॥ (శన్నో దేవీ) 'ఆప్లవ్యాప్తౌ' అను ధాతువువలన అప్ శబ్దము సిద్ధమగును. ఈ శబ్ద మెల్లపుడు స్త్రీలింగ బహువచనముగానే వ్యవహరింపబడును. 'దివు' ధాతువునకు క్రీడ మున్నగునవి యర్థములు. దానితో దేవశబ్ద మేర్పడును. (దేవీః) ఎల్లరకు నానందమును, ప్రకాశమును నిచ్చుదేవుడు (ఆపః) సర్వ వ్యాపకుడై యున్నాడు (అభీష్టయే) అతడు ఇష్టమగు, (పీతయే) పూర్ణానంద ప్రాప్తికొఱకు (నః) మనకు (శం భవంతు) కల్యాణకరుడగుగాక ! అతడే (శంయోః) సుఖమును (అభిస్రవంతు) వర్షింపజేయునుగాక ! ఇందు 'అపః' అను శబ్దమునకు పరమేశ్వరుడని యర్థము. చెప్పుటకు ప్రమాణము- (యత్ర లోకాంశ్చ కోశాంశ్చ...) అను నీమంత్ర ప్రమాణమునుబట్టి 'ఆపః' శబ్దమునకు పరమేశ్వరుడనియర్థము గ్రహింపవలెను. (ఆపో బ్రహ్మజనా విదుః) విద్వాంసులు 'ఆపః' పరమాత్మకు వాచక మందురు. 'యత్ర లోకాంశ్చ' అను మంత్రమున నిట్లు ప్రశ్నింపబడినది. దేనియందు భూమ్యాది సర్వలోకములు, సమస్త పదార్థములు నున్నవో, (అసచ్చ యత్రసచ్చ) దేని యందు అనిత్యమగు-కార్యరూపమగు నీ ప్రపంచము, ప్రపంచ పదార్థము లకు కారణమును నున్నవో, (స్కంభం తంబ్రూహి కతమః స్విదేవ సః) వానినన్నింటిని ధారణచేయునది యెవరు?' ఈ ప్రశ్నకు మంత్రమున సమాధానమును గలదు. (అంతః) భూమ్యాది లోకములలోను, జీవులలోను అంతర్యామి రూపమున పరమేశ్వరుడు వ్యాపించియున్నాడు. అతడే యీ లోకములనన్నింటిని ధరించియున్నాడు. అని యెరిగి యతనినే యుపాసింపదగును. అంతఃకరణమునందే యన్వేషింపుడు. ౭

సం॥ "కయా నశ్చిత్ర ఆ భువదూతీ సదా వృధః
సఖా కయా శచిష్ఠయా వృతా" ౮

(కయా) ఉపాసనారీత్యా (శచిష్ఠయా) అతిశయేన సత్కర్మానుష్ఠాన ప్రకారయా, (వృతా) శుభ గుణేషు వర్తమానయా, (కయా) సర్వోత్తమ గుణాలంకృతయా సభయా ప్రకాశితః" (చిత్రః) అద్భుతానంతశక్తిమాన్, (సదావృధః) సదానందేన వర్ధమాన ఇంద్రః పరమేశ్వరః, (నః) అస్మాకం సఖా మిత్రః [మిత్రం] యథాభిముఖోభూత్వా (ఊతీ) స జగదీశ్వరః కృపయా సర్వదా సహాయకరణేనాస్మాకం రక్షకో భవతు. తథైవా స్మాభిః స సత్యప్రేమభక్త్యా సేవనీయ ఇతి. ౮

తె॥ (కయా) ఉపాసనారీతితోను, (శచిష్ఠయా) అతిశయ కర్మానుష్ఠాన ప్రకారముతోను, (వృతా) సత్యవిద్యాది శుభగుణములలోనుండు (కయా) సర్వోత్తమ గుణాలంకృతమగు సభచే ప్రకాశించువాడు (చిత్రః) అద్భుతానంత శక్తియుక్తుడు. (సదావృధః) సదానందముతో వర్ధిల్లు పరమేశ్వరుడు, (నః సఖా) మాకు మిత్రుడు, నభిముఖుడునై (ఊతీ) కృపతో సహాయమొనర్చి రక్షించునుగాక! మేము సత్యప్రేమభక్తులతో నతనిని సేవింతుము.

సం॥ "కేతుం కృణ్వన్న కేతవే పేశో మర్యా అపేశసే.
స ముషద్భి రజాయథాః" ౯ యజు. ౨౯-౩౭.

హే మర్యా మనుష్యాః ! ఉషద్భిః పరమేశ్వరం కామయమానైస్తదాజ్ఞాయాం వర్తమానైర్ విద్వద్భిర్ యుష్మాభిః సహ సమాగమే కృతే సత్యేవ (అకేతవే) అజ్ఞానవినాశాయ కేతుం ప్రజ్ఞానం (అపేశసే) దారిద్ర్య వినాశాయ పేశః చక్రవర్తిరాజ్యాది సుఖసంపాదకం ధనం చ కృణ్వన్ సన్ జగదీశ్వరః (అజాయథాః) ప్రసిద్ధోభవతీతి వేదితవ్యమ్. ౯

తె॥ (మర్యాః) ఓ మనుష్యులార ! (ఉషద్భిః) పరమేశ్వరుని కామించునట్టియు, అతని యాజ్ఞలలో వర్తించునట్టియు మీకు విద్వాంసుల సాంగత్యము చేసిన మీదటనే (అకేతవే) అజ్ఞానమును, (అపేశసే) దారిద్ర్యమును దూరమొనర్చుటకు విజ్ఞానధనమును, చక్రవర్తి రాజ్యాది సుఖసాధనములను పరమేశ్వరుడిచ్చును. (అజాయథాః) ప్రసిద్ధుడగును. భగవంతు నిచ్లే యెరుంగవలెను.

గ్రంథప్రామాణ్యా ప్రామాణ్య విషయము సమాప్తము.

అథ అధికారానధికార విషయః

(సంక్షేపతః)

—****—

సం॥ పూ. ప: వేదాదిశాస్త్రప్రవణే సర్వేషామధికారోఽస్త్యాహోస్విన్నేతి ?

ఉ. ప: సర్వేషామస్తి, వేదానామీశ్వరోక్తత్వాత్, సర్వమనుష్యోపకారార్థత్వాత్, సత్య విద్యాప్రకాశకత్వాచ్చ. యద్ యద్ధి ఖలు పరమేశ్వరరచితం వస్త్వస్తి, తత్తత్ సర్వం సర్వార్థ మస్తీతి విజానీమః. అత్ర ప్రమాణమ్—

"యథేమాం వాచం కల్యాణీ మావదాని జనేభ్యః, బ్రహ్మరాజన్యాభ్యాగ్ం శూద్రాయ చార్యాయ చ స్వాయ చారణాయ, ప్రియో దేవానాం దక్షిణాయై దాతురిహ భూయాస మయం మే కామః సమృధ్యతా ముప మాదో నమతు"ం

యజు. ౨౬-౨.

అస్యాభిప్రాయః - పరమేశ్వరః - సర్వమనుష్యైర్ వేదాః పఠనీయాః పాఠ్యా ఇత్యాజ్ఞాం దదాతి. తద్యథా-(యథా) యేన ప్రకారేణ, (ఇమామ్) ప్రత్యక్షభూతాం ఋగ్వేదాది వేదచతుష్టయీం, (కల్యాణీమ్) కల్యాణసాధికాం (వాచం) వాణీం, (జనేభ్యః) సర్వేభ్యోమనుష్యేభ్యోఽర్థాత్ సకలజీవోపకారాయ, (ఆవదాని) ఆ సమంతా దుపదిశాని, తథైవ సర్వైర్ విద్వద్భిః సర్వమనుష్యేభ్యో వేదచతుష్టయీ వా గుపదేష్టవ్యా ఇతి.

అత్రకేచి దేవం బ్రూయుః - జనేభ్యో ద్విజేభ్య ఇత్యధ్యాహార్యం, వేదాధ్యయనాధ్యాపనే తేషామేవాధికారత్వాత్. నైవం శక్యమ్. ఉత్తరమంత్ర భాగార్థ విరోధాత్. తద్యథా - కస్యకస్య వేదాధ్యయన శ్రవణే అధికారోఽస్తీత్యాకాంక్షాయా మిద ముచ్యతే - (బ్రహ్మరాజన్యాభ్యాం, బ్రాహ్మణ క్షత్రియాభ్యాం, (అర్యాయ) వైశ్యాయ, (శూద్రాయ,) (చరణాయ) అతిశూద్రాయాంత్యజాయ (స్వాయ) స్వాత్మీయాయ పుత్రాయ భృత్యాయచ, సర్వైః సైషా వేదచతుష్టయీ శ్రావ్యేతి. (ప్రియో దేవానాం దక్షిణాయై దాతురిహ) యథాహ మీశ్వరః పక్షపాతం విహాయ, సర్వోపకారకరణేన సహ వర్తమానః సన్ దేవానాం విదుషాం ప్రియః, దాతుర్ దక్షిణాయై సర్వస్వ దానాయ ప్రియశ్చ (భూయాసమ్) స్యామ్. తథైవ భవద్భిః సర్వైర్ విద్యద్భిరపి సర్వోపకారం సర్వ ప్రియాచరణం మత్వా సర్వేభ్యో వేద

వాణీ క్రాష్వేతి. మే మమ కామః సమృధ్యతే తథైవైవం కుర్వతాం భవతాం (అయం కామః సమృధ్యతామ్) ఇయ మిష్టసుఖేచ్ఛా సమృధ్యతాం సమ్యగ్ వర్ధతామ్. యథా అదః సర్వ మిష్టసుఖం మా ముపనమతి (ఉప మాదో నమతు) తథైవ భవతోఽపి సర్వ మిష్టసుఖ ముపనమతు సమ్యక్ ప్రాప్నోత్వితి.

మయా యుష్మభ్య మయమాశీర్వాదో దీయత ఇతి నిశ్చేతవ్యమ్. యథా మయా వేదవిద్యా సర్వథా ప్రకాశితా, తథైవ యుష్మాభిరపి సర్వార్థా ఉప కర్తవ్యా, నాత్రవైషమ్యం కించిత్ కర్తవ్యమితి.

పూ. ప: కుతః ?

ఉ. ప: యథా మమ సర్వప్రియార్థా పక్షపాతరహితా చ ప్రవృత్తిరస్తి, తథైవ యుష్మాభిరాచరణే కృతే మమ ప్రసన్నతా భవతి, నాన్యథేతి. అస్య మంత్రస్యాయమే వార్థోఽస్తి.

పూ. ప: కుతః ?

ఉ. ప: 'బృహస్పతే అతి యదర్య' ఇత్యుత్తరస్మిన్ మంత్రే హీశ్వరార్థ-త్వైవ ప్రతిపాదనాత్.

తె॥ వేదాదిశాస్త్రములు చదువుటకు జదివించుటకు, వినుటకు వినిపించుటకు నెల్లరకు నధికారమున్నదా ? లేదా !

ఉ. ప: ఉన్నది. ఎల్లవిద్యలకు మూలమగు వేదములను పరమేశ్వరుడు సర్వమానవుల యుపకారార్థము రచియించియున్నాడు. పరమేశ్వరునిచే రచియింపబడిన పదార్థములన్నియు నెల్లరి యుపయోగముకొఱకే యని మే మెంచుచున్నాము. ఇందులకు యజుర్వేద మంత్రమే ప్రమాణము. (యథే మాం వాచం కల్యాణీమ్) ఈ మంత్రాభిప్రాయమిది. వేదములను నెల్లరు జదువవచ్చును. విద్వాంసులకు వానిని జదివింప నధికారమున్నది. ఈ మంత్రమున నీశ్వరు డిట్లు ఆజ్ఞ నిచ్చుచున్నాడు. ఓ మానవులార ! నే నెట్లు మీకు నాలుగు వేదముల నుపదేశించుచున్నానో యట్లే మీరును వానిం జదివి యెల్లరకు నేర్పుడు, వినిపింపుడు. ఈ వేదవాణి యెల్లరకు శుభము నొడగూర్చును. (ఆవదానిజనేభ్యః) నే నెట్లు జనులకొఱకు వేద ముల నుపదేశించుచున్నానో యట్లే మీరును జేయుడు.

పూ. ప: (జనేభ్యః) ఈ పదమునకు ద్విజజను లనియే యర్థము చెప్ప వలెను. సూత్రగ్రంథములందును స్మృతులలోను ద్విజులే వేదములు జదువ నధికారులని యున్నది.

ఉ. ప: ఇది సరికాదు. ఈశ్వరుని యభిప్రాయ మట్లులేదు. అట్లున్న పక్షమున జనుల కొఱకు (ఆవచాని జనేభ్యః) అని యేల చెప్పను? ఇంతే కాక మంత్రమున (బ్రహ్మరాజన్యాభ్యాం శూద్రాయ చార్యాయ చ స్వాయ చరణాయ) బ్రాహ్మణులు, క్షత్రియులు, శూద్రులు, వైశ్యులు, (స్వాయ) పుత్రులు, భృత్యులు, (చారణాయ) అతి శూద్రులు నను వారి కెల్లరకు సమానముగ నుపదేశించుచున్న ట్లేల చెప్పను? విద్యల కాకరమగు నీ వేద మెల్లరకు హితము కల్గించునదియై యున్నది. ఈశ్వర రచితపదార్థములందు దాయభాగముల కెల్ల రధికారులే. కావున మనుష్యు లెల్లరు వేదములను జదువవలెను. వేద మీశ్వరుడు. తన బిడ్డల కెల్లరకు నిచ్చిన ధనము కొండొకనర్ణవిశేషమునకే యిచ్చినదికాదు. (ప్రియో దేవానాం) వేదరూప సత్యవిద్యను నే నెట్లుపదేశించి విద్వాంసులకు ప్రియుడ నగుచున్నానో, (దక్షిణాయై దాతురిహా శూయాసమ్) సర్వస్వము దానము చేయుటచే ప్రియుడ నగుచున్నానో, యట్లే మీరును పక్షపాతరహితులై వేదవిద్య నుపదేశించి యెల్లరకు ప్రియులు కండు. (అయం మే కామః సమృధ్యతామ్) వేదప్రచారరూపమగు నా యిష్టము లోకమున నెట్లు వ్యాపించునో యట్లే మీరును వేదవిద్య ప్రపంచమున నెల్లపుడు ప్రచారమున నుండునట్లు కోరుడు - యత్నింపుడు. (ఉపమాదో నమతు) అనంత విద్యాకారణముగ నాలో నానందమున్నట్లు, వేదవిద్యను గ్రహించి, ప్రచార మొనర్చువారికి ప్రాపంచికసుఖములు, మోక్షసుఖము లభించును. కావున మీరును నెల్లరకు సమానముగ వేదవిద్యను గఱప యత్నింపవలెను. ఇందు భేదభావ ముంచరాదు. కారణమేమన పక్షపాతము లేక యెల్లరి హితముకొఱకు నేను వేదము నుపదేశించినట్లు మీరు నుపదేశించి, ప్రవర్తించిన నేను ప్రసన్నుడ నగుదును.' అని మంత్రాభిప్రాయము.

'బృహస్పతే అతియదర్య' అను నీ తరువాతి మంత్రమునందును పరమేశ్వరుడే గ్రహింపబడినాడు. కావున నెల్లరకు వేదాధికారమున్నది.

సం॥ వర్ణాశ్రమా అపి గుణకర్మాచారతో హి భవంతి. అత్రాహ మనుః-"శూద్రో బ్రాహ్మణతామేతి, బ్రాహ్మణశ్చేతి శూద్రతామ్. క్షత్రియాజ్జాతమేవంతు, విద్యాద్వైశ్యాత్తథైవచ" ౧ మను. ౧౦-౬౫

శూద్రః పూర్ణవిద్యాసుశీలతాది బ్రాహ్మణగుణయుక్తశ్చేద్ బ్రాహ్మణతా మేతి, బ్రాహ్మణభవం ప్రాప్నోతి, యోఽస్తి బ్రాహ్మణస్యాధికార స్తం సర్వం ప్రాప్నోత్యేవ. ఏవమేవ కుచర్యాఽధర్మాచరణ నిర్బుద్ధి మూర్ఖత్వపరాధీనతా పరసేవాది శూద్రగుణైర్యుక్తో బ్రాహ్మణశ్చేత్ స శూద్రతా మేతి; శూద్రాధికారం ప్రాప్నోత్యేవ. ఏవమేవ క్షత్రియాజ్జాతం క్షత్రియాదుత్పన్నం వైశ్యాదుత్పన్నం ప్రతిచ యోజనీయమ్. అర్థాద్యస్య వర్ణస్య గుణైర్ యుక్తో యో వర్ణః, స తత్తదధికారం ప్రాప్నోత్యేవ.

తె॥ వర్ణాశ్రమ వ్యవస్థయు గుణకర్మముల యాచరణవిభాగమును బట్టియు గలుగును. ఈ విషయమున మనుస్మృతి ప్రమాణము –

(శూద్రో బ్రాహ్మణతా మేతి) శూద్రుడు బ్రాహ్మణుడు, బ్రాహ్మణుడు శూద్రుడు నగును. గుణకర్మములు బ్రాహ్మణుడగుటకు దగినట్లున్న బ్రాహ్మణుడగును. శూద్రుడగుట కనుకూలముగ నున్న శూద్రుడగు. బ్రాహ్మణుడు క్షత్రియాదుల గుణములు గలవాడయిన క్షత్రియాది నామ వాచ్యుడగును. అట్లే శూద్రుడు మూర్ఖుడైయున్న శూద్రుడే యగును. ఉత్తమగుణయుక్తుడగునెడల నాగుణముల ననుసరించి యతడు బ్రాహ్మణాది పదములతో వ్యవహరింప యోగ్యుడగును. అట్లే క్షత్రియ వైశ్యులను గూర్చియు నెరుగనగును. శూద్రునకు వేదముజదువ నధికారము లేకున్న చో నతడు బ్రాహ్మణక్షత్రియ వైశ్యాధికారములనెట్లు బొందగల్గును ? దీనింబట్టి యిరువది రైదవయేట వర్ణాధికారము సరిగా తెలియునని నిశ్చితమగు చున్నది.

ఇరువదిరైదేండ్లు వచ్చువరకు మనుజుని బుద్ధి పెరుగుచుండును. కావున నప్పుడే గుణకర్మములను బాగుగ పరీక్షించి యెవడే వర్ణమునకధికారియో నిర్ణయించుట యుచితము. ౧

సం॥ ఏవమే వాపస్తంబసూత్రేఽప్యస్తి–

"ధర్మచర్యయా జఘన్యో వర్ణః పూర్వం
పూర్వం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ." ౧ ప్ర. ౨-౫. ౧౧-౧౦.

"అధర్మచర్యయా పూర్వోవర్ణో జఘన్యం
జఘన్యం వర్ణమాపద్యతే జాతిపరివృత్తౌ" ౨ ప్రశ్న. ౨-౫ ౧౧-౧౦.

సత్యధర్మాచరణేనైవ శూద్రో వైశ్యం, క్షత్రియం, బ్రాహ్మణం చ వర్ణమాపద్యతే, సమంతాత్ ప్రాప్నోతి. సర్వాధికారమిత్యర్థః జాతిపరివృత్తా విత్యుక్తే జాతేర్ వర్ణస్యపరితః సర్వతో యా వృత్తి రాచరణం తత్సర్వం ప్రాప్నోతి. ౧

ఏవమేవ సలక్షణేనాధర్మాచరణేన పూర్వోవర్ణో బాహ్మణో, జఘన్యం స్వస్మాదధఃస్థితం క్షత్రియం వైశ్యం శూద్రం చ వర్ణమాపద్యతే, జాతిపరివృత్తౌ చేతి పూర్వవత్. ౨

"అర్థాత్ ధర్మాచరణ మే వోత్తమవర్ణాధికారే కారణమస్తి
ఏవమేవాధర్మాచరణం కనిష్ఠవర్ణాధికార ప్రాప్తేశ్చేతి."

యత్ర యత్ర శూద్రో నాధ్యాపనీయో, న శ్రావణీయశ్చేత్యుక్తం, తత్రాయ మభిప్రాయః- శూద్రస్య ప్రజ్ఞా విరహత్వా ద్యిద్యాపఠనధారణ విచారాసమర్థత్వాత్ తస్యాధ్యాపనం శ్రావణం వ్యర్థమేవ స్తి, నిష్ఫలత్వాచ్చేతి.

తె॥ ఆపస్తంబసూత్రమున నిట్లున్నది.

(ధర్మచర్యయా) ధర్మాచరణమువలన క్రిందివర్ణము వారు పూర్వ వర్ణాధికారమును బొందుదురు. ఈయధికారము నామమాత్రముకాదు. శూద్రుడు ధర్మాచరణము వలన బ్రాహ్మణవర్ణాధికారమును బొందును. (ఆపద్యతేజాతిపరివృత్తౌ) ౧

(అధర్మచర్యాయా) అట్లే అధర్మము వలన బ్రాహ్మణాద్యుత్తమ వర్ణములవారు నిమ్నవర్ణాధికారమును బొందుదురు. ౨

కావున ధర్మాచరణము ఉత్తమవర్ణాధికారమునకును, అధర్మాచరణము నిమ్నవర్ణాధికారమునకును కారణమగుచున్నది.

దీనింబట్టి వేదాధ్యయనాధికార మెల్లరకుగలదని సిద్ధమగుచున్నది. శూద్రునకు వేదమువినుటకు, చదువుటకు నధికారము లేదని వ్రాసినతావున, మూర్ఖుడు బుద్ధిశూన్యుడునగుచాడు శూద్రుడనియు, అతడు చదువ సమర్థుడుకాడనియు, వేదమును చదివి, దానిని ధారణచేయజాలడనియు నెంచినంధువలన నతనికి వేదముచెప్పుటయు, చదివించుటయు వ్యర్థమగును. కావున నట్లు చేయరాదని మాత్రమే తెలిసికొనవలెను.

అధికారానధికారవిషయము సమాప్తము

అథ పఠనపాఠనవిషయః సంక్షేపతః

—****—

సం॥ అత్రాదౌ పఠనస్యారంభే శిక్షారీత్యా స్థానప్రయత్న స్వరజ్ఞానాయ అక్షరోచ్చారణోపదేశః కర్తవ్యః. యేన నైవ స్వరవర్ణోచ్చారణ జ్ఞానవిరోధఃస్యాత్- తద్యథా 'ప' ఇత్యస్యోచ్చారణమోష్ఠౌ సంయోజ్యైవ కార్యమ్. అన్యోష్ఠస్థానం స్పృష్టః ప్రయత్న ఇతివేద్యమ్. ఏవమేవ సర్వత్ర. అత్రమహాభాష్యకారః పతంజలి మహాముని రాహ.

"దుష్టః శబ్దః స్వరతో వర్ణతోవా మిథ్యాప్రయుక్తో న తమర్థమాహ
స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేంద్రశత్రుః స్వరతోఽపరాధాత్" ౧

మ. భాష్య. ౧-౧౧.

నైవస్థాన ప్రయత్నయోగేన వినోచ్చారణే కృతే అక్షరాణాం యథావత్ ప్రకాశః పదానాం లాలిత్యం చ భవతి యథా గానకర్తా షడ్జాదిస్వరా లాపనే ఽన్యథోచ్చారణం కుర్యాచ్చేత్, సతన్నైవాపరాధో భవేత్. తద్వద్వేదేష్వపి ప్రయత్నేన సహ స్వస్వస్థానే ఖలు స్వరవర్ణోచ్చారణం కర్తవ్యమ్. అన్యథా దుష్టః శబ్దో దుఃఖదోఽనర్థకశ్చ భవతి. యథావదుచ్చారణ ముల్లంఘ్యోచ్చరితే శబ్దే వక్తురపరాధఏవ విజ్ఞాయతే; త్వం మిథ్యాప్రయోగం కృతవానితి. నైవ స మిథ్యాప్రయుక్తః శబ్దస్తమభిప్రేతమర్థమాహ.

తద్యథా – సకలమ్, శకలమ్; సకృత్ శకృదితి. సకలశబ్దః సంపూర్ణార్థ వాచీ. శకల ఇతి ఖండవాచిచ. ఏవం సకృదిత్యేకవారార్థవాచీ. శకృదితి మలార్థవాచీ చాత్ర. సకారోచ్చారణే కర్తవ్యే శకారోచ్చారణం క్రియతేచేత్, ఏవం శకారోచ్చారణే కర్తవ్యే సకారోచ్చారణంచ, తదా స శబ్దః స్వవిషయం నాభిధత్తే. స వాగ్వజ్రో భవతి. యమర్థమ్మత్వోచ్చారణం క్రియతే, స శబ్ద స్తదభిప్రాయనాశకో భవతి. తద్వక్తారం యజమానం తదధిష్ఠాతారం చ హినస్తి; తేనార్థేన హీనంకరోతి. యథేంద్రశత్రురయం శబ్దః స్వరస్యాపరాధా ద్విపరీతఫలో జాతః. తద్యథా – ఇంద్రః సూర్యలోక స్తస్య శత్రురివమేఘః. అత్ర ఇంద్రశత్రుశబ్దే తత్పురుషసమాసార్థమంతోదాత్తే కర్తవ్యే ఆద్యుదాత్త కరణాద్ బహువ్రీహిః సమాసః కృతో భవతి. అస్మిన్ విషయే తుల్యయోగి తాలంకారేణ మేఘసూర్యవర్ణనం కృతమితి. తతోఽర్థవైపరీత్యం జాయతే.

ఉత్తరపదార్థ ప్రధానస్తత్పురుషః; అన్యపదార్థప్రధానో బహువ్రీహిః సమాసో భవతి. తత్ర యస్యేచ్ఛా, సూర్యస్య గ్రహణేఽస్తి, తేనేంద్రశత్రు శబ్దః కర్మధారయ సమానే నాంతోదాత్త ఉచ్చారణీయః. యస్య చ మేఘస్య, తేన బహువ్రీహి సమాసమాశిత్యాద్యుదాత్తస్వరశ్చేతి నియమోస్తి. అత్రాన్య థాత్వే కృతే మనుష్యస్య దోష ఏవ గణ్యతే. అతఃకారణాత్ స్వరోచ్చారణం వర్ణోచ్చారణం చ యథావదేవ కర్తవ్యమితి. ౧

తె॥ బాలబాలికలకు పఠనపాఠనములను ప్రారంభించునపుడు, శిక్షారీతిననుసరించి అతిరోచ్చారణమును నేర్పవలెను. స్థానప్రయత్నములయు, స్వరములయు జ్ఞానము చక్కగ గలుగునట్లు యత్నింపవలెను. 'ప'కారమునకు స్థానము పెదవులు; ప్రయత్నము స్పృష్టము. పెదవులను బాగుగ కలిపి యుచ్చరించిన 'ప' స్పష్టముగ పలుకనగును. కొండొక యతురముతో స్వర, వ్యంజనములు కలిసి యున్నప్పుడును వాని వాని స్థానప్రయత్నములు గుర్తెరిగి యుచ్చరింపవలెను. వ్యాకరణమునందును, శిక్షాగ్రంథమునను నీవిషయము వివరముగ లభించును. మహాభాష్యకారుడైన పతంజలి మహాముని యు నిట్లు నుడివెను.

స్వరవర్ణోచ్చారణమున వై పరీత్యముగలిగినచో శబ్దము దుష్టమనబడును. ఆ శబ్దము మూలార్థము దెలుపదు. (సవాగ్వజ్రో) స్థానప్రయత్నములను చక్కగా తెలిసికొనక యుచ్చరించిన పదము ప్రసన్నతను గలిగింపనట్లే, స్వరవై పరీత్యముగల యుచ్చారణము, గాన విద్యయు సుందరములుకావు. గాయకుడు షడ్జము మున్నగు స్వరములను సరిగా పలుకని నా డది యతని యపరాధ మనబడును. ఇట్లే వేదాదిగ్రంథపఠనమున స్వర వర్ణోచ్చారణము యత్నపూర్వకముగ చేయవలెను. విపరీతోచ్చారణము చేసిన నది (దుష్టఃశబ్దః) దుఃఖమునొసంగునదియు, నసత్యము నగును. శబ్దమును సరిగా నుచ్చరింపక విపరీతముగ నుచ్చరించినపు డా దోషము-శబ్దము నుచ్చరించిన వ్యక్తి దగును. విద్వాంసు లట్టివానిని 'నీవు శబ్దమును శుద్ధముగ నుచ్చరింపలేదు. కావున నది నీయభిప్రాయమును సరిగా చెప్పజాలదు' అని యందురు. ఉదాహరణమునకు: (సకల) సకల శబ్దము సంపూర్ణమును దెలుపును. ఆ శబ్దమునందలి దంత్యసకారస్థానమున తాలవ్య శకారమును జేర్చి సకలమనుటకు 'శకలము' అనినపటముమున నది ఖండము - భాగమును దెలుపును. అట్లే, 'సకృత్' 'శకృత్' శబ్దములు విపరీతోచ్చారణమువలన

విపరీతార్థముల నొసంగును-సకృత్=ఒకమాటు. దానిని 'శకృత్' అని పలికినచో నది 'పెంట' అను నర్థము నిచ్చును. కావున శబ్దములను సరిగా నుచ్చరించిన సరియైన యర్థమును దెలుపును. లేకున్న విపరీతార్థములను దెలుపును. అప్పుడది చెప్పువాని యభిప్రాయమును హతము చేయును. ఈ దోషము శబ్దము నుచ్చరించువానిదేయగును.

(ఇంద్రశత్రుః) ఇంద్రశత్రువు అనుపదములోని 'ఇ'కారమును ఉదాత్త స్వరముగా నుచ్చరించిన నీ శబ్దము అన్యపదార్థము ప్రధానముగా గల బహువ్రీహి సమాసమగును. అంతోదాత్తముగ నుచ్చరించిన నుత్తర పదార్థ ప్రధానమగు తత్పురుష సమాసమగును. సూర్యునకు ఇంద్రుడనియు, మేఘమునకు వృత్రాసురుడనియు నామములు. ఇంద్రశత్రు పదముతో సూర్యమేఘముల వర్ణనము తుల్యయోగితాలంకారముతో చేయబడినది సూర్యుని - ఇంద్రుని యుత్తమత్వము నపేక్షించి చెప్పదలచువాడు ఇంద్ర శత్రుసమాస పదమును అంతోదాత్తముగ నుచ్చరింపవలెను. మేఘవృత్రాసురుని యభివృద్ధిని గోరువాడు ఆద్యుదాత్తముగ నుచ్చరింపవలెను. కావున స్వరోచ్చారణము, వర్ణోచ్చారణముకూడ సరిగా చేయగలుగవలెను.

సం॥ తథా భాషణ శ్రవణాస్యగమనోత్థాన భోజనాధ్యయన విచారార్థ యోజనాదీనామపి శిక్షా కర్తవ్యైవ. అర్థజ్ఞానేన నహైవ పఠనేకృతే పరమోత్తమం ఫలం ప్రాప్నోతి. పరంతు యో నపఠతి తస్మాత్త్వయం పాఠమాత్రకార్య వ్యుత్తమో భవతి. యస్తుఖలు శబ్దార్థసంబంధ విజ్ఞానపురస్సర మధీతే, స ఉత్తమతరః. యశ్చైవం వేదాన్ పఠిత్వా విజ్ఞాయ చ శుభగుణ కర్మాచరణేన సర్వోపకారీ భవతి, స ఉత్తమతమః. అత్రప్రమాణాని.

"ఋచే అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వేనిషేదుః
యస్తన్న వేద కిమృచా కరిష్యతి యఇత్తద్విదుస్త ఇమే సమాసతే" ౨

ఋ. ౧౬౪-౩౯.

"స్థాణురయం భారహారః కిలాభూ దధీత్య వేదం నవిజానాతి యోఽర్థమ్
యోఽర్థజ్ఞ ఇత్ సకలం భద్రమశ్నుతే నాకమేతి జ్ఞానవిధూతపాప్మా" ౩

"యద్గృహీత మవిజ్ఞాతం నిగదేనైవ శబ్ద్యతే
అనగ్నా వివ శుష్కైధో న తజ్జ్వలతి కర్హిచిత్" ౪ నిరుక్త. అ ౧-౧౦.

"ఉతత్వ: పశ్య న్న దదర్శ వాచ ముతత్వ: శృణ్వ న్నశృణోత్యేనామ్
ఉతో త్వస్మై తన్వం విసస్రే జాయేవ పత్య ఉశతీ సువాసాః" ౫

ఋ. ౧౦-౩౧౪.

"ఉతత్వం సఖ్యే స్థిరపీతమాహుర్ నైనం హిన్వంత్య పి వాజినేషు
అధేన్వా చరతి మాయయైష వాచం శుశ్రువాం అఫలా మపుష్పామ్" ౬

ఋ. ౧౦ ౭౧-౪.

అభిప్రాయః - అత్రార్థజ్ఞానేన వినా అధ్యయనస్య నిషేధః క్రియత ఇతి. (ఋచోఽక్షరే) యస్మిన్ వినాశరహితే పరమోత్కృష్టే వ్యోమవద్ వ్యాపకే బ్రహ్మణి చత్వారో వేదాః పర్యవసితార్థాః సంతి; ఋగుపలక్షణం చతుర్ణాం వేదానాం గ్రహణార్థమ్; తత్కిం బ్రహ్మేత్యత్రాహ—యస్మిన్ విశ్వేదేవాః సర్వేవిద్వాంసో, మనుష్యాః, ఇంద్రియాణిచ సూర్యాదయశ్చ సర్వే లోకాః అధినిషేదుర్ యదాధారేణ నిషణ్ణాః స్థితాః స్తద్బ్రహ్మ విజ్ఞేయమ్. (యస్తం నవేద) యః ఖలు తన్నజానాతి సర్వోపకారకరణార్థాయా మీశ్వరాజ్ఞాయాం యథావన్నవర్తతే, స పఠితయాపి ఋచా వేదేనకిం కరిష్యతి, నైవాయం కదాచిద్ వేదార్థవిజ్ఞానజాతం కిమపి ఫలం ప్రాప్నోతీత్యర్థః (యఇత్ తద్విదుస్తఇమే సమాసతే) యేచైవం తద్బ్రహ్మవిదుస్తఏవ ధర్మార్థకామమోక్షాఖ్యం ఫలం సమ్యక్ ప్రాప్నువంతి. తస్మాత్ సార్థకమేవ వేదాదీనా మధ్యయనం కర్తవ్యమ్. ౭

(స్థాణురయం) యః పురుషో వేదమధీత్య పాఠమాత్రం పఠిత్వాఽర్థం న జానాతి, తం విజ్ఞాయాపి ధర్మం నాచరతి; స మనుష్యః స్థాణుః కాష్ఠస్తంభ; వద్ భవతి. అర్థా జ్ఞడవద్విజ్ఞేయో భారవాహశ్చ. యథా కశ్చిన్మనుష్యః పశుశ్చ భారమాత్రం వహంస్తన్నభుంక్తే, కింతు తోనోఢం ఘృతమిష్టకస్తూరీ కేసరాదికం కశ్చిద్ భాగ్యవాననో మనుష్యో భుంక్తే. యోఽర్థ విజ్ఞానశూన్య మధ్యయనం కరోతి, స భారవాహవత్ (కిలాభూత్) భవతీతి మంతవ్యమ్. (యోఽర్థజ్ఞ) యోఽర్థస్య జ్ఞాతా వేదానాం శబ్దార్థసంబంధవిద్ భూత్వా ధర్మాచరణో భవతి, స వేదార్థజ్ఞానేన (విధూత పాప్మా) పాపరహితఃసన్ మరణాత్ ప్రాగేవ (సకలం) సంపూర్ణం (భద్రం) భజనీయం సుఖం (అశ్నుతే) ప్రాప్నోతి. పునశ్చ శరీరం త్యక్త్వా (నాకమేతి) సర్వదుఃఖరహితం మోక్షాఖ్యం బ్రహ్మపదం ప్రాప్నోతి. తస్తాద్ వేదానా మర్థజ్ఞాన ధర్మానుష్ఠాన పూర్వకమే వాధ్యయనం కర్తవ్యమ్. ౩

(యద్ గృహీతమవిజ్ఞాతం) యేన మనుష్యేణ యదర్థ జ్ఞానశూన్యం వేదాధ్యయనం క్రియతే, కింతు (నిగదేన) పాఠమాత్రేణైవ (శబ్ద్యతే) కథ్యతే, తత్ (కర్హిచిత్) కదాచిదపి (నజ్వలతి) నప్రకాశతే. కస్మిన్‌కిమివ ? (అనగ్నా వివహుస్మైధ్మః) అవిద్యమానాగ్నికే స్థలే ఋష్మం సాంప్రతం ప్రజ్వలన మింధన మివ. యథాఽనగ్నౌ ఋష్మాణాం కాష్ఠానాం స్థాపనే నాఽపి దాహ ప్రకాశా న జాయంతే, తాదృశమేవ తదధ్యయనమితి. ౪

(ఉతత్వః వశ్యన్నదదర్శ) అపిఖల్వేకో వాచం శబ్దం పశ్యన్నర్థం నపశ్యతి (ఉతత్వః శృణ్వ న్న శృణోత్యేనామ్) ఉ ఇతి వితర్కే, కశ్చిన్మనుష్యోవాచం శబ్దముచ్చారయన్నపి న శృణోతి తదర్థం నజానాతి, యథా తేనోచ్చారితా శ్రుతాఽపి వాక్ అవిదితా భవతి; తథైవాఽర్థజ్ఞానవిరహ మధ్యయనమితి మంత్రార్థేనావిద్వల్లక్షణముక్తమ్. (ఉతోత్వస్మై) యోమనుష్యోఽర్థజ్ఞాన పూర్వకం వేదానమధ్యయనం కరోతి తస్మై (వాక్) విద్యా (తన్వం) శరీరం స్వస్వరూపం (విసస్రే) వివిధతయా ప్రకాశయతి. కస్మై కా కిం కుర్వతీవ ? (జాయేవ పత్య ఉశతీ సువాసాః) యథా శోభనాని వాసాంసి వస్త్రాణి ధార యంతీ, పతిం కామయమానా స్త్రీ స్వస్వామినే స్వమాత్మానం శరీరం ప్రకా శయతి, తథైవార్థజ్ఞానపూర్వకాధ్యయనకర్త్రే మనుష్యాయ, విద్యా స్వమా త్మానం స్వస్వరూప మీశ్వరమారభ్య పృథివీ పర్యంతానాం పదార్థానాం జ్ఞాన మయం ప్రకాశయతీత్యర్థః. ౫

(సఖ్యే) యథా సర్వేషాం ప్రాణినాం మిత్రభావకర్మణి, (ఉతత్వం) అన్యమనూచానం పూర్ణవిద్యాయుక్తం (స్థిరపీతం) ధర్మానుష్ఠానేశ్వరప్రాప్తి రూపం మోక్షఫలం పీతం ప్రాప్తం యేన, తం విద్వాంసం పరమ సుఖప్రదం మిత్రం (ఆహుః) వదంతి, (నైనం హిన్వం త్యపి వాజనేషు) ఈదృశం విద్వాంసం కస్మింశ్చిద్ వ్యవహారే కేఽపి న హింసంతి. తస్య సర్వప్రియ కారకత్వాత్. తథైవ నైవ కేచిత్ప్రశ్నోత్తరాదయో వ్యవహారా వాజనేషు విరుద్ధవాదిషు శత్రుభూతేష్వపి మనుష్యేష్వేన మర్థవిజ్ఞానసహితస్యాధ్యే తారం మనుష్యం హింస్వంతి, తస్య సత్యవిద్యాన్వితయా కామదుహా వాచా సహ వర్తమానత్వేన సత్య విద్యాఖలక్షణాన్వితత్వాత్, ఇత్యనేన మంత్ర పూర్వార్ధేన విద్వత్ ప్రశంసోచ్యతే.

అథైతన్మంత్రోత్తరార్ధేన అవిద్వల్లక్షణమాహ. (అధీత్యాచరతి) యతో యో హ్యవిద్వాన్, (అపుష్పామ్) కర్మోపాసనానుష్ఠానాచారవిద్యారహితాం. (అఫలాం) ధర్మేశ్వర విజ్ఞానాచార విరహాం వాచం ఋక్రువాన్-క్రుతవాన్; తథ్యార్థశిక్షారహితయా భ్రమసహితయా (మాయయా) కపటయుక్త్యా వాచా ఒస్మింల్లోకే చరతి, నైవ స మనుష్యజన్మని స్వార్థపరోపకారాఖ్యం చ ఫలం కించిదపిప్రాప్నోతి. తస్మా దర్థ జ్ఞానపూర్వకమేవాధ్యయన ముత్తమం భవతీతి. ౬

తె॥ బాలబాలికలకు మాటలాడుట, వినుట, నడుచుట, కూర్చుండుట, నిలుచుండుట, తినుట, క్రాగుట, చదువుట, ఆలోచించుట, పదార్థముల నెరుగుట, వానిని సంగ్రహించుట మున్నగు ననేక విషయములకు సంబంధించిన శిక్షణ నొసంగవలెను. అర్థ జ్ఞానములేని చదువువలన నుత్తమ ఫలము లభింప జాలదు. కాని, బొత్తిగా చదువనివానికంటె నర్థజ్ఞానములేని మూల పాఠము మాత్రము నేర్చినను కొంత మేలేయగును. కేవల పఠనముచేయు వాని కంటె నర్థసహితముగ వేదాధ్యయనము చేయుట మిక్కిలి శ్రేష్ఠము. చదువువలన నిజమైన ఫలమప్పుడే లభించును. వేదముల నర్థసహితముగ పఠించి, యుత్తమగుణములను గ్రహించి శ్రేష్ఠకర్మముల నాచరించు వాడెల్లరికంటె నుత్తముడు. ఇందులకనేక వేదమంత్రములు ప్రమాణములు.

(ఋచో అక్షరే పరమే వ్యోమన్) ఇట్టి మంత్రములలో నర్థజ్ఞానములేని పఠనము తగదని నిషేధింపబడినది. (ఋచో) నాశము లేనివాడు, నెల్లరికంటె శ్రేష్ఠుడు, ఆకాశమువలె వ్యాపకుడు, అన్నింటియందు నుండువాడు, అర్థసహిత వేదముల కాధారమైనవాడు, జగత్తునంతటిని నుత్పన్నము చేసినవాడు నగు నా పరమేశ్వరుడు పరబ్రహ్మ మెవరు? అని ప్రశ్నించి దానికి సమాధాన మీమంత్రమునసే చెప్పబడినది. (యస్మిన్ దేవా) విద్వాంసులు, సర్వేంద్రియములు, సర్వ మనుష్యులు, సూర్యాది సర్వ లోకములు నెవనిలో నున్నవో, యతడే పరమేశ్వరుడు. అతడే బ్రహ్మము. వేదములను జదివియు, నిట్టి యీశ్వరు నెరుగనివానికి వేదార్థముల నెరిగి నందువలన గలుగు ఫలము లభించునా? ఎన్నడును లభింపదు. కావున వేదవిషయమున మేమింతకు పూర్వము క్రాసినట్లు వ్యవహరించువాడే యత్యంతానందమును బొందును. కేవలము మంత్రపాఠము చేయువాడు ఉత్తమ సుఖమును బొందనేరడు. కావున నర్థజ్ఞానముతోనే యే కొంచెమైనను జదువవలెను. ౨

(స్థాణు...) వేదములను బఠించి, వాని యర్థము నెరుగని మనుజుడు బరువు మోయు పశువువంటివాడు; ఫలపుష్పభారమును వహించు వృక్షము వంటివాడు నగును. వృక్షము తాను వహించు ఫలపుష్ప గుణముల ననుభవించి యానందింపనేరదు. ఇతరులు సుఖము ననుభవింతురు. పశువు తాను మోయు వస్తువుల గుణముల ననుభవించి సుఖింపదు. కేవలము వేదపాఠము చేయువ్యక్తియు వేదమునందలి యర్థమును గ్రహింపక సుఖ పడనేరడు. (యో అర్థజ్ఞ:) అర్థము నెరుగు వ్యక్తి యధర్మమునుండి విడివడి, ధర్మాత్ముడై జన్మ మరణ రూప దుఃఖములను బోగొట్టుకొని, సంపూర్ణ సుఖము ననుభవించును. జ్ఞానముచే పవిత్రుడైనవాడు (నాకమేతి) దుఃఖ రహితుడై మోక్షసుఖమును బొందును. కావున వేదాదిశాస్త్రముల నర్థ సహితముగ నేర్వవలెను. ౩

(యద్గృహీత) వేదములను అర్థరహితముగ బఠించుట యంధకారము నకు సమానమగును. (అనగ్నా వివక్షుస్మైధో) నిప్పులేని యొండుక ల్పెదవాన ప్రకాశము జేయ జాలనట్లు అర్థము తెలియని వేదపఠనము జ్ఞానానందముల నొసంగక నిష్ఫలమగును. అట్టి యధ్యయనమువలన నవిద్య నశింపదు. ౪

(ఉతత్వ:పశ్యన్న దదర్శవాచం) వేదమును పఠించియు, వినియు శబ్దార్థములకు గల సంబంధము నెరుగనివాడు మూర్ఖుడు. అవిద్వాంసుడే యగును. (ఉతోత్వస్మై) శబ్దము, అర్థము, వానికిగల సంబంధము నెరిగి జాగుగ విద్యాప్రయోజనమును గుర్తించినవాడే విద్వాంసుడు. అట్టి పురుషునకే విద్యాస్వరూపము నెరిగినందువలన పరమానంద రూప ఫలము కూడ ప్రాప్తించును. (జాయేవ పత్య ఉశతీ సువాసా:) సుందర వస్త్రములను ధరించి, పతిని కామించు పతివ్రతా స్త్రీ తన భర్త కెట్లు తన శరీరమును బ్రదర్శించునో, యట్లే యర్థసహితముగ వేదముల నధ్యయనము జేసినవానికే విద్యయు దనస్వరూపమును జూపి, పరమాత్ముడు మొదలు పృథివి వరకు గల సమస్త వస్తువుల జ్ఞానమును గలుగజేయును; పరమా నందము నొనగూర్చును. ౫

(ఉతత్వంసశ్యే) విద్వాంసుల నెల్లరు ప్రేమింపవలెను. మైత్రికర్తుడైన మనుజు నెల్ల రేవిధముగ ప్రేమింతురో యట్లే నీవును వేదాది విద్యా విజ్ఞాన యుక్తుడగు పురుషుని గౌరవించి, యతనికి సుఖము నొడగూర్పుము. అందువలన నీ కతనినుండి విద్య ప్రాప్తించును. అర్థసహితముగ విద్య

నశ్యసించి, విద్యానుకూలమగు నాచరణము గలవాడై, ధర్మార్థ కామ మోక్షములను సాధించువాడే విద్వాంసుడనబడును. అతనినే 'స్థిరపీతు' డందురు. అతడే లోకమునకు సుఖము జేకూర్చును. (నైనం హిన్వంత్యపి) అతని కెవరును దుఃఖమును గలిగింపరు. అతని హృదయమున విద్యా రూప సూర్యుడు ప్రకాశించుచుండును. కావున దుఃఖరూప చోరుడతనికి దుఃఖము నొసంగడు. (అధేన్వాచ) అర్థమును, అభిప్రాయమును నెరుగని వానిని ప్రయోగించువాడు, వినువాడు సుఖమును బొందజాలరు. దుఃఖ రూప శత్రువతని నెల్లప్పుడు బాధించుచుండును. విజ్ఞానము లేనందున నా దుఃఖరూప శత్రువు నతడు జయింపజాలడు. కావున నర్థజ్ఞాన యుక్తమగు నధ్యయనము కోరిన సుఖములను జేకూర్చును. ౬

సం॥ మనుష్యైర్ వేదార్థ విజ్ఞానాయ వ్యాకరణాష్టాధ్యాయీ మహాభాష్యాధ్యయనమ్, తతోనిఘంటు నిరుక్తఛందో జ్యోతిషాణాం వేదాంగానామ్. తతో మీమాంసా వైశేషికన్యాయ యోగసాంఖ్య వేదాంతానాం వేదోపాంగానాం షణ్ణాం శాస్త్రాణామ్, తత ఐతరేయ, శతపథ, సామ, గోపథ బ్రాహ్మణానా మధ్య యనంచ కృత్వా వేదార్థపఠనం కర్తవ్యమ్. యద్వా ఏతత్సర్వమధీతవద్భిః కృతం వేదవ్యాఖ్యానం దృష్ట్వా చ వేదార్థజ్ఞానం సర్వైః కర్తవ్యమితి.

పూ. ప: కుతః?

ఉ. ప: 'నావేదవిన్మనుతే తం బృహంతమితి' యో మనుష్యో వేదార్థాన్న వేత్తి, స నైవ తం బృహంతం పరమేశ్వరం ధర్మం విద్యాసమూహం వా వేత్తుమర్హతి.

పూ. ప: కుతః?

ఉ. ప: సా సర్వాసాం విద్యానాం వేద ఏవ అధికరణమస్త్యతః. నహి తమవిజ్ఞాయ కస్యచిత్ సత్యవిద్యాప్రాప్తిర్భవితు మర్హతి. యద్యత్కించిద్ భూగోలమధ్యే పుస్తకాంతరేషు హృదయాంతరేషు వా సత్య విద్యావిజ్ఞాన మభూద్, భవతి, భవిష్యతిచ, తత్ సర్వం వేదాదేవ ప్రసృతమితి విజ్ఞేయమ్.

పూ. ప: కుతః?

ఉ. ప: యద్యద్ యధార్థం విజ్ఞానం తత్తదీశ్వరేణ వేదేష్వధికృత మస్తి. తద్వావైవాన్యత్ర కుత్రచిత్ సత్య ప్రకాశోభవితుం యోగ్యః. అతో వేదార్థవిజ్ఞానాయ సర్వైర్ మనుష్యైః ప్రయత్నోఽనుష్ఠేయ ఇతి.

తె॥ వేదార్థము నెరుగుటకు అర్థసహితముగ వ్యాకరణమున-అష్టాధ్యాయి, ధాతుపాఠము, ఉణాది గణపాఠము, మహాభాష్యము, శిక్ష, కల్పము, నిఘంటు నిరుక్తములు, ఛందస్సు, జ్యోతిషము, నను నీ యారు వేదాంగములు; మీమాంస, వైశేషికము, న్యాయము, యోగము, సాంఖ్యము, వేదాంతము నను నారు వేదోపాంగములు, ఐతరేయ, శతపథ, సామ, గోపథ బ్రాహ్మణములు నను గ్రంథములు చదువవలెను. వీనిని క్రమముగ నర్థ సహితముగ జదినపుడే వేదార్థము తెలియనగును. తరువాత వేదములకు వ్రాసిన సత్యవ్యాఖ్యానమును గూడ జదివి వేదార్థములను బాగుగ తెలిసి కొనవలెను. కారణమేమి? యన: (నా వేదవిన్మనుతే తం బృహంతమ్) వేదార్థముల నెరుగనివాడు పరమేశ్వరుని, ధర్మమును, సర్వపదార్థ విద్య లను బాగుగ నెరుగజాలడు. హేతువేమన?

వేదమే సర్వవిద్యల కధికరణము-ఆధారము దాని నెరుగనివానికి సత్య విద్యలభింపదు. భూగోళమున పుస్తకములందుగానీ, మనస్సులందుగానీ ప్రకటింపబడిన జ్ఞానమంతయు వేదము మూలననే ప్రకటితమైనది.

సత్య విద్యల జ్ఞానమంతయు నీశ్వరుడు వేదములందే నింపియున్నాడు. విద్యలేనివాడు కన్నులులేనివానికి సమానుడు. సమస్త విద్యలకు మూల మగు వేదము జదువక మనుష్యునకు యథార్థజ్ఞానము కలుగదు. కావున నర్థముతోబాటు వేదములన్నెల్లరు జదువవలెను.

పఠన పాఠన విషయము సమాప్తము

అథ భాష్యకరణ శంకాసమాధానాది విషయః సంక్షేపతః

పూ. ప: కించభోః! నవీనం భాష్యం త్వయా క్రియతే, ఆహోస్విత్, పూర్వాచార్యైః కృతమేవ ప్రకాశ్యతే? యది పూర్వైః కృతమేవ ప్రకాశ్యతే, తర్హి, తత్ పిష్టపేషణదోషేణ దూషితత్వా న్నకేనాపి గ్రాహ్యం భవతీతి.

ఉ. ప: పూర్వాచార్యైఃకృతం ప్రకాశ్యతే. తద్యథా: యాని పూర్వైర్ దేవైర్ విద్వద్భిర్ బ్రహ్మణ మారభ్య యాజ్ఞవల్క్య వాత్స్యాయన జైమి న్యంతైర్ ఋషి భి శ్చైతరేయ శతపథాదీని భాష్యాణి రచితాన్యాసన్, తథా యాని పాణిని పతంజలి యాస్కాది మహర్షిభిశ్చ వేదవ్యాఖ్యానాని వేదాంగా ఖ్యాని కృతాని, ఏవమేవ జైమిన్యాదిభిర్ వేదోపాంగాఖ్యాని షట్ శాస్త్రాణి, ఏవ ముపవేదాఖ్యాని, తథైవ వేదశాఖాఖ్యాని చ రచతాని సంతి, ఏతేషాం సంగ్రహమాత్రేణైవ సత్యోఽర్థః ప్రకాశ్యతే. నచాత్ర కించి దప్రమాణం నవీనం స్వేచ్ఛయా రచ్యతఇతి.

పూ. ప: కిమనేన ఫలం భవిష్యతీతి?

ఉ. ప: యాని రావణోవట సాయణ మహీధరాదిభిర్ వేదార్థ-విరుద్ధాని భాష్యాణి కృతాని, యాని చైతదనుసారేణ-ఇంగలేండ శారమణ్య దేశోత్ప న్నైర్ యూరోపఖండదేశనివాసిభిః స్వదేశభాషయా స్వల్పాని వ్యాఖ్యానాని కృతాని, తథైవార్యావర్త దేశస్థైః కైశ్చిత్తదనుసారేణ ప్రాకృతభాషయా వ్యాఖ్యానాని కృతాని వా క్రియంతేచ; తాని సర్వాణ్యనర్థగర్భాణి సంతీతి సజ్జనా నాం హృదయేషు యథావత్ ప్రకాశోభవిష్యతి; టీకానా మధిక దోషప్రసిద్ధ్యా త్యాగశ్చ. పరంత్వవకాశాభావా త్తేషాం దోషాణామత్ర స్థాలీపులాక న్యాయ వత్ ప్రకాశః క్రియతే.

తద్యథా: యత్సాయణాచార్యేణ వేదానాం పరమ మర్థ మవిజ్ఞాయ సర్వే వేదాః క్రియాకాండ తత్పరాః సంతీత్యుక్తం; తదన్యథా స్తి.

పూ. ప: కుతః?

ఉ. ప: తేషాం సర్వవిద్యాన్వితత్వాత్. తచ్చపూర్వం సంక్షేపతో లిఖిత మస్తి. ఏతావతైవాస్య కథనం వ్యర్థమస్తీత్యవ గంతవ్యమ్. (ఇంద్రం మిత్రం) అస్య మంత్రస్యార్థోఽప్యన్య థైవ వర్ణితః. తద్యథా: తేనాత్రేంద్ర శబ్దో విశేష్యతయా గృహీతో మిత్రాదీని చ విశేషణతయా. అత్రఖలు విశే ష్యోఽగ్నిశబ్ద ఇంద్రాదీనాం విశేషణానాం సంగే అన్వితోభూత్వా, పునఃస ఏవ సద్వస్తు బ్రహ్మవిశేషణం పునః పునరన్వితం భవతీతి, నచైవం విశేషణమ్. ఏవమేవ యత్రశతం సహస్రం వైకస్య విశేష్యస్య విశేషణాని భవేయుః, తత్ర విశేష్యస్య పునఃపున రుచ్చారణం భవతి, విశేషణన్యైకవారమే మేతి. తథైవాత్ర మంత్రే పరమేశ్వరేణాఽగ్నిశబ్దో ద్విరుచ్చరితో విశేష్య విశేష ణాభిప్రాయాత్. ఇదం సాయణాచార్యేణ నైవ బుద్ధమ్; అత స్తస్య భ్రాంతిరేవ జాతేతివేద్యమ్. నిరుక్తకారేణాప్యగ్నిశబ్దో విశేష్య విశేషణత్వేనైవ వర్ణితః తద్యథా–

"ఇమ మేవాగ్నిం మహాంత మాత్మాన మేకమాత్మానం
బహుధా మేధావినో వదంతీంద్రం మిత్రం వరుణ మిత్యాది."

నిరు. అ-౭. ఖం-౧౮.

సచైవాస్య సద్వస్తునో బ్రహ్మణో నామాస్తి. తస్మాదగ్న్యాదీ నీశ్వరస్య నామాని సంతీతి బోధ్యమ్. తథాచ 'తస్మాత్ సర్వైరపి పరమేశ్వర ఏవ హూయతే, యథా రాజ్ఞః పురోహితః సదభీష్టం సంపాదయతి, యద్వా. యజ్ఞస్యసంబంధిని పూర్వభాగే ఆహవనీయరూపేణావస్థిత' మిత్యుక్తమిద మపి పూర్వాపర విరుద్ధమస్తి-తద్యథా:- సర్వైర్నామభిః పరమేశ్వర ఏవ హూయతే చేత్, పున స్తేన హోమసాధక ఆహవనీయరూపేణావస్థితో భౌతి కాగ్నిః కిమర్థోగృహీతః ? తస్యేదమపి వచనంభ్రమ మూలమేవ. కోఽపి బ్రూయాత్-సాయణాచార్యేణ యద్య పీంద్రాదయ స్తత్ర తత్ర హూయంతే, తథాపి పరమేశ్వరస్యైవ వేంద్రాది రూపేణావస్థానా. దవిరోధ ఇత్యుక్తత్వా దదోష ఇతి-ఏవంప్రాప్తే బ్రూమః-"అజ ఏకపాత్, స పర్యగాచ్ఛుక్రమకాయ" మిత్యాది మంత్రార్థేన పరమేశ్వరస్య జన్మరూపవత్వ శరీరధారణాది నిషేధా త్తత్కథన మనదస్తి.

ఏవమేవ సాయణాచార్యకృతభాష్యదోషా బహవః సంతి. అగ్రే యత్ర యత్ర యస్య యస్య మంత్రస్యవ్యాఖ్యానం కరిష్యామస్తత్ర తత్ర తద్ భాష్య దోషాన్ ప్రకాశయిష్యామ ఇతి.

తె॥ మీరు వేదములకు నవీన భాష్యము వ్రాయుచున్నారా? పూర్వాచార్యుల భాష్యమును ప్రకటించుచున్నారా? పూర్వమును మరల ప్రకటించుట పిష్టపేషణమై వ్యర్థమగును. ఎవరును గ్రహింపరు.

ఉ. ప: ప్రాచీనాచార్యుల భాష్యముల కనుకూలముగ నియ్యది రచియింపబడును. రావణుడు, ఉవ్వటుడు, సాయణుడు, మహీధరుడు మున్నగువారు రచియించిన భాష్యములన్నియు మూల మంత్రములకు, ప్రాచీన ఋషికృత వ్యాఖ్యానములకును విరుద్ధముగా నున్నవి. వారు వేదముల సత్యార్థమును, అపూర్వతను కొంచెమైన నెరుగరైరి. నేను రచియించు నీభాష్యము వేదములను, వేదాంగములను, ఐతరేయ శతపథాది బ్రాహ్మణగ్రంథములను ననుసరించియుండును. ఇదియే యిందలి యపూర్వత. ప్రామాణ్యాప్రామాణ్య విషయమున నే యే గ్రంథములు వేదములకంటె భిన్న శాస్త్రములుగ లెక్కించియుంటిమో యవియన్నియు వేదముల వ్యాఖ్యానములే. అశ్లే (౧౧౭౭) పదునొకండు వందల యిరువదియేడు వేదశాఖలును వేదవ్యాఖ్యానములే. వాని ప్రమాణములతో నీభాష్యము రచియింపబడును. ఇందుప్రమాణరహితముగ స్వకల్పిత విషయమొండును వ్రాయబడదు. ఇయ్యదియు నీ భాష్యమునందలి యపూర్వతయే.

సాయణాదుల భాష్యముల ననుసరించియే యాంగ్లేయులు, జర్మనులు మరి యితరులు కొందఱు వ్యాఖ్యానములు వేదములకు రచియించి యున్నారు. ఆ వ్యాఖ్యానములును నశుద్ధములే.

సాయణుడు వేదముల శ్లేష్టార్థమును నెరుగక 'వేదములన్నియు క్రియాకాండమునే ప్రతిపాదించునని' వ్రాసియున్నాడు. ఇయ్యది యసత్యము. దీనికి కారణములింతకు పూర్వ మీభూమికయందు వ్రాసియే యుంటిమి చూడుడు. అశ్లే (ఇంద్రం మిత్రం) అను మంత్రార్థమునుగూడ సాయణాచార్యుడు భ్రాంతితో చెడగొట్టియున్నాడు. అతని కీ మంత్రము నందలి విశేష్య విశేషణములుకూడ సరిగ బోధపడలేదు. కావుననే యింద్ర పదము విశేష్యమని వర్ణించి యున్నాడు. మిత్రాదిపదము లా యింద్ర పదమునకు విశేషణములని యున్నాడు. అతడు భ్రమతో నిట్లు వర్ణించి యున్నాడు. వాస్తవమున నీమంత్రమునందు 'అగ్ని' పదము విశేష్యము; ఇంద్రాది పదములు విశేషణములు అగ్ని శబ్దము విశేషణములగు నింద్రాది

పదములతో నన్వితమై మరల సద్వస్తువగు బ్రహ్మకు విశేషణమగును. ఇట్లే విశేష్యపదము ప్రతివిశేషణముతోను నన్వితమగును. విశేషణ మట్లుకాదు. ఒక్క విశేష్యమునకు శతమో, సహస్రమో విశేషణములున్న యెడ నా విశేష్యము ప్రతి విశేషణముతోను వేరువేరుగ నన్వితమగును. విశేషణములతో బాటు విశేష్య మనేక పర్యాయము లుచ్చరింపబడును. కావుననే యీ మంత్రమునందు 'అగ్ని' పదము విశేష్యమగుటవలననే దాని నీశ్వరుడు రెండుపర్యాయములు ప్రయోగించియున్నాడు. ఈ విషయము సాయణునకు బోధపడలేదు. కావున నిట భ్రాంతుడైనాడనుట సిద్ధము. నిరుక్తకారుడుకూడ నీమంత్రమునందలి 'అగ్ని' పదమునే విశేష్యముగా నంగీకరించియున్నాడు.

చూడుడు: (ఇమమే వాగ్నిం) ఇక్కడ అగ్ని, ఇంద్రాది నామము లొక్క సద్వస్తువైన బ్రహ్మకు సంబంధించినవే. కారణమేమన; ఇంద్రాది పదములు 'అగ్ని' పదమునకు విశేషణములు. అగ్ని మున్నగు పదములు బ్రహ్మకు నామములు. నిరు ౩-౧౮.

ఇట్లే సాయణాచార్యు డనేక మంత్రముల వ్యాఖ్యానమున శబ్దార్థ ములను విపరీతము చేసియున్నాడు. "రాజపురోహితుడు రాజునకే హిత మగు కార్యమును సిద్ధముచేయును. లేక, యజ్ఞమునకు సంబంధించిన పూర్వభంగమునసే యగ్ని హవనార్థమున్నదో యా రూపమున నీశ్వరుడున్నాడు' అను నీ స్థలమునందును సాయణుని వ్యాఖ్యానము సరిగాలేదు. పూర్వాపరములకు విరుద్ధమై, పూర్వ సంబంధమును ఖండితము చేయుచున్నది. ఇట నామములన్నియు నీశ్వరునకే గ్రాహకములయినపుడు, 'హవనము చేయుటకు యోగ్యమగు నగ్ని' యని అగ్ననేల గ్రహింపవలెను? యెవరేని 'ఇంద్రాదిదేవతలకక్కడక్కడ గ్రహింపబడుదురు. అయినను పరమేశ్వరుడే యింద్రాదిరూపములతో నట నుపస్థితుడగుటవలన నట్లు సాయణాచార్యునిచే చెప్పబడినది. అందువలన దోషములేదని సమాధానము చెప్పిననదియు సరికాదు. కారణమేమన—

ఇంద్రాది నామములచే పరమేశ్వరుడే గ్రహింపబడునెడల పరమేశ్వరుడీట నింద్రాదిరూపమున నవస్థితుడై యున్నాడనుట యనుచితము 'అజపక పాత్' సపర్యగాచ్ఛుక్రమకాయ మవ్రణమ్' అను నీమంత్రముల యర్థమును

బట్టి పరమేశ్వరుడు శరీరధారికాడనియు నతని కింద్రాది రూపములుండ వనియు స్పష్టమగుచున్నది. అట్టియెడ పరమేశ్వరుడు యజ్ఞ మొనర్పదగు నగ్ని రూపమున ముందు స్థితుడై యున్నాడనుట సత్య మెట్లగును ? ఎన్న డును కాజాలదు.

ఇట్లే సాయణాచార్యుడు భ్రమతో నే యే మంత్రములకు విపరీత వ్యాఖ్యానము చేసి యున్నాడో వాని నాయా మంత్రభాష్యమున వివరింతుము.

సం॥ ఏవమేవ మహీధరేణ మహానర్థరూపం వేదార్థదూషకం వేదదీపాఖ్యం వివరణం కృతం తస్యాపీహ దోషా దిగ్దర్శనవత్ ప్రదర్శ్యంతే.

తె॥ ఇట్లే మహీధరుడును యజుర్వేదమునకు, మూలమున కత్యంత విరుద్ధముగ అనర్థరూపమును, వేదార్థవిదూషకమును నగు "వేదదీప" మను పేరుగల వ్యాఖ్యానమును రచియించియున్నాడు. అందలి దోషములకూడ సంక్షేపముగ నిట జూపుచున్నాము.

సం॥ "గణానాం త్వా గణపతిగ్ం హవామహే ప్రియాణాం త్వా ప్రియపతిగ్ం హవామహే నిధీనాం త్వా నిధిపతిగ్ం హవామహే వసోమమ ఆహ మజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్" ౧

యజు. ౨౩-౧౯.

అస్యమంత్రస్య వ్యాఖ్యానే తేనోక్త మస్మిన్ మంత్రే గణపతిశబ్దా దశ్వో వాజీ గ్రహీతవ్య ఇతి. తద్యథా-మహిషీ-యజమానస్య పత్నీ, యజ్ఞశాలా యాం పశ్యతాం సర్వేషామృత్విజా మశ్వసమీపే శేతే; శయానా సత్యాహ— హే అశ్వ ! గర్భధం గర్భం దధాతి గర్భధం గర్భధారకం రేతః, అహం ఆ అజాని ఆకృష్య క్షిపామి. త్వంచ గర్భధం రేతః ఆ అజాసి ఆకృష్య క్షిపసి.

తె॥ (గణానాం త్వా) ఈ మంత్రమునందలి గణపతి శబ్దమునకు మహీధరుడు గుఱ్ఱమని యర్థము వ్రాసియున్నాడు. అంతేకాక, 'ఋత్విక్కు-లందరు చూచుచుండ యజమానుని పత్ని యజ్ఞశాలయందు గుఱ్ఱము సమీపమున పండుకొన వలెననియు, అట్లుపండుకొని 'ఓ యశ్వమా ! గర్భధారణము గలిగించు నీ రేతస్సు - వీర్యమును ఆకర్షించి, నా యోనియం దుంచుకొందును. నీవు వీర్యమును నా యందుంచుము' అని పలుకవలెననియు వ్రాసియున్నాడు. (ఇంతకంటె మించిన యనర్థము లోకమున నెవరేని చేయగలరా ?)

సం॥ అథసత్యోర్థః —

"గణానాం త్వా గణపతిం హవామహా ఇతి బ్రాహ్మణస్పత్యం.
బ్రహ్మవై బృహస్పతిః, బ్రహ్మణైవైనం తదభిషజ్యతి:
ప్రథశ్చ యస్య సప్రథశ్చనామేతి." ఐత. పం-౧. కం-౩౧.

"ప్రజాపతిర్వై జమదగ్నిః, సోఽశ్వమేధః. క్షత్రంవాశ్వో, విడితరే
పశవః. క్షత్రన్యైతద్రూపం యద్ధిరణ్యం జ్యోతిర్వై హిరణ్యమ్."
శత-౧౩-అ-౨-బ్రా-౨-కం-౧౪-౧౫-౧౬-౧౬.

"నవైమనుష్యః స్వర్గం లోకమంజసా వేదాశ్వో
వైస్వర్గం లోక మంజసావేద." శత-౧౩-౨-౩-౧.

రాష్ట్రీ మశ్వమేధో జ్యోతిరేవ తద్రాష్ట్రీ దధాతి. క్షత్రాయైవ తద్విశం కృతానుకరామనుపర్యమానం కరోతి. అథో క్షత్రం వా అశ్వః క్షత్రన్యైత ద్రూపం యద్ధిరణ్యం, క్షత్రమేవ తత్క్షత్రేణ-సమర్థయతి-విశమేవ తద్విశా సమర్థయతి. శత. ౧౩-౨-౨-కం-౧౬-౧౫-౧౬-౧౬.

గణానాం త్వా గణపతిగ్ం హవామహా ఇతి. పత్న్యః పరియంత్యపహ్నువత ఏవాస్మా ఏత దతోఽన్యే వాస్మై హనువతేఽథో ధువత ఏవైనం త్రిః పరియంతి. త్రయో వా ఇమే లోకా ఏభిరేవైనం లోకైర్ధువతే త్రిఃపునః పరియంతి షట్ సంపద్యంతే షడ్వా ఋతవ ఋతుభిరేవైనంధువతే.

అపవా ఏతేభ్యః ప్రాణాః క్రామంతి. యే యజ్ఞే ధువనం తన్వతే. నవ కృత్వః పరియంతి. నవవై ప్రాణాః-ప్రాణానేవాత్మన్ధత్తే. నైభ్యః ప్రాణా అపక్రామంత్యాహ మజాని గర్భధ మాత్వమజాసి గర్భధమితి. ప్రజావైప శవో గర్భః ప్రజామేవ పశూ నాత్మన్ధత్తే." శత. కాం. ౧౩-౨-వ. కం-౪-౫.

(గణానాం త్వా) వయం గణానాం గణనీయనాం పదార్థ సమూహానాం గణపతిం పాలకం స్వామినం (త్వా) త్వాం పరమేశ్వరం (హవామహే) గృహ్ణీమః. తథైవ సర్వేషాం ప్రియాణా మిష్టమిత్రాదీనాం మోక్షాదీనాం చ ప్రియపతిం త్వేతి పూర్వవత్. ఏవమేవ నిధీనాం విద్యారత్నాది కోశానాం నిధిపతిం త్వేతి పూర్వవత్. వసత్యస్మిన్ సర్వం జగద్వా యత్రవసతి సవసుః,-పరమేశ్వరః, తత్ సంబుద్ధౌ హే వసో, పరమేశ్వర పరత్వమ్. సర్వాన్కార్యాన్ భూగోలాన్ స్వసామర్థ్యే గర్భవద్దధాతీతి సగర్భధ స్తంత్వా

మహం భవత్కృపయా ఆజాని, సర్వథా జానీయామ్. (ఆత్వమజాని) హే భగవాన్! త్వంతు ఆసమంతా జ్ఞాతాసి. పునర్గర్భధ మిత్యుక్త్యా వయం ప్రకృతి పరమాణ్వాదీనాం గర్భధానమపి గర్భధం త్వాం మన్యామహే. నైవాతో భిన్నః కశ్చిద్ గర్భధారకోస్తీతి. ఏవమే వైతరేయ శతపథ బ్రాహ్మణే గణపతి శబ్దార్థో వర్ణితః. (బ్రాహ్మణస్పత్యమ్) అస్మిన్ మంత్రే బ్రాహ్మణో వేదస్య పతేర్భావో వర్ణితః. బ్రహ్మవై బృహస్పతి రిత్యుక్త త్వాత్-తేన బ్రహ్మోపదేశే నైవైనం జీవం యజమానం వా సత్యోపదేష్టా విద్వాన్ భిషజ్యతి రోగరహితం కరోతి. ఆత్మనో భిషజం వైద్యమిచ్ఛతీతి. యస్య పరమేశ్వరస్య ప్రథః సర్వత్ర వ్యాప్తో విస్తృతః, సప్రథశ్చ, ప్రకృత్యా ఆకాశాదినా ప్రథేన స్వసామర్థ్యేన వా సహవర్తతే స సప్రథః, తదిదం నామ ద్వయం తస్యైవాస్తీతి.

ప్రజాపతిః పరమేశ్వరో వై ఇతి నిశ్చయేన జమదగ్ని సంజ్ఞోఽస్తి. అత్ర ప్రమాణమ్.

"జమదగ్నయః ప్రజమితాగ్నయో వా,
ప్రజ్వలితాగ్నయో వా, తైరభిహుతో భవతి" నిరు. ౭-౧౪.

ఇమే సూర్యాదయః ప్రకాశకాః పదార్థాస్తస్య సామర్థ్యాదేవ ప్రజ్వలితా భవంతి. తైః సూర్యాదిభిః కార్యైస్తన్నియమైశ్చ కారణాఖ్య ఈశ్వరోఽభి హుతశ్చాభిముఖ్యేన పూజితో భవతీతి. యః స జమదగ్నిః పరమేశ్వరః (సోఽశ్వమేధః) స ఏవ పరమేశ్వరోఽశ్వమేధాఖ్య ఇతి ప్రథమోఽర్థః.

అథాపరః-ఋతం వాశ్వో విదితరే పశవ ఇత్యాది. యథాఽశ్వస్యాపేక్ష యేతరే ఇమేఽజాదయః పశవో న్యూనబలవేగా భవంతి, తథా రాజ్ఞః సభా సమీపే విట్ ప్రజా నిర్బలైవ భవతి. తస్యరాజ్యస్య, యద్ధిరణ్యం సువర్ణాది వస్తు; జ్యోతిః ప్రకాశోవా న్యాయకరణ మేతత్సువర్ణాపం భవతి. యథా రాజ ప్రజాలంకారేణ రాజప్రజాదర్శో వర్ణితః, తథైవ జీవేశ్వరయోః స్వస్వామి సంబంధో వర్ణ్యతే. నైవ మనుష్యః కేవలేన స్వసామర్థ్యేన సరలతయా (సజ్జనతయా) స్వర్గం పరమేశ్వరాఖ్యం లోకం వేద, కింత్వీశ్వరానుగ్రహేణైవ జానాతి.

"అశ్వోయత ఈశ్వరో వా అశ్వః" శత ౧౩-౪-౩-౩.

అశ్నుతే వ్యాప్నోతి సర్వం జగత్ సోఽశ్వ ఈశ్వరః.
ఇత్యుక్తత్వా దీశ్వరస్యైవాత్రాశ్వసంజ్ఞాస్తీతి.

అన్యచ్చ (రాష్ట్రం వా) రాజ్య మశ్వమేధసంజ్ఞం భవతి. యద్ రాష్ట్రే రాజ్య కర్మణి జ్యోతిర్దధాతి, తత్ కర్మఫలం క్షత్రాయ రాజపురుషాయ భవతి. తచ్చ స్వసుఖాయైవ విశం ప్రజాం కృతానుకారాం. [స్వవర్తమానా మనుకూలాం] కరోతి. అథో ఇత్యనంతరం క్షత్రమేవాశ్వమేధసంజ్ఞకం భవతి. తస్య యద్ధిరణ్యం. మేత దేవరూపం భవతి. తేన హిరణ్యాద్యన్వితేన క్షత్రేణ రాజ్యమేవ సమ్యగ్ వర్తతే నచ ప్రజా. సాతు స్వతంత్రస్వభావాన్వితయా విశా సమర్థయతి. అతో యత్రైకో రాజా భవతి, తత్ర ప్రజా పీడితా జాయతే. తస్మాత్ ప్రజా సత్తయైవ రాజ్యప్రబంధః కార్య ఇతి.

(గణానాం) త్రియోప్యేనం రాజ్యపాలనాయ, విద్యామయం సంతాన శిక్షా కరణాఖ్యం యజ్ఞం, పరితః సర్వతః ప్రాప్నుయుః; ప్రాప్తాః సత్యోఽస్య సిద్ధయే యదహ్నవాఖ్యం కర్తాచరంతి, అతః కారణాదేతాసా మన్యే విద్వాంసో దూరీకుర్వంతి. అథో ఋత్యనంతరం యఏనం విచాలయంతి, తానప్యన్యేచ దూరీకుర్యుః. ఏవమస్య త్రివారం రక్షణం సర్వథా కుర్యుః. ఏవం ప్రతిదిన మేతస్య శిక్షయా రక్షణేన చాత్మ శరీరబలాని సంపాదయేయుః, యే నరాః పూర్వోక్తం గర్భధం పరమేశ్వరం జానంతి. నైవ తేభ్యః ప్రాణా బలపరాక్రమాదయోఽపక్రామంతి. తస్మాన్మనుష్య స్తం గర్భధం పరమేశ్వర మహమాజాని సమంతా జ్ఞానీయా మితీచ్ఛేత్. (ప్రజావై పశవః) ఈశ్వర సామర్థ్య గ్భాత్ సర్వే పదార్థా జాతా ఇతి యోజనీయమ్. యశ్చ పశూనాం ప్రజానాం మధ్యే విజ్ఞానవాన్ భవతి. స ఇమాం సర్వాం ప్రజామాత్మని, ఆతతి సర్వత్ర వ్యాప్నోతి, తస్మిన్ జగదీశ్వరే వర్తత ఇతి ధారయతి. ౧

ఇతి సంక్షేపతో గణానాం త్వేతి మంత్రస్యార్థో వర్ణితః. అస్మాన్ మహీధరస్యార్థోఽత్యంతవిరుద్ధ ఏవాస్తీతి మంతవ్యమ్.

తె॥ (గణానాం) అను నీ మంత్రమునకు సరియైన సత్యార్థము.

ఈ మంత్రము ఈశ్వరార్థమును ప్రతిపాదించును. ఐతరేయ బ్రాహ్మణ మున గణపతి శబ్దమున కిట్లు వ్యాఖ్యానము చేయబడినది—

బృహస్పతి, ఈశ్వరుడు, వేదము ఈ మూడును. బ్రహ్మమనబడును. మంచి వైద్యుడురోగికి మందునిచ్చి యతనిని దుఃఖవిముక్తుం జేయునట్లు పరమేశ్వరుడు వేదోపదేశము ద్వారమున విజ్ఞానకూపమగు మందునిచ్చి యవిద్య యనెడి దుఃఖమునుండి మనుష్యులను ముక్తులంజేయును. అతడు సర్వమునను వ్యాపకుడై యున్నాడు; ఆకాశాది వ్యాపక పదార్థములకును వ్యాపకుడు సప్రభుడు. అతడే ప్రజాపతి; పరమేశ్వరుడు; జమదగ్ని.

యాస్కనిరుక్తమునందును నిట్లున్నది– ప్రకాశకములగు నీ సూర్యాది పదార్థములు పరమేశ్వరుని సామర్థ్యముచేతనే ప్రజ్వలితము లగుచున్నవి. ఇట్లే యీ సూర్యాది కార్య పదార్థములవలనను, వాని నియమముల వలనను సర్వమునకు నిమిత్తకారణమగు నీశ్వరుడు పూజితుడగుచున్నాడు. కావున నతడు జమదగ్ని.'

ఈ మంత్రము (గణానాం?) ఈశ్వరుని నామములను బాగుగ ప్రతిపాదించుచున్నది. శతపథ బ్రాహ్మణమున పరమేశ్వరుని నామము 'అశ్వమేధము' అని యున్నది. ఇట్లే రాజు అశ్వమనియు, ప్రజ గుఱ్ఱముకంటె నితరములగు పశువులనియు పేర్కొనబడినది. మేకలు, గొఱ్ఱెలు, గోవులు మున్నగు పశువులు గుఱ్ఱముకంటె బలహీనములై యుండునట్లు ప్రజలు కూడ రాజుకంటె నిర్బలులని భావము. రాజ్యమునకు శోభ-ధనము. జ్యోతికి పేరు హిరణ్యము. అట్లే పరమేశ్వరునికిగూడ అశ్వము నామము. మనుజుడు స్వయముగ తన సామర్థ్యముచే స్వర్గము నెరుగజాలడు. కాని, అశ్వము-పరమేశ్వరుడు-మనుష్యులకు స్వర్గసుఖజ్ఞానమును గలుగ జేయును. భక్తియుక్తుడు ధర్మాత్ముడునగు మానవునకు స్వర్గసుఖము నొసంగును.

ఈ విషయమే శతపథ బ్రాహ్మణమునందును 'సంపూర్ణ జగత్తునందు వ్యాపించియుండును; కావున నీశ్వరుడు 'అశ్వ' పద, వాచ్యుడు' అని వర్ణింపబడినది.

అట్లే (రాష్ట్రీ)మశ్వమేధః) రాజ్యమునకును 'అశ్వమేధము' అని నామమున్నది. రాజ్యమునకు ప్రకాశము గలిగించుట సభాకార్యము. ఆ సభ వేరే రాజు. ఆ సభయే ప్రజలకు పన్ను విధించును. రాజు రాజ్యమును, ప్రజ ప్రజలను వృద్ధిచేయును. ఏ రాజ్యమున నొక్కడే రాజగునో యట ప్రజలు పీడింపబడుదురు. కావున ప్రజాసత్తాత్మక రాజ్య వ్యవస్థయుండ

వలెను. (గణానాంత్వా) రాజ్యపాలన కొఱకు స్త్రీలుకూడ సంతానము నకు విద్యాశిక్షణ మొసంగుచుండవలెను. ఇట్టి సంతాన శిక్షణమును యజ్ఞ మును బొందియు సంతానోత్పత్తి మున్నగు కర్మములలో మిథ్యాచరణ మొనర్చు స్త్రీల కర్మములను విద్వాంసులు నిందింతురు. సంతానమును శిక్షిత మొనర్చుటలో ప్రమాదపరులు, అలసులునగు పురుషుల నితరులు కట్టిశాడనచేయుదురు.

పరమేశ్వరు నుపాసించువారి బలాదిగుణము లెన్నడు నశింపవు. (అహమజాని.) ప్రజయే పశువులు.—గర్భము. రాజసభ ప్రజను, ప్రజకు సంబంధించిన పశువులను తన యాత్మయందు ధారణచేయవలెను—సభా సదులు తమ సుఖము గోరునట్లు ప్రజలయు, పశువులయు సుఖమును గోరవలెను. (గణానాంత్వా) పరమేశ్వరుడు గణింపదగిన పదార్థములను పాలించువాడు. వానిని పూజ్యబుద్ధితో (హవామహే) గ్రహింతుము, (ప్రియాణాం) ఆ పరమేశ్వరుడు మాకు ఇష్టమిత్రుడు. మోక్షసుఖాదుల నొసంగు నధిపతి. సదా మనఃనానందమునందించు రక్షించువాడు. కావున నతనినే యుపాస్యదేవునిగా గ్రహింతుము. (నిధీనాంత్వా) విద్య, సుఖమునకెడి దివ్య పదార్థకోశములకు రక్షకుడు. అట్టి పరమేశ్వరునే రాజుగా, స్వామిగా నంగీకరింతుము పరమేశ్వరుడు వ్యాపకుడై జగత్తు నందంతటను తానుండును. సమస్తజగత్తు నతనియందే వసించును. కావున నతడు వసువున బడును. ఓవసో! పరమేశ్వర! నీవు నీసామర్థ్యముతో జగత్తున కనాదికారణమగు ప్రకృతియందు గర్భధారణము చేయుదువు. మూర్తిమంతములగు పదార్థముల నన్నింటిని నీవే యుత్పన్నము చేయుదువు. కావుననే నీకు గర్భధమనిపేరు. (అహమజాని) ఇట్టి గుణ యుక్తుడవుగా నిన్నెరుగుమునుగాక! (ఆత్వ) నీవెల్లవిధముల నెల్లవిషయము నెరుగుదువు. అట్లే నన్నును సర్వవిధ జ్ఞానముతోగూడిన వాడనుగా జేయుము. (గర్భధం) రెండవమాటుచేసిన గర్భధశబ్ద ప్రయోగాభిప్రాయ మేమన : కార్య ద్రవ్యములకు గర్భరూపములగు ప్రకృతియందు పరమాణు వులలో జగత్తును బీజరూపమున నుంచువాడు పరమేశ్వరుడే. జగత్తు నుత్పన్నముచేసి. పోషించి లయముచేయగలవాడును పరమేశ్వరుడే ఐత రేయ. శతపథాది బ్రాహ్మణ గ్రంథములలో నీయర్థమే వివరింపబడినది.

ఇట్టి సత్యము, దివ్యమునగు నర్థమును గుప్తముచేసి నవీన మిథ్యార్థము ప్రచారము చేయబడినందున మనుష్యులు భ్రాంతులగుటయేకాక వేదముల కెంతయపమానము కలిగినదో యాలోచింపుడు: కావున నిట్టిదోషములను దొలగించి సత్యార్థమును ప్రకటించుటయే మాయీ భాష్యమునకు ముఖ్య ప్రయోజనము.

సం॥ "తా ఉభౌ చతురః పదః సంప్రసారయావ స్వర్గేలోకే
ప్రోర్ణ్వాథాం వృషా వాజీ రేతోధా రేతోదధాతు." ౩-య-౨౩-౩౦.
మహీధర స్యార్థః—అశ్వశిశ్న ముపస్థేకురుతే వృషావాజీతి.
మహిషీ స్వయమే వాశ్వశిశ్నమాకృష్య స్వయోనౌ స్థాపయతి." ౨

తె॥ మహీధరార్థము—యజమాన పత్ని స్వయముగ నశ్వశిశ్నమును తన యోని యందుంచుకొనవలెను—

సం॥ సత్యోఽర్థః-తా ఉభౌ చతురః పదః సంప్రసారయావేతి మిథునస్యావరుద్ధ్యై స్వర్గేలోకే ప్రోర్ణ్వాథా మిత్యేషవై స్వర్గోలోకోయత్ర పశుగ్ం సంజ్ఞపయంతి. తస్తాదేవ మాహ. వృషా వాజీ రేతోధా రేతోదధాత్వితి మిథునస్యైవారుద్ధ్యై
శత. ౧౩-౨ ౮౩.

ఆవాం రాజప్రజే, ధర్మార్థకామమోక్షాన్ చతురః పదాని, సదైవ మిలితే భూత్వాసమ్యక్ విస్తారయేవహి. కస్మై ప్రయోజనాయే త్యత్రాహ—స్వర్గే సుఖ విశేషే, లోకేద్రష్టవ్యే భోక్తవ్యే, ప్రియానందస్య స్థిరత్వాయ, యేన సర్వాన్ ప్రాణినః సుఖైరాచ్ఛాదయేవహి. యస్మిన్ రాజ్యే పశుం పశుస్వభావ మన్యా-యేన పరపదార్థానాం ద్రష్టారం జీవం విద్యోపదేశ దండ దానేన సమ్యగవ బోధయంతి. నైష (సఏష) ఏవ సుఖయుక్తో దేశోహి స్వర్గో భవతి. తస్మాత్ కారణాదుభయస్య సుఖాయోభయే విద్యాది సద్గుణానామభి వర్షకం వాజినం విజ్ఞానవంతం జనం ప్రతి విద్యాబలే సతతమేవ దధాత్విత్యాహాయం మంత్రః ౨

తె॥ సత్యార్థము :—

(తా ఉభౌ) రాజు, ప్రజలు ఇరువురు కలిసి ధర్మార్థ కామమోక్షము లనెడి చతుర్వర్గసాధన ప్రచారమునకు గడంగవలెను. అందువలన రాజు, ప్రజలు నిరువురు నత్యంతసుఖస్వరూప స్వర్గము ప్రియమగు నానందమును బొందుదురు. పశుభావముగలవారై పరులవస్తువుల నన్యాయముగ హరించు

ప్రజలను దండించి, సుశిక్షితులంజేసి, జ్ఞానులంజేయు దేశము సుఖములతో గూడి స్వర్గమనబడును. రాజు, ప్రజలుసుఖముగా నుండు నిమిత్తము సద్గుణముల నుపదేశించు పురుషునకెల్లపుడు సేవల నొనర్పవలెను. విద్యను, బలమును వృద్ధిచేయుటకు నెల్లప్పుడు యత్నింపవలెను. ఇది మంత్రమునకు సరియైన యర్థము - మహీధరుని యర్థమెంత విరుద్ధముగా - ప్రకృతి విరుద్ధముగా-నున్నదో పాఠకు లాలోచింపుడు.

సం॥ "యకాసకౌ శకుంతికా ఆహలగితి వంచతి.
ఆహంతి గభే పసో నిగల్గలీతి ధారకా" ౩ యు. ౨౩-౨౨.

మహీధరో వదతి: అధ్వర్యాదయః కుమారీభిః పత్నీభిః సహ సోపహాసం సంవదంతే అంగుల్యాయోనిం ప్రదేశయన్నాహ, స్త్రీణాం శీఘ్రగమనే యోనౌ హలహలా శబ్దోభవతీత్యర్థః గభేయోనౌ శకునిసదృశ్యాం యదా పసో లింగమాహంతి ఆగచ్ఛతి. 'పస' ఇతి పుంస్ప్రజననస్యనామ. హన్తిః-గత్యర్థః. యదాభగే శిశ్నమాగచ్ఛతి తదా (ధారకా) ధరతి లింగమితి ధారకా యోనిః (నిగల్గలీతి) నితరాం గలతి వీర్యం క్షరతి, యద్వా శబ్దానుకరణం గల్గలేతి శబ్దం కరోతి. ౩

యకాసకౌ. ౪ యజు. ౨౩-౨౩.

కుమారీ అధ్వర్యుం ప్రత్యాహ. అంగుల్యా లింగం ప్రదేశయంత్యాహ. అగ్రభాగే సచ్ఛిద్రం లింగం తవ ముఖమివ భాసతే. ౪

తె॥ పైమంత్రములకు మహీధరుని అర్థములు.

యజ్ఞశాలయందలి యధ్వర్యుడుమున్నగు ఋత్విక్కులు కన్యలతోను, పత్నులతోను పరిహాసపూర్వకముగ సంవాదము చేయుదురు. అచ్లే వేలితో యోనిని జూపించుచు నవ్వుదురు. (ఆహలగితి) స్త్రీలు త్వర త్వరగా నడుచు నపుడు వారి యోనియందు హల-హల శబ్దము కలుగును. యోనితో లింగమునకు సంయోగము కలిగినపుడుకూడ హల-హల శబ్దమగును. లింగమునుండి వీర్యము స్రవించును. ౩

(యకాసకౌ) కుమారి-కన్య అధ్వర్యునితో 'ఛిద్రసహితమగు నీలింగము యొక్క యగ్రభాగము నీ ముఖము వలె గనబడుచున్నది' అని యతనిని ఉపహసించును.

సం॥ అథసత్యోఽర్థః :—

యకాసకౌ శకుంతికేతి. విడ్వై శకుంతికా హలగితి వంచతీతి. విశోవై రాష్ట్రాయ వంచంత్యాహంతి. గభే పసో నిగల్గలీతి ధారకేతి, విడ్వై గభో రాష్ట్రం పసో, రాష్ట్రమేవా విశ్యాహంతి. తస్మాద్ రాష్ట్రీ విశం ఘాతుకః.

శత. ౧౩-౨-౯-౬.

(విడ్వై) యథాశ్యేనస్య సమీపేఽల్పపక్షిణీ నిర్బలాభవతి, తథైవ రాజ్ఞః సమీపే (విట్) ప్రజా నిర్బలాభవతి. (ఆ హలగితి వంచతీతి) రాజానో విశః ప్రజాః (వై) ఇతి నిశ్చయేన రాష్ట్రాయ రాజసుఖ ప్రయోజనాయ సదైవ వంచంతీతి. (ఆహంతి) విశో గభసంజ్ఞా భవతి. పసాఖ్యం రాష్ట్రం, రాజ్యం ప్రజయా స్పర్శనీయం భవతి, యస్మాద్ రాష్ట్రం తాం ప్రజాంప్రవిశ్యాహంతి సమంతాద్ధననం పీడాం కరోతి. యస్మాద్ రాష్ట్రీ ఏకోరాజా మతశ్చేత్తర్హి విశం ప్రజాం ఘాతుకోభవతి. తస్మాత్కారణాత్ ఏకోమనుష్యో రాజా కదాచిన్నైవ మంతవ్యః, కింతు సభాధ్యక్షః సభాధీనో యః సదాచారీ శుభలక్షణాన్వితో విద్వాన్, స ప్రజాభీ రాజా మంతవ్యః. ౩-౪.

అస్తాదపి సత్యాదర్థాత్, మహీధరస్యాతీవ దుష్టోఽర్థోఽస్తీతి విచారణీయమ్.

తె॥ (యకాసకౌ) ప్రజకు శకుంతిక యని పేరు. డేగకు చిన్న చిన్న పక్షులు భయపడినట్లు రాజుకు ప్రజలు భయపడుదురు. (ఆహలగితి) ఏ దేశమున నొకవ్యక్తి రాజగునోయట ప్రజ దుర్దశ ననుభవించును. (ఆహంతి గభే పసో) గభము అన ప్రజలు. పసము రాజ్యము. ఒక్కవ్యక్తి రాజుగానున్న దేశమున నితడు ప్రజల పదార్థములకు లోభముచే వారి గలిగించును. కావుననే రాజు ప్రజలకు ఘాతకుడు, హంతకుడనియు నందురు. అందువలన నొక్కవ్యక్తిని రాజుగా నంగీకరించి యతనికి రాజ్యము నప్పగించుట తగదు. ధార్మికులయిన విద్వాంసుల సమితి యధీనమున రాజ్య వ్యవస్థయుండవలెను.

(యకాసకౌ) మున్నగు మంత్రములకు మహీధరాదులు అల్పజ్ఞులు వ్రాసిన యర్థములు శతపథమున వ్రాసినయర్థముల కెంతయు విరుద్ధములు.

సం॥ "మాతాచతే పితాచతేఽగం వృషస్య రోహతః
ప్రతిలామీతి తే పితా గభే ముష్టిమతగ్ంస యత్." ౫ యజు. ౨౩-౨౪.

మహీధరస్యార్థః :—

బ్రహ్మా మహిషీమాహ-మహిషిహయే హయే మహిషి! తేతవ మాతా, చ పునః, తేతవపితా, యదా వృక్షస్య వృక్షజస్య కాష్ఠమయస్య మంచకస్యాగ్ర ముపరిభాగం రోహతః ఆరోహతః, తదా తే పితా గభే భగే ముష్టిం ముష్టి తుల్యం లింగమతం సయత్ తం సయతి ప్రక్షిపతి. ఏవంతవోత్పత్తి రిత్య శ్లిలమ్. లింగముత్థానే నాలంకరోతి వా తవ భోగేన స్నిహ్యామీతి వదన్నేవం తవోత్పత్తిః. ౪

తె॥ మహీధరుని యర్థము :—

యజమానుని పత్నితో బ్రహ్మ పరిహాసముగ నిట్లనుచున్నాడు. నీ తల్లి దండ్రులు మంచముమీది కెక్కినపుడు, నీ తండ్రి ముష్టితుల్యమగు లింగమును నీ తల్లి యోని యందుంచెను. అప్పుడు నీవు జన్మించితివి. యజమాన పత్నియు బ్రహ్మతో 'నీ యుత్పత్తియు నట్లే జరిగినది కదా.' కావున నిద్దరి యుత్పత్తియు తుల్యమే' అనెను. ౪

సం॥ అథసత్యోఽర్థః :—

మాతాచతే పితా చ త ఇతి. ఇయంవై మాతా సా పితాభ్యామే వైనం స్వర్గంలోకం గమయత్యగ్రం వృక్షస్యారోహత ఇతిశ్రీం వై రాష్ట్ర స్యాగ్రగ్ం, శ్రియమే వైనగ్ం రాష్ట్రస్యాగ్రంగమయతి. ప్రతిలామీతి తేపితా గభేమతగ్ం సయదితి. విడ్వైగభో రాష్ట్రం ముష్టీ, రాష్ట్ర మేవా విశ్యాహంతి, తస్మా ద్రాష్ట్రీ విశం ఘాతుకః శత. ౧౩-౨-౯-౬.

(మాతాచతే) హే మనుష్య! ఇయం పృథివీ విద్యా చ తే తవ మాతృవ దస్తి. ఓషధ్యాద్యనేక పదార్థదానేన విజ్ఞానేనోత్పత్త్యాచమాన్య హేతుత్వాత్. అసౌ ద్యౌ: ప్రకాశో విద్వా నీశ్వరశ్చ తవ పితృవదస్తి. సర్వ పురుషార్థా నుష్ఠానస్య సర్వసుఖ ప్రదానస్యచ హేతుత్వేన పాలకత్వాత్. విద్వాన్ తాభ్యామే వైనం జీవం స్వర్గం సుఖరూపం లోకం గమయతి. (అగ్రం వృక్షస్య) యా శ్రీర్ విద్యాశుభగుణరత్నాది శోభాన్వితా చ లక్ష్మీ: సారాష్ట్రస్యాగ్ర ముత్త మాంగం భవతి, సైవైనం జీవం శ్రియం శోభాం గమయతి. యద్ రాష్ట్ర స్యాగ్రమగ్ర్యం ముఖ్యం సుఖంచ. (ప్రతిలామీతి) విట్ ప్రజా గభాఖ్యా అర్థా దైశ్వర్యప్రదా, (రాష్ట్రంముష్టిః) రాజ కర్మ ముష్టిః, యథా ముష్టినా మనుష్యో ధనం గృహ్ణాతి తథైవైకో రాజాచేత్తర్హి పక్షపాతేన ప్రజాభ్యః స్వసుఖాయ సర్వాం శ్రేష్ఠాం శ్రియం హరత్యేవ. యస్తాద్ రాష్ట్రం విశి ప్రజాయాం ప్రవిశ్య ఆహంతి, తస్మాద్ రాష్ట్రీ విశం ఘాతుకో భవతి.

అస్మాదర్థా స్మహీధరస్యార్థోఽత్యంత విరుద్ధోఽస్తి,
తస్మాత్ సనైవ కేనాపి మంతవ్యః

తె॥ (మాతాచ భే) పృథివియు, విద్యయు సర్వప్రాణులకు తల్లివంటివి. సూర్యుడు, విద్వాంసుడు, పరమేశ్వరుడును తండ్రివంటివారు. పృథివి ఓషధులు మున్నగు పదార్థముల నుత్పన్న మొనర్చుటవలనను, విద్య విజ్ఞానమును గలిగించుట వలనను మాన్యహేతువులగుచున్నవి. అందువలన నవి మాతృ సమానములు. సూర్యుడు పృథివ్యాదిలోకములను ప్రకాశింపజేయును; విద్వాంసుడు, విజ్ఞానము నొసంగును: పరమేశ్వరు డెల్లరను పాలించును; కావున వీరు పితృతుల్యులు. ఈ రెండు కారణములవలననే విద్వాంసులు జీవులకు నానావిధసుఖములను గలుగ జేయుదురు. (అగ్రం వృణుష్వ) శ్రీలక్ష్మి రాజ్యమున కగ్రభాగము - చివరిభాగసమానము. విద్యయు, ధనమును రెండును కలిసియే జీవులకు సుఖమును రాజ్యమునకు శోభయును గలుగజేయును. (ప్రతిలామీతి) ప్రజగభ యనబడును. అనగా నైశ్వర్యము నొసంగునది యనియభిప్రాయము. రాజ్యము ముష్టియనబడును. రాజు తన ప్రజల పదార్థములను పిడికిళ్లతో దన వశమొనర్చుకొనునట. ఏరాజ్యమున నొక మనుష్యుడు రాజగునో యతడు గుణవంతుడు కానిపక్షమున, నా రాజ్యమున గల ప్రజలకు సుఖమునొసంగు లక్ష్మిని తాను హరించి ప్రజలను పీడించువాడగును. కావున నొకనిని రాజుగా నొనర్చి సర్వ స్వతంత్రుని జేయరాదు. సమితి నొకదాని నేర్పరచి, దానికొక యధ్యక్షుని నెన్నుకొని, యధ్యక్షసహితమగు నాసభకెల్లరు లోబడియుండి దాని యాజ్ఞలను పాలింపవలెను.

ఈ మంత్రమునకు మహీధరుడెట్టి విరుద్ధార్థమునొసరించి యున్నాడో గ్రహించి, దాని నెవ్వరు నంగీకరింపరాదు. ౫

సం॥ ఊర్ధ్వమేనా ముద్ధ్రాపయగిరౌ భారగ్ం హరన్నివ.
అథాన్యే మధ్యమేధతాగ్ం శీతే వాతే పునన్నివ ౬ ఋజు అ. ౩ మం ౩౭

మహీధరస్యార్థః :—

యథా అన్యే అస్యా వావాతాయా మధ్యమేధతాం, యోని ప్రదేశో వృద్ధి యాయాత్, యథా యోనిర్ విశాలాభవతి. తథా మధ్యేగృహీత్వోద్ధ్రాపయేత్యర్థః. దృష్టాంతాంతరమాహ-యథా శీతలే వాయౌ వాతి పునన్ ధాన్యప వనం కుర్వాణాః కృషీవలో ధాన్యపాత్ర మూర్ధ్వం కరోతి తథేత్యర్థః ౬

తె॥ (వావాతా) యజమానుని భార్యయొక్క యోని విశాలమగునట్లా మెను మధ్యలో పట్టుకొని యెత్తవలెను. కృషీవలుడు ప్రవహించువాయువున కెదురుగా పొట్టును వేరుచేయుటకు ధాన్యమునెత్తిపట్టుకొనునట్లు యోనిని విశాలమొనర్చుటకు స్త్రీని సైత మట్లెత్తవలెను. ఇది రెండవ యుదాహరణము. ౬

సం॥ యదాస్యా అగ్ం హుభేద్యాఃకృధు, స్థూలముపాతసత్.
ముష్కావిదస్యా ఏజతో గోశఫే శకులావివ ౭ యజు. అ. ౨౩ మం. ౨౭

మహీధరస్యార్థః :—

యత్ యదా అస్యాఃపరిషక్తాయాఃకృధు. హ్రస్వం స్థూలంచ, శిశ్న ముపాతసత్. ఉపగచ్ఛత్ యోనిం ప్రతిగచ్ఛేత్; తం స ఉపక్షయే; తదా ముష్కా వృషణౌఇత్ ఏవ అస్యాఃయోనే రుపరి ఏజతఃకంపేతే లింగస్య స్థూలత్వాద్యోనేరల్పత్వాద్ వృషణౌ బహిస్థిత ఇత్యరఃు. తత్రదృష్టాంతఃు గోశఫే జలవూర్ణే గోఖురే శకులౌ మత్స్యావివ, యథా ఉదకవూర్ణే గోఃపదే మత్స్యౌ కంపేతే. ౭

తె॥ మహీధరుని అర్థము :—

(యదాస్యా అంవరు) వీర్యస్రావమయిన స్త్రీ పరిషక్త యనబడును. వీర్యము స్రవించిన తదుపరి స్త్రీ యోనియందు లింగము చిన్నదో పెద్దదో ప్రవేశపెట్టబడినపుడు. వృషణములు రెండు నా యోనిపై నర్తనము చేయు చుండును. యోని చిన్నదగుటవలనను, లింగము స్థూలమగుటవలనను వృషణములు యోనిలో ప్రవేశింపజాలవని భావము. భూమియందేర్పడిన గోవుపాద చిహ్నమునందు జలమునిండియున్నపు డందులో రెండు చేపలు నటించునట్లీయండకోశము యోనిపై నటించునని మహీధరుడుదాహరించు చున్నాడు. ౭

సం॥ అథ సత్యోర్థః :—

" ఊర్ధ్వమేనా ముచ్ఛ్రయతి. శ్రీర్ వైరాష్ట్రమశ్వమేధఃశ్రియమేవాస్మై రాష్ట్రమూర్ధ్వ ముచ్ఛ్రయతి గిరౌ భారగ్ం హరన్నివేతి. శ్రీర్ వైరాష్ట్రస్య భారఃు, శ్రియమేవాస్మైరాష్ట్రం సన్నహ్యత్యథోశ్రియమేవాస్మిన్ రాష్ట్రమధి నిదధాతి. అథాస్యై మధ్యమేధతామితి. శ్రీర్ వైరాష్ట్రస్య మధ్యంశ్రియమేవ రాష్ట్రే మధ్యతోఽన్నాద్యం దధాతి. శీతే వాతే పునన్నివేతి. క్షేమోవైరాష్ట్రస్య శీతం. క్షేమమేవాస్మైకరోతి, శక. కాం ౧౩ అ. ౨ బ్రా. ౯ కం ౨౩. ౪–౫.

(ఊర్ధ్వమేనా) హే నరః త్వం శ్రీర్ వై రాష్ట్రమశ్వమేధో యజ్ఞశ్చాస్మై రాష్ట్రాయ శ్రియ ముచ్ఛ్రిపయ. నేవ్యా ముత్కృష్టాంకురు. ఏవం సభయా రాజ్యపాలనే కృతే రాష్ట్రం రాజ్య మూర్ధ్వం సర్వోత్కృష్ట గుణ ముచ్ఛ్రి యితుం శక్యమ్. (గిరౌభారం హరన్నివ) కస్మిన్ కిమివ: గిరిశిఖరే ప్రాప్త్యర్థం భారవద్వస్తూప స్థాపయన్నివ. కోఒస్తి రాష్ట్రస్య భారఇత్య త్రాహ-శ్రీర్ వై రాష్ట్రస్య భారఇతి. సభావ్యపస్థ యాఒస్మై రాష్ట్రాయ శ్రియం సన్నహ్య సంబధ్య రాష్ట్ర మనుత్తమం కుర్యాత్. అథో ఇత్యనంతరమేవ కుర్వన్ జనోఒస్మిన్ సంసారే రాష్ట్రం శ్రీయుక్త మధినిదధాతి-సర్వోపరి నిత్యం ధారయతీత్యర్థః. (అథాస్మై) కిమస్య రాష్ట్రస్య మధ్యమిత్యాకాంక్షియా ముచ్యతే. శ్రీర్ వై రాష్ట్రస్య మధ్యం, తస్మాదిమాం పూర్వోక్తాం శ్రియ మన్నాద్యం భోక్తృత్వం వస్తు చ రాష్ట్రే రాజ్యే మహతో రాజ్య స్యాధ్యం తరే దధాతి. సుసభయా సర్వాం ప్రజాం సుభోగయుక్తా కరోతి. కస్మిన్ కిం కుర్వన్నివ: శీతే వాతే పునన్నివేతి. రాష్ట్రస్య క్షేమో రక్షణం శీతం భవత్యస్మై రాష్ట్రాయ క్షేమం సుసభయా రక్షణం కుర్యాత్.

అస్మాదపి సత్యాదర్థా న్మహీధరస్య వ్యాఖ్యాన మత్యంతం విరుద్ధమస్తి.

తె॥ విద్య, ధనము రెండును శ్రీ యనబడును అట్లే రాష్ట్రపాలన మశ్వమేధ మనబడును. ఇవియే రాజ్యమున కున్నతిని, శ్రీని కలిగించును. (గిరౌ భారం) రాజ్యభారము శ్రీ దానివలననే రాజ్యము వర్ధిల్లును. కావున రాజ్యమున ధనము, విద్యయు బాగుగ వృద్ధినొందునట్లు శ్రేష్ఠ పురుషులతో నేర్పరుపబడిన సభతో రాజ్యభారము (వ్యవస్థ) నిర్వహింపబడవలయును. (అథాస్మై) శ్రీ రాజ్యమున కాధారము. అదియే రాజ్యమునకు శోభ నొసంగి యుత్తమ పదార్థములను జేకూర్చును. ఇందులకొక దృష్టాంతము. (శీతే వాతే) రాజ్యరక్షణము శీతమనబడును. సభవలన రాజ్యరక్షణము జరిగినపుడే రాజ్యమున కున్నతి కలుగును.

రాజ్యభార మెయ్యది? (శ్రీర్ వై రాష్ట్రస్య భారః) శ్రీ రాజ్యమును ధనయుక్తమొనర్చి యుత్తమస్థితిని గలిగించును. (అథో) అనంతరమున పైనజెప్పినట్లు రాజ్యమొనర్చు మనుజులు ప్రపంచమున శ్రీయుక్తమగు రాజ్యవ్యవస్థ నేర్పరుచుదురు. (అథాస్మై) ఆ రాజ్యమునకు మధ్య మెయ్యది? రాజ్యమునగల ప్రజలను బాగుగ రక్షించుట యే నియమ

పూర్వకముగ ప్రజను పాలించుటయే - యా రాజ్యమునకు మధ్యము. (గిరౌ భారం వహన్నివ) మనుజుడొకడు భారమును పర్వతముపై జేర్చు నట్లు సభయు రాజ్యమున కుత్తమ సుఖమును చేకూర్చగలదు.

సత్యమగు నిట్టి మంత్రార్థమునకు మహీధరుని యర్థ మెంత విరుద్ధమో పాఠకులు గుర్తించి దానిని త్యజింతురుగాక. ౬-౭.

సం॥ "యద్దేవాసో లలామగుం ప్ర విష్టీమిన మావిషుః,
సుక్ష్ణా దేదిశ్యతే నారీసత్యస్యాక్షీభువో యథా." ర

య. అ. ౨౩-మం. ౨౯.

మహీధరస్యార్థః :—

(యత్) యదా (దేవాసః) దేవాః దీవ్యంతి క్రీడంతి దేవాః హోత్రాదయః ఋత్విజో (లలామగుం) లింగం. (ప్ర ఆవిషుః) యోనౌ ప్రవేశయంతి, లలామేతి సుఖనామ' లలామ సుఖం గచ్ఛతి ప్రాప్నోతి లలామగుః శిశ్నః, యద్వా లలామ పుంద్రం గచ్ఛతి లలామగుః లింగం, యోనిం ప్రవిశ దుత్థితం పుంద్రాకారం భవతీత్యర్థః-కీ దృశం లలామగుం విష్టీమినం శిశ్నస్య యోని ప్రదేశే క్లేదనం భవతీత్యర్థః. యదా దేవాః శిశ్నక్రీడినో భవంతి, లలామగుం యోనౌ ప్రవేశయంతి. తదా నారీ సక్థ్నా ఉరుణా ఊరుభ్యాం దేదిశ్యతే నిర్దిశ్యతే అన్యోన్యం లక్ష్యతే. భోగసమయే సర్వస్య నార్యంగస్య నరేణ వ్యాప్తత్వా దూరుమాత్రం లక్ష్యతే, ఇయం నారీత్యర్థః. ర

తె॥ (యద్దేవాసో) హోత మున్నగు ఋత్విక్కులు లింగమును యోనియందు ప్రవేశ పెట్టుదురు. లింగము యోనియందు ప్రవేశించుటకు పూర్వము ఉత్థితమై కమల సమానమగును. స్త్రీ పురుషుల సమాగమము జరుగునపుడు యోని గత లింగము ఆర్ద్రమగును. స్త్రీ శరీరము, పురుష శరీరముచే నాచ్ఛాదితమగును. ఊరువుల మూలమున నపుడు స్త్రీ నిర్దేశింపబడును.

సం॥ అథాన్యోర్థః :—

(యద్దేవాసో) యథాదేవా విద్వాంసః ప్రత్యక్షోద్భవస్య సత్యజ్ఞానస్య ప్రాప్తిం కృత్వేమం (విష్టీమినం) వివిధత యార్ద్రీభావ గుణవంతం (లలామగుం) సుఖప్రాపకం విద్యానందం ప్రవిశుః ప్రకృష్టతయా సమంతాద్ వ్యాప్నువంతి, తథైవ తైస్తేన సహ వర్తమానేయం ప్రజా దేదిశ్యతే. యథా నారీ వస్త్రైరాచ్ఛాద్యమానేన సక్థ్నావర్తతే తథైవ చ విద్వద్భిః సుఖైరియం ప్రజా సమ్యగాచ్ఛాదనీయేతి." ర

తె॥ విద్వాంసులు ప్రత్యక్షజ్ఞానమును బొంది, శుభగుణ యుక్తమును, స్నిగ్ధతా జనకమును, సుఖదాయకమును నగు విద్యయందు ప్రవేశింతురు. ప్రజల నానందయుక్తులను జేయుదురు. స్త్రీ తన యంగములను వస్త్రములతో కప్పియుంచుకొనునట్లు విద్వాంసులు సత్యములగు నుపదేశములతోను, విద్యాధర్మములతోను ప్రజలను సుఖయుక్తులం జేయవలెను. ౯

సం॥ యద్ధరిణో యవమత్తి న పుష్టం పశుం మన్యతే.
శూద్రా యదర్యజారా న పోషాయ ధనాయతి ౯ యు. ఆ. ౨౩-మం ౩౦

మహీధరస్యార్థః :—

క్షత్తా పాలాగలీమాహ. శూద్రా శూద్రజాతిః స్త్రీ యదా అర్యజారా భవతి, వైశ్యోయదా శూద్రాం గచ్ఛతి, తదా శూద్రః పోషాయ న ధనాయతే. పుష్టిం న గచ్ఛతి. మద్భార్యా వైశ్యేన భుక్తాసతీ పుష్టాజాతేతి న మన్యతే. కింతు వ్యభిచారిణీ జాతేతి దుఃఖితోభవతీత్యర్థః. (యద్ధరిణో) పాలాగలీ క్షత్తారమాహ. యత్యదా శూద్రః అర్యాయై అర్యాయా వైశ్యాయా జారో భవతి, తదా వైశ్యః పోషం పుష్టిం నాను మన్యతే. కింతు శూద్రేణ సీచేన భుక్తేతి క్లిశ్యతీత్యర్థః.

తె॥ మహీధరుని అర్థము :—

(యద్ధరిణో) క్షత్తా సేవకపురుషుడు శూద్రదాసీతో నిట్లనుచున్నాడు. శూద్రస్త్రీతో వైశ్యుడు వ్యభిచరించినపుడు ఆమెభర్త, తన స్త్రీ వైశ్యునితో వ్యభిచరించి ధనవతి యైనదని యెంచడు. పైపెచ్చు తన స్త్రీ వ్యభిచారిణి యైనందులకు చింతించును. (యద్ధరిణో) దాసి సేవకునకిట్లు ప్రత్యుత్తరమిచ్చును! శూద్రుడు వైశ్యస్త్రీతో వ్యభిచరించినపుడు వైశ్యుడు కూడ తనస్త్రీ పోషింపబడినదని యెంచక నీచునితో వ్యభిచరించినదని దుఃఖించును.

సం॥ సత్యోఽర్థః :—

యద్ధరిణో యవమత్తీతి. విడ్వైయవో రాష్ట్రగ్ం హరిణో విశమేవ రాష్ట్ర్యాయాం కరోతి తస్మాద్ రాష్ట్రీవిశమత్తి. నపుష్టం పశుం మన్యత ఇతి. తస్తాద్రాజా పశూన్నపుష్యతి. శూద్రా యదర్యజారా న పోషాయ ధనాయతీతి. తస్మాద్వైశీపుత్రం నాభిషించతి. శ. కాం. ౧౩-౩ ౯-౯

(యద్ధరిణో) విట్ ప్రజేవ యవోఽస్తి. రాజ్యసంబంధ్యేకో రాజా హరిణ ఇవ ఉత్తమపదార్థహర్తా భవతి. యథామృగః క్షేత్రస్థం సస్యం భుక్త్వా ప్రసన్నో భవతి, తథైవైకో రాజాపి నిత్యం స్వకీయమేవ సుఖమిచ్ఛతి. అతః స రాష్ట్రాయ స్వసుఖప్రయోజనాయ విశం ప్రజామాద్యాం భక్ష్యమివ కరోతి. యథా మాంసాహారీ పుష్టం పశుం దృష్ట్వా తన్మాంస భక్షణేచ్ఛాం కరోతి, నైవ న పుష్టం పశుం వర్ధయితుం జీవితుం వా మన్యతే. తథైవ స్వసుఖ సంపాదనాయ ప్రజాయాం కశ్చిన్ మత్తో అధికో నభవేదితీచ్ఛాం సదైవ రక్షతి. తస్మాదేకోరాజా ప్రజాం న పోషయతి, నైవరక్షయితుం సమర్థో భవతీతి యధా చ యథా శూద్రా అర్యజారా భవతి తదా న సః శూద్రః పోషాయ ధనాయతి; పుష్టో న భవతి. తథైకో రాజాపి ప్రజాం యదానపోషయతి, తదా సా నైవ పోషాయ ధనాయతి. పుష్టా న భవతి. తస్మాత్ కారణాద్ వేశీపుత్రం భీరుం, శూద్రా పుత్రం మూర్ఖంచ నాభిషించతి. నైవైతం రాజ్యాధికారే స్థాపయతీత్యర్థః.

అస్మాచ్ఛతపథ బ్రాహ్మణోక్తాదర్థాన్
మహీధరకృతోఽర్థోఽతీవ విరుద్ధోఽస్తి ౯

తె॥ ఈ మంత్రమున ప్రజలు యవ పదముతోను, రాష్ట్రము హరిణ (మృగ) పద ముతోను వర్ణింపబడినవి. లేడి మున్నగు పశువులు పొలములందు పండు యవలు మున్నగు పంటలను భాగుగ తిని యానందించునట్లు రాజు స్వతంత్రు డగుచో ప్రజలధనమును తన సుఖము కొఱకు హరించును. (నపుష్టం పశుం మన్యతే) మాంస భక్షకుడు భాగుగ బలిసిన పశువును జంపి దాని మాంస మును భక్షించునట్లు రాజు తనకు దా స్వతంత్రుడై నపుడు ప్రజలను నశింప జేయును. అతడు తన సుఖమునే చూచుకొనును. ఒక వైశ్యుడు శూద్ర స్త్రీతో వ్యభిచరింపబూనిన నా శూద్రస్త్రీ భర్త ధనవంతుడుకాడు. పోషింప బడడు. కావున లోభియు మూర్ఖుడు నగు వ్యక్తిని సభ కధ్యక్షునిగ గాని, రాజుగా గాని చేయరాదు.

ఇట్టి సత్యార్థమును మహీధరుడు విపరీతార్థము కల్పించి మలినమొనర్చి యున్నాడు. ౯

సం॥ ఉత్ సక్థ్యా అవ గుదం ధేహి సమంజిం చారయా వృషన్
యః స్త్రీణాంజీవభోజనః ౧౦

మహీధరస్యార్థః :—

యజమానోఽశ్వమభిమంత్రయతే. హే వృషన్ ! నేక్తః ! అశ్వ ! ఉత్ ఊర్ధ్వే సక్థినీ ఊరూ యస్యాస్తస్యా మహిష్యా గుదమవ-గుదోపరి, రేతో ధేహి, వీర్యం ధారయ. కథమ్? తదాహ-అంజిం-లింగం సంచారయ-యోనౌ ప్రవేశయ. యోఽంజిః స్త్రీణాం జీవభోజనః. యస్మిన్ లింగే యోనౌప్రవిష్టే స్త్రియో జీవంతి; భోగాంశ్చలభంతే తం ప్రవేశయ. ౧౦

తె॥ యజమానుడు గుఱ్ఱముతోననును-వీర్యసించన మొనర్చునో యశ్వమా! నీవు నాభార్య యూరువులను పైకెత్తి యామె యోనియందు వీర్యమును విడువుము. యోనియందు లింగమును ప్రవేశింపజేయుము. లింగము స్త్రీలకు జీవభోజనము. అది యోనియందు ప్రవేశించుటవలననే స్త్రీలు జీవింతురు. భోగముల నందుదురు. కావున నీవు నా స్త్రీయోని యందు లింగమునుంచి యాడించుము ౧౦

ఇయ్యది మహీధరుని యర్థము :

సం॥ అథసత్యోఽర్థః :

(ఉత్సక్థ్యా) హే వృషన్ ! సర్వకామానాం వర్షయితః ! ప్రాపక ! స సభాధ్యక్ష విద్వన్ ! త్వమస్యాం ప్రజాయాం అంజిం జ్ఞానసుఖ న్యాయ ప్రకాశం సంచారయ సమ్యక్ ప్రకాశయ. (యః స్త్రీణాం జీవభోజనః) (యః) కాముకః సన్ నాశ మాచరతి తం త్వ మవగుద మధః శిరసం కృత్వా తాడ యిత్వా కాలగ్రహే. (కాలగృహే) ధేహి. యథా స్త్రీణాం మధ్యే యా కాచిత్ ఉత్సక్థీ వ్యభిచారిణీ స్త్రీ భవతి, తస్యై సమ్యక్ దండం దదాతి, తథైవ త్వం తం జీవభోజనం పరప్రాణనాశకం దుష్టం దస్యుందండేన సముచ్చారయ. ౧౦

తె॥ కామనలను తీర్చు సభాధ్యక్ష సహిత విద్వాంసులార! మీరెల్లరు నేక మతితో ప్రజలలో జ్ఞానమును పెంపుచేసి న్యాయపూర్వకముగ నెల్లరకు సుఖము నొడగూర్చుడు. అట్లే దుష్టుడు (జీవభోజనః), స్త్రీలతో వ్యభిచరించువాడు, చోరులలో చోరుడు, వంచకులలో వంచకుడు, ఇతరులకు చెడుపనులు నేర్పువాడు నగు పురుషుడుకాని, స్త్రీ కాని యున్న యెడల వారిని తలక్రిందుగా ప్రేలాడజేసి, దుఃఖప్రద దండనలకు గురిచేయుడు. అట్లు చేసినపుడే ప్రజలలో సుఖము వర్ధిల్లగలదు.

సం॥ ఏతావతైవ ఖండనేన మహీధర కృతస్య వేదదీపాఖ్యస్య ఖండనం సర్వైర్ జనైర్ బోద్ధవ్యమితి. యదా మంత్రభాష్యం మయా విధాస్యతే తత్రాస్య మహీధర కృతస్య భాష్యస్యాన్యేపి దోషాః, ప్రకాశయిష్యంతే. యదిహార్యదేశ

నివాసినాం సాయణ మహీధర ప్రభృతీనాం వ్యాఖ్యా స్వేతాదృశీ మిథ్యా గతిరస్తి; తర్హి యూరోపఖండ నివాసినా మేతదనుసారేణ స్వదేశ భాషయా వేదార్థ వ్యాఖ్యానానా మనర్థగతేస్తు కాకథా? ఏవం జాతే సతి హ్యేతదాశ్రయేణ దేశభాషయా, యూరోపదేశ భాషయా చ కృతస్య వ్యాఖ్యాన స్యాశుద్ధేస్తు ఖలు కా గణనాఽస్తి. ఇతి సజ్జనైర్ విచారణీయమ్.

నైవేతేషాం వ్యాఖ్యానానా మాశ్రయంకర్తు మార్యాణాం లేశమాత్రాపి యోగ్యతా దృశ్యతే. తదాశ్రయేణ వేదానాం సత్యార్థస్య హాని రసత్యార్థప్రకాశశ్చ. తస్మాత్తద్ వ్యాఖ్యానేషు సత్యాబుద్ధిః కేనాపి నకర్తవ్యా. కింతు వేదాః సర్వ విద్యాభిః పూర్ణాః సంతి; నైవ కించిత్తేషు మిథ్యాత్వమస్తి. తదేతచ్చ సర్వే మనుష్యాస్తదా జ్ఞాస్యంతి యదా చతుర్ణాం వేదానాం నిర్మితం భాష్యం యంత్రి తం భూత్వా సర్వబుద్ధిమతాం జ్ఞానగోచరం భవిష్యతి. ఏవంజాతే ఖలునైవ పరమేశ్వర కృతయా వేదవిద్యయా తుల్యా ద్వితీయా విద్యాఽస్తీతి సర్వే విజ్ఞాస్యంతీతి బోధ్యమ్.

ఇతి భాష్యకరణ శంకాసమాధానాది విషయః

తె॥ ఇంతవరకు చేసిన యీ ఖండనము వలననే సజ్జనులు అర్థానర్థములను పరీక్షింతురుగాక! నేను వ్రాయబోవు మంత్రభాష్యమునందు మహీధరాదులొనర్చిన దోషములనింకను ప్రదర్శింతును. ఆర్యావర్తమున నుండు వీరి వ్యాఖ్యానములే యిట్లశుద్ధపూర్ణములైయుండ నిక వీరి భాష్యముల నాధారముగ దీసికొని నైరోపాఖండవాసులు వారి దేశభాషలలో వ్రాసిన వ్యాఖ్యానములలో గల యనర్థముల నెన్నియని లెక్కింపగలము! అట్లే యీ పాశ్చాత్య భాష్యముల ననుసరించి యా యా దేశభాషలలో వ్రాసిన వేద వ్యాఖ్యానముల వలన వేదార్థములకు వాని కలుగునే కాని, లాభ మొక్కింతయు గలుగదు. నాలుగు వేదములకు నాచే భాష్యము వ్రాయ బడి, అది ముద్రితమై బుద్ధిమంతుల కెల్లరకు గోచరమైననాడు ఎల్లరకు నుత్తమ విద్యలతో నిండియున్న వేదము లీశ్వరీయములే యని భూగోళ మున ప్రకటము కాగలదు. ఇంతేకాక, యీశ్వరీయములు వేదములేనా? మరియొకటి యేదైన నున్నదా? యను విషయముకూడ స్పష్టము కాగలదు. వేదములే యీశ్వరీయములని యెరింగి, యెల్లరు వేదములనే మిక్కిలిగ ప్రేమింతురు. వేదములకు భాష్యము నొనర్చుటలో నిట్టి ప్రయోజనము లనేకము లున్నవని యెరుంగనగును.

భాష్యకరణ శంకా సమాధాన విషయము సమాప్తము.

అథ ప్రతిజ్ఞా విషయః సంక్షేపతః

—****—

అత్ర వేదభాష్యే కర్మకాండస్య వర్ణనం శబ్దార్థతః కరిష్యతే; పరం త్వేతైర్ వేదమంత్రైః కర్మకాండ వినియోజితైర్ యత్ర యత్నాగ్నిహోత్రాద్యశ్వమేధాంతే యద్యత్ కర్తవ్యం తత్తదత్ర విస్తరతో న వర్ణయిష్యతే.

పూ: కుతః?

ఉ: కర్మకాండానుష్ఠాన స్యైతరేయ శతపథ బ్రాహ్మణ పూర్వమీమాంసా శ్రౌతసూత్రాదిషు యథార్థం వినియోజితత్వాత్. పునస్తత్కథనేనానృషికృత గ్రంథవత్ పునరుక్త-పిష్టపేషణ-దోషాపత్తేశ్చేతి. తస్తా ద్యుక్తిసిద్ధో వేదాది ప్రమాణానుకూలో మంత్రార్థానుసృత స్తదుక్తోఽపి వినియోగో గ్రహీతుం యోగ్యోఽస్తి. తథై వోపాసనాకాండస్యాపి ప్రకరణశబ్దానుసారతో హి ప్రకాశః కరిష్యతే.

పూ: కుతః?

ఉ: అస్యైకత్ర విశేషస్తు పాతంజలయోగ-శాస్త్రవిభిర్ విజ్ఞేయోఽస్తీత్యతః. ఏవమేవ జ్ఞానకాండస్యాపి.

పూ: కుతః?

ఉ: అస్య విశేషస్తు సాంఖ్య వేదాంతోపనిషదాది శాస్త్రానుగతో ద్రష్టవ్యః. ఏవం కాండత్రయేణ బోధా న్నిష్పత్త్యుపకారౌ గృహ్యేతే; తచ్చ విజ్ఞాన కాండమ్. పరం త్వేతత్కాండచతుష్టయస్య వేదానుసారేణ విస్తరస్తద్ వ్యాఖ్యానేషు గ్రంథేష్వస్తి. స ఏవ సమ్యక్ పరీక్ష్యవిరుద్ధోఽర్థో గ్రహీతవ్యః.

పూ: కుతః?

ఉ: మూలాభావే శాఖాదీనా మప్రవృత్తేః. ఏవమేవ వ్యాకరణాదిభిర్ వేదాంగైర్ వైదికశబ్దానా ముదాత్తాది స్వరవిజ్ఞానం యథార్థం కర్తవ్య ముచ్చారణం చ. తత్ర యథార్థ ముక్తత్వాదత్ర న వర్ణ్యతే. ఏవం పింగలసూత్ర ఛందోగ్రంథే యథాలిఖితం ఛందోలక్షణం విజ్ఞాతవ్యమ్. 'స్వరా షడ్జ ఋషభ గాంధార మధ్యమ పంచమ ధైవత నిషాదాః' ౧ పింగలశాస్త్రే అ. ౩-౪ సూ.

ఇతి పింగలాచార్యకృతసూత్రానుసారేణ ప్రతిచ్ఛందఃస్వరా లేఖిష్యంతే.

పూ: కుతః?

ఉ: ఇదానీం యచ్ఛందోఽన్వితో యో మంత్రస్తస్య స్వస్వరేణైవ వాదిత్ర వాదనపూర్వక గానవ్యవహారాప్రసిద్ధేః. ఏవమేవ వేదానా ముపవేదైరాయుర్వే దాదిభిర్ వైద్యక విద్యాదయో విశేషా విజ్ఞేయాః. తథైతే సర్వే విశేషార్థా అపి వేద మంత్రార్థభాష్యే బహుధా ప్రకాశయిష్యంతే. ఏవం వేదార్థ ప్రకాశేన విజ్ఞానేన నయుక్తిదృఢేన జాతెనైవ సర్వమనుష్యాణాం సకల సందేహ నివృత్తిర్ భవిష్యతి.

అత్ర వేదమంత్రాణాం సంస్కృత ప్రాకృత భాషాభ్యాం సప్రమాణః పద శోఽర్థో లేఖిష్యతే. యేనేదానింతనానాం వేదార్థ విరుద్ధానాం సనాతన-వ్యాఖ్యాన గ్రంథ ప్రతికూలానా మనర్థకానాం వెది వ్యాఖ్యానానాం నివృత్యా సర్వేషాం మనుష్యాణాం వేదానాం సత్యార్థదర్శనేన తేష్వత్యంతా ప్రీతిర్ భవిష్యతీతి బోధ్యమ్. సంహితామంత్రాణాం యథా శాస్త్రం యథాబుద్ధి చ సత్యార్థ ప్రకాశేన యత్ సాయణాచార్యాదిభిః స్వేచ్ఛానుసారతో లోక ప్రవృత్త్యనుకూలతశ్చ లోకే ప్రతిష్ఠార్థం భాష్యం లిఖిత్వా ప్రసిద్ధీకృతమ్, అనే నాత్రానర్థో మహాన్జాతః-తద్ద్వారా యూరోపఖండవాసినామపి వేదేషు భ్రమో జాతఇతి. యదాస్మి న్నిశ్వరానుగ్రహే ఋషి ముని మహర్షి మహాముని భిరార్యైర్వేదార్థ గర్భితేష్వైతరేయబ్రాహ్మణాది సూక్తప్రమాణాన్వితే మయా కృతే భాష్యే ప్రసిద్ధే జాతేసతి సర్వమనుష్యాణాం మహాన్ సుఖలాభో భవిష్యతీతి విజ్ఞాయతే-అథాత్ర యస్య యస్య మంత్రస్య పారమార్థిక వ్యావహారికయో రర్థయోః శ్లేషాలంకారాదినా సప్రమాణః సంభవోఽస్తి, తస్య తస్య ద్వౌద్వా వర్థౌ విధాస్యేతే. పరంతు నైవేశ్వరస్యైకస్మిన్నపి మంత్రార్థేఽత్యంతం త్యాగో భవతి.

పూ: కుతః?

ఉ: నిమిత్తకారణ స్యేశ్వర స్యాస్మిన్ కార్యే జగతి సర్వాంగవ్యాప్తిమత్వాత్. కార్యస్యేశ్వరేణ సహాన్వయాచ్చ. యత్రఖలు వ్యావహారికోఽర్థో భవతి, తత్రా పీశ్వరరచనానుకూలతయైవ సర్వేషాం పృథివ్యాదిద్రవ్యాణాం సద్భావాచ్చ. ఏవమేవ పారమార్థికేఽర్థే కృతే, తస్మిన్ కార్యార్థ సంబంధాత్ సోఽప్యర్థ ఆగచ్ఛతీతి.

తె॥ ఈ వేదభాష్యమున శబ్దార్థముల ద్వారమున కర్మకాండమును వర్ణింతును. కర్మకాండమున ప్రయుక్తములయిన మంత్రముల మూలమున నెక్కడెక్కడ నేయే అగ్నిహోత్రాద్యశ్వమేధపర్యంత కర్మములు చేయవలయునో వాని వర్ణన మిట విస్తారముగ వర్ణింపము.

కారణమేమన: వాని యనుష్ఠానముల యథార్థవినియోగము ఐతరేయ శతపథాది బ్రాహ్మణ గ్రంథములందును, పూర్వమీమాంసయందును, శ్రౌత, గృహ్య సూత్రాదులందును వర్ణింపబడియున్నది. మరల నదియే వర్ణించుట పిష్టపేషణమగును. అయ్యది అల్పజ్ఞుల కార్యమగును. కావున నట్లో నర్చుటవలన వేదభాష్యమున పునరుక్తి మున్నగు దోషములు సంభవించును. అందువలననే యేకర్మకాండము వేదానుకూలమో, యుక్తి ప్రమాణాది సిద్ధమో యదియే మాననీయమగును. అట్లే ఉపాసనా కాండము కూడ ప్రకరణమునకు, శబ్దములకు ననుకూలముగ ప్రకటింపబడును.

కారణమేమన: ఉపాసనాకాండమునకు సంబంధించిన విశేషవర్ణనము పాతంజలయోగశాస్త్రాదుల మూలమున నొకచో నెరుంగనగును. ఇట్లే జ్ఞానకాండముగూడ ప్రకరణమును, శబ్దములను ననుసరించి వర్ణింపబడును.

సాంఖ్య, వేదాంతాది దర్శనములందును, ఉపనిషత్తులలోను జ్ఞాన కాండము విశేషముగ వర్ణించియుండుట జూడనగును. ఇట్లీ మూడు కాండములు కలిసి విజ్ఞాన కాండమగును. ఈ నలు విధములగు కాండముల విశేష వర్ణనము వేదవ్యాఖ్యాన గ్రంథములలో జూడనగును. కావున కేవలము మూలమంత్రముల యర్థముల కనుకూలమయిన యనుష్ఠాన మొనర్పవలెను. ప్రతికూలాచరణమును విడువవలెను.

మూలము (మొదలు) లేక శాఖ లెటనుండి వచ్చును? కావున నేయే మంత్రార్థములు వేదోక్తములో యవి స్వతః ప్రమాణములు; ఈశ్వరీయ ములును. వేదములకు భిన్నములైన గ్రంథములు వేదానుకూలము లయి నందువలననే ప్రామాణికములగును. వేదానుకూలములు కాని పక్షమున నవి ప్రామాణికములుకావు. ఇట్లే వేదాంగములయిన వ్యాకరణాది శాస్త్రముల బోధమూలమున నుదాత్తము, అనుదాత్తము, స్వరితము ఏకశ్రుతియు ననుస్వరముల జ్ఞానము, ఉచ్చారణము నెరుగవలెను. పింగల

సూత్రగ్రంథమువలన ఛందస్సు, షడ్జ, ఋషభ, గాంధార, మధ్యమ, పంచమ, ధైవత, నిషాదములనెడి సప్తస్వరముల జ్ఞానముకూడ సంపాదింపవలెను. అందీస్వరములు భాగుగ వివరింపబడినవి. అందువలన నిట వానిం గూర్చి వ్రాయబడదు. 'అగ్నిమీడే' అను నీమంత్రమున 'అ' కారమునకు క్రింద అనుదాత్త చిహ్న (–) ముండును. 'గ్ని' ఉదాత్తము - దానిపై చిహ్న మేమియు నుండదు. 'మీ' స్వరితచిహ్నముండును (।) 'డే' ఏకశ్రుతి స్వరము గలిగియుండును. ఇట్లు స్వరముల విషయము ధ్యానముననుంచు కొనవలెను.

కారణమేమన: ప్రస్తుతమున నేమంత్ర మే ఛందస్సుతో గూడియున్నదో యా మంత్రమును స్వరసహితముగ వాద్యముతో వినిపించువ్యవహారము లేదు ఇట్లే యుపవేదములయిన ఆయుర్వేదాదుల మూలమున వైద్యక విద్యాదులు విశేషముగ నేర్వవలెను. ఈవిషయములన్నియు వేదమంత్రము లకు భాష్యము వ్రాయుసపుడు ప్రకటము చేయబడును. ఇట్లే వ్యాకరణాదు లకు సంబంధించిన విశేష విషయములు వ్రాయదగినవి. అన్నియు సంక్షేప ముగ వ్రాయబడును. సాధారణ మనుజుల కవి సులభముగా దెలియవు. కావున వానితోబాటు ఇతరప్రామాణిక గ్రంథవిషయములు కూడ వ్రాయ బడును. వాని సహాయముతో వేదార్థము బాగుగ తెలిసికొన వీలగును. ఈ భాష్యమున ప్రతిపదార్థము విడివిడిగా క్రమముగ వ్రాయబడును. అందువలన నవీనటీకలు వ్రాసినవారు వేదములందు కల్పించిన దోషములను దొలగించి, సత్యార్థములు తెలిసికొనగును; జనులకు వేదములందు రుచియు వర్ధిల్లును. మరియు, సాయణమహీధరాదులయు, ఆంగ్లేయులయు, మరి యితరులయు భాష్యములలోను, వాని యనువాదముల లోనుగల యనర్థములు తొలగింప వీలగును. వేదముల సత్యార్థమును దెలిసికొనుటవలన నత్యంత సుఖముకూడ లభించును. నేనొనర్చు భాష్యము ఇతరే.మాది బ్రాహ్మణగ్రంథముల ప్రమాణములతో గూడియుండును. ఋషులు, మునులు, మహర్షులు, మహామునులునగు ఆర్యులు పరమేశ్వరుని కృపవలన వేదముల సత్యార్థముల నెరింగి బ్రాహ్మణాది గ్రంథములను వ్రాసియున్నారు. సత్యార్థప్రకాశము లభింపనంతవరకు లోకులకు భ్రమ నివృత్తి కలుగదు. ప్రామాణ్యాప్రామాణ్య విషయమున సత్యాసత్యకథల నెరింగినమీదట భ్రమతొలగునట్లు ఇక్కడను గుర్తింపవలెను. వేదభాష్యమున

నా యా మంత్రములకు శ్లేషాలంకారాదులవలన పారమార్థికము, వ్యావహారికమునను రెండర్థములు ప్రమాణ పూర్వకముగ వ్రాయబడును. కాని యే యర్థమునందును నీశ్వరుని సంబంధముండకపోదు.

కారణమేమన: నిమిత్తకారణమగు నీశ్వరుడీ సంపూర్ణమగు కార్య జగత్తునందంతటను వ్యాప్తమైయున్నాడు. సర్వకార్యములతో నీశ్వరున కన్వయముకలదు. వ్యావహారికార్థ స్థలమునందును ఈశ్వర రచనానుకూలత వలననే పృథివ్యాది ద్రవ్యములకునికి యేర్పడుచున్నది. ఇట్లే పారమార్థి కార్థమున వ్యావహారికార్థసంబంధముండకపోదు. కావున నా యర్థము కూడ నుండును. ఇట్టి యనేకప్రయోజనముల నుద్దేశించియే యీ వేద భాష్యరచన ప్రారంభింపబడినది.

ప్రతిజ్ఞావిషయము సమాప్తము.



అథ ప్రశ్నోత్తర విషయః సంక్షేపతః

—****—

పూ: అథ కిమర్థా వేదానాం చత్వారో విభాగాః సంతి ?

ఉ: భిన్న భిన్న విద్యాజ్ఞాపనాయ.

పూ: కా స్తాః ?

ఉ: త్రిధా గానవిద్యా భవతి; గానోచ్చారణ విద్యాయా ద్రుత మధ్యమ విలంబిత భేదయుక్తత్వాత్. యావతా కాలేన హ్రస్వస్వరోచ్చారణం క్రియతే తతో దీర్ఘోచ్చారణే ద్విగుణః, ప్లుతోచ్చారణే త్రిగుణశ్చ కాలో గచ్ఛతీతి. అత ఏకైకస్యాపి మంత్రస్య చతసృషు సంహితాసు పాఠః కృతోఽస్తి. తద్యథా ఋగ్భిః స్తువంతి, యజుర్భిర్ యజంతి, సామభిర్ గాయంతి. ఋగ్వేదే సర్వేషాం పదార్థానాం గుణప్రకాశః కృతోఽస్తి. తథా యజుర్వేదే విదితగుణానాం పదార్థానాం సకాశాత్ క్రియయాఽనేక విద్యోపకారగ్రహణాయ విధానం కృతమస్తి. తథా సామవేదే జ్ఞానక్రియా విద్యయోర్ దీర్ఘవిచారేణ ఫలావధి పర్యంతం విద్యావిచారః. ఏవ మథర్వవేదేఽపి త్రయాణాం వేదానాం మధ్యే యో విద్యాఫలవిచారో విహితోఽస్తి, తస్య పూర్తికరణేన రక్షణోన్నతీ విహితేస్తః. ఏతదాద్యర్థం వేదానాం చత్వారో విభాగాః సంతి.

పూ: వేదానాం చతుఃసంహితాకరణే కిం ప్రయోజనమస్తి?

ఉ: యతో విద్యావిధాయకానాం మంత్రాణాం ప్రకరణశః పూర్వాపరసంధానేన సుగమతయా తత్రస్థా విద్యా విదితా భవేయుః; ఏతదర్థం సంహితాకరణమ్.

పూ: వేదే ష్వష్టక మండలాధ్యాయ సూక్త షట్కాండ వర్గ దశతి త్రిక ప్రపాఠకానువాక విధానం కిమర్థం కృతమస్తి ?

ఉ: ఇత్యత్ర బ్రూమః. అత్రాష్టకాదీనాం విధాన మేతదర్థమస్తి. యథా సుగమతయా పఠన పాఠనమంత్ర పరిగణనం, ప్రతివిద్యం విద్యాప్రకరణ బోధశ్చ భవేత్ ఏతదర్థ మేతద్విధానం కృతమస్తీతి.

పూ: కిమర్థా ఋగ్యజుఃసామాథర్వాణః ప్రథమద్వితీయ తృతీయ చతుర్థ సంఖ్యాక్రమేణ పరిగణితాః సంతి ?

ఉ: ఇత్యత్రోచ్యతే. నయావద్ గుణగుణినోః సాక్షాత్ జ్ఞానం భవతి, నైవ తావత్ సంస్కారః ప్రీతిశ్చ, న చాఖ్యాం వినా ప్రవృత్తిర్ భవతి. తథా వినా సుఖాభావశ్చేతి. ఏతద్ విద్యావిధాయకత్వాద్ ఋగ్వేదః ప్రథమం పరిగణితుం యోగ్యోఽస్తి. ఏవంచ యథా పదార్థగుణ జ్ఞానానంతరం, క్రియయోపకారేణ సర్వజగద్ధిత సంపాదనం కార్యం భవతి. యజుర్వేద ఏతద్విద్యా ప్రతిపాదకత్వాద్ ద్వితీయః పరిగణితవ్యోఽస్తీతి బోధ్యమ్. తథా జ్ఞాన కర్మకాండయో రుపాసనాయాశ్చ కియత్యున్నతిర్ భవితు మర్హతి, కించైతేషాం ఫలం భవతి, సామవేద ఏతద్విధాయకత్వాత్ తృతీయో గణ్యత ఇతి. ఏవమేవాథర్వవేద ఫ్రయ్యంతర్గత విద్యానాం పరిశేషరక్షణవిధాయకత్వాచ్చతుర్థః పరిగణ్యత ఇతి. అతో గుణజ్ఞానక్రియా విజ్ఞానోన్నతి శేష విద్యా రక్షణానాం పూర్వాపర సహభావే సంయుక్తత్వాత్, క్రమేణ ఋగ్యజుస్సామాథర్వాణ ఇతిచతస్రః సంహితాః పరిగణితాః సంజ్ఞాశ్చ కృతాసంతి. ఋచస్తుతౌ. యజ-దేవపూజా సంగతికరణ దానేషు. సామ-సాంత్వనే. ష్ణో-అంతకర్మణి.

"ధర్వతిశ్చరతికర్మా, తత్ప్రతిషేధః" నిరు. ౧౧-౧౯. చరసంశయే. అనేనాథర్వశబ్దః సంశయనివారణార్థో గృహ్యతే. ఏవం ధాత్వర్థోక్త ప్రమాణేభ్యః క్రమేణ వేదాఃపరిగణ్యంతే చేతి వేదితవ్యమ్.

తె॥ వేదము నాలుగు భాగములేల చేయబడినది?

ఉ: వేరువేరు విద్యల నెరుంగుటకు.

ప్రూ: ఆ విద్యలెయ్యవి?

ఉ: గాన విద్య ముప్పిధములు. ద్రుత మధ్యమ విలంబిత భేదములతో గానము ముప్పిధములుగ నుచ్చరింపబడును. (౧) ఉదాత్తాది, షడ్జాది స్వరముల యుచ్చారణము శీఘ్రగతితో జేయబడును. ఋగ్వేదస్వరముల యుచ్చారణము ద్రుతము (హ్రస్వ)-(౨) రెండవది మధ్యమ (దీర్ఘ) వృత్తి. యజుర్వేద మంత్రోచ్చారణము ఋజ్మంత్రోచ్చారణముకంటె రెట్టింపు కాలము పట్టును. (౩) మూడవవృత్తి (ప్లుత) విలంబితమనబడును. ఇందు మొదటి వృత్తికంటె మూడురెట్లు కాలముపట్టును. సామవేదము నుచ్చరించుటలోను గానమునందును నిట్టి యుచ్చారణము జరుగును. ఈముప్పిధములగు వృత్తులను గలుపుటవలన నథర్వవేదోచ్చారణము సిద్ధించును.

కాని, ఇందు దృతవృత్తికిజెందిన ఉచ్చారణ మధికముగానుండును. అందువలననే వేదములు నాలుగువిధములుగ విభజింపబడినవి. కొన్ని మంత్రములు నాలుగువేదములందును పఠియింపబడుటకును కారణమిదియే. ఆ మంత్రములనుచ్చరించుటలో పైనజూపిన నాలుగువిధములు ఉపయోగింపబడును. అక్కడ ప్రకరణభేదము వలన నర్థభేదము కూడ నేర్పడును. కావుననే అనేకమంత్రములు నాలుగువేదములందును పఠింపబడినవి.

అక్కడ (ఋగ్భిస్తు) ఋగ్వేదమున సర్వపదార్థముల గుణములు ప్రకటింపబడును. అందువలన పదార్థములందు ప్రీతికలిగి వానివలన నుపకారము బొంద వీలగును. పదార్థగుణముల ప్రత్యక్షజ్ఞానము కలుగక సంస్కార ప్రవృత్తు లేర్పడవు; మనుష్యజన్మము వ్యర్థమగును. కావుననే ఋగ్వేదము ప్రథమముగ గణింపబడినది. అక్కడ యజుర్వేదమునందు క్రియాకాండము విధింపబడినది. జ్ఞానము కలిగిన తరువాతనే కర్మమున ప్రవృత్తి సరిగా కలుగును. ఋగ్వేదమున గుణకథనమొనర్చినట్లు యజుర్వేదమున ననేక విద్యలు బాగుగ నాలోచింపబడినవి. అందువలన ప్రపంచమున వ్యవహరింపదగు పదార్థముల యుపయోగము తెలియనగును. వానివలన జనులకు పలువిధముల సుఖము లభించును. విధి పూర్వకముగ నాచరింపనంతవరకు నా యా క్రియలలోగల భేదము రహస్యము బోధపడదు. కావున తా నెరిగినది యెరిగినట్లు చెప్పవలెను. చెప్పినట్లాచరింపవలెను. అప్పుడే జ్ఞానమునకు దగినఫలము, శోభయు గలుగును. ఇంతేకాక ముఖ్యముగా జగత్తున కుపకారము రెండువిధముల జరుగును. ఒకటి ఆధ్యాత్మికము - రెండు శారీరికము విద్యాదానమువలన నాత్మోపకారము, శ్రేష్ఠనియమముల మూలమున నుత్తమ పదార్థములను సంపాదించి శరీరమున కుపకారము చేయనగును. ఇందులకే యీశ్వరుడు ఋగ్వేదాదుల నుపదేశించియున్నాడు. ఋగ్వేదమువలన పదార్థజ్ఞానము కలుగును యజుర్వేదము వలన క్రియాకాండము బోధపడును. సామవేదమువలన నానంద ప్రాప్తి కలుగును. అథర్వవేదమువలన సర్వసంశయనివృత్తి కలుగును. ఇట్లు నాలుగువేదముల విభాగమేర్పడినది.

ప్ర. ప: ప్రథమము ఋగ్వేదము; రెండవది యజుర్వేదము; మూడవది సామవేదము; నాలుగవది అథర్వణవేదము; అను నీ క్రమమున వేదము లెందుకు లెక్కింపబడినది ?

ఉ. ప : పదార్థముల గుణజ్ఞానము కలుగనంతవరకు వానియందు మనుజులకు ప్రీతి కలుగనేరదు. గుణగుణి జ్ఞానముకలిగినమీదట వానియందు ప్రీతి కలిగి, మనుజులు వానికొఅకు ప్రవర్తింతురు. ప్రవృత్తికలుగని పక్షమున క్రియయు నేర్పడదు. క్రియానిర్వహణములేక సుఖప్రాప్తియు గలుగదు. కావున వేదములు ఉపర్యుక్తక్రమమున విభజింపబడినవి.

పదార్థముల గుణజ్ఞానము కలుగుట కనుకూలముగ మొదట ఋగ్వేదము గణింపబడినది. ఋగ్వేదాధ్యయనము మూలమున పదార్థముల నెరింగి యనంతరమున యజుర్వేదముపఠించి, శుద్ధముగ క్రియల నొనర్చుట వలన జగత్తున కుపకారము కల్గును. కావున యజుర్వేదము రెండవదిగ లెక్కింపబడినది. ఇట్లే జ్ఞానకర్మములయు, ఉపాసనాకాండపు వృద్ధియు, ఫలమును తెలియుటకు వీలుగ సామవేదము మూడవదిగలెక్కింప బడినది. ఇట్లీ మూడువేదములందుగల విద్యలశేషభాగములు. సర్వవిద్యలరక్షణము, సంశయనివృత్తియు గలుగు విధానములునన్నియు నథర్వవేదమునన్నవి. అందువలన నది నాలుగవదిగ గణింపబడినది. దీనింబట్టి గుణజ్ఞానము. క్రియావిజ్ఞానము, వానియున్నతి, రక్షణక్రమముగ గలుగుట కనుకూలముగ వేదములు విభజింపబడినవని ఎరుంగవలయును. ఋగ్వేదము జ్ఞానకాండము కొఅకును, యజుర్వేదము క్రియాకాండముకొఅకును, సామవేదముజ్ఞాన. క్రియాకాండముల యభివృద్ధికొఅకును, అథర్వవేదము శేషభాగముల ప్రకాశరక్షణముల నిమిత్తము క్రమముగ ప్రథమ. ద్వితీయ, తృతీయ చతుర్థములుగ లెక్కింపబడినవని భావము. 'ఋచ-స్తుతౌ' 'యజ-దేవపూజా సంగతి కరణదానేషు', 'సామ-సాంత్వప్రయోగే', 'పోంతకర్మణి'. థర్వతి శ్చరతికర్మ అనునీ 'ధాత్వర్థముల ననుసరించి నాలుగువేదములకు ఋగ్యజుస్సామాథర్వములని నామము లేర్పడినవి. మొదట మూడు వేదములందు బోధింపబడిన సమస్త విద్యల రక్షణ బాగుగ జరుగుట కనువుగ నీశ్వరుడు అథర్వవేదమును ప్రసాదించియున్నాడు.

ప్ర. ప: వేదములు నాలుగుసంహితలుగ జేయుటలో ప్రయోజనమేమి?

ఉ. ప : విద్యలను బోధించు మంత్రముల ప్రకరణము ననుసరించి పూర్వాపరముల జ్ఞానము కలుగును. దానివలన వేదములోని విద్యలన్నియు సులభముగ నెరుగనగును. సంహితలవలన నిట్టి ప్రయోజనము లనేకములు సిద్ధించును.

పూ. ప: బాగు; కాని, వేదములలోని, అష్టకములు, అధ్యాయములు, మండలములు, సూక్తములు, షట్కములు, కాండములు, అనువాకములు మున్నగు విభాగములవలన నేమిప్రయోజనము?

ఉ. ప: ఈ విభాగములవలన పాఠనము సుగమమగును. సులభముగ మంత్రసంఖ్య తెలియనగును. ఆ యావిద్యల ప్రకరణముల విభాగములలో సంశయముండదు. గుణ, గుణిభేదజ్ఞానము మూలమున విద్యలను మననము చేయుటకు వీలగును. పూర్వాపరస్మరణము వలన ననువృత్తి పూర్వకముగ ఆకాంక్ష, యోగ్యత, ఆసత్తి, తాత్పర్యముల నన్నింటిని తెలిసికొనవచ్చును. ఇట్టిప్రయోజనములు సిద్ధించుటకే యష్టకాది విభజనము చేయబడినది.

సం॥ పూ. ప: ప్రత్యేక మంత్రస్యోపరి ఋషి దేవతా ఛందః స్వరాః కిమర్థా లిఖ్యంతే?

ఉ. ప: యతో వేదానా మీశ్వరోక్త్యనంతరం యేన యేనర్షిణా యస్య యస్య మంత్రస్యార్థో యథావద్విదితస్తస్మాత్తస్య తస్యోపరి తత్తదృషేర్ నామోల్లిఖితం కృతమస్తి.

పూ. ప: కుతః?

ఉ. ప: యైరీశ్వరధ్యానానుగ్రహాభ్యాం మహతా ప్రయత్నేన మంత్రార్థస్య ప్రకాశితత్వాత్ తత్కృతమహోపకారస్మరణార్థం తన్నామలేఖనం ప్రతిమంత్రస్యోపరి కర్తుంయోగ్య మస్త్యతః. అత్ర ప్రమాణమ్.

"యో వాచం శ్రుతవాన్ భవత్యఫలా మపుష్పా మిత్యఫలాఽస్తా అపుష్పా వాగ్ భవతీతి వా, కించిత్ పుష్పఫలేతివా. అర్థం వాచః పుష్పఫలమాహ. యాజ్ఞదైవతే పుష్పఫలే దేవతాధ్యాత్మే వా. సాక్షాత్కృత ధర్మాణ ఋషయో బభూవుస్తేఽవరేభ్యేఽసాక్షాత్ కృతధర్మభ్య ఉపదేశేన మంత్రాన్ సంప్రాదుః. ఉపదేశాయ గ్లాయంతోఽవరే బిల్మగ్రహణాయేమం గ్రంథం సమామ్నాసిషుర్; వేదంచ వేదాంగానిచ. బిల్మం బిల్మంభాసన మితి వై తావంతః సమానకర్మాణో ధాతవో ధాతుర్ దధాతే రేతావంత్యస్య సత్వస్య నామధేయాన్యేతావతా మర్థానా మిదమభిధానం, నైఘంటుక మిదం దేవతానా మ్రాధాన్యేనేదమితి. తద్యదన్యదైవతే మంత్రేనిపతతి నైఘంటుకం తత్"

నిరు. అ. ౧-౧౮-౧౯-౨౦.

(యోవాచం) యో మనుష్యోఽర్థ విజ్ఞానేనవినా శ్రవణాధ్యయనే కరోతి తదఫలం భవతి.

పూ. ప: వాచో వాణ్యాః కిం ఫలంభవతీత్యత్రాహ.

ఉ. ప: విజ్ఞానం, తథా తజ్ఞానానుసారేణ కర్మానుష్ఠానమ్. య ఏవం జ్ఞాత్వా కుర్వంతి, త ఋషయో భవంతి.

పూ. ప: కీదృశాస్తే సాక్షాత్ కృతధర్మాణః ?

ఉ. ప: యైః సర్వావిద్యా యథావద్ విదితాస్త ఋషయో బభూవుస్తేఽ వరేభ్యోఽ సాక్షాత్కృతవేదేభ్యో మనుష్యేభ్య ఉపదేశేన వేదమంత్రాన్ సం ప్రాదుః; మంత్రార్థాంశ్చ ప్రకాశితవంతః.

పూ. ప: కస్మై ప్రయోజనాయ ?

ఉత్తరోత్తరం వేదార్థ ప్రచారాయ; యే చావరేఽధ్యయనాయోపదేశాయ చ గ్లాయంతి తాన్ వేదార్థవిజ్ఞాపనాయేమం నైఘంటుకం నిరుక్తాఖ్యం గ్రంథం త ఋషయః సమామ్నాసిషుః, సమ్యగభ్యాసం కారితవంతః. యేన వేదం వేదాంగాని యథార్థ విజ్ఞానతయా సర్వే మనుష్యాజానీయుః. యే సమానార్థాః సమానకర్మాణో ధాతవోభవంతి, నామధేయాన్యేతావతా మర్థానా మిద-మభి ధానార్థ మేకంనామ, అర్థా దేకస్యార్థస్యానేకాని. నామాన్యనే కేషామేకం నామేతి. తన్నైఘంటుకం వ్యాఖ్యానం విజ్ఞేయమ్. యత్రార్థానాంద్యోత్యానాం పదార్థానాం ప్రాధాన్యేన స్తుతిః క్రియతే, తత్రనై వేయం మంత్రమయీ దేవతా విజ్ఞేయా. యచ్చ మంత్రాద్ భిన్నార్థన్యైవ సంకేతః ప్రకాశ్యతే, తదపి నైఘంటుకం వ్యాఖ్యానమితి.

అతో నైవ కశ్చిన్మనుష్యో మంత్రనిర్మాతేతి విజ్ఞేయమ్. ఏవం యేన యేనర్షిణా యస్య యస్య మంత్రస్యార్థః ప్రకాశితోఽస్తి తస్య తస్య ఋషే రేకైక మంత్రస్య సంబంధే నామోల్లేఖః కృతోఽస్తి. తథా యస్య యస్య మంత్రస్య యోయోఽర్థోఽస్తి సనోర్థ స్తస్యతస్య దేవతాశబ్దేనాభిప్రాయార్థ విజ్ఞాపనార్థం ప్రకాశ్యతే. ఏతదర్థం దేవతాశబ్దలేఖనం కృతమ్. ఏవంచ యస్య యస్య మంత్రస్య గాయత్ర్యాది ఛందోఽస్తి, తత్తద్విజ్ఞానార్థం ఛందో లేఖనమ్. తథా యస్య యస్య మంత్రస్య యేన యేన స్వరేణ వాదిత్ర వాదన పూర్వకం గానంకర్తుం యోగ్యమస్తి, తత్తదర్థం షడ్జాది స్వరోల్లేఖనం కృతమస్తీతి సర్వమేత ద్విజ్ఞేయమ్.

తె॥ పూ. ప: ప్రతిమంత్రమునకు మంత్రముతోబాటు ఋషి, దేవత, ఛందస్సు, స్వరములేల వ్రాయుదురు?

ఉ. ప: సృష్టి ప్రారంభమున ఈశ్వరుడు వేదములను ప్రకటించి నప్పటి నుండియు ఋషులు వేదమంత్రార్థములనుగూర్చి యాలోచింప దొడగిరి. ఏ మంత్రార్థము నేఋషి ప్రకటించియున్నాడో యామంత్రముతో బాటు స్మరణార్థ మీ ఋషినామము లిఖింపబడినది. ఈ కారణమువలననే మంత్రములకు ఋషినామముకూడ కలిగినది. మరియు నాఋషులు ఈశ్వరుని ధ్యానమొనర్చి, యతని యనుగ్రహమునుగడించి, బహుయత్నములతో వేదమంత్రముల యర్థములనెరింగి, సర్వమానవులకు నుపకారమొనర్చిరి. కావుననే విద్వాంసులు వేదమంత్రములతోబాటు ఆ ఋషులనుగూడ స్మరించు చున్నారు. ఇందులకు నిరుక్తము ప్రమాణము (యోవాచం) అర్థము నెరుంగక చేయు వేదాధ్యయనము, శ్రవణము నిష్ఫలములగును.

పూ. ప: వాక్కునకు ఫలమేమి?

ఉ. ప: అర్థము బాగుగ గ్రహించి తదనుసారము వ్యవహారములందు ప్రవృత్తు గుటయే వాక్కునకు ఫ‌ము ఈ నియమమును భావించువారే ధర్మమును సాక్షాత్కారము చేసికొనినవారు-ఋషులు.

పూ. ప: ఋషులు సాక్షాత్కృతధర్ములెట్లగుదురు?

ఉ. ప: సర్వవిద్యల నున్నవి యున్నట్లెరిగి, తమ యుపదేశములతో నవరులకు-అల్పబుద్ధులకు వేదమంత్రార్థములను బోధించినవారే ఋషులు-సాక్షాత్ కృతధర్ములు.

పూ. ప: వారే ప్రయోజన ముద్దేశించి యట్లు చేయుదురు.

ఉ. ప: వేదప్రచారపరంపరను స్థిరమొనర్చుటకు వారట్లుచేయుదురు. వేదశాస్త్రములను జదువుట కసమర్థులైనవారికి సులభముగ వేదార్థము బోధపడుటకుగాను నిఘంటువు. నిరుక్తము మున్నగు గ్రంథములనుగూడ వారు రచియించిరి. వాని సహాయమున నెల్లరు వేదవేదాంగములను జ్ఞాన పూర్వకముగ బఠించి, వాని సత్యార్థములను ప్రకటింపగలరు. సమానార్థక ములు, సమానక్రియలుగల ధాతువుల వ్యాఖ్యగలది నిఘంటువనబడును- ఈ యర్థమున కిన్ని నామధేయములు; ఇన్ని యర్థములను దెలుపుట కిది

యొక నామము—ఒక యర్థమున కనేక నామములు, అనేకార్థములకొక నామము-అనునీవిషయములను దెలుపునది నిఘంటువనబడును. (వేదమంత్ర ముల శబ్దములకు వ్యాఖ్యను దెలుపునది నిరుక్తము.) ఏ యే మంత్రములలో ముఖ్యముగా నే యర్థముల స్తుతిచేయబడునో యా మంత్రార్థములు. మంత్రమయ దేవతయని యెరుంగవలెను. ఏమంత్రమున కేదియర్థమో యదియే దానికిదేవత యనబడును.

మంత్రములనుజూడగానే వాని యభిప్రాయార్థముల యథార్థజ్ఞానము కలుగుటకు వీలగునట్లు మంత్రములతోబాటు దేవతయు వ్రాయబడును. ఇట్లే మనుష్యులకు ఛందోజ్ఞానము బాగుగ కలుగుటకుగాను మంత్రముల ఛందస్సుకూడ వానితోబాటు వ్రాయబడును. మరియు నే యే ఛందస్సు లే యే స్వరములతో వాద్యములందు గానముచేయ బడవలయునో తెలియుటయే ప్రయోజనముగ షడ్జాది స్వరములు నా మంత్రములతో వ్రాయబడును. గాయత్రీ ఛందస్సుగల మంత్రములు షడ్జాది స్వరములతో చూడవలెను. ఇట్లే యితరస్వరములును వ్రాయబడినవి. వానిమూలమున మనుజులకు గానవిద్యయిు బోధపడును.

సం॥ పూ. ప : వేదేష్వగ్ని వాయ్వింద్రాశ్వి సరస్వత్యాది శబ్దానాం క్రమేణ పాఠః కిమర్థఃకృతోఽస్తి ?

ఉ. ప : పూర్వాపర విద్యావిజ్ఞాపనార్థం విద్యాసంషగ్యనుంగి ప్రతి విద్యాష నుంగి బోధార్థంచేతి. తద్యథా : అగ్నిశబ్దేనేశ్వరభౌతికార్థయోర్ గ్రహణం భవతి. యథాఽనేశ్వరస్య జ్ఞానవ్యాపకత్వాదయోగుణా విజ్ఞాతవ్యా భవంతి. యథేశ్వరరచితస్య జాతికస్యాగ్నేర్ నామ శిల్పవిద్యాయా ముఖ్యహేతుత్వాత్ ప్రథమం గృహ్యతే; తథేశ్వరస్య సర్వాధారకత్వానంత బలవత్వాదిగుణా వాయుశబ్దేన ప్రకాశ్యంతే, యథాశిల్పవిద్యాయాం భౌతికాగ్నేః సహాయకారిత్వా న్మూర్తద్రవ్యాధారకత్వాత్తదనుషంగిత్వాచ్చ భౌతికస్య వాయోర్ గ్రహణం కృతమస్తి, తథైవ వాయ్వాదీనా మాధారకత్వాదీశ్వరస్యాపీతి. యథేశ్వర స్యేంద్రశబ్దేన పరమైశ్వర్యవత్వాదిగుణా విదితా భవంతి, తథా భౌతికేన వాయునా ప్యుత్తమైశ్వర్యప్రాప్తిర్ మనుష్యైఃక్రియతే. ఏతదర్థ మింద్ర శబ్దస్య గ్రహణం కృతమస్తి. అశ్విశబ్దేన శిల్పవిద్యాయాం యానచలనాది విద్యావ్యవ హారే జలాగ్ని పృథివీప్రకాశాదయో హేతవః ప్రతిహేతవశ్చ సంత్యేతదర్థ మగ్నివాయుగ్రహణానంతర మశ్వి శబ్ద ప్రయోగో వేదేషు కృతోఽస్తి.

ఏవంచ సరస్వతీశబ్దేనేశ్వరస్యానంతవిద్యావత్వ శబ్దార్థసంబంధరూప వేదోప దేష్టృత్వాదిగుణా వేదేషు ప్రకాశితా భవంతి; వాగ్ వ్యవహారాశ్చ. ఇత్యాది ప్రయోజనాయాగ్నివాయ్వింద్రాశ్వి సరస్వత్యాది శబ్దానాం గ్రహణం కృత మస్తి. ఏవమేవ సర్వత్రైవ వైదిక శబ్దార్థ వ్యవహారజ్ఞానం సర్వైర్ మనుష్యైర్ బోధ్యమస్తీతి విజ్ఞాప్యతే.

తె॥ పూ. ప: వేదములందు పలుమార్లు అగ్ని, వాయువు, ఇంద్రుడు, అశ్వి, సరస్వత్యాది శబ్దములు క్రమముగా నేల ప్రయోగింపబడినవి?

ఉ. ప: పూర్వాపర విద్యల నెరుగజేయుటకును, ఆయా విద్యలందుగల ముఖ్యాముఖ్య హేతువులను దెలుపుటకును నీశ్వరుడు అగ్ని మున్నగు శబ్దములను క్రమముగా ప్రయోగించియున్నాడు. ఉదాహరణము:— అగ్ని శబ్దమునకు ఈశ్వరుడు, భౌతికాగ్ని యను నీ రెండర్థములు గ్రహింప బడును. అగ్నిశబ్దమున కీశ్వరుడని యర్థము గ్రహించినపుడీశ్వరుని యనంత జ్ఞానము వ్యాపకత్వము మున్నగు గుణములు మనుజులకు బోధపడును. ఈ యగ్ని శబ్దమునకే పృథివ్యాది పంచభూతములందుండు ప్రత్యక్షమగు నగ్నితత్వము కూడ యర్థముగ గ్రహింపబడును. ఈయగ్నియే శిల్పవిద్యకు ముఖ్యహేతువు. అందువలన నది ప్రథమమున గ్రహింపబడినది. అట్లే యీశ్వరుని సర్వాధారకత్వము, అనంతబలము మున్నగు గుణములను దెలుపుటకు వాయుశబ్దము గ్రహింపబడినది. శిల్పవిద్యయందు అగ్ని కి సహాయకమగుచు, మూర్తద్రవ్యమును ధరించుటలో ముఖ్యహేతువు భౌతిక వాయువే. కావుననే ఋగ్వేదమున ప్రథమసూక్తమున అగ్ని శబ్దము, రెండవదానియందు వాయుశబ్దము గ్రహింపబడినవి. ఇట్లే వాయువు మున్నగువానికిని ఆధారమగుటచే నీశ్వరుడును గ్రహింపబడును. ఇంద్ర శబ్దమువలన నీశ్వరుని పరమైశ్వర్యాది గుణములనేకములు విదితములగును. అట్లే భౌతికవాయువు మూలమున యోగాభ్యాసమొనర్చి, విజ్ఞానము, శిల్పవిద్య మున్నగువానివలన మనుష్యులు ఉత్తమమగు ఐశ్వర్యమును బొందవచ్చును. అందువలన ఇంద్రశబ్దము మూడవదిగ (సూ. ౨. మం. ౪-౬) ప్రయోగింపబడినది. ఈయగ్ని, వాయువులకు సంబంధించిన విద్యల వలన మనుష్యులద్భుతములైన కళాకౌశలములకు చెందిన యుక్తుల నెరుగగలరు. తన్మూలమునవారు ఇంద్రులు-ఐశ్వర్యశాలులగుదురు. ఇట్లే అశ్వి శబ్దము మూడవసూక్తమున మొదటి మూడు మంత్రములలో గ్రహింప

బడినది. ఇయ్యది క్రమము ననుసరించి నాలుగవస్థానమున గ్రహింపబడినది. ఈ యశ్విశబ్దమువలన నీశ్వరుని యనంత క్రియాశక్తి విదితమగును. శిల్ప విద్యకు సంబంధించిన విమానాది యానములను నడుపుటకు (అశ్వినామ కములగు) జలాగ్నులు, పృథివీప్రకాశములు మున్నగు పదార్థములు ముఖ్యములగును. యంత్రములు, విమానములు, నౌకలు, శకటములు మున్నగు యానములన్నియు పూర్వముచెప్పినట్లు పృథివ్యాది పదార్థముల తోనే యేర్పడును. కావున అశ్విశబ్దము మూడవ సూక్తమున నాలుగవ స్థానమున ప్రయోగింపబడినది. అక్లే సరస్వతి అను శబ్దము పరమేశ్వరుని యనంతవాణిని బోధించును. తానిచే నీశ్వరుని యనంతవిద్య యెరుగ నగును. తన్మూలముననే యీశ్వరుడు మానవహితార్థము తన యనంత విద్యాయుక్తములగు వేదముల నుపదేశించియున్నాడు. మూడవ సూక్త మున దశమ మంత్రమునుండి యెదవస్థానమున సరస్వతీ శబ్దము పఠింపబడి నది. ఇట్టి ప్రయోజనముల నుద్దేశించియే అగ్ని వాయ్వాది శబ్దములు క్రమముగ నొకదాని తరువాత మరియొకటి ప్రయోగింపబడినవని యెరుగ వలెను. ఇక్లే వేదముల అర్థాన్తరములను గుర్తింపవలెను.

సం॥ పూ. ప: వేదానామారంభేఽగ్నివాయ్వాది శబ్దప్రయోగైః ప్రసిద్ధిర్ జాయతే. వేదేషు భౌతిక పదార్థానామేవ తత్తచ్ఛబ్దైర్ గ్రహణం భవతి. యత ఆరంభే ఖల్వీశ్వరశబ్దప్రయోగో నైవ కృతోఽస్తి?

ఉ. ప: 'వాఖ్యానతో విశేషప్రతిపత్తిర్ నహి సందేహాదలక్షణమ్' ఇతి న్యాయేన మహాభాష్యకారేణ పతంజలి మహామునినా (లఙ్) ఇతి సూత్ర వ్యాఖ్యానోక్త న్యాయేన సర్వసందేహానివృత్తిర్ భవతీతి.

పూ. ప: కుతః?

ఉ. ప: వేదవేదాంగోపాంగ బ్రాహ్మణగ్రంథేష్వగ్నిశబ్దే నేశ్వరభౌతికార్థ యోర్ వ్యాఖ్యానస్య విద్యమానత్వాత్. తథేశ్వరశబ్దప్రయోగేణాపి వ్యాఖ్యానేన వినా సర్వథా సందేహానివృత్తిర్ నభవతి. ఈశ్వరశబ్దేన పరమాత్మా గృహతే. తథా సామర్థ్యతతో రాజ్ఞః కస్యచిన్మనుష్యస్యాపీశ్వర ఇతి నామాస్తి. తయోర్ మధ్యాత్ కస్యగ్రహణం కర్తవ్యమితి శంకాయాం వ్యాఖ్యానత ఏవ సందే హానివృత్తిర్ భవత్యత్రేశ్వరనామ్నా పరమాత్మనో గ్రహణమత్ర రాజాది మనుష్యస్యేతి. ఏవ మత్రాప్యగ్నినామ్నా భయార్థగ్రహణే నైవకశ్చిద్దోషో భవతీతి. అన్యథా కోటిభిః శ్లోకైస్సహస్రైర్ గ్రంథైరపి, విద్యా-లేఖపూర్తి

రత్యంతాసంభవా స్తి. అతః కారణా దగ్నా ది శబ్దైర్ వ్యావహారిక పార మార్థికయోర్ విద్యయోర్ గ్రహణం స్వల్పాక్షరై ః స్వల్పగ్రంథైశ్చ భవతీతి మత్వేశ్వరేణాగ్న్యాది శబ్దప్రయోగాః కృతాః. యతోఽల్పకాలేన పఠన పాఠన వ్యవహారేణాల్పపరిశ్రమేణై వ మనుష్యాణాం సర్వావిద్యా విదితా భవేయురితి. పరమఋణీకః పరమేశ్వరః సుగమశబ్దైస్సర్వవిద్యోద్దేశా నుపదిష్టవా నితి విజ్ఞేయమ్. తథాచ యేఽగ్న్యాదయః శబ్దార్థాః సంసారే ప్రసిద్ధాః సంత్యేతైః సర్వైరీశ్వర ప్రకాశః క్రియతే.

పూ. ప: కుతః

ఉ. ప: ఈశ్వరోఽస్తీతి సర్వే దృష్టాంతా జ్ఞాపయంతీతిబోధ్యమ్. ఏవం చతుర్వేదస్థవిద్యానాం మధ్యాత్ కాశ్చిద్విద్యా అత్ర భూమికాయాం సంక్షేపతో లిఖితా. ఇతోఽగ్రే మంత్రభాష్యం విధాస్యతే. తత్రయస్మిన్ యస్మిన్ మంత్రే యాయా విద్యోపదిష్టా స్తి, సాసా తస్య తస్య మంత్రస్య వాఖ్యానావసరే యథావత్ ప్రకాశయిష్యతే.

తె॥ పూ. ప: లోకమున నిప్పు, గాలి మున్నగు వస్తువులు అగ్ని వాయువు మున్నగు శబ్దము కర్థములుగా గ్రహింపబడుట ప్రసిద్ధము. కావున వేదము లందలి అగ్ని వాయ్వాది శబ్దములచే నవియే గ్రహింపబడవలెను. కావుననే ఆ శబ్దములచే లౌకికములగు నగ్ని వాయ్వాది పదార్థములే మానవులచే గ్రహింపబడినవి. అట్లు కాని పక్షమున నెక్కడ నే శబ్దము ప్రయోగింప వలెనో అక్కడ నా శబ్దమే ప్రయోగించిన దానినే గ్రహించుటకు వీలుం డెడిది. భ్రమయు గలుగకుండెడిది. లేక, ఆరంభమున నగ్ని వాయ్వాది శబ్దములను బ్రయోగింపక యీశ్వర పరమేశ్వరా ది శబ్దములే ప్రయోగించి యుండినను బాగుండెడిది.

ఉ. ప: అట్లు ప్రయోగించియున్నను భ్రమ కలుగవచ్చును. కాని, వ్యాఖ్యానముల మూలమున మంత్రములలోని ప్రతి పదమునకు నర్థము వివరించిన పిదప సందేహముకాని, భ్రమకాని యుండనేరదు.

పూ. ప: అది యెట్లు?

ఉ. ప: వేదాంగములయిన శిక్ష, కల్పము మున్నగు గ్రంథములు వేద మంత్రముల యర్థములను సందేహము కలుగని విధమున వివరించును. అగ్ని శబ్దము స్థానమున నీశ్వర శబ్దమును బ్రయోగించినను వ్యాఖ్యాన సహాయము

లేక సందేహనివృత్తి కలుగదు. కారణమేమన: ఈశ్వరుడను పదమునకు నుత్తమ సామర్థ్యముగల రాజు మున్నగు పురుషులనియు నర్థము చెప్ప వచ్చును. ఇంతేకాక 'ఈశ్వరుడు' అను పద మొకనికి నామముకూడ కావచ్చును. మరియును నన్నిచోట్లలోను నేకార్థము నిచ్చు పదములే వాడిన పక్షమున వేదముల పరిమాణమునకు మేరయుండక పోయెడిది. ఎన్నివందల కోట్ల మంత్రములలో సర్వవిద్యలు బోధింప నయ్యెడివో చెప్ప జాలము. అప్పుడు వేదముల పఠన పాఠనములు మానవులకు సాధ్యము కాకుండెడివి. కావుననే యీశ్వరుడు అగ్ని వాయ్వాది పదముల నుప యోగించి వేదాధ్యయనాధ్యాపనములు సుగమములగు నట్లనుగ్రహించి యున్నాడు; వ్యావహారిక పారమార్థిక విద్యల వేదములందు ప్రకటించి యున్నాడు. మనుజులు స్వల్పకాలముననే వేదము మూలమున మూల విద్యలనెరుంగ నవకాశము కల్పించినాడు. ఈశ్వరు డగ్న్యాది సులభపద ముల మూలమున నుపదేశించుట కివియె ముఖ్య కారణములు. లోకమున నగ్న్యాది శబ్దములకు ప్రసిద్ధములగు నర్థముల మూలమునను నీశ్వరుడు గ్రహింపబడును.

ప్రూ. ప: అది యెందులకు?

ఉ. ప: అందువలన లౌకిక వస్తువులన్నియు పరమేశ్వరుని తెలిసికొను టకును, తెలుపుటకును దృష్టాంతములుగ నుపయోగించును. ఇట్లు నాలుగు వేదములందును గల విద్యలలో కొన్నింటి నీ వేదభాష్య భూమికయందు సంక్షేపముగ వ్రాసియున్నాము. మిగిలిన విద్యలు మంత్రభాష్యమున నా యా మంత్రార్థములను వివరించునెడల వ్రాయుదుము - వివరింతుము.

ప్రశ్నోత్తర విషయము సంక్షేపముగ సమాప్తము.

నిరుక్తే వైదిక శబ్దానాం విశేష నియమాః

—****—

సం॥ అథ నిరుక్తకారః సంక్షేపతో వైదికశబ్దానాం విశేషనియమా నాహ:

తా స్త్రివిధా ఖుచః:- పరోక్షకృతాః, ప్రత్యక్షకృతాః, ఆధ్యాత్మిక్యశ్చ. తత్ర పరోక్షకృతాః సర్వాభిర్నామవిభక్తిభిర్ యుజ్యంతే; ప్రథమపురుషైశ్చాఖ్యాతస్య. అథ ప్రత్యక్షకృతా మధ్యమ పురుషయోగా స్త్వమితి చైతేన సర్వనామ్నా. అథాపి ప్రత్యక్షకృతాః స్తోతారో భవంతి, పరోక్షకృతాని స్తోత వ్యాని. అథాధ్యాత్మిక్య ఉత్తమ పురుషయోగా అహమితి చైతేన సర్వనామ్నా.

నిరు. అ. ౭. ఖం ౧-౨.

అయం నియమః వేదేషు సర్వత్ర సంగచ్ఛతే. తద్యథా: సర్వే మంత్రా స్త్రివిధానా మర్థానాం వాచకా భవంతి. కేచిత్ పరోక్షాణాం, కేచిత్ ప్రత్యక్షాణాం, కేచి దధ్యాత్మం వక్తుమర్హాః. తత్రాద్యేషు ప్రథమపురుషస్య ప్రయోగా భవంతి; అపరేషు మధ్యమస్య, తృతీయే షూత్తమపురుషస్య చ. తత్ర మధ్యమ పురుషప్రయోగార్థా ద్వౌ భేదౌ స్తః. యత్రార్థాః ప్రత్యక్షాఃసన్తి, తత్ర మధ్యమ పురుషప్రయోగా భవంతి. యత్రచ స్తోతవ్యా అర్థాః పరోక్షాః, స్తోతారశ్చఖలు ప్రత్యక్ష స్తత్రాపి మధ్యమ పురుషప్రయోగో భవతీతి. అస్యాయ మభిప్రాయః - వ్యాకరణరీత్యా ప్రథమ మధ్యమో త్తమ పురుషాః క్రమేణ భవంతీతి. తత్ర జడపదార్థేషు ప్రథమ పురుషఏవ, చేతనేషు మధ్యమోత్తమౌచ. అయం లౌకిక వైదిక శబ్దయోః సార్వత్రికో నియమః. పరంతు వైదిక వ్యవహారే జడేపి ప్రత్యక్షే మధ్యమ పురుషప్రయోగాః సంతి. తత్రేదం బోధ్యం, జడానాం పదార్థానా ముపకారార్థం ప్రత్యక్షకరణమాత్రమేవ ప్రయోజన మితి.

ఇమం నియమ మబుద్ధ్వా వేదభాష్యకారైః సాయణాచార్యాదిభి స్తదను సారతయా స్వదేశభాషయాఽనువాదకారకైర్ యూరోపాఖ్య దేశనివాస్యాది భిర్ మనుష్యైర్ వేదేషు జడపదార్థానాం పూజాఽస్తీతి వేదార్థోఽన్యథైవ వర్ణితః.

తె॥ వేదములోని ప్రయోగములకు సంబంధించిన విశేషనియమములనుగురించి సంక్షేపముగనిట వ్రాయుదుము. నిరుక్తకారాదులు చెప్పిన నియమములు వేదములందలి సర్వప్రయోగములలోను బాగుగ వర్తించును.

(తాస్త్రివిధా ఋచః) వేదములలోని మంత్రములన్నియు మూడు రకముల యర్థములను దెలుపును. ౧. పరోక్షములు - అదృశ్యార్థములు, ౨. ప్రత్యక్షములు - దృశ్యార్థములు. ౩. అధ్యాత్మములు — జ్ఞాన గోచర ములగు నాత్మ పరమాత్మలు. అందు పరోక్షార్థములను దెలుపు మంత్రము లలో ప్రథమ పురుష పదములు-అది, వాడు మున్నగునవి ప్రయోగింప బడును. వాని క్రియలు — 'ఉన్నది, ఉన్నాడు, భుజించుచున్నాడు. వండుచున్నాడు' అని యుండును. ఇట్లే ప్రత్యక్షములగు నర్థములను దెలుపు మంత్రములలో 'నీవు, మీరు' అను మధ్యమ పురుష పదము లుండును. వాని క్రియలు, 'ఉన్నావు, ఉన్నారు. చేయుచున్నావు. వండుచున్నావు' అని యుండును. ఇక, అధ్యాత్మములగు నర్థములను దెలుపు మంత్రములలో నుత్తమ పురుష పదములు — 'నేను, మేము. మున్నగునవి చూడనగును. వాని క్రియలు — 'ఉన్నాను, ఉన్నాము, వండుచున్నాను, చేయుచున్నాను.' అని యుండును.

అట్లే స్తుతింపదగు పదార్థము పరోక్షమై స్తుతిచేయునది ప్రత్యక్షమగు నెడలను మధ్యమ పురుష ప్రయోగముండును. వ్యాకరణము ననుసరించి లోక వ్యవహారమున ప్రథమ మధ్యమోత్తమ పురుష పదములు వాని వాని స్థానములందు ప్రయోగింపబడును -- జడ పదార్థములను దెలుపుటకు ప్రథమ పురుష పదములు, చేతనములను దెలుపుటకు మధ్యమోత్తమ పురుష పదములు ప్రయోగింపబడునని భావము. ఇయ్యది లౌకిక, వైదిక భాషలలోనుండు సాధారణ నియమము. కాని వైదిక ప్రయోగములలో నొకింత విశేషమున్నది. — జడ పదార్థములుకూడ ప్రత్యక్షము లైనపుడు నిరుక్తకారుడు చెప్పిన విధముగ నటను మధ్యమ పురుష ప్రయోగము చేయబడును. దీనింబట్టి, యీశ్వరుడు లౌకిక జడ పదార్థములను ప్రత్యక్ష మొనర్చి వానితో ననేక ప్రయోజనములను, ఉపకారములను మాత్రము బొందవలెనని తెలిపినట్లు గ్రహింపవలెను. జడ పదార్థములు జీవుల యుప కారార్థమేకాని, మరి యొండు ప్రయోజనముకొఱకు లేదని భావము.

ఈ నియమమును నెరుంగక సాయణాచార్యాది వేదభాష్య కర్తలు, వారి ననుసరించిన యిరోపాదేశవాసులైన విద్వాంసులు వేదార్థములను విపరీత మొనర్చియున్నారు. ఇయ్యది వారొనర్చిన పొరపాటు. అందువలననే వారు వేదములందు జడపదార్థముల పూజ, ఉపాసనాదులున్న వనివ్రాసియున్నారు. వాస్తవమున వేదములందు జడపూజ మచ్చునకైనను కానరాదు.

నిరుక్తమున జెప్పబడిన వైదిక శబ్దముల విశేష నియమము సమాప్తము.

అథ స్వరవ్యవస్థా విషయః

—※※※—

సం॥ అథ వేదార్థోపయోగితయా సంక్షేపతః స్వరాణాం వ్యవస్థా లిఖ్యతే.

తే స్వరా ద్వివిధాః; ఉదాత్తషడ్జాదిభేదాత్ సప్తసప్తైవ సంతి. తత్రో దాత్తాదీనాం లక్షణాని వ్యాకరణ మహాభాష్యకార పతంజలిప్రదర్శితాని లిఖ్యంతే.

"స్వయం రాజంత ఇతి స్వరాః. ఆయామో దారుణ్య మణుతా స్వన్యే త్యుచ్చైఃకరాణి (ఉదాత్తవిధాయకానీతి యావత్) శబ్దస్య. అన్వవసర్గో మార్దవమురుతా, స్వన్యేతి నీచైఃకరాణి (అనుదాత్తవిధాయకానీతియావత్) శబ్దస్య. అన్వవసర్గో గాత్రాణాం శిథిలతా, మార్దవం స్వరస్యమృదుతా స్నిగ్ధతా. ఉరుతా - స్వస్య మహత్తా కంఠస్యేతి నీచైఃకరాణి శబ్దస్య. త్రైస్వర్యేణాధీ మహే, త్రిప్రకారైరజ్ఝి రథీమహే, కైశ్చిదుదాత్తగుణైః, కైశ్చిదను దాత్తగుణైః. తద్యథా; శుక్లగుణః శుక్లః, కృష్ణగుణః కృష్ణః, య ఇదానీ ముభయగుణః, స తృతీయా మాఖ్యాం లభతే. కల్మాష ఇతివా సారంగ ఇతివా. ఏవమిహాపి ఉదాత్త ఉదాత్తగుణః, అనుదాత్తోఽనుదాత్తగుణః, య ఇదానీ ముభయగుణః, స తృతీయా మాఖ్యాం లభతే స్వరిత ఇతి. తే ఏతే తంత్రేతర నిర్దేశే (అతిశయార్థద్యోతకే తరప్ ప్రత్యయస్యనిర్దేశే) సప్తస్వరా భవంతి. ఉదాత్తః, ఉదాత్తతరః, అనుదాత్తః, అనుదాత్తతరః, స్వరితః, స్వరితే యః ఉదాత్తః సోఽన్యేన విశిష్టః, ఏకశ్రుతిః సప్తమః. అ. ౧ పా. ౨. ఉచ్చైరుదాత్త ఇత్యాద్యుపరి.

తథాషడ్జాదయః సప్త. (స్వరాః)

"షడ్జ, ఋషభ, గాంధార, మధ్యమ, పంచమ, ధైవత, నిషాదాః" ౧

పింగలసూత్రే అ. ౩ సూ. ౬౪.

ఏషాం లక్షణవ్యవస్థా గాంధర్వవేదప్రసిద్ధా గ్రాహ్యా.
అత్రతు గ్రంథభూయస్త్వభియా లేఖితుమశక్యా.

తె॥ వేదార్థముల యుపయోగ నిమిత్తము స్వరవ్యవస్థ నిట సంక్షేపముగ చెప్పు చున్నాము.

స్వరములు - ఉదాత్తము, షడ్జము మున్నగు భేదములతో పదునాలుగు విధములు. ఉదాత్తాదులు ఏడు ; షడ్జాదులేడు. వానిలో మహాభాష్యకారుడైన పతంజలి మహాముని ఉదాత్తాది స్వరలక్షణముల నిట్లు వ్రాసియున్నాడు. (స్వయం రాజంత) తనకు తానే-ఇతరసహాయము లేకయే ప్రకాశించునది స్వరమనబడును. (ఆయామః) అంగముల నడ్డగించుట-; (దారుణ్యం)వాణినిరూక్షముచేయు-ఉచ్చస్వనముతో బలుకుట; (అణుతా) కంఠమునుగూడ కొంచెమడ్డగించుట; ఈ యత్నములన్నియు శబ్దమునుదాత్తమొనరించును. ఈనియమముల ననుసరించియే యుదాత్త స్వరము పలుకబడును. (అన్వవసర్గము) గాత్రమును శిథిలముచేయుట ; (మార్దవం) స్వరకోమలత ; (ఉరుతా) కంఠమును విపులమొనర్చుట ; ఈ యత్నములన్నియు శబ్దము ననుదాత్తము చేయును. (త్రైస్వరేణ) మనమెల్లరము ముప్విధములగు స్వరములతో పఠింతుము. కొన్ని యెడల ఉదాత్త స్వరముతోను, మరికొన్ని యెడల ననుదాత్త స్వరముతోను, ఇంక కొన్ని తావులలో (ఉదాత్తా నుదాత్త) స్వరిత స్వరముతోను పఠించుచుందుము; అక్షరముల, నుచ్చరింతుము. శ్వేతవర్ణము, కృష్ణవర్ణము, వేరువేరుగ నుండును. ఈరెండు రంగులు కలిసిన మూడవరంగు ఏర్పడును. అది నీల వర్ణము కావచ్చును. అట్లే, శబ్దోచ్చారణమున నుదాత్తము, అనుదాత్తము వేరు వేరు గుణములు. ఈ రెండుగుణములుకలిసి స్వరితగుణమగును. అధికార్థమును దెలుపు (తరప్) ప్రత్యయముతోగూడి యీ ఉదాత్తాది స్వరములు సప్త (ఏడు) స్వరములగును. ౧. ఉదాత్తము. ౨. ఉదాత్తతరము. ౩. అనుదాత్తము. ౪. అనుదాత్తతరము. ౫. స్వరితమ్ము. ౬. స్వరితోదాత్తము ౭. ఏకశ్రుతి-సమానస్వరము. పైనజూపిన విధమున నీయేడు స్వరములు సరిగ తెలిసికొనవలెను.

ఇక, షడ్జాదిస్వరములు. గాన విద్యయం దీ స్వరములుపయుక్తములు (స్వరాఃషడ్జ ఋషభ...) ౧. షడ్జము. ౨. ఋషభము, ౩. గాంధారము. ౪. మధ్యమము. ౫. పంచమము. ౬. ధైవతము. ౭. నిషాదము. వీని లక్షణములు వ్యవస్థాయుక్తముగ గంధర్వవేదము — గానవిద్యయందు జూడనగును. ఇట గ్రంథవిస్తరభీతితో వ్రాయుటలేదు.

స్వరవ్యవస్థావిషయము సమాప్తము.

వైదిక లౌకిక శబ్దసామాన్య విశేష నియమాః

వ్యాకరణ విషయః

సం॥ అథాత్ర చతుర్షు వేదేషు వ్యాకరణస్య యే సామాన్యతో నియమాః సంతి; త ఇదానీం ప్రదర్శ్యంతే. తద్యథా :–

"వృద్ధిరాదైచ్" ౧ అష్టా. ౧-౧-౧.

ఉభయ సంజ్ఞాన్యపి ఛందాంసి దృశ్యంతే; తద్యథా: ససుష్టుభా సముక్వతా గణేన, పదత్వాత్ కుత్వం భత్వాజ్ఝశ్త్వం న భవతి; ఇతి భాష్య వచనమ్. అనేనైకస్మిన్ శబ్దే భపదసంజ్ఞాకార్యద్వయం వేదేష్వేవ, నాన్యత్ర.

"స్థానివదాదేశోఽనల్విధౌ" ౨ అష్టా ౧-౧-౫౬.

ప్రాతి పదిక నిర్దేశా శ్చార్థ తంత్రా భవంతి, కాశ్చిత్ ప్రాధాన్యేన విభక్తి మాశ్రయంతి; యాంయాం విభక్తి మాశ్రయితుం బుద్ధిరుపజాయతే సా సా ఆశ్రయితవ్యా" ఇతి భాష్యమ్. అనే నార్థ ప్రాధాన్యం భవతి; నవిభక్తేరితి బోధ్యమ్.

"నవేతి విభాషా" ౩ అష్టా. ౧-౧-౪౪.

అర్థగత్యర్థః శబ్దప్రయోగః; ఇతి భాష్యసూత్రమ్. లౌకిక వైదికేషు శబ్దేషు సార్వత్రికః సమానోఽయం నియమః.

"అర్థవ దధాతు రప్రత్యయః ప్రాతిపదికమ్" ౪ అష్టా. ౧-౨-౪౫.

బహవోహి శబ్దా ఏకార్థా భవంతి. తద్యథా ఇంద్రః, శక్రః, పురుహూతః పురందరః, కందుః, కోష్ఠః, కుసూలః – ఇతి. ఏకశ్చ శబ్దో బహ్వర్థః. తద్యథా; అక్షిః, పాదాః, మాషాః. సార్వత్రికోఽయ మపి నియమః.

యథా అగ్న్యాదయః శబ్దా వేదేషు బహ్వర్థవాచకా స్తథైవ బహవ ఏకార్థాశ్చ.

"తే ప్రాగ్ధాతోః" ౫ అష్టా. ౧౪౯-౮౦.

"ఛందసి పరవ్యవహిత పచనం చ" ఆయాత ముపనిష్కృతమ్. ఉప ప్రయోభిరాగతమ్. అనేన వార్తికేన గత్యుపసర్గ సంజ్ఞికాః శబ్దాః క్రియా యాః పరే పూర్వే దూరే వ్యవహితాశ్చ భవంతి.

తె॥ నా లుగు వేదములందును గల వ్యాకరణమునకు జెందిన సామాన్య విశేష నియమములు.

(ఉభయ...) వేదములందొకే శబ్దమునకు 'భ, పద' సంజ్ఞలుండును, ఉదా:— (ఋక్వతా) అను నీ శబ్దమున పదసంజ్ఞయుండుటవలన చకార స్థానమున కకారము వచ్చినది. మరియు 'భ' సంజ్ఞవలన కకార స్థానమున గకారము రాలేదు. ౧

(ప్రాతిపదిక...)వేదములందుగల శబ్దము లే విభక్తితో గూడియుండునో యా విభక్తికి సరియైన యర్థమే చెప్పవలెనను నియమములేదు. శాస్త్ర మూలకమగు యుక్తి ప్రమాణముల కనుకూలమగునట్లు ఏ విభక్తి నాశ్ర యించి యర్థముచెప్పిన సముచితమగునో యా విభక్తితో నా పదమున కర్థము చెప్పవలెను. కారణమేమన: ౩

(అర్థగత్యర్థః...) వేదాది శాస్త్రములందు జేయబడు శబ్దప్రయోగ ములు వాని యర్థములను సరిగా తెలిసికొని వానివలన లాభము నొందు టకే చేయబడినవి. వానివలనను అనర్థములే సిద్ధించునెడల నవి శాస్త్ర ములుగ నేల అంగీకరింపబడును? కావున నీ నియమము లోక వేదములలో నుభయత్ర సమముగ వర్తించును. ౩-౧

(బహ్వోహి) ఇక మూడవ నియమమేమన: లౌకిక వైదిక భాషలందు అనేక పదము లొకే యర్థమును దెలుపును, అట్లే యొక శబ్దమనేకార్థము లను బోధించును. ఉదా: అగ్ని, వాయువు, ఇంద్రుడు, శక్రుడు, మున్నగు ననేక శబ్దములు ఈశ్వరుడను నొక యర్థమునకు వాచకములు. ఆ శబ్దములే లౌకికములగు నిప్పు, గాలి, మున్నగు నర్థములనుగూడ దెలుపును. కావున నొకే శబ్దమనేకార్థములకును వాచకమగుచున్నది. ౪

(ఛందసి...) వ్యాకరణమునందు, గతి, ఉపసర్గమునను సంజ్ఞగల పద ములు వేదములలో క్రియాపదమునకు పూర్వమునను, పరమునను, అనేక పదముల యనంతరమున-దూరమునను (వ్యవధానమునందు) వచ్చును.

ఉదా:- (' ఉప ప్రయోభిరాగతమ్ ') ఇట 'ఆగతమ్' క్రియాపదము. 'ఉప' ఉపసర్గ. ఈ రెండు పదములకుమధ్య 'ప్రయోభిః' అను పదము వ్యవధానముగ నున్నది. అనగా - ఉపసర్గ సంజ్ఞగల 'ఉప' పదము క్రియా పదమునకు దూరమున ప్రయోగింపబడినది.

(ఆయాతముప) అను నీ స్థలమున, 'ఉప' 'ఆయాతమ్' అను క్రియా పదమునకు తరువాత ప్రయోగింపబడినది. అర్థము చెప్పునపుడు ఉపసర్గ క్రియకు పూర్వమున నన్వయించి చెప్పబడును. లౌకిక భాషయందు, ఉప సర్గ సంజ్ఞకల పద మెల్లపుడు క్రియాపదమునకు పూర్వమునసే ప్రయో గింపబడును. ఇది విశేషము. ౪

సం॥ "చతుర్థ్యర్థే బహులం ఛందసి" ౬ అష్టా. ౨-౩-౬౨.

షష్ఠ్యర్థే చతుర్థీ వక్తవ్యా, యా ఖర్వేణపిబతి, తస్మై ఖర్వోజాయతే. త్రిరోరాత్రీరితి. తస్యా ఇతిప్రాప్తే. ఏవమన్యత్రాపి. అనేన చతుర్థ్యర్థే షష్ఠీ. షష్ఠ్యర్థే చతుర్థీ ద్వే ఏవ భవతః. మహాభాష్యకారేణ ఛందోవన్ మత్వా బ్రాహ్మణానా ముదాహరణాని ప్రయుక్తాని. అన్యథా బ్రాహ్మణగ్రంథస్య ప్రకృతత్వా ఛ్ఛందోగ్రహణ మనర్థకం స్యాత్.

"బహులం ఛందసి" ౭ అష్టా. ౩-౪-౭౯.

అనేన 'అద్' ధాతోః స్థానే ఘస్య ఆదేశో బహులం భవతి:— ఘస్తా న్నూనమ్. సగ్ధిశ్చమే. అత్తామద్య మధ్యతో మేద ఉద్ధృతమ్. ఇత్యా ద్యుదాహరణం జ్ఞేయమ్.

"బహులం ఛందసి" ౮ అష్టా. ౩-౪-౩౬.

వేదవిషయే శపో బహులం లుగ్భవతి. వృత్రం హనతి. అహిః శయతే. అన్యేభ్యశ్చ భవతి. త్రాధ్వం నో దేవాః.

"బహులం ఛందసి" ౯ అష్టా. ౩-౪-౭౬.

వేదేషు శపః స్థానే శ్లుర్ బహులం భవతి. దాతిప్రియాణి, ధాతిప్రియాణి. అన్యేభ్యశ్చ భవతి. పూర్ణా వివష్టి, జినిమా వివక్తి ఇత్యాదీన్యుదాహరణాని సంతీతి బోధ్యమ్.

తె॥ (యోఖర్వేణ) ఇత్యాది పాఠములనుబట్టి, వేదములందు షష్ఠీవిభక్తి స్థానమున చతుర్థీవిభక్తియు, చతుర్థీస్థానమున షష్ఠీవిభక్తియు, నగునని తెలియును. లౌకికభాష యందట్లుకాదు. "తస్మైస్వాహర్వో జాయతే" అనునీ వాక్యముయందు "తస్మై" అను నీపదము చతుర్థ్యంతము. ఇట 'తస్యాః' అని షష్ఠీవిభక్తి రావలసియుండెను. ఈ యుదాహరణము బ్రాహ్మణ గ్రంథమునుండి తీసికొనబడినది. దీనింబట్టి మహాభాష్యకారుడు బ్రాహ్మణములనుగూడ వేదములకు తుల్యముగా నంగీకరించినట్లు బోధపడుచున్నది. వేదములందువలెనే బ్రాహ్మణ గ్రంథములందును వ్యాకరణ కార్యములు జరుగునని మహర్షి యభిప్రాయము. లేకున్న (ద్వితీయా బ్రాహ్మణే) అను పూర్వ సూత్రమునుండి (చతుర్థ్యర్థే బహులం ఛందసి) అను సూత్రమున బ్రాహ్మణ శబ్దము అనువృత్తమగుచుండగా 'ఛందసి' అను శబ్దమును గ్రహించుట వ్యర్థమగును. ౬

(బహులం) ఈ సూత్రము ననుసరించి 'అద్' ధాతువు స్థానమున 'ఘస్లృ' ఆదేశము బహుధా - ఎక్కువగానగును. ఉదా:- ఘస్తాత్. సగ్ధిః మున్నగునవి. ౭

(బహులం) వేదమునందు శప్ ప్రత్యయ మెక్కువగా (బహులం) లోపించును; కొన్ని యెడల కాదు కూడ. ఉదా: 'వృత్రం హనతి' ఇట 'హన్తి' అని 'శప్' లోపించవలసియుండెను. కాని, కాలేదు. (బ్రాహ్వ్యః) ఇట బ్రహ్ దాతువునకు పరమునవచ్చిన 'శప్' లోపింపరాదు. కాని లోపించినది. మహాభాష్యకారుని మతము ననుసరించి "శప్" లోపింప జేసిన 'శ్యన్' ఆది ఆదేశము చేయబడును. 'శప్' సామాన్యమగుటవలన నన్ని ధాతువులకును పరమున వచ్చును. 'శప్' లోపించినపుడు 'శ్యన్' ఆదులు ప్రాప్తములే కావు. ఇచ్లే 'శ్లు' విషయమునను నెరుగవలెను. ౮

(బహులం...) వేదమున 'శప్' స్థానమున 'శ్లు' (లోపము) ఎక్కువగా (బహులం) అగును. — ఉక్తమునకు పరమున కాకపోవచ్చును. అనుక్తమునకు పరమున కావచ్చునుకూడ. ఉదా:- 'విపష్టి' ఇట ప్రాప్తము కాదు. అయినను అయినది. ౯

సం॥ "సిప్ బహులం ఛందసి లేటి" ౧౦ అష్టా. ౩-౧-౩౪.

సిప్ బహులం ఛందసి ణిద్వక్తవ్యః. సవితా ధర్మ సావిషత్. ప్రణ ఆయూంషి తారిషత్. ఆయం లేటి విశిష్టో నియమః

"ఛందసి శాయజపిః" ౧౧ అష్టా. ౩-౧-౮౪.

శాయచ్ఛందసి సర్వత్రేతి వక్తవ్యమ్. క్వ? సర్వత్ర హ్లౌ చాహ్లౌచ. కిం ప్రయోజనమ్? మహీ: అస్క-భాయత్. యో అస్క-భాయత్. ఉద్గ భాయత్. ఉన్మథాయతేత్యర్థమ్. అయం లోటి మధ్యమ పురుషస్యైకవచనే పరస్మైపదే విశిష్టో వియమః.

"వ్యత్యయో బహులమ్" ౧౨ అష్టా. ౩-౧-౮౫.

"సుప్తి జుపగ్రహ లింగ నరాణాం కాలహలచ్ స్వరకర్తృయజాంచ.
వ్యత్యయ మిచ్ఛతి శాస్త్రకృదేషాం సోపిచ సిద్ధ్యతి బాహులకేన" ౧

వ్యత్యయో భవతి స్యాదీనామితి. అనేన వికరణ వ్యత్యయః - సుపాం వ్యత్యయః. తిజాం వ్యత్యయః. వర్ణవ్యత్యయః. లింగవ్యత్యయః. పురుష వ్యత్యయః. కాలవ్యత్యయః ఆత్మనేపదవ్యత్యయః. పరస్మైపద వ్యత్యయః స్వరవ్యత్యయః. కర్తృవ్యత్యయః యజ్ వ్యత్యయశ్చ.

ఏషాంక్రమే ఙోదాహరణాని - యుక్తా మాతాసీ ద్ధురి దక్షిణాయాః; దక్షిణాయా మితిప్రాప్తే. చషాలం యే అశ్వయూపాయ తక్షతి; తక్షంతీతి ప్రాప్తే. త్రిష్టుభోజః శుచిత ముగ్ర వీరమ్; శుచిత మితి ప్రాప్తే. మధో స్తృప్తా ఇవాసతే; మధున ఇతి ప్రాప్తే. అధా స వీరైర్ దశభిర్ వియూ యాః; వియూయాద్ ఇతిప్రాప్తే. శ్వోఽగ్నీనాధాస్యమానేన; శ్వ: సోమేన యక్ష్యమాణేన; అధాతా యష్టేతి ప్రాప్తే. బ్రహ్మచారిణ మిచ్ఛతే; ఇచ్ఛతీతి ప్రాప్తే.

ప్రతీపమన్య ఊర్మిర్ యుద్ధ్యతి; యుధ్యతఇతి ప్రాప్తే. అధాతా యష్టేతి, లుట్ ప్రథమ పురుషస్యైకవచనే ప్రయోగో, వ్యత్యయోభవతి. స్యాదీనామిత్య స్యోదాహరణం, తాసి ప్రాప్తే స్యో విహితః.

"బహులంఛదసి" ౧౩ అష్టా. ౩-౩-౮౮.

అనేన క్విప్ ప్రత్యయో వేదేషు బహులం విధీయతే. మాతృహా. మాతృ ఘాతః. ఇత్యాదీని

"ఛందసి లిట్" ౧౪ అష్టా ౩-౩-౯౦.

వేదేషు సామాన్య-భూతే లిట్ విధీయతే. అహం ద్యావా పృథివీ అతతాన

"లిటః కానజ్వా" ౧౫ అష్టా. ౩-౪-౧౦౬.

వేదవిషయే లిటఃస్థానే కానజాదేశో వా భవతి. అగ్నిం చిక్యానః. అహం సూర్యముభయతో దదర్శ. ప్రకృతేఽపి లిటి పునర్ గ్రహణాత్ పరోక్షార్థ స్యాపి గ్రహణం భవతి.

"క్వసుశ్చ" ౧౬ అష్టా. ౩-౪-౧౦౭.

వేదే లిటః స్థానే క్వసురాదేశో వా భవతి. పపివాన్ జగ్మివాన్. నచ భవతి-అహంసూర్య ముభయతో దదర్శ.

"క్యాచ్ఛందసి" ౧౭ అష్టా. ౩-౪-౧౩౦.

క్యప్ ప్రత్యయాంతా ద్ధాతోశ్ఛందసి విషయే. తచ్ఛీలాదిషు కర్తృషు ఉకారప్రత్యయోభవతి. మిత్రయుః. సంస్వేదయుః. సుస్నయుః. నిరను బంధకగ్రహణే సానుబంధక స్యాపి గ్రహణం భవతీత్యనయా పరిభాషయా క్యచ్ క్యఙ్ క్యషాం సామాన్యేన గ్రహణంభవతి.

తె॥ (సిబ్బహులం...) లేట్ లకారమున వచ్చు సిప్ ప్రత్యయము వేదమునందు బహుళముగ (అధికముగ) ణిత్ సంజ్ఞకలదియగును. అందువలన వృద్ధి మున్నగుకార్యములగును.

ఉదా :- సావిషత్ తారిషత్. ఇతి 'సిప్' ను 'ణిత్' గా నంగీకరించి వృద్ధిచేయబడినది. ఆయ్యది వేదమున లేట్ లకారమునకు సంబంధించిన విశేష నియమము ౧౦

(శాయచ్ఛందసి...) వేదమున 'హి' ప్రత్యయము పరమున శ్నా ప్రత్యయస్థానమున విధింపబడు 'శాయచ్' 'హి' పరమున లేనపుడును విధింపబడును. ఉదా: అస్క-ఖాయత్ మున్నగునవి. ౧౧

(వ్యత్యయో...) వేదమున గలుగు వ్యత్యయము (విపరీతత) పదునొ కండు రకములుగ మహాభాష్యకారుడు పతంజలి వర్ణించి యున్నాడు. ౧. ఘప్. - ౨. ఘిఙ్. ౩. ఉపగ్రహ = ఆత్మనేపదము, పరస్మైపదము ౪. లింగము=పుంలింగము-స్త్రీలింగము-నపుంసకలింగము. ౫ నర=పురుష-ప్రథమ. మధ్యమ, ఉత్తమపురుషలు. ౬. కాలము = భూతభవిష్యద్వర్త మానములు ౭. హల్ =వ్యంజనము. ౮. అచ్-స్వరములు ౯. స్వర =

ఉదాత్తాదిస్వరములు. ౧౦. కర్తృ=కారకములు అందు కృత్తద్ధిత ప్రత్యయములు గ్రహింపబడును. ౧౧. యజ్-ఇది ప్రత్యాహారము. పాణినిసూత్రములలో ౩-౧-౨౨ మొదలు ౩-౧-౮౬ వరకుగల సూత్రములందు విధింపబడిన ప్రత్యయములు 'యజ్' ప్రత్యాహారముచే గ్రహింపబడును. వేదమున నుపర్యుక్తస్థలములలో వ్యత్యయమగును. వీని కన్నింటికి నుదాహరణములు సంస్కృతమున జూడనగును. ౧౨

(బహులమ్) దీనింబట్టి వేదమున క్విప్ ప్రత్యయము బహులముగా వచ్చును. **ఉదా: మాతృహా.**

(ఛందసి...) ఈ సూత్రమునుబట్టి వేదమునందు లిట్ లకారము సామాన్య భూతకాలమునందును నగును. **ఉదా:** ఆతతాన ౧౪

(లిటః కానజ్ వా) ఈ సూత్రము ననుసరించి వేదమున లిట్ లకారస్థానమున కానచ్ ఆదేశము వికల్పముగా నగును. 'చిక్యానః' మున్నగునవి దీని కుదాహరణములు. (ఛందసి) అను సూత్రమునుండి 'లిట్' ఈ సూత్రమున నను వర్తించును. అయినను నిందు లిట్ గ్రహింపబడినది. ఈ వ్యర్థ గ్రహణమునకు కారణమేమన: (పరోక్షే లిట్) అను నీ లిట్ లకార స్థానమునగూడ 'కానచ్' ఆదేశము వికల్పముగానగును ౧౫

(క్వసుశ్చ...) ఈ సూత్రమువలన వేదమునందు లిట్ స్థానమున 'క్వసు' ఆదేశము వికల్పముగానగును. **ఉదా:** పపివాన్ ౧౬

(క్యా...) ఈ సూత్రమునుబట్టి వేదమున క్యప్రత్యయాంత ధాతువునకు పరమున తచ్ఛీలాదులు కర్తలైనపుడు 'ఉ' ప్రత్యయము వచ్చును. **ఉదా:** మిత్రయుః. ఇట 'క్య' ప్రత్యయమనుటచేత 'క్య'తో చ్, జ్ కారాది అనుబంధమేమియులేనందున, అనుబంధముతోకూడిన 'క్యచ్' 'క్యజ్' 'క్యఙ్' మున్నగు ప్రత్యయములన్నియు సామాన్యముగ గ్రహింప బడును.

సం॥ "కృత్యల్యుటో బహులమ్." ౧౭ అష్టా. ౩-౩-౧౧౩.

కృల్ల్యుట ఇతి వక్తవ్యమ్. కృతో బహులమితివా పాదహారకాద్యర్థమ్. పాదాభ్యాం హ్రియతే పాదహారకః. అనేన ధాతోర్విహితాః కృత్ సంజ్ఞకాః ప్రత్యయాః కారకమాత్రే వేదేషు ద్రష్టవ్యాః. అయం లౌకిక వైదికశబ్దానాం సార్వత్రికోనియమోఽస్తీతి వేద్యమ్.

"ఛందసి గత్యర్థేభ్యః." ౧౯ అష్టా. ౩-౩-౧౨౯.

ఈషదాదిషు కృచ్ఛ్రార్థే మూపపదేషు సత్సు గత్యర్థేభ్యో ధాతుభ్య శ్ఛందసి విషయే 'యుచ్' ప్రత్యయో భవతి ఉదా: మూపసదనోఽగ్నిః.

"అన్యేభ్యోఽపి దృశ్యతే." ౨౦ అష్టా. ౩-౬-౧౩౦.

అన్యేభ్యశ్చ ధాతుభ్యో 'యుచ్' ప్రత్యయో దృశ్యతే. ఉదా: సుదోహన మాకృణోద్ బ్రహ్మణే గామ్.

"ఛందసి లుఙ్‌లఙ్ లిటః." ౨౧ అష్టా. ౩-౪-౬.

వేదవిషయే ధాతుసంబంధే సర్వేషు కాలేషు లుఙ్ లఙ్ లిటః ప్రత్యయా వికల్పేన భవంతి. ఉదా: లుఙ్-అహంతేభ్యోఽకరం నమః. లఙ్ - అగ్ని మద్య హోతార మవృణీతాయం యజమానః. లిట్-అద్యమమార.

"లిఙర్థేలేట్." ౨౨ అష్టా. ౩-౪-౭.

యత్ర విధ్యాదిషు హేతుహేతుమతోః శకీచ్ఛార్థేషూర్ధ్వ మోహూర్తికే ష్వర్థేషు లిఙ్ విధీయతే, తత్ర వేదేష్వేవ లేట్ లకారో వా భవతి. ఉదా: జీవాతి శరదః శతమిత్యాదీని.

"ఉపసంవాదా శంకయోశ్చ." ౨౩ అష్టా. ౩-౪-౮.

ఉపసంవాదే ఆశంకాయాంచ గమ్యమానాయాం వేదేషు లేట్ ప్రత్యయో భవతి. ఉదా: ఉపసంవాదే అహమేవ పశూనామ్మిశై. ఆశంకాయాం- నేజిహ్మోయంతో నరకం పతామ. మిథ్యాచరణేన నరకపాత ఆశంక్యతే.

"లేటోఽడాటౌ." ౨౪ అష్టా. ౩-౪-౯౪.

లేటః పర్యాయేణ అట్ ఆట్ ఆగమౌ భవతః.

"ఆతఐ." ౨౫ అష్టా. ౩-౪-౯౫.

ఛందస్యనేనాత్మనేపదే విహితస్య లేడాదేశస్య ద్వివచనస్థ స్యాకారస్య స్థానే ఐకారాదేశో భవతి. ఉదా: మంత్రయైతే మంత్రయైథే.

"వైతోఽన్యత్ర." ౨౬ అష్టా. ౩-౪-౯౬.

ఆతఐ ఇత్యేతస్య విషయం వర్జయిత్వా లేట ఏకారస్యస్థానే ఐకారాదేశో వా భవతి. ఉదా: అహమేవ పశూనామ్మిశై, ఈశేవా.

"ఇతశ్చలోపః పరస్మైపదేషు." ౨౭ అష్టా. ౩-౪-౯౭.

లేటఃస్థానే ఆదిష్టస్య తిబాదిస్థస్య పరస్మైపదవిషయస్యేకారస్య వికల్పేన లోపోభవతి. ఉదా: తరతి, తరాతి, తరత్, తరాత్, తరిషతి, తరిషాతి, తరిషత్, తరిషాత్, తారిషతి, తారిషాతి; తారిషత్ తారిషాత్; తరసి, తరాసి; తరః, తరాః; తరిషసి, తరిషాసి, తరిషః, తరిషాః, తారిషసి తారిషాసి; తారిషఃతారిషాఃతరామి తరామ్. తరిషామి తరిషామ్, తారిషామ్. ఏవమేవ సర్వేషాం ధాతూనాం ప్రయోగేషు లోట్‌విషయే బోధ్యమ్.

"స ఉత్తమస్య" ౨౭ అష్టా. ౩-౪-౯౮.

లేట ఉత్తమపురుషస్య సకారస్య లోపో వా భవతి. కరవావ, కరవావః, కరవామ, కరవామః.

తె॥ (కృత్యలుటోబహులమ్) ఈ సూత్రమువలన ధాతువులకు పరమున విహితములగు కృత్ ప్రత్యయములన్నియు వేదమున కారకమాత్రమున విధింపబడునని యెరుంగవలెను. ఇయ్యది లౌకిక వైదిక శబ్దముల కన్నింటికి వర్తించు నియమము. ౧౮

(ఛందసి) ఈసూత్రముననుసరించి ఈషత్, యర్, సు, అను నీపదములు పూర్వపదములుగా నున్న పుడు గత్యర్థక ధాతువులకు వేదమున 'యుచ్' ప్రత్యయమగును. ఉదా: సూపసదనోఽగ్నిః. ౧౯

(అన్యేభ్యో) వేదమున నితరధాతువులకును పరమున యుచ్ ప్రత్యయము వచ్చును. ఉదా: సుదోహనం. ఇట సుపూర్వక 'దుహ' ధాతువునకు పరమున యుచ్ ప్రత్యయము వచ్చినది ౨౦

(ఛందసి) లోకభాషలో భిన్నభిన్న కాలములందు వచ్చు లుఙ్, లఙ్, లిట్ లకారములు వేదమున నన్ని కాలములందును వికల్పముగా నగును. ఉదా: లుఙ్—తేభ్యోఽకరం నమః. లఙ్—అగ్నిమద్యహోతార మవృణీతాయం యజమానః. లిట్-అద్యమమార. ౨౧

(లిఙర్థేలేట్) వేదమున నెట విధ్యాద్యర్థములలో లిఙ్ విధింపబడునో యట లేట్ లకారము వచ్చును. ఉదా: జీవాతి శరదఃశతమ్. ౨౨

(ఉపసంవాదాశంకయోశ్చ) లిఙ్ లకారమునకుగల యర్థము లన్నింటిలోను, ఉపసంవాదార్థమునందును - పణబంధము (నీవు నాకిదిచ్చిన నేను

నీకిది చేయుదును.) ఆళంక - సంభావన - అర్థమునందును లేట్ లకార మగును. ఉదా: ఉపసంవాదము - అహమేవ పశూనామీశే. ఆళంక - నేజ్జిహ్మోయంతో నరకం పతామ-మిథ్యాచరణమువలన నిట దుఃఖమాళం కింపబడినది. ౨౩

(లేటో...) లేట్ లకారమునకు క్రమముగ ఆట్, ఆట్ ఆగమము లగును. 'అట్' ఆగమమయిన తావున 'ఆట్'కాని, ఆట్ ఆగమనుయిన తావున 'అట్' కాని ఆగమముకాదని భావము. ౨౪

(ఆతఐ) లేట్ లకారమున ప్రథమ మధ్యమ పురుషలందు (ఆతాం)లోని ఆకారమునకు ఐకారమగును. ఉదా: మంత్రయైతే. ౨౫

(వైతోఽన్యత్ర) 'ఆతఐ' సూత్రమునకు విషయము కాని తావునను 'లేట్' లకారమునవచ్చు పకారమునకు 'ఐ' కారము వికల్పముగా నాదేశ మగును. ఉదా: అహమేవ పశూనామీశై. ఈశేవా. ౨౬

(ఇతశ్చ) ఇట లేట్‌కు సంబంధించిన తిప్ సిప్. మిప్ ల ఇకారము వికల్ప ముగ లోపించును. ఉదా: తరతి, తరాతి తరత్, తరాత్, తరసి, తరాసి, తరః, తరాః, తరామి, తరామ్. ౨౭

(స ఉత్తమస్య) ఈ సూత్రముననుసరించి లట్ లకారముయొక్క ఉత్తమ పురుష 'వస్మస్'లలోని సకారము వికల్పముగ లోపించును. ఉదా: కరవావ కరవావః. కరవామ - కరవామః ౨౮

ఇటలేట్ లకారమునకు సంబంధించిన విషయము సంక్షేపముగ వ్రాయ బడినది. విశేషముగ తెలియగోరువారు అష్టాధ్యాయి చదువుదురుగాక!

సం॥ "తుమర్థే సేసేనసేఅసేన్కసే కసే నధ్యైన్ కధ్యై.
కధ్యైన్ శధ్యై శధ్యైన్ తవైత వేట్ తవేనః." ౨౯ అష్టా. ౩-౪-౯.

ధాతుమాత్తుమున్ ప్రత్యయస్యార్థే - సే, సేన్, అసే, అసేన్, కసే, కసేన్, అధ్యై, అధ్యైన్, కధ్యై, కధ్యైన్, శధ్యై, శధ్యైన్, తవై, తవేట్, తవేన్ ఇత్యేతే పంచదశ ప్రత్యయా వేదేష్వేవభవంతి. 'కృన్ మేజంత' (౧౧౩౯) ఇతి సర్వేషామవ్యయత్వమ్. సర్వేషు నకారోఽను బంధః స్వరార్థః. కకారో గుణవృద్ధి నిషేధార్థః, జకారోఽపి. శకారః శిదర్థః. (సే) వషేణ్యాః (సేన్) తావమేషే రథానామ్. (అసే అసేన్) క్రత్వేదక్షియ

జీవసే. (కసేకసేన్) క్రియసే. (అధ్యై అధ్యైన్) కర్మణ్యుపాచరధ్యై. (కధ్యై) ఇంద్రాగ్నీ ఆహువధ్యై. (కధ్యైన్) క్రియధ్యై. (శధ్యై, శధ్యైన్, పిబధ్యై, సహమాదయధ్యై; అత్ర శిత్వాత్ పిబాదేశః. (తవై) సోమమింద్రాయ పాతవై. (తవేజ్) దశమే మాసి సూతవే. (తవేన్) స్వర్దేవేషు గంతవే.

"శకి ణముల్ కములౌ." ౩౦ అష్టా. ౩-౪-౧౨.

శక్నోతౌ ధాత్వుపపదే ధాతుమాత్ర త్తుమర్థే వేదేషు ణముల్కములౌ ప్రత్యయౌ భవతః. ణకారోవృద్ధ్యర్థః. ककారో గుణవృద్ధి ప్రతిషేధార్థః. లకారః స్వరార్థః. అగ్నిం వై దేవావిభాజం నాశక్నువన్, విభక్తు మిత్యర్థః "ఈశ్వరే తోసున్ కసునౌ." ౩౧ అష్టా. ౩-౪-౧౩.

ఈశ్వరశబ్దఉపపదే వేదే తుమర్థే వర్తమానాద్ధాతోస్తోసున్ కసునౌ ప్రత్యయౌ భవతః ఈశ్వరోఽభిచరితోః కసున్-ఈశ్వరో విలిఖః. "కృత్యార్థే తవైకేన్ కేన్యత్వనః" ౩౨ అష్టా. ౩-౪-౧౪.

కృత్యానాం ముఖ్యతయా భావకర్మణీ ద్యా వర్థా స్తోఽర్థాదయశ్చ. తత్ర వేదవిషయే తవై, కేన్, కేన్య, త్వన్, ఇత్యేతే. ప్రత్యయా భవంతి. (తవై) పరిధాతవై (కేన్) నావగాహే, (కేన్య) దిదృక్షేణ్యాః ముక్షూషేణ్యాః; (త్వన్) కర్తవ్యం హవిః.

౩౧ (తుమర్థే...) ఈ సూత్రముననుసరించి వేదమునందు, నే, సేన్, అసే, అసేన్, కసే, కసేన్, అధ్యై, అధ్యైన్, కధ్యై కధ్యైన్, శధ్యై, శధ్యైన్, తవై, తవేజ్, తవేన్, అను పదునైదు ప్రత్యయములు తుమున్ ప్రత్యయార్థమున నన్ని ధాతువులకు పరమునవచ్చును. వీని కుదాహరణ ములు 'వక్షేణ్యాః' మున్నగునవి సంస్కృతమున జూడనగును. 'కృన్మే జంతవః' అను సూత్రముననుసరించి వై ప్రత్యయములన్నియు నవ్యయము లనబడును. అన్నింటికి చివరనున్న నకారానుబంధము స్వరనిమిత్తము. 'క్' కార 'జ్' కారములు గుణవృద్ధి నిషేధము కొఱకు, శకారముశిత్ కొఱకు. ౩౯

(శకి) శక ధాతువునకు చెందిన ప్రయోగము ఉపపదముగానున్నపుడు ధాతుమాత్రమునకు పరమున వేదమునందు 'ణముల్' 'కముల్' ప్రత్యయములగును. అందువలన 'విభాజం' మున్నగునవి సిద్ధించును. ఇందలి ణకారము వృద్ధినిమిత్తము. కకారము గుణవృద్ధి నిషేధార్థము. లకారము స్వరము కొఱకు. ౩౦

(ఈశ్వరే...) వేదమునందు ఈశ్వరశబ్దపూర్వక ధాతువునకు పరమున 'తోసున్' 'కసున్' ప్రత్యయములగును. ఉదా:- తోసున్-ఈశ్వరోఽభిచరితోః. కసున్ - ఈశ్వరోవిలిఖః. ౩౧

(కృత్యార్థే...) ఈ సూత్రమునసరించి వేదమున భావకర్మవాచకములగు. 'తవై' 'కేన' 'కేన్య' 'శ్వత్' ప్రత్యయములగును. అందువలన 'పరిధాతవై' ఇత్యాద్యుదాహరణములు సిద్ధించును. మిగిలిన ఉదాహరణములు సంస్కృతమున జూడనగును. ౩౨

సం॥ "నిత్యం సంజ్ఞాఛందసోః" ౩౩ అష్టా. ౪-౧-౭౯.

అస్నంతాద్ బహుప్రీహే రుపధాలోపినః ప్రాతిపదికాత్ సంజ్ఞాయాం విషయే ఛందసి చ నిత్యం స్త్రియాం జీప్ ప్రత్యయో భవతి. గౌః పంచదామ్నీ; ఏకదామ్నీ.

"నిత్యం ఛందసి" ౩౪ అష్టా ౪-౧-౪౬.

బహ్వాదిభ్యో వేదేషు స్త్రియాం జీప్ ప్రత్యయో భవతి. బహ్వీషు హిత్వా ప్రపిబన్.

"భవే ఛందసి" ౩౫ అష్టా. ౪-౪-౧౧౦.

సప్తమీ సమర్థాత్ ప్రాతిపదికాద్ భవ ఇత్యేతస్మిన్నర్థే ఛందసి విషయే యత్ ప్రత్యయో భవతి. అయమణాదీనాం ఘాదీనాం చాపవాదః. సతి దర్శనే తేఽపి భవంతి. మేధ్యాయ చ విద్యుత్యాయ చ నమః.

ఇతః సూత్రాదారభ్య యాని ప్రకృతి ప్రత్యయార్థవిశేష-విధాయకాని, పాద పర్యంతాని వేదవిషయకాని సూత్రాణి సంతి తాన్యత్ర న లిఖ్యంతే.

పూ. పః కుతః?

ఉ. పః తేషా ముదాహరణాని యత్ర యత్ర మంత్రే ష్వాగమిష్యంతి. తత్ర తత్ర తాని లేఖిష్యామః.

"బహులం ఛందసి" ౩౬ అష్టా. ౫-౪-౧౩౯.

వేదేషు సమర్థానాం ప్రథమాత్ ప్రాతిపదికమాత్రాద్ భూమాదిష్వర్థేషు వినిః ప్రత్యయో బహులం విధీయతే. తద్యథా - భూమాదయః.

"తదస్యాస్త్యస్మిన్నితి మతుప్" ౩౭ అష్టా. ౫-౨-౯౪.

"భూమనిందాప్రశంసాసు నిత్యయోగేఽతిశాయనే
సంబంధేఽస్తి వివక్షాయాం భవంతి మతుబాదయః." ౧

అస్య సూత్రస్యోపరి మహాభాష్యవచనా దేతేషు సప్తస్వర్థేషు తే ప్రత్యయా వేదే లోకే చైతే మతుబాదయో భవంతీతి బోధ్యమ్. (బహులం) అస్మిన్ సూత్రే ప్రకృతి-ప్రత్యయరూప విశేషవిధాయకాని బహూని వార్తికాని సంతి, తాని తత్తద్విషయేషు ప్రకాశయిష్యామః.

"అనసంతా న్నపుంసకా చ్ఛందసి" ౩౮ అష్టా. ౫-౪-౧౦౩.

"అనసంతా న్నపుంసకాచ్ఛందసి వేతివక్తవ్యమ్." బ్రహ్మసామం బ్రహ్మ సామ; దేవచ్ఛందసం దేవచ్ఛందః.

"సన్యఙోః" ౩౯ అష్టా. ౬-౧-౯.

బహ్వర్థా అపిధాతవో భవంతి తద్యథా:— వపిఃప్రకిరణే దృష్టశ్ఛేదనే చాపివర్తతే; కేశాన్ వపతి. ఈడిః స్తుతిబోదనాయాం చాసు దృష్టఈరణే చాపివర్తతే; అగ్నిర్ వా ఇతో వృష్టిమీష్టే మరుతోఽమృతశ్చ్యావయంతి. కరోతి రయ మభూతప్రాదుర్భావే దృష్టః, నిర్మూలీకరణే చాపివర్తతే; పృషంకురు, పాదొకురు, ఉన్ మృదానేతి గమ్యతే. నిషేపణేఽపి వర్తతే. కపేకురు. ఘపేకురు. అశ్మానమితఃకురు. స్థాపయేతి గమ్యతే.

ఏతన్మహాభాష్యవచనేనైతద్విజ్ఞాతవ్యమ్ - ధాతుపాఠే యేఽర్థా నిర్దిష్టా స్తేభ్యోఽన్యేపి బహవోఽర్థా భవంతి; త్రయాణా ముపలక్షణమాత్రస్య దర్శితత్వాత్.

"శేశ్ఛందసి బహులమ్." ౪౦ అష్టా. ౬-౧-౭౦.

వేదేషు నపుంసకే వర్తమానస్య శేర్లోపో బహులంభవతి. యథా - విశ్వాని భువనానీతి ప్రాప్తే, విశ్వా భువనానీతి భవతి.

"బహులం ఛందసి." ౪౧ అష్టా. ౬-౧-౩౪.

అస్మిన్ సూత్రే వేదేషు ఏషాం ధాతూనామప్రాప్తమపి సంప్రసారణం బహులం విధీయతే. యథా - హూమహే ఇత్యాదిషు.

"ఇకోఽసవర్ణే శాకల్యస్య హ్రస్వశ్చ." ౪౨ అష్టా. ౬-౧-౧౨౭.

ఈషా అక్షెదిషు చ ఛందసి ప్రకృతిభావమాత్రం ద్రష్టవ్యమ్. ఈషా, అక్ష, ఈమిరే, ఇత్యాద్యప్రాప్తః ప్రకృతిభావో విహితః.

" దేవతాద్వంద్వే చ. " ४३ అష్టా. ६-३-२६.

దేవతయోర్ ద్వంద్వసమాసే పూర్వపదస్య ఆనఙ్ ఇత్యాదేశో విధీయతే. జిత్వాదంత్యస్య స్థానే భవతి. ఉ :- సూర్యాచంద్రమసౌ ధాతా యథా పూర్వమకల్పయత్. ఇంద్రా బృహస్పతీ ఇత్యాదీని.

అస్య సూత్రస్యోపరి ద్వేవార్తికేస్తః. తద్యథా :- దేవతాద్వంద్వే ఉభయత్ర వాయోః ప్రతిషేధః-అగ్నివాయూ, వాయ్వగ్నీ "బ్రహ్మప్రజాపత్యాదీనాం చ" బ్రహ్మప్రజాపతీ, శివవైశ్రవణౌ, స్కందవిశాఖౌ-సూత్రేణ విహిత ఆనఙాదేశో వార్తికద్వయేన ప్రతిషిధ్యతే. సార్వత్రికోనియమః.

" బహులం ఛందసి. " ४४ అష్టా. ३-१-१०.

అనేన వేదేషు భిసః స్థానే ఐస్ బహులం విధీయతే. యథా - దేవేభిర్ మానుషే జనే.

" సుపాం సులుక్ పూర్వసవర్ణాచ్ఛేయాడాడ్యాయాజాలః. " ४६ అష్టా. ७-१-३९.

" సుపాం చ సుపో భవంతీతి వక్తవ్యమ్" "తిజాంచ తిజో భవంతీతి వక్తవ్యమ్." "ఇయాడియాజీకారాణాముపసంఖ్యానమ్." ఇయా-దార్వియా, పరిజ్మన్. డియాచ్ - సుమిత్రియా న ఆపః, సుక్షేత్రియా, సుగాతుయా (సుగాత్రియా?), ఈకార-దృతిం నకుష్కం సరసీ శయానమ్.

ఆజయాజయారాం చోపసంఖ్యానమ్' ఆజ్—ప్రవాహయా. అయాచ్-స్వప్నయా వావ నేచనమ్. అయార్-స నఃసింధు మివ నావయా.

సుప్, లుక్, పూర్వసవర్ణ, ఆత్, శే, యా, డా, ద్యా, యాచ్, ఆల్, ఇయా, డియాచ్, ఈ, ఆజ్, అయాచ్, అయార్ ; వైదికేషు శబ్దేషు హ్యేవ సుపాంస్థానే సుబాద్యయారాంతాః షోడశాదేశా విధీయంతే. తిజాం చ తిజీతి పృథజ్ నియమః. (సుప్) బుజవః సంతు పంథా, పంథాన ఇతి ప్రాప్తే. (లుక్) పరమే వ్యోమన్, వ్యోమ్నితిప్రాప్తే. (పూర్వసవర్ణ) ధీతీ మతీ, ధీత్యా మత్యా ఇతిప్రాప్తే. (ఆత్) ఉభా యంతారా ఇతి. ఉభౌ యంతారౌ ఇతిప్రాప్తే. (శే) న యుష్మే వాజిబంధవః, యాయమితి ప్రాప్తే. (యా)

ఉరుయా, ఉరుణా, ఇతి ప్రాప్తే. (డా) నాభా పృథివ్యాః, నాభౌ ఇతిప్రాప్తే. (డ్యా) అనుష్ట్యా అనుష్టుభా ఇతిప్రాప్తే. (యాచ్) సాధుయా, సాధు ఇతి ప్రాప్తే. (ఆల్) వసంతా యజేత, వసంతే ఇతిప్రాప్తే.

"అజ్ఞనే రచుక్" ౪౭ అష్టా ౬-౧-౪౦.

అనేన ప్రథమాయా బహువచనే జసః పూర్వం అసుక్ ఇత్యయ మాగమో విహితః. ఉ-విశ్వేదేవాస ఆగత. విశ్వేదేవా ఇతి ప్రాప్తే. ఏవం దేవ్యాసః-తథైవాన్యాన్యపి జ్ఞాతవ్యాని.

తై॥ (నిత్యం సంజ్ఞా...) అను నీ సూత్రము వలన వేదమునందును, సంజ్ఞావిషయము నందును, అన్నంత బహు ప్రీ హి ఉపధాలోపిప్రాతిపదికమునకు పరమున నిత్యముగ జీప్ ప్రత్యయము వచ్చును. ఉ: ఏకదామ్ని ౩౩

(నిత్యం...) ఈ సూత్రమువలన వేదమునందు బహ్వాదిప్రాతిపదికములకు పరమున నిత్యముగ జీప్ ప్రత్యయమువచ్చును. ఉదా: బహ్వీషు హిత్వా ప్రపిపన్. ౩౪

(భవే) ఈ సూత్రముననుసరించి భవార్థమున సప్తమీ సమర్థప్రాతిపదిక మంత్రమునకు వేదమున యత్ ప్రత్యయమగును. ఇది అణాది, ష్ఫాది ప్రత్యయముల కపవాదము. ఉదా: మేధ్యాయ చ విద్యుత్యాయ చ నమః. ఈ సూత్రమునకు తదుపరి పాదాంతమువరకు నుండు సూత్రములన్నియు వేదమునందే వర్తించును. అవి యిట ప్రాయము. ఆయామంత్రములందు వాని యుదాహరణములు ప్రాయికము. ౩౫

(బహులం...) ఈ సూత్రమువలన భూమాద్యర్థములందు ప్రాతిపదిక మాత్రమునకు వేదమున విన్ ప్రత్యయము మతు బర్థమున బహులముగా వచ్చును.

భూమాదులు: (తదస్యా) ఈ సూత్రముననుసరించివచ్చు 'మతుప్' మున్నగు ప్రత్యయములు భూమాద్యర్థములలో వచ్చును. ఉదా: ౧. భూమా=బహుత్వము. గోమాన్. యవమాన్. ౨. నిందా=కకుదావర్తినీ కల్యా. ౩. ప్రశంసా=రూపవాన్. ౪. నిత్యయోగ=శీరిణోవృషాః ౫. అతిశాయన్ = ఉదరిణీ కన్యా. ౬. సంబంధ = సంయోగము. దండీ ౭. అస్తి=ఉడుట-అస్తిమాన్. ఈ సూత్రము పైనప్రాపిన మహాభాష్యకారుని వచనముననుసరించి పైజూపిన ఏడుఅర్థములందే లౌకిక వైదిక భాషలలో మతుబాది ప్రత్యయములు వచ్చును. ౩౬

(బహులం...) ఈ సూత్రము మీద వైదికశబ్దముల కొఱకు ప్రకృతి ప్రత్యయరూపవిశేష విధాయక వార్తికములనేకములున్నవి. వానినాయా స్థలములందు జూపుదుము. ౩౭

(అనసంతా...) ఈ సూత్రమునుబట్టి వేదమున తత్పురుషమునకు పరమున సమాసాంతటచ్ ప్రత్యయము వికల్పముగానగును. ఉదా: బ్రహ్మసామం ; బ్రహ్మసామ. ౩౮

(బహ్వర్థా అపి) అను నీ మహాభాష్యకారుని వాక్యమునుబట్టి. ధాతుపాఠమునజూపిన ధాతువులకుగల యర్థములకంటె నెక్కుడు అర్థములాధాతువుల కున్నవి యని గ్రహింపవలయును. ఉదా: ఈడ ధాతువునకు 'స్తుతి' అను నర్థము ధాతుపాఠముననున్నది. కాని, దానికి చోదన, ప్రేరణ మున్నగు నర్థములును గలవు. అగ్నిర్ వా ఇతోవృష్టిమీష్టే. ౩౯

(శేశ్ఛందసి...) ఈ సూత్రమునుబట్టి ప్రథమా "విభక్తి" "జస్" స్థానమున నపుంసక లింగమున ఆ దేశముగావచ్చు 'శి' వేదమున బహులముగ లోపించును. ఉదా: విశ్వాని భువనాని, విశ్వాభువనాని. ౪౦

(బహులం) ఈ సూత్రమువలన ధాతువులకు అప్రాప్త సంప్రసారణము వేదమున బహులముగానగును. ఉదా: హోమహే. ౪౧

(ఈషా...) ఈ నియమముననుసరించి ఈశా, అజా మున్నగువాని యందు వేదమున అప్రాప్త ప్రకృతిభావము కూడనగును. ౪౨

(దేవతాద్వంద్వే...) ఈ సూత్రముననుసరించి రెండు దేవతలకు సంబంధించిన ద్వంద్వసమాసమున పూర్వపదమునకు 'ఆనఙ్' ఆదేశమగును. జీత్ కావున అంత్యాదేశమగును. ఉ: సూర్యాచంద్రమసౌ, ఇట సూర్యశబ్దమునకు ఆనఙ్ ఆదేశమయినది. ఈ సూత్రమునుబట్టి జరుగు 'ఆనఙ్' ఆదేశరూపకార్యమునకు మహాభాష్యకారుడు రెండు వార్తికముల మూలమున విశేషస్థలములందు ప్రతిషేధము జూపుచున్నాడు. ఉ: అగ్నివాయూ వాయ్వగ్నీ. ఇందు అగ్నిశబ్దమునకు ప్రాప్తించిన 'ఆనఙ్' ఆదేశము ప్రతిషేధింపబడినది ఇట్లే వాయుశబ్దము పూర్వపదమైనపుడును. రెండవ వార్తికమువలన, 'బ్రహ్మప్రజాపతీ' మున్నగు నుదాహరణములందును పూర్వపదమునకు 'ఆనఙ్' ఆదేశముకాలేదు. ఈ నియమము లోకవేద భాషలందంతటను వర్తించును. ౪౩

(బహులం...) ఈ సూత్రమునుబట్టి ప్రథమ పురుష బహువచనమున ఆత్మనేపద 'ఝ' ప్రత్యయమునకు 'రుట్' ఆగమమగును. ఉ; దేవా అదుహ్రా. ౪౫

(బహులం...) ఈ సూత్రమువలన వేదమునందు 'భిస్' స్థానమున 'ఐస్' బహుళముగా నగును. ఉదా: దేవేభిః. ఇట 'ఐస్' కాలేదు.

(సుపాంసు...) ఈ సూత్రమువలన వైదికశబ్దములందు. సర్వవిభక్తులకు బెందిన సర్వవచనముల స్థానమున 'సుప్' మొదలు 'అయా' రాంతములగు ౧౬ ప్రత్యయములాదేశములగును. ఇట్లే లకారస్థానములందు తిజాదులాదేశములగును. ఇది యొక నియమాంతరము. వీని కుదాహరణములు సంస్కృతమున జూడనగును. ౪౬

(ఆజ్జసేరసుక్) ఈ సూత్రమువలన వేదమునందు ప్రథమావిభక్తి బహువచనపు 'జస్' కు 'అసుక్' ఆగమమగును. ఉదా; దేవ్యాసః; ఇట దేవ్యాః అనుటకు దేవ్యాసః అయినది. ౪౭

సం॥ "బహులం ఛందసి" ౪౮ అష్టా. ౭-౩-౯౭.

వేదేషుయత్ర క్వచిదీడాగమో దృశ్యతే తత్రానేనై వ భవతీతి వేద్యమ్.

"బహులం ఛందసి" ౪౯ అష్టా. ౭-౪-౭౮.

అనేనాభ్యాసస్య ఇత్ ఇత్యయమాదేశః శ్లౌ వేదేషు బహులం విధీయతే.

"ఛందసీరః" ౫౦ అష్టా. ౮-౩-౧౫.

అనేన మతుపో మకారస్యా ప్రాప్తం వత్వం విధీయతే. ఉ: రేవాన్ ఇత్యాది.

"కృపోరోలః." ౫౧ అష్టా. ౮-౩-౧౮.

"సంజ్ఞాఛందసోర్ వా కపిలకాదీనామితి వక్తవ్యమ్" కపిలకా; కపరికా - ఇత్యాదీని

"ధిచ." ౫౨ అష్టా. ౮-౩-౨౫.

ఘసి భసోర్ న సిద్ధ్యేత్తు తస్మాత్ సిజ్గ్రహణం నతత్. ఛాందసో వర్ణలోపో వా యథేష్క-ర్తార మధ్వరే. ౧. ఉదా: నిష్క-ర్తారమధ్వర స్యేతి ప్రాప్తే, అనేన వేదేషు వర్ణలోపో వికల్ప్యతేఽప్రాప్తవిభాషేయమ్.

"దాదేర్ ధాతోర్ఘః." ౫౩ అష్టా. ౮-౩-౩౨.

హృగ్రహోర్భందసి హస్య భత్వం వక్తవ్యమ్.

ఉ: గర్దభేన సంభరతి. మరుదస్యగృభ్ణాతి.

"మతోవసోరుః సంబుద్ధౌ ఛందసి" ౫౪ అష్టా. ౮-౩-౧.

వేదవిషయే మత్వంతస్య వస్వంతస్య చ సంబుద్ధౌ గమ్యమానాయాం రుర్ భవతి.

ఉ: గోమః హరివః మీఢ్వః.

"వాశరి." ౫౫ అష్టా. ౮-౩-౩౬.

వాశర్ప్రకరణే ఖర్పరే లోపోవక్తవ్యః. వృక్షి స్థాతారః. అనేన వాయవస్థ ఇత్యాదీని వేదేష్వపి దృశ్యంతే. అతఃసామాన్యేనాయం సార్వత్రికో నియమః.

తె॥ (బహులం...) ఈ సూత్రము వలన వేదమున ఈట్ ఆగమ మగును. ౪౮

(బహులం...) ఈ సూత్రముననుసరించి వేదమున ళ్లుపరమున నున్న పుడు ధాతువుయొక్క అభ్యాసమునకు ఇకారాదేశము బహుళముగా నగును. ఉ: పూర్ణాం వివిష్టి. ౪౯

(ఛందసీరః) దీనిననుసరించి వేదమున మతుప్ ప్రత్యయపు మకారము నకు అప్రాప్తవకారమాదేశమగును. ఉ: రేవాన్ - ఆది. ౫౦

(సంజ్ఞా...) దీనింబట్టి వేదమున రేఫకు లకారము వికల్పముగా నగును. ఉ: కపిలకా. కపరికా. ౫౧

(ధిచ...) ఘసి...దీనింబట్టి వేదమునందు ఒక్కొక యఱము ఒక్కొక యెడలోపించును. ఉ: ఇష్కర్తార మధ్వరే. ఇటనిష్కర్తార మధ్వరే యని యుండవలసినది నకారము లోపించుటచే ఇష్కర్తారమని యైనది.

(దాదేర్...) (హృగ్రహోర్భందసి...) దీనివలన వేదమున హృ, గ్రహ, ములలోని హకారమునకు 'భ' కారమగును. ఉ: గర్దభేన సంభరతి. గ్రహ :- మరుదస్య గృభ్ణాతి. ౫౩

(మతువసో...) ఈ సూత్రమువలన వేదమున 'మతుప్,' 'వసు' లన కారమునకు 'రు' అగును. ఉ:- గోమః - హరివః. ౫౪

(వాశరి...) 'ఖర్' పరమునగల 'శర్' పరమున నున్నపుడు విసర్జనీయము వికల్పముగా లోపించును. ఉ: వృక్షా స్థాతారః, వృక్షాః స్థాతారః. ఇట్లే వేదమున 'వాయవస్థ' అని పఠింపబడినది. కావున నీ నియమము సార్వత్రికమని తెలియనగును. ౫౫

సం॥ "ఉణాదయో బహులమ్." ౫౬ అష్టా. ౩-౩-౧.

బహులవచనం కిమర్థమ్? "బాహులకం ప్రకృతేస్తనుదృష్టేః" తన్వీభ్యః ప్రకృతీభ్య ఉణాదయో దృశ్యంతే న సర్వాభ్యో దృశ్యంతే. "ప్రాయసముచ్చయనాదపి తేషామ్" ప్రాయేణ ఖల్వపి తే సముచ్చితా న సర్వేసముచ్చితాః. "కార్యసశేష విధేశ్చ తదుక్తమ్" కార్యాణి ఖల్వపి సశేషాణి కృతాని న సర్వాణి లక్షణేన పరిసమాప్తాని. కిం పునః కారణం తన్వీభ్యః ప్రకృతీభ్య ఉణాదయో దృశ్యంతే న సర్వాభ్యః, కిం చ కారణం ప్రాయేణ సముచ్చితా న సర్వే సముచ్చితాః. కిం చ కారణం కార్యాణి సశేషాణి కృతాని నపునః సర్వాణి లక్షణేన పరిసమాప్తాని. "నైగమరూఢిభవం హి సుసాధు." నైగమాశ్చ రూఢిశబ్దాశ్చైవైదికాస్తే సుష్ఠు సాధవః కథం స్యుః. "నామ చ ధాతుజమాహ నిరుక్తే." నామ ఖల్వపి ధాతుజ మాహుర్ నైరుక్తాః. "వ్యాకరణే శకటస్య చ తోకమ్" వైయాకరణానాం చ శాకటాయన ఆహ ధాతుజం నామేతి. అథ యస్య విశేషపదార్థో న సముత్థితః కథం తత్రభవితవ్యమ్. "యన్నవిశేషపదార్థసముత్థం ప్రత్యయతః ప్రకృతేశ్చ తదూహ్యమ్." ప్రకృతిం దృష్ట్వా ప్రత్యయ ఊహితవ్యః. ప్రత్యయం దృష్ట్వా ప్రకృతి రూహితవ్యా.

"సంజ్ఞాసు ధాతురూపాణి ప్రత్యయాశ్చ తతఃపరే.
కార్యాద్విద్యాదనుబంధమేతచ్ఛాస్త్రముణాదిషు." ౩

(బాహులం....) ఉణాదిపాఠే అల్పాభ్యః ప్రకృతిభ్య ఉణాదయః ప్రత్యయా విహితాస్తత్ర బహులవచనాదవిహితాభ్యోపి భవంతి, ఏవం ప్రత్యయా అపి న సర్వ ఏకీకృతాః, కింతు ప్రాయేణ సూక్ష్మతయా ప్రత్యయ విధానం కృతం; తత్రాపి బహులవచనా దేవావిహితా అపి ప్రత్యయా భవంతి యథా ఫిడఫిడ్డౌ భవతః. తథా సూత్రైర్ విహితాని కార్యాణి న భవంత్య విహితాని చ భవంతి. యథా - దండ ఇత్యత్ర డప్రత్యయస్య డకారస్య ఇత్ సంజ్ఞా న భవతి. ఏతదపి బాహులకాదేవ.

(కిం పునః) అనేనైతచ్ఛక్యతే ఉణాదౌ యా వక్తవ్యాః ప్రకృతయో, యావంతః ప్రత్యయా, యావంతిచ సూత్రేకార్యాణి విహితాని తావంత్యేవ కథం న స్యుః. ? అత్రోచ్యతే-(నైగమ) నైగమా వైదికాః శబ్దా రూఢయో లౌకికాశ్చ సుష్ఠు సాధవో యథా స్యుః. ఏవం కృతేన వినా నైవ తే సుష్ఠు నేత్స్యంతి. (నామ.) సంజ్ఞాశబ్దాన్ నిరుక్తకారా ధాతుజానాహుః, (వ్యాకరణే) శకటస్య తోకమపత్యం శాకటాయనః ; తోకమి త్యపత్యనామసు (నిరు. ౨-౩.) పఠితత్వాత్.

(యన్న) యత్ విశేషాత్ పదార్థా న్నసమ్యగుత్థిత మర్థాత్ ప్రకృతి ప్రత్యయవిధానేన న వ్యుత్పన్నం తత్ర ప్రకృతిం దృష్ట్వా ప్రత్యయ ఊహ్యాః, ప్రత్యయం చ దృష్ట్వా ప్రకృతిః. ఏతదూహనం క్వ కథం ? చ కర్తవ్య మిత్యత్రాహ - సంజ్ఞాశబ్దేషు ధాతురూపాణి పూర్వమూహ్యాని, పరేచ ప్రత్యయాః. (కార్యాద్ధి) కార్యమాశ్రిత్య ధాతు ప్రత్యయానుబంధాన్ జానీయాత్. ఏతత్ సర్వం కార్యముణాదిషు బోధ్యమ్.

ఇతి వ్యాకరణ నియమవిషయః

తె॥ (ఉణాదయో...) ఈ సూత్రమునకు భాష్యము వ్రాయుచు మహాభాష్య కారుడైన పతంజలిముని ఉణాది పాఠమున కిట్లువ్యవస్థ నిబంధించి యున్నాడు.

(భాషులకం...) ౧. ఉణాదిపాఠమున కొలదిధాతువులకు ఉణాది ప్రత్యయములు విధింపబడినవి. ఆ విధానము భాషులకమగుటవలన ఆ ప్రత్యయము లన్యధాతువులకును బరమునవచ్చును. ౨. ఇట్లే ప్రత్యయ ములు కూడ నాగ్రంథమున కొలదిగ మాదిరి కొఱకు పఠింపబడినవి. వానింబట్టి యితర నవీనప్రత్యయములు కూడ శబ్దములలో జూచి గుర్తింప వలెను. ఉదా : (బుఘిడః) ఈ శబ్దమున బుధాతువునకు ఘిడ ప్రత్యయ మయినదని తెలియును. ఇట్లే యితర ప్రత్యయముల గుర్తింపవలెను.

౩. ఉణాదిగణమువలన సిద్ధములగు శబ్దములందన్నింటిలోను సూత్రముల మూలమున కావలసిన కార్యములన్నియు కావు ఆయ్యదీయు భాషులక ప్రకాశమే. (కింపునః) ఉణాదిపాఠమున నెన్ని ధాతువులకెన్ని ప్రత్యయ ములు విధింపబడినవో, మరియునెన్ని కార్యములు శబ్దసిద్ధిలో సూత్రముల

వలన నగునో వానికంటె నధికమేల అగును? అని యెవరేని శంకించిన దానికిదిసమాధానము. (నైగమ) వేదములలోని శబ్దములు, లౌకికములయిన అసంఖ్యా సంజ్ఞాశబ్దములుననన్నియు భాగుగసిద్ధము కాజాలవు. కావుననే పూర్వము చెప్పినట్లు బహుళవచనమువలన ముప్పిధముల కార్యములు ఉణాదులలో నగును. అందువలన వేలకొలది శబ్దములనేక విధముల సిద్ధించును. (నామ) ఈ విషయమున నిరుక్తకారుని మతము:- "సంజ్ఞాశబ్దము" లన్నియు ధాతువులవలనను, ప్రత్యయములవలనను సరిగా సిద్ధము కావలెను? అట్లే వ్యాకరణమును రచించిన ఋషులెల్లరిలోను శాకటాయన ఋషిమతము, నిరుక్తకారుల మతముతో సమానముగనున్నది. ఇతర ఋషులు సంజ్ఞాశబ్దములన్నియు గూఢి పదములుగ నంగీకరించుచున్నారు. ఇక, ధాతుప్రత్యయ భేదము తెలియని శబ్దముల విషయమున నేమి చేయవలయునో చెప్పబడుచున్నది.

వ్యాకరణశాస్త్రమునగల ధాతువులలోను, ప్రత్యయములలోను, ధాతువులు తెలిసినచోట నవీనప్రత్యయములను కల్పించుకొనవలెను. ఇట్లే శబ్దముల కర్థములను విచారింపవలెను, ఆ శబ్దములలోనే యనుబంధకార్యములగపడునో యట్టి ధాతువులను కానీ, ప్రత్యయములను కానీ అనుబంధసహితముగ నూహింపవలెను. ఉదా: ఆద్యుదాత్తశబ్దమయిన దానియందు 'జ్' లేక 'న్' అనుబంధసహిత ప్రత్యయమును కల్పించుకొనవలెను. ఇట్టి కల్పన యంతటను చేయరాదు. కాని, లోకమునందును, వేదమునందును ప్రసిద్ధమగు సంజ్ఞాశబ్దముల యర్థము నెరుంగుటకు శబ్దముల ఆద్యంతరములలో ధాత్వర్థమును, అంతమున ప్రత్యయార్థమును కల్పింపవలెను. శబ్దసాగర మగాధమగుటవలన ఋషులిట్టి నిబంధనముల నేర్పరిచిరి.

వ్యాకరణమువలన శబ్దసాగర మెంతలోతో నిర్ణయింపజాలము. శబ్దసాగరమును తరింపగల వ్యాకరణమేల రచియింపలేదందురేని యది సంభవముకాదు. ఎన్ని నియమములెన్ని గ్రంథములు రచియించి యెన్ని నాళ్లు పఠియించినను శబ్దముల యంతము గనిపెట్టుట సంభవముకాదు. కావుననే మహర్షులు పూర్వము చూపినట్లు కొన్ని వ్యవస్థలుచేసి, వానితో శబ్దముల నెరుగుటకు వీలుకల్పించియున్నారు. ఇదియంతయు ఉణాది ప్రకరణమున నెరుగవలెను.

వ్యాకరణ విషయము సమాప్తము.

అలంకారభేదాః

—****—

సం॥ అథాలంకారభేదాః సంక్షేపతో లిఖ్యంతే. తత్ర తావదుపమాలంకారో వ్యాఖ్యాయతే. పూర్ణోపమా చతుర్విధోఽమేయోపమాన వాచక సాధారణధర్మైర్భవతి-అస్యోదాహరణమ్ : స నఃపితేవ సూనవేఽగ్నేసూపాయనోభవ. ౧

ఉక్తానామేకైకలోఽనుపాదానేఅష్టధా లుప్తోపమా. తత్ర ౧. వాచకలుప్తోదాహరణమ్-భీమ ఇవ-బలీ భీమబలీ. ౨. ధర్మలుప్తోదాహరణమ్ - కమల తుల్యనేత్రః. ౩. ధర్మవాచకలుప్తోదాహరణమ్-వ్యాఘ్ర ఇవపురుషః పురుష వ్యాఘ్రః ౪. వాచకోపమేయలుప్తోదాహరణమ్ - విద్యయా పండితాయఁతే. ౫. ఉపమానలుప్తా. ౬. వాచకోపమానలుప్తా. ౭. ధర్మోపమానలుప్తా. ౮. ధర్మోపమానవాచకలుప్తా. ఆసాముదాహరణమ్ — కాకతాలీయో గురు శిష్య సమాగమః. ఏఏమష్టవిధా. ౧

అతోఽగ్రే రూపకాలంకారః - స చోపమానస్యాభేదతాద్రూప్యాభ్యామధిక న్యూనోభయ గుణైరుపమేయస్య ప్రకాశనం రూపకాలంకారః. సచ షడ్ధా, తత్రాధికాభేదరూపకోదాహరణమ్—అయంహి సవితా సాక్షాద్ యేనధ్వాంతం వినాశ్యతే. పూర్ణ విద్య ఇతిశేషః. ౧. న్యూనాభేదరూపకోదాహరణమ్ — అయం పతంజలిః సాక్షాద్ భాష్యస్య కృతినా వినా. ౨. అనుభయాభేదరూప కోదాహరణమ్ — ఈశః ప్రజామవత్యద్య స్వీకృత్యసమనీతితామ్. ౩. అధిక తాద్రూప్యరూపకోదాహరణమ్-విద్యానందే హి సంప్రాప్తే రాజ్యానందేన కిం తదా. ౪. న్యూన తాద్రూప్యరూపకోదాహరణమ్. సాధ్వీయం సుఖదా నీతి రసూర్యప్రభవా మతా. ౫. అనుభయతాద్రూప్య రూపకోదాహరణమ్-అయం ఘనావృతాత్ సూర్యాద్ విద్యాసూర్యో విభజ్యతే. ౬

అనేకార్థ శబ్దవిన్యాసః శ్లేషః. సచ త్రివిధః-ప్రకృతానేక విషయః, అప్ర కృతానేక విషయః, ప్రకృత ప్రకృతానేక విషయశ్చ. తత్ర ప్రకృతవిషయ స్యోదాహరణమ్-యథా, నవకంబలోఽయం మనుష్యః, అత్ర నవ కంబలా యస్య, నవోనూతనో వా కంబలో యస్యేతి ద్వావర్థౌభవతః. యథాచ శ్వేతో ధావతి. అలంబుసానాం యాతేతి. తథైవఅగ్నిమీడే ఇత్యాది. అప్రకృత

విషయస్యో దాహరణమ్ - హరిణాత్వద్బలం తుల్యం కృతినా హితశక్తినా. అథ ప్రకృతాప్రకృతవిషయస్యోదాహరణమ్ - ఉచ్చరన్ భూరి యానాధ్వ్యః ఋభుభే వాహినీపతిః.

ఏవంవిధా అన్యేపి బహవోఽలంకారాఃసంతి. తే సర్వే నాత్రలిఖ్యంతే. యత్రయత్ర త ఆగమిష్యంతి తత్ర తత్ర వ్యాఖ్యాయిష్యంతే.

ఇతి అలంకార విషయః

తె॥ కతిపయాలంకారములు సంక్షేపముగ వ్రాయుచున్నాము. వానిలో నుప మాలంకారము. ఎనిమిది విధములు. ౧. వాచకలుప్తోపమా. ౨. ధర్మ లుప్తా. ౩. ధర్మవాచకలుప్తా. ౪. వాచకోపమేయలుప్తా. ౫. ఉపమాన లుప్తా. ౬. వాచకోపమానలుప్తా. ౭. ధర్మోపమానలుప్తా. ౮. ధర్మో పమానవాచకలుప్తా. ఈ యెనిమిదింటి కంటె పూర్ణోపమాలంకారము వేరు. దానిలోనివి యన్నియు నిమిడియుండును.

ఏపదార్థముతో నుపమింపబడునో యది ఉపమానమనబడును. ఉపమాన మునకు సమానముగ నేది వర్ణింపబడునో యది యుపమేయమనబడును. తుల్యము, సమానము, సదృశము, ఇవ, వత్ ఇత్యాది శబ్దములు ఉపమా వాచకములు. ఈ పదములు ఒక పదార్థముతో మరియొక పదార్థమునకు గల సామ్యమును బోధించును. ఉపమానము, ఉపమేయము అను నీ రెంటి యందును నుండు ధర్మము సాధారణ ధర్మమనబడును. ఈ నా లు గు ను నుండు పఱుమున పూర్ణోపమానాలంకారమగును. వీనిలో నేయొకటి లోపించినను లుప్తోపమ యగును. వానిభేదము లింతకుపూర్వమే యష్ట విధములని వ్రాయబడినది. 'స నః పి తే వ సూ న వె' అనునది పూర్ణోపమ కుదాహరణము. తండ్రి కొడుకు నన్ని విధముల రక్షించునట్లు పరమేశ్వరు డెల్లరకు పిత, పాలకుడు.

లుప్తోపమల కుదాహరణములు: ౧. వాచకలుప్తా. భీమబలీ - భీమ ఇవబలీ-భీమునితో సమానమైన బలముకలవాడు ఇందు ఉపమావాచక మయిన 'ఇవ' శబ్దము లోపించినది. ౨. ధర్మలుప్తా-కమలతుల్యనేత్రః-కమల ములతో సమానసౌందర్యముగల నేత్రములుకలవాడు. కమలము ఉపమా నము నేత్రము ఉపమేయము. ఈ రెంటియందలి సాధారణ ధర్మమైన సౌందర్యము లోపించినది. ౩. ధర్మవాచకలుప్తా-పురుషవ్యాఘ్రః వ్యాఘ్రు సమాన పరాక్రమాది గుణములుకలవాడు. ఇట నుపమావాచకమగు 'ఇవ' పదము, పరాక్రమాది ధర్మవాచకము రెండును లోపించినవి. ౪. వాచకోపమేయలుప్తా - విద్యయా పండితాయంతే. విద్యకారణముగ తమకు తాము పండితులవలె వర్తింతురు. పండితులిట ఉపమానము; తమకు తాము ఉపమేయము. 'వలె' (ఇవ) ఉపమావాచకము. ఈ యుదాహర ణమున ఉపమావాచకము, ఉపమేయము రెండును లోపించినవి. మిగిలిన నాలుగువిధములగు నుపమలకునొకే యుదాహరణము-కాక తాలీయో గురుశిష్య సమాగమః - గురుశిష్యులసమాగమము కాకతాలీయ న్యాయ ముతో నైనది.

రూపకాలంకారము ఆరువిధములు ౧. అధికాభేదరూపకము ౨. న్యూ నాభేదరూపకము. ౩. అనుభయాభేదరూపకము. ౪. అధికతాద్రూప్య రూపకము. ౫. న్యూనతాద్రూప్యరూపకము. ౬. అనుభయతాద్రూప్య రూపకము. భేదముగలిగియుండు ఉపమేయమును ఉపమానముచేయుట; లేక, భేదములేకుండునట్లు చేయుట రూపకాలంకారలక్షణము. ఉదా: ఈ మనుష్యుడు సాక్షాత్ సూర్యుడు. ఇతడు తన విద్యారూపప్రకాశముతో అవిద్యారూపమగు నంధకారమును నిత్యము నాశముచేయును. మిగిలిన ఉదాహరణములు సంస్కృతమున జూడనగును.

మూడవది శ్లేషాలంకారము, అదియును ముప్పువిధములు. ౧, ప్రకృత (ప్రస్తుత) విషయము. ౨. అప్రకృతవిషయము. ౩. ప్రకృతాప్రకృత విషయము. దీని లక్షణము: ఒక వాక్యమువలనకాని, ఒక శబ్దమువలన గాని అనేకార్థములు బోధపడును. శ్లేషవలన దెలియు అర్థములు పైన జూపినట్లు ముప్పువిధముల విభజింపబడును. ఉదా: నవకంబలుడు నవ (తొమ్మిది) కంబలములు కలవాడు. నవ (నూతన) కంబలము కలవాడు. ఇచ్చట వేదమున అగ్ని మున్నగు పదములకనేకార్థములు చెప్పబడును. ఇయ్యది శ్లేషాలంకారమునకే విషయము.

ఇట్టివి యలంకారము లనేకములు. వేదభాష్యమున నాయాతావులలో వివరింపబడును.

సం॥ "అదితిర్ ద్యౌరదితి రంతరిక్ష మదితిర్ మాతా స పితా స పుత్రః
విశ్వేదేవా అదితిః పంచజనా అదితిర్ జాతమదితిర్ జనిత్వమ్." ౧
ఋక్. మం-౧. సూ-౮౯. మం-౧౦.

అస్మిన్ మంత్రే అదితి శబ్దార్థా ద్యౌరిత్యాదయః సంతి. తేఽపివేద భాష్యేఽదితి శబ్దేన గ్రహీష్యంతే. నైవాస్య మంత్రస్య లేఖనం సర్వత్ర భవిష్యతీతి మత్వాఽత్ర లిఖితమ్.

తె॥ (అదితిర్) ఈ మంత్రమున నదితిశబ్దమునకుగల యనేకార్థములు చెప్పబడినవి. ఈ మంత్రమునగల యర్థములన్నియు వేదభాష్యమున నవశ్యము వ్రాయ బడును. ఆ యర్థములు– ౧. ద్యౌః (దివము.) ౨. అంతరిక్షము. ౩. మాత. ౪. పిత. ౫. పుత్రుడు. ౬. విశ్వేదేవతలు. ౭. పంచజనులు (ఇంద్రియ ములు.) ౮. జాతము (పుట్టినది.) ౯. జనిత్వము – (పుట్టబోవునది.) మొదలగునవి.

అలంకార విషయము సమాప్తము.

గ్రంథసంకేతాః

—****—

సం॥ అథ వేదభాష్యే యే సంకేతాః కరిష్యంతే త ఇదానీం ప్రదర్శ్యంతే.

ఋగ్వేదాదీనాం వేదచతుష్టయానాం, షట్ శాస్త్రాణాం, షడంగానాం, చతుర్ణాం బ్రాహ్మణానాం, తైత్తిరీయారణ్యకస్య చ యత్ర యత్ర ప్రమాణాని లేఖిష్యంతే తత్ర తత్ర తే సంకేతా విజ్ఞేయాః: ఋగ్వేదస్య ఋ. మండలస్య ప్రథమాంకో, ద్వితీయః సూక్తస్య, తృతీయో మంత్రస్య. తద్యథా :- ఋ. ౧-౧-౧. యజుర్వేదస్య య. ప్రథమాంకోఽధ్యాయస్య, ద్వితీయో మంత్రస్య. తద్యథా :- య. ౧-౧. సామవేదస్య సామ. పూర్వార్చికస్య పూ. ప్రథమాంకః ప్రపాఠకస్య, ద్వితీయో దశతేః, తృతీయోమంత్రస్య. తద్యథా :- సామ. పూ. ౧-౧-౧. పూర్వార్చికస్యాయం నియమః. ఉత్తరార్చికస్యఖలు, సామ. ఉ. ప్రథమాంకః ప్రపాఠకస్య. ద్వితీయో మంత్రస్య; అత్రాయం విశేషోఽస్తి-ఉత్తరార్చికే దశతయో నసంతి: పరం త్వర్థప్రపాఠకే మంత్రసంఖ్యా పూర్ణా భవతి. తేన ప్రథమః పూర్వార్థ ప్రపాఠకో, ద్వితీయ ఉత్తరార్ధ ప్రపాఠకశ్చేత్యయమపి సంకేత ఉత్తరార్చికే జ్ఞేయః. తద్యథా : సామ. ఉ. ౧. పూ. ౧. సామ. ఉ. ౧. ఉ. ౧. అత్ర ద్వౌ సంకేతౌ భవిష్యతః; ఉకారేణోత్తరార్చికం జ్ఞేయం, ప్రథమాంకేన ప్రథమః ప్రపాఠకః. పూ. ఇత్యనేన పూర్వార్ధః, ప్రథమః ప్రపాఠకః, ద్వితీయాంకేన తదేవ. అథర్వవేదే అథర్వ. ప్రథమాంకః కాండస్య, ద్వితీయోవర్గస్య. తృతీయో మంత్రస్య. తద్యథా. అథర్వ. ౧-౧-౧.

తె॥ వేదభాష్యమున నేయేతావులందు నాలుగు వేదములను ప్రమాణముగ నుదాహరింతుమో యట నీ క్రింది సంకేతములుండును.

ఋగ్వేదము ప్రమాణీకరించిన తావున - ఋ. మం. ౧. సూక్త. ౧. మంత్ర. ౧. = ఋ. ౧-౧-౧. యజుర్వేదమునకు. య. అధ్యాయము, మంత్రము = య. ౧-౧. మొదటి సంఖ్యఅధ్యాయమునకు, రెండవ సంఖ్య మంత్రమునకు సంకేతములు.

సామవేదమునకు ; సామ. పూ. ౧-౧-౧. ఇందు పూ. పూర్వార్చికమునకు, మొదటసంఖ్య ప్రపాఠకమునకు, రెండవసంఖ్య దశతికి, మూడవసంఖ్య మంత్రమునకు సంకేతములని తెలియవలెను.

ఇది పూర్వార్చికమునకు నియమము. ఇక ఉత్తరార్చికమునకు-సామ. ఉ. ౧. పూ. ౧. సామ. ఉ. ౧. ఉ. ౧. ఉత్తరార్చిక లో ప్రపాఠకమునకు పూర్వార్థము ఉత్తరార్థము అనిరెండు భేదములున్నవి. అర్ధప్రపాఠక పర్యంతము మంత్ర సంఖ్యయుండును. కావున ప్రపాఠకసంఖ్యకు తదుపరి పూ. లేక ఉ. అని వ్రాయబడును.

అథర్వ వేదమునకు అథర్వ. ౧-౧-౧. ఇందు మొదటిసంఖ్య కాండమునకు, రెండవసంఖ్య వర్గమునకు, మూడవసంఖ్య మంత్రమునకు సంకేతములు.

సం॥ ఏవం బ్రాహ్మణస్యాద్యస్యైతరేయస్య-ఐ. ప్రథమాంకః పంచికాయాః. ద్వితీయః కండికాయాః. తద్యథా : ఐ ౧-౧. శతపథ బ్రాహ్మణే. శ. ప్రథమాంకః కాండస్య, ద్వితీయః ప్రపాఠకస్య, తృతీయో బ్రాహ్మణస్య, చతుర్థః కండికాయాః తద్యథా : శ. ౧-౧-౧-౧.

ఏవమేవ సామబ్రాహ్మణాని బహూనిసంతి. తేషాం మధ్యాద్ యస్య యస్య ప్రమాణమత్ర లేఖిష్యతే; తస్య తస్య సంకేత స్తత్రైవ కరిష్యతే. తేష్వేవైకం ఛాందోగ్యాఖ్యం తస్యఛాం. ప్రథమాంకః ప్రపాఠకస్య, ద్వితీయః ఖండస్య, తృతీయః మంత్రస్య. తద్యథా : ఛాం. ౧-౧-౧. ఏవం గోపథ బ్రాహ్మణస్య. గో. ప్రథమాంకః ప్రపాఠకస్య, ద్వితీయో బ్రాహ్మణస్య. యథా. గో. ౧-౧.

ఏవం షట్‌శాస్త్రేషు ప్రథమం మీమాంసాశాస్త్రమ్. తస్య మీ. ప్రథమాంకోఽధ్యాయస్య, ద్వితీయః పాదస్య, తృతీయః సూత్రస్య, తద్యథా : మీ. ౧-౧-౧.

ద్వితీయం వైశేషికశాస్త్రమ్, తస్యవై. ప్రథమాంకోఅధ్యాయస్య, ద్వితీయ ఆహ్నికస్య, తృతీయః సూత్రస్య, - తద్యథా : వై. ౧-౧-౧.

తృతీయం న్యాయశాస్త్రమ్. తస్యన్యా. అన్యద్ వైశేషికనత్ - యథా : న్యా. ౧-౧-౧.

చతుర్థం యోగశాస్త్రమ్. తస్య యో. ప్రథమాంకః పాదస్యః ద్వితీయః సూత్రస్య యథా: యో. ౧-౧. పంచమం సాంఖ్యశాస్త్రమ్. తస్య. సాం. ప్రథమాంకోఽధ్యాయస్య, ద్వితీయః సూత్రస్య. యథా: సాం. ౧-౧,

షష్ఠం వేదాంతశాస్త్రముత్తర మీమాంసాఖ్యమ్. తస్య వే. ప్రథమాంకోఽధ్యాయస్య. ద్వితీయః పాదస్య, తృతీయః సూత్రస్య తద్యథా: వే. ౧-౧-౧.

తథాంగేషు ప్రథమం వ్యాకరణం, తత్రష్టాధ్యాయీ తస్యా అ. ప్రథమాంకోఽధ్యాయస్య, ద్వితీయః పాదస్య, తృతీయః సూత్రస్య. తద్యథా : అ. ౧-౧-౧. ఏతైర్నైవ కృతేన సూత్రసంకేతేన వ్యాకరణమహాభాష్యస్య సంకేతోవిజ్ఞేయః. యస్య సూత్రస్యోపరి తద్ భాష్యమస్తి తద్ వ్యాఖ్యానం లిఖిత్వా తత్ సూత్ర సంకేతో ధరిష్యతే. తథా నిఘంటు, నిరుక్తయోః ప్రథమాంకోఽధ్యాయస్య, ద్వితీయః ఖండస్య, నిఘంటౌ. ౧-౧. నిరుక్తే. ౧-౧. ఖండాధ్యాయోర్వ్యయోః సమానౌ. తథా తైత్తిరీయారణ్యకే తై. ప్రథమాంకః ప్రపాఠకస్య, ద్వితీయోఽనువాకస్య. తై. ౧-౧.

ఇత్థం సర్వేషాం ప్రమాణానాం తేషుతేషు గ్రంథేషు దర్శనార్థం సంకేతాః కృతాః; తేనయేషాం మనుష్యాణాం ద్రష్టుమిచ్ఛా భవేత్, ఏతైరంకైస్తేషు గ్రంథేషు లిఖితసంకేతేన ద్రష్టవ్యమ్. యత్రోక్తేభ్యో గ్రంథేభ్యో భిన్నానాం గ్రంథానాం ప్రమాణం లేఖిష్యతే, తత్రైకవారం సమగ్రం దర్శయిత్వా పున రేవమేవ సంకేతేన లేఖిష్యత ఇతి జ్ఞాతవ్యమ్.

ఇతి గ్రన్థసంకేత విషయః

తె॥ ఇక్కడ బ్రాహ్మణ గ్రంథములలో మొదటిదియగు ఐతరేయబ్రాహ్మణమునకు సంకేతము ఐ. ౧-౧. అనియుండును. ఇందు ప్రథమాంకము పంచికకు, రెండవది కండికకు చిహ్నము. శతపథబ్రాహ్మణమునకు శ. ౧-౧-౧-౧. ఇందు మొదటిసంఖ్య కండికను, రెండవది ప్రపాఠకమును, మూడవది బ్రాహ్మణమును, నాలుగవది కండికను దెలుపును. సామబ్రాహ్మణముల నేకములున్నవి. అందాయా ప్రమాణముల నాయా స్థలములందే

చూపుదుము. వానిలో నొకటి చాందోగ్యబ్రాహ్మణము. దానికి సంకేతము ఛాం. ౧-౧-౧. అని యుండును. మొదటి సంఖ్య ప్రపాఠకమునకును. రెండవది ఖండమునకును, మూడవది మంత్రమునకును సంకేతములు. నాలుగవది గోపథబ్రాహ్మణము. దానికి గో. ౧-౧. మొదటిసంఖ్య ప్రపాఠకమును, రెండవది బ్రాహ్మణమును దెలుపును. ఇట్టి సంకేతములు నాలుగు బ్రాహ్మణములకును లిఖింపబడును.

షట్‌శాస్త్రములలో మొదటిదియగు మీమాంసమునకు మీ. ౧-౧-౧. అనియుండును. మొదటిసంఖ్య అధ్యాయమును, రెండవది పాదమును, మూడవది సూత్రమును దెలుపును. రెండవశాస్త్రము వైశేషికము వై. ౧-౧-౧. ఇందు మొదటిసంఖ్య అధ్యాయము. రెండవది ఆహ్నికము మూడవది సూత్రము. మూడవదిన్యాయశాస్త్రము దానికి సంకేతము వైశేషికమువలెనే యుండును. న్యా. ౧-౧-౧. యోగశాస్త్రము నాలుగవది. దానికి యో. ౧-౧. అని యుండును. మొదటిసంఖ్య పాదము రెండవది సూత్రము. ఐదవది సాంఖ్యశాస్త్రము. సాం. ౧-౧. ఇందు మొదటి సంఖ్య అధ్యాయమును, రెండవది సూత్రమును దెలుపును. ఇక నారవది వేదాంతము-ఉత్తరమీమాంసము. ఇందు అధ్యాయము-పాదము సూత్రము నుండును. వే. ౧-౧-౧. సంకేతము.

అట్లే వేదాంగముల లోని వ్యాకరణము అష్టాధ్యాయి. ఇందును అధ్యాయములు, పాదములు, సూత్రములుండును. కావున అ. ౧-౧-౧. అని సంకేతము. ఇట్లే యా సూత్రములపైన వ్రాసిన మహాభాష్యమును ప్రమాణీకరించిన కావులలో అష్టాధ్యాయీ సూత్రసంఖ్యను దెలిపి, దానిపై మహాభాష్యమని వ్రాయబడును. నిఘంటువు, నిరుక్తమునను వానిని ప్రమాణములుగా నిచ్చిన కావున నిఘం ౧-౧. నిరు. ౧-౧. అని రెండంకములతో సంకేతముండును. ఆయంకము లధ్యాయమును, ఖండమును దెలుపును. అట్లే తైత్తిరీయారణ్యకమునకు. తై. ౧-౧. అని యొక యంకము ప్రపాఠకమునకు, రెండవది అనువాకమునకు సంకేతములుగ నిత్తుము. ఇట్టి సంకేతముల మూలమున సులభముగ నాయాగ్రంథములలో నా యా ప్రమాణములు జూచుకొన వీలగును. ప్రగ్రంథముల ప్రమాణ

సంకేతములిట జూపలేదో, వాని నవి వచ్చిన తావులలో స్పష్టముగ దెలియు నట్లు వ్రాయుదుము. ఇటజూపిన సంకేతములను జ్ఞప్తిలో నుంచుకొని నచో ప్రమాణములను తూచుకొనుటలో శ్రమకలుగదు.

గ్రన్థసంకేత విషయము సమాప్తము

సం॥ శ్లో॥ వేదార్థాభి ప్రకాశప్రణయ సుగమికా కామదా మాన్యహేతుః,
సంక్షేపాద్ భూమికేయం విమల విధి నిధిః సత్యశాస్త్రార్థయుక్తా,
సంపూర్ణాఽకార్యథేదం భవతి సురుచి యన్మంత్రభాష్యం మయాతః
పశ్చాదీశానభక్త్యా సుమతి సహితయా తన్యతే సుప్రమాణమ్." ౧

"మంత్రార్థ భూమికా హ్యత్ర మంత్ర స్తస్య పదానిచ,
పదార్థాన్వయ భావార్థాః క్రమాద్ బోధ్యా విచక్షణైః" ౨

తె॥ ' ఈభూమిక, వేదముల ప్రయోజనమును-వేదములెందుకు ? ఎవరు నిర్మించిరి వానిలోగల విషయములెయ్యవి? – అను విషయములు బాగుగ తెలుపును. దీనిని పరిశ్రమ పూర్వకముగ బాగుగ చదివి, ఆలోచించినవారి వ్యవహారము మాన్యమగును. వారికి పరమార్థము ప్రకటమగును; కామనలు సిద్ధించును. నిర్మల విషయములను విధించు కోశముతోను, సత్యశాస్త్రముల ప్రమాణములతోనుగూడిన యి భూమికను నేను సంక్షేపముగ వ్రాసితిని. ఇక ముందు ఉత్తమబుద్ధి నొసంగు పరమేశ్వరుని భక్తియందు దృఢముగా బుద్ధిని నిలిపి, ప్రీతిని వర్ధిల్ల జేయు మంత్రభాష్యమును ప్రమాణపూర్వకముగ విస్తరింప జేయుదును. ౧

"ఈ మంత్ర భాష్యమున" నిట్టి క్రమముండును - మంత్రమున పరమేశ్వరు డే విషయమును దెలిపెనో, అది ముందు వ్రాయబడును. తరువాత మూలమంత్రము. దానిపదచ్ఛేదము, క్రమముగా మంత్రములోని పదములకు ప్రమాణసహితమగు నర్థము, అన్వయము - సంబంధపూర్వక పదయోజన - వ్రాయబడును. తరువాత భావార్థము; మంత్రముయొక్క ముఖ్య ప్రయోజనము వ్రాయబడును. మంత్రభాష్యక్రమమియ్యది. ౨

సం॥ "విశ్వానిదేవ సవితర్ దురితాని పరా సువ యద్ భద్రం తన్న ఆసువ." ౧
య. ౩౦-౩.

ఇతి శ్రీమత్ పరివ్రాజకాచార్యేణ శ్రీయుత దయానంద సరస్వతీ
స్వామినా విరచితా సులలితయా సంస్కృతభాషయా
సుభూషితా సుప్రమాణ యుక్తా ఋగ్వేదాది
చతుర్వేద భాష్యభూమికా సమాప్తి
మగమత్.

శ్రీమత్పరివ్రాజకాచార్యులగు శ్రీదయానంద సరస్వతీస్వామివారిచే విరచింపబడిన
సంస్కృతభాషాసుభూషితము, దానిసారార్థబోధకముగ శ్రీ పండిత
గోపదేవ విరచితమగు ఆంధ్రభాషానువాదముతో విలసితమునగు
ఋగ్వేదాది చతుర్వేదభాష్యభూమిక పరిసమాప్తమైనది.
మంగళం మహాశ్రీః